పోతన భాగవతము

(సరళ గద్యానువాద సహితము)

రెండవ సంపుటము

4, 5, 6 స్కంధములు

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ప్రవేశిక

"ఖ్యాతి గడించు కొన్న కవు లందరు లేరె! అదేమి చిత్రమో
పోతన యన్నచో కరిగిపోవు నెడంద; జొహారు సేతకై
చేతులు లేచు; ఈ జనవశీకరణాద్భుతశక్తి చూడగా
నాతని పేరులో గలదొ! ఆయన భాగవతాన నున్నదో!"

రాజు కాని మహారాజు, రాజ్యంలేని కవిరాజు, రాజభోగాలు ఆశించని రాజరాజు, ఆడంబరాలకూ అహంకారాలకూ త్రోసిరాజు మన బమ్మెరపోతరాజు.

"గుడులు కట్టించె కంచెర్ల గోపరాజు
రాగములు కూర్చె కాకర్ల త్యాగరాజు
పుణ్యకృతి చెప్పె బమ్మెరపోతరాజు
రాజు లీ ముప్పురును భక్తి రాజ్యమునకు."

అన్నట్లు గోపన్న కొండల్లో బండల్లో రాముడికి గుళ్ళు కట్టిస్తే పోతన్న తెలుగు గుండెల్లో కృష్ణుడికి గుళ్లు కట్టించాడు. త్యాగరాజు తన తంబూరా తీగెలమీద "రఘుకుల తిలకుణ్ణి" ఊరేగిస్తే పోతరాజు తన నవపల్లవ కోమల శయ్యల మీద యదుకుల తిలకుణ్ణి ఉయ్యాల లూగించాడు.

"మధుమయ ఫణితీనాం మార్గదర్శీ మహర్షిః" అన్న సుకవి సూక్తికి సంస్కృతంలో వాల్మీకిలాగా తెలుగులో పోతన్న ఉజ్జ్వలమైన ఉదాహరణం. "కవిత్వ" మనే పాలలో "భక్తి" అనే పంచదార కలిపి భాగవత రసాయ నాన్ని పాకంచేసి లోకానికి అందించిన అమృతహస్తం పోతన్నగారిది. ఆయన కావ్యకన్యక తెలుగు వారి గుండెల్లో "మందార మకరందాలు" చిందించింది. తెలుగు జాతిని "నిర్మల మందాకినీ వీచికల్లో" ఓలలాడించింది.

"విద్యావతాం భాగవతే పరీక్షా" అనే కొమ్ములు తిరిగిన పండితులకుకూడా "కొరకరాని కొయ్య" అయిన సంస్కృత భాగవతం సహజ పాండిత్యుని హస్తస్పర్శతో "బాలరసాలం" గా పరిణమించి పల్లవించి పుష్పించి ఫలించి ఆబాలగోపాలానికీ రసానందాన్ని అందించింది.

మహాభక్తుడైన పోతన్నగారు పొంగి పులకించిన హృదయంతో గజేంద్రమోక్షంలో, వామన చరిత్రలో, ప్రహ్లాద వృత్తాంతంలో, రుక్మిణీ కల్యాణంలో, నరకాసురవధలో, కృష్ణలీలల్లో, గోపికా గీతాల్లో, కుచేలోపా

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఖ్యానంలో తన ప్రతిభా పాండిత్యాలను ప్రకటించి మూలాన్ని పెంచి సర్వాంగసుందరంగా సాహిత్యమందిరంగా ఆ యా ఘట్టాలను తీర్చిదిద్దాడు. కొన్ని చోట్ల మూలంలోని మూడు శ్లోకాలను ముప్పై మూడు పద్యాలుగా ప్రపంచీకరించాడు.

భాగవత కవిత్వం నిత్యనూతనం. సత్యసనాతనం. అయిదు వందల సంవత్సరాలు గడచిపోయినా బమ్మెరవారి భాగవత బాలరసాల నవపల్లవాలు పసివాడలేదు. కనుగంద లేదు, భాగవతం కోసమే పోతన్న గారు పుట్టారు. పోతన్నగారి కోసమే పూర్వకవు లెవ్వరూ ముట్టుకోకుండా భాగవతాన్ని అట్టిపెట్టారు. తనకు వ్యాసులవారి భాగవతం ప్రాప్తించటం తన పురాకృత సుకృత విశేషం అన్నారు పోతన్నగారు. మనకు పోతన్నగారి భాగవతం లభించటం మన జన్మ జన్మాల పుణ్యవిశేషం అంటాను నేను.

పోతన్నగారు మనలో ఎంతగానో కలిసిపోయారు! మనసులో, మాటలో, పాటలో, పద్యంలో, నుడికారాలలో, ఆచారాలలో వెలుగులా వెన్నెలలా మలయమారుతంలా కలిసిపోయారు! తెలుగువారి నిత్యజీవితాలలో, నిండు హృదయాలలో, ఉచ్ఛ్వాస నిశ్వాసాలలో ఆయన నిండి ఉన్నాడు.

ఉదయభానుని కిరణాలలో, యదుకిశోరుని మృదుచరణాలలో చల్లలమ్మే గొల్లభామల్లో, విలుపట్టిన సత్యభామలో, వల్ల వాంగనల వలపుల్లో, పిల్లనగ్రోవి పిలుపుల్లో ఆయన కనిపిస్తాడు- వినిపిస్తాడు- "ఆహా" అనిపిస్తాడు.

భాగవతం విప్పితే చాలు- పుటలు తిప్పితే చాలు-

"నీకున్ మ్రొక్కెద త్రెంపవే భవలతల్ నిత్యానుకంపానిధీ!" అంటూనో,

"ఒక సూర్యుండు సమస్తజీవులకు తా నొక్కొక్కఁడై తోఁచు పోలిక....." అంటూనో-

"రావే ఈశ్వర! కావవే వరద! సంరక్షించు భద్రాత్మకా!" అంటూనో-

"కమలాక్షు నర్చించు కరములు కరములు శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ....." అంటూనో-

"ఘనుఁ డా భూసురుఁ డేగెనో! నడుమ మార్గశ్రాంతుఁడై చిక్కెనో!....." అంటూనో-

"వనితా! ఏమి తపంబు చేసెనొకొ ఈ వంశంబు వంశంబులోన్....." అంటూనో-

కుంతీదేవిగా, ఆచార్యభీష్ముడుగా, గజేంద్రుడుగా, ప్రహ్లాదుడుగా, రుక్మిణీ కన్యగా, వ్రేపల్లె గోపికగా వేషాలు మార్చి గొంతులు మార్చి పోతన్నగారు మనకు దర్శనమిస్తూనే ఉంటారు. భాగవత పాత్రలతో ఆయన తాదాత్మ్య మటువంటిది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

"నా తోడన్ ప్రతిభాష లాడెదు, జగన్నాథుండు, నా కంటె నీ, భూతశ్రేణికి రాజు లేఁడొకడు" అని కన్నకొడుకును గద్దించే హిరణ్యకశిపుడూ,

"తిరుగ న్నేరదు వాదు జిహ్వ వినుమా ధీవర్య! వేయేటికిన్" అని పలికే దానవీరుడు బలి చక్రవర్తీ,

"అమ్మా! మన్ను దినంగ నే శిశువనో! ఆఁకొంటినో! వెఱ్ఱినో!" అని తల్లి దగ్గర ముద్దులు గురిసే బాలగోపాలుడూ,

"తాటంకాచలనంబుతో భుజనటద్ధమ్మిల్ల బంధంబుతో" పతివెంట పరువెత్తుకొని వస్తున్న శ్రీదేవీ,

"మన పారథి మన సచివుఁడు... మనలను విడవాడి చనియె మనుజాధీశా!" అని కన్నీళ్లు తుడుచు కొంటూ అన్నగారికి కృష్ణ నిర్యాణ వార్త విన్నవిస్తున్న అర్జునుడూ,

"ఆసుర కృత్యంబు ధర్మ మగునే తండ్రీ?" అని పుత్రఘాతి అయిన అశ్వత్థామను ప్రశ్నిస్తున్న పాంచాల రాజపుత్రీ,

"అన్న శమింపుమన్న! తగ దల్లుఁడు గాడిది మేనకోడలౌ మన్ననసేయగదన్న!" అని అన్నగారిని బతిమాలే దేవకీదేవీ-- మన హృదయ ఫలకాలమీద చెరగని ముద్రవేసి మన కన్నుల ముందు కలకాలం కదలాడుతూనే ఉంటారు.

ప్రాచీన కవుల పద్యాలతో సంవదించే పద్యాలు కొన్ని పోతన్న గారి భాగవతంలో అక్క డక్కడ గోచరిస్తాయని ఒక ఆక్షేపణ ఉంది. అది వాస్తవంగా ఆలోచిస్తే పోతన్నకు ఉత్కర్షేకాని అపకర్ష ఏ మాత్రం కాదు. అలా వ్రాసినందువల్ల పోతన్న గారికి తనకంటే పూర్వకవులమీద ఉండే పూజ్యభావమూ, ఆదరాభి మానాలూ అభివ్యక్త మవుతాయి. అటువంటి విధంగా సంవదించే పద్యాలు పూర్వకవుల పద్యాలతో సరి సమానంగానూ, కొన్ని చోట్ల పూర్వకవి పద్యాలకు మెరుగులు దిద్దేవిగానూ ఉన్నాయి.

నన్నయ భట్టారకులు ఆదిపర్వంలో మహాభారతాన్ని పారిజాతంతో పోలుస్తూ ఈ క్రింది పద్యం వ్రాశారు-

అమితాఖ్యానకశాఖలం బొలిచి, వేదార్థామలచ్ఛాయమై
సుమహావర్గచతుష్కపుష్పవితతిన్ శోభిల్లి, కృష్ణార్జునో
త్తమ నానాగుణకీర్తనార్థ ఫలమై, ద్వైపాయనోద్యాన జా
త మహాభారత పారిజాత మమరున్ ధాత్రీసుర ప్రార్థ్యమై. **(ఆది. 1-64)**

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

నన్నయ్యగారిమీది గౌరవంతో ఆయన భావాన్నే స్వీక రించి పోతన్న తన భాగవతాన్ని క ల్పతరువుతో పోలుస్తూ అటువంటి మత్తేభాన్నే నడిపించారు. చిత్తగించండి-

లలిత స్కంధము, కృష్ణమూలము, శుకాలాపాభిరామమ్ము, మం
జులతా శోభితమున్, సువర్ణ సుమనస్సుజ్ఞేయమున్, సుందరో
జ్జ్వలవృత్తంబు, మహాఫలంబు, విమల వ్యాసాలవాలంబు నై
వెలయున్ భాగవతాఖ్య కల్పతరు పుర్విన్ సద్విజశ్రేయమై. **(భాగ. 1-20)**

నన్నయ్యగారి పారిజాతాన్నీ పోతన గారి కల్పవృక్షాన్నీ పోల్చిచూడండి. నన్నయ్యగారి పద్యంలో రూపకాలంకారంతో కూడిన విశేషణాలు ఆరు ఉంటే పోతన్న గారి పద్యంలో పది విశేషణాలు ఉన్నాయి. పైగా శ్లేషాలంకార సమాశ్లేషంతో రూపకాలంకారంతో రూపు దిద్దుకుంది. నన్నయ్యగారి అడుగుజాడల్లో నడచిన చక్కదనాల పద్యమిది. హృద్యానవద్యమైన ఈ పద్యంవంటి పద్యం ఆంధ్రసాహిత్యంలో మరొక్కటి లేదనటంలో అతిశయోక్తి లేదు. ఈ పద్యాన్ని నన్నయ్యగారే వింటే "నాకంటే బాగా వ్రాశావోయి నాయనా!" అని పోతన్నగారి వీపు తట్టి ఆశీర్వదించి ఉండేవారు.

సంధికార్యంకోసం రాయబారియై పాండవుల పంపున హస్తినాపురానికి విచ్చేసిన శ్రీకృష్ణుణ్ణి పౌరకాంతలు సౌధాగ్రాలమీది నుంచి సందర్శించే సందర్భంలో తిక్కన సోమయాజి ఈ పద్యం వ్రాశాడు-

ప్రాణంబుతోఁ గూడ రక్కసి చన్నుల పాలు ద్రావిన ప్రౌఢబాలుఁ డితఁడె!
వ్రేల్మిడి చాణూరు విఱిచి లోకముల మెచ్చించిన యా జగజెట్టి యితఁడె!
దుర్వృత్తుఁడగు కంసుఁ దునిమి యాతని తండ్రిఁ బట్టంబు గట్టిన ప్రభు వితండె!
సత్యభామకుఁ బారిజాతంబుపైఁ గలకోర్కి దీర్చిన రసికుం డితండె!
వెన్నలును గోపికా చిత్తవృత్తములును, నరసి ముచ్చిల నేర్చిన హరి యితండె!
శ్రుతి శిరోభాగములఁ దన సుభగచరణ సరసి, జామోదమును గూర్చు చతురుఁడితఁడె!!

(ఉద్యో. 3-175)

తిక్కనగారి ఈ సీసానికి సమానంగా పోతన్నగారు మరొక సీసపద్యం వ్రాశారు. కంసుని ఆహ్వానం అందుకొని మధురా నగరానికి విజయం చేసిన శ్రీకృష్ణుని అక్కడి స్త్రీలు మేడలమీద నుంచి చూస్తున్న దృశ్య మిది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వీఁడటే! రక్కసి విగతజీవగఁజన్నుఁ బాలు ద్రావిన మేటి బాలకుండు
వీఁడటే! నందుని వెలఁదికి జగ మెల్ల ముఖమందుఁ జూపిన ముద్దులాఁడు
వీఁడటే మందలో వెన్నలు దొంగిలి దర్పించి మెక్కిన దాఁపరీఁడు
వీఁడటే! యలయించి వ్రేతల మానంబు సూఱలాడిన లోక సుందరుండు
వీఁడు లేకున్న పుర మటవీస్థలంబు, వీనిఁ బొందని జన్మంబు విగత ఫలము
వీనిఁ బలుకని వచనంబు విహగ రుతము, వీనిఁ జూడని చూడ్కులు వృథలు వృథలు.

(దశమ.1-1248)

ఇరువురు మహాకవుల సీసాలూ రసోల్లసితాలే. హస్తినాపుర కాంతలకు కనిపిస్తున్నవాడు ప్రౌఢ వయస్కుడైన శ్రీకృష్ణుడు. మధురానగర నారీమణులకు కనువిందు చేస్తున్నవాడు నవయౌవనంతో నవనవలాడే గోపాలకృష్ణుడు. అందువల్ల పోతన్నగారి పద్యం కొంచెం శృంగారం వైపు మొగ్గింది. తిక్కన్న గారి పద్యంలో అర్థగాంభీర్యం, భావవైవిధ్యం అతిశయంగా ఉన్నమాట వాస్తవం. అయితే పోతన్న గారి పద్యంలో పాదాల మొదట "వీఁడటే వీఁడటే" అన్న దీర్ఘాంత పదాలు పాఠకాంతల ఆశ్చర్యాన్నీ, ఆనందాన్నీ, ఉత్కంఠనూ, ఉత్సాహాన్నీ వెల్లడిస్తున్నాయి. మునివేళ్ళపై నిలిచి, చేతులు చాచి, వేలు పెట్టి చూపిస్తున్నట్లు ఈ పద్యంలోని ఎత్తుగడలు స్ఫురింపజేస్తున్నాయి. ఈ పద్యాన్ని తిక్కన్నగారు తిలకిస్తే "నీ పద్యం అభినయయోగ్యమై దర్శనకుతూహలాన్ని అతిశయింపజేస్తున్నది తమ్ముడూ"! అంటూ పోతన్నను అభినందించి ఆలింగనం చేసుకుంటాడేమో!

ఇక ఒకే సందర్భంలో నడచిన ఎఱ్ఱన్న పోతన్నల పద్యాలను పరిశీలించండి.

ఊషరబీజముల్, భసితయోగ్య ఘృతంబులు, షండకన్యకా
న్వేషణముల్, పయోధిగత వృష్టితతుల్, మృగతృష్ణికాంబు గం
డూషలు, దుర్గకానన కఠోరితచంద్రిక, లేడమూక స
ద్భాషలు విష్ణుమంగళ కథావిముఖాత్ముల దుష్టజన్మముల్. (నృసింహ. 5-24)

అంధేందూయముల్, మహాబధిర శంఖారావముల్, మూక స
ద్గంధాఖ్యాపనముల్, నపుంసక వధూకాంక్షల్, కృతఘ్నావళీ
బంధుత్వంబులు, భస్మహవ్యములు, లుబ్ధద్రవ్యముల్, క్రోడ స
ద్గంధంబుల్ హరిభక్తి వర్జితుల రిక్తవ్యర్థ సంసారముల్. (భాగ. 7-168)

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

పై రెండు పద్యాలు హరిభక్తి విముఖుల శుష్కజీవితాలను గురించి చెప్పినవే. పోతన్నగారు ఎఱ్ఱన్న గారి పద్యం చూచి తన పద్యం దిద్దితీర్చారనటంలో సందేహం లేదు. అయితే ఏ పద్యం ఏ పద్యంకన్న మిన్నగా ఉందో సహృదయ పాఠకులే తేల్చాలి.

పాల్కురికి సోమనాథుని ఈక్రింది ద్విపద పంక్తులు పరికించండి-

క్షీరాబ్ధి లోపలఁ గ్రీడించు హంస, గోరునే పడియల నీరు ద్రావంగఁ?

జాత ఫలంబులఁ జుంబించు చిలుక, భ్రాతి బూరుగు మ్రాని పండ్లు గొనునె?

రాకామల జ్యోత్స్నఁ ద్రావు చకోర, మాకాంక్ష సేయునే చీఁకటిఁ ద్రావ?

విరిదమ్మి వాసన విహరించు తేటి, పరిగొని సుడియునే ప్రబ్బలి విరుల? (బసవ. 3-82 పుట)

పాల్కురికివారి పై పంక్తుల భావాన్ని మనస్సులో పెట్టుకొనే పోతన్నగారు ఆంధ్ర సాహిత్యంలో అత్యంత ప్రసిద్ధమైన ఈ క్రిందిసీస పద్యాన్ని సంతరించారు.

మందార మకరంద మాధుర్యమునఁ దేలు మధుపంబు వోవునే మదనములకు?

నిర్మల మందాకినీ వీచికలఁ దూఁగు రాయంచ చనునె తరంగిణులకు?

లలితరసాల వల్లవ ఖాదియై చొక్కు కోయిల చేరునే కుటజములకు?

పూర్ణేందు చంద్రికా స్ఫురిత చకోరకం బరుగనే సాంద్రనీహారములకు?

నంబుజోదర దివ్యపాదారవింద, చింతనామృత పాన విశేషమత్త

చిత్తమే రీతి నితరంబుఁ జేరనేర్చు వినుత గుణశీల! మాటలు వేయునేల? (భాగ. 7-150)

ఇద్దరి రచనల్లో ఏది ముద్దులు మూటగట్టుతున్నదో, అందాలు చిందుతున్నదో ప్రత్యేకించి చెప్పవలసిన పనిలేదు.

నరకాసురుణ్ణి సంహరించటం కోసం శ్రీకృష్ణుడు సత్యభామా సమేతుడై వెళ్లాడు. వీర సాత్రాజితి శ్రీకృష్ణుని చేతి విల్లందుకొని నరకునిపై శరపరంపరలు కురిపిస్తున్నది. ఈ సందర్భంలో నాచన సోమనాథుని ఉత్తర హరివంశంలో ఈ పద్యం ఉన్నది.

అరిఁ జూచున్ హరిఁ జూచుఁ జూచుకములం దందంద మందార కే

సర మాలా మకరందబిందు సలిలస్యందంబు లందంబులై

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

తొరఁగన్, బయ్యెదకొం గొకింత తొలఁగన్, దోడ్తో శరాసారమున్
దరహాసామృతపూరమున్ గురియుచున్ దన్వంగి లీలాగతిన్. (ఉ.హ. 1-162)

సరిగా ఇదే సందర్భాన్ని పురస్కరించుకొని పోతన్నగారు భాగవతంలోపై పద్యంలాంటి పద్యాన్నే వ్రాశారు.

పరుఁ జూచున్ వరుఁజూచు, నొంప నలరింపన్, రోషరాగోదయా
విరత భ్రూకుటి మందహాసములతో, వీరంబు శృంగారమున్
జరగన్, గన్నులఁ గెంపు సొంపు బరఁగన్, జండాస్త్రసందోహమున్
సరసాలోక సమూహమున్ నెఱపుచున్ జంద్రాస్య హేలాగతిన్. (భాగ. 10-2-178)

ఇద్దరు కవుల పద్యాల్లోని సన్నివేశం సమానమే. ఇద్దరూ మత్తేభవృత్తంలోనే వ్రాశారు. ఇద్దరూ వీరనారీమణి సత్యభామా స్వరూపాన్నే అభివర్ణించారు. కాని చిత్రీకరణంలో భేదం ఉన్నది.

నాచన సోమనాథుని సత్యభామ కుచాగ్రములయందు ఆమె మెడలోని మందారమాల నుంచి మకరంద బిందువులు అందంగా చింది పడుతున్నాయి. పైటకొంగు రవంత జారింది. ఆమె వెంట వెంటనే శరపరంపరలనూ, చిరునవ్వులనూ వర్షిస్తూ నరకాసురుణ్ణి శ్రీకృష్ణుణ్ణి విలాసంగా చూస్తున్నది.

ఎదురుగా ఉన్న అరినీ, ప్రక్కనే ఉన్న హరినీ శరాసారం ప్రయోగిస్తూ, దరహాసామృతపూరం ప్రసరిస్తూ చూడటం వరకు బాగానే ఉన్నది. ఆమె మెడలోని మందారమాల యందలి మకరంద బిందువులు అందంగా ఆమె చూచుకములందు పడుతున్నాయనటం రణరంగంలో వీరావేశంతో విల్లెక్కుపెట్టిన సాత్రాజితిని కేవల శృంగారదేవతగా చిత్రించటంలో కొంత అనౌచిత్యం గోచరిస్తున్నది. "అందంద మందార కేసరమాలా మకరంద బిందు సలిల స్యందంబులు" ఎంత అందంగా ఉన్నా హరిని చూడటంలో సహజంగా ఉంటాయి కాని అరిని చూచేటప్పుడు చాలా అసహజంగా ఉంటాయి. అందుకనే పోతన్నగారు సోమన్న పద్యంలోని అనౌచిత్యాన్ని పరిహరిస్తూ సత్యభామలోని వీరశృంగారాలను సరిసమానంగా స్ఫురింపజేసే పద్యం వ్రాశారు.

పోతన్నగారి సత్యభామకూడ పరుణ్ణీ వరుణ్ణీ చూచింది. అయితే ఆమె చూపులలో అటు అణచివేయాలనే భావమూ, ఇటు అలరించాలనే భావమూ; అటు రోషోదయమూ, ఇటు రాగోదయమూ; అటు కన్నుల

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

కెంపూ, ఇటు కన్నుల సొంపూ, అటు చండాస్త్రపరంపరా, ఇటు సరసాలోక పరంపరా విరాజిల్లుతూ ఉన్నాయి. సోముని పద్యంలో శరాసారమూ, దరహాసామృతపూరమూ ప్రసరిస్తుంటే అటువంటి జంటలు పోతన పద్యములో ఆరు కనిపిస్తున్నాయి. ఈ విధంగా సాత్రాజితీ చిత్రణంలో బమ్మెరవారి మత్తేభం నాచన సోమన మత్తేభంకంటె నాలుగైదడుగులు ముందుకు వేసింది.

భాస్కర రామాయణంలోని పద్యాలకు సంవదించే పద్యాలుకూడా పోతన్న భాగవతంలో కనిపిస్తాయి. భాస్కరుడు చేసిన ఈ క్రింది దండకారణ్య వర్ణనం చూడండి.

పుణ్యచరిత్రుఁ డత్రిముని పుంగవు వీడ్కొని రాముఁ డంచితా
గణ్యగుణాభిరాముఁ డుపకంఠమునం జని కాంచె దండకా
రణ్యము, సిద్ధసంయమి విరాజిత, చారు తపోనుజాత స
త్పుణ్యము, నిర్మలాంబువర పుష్కరపూర్ణసరోవరేణ్యమున్. **(భా.రా. అరణ్య.1-2)**

ఇదే సందర్భంలో పోతన్న దండకారణ్యాన్ని ఈ విధంగా వర్ణించాడు.

పుణ్యుఁడు రామచంద్రుఁడట వోయి మందంబునఁ గాంచె దండకా
రణ్యముఁ దాపసోత్తమ శరణ్యము నుద్ధత బర్హిబర్హ లా
వణ్యము గౌతమీ విమలవాఃకణ పర్యటన ప్రభూత సా
ద్గుణ్యము నుల్లసత్తరు నికుంజవరేణ్యము నగ్రగణ్యమున్. **(భాగ. 9-267)**

ఇరువురు మహాకవులూ ఒకే వృత్తం ఒకే ప్రాస ఒకే అంత్యాను ప్రాస స్వీకరించారు. భాస్కరుడు దండ కారణ్యానికి రెండు విశేషణాలు వేస్తే పోతన ఐదు విశేషణాలు వేశాడు. అయితే ఉద్ధత బర్హిబర్హ లావణ్యము (మదించిన మయూరాల పింఛాలలోని నిగనిగలతో కూడినది) అన్న విశేషణమూ, ఉల్లసత్తరు నికుంజవరేణ్యము (చక్కగా వికసించిన చెట్లతో పొదరిండ్లతో నిండినది) అన్న విశేషణమూ అరణ్యశోభను మరింత వెల్లడిస్తున్నాయి. అంతేకాకుండా స్వచ్ఛమైన గోదావరీనది శీతలశీకరాలతో నిండి ఉన్నదనటం పోతన్నగారి ఆంధ్రాభిమానాన్ని అభివ్యక్తం చేస్తున్నది.

ఈ విధంగా పోతన్నగారి పద్యాలతో పూర్వకవుల పద్యాలతో సంవదించేవి ఉన్నప్పటికీ అవి సొంత విలువలు సంతరించుకొన్నవనీ, అది గ్రంథచౌర్యం కాదనీ, అందువల్ల పోతన్నగారి కవిత్వానికి ఎటువంటి లోటూ వాటిల్లదనీ మనకు అర్థమౌతుంది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ప్రస్తుతం మీ కరకమలాలను అలంకరించిన గ్రంథం పోతన భాగవతం చతుర్థస్కంధం. ఈ స్కంధంలో ఐదు ప్రధానమైన ఘట్టాలు- దక్షాధ్వర ధ్వంసం, ధ్రువోపాఖ్యానం, పృథుచక్రవర్తి చరిత్రం, ప్రచేతసుల వృత్తాంతం, పురంజనోపాఖ్యానం అనేవి ఉన్నాయి.

దక్షాధ్వర ధ్వంసంలో శివద్రోహియైన దక్షునితో సతీదేవి ఇలా అంటుంది-

నీలగళాపరాధియగు నీకుఁ దనూభవ నౌట చాలదా!
చాలుఁ గుమర్త్య! నీదు తనుజాత ననన్ మది సిగ్గు పుట్టెడి
న్నేల ధరన్ మహాత్ములకు నెగ్గొనరించెడి వారి జన్మముల్
గాలుపనే తలంప జనకా! కుటిలాత్మక! యెన్ని చూడఁగన్.

వరవృషకేతనుండు భగవంతుఁడు నైన హరుండు నన్ను నా
దర పరిహాసవాక్యముల దక్షతనూభవ! యంచుఁ బిల్వ నేఁ
బురబురఁ బొక్కుచున్ ముదముఁ బొందక నర్మవచః స్మితంబులన్
దొఱఁగుదు నీ తనూజ నను దుఃఖము కంటెను జచ్చు టొప్పగున్. (4-95,96)

కోపోద్రిక్తుడైన నిటలాక్షుని జటనుంచి ఉద్భవించిన వీరభద్రుని రౌద్రస్వరూపం ఈ విధంగా వర్ణింప బడింది.

అభ్రం లిహాదభ్ర విభ్రమాభ్రభ్రమ కృన్నీల దీర్ఘ శరీర మమరఁ
బ్రజ్వలజ్జ్వలన దీప్త జ్వాలికాజాల జాజ్వల్యమాన కేశములు మెఱయఁ
జండదిగ్దేదండ శుండాభ దోర్దండ సాహస్ర ధృత హేతిసంఘ మొప్ప
వీక్షణత్రయలోక వీక్షణద్యుతిలోక వీక్షణతతి దుర్నిరీక్ష మగుచుఁ

గ్రకచ కఠిన కరాళ దంష్ట్రలు వెలుంగ, ఘన కపాలాస్థి వనమాలికలును దనర
నఖిలలోక భయంకరుఁ డగుచు వీర, భద్రుఁ డుదయించె మాఱట రుద్రుఁ డగుచు. (4-108)

పినతల్లి చేసిన పరాభవానికి పరితపించి తపస్సు చేయటంకోసం అడవికి వచ్చిన ధ్రువకుమారునికి నారద మహర్షి నారాయణమూర్తిని ఈ సీసపద్యంలో పరిచయం చేస్తాడు.

హారకిరీట కేయూర కంకణ ఘన భూషణుఁ డాశ్రిత పోషణుండు
లాలిత కాంచీకలాప శోభిత కటి మండలుం డంచిత కుండలుండు

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

మహనీయ కౌస్తుభమణి ఘృణి చారుగ్రైవేయకుం డానంద దాయకుండు
సలలిత ఘనశంఖ చక్ర గదా పద్మ హస్తుఁడు భువనప్రశస్తుఁ డజుఁడుఁ
గమ్రసౌరభ వనమాలికాధరుండు, హతవిమోహుండు నవ్యపీతాంబరుండు
లలిత కాంచన నూపురాలంకృతుండు, నిరతిశయ సద్గుణుఁడు దర్శనీయతముఁడు (4-251)

గోరూపధారిణియైన భూదేవి నుంచి పృథుచక్రవర్తి సమస్త సస్యములను పితికిన విషయ మీక్రింది పద్యంలో తెలుపబడింది.

మనువును దూడఁజేసి గరిమన్ నిజపాణితలంబు లీల దో
హనముగఁ జేసి యందు సకలౌషధులం బితికెం గ్రమంబునన్
దనరఁగఁ దద్విధంబునను దత్పృథువత్సలయైన భూమియం
దనయము వారు వారును బ్రియంబగు కోర్కులఁ బొంది రున్నతిన్. (4-501)

ప్రణయకోపం వహించిన తన ప్రియురాలిని పురంజనుడు ఈ విధంగా బతిమాలుకుంటాడు-

సరసోదారసుధార సోపమవచశ్చాతుర్య సౌభాగ్యమై,
హరినీలోపమ కోమలాలకయుతంబై, విభ్రమ భ్రూలతా
పరిపుష్ట స్మిత సద్విలోకనమునై భాసిల్లు యుష్మన్ముఖాం
బురుహంబున్ భవదీయదాసునకుఁ బూఁబోణీ! గృపం జూపవే! (4-791)

ప్రచేతసులు శ్రీ మహావిష్ణువును స్తుతించిన తీరు చిత్తగించండి.

పూని భవత్పదాంబురుహ మూలనివాసులమైన మేము మే
ధానిధి! నీ విలోకనముఁ దక్కఁగ నన్యముఁ గోరనేర్తుమే?
మానిత పారిజాతకుసుమ స్ఫుట నవ్యమరంద లుబ్ధ శో
భానయశాలియైన మధుపంబు భజించునె యన్యపుష్పముల్? (4-985)

ఈ ప్రకారంగా చక్కని సన్నివేశాలతోకూడి భక్తి ప్రపత్తులను ప్రబోధించే చతుర్థస్కంధంలోని కథలన్ని టినీ మైత్రేయుడు విదురునికి వినిపించినట్లు శుకమహర్షి పరీక్షిన్మహారాజుకు వినిపించాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

పోతన భాగవతము

(చతుర్థ, పంచమ, షష్ఠ స్కంధములు)

రెండవ సంపుటము

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

పోతన భాగవతము

(సరళ గద్యానువాద సహితము)

నాల్గవ స్కంధము

శ్రీ విలసితధరణీతన
యావదన సరోజ వాసరాధిప! సీత రా
జీవదళనయన! నిఖిల ధ
రావర నుత! సుగుణధామ! రాఘవరామా! 1

* అందమైన సీతాదేవి ముఖమనే పద్మమునకు సూర్యునివంటి వాడా! తెల్ల తామరపూరేకులవంటి కన్నులు కలవాడా! సమస్తరాజుల చేత పొగడబడే సద్గుణాలకు స్థానమయినవాడా! రఘువంశలలామా! శ్రీరామా!

వ. మహనీయగుణగరిష్ఠులగు నమ్మునిశ్రేష్ఠులకు నిఖిల పురాణ వ్యాఖ్యాన వైఖరీసమేతుండైన సూతుం డిట్లనియె: నట్లు ప్రాయోపవిష్టుండైన పరీక్షిన్నరేంద్రునకు శుకయోగీంద్రుం డిట్లనియె. 2

* గొప్ప గుణములు కలిగిన ఆ మునీశ్వరులతో సమస్త పురాణాలను వివరించటంలో నేర్పరియైన సూతుడు ఇలా అన్నాడు.

అతడు ప్రాయోపవేశం చేసి పరీక్షిత్తుతో ఇలా చెప్పసాగాడు.

-: మైత్రేయుండు విదురునకు స్వాయంభువ మనుపుత్రికల వంశవిస్తారంబు దెలుపుట :-

సీ. జననాథ! విను విదురునకును మైత్రేయ మునినాథచంద్రుఁ డిట్లనియె మరల
స్వాయంభువున కర్థి శతరూపవలనను గూఁతులు ముప్పు రాకూతి దేవ
హూతి ప్రసూతులు నొనరఁ బ్రియవ్రతోత్తానపాదులు నను తనయయుగము
జనియించి రం దగ్రసంభవయైన యాకూతిని సుమహిత భ్రాతృమతిని

తే. దనకు సంతానవిస్తరార్థంబుగాఁగఁ, బుత్రికాధర్మ మొంది యా పువ్వుఁబోఁడిఁ
బ్రకటమూర్తి రుచిప్రజాపతికి నిచ్చె, మనువు ముద మొంది శతరూప యనుమతింప. 3

* రాజా విను. విదురునితో మైత్రేయముని మళ్ళీ ఇలా అన్నాడు. స్వాయంభువ మనువునకు శతరూప అనే భార్యవల్ల ఆకూతి, దేవహూతి, ప్రసూతి అనే ముగ్గురు కుమార్తెలూ; ప్రియవ్రతుడు,

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఉత్తానపాదుడు అనే ఇద్దరు కొడుకులూ జన్మించారు. వారిలో పెద్ద దైన ఆకూతిని మనువు పుత్రికాధర్మాన్ని ఆశ్రయించి "రుచి" అనే ప్రజాపతికి ఇచ్చి పెండ్లి చేశాడు. ఆకూతికి సోదరులు ఉన్నప్పటికీ తన సంతానం విస్తరిల్లటం కోసం స్వాయంభువమనువు పుత్రికా ధర్మాన్ని పాటించాడు. అందుకు మనువు భార్య శతరూప ఆనందంతో అంగీకరించింది.

వ. అట్లు వివాహంబైన రుచిప్రజాపతి బ్రహ్మవర్చస్వియుఁ బరిపూర్ణ గుణుండును గావునఁ జిత్తైకాగ్రతం జేసి యాకూతి యందు శ్రీవిష్ణుండు యజ్ఞరూపధరుం డగు పురుషుండుగను జగదీశ్వరి యగు నాది లక్ష్మి య మ్మహాత్మునకు నిత్యానపాయిని గావునఁ దదంశంబున దక్షిణ యను కన్యకా రత్నంబుగను మిథునంబు సంభవించె; నందు స్వాయంభువుండు సంతుష్టాంతరంగుం డగుచుఁ బుత్రికాపుత్త్రుండును, వితతతేజోధనుండును, శ్రీ విష్ణుమూర్తి రూపుండును నగు యజ్ఞునిఁ దన గృహంబునకుఁ దెచ్చియునిచె; రుచియుఁ గామగమన యైన దక్షిణ యను కన్యకాలలామంబును దన యొద్దన నిలిపె; నంత సకల మంత్రాధి దేవత యగు శ్రీయజ్ఞుండు దనుఁ బతిగం గోరెడు దక్షిణయను కన్యకం బరిణయంబయ్యె; వార లాదిమిథునంబు గావున నది నిషిద్ధంబు గాకుండె నని చెప్పి మైత్రేయుండు వెండియు నిట్లనియె.4

* రుచి ప్రజాపతి బ్రహ్మ తేజస్సు కలవాడు. సద్గుణ సంపన్నుడు. మనస్సును భగవంతునియందే లగ్నం చేసినవాడు. అందువల్ల అతనికి ఆకూతియందు శ్రీమహావిష్ణువు "యజ్ఞుడు" అను పుత్రుడుగా జన్మించాడు. జగన్మాత అయిన ఆదిలక్ష్మి విష్ణువును ఎప్పుడూ విడిచి ఉండదు గనుక తన అంశతో "దక్షిణ" అను కన్యకగా జన్మించింది. స్వాయంభువుడు ఎంతో సంతోషించి తన కూతురి కుమారుడూ, అత్యంత తేజోవంతుడూ, శ్రీ విష్ణుదేవుని అవతారమూ, అయిన యజ్ఞుని తన యింటికి తెచ్చుకున్నాడు. రుచిప్రజాపతి కామగమన అయిన దక్షిణను తన దగ్గరనే నిలుపుకున్నాడు. పిమ్మట యజ్ఞుడు తన్ను భర్తగా కోరిన దక్షిణను చేపట్టాడు. వారు ఇద్దరూ ఆదిదంపతులు కావటంచేత ఆ అన్నా చెల్లెళ్ల పెళ్ళి లోకవిరుద్ధం కాలేదు.

క. ధీమహిత! యంతవారల, యామాఖ్యలు గలుగు దేవతావళి గడఁకన్
వేమఱు నభినందించుచు. నా మిథునమువలనఁ బుట్టె నతిబలయుతమై. 5

* ఇలా చెప్పి మైత్రేయుడు మళ్ళీ చెప్పసాగాడు. దంపతులైన దక్షిణకూ యజ్ఞునకూ "యామ" నామకులైన దేవతలు పుత్రులుగా జన్మించారు. వారు మహాబలవంతులు.

వ. వారు తోషుండును బ్రతోషుండును సంతోషుండును భద్రుండును శాంతియు నిడస్పతియు నిధ్ముండును గవియు విభుండును వహ్నియు సుదేవుండును రోచనుండును ననం బన్నిద్దఱు సంభవించిరి; వారలు స్వాయంభువాంతరంబునం "దుషితు" లను దేవగణంబులై వెలసిరి; మఱియు మరీచి ప్రముఖులైన మునీశ్వరులును యజ్ఞుండును దేవేంద్రుండును మహాతేజస్సంపన్ను లయిన ప్రియవ్రతోత్తానపాదులుం గలిగి పుత్రపౌత్ర నప్తృవంశంబులచే వ్యాప్తంబయి యా మన్వంతరంబు పాలితం బగుచు వర్తిల్లె; మనువు ద్వితీయ పుత్రియైన దేవహూతిం గర్దమున కిచ్చి తద్వంశ విస్తారంబు గావించెనని మున్న యెఱింగించితి; వెండియు నమ్మనువు మూఁడవచూలైన ప్రసూతి యను కన్యకను బ్రహ్మపుత్త్రుండగు దక్షప్రజాపతికి నిచ్చె; నా దక్షునకుఁ బ్రసూతివలన నుదయించిన

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

ప్రజాపరంపరలచేత ముల్లోకంబులు విస్తృతంబు లయ్యె; మఱియుఁ గర్దమపుత్రికా సముదయంబు బ్రహ్మర్షి భార్య లగుటం జేసి వారి వలనం గలిగిన సంతాన పరంపరల వివరించెద. 6

* ఆ పుత్రులు పన్నెండుమంది. వరుసగా వారి పేర్లు ఇవి- తోషుడు, ప్రతోషుడు, సంతోషుడు, భద్రుడు, శాంతి, ఇడస్పతి, ఇధ్ముండు, కవి, విభుడు, వహ్ని, సుదేవుడు, రోచనుడు. ఈ పన్నెండు మందినీ "తుషితులు'' అనికూడ అంటారు. స్వాయంభువ మన్వంతరంలో తుషితులు దేవత లయ్యారు. మరీచి మొదలైన మునీశ్వరులు సప్తర్షులు అయ్యారు. యజ్ఞుడు దేవేంద్రు డయ్యాడు. మనువు పుత్రులైన ప్రియవ్రతుడూ, ఉత్తానపాదుడూ, వారి కొడుకులూ, మనుమలూ, మునిమనుమలూ- వీరందరితోనూ స్వాయంభువ మన్వంతరం నిండి కొనసాగింది.

మనువు తన రెండవ కూతురయిన దేవహూతిని కర్దమ ప్రజాపతి కిచ్చాడు. ఆ దేవహూతి కర్దముల సంతానం పెంపొందిన వృత్తాంతం ఇది వరకే చెప్పాను కదా? మనువు తన మూడవ కూతురైన ప్రసూతిని దక్షప్రజాపతికి భార్యగా ఇచ్చాడు. ఆ దక్షునికి ప్రసూతికి పుట్టిన సంతతితో మూడు లోకాలూ నిండిపోయాయి. కర్దముని పుత్రికలు బ్రహ్మర్షులకు భార్య లయ్యారు. వారివల్ల కలిగిన సంతానాన్ని వివరిస్తాను, విను.

-: కర్దమప్రజాపతి సంతతి :-

సీ. ఘనుఁడౌ మరీచికిఁ గర్దమాత్మజయగు కళ యను నంగనవలనఁ గశ్య
పుం డను కొడుకును బూర్ణిమ యను నాఁడుబిడ్డయుఁ బుట్టిరి; పేర్చి వారి
వలనఁ బుట్టిన ప్రజావళిపరంపరలచే భువనంబు లెల్ల నాపూర్ణ మగుచు
జరగెను; బూర్ణిమ జన్మాంతరంబున హరిపద ప్రక్షాళితాంబువులను

తే. గంగ యనుపేరఁ బుట్టి యక్కన్య "దేవ, కుల్య" యనుదాని నొక్కతెఁ గూఁతు నఖిల
విష్టపవ్యాపకుం డగు "విరజుఁ" డనెడి, తనయు నొక్కనిఁ గాంచె మోదంబు తోడ. 7

మరీచి మహర్షికి కర్దముని కూతురైన "కళ'' అను భార్యవల్ల కశ్యపుడు అను కొడుకూ, పూర్ణిమ అను కూతురూ పుట్టారు. ఆ కశ్యపుని సంతానము, పూర్ణిమ సంతానము లోకాలన్నిటా నిండిపోయాయి. పూర్ణిమ "విరజుడు'' అను కొడుకునూ, "దేవకుల్య'' అను కూతురినీ కన్నది. ఈమెయే శ్రీమన్నారాయణుని పాదప్రక్షాళన జలాలతో స్వర్గంగా జన్మాంతరం పొందింది.

క. అనఘుం డత్రిమహాముని,యనసూయా దేవివలన నజ హరి పుర సూ
దనుల కళాంశంబుల నం, దనులను ముప్పురను గాంచెఁ దద్దయుఁ బ్రీతిన్. 8

* పవిత్రచరిత్రు డయిన అత్రిమహాముని, తన అర్ధాంగియైన అనసూయాదేవివల్ల ముగ్గురు కొడుకులను పొందాడు. ఆ కొడుకులు ముగ్గురూ బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల అంశలచేత జన్మించారు.

క. అనవుడు విదురుఁడు మైత్రే, యునిఁ గనుఁగొని పలికె మునిజనోత్తమ! జగతిన్
జననస్థితిలయకారణు, లన వెలసిన పద్మగర్భహరిహరు లెలమిన్. 9

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. ఏమి నిమిత్తం బత్రి మ, హాముని మందిరమునందు ననసూయకు ను
ద్దామగుణు లుదయమై రన, నా మైత్రేయుండు పలికె నవ్విదురునితోన్. 10

ఈ విధంగా మైత్రేయుడు చెప్పగానే విదురుడు "మునీంద్రా! బ్రహ్మ, విష్ణువు, శివుడు- జగత్తు పుట్టుటకూ, ఉనికికి, వినాశమునకూ కారణమైన వారుగదా! ఆ మహానుభావులు ఏ కారణంచేత అత్రిమహర్షి యింట అనసూయాదేవికి తనయులై జన్మించారు?" అని ప్రశ్నించాడు. అప్పుడు మైత్రేయుడు విదురునికి ఆ కథ యిలా వివరించాడు.

సీ. సుచరిత్ర! విను విధిచోదితుండై యత్రి దప మాచరింపఁ గాంతాసమేతుఁ
డయి ఋక్షనామ కులాద్రి తటంబున ఘుమఘుమారావ సంకులవిలోల
కల్లోల జాల సంకలిత నిర్వింధ్యా నదీ జల పరిపుష్ట రాజిత ప్ర
సూన గుచ్ఛ స్వచ్ఛ మానితాశోక పలాశ కాంతారస్థలమున కెలమి

తే. నరిగి యచ్చట నిర్ద్వంద్వుఁ డగుచుఁ బ్రాణ, నియమము ననేక పదమున నిలిచి గాలిఁ
దివుటఁ గ్రోలి కృశీభూతదేహుఁ, డగుచుఁ దపము గావించె దివ్యవత్సరశతంబు. 11

* విదురా! విధిప్రేరణంవల్ల అత్రిమహర్షి తపస్సు చేయటానికి పూనుకున్నాడు. భార్య అయిన అనసూయాదేవితో కూడి "ఋక్షం" అనే కులపర్వతానికి వెళ్ళాడు. అక్కడ నిర్వింధ్యానది ఉత్తుంగ తరంగాలతో పొంగి పొరలి ప్రవహిస్తున్నది. ఆ నదీ ప్రవాహంవల్ల అక్కడి అడవిలోని అశోకవృక్షాలూ, మోదుగుచెట్లూ ఏపుగా పెరిగి పూలగుత్తులతో నిండి కన్నులపండువు చేస్తున్నాయి. అటువంటి ప్రదేశంలో అత్రిమహర్షి జితేంద్రియుడై ప్రాణాలను నియమించి ఒంటికాలిపై నిలుచుండి శీతోష్ణ సుఖదుఃఖాది ద్వంద్వాలను జయించి గాలిని మాత్రమే ఆహారంగా స్వీకరిస్తూ నూరు దివ్యసంవత్సరాలు తపస్సు చేశాడు. అతని శరీరం బాగా కృశించిపోయింది.

వ. ఇట్లతి ఘోరంబైన తపంబు సేయుచుఁ దన చిత్తంబున. 12

క. ఏ విభుఁడు జగదధీశ్వరుఁ, డా విభు శరణంబు సొత్తు నతఁడాత్మ సమం
బై వెలసిన సంతతిని ద, యావరమతి నిచ్చుఁగాక యని తలఁచు నెడన్. 13

"ఈ సమస్త లోకాలకూ అధీశ్వరుడైన వానిని శరణుగోరుతున్నాను. ఈ ప్రభువు దయతో తనతో సమానమైన సంతానమును నాకు ప్రసాదించు గాక!" అని అత్రి మహర్షి తన మనస్సులో భావింపసాగాడు.

చ. మునుకొని యత్తపోధనుని మూర్ధజమైన తపఃకృశానుచే
తను ద్రిజగంబులుం గరఁగి తప్తములై నను జూచి బంకజా
సన మురశాసన త్రిపురశాసను లచ్చటి కేగి రప్పరో
జనసురసిద్ధ సాధ్యమునిసన్నుత భూరియశోభిరాములై. 14

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

* మహాతపస్వి అత్రిమహాముని శిరస్సునుండి ఆవిర్భవించిన అగ్ని జ్వాలలవల్ల మూడు లోకాలూ కరగి వేడెక్కాయి. అప్పుడు అప్సరసలు, దేవతలు, సిద్ధులు, సాధ్యులు, మునులు, తమ యశోగానం చేస్తూ వుండగా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు అత్రి మహాముని ముందు సాక్షాత్కరించారు.

వ. అట్లు మునీంద్రు నాశ్రమంబు డాయం జను నవసరంబున. 15

చ. అనఘతపోభిరాముఁడగు నత్రిమునీంద్రుఁడు గాంచెఁ దప్త కాం
చన ఘన చంద్రికా రుచిర చారుశరీరుల హంస నాగ సూ
దన వృషభేంద్రవాహుల నుదారకమండలు చక్ర శూల సా
ధనుల విరించి విష్ణు పురదాహుల వాక్కమలాంబికేశులన్. 16

* ఈ విధంగా సరస్వతీ లక్ష్మీ గౌరీ వల్లభులైన త్రిమూర్తులు అత్రి ఎదుట నిలిచారు. బ్రహ్మ మేలిమి బంగారువలె పసుపుపచ్చగా ఉన్నాడు. విష్ణువు మేఘంవలె నల్లగా ఉన్నాడు. శివుడు వెన్నెలవలె తెల్లగా ఉన్నాడు. బ్రహ్మ హంసను, హరి గరుత్మంతుని, శివుడు వృషభాన్ని అధిష్ఠించి ఉన్నారు. బ్రహ్మ కమండలువును ధరించాడు. విష్ణువు చేతిలో చక్రం ఉన్నది. శివుని చేతిలో త్రిశూలం ఉన్నది.

వ. మఱియుఁ గృపావలోకన మందహాస సుందర వదనార విందంబులు గల మహాత్ముల సందర్శించి యమందానంద కందళిత హృదయారవిందుండై సాష్టాంగదండ ప్రణామంబు లాచరించి పుష్పాంజలి గావించి నిటలతట ఘటిత కర పుటుండై దుర్నిరీక్ష్యం బైన తత్తేజోవిశేషంబుఁ దేఱి చూడంజాలక ముకుళిత నేత్రుండై తత్పదాయత్త చిత్తుం డగుచు సర్వలోక ప్రశంస్యంబు లైన మృదుమధుర గంభీర భాషణంబుల నిట్లని స్తుతియించె. 17

* త్రిమూర్తులు అత్రివైపు కరుణాకటాక్షవీక్షణాలు ప్రసరింపజేశారు. వారి ముఖాలలో చిరునవ్వులు చిందులాడుతున్నవి. అత్రిమహర్షి ఆ మహాత్ములను చూచి పట్టరాని ఆనందంతో పొంగిపోయాడు. సాగిలపడి నమస్కరించాడు. దోసిలినిండా పూలు నింపుకొని పుష్పాంజలి సమర్పించాడు. నుదుట చేతులు మోడ్చి నిలబడ్డాడు. కన్నులకు మిరుమిట్లు గొలిపే త్రిమూర్తుల దివ్య తేజస్సును చూడజాలక కన్నులు మూసుకున్నాడు. వారిపాదములందే తన మనస్సును లగ్నం చేసి మృదువుగా, మధురంగా, గంభీరంగా ఇలా స్తుతించాడు.

సీ. ప్రతి కల్పమందు సర్వప్రపంచోద్భవ స్థితి వినాశంబులఁ జేయునట్టి
మహిత మాయాగుణమయ దేహములఁ బొల్చు నజ వాసుదేవ శివాభిధాన
ములు గల్గు మీ పాదజలజాతములకు నే నతిభక్తి వందనం బాచరింతు;
నఖిల చేతన మానసాగమ్య మన నొప్పు మూర్తులు గల్గు మీ ముప్పురందుఁ

తే. బరఁగ నాచేతఁ బిలువంగఁ బడిన ధీరుఁ, డెవ్వఁడే నొక్కరునిఁ బిల్వ నిపుడు మీరు
ముప్పు రేతెంచుటకు నాదు బుద్ధి విస్మ, యంబు గదిరెడిఁ జెప్పరే యనఘులార! 18

* ఓ మహనీయులారా! ప్రతికల్పంలోను మీరు సర్వప్రపంచాన్నీ సృజిస్తారు, పోషిస్తారు, నాశనం చేస్తారు, మీరు మాయాగుణ స్వరూపులు. బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపులైన మీ పాదపద్మాలకు నేను

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

భక్తిపూర్వకంగా ప్రణామం చేస్తున్నాను. చైతన్యవంతా లయిన మానవుల స్వాంతాలకు కూడ మీతత్త్వం అందదు. మీ ముగ్గురిలో నేను పిల్చిన మహాత్ముడు ఎవరు? నేను ఒక్కరినే పిలిచాను. మీరు ముగ్గురూ వేంచేశారు. నాకు వింతగా ఉన్నది.

వ. అదియునుం గాక సంతానార్థంబు నానావిధ పూజలు గావించి నాచిత్తంబున ధరియించిన మహాత్ముం డొక్కరుండ యనిన నమ్మువ్వురు విబుధశ్రేష్ఠులు నతనిం గనుంగొని సుధామధురంబు లయిన వాక్యంబుల నిట్లనిరి. 19

* నేను సంతానము కోసం పెక్కువిధాలైన పూజలు చేశాను. అయితే మనస్సులో నేను నిలుపుకున్న మహాత్ముడు ఒక్కడు మాత్రమే అని అత్రిమహర్షి పలుకగా అప్పుడు త్రిమూర్తులు అమృతము వలె తియ్యనైన మాటలతో ఇలా అన్నారు.

క. విను మేము ముగుర మయ్యును, ననుపమమతిఁ దలఁప నేకమై యుందుము; నీ
మనమందు నేమి గోరితి, వనయము నా కోర్కి సఫల మయ్యెడుఁ జుమ్మీ! 20

* మేము లెక్కకు ముగ్గురం అయినా వాస్తవానికి ఒక్కరమే. అందుకే నీవు ఒక్కరినే పిల్వగా మేము ముగ్గురమూ వచ్చాము. మేము ముగ్గురమూ వేరుకాదు. నీ మనసులోని కోరిక తప్పక నెరవేరుతుంది.

క. మా ముప్పుర యంశంబుల, ధీ మంతులు సుతులు పుట్టి త్రిభువనములలో
నీ మంగళగుణకీర్తిన్, శ్రీమహితము సేయఁగలరు సిద్ధము సుమ్మీ! 21

* మా ముగ్గురి అంశాలతో బుద్ధిమంతులైన ముగ్గురు కుమారులు నీకు జన్మిస్తారు. వారు మంగళమయమైన నీ సత్కీర్తిని మూడులోకాలలో వ్యాపింప జేస్తారు. ఇది జరిగి తీరుతుంది.

క. అని మునిచంద్రుఁడు తన మన, మునఁ గామించిన వరంబు బుధవరులు ముదం
బున నొసఁగి యతనిచేఁ బూ, జనములఁ బరితృప్తు లగుచుఁ జనిరి యథేచ్ఛన్. 22

* ఈ విధంగా పలికిన వారై త్రిమూర్తులు మునీంద్రుడైన అత్రి తన మనస్సులో కోరుకున్న వరము ఆయనకు అనుగ్రహించారు. ఆ మహర్షి చేసిన పూజలకు సంతుష్టులై అంతర్ధానం చెందారు.

ఉ. ఆ సుచరిత్ర దంపతు లుదంచితలీలఁ గనుంగొనంగ న
బ్జాసను నంశమందు నమృతాంశుఁడు, విష్ణుకళన్ సుయోగ వి
ద్యాసుభగుండు దత్తుఁడు, పురాంతకు భూరికళాంశమందు దు
ర్వాసుఁడునై జనించి రనవద్యపవిత్ర చరిత్రు లిమ్ములన్. 23

* పూతచరిత్రులై ఆ పుణ్యదంపతులకు బ్రహ్మదేవుని అంశ వల్ల చంద్రుడు జన్మించాడు. విష్ణుదేవుని అంశ వల్ల దత్తుడు పుట్టాడు. మహాదేవుని అంశ వల్ల దుర్వాసుడు కలిగాడు. ఆ ముగ్గురు పుత్రులు ఉత్తమగుణ సంపన్నులు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

క. అంగిరసుఁ డనెడు మునికిఁ గు, లాంగన యగు శ్రద్ధయందు నంచిత సౌంద
ర్యాంగులు గూఁతులు నలువురు, మంగళవతు లుదయమైరి మాన్యచరిత్రా! 24

* మాననీయుడవైన విదురా! విను! అంగిరసుడు అను మునీంద్రునికి అర్ధాంగియైన శ్రద్ధయందు సుగుణవతులూ, సుందరాంగులూ అయిన నలుగురు కుమార్తెలు కలిగారు.

క. వారు సినీవాలి యునుఁ గు, హూ రాకానుమతు లనఁగ నొప్పిరి; మఱియు
గోర సుతయుగము గలిగెను, స్వారోచిషమనువువేళ శస్తఖ్యాతిన్. 25

ఆ నలుగురి పేర్లు సినీవాలి, కుహువు, రాక, అనుమతి. వీరుగాక అంగిరసునికి ఇద్దరు కొడుకులు కూడా కలిగారు!

వ. వార లెవ్వ రనిన భగవంతుం డగు నుచథ్యుండును బ్రహ్మనిష్ఠుండగు బృహస్పతియు ననం బ్రసిద్ధి వహించిరి; పులస్త్యుండు హవిర్భుక్కను నిజభార్యయందు నగస్త్యునిం బుట్టించె; నా యగస్త్యుండు జన్మాంతరంబున జఠరాగ్ని రూపంబై ప్రవర్తించె; వెండియు నా పులస్త్యుండు విశ్రవసునిం గలిగించె; నావిశ్రవసునకు "నిలబిల" యను భార్యవలనం గుబేరుండును, "గైకసి" యను దానివలన రావణ కుంభకర్ణ విభీషణులునుం బుట్టిరి; పులహునకు గతియను భార్యవలనఁ గర్మశ్రేష్ఠుండును వరీయాంసుండును సహిష్ణుండును నను ముప్పురు గొడుకులు జనియించిరి. మఱియుఁ గ్రతువునకుఁ "గ్రియ" యను భార్యయందు బ్రహ్మతేజంబున జ్వలించుచున్న షష్టిసహస్ర సంఖ్యలు గల వాలఖిల్యులను మహర్షులు గలిగిరి; వసిష్ఠుం డూర్జయను భార్యయందుఁ జిత్రకేతుండును సురోచియు విరజుండును మిత్రుండును నుల్బణుండును వసుభృద్యానుండును ద్యుమంతుండును నను సప్తఋషులను, భార్యాంతరంబున శక్తి ప్రముఖపుత్రులనుం బుట్టించె; నథర్వుం డనువానికిఁ "జిత్తి" యను భార్యయందు ధృతవ్రతుండు నశ్వశిరస్కుండు నయిన దధ్యంచుండు పుట్టె; మహాత్ముండగు భృగువు "ఖ్యాతి" యను పత్నియందు ధాతయు విధాతయు నను పుత్రద్వయంబును భగవత్పరాయణయగు "శ్రీ" యను కన్యకం బుట్టించె; నా ధాతృవిధాతృలు మేరు వనువాని కూఁతు లయిన "యాయతి" "నియతు" లను భార్యలవలన మృకండప్రాణు లను కొడుకులం బుట్టించి; రందు మృకండునకు మార్కండేయుండును, బ్రాణునకు వేదశిరుం డను మునియు బుట్టిరి; భార్గవునకు నుశన యను కన్యయందుఁ గవి యనువాఁడు పుట్టె; నిట్లు కర్దమ దుహిత లయిన కన్యకా నవకంబువలనం గలిగిన సంతానపరంపరలచే సమస్తలోకంబులును బరిపూర్ణంబు లయ్యె; నట్టి సద్యః పాపహరంబును శ్రేష్ఠతమంబును నైన కర్దమదౌహిత్రసంతాన ప్రకారంబు శ్రద్ధాగరిష్ఠ చిత్తుండవగు నీకుం జెప్పితి; నింక దక్షప్రజాపతివంశం బెఱింగింతు, వినుము. 26

* జ్ఞానవంతుడైన ఉచథ్యుడు, బ్రహ్మణ్యుడైన బృహస్పతి అను ఆ కుమారు లిరువురూ చాలా ప్రసిద్ధులు, పులస్త్యునికి "హవిర్భుక్కు" అనే భార్యవల్ల అగస్త్యుడు, విశ్రవసుడు అనే ఇద్దరు పుత్రులు జన్మించారు. విశ్రవసునికి "ఇలబిల" అనే భార్యవల్ల కుబేరుడూ, 'కైకసి' అనే భార్యవల్ల రావణుడు, కుంభకర్ణుడు, విభీషణుడు జన్మించారు. పులహునికి 'గతి' అనే భార్యవల్ల కర్మశ్రేష్ఠుడు వరీయాంసుడు, సహిష్ణుడు అనే

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ముగ్గురు కొడుకులు ఉద్భవించారు. క్రతువుకు 'క్రియ' అనే భార్యవల్ల బ్రహ్మతేజోనిధులైన వాలఖిల్యులు అనే మహర్షులు కలిగారు. వారు అరవైవేలమంది.

వసిష్ఠునికి "ఊర్జ" అనే భార్యయందు చిత్రకేతుడు, సురోచి, విరజుడు, మిత్రుడు, ఉల్బణుడు, వసుభృద్యానుడు, ద్యుమంతుడు అను ఏడుగురు ఋషులు జన్మించారు. మరొక భార్యయందు శక్తి మొదలైన కొడుకులు కలిగారు అథర్వునికి "చిత్తి" అనే భార్య యందు ధృతవ్రతుడూ అశ్వశిరస్కుడూ అయిన దధ్యంచుడు జన్మించాడు. భృగువునకు 'ఖ్యాతి' అనే భార్యయందు ధాత, విధాత అనే ఇద్దరు కొడుకులూ, భగవద్భక్తురాలైన 'శ్రీ' అనే కుమార్తె ఉదయించారు. భృగువు పుత్రులయిన ధాత, విధాత అనువారు మేరుపు కుమార్తెలయిన "ఆయతి" "నియతి" అనే వారిని పెండ్లాడారు. ధాతకు "ఆయతి" వల్ల మృకండుడు పుట్టాడు. విధాతకు 'నియతి' వల్ల ప్రాణుడు జన్మించాడు. మృకండునకు మార్కండేయుడు జన్మించారు. ప్రాణునకు వేదశిరుడు పుట్టాడు. భార్గవునికి 'ఉశన' అనే భార్యవల్ల కవి జన్మించాడు. ఈ విధంగా కర్దముని తొమ్మండుగురు కూతుండ్రవల్ల కలిగిన సంతాన పరంపరలతో లోకాలన్నీ నిండిపోయాయి. కర్దముని కూతుండ్ర సంతాన వృత్తాంతం నీకు చెప్పాను. ఈ వృత్తాంతం విన్నవారికి వెంటనే పాపాలు తొలగిపోతాయి. ఇక దక్షప్రజాపతి వంశాన్ని వివరిస్తాను. విను.

-: దక్షప్రజాపతి సంతతి :-

క. వనజజునివలన భవ మం, దిన యా దక్ష ప్రజాపతికి మను నిజ నం
దన యగు "ప్రసూతి" సతియం, దనఘా! పదియార్వు రుదయ మందిరి కన్యల్. 27

* బ్రహ్మదేవుని నందనుడైన దక్షప్రజాపతికి స్వాయంభువ మనువుకూతు రయిన ప్రసూతి వల్ల పదహారుమంది కుమార్తెలు కలిగారు.

వ. ఇట్లావిర్భవించిన కన్యకలందు శ్రద్ధయు మైత్రియు దయయు శాంతియుఁ దుష్టియుఁ బుష్టియుఁ బ్రియయు నున్నతియు బుద్ధియు మేధయుఁ దితిక్షయు హ్రీయు మూర్తియు నను నామంబులు గల పదుమువ్వురను ధర్మరాజున కిచ్చె, నొక్కకన్యక నగ్నిదేవునకును నొక్కతెం బితృదేవతలకును నొక్కతె జన్మమరణాది నివర్తకుండగు నభవునకుం బెండ్లి సేసె; నంత నాధర్మపత్నులయందు శ్రద్ధవలన శ్రుతంబును, మైత్రివలనఁ బ్రసాదంబును, దయవలన నభయంబును, శాంతివలన సుఖంబును, దుష్టి వలన ముదంబును, బుష్టివలన స్మయంబును, గ్రియవలన యోగంబును, నున్నతివలన దర్పంబును, బుద్ధివలన నర్థంబును, మేధవలన స్మృతియుఁ, దితిక్షవలన క్షేమంబును, హ్రీవలనఁ బ్రశ్రయంబును, మూర్తివలన సకలకల్యాణ గుణోత్పత్తి స్థానభూతులగు నరనారాయణ లను ఋషు లిద్దఱును సంభవించిరి; వారల జన్మకాలంబున. 28

* దక్షుడు తన పదహారుమంది పుత్రికలలో పదముగ్గురిని శ్రద్ధ, మైత్రి, దయ, శాంతి, తుష్టి, పుష్టి, ఉన్నతి, బుద్ధి, మేధ, తితిక్ష, హ్రీ, మూర్తి అనే వారిని ధర్ముని కిచ్చి వివాహం చేశాడు. అగ్నిదేవునికి ఒక

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కుమార్తెను ఇచ్చాడు. పితృదేవతలకు ఒక కొమార్తెను ఇచ్చాడు. ఆద్యంతరహితుడైన శివునికి ఒక పుత్రికను సమర్పించాడు. ధర్ముని భార్యలలో శ్రద్ధ వల్ల శ్రుతం, మైత్రి వల్ల ప్రసాదం, దయవల్ల అభయం, శాంతివల్ల సుఖం, తుష్టి వల్ల ముదం, పుష్టివల్ల స్మయం, క్రియవల్ల యోగం, ఉన్నతి వల్ల దర్పం, బుద్ధివల్ల అర్థం, మేధవల్ల స్మృతి, తితిక్షవల్ల క్షేమం, హ్రీవల్ల ప్రశయం, మూర్తివల్ల సకల కల్యాణగుణ సంపన్నులైన నరనారాయణులను ఇరువురు ఋషులు జన్మించారు.

సీ. గంధవాహుఁడు మందగతి ననుకూలుఁడై వీచె; నల్దిక్కులు విశద మయ్యె;
నఖిలలోకంబులు నానందమును బొందెఁ; దుములమై దేవదుందుభులు మ్రోసెఁ;
గర మొప్ప జలధుల కలఁక లడంగెను; మించినగతిఁ బ్రవహించె నదులు,
గంధర్వ కిన్నర గానముల్ వీతెంచె; నప్సరోజనుల లాస్యములు సెలఁగె;
తే. సురలు గురియించి రందంద విరులవాన, మునిజనంబులు సంతోషమునఁ జెలంగి
వినుతు లొనరించి; ర వ్వేళ విశ్వమెల్లఁ, బరమమంగళమై యొప్పె భవ్యచరిత! 29

* ఆ నరనారాయణు లుద్భవించిన శుభసమయంలో అనుకూల వాయువు చల్లగా మెల్లగ వీచింది. నాలుగు దిక్కులు ప్రకాశించాయి. అఖిల లోకాలు ఆనందం పొందాయి. గగనాన దేవ దుందుభులు మ్రోగాయి. సముద్రాలు కలతలు లేకుండా ప్రశాంతంగా ఉన్నాయి. నదులు వేగంగా ప్రవహించాయి. గంధర్వులూ, కిన్నరులూ గానం చేశారు. అప్సరలు నాట్యం చేశారు. సురలు విరులవాన కురిపించారు. మునులు సంతోషంతో స్తుతించారు. ప్రపంచమంతా పరమ మంగళోపేతమై భాసించింది.

వ. ఆ సమయంబున బ్రహ్మాది దేవత లమ్మహాత్ముల కడకుం జనుదెంచి యిట్లని స్తుతియించిరి. 30

* అప్పుడు బ్రహ్మ మొదలైన దేవతలు, మహాత్ములయిన నరనారాయణుల దగ్గరకు వచ్చి యిలా సంస్తుతించారు.

సీ. గగనస్థలిం దోఁచు గంధర్వనగరాది రూప భేదము లట్టు రూఢి మెఱసి
యే యాత్మయందేని నేపారు మాయచే నీ విశ్వమిటు రచియింపఁ బడియె
నట్టియాత్మప్రకాశార్థమై మునిరూపముల ధర్ముగృహమునఁ బుట్టినట్టి
పరమపురుష! నీకుఁ బ్రణమిల్లెద; మదియుఁ గాక యీ సృష్టి దుష్కర్మవృత్తి
తే. జరగనీకుండు కొఱకునై సత్త్వగుణము, చే సృజించిన మ మ్మిట్లు శ్రీనివాస
మైన సరసీరుహప్రభ నపహసించు, నీ కృపాలోకనంబుల నెమ్మిఁజూడు. 31

* ఆకాశంలో గంధర్వనగరం పెక్కురూపాలు పొందుతుంది. గంధర్వనగరం వంటి ఈ విశ్వం నీమాయచేత సృజింపబడింది. నిన్ను నీవు లోకమునకు తెలియజేయుటకు నరనారాయణుల రూపాలతో ధర్ముని యింట అవతరించావు. అటువంటి మహాపురుషుడ వయిన నీకు నమస్కారం. సృష్టిలో దుష్కర్మలు జరుగకుండా ఉండటానికి సత్త్వగుణంతో నీవే మమ్ము సృజించావు. అటువంటి మమ్ము శ్రీదేవికి నివాసమైన పద్మశోభను పరిహసించే నీ కరుణార్ద్రవీక్షణాలతో వీక్షించు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

క. అని యిట్లు దేవగణములు, వినుతింపఁ గృపాకటాక్ష వీక్షణములచేఁ
గని వారు గంధమాదన, మున కేగిరి తండ్రి ముదము ముప్పిరిగొనఁగన్. 32

* ఆ విధంగా స్తుతించిన దేవతలపై తమ కరుణాకటాక్ష వీక్షణములు ప్రసరింపజేసి నరనారాయణులు ధర్మప్రమోద పరాయణులై గంధమాదన పర్వతానికి వెళ్ళిపోయారు.

క. ధరణీభర ముడుపుట కా, నరనారాయణులు భువి జనన మనయము నొం
దిరి యర్జున కృష్ణాఖ్యలఁ, గురుయదువంశముల సత్త్వగుణయుతు లగుచున్. 33

* ఆ నరనారాయణులే భూభారాన్ని తగ్గించటంకోసం "అర్జునుడు", "కృష్ణుడు" అనే పేర్లతో కురు యదు వంశాలలో సత్త్వగుణ సంపన్నులై జన్మించారు.

వ. మఱియు నగ్నిదేవునకు దక్షపుత్రియైన "స్వాహాదేవి" యను భార్యయందు హుతభోజను లగు పావకుండును, బవమానుండును, శుచియు నను ముప్పురు కొడుకులు గలిగిరి: వారివలనం బంచచత్వారింశత్సంఖ్య గల యగ్ను లుత్పన్నంబు లయ్యె; నిట్లు పితృపితామహ యుక్తంబుగా నేకోనపంచాశత్సంఖ్యలు గల యగ్నులు బ్రహ్మవాదులచే యజ్ఞకర్మంబులం దగ్నిదేవతాకంబులైన యిష్టులు దత్తన్నామంబులచేతఁ జేయంబడుచుండు; నా యగ్ను లెవ్వ రనిన నగ్నిష్వాత్తులు బర్హిషదులు సౌమ్యులుఁ బితలు నాజ్యపులు సాగ్నులు నిరగ్నులు నన నేడు దెఱంగులై యుందురు. దాక్షాయణి యగు స్వధ యను ధర్మపత్నియందు వారల వలన "వయున" యు, "ధారిణి" యు నను నిద్దఱు కన్య లుదయించి జ్ఞానవిజ్ఞానపారగ లగుచు బ్రహ్మనిష్ఠ లయి పరఁగిరి; వెండియు. 34

* అగ్నిదేవునకు దక్షుని కూతురయిన స్వాహాదేవి అను భార్యవల్ల పావకుడు, పవమానుడు, శుచి అను ముగ్గురు కొడుకులు కలిగారు. ఆ ముగ్గురివల్ల నలభైఐదు విధాలైన అగ్నులు ఉద్భవించాయి. తాత తండ్రులతో కూడి మొత్తం నలభై తొమ్మిది అగ్నులు అయినాయి. అగ్నిష్వాత్తులు, బర్హిషదులు, సౌమ్యులు, పితలు, ఆజ్యపులు, సాగ్నులు, నిరగ్నులు అని ఏడువిధాలైన ఆ అగ్నుల నామాలతో బ్రహ్మవాదులైన వారు యజ్ఞకర్మలలో ఇష్టులు నిర్వహిస్తుంటారు. దక్ష ప్రజాపతి పుత్రికయైన "స్వధ" అను భార్యవల్ల ఆ అగ్నులకు వయునయు, ధారిణి అను ఇద్దరు కన్యలు పుట్టారు. వారిరువురూ జ్ఞాన విజ్ఞాన పరాయణలు. బ్రహ్మ నిష్ఠ కలవారు.

-: ఈశ్వరునకు దక్షప్రజాపతికిని విరోధము సంభవించుట :-

సీ. దక్షప్రజాపతి తనయ యా భవుని భార్యయు ననఁదగు 'సతి' యను లతాంగి
సతతంబుఁ బతిభక్తి సలుపుచుండియుఁ దనూజాతలాభము నందఁ జాలదయ్యె;
భర్గుని దెసఁ జాలఁ బ్రతికూలుఁ డైనట్టి తమ తండ్రిమీఁది రోషమునఁ జేసి
వలనేది తా ముగ్ధవలె నిజయోగ మార్గంబున నాత్మదేహంబు విడిచె;

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తే. నని మునీంద్రుండు వినిపింప న మ్మహాత్ముఁ, డైన విదురుండు మనమున నద్భుతంబు
గదురఁ దత్కథ విన వేడ్క గడలుకొనఁగ, మునివరేణ్యునిఁ జూచి యిట్లనియె మఱియు. 35

* సతీదేవి దక్షప్రజాపతి కూతురు. పరమశివుని భార్య. ఆ సతి అతిభక్తితో ప్రతినిత్యమూ పతిని సేవించింది. ఆమెకు సంతానం కలుగలేదు. పరమేశ్వరునిపట్ల పగబూనిన తన తండ్రిమీద కోపించి ఆ ఉత్తమ ఇల్లాలు యోగమార్గంలో తన శరీరాన్ని పరిత్యజించింది.

అని మైత్రేయుడు విదురునితో చెప్పగానే విదురుడు ఆశ్చర్యపడి ఆ వృత్తాంత మంతా తెలుసుకోవాలనే కుతూహలంతో మునీంద్రుని ఇలా ప్రశ్నించాడు.

సీ. చతురాత్మ! దుహితృవత్సలుఁడైన దక్షుండు దన కూఁతు సతి ననాదరము సేసి
యనయంబు నఖిలచరాచర గురుఁడు ని ర్వైరుండు శాంతవిగ్రహుఁడు ఘనుఁడు
జగముల కెల్లను జర్చింప దేవుండు నంచితాత్మారాముఁ డలఘుమూర్తి
శీలవంతులలోన శ్రేష్ఠుండు నగు నట్టి భవునందు విద్వేషపడుట కేమి

తే. కారణము? సతి దా నేమి కారణమున, విడువరానట్టి ప్రాణముల్ విడిచె? మఱియు
శ్వశుర జామాతృ విద్వేష సరణి నాకుఁ, దెలియ నానతి యిమ్ము సుధీవిధేయ! 36

* సుధీజనవిధేయా! మైత్రేయా! దక్షునికి తన పుత్రికలపై ప్రేమ ఎక్కువ కదా! అటువంటి దక్షుడు కూతురైన సతీదేవిని అవమానించటానికీ కారణం ఏమిటి? శంకరుడు సమస్త చరాచరాలకు గురువు. ఎవరినీ ద్వేషింపనివాడు. ప్రశాంతమూర్తి, మహానుభావుడు. ఎల్లలోకాలకూ దేవుడు. ఆత్మారాముడు. విశ్వేశ్వరుండు. శీలవంతులలో అగ్రేసరుడు. అటువంటి మహాదేవుని దక్షుడు ద్వేషించటానికి కారణం ఏమిటి? ఏ హేతువుచేత సతీదేవి ఏమీ చేయలేని అమాయకు రాలివలె తన నిండు ప్రాణాలు విడిచింది. మామయైన దక్షునికీ, అల్లుడైన శివునికీ విరోధం ఎలా సంభవించింది? నాకు ఈ కథ వినాలని వేడుకగా ఉన్నది. దయచేసి సెలవీయండి.

క. అని యడిగిన నవ్విదురునిఁ, గనుఁగొని మైత్రేయుఁ డనియెఁ గౌతుక మొప్పన్
విను మనఘ! తొల్లి బ్రహ్మలు, జననుతముగఁ జేయునట్టి సత్త్రముఁ జూడన్. 37

చ. సరసిజగర్భ యోగిజన సర్వ సుపర్వమునీంద్ర హవ్య భు
క్పరమఋషి ప్రజాపతులు భక్తి మెయిం జనుదెంచియుండ న
త్తరణిసమాన తేజుఁడగు దక్షుఁడు వచ్చినఁ దత్సదస్యు లా
దరమున లేచి; రప్పుడు పితామహభర్గులు దక్క నందఱున్. 38

* అప్పుడు మైత్రేయ మహర్షి విదురునితో ఇలా చెప్పసాగాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

అయ్యా! విను. పూర్వం బ్రహ్మవేత్తలు గొప్ప యజ్ఞం ప్రారంభించారు. ఆ మహాయజ్ఞాన్ని చూడటానికి శివుడు, బ్రహ్మదేవుడు, యోగీశ్వరులు, దేవతలు, మునీంద్రులు, మహర్షులు, ప్రజాపతులు మొదలైన వారంతా పరమాసక్తితో వచ్చారు. అప్పుడు అక్కడికి ప్రభాకర తేజోవిరాజితుడైన దక్షుడు కూడ అరుదెంచాడు. దక్షుని చూడగనే సభలోనివారు లేచి నిలబడ్డారు. బ్రహ్మ, శివుడు మాత్రం లేవలేదు.

క. చనుదెంచిన యా దక్షుఁడు, వనజజునకు మ్రొక్కి, భక్తివశులై సభ్యుల్
దన కిచ్చిన పూజలు గై, కొని యర్హాసనమునందుఁ గూర్చుండి తగన్. 39

* అప్పుడు దక్షుడు బ్రహ్మకు నమస్కరించాడు. సభ్యులు భక్తితో తనకు చేసిన పూజలను అందుకున్నాడు. తనకు తగిన పీఠంపై కూర్చున్నాడు.

తే. తన్నుఁ బొడగని సభ్యు లందఱును లేవ, నాసనము దిగనట్టి పురారివలను
గన్ను గొనలను విస్ఫులింగములు సెదరఁ, జూచి యిట్లను రోషవిస్ఫురణ మెఱయ. 40

* తనను చూచి సభ్యులందరూ లేచి గౌరవించారు. కాని తన అల్లుడైన శివుడు మాత్రం తన పెద్దరికం గుర్తించి గద్దె దిగలేదు. దక్షుడికి తలకొట్టినట్లయింది. అతడు తన కంటి కొనలనుండి మంటలు విరజిమ్ముతూ ముక్కంటిని చూపించుతూ కోపంతో ఇలా అన్నాడు.

తే. వినుఁడు మీరలు రొదమాని విబుధ ముని హు, తాశనాది సురోత్తములార! మోహ
మత్సరోక్తులు గావు! నా మాట లనుచు, వారి కందఱ కా పురవైరిఁ జూపి, 41

* "దేవతలారా! మునులారా! అగ్నిభట్టారకులారా! మీరందరూ సద్దుచేయకుండా వినండి. నా మాటలు అజ్ఞానంతో అసూయతో పలికేవి కానే కావు" అని వారందరి ముందూ ఇందుశేఖరుని ఇలా నిందించాడు.

సీ. పరికింప నితఁడు దిక్పాలయశోహాని కరుఁ డీ క్రియాశూన్యపరుని చేతఁ
గరమొప్ప సజ్జనాచరితమార్గము దూషితం బయ్యె; నెన్న గతత్రపుండు
మహితసావిత్రీ సమానను సాధ్వి నస్మత్తనూజను మృగశాబనేత్ర
సకల భూమీసుర జనసమక్షమున మర్కటలోచనుఁడు కరగ్రహణ మర్థిఁ

తే. జేసి తా శిష్యభావంబుఁ జెందు టాత్మ, దలఁచి ప్రత్యుద్గమాభివందనము లెలమి
నడపకుండిన మానని; నన్నుఁ గన్న, నోరిమాటకుఁ దన కేమి గోరువోయె. 42

* ఈ శివుడు దిక్పాలకుల కీర్తిని నేలపాలు చేస్తున్నాడు. ఇతడు క్రియాశూన్యుడు. సత్పురుషులు నడిచే మార్గం ఇతనివల్ల చెడిపోయింది. ఇతనికి సిగ్గు లేదు. సావిత్రీదేవివంటి సాధ్వీశిరోమణి అయిన నా కుమార్తెను, ఆకర్ణాంత విశాలనేత్రను ఈ కోతికన్నులవాడు పెద్దల సమక్షంలో కోరి పెండ్లి చేసుకున్నాడు. అందుచేత గొప్పవాడు అయ్యాడు. అది గ్రహించి మర్యాదగా నాకు ఎదురు వచ్చి నమస్కరించకపోతే పోనీయండి. నన్ను చూచి పలుకరిస్తే తన నోటి ముత్యాలు రాలిపోతాయా?

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

సీ. అనయంబు లుప్తక్రియా కలాపుఁడు మానహీనుఁడు మర్యాద లేనివాఁడు
మత్తప్రచారఁ డున్మత్తప్రియుఁడు దిగంబరుఁడు భూతప్రేత పరివృతుండు
దామసప్రమథ భూతములకు నాథుండు భూతిలిప్తుం డస్థిభూషణుండు
నష్టశౌచుండు నున్మదనాథుఁడును దుష్టహృదయుఁ డుగ్రుఁడును బరేతభూ ని

తే. కేతనుఁడు వితతప్రస్తకేశుఁ డశుచి, యయిన యితనికి శివనాముఁ డను ప్రవాద
మెటులు గలిగె? నశివుఁడగు నితని నెఱిఁగి, యెఱిఁగి వేదంబు శూద్రున కిచ్చినటులు. 43

వ. ఇతనికి సన్మత్తనూజను విధిప్రేరితుండనై యిచ్చితి. 44

* ఈ శివుడు వేదాలలో చెప్పబడిన కర్మలు చేయడు. ఇతనికి మానాభిమానాలు లేవు. మట్టు మర్యాదలు తెలియవు. మదించి తిరుగుతాడు. పిచ్చివారికి ప్రియమైనవాడు, దిసమొలవాడు. ఇతనిని భూతాలూ, ప్రేతాలూ చుట్టు ముట్టి కొలుస్తుంటాయి. ఇతడు తామసులైన ప్రమథగణాలకూ భూతగణాలకూ ప్రభువు. ఒడలంతా బూడిద పూసుకుంటాడు. ఎముకల దండలు ధరిస్తాడు. శుచిలేనివాడు. మతిలేనివారికి అధిపతి. మలిన మనస్కుడు. భయంకర మైనవాడు. వల్లకాటిలో కాపుర ముంటాడు. జుట్టు విరబోసుకొని తిరుగుతాడు. ఇతడు అపవిత్రుడు. ఇతనికి "శివు" డనే మంచి పేరును ఎవరు ఇచ్చారు? తెలిసి తెలిసి అశివుడయిన ఈ శివునికి బ్రహ్మమాట విని, వేదమును శూద్రునకు ఇచ్చినట్లు నా పుత్రికను ఇచ్చాను.

క. అని యిట్టుల ప్రతికూల వ, చనములు దక్షుండు వలికి 'శపియింతును శ
ర్వుని' నని జలములు గొని కర, మున, నిలిచిట్లనియె, రోషమున ననఘాత్మా! 45

* అని ఈ విధంగా దక్షుడు నిటలాక్షుణ్ణి నిందించి శంకరుని శపించటంకోసం శాపజలాలను చేతిలో గ్రహించి రోషావేశంతో ఈ విధంగా అన్నాడు.

క. ఇతఁ డింద్రోపేంద్రపరీ, వృతుఁడై మఖసమయమున హవిర్భాగము దే
వతలం గూడఁగ మహిత ని, యతిఁ బొందక యుండుఁగాక యని శపియించెన్. 46

* "ఈ శివుడు ఇంద్రుడు, విష్ణువు మొదలగు దేవతలతోపాటు యజ్ఞంలో హవిర్భాగం పొందకుండు గాక!"

వ. ఇట్లు దక్షుండు పల్కిన గర్హితవాక్యంబులు వినిందితంబులుగ నుండియును నర్థాంతరంబున వాస్తవంబు లగుచు భగవంతుండగు రుద్రునందు ననిందితంబులై స్తుతి రూపంబుల నొప్పెఁ; దదనంతరంబ రుద్రునకు శాపం బిచ్చిన కారణంబున దక్షుండు సదస్యముఖ్యులచే నకృత్యం బని నిషేధింప బడి ప్రవృద్ధంబయిన క్రోధంబుతోడ నిజనివాసంబునకుం జనియె; నంత గిరిశానుచరాగ్రేసరుం డగు నందికేశ్వరుండు దక్షుండు నిటలాక్షుని శపియించిన శాపంబు; నతనిఁ బల్కిన యనర్హ వాక్యంబులును విని కోపారుణిత లోచనుండై యిట్లను; నీ దక్షుండు మర్త్యశరీరంబు శ్రేష్ఠంబు గాఁదలంచి యప్రతిద్రోహియైన భగవంతునందు భేదదర్శియై యపరాధంబు గావించె; నిట్టి మూఢాత్ముండు దత్త్వవిముఖుండగు; మఱియుం గూట ధర్మంబు లయిన నివాసంబుల

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

గ్రామ్యసుఖ కాంక్షలం జేసి సక్తుండై యర్థవాదంబు లయిన వేదంబులచే నష్టమనీషం గలిగి కర్మతంత్రంబు విస్తృతంబు సేయు; వెండియు దేహాదికంబు లుపాదేయంబులుగాఁ దలంచుచు బుద్ధిచేత నాత్మతత్త్వంబు మఱచి వర్తించుచుఁ బశుప్రాయుండై స్త్రీకాముండు నగు నిదియునుం గాక దక్షుం డచిరకాలంబున మేషముఖుండగు నని మఱియు. 47

* దక్షుని నిందావాక్యాలు పైకి అనుచితాలుగా తోచినా మరొక అర్థంలో వాస్తవాలై, సముచితాలై పూజ్యుడైన శివునికి పొగడ్తలే అయ్యాయి. శివుని శపించిన దక్షుణ్ణి చూచి సభ్యులు "నీవు చేసినది చెడ్డపని" అని అడ్డుకున్నారు. దానితో దక్షుడు ఆగ్రహోదగ్రుడై చెరచెర లేచి తన గృహానికి వెళ్ళిపోయాడు. ఆ తరువాత శివుని సేవకులలో శ్రేష్ఠుడైన నందికేశ్వరుడు దక్షుడు పరమేశ్వరుణ్ణి నిందించటం శపించటం విని కోపంతో కన్నులెర్రవారగా ఇలా అన్నాడు. ఈ దక్షుడు తన మర్త్యశరీరం గొప్పది అని భావించాడు. తనకు తిరిగి కీడుచేయకుండా శాంతుడై ఉన్న దేవదేవునికి అపరాధం చేశాడు. వీడు భేదదర్శి. ఇటువంటి మూర్ఖునికి తత్త్వదర్శనం లభించదు. వీడు కుటిల ధర్మాలను ఆశ్రయించి నీచసుఖాలపై కోర్కెలు పెంచుకున్నాడు. వేదాలలోని అర్థవాదాలను నిజమని నమ్మాడు. దేహమునే ఆత్మగా భావిస్తాడు. అందుచేత వీడు సత్యమైన ఆత్మతత్త్వాన్ని విస్మరించి పశువుతో సమానమౌతాడు. వీడు స్త్రీలోలుడై చెడిపోతాడు. అంతేకాదు. ఈ దక్షుడు తొందరలోనే "గొర్రెతలవాడు" అగుగాక!

మ. అనయంబుం దనమానసంబున నవిద్యల్ ముఖ్యతత్త్వంబుగాఁ
గని గౌరీశుఁ దిరస్కరించిన యసత్కర్మాత్ము నీ దక్షుని
న్ననువర్తించినవారు సంసరణకర్మారంభులై నిచ్చలున్
జననం బందుచుఁ జచ్చుచున్ మరల నోజం బుట్టుచున్ వర్తిలున్. 48

ఈ దక్షుడు అజ్ఞానాన్నే జ్ఞానంగా భ్రమించే దేవదేవుడైన మహాదేవుని నిందించాడు. వీడు మహాపాపి. వీనిని అనుసరించే వారు సర్వదా సంసారంలో చిక్కుకుని పుట్టుతూ చస్తూ మళ్లీ పుట్టుతూ ఉందురుగాక!

వ. అదియునుంగాక యీ హరద్వేషులై న ద్విజు లర్థవాదబహుళంబులైన వేద వాక్యంబుల వలన మధుగంధ సమంబైన చిత్తక్షోభంబుచేత విమోహిత మనస్కులయి కార్మాసక్తు లగుదురు; మఱియును భక్ష్యాభక్ష్య విచారశూన్యులై దేహాదిపోషణంబుకొఱకు ధరియింపఁ బడిన విద్యాతపోవ్రతంబులు గల వారలై ధనదేహేంద్రియంబుల యందుఁ బ్రీతిం బొంది యాచకులై విహరింతు రని నందికేశ్వరుండు బ్రాహ్మణ జనంబుల శపియించిన వచనంబులు విని భృగుమహాముని మరల శపియింపం బూని యిట్లనియె. 49

* అంతేకాదు శివుని ద్వేషించే ఇందలి బ్రాహ్మణులు అర్థవాదాలతో నిండిన వేదవాక్యాలవల్ల కల్లు కైపువంటి మనోమాలిన్యంతో కలతచెంది మోహపడి అసత్కర్మలపై ఆసక్తి పెంచుకుంటారు. "తినదగినవి", "తినదగనివి" అనే ఆలోచన నశించి అన్నింటిని ఆరగిస్తారు. విద్యనూ, తపస్సునూ, వ్రతాలనూ పొట్టకోసమే అవలంబిస్తారు. ధనంమీదా, దేహంమీదా, ఇంద్రియాలమీదా ఆదరాభిమానాలు కలవారై యాచకులై సంచరించుతారు అని నందికేశ్వరుడు అచ్చటి బ్రాహ్మణులను శపించాడు. నందీశ్వరుని శాపవాక్కులు విని భృగుమహాముని తిరిగి యిలా శపించాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తే. వసుధ నెవ్వారు ధూర్జటివ్రతులు వారు, వారి కనుకూలు రగుదు రెవ్వారు వారు
నట్టి సచ్ఛాస్త్ర పరిపంథు లైనవారు, నవనిఁ "బాషండు" లయ్యెద రని శపించె. 50

* ఈ లోకంలో ఎవరు శివదీక్షాపరాయణులో, ఎవరు వారిని అనుసరించేవారో వారంతా శాస్త్రాలకు విరోధులై పాషండులు అగుదురు గాక!

సీ. సకల వర్ణాశ్రమాచార హేతువు లోకమునకు మాంగళమార్గమును, సనాత
నముఁ, బూర్వబుషి సమ్మతము, జనార్దనమూలమును, నిత్యమును, శుద్ధమును, శివంబు,
నార్యపథానుగం బగు వేదమును విప్రగణము నిందించిన కారణమున
నే శివదీక్ష యందేని మధ్యమ పూజ్యుఁ డై భూతపతి దైవ మగుచు నుండు
తే. నందు మీరలు భస్మజటాస్థిధార, ణములఁ దగి మూఢబుద్ధులు నష్టశౌచు
లై నశింతురు పాషండు లగుచు ననుచు, శాప మొనరించె నా ద్విజసత్తముండు. 51

వ. ఇట్లన్యోన్యంబును శాపంబులం బొందియు భగవదనుగ్రహంబు గలవార లగుటం జేసి నాశంబు
నొందరై; రట్టియెడ విమనస్కుం డగుచు ననుచరసమేతుండై భవుండు సనియె నంత. 52

* ఎందువల్లనంటే వినండి. సమస్తమైన వర్ణాశ్రమాచారాలను విధించేది వేదం. వేదం లోకాలకు క్షేమం కలిగిస్తుంది. అది సనాతనమైనది. దానిని పూర్వఋషిపుంగవు లందరూ అంగీకరించారు. వేదం విష్ణువునుండి ఆవిర్భవించింది. అది శాశ్వతమైనది. పరిశుద్ధమైనది. మంగళప్రదమైనది. దానిని ఆర్యులైనవారు అనుసరిస్తారు. అటువంటి వేదాన్నీ బ్రాహ్మణులనూ నీవు నిందించావు. అందుచేత శివదీక్షను గొనువారికి మధ్యం పూజ్యమగుగాక! శివవ్రతులు భస్మమునూ, జడలనూ, ఎముకలనూ ధరింతురు గాక! మూర్ఖులై శుచిత్వము లేని వారై పాషండులై నశింతురుగాక!

ఈ విధంగా నందీశ్వరుడూ, భృగుమహర్షీ ఒకరినొకరు శపించుకున్నారు. అయినా దైవానుగ్రహంవల్ల వారు నశింపలేదు. అప్పుడు వ్యాకుల హృదయుడై శివుడు అనుచరులతో అక్కడనుండి వెళ్ళిపోయాడు.

సీ. అనఘాత్మ! యే యజ్ఞమందు సర్వశ్రేష్ఠుఁడగు హరి సంపూజ్యుఁడై వెలుంగు
నట్టి యజ్ఞంబు సమ్యగ్విధానమున సహస్రవత్సరములు నజుఁ డొనర్చెఁ
గరమొప్ప నమర గంగాయమునా సంగమావనిఁ గలుగు ప్రయాగయందు
నవభృథస్నానంబు లతిభక్తిఁ గావించి గతకల్మషాత్ములై ఘనత కెక్కి
తే. తగ నిజాశ్రమభూములఁ దలఁచి వార, లందఱును వేడ్కతోఁ జని రనుచు విదురు
నకును మైత్రేయుఁడను మునినాయకుండు, నెఱుఁగ వినిపించి వెండియు నిట్టు లనియె. 53

* సర్వశ్రేష్ఠుడైన నారాయణుడు యజ్ఞంలో పూజనీయుడు. అటువంటి యజ్ఞాన్ని బ్రహ్మణ్యులు వేయి సంవత్సరాలు యథావిధిగా చేశారు. గంగానదీ, యమునానదీ సంగమించు ప్రయాగక్షేత్రంలో సదస్యులు దీక్షా స్నానాలు చేసి పాపాలు పోగొట్టుకొని తమ తమ ఆశ్రమాలకు వెళ్ళిపోయారు అని మైత్రేయ మహర్షి విదురునితో మళ్లీయిలా చెప్పసాగాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

-: దక్షప్రజాపతి యజ్ఞము చేయునపుడు దాక్షాయణి యచ్చటికిఁ బోవుట :-

వ. అంత శ్వశురుండగు దక్షునకు జామాతయైన భర్గునకు నన్యోన్య విరోధంబు వెరుఁగుచుండ నతిచిరంబగు కాలం బరిగెనంత దక్షుండు రుద్రవిహీనంబగు యాగంబు లేనిది యైనను శర్వుతోడి పూర్వవిరోధంబునను బరమేష్ఠి కృతంబైన సకల ప్రజాపతి విభుత్వగర్వంబుననుం జేసి బ్రహ్మనిష్ఠులగు నీశ్వరాదుల ధిక్కరించి యరుద్రకంబుగా వాజపేయ సవనంబు గావించి తదనంతరంబ బృహస్పతిసవన నామకంబైన మఖంబు సేయ నుపక్రమించిన నచ్చటికిం గ్రమంబున. 54

* మామయైన దక్షునికీ, అల్లుడైన శివునికీ పరస్పర వైరం నానాటికీ పెరిగింది. ఇలా చాలా కాలం గడచింది. బ్రహ్మ దక్షుణ్ణి ప్రజాపతు లందరికీ అధ్యక్షుణ్ణి చేశాడు. ఆ అధికారగర్వంచేతనూ, పరమేశ్వరునిపై ఉన్న పగచేతనూ దక్షుడు బ్రహ్మవేత్తలనూ పరమేశ్వరుణ్ణీ ధిక్కరించి రుద్రహీనమైన "వాజపేయము" అనే యజ్ఞం చేశాడు. శివుడు లేనిది యజ్ఞం ఉండదు. అయినా దక్షుడు ఆ విధంగా చేశాడు. వాజపేయం చేసిన తరువాత "బృహస్పతి సవనం" అనే యజ్ఞాన్ని చేయటానికి దక్షుడు పూనుకున్నాడు.

చ. కర మనురక్తి న మ్మఖము గన్గొను వేడుక తొంగలింపఁగా
బరమముని ప్రజాపతి సుపర్వ మహర్షి వరుల్ సభార్యులై
పరువడి వచ్చి యందఱు శుభస్థితి దీవన లిచ్చి దక్షుచేఁ
బొరిఁ బొరి నచ్చటన్ విహిత పూజల నొందిరి సమ్ముదంబునన్. 55

* ఆ "బృహస్పతి సవనం" చూడాలని వేడుకతో మునులూ, ప్రజాపతులూ, దేవతలూ, మహర్షులూ భార్యాసహితులై వచ్చారు. దక్షుణ్ణి దీవించారు. దక్షుడు చేసిన పూజలను సంతోషంగా అందుకున్నారు.

తే. దక్షతనయ సతీదేవి దవిలి యాత్మ, సదనమున నుండి జనకుని సవనమహిమ
గగన చరులు నుతింప నా కలకలంబు, విని కుతూహలిని యయి విన్వీథిఁ జూడ. 56

వ. అయ్యవసరంబునఁ దదుత్సవ దర్శన కుతూహలులై సర్వ దిక్కులవారును జనుచుండి; రా సమయంబున. 57

* దక్షుని యజ్ఞ వైభవాన్ని కొనియాడుతూ దేవతలు ఆకాశంలో వెళ్లుతున్నారు. ఆ కలకలాన్ని కైలాసంలో ఉన్న దక్షుని కూతురైన సతీదేవి ఆలకించి కుతూహలంతో పైకి చూచింది.

అప్పుడు తన తండ్రి దక్షప్రజాపతి చేసే యజ్ఞాన్ని చూడాలనే ఉత్సాహంతో సమస్త దిక్కులలోనూ ఉండేవారు వెళ్తున్నారు.

సీ. తనరారు నవరత్న తాటంక రోచులు చెక్కుటద్దములతోఁ జెలిమిసేయ
మహనీయ తపనీయమయ పదకద్యుతు లంసభాగంబుల నావరింప
నంచిత చీని చీనాంబర ప్రభలతో మేఖలాకాంతులు మేలమాడఁ
జంచల సారంగ చారు విలోచన ప్రభలు నల్దిక్కులఁ బ్రబ్బికొనఁగ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తే. మించు వేడుక భర్తృసమేత లగుచు, మానితంబుగ దివ్యవిమానయాన
లగుచు నాకాశపథము నరుగుచున్న, ఖచర గంధర్వ కిన్న రాంగనలఁ జూచి. 58

* ఉరకలు వేసే ఉత్సాహంతో తమ తమ భర్తలతో గూడి దివ్యవిమానాలు అధిరోహించి దేవతాస్త్రీలు ఆకాశంలో వెళ్లుతూ ఉంటే సతీదేవి చూచింది. ఆ స్త్రీలు చెవి కమ్మలు నవరత్నాలు దాపినవి. ఆ చెవికమ్మల కాంతులు అద్దాలవంటి చెక్కిళ్లపై పడుతున్నవి. మేలిమి బంగారుతో చేయబడిన కాంతులు మూపులపై వ్యాపిస్తున్నవి. చీని చీనాంబరాల కాంతులు మొలనూళ్ళ కాంతులతో కలిసి మెరుస్తున్నవి. లేడి కన్నులవంటి కన్నుల వెలుగులు నాలుగు దిక్కులకూ ప్రసరిస్తున్నవి.

క. సతి దన పతి యగు నా పశు, పతిఁ జూచి సముత్సుకతను భాషించె; ప్రజా
పతి మీ మామ మఖము సు, వ్రతమతి నొనరించుచున్న వాఁడఁట వింటే; 59

* అప్పుడు సతీదేవి అతిశయించిన కుతూహలంతో తన ప్రాణపతియైన పరమేశ్వరుని చూచి ఇలా అన్నది. "విన్నారా! మీ మామగారైన దక్షప్రజాపతి దీక్షాపరుడై యజ్ఞం చేస్తున్నాడట.

క. కావున నయ్యజ్ఞమునకు, నీ విబుధగణంబు లర్థి నేగెద; రదిగో;
దేవ! మన మిప్పు డచటికిఁ, బోవలె నను వేడ్క నాకుఁ బుట్టెడు నభవా! 60

* ఆ యజ్ఞాన్ని చూడాలనే వేడుకతో అదుగో ఆ దేవతలంతా గుంపులుగా వెళ్లుతున్నారు. చూడండి! స్వామీ! మనమూ అక్కడికి వెళ్ళాలి అనే కోరిక నాకు కలుగుతుంది.

క. ఆ యజ్ఞముఁ గనుఁగొనఁగా, నా యనుజలు భక్తిఁ బ్రాణనాథుల తోడం
బాయక వత్తురు;మనముం, బోయిన నే వారి నచటఁ బొడగనఁ గల్గున్. 61

* నాయనగారి యజ్ఞాన్ని చూడటానికి నా తోబుట్టిన వాళ్ళంతా తమ తమ భర్తలతో తప్పకుండా వస్తారు. మనమూ వెళ్ళినట్లయితే అక్కడ వారందరినీ చూచే అవకాశం నాకు కలుగుతుంది.

క. జనకుని మఖమున కర్థిం, జని నీతోఁ బారిబర్హ సంజ్ఞికతఁ గడుం
దనరిన భూషణములఁ గై, కొన వేడ్క జనించె నీశ! కుజనవినాశా? 62

* శంకరా! దుష్టజన నాశంకరా! నా తండ్రి చేసే యజ్ఞానికి మీతో కలిసి వెళ్ళి అక్కడ నగలూ నాణ్యాలూ మొదలైన కానుకలను స్వీకరించాలని నాకు కోరిక ఉన్నది.

క. నాతోడను స్నేహము గల, మాతను దత్సోదరీ సమాజము ఋషి సం
ఘాతకృత మఖసమంచిత, కేతువుఁ గన వేడ్క గగనకేశ! జనించెన్. 63

* నా పై అనురాగం గల తల్లినీ, అక్కచెల్లెండ్రనూ, ఋషులు జరిపించే ఆ మహాయజ్ఞాన్ని చూడాలని వేడుక పడుతున్నాను.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. అదియునుంగాక! దేవా! మహాశ్చర్యకరంబై గుణత్రయాత్మకంబగు ప్రపంచము భవదీయ మాయా వినిర్మితం బగుటం చేసి నీకు నాశ్చర్యకరంబుగా; దయినను భవదీయ తత్త్వం బెఱుంగఁ జాలక కామినీస్వభావంబు గలిగి కృపణురాలనై మదీయ జన్మభూమిఁ గనుంగొన నిచ్ఛగించితి నని వెండియు నిట్లనియె; 64

* స్వామీ సత్త్వరజస్తమో గుణాత్మకమైన ఈ ప్రపంచం చాల ఆశ్చర్యకర మైనది. మీరు దీనిని మీ మాయచేత సృజించారు. కాబట్టి మీకు ఆశ్చర్యం కలిగించదు, కాని నేను స్త్రీని. మీ సృష్టిరహస్యం తెలిసికోలేనిదాన్ని, ఒక్కమాటు నా పుట్టిల్లు చూడాలని అనుకుంటున్నాను. మిమ్మల్ని దీనంగా వేడుకుంటున్నాను- అని మళ్లీ ఇలా అన్నది.

చ. ముదమునఁ దన్మఖోద్భవ విభూతిఁ గనుంగొన నన్యకామినుల్
పదువులు గట్టి భూషణవిభాసితలై నిజనాథయు క్తులై
మదకలహంస పాండుర సమంచిత దివ్యవిమానయానలై
యదె చనుచున్నవారు గను మభ్రపథంబున నీలకంధరా! 65

* పరమేశ్వరా! మా తండ్రి మహావైభవోపేతంగా చేసే యజ్ఞాన్ని సందర్శించే నిమిత్తం సంతోషంతో దేవతాస్త్రీలు గుంపులు గుంపులుగా వెళ్లుతున్నారు. వారంతా పలువిధాలైన ఆభరణాలు అలంకరించుకొని భర్తలతో కలిసి, రాజహంసల వలె తెల్లని రెక్కలతో కూడిన దివ్య విమానాలు ఆరోహించి ఆకాశమార్గంలో వెళ్లుతున్నారు. అదిగో! అటు చూడండి!

క. అనఘా! విను లోకంబుల, జనకుని గేహమునఁ గలుగు సకల సుఖంబుల్
తనయలు సని సంప్రీతిన్ గనుఁగొన కే రీతి నిలుచుఁ గాయము లభవా! 66

* మహాత్మా! లోకంలో తమ తండ్రి యింట జరిగే శుభకార్యాలను చూడటానికి వెళ్లకుండా ఏ ఆడు బిడ్డల ప్రాణాలు నిలుస్తాయి. మీరే చెప్పండి స్వామీ!

క. అనయముఁ బిలువక యుండం, జన ననుచిత మంటివేని జనక గురు సుహృ
జ్జననాయక గేహములకుఁ, జనుచుందురు పిలువకున్న సజ్జను లభవా! 67

* మహానుభావా! "ఎవరి ఇంటికికూడా పిలువకుండా వెళ్ళటం తగదు" అని మీరు అనవచ్చు. తండ్రి, గురువు, మిత్రుడు, రాజు మొదలగు వారియిండ్లకు పిలువకపోయినా సజ్జనులైనవారు వెళ్లడం సదాచారమే కదా!

వ. అని మఱియు నిట్లనియె; దేవా! నాయందుఁ బ్రసన్నుండవై మదీయ మనోరథంబుం దీర్ప నర్హుండవు; సమధిక జ్ఞానంబు గల నీచేత నేను భవదీయ దేహంబునం దర్ధంబున ధరియింపం బడితి; నట్టి నన్ను ననుగ్రహింప వలయునని ప్రార్థించిన మందస్మిత వదనారవిందుం డగుచు జగత్సృష్టల సమక్షంబున దక్షుండు తన్నాడిన మర్మభేదంబులైన కుహక వాక్యసాయకంబులం దలంచుచు నిట్లనియె. 68

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఈ విధంగా ప్రార్థించి సతీదేవి శంకరునితో మళ్లీ ఇల్లా అన్నది. "నేను మీ అర్ధాంగిని. మీరు మీ శరీరంలో సగం భాగంలో ప్రేమతో నన్ను ధరించారు. కాబట్టి స్వామీ! నన్ను అనుగ్రహించి నా కోరిక సఫలం చేయండి".

సతీదేవి ఈ ప్రకారం ప్రార్థించే సరికి శివుడు చిరునవ్వు నవ్వాడు. పూర్వం సృష్టికర్తలైన ప్రజాపతుల సన్నిధిలో దక్షుడు తనను పలికిన ములుకులవంటి పలుకులను జ్ఞప్తికి తెచ్చుకున్నాడు. మనస్సులో నాటుకున్న ఆ దూషణ వాక్కులు మరువలేక సతీదేవితో ఇలా అన్నాడు.

సీ. కల్యాణి! నీ మాట గడునొప్పు; బంధువుల్ పిలువకుండినను సంప్రీతిఁ జనుదు
రంటి; విదియు లెస్సయైనను దేహాభిమాన మదమున నమర్షమునను
గడఁగి యారోపిత ఘనకోప దృష్టులు గారేనిఁ బోఁదగుఁగాని వినుము
వినుత విద్యా తపో విత్త వయో రూప కులములు సుజనులకును గుణంబు;

తే. లివియ కుజనులయెడ దోషహేతుకంబు, లై వివేకంబు సెఱుచు; మహాత్ములైన
వారి మాహాత్మ్యమాత్మ గర్వమునఁ జేసి, జడులు పొడగానఁ జాలరు జలజనేత్ర! 69

* దేవీ! నీ మాటలు ఎంతో యుక్తంగా ఉన్నాయి. బంధువులు పిలువకపోయినా ప్రాజ్ఞులైనవారు ప్రీతితో వెళ్ళుతారని నీవు చెప్పింది కూడా బాగుంది. దేహాభిమానంవల్ల కలిగిన మదం చేతనూ, ఆగ్రహావేశంచేతను వారు ద్వేష రోషాలను ప్రదర్శించకపోతే వెళ్లవచ్చు. కాని నీ తండ్రి సరసుడు కాడు విను! విద్య, తపస్సు, ధనం, వయస్సు, రూపం, కులం- ఇవి మంచివారికి సుగుణములేకాని చెడ్డవారి విషయంలో ఇవే గుణాలు దోషకారణాలై వారి బుద్ధిని పాడు చేస్తాయి. సుందరీ! మంద బుద్ధులు మదోన్మత్తులై మహాత్ముల గొప్పతనాన్ని గుర్తింపలేరు.

క. విను; మట్టి కుటిలు లగు దు, ర్జనుల గృహంబులకు బంధుసరణిని బోవం
జనదు! వినీతుల కది గడు, ననుచిత మైయుండు నింతి! యది యెట్లనినన్. 70

* కల్యాణీ! అటువంటి కపట బుద్ధులగు దుర్జనుల యిండ్లకు చుట్టరికాన్ని పాటించి వెళ్లటం వివేకవంతులైన వారికి తగని పని.

ఆ. కుటిలబుద్ధు లయిన కుజనుల యిండ్లకు, నార్యు లేగ, వా రనాదరమున
బొమలు ముడివడంగ భూరి రోషాక్షులై, చూతు రదియుఁగాక సుదతి! వినుము. 71

* కుటిల స్వభావంగల కుజనుల గృహాలకు సుజనులు వెళ్లరు. అలా వెళ్లి నట్లయితే ఆ కలుషాత్ములు కనుబొమలు చిట్లించి ద్వేషంతో రోషంతో ఉరిమి ఉరిమి చూస్తారు. అంతేకాదు. విను!

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

చ. సమద రిపుప్రయుక్త పటుసాయక జర్జరితాంగుఁ డయ్యు దుః
ఖమును దొఱంగి నిద్రఁ గనుఁ గాని కృశింపఁడు మానవుండు; నో
యుమ! విను మిష్ట బాంధవదురుక్తులు మర్మము లంట నాటఁ జి
త్తమున నహర్నిశంబుఁ బరితాపము నొంది కృశించు నెప్పుడున్. 72

* బలవంతుడైన శత్రువు ప్రయోగించిన బాణాలచేత శరీరం తూట్లుపడినా ఆ బాధను భరించి వ్యక్తి ఎలాగో నిద్రపోతాడేకాని, క్రుంగి కృశించిపోడు. దాక్షాయణీ! దగ్గరి చుట్టాల దురహంకారంతో కూడిన దుర్భాషలంటావా అవి గుండెల్లో లోతుగా గ్రుచ్చుకొంటాయి. వ్యక్తిని నిద్రపోనియ్యవు. మాటిమాటికి బాధకలిగిస్తూ అహర్నిశం కృశింపజేస్తాయి.

క. విను లోకోత్కృష్టుఁడు ద, క్షునికిఁ దనూభవలలోనఁ గూరిమిసుత వై
నను నా సంబంధంబున, జనకునిచేఁ బూజఁ బడయఁజాలవు తరుణీ! 73

* తరుణీ! గొప్పవాడైన నీ తండ్రి దక్షుడు కుమార్తె లందరి కంటే నిన్నే ఎక్కువ ప్రేమిస్తాడు. అయినా ఇప్పుడు నా సంబంధం వల్ల నీవు నీ తండ్రి యింట్లో ఏ మాత్రమూ గౌరవం పొందలేవు.

వ. అదియె ట్లతనిచేత భవత్సంబంధంబునం జేసి పూజఁ బడయమికి నతనికి నీకు విరోధంబునకు హేతు వెట్టిదని యంటివేని. 74

* "మీ భార్యను కావటంవల్ల నాకు సత్కారం జరగదని అంటున్నారు. మీ ఇద్దరికి అంతటి విరోధం ఎలా సంభవించింది?" అని నీవు ప్రశ్నింపవచ్చు. వివరిస్తాను, విను.

మ. నిరహంకార నిరస్తపాప సుజనానింద్యోల్లస త్కీర్తిఁ గొం
దఱు కామించి యశక్తులై మనములన్ దందహ్య మానేంద్రియా
తురులై యూరక మచ్చరింతురు; మహాత్ముం డీశ్వరుండైన యా
హరితో బద్ధ విరోధముం దొడరు దైత్యశ్రేణిచందంబునన్. 75

* అహంకారమూ, దోషములూ లేనివారు కావటంచేత సజ్జనులకు గొప్ప కీర్తి లభిస్తుంది. అట్టి కీర్తి తమకూ దక్కాలి అని కొందరు కోరుకుంటారు. కాని వారు అసమర్థులు కావటంవల్ల వారికి కీర్తిరాదు. అందుచేత మనస్సులో కుతకుత ఉడికిపోతారు. భగవంతుడైన విష్ణుమూర్తిపై రాక్షసులు పగను పెంచుకున్నట్లు, కారణం లేకుండానే దుర్జనులు సజ్జనులపై అసూయ పెంచుకుంటారు.

వ. అదియునుం గాక నీ వతనికిం బ్రత్యుత్థానాభివందనంబులు గావింపకుండుటం జేసి యతండు తిరస్కృతుండయ్యె నంటివేని లోకంబున జను లన్యోన్యంబును బ్రత్యుత్థానాభి వందనంబులు గావింతు, రదియు ప్రాజ్ఞు లయినవారు సర్వభూతాంతర్యామియైన పరమపురుషుండు నిత్యపరిపూర్ణుండు గావునఁ గాయిక వ్యాపారం బయుక్తంబని తదుద్దేశంబుగా మనంబునంద నమస్కారాదికంబులు గావింతురుగాని దేహాభిమానంబులు గలుగు పురుషులందుఁ గావింపరు, గాన

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నేనును వాసుదేవ శబ్దవాచ్యుండు, శుద్ధ సత్త్వమయుండు, నంతఃకరణంబునందు నావరణ విరహితుండును నయి ప్రకాశించు వాసుదేవునకు నా హృదయంబున నెల్లప్పుడు నమస్కరించు చుండుదు; నిట్లనపరాధినైన నన్నుఁ బూర్వంబున బ్రహ్మలు సేయు సత్త్రంబు నందు దురుక్తులం జేసి పరాభవించి మద్ద్వేషియై దక్షుండు భవజ్జనకుండైన నతఁడు దదనువర్తు లయిన వారలును జూడఁదగరు; కావున మద్వచనాతిక్రమంబుం జేసి యరిగితివేని నచట నీకుఁ బరాభవంబు సంప్రాప్తం బగు; లోకంబున బంధుజనంబులవలనఁ బూజ వడయక తిరస్కారంబు వొందుట చచ్చుటయ కాదే; యని పలికి మఱియు నభవుండు, పొమ్మని యనుజ్ఞ యిచ్చిన నచ్చట నవమానంబునం జేసి యశుభంబగు ననియు, నిచ్చటఁ బొమ్మనక నివారించిన మనోవేదన యగు ననియు మనంబునం దలపోయుచు నూరకుండె; నంత. 76

* "మీరు ఆయన్ని చూచి లేచి ఎదురు వెళ్లి నమస్కరించలేదు. అందువల్ల అవమానం భరించలేక పగ పెంచు కున్నాడు" అని నీవు అనవచ్చు. లోకంలో సామాన్యజనులు ఒకరినొకరు ఎదురువెళ్లి నమస్కారం చేస్తారు. ప్రాజ్ఞులైన వారు భగవంతుడు సర్వాంతర్యామి కాబట్టి శరీర నమస్కారం తగదని ఆయనను ఉద్దేశించి మనస్సులోనే నమస్కారం మొదలైనవి చేస్తారు; అంతేకాని, దేహాభిమానంగల పురుషులకు శరీర నమస్కారం చేయరు. అందువల్ల నేనుకూడా భగవంతుడూ, కేవల సత్త్వగుణ సంపన్నుడూ, అంతరంగంలో నిరంతరం నిండి ఉండేవాడూ అయిన వాసుదేవునకు నా హృదయంలోనే నమస్కరిస్తుంటాను. ఏ పాపమూ ఎరుగని నన్ను పూర్వం ప్రజాపతులు చేసే యజ్ఞంలో నీ తండ్రి నిందించి పరాభవించాడు. అందువల్ల నీ తండ్రి దక్షుడు నాతో విరోధం కొనితెచ్చుకున్నాడు. నన్ను ద్వేషించే దక్షుడూ, అతని అనుచరులూ నీకు చూడదగనివారు. నా మాట కాదని వెళ్ళినట్లయితే అక్కడ నీకు అవమానం జరిగి తీరుతుంది. లోకంలో బంధువులచేత గౌరవం పొందకుండా అవమానం పొందటం మరణంతో సమానం!" ఈ విధంగా శంకరుడు సతీదేవిని హెచ్చరించాడు. పొమ్మని అనుజ్ఞ యిస్తే అక్కడ అవమానం జరిగి హాని కలుగుతుందని, పోవద్దని అడ్డుపెట్టితే సతీదేవి మనస్సుకి కష్టం కలుగుతుందనీ తన మనస్సులో భావించి, ఎటూ చెప్పకుండా మహాదేవుడు మౌనం వహించాడు.

సీ. సతి సుహృద్దర్శనేచ్ఛాప్రతికూల దుఃఖస్వాంత యగుచు నంగములు వడఁక
నందంద తొరఁగెడు నశ్రుపూరంబులు గండభాగంబులఁ గడలుకొనఁగ
నున్నత స్తనమండలోపరిహారముల్ వేఁడి నిట్టూర్పుల వెచ్చఁ గంద
నతిశోకరోషాకులాత్యంత దోదూయమానమై హృదయంబు మలఁగుచుండ

తే. మఱియుఁ గుపితాత్మయై స్వసమానరహితు, నాత్మ దేహంబు సగ మిచ్చినట్టి ధవుని
విడిచి మూఢాత్మ యగుచు నవ్వెలఁది సనియె, జనకుఁ జూచెడు వేడుక సందడింప. 77

* తన బంధుమిత్రులను దర్శించాలనే కుతూహలం సఫలం కాక పోవటం వల్ల సతీదేవి మనస్సులో దుఃఖం పొంగి పొరలింది. అవయవాలు కంపించాయి. కన్నీళ్లు చెక్కిళ్ళపై జాలువారాయి. వక్షఃస్థలం మీది ముత్యాలహారాలు నిట్టూర్పుల వేడికి కందిపోయాయి. శోకంతో కోపాతిరేకంతో సతీదేవి మనస్సు చలించి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కలత చెందింది. ఆ కోపంలో ఆమె వివేకం కోల్పోయింది. తనతో సరిసమానుడు లేని స్వామిని, తన శరీరంలో సగమిచ్చిన స్వామిని, తన స్వామిని పరమేశ్వరుణ్ణి విడిచి పెట్టి తండ్రిని చూడాలనే కుతూహలం అతిశయించగా ఒంటరిగా పుట్టింటికి బయలుదేరింది.

వ. ఇట్లతిశీఘ్రగమనంబున. 78

సీ. మానిని చనుచుండ మణిమన్మదాది సహస్ర సంఖ్యాత రుద్రానుచరులు
యక్షులు నిర్భయులై వృషభేంద్రుని మున్నిడి కొనుచు నమ్ముదిత దాల్చు
కందుకాంబుజశారికా తాళవృంత దర్పణ ధవళాతపత్ర ప్రసూన
మాలికా సౌవర్ణమణివిభూషణ ఘనసార కస్తూరికా చందనాది

తే. వస్తువులు గొంచు నేగి శర్వాణిఁ గదిసి, శంఖదుందుభి వేణు నిస్వనము లొప్ప
మానితంబైన వృషభేంద్రయానఁ జేసి, యజ్ఞభూమార్గులై యర్థి నరిగి యరిగి. 79

* అలా అతివేగంగా వెళ్ళిపోతున్న సతీదేవి వెనుక మణిమంతుడు మొదలైన వేలకొలది ప్రమథులూ, యక్షులూ బయలుదేరారు. నందీశ్వరుడు వారి ముందున నడుస్తున్నాడు. సతీదేవికి కావలసిన పూబంతులు, పద్మాలు, గోరువంకలు, విసనకర్రలు, అద్దాలు,వెల్లగొడుగు, పూలదండలు, మణులు కూర్చిన బంగారు నగలు, పచ్చకర్పూరం, కస్తూరి, మంచిగంధం మొదలైన వస్తువులను వెంటతీసుకొని వెళ్ళి ఆమెను కలుసుకున్నారు. సతీదేవిని వృషభవాహనంపై కూర్చుండబెట్టి శంఖాలు, నగారాలు, పిల్లంగ్రోవులూ మ్రోగిస్తూ యజ్ఞం జరిగే ప్రదేశంవైపు ప్రయాణం సాగించారు.

వ. ముందట. 80

చ. మనమున మోదమందుచు నుమా తరుణీమణి గాంచె దారు మృ
త్కనక కుశాజినాయస నికాయ వినిర్మిత పాత్ర సీమము
న్ననుపమ వేదఘోష సుమహత్పశు బంధన కర్మభూమమున్
మునివిబుధాభిరామము సముజ్జ్వల హోమము యాగధామమున్. 81

* సతీదేవీ, ప్రమథగణాలూ తమముందు యజ్ఞశాలను చూశారు.ఆ యజ్ఞశాలలో కొయ్యతో, మట్టితో, బంగారంతో, లోహంతో చేసిన పాత్రలూ; దర్భలతో, జింకతోళ్లతో చేసిన వస్తువులూ ఉన్నాయి. వేదఘోషలు మిన్నుముట్టుతున్నాయి. ఒకచోట యజ్ఞ పశువును బంధించారు. మునులూ, దేవతలూ తమతమ స్థానాలలో కూర్చుని ఉన్నారు. హోమాలు చేస్తున్నారు. యజ్ఞం వైభవోపేతంగా జరుగుతున్నది.

వ. ఇట్లు గనుంగొని యజ్ఞశాలం బ్రవేశించిన. 82

క. చనుదెంచిన య మ్మగువను, జననియు సోదరులుఁ దక్క సభఁ గల జను లె
ల్లను దక్షువలని భయమున, ననయము నపు డాదరింపరైరి మహాత్మా! 83

* సతిదేవీ, ప్రమథగణాలూ యజ్ఞశాలలో అడుగు పెట్టారు. సతీదేవిని చూడగానే తల్లీ, తోబుట్టువులూ అనురాగంతో ఆదరించారు. సభలో ఉన్న తక్కినవారు దక్షునికి భయపడి ఆమెను గౌరవించకుండా ఊరకున్నారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

క. నెఱిఁ దల్లియుఁ బినతల్లులుఁ, బరిరంభణ మాచరింపఁ బరితోషాశ్రుల్
దొరఁగఁగ డగ్గుత్తికతో, సరసిజముఖి సేమ మరయ సతి దా నంతన్. 84

* తల్లీ, పినతల్లులూ సతీదేవిని కౌగిలించుకొని ఆనంద బాష్పాలు కారుస్తూ గద్గద స్వరంతో "అమ్మా! క్షేమమా'' అని అడిగారు.

క. జనకుం డవమానించుట, యును సోదరు లర్థిఁ దనకు నుచిత క్రియఁ జే
సిన పూజల నందక శో, భన మరసిన మాఱుమాటఁ బలుకక యుండెన్. 85

* తండ్రి తనవైపు తలెత్తి చూడకుండా అవమానించటం వల్ల తోబుట్టువులు చేసిన గౌరవమును సతీదేవి అందుకోలేదు. వారి మాటలకు బదులు చెప్పలేకపోయింది.

వ. ఇట్లు తండ్రిచే నాదరింపబడనిదై విభుండైన యీశ్వరునందు నాహ్వాన క్రియాశూన్యత్వ రూపంబైన తిరస్కారంబును, నరుద్ర భాగంబైన యజ్ఞంబునుం గనుంగొని నిజరోషానలంబున లోకంబులు భస్మంబు సేయంబూనిన తెఱంగున నుద్రేకించి రుద్రవిద్వేషియుఁ గ్రతుకర్మాభ్యాస గర్విష్ఠుండునగు దక్షుని వధియింతు మనుచు లేచిన భూతగణబుల నివారించి రోషావ్యక్త భాషణంబుల నిట్లనియె; లోకంబున శరీరధారులైన జీవులకుఁ బ్రియాత్మకుండైన యీశ్వరునకుఁ బ్రియాప్రియులును నధికులును లే; రట్టి సకల కారణుండును నిర్మత్సరుండును నైన రుద్రునందు నీవు దక్క నెవ్వండుప్రతికూలం బాచరించు? నదియునుంగాక మిముబోఁటి వారలు పరులవలని గుణంబు లందు దుర్గుణంబులన యాపాదింతురు; మఱియుం గొందఱు మధ్యస్థులైన వారలు పరుల గుణంబులయందు దోషంబుల నాపాదింపరు; గొందఱు సాదువర్తనంబు గలవారలు పరుల దోషంబులనైన గుణంబులుగా ననుగ్రహింతురు. మఱియుం గొంద ఱుత్తమోత్తములు పరులయందు దోషంబుల నాపాదింపక తుచ్ఛగుణంబులు గలిగినను సద్గుణంబులుగాఁ గై కొందు, రట్టి మహాత్ముల యందు నీవు పాపబుద్ధి గల్పించితివి అని వెండియు నిట్లను; మహాత్ములగు వారల పాదధూళిచే నిరస్తప్రభావులై జడస్వభావంబు గల దేహంబు నాత్మ యని పల్కు కుజనులగు వారు మహాత్ముల నిందించు టాశ్చర్యంబుగా; దదియు వారి కనుచితం బగు నని వెండియు నిట్లనియె. 86

* తండ్రి తన భర్తను యజ్ఞానికి ఆహ్వానించకుండా అవమానించాడనీ, శివునికి భాగం కల్పించకుండా యజ్ఞం జరిపిస్తున్నాడనీ సతీదేవి గ్రహించింది. తన కోపాగ్ని జ్వాలలతో లోకాలను బూడిద చేయాలన్నంత ఉద్రేకం వచ్చింది. అప్పుడు ప్రమథ గణాలు శివుని ద్వేషించి యజ్ఞం చేస్తున్నాననే దురహంకారంతో మిడిసి పడుతున్న దక్షుణ్ణి హత మారుస్తాం అని ముందుకు దూకారు. సతీదేవి వారిని వారించింది. రోషా వేశంతో తండ్రివైపు చూచి యిలా అన్నది. పరమేశ్వరుడు లోకంలోని ప్రాణులందరికీ ఎంతో యిష్టమైవాడు. ఆ మహాదేవునికి ఇష్టమైనవారు గానీ, ఇష్టం లేనివారు గానీ ఎవరూ లేరు. ఈ విశ్వంలో ఆయనకంటే అధికులు లేరు. సకల విశ్వానికి కారణము ఈశ్వరుడే. ఆయనకు ఎవరియందూ ద్వేషం లేదు. అలాంటి దేవదేవుని

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నీవు తప్ప లోకంలో ఇంకెవ్వడూ ద్వేషించడు. అవమానించటానికి పూనుకోడు. అంతేకాదు. కొందరు నీవంటివారు ఇతరుల గుణాలలో దోషాలను ఆరోపిస్తారు. కొందరు మధ్యస్థు లుంటారు. వారు పరుల గుణాలనే గ్రహిస్తారు. దోషాలను గ్రహించరు. సత్పురుషులు కొంద రుంటారు. వారు దోషాలను గూడ గుణాలుగా గ్రహిస్తారు. ఇక ఉత్తమోత్తము లైనవారు కొంద రుంటారు. వారు పరులయందు దోషాలను ఆపాదింపరు. వారి నీచ గుణాలను సైతం సద్గుణాలుగా పెద్ద చేసి గౌరవిస్తారు. అటువంటి మహాత్ములపై నీవు ద్వేష బుద్ధితో దోషాలను ఆరోపిస్తున్నావు. జడపదార్థమైన దేహమునే ఆత్మ అని వాదించు దుర్జనులు సజ్జనులై వారిని నిందించుటలో వింతలేదు. మహాత్ముల పాదధూళి ముందు వెలవెలబోయిన తేజముగల వారు అంతకంటే చేసేది ఏముంటుంది?

సీ. అనయంబు "శివ" యను నక్షరద్వయ మర్థి వాక్కునఁ బలుక భావమునఁ దలఁప
సర్వజీవులు పాపసంఘముల్ సెడు; నట్టి మహితాత్మునందు నమంగళుండ
వగు నీవు విద్వేషి వగుట కాశ్చర్యంబు నందెద, వినుము నీ వదియుఁ గాక
చర్చింప నెవ్వని చరణపద్మంబుల నరసి బ్రహ్మానంద మను మరంద

తే. మతుల భక్తిని దమ హృదయంబు లనెడి, తుమ్మెదలచేతఁ గ్రోలి సంతుష్టచిత్తు
లగుదు రత్యంత విజ్ఞాను; లట్టి దేవు, నందు ద్రోహంబు సేసి; తే మందు నిన్ను? 87

* 'శివ' అను రెండు అక్షరాలను ఆసక్తితో నోటితో పలికిన మనస్సులో తలచినా సమస్త ప్రాణుల సర్వ పాపాలూ నశిస్తాయి. అలాంటి మంగళ స్వరూపుడూ, మహానుభావుడూ అయిన శివుణ్ణి, అమంగళ మనస్కుడవయిన నీవు ద్వేషించుట విచిత్రంగా ఉన్నది. గొప్ప విజ్ఞానులు అయినవారు ఆ పరమ శివుని పాదారవిందాలను ధ్యానిస్తూ బ్రహ్మానందమనే మకరందాన్ని తమ మనస్సులనే తుమ్మెదల ద్వారా భక్తిపారవశ్యంతో త్రాగి ధన్యులౌతారు. అలాంటి దేవదేవునికి నీవు ద్రోహం చేశావు. నిన్ను ఏమనాలి?

క. మఱియును న మ్మహితాత్ముని, చరణ సరోజాత యుగము సకలజగంబుల్
నెఱిఁ గొలువఁ గోరు కోర్కులు, దరమిడి వర్షించ నతనిఁ దగునే తెగడన్? 88

* అదీగాక ఆ పరమేశ్వరుని చరణకమల ద్వయం, కొలిచేవారికి కోరిన కోర్కెలన్నీ కురిపిస్తుంది. అటువంటి మహానుభావుణ్ణి నిందించటం న్యాయమా?

చ. పరఁగఁ జితాస్థిభస్మ నృకపాలజటాధరుఁడుం బరేత భూ
చరుఁడు పిశాచయుక్తుఁడని శర్వు నమంగళుగాఁ దలంప రె
వ్వరు; నొకఁ డీవు దక్క, మఱి వాక్పతి ముఖ్యులు నమ్మహాత్ము స
చ్చరణ సరోజ రేణువులు సమ్మతిఁ దాల్తురు మస్తకంబులన్. 89

* శ్మశానంలో వసించినా, ఎముకలనూ బూడిదనూ కపాలాలనూ ధరించినా, భూతాలతో కలిసి చరించినా శివుడు మంగళస్వరూపుడే. నీవంటి మూర్ఖులు తప్ప శివుణ్ణి "అమంగళు"డని మరెవ్వరూ భావింపరు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

బ్రహ్మదేవుడు మొదలైనవారు ఆ మహాత్ముని పాదపద్మపరాగాలను తమ శిరస్సులపై పరమానందంతో ధరిస్తారు.

చ. నెలకొని ధర్మపాలన వినిర్మలు భర్గుఁ దిరస్కరించు న
క్కలుషుని జిహ్వఁ గోయఁ దగుఁ గా; కటు సేయఁగ నోపఁడేని దాఁ
బొలియుట యొప్పు; రెంటికిఁ బ్రభుత్వము సాలమిఁ గర్ణరంధ్రముల్
బలుపుగ మూసికొంచుఁ జనఁ బాడి యటందురు ధర్మవర్తనుల్. 90

* ధర్మ రక్షణ దీక్షాపరుడైన హరుని అవమానించే పాపాత్ముని నాలుక పరపర కోసివేయాలి. అలా చేయటానికి శక్తి లేకపోతే శివనిందను వహించిన తానే చావాలి. రెండూ చేతకాని పక్షంలో చెవులు రెండూ గట్టిగ మూసుకొని అక్కడి నుంచి వెంటనే వెళ్ళి పోవటం న్యాయమని ధర్మజ్ఞులు చెబుతారు.

వ. అది గావున. 91

మ. జనుఁ డజ్ఞానమునన్ భుజించిన జుగుప్సంబైన యన్నంబు స
య్యన వెళ్ళించి పవిత్రుఁడైన గతి దుష్టాత్ముండవై యీశ్వరున్
ఘను నిందించిన నీ తనూభవ ననం గా నోర్వ, నీ హేయ భా
జన మైనట్టి శరీరమున్ విడిచి భాస్వచ్ఛుద్ధిఁ బాటిల్లెదన్. 92

* అందువల్ల దుష్టబుద్ధితో ఈశ్వరుని నిందించిన నీకు కుమార్తెను అనిపించుకొనుట నాకు ఇష్టం లేదు. తెలియక తిన్న దుష్టాన్నాన్ని మానవుడు కక్కివేసి పరిశుద్ధుడు అవుతాడు కదా! అలాగే నేనూ నీవల్ల ప్రాప్తించిన ఈ పాడు శరీరాన్ని పరిత్యజించి పవిత్రురాలను అవుతాను.

వ. అదియునుం గాక దేవతల కాకాశ గమనంబును, మనుష్యులకు భూతల గమనంబును, స్వాభావికంబు లయినట్లు ప్రవృత్తినివృత్తి లక్షణ కర్మంబులు రాగవైరాగ్యాధికారంబులుగా వేదంబులు విధించుటం జేసి రాగయుక్తులై కర్మతంత్రు లయిన సంసారులకు వైరాగ్యయుక్తులయి యాత్మారాము లయిన యోగిజనులకు విధి నిషేధరూపంబు లయిన వైదిక కర్మంబులు గలుగుటయు లేకుండుటయు నైజంబు లగుటంజేసి స్వధర్మ నిష్ఠుం డగువాని నిందింప జన; దా యుభయకర్మ శూన్యుండు బ్రహ్మభూతుండు నయిన సదాశివునిఁ గ్రియాశూన్యుండని నిందించుట పాపం బగు, తండ్రీ! సంకల్పమాత్ర ప్రభవంబు లగుటం జేసి మహాయోగి జనసేవ్యంబు లయిన యస్మదీయంబు లగు నణిమాద్యష్టైశ్వర్యంబులు నీకు సంభవింపవు; భవదీయంబులగు నైశ్వర్యంబులు ధూమ మార్గ ప్రవృత్తులై యాగాన్న భోక్తలైన వారిచేత యజ్ఞశాలయందె చాల నుతియింపంబడి యుండుఁగాన నీ మనంబున నే నధిక సంపన్నుండ ననియుఁ, జితాభస్మాస్థిధారణుండైన రుద్రుండు దరిద్రుం డనియును గర్వింపం జన దని వెండియు నిట్లనియె. 93

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* సంసారులకు అగ్నిహోత్రాలు మొదలైన ప్రవృత్తికర్మలనూ, విరక్తులకు శమదమాది నివృత్తి కర్మలనూ వేదాలు విధించాయి. దేవతలకు ఆకాగమనమూ, మానవులకు భూగమనమూ సహజమైనట్లు సంసారులకూ, విరక్తులకూ వేరు వేరు ధర్మాలు సహజాలు. విధినిషేధ రూపాలైన వైదిక కర్మలు ధర్మాసక్తులైన సంసారులకేగాన ఆత్మారాములైన యోగులకు కాదు. అందుచేత స్వధర్మపరులైన వారిని నిందింపకూడదు. శివుడు బ్రహ్మస్వరూపుడు. ప్రవృత్తి నివృత్తి కర్మలకు అతీతుడు.

అందువల్ల క్రియాశూన్యుడని సదాశివుని నిందించటం మహాపాపం. తండ్రీ! సంకల్పమాత్రం చేతన ప్రాప్తించే అణిమాది అష్టైశ్వర్యాలు మేము పొందగలం. మహాయోగీంద్రులకు సైతం ఆరాధింపదగిన ఆ మహాసిద్ధులను తలక్రిందుగా తపస్సు చేసినా నీవు పొందలేవు. నీ భోగభాగ్యాలను యజ్ఞశాలలో హోమధూమాలు రేపుతూ, యజ్ఞాన్నాలను భుజించేవారు మాత్రమే స్తోత్రం చేస్తారు. మా సంపదలు అలాంటివి కావు, అణిమాది సంపదలు, కోరిన మాత్రాననే మేము పొందగలము. మహాయోగులు మాత్రమే వాటిని పొందగలరు. అందువల్ల నేను చాలా సంపన్నుడననీ, చితాభస్మధారియైన రుద్రుడు దరిద్రుడనీ గర్వపడకు.

ఉ. నీలగళాపరాధి యగు నీకుఁ దనూభవ నౌట చాలదా!
చాలుఁ గుమర్త్య! నీదు తనుజాత ననన్ మది సిగ్గు పుట్టెడి
న్నేల ధరన్ మహాత్ములకు నెగ్గొనరించెడి వారి జన్మముల్
గాలుపనే? తలంప జనకా! కుటిలాత్మక! యెన్ని చూడఁగన్! 94

* సకలలోక శుభంకరుడైన శంకరునికి క్షమింపరాని అపరాధం చేసిన నీకు నేను పుత్రికను కావటం నా దురదృష్టం. ఇక చాలు. నీచుడా! నీ కూతుర్ని అని చెప్పుకోటానికి కూడా నేను సిగ్గుపడుతున్నాను. మాననీయులైన మహాత్ములకు కీడు తలపెట్టే వారి పుట్టుకలు పూడ్చిపెట్టనా? మంట పెట్టనా?

చ. వరవృషకేతనుండు భగవంతుఁడు నైన హరుండు నన్ను నా
దర పరిహాస వాక్యముల "దక్షతనూభవ!" యంచుఁ బిల్వ నేఁ
బురపురఁ బొక్కుచున్ ముదముఁ బొందక నర్మవచస్స్మితంబులం
దొఱఁగుదు? నీ తనూజ నను దుఃఖముకంటెను జచ్చు టొప్పగున్. 95

* ఇకముందు నందివాహనుడూ భగవంతుడూ అయిన పరమేశ్వరుడు ఆదరంగానో పరిహాసంగానో "దాక్షాయణీ" అని నన్ను పిలిచినప్పుడు నేను దుఃఖంతో కుమిలిపోతాను. కాని పూర్వం లాగా ఆనందించలేను. చిరునవ్వులు చిందించలేను. నీకు కూతురునై పుట్టానే అని వాపోవటంకంటే చచ్చిపోవటం చాల మంచిది.

వ. అని యిట్లు యజ్ఞ సభామధ్యంబునం బ్రతికూలుండగు దక్షు నుద్దేశించి పలికి కామక్రోధాది శత్రువిఘాతిని యగు సతీదేవి యుదఙ్ముఖియయి జలంబుల నాచమనంబు సేసి శుచియై మౌనంబు ధరియించి జితాసనయై భూమియం దాసీన యగుచు యోగమార్గంబునం జేసి శరీరత్యాగంబు సేయం దలచి. 96

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఈ విధంగా సతీదేవీ యజ్ఞసభామండప మధ్యంలో నిలబడి ప్రతిపక్షుడైన దక్షుణ్ణి వీక్షించి పలికింది. అరిషడ్వర్గాన్ని జయించి ఉత్తరదిక్కు మొగమై, ఆచమించి, శుచియై, మౌనం తాల్చి, నేలపై కూర్చుండి యోగమార్గం ద్వారా శరీరాన్ని విడిచిపెట్టాలని నిశ్చయించుకొన్నది.

సీ. వరుసఁ బ్రాణాపాన వాయునిరోధంబు గావించి వాని నేకముగ నాభి
తలమునఁ గూర్చి యంతట నుదానముదాక నెగయించి బుద్ధితో హృదయపద్మ
మున నిల్పి వాని మెల్లన కంఠమార్గము నను మఱి భ్రూమధ్యమున వసింపఁ
జేసి శివాంఘ్రి రాజీవ చింతనముచే నాథునిఁ దక్క నన్యంబుఁ జూడ

తే. కమ్మహాత్ముని యంక పీఠమ్మునందు, నాదరంబున నుండు దేహంబు దక్షు
వలని దోషంబునను విడువంగఁ దలఁచి, తాల్చెఁ దనువున ననిలాగ్ని ధారణములు. 97

* ప్రాణాపానాలను నిరోధించి వాటిని నాభిప్రదేశంలో ఏకం చేసింది. ఆ తరువాత ఉదానం వరకు పైకి కొనిపోయి బుద్ధితో కలిపి భ్రూమధ్యభాగానికి చేర్చింది. ఏకాగ్రమైన మనస్సుతో పరమశివుని పాదపద్మాలను ధ్యానించింది. ఆ దేవ దేవుడు ప్రేమాంకంలో ఉంచుకొని ఆదరించే తన దేహాన్ని దక్షుని ద్రోహానికి ప్రతీకారంగా పరిత్యజించటం కోసం తనలో యోగాగ్నిని రగుల్కొల్పింది.

వ. ఇట్లు ధరియించి గత కల్మషంబైన దేహంబు గల సతీదేవి నిజయోగ సమాధి జనితం బయిన వహ్నిచేఁ దత్క్షణంబ దగ్ధ యయ్యె నంత. 98

* ఈ విధంగా గతకల్మషమైన సతీదేవి దేహం ఆ త్యాగమయి యోగసమాధి నుండి పుట్టిన అగ్నిలో భగ్గుమని భస్మమైపోయింది.

క. అది గనుఁగొన హాహాధ్వని, వొదలఁగ నిట్లనిరి మానవులుఁ ద్రిదశులు నీ
మదిరాక్షి యకట! దేహము, వదలెఁ గదా! దక్షుతోడి వైరము కతనన్. 99

* అదిచూచి అక్కడ ఉన్న మానవులూ, దేవతలూ హాహాకారాలు చేశారు. "అయ్యో! పాపం! ఈ సతీదేవి దక్షునిమీది కోపంతో శరీరాన్ని పరిత్యజించిందిగదా!" అని అన్నారు.

వ. మఱియు నిట్లనిరి. 100

సీ. సకల చరాచర జనకుఁడై నట్టి యీ దక్షుండు దనకూర్మి తనయ మాన
వతి పూజనీయ యీసతి దనచే నవమానంబు నొంది సమక్షమందుఁ
గాయంబు దొఱఁగంగఁ గనుఁగొను చున్నవాఁడిట్టి దురాత్ముఁ డెందేనిఁ గలఁడె?
యనుచుఁ జిత్తంబుల నాశ్చర్యములఁ బొంది, రదియునుఁగాక యిట్లనిరి యిట్టి

తే. దుష్టచిత్తుఁడు బ్రహ్మబంధుండు నయిన, యీతఁ డనయంబుఁ దా నపఖ్యాతిఁ బొందు
నిందఁబడి మీఁద దుర్గతిఁ జెందుగాక, యనుచు జనములు వలుకు న య్యవసరమున. 101

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* పరమేశ్వరుని సతి అయిన ఈ సతి అభిమానవతి అత్యంత పూజ్యురాలు. సకల చరాచరాలను సృష్టించిన ఈ దక్షుడు తన అనుగు పుత్రికను అవమానించాడు. తన తనయ తన యెదుటనే తన తనువు త్యజిస్తూ ఉంటే నివారించకుండా గ్రుడ్లప్పగించి చూస్తూ ఊరకున్నాడు. ఇలాంటి పాపాత్ముడు ప్రపంచంలో ఎక్కడైనా ఉన్నాడా? అని ఆశ్చర్యపడ్డారు. వీడు దుష్టుడు, నికృష్టుడు; పేరుకు మాత్రమే బ్రాహ్మణుడు, వీడి ప్రతిష్ఠ మట్టిలో కలిసిపోతుంది. వీడి బ్రతుకు నిందాలపా లవుతుంది. వీడికి నరకం తప్పదు అంటూ దూషించారు.

క. దేహము విడిచిన సతిఁ గని, బాహాబల మొప్ప రుద్ర పార్షదులును ద
ద్రోహిం ద్రుంచుటకై యు, త్సాహంబున లేచి రసిగదాపాణులునై. 102

* సతీదేవీ దేహాన్ని విడిచి పెట్టడం చూచిన ప్రమథగణాలూ అవక్రపరాక్రమంతో కత్తులూ, గదలూ, ధరించి శివద్రోహియైన దక్షుణ్ణి శిక్షించడానికి ఉత్సాహంతో ముందుకు దూకారు.

క. ఆ రవ మపు డీక్షించి మ, హారోషముతోడ భృగుమహాముని క్రతు సం
హారక మారక మగు నభి, చారకహోమం బొనర్చె సరభసవృత్తిన్. 103

* ఆ సందడిని చూచి అధ్వర్యుడు అయిన భృగుమహర్షి అగ్రహోదగ్రుడై యజ్ఞనాశకులను నశింపజేసే అభిచార హోమం వెంటనే ప్రారంభించాడు.

వ. ఇట్లు దక్షిణాగ్ని యందు వ్రేల్చిన నందుఁ దపం బొనర్చి సోమలోకంబున నుండు సహస్ర సంఖ్యలు గల "ఋభు" నామధేయులైన దేవత లుదయించి బ్రహ్మతేజంబునం జేసి దివ్యవిమానులై యుల్కుకంబులు సాధనంబులుగా ధరియించి రుద్రపార్షదులయిన ప్రమథ గుహ్య గణంబులఁ బాఱందోలిన వారును బరాజితులైరి, తదనంతరంబ నారదువలన నభవుండు దండ్రిచే నసత్కృతురా లగుటం జేసి భవాని పంచత్వంబు నొందుటయుం బ్రమథగణంబులు ఋభునామక దేవతలచేఁ బరాజితు లగుటయు విని. 104

* భృగుమహర్షి దక్షిణాగ్ని యందు వేల్వగానే, తపస్సుచేసి సోమలోకాన్ని పొందిన 'ఋభువులు' అనే దేవతలు వేలకొలది అందులో నుండి వెంటనే పుట్టారు. బ్రహ్మతేజస్సుతో వెలిగిపోతూ, దివ్యవిమానాలు ఎక్కి కొరవులు ఆయుధాలుగా పూని, ప్రమథ గణాలనూ, గుహ్యక గణాలనూ పారదోలారు.

తండ్రిచే అవమానితురాలై దాక్షాయణి తనువు చాలించడమూ, ప్రమథగణాలు ఋభువుల చేతిలో ఓడిపోవటమూ పరమేశ్వరుడు నారదుని వల్ల విన్నాడు.

శా. ఆద్యుం డుగ్రుఁడు నీలకంఠుఁ డిభదైత్యారాతి దష్టోష్ముఁడై
మాద్యద్భూరి మృగేంద్ర ఘోషమున భీమప్రక్రియన్ నవ్వుచున్
విద్యుద్వహ్ని శిఖాసముచ్చయరుచిన్ వెల్గొందు చంచజ్జటన్
సద్యః క్రోధముతోడఁ బుచ్చి వయిచెన్ క్ష్మాచక్రమధ్యంబునన్. 105

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* అప్పుడు దేవాదిదేవుడూ మహోగ్రస్వభావుడూ, నీలగ్రీవుడూ, గజాసుర గర్వాపహారియైన శివుడు ఔడు గరచి మదించిన సింహంవలె గర్జించాడు; భయంకరంగా నవ్వాడు. మెరుపు తీగవలె అగ్నిజ్వాలా మాలిక వలె ప్రకాశించే జడను ఒక దానిని మహాకోపంతో పెరికి భూమి మీద విసరికొట్టాడు.

వ. ఇట్లు పెఱికివైచిన రుద్రుని జటయందు. 106

* అలా పెరికివేసిన జటయందు.

-: శివుఁడు వీరభద్రుచే దక్షయజ్ఞంబు ధ్వంసంబు సేయించుట. :-

సీ. అభ్రంలిహాదభ్ర విభ్ర మాభ్ర భ్రమ కృన్నీలదీర్ఘ శరీర మమరఁ
బ్రజ్వలజ్జ్వలన దీప్త జ్వాలికా జాల జాజ్వల్యమాన కేశములు మెఱయఁ
జండ దిగ్వేదండ శుండాభ దోర్దండ సాహస్రధృతి హేతిసంఘ మొప్ప
వీక్షణత్రయ లోకవీక్షణద్యుతి లోక వీక్షణతతి దుర్నిరీక్షముగను

తే. గ్రకచ కఠిన కరాళ దంష్ట్రలు వెలుంగ, ఘన కపాలాస్థి వనమాలికలును దనర
నఖిలలోక భయంకరుఁ డగుచు "వీర, భద్రుఁ" డుదయించె మాఱట రుద్రుఁ డగుచు. 107

* ఆ విధంగా పరమేశ్వరుడు పెరికివైచిన జడనుండి సకల లోకాలకూ భయం కలిగిస్తూ, రెండవరుద్రుని వలె వీరభద్రుడు ఉదయించాడు. ఆయన సుదీర్ఘమైన నల్లని దేహం ఆకాశాన్ని అంటి కాలమేఘ మేమో అనే భ్రాంతి కలిగిస్తున్నది. ఆయన తలవెంట్రుకలు భగభగమండే అనలజ్వాలామాలలవలె ప్రకాశిస్తున్నాయి. ఆయన దిగ్గజాల తొండాల వంటి వేయి బాహుదండాలలో అసంఖ్యాకా లయిన ఆయుధాలు మెరుస్తున్నాయి. ఆయన మూడుకన్నులనే చండమార్తాండ ప్రకాశం లోకుల కన్నులకు తేరిపార జూడరాకుండా ఉంది. ఆయన కోరలు రంపాలలాగా కఠినంగా కర్కశంగా భయంకరంగా ఉన్నాయి. మెడనిండా కపాలమాలలు వ్రేలాడుతున్నాయి.

తే. వీరభద్రుండు విహత విద్వేషి భద్రుఁ, డగుచుఁ దన వేయి చేతుల మొగిచి వినయ
మెసఁగ నే నేమి సేయుదు? నెఱుఁగ నాకు, ఆనతిమ్మన్న నతని క య్యభవుఁ డనియె. 108

* వీరభద్రుడు శత్రు సంహారం తలపెట్టినవాడై తన వేయి చేతులను మోడ్చి వినయ వినమ్రుడై "స్వామీ" నేను ఏమి చేయాలి? ఆజ్ఞాపించండి!" అని అడిగాడు. అప్పుడు ఈశ్వరుడు ఇలా అన్నాడు.

చ. గురుభుజశౌర్య! భూరిరణకోవిద! మద్భటకోటి కెల్ల నీ
వరయ వరూధినీవరుఁడవై చని యజ్ఞము గూడ దక్షునిన్
బరువడిఁ ద్రుంపు; మీ వచట బ్రాహ్మణతేజ మజేయ మంటి వే
నరిది మదంశసంభవుఁడవై తగు నీకు నసాధ్య మెయ్యెడన్? 109

వ. అని కుపిత చిత్తుండై యాజ్ఞాపించిన నట్లకాక యని. 110

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* "యుద్ధ విద్యా విశారదుడవైన వీరాధివీరుడా! మన ప్రమథ గణాల కందరికీ నీవు సేనాధిపతివై సాగిపో! యజ్ఞంతో కూడా దక్షుణ్ణి హతమార్చు. బ్రాహ్మణ తేజం అజేయమని సందేహింపకు. శివాంశ సంభవుడవైన నీకు ముల్లోకాలలో అసాధ్యమైనది లేనేలేదు" అని రుద్రుడు కోపోద్రేకంతో వీరభద్రుణ్ణి ఆజ్ఞాపించాడు. వీరభద్రుడు, "చిత్తం అలాగే చేస్తాను." అన్నాడు.

చ. అనఘుఁడు రుద్రుఁ జేరి ముదమారఁ బ్రదక్షిణ మాచరించి వీ
డ్కొని యనివార్య వేగమునఁ గుంభిని గ్రక్కదలన్ ఝళంఝళ
ధ్వని మణినూపురంబులు పదంబుల మ్రోయఁగ భీషణ ప్రభల్
దనరఁ గృతాంతకాంతక శితస్ఫుట శూలముఁ బూని చెచ్చెరన్. 111

* అప్పుడు వీరభద్రుడు సంతోషంతో పరమశివునికి ప్రదక్షిణం చేసి ఆయన దగ్గర సెలవు తీసుకున్నాడు. కాలయముణ్ణి సైతం నేలగూల్చ జాలిన వాడిశూలాన్ని చేతపట్టాడు. చరణయుగళాన తాల్చిన మణినూపురాలు ఝళం ఝళ ధ్వనులు చేస్తుండగా బయలుదేరాడు. అనివార్యమైన ఆయన గమన వేగానికి ధరిత్రి దద్దరిల్లింది.

చ. సరభసవృత్తి నట్లరుగు సైన్యపదాహత ధూత ధూళి ధూ
సరిత కుబేరదిక్తటము సభ్యులు దక్షుఁడుఁ జూచి "యెట్టి భీ
కరతమ?" మంచనం, 'దమము గాదు, రజఃపటలం' బటంచు ని
వ్వెఱపడి పల్కి రాత్మల వివేకవిహీనతఁ బొంది వెండియున్. 112

* మహావేగంతో వస్తున్న సైన్యం కాళ్ల త్రొక్కిళ్ల వల్ల ఎగరగొట్టబడిన ధూళికి కావిరి క్రమ్మిన ఉత్తరపుదిక్కును యజ్ఞశాలలోని సభ్యులూ దక్షుడూ చూచారు. "అబ్బా! ఎంత భయంకరమైన కారుచీకటి!" అని అనుకున్నారు. "కారు చీకటి కాదు, కాళ్ల దుమ్ము!" అని మళ్లీ భయపడ్డారు. వివేకం గోల్పోయారు. ఇలా అనుకోసాగారు.

సీ. ఈ ధూళి పుట్టుట కెయ్యది హేతువో? విలయ సమీరమా? పొలయ దిపుడు;
ప్రాచీనబర్హి ధరాపతి మహితోగ్రశాసనుఁ డిపుడు రాజ్యంబు సేయఁ
జోర సంఘములకో రారాదు; మఱి గోగణాళి రాకకు సమయంబు గాదు;
కావున నిప్పుడు కల్పావసానంబు గాఁబోలు; గా కటు గాక యున్న

తే. నిట్టి యౌత్పాతిక రజ మెందేనిఁ గలదె?, యనుచు మనముల భయమంది రచటి జనులు
సురులు దక్షుఁడు; నంతఁ బ్రసూతి ముఖ్య, లయిన భూసురకాంత లిట్లనిరి మఱియు. 113

* ఈ విధంగా దుమ్ము రేగటానికి కారణం ఏమిటబ్బా! ప్రళయ కాల ప్రభంజనమా! ఇది కల్పాంత సమయం కాదే. దొంగల గుంపు వస్తున్నదేమో అంటే చండశాసనుడైన ప్రాచీనబర్హి రాజ్యం చేస్తున్నాడు. కాబట్టి చోర సంఘాలకు అవకాశం లేదే! పోని ఆవుల మందలు వస్తున్నా యందామా, ఇది సాయం సమయం కాదే; కాకపోతే కల్పాంతమే వచ్చిందేమో! లేకపోతే యిలాంటి దుశ్శకునాలను సూచించే ధూళి ఎలా

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వస్తుంది? అని అక్కడ ఉన్న జనులూ, దేవతలూ, దక్షుడూ భయపడ్డారు. "ప్రసూతి" మొదలైన బ్రాహ్మణ స్త్రీలు ఇలా అన్నారు.

క. తన కూఁతులు సూడఁగ జని, తనయను సతి ననపరాధఁ దగవఱి? యి ట్లె
గ్గొనరించిన యీ దక్షుని, ఘనపాప విపాక మిదియుఁ గాఁదగు ననుచున్. 114

* దక్షుడు తన కుమార్తెలు అందరూ చూస్తుండగా ఏ అపరాధమూ ఎరుగని తన కూతురు సతీదేవిని అవమానించాడు. ఆమెకు అన్యాయంగా కీడు చేశాడు. ఈ ధూళి ఆ మహాపాపానికి ఫలితం అయి ఉంటుంది.

వ. వెండియు నిట్లనిరి: కుపితాత్ముండైన దక్షుండు దనకూఁతుతో విరోధంబు సాలక జగత్సంహార కారణుం డయిన రుద్రునిం గ్రోధింపఁజేసె; న మ్మహాత్ముం డెంతటివాఁ డన్నం బ్రళయకాలంబున. 115

* అలిగి తన కూఁతుతో విరోధం పెట్టుకున్నాడు. అది చాలక సకల లోక ప్రళయం కరుడైన హరునికి ఆగ్రహం కలిగించాడు. ఆ మహాత్ముడు ఎంతటివాడో తెలుసుకోలేకపోయాడు.

సీ. సుమహిత నిశిత త్రిశూలాగ్ర సంప్రోత నిఖిల దిక్కరి రాజనివహుఁ డగుచుఁ
జటులోగ్రనిష్ఠుర స్తనిత గంభీరాట్టహాస నిర్భిన్నాఖిలాశుఁ డగుచు
భూరి కరాళవిస్ఫార దంష్ట్రాహతి పతిత తారాగణ ప్రచయుఁ డగుచు
వివిధహేతి వ్రాత విపుల ప్రభాపుంజ మండిత చండదోర్దండుఁ డగుచు

తే. వికట రోష భయంకర భ్రుకుటి దుర్ని, రీక్ష్య దుస్సహ తేజోమహిమఁ దనర్చి
ఘన వికీర్ణ జటాబంధ కలితుఁ డగుచు, నఖిల సంహార కారణుం డయి నటించు. 116

* ఆ పరమశివుడు ప్రళయ కాలంలో మహోగ్రమైన తన త్రిశూలాగ్రాన దిగ్గజాలను గుదిగ్రుచ్చుతాడు. దిక్కులన్నీ దద్దరిల్లి బీటలువారు విధంగా ఉరుము ఉరిమినట్లు గంభీరంగా అట్టహాసం చేస్తాడు. తన వికట కఠోర దంష్ట్రా ఘాతములతో నక్షత్ర మండలాన్ని జలజల నేల రాలుస్తాడు. తన భీకర కరాలలో ధగధగ మెరిసే నానా విధాలైన ఆయుధాలను ధరిస్తాడు. ప్రచండ క్రోధంతో భయంకరంగా కనుబొమలు ముడివేసి తేరిచూడరాని తేజస్సుతో విరాజిల్లుతాడు. విశాల జటాజూటం ముడి వీడిపోయేటట్లు విలయ తాండవం చేస్తూ సర్వమును సంహరిస్తాడు.

తే. అట్టి దేవునిఁ ద్రిపుర సంహార కరునిఁ, జంద్రశేఖరు సద్గుణసాంద్రు నభవు
మనము రోషింపఁ జేసిన మంగళములఁ, బొంద వచ్చునె పద్మగర్భునకునైన? 117

అటువంటి దేవదేవునికి, మహాదేవునికి, త్రిపురసంహారునికి, చంద్రకళాధరునికి, సకల సద్గుణ విభవునికి, అభవునికి ఆగ్రహం తెప్పించి బ్రహ్మదేవుడు కూడ శుభములు పొందలేడు.

వ. అని యి ప్విధంబున భయవిహ్వలలోచనలై పలుకుచున్న సమయంబున మహాత్ముండైన దక్షునకు భయావహంబులై సహస్ర సంఖ్యాతంబులైన మహోత్పాతంబులు భూనభోంతరంబులఁ గానంబడు చుండె; నా సమయంబున రుద్రానుచరులు నానావిధాయుధంబులు ధరియించి కపిల పీత వర్ణంబులు గలిగి వామనాకారులు, మకరోదరాననులునై యజ్ఞశాలా ప్రదేశంబునం బరువులు

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

వెట్టుచుఁ గదియం జనుదెంచి దక్షాధ్వర వాటంబులు విటతాటంబులు సేయుచుం గొందఱు ప్రాగ్వంశంబు, గొందఱు పత్నీశాలయుఁ, గొందఱు సదస్యశాలయుఁ, గొంద ఆగ్నీధ్రశాలయుఁ, గొందఱు యజమానశాలయుఁ, మహానస గృహంబును విధ్వంసంబులు గావించిరి; మఱియుఁ గొందఱు యజ్ఞపాత్రంబుల నగ్నులం జెఱచిరి; వెండియుఁ గొందఱు హోమాగ్ను లార్చిరి; పదంపడి కొందఱు హోమకుండంబులయందు మూత్రంబులు విడిచిరి; కొంద ఉత్తరవేదిక మేఖలలు ద్రెంచిరి; కొందఱు మునుల బాధించిరి; కొందఱు తత్పత్నుల వెఱపించిరి; మరికొందఱు దేవతా నిరోధంబు గావించిరి; అంత మణిమంతుండు భృగువును, వీరభద్రుండు దక్షునిఁ, జండీశుండు పూషుని, భృగుని నందీశ్వరుండును బట్టిరి. ఇవ్విధంబున సదస్యదేవర్త్విజ్నికాయంబుల శిలల ఱువ్వియు, జానువులఁ బొడిచియు, నఱచేతుల నడిచియు, కూర్పరంబులఁ బొడిచియు, వివిధబాధలం బఱచిన వారు కాందిశీకులై యెక్కడెక్క డేనియుం జనిరి. మఱియును- 118

* అని ఈ విధంగా భయంతో వెర్రి చూపులు చూస్తూ పలికారు. అప్పుడు దక్షునికి భయం కలిగిస్తూ వేలకొలది అపశకునాలు భూమిపైనా ఆకాశంపైనా కన్పించాయి. గోరోజనంవంటి వర్ణంకలవారూ, పసుపు పచ్చని వర్ణం కలవారూ, పొట్టివారూ, మొసలిపొట్టవంటి ముఖాలు కలవారూ అయిన ప్రమథగణాలు పెక్కురకాలైన ఆయుధాలు ధరించి యజ్ఞశాలలోకి పరుగులు పెట్టారు. దక్షుని యజ్ఞ ప్రదేశాలను చెల్లాచెదరు చేశారు. కొందరు ప్రాగ్వంశమునూ, కొందరు పత్నీశాలనూ, కొందరు సదస్యశాలనూ, కొందరు ఆగ్నీధ్రశాలనూ, కొందరు యజమానశాలనూ, కొందరు పాకశాలనూ భగ్నం చేశారు. మరికొందరు యజ్ఞపాత్రలనూ అగ్నులనూ ధ్వంసం చేశారు. ఇంకా కొందరు హోమాగ్నులను ఆర్పివేశారు. కొందరు హోమకుండాలను అల్లకల్లోలం చేసి అపవిత్రం చేశారు. కొందరు ఉత్తరవేదికా మేఖలలను త్రెంచివేశారు. కొందరు మునులను బాధించారు. కొందరు ముని భార్యలను భయపెట్టారు. కొందురు దేవతలను కాలు కదలనీయకుండా అడ్డుకున్నారు. అటు తర్వాత మణిమంతుడు భృగువునూ, వీరభద్రుడు దక్షుణ్ణి, చండీశ్వరుడు పూషుణ్ణీ, నందీశ్వరుడు భగుణ్ణీ పట్టుకున్నారు. ఈ విధంగా సదస్యులనూ, దేవతలనూ, ఋత్విక్కులనూ రాళ్లతో రువ్వి, మోకాళ్లతో క్రుమ్మి, అరచేతులతో చరిచి, మోచేతులతో పొడిచి పెక్కు బాధలు పెట్టగా వారు భయపడి దిక్కు తెలియక ఎక్క డెక్కడికో పారిపోయారు.

క. మును దక్షుఁ డభవుఁ బలుకఁగఁ, గను గీఁటిన భగునిఁ బట్టి కన్నులు పెకలిం
చెను నందీశ్వరుఁ డచ్చటి, జనముల హాహారవంబు సందడి గొలుపన్. 119

* పూర్వం దక్షుడు శివుణ్ణి నిండు సభలో నిందించేటప్పుడు కన్ను గీటిన భగుణ్ణి పట్టుకొని నందీశ్వరుడు కన్నులు పీకివేశాడు. అప్పుడు అక్కడి జనం అయ్యో! అయ్యో! అని గగ్గోలు పెట్టారు.

తే. కుపితుఁడై నాఁడు భవుని దక్షుఁడు శపింపఁ, బరిహసించిన పూషుని పండ్లు డుల్లఁ
గొట్టె బలభద్రుఁ డాకళింగుని రదంబు, లెలమి డులిచిన పగిదిఁ జండీశ్వరుండు. 120

* పూర్వం దక్షుడు కోపంతో శివుణ్ణి శపించినప్పుడు పకపక నవ్విన పూషుని పండ్లు, కళింగుని పండ్లు బలరాముడు రాలగొట్టినట్లు చండీశ్వరుడు రాలగొట్టాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. తగవేది దక్షుఁ డా సభ, నగచాపుఁ దిరస్కరించునాఁ డట శ్మశ్రుల్
నగుచుం జూపుట నా భృగు, పగకై శ్మశ్రువులు వీరభద్రుఁడు వెఱికిన్. 121

* దక్షుడు అన్యాయంగా ఆనాడు సభలో శివుని అవమానించి నప్పుడు నవ్వుతూ మీసమూ గడ్డమూ దువ్విన భృగుణ్ణి పట్టుకొని వాని మీసమూ గడ్డమూ వీరభద్రుడు పెరికివేశాడు.

సీ. అతుల దర్పోద్ధతుండై వీరభద్రుండు గైకొన దక్షువక్షంబుఁ ద్రొక్కి
ఘనశితధారాసిఁ గొని మేను వొడిచియు మంత్రసమన్విత మహిత శస్త్ర
జాలావినిర్భిన్న చర్మంబు గల దక్షుఁ జంపఁగా లేక విస్మయము నొంది
తద్వధోపాయంబు దన చిత్తమునఁ జూచి కంఠనిష్పీడనగతిఁ దలంచి

క. మస్తకము ద్రుంచి యంచితామర్షణమున, దక్షిణానలమున వేల్చెఁ దదనుచరులు
హర్షమును బొంద, నచటి బ్రాహ్మణజనంబు, లాత్మలను జాల దుఃఖంబు లందుచుండ. 122

* వీరభద్రుడు సాటిలేని దర్పంతో విజృంభించిన వాడై దక్షుణ్ణి క్రింద పడవేసి రొమ్ముమీద ఎక్కి త్రొక్కిపట్టి వాడి అంచు కలిగిన కత్తితో ఒడలంతా తూట్లు పొడిచాడు. కాని మంత్ర పూతాలయిన అనేక శస్త్రాస్త్రాలతో గట్టిపడిన చర్మం గల అతణ్ణి హతమార్చలేక ఆశ్చర్యపడ్డాడు. చివరకు అతణ్ణి చంపే ఉపాయాన్ని మనస్సులో ఆలోచించి మెడ నులిమి శిరస్సు తునిమి మహాకోపంతో భగభగ మండే దక్షిణాగ్ని కుండంలో పడవేసి భస్మం చేశాడు. ఆ వీర విజృంభణానికి వీరభద్రుని అనుచరులు ఆనందించారు. అక్కడి బ్రాహ్మణులు మనస్సులో చాలా బాధ పడ్డారు.

వ. ఇట్లు వీరభద్రుండు దక్షునియాగంబు విధ్వంసంబు గావించి నిజవాసంబైన కైలాసంబునకుఁ జనియె న య్యవసరంబున. 123

* ఈ విధంగా వీరభద్రుడు దక్షుని యజ్ఞాన్ని ధ్వంసంచేసి తన నివాసమైన కైలాసానికి వెళ్లిపోయాడు.

-: దేవతలు వీరభద్రాదులచేఁ బరాజితులై బ్రహ్మతో విన్నవించుట. :-

చ. హరభటకోటిచేత నిశి తాసి గదా కరవాల శూల ము
ద్గర ముసలాది సాధన విదారిత జర్జరితాఖిలాంగులై
సురలు భయాకులాత్ము లగుచున్ సరసీరుహజాతుఁ జేరి త
చ్చరణ సరోరుహంబులకు సమ్మతిఁ జాఁగిలి మ్రొక్కి నమ్రులై. 124

* శివభటుల చేతులలోని వాడి కత్తులు, గదలు, శూలాలు, ఇనుప గుదియలు, రోకళ్లు మున్నగు ఆయుధాల దెబ్బలకు అవయవాలన్నీ నులినులి కాగా, దేవతలు భయంతో గుండె చెదరి బ్రహ్మదేవుణ్ణి సమీపించి ఆయన పాదపద్మాలపైబడి సాష్టాంగ నమస్కారాలు చేశారు.

క. తము ధూర్జటి సైనికు లగు, ప్రమథులు దయమాలి పెలుచ బాధించుట స
ర్వముఁ జెప్పి రనుచు మైత్రే, య మునీంద్రుండు విదురుతోడ ననియెన్; మఱియున్. 125

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఈ విధంగా చతురాస్యుని శరణుజొచ్చిన దేవతలు తమను శివుని సైనికులైన ప్రమథులు నిర్దాక్షిణ్యంగా నిరోధించి బాధించి వేధించిన విషయమంతా ఆయనకు విన్న వించుకున్నారు అని మైత్రేయ మహర్షి విదురునితో చెప్పి మళ్లీ ఇలా అన్నాడు.

తే. ఇంతయును మున్ను మనమున నెఱిఁగి యున్న, కతన విశ్వాత్మకుండును గమలలోచ
నుండు నన నొప్పు నారాయణుండు నజుఁడుఁ, జూడ రారైరి తాము దక్షుని మఖంబు. 126

* ఇదంతా ముందే మనస్సులో తెలుసుకొని ఉండటం చేత విశ్వస్వరూపుడు అయిన నారాయణుడు, బ్రహ్మదేవుడూ దక్షుని యజ్ఞాన్ని చూడటానికి రాలేదు.

వ. అని చెప్పి సుర లిట్లు విన్న వించినఁ జతుర్ముఖుండు వారల కిట్లనియె. 127

క. ఘన తేజోనిధి పురుషుం, డనయంబుఁ గృతాపరాధుఁ డయినను దా మ
ల్లన ప్రతికారముఁ గావిం, చిన జనులకు లోకమందు సేమము గలదే? 128

* దేవతలు ఈ విధంగా చెప్పగా బ్రహ్మ దేవతలతో ఇలా అన్నాడు. మహాతేజస్సంపన్నుడైనవాడు ఒక వేళ పొరపాటు పని చేసినప్పుడు అతనికి తిరిగి అపకారం చేసేవాడు ఈ లోకంలో క్షేమంగా బతకలేడు.

వ. అని మఱియు నిట్లనియె. 129

క. క్రతుభాగార్హుం డగు పశు, పతి నీశ్వరు నభవు శర్వు భర్గుని దూరీ
కృత యజ్ఞభాగుఁ జేసిన, యతి దోషులు దుష్టమతులు నగు మీరింకన్. 130

* యజ్ఞంలో హవిర్భాగం అందుకోటానికి అన్ని విధాలా యోగ్యుడైన పశుపతి, పరాత్పరుణ్ణి, పరమేశ్వరుణ్ణి యజ్ఞ భాగానికి దూరం చేసిన దుష్టులు, దుర్మార్గులు, ధూర్తులు మీరు.

సీ. పూని యే దేవుని బొమముడి మాత్రాన లోకపాలకులును లోకములును
నాశ మొందుదుదు; రట్టి యీశుండు ఘన దురుక్త్యస్త్ర నికాయ విద్ధాంతరంగుఁ
డును బ్రియా విరహితుండును నైనవాఁ డమ్మహాత్ముని ద్రిపుర సంహారకరుని
మఖపునస్సంధానమతి నపేక్షించు మీరలు సేరి శుద్ధాంతరంగు లగుచు

తే. భక్తి నిష్ఠలఁ దత్పాద పద్మ యుగళ, ఘన పరిగ్రహ పూర్వంబు గాఁగ నతని
శరణ మొందుఁ డతండు ప్రసన్నుఁ డయినఁ దివిరి మీ కోర్కి సిద్ధించు దివిజులార! 131

* దేవాదిదేవుడైన ఆ మహాదేవుడు ఒక్క మాటు కోపంతో కనుబొమలు ముడివేస్తే చాలు, లోకపాలకులూ నశిస్తారు; లోకాలూ నశిస్తాయి. ఆ మహనీయుని మనస్సు దక్షుని దురుక్తులు అనే బాణాలు గ్రుచ్చుకొని ఇదివరకే నొచ్చింది. ఇప్పుడు ఆ మహాత్మునికి పత్నివియోగం కూడా ప్రాప్తించింది. తిరిగి యజ్ఞాన్ని సక్రమంగా పూర్తి చేయాలనే కోర్కె మీకు ఉన్నట్లయితే త్రిపుర సంహారుడైన ఆ హరుని,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఆ మహాదేవుని, ఆ మహానుభావుని నిండుహృదయంతో, నిర్మల భక్తితో ఆశ్రయించండి. ఆయన పాదపద్మాల పైబడి శరణు వేడండి. ఆ దయామయుడు దయదలిస్తే మీ కోర్కె నెరవేరుతుంది.

వ. అని మఱియు నిట్లనియె; న ద్దేవుని డాయం జన వెఱతు మని తలంపకుం; డతనిఁ జేరు నుపాయం బెఱింగింపు మంటిరేని నేను నింద్రుండును మునులును మీరలును మఱియు దేహధారు లెవ్వరేని న మ్మహాత్ముని రూపంబు నతని బలపరాక్రమంబుల కొలఁదియు నెఱుంగం జాల; మతండు స్వతంత్రుండు గావునఁ దదుపాయం బెఱింగింప నెవ్వఁడు సమర్థుండగు? నయిన నిపుడు భక్తపరాధీనుండును శరణాగత రక్షకుండును నగు నీశునిఁ జేరంబోవుద మని పలికి పద్మసంభవుండు దేవ పితృగణ ప్రజాపతులం గూడి కైలాసాభిముఖుండై చని చని. 132

* మేము ఆయనను సమీపించటానికి భయపడుతున్నాము- అని భావించకండి. ఆయన దగ్గరకు పోయే ఉపాయము నన్ను చెప్పమంటారా! చెబుతాను వినండి. నేనూ, దేవేంద్రుడూ, మునులూ, మీరు, దేహధారులూ ఎవరుకూడా ఆ మహాత్ముని స్వరూపాన్నీ, ఆయన బలపరాక్రమాల పరిమాణాన్నీ తెలుసుకోలేము. ఆయన సర్వస్వతంత్రుడు. కాబట్టి ఆయనను సమీపించే ఉపాయం చెప్పటానికి ఎవ్వరూ సమర్థులు కారు. అయిన ఆయన భక్తులకు అధీనుడు. శరణు జొచ్చిన వారిని రక్షించేవాడు. అందుచేత ఆయన వద్దకు మనము అందరమూ కలిసి వెళ్లటం మంచిది అని చెప్పి బ్రహ్మ దేవుడు దేవతలనూ, పితృదేవతలనూ, ప్రజాపతులనూ వెంటబెట్టుకొని బయలుదేరాడు.

ఉ. భాసురలీలఁ గాంచిరి సుపర్వులు భక్తజనైక మానసో
ల్లాసముఁ గిన్నరీజన విలాసము నిత్యవిభూత మంగళా
వాసము సిద్ధ గుహ్యక నివాసము రాజత భూవికాసి కై
లాసముఁ గాంతి నిర్జిత కులక్షితిభృత్సుమహద్విభాసమున్. 133

* అలా వెళ్లినవారై భక్తుల మనస్సుకు అపరిమితమైన ఆనందం కల్గించేది, కిన్నరాంగనలు విలాసంగా విహరించేదీ, శాశ్వతాలయిన ఐశ్వర్యాలకూ శుభాలకూ స్థానమైనదీ, సిద్ధులూ యక్షులూ నివసించేదీ, వెండి వెలుగులతో నిండినదీ, తన అనంతకాంతులతో కుల పర్వతాల శోభావైభవాన్ని పరాభూతం చేసేదీ అయిన కైలాస శైలాన్ని బ్రహ్మాది దేవతలు కనులపండువుగా దర్శించారు.

సీ. ధాతు విచిత్రితోదాత్త రత్న ప్రభా సంగతోజ్జ్వల తుంగ శృంగములను
గిన్నర గంధర్వ కింపురుషాప్సరో జన నికరాకీర్ణ సానువులును
మానిత నిఖిల వైమానిక మిథున స ద్విహరణైక శుభ ప్రదేశములును
గమనీయ నవమల్లికా సుమనోవల్లికా మతల్లీ లసత్కందరములు

తే. నమర సిద్ధాంగనా శోభితాశ్రమములు, విబుధజన యోగ్య సంపన్నివేశములును
గలిగి బహువిధ పుణ్యభోగముల నొప్పు వినుత సుకృతములకు దండ వెండికొండ. 134

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* ధాతు ద్రవాలతో పలురంగులు కలిగిన రత్నాల కాంతులతో ఆ వెండి కొండ ఎత్తైన శిఖరాలు ప్రకాశిస్తున్నాయి. ఆ కొండచరియలు కిన్నరులు, గంధర్వులు, కింపురుషులు, అప్సరసలు మున్నగువారితో నిండి ఉన్నాయి. దేవతలు భార్యలతో కూడి విమానాలపై ఆ యా ప్రదేశాలలో విహరిస్తున్నారు. గుహలచుట్టూ చిక్కని విరజాజి పూలతీగలు అల్లుకొని ఉన్నాయి. అక్కడి ఆశ్రమాలలో దేవతాస్త్రీలు సిద్ధస్త్రీలూ ఉంటున్నారు. దేవతలు సంచరించటానికి అక్కడి చోట్లన్నీ తగి ఉన్నాయి. చేసిన పుణ్యాలను పెక్కురకాల భోగాలను అక్కడ అనుభవిస్తున్నారు. ఆ వెండి కొండ "పుణ్యాల పూలదండగా" ఉన్నది.

వ. అది మఱియును మందార పారిజాత సరల తమాల సాల తాల తక్కోల కోవిదార శిరీ షార్జున చూత కదంబ నీప నాగ పున్నాగ చంపక పాటలాశోక వకుళ కుంద కురవక కన కామ్ర శతపత్ర కింశు కైలా లవంగ మాలతీ మధూక మల్లికా పనస మాధవీ కుటజోదుంబ రాశ్వత్థ ప్లక్ష వట హింగుళ భూర్జ పూగ రాజపూగ జంబూ ఖర్జూ రామ్రాత ప్రియాళు నారికేళేంగుద వేణు కీచక ముఖర తరుశోభితంబును, గలకంఠ కాలకంఠ కలవింక రాజకీర మత్తమధుకర నానా విహంగ కోలాహల నినదబధిరీభూత రోదోంతరాళంబును, సింహ తరక్షు శల్య గవయ శరభ శాఖామృగ వరాహ వ్యాఘ్ర కుర్కుర రురు మహిష వృక సారంగ ప్రముఖ వన్యసత్త్వ సమాశ్రయ విరాజితంబును, గదళీషండ మండిత కమల కహ్లార కైరవ కలిత పులినతల లలిత కమలాకర విహరమాణ కలహంస కారండవ సారస చక్రవాక బక జలకుక్కుటాది జలవిహంగకుల కూజిత సంకులంబును, సలిల కేళీవిహరమాణ సతీరమణీ రమణీయ కుచమండల విలిప్తమృగమద మిళిత హరిచందన గంధ సుగంధి జలపూరిత గంగా తరంగిణీ సమావృతంబును నైన కైలాస పర్వతంబు వొడగని యరవింద సంభవ పురందరాది దేవగణంబు లత్యద్భుతానందంబులం బొంది ముందటఁ దారహార హేమమయ విమాన సంకులంబును; బుణ్యజన మానినీ శోభితంబును నైన యలకాపురంబుఁ గడచి తత్పుర బాహ్య ప్రదేశంబునం దీర్థపాదుండైన పుండరీకాక్షు పాదారవింద రజః పావనంబును, రతికేళీ వ్యాసంగ పరిశ్రమ నివారక సలిల కేళీవిలోల దేవ కామినీ పీనవక్షోజ విలిప్తకుంకుమ పంక సంగత పిశంగవర్ణ వారిపూర విలసితంబునునై, నందాలక నందాభిధానంబులు గల నదీద్వితయంబు దాఁటి తత్పురోభాగంబున వనగజ సంఘృష్ట మలయజ పరిమిళిత మలయపవ నాస్వాదన ముహుర్ముహు రున్మదిత మానస పుణ్యజనకామినీ కదంబంబును, వైదూర్యసోపాన సమంచిత కనకోత్పల వాపీ విభాసితంబును, గింపురుష సంచార యోగ్యంబును నగు సౌగంధిక వన సమీపంబు నందు. 135

* ఆ వెండికొండ మందారాలు, పారిజాతాలు, తెల్లతెగడలు, కానుగు, మద్ది, తాడి ,తక్కోల, ఎఱ్ఱకాంచనం, దిరిసెనం, ఏరుమద్ది, తియ్యమామిడి, కడిమి, మంకెన, నాగకేసరం, సురపొన్న, సంపెంగ, పాటలం, అశోకం, పొగడ, మొల్ల, గోరింట, మామిడి, తామర, మోదుగ, ఏలకి, లవంగం, జాజి, ఇప్ప, మల్లె, పనస, పూవుల గురివెంద, కొండ మల్లె, మేడి, రావి, జువ్వి, మఱ్ఱి, ఎర్రగన్నేరు, బుజపత్తిరి, పోక, రాజపూగం, నేరేడు, ఖర్జూరం, ఆమ్రాతకం, మోరటి, కొబ్బరి, గారవెదురు, బొంగు వెదురు మున్నగు పెక్కురకాల చెట్లతో చెలువొందుతున్నది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

కోయిలలు, నెమళ్లు, పిచ్చుకలు, రాచిలుకలు, గండుతుమ్మెదలు మున్నగు పలురకాల పక్షుల కలకల ధ్వనులతో భూమ్యాకాశాల మధ్యప్రదేశం ప్రతిధ్వనిస్తున్నది. సింహాలు, సివంగులు, వనవరాహాలు, గురుపోతులు, శరభమృగాలు, కోతులు, వరాహాలు, పెద్ద పులులు, కుక్కలు, నల్లచారల దుప్పులు, ఎనుబోతులు, తోడేళ్లు, తేళ్లు మొదలైన అడవి జంతువులు అక్కడ విహరిస్తున్నాయి.

అరటి చెట్లతోనూ, తామరపూలతోనూ, ఎర్రకలువలతోనూ, తెల్లకలువలతోనూ నిండి ఇసుక ప్రదేశాలలో విరాజిల్లే సరోవరాలలో రాయంచలూ, కన్నె లేళ్లు, బెగ్గురులూ, జక్కవలూ, కొంగలూ, నీటి కోళ్లు మొదలైన నీటి పక్షులు ఇంపుగా కూస్తూ గుంపులు గుంపులుగా విహరిస్తున్నాయి.

కైలాస పర్వతం చుట్టూ గంగానది ప్రవహిస్తున్నది. ఆ గంగానదిలో యువతులు జలక్రీడలాడు తున్నారు. వారు అందమైన చనుదోయికి అలదుకొన్న కస్తూరి కలిసిన మంచి గంధపు తావితో గంగానది లోని నీరు సువాసనలు వెదజల్లు తున్నది. అటువంటి గంగానదిని చూచి బ్రహ్మ, ఇంద్రుడు మున్నగు దేవతలు గొప్ప ఆశ్చర్యమునూ, ఆనందమునూ పొందారు. దేవతలకు ఎదుట అలకాపురం కనిపించింది. ఆ పురం ముత్యాలూ, వజ్రాలు పొదిగిన బంగారంతో నిర్మించబడిన విమానాలతో వెలుగులు చిమ్ముతూ ఉన్నది.

వారు అలకానగరం దాటి, ఆ నగరం వెలుపల "నంద", "అలకనంద" అను పేర్లుగల రెండు నదులను చూశారు. ఆ నదులు పూజ్యపాదు డయిన శ్రీమన్నారాయణుని పాదపద్మాల ధూళితో పవిత్ర మయ్యాయి. రతికేళిచేత కలిగిన శ్రమను తొలగించుకోటానికి దేవతా స్త్రీలు ఆ నదీ జలాలలో స్నానం చేస్తున్నారు. వారు వలుద చన్నులపై అలదుకున్న కుంకుమ ద్రవముతోకూడి ఆ నదులలోని నీళ్లు గోరోజనపు రంగుకు తిరిగాయి.

ఆ రెండు నదులును అతిక్రమించి వారు తమ ముందు సౌగంధికవనాన్ని చూశారు.ఆ సౌగంధిక వనంలో అడవి ఏనుగులు రాచుకొనుటవల్ల మంచి గంధపు చెట్లనుండి వెలువడే సువాసనతో కలిసిన గాలి వీస్తున్నది. ఆ గాలిని మాటి మాటికి అనుభవిస్తూ అక్కడి యక్షకన్యలు సంతోషిస్తున్నారు. ఆ సౌగంధిక వనంలో బంగారు కలువలు వికసించిన దిగుడు బావులు ఉన్నాయి. వాటి మెట్లు పచ్చలతో నిర్మింపబడ్డాయి. ఆ వనంలో కింపురుషులు సంచరిస్తున్నారు.

-: బ్రహ్మాదులు దక్షిణామూర్తి రూపుం డగు నీశ్వరుని స్తుతించుట :-

సీ. ఉజ్జ్వలంబయి శతయోజనంబుల పొడ వొగిఁ బంచసప్తతి యోజనముల
పఱపును గల్గి యేపట్టునఁ దఱుఁగని నీడ శోభిల్ల నిర్ణీత మగుచుఁ
బర్ణ శాఖాసమాకీర్ణమై మాణిక్యములఁ బోలఁగల ఫలములఁ దనర్చి
కమనీయ సిద్ధయోగ క్రియామయ మయి యనఘ ముముక్షు జనాశ్రయంబు

తే. భూరిసంసార తాప నివారకంబు, నగుచుఁ దరురాజ మనఁగఁ బెం పగ్గలించి
భక్తజనులకు నిచ్చలుఁ బ్రమద మెసఁగ, వలయు సంపద లందు నావటము వటము. 136

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. ఆ వృక్షమూల తలంబున. 137

* ఆ సౌగంధిక వనానికి సమీపంలో దేవతలు ఒక మర్రిచెట్టును చూచారు. ఆ చెట్టు పొడవు వందయోజనాలు. విరివి డెబ్బదియైదు యోజనాలు. ఆ చెట్టు నీడ సందులేకుండా అంతటా నిండి ఉన్నది. ఆ చెట్టు ఆకులతో, కొమ్మలతో అలరారుతూ మాణిక్యాలకు సాటివచ్చే పండ్లతో నిండి ఉన్నది. అది సిద్ధ యోగ క్రియలకు ఆలవాలమై దోషరహితమై మోక్షం కోరేవారికి ఆశ్రయమై అలరారుతున్నది. అది సంసార తాపాన్ని తొలగిస్తుంది. ఆ మేటిమ్రాను భక్తులకు ఆనందం కలిగించే ఐశ్వర్యాలకు పుట్టినిల్లు. బ్రహ్మాది దేవతలు ఆ మర్రిచెట్టు క్రింద మహేశ్వరుణ్ణి దర్శించారు.

సీ. ఇద్ధ సనందాది సిద్ధ సంసేవితు శాంతివిగ్రహుని వాత్సల్యగుణునిఁ
గమనీయ లోక మంగళదాయకుని శివు విశ్వబంధుని జగద్వినుత యశుని
గుహ్యక సాధ్య రక్షో యక్ష నాథ కుబేర సేవితుని దుర్వారబలుని
నుదిత విద్యా తపోయోగ యుక్తుని బాల చంద్రభూషణుని మునీంద్రనుతునిఁ

తే. దాపసాభీష్టకరు భస్మదండలింగ, ఘనజటాజినధరుని భక్తప్రసన్ను
వితత సంధ్యాభ్రరుచి విడంబిత వినూత్న, రక్తవర్ణు సనాతను బ్రహ్మమయుని. 138

* ప్రసిద్ధులైన సనందుడు మొదలైన సిద్ధులు ఆ శివుని సేవిస్తున్నారు. ఆ శివుడు శాంతమూర్తి, వాత్సల్యగుణం కలవాడు. లోకాలకు శుభం కలిగించేవాడు. విశ్వానికి చుట్టుము. జగత్తు పొగడే కీర్తికలవాడు. గుహ్యకులు, సాధ్యులు, రాక్షసులు, యక్షరాజైన కుబేరుడు మున్నగు వారిచేత సేవింపబడేవాడు. ఎదురులేని శక్తి సామర్థ్యాలు కలవాడు. విద్యతో తపస్సుతో యోగంతో కూడినవాడు. జటాజూటంలో చంద్రరేఖను అలంకరించుకొన్నవాడు. మునీంద్రులు స్తుతించేవాడు. తపోధనుల కోర్కెలను తీర్చేవాడు. విభూతినీ, దండమునూ, జడలనూ, గజచర్మమునూ ధరించినవాడు. భక్తులను అనుగ్రహించేవాడు. సంధ్యాకాలంలోని మేఘకాంతిని పోలిన నవనవారుణ ప్రభలతో వెలిగేవాడు. శాశ్వతుడు. బ్రహ్మస్వరూపుడు.

వ. మఱియును. 139

సీ. అంచిత వామపాదాంభోరుహము దక్షిణోరుతలంబున నొయ్య నునిచి
సవ్యజానువుమీఁద సవ్యబాహువు సాఁచి వలపలి ముంజేత సలలితాక్ష
మాలిక ధరియించి మహనీయ తర్క ముద్రాయుక్తుఁ డగుచుఁ జిత్తంబులోన
నవ్యయం బయిన బ్రహ్మానంద కలిత సమాధి నిష్ఠుఁడు వీత మత్సరుండు

తే. యోగపట్టాభిరాముఁడై యుచిత వృత్తి, రోషసంగతిఁబాసి కూర్చున్న జముని
యనువునను దర్భరచిత బ్రస్యాసనమున, నున్న మునిముఖ్యు నంచిత యోగనిరతు, 140

క. అలఘుని నభవుని యోగీం, ద్రులు వినుచుండంగ నారదునితోఁ బ్రియ భా
షలు జరుపుచున్న రుద్రుని, సలలిత పన్నగ విభూషు సజ్జనపోషున్. 141

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఇంకా ఆ మహేశ్వరుడు కుడితొడపై ఎడమకాలు మోపి, ఎడమ మోకాలిపై ఎడమచేయి చాచి కూర్చున్నాడు. కుడి ముంజేతిలో జపమాల ధరించాడు. మహనీయమైన ధ్యానముద్ర ధరించి బ్రహ్మానందంతో నిండిన మనస్సు కలవాడై సమాధి నిష్ఠలో ఉన్నాడు. అనురాగమూర్తి. యోగ పట్టంతో ఒప్పుతున్నాడు. కోపం విడిచిపెట్టి కూర్చున్న యమునివలె దర్భాసనంమీద కూర్చున్నాడు. యోగనిమగ్నుడై ఉన్నాడు. ఆఢ్యుడు, అభవుడు, అహిభూషణుడు, ఆర్తజన పోషణుడు- ఇటువంటి కరుణా సముద్రుని రుద్రుని దేవత లంతా చూచారు. అప్పుడు శివుడు యోగీంద్రులు వింటుండగా నారదునితో తియ్యనిమాటలు మాటాడు తున్నాడు.

క. కని లోకపాలురును ముని, జనులును సద్భక్తి నతని చరణంబులకున్
వినతు లయి, రప్పు డబ్జా సనుఁ, గని యయ్యభవుఁ డధిక సంభ్రమ మొప్పన్. 142

క. అనఘ! మహాత్ముం డగు వా, మనుఁ డా కశ్యపున కొగి నమస్కారము సే
సిన గతి నజునకు నభివం, దన మొగిఁ గావించె హరుఁడు దద్దయుఁ బ్రీతిన్. 143

* లోకపాలకులూ, మునులూ పరమ భక్తితో శివుని పాదాలకు నమస్కరించారు. అప్పుడు శివుడు మహాత్ముడైన వామనుడు కశ్యప మహర్షికి నమస్కరించినట్లు మిక్కిలి ప్రీతితో ధాతకు ప్రణామం చేశాడు.

తే. అంత రుద్రానువర్తులైనట్టి సిద్ధ, గణ మహర్షి జనంబులు గని పయోజ
గర్భునకు మ్రొక్కి, రంతన కమలభవుఁడు, శర్వుఁ గని పల్కె మందహాసంబుతోడ. 144

* అప్పుడు రుద్రుని అనుచరులైన సిద్ధగుణాలూ, మహర్షులూ బ్రహ్మకు మ్రొక్కారు. అనంతరం శివుని చూచి విరించి చిరునవ్వుతో ఇలా అన్నాడు.

తే. జగములకు నెల్ల యోనిబీజంబులైన, శక్తి శివకారణుండవై జగతి నిర్వి
కార బ్రహ్మంబ వగు నిన్నుఁ గడఁగి "విశ్వ, నాథుఁ" గా నెఱిఁగెద నామనమున నభవ! 145

* ఓ మహేశ్వరా! లోకాల కన్నింటికీ ఉత్పత్తి స్థానం అయిన శక్తివి నీవే. జగత్తుల కన్నింటికీ బీజమైన శివుడు నీవే. నీవు నిర్వికార పరబ్రహ్మవు. నిన్ను విశ్వనాథునిగా నా మనస్సులో తెలుసుకున్నాను.

తే. సమత నది గాక తావకాంశంబులైన, శక్తిశివ రూపములఁ గ్రీడసలుపు దూర్ణ
నాభి గతి విశ్వ జనన వినాశ వృద్ధి, హేతుభూతుండ వగుచుందు వీశ! రుద్ర! 146

ఓ రుద్రా! ఈశ్వరా! నీవు నీ సమాంశములైన శివ శక్తి స్వరూపాలతో క్రీడిస్తావు. సాలెపురుగువలె విశ్వసృష్టికీ, వృద్ధికీ వినాశానికీ నీవే హేతువు అవుతుంటావు.

సీ. అనఘ! లోకంబులయందు వర్ణాశ్రమ సేతువు లనఁగఁ బ్రఖ్యాతి నొంది
బలిసి మహాజన పరిగృహీతంబులై యఖిల ధర్మార్థదాయకములైన

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వేదంబులును మఱి వృద్ధి నొందించుట కొఱకునై నీవు దక్షుని నిమిత్త
మాత్రునిఁ జేసి య మ్మఖముఁ గావించితి; వటుగాన శుభమూర్తివైన నీవు

తే. గడఁగి జనముల మంగళకర్ము లయిన, వారి ముక్తి, నమంగళాచారు లయిన
వారి నరకంబు, నొందింతు భూరిమహిమ, భక్తజనపోష! రాజిత ఫణి విభూష! 147

* ఓ భక్తజన పోషణా! పన్నగరాజి భూషణా! లోకాలలో వర్ణాశ్రమాచారాలను, వేదాలు నిర్ణయిస్తాయి. గొప్పవారు వేదాలను గౌరవిస్తారు. వేదాలు సర్వధర్మార్థాలనూ ప్రసాదిస్తాయి. ఆ వేదాలను వృద్ధి చేయటం కోసం నీవు దక్షుణ్ణి నిమిత్తమాత్రుణ్ణిగా చేసి ఆ యజ్ఞం చేయించావు. నీవు మంగళ స్వరూపుడవు. నీవు నీ మహిమచేత శుభకర్మలు చేసేవారికి ముక్తినీ, అశుభకర్మలు చేసేవారికి నరకాన్నీ కలిగిస్తావు.

వ. అట్లగుటం దత్కర్మంబు లొకానొకనికి విపర్యాసంబ నొందుటకుఁ గారణం బెయ్యదియో? భవదీయ రోషంబు హేతువని తలంచితినేనిఁ ద్వదీయపాదారవింద నిహిత చిత్తులై సమస్త భూతంబులయందు నినుం గనుంగొనుచు భూతంబుల నాత్మయందు వేఱుగాఁ జూడక వర్తించు మహాత్ములయందు నజ్ఞులైన వారి యందుంబోలె రోషంబు దఱుచు వొరయ దఁట! నీకుఁ గ్రోధంబు గలదే? యని.148

* అయినప్పుడు ఒకరి విషయంలో ఆ కర్మలు తల్లక్రిందులుగా కావటానికి నీ కోపం కారణం అని అనుకుందామా! నీ పాదపద్మాలపై మనస్సు నిల్పి సమస్త ప్రాణులలోనూ నిన్ను చూస్తూ ఇతర ప్రాణులను తనకంటే వేరుగా ఉండకుండా మహాత్ములు ప్రవర్తిస్తారు. అటువంటి మహాత్ములకు మూర్ఖులకు కలిగినట్లు కోపం కలుగదు గదా! మహానుభావుడవైన నీకు కోపం ఎక్కడిది?

సీ. మఱి భేదబుద్ధిఁ గర్మప్రవర్తనముల మదయుతు లయి దుష్టహృదయు లగుచుఁ
బరవిభవాసహ్య భవ మనో వ్యాధులఁ దగిలి మర్మాత్మ భేదకము లయిన
బహు దురుక్తుల చేతఁ బరుల బీడించుచు నుండు మూఢులను దైవోపహతులుఁ
గాఁ దలపోసి య క్కపట చిత్తులకు నీ వంటి సత్పురుషుఁ డేవలననైన

తే. హింసఁ గావింపకుండు సమిద్ధచరిత!, నీలలోహిత! మహితగుణాలవాల!
లోకపాలన! కలిత గంగాకలాప!, హర! జగన్నుతచారిత్ర! యదియుఁ గాక. 149

* ఓ భవ్యచరితా! పావనగుణ భరితా! నీలలోహితా! మూర్ఖులు మదించి, దుష్ట చిత్తులై భేదబుద్ధితో ప్రవర్తిస్తారు. పరుల సంపదను చూచి ఓర్వలేరు. మనోవ్యాధితో క్రుంగిపోతారు. మర్మ స్థానాలను భేదించే పరుష వాక్కులతో ఇతరులను బాధిస్తారు. నీవు వారిని దైవానుగ్రహానికి దూరమైన వారినిగా భావిస్తావు. ఓ హరా! గంగాధరా! సకలలోక పరిపాలా! జగన్నుతలీలా! ఆ కపటాత్ములకు నీవంటి సత్పురుషుడు ఏ విధంగానూ హింస కావించడు.

సీ. అమర సమస్తదేశములందు నఖిల కాలములందుఁ దలఁప దుర్లంఘ్య మహిముఁ
డగు పద్మనాభు మాయా మోహితాత్మకు లై భేదదర్శనులైన వారి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వలనను ద్రోహంబు గలిగిన నైనను నది దైవకృత మని యన్యదుఃఖ
ముల కోర్వలేక సత్పురుషుండు దయసేయు గాని హింసింపఁడు గాన నీవు

తే. నచ్యుతుని మాయ మోహము నందకుంటఁ, జేసి సర్వజ్ఞుఁడవు; మాయచేత మోహి
తాత్ములై కర్మవర్తను లయినవారి, వలన ద్రోహంబు గలిగిన వలయుఁ బ్రోవ. 150

* సమస్త దేశాలలోనూ, సర్వకాలాలలోనూ హరిమహిమ అనుల్లంఘ్యమైనది. విష్ణుమాయకు చిక్కినవారు భేద దృష్టితో ప్రవర్తిస్తారు. వారు ద్రోహం చేసినట్లయితే సత్పురుషుడు అది దైవకృతంగా భావిస్తాడు. ఆ మహితాత్ముడు ఇతరుల దుఃఖం చూచి ఓర్చుకోలేడు. వారిమీద జాలిపడతాడు. అంతేకాని వారిని హింసింపడు. నీవు విష్ణుమాయకు అతీతుడవు. అందుచేత నీవు సర్వజ్ఞుడవు. విష్ణుమాయకు వశులై కర్మలు ఆచరించేవారు అపరాధం చేసినట్లయితే నీవు క్షమించి వారిని కాపాడాలి.

వ. అది గావున యజ్ఞభాగార్హుండ వయిన నీకు సవనభాగంబు సమర్పింపని కతన నీచేత విధ్వస్తంబయి పరిసమాప్తి నొందని దక్షాధ్వరంబు మరల నుద్ధరించి దక్షునిఁ బునర్జీవితుం జేయుము; భగుని నేత్రంబులును, భృగుముని శ్మశ్రువులును, బూషుని దంతంబులును గృపసేయుము. భగ్నాంగు లయిన దేవఋత్విజ్ఞి కాయంబులకు నారోగ్యంబు గావింపుము; ఈ మఖావశిష్టంబు యజ్ఞ పరిపూర్తి హేతుభూతం బయిన భవదీయభాగం బగుంగాక. 151

* యజ్ఞభాగానికి అర్హుడవైన నీకు యజ్ఞభాగం ఇవ్వకపోవటంచేత నీవు దక్షుని యజ్ఞాన్ని ధ్వంసం చేశావు. అది అసంపూర్ణంగా మధ్యలో ఆగిపోయింది. అటువంటి దక్షయజ్ఞాన్ని నీవు పునరుద్ధరించు. దక్షుని బ్రతికించు. భగునికి కన్నులు అనుగ్రహించు. భృగుమునికి మీసాలు గడ్డాలూ ప్రసాదించు. పూషునికి దంతాలను కనికరించు. అవయవాలు తుత్తునియలైన దేవతలకూ, ఋత్విక్కులకూ ఆరోగ్యం అనుగ్రహించు. మిగిలిన యజ్ఞకార్యం సమస్తమూ పూర్తిగావించి ఈ యాగాన్ని నీ భాగంగా స్వీకరించు.

-: ఈశ్వరుండు బ్రహ్మాదులచేఁ బ్రార్థితుండై దక్షాదుల ననుగ్రహించుట. :-

చ. అని చతురాననుండు వినయంబున వేఁడిన నిందుమౌళి స
య్యనఁ బరితుష్టిఁ బొంది దరహాసమునన్ గృప దొంగలింప ని
ట్లను హరిమాయచేత ననయంబును బామరు లైనవారు సే
సిన యపరాధ దోషములు చిత్తములో గణియింప నెన్నఁడున్. 152

* అని బ్రహ్మదేవుడు వినయంతో ప్రార్థింపగా మహాదేవుడు వెంటనే సంతోషించి చిరునవ్వు నవ్వుతూ కనికరంతో ఇలా అన్నాడు. విష్ణుమాయకు వశులై పామరులు చేసిన దోషాలను నేను మనస్సులో ఎప్పుడూ లెక్కచేయను.

వ. అట్లయ్యును. 153

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

క. బలియుర దండించుట దు, ర్బలజన రక్షణము ధర్మపద్ధతి యగుటం
గలుషాత్ముల నపరాధము, కొలఁదిని దండించుచుందుఁ గొనకొని యేనున్. 154

* అయినా, బలవంతులను శిక్షించడమూ, దుర్బలులను రక్షించడమూ ధర్మమార్గం కదా! కాబట్టి నేను దుష్టులను వారు చేసిన దోషాలకు తగినట్లుగా శిక్షిస్తూ ఉంటాను.

వ. అని దగ్ధశీర్షుండయిన దక్షుం డజముఖుం డగు! భగుండు బర్హిస్సంబంధ భాగంబులు గలిగి మిత్ర నామధేయచక్షుస్సునం బొడగాంచుఁ; బూషుండు పిష్టభుక్కగుచు యజమాన దంతంబులచే భక్షించు; దేవతలు యజ్ఞావశిష్టంబు నా కొసంగుటంజేసి సర్వావయవ పూర్ణులై వర్తింతురు. ఖండితాంగులైన ఋత్విగాది జనంబు లశ్వినీదేవతల బాహువులచేతను బూషుని హస్తంబుల చేతను లబ్ధబాహుహస్తులై జీవింతురు; భృగువు బస్తశ్మశ్రువులు గలిగి వర్తించు నని శివుం డానతిచ్చిన సమస్త భూతంబులును సంతుష్టాంతరంగంబులై "తండ్రి! లెస్సయ్యె" యని సాధువాదంబుల నభినందించిరి. అంత నా శంభుని యామంత్రణంబు వడసి సునాసీర ప్రముఖులగు దేవతలు ఋషుల తోడంగూడి రా నజుండును రుద్రునిం బురస్కరించుకొని దక్షాధ్వరవాటంబునకుం జనియె నంత. 155

* శిరస్సు దహింపబడిన దక్షుడు గొర్రె ముఖం కలవాడు అవుతాడు. భగుడు దర్భలతో సంబంధించిన యజ్ఞ భాగాన్ని పొంది మిత్రనామకమైన నేత్రాలతో చూస్తాడు. పూషుడు పిండిపదార్థాలను యజమానుని దంతాలద్వారా తింటాడు. దేవత లందరూ యజ్ఞశేషాన్ని నాకు సమర్పించడంవల్ల మునుపటివలె అన్ని అవయవాలూ కలవారై సంచరిస్తారు. అవయవాలు ఖండింపబడిన ఋత్విక్కులు మున్నగువారు అశ్వినీ దేవతల బాహువులచేతనూ, పూషుని హస్తాలచేతనూ తమ తమ బాహువులనూ, హస్తాలనూ పొందినవారై బ్రతుకుతారు. భృగువు చింబోతు మీసాలు గడ్డమూ పొందుతాడు అని శివుడు ఆజ్ఞ ఇచ్చాడు.

అప్పుడు సమస్తప్రాణులూ సంతోషించి, "తండ్రీ! తండ్రీ! పరమేశ్వరా! బాగు! బాగు! అని మెచ్చుకున్నారు. అనంతరం శివుని దగ్గర సెలవు తీసుకొని దేవేంద్రుడు మొదలైన దేవతలు ఋషులతో కూడి బయలుదేరారు. బ్రహ్మదేవుడు మహాదేవుని ముందుంచుకొని యజ్ఞం జరిగిన ప్రదేశానికి వచ్చాడు.

క. శర్వుని యోగ క్రమమున, సర్వావయవములుఁ గలిగి సన్ముని ఋత్వి
గ్గీర్వాణముఖ్యు లొప్పిరి, పూర్వతను శ్రీల నార్యభూషణ! యంతన్. 156

* శివుని ఆజ్ఞానుసారంగా మునులూ, ఋత్విక్కులూ దేవతలు మొదలైన వారందరూ తమ తమ పూర్వ శరీర శోభలను పొంది చక్కగా ప్రకాశించారు.

క. విను దక్షు నంత మేషము, ఖునిఁ జేసిన నిద్ర మేలుకొని లేచిన పో
ల్కిన నిలిచె దక్షుఁ, డభవుఁడు, గనుఁగొనుచుండంగ నాత్మఁ గౌతుక మొప్పన్. 157

* అప్పుడు దక్షునికి గొఱ్ఱెతల సంప్రాప్తింపగా అతడు నిద్రనుండి మేల్కొని లేచినట్లు లేచాడు. అది చూచి శివుడు సంతోషించాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. ఇట్లు లేచి నిలిచి ముందఱ నున్న శివునిం గనుంగొనిన మాత్రాన శరత్కాలంబున నకల్మషం బైన సరస్సునుంబోలెఁ బూర్వరుద్రవిద్వేష జనితంబులైన కల్మషంబులం బాసి నిర్మలుండై యభవుని నుతియింపం దొడంగి మృతిఁ బొందిన సతీతనయం దలంచి యనురాగోత్కంఠ బాష్పపూరిత లోచనుండును, గద్గదకంఠుండు నునై పలుకంజాలక యెట్టకేలకు దుఃఖంబు సంస్తంభించికొని ప్రేమాతిరేక విహ్వలుం డగుచు సర్వేశ్వరుండగు హరున కిట్లనియె. 158

* దక్షుడు ఎదుట ఉన్న ఫాలాక్షుని చూచినంతనే శరత్కాలంలో బురదలేని సరస్సువలె నిర్మలు డయ్యాడు. పూర్వం రుద్రుని ద్వేషించడం వల్ల కలిగిన దోషాలు తొలగి పోయాయి. పరమేశ్వరుణ్ణి ప్రస్తుతించాలని పూనుకున్నాడు. కాని చనిపోయిన కూతురు జ్ఞాపకం వచ్చింది. ప్రేమతో, తహతహపాటుతో అతని కన్నులు నీళ్లతో నిండి పోయాయి. డగ్గుత్తికతో మాటలాడలేకపోయాడు. చివరికి అతి కష్టం మీద దుఃఖాన్ని దిగమ్రింగుకొని ప్రేమాతిరేకంతో ఒడలు మరచి భగవంతుడైన పరమశివునితో ఇలా అన్నాడు.

క. విను! నీ కపరాధుఁడ నగు, నను దండించు టది దండనము గాదు మది
న్నను రక్షించుటగా మన, మున దలఁతును దేవ! యభవ! పురహర! రుద్రా! 159

* దేవా! మహాదేవా! రుద్రా! హరా! పురహరా! నేను నీపట్ల అపరాధం చేశాను. కాబట్టి నీవు నన్ను శిక్షించావు. కాని నేను దీనిని శిక్షించడంగా భావించటం లేదు. నన్ను రక్షించటమే అని భావిస్తాను.

సీ. అనఘాత్మ! తగ నీవు నబ్జనాభుండును బరికింపఁ బాహ్మణాభాసు లయిన
వారల యెడల నె వ్వలన నుపేక్షింప రఁట! దృఢవ్రత చర్యులైనవారి
యెడ నీ కుపేక్ష యెక్కడిది? సర్గాదిని నామ్నాయ సంప్రదాయ ప్రవర్త
నము నెఱింగించుట కమర విద్యాతపో వ్రత పరాయణులైన బ్రాహ్మణులను

తే. వరుసఁ బుట్టించితివి; కాక వారి నెపుడు, గేల దండంబుఁ బూని గోపాలకుండు
బలసి గోవుల రక్షించు పగిది నీవు, నరసి రక్షించుచుందు గదయ్య రుద్ర! 160

* స్వామీ! నీవూ విష్ణుదేవుడూ కపట బ్రాహ్మణులను క్షమింపరు. దృఢమైన వ్రతం గల బ్రాహ్మణులను నిర్లక్ష్యం చేయరు. సృష్టి ఆరంభంలో వేదసంప్రదాయాలను ప్రవర్తింపజేయటం కోసం నీవు బ్రాహ్మణులను సృష్టించావు. విద్య, తపస్సు, వ్రతం బ్రాహ్మణుల ధర్మాలు. కాబట్టి కర్ర చేతబూని గోపాలుడు గోవులను కాపాడునట్లు నీవు బ్రాహ్మణులను నిత్యమూ శ్రద్ధగా కాపాడుతుంటావు.

సీ. తలపోయ నవిదిత తత్త్వవిజ్ఞానుండ నైన నాచేత సభాంతరమున
నతిదురుక్త్యంబకక్షతుఁడ వయ్యును మత్కృతాపరాధము హృదయంబునందు
దలఁపక త్ర్యక్ష! నిందాదోషమున నధోగతిఁ బొందుచున్న దుష్కర్ము నన్నుఁ
గరుణఁ గాచిన నీకుఁ గడఁగి ప్రత్యుపకార మెఱిఁగి కావింప నే నెంతవాఁడ?

తే. నుత చరిత్ర! భవత్పరానుగ్రహాను, రూప కార్యంబుచేత నిరూఢమైన
తుష్టి నీ చిత్తమందు నొందుదువుగాక, క్షుద్రసంహార! కరుణాసముద్ర! రుద్ర! 161

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* క్షుద్రులను సంహరించే రుద్రా! దయాసముద్రా! నేను తత్త్వజ్ఞానం తెలియని మూర్ఖుడను. మహాసభలో నేను పలికిన చెడ్డ పలుకులు అనే ములుకులచేత నీవు గాయపడ్డావు. అయినా నేను చేసిన నేరాన్ని నీవు మనస్సులో పెట్టుకోలేదు. మహానుభావుణ్ణి నిందించిన పాపంచేత అధోగతికి పోవలసిన పాపాత్ముణ్ణి నన్ను దయతో కాపాడావు. నీకు తిరిగి ఉపకారం చేయటానికి నే నెంతవాణ్ణి? ఓ సచ్చరిత్రా త్రినేత్రా! ఇతరులను అనుగ్రహించే కార్యాల మూలంగా కలిగే ఆనందాన్ని నీవు పొందుదువు గాక!

వ. అని యిట్లు రుద్ర క్షమాపణంబు గావించి పద్మసంభవుచేత ననుజ్ఞాతుండై దక్షుం డుపాధ్యాయ ఋత్విగ్గణ సమేతుం డగుచుఁ గ్రతుకర్మంబు నిర్వర్తించు సమయంబున బ్రాహ్మణజనంబులు యజ్ఞంబులు నిర్విఘ్నంబులై సాగుటకుఁ బ్రమథాది వీర సంసర్గకృత దోష నివృత్త్యర్థంబుగా విష్ణుదేవతాకంబును ద్రికపాల పురోడాశ ద్రవ్యకంబును నైన కర్మంబుఁ గావింప నధ్వర్యుకృత్య ప్రవిష్టుండగు భృగువుతోడం గూడి నిర్మలాంతః కరణుం డగుచు దక్షుఁడు ద్రవ్యత్యాగంబుఁ గావింపఁ బ్రసన్నుండై సర్వేశ్వరుండు. 162

* ఈ విధంగా దక్షుడు క్షమింపుమని రుద్రుణ్ణి వేడుకున్నాడు. అనంతరం బ్రహ్మదేవుడు ఆజ్ఞాపింపగా ఉపాధ్యా యులతోనూ, ఋత్విక్కులతోనూ కూడి యజ్ఞం చేయటం ప్రారంభించాడు. అప్పుడు బ్రాహ్మణులు యజ్ఞం విఘ్నాలు లేకుండా కొనసాగటానికి, ప్రమథ వీరుల సంబంధంవల్ల కలిగిన దోషం నివారించటానికి విష్ణుమూర్తి దేవతగా కలిగినదీ, పురోడాశ ద్రవ్యము కలిగినదీ అయిన కర్మమును నిర్వర్తించారు. అధ్వర్యుకార్యాన్ని స్వీకరించిన భృగువుతో గూడి నిర్మల మైన మనస్సు గలవాడై దక్షుడు ద్రవ్యత్యాగం చేశాడు. అప్పుడు శ్రీమన్నారాయణుడు అనుగ్రహించి సాక్షాత్కరించాడు.

సీ. మానిత శ్యామాయమాన శరీర దీధితులు నల్దిక్కుల దీటుకొనఁగఁ
గాంచన మేఖలా కాంతులతోడఁ గౌ శేయ చేలద్యుతుల్ సెలిమి సేయ
లక్ష్మీసమాయుక్త లలిత వక్షంబున వైజయంతీప్రభల్ వన్నె సూప
హాటకరత్న కిరీట కోటి ప్రభల్ బాలార్క రుచులతో మేలమాడ

తే. లలితనీలాభ్రరుచిఁ గుంతలములు దనరఁ, బ్రవిమాలాత్మీయ దేహజప్రభ సరోజ
భవ భవామర ముఖ్యుల ప్రభలు మాప, నఖిలలోకైక గురుఁడు నారాయణుండు. 163

* ఎల్లలోకాలకూ మూలమైన శ్రీ వల్లభుని నల్లని మేని కాంతులు నాల్గు దిక్కులందు వ్యాపించుతున్నాయి. బంగారు మొలనూలి కాంతులతో పట్టు వలువ కాంతులు కలిసిపోయాయి. లక్ష్మీదేవికీ కాపురమైన వక్షఃస్థలంపై వైజయంతీ మాలికాకాంతులు ప్రసరించుతున్నాయి. రత్నాలు పొదిగిన బంగారు కిరీట కాంతులు బాలసూర్యుని ద్యుతులను అతిశయించుతున్నాయి. ఆయన శిరోజాలు నీలమేఘ కాంతులతో ఒప్పుతున్నాయి. ఆయన దేహం నుంచి వెలువడే దివ్య ప్రభలు బ్రహ్మ, శివుడు మొదలైన దేవతా శ్రేష్ఠుల దేహకాంతులను క్రిందుపరుస్తున్నాయి.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

చ. సలలిత శంఖచక్ర జలజాత గదా శరచాప ఖడ్గ ని
ర్మల రుచులున్ సువర్ణ రుచిమన్మణి కంకణ ముద్రికా ప్రభా
వళులును దేజరిల్లు భుజవర్గ మనర్గళ కాంతియుక్తమై
విలసిత కర్ణికార పృథివీరుహముం బురుడింపఁ బిట్టుగన్. 164

* చూడ ముచ్చటైన శంఖం, చక్రం, పద్మం, గద, విల్లమ్ములు, ఖడ్గం-వీని నిర్మల ద్యుతులతోనూ, కాంచనమణి కంకణ కాంతులతోనూ, రత్నాంగుళీయక దీప్తులతోనూ, ప్రకాశించే భుజ సమూహంతో ఆయన దేహం పూచిన కొండ గోగుచెట్టువలె అలరారుతున్నది.

క. సరసోదార సమంచిత, దరహాస విలోకనములఁ దగ లోకములం
బరితోషము నొందించుచుఁ, బరమోత్సవ మొప్ప విశ్వబంధుం డగుచున్. 165

* చల్లని తెల్లని చిరునవ్వులతో కూడిన కడగంటి చూపులు ప్రసరింపజేస్తూ లోకాలకు సంతోషం కలిగిస్తూ విశ్వబంధువైన విష్ణువు కన్నుల పండువుగా సాక్షాత్కరించాడు.

చ. మఱియును రాజహంస రుచిమద్భ్రమణీకృత తాలవృంత చా
మరముల వీవఁగా దివిజమానిను లచ్ఛసుధామరీచి వి
స్ఫురణ సితాతపత్ర రుచిపుంజము దిక్కులఁ బిక్కటిల్ల ఁగాఁ
గరివరదుండు వచ్చె సుభగస్తుతి వర్ణ సువర్ణయానుఁడై. 166

* దేవతాస్త్రీలు రాజహంసలవలె తెల్లనైన విసనకర్రలతో వింజామరలతో వీస్తూ వుండగా పున్నమనాటి చంద్రబింబం వంటి శ్వేతచ్ఛత్రం కాంతులు దిక్కులందు పిక్కటిల్లగా కరివరదుడైన హరి గరుడవాహన మెక్కి అక్కడికి వేంచేశాడు.

చ. ఘనరుచి నట్లు వచ్చిన వికారవిదూర ముకుందుఁ జూచి బో
రన నరవిందనందన పురందర చంద్రకళాధరామృతా
శనముఖు లర్థి లేచి యతిసంభ్రమ మొప్ప "నమో నమో దయా
వన నిధయే" యటంచు ననివారణ మ్రొక్కిరి భక్తియుక్తులై. 167

* నీలమేఘ కాంతితో అలా సాక్షాత్కరించిన వికారవిదూరుడైన విష్ణుమూర్తిని వీక్షించి బ్రహ్మ ఇంద్రుడు, శివుడు మొదలైన దేవతలు తటాలున లేచి, "దయాసముద్రునకు నమస్కారం! నమస్కారం!" అని భక్తితో ప్రణామాలు చేశారు.

వ. అట్లు కృత ప్రణాములైన యనంతరంబ. 168

ఉ. ఆ నలినాయతాక్షుని యనంత పరాక్రమ దుర్నిరీక్ష్య తే
జో నిహతస్వదీప్తులగుచు న్నుతిసేయ నశక్తులై భయ

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

గ్లాని వహించి బాష్పములు గ్రమ్మఁగ దగ్గదకంఠులై తనుల్
మ్రానుపడంగ న వ్విభుని మన్ననఁ గై కొని యెట్టకేలకున్. 169

* ఆ విధంగా నమస్కారం చేసి ఆ విష్ణుదేవుని అఖండమైన పరాక్రమంవల్లా, తేరిచూడరాని తేజస్సువల్లా దేవతలు నిర్ఘాంతపోయారు. అందుచేత ఆయనను నుతించటానికి అశక్తులైనారు. భయకంపితులై కన్నీరు కారుస్తూ, డగ్గుత్తికతో నిశ్చేష్టులై నిలబడి ఉన్న వారినందరినీ కమలాక్షుడు కటాక్షించాడు.

-: దక్షాదులు విష్ణువును స్తుతించుట :-

వ. నిటలతట ఘటిత కరపుటులై య మ్మహాత్ముని యపారమహిమం బెఱింగి నుతియింప శక్తులు గాక యుండియుఁ, గృతానుగ్రహనిగ్రహుం డగుటం జేసి తమ తమ మతులకు గోచరించిన కొలంది నుతియింపఁ దొడంగి, రందు గృహీతంబు లగు పూజాద్యుపచారంబులు గలిగి బ్రహ్మాదులకు జనకుండును, సునందనందాది పరమభాగవతజన సేవితుండును, యజ్ఞేశ్వరుండును నగు భగవంతుని శరణ్యునింగాఁ దలంచి దక్షుం డిట్లనియె.

దేవా! నీవు స్వస్వరూపంబునం దున్న యప్పు డుపరతంబులు గాని రాగాద్యఖిల బుద్ధ్యవస్థలచే విముక్తుండవును, నద్వితీయుండవును, జిద్రూపకుండవును, భయరహితుండవును నై మాయం దిరస్కరించి మఱియు నా మాయ ననుసరించుచు లీలామానుష రూపంబుల నంగీకరించి స్వతంత్రుండ వయ్యును మాయా పరతంత్రుండవై రాగాది యుక్తుండునుంబోలె రామకృష్ణా ద్యవతారంబులఁ గానంబడుచుందువు; గావున నీ లోకంబులకు నీవ యీశ్వరుండ వనియు నితరులైన బ్రహ్మరుద్రాదులు భవన్మాయా విభూతు లగుటం జేసి లోకంబులకు నీశ్వరులు గారనియును భేద దృష్టి గల నన్ను రక్షింపు; మీ విశ్వకారణులైన ఫాలలోచనుండును బ్రహ్మయు దిక్పాలురును సకల చరాచర జంతువులును నీవ; భవద్వ్యతిరిక్తంబు జగంబున లేదని విన్నవించినఁ దదనంతరంబ ఋత్విగ్జనంబు లిట్లనిరి. 170

* దేవతలు ఆ మహాత్ముని మహిమను తెలుసుకొని స్తుతించటానికి అసమర్థులైనప్పటికీ ఆయన అనుగ్రహాన్ని పొంది, నుదుట చేతులు ఉంచుకొని తమకు చేత నయినట్లు కొనియాడసాగారు. భక్తుల పూజలు పరిగ్రహించేవాడూ, బ్రహ్మాదులకు జనకుడూ, సునందుడు నందుడు మొదలైన పరమభక్తులచేత సేవింపబడేవాడూ, యజ్ఞేశ్వరుడూ అయిన భగవంతుణ్ణి రక్షకుణ్ణిగా భావించి దక్షుడు ఇలా స్తుతించాడు.

దేవా! నీవు స్వస్వరూపంతో ఉన్నప్పుడు నీకు రాగద్వేషాలు ఏమీ ఉండవు. నీవు అద్వితీయుడవు. నిర్భయుడవు. ఒకసారి మాయను నిరసిస్తావు. ఒక్కొకసారి ఆయమను అనుసరిస్తావు. లీలామానుష రూపాలను ధరిస్తావు. నీవు స్వతంత్రుడవు. అయినా మాయకు లొంగి రాగాదులు ఉన్నవానివలె రాముడు, కృష్ణుడు మొదలైన అవతారాలను ధరించి దర్శనమిస్తావు. ఈ లోకానికి నీవే ప్రభుడవనీ, తక్కిన బ్రహ్మరుద్రాదులు నీ మాయా వైభవ మూర్తులనీ, అందువల్ల లోకాలకు ప్రభువులుకా రనీ భేద దృష్టితో

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఉన్న నన్ను మన్నించు. ఈ విశ్వాసానికి హేతువులైన శివుడూ, బ్రహ్మదేవుడూ, దిక్పాలకులూ, సకల చరాచర జీవకోటీ అన్నీ నీవే. నీకంటే వేరయినది ఈ విశ్వంలో లేదు.

సీ. వామదేవుని శాపవశమునఁ జేసి కర్మానువర్తులము మేమైన కతన
బలసి వేద ప్రతిపాద్య ధర్మోపలక్ష్యంబైన యట్టి మఖంబునందు
దీపింప నింద్రాది దేవతా కలిత రూపవ్యాజమునఁ బొంది పరఁగు నిన్ను
యజ్ఞస్వరూపుండ వని కాని కేవల నిష్కించనుండవు నిర్మలుఁడవు

తే. నరయ ననవద్య మూర్తివి యైన నీదు, లలితతత్త్వ స్వరూపంబుఁ దెలియఁజాల
మయ్య! మాధవ! గోవింద! హరి! ముకుంద! చిన్మయాకార! నిత్యలక్ష్మీవిహార! 171

* ఆ తరువాత ఋత్విక్కులు ఇలా స్తుతించారు. స్వామీ! మేము నందీశ్వరుని శాపం వల్ల యజ్ఞాది కర్మలయందు ఆసక్తుల మైనాము. వేదాలలో ప్రతిపాదింపబడిన ధర్మలక్షణాలు కలది యజ్ఞం. ఆ యజ్ఞంలో ఇంద్రాది దేవతల రూపంతో నీవే సాక్షాత్కరిస్తుంటావు. నీవు యజ్ఞస్వరూపుడవు. నిష్కించనుడవు. నిర్మలుడవు. నిరవద్యుడవు. మాధవా! గోవిందా! హరీ! ముకుందా! నీవు చిన్మయమూర్తివి. నిత్యసౌభాగ్యశాలివి. నీ యథార్థస్వరూపాన్ని మేము గ్రహింపలేము.

వ. సదస్యు లిట్లనిరి. 172

సీ. శోకదావాగ్ని శిఖాకులితంబు పృథు క్లేశఘన దుర్గ దుర్గమంబు
దండధర క్రూర కుండలిశ్లిష్టంబు, పాపకర్మ వ్యాఘ్ర పరివృతంబు
గురు సుఖ దుఃఖ కాకోల పూరిత గర్త మగుచు ననాశ్రయ మైనయట్టి
సంసార మార్గ సంచారులై మృగతృష్ణికలఁ బోలు విషయ సంఘము నహ మ్మ

తే. మేతి హేతుక దేహ నికేతనములు, నయి మహాభారవహు లైనయట్టి మూఢ
జనము లేనాఁట మీ పదాబ్జములు గానఁ, జాలు వారలు? భక్తప్రసన్న! దేవ! 173

* సదస్యులు ఇలా స్తుతించారు.

భక్తులను అనుగ్రహించే దేవదేవా! సంసారమార్గం శోకమనే కారుచిచ్చు మంటలచే చీకాకైనది. కష్టాలు అనే గొప్ప కోటలతో దాటరానిది. యముడనే క్రూర సర్పంతో కూడింది. దుర్జనులనే పెద్ద పులులతో నిండినది. అంతులేని సుఖదుఃఖా లనే కాలకూట విషంతో నిండిన గుంట వంటిది. దిక్కులేనిది. అటువంటి సంసార మార్గంలో సంచరిస్తూ ఎండమావులవంటి ఇంద్రియ వాంఛలలో పడి కొట్టుమిట్టాడుతూ "నేను, నాది" అనే భావాలకు కారణా లయిన దేహం గేహం వంటి గొప్ప బరువును మోస్తూ ఉండే పరమమూర్ఖులైన మానవులు నీ పాదపద్మాలను ఎప్పుడూ చూడలేరు.

వ. రుద్రుం డిట్లనియె. 174

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

చ. వరద! నిరీహ యోగిజన వర్గ సుపూజిత! నీ పదాబ్జముల్
నిరతము నంతరంగమున నిల్పి సమగ్ర భవత్పరిగ్రహ
స్ఫురణ దనర్చు నన్ను నతిమూఢులు సంతతము న్నమంగళా
చరణుఁ డటంచుఁ బల్క నది సమ్మతి నే గణియింప నచ్యుతా! 175

* రుద్రుడు ఇలా స్తుతించాడు.

వరదా! పరమయోగిపూజితుడ వైన అచ్యుతా! యోగులు నిన్ను పూజిస్తారు. నీ పాదపద్మాలను నిత్యమూ మనస్సులో నిలుపుకొని నీ సంపూర్ణదయను పొందిన నన్ను చూచి బుద్ధిహీనులు "అమంగళమూర్తి" అని నిందిస్తారు. అయినా ఆనిందను నేను లెక్కచేయను.

వ. భృగుం డిట్లనియె. 176

మ. అరవిందోదర! తావకీన ఘన మాయామోహిత స్వాంతులై
పరమంబైన భవన్మహామహిమముం బాటించి కానంగ నో
పరు బ్రహ్మాది శరీరు లజ్ఞు లయి; యో పద్మాక్ష! భక్తార్తి సం
హరణాలోకన! నన్నుఁ గావఁదగు నిత్యానందసంధాయివై. 177

* భృగుడు ఇలా వేడుకున్నాడు.

ఓ పద్మనాభా! నీ మాయకు జిక్కి బ్రహ్మ మొదలైన శరీరధారులు కూడా నీ మహామహిమను గ్రహింప లేరు. చూపులచేతనే నీవు భక్తుల ఆపదలను తొలగింపగల పద్మాక్షుడవు. నాకు నిత్యానందాన్ని ప్రసాదించి నన్ను కాపాడు.

వ. బ్రహ్మ యిట్లనియె. 178

సీ. తవిలి పదార్థభేద గ్రాహకములైన చక్షురింద్రియముల సరవిఁ జూడఁ
గలుగు నీ రూపంబు గడఁగి మాయామయం బగు; నసద్వ్యతిరిక్త మగుచు మఱియు
జ్ఞానార్థ కారణ సత్త్వాది గుణముల కాశ్రయభూతమై యలరుచున్న
నిరుపమాకారంబు నీకు విలక్షణ మైయుండు ననుచు నే నాత్మఁ దలఁతు

తే. నిర్వికార! నిరంజన! నిష్కళంక!, నిరతిశయ! నిష్క్రియారంభ! నిర్మలాత్మ!
విశ్వసంబోధ్య! నిరవద్య! వేదవేద్య!, ప్రవిమలానంద! సంసారభయవిదూర! 179

* బ్రహ్మదేవుడు ఇలా స్తుతించాడు.

ఎదురుగా నున్న పదార్థాలను మాత్రమే గ్రహించే శక్తి నేత్రాది ఇంద్రియములతో పురుషుడు నీ మాయామయ రూపాన్ని మాత్రమే చూడగలడు. సంపూర్ణమై జ్ఞానార్థాలకూ, సత్త్వం మొదలైన గుణాలకూ నెలవై అసత్తుల కంటె వేరై, సాటిలేనిదై, విలక్షణమైన నీ రూపాన్ని జీవులు చూడలేరు. నీవు నిర్వికారుడవు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నిరంజనుడవు. నిష్కళంకుడవు. సర్వేశ్వరుడవు. క్రియారహితుడవు. విమలాత్ముడవు. విశ్వవిధాతవు. నిరవద్యుడవు. వేదవేద్యుడవు. ఆనందస్వరూపుడవు. భవబంధాలను పటాపంచలు చేసే వాడివి.

వ. ఇంద్రుం డిట్లనియె. 180

మ. దితి సంతాన వినాశ సాధన సముద్దీప్తాష్ట బాహా సమ
న్వితమై యోగిమనోనురాగ కరమై వెల్గొందు నీ దేహ మా
యత మైనట్టి ప్రపంచముం బలెను మిథ్యాభూతముం గామి శా
శ్వతముంగా మదిలోఁ దలంతు హరి! దేవా! దైవచూడామణీ! 181

* ఇంద్రుడు ఇలా స్తుతించాడు.

రాక్షసులను సంహరించే ఆయుధాలతో దేదీప్యమానంగా ప్రకాశించే ఎనిమిది బాహువులతో కూడినదీ, యోగుల అంతరంగాలకు ఆనందం కల్గించేదీ అయిన నీ దేహం శాశ్వతమైనది. ఈ ప్రపంచం వలె అశాశ్వత మైనది కాదు. ఓ శ్రీహరీ! దేవదేవా! దేవతాచక్రవర్తీ! అటువంటి నీ స్వరూపాన్ని నేను నా మనస్సులో భావిస్తున్నాను.

వ. ఋత్విక్పత్ను లిట్లనిరి. 182

చ. కడఁగి భవత్పదార్చనకుఁ గా నిటు దక్షునిచే రచింపఁగాఁ
బడి శితికంఠరోషమున భస్మము నొంది పరేతభూమియై
చెడి కడు శాంత మేధమునఁ జెన్నఱియున్న మఖంబుఁ జూడు మే
ర్పడ జలజాభ నేత్రములఁ బావన మై విలసిల్లు నచ్యుతా! 183

* ఋత్విక్కుల భార్యలు ఇలా విన్నవించారు.

నీ పాదాలను ఆరాధించడంకోసం దక్షప్రజాపతి ప్రారంభించిన యజ్ఞం పరమశివుని ఆగ్రహంవల్ల భస్మీపటలమై పోయింది. సవనభూమి శ్మశానభూమిగా మారి కళాహీనంగా కన్పట్టుతుంది. యజ్ఞవైభవ మంతా నేలపాలయింది. ప్రభూ! పద్మపత్రాలవంటి నీ నేత్రాలు విప్పి ఒక్కమాటు చూస్తే ఈ యజ్ఞం పవిత్రమై యథారూపాన్ని పొందుతుంది.

వ. ఋషు లిట్లనిరి. 184

మ. అనఘా! మాధవ! నీవు మావలెనె కర్మారంభివై యుండియున్
విను తత్కర్మ ఫలంబు వొంద; వితరుల్ విశ్వంబునన్ భూతికై
యనయంబున్ భజియించు నిందిర గరం బర్థిన్ నినుం జేరఁ గై
కొన; వే మందుము నీ చరిత్రమునకున్ గోవింద; పద్మోదరా! 185

* ఋషులు ఇలా స్తుతించారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

మాధవా! పుణ్యస్వభావా! నీవూ మాలాగే కర్మలు చేస్తావు. అయిన ఆ కర్మఫలం నిన్ను పొందదు. సంపదలకోసం లోకులు సేవించే లక్ష్మీదేవి ఎంతో ప్రీతితో నిన్ను వరించి దరి చేరినప్పటికీ ఆమెను ఆదరింపవు. గోవిందా! కమలనాభా! విచిత్రమైన నీ చరిత్రం వర్ణించటానికి మాకు సాధ్యం కాదు గదా!

వ. సిద్ధు లిట్లనిరి. 186

చ. హరి! భవ దుఃఖ భీషణ దవానల దగ్ధతృషార్త మన్మనో
ద్విరదము శోభనంబును బవిత్రము నైన భవత్కథా సుధా
సరి దవగాహనంబునను సంసృతి తాపము వాసి క్రమ్మఱం
దిరుగదు బ్రహ్మముం గనిన ధీరుని భంగిఁ బయోరుహోదరా! 187

* సిద్ధులు ఇలా స్తుతించారు.

సంసార దుఃఖం అనే భయంకరమైన కారుచిచ్చుకు చిక్కి మా మనస్సు అను ఏనుగు తపించి దప్పిగొనినది. ఇప్పుడు నీ పవిత్ర గాథలనే అమృత స్రవంతిలో మునిగి తేలి సంసార తాపాన్ని పోగొట్టుకున్నది. పరబ్రహ్మతో ఐక్యాన్ని సంపాదించిన ధీరునివలె ఆ నదిలో నుండి తిరిగి బయటికి రావటం లేదు.

వ. యజమాని యగు ప్రసూతి యిట్లనియె. 188

చ. కర చరణాదికాంగముల గల్గియు మస్తము లేని మొండెముం
బరువడి నొప్ప కున్న గతిఁ బంకజలోచన! నీవు లేని య
ధ్వరము ప్రయాజలం గలిగి తద్దయు నొప్పక యున్న దీ యెడన్
హరి! యిటు నీదు రాక శుభ మయ్యె రమాధిప! మమ్ముఁ గావవే! 189

* యజమానుని భార్యయైన ప్రసూతి ఇలా వేడుకున్నది.

కాళ్ళు, చేతులు మొదలైన అవయవాలు అన్నీ ఉన్నా తలలేని మొండెము శోభిల్లదు. అలాగే ప్రయాజలు మున్నగు ఇతరాంగాలెన్ని ఉన్నా నీవు లేని యజ్ఞం శోభిల్లలేదు. ఇప్పటి నీ రాక శుభదాయకం. మాధవా! మమ్ము కాపాడు.

వ. లోకపాలకు లిట్లనిరి. 190

సీ. దేవాదిదేవ! యీ దృశ్యరూపంబు సుమహిత విశ్వంబుఁ జూచు ప్రత్య
గాత్మభూతుండ వైనట్టి నీవు నసత్ప్రకాశ రూపంబులై గలుగు మామ
కేంద్రియంబులచేత నీశ్వర! నీ మాయ వొందించి పంచభూతోపలక్షి
తంబగు దేహివిధంబునఁ గానంగఁ బడుదువు గాని యేర్పడిన శుద్ధ

తే. సత్త్వగుణ యుక్తమైన భాస్వత్స్వరూప, ధరుఁడవై కానఁబడవుగా? పరమపురుష!
యవ్యయానంద! గోవింద! యట్లు గాక, యెనయ మా జీవనము లింక నేమి కలవు? 191

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* లోకపాలకులు ఇలా స్తుతించారు.

దేవాదిదేవా! ఈ కనిపించు విశ్వాన్ని నీవు వేరుగా ఉండి చూస్తావు. నీవు బహిర్ముఖాలైన మా యింద్రియాలకు పంచభూతోపలక్షితమైన జీవివలె కన్పిస్తావు. ఇదంతా నీ మాయా విలాసం. ఓ అవ్యయానందా! గోవిందా! పురుషోత్తమా! శుద్ధ సత్త్వ గుణంతో కూడిన నీ రూపాన్ని మాకు చూపించవు. ఏమి బ్రతుకులయ్యా మావి?

వ. యోగీశ్వరు లిట్లనిరి. 192

సీ. విశ్వాత్మ! నీయందు వేఱుగా జీవులఁ గనఁ డెవ్వఁ; డటు వానికంటెఁ బ్రియుఁడు
నీకు లేఁ; డయినను నిఖిల విశ్వోద్భవ స్థితి విలయంబుల కతన దైవ
సంగతి నిర్భిన్న సత్త్వాది గుణవిశిష్టాత్మీయ మాయచే నజ భవాది
వివిధ భేదము లొందుదువు స్వస్వరూపంబు నందుండుదువు; వినిహత విమోహి

తే. వగుచు నుందువు గద! నిన్ననన్యభక్తి, భృత్యభావంబు దాల్చి సంప్రీతిఁ గొల్చు
మమ్ము రక్షింపవే? కృపామయ! రమేశ! పుండరీకాక్ష! సంతత భువన రక్ష! 193

* యోగీశ్వరులు ఇలా స్తుతించారు.

విశ్వస్వరూపా! ఈ విశ్వంలోని జీవులను నీకంటె వేరుగా చూడనివాడు నీకు మిక్కిలి యిష్టుడు. నీవు లోకాల సృష్టి, స్థితి, లయాలకోసం బ్రహ్మ, విష్ణువు, శివుడు మొదలైన అనేక భేదాలను పొందుతావు. రజస్సత్త్వ తమస్సులనే వేరు వేరు గుణాలతో కూడిన నీ మాయవల్ల యిలా చేస్తూ స్వస్వరూపాన్ని ధరిస్తూ ఉంటావు. ఓ కరుణామయా! కమలాప్రియా! కంజాక్షా! నిరంతర నిఖిల భువనరక్షా! భృత్యభావంతో, అత్యంతానురక్తితో అనన్య భక్తితో నిన్ను సేవించే మమ్ము కాపాడు.

వ. శబ్ద బ్రహ్మ యిట్లనియె. 194

చ. హరి భవదీయ తత్త్వము సమంచితభక్తి నెఱుంగ నేను నా
సరసిజ సంభవాదులును జాలము, సత్త్వగుణాశ్రయుండవున్
బరుఁడవు నిర్గుణుండవును బ్రహ్మమునై తగు నీకు నెప్డు నిం
దఱముఁ జతుర్విధార్థ ఫలదాయక! మ్రొక్కెద మాదరింపవే! 195

* శబ్దబ్రహ్మ ఇలా స్తుతించారు.

హరీ! నీ అసలైన రహస్యాన్ని గ్రహించటానికి ఉత్తమ భక్తియుక్తులమైన నేనుగానీ, బ్రహ్మ మొదలైన వారుగానీ సమర్థులం కాదు. నీవు సత్త్వగుణానికి నిలయ మైనవాడవు. పరాత్పరుడవు. నిర్గుణుడవు. పరబ్రహ్మ స్వరూపుడవు. ధర్మార్థ కామ మోక్షాలనే నాలుగు విధాలైన పురుషార్థ ఫలాలను నీవు ప్రసాదిస్తావు. అటువంటి నీకు మేమంతా సంతతమూ నమస్కరిస్తున్నాము. మమ్ము లాలించి పాలించు.

వ. అగ్నిదేవుం డిట్లనియె. 196

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

మ. హవరక్షా చరణుండ వై నెగడు దీ; వయ్యగ్నిహోత్రాది పం
చవిధంబున్ మఱి మంత్రపంచక సుసృష్టంబై తగం బొల్చు నా
హవ రూపంబగు నీకు మ్రొక్కెదను; నీ యాజ్ఞన్ భువిన్ హవ్యమున్
సవన వ్రాతములన్ వహింతు హరి యుష్మత్తేజముం బూనుచున్. 197

* అగ్నిదేవుడు ఇలా అన్నాడు.

దేవా! నీవు యజ్ఞాలను రక్షిస్తావు. అయిదు అగ్నిహోత్రాలూ, అయిదు మంత్రాలు గల యజ్ఞమూర్తివి నీవే. నీవు హోమ స్వరూపుడవు. నీ తేజస్సును దాల్చి నీ ఆజ్ఞానుసారం నేను యజ్ఞాలలో హోమద్రవ్యాలైన హవ్యాలను ధరిస్తున్నాను.

వ. దేవత లిట్లనిరి. 198

మ. మును కల్పాంతమునందుఁ గుక్షి నఖిలంబున్ దాఁచి యేకాకివై
జనలోకోపరి లోకవాసులును యుష్మత్తత్త్వమార్గంబు చిం
తనముం జేయఁ బయోధియందు నహిరాట్తల్పంబునం బవ్వళిం
చిన నీ రూపము నేఁడు సూపితివి లక్ష్మీ నాథ! దేవోత్తమా! 199

* దేవతలు ఇలా స్తుతించారు.

పూర్వం ప్రళయకాలంలో సర్వాన్నీ కడుపులో దాచుకొని నీవు ఒంటిరిగా ఉన్నప్పుడు జనలోకానికన్నా పైలోకాలలో ఉండే సిద్ధపురుషులు నీ సత్య స్వరూపాన్ని మనస్సులో మననం చేస్తారు. ఆనాడు పాలసముద్రం మధ్యలో పన్నగరాజు తల్పంపై పవ్వళించి ఉన్న నీ దివ్య స్వరూపాన్ని ఈనాడు మళ్లీ మాకు చూపించావు.

వ. గంధర్వు లిట్లనిరి. 200

మ. హరపంకేజభవామరాదులు మరీచ్యాది ప్రజానాథు లో
యరవిందాక్ష! రమాహృదీశ! భవదీయాంశాంశ సంభూతులై
పరఁగం దావకలీలయై నెగడు నీ బ్రహ్మాండమున్, దేవ! యీ
శ్వర! నీ కే మతి భక్తి మ్రొక్కెదము దేవాధీశ! రక్షింపుమా! 201

* గంధర్వులు ఇలా స్తవం చేశారు.

దేవా! ఈశ్వరా! ఇందిరా హృదయేశ్వరా! బృందారకాధీశ్వరా! అరవిందాక్షా! శివుడు, బ్రహ్మ, మొదలైన దేవతలూ, మరీచి మొదలైన ప్రజాపతులూ, నీ అంశాంశములచేత జన్మించారు. ఈ బ్రహ్మాండం నీ క్రీడా మందిరం. నీకు పరమ భక్తితో ప్రణమిల్లు తున్నాము. పాలించు మమ్ముల్ని.

వ. విద్యాధరు లిట్లనిరి. 202

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

సీ. నలినాక్ష! విను భవన్మాయా వశంబున దేహంబు దాల్చి తద్దేహమందు
నాత్మ "నహ మ్మ" మేత్యభిమానమును బొంది పుత్త్ర జాయాగృహక్షేత్ర బంధు
ధన పశు ముఖ వస్తుతతుల సంయోగ వియోగ దుఃఖంబుల నొందుచుండు
ధృతి విహీనుఁడు నసద్విషయాతిలాలసుఁ డతి దుష్టమతియు నైనట్టివాఁడు

తే. దవిలి భవదీయ గుణ సత్కథా విలోలుఁ, డయ్యె నేనియు నాత్తమోహంబు వలనఁ
బాసి వర్తించు విజ్ఞానపరతఁ దగిలి, చిరదయాకార! యిందిరా చిత్తచోర! 203

* విద్యాధరులు ఇలా సంస్తుతించారు.

నళినాక్షా! నీ మాయకు వశుడై, దేహం ధరించి, ఆ దేహంపై "నేను, నాది" అని మానవుడు ఆసక్తి పెంచుకుంటాడు. కొడుకు, భార్య, యిల్లు, పొలము, చుట్టాలు, ధనము, పశువులు మొదలైన వారి సంయోగ వియోగాలవల్ల దుఃఖిస్తాడు. దయామయా! రమాప్రియా! అలాంటి ధైర్యహీనుడు ఇంద్రియార్థాలలో మిక్కిలి ఆసక్తి కలవాడు; చెడ్డ మనస్సు కలవాడు కూడా నీ గుణాలకు సంబంధించిన సత్కథలను వింటే ఆ అజ్ఞానం తొలగిపోయి విజ్ఞానం పొందుతాడు.

వ. బ్రాహ్మణ జనంబు లిట్లనిరి.

దేవా! యీ క్రతువును, హవ్యంబును, నగ్నియు, మంత్రంబులును, సమిద్దర్భపాత్రంబులును, సదస్యులును, ఋత్విక్కులును, దంపతులును, దేవతలును, నగ్నిహోత్రంబులును, స్వధయు, సోమంబును, నాజ్యంబును, బశువును నీవ; నీవు దొల్లి వేదమయ సూకరాకారంబు ధరియించి దంష్ట్రాదండంబున వారణేంద్రంబు నళినంబు ధరియించు చందంబున రసాతల గతయైన భూమి నెత్తితి; వట్టి యోగిజన స్తుత్యుండవును, యజ్ఞక్రతురూప కుండవును నైన నీవు పరిభ్రష్టకర్ములమై యాకాంక్షించు మాకుం బ్రసన్నుండ వగుము; భవదీయ నామకీర్తనంబుల సకల యజ్ఞ విఘ్నంబులు నాశంబు నొందు; నట్టి నీకు నమస్కరింతుము. 204

* బ్రాహ్మణులు ఇలా స్తుతించారు.

దేవా! ఈ యజ్ఞం, ఇందులోని హవ్యం, అగ్ని, మంత్రాలు, సమిధలు, దర్భలు, పాత్రలు, సదస్యులు, ఋత్విజులు, దంపతులు, దేవతలు, అగ్నిహోత్రాలు, స్వధ, సోమరసం, నెయ్యి, యజ్ఞ పశువు- అన్నీ నీవే. నీవు పూర్వం వేదస్వరూపమైన ఆదివరాహరూపం ధరించి ఏనుగు తన దంతంతో పద్మాన్ని పైకి ఎత్తినట్లు నీ కోరకొనతో పాతాళం నుండి భూమిని పైకి లేవనెత్తావు. యోగులు నిన్ను స్తుతిస్తారు. నీవు యజ్ఞస్వరూపుడవు! వేదకర్మలు ఆచరింపక భ్రష్టులమైన మాయందు దయ చూపు. నీ నామాన్ని సంస్తుతిస్తే యజ్ఞాలలో సంప్రాప్తించే సమస్త విఘ్నాలూ సమసిపోతాయి. అటువంటి నీ కివే మా నమస్కారాలు.

క. అని తన్ను సకల జనములు, వినుతించిన హరి భవుండు విఘ్నము గావిం
చిన యా దక్షుని యజ్ఞము, ఘనముగఁ జెల్లించెఁ గొఱఁత గాకుండంగన్. 205

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఈ విధంగా సమస్త ప్రజలూ విష్ణుమూర్తిని స్తుతించారు. అప్పుడు విష్ణుమూర్తి ప్రసన్నుడై శివుడు ధ్వంసం చేసిన దక్ష ప్రజాపతి యజ్ఞాన్ని ఏ కొరతా లేకుండా చక్కగా పూర్తిచేయించాడు.

క. సకలాత్ముఁడు దా నగుటను, సకల హవిర్భోక్త యయ్యు జలజాక్షుండుం
బ్రకట స్వభాగమున న, య్యకలంకుఁడు దృప్తిఁ బొంది యనె దక్షునితోన్. 206

* విష్ణుదేవుడు తాను సకలాంతర్యామి. అందుచేత ఆయనే సకల హవిస్సులను భుజిస్తాడు. అయినా తన భాగం అయిన "త్రికపాల పురోడాశం" మంత్రంతోనే తృప్తి చెంది దక్షునితో ఇలా అన్నాడు.

వ. అనఘా! యేనును బ్రహ్మయు శివుండును నీజగంబులకుఁ గారణభూతుల; మందు నే నీశ్వరుండను నుపద్రష్టను స్వయంప్రకాశకుండను నై గుణమయం బయిన యాత్మీయమాయం బ్రవేశించి జనన వృద్ధి విలయంబులకు హేతు భూతంబు లగు తత్తత్క్రియోచితంబులైన బ్రహ్మరుద్రాది నామధేయంబుల నొందు చుండుదు; నట్టి యద్వితీయ బ్రహ్మరూపకుండ నైన నా యందు నజ భవాదులను భూతగణంబులను మూఢుం డగువాఁడు వేఱుగాఁ జూచు; మనుజుండు శరీరంబునకుఁ గరచరణాదులు వేఱుగాఁ దలంపని చందంబున మద్భక్తుం డగువాఁడు నా యందు భూతజాలంబు భిన్నంబుగాఁ దలంపండు. గావున మా ముప్పుర నెవ్వండు వేఱు సేయకుండు వాఁడు కృతార్థుం డని యానతిచ్చిన దక్షుండును. 207

* పుణ్యాత్ముడా! నేనూ, బ్రహ్మ, శివుడూ ముప్పురం ఈ లోకాలకు హేతుభూతులం. నేను ఈశ్వరుడను. సాక్షిని స్వయంప్రకాశుడను. నేను త్రిగుణాత్మకమైన నా మాయను ప్రవర్తింపజేసి సృష్టి స్థితి లయ కార్యాలను నిర్వహిస్తూ ఆ యా పనులకు తగిన బ్రహ్మరుద్రాది నామాలను పొందుతుంటాను. నాకంటె వేరగు పరబ్రహ్మరూపం లేదు. బ్రహ్మ, శివుడు మొదలగు వారినీ, జీవకోటినీ బుద్ధిహీనుండు నాకంటె వేరుగా చూస్తాడు. మనుష్యుడు తన చేతులు, కాళ్లు మొదలగు అవయవాలను తన శరీరంకంటె వేరుగా చూడడు గదా! అలాగే నాభక్తుడు జీవులను నాకంటె వేరుగా భావింపడు. హరిహర బ్రహ్మలమైన మా ముగ్గురనూ వేరుగా చూడని వాడు ధన్యుడు.

క. విని విష్ణు దేవతాకం, బనఁగాఁ ద్రికపాలకలిత మగు నా యాగం
బునఁ దగ న విష్ణునిపద, వనజంబులు పూజసేసి వారని భక్తిన్. 208

* విష్ణుమూర్తి ఇలా ఉపదేశింపగా విని దక్షుడు విష్ణు దేవతాకమైన "త్రికపాల పురోడాశ" మనే యజ్ఞాన్ని చేసి విష్ణు మూర్తి పాదపద్మాలను పరమభక్తితో పూజించాడు.

వ. మఱియును. 209

సీ. అంగప్రధానక యాగంబులను జేసి యమరుల రుద్రుని నర్థిఁ బూజ
సేసి విశిష్టేష్ట శిష్టభాగమున నుదవసాన కర్మంబు దవిలి తీర్చి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తాను ఋత్విక్కులుఁ దగ సోమపులఁ గూడి యవభృథ స్నానంబు లాచరించి
కడఁక నవాప్త సకల ఫలకాముఁడై తనరు దక్షునిఁ జూచి ధర్మబుద్ధి

తే. గలిగి సుఖవృత్తి జీవింతుఁగాక యనుచుఁ, బలికి దివిజులు మునులును బ్రాహ్మణులును
జనిరి నిజమందిరముల; కా జలజనయన, భవులు వేంచేసి రాత్మీయ భవనములకు. 210

* అనంతరం దక్షుడు అంగప్రధానకా లయిన యాగాలను చేశాడు. దేవతలనూ, మహాదేవుణ్ణీ యథావిధిగా శ్రద్ధా భక్తులతో పూజించాడు. వారివారి భాగాలను వారికి సమర్పించాడు. తరువాత తాను ఋత్విక్కులతో, సోమపానం చేసినవారితో కలిసి అవభృథస్నానం చేశాడు. యజ్ఞ ఫలాన్ని సమగ్రంగా పొందాడు. అప్పుడు దేవతలూ, మునులూ, బ్రాహ్మణులూ దక్షుణ్ణి చూచి ధర్మ బుద్ధి కలిగి సుఖంగా జీవింతువు గాక! అని దీవించి తమ తమ గృహాలకు వెళ్ళారు. విష్ణువూ, శివుడూ తమ తమ మందిరాలకు వేంచేశారు.

వ. అంత దాక్షాయణి యయిన సతీదేవి పూర్వకళేబరంబు విడిచి హిమవంతునకు మేనకయందు జనియించి విలయకాలంబున బ్రసుప్తం బయిన శక్తి సృష్టికాలంబున నీశ్వరునిఁ బొందు చందంబునఁ బూర్వదయితుండగు రుద్రుని వరియించె నని దక్షాధ్వర ధ్వంసకుం డగు రుద్రుని చరిత్రంబు బృహస్పతి శిష్యుడయిన యుద్ధవునకు నెఱింగించె; నతండు నాకుం జెప్పె; నేను నీకుం జెప్పితి నని మైత్రేయుండు వెండియు విదురున కిట్లనియె. 211

* అనంతరం దక్ష పుత్రికయైన సతీదేవి పూర్వం శరీరాన్ని పరిత్యజించినదై హిమవంతునికీ, మేనకకూ "పార్వతి" అనే పేరుతో కుమార్తెగా జన్మించింది. ప్రళయకాలంలో ప్రసుప్తమైన శక్తి, సృష్టికాలంలో ఈశ్వరుణ్ణి చేరే విధంగా పూర్వం తన హృదయేశ్వరుడైన పరమేశ్వరుణ్ణి వరించింది.

ఈ విధంగా దక్షుని యజ్ఞాన్ని ధ్వంసం చేసిన పరమశివుని కథను బృహస్పతి తన శిష్యుడైన ఉద్ధవునకు చెప్పాడు; ఆ ఉద్ధవుడు నాకు చెప్పాడు; నేను నీకు వినిపించాను- అని పలికి మైత్రేయ మహాముని విదురునితో మళ్లీ యిలా అన్నాడు.

క. ఈ యాఖ్యానముఁ జదివిన, ధీ యుతులకు వినినయట్టి ధీరుల కైశ్వ
ర్యాయుః కీర్తులు గలుగును; బాయును దురితములు; దొలఁగు భవబంధంబుల్. 212

వ. అని వెండియు నిట్లనియె. 213

* బుద్ధిమంతులై ఈ కథ చదివినవారికి విన్నవారికీ ఐశ్వర్యమూ, ఆయుస్సూ, కీర్తి లభిస్తాయి. ఆ ధీరుల పాపాలు పటాపంచ లవుతాయి. సంసార బంధాలు తొలగిపోతాయి అని పలికి మైత్రేయుడు మళ్లీ యిలా అన్నాడు.

క. విను సనకాదులు నారదుఁ, డును హంసుఁడు నరుణియు ఋభుఁడు యతియుఁ గమలా
సనజులు నైష్ఠికు లనికే, తను లగుటన్ సాగవయ్యెఁ దద్వంశంబుల్. 214

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* విదురా! విను. సనకుడు మొదలైనవారూ-నారదుడు, హంసుడు, అరుణి, ఋభుడు, యతి-ఈ బ్రహ్మ పుత్రులందరూ నైష్ఠికులై గృహస్థులు కాకపోవటంవల్ల వారి వంశాలు కొనసాగలేదు.

వ. మఱియు నధర్మునకు "మృష" యను భార్యయందు దంభుండును, "మాయ" యను నంగనయుం బుట్టిరి; అధర్మసంతానం బగుట వారిరువురును మిథునం బైరి; వారిని సంతానహీనుండగు నిర్ఋతి గైకొనియె; వారలకు లోభుండును నికృతియను సతియునుం గలిగి మిథునం బయిరి; ఆ మిథునంబునకుఁ గ్రోధుండు హింస యను నంగనయుం బుట్టి మిథునం బయిరి; ఆ మిథునంబునకుఁ గలియు దురుక్తియను నతివయు జన్మించి దాంపత్యంబు గైకొనిరి; ఆ దంపతులకు భయమృత్యువులను మిథునంబు గలిగె; దాని వలన యాతనయు నిరయంబునుం బుట్టిరి; వీరలు సంసార హేతువగు నధర్మతరుశాఖ లయి నెగడిరి; వీని శ్రేయస్కాముండగు జనుం డీష న్మాత్రంబు ననువర్తింపం జనదు; ఇవ్విధంబునం బ్రతి సర్గంబును సంగ్రహంబున వినిపించితి; ఇప్పుణ్య కథ నెవ్వండేని ముమ్మాఱు వినిన నతండు నిష్పాపుం డగునని చెప్పి మఱియు నిట్లనియె. 215

* అధర్మునికి "మృష" యను భార్యయందు దంభుడు అనే కుమారుడు, మాయ అనే కుమార్తె జన్మించారు. అధర్మ సంతానమైన వారిద్దరూ దంపతు లయ్యారు. ఆ దంపతులను సంతానం లేని నిర్ఋతి దత్తు చేసుకున్నాడు. దంభునికీ, మాయకు 'లోభుడు' అనే పుత్రుడు, 'నికృతి' అనే పుత్రిక కలిగారు. వారిద్దరు ఆలుమగ లయ్యారు. వారికి క్రోధుడు అనే కొడుకూ, "హింస" అనే కూతురు పుట్టి భార్యా భర్తలయ్యారు. ఆ జంటకు 'కలి' అనే పురుషుడూ, "దురుక్తి" అనే కన్యకా జన్మించి దంపతు లయ్యారు. వారికి "భయం" అనే పురుషుడూ, "మృత్యువు" అనే స్త్రీ జన్మించి ఆలుమగ లయ్యారు. వారిద్దరికీ "యాతన", "నిరయం" అనే జంట జన్మించి దంపతు లయ్యారు.

సంసారానికి హేతువైన "అధర్మం" అనే వృక్షానికి వీరంతా శాఖలై వ్యాపించారు. మేలుకోరే మానవు డెవ్వడూ ఏ మాత్రమూ వీరిని అనుసరింపకూడదు.

ఈ విధంగా ప్రతిసర్గాన్ని నీకు సంగ్రహంగా వినిపించాను. ఈ పుణ్యకథను మూడుసార్లు వినినవాడు పాపాలన్నీ నశించి పుణ్యాత్ముడౌతాడు అని చెప్పి మళ్లీ యిలా అన్నాడు.

-: ధ్రువోపాఖ్యానము :-

**క. విను మఖిల భువన పరిపా, లనమునకై చక్రధరకళా కలితుండై
వనజజునకు స్వాయంభువ, మను వపు డుదయించెఁ గీర్తిమంతుం డగుచున్. 216**

* విష్ణుదేవుని అంశతో బ్రహ్మదేవునికి స్వాయంభువ మనువు పుట్టి సకల లోకాలనూ పరిపాలించి విశేషమైన యశస్సు గడించారు.

**తే. రూఢి న మ్మనువుకు శతరూపవలన, భూనుతులగు ప్రియవ్రతోత్తానపాదు
లనఁగ నిద్దఱు పుత్త్రులై రందులోన, భవ్యచారిత్రుఁ డుత్తానపాదునకును. 217**

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఆ స్వాయంభువ మనువుకు శతరూప అనే భార్యవల్ల "ప్రియవ్రతుడు", "ఉత్తానపాదుడు" అనే ఇద్దరు కొడుకులు కలిగారు.

క. వినుము సునీతియు సురుచియు, నను భార్యలు గలరు; వారియందును ధ్రువునిం
గనిన సునీతియు నప్రియయును, సురుచియుఁ బ్రియయు నగుచు నున్నట్టి యెడన్. 218

వారిలో ఉత్తానపాదునికి "సునీతి", "సురుచి" అని ఇద్దరు భార్యలు. సునీతిపై రాజుకు ప్రీతిలేదు. సురుచి అంటే రాజుకు మిక్కిలి మక్కువ. సునీతి కొడుకు పేరు ధ్రువుడు. సురుచి కొడుకు పేరు ఉత్తముడు.

సీ. ఒకనాఁడు సుఖలీల నుత్తానపాదుండు నెఱిఁ బ్రియురాలైన సురుచి గన్న
కొడుకు నుత్తముఁ దన తొడలపై నిడికొని యుపలాలనము సేయుచున్న వేళ
నర్థిఁ దదారోహణాపేక్షితుం డైన ధ్రువునిఁ గనుంగొని తివక యాద
రింప కుండుటకు గర్వించి యా సురుచియు సవతి బిడ్డండైన ధ్రువునిఁ జూచి

తే. తండ్రి తొడ నెక్కు వేడుక దగిలెనేనిఁ, బూని నాగర్భమున నాఁడు పుట్ట కన్య
గర్భమునఁ బుట్ట గోరినఁ గలదె నేఁడు, జనకు తొడ యెక్కు భాగ్యంబు సవతి కొడుక! 219

* ఒకనాడు ఉత్తానపాదుడు ఆనందంగా ఉత్తముణ్ణి తన తొడలపై కూర్చుండ బెట్టుకొని ముద్దాడుతున్నాడు. అప్పుడు ధ్రువుడు తానుకూడా తన తండ్రి తొడలపైకి ఎక్కటానికి ఉబలాట పడ్డాడు. కాని ఉత్తానపాదుడు ధ్రువుని దగ్గరకు తీసుకోలేదు. ఆప్యాయంగా ఆదరింప లేదు. అందుకు సురుచి గర్వించి, సవతి కొడుకైన ధ్రువుణ్ణి చూచి ఇల్లా అన్నది. "నా కడుపున పుట్టినవాడే తండ్రి తొడ ఎక్కటానికి అర్హుడు. మరియొక స్త్రీ గర్భాన పుట్టిన నీకు తండ్రి తొడ ఎక్కే అదృష్టం ఎలా కలుగుతుంది?"

క. అది గాన నీ వధోక్షజు, పదపద్మము లాశ్రయింపు; పాయక హరి నా
యుదరమునఁ బుట్టజేయును, వదలక యట్లయిన ముదము వడసెద వనఘా! 220

* "కాబట్టి ధ్రువకుమారా! నీవు విష్ణుదేవుని పాదపద్మాలను ఆశ్రయించు. ఆయన నిన్ను నా కడుపున పుట్టేటట్లు అనుగ్రహిస్తాడు. అప్పుడు నీ కోరిక నెరవేరుతుంది."

క. అని యీ రీతి నసహ్య వ, చనములు పినతల్లి యపుడు జనకుఁడు వినఁగాఁ
దను నాడిన దుర్భాషా, ఘనశరములు మనము నాఁటి కాఱియవెట్టన్. 221

* తండ్రి వింటూ ఉండగా పినతల్లి సురుచి పలికిన వాక్యాలు ధ్రువుడు భరించలేకపోయాడు. ఆమె వేడిపలుకులు వాడిములుకుల వలె అతని మనస్సులో గాటంగా నాటుకొని పీడింపసాగాయి.

క. తను నట్లుపేక్ష సేసిన, జనకునికడఁ బాసి దుఃఖ జలనిధిలోనన్
మునుఁగుచును దండతాడిత, ఘనభుజగముఁబోలె రోషకలితుం డగుచున్. 222

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఆ విధంగా తనను నిర్లక్ష్యం చేసిన తండ్రి దగ్గర నుంచి ధ్రువుడు పట్టరాని దుఃఖంతో కర్రదెబ్బ తిన్న పాములాగ రోషంతో రోఁజుతూ వచ్చేశాడు.

క. ఘనరోదనంబు సేయుచుఁ, గనుఁగవలను శోకబాష్ప కణములు దొరఁగన్
జనని కడ కేగుటయు నిజ, తనయునిఁ గని యా సునీతి దద్దయుఁ బ్రేమన్. 223

వ. తొడలపై నిడికొని. 224

* బిగ్గరగా ఏడుస్తూ, కన్నులనుండి దుఃఖ బాష్పాలు జలజల రాలుతూ ఉండగా కన్న తల్లిని సమీపించాడు. సునీతి కన్నకొడుకును బుజ్జగించి మిక్కిలి ప్రేమతో ఒడిలో కూర్చుండ బెట్టుకున్నది.

క. కర మనురక్తిని మోము ని, విరి తద్వృత్తాంత మెల్ల వెలఁదులు నంతః
పురవాసులుఁ జెప్పిన విని, పఱపుగ నిట్టూర్పు లెసఁగ బాష్పాకులయై. 225

* ఎంతో గారాబంగా కొడుకు ముఖం నిమిరింది. జరిగిన విషయం ఆ అంతఃపుర కాంతలు చెప్పగా విన్నది. నిట్టూర్పులు నిగుడించుతూ కన్నీరు కార్చింది.

తే. సవతి యాడిన మాటలు సారెఁ దలఁచి, కొనుచుఁ బేర్చిన దుఃఖాగ్నిఁ గుములుచుండె
దావపావక శిఖలచేఁ దగిలి కాంతి, వితతిఁ గందిన మాధవీలతికవోలె. 226

* సవతి అయిన సురుచి తన కొడుకును అన్నమాటలు సునీతి మాటి మాటికీ తలచుకున్నది. కారుచిచ్చు మంటల వేడికి కంది కళదప్పిన మాధవీలతలాగా శోకాగ్నితో కుమిలి కుమిలిపోయింది.

వ. అంత నా సునీతి బాలకునిం జూచి తండ్రీ! దుఃఖింపకుమని యిట్లనియె. 227

క. అనఘా! యీ దుఃఖమునకుఁ, బనిలే దన్యులకు సొలయ బలవంతంబై
తన పూర్వ జన్మ దుష్కృత, ఘనకర్మము వెంట నంటఁగా నెవ్వలనన్. 228

* కన్న తల్లి చిన్ని కుమారునితో ఇలా అన్నది. "నాయనా! ఏడువకు! మన దుఃఖానికి ఇతరులను అనవలసిన పనిలేదు. పూర్వజన్మంలో చేసిన పాపం మానవులను వెంబడించి వస్తుంది. దానిని అనుభవింపక తప్పదు.

వ. కావున. 229

క. పెనిమిటి చేతను బెండ్లా, మని కాదు నికృష్టదాసి యనియును బిలువం
గను జాలని దుర్భగురా, లనఁగల నా కుక్షి నుదయ మందినకతనన్. 230

* అందుకే నన్ను మీ నాన్నగారు భార్యగానే కాదు, చివరకు దాసిగా కూడ చూడటం లేదు. అటువంటి నిర్భాగ్య రాలినైన నా కడుపున పుట్టిన కారణం చేత నీకూ అవమానం తప్పలేదు.

క. నిను నాడిన యా సురుచి వ, చనములు సత్యంబు లగును; సర్వశరణ్యుం
డనఁగల హరిచరణంబులు, గను జనకుని యంక మెక్కఁగాఁ దలఁ తేనిన్. 231

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* నీ సవతి తల్లి సురుచి నీతో పలికిన పలుకులు వాస్తవమే. నిజంగా నీకు తండ్రి తొడలపై కూర్చోవాలనే ఆశ ఉన్నట్లయితే అందరకూ దిక్కు అయిన హరిపాదాలను ఆరాధించు.

వ. **కావునం బినతల్లియైన యా సురుచి యాదేశంబున నధోక్షజు నాశ్రయింపు మని వెండియు నిట్లనియె.232**

* నీ పినతల్లియైన సురుచి ఆజ్ఞను తలదాల్చి నారాయణుని శరణు పొందు'' అని తల్లి మళ్లీ యిలా అన్నది.

సీ. **పరికింప నీ విశ్వపరిపాలనమునకై యర్థి గుణవ్యక్తుఁ డైనయట్టి**
నారాయణుని పాదనలినముల్ సేవించి తగ బ్రహ్మ బ్రహ్మపదంబు నొందె;
ఘనుఁడు మీ తాత యా మనువు సర్వాంతర యామిత్వ మగు నేకమైన దృష్టిఁ
జేసి యాగముల యజించి తా భౌమ సుఖములను దివ్యసుఖముల మోక్ష

తే. **సుఖములను బొందె నట్టి యచ్యుతునిఁ బరుని, వితత యోగీంద్ర నికర గవేష్యమాణ**
చరణ సరసిజ యుగళు శశ్వత్ప్రకాశు, భక్తవత్సలు విశ్వసంపాద్యు హరిని. 233

* "లోకాలను రక్షించటం కోసం శ్రీమన్నారాయణుడు సగుణ స్వరూపం గ్రహించాడు. ఆ నారాయణుని పాదపద్మాలను ఆరాధించి బ్రహ్మదేవుడు బ్రహ్మపదాన్ని అందుకున్నాడు. మీ తాతయైన స్వాయంభువ మనువు భగవంతుని సర్వాంతర్యామిత్వాన్ని గుర్తించి ఏకాగ్రతతో యజ్ఞాలను చేసి ఆ దేవదేవుని సేవించాడు. ఆందువల్ల ఆయన ఇహలోక సుఖాలూ, పరలోక సుఖాలూ అనుభవించి పరమపదం ప్రాపించాడు.

హరి నాశం లేనివాడు. ఆయన పాదపద్మాలు యోగీంద్రులు అన్వేషించి ఆరాధిస్తారు. ఆయన అనంత కాంతి స్వరూపుడు, భక్తవత్సలుడు, విశ్వసంసేవ్యుడు. ఆయనను ఆశ్రయించు''.

వ. **మఱియును. 234**

క. **కరతల గృహీత లీలాం, బురుహ యగుచుఁ బద్మగర్భముఖ గీర్వాణుల్**
పరికింపం గల లక్ష్మీ, తరుణీమణిచేత వెదకఁదగు పరమేశున్. 235

* "బ్రహ్మదేవుడు మొదలయిన దేవతలు వెదకినా కనిపించని లక్ష్మీదేవి తన కరతలంలో లీలా కమలాన్ని ధరించి ఆ కమలాక్షుని కోసరం వెదకుతూ ఉంటుంది.''

-: ధ్రువుఁడు నారదోపదేశంబు వడసి తపంబు సేయుట :-

వ. **నిజధర్మపరిశోభితంబైన యేకాగ్రచిత్తంబున నిలిపి సేవింపు; మమ్మహాత్ముని కంటె నీ దుఃఖం బపన యించువాఁ డన్యం డొక్కరుండు గలండే? యని పలికినఁ బరమార్థ ప్రాప్తి హేతుకంబులైన తల్లి వాక్యంబులు విని తన్నుఁ దాన నియమించుకొని పురంబువెడలి చను నవసరంబున నారదుండు దద్వృత్తాంతం బెఱింగి యచ్చటికిం జనుదెంచి యతని చికీర్షితంబుఁ దెలిసి పాపనాశకరంబైన తన**

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

కరతలంబున ధ్రువుని శిరం బంటి మానభంగంబునకు సహింపని క్షత్రియుల ప్రభావం బద్భుతంబు గదా? బాలకుండయ్యుఁ బినతల్లి యాడిన దురుక్తులు చిత్తంబునం బెట్టి చనుచున్నవాఁడని మనంబున నాశ్చర్యంబు నొంది "యోబాలక! సకల సంపత్సమృద్ధంబగు మందిరంబు దెగడి యొంటి నెందు నేగెదవు? స్వజనకృతం బగు నవమానంబుచే నిను సంతప్తుంగాఁ దలంచెద" ననిన ధ్రువుం డిట్లనియె; సపత్నీ మాతృ వాగిషు క్షతంబగు వ్రణంబు భగవద్ధ్యానయోగ రసాయనంబున మాపికొందు ననిన ధ్రువునికి నారదుం డిట్లనియె. 236

* "కాబట్టి ధర్మాయత్తమై ఏకాగ్రమైన చిత్తంలో శ్రీమన్నారాయణుని నిలిపి ఆరాధించు. నీ దుఃఖాన్ని తొలగింప గలిగినవాడు అత డొక్కడే" అన్నది సునీతి. కార్యసిద్ధికి కారణా లయిన కన్నతల్లి మాటలను ధ్రువుడు ఆలకించాడు. మనస్సును గట్టిపరచుకున్నాడు. పట్టణమునుండి బయటికి నడిచాడు.

అప్పుడు నారదమహర్షి ఆ వృత్తాంతాన్ని దివ్యదృష్టిచేత గ్రహించి అతని దగ్గరకు వచ్చాడు. అతని కోర్కె తెలిసి కొని ఎల్ల పాపాలను పారదోలే తన చల్లని చేతితో ధ్రువకుమారుని శిరస్సును స్పృశించాడు. క్షత్రియులు గౌరవహానిని సహించరు. వారి తేజస్సు అద్భుతమైనది కదా! ఇతడు పసివాడు. అయినప్పటికీ పినతల్లి పలికిన దుర్వాక్కులు మనస్సులో ఉంచుకొని నగరం నుంచి బయటికి వెళ్ళిపోతున్నాడు"- అని మనస్సులో ఆశ్చర్యపడి యిలా అన్నాడు. "నాయనా! సకల సంపదలు కలిగిన గృహాన్ని విడిచి ఒంటరిగా ఎక్కడికి పోతున్నావు? బంధువులు చేసిన అవమానంచేత బాధపడుతున్న ట్లున్నావు.'

నారదుని మాటలు విని ధ్రువుడు "మహాత్మా! సవతి తల్లి పలికిన ములుకుల వంటి పలుకులవల్ల నా మనస్సు గాయపడింది. ఆ పుండును భగవద్ధ్యానం అనే ఔషధంచేత నయం చేసుకుంటాను" అన్నాడు. ఆ మాటలు విని నారదుడు ధ్రువునితో ఇట్లా అన్నాడు.

క. విను పుత్రక! బాలుఁడవై, యనయంబును గ్రీడలందు నాసక్తమనం
బునఁ దిరిగెడు నిక్కాలం, బున నీ కవమాన మానములు లే వెందున్. 237

* బిడ్డా! విను. నీవు పసివాడవు. ఆట పాటలతో ఎక్కువ మక్కువ చూపే వయస్సు నీది. ఈ వయస్సులో గౌరవాగౌరవాలు పట్టించుకొనే పనిలేదు.

తే. కాన మనమునఁ దద్వివేకంబు నీకుఁ, గలిగెనేనియు సంతోషకలితు లయిన
పురుషు లాత్మీయకర్మ విస్ఫురణఁ జేసి, వితత సుఖదుఃఖము లనుభవింతు రెపుడు. 238

* ఒక వేళ మంచీ చెడూ నిర్ణయించే అలాంటి వివేకం నీకు ఉన్నప్పటికీ, నీవు దుఃఖపడకూడదు. సుఖదుఃఖాలు మానవులకు పూర్వం తాము చేసిన కర్మలను బట్టి కలుగుతూ ఉంటాయి. వాటిని అనుభవింపక తప్పదు.

వ. కావున వివేకంబు గల పురుషుండు దనకుం బ్రాప్తంబులగు సుఖదుఃఖంబులు దైవవశంబులుగాఁ దలంచి తావన్మాత్రంబునం బరితుష్టుండగు; నీవును దల్లి చెప్పిన యోగమార్గ ప్రకారంబున సర్వేశ్వరానుగ్రహంబుఁ బొందెద నంటివేని. 239

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* కాబట్టి, తెలివిగలవాడు తనకు కలిగిన సుఖదుఃఖాలు దైవసంకల్పం వల్ల కలిగినవే అని భావిస్తాడు. దైవం ఇచ్చిన దానితోనే తృప్తిపొందుతాడు. మీ తల్లి చెప్పిన యోగమార్గాన్ని అనుసరించి భగవంతుని అనుగ్రహం పొందాలని నీవు అనుకుంటున్నావు. ఆ యోగమార్గం చాల కష్టంతో కూడుకున్నది.

సీ. అనఘాత్మ! యోగీంద్రు లనయంబు ధరఁ బెక్కు జన్మంబులందు నిస్సంగమైన
మతిని బ్రయోగ సమాధినిష్ఠలఁ జేసి యైనను దెలియ లే రతని మార్గ;
మది గాన యతఁడు దురారాధ్యుఁ డగు నీకు; నుడుగుము నిష్ఫలోద్యోగ మిపుడు
గాక నిశ్శ్రేయస కాముండ వగుదేనిఁ దండ్రి వర్తించు తత్కాలమందుఁ

తే. బూని సుఖదుఃఖముల రెంటిలోన నెద్ది, దైవ వశమునఁ జేకుఱు దానఁజేసి
డెందమునఁ జాల సంతుష్టి నొందువాఁడు, విమల విజ్ఞాని యన భువి వెలయుచుండు. 240

* కలుష మెరుగని చిట్టి తండ్రీ! యోగీంద్రులు పెక్కు జన్మలలో నిస్సంగులై తీవ్రమైన సమాధి యోగాన్ని అభ్యసించారు. అయినప్పటికీ ఆ దేవుని స్వరూపాన్ని తెలుసుకోలేకుండా ఉన్నారు. ఆ హరిని ఆరాధించటం చాల కష్టం. కాబట్టి వ్యర్థమైన ఈ ప్రయత్నాన్ని విరమించుకో. మోక్షమందు నీకు కోరిక ఉన్నట్లయితే ముసలితనంలో అందుకోసం ప్రయత్నించు. దైవ వశాన సుఖదుఃఖాలు రెంటిలో ఏది కలిగినా మనస్సులో సంతోషించేవాడు "విజ్ఞాని" అనిపించుకుంటాడు.

వ. మఱియు గుణాఢ్యుం డగువానిం జూచి సంతోషించుచు నాభాసుం డగు వానిం జూచి కరుణించుచు సమానునియెడ మైత్రి సలుపుచు వర్తించుచున్నవాఁడు తాపత్రయాదికంబులం దొఱంగునని నారదుండు పలికిన విని ధ్రువుం డిట్లనియె; ననఘా; యీ శమంబు సుఖదుఃఖ హతాత్ము లగు పురుషులకు దుర్గమం బని కృపాయత్తుండ వైన నీచేత వినంబడె; నట్లయినం బరభయంకరంబగు క్షాత్రధర్మంబు నొందిన యవినీతుండ నగు నేను సురుచి దురుక్తిబాణ వినిర్భిన్న హృదయుండ నగుట మదీయ చిత్తంబున శాంతి నిలువదు; కావునం ద్రిభువనోత్కృష్టంబు ననన్యాధిష్ఠితంబు నగు పదంబును బొంద నిచ్చించిన నాకు సాధుమార్గంబు నెఱింగింపుము; నీవు భగవంతుండగు నజుని యూరుపు వలన జనించి వీణావాదన కుశలుండవై జగద్ధితార్థంబు సూర్యుండునుంబోలె వర్తింతు వనిన విని. 241

* గుణవంతుని చూచి సంతోషించాలి. గుణహీనుని చూచి జాలిపడాలి. తనతో సమానుడైన వానితో స్నేహం చేయాలి. తాపత్రయాలు ఇలా ప్రవర్తించే వాని దరిచేరవు.

నారదుని మాటలు విని ధ్రువుడు ఇలా అన్నాడు. "స్వామీ సుఖదుఃఖాలవల్ల తెలివి కోల్పోయిన వారికి శాంతి దుర్లభం అని నీవు చెప్పావు. శత్రువులకు భయం కలిగించే క్షాత్ర ధర్మాన్ని నేను అవలంబించాను. కాబట్టి నాకు వినయం ఎక్కడిది? అందుచేత సురుచి పలికిన దుర్భాషలు అను బాణాలచేత బ్రద్దలైన నా హృదయంలో శాంతికి చోటులేదు. కాబట్టి మూడు లోకాలలోనూ శ్రేష్ఠమైనదీ, ఇతరు లెవ్వరూ పొందనిది అయిన స్థానాన్ని నేను పొందాలని ఆశపడుతున్నాను. అందుకు నాకు చక్కని ఉపాయాన్ని ఉపదేశించు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

నీవు బ్రహ్మదేవుని ఊరువు నుండి ఉదయించావు. నేర్పుతో వీణను మ్రోగిస్తూ లోకాలకు మేలు కలిగించే నిమిత్తం సూర్యభగవానునివలె సంచరించే మహానుభావుడివి.''

క. నారదుఁ డిట్లను నఘ! కు, మారక! విను నిన్ను మోక్షమార్గంబునకున్
బ్రేరేచినవాఁ డిప్పుడు, ధీరజనోత్తముఁడు వాసుదేవుం డగుటన్. 242

వ. నీవు నమ్మహాత్ముని నజస్రధ్యాన ప్రవణ చిత్తుండవై భజియింపుము. 243

*** అప్పుడు ధ్రువుని మాటలు విని నారదుడు ఇలా అన్నాడు.**

* కుమారా! నీవు నిర్మల హృదయుడవు. నిన్ను మోక్షమార్గాన్ని పొందటానికి ప్రేరేపించినవాడు పురుషోత్తముడైన శ్రీమన్నారాయణుడే. సందేహం లేదు. కాబట్టి ఏకాగ్రమైన చిత్తంతో ఆ మహానుభావుణ్ణి సేవించు.

క. పురుషుఁడు దవిలి చతుర్విధ, పురుషార్థశ్రేయ మాత్మఁ బొందెద ననినన్
ధరఁ దత్ప్రాప్తికి హేతువు, హరిపదయుగళంబు దక్క నన్యము గలదే? 244

* ధర్మార్థ కామ మోక్షాలు అనే నాలుగు విధాలైన పురుషార్థాలను పొందాలి అని అనుకునేవాడు హరి పాదపద్మాలను సేవించాలి. అంతే తప్ప మరొక మార్గం లేదు.

వ. కావున. 245

క. వర యమునానదితటమున, హరి సాన్నిధ్యంబు శుచియు నతిపుణ్యమునై
పరఁగిన మధువనమునకును, సరసగుణా! చనుము మేలు సమకుఱు నచటన్. 246

* కాబట్టి యమునానది ఒడ్డున ఉన్న మధువనానికి వెళ్లు. అది హరికి నివాసస్థానం. ఆ ప్రదేశం పవిత్రమైంది. పుణ్యప్రద మైనది. సుగుణనిధీ! అక్కడికి వెళ్లితే నీకు మేలు కలుగుతుంది.

క. ఆ యమునా తటినీ శుభ, తోయములం గ్రుంకి నిష్ఠతో నచ్చట నా
రాయణునకును నమస్కృతు, లాయతమతిఁ జేసి చేయు యమనియమములన్. 247

* శుభప్రదాలయిన ఆ యమునాదీజలాలలో స్నానం చేసి నిశ్చలమైన బుద్ధితో నారాయణునకు నమస్కరించు. యమ నియమాలను అవలంబించు.

వ. మఱియు బాలుండ వగుటంజేసి వేదాధ్యయనాద్యుచిత కర్మానర్హుండ వయ్యు నుచితంబులగు కుశాజినంబులం జేసి స్వస్తిక ప్రముఖాసనంబులం గల్పించికొని త్రివృత్ప్రాణాయామంబులచేతం బ్రాణేంద్రియ మనోమలంబు లను చాంచల్య దోషంబుల హరించి స్థిరం బయిన చిత్తంబున. 248

* నీవు పసివాడవు. అందుచేత వేదాలను పఠించే అర్హత నీకు లేదు. అయినప్పటికీ దర్భలతోనూ, జింక చర్మంతోనూ స్వస్తికం మొదలయిన ఆసనాలను కల్పించుకో. పూరకమూ, రేచకమూ, కుంభకమూ అనే ఈ మూడు విధా లయిన ప్రాణాయామాలను అభ్యసించు. ప్రాణేంద్రియ మనోమలాలను పోగొట్టుకొని చాంచల్య దోషాలను తొలగించుకో. స్థిరమైన మనస్సుతో హరిని ధ్యానించు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

సీ. ఆశ్రిత సత్ప్రసాదాభి ముఖుండును నిద్ధప్రసన్నాననేక్షణుండు
సురుచిర నాసుండు సుభ్రూయుగుండును సుకపోలతలుఁడును సుందరుండు
హరినీల సంశోభితాంగుండుఁ దరుణుండు నరుణావలోక నోష్ఠాధరుండు
గరుణాసముద్రుండుఁ బురుషార్థ నిధియును బ్రణతాశ్రయుండు శోభనకరుండు

తే. లలిత శ్రీవత్సలక్షణ లక్షితుండు, సర్వలోక శరణ్యుండు సర్వసాక్షి
పురుష లక్షణ యుక్తుండుఁ బుణ్యశాలి, యసిత మేఘనిభశ్యాముఁ డవ్యయుండు. 249

* శ్రీహరి ఆశ్రితులందు అపారమైన కృపారసం చూపేవాడు. సుప్రసన్నమైన ముఖమూ, చల్లని చూపులూ కలవాడు. అందమైన ముక్కు కలవాడు. సొగసైన కనుబొమలు కలవాడు. చిక్కని చెక్కిళ్లు కలవాడు. చక్కనివాడు. ఇంద్రనీల మణులవలె ప్రకాశించు మేను కలవాడు. పడుచువాడు. ఎఱ్ఱని నేత్రాలు, పెదవులు కలవాడు. దయా సముద్రుడు. పురుషార్థాలను ప్రసాదించేవాడు. నమస్కరించే వారికి ఆశ్రయ మిచ్చేవాడు. శుభాలను కలిగించేవాడు. శ్రీవత్సం అనే అందమైన పుట్టుమచ్చ కలవాడు. సర్వలోక రక్షకుడు. సర్వమునూ చూచేవాడు. ఉత్తమ లక్షణాలు గల పురుషోత్తముడు. పుణ్యస్వరూపుడు. నీలమేఘశ్యాముడు. అవ్యయుడు.

వ. మఱియును. 250

సీ. హార కిరీట కేయూర కంకణ ఘన భూషణుం డాశ్రిత పోషణుండు
లాలిత కాంచీకలాప శోభిత కటి మండలుం డంచిత కుండలుండు
మహనీయ కౌస్తుభమణి ఘృణిచారు గ్రైవేయకుం డానంద దాయకుండు
సలలిత ఘన శంఖ చక్ర గదా పద్మ హస్తుండు భువన ప్రశస్తుఁ డజుఁడు

తే. గ్రమ సౌరభ వనమాలికా ధరుండు, హతవిమోహుండు నవ్యపీతాంబరుండు
లలిత కాంచన నూపురాలంకృతుండు, నిరతిశయసద్గుణుఁడు దర్శనీయతముఁడు. 251

* ఆ హరి హారాలు, కిరీటం, భుజకీర్తులు, మొదలైన అలంకారాలతో అలరారుతుంటాడు. ఆయన కటిప్రదేశం అందమైన మొలనూలు చేత ప్రకాశిస్తుంటుంది. ఆయన చెవులకు మకరకుండలాలు ధరిస్తాడు. కౌస్తుభం అనే గొప్ప మణి కాంతులతో కమనీయమైన కంఠమాలికను ధరిస్తాడు. ఆయన ఆనందాన్ని కలిగించేవాడు. శంఖం, చక్రం, గద, పద్మం అనే నాల్గింటినీ నాల్గు చేతులతో పట్టుకొని ఉంటాడు. ఆయన లోకాలలో ప్రశస్తి కెక్కినవాడు. పుట్టుక లేనివాడు. కమ్మని సువాసనగల వనమాలను మెడలో వేసుకుంటాడు. ఆ హరి అజ్ఞానాన్ని పోగొట్టేవాడు. సరిక్రొత్త పచ్చని పట్టు వస్త్రాన్ని కట్టుకుంటాడు. మేలిమి బంగారు అందెలు ఆయన కాళ్లకు అలంకరింపబడి ఉంటాయి. గొప్ప సద్గుణాలు కలవాడు. చూడదగిన వారిలో అగ్రగణ్యుడు. భక్తజన శరణ్యుడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

క. సరసమనోలోచన ము, త్కరుఁడును హృత్పద్మకర్ణికా నివసిత వి
స్ఫుర దురునఖ మణిశోభిత, చరణ సరోజాతుఁ డతుల శాంతుఁడు ఘనుఁడున్. 252

* ఆ శ్రీహరి ఆశ్రితుల మనస్సులకూ, కన్నులకూ ఆనందం కలిగించేవాడు. భక్తుల హృదయ పద్మాలలో ప్రకాశించే పాదపద్మాలు కలవాడు. సాటిలేని శాంత స్వభావుడు, మహానుభావుడు.

వ. అయిన పురుషోత్తముం బూజించుచు హృదయగతుండును, సానురాగ విలోకనుండును, వరదశ్రేష్ఠుం డును నగు నారాయణు నేకాగ్రచిత్తంబున ధ్యానంబు సేయుచుఁ బరమ నివృత్తి మార్గంబున ధ్యాతుండైన పురుషోత్త ముని దివ్య మంగళ స్వరూపంబు చిత్తంబునం దగిలిన మరల మగుడ నేర దదియునుంగాక యేమంత్రంబేని సప్తవాసరంబులు పఠియించిన ఖేచరులం గనుంగొను సామర్థ్యంబు గలుగు; నట్టి ప్రణవయుక్తంబగు ద్వాదశాక్షర కలితంబును దేశకాల విభాగ వేది బుధానుష్ఠితంబును నయిన వాసుదేవ మంత్రంబునం జేసి. 253

* అటువంటి పురుషోత్తముని పూజించు. హృదయంలో కుదురుకున్న వాడునూ, అనురాగమయ వీక్షణాలు వెదచల్లే వాడునూ, వరాలు ఇచ్చే పరాత్పరుడునూ అయిన నారాయణ దేవుని అచంచలమైన మనస్సుతో ధ్యానించు. అప్పుడు ఆ పురుషోత్తముని దివ్యమంగళ విగ్రహం మనస్సులో సాక్షాత్కరించి స్థిరంగా నిలిచిపోతుంది. వాసుదేవ మంత్రం ఓంకారంతో కూడినది. పన్నెండు అక్షరాలు కలిగినది. దేశకాల విభాగాలు తెలుసుకొని ఆ మంత్రాన్ని జపించాలి. "ఓం నమో భగవతే వాసుదేవాయ" అనే ఆ వాసుదేవ మంత్రాన్ని ఏడు దినాలు జపించి నట్లయితే దేవతలను దర్శించే శక్తి కలుగుతుంది.

సీ. దూర్వాంకురంబుల దూర్వాంకురశ్యాము జలజంబులను జారుజలజనయనుఁ
దులసీ దళంబులఁ దులసికా దాముని మాల్యంబులను వినిర్మల చరిత్రుఁ
బత్రంబులను బక్షిపత్రునిఁ గడు వన్య మూలంబులను నాది మూలఘనుని
నంచిత భూర్జత్వగాది నిర్మిత వివిధాంబరంబులను బీతాంబరధరుఁ
తే. దనరు భక్తిని మృచ్ఛిలాదారు రచిత, రూపములయందుఁ గాని నిరూఢమైన
సలిలములయందుఁ గాని సుస్థలములందుఁ, గాని పూజింప వలయు న క్కమలనాభు. 254

* గరికపోచల వలె శ్యామల వర్ణం గల వాసుదేవుణ్ణి గరికపోచలతో పూజించాలి. పద్మాలవంటి కన్నులు కలవాడు కాబట్టి పద్మాలతో పూజించాలి. తులసిదండలు ధరిస్తాడు. కాబట్టి తులసీ దళాలతో పూజించాలి. మాలిన్యం లేని శీలం కల ఆ స్వామిని పూలమాలలతో సేవించాలి. ఆ ఖగరాజగమనుణ్ణి, చిగురాకులతో ఆరాధించాలి. లోకాలకు మూలమైన వాడు, కాబట్టి వనమూలికలతో అర్చించాలి. పచ్చని పట్టు పుట్టాలు కట్టుకునే పరమాత్ముణ్ణి చెట్టు పట్టలతో నేసిన నార బట్టలతో సేవించాలి. భగవంతుణ్ణి మృణ్మయ, శిలామయ, దారుమయ ప్రతిమలలో కానీ నిర్మల జలాలలోకానీ, పవిత్ర స్థలాలోకానీ ఆరాధించాలి.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. ధృత చిత్తుఁడు శాంతుండు ని, యత పరిభాషణుఁడు సుమహితాచారుఁడు వ
ర్ణిత హరిమంగళ గుణుఁడును, మితవన్యాశనుఁడు నగుచు మెలఁగఁగ వలయున్. 255

* మనో నిగ్రహం కలవాడై, శాంతుడై, మితభాషియై, సదాచార సంపన్నుడై, కందమూలాశనుడై శ్రీహరి కల్యాణగుణ గణాలను ధ్యానించాలి.

వ. ఉత్తమశ్లోకుండగు పుండరీకాక్షుండు నిజమాయాస్వేచ్ఛావతార చరితంబులచేత నచింత్యంబుగా నెద్ది సేయు నద్ది హృదయగతంబుగా ధ్యానంబు సేయందగు. మఱియుఁ గార్య బుద్ధింజేసి చేయంబడు పూజావిశేషంబులు వాసుదేవమంత్రంబున సర్వేశ్వరునికి సమర్పింప వలయు; నిట్లు మనోవాక్కాయ కర్మంబులచేత మనోగతం బగునట్లుగా భక్తి యుక్తంబు లయిన పూజలచేతఁ బూజింపంబడి, సర్వేశ్వరుండు మాయాభిభూతులు గాక సేవించు పురుషులకు ధర్మాది పురుషార్థంబులలోన నభిమతార్థంబు నిచ్చు; విరక్తుం డగువాఁడు నిరంతరభావం బయిన భక్తియోగంబునం జేసి మోక్షంబుకొఱకు భజియించు నని చెప్పిన విని ధ్రువుండు నారదునకుం బ్రదక్షిణ పూర్వకంబుగా నమస్కరించి మహర్షిజన సేవ్యంబై సకాల సిద్ధుల నొసంగుచు భగవత్పాద సరోజాలంకృతంబైన మధువనంబునకుం జనియె నంత. 256

* పురుషోత్తముడైన పుండరీకాక్షుడు తన మాయామహిమ వల్ల ఇచ్ఛానుసారంగా పెక్కు అవతారాలను ధరించి కావించిన లీలావిశేషాలను మనస్సులో భావించాలి. ఆత్మార్పణ బుద్ధితో చేసే పూజలను ద్వాదశాక్షర మంత్రంతో వాసుదేవునకు సమర్పించాలి. ఈ విధంగా త్రికరణ శుద్ధిగా భక్తితో పూజించేవారు విష్ణుమాయలో చిక్కుకొనరు. వారికి భగవంతుడు ధర్మార్థ కామ మోక్షాలు అనే పురుషార్థాలలో కోరిన దానిని అనుగ్రహిస్తాడు. విరక్తితో ముక్తిని గోరి, భక్తితో ధ్యానించే వానికి మోక్షాన్ని ప్రసాదిస్తాడు అని నారదుడు చెప్పాడు. ఈ విధంగా నారదుడు ధ్రువునకు ఉపదేశించగా ధ్రువుడు నారదునకు ప్రదక్షిణంచేసి, నమస్కరించి, మధువనానికి బయలుదేరాడు. ఆ మధువనంలో మహర్షులు నివసిస్తారు. అది కోరిన కోర్కెలను ప్రసాదిస్తుంది. అది భగవంతుని పాదపద్మాలచేత అలంకరింపబడింది.

క. పద్మభవ సూనుఁ డుత్తానపాదుకడుకు, నరిగి యా రాజుచే వివిధార్చనముల
నంది సంప్రీతుఁడై యున్నతాసనమున, నెలమిఁ గూర్చుండి యాతని వలను చూచి. 257

వ. ఇట్లనియె. 258

* తరువాత నారదమహర్షి ధ్రువుని తండ్రి అయిన ఉత్తానపాదుని దగ్గరకు వెళ్ళాడు. ఆ భూనాథుడు చేసిన నానావిధా లయిన పూజలను అందుకొని ఆనందంతో ఉన్నతాసనం పైన కూర్చున్నవాడై, ఆ రాజు వంక చూచి యిలా ప్రశ్నించాడు.

క. భూనాయక! నీ విపు డా, మ్లానాస్యుఁడ వగుచుఁ జాల మదిలో జింతం
బూనుట కేమి కతం? బన, నా నారదుతోడ నాతఁ డనియెన్ మరలన్. 259

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* "రాజా ! నీ వదన సరోజం పసివాడి ఉన్నది. నీ మనస్సు లోని విచారానికి కారణం ఏమిటి"? అని నారదుడు అడిగాడు. అందుకు ఉత్తానపాదుడు ఇలా ఉత్తర మిచ్చాడు.

క. మునివర! వివేకశాలియు, ననఘుఁడు నైదేండ్ల బాలుఁ డస్మత్ప్రియ నం
దనుఁ డదయుఁడ నగు నాచే, తను బరిభవ మొంది చనియెఁ దల్లియుఁ దానున్. 260

* మునీంద్రా! నా ప్రియపుత్రుడు ధ్రువుడు అనే వాడు తెలివి గలవాడు. పాపం ఎరుగనివాడు. అయిదేండ్ల పసివాడు. దయమాలి వానిని నేను అవమానించాను. అందుకు వాడు అలిగి తల్లితో పాటు వెళ్లిపోయాడు.

మ. చని యుగ్రాటవిఁ జొచ్చి యచ్చటఁ బథిశ్రాంతుండు క్షుత్పీడితుం
డును సంమ్లానముఖాంబుజుండు ననఘుండున్ బాలకుండైన మ
త్తనయున్ ఘోరవృకాహిభల్ల ముఖసత్త్వశ్రేణి భక్షించెనో
యని దుఃఖించెద నాదు చిత్తమున నార్యస్తుత్య! యిట్లౌటకున్. 261

* ఆ విధంగా వెళ్ళిపోయిన మా ధ్రువుడు భయంకరమైన అడవిలో ప్రవేశించాడేమో! మార్గాయాసంతో, ఆకటి బాధతో వాని ముఖపద్మం వాడిపోయి ఉంటుంది. పసివాడిన ఆ పసివాణ్ణి ఏ పాపం ఎరుగని వాణ్ణి తోడేళ్లు, సర్పాలు, ఎలుగుబంట్లు మొదలయిన క్రూరజంతువులు పొట్టను పెట్టుకున్న వేమో! అనే భయంతో, బాధతో లోలోపల కుమిలి పోతున్నాను. మహానుభావా! ఇలా జరిగినందుకు దుఃఖిస్తున్నాను.

తే. అట్టి యుత్తమబాలు నా యంకపీఠ, మందుఁ గూర్చుండనీక నిరాకరించి
యంగనాసక్త చిత్తుండ నైన యట్టి, నాదు దౌరాత్మ్య మిది మునినాథచంద్ర! 262

* అటువంటి మంచి పిల్లవానిని "నా ఒడిలో కూర్చోవద్దు" అని అవమానించాను. మునీంద్రచంద్రా! నా చిన్న భార్యయైన సురుచి మీది వలపుతో ఈ దుర్మార్గపు పని చేశాను.

ఉ. నా విని నారదుండు నరనాథున కిట్లను నీ కుమారుఁ డా
దేవకిరీట రత్నరుచిదీపిత పాదసరోజుఁడైన రా
జీవదళాక్ష రక్షితుఁ డశేష జగత్పరికీర్తనీయ కీ
ర్తి విభవ ప్రశస్త సుచరిత్రుఁడు; వానికి దుఃఖ మేటికిన్? 263

* ఉత్తానపాదుని మాటలు విని నారదుడు ఇలా అన్నాడు. రాజా! నీ నందనుణ్ణి నారాయణుడు రక్షించాడు. ఆ నారాయణుడు దేవతల కిరీటాలయందలి రత్నకాంతులతో ప్రకాశించే పాదపద్మాలు కలవాడు. ఇక నీ కొడుకంటావా! సమస్తలోకాలూ ప్రస్తుతించే కీర్తి సంపద గలవాడు. ప్రసిద్ధికెక్కిన మంచి ప్రవర్తన గలవాడు. అటువంటి వానికోసం నీవు వగవ వలసిన పనిలేదు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఉ. కావున న మ్మహాత్ముఁడు సుకర్మము చేత సమస్తలోక పా
లావళి కందరాని సముదంచిత నిత్యపదంబునం బ్రభు
శ్రీవిల్లసిల్లఁ జెందుఁ దులసీదళదాము భజించి; యా జగ
త్పావనుఁడైన నీ సుతు ప్రభావ మెఱుంగవు నీవు భూవరా! 264

* ఆ మహానుభావుడు విష్ణుదేవుని సేవించి సమస్త దిక్పాలకులకూ పొందరాని నిత్యపదానికి అధీశ్వరుడు అవుతాడు. లోకపావను డయిన నీ కొడుకు ప్రభావం నీకు తెలియదు రాజా!

వ. అదియునుం గాక. 265

క. నీ కీర్తియు జగముల యం, దాకల్పము నొందఁజేయు నంచితగుణ ర
త్నాకరుఁ డిట కేతెంచును, శోకింపకు మతనిఁగూర్చి సుభగచరిత్రా! 266

* అంతేకాదు; అతడు నీ కీర్తిని కల్పాంతం వరకూ సుస్థిరంగా ఉంటేటట్లు చేస్తాడు. అతడు సుగుణ రత్నా కరుడు. అచిర కాలంలో నీ దగ్గరకు వస్తాడు. సచ్చరిత్రా! నీ పుత్రుని కోసం నీవు విచారింపవద్దు.

క. అని నారదుండు పలికిన, విని మనమున విశ్వసించి విభుఁడును బ్రియ నం
దనుఁ జింతించుచు నాదర, మునఁ జూడం డయ్యె రాజ్యమును బూజ్యముగన్. 267

* నారదుడు చెప్పిన మాటలను రాజు తన మనస్సులో విశ్వసించాడు. ప్రియపుత్రుని తలంచుకొంటూ పూజ్యమైన రాజ్యభోగాల మీదకూడ ఆదరం తగ్గించుకున్నాడు.

వ. అంత నక్కడ నా ధ్రువుండు. 268

క. చని ముందటఁ గనుఁగొనె మధు, వనమును ముని దేవ యోగి వర్ణిత గుణ పా
వనమును దుర్భవ జలద ప, వనమును నిఖిలైక పుణ్యవరభవనంబున్. 269

* నారదునివల్ల వాసుదేవ మంత్రాన్ని ఉపదేశం పొందిన ధ్రువుడు "మధువనం" చేరుకున్నాడు. ఆ మధువనం మునులు, దేవతలు, యోగులు మొదలయినవారి పొగడ్తలకు పాత్రమైనది. సంసారం అనే మబ్బును చెదరగొట్టటంలో ప్రభంజనం వంటిది. సమస్త పుణ్యాలకూ ఉనికి పట్టైనది.

వ. అట్లు గని డాయంజని యమునానదిం గృతస్నానుండై నియతుండును, సమాహిత చిత్తుండును నై సర్వేశ్వరుని ధ్యానంబు సేయుచుం ద్రిరాత్రంబుల కొక్కమాఱు కృత కపిత్థ బదరీ ఫలసారణుం డగుచు దేహస్థితి ననుసరించి యొక్క మాసంబు హరిం బూజించి, యంత నుండి యాఱేసి దినంబుల కొక్కపరి కృత జీర్ణతృణ పర్ణాహారుం డగుచు, రెండవ మాసంబున విష్ణుసమారాధనంబు సేసి, యంతనుండి నవరాత్రంబుల కొకమా ఱుదక భక్షణంబు సేయుచు, మూఁడవ మాసంబున మాధవు నర్చించి. యంతనుండి ద్వాదశదినంబుల కొకమాఱు వాయుభక్షణుం డగుచు; జితశ్వాసుండై నాలవ మాసంబునం, బుండరీక్షాక్షుని భజియించి యంత నుండి, మనంబున నలయక నిరుచ్ఛ్వాసుండై

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

యేక పదంబున నిలిచి, పరమాత్మం జింతించుచు, నచేతనంబైన స్థాణువుంబోలె నైదవ మాసంబును జరపె నంత. 270

* ధ్రువుడు మధువనంలో ప్రవేశించి యమునా నదిలో స్నానం చేశాడు. నియమంతో ఏకాగ్ర చిత్తంతో భగవంతుణ్ణి ధ్యానింపసాగాడు. శరీర స్థితినిబట్టి మూడు దినాల కొకసారి వెలగపండ్లనూ, రేగుపండ్లనూ ఆరగిస్తూ ఒక్క నెల హరిని అర్చిస్తూ, గడిపాడు. ఆరేసి దినాలకు ఒకసారి జీర్ణతృణపర్ణాలను తింటూ విష్ణు పూజలో రెండవ నెల జరిపాడు. తరువాత తొమ్మిదేసి దినాలకు ఒకమారు నీటిని త్రాగి మాధవ సమారాధనంతో మూడవ నెల నడిపాడు. అనంతరం పన్నెండేసి దినముల కొకసారి గాలిని ఆరగిస్తూ, ఉచ్ఛ్వాస నిశ్వాసాలను నిరోధించి నాల్గవమాసంలో శ్రీహరిని సేవించాడు. ఆవల ఒంటికాలిపై నిలిచి పరమాత్ముని భజించుతూ ప్రాణం లేని మ్రోడువలె నిశ్చలంగా అయిదవ నెల గడిపాడు.

సీ. సకల భూతేంద్రి యాశయ మగు హృదయంబు నందు విషయములఁ జెందనీక
మహదాది తత్త్వ సమాజమ్ములకును నాధార భూతమును బ్రధాన పూరు
షేశ్వరుఁ డైనట్టి శాశ్వత బ్రహ్మంబుఁ దనదైన హృదయ పద్మమున నిలిపి
హరి రూపమున కంటె నన్యంబు నెఱుఁ గక చిత్త మవ్విభునందుఁ జేర్చియున్న

తే. కతన ముల్లోకములు సాలఁ గంప మొందె;, వెండియును బేర్చి యయ్యర్భకుండు ధరణి
నొక్కపాదంబు చేర్చి నిల్చున్న వేళఁ, బేర్చి య బ్బాలు నంగుష్ఠపీడఁ జేసి. 271

తే వసుమతీతల మర్ధము వంగఁజొచ్చె, భూరిమద దుర్నివారణ వారణేంద్ర
మెడనుఁ గుడి నొరగఁగ నడుగడుగునకును, జలన మొందుచు నడఁగెడు కలముఁ బోలె. 272

* ధ్రువుడు చాంచల్య రహితమైన తన హృదయంలో ఇతర విషయాలను చొరనీయలేదు. మహత్తు మొదలైన తత్త్వాలకు ఆధారభూతుడూ, ప్రకృతి పురుషులకు అధీశ్వరుడూ, శాశ్వతుడూ ఆయిన భగవంతుణ్ణి తన హృదయ పద్మంలో నిలుపుకున్నాడు. శ్రీహరి రూపాన్ని తప్ప మరిదేనినీ మనస్సులో స్మరించకుండా తన చిత్తాన్ని తదాయత్తం చేశాడు. ఈ విధంగా ధ్రువుడు తీవ్రమైన తపస్సు సాగించాడు.

అతని తపః ప్రభావాన్ని సహింపలేక ముల్లోకాలు కంపించాయి.

ధ్రువుడు భూమిపై ఒంటికాలు మోపి నిలుచున్నాడు. అతని కాలి బొటనవ్రేలి ఒత్తిడికి పుడమి అటూ ఇటూ ఊగింది. మదపుటేనుగు కుడి ఎడమలకు ఒరిగినపుడు అడుగడుగునా కంపించే పడవలాగా సగం భూమి వంగి క్రుంగింది.

చ. అతఁడు నన్యదృష్టిని జరాచర దేహిశరీర ధారణా
స్థితి గల యీశునందుఁ దన జీవితమున్ ఘటియింపఁ జేసి యే

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కతఁ గనఁ దన్నిరోధమునఁ గైకొని కంపము నొందె నీశ్వరుం;
డతఁడు చలింప నిజ్జగము లన్నియుఁ జంచల మయ్యె భూవరా! 273

* ధ్రువుడు ఏకాగ్ర దృష్టితో చరాచర విశ్వానికి అధీశ్వరుడైన భగవంతుని ధ్యానించాడు. తదేకచిత్తంతో తన ప్రాణ వాయువును నిరోధించి పరమేశ్వరునితో అనుసంధానం చేశాడు. ఈ విధంగా శ్వాసను నిరోధించటం వల్ల శ్రీహరి కంపించాడు. ఆయన కంపించగానే అఖిలలోకాలూ ప్రకంపించాయి.

క. ఆలోకభయంకరమగు, నా లోకమహావిపద్దశాలోకనులై
యా లోకపాలు రందఱు, నా లోకశరణ్యుఁ గాన నరిగిరి భీతిన్,. 274

* చూడటానికి భయంకరమై లోకాలకు సంభవించిన ఆ మహావిపద్దశను ఆలోకించి అష్ట దిక్పాలకులు మొదలైన లోకపాలు రందరూ లోకరక్షకుడైన పుండరీకాక్షుని శరణు జొచ్చారు.

వ. అట్లరిగి నారాయణు నుద్దేశించి కృతప్రణాములై కరంబులు ముకుళించి యిట్లనిరి. 275

చ. హరి! పరమాత్మ! కేశవ! చరాచర భూతశరీర ధారివై
పరఁగుదు వీవు, నిట్టులుగఁ బ్రాణనిరోధ మెఱుంగ మెందు ముం
దిరవుగ దేవదేవ, జగదీశ్వర! సర్వశరణ్య! నీ పదాం
బురుహము లర్థివై శరణుఁ బొందెద మార్తి హరించి కావవే! 276

* దేవత లందరూ నారాయణునకు నమస్కరించి చేతులు మోడ్చి యిలా విన్నవించారు. "పరమాత్మా! నీవు సర్వప్రాణి శరీరాలలో అంతర్యామిగా ఉండే స్వామివి. పూర్వము ఎప్పుడూ ఈ విధంగా మాకు ప్రాణనిరోధం ప్రాప్తించ లేదు. ఊపిరాడక ఉక్కిరి బిక్కిరౌతున్నాము. ఓ హరీ! కేశవా! జగదీశ్వరా! సర్వశరణ్యా! నీ చరణ కమలాలను శరణు పొందుతున్నాము. ఆపదను తొలగించి కాపాడు ప్రభూ!

వ. అని దేవతలు విన్నవించిన నీశ్వరుండు వారల కిట్లనియె; నుత్తానపాదుం డనువాని తనయుండు విశ్వరూపుండ నయిన నాయందుఁ దన చిత్తం బైక్యంబు సేసి తపంబు గావించుచుండ దానం జేసి భవదీయ ప్రాణనిరోధం బయ్యె! నట్టి దురత్యయంబైన తపంబు నివర్తింపఁజేసెద; వెఱవక మీ మీ నివాసంబులకుం జనుండని యానతిచ్చిన నా దేవతలు నిర్భయాత్ములై యీశ్వరునకుం బ్రణామంబు లాచరించి త్రివిష్టపంబునకుం జనిరి; తదనంతరంబ. 277

* దేవతల విన్నపం విన్న నారాయణుడు వారిని ఇలా ఓదార్చాడు. ఉత్తానపాదుని కొడుకు, ధ్రువుడు అనేవాడు విశ్వస్వరూపుడైన నాయందు తన మనస్సును సంధానపరచి తపస్సు చేస్తున్నాడు. అందువల్ల మీకు ప్రాణనిరోధం కల్గింది. తపస్సునుండి ఆ బాలుని విరమింప జేస్తాను. భయపడకండి. మీ మీ యిండ్లకు వెళ్లండి.'

ఇలా పలుకుతున్న శ్రీహరి ఆనతిని శిరసావహించి భయం తొలగి దేవతలు వాసుదేవునకు నమస్కరించి తమ లోకానికి బయలుదేరి వెళ్ళారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

సీ. హరి యీశ్వరుండు విహంగ కులేశ్వర యానుఁడై నిజభృత్యుఁడైన ధ్రువునిఁ
గనుఁగొను వేడుక జనియింప నా మధువనమున కప్పుడు సని ధ్రువుండు
పరువడి యోగవిపాక తీవ్రంబైన బుద్ధిచే నిజమనోంబురుహ ముకుళ
మందుఁ దటిత్ప్రభాయత మూర్తి యటఁ దిరోధానంబునను నొంది తత్క్షణంబ

తే. తన పురో భాగమందు నిల్చినను బూర్వ, సమధిక జ్ఞాన నయన గోచర సమగ్ర
మూర్తిఁ గనుఁగొని సంభ్రమమునను సమ్మ, దాశ్రువులు రాలఁ బులకీకృతాంగుఁ డగుచు. 278

* ఆ తరువాత భగవంతుడైన హరి గరుడవాహన మెక్కి తన భక్తుడైన ధ్రువుణ్ణి అవలోకించే ఉత్సాహంతో మధువనానికి విచ్చేశాడు. అప్పుడు ధ్రువుడు ధ్రువమైన భక్తియోగంతో, నిశ్చలమైన బుద్ధితో తన మనస్సులో ప్రకాశిస్తున్న శ్రీహరిని, చూస్తూ ఉండటం చేత బయట ఉన్న శ్రీహరిని చూడలేక పోయాడు. ఇంతలో అతని మనస్సులోని మూర్తి మాయమై పోయింది. అప్పుడు ధ్రువుడు తనముందు సాక్షాత్కరించిన కరుణామూర్తిని కొనుగొన్నాడు. త్రొటుపాటు చెందాడు. చెక్కిళ్లపై స్రవించే ఆనంద బాష్పాలతో స్వామిని తిలకించి పులకించాడు.

-: సాక్షాత్కరించిన భగవంతుని ధ్రువుండు స్తుతించుట :-

తే. నయనముల విభు మూర్తిఁ బానంబుసేయు, పగిదిఁ దన ముఖమునను జుంబనము సేయు
లీలఁ దగ భుజములను నాలింగనంబు, సేయుగతి దండవన్నమస్కృతు లొనర్చె. 279

* తన కందోయితో స్వామి సౌందర్యాన్ని త్రాగుతున్నట్లు, తన ముఖంతో స్వామిని ముద్దు పెట్టుకుంటున్నట్లు, తన చేతులతో స్వామిని కౌగిలించుకుంటున్నట్లు అనుభూతి పొందుతూ సాగిలపడి సాష్టాంగ నమస్కారాలు చేశాడు.

వ. ఇట్లు దండప్రణామంబు లాచరించి కృతాంజలియై స్తోత్రంబు సేయ నిశ్చయించియు స్తుతిక్రియా సమర్థుండు గాక యున్న ధ్రువునకును సమస్త భూతంబులు నంతర్యామి యైన యీశ్వరుం డాతని తలం పెఱింగి వేదమయంబయిన తన శంఖంబు చేత నబ్బాలుని కపోలతలం బంటిన జీవేశ్వర నిర్ణయజ్ఞుండును, భక్తిభావ నిష్ఠుండును నగు ధ్రువుండు నిఖిలలోక విఖ్యాత కీర్తి గల యీశ్వరుని భగవత్ప్రతిపాదితంబు లగుచు వేదాత్మకంబులైన తన వాక్కుల నిట్లని స్తుతియించె; దేవా! నిఖిలశక్తి ధరుండవు, నంతఃప్రవిష్టుండవు నైన నీవు లీనంబు లైన మదీయ వాక్యంబుల బ్రాణేంద్రియంబులం గరచరణ శ్రవణత్వగాదులను జిచ్ఛక్తిచేఁ గృపంజేసి జీవింపం జేసిన భగవంతుడవును, బరమపురుషుం డవును నైన నీకు నమస్కరింతు; నీ వొక్కరుండవయ్యు మహదాద్యంబైన యీ యశేష విశ్వంబు మాయాఖ్యం బయిన యాత్మీయ శక్తిచేతం గల్పించి యందుం బ్రవేశించి యింద్రియంబు లందు వసించుచుఁ దత్తద్దేవతారూపంబులచే నానాప్రకారంబుల దారువులం దున్న వహ్ని చందంబునం బ్రకాశింతు వదియునుం గాక. 280

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ధ్రువుడు ఈ విధంగా శ్రీహరికి సాష్టాంగ దండ ప్రణామం చేసి, దోసిలి ఒగ్గి స్తుతించటానికి పూనుకున్నాడు. కాని స్తుతి విధానం అతనికి తెలియక పోవటంచేత తడబడ్డాడు. సర్వాంతర్యామియైన భగవంతుడు ధ్రువుని తలంపు గ్రహించి వేదమయమైన తన చేతి పాంచజన్య శంఖంతో ఆ బాలుని చెక్కిలి స్పృశించాడు. ఆ ప్రభావం వల్ల జీవేశ్వర నిర్ణయాన్ని గుర్తించిన ధ్రువుడు భక్తిభావంతో భగవంతుడు ప్రసాదించిన వేదవాక్కులతో విశ్వవిఖ్యాతుడైన ఈశ్వరుణ్ణి యిలా స్తుతించాడు.

దేవా! నీవు అఖిల శక్తి సంపన్నుడవు, అంతర్యామివి, స్తంభించిపోయిన నా హక్కులనూ, ప్రాణాలనూ, నా కరచరణాది సకలేంద్రియాలనూ దయతో జ్ఞానాత్మకమైన నీ శక్తివల్ల తిరిగి బ్రతికించిన భగవంతుడవు. పరమ పురుషుడవైన నీకు నమస్కారం. నీవు ఒక్కడవే అయినప్పటికీ నీ మాయాశక్తిచేత ఈ సమస్త లోకాన్ని సృజిస్తావు. లోకంలో ప్రవేశిస్తావు. ఇంద్రియములలో నివసిస్తావు. అగ్ని ఒక్కడే అయినప్పటికీ పెక్కు దారువులలో ప్రకాశించునట్లు నీవు ఆ యా దేవతా రూపాలలో ప్రవేశించి ప్రకాశిస్తావు.

చ. వరమతి నార్తబాంధవ! భవద్భన బోధసమేతుఁడై భవ
చ్చరణముఁ బొంది నట్టి విధి సర్గము సుప్తజనుండు బోధమం
దరయఁగఁ జూచురీతిఁ గనునట్టి ముముక్షు శరణ్యమైన నీ
చరణములం గృతజ్ఞుఁడగు, సజ్జనుఁ డెట్లు దలంపకుండెడున్. 281

* దీనబంధూ! నిద్రనుండి మేల్కొన్నవాడు మళ్లీ ప్రపంచాన్ని చూస్తాడు. అలాగే బ్రహ్మదేవుడు నిన్ను శరణు పొంది నీవు ప్రసాదించిన జ్ఞానంచేత ఈ సమస్త ప్రపంచాన్నీ సందర్శించాడు. మోక్షం కోరేవారికి శరణాలైన నీ చరణాలను కృతజ్ఞుడైన సజ్జనుడు ఎలా మరచిపోగలడు?

సీ. మహితాత్మ! మఱి జన్మమరణ ప్రణాశన హేతు భూతుండవు నిద్దకల్ప
తరువవు నగు నిన్నుఁ దగ నెవ్వరే నేమి పూని నీ మాయా విమోహితాత్ము
లగుచు ధర్మార్థ కామాదుల కొఱకుఁ దా మర్పించుచును ద్రిగుణాభమైన
దేహోపభోగ్యమై దీపించు సుఖముల నెనయంగ మదిలోన నెంతు; రట్టి

తే. విషయ సంబంధ జన్యమై వెలయు సుఖము, వారికి నిరయమందును వఱలు దేవ!
భూరి సంసార తాప నివార గుణ క, థామృతాపూర్ణ! యీశ! మాధవ! ముకుంద! 282

* మహానుభావా! దేవదేవా! ఈశ్వరా! మాధవా! ముకుందా! జన్మ మరణాలను తొలగించి నీవు ప్రాణులను రక్షిస్తావు. తమ తమ కోర్కెలు నెరవేరటం కోసం నిన్ను సేవించేవారు నీ మాయచేత మోసగింపబడినవారే. భక్తజన కల్పవృక్షం అయిన నిన్ను దైహికాలై ఐహిక సుఖాల కోసం కొందరు సేవిస్తారు. విషయ సంబంధమైన సుఖం నరకంలో కూడా లభిస్తుంది. శౌర్యం. ఔదార్యం మొదలైన సుగుణాలతో కూడిన కథాసుధాపూరం అపారమైన సంసార తాపాలను నివారిస్తుంది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

మ. అరవిందోదర! తావకీన చరణ ధ్యానానురాగోల్లస
చ్చరితాకర్ణనజాత భూరిసుఖముల్ స్వానందకబ్రహ్మ మం
దరయన్ లే వఁట! దండ భృద్ధత విమానాకీర్ణులై కూలు నా
సురలోకస్థులఁ జెప్ప నేల సుజనస్తోమైక చింతామణీ! 283

* పద్మనాభా! నీవు సాధుజన చింతామణివి! నీ పాదసంస్మరణం వల్లను, అనురాగసుధలు చిందే నీ కథలను వినటంవల్లనూ ప్రాప్తించే పరమ సుఖం స్వాత్మానందభూతమైన మోక్షంలో కూడ లభించదంటారు. ఇక దండధరుని కాలదండం చేత విరిగిపడే విమానాల నుండి కూలిపోతున్న వేలుపుల మాట వేరే చెప్పటం దేనికి?

చ. హరి! భజనీయ మార్గనియతాత్మకులై భవదీయ మూర్తిపై
వఱలిన భక్తియుక్తు లగువారల సంగతి! గల్గఁజేయు స
త్పురుష సుసంగతిన్ వ్యసన దుస్తరసాగర మప్రయత్నతన్
సరస భవత్కథామృత రసంబున మత్తుఁడనై తరించెదన్? 284

* శ్రీహరీ! నిర్మలాత్ములై నీ సేవయం దాసక్తులైన భక్తులతో నాకు మైత్రి చేకూర్చు. ఆ సత్పురుషుల సాంగత్యం చేత నీ కథాసుధారసాన్ని మనసారగ్రోలి, దుఃఖాలతో నిండిన సంసార సాగరాన్ని సులభంగా తరిస్తారు.

చ. నిరతముఁ దావకీన భజనీయ పదాబ్జ సుగంధలబ్ధి యె
వ్వరి మది వొందఁగాఁ గలుగు, వారలు తత్ప్రియ మర్త్యదేహము
న్నరయఁ దదీయదార తనయాది సుహృద్గృహ బంధు వర్గమున్
మఱతురు విశ్వతోముఖ! రమాహృదయేశ! ముకుంద! మాధవా! 285

* మాధవా! ముకుందా! రమామనోహరా! విశ్వతోముఖా! నీ పాదపద్మాల సుగంధాన్ని అనుభవించిన వారు మరణ శీలమైన శరీరాన్ని లెక్కచేయరు. భార్యా పుత్రులనూ, మిత్రులనూ, భవనాలను, బంధువులనూ మరచిపోతారు.

సీ. పరమాత్మ! మర్త్య సుపర్వ తిర్యఙ్మృగ దితిజ సరీసృప ద్విజగణాది
సంవ్యాప్తమును సదసద్విశేషంబును గైకొని మహదాది కారణంబు
నైన విరాడ్విగ్రహంబు నే నెఱుఁగుదుఁ గాని తక్కిన సుమంగళము నైన
సంతత సుమహితైశ్వర్య రూపంబును భూరిశబ్దాది వ్యాపార శూన్య

తే. మైన బ్రహ్మస్వరూప మే నాత్మ నెఱుఁగఁ, బ్రవిమలాకార! సంసార భయవిదూర!
పరమ మునిగేయ! సంతత భాగధేయ!, నలిన నేత్ర! రమా లలనా కళత్ర! 286

* పరమాత్మా! మానవులు, దేవతలు, మృగాలు, రాక్షసులు, పాములు, పక్షులు మొదలయిన పలు విధాల ప్రాణులతో నిండి ప్రకృతి పురుషులతో కూడి మహదాదులకు కారణమైన నీ స్థూల రూపాన్ని నేను

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఎరుగుదును. కాని నిత్యకల్యాణమూ, నిరంతర మహైశ్వర్య సంపన్నమూ అయి, శబ్ద వ్యాపారానికి గోచరం కాని నీ పరబ్రహ్మ స్వరూపాన్ని మాత్రం నేను ఎరుగను. రాజీవనేత్రా! రమాకళత్రా! నీవు నిర్మలాకారుడవు. భవభయదూరుడవు. మునిజన సంస్తవనీయుడవు. పరమ భాగ్యధౌరేయుడవు.

సీ. సర్వేశ! కల్పాంత సమయంబు నందు నీ యఖిల ప్రపంచంబు నాహరించి
యనయంబు శేషసహాయుండవై శేష పర్యంక తలమునఁ బవ్వళించి
యోగనిద్రా రతి నుండి నాభీసింధుజస్వర్ణ లోక కంజాత గర్భ
మందుఁ జతుర్ముఖు నమరఁ బుట్టించుచు రుచి నొప్పు బ్రహ్మస్వరూపివైన

తే. నీకు మ్రొక్కెద నత్యంత నియమ మొప్ప, భవ్యచారిత్ర! పంకజ పత్రనేత్ర!
చిరశుభాకార! నిత్యలక్ష్మీ విహార!, యవ్యయానంద! గోవింద! హరి ముకుంద! 287

* సర్వేశ్వరా! నీవు కల్పాంత కాలంలో సర్వప్రపంచాన్ని నీలో విలీనం చేసుకుంటావు. ఆదిశేష తల్పం మీద శయనిస్తావు. యోగనిద్ర పొందుతావు. అప్పుడు నీ నాభి అనే సముద్రంలో నుండి ఉద్భవించిన హిరణ్మయమైన తామర పువ్వులోనుండి చతుర్ముఖ బ్రహ్మను పుట్టిస్తావు. అటువంటి తేజోమయమైన నీ పరబ్రహ్మస్వరూపానికి నిశ్చల నియమంతో నమస్కారం చేస్తున్నాను.

వ. అట్లు యోగనిద్రా పరవశుండ వయ్యును జీవులకంటె నత్యంత విలక్షణుండవై యుండుదు; వది యెట్లనిన బుద్ధ్యవస్థాభేదంబున నఖండితం బయిన స్వశక్తిం జేసి చూచు లోకపాలన నిమిత్తంబు యజ్ఞాధిష్ఠాతవు గావున నీవు నిత్యముక్తుండవును, బరిశుద్ధుండవును, సర్వజ్ఞుండవును, నాత్మవును, గూటస్థుండవును, నాది పురుషుండవు, భగవంతుండవు, గుణత్రయాధీశ్వరుండవునునై వర్తింతువు; భాగ్యహీనుండైన జీవునియందు నీ గుణంబులు గలుగ; వే సర్వేశ్వరునం దేమి విరుద్ధగతులై వివిధశక్తి యుక్తంబులైన యవిద్యాదు లానుపూర్వ్యంబునం జేసి ప్రలీనంబు లగు చుండు నట్టి విశ్వకారణంబు నేకంబు ననంతంబు నాద్యంబు నానందమాత్రంబు నవికారంబు నగు బ్రహ్మంబునకు నమస్కరించెద; మఱియు దేవా! నీవ సర్వవిధఫలం బని చింతించు నిష్కాము అయిన వారికి రాజ్యాది కామితం బులలోనఁ బరమార్థం బయిన ఫలంబు సర్వార్థరూపుండవైన భవదీయ పాదపద్మ సేవనంబ; యిట్లు నిశ్చితంబ యైనను సకాములైన దీనులను గోవు వత్సంబును స్తన్యపానంబు సేయించుచు వృకాది భయంబు వలన రక్షించు చందంబునం గామప్రదుండవై సంసార భయంబువలన బాపుదు వని యిట్లు సత్యసంకల్పుండును, సుజ్ఞానియు నయిన ధ్రువునిచేత వినుతింపంబడి భృత్యానురక్తుండైన భగవంతుండు సంతుష్టాంతరంగుండై యిట్లనియె. 288

* ఆ విధంగా యోగనిద్రలో మైమరచి ఉన్నప్పటికీ నీవు జీవుల కంటే మిక్కిలి విలక్షణంగా ఉంటావు. అవస్థా భేదాన్ని పొందిన బుద్ధితో, చెక్కుచెదరని దృష్టితో జగత్తును రక్షించటానికి విష్ణురూపాన్ని గైకొంటావు. నీవు నిత్యముక్తుడవు. పరిశుద్ధుడవు. సర్వజ్ఞుడవు. ఆత్మవు. కూటస్థుడవు. ఆది పురుషుడవు. భగవంతుడవు. మూడు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

గుణాలకూ అధిపతివి. జీవుడు భాగ్యహీనుడు, అతనియందు నీ గుణములు ఉండవు. ఏ సర్వేశ్వరుని యందైతే విరుద్ధగమనం గలిగి వివిధ శక్తులతో కూడిన అవిద్యాదులు ఒక దాని వెంట ఒకటి విలీనం అవుతుంటాయో అటువంటి జగత్కారణమూ, అద్వితీయమూ, అనంతమూ, ఆద్యమూ, ఆనంద మాత్రమూ, అవికారమూ అయిన పరబ్రహ్మవు నీవు. నీకు నమస్కారం. దేవా! నిష్కాము లైనవారు నిన్నే సర్వతోముఖ ఫలంగా భావిస్తారు. వారికి రాజ్యం మొదలయిన వాంఛలలో పరమార్థమైన ఫలం సర్వాంతర్యామివైన నీ పవిత్ర పాదసేవనమే. ఇది నిశ్చయం. అయినప్పటికీ ఆవు తన దూడకు చన్నిచ్చుచూ తోడేళ్లు మొదలగు క్రూర మృగాల బారినుండి రక్షించు విధంగా సకాములైన వారి కోర్కెలు తీరుస్తూనే సంసార భయాలను తొలగిస్తావు.

ఈ విధంగా సత్సంకల్పుడు, సుజ్ఞాని అయిన ధ్రువుడు శ్రీహరిని స్తుతించాడు. అప్పుడు భృత్యులపై అత్యంత ప్రేమగల భగవంతుడు మనస్సులో సంతోషించి ఇలా అన్నాడు.

క. ధీరవ్రత! రాజన్యకు, మారక! నీ హృదయమందు మసలిన కార్యం
బారూఢిగా నెఱుంగుదు, నారయ నది వొందరాని దైనను నిత్తున్. 289

వ. అది యెట్టి దనిన నెందేని మేధియందుఁ బరిభ్రామ్యమాణ గోచక్రంబునుంబోలె గ్రహనక్షత్ర తారాగణ జ్యోతిశ్చక్రంబు నక్షత్ర రూపంబు లయిన ధర్మాగ్ని కశ్యప శక్రులును, సప్తర్షులును, దారకా సమేతులై ప్రదక్షిణంబు దిరుగుచుండుదు; రట్టి దురాపంబును ననన్యాధిష్ఠితంబును లోకత్రయ ప్రళయకాలంబు నందు నశ్వరంబు గాక ప్రకాశమానంబును నయిన ధ్రువక్షితి యను పదంబు ముందట నరువది యాఱువేలేండ్లు సనం బ్రాపింతువు; తత్పదప్రాప్తి పర్యంతంబు భవదీయ జనకుండు వనవాస గతుండైనం దద్రాజ్యంబు పూజ్యంబుగా ధర్మమార్గంబున జితేంద్రియుండవై చేయుదువు; భవదనుజుం డగు నుత్తముండు మృగయార్థంబు వనంబునకుం జని మృతుం డగుఁ; దదన్వేషణార్థంబు తదాహిత చిత్తమై తన్మాతయు వనంబునకుం జని యందు దావ దహన నిమగ్నయగు; వెండియు, 290

* రాజకుమారా! నీ వ్రతదీక్ష అచంచల మైనది. నీ మనస్సు లోని అభిప్రాయాలు చక్కగా గ్రహించాను. అయితే అది దుర్లభమయినది. అయినప్పటికీ, నీ కోరిక తీరుస్తాను. కట్టు కొయ్య చుట్టూ పశువుల మంద తిరిగినట్లుగా గ్రహాలూ, నక్షత్రాలూ, తారాగణాలూ, జ్యోతిశ్చక్రమూ, నక్షత్ర స్వరూపా లయిన ధర్ముడు, అగ్ని, కశ్యపుడు, శుక్రుడు, సప్తర్షులు, తారకలతో కూడి దేనికి ప్రదక్షిణం చేస్తూంటారో అటువంటి "ధ్రువక్షితి" అనే మహోన్నత స్థానాన్ని ఇక పైన అరవై ఆరువేల సంవత్సరాల అనంతరం నీవు పొందుతావు. అది ఎవ్వరికీ అందరానిది. ఇదివరకు ఎవ్వరూ దానిని పొందలేదు. మూడు లోకాలూ నశించేటప్పుడు కూడా అది నశింపక ప్రకాశిస్తూ ఉంటుంది. అటువంటి స్థానాన్ని నీవు అలంకరిస్తావు. అంతవరకూ నీ తండ్రి రాజ్యాన్ని నీవు సర్వజన రంజకంగా ధర్మమార్గాన పరిపాలిస్తావు. ఇంద్రియాలను జయిస్తావు. నీ తండ్రి అడవికి పోయి వానప్రస్థాశ్రమం స్వీకరిస్తాడు. నీ తమ్ముడయిన ఉత్తముడు వేటకై అడవికి వెళ్ళి మరణిస్తాడు. అతనిని వెదుకుతూ అతనియందే మనస్సు చేర్చిన అతని తల్లి అరణ్యంలో ప్రవేశిస్తుంది. ఆమె అడవిలో కార్చిచ్చులో పడి కాలిపోతుంది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

సీ. అనఘాత్మ! మఱినీవు యజ్ఞరూపుం డనఁ దగు నన్ను సంపూర్ణ దక్షిణంబు
లగు మఖంబులచేత నర్చించి సత్యంబు లగు నిహసౌఖ్యంబు లనుభవించి
యంత్యకాలమున నన్నాత్మఁ దలంచుచు మఱి సర్వలోక నమస్కృతమును
మహిఁ బునరావృత్తి రహితంబు సప్తర్షి మండలోన్నత మగు మామకీన

తే. పదము దగఁ బొందఁగల వని పరమపురుషుఁ, డతని యభిలషితార్థంబు లర్థి నిచ్చి
యతఁడు గనుఁగొను చుండంగ నాత్మపురికి, గరుడగమనుఁడు వేంచేసెఁ గౌతుకమున. 291

* పుణ్యపురుషా! నీవు యజ్ఞ పురుషుడనైన నన్ను సంపూర్ణ దక్షిణలతో కూడిన యజ్ఞాలచేత ఆరాధిస్తావు. ఈ లోకంలోని అనంత సౌఖ్యాలను అనుభవిస్తావు. మరణ కాలంలో నన్ను మనస్సులో స్మరిస్తూ, సకల లోకాలకూ వందనీయమై, పునరావృత్తి రహితమై సప్తర్షి మండలానికి పైన ఉండే నా స్థానాన్ని పొందుతావు అని భగవంతుడు ధ్రువుడు కోరిన కోర్కెలను ప్రసాదించి, అతడు చూస్తూ ఉండగానే గరుత్మంతుణ్ణి ఆరోహించి ఆనందంగా తన పట్టణమైన వైకుంఠానికి వేంచేశాడు.

తే. అంత ధ్రువుఁడునుఁ బంకేరుహాక్ష పాద, కమల సేవోపపాదిత ఘన మనో ర
థములఁ దనరియుఁ దనదు చిత్తంబులోనఁ, దుష్టిఁ బొందక చనియె విశిష్టచరిత! 292

* అప్పుడు ధ్రువుడు పద్మాక్ష పాదపద్మ పరిచర్యవల్ల సమధిక మనోరథాలు సంప్రాప్తించినప్పటికీ, సంతృప్తి పొందక చింతిస్తూ వెళ్ళి పోయాడు.

క. అని మైత్రేయుఁడు ధ్రువుఁ డ, ట్లనయము హరిచేఁ గృతార్థుఁ డైన విధం బె
ల్లను వినిపించిన విదురుఁడు, విని మునివరుఁ జూచి పలికె వినయం బెసఁగన్. 293

* ఈ విధంగా మైత్రేయ మహర్షి ధ్రువుడు శ్రీహరి నుండి వరాలు పొందిన విధం అంతా విదురునికి వినిపించాడు. అప్పుడు విదురుడు మహర్షితో సవినయంగా ఇలా అన్నాడు.

క. ముని నాయక! విను కాముక, జనదుష్ప్రాపంబు విష్ణు చరణాంబురుహా
ర్చన మునిజన సంప్రాప్యము, ననఁగల పంకేరుహాక్షు నవ్యయ పదమున్. 294

వ. పెక్కు జన్మంబులం గాని పొందరాని పదంబు దా నొక్కజన్మంబుననే పొందియుం దన మనంబునం
దప్రాప్త మనోరథుండ నని పురుషార్థవేది యైన ధ్రువుం డెట్లు దలంచె ననిన మైత్రేయుం డిట్లనియె.295

* "మునీంద్రా! కాముకులకు పొందరానిది, విష్ణు భక్తులకు పొందగల్గినదీ అయిన నారాయణుని శాశ్వతస్థానాన్ని ధ్రువుడు పొందాడు గదా! పెక్కు జన్మలెత్తిగాని పొందరాని స్థానాన్ని ఒక్క జన్మలోనే పొందికూడా తన కోర్కె సిద్ధించ లేదు అని ధ్రువుడు ఎందుకు భావించాడు? అతడు పురుషార్థాలను చక్కగా ఎరిగిన వాడు కదా!"

తే. అనఘ! పినతల్లి దన్నుఁ బల్కిన దురుక్తి, బాణవిద్ధాత్ముఁ డగుచుఁ దద్భాషణములు
చిత్తమందుఁ దలంచుటఁ జేసి ముక్తిఁ, గోరమికి నాత్మలో వగఁ గూరుచుండె. 296

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* అప్పుడు మైత్రేయ మహర్షి విదురునితో ఇలా అన్నాడు. పినతల్లి ఆడిన దుర్భాషలు అనే బాణాలచేత ధ్రువుని మనస్సు బాగా గాయపడింది. అందుచేత ఆ దుర్భాషలనే అతడు మాటిమాటికీ స్మరిస్తున్నాడు. ఆ కారణంచేత హరి ప్రత్యక్ష మైనప్పుడు ముక్తిని కోరలేక పోయాడు. అందుకే మనస్సులో పరితపిస్తున్నాడు.

వ. అంత నా ధ్రువుండు. 297

చ. అనఘ! జితేంద్రియుల్ సుమహితాత్ములు నైన సనందనాదు లెం
దనయ మనేక జన్మ సముపార్జిత యోగ సమాధిఁ జేసి యె
వ్వని చరణారవిందములు వారని భక్తి నెఱుంగుచుందు, రా
ఘనుఁ బరమేశు నీశు నవికారు నమేయు నజేయు నాద్యునిన్. 298

వ. ఏను షణ్మాసంబులు భజియించి తత్పాద పద్మచ్ఛాయం బ్రాపించియు భేదదర్శనుండ నైతి; నక్కటా! యిట్టి భాగ్యహీనుండనైన యేను భవనాశకుండైన యతనిం బొడఁగనియు నశ్వరంబులైన కామ్యంబు లడిగితి; నిట్టి దౌరాత్మ్యం బెందేనిం గలదే? తమ పదంబులకంటె నున్నత పదంబు నొందుదునో యని సహింపజాలని యీ దేవతలచేత మదీయ మతి గలుషితం బయ్యెంగాక! నాఁడు నారదుం డాడిన మాట తథ్యం బయ్యె; నతని వాక్యంబు లంగీకరింపక యే నసత్తముండనై స్వప్నావస్థలం బొందిన వాఁడు దైవికంబైన మాయం జెంది భిన్నదర్శనుండగు చందంబున నే నద్వితీయుండ నైనను భ్రాతయను శత్రువుచేఁ బ్రాప్తంబైన దుఃఖంబు నొంది జగదాత్మకుండును, సుప్రసాదుండును, భవనాశకుండును నైన యీశ్వరు నారాధించి తత్ప్రసాదంబు వడసియు నాయుర్విహీనుండైన రోగికిం బ్రయోగించు నౌషధంబుం బోలె నిరర్థకంబులైన, నశ్వరంబులైన యీ కామితంబులు గోరితి నని వెండియు. 299

* అప్పుడు ధ్రువుడు ఇలా చింతించాడు. జితేంద్రియులూ, మహాత్ములూ అయిన సనందనుడు మొదలయిన మునీంద్రులు మిక్కిలి భక్తితో పెక్కు జన్మల సమాధి యోగం ద్వారా ఏ మహానుభావుని చరణకమలాలను దర్శించ గలుగుతారో అటువంటి అమేయుడు, అవికారుడు, అజయ్యుడు, ఆద్యుడు, పరమేశ్వరుడు, అయిన శ్రీహరిని నేను ఆరునెలలు సేవించి ఆయన పాదపద్మాల నీడలో నిలిచి కూడా భేద దృష్టి కలవాడను అయ్యాను. నేను దురదృష్టవంతుడను. సంసారబంధాలను హరించే హరిని దర్శించి కూడ అనిత్యాలైన కోర్కెలను కోరుకున్నాను. ఇలాంటి దౌర్భాగ్యం ఎక్కడన్నా ఉంటుందా? తమ స్థానాలకంటె ఉన్నతమైన స్థానాన్ని నేను పొందుతానేమో అని ఓర్వలేక దేవతలు నా బుద్ధిని కలతపరచి ఉంటారు. అనాడు నారదుడు ఆడిన మాట యథార్థమైనది. ఆయన మాటలను నేను సరకు గొనలేదు. నేను అధముడను. నిద్రించేవాడు కలలో దైవమాయకు చిక్కి తా నొక్కడే అయినా, తనకంటె వేరుగా అనేకులను తనయందు చూస్తాడు. అలాగే నేను ఒక్కడనే అయినప్పటికీ తమ్ముడనే శత్రువును కల్పించుకొని దుఃఖం పొందాను. జగత్ స్వరూపుడూ, దయామయుడూ, సంసార వినాశకుడూ అయిన హరిని ఆరాధించి, ఆయన అనుగ్రహం పొంది కూడా ఆయుస్సు చాలని రోగికి ఔషధాలవలె కొరగాని కోర్కెలు కోరుకున్నాను.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

మ. ధనహీనుండు నృపాలుఁ జేరి మిగులన్ ధాటిన్ ఫలీకార మి
మ్మని యర్థించిన రీతి ముక్తి ఫలదుం డైనట్టి పంకేజ లో
చనుఁడే చాలఁ బ్రసన్నుఁడైన నతనిన్ సాంసారికం బర్థిఁ గో
రిన నావంటి విమూఢమానసులు ధాత్రిం గల్గిరే యెవ్వరున్? 300

* పేదవాడు మహారాజును సమీపించి ఊకతో కూడిన నూకలను ఇమ్మని కోరినట్లు మోక్షప్రదాత అయిన పుండరీకాక్షుడు సాక్షాత్కరింపగా నేను సంసారాన్ని అర్థించాను. నావంటి మందబుద్ధులు ఈ లోకంలో మరెవ్వరూ ఉండరు అని ధ్రువుడు విచారించాడు.

-: ధ్రువుండు మరల దన పురంబునకు వచ్చుట. :-

సీ. అని యిట్లు చింతించె ననుచు న మ్మైత్రేయ ముని విదురునకు నిట్లనియెఁ దండ్రి!
కమనీయ హరిపాద కమల రజోభి సంస్కృత శరీరులును యాదృచ్ఛికముగ
సంప్రాప్తమగు దాన సంతుష్టచిత్తులై వఱలుచు నుండు మీ వంటి వారు
దగ భగవత్పాద దాస్యంబు దక్కంగ నితర పదార్థంబు లెడఁదలందు

తే. మఱచియును గోర నొల్లరు మనుచరిత్ర!, తవిలి యిట్లు హరిప్రసాదంబు నొంది
మరలి వచ్చుచు నున్న కుమారు వార్తఁ, జారుచే విని యుత్తానచరణుఁ డపుడు. 301

వ. మనమున నిట్లని తలంచె. 302

* అని చెప్పి మైత్రేయ మహర్షి విదురునితో మళ్ళీ ఇలా అన్నాడు. నాయనా! పరమ పవిత్రమైన శ్రీహరి పాదపరాగంతో అలంకృతమైన శరీరంగల మీవంటివారు తనంత తాను దొరికే దానితోనే సంతృప్తి పొందుతుంటారు. భగవంతుని చరణ సేవ తప్ప మరొకటి వాంఛింపరు. హరి అనుగ్రహం అందుకున్న కన్న కుమారుడు తిరిగి వస్తున్నాడు అనే వార్త ఉత్తానపాదుడు చారుల వల్ల విని యిలా తలంచాడు.

క. చచ్చిన వారలు గ్రమ్మఱ, వచ్చుటయే కాక యిట్టి వార్తలు గలవే?
నిచ్చలు నమంగళుఁడ నగు, నిచ్చట మఱి నాకు శుభము లేల ఘటించున్. 303

క. అని విశ్వసింపకుండియు, మనమున నా నారదుఁడు "గుమారుఁడు వేగం
బునఁ రాఁగలఁ" డనుచును బలి, కిన పలుకులు దలఁచి నమ్మి కృతకృత్యుండై. 304

* "చచ్చిన వాళ్లు మళ్లీ తిరిగి వస్తారా? ఇటువంటి చోద్యం ఎక్కడన్నా ఉందా? అన్ని విధాలా నిర్భాగ్యుడనైన నాకు అంతటి భాగ్యం ఎలా లభిస్తుంది?'' అని ముందు నమ్మలేకపోయాడు. "నీ కొడుకు తొందరలోనే తిరిగివస్తాడు'' అని పూర్వం నారదముని చెప్పిన మాటలు జ్ఞప్తికి తెచ్చుకొని అటువంటి అదృష్టం లభించవచ్చునని కొంత కొంత విశ్వసించాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

క. తన సుతుని రాక సెప్పిన, ఘనునకు ధనములును మౌక్తికపు హారములున్
మన మలర నిచ్చి తనయునిఁ గనుఁగొను సంతోష మాత్మఁ గడలుకొనంగన్. 305

* తన తనయుడు వస్తున్నాడని శుభవార్త చెప్పిన చారునికి ధనం మూటలూ, ముత్యాల దండలూ బహుమానంగా ఇచ్చాడు. కొడుకును చూడాలనే ఉత్సాహం ఆయన అంతరంగంలో పొంగి పొరలింది.

సీ. వలను మీఱిన సైంధవంబులఁ బూన్చిన కనక రథంబు నుత్కంఠ నెక్కి
బ్రాహ్మణ కుల వృద్ధ బంధు జనామాత్య పరివృతుం డగుచు విస్ఫురణ మెరసి
బ్రహ్మనిర్ఘోష తూర్య స్వన శంఖ కాహళ వేణు రవము లందంద చెలఁగ
శిబిక లెక్కియు విభూషితలై సునీతి సురుచు, లుత్తముండు నారూఢి నడవఁ
తే. గరిమ దీపింప నతిశీఘ్రగమన మొప్ప, నాత్మనగరంబు వెలువడి యరుగుచుండి
బలసి నగరోపవన సమీపంబునందు, వచ్చు ధ్రువుఁ గని మేదినీశ్వరుఁడు నంత. 306

* వడిగల గుఱ్ఱాలను పూన్చిన బంగారు రథం అధిరోహించాడు. బ్రాహ్మణులతో, కులవృద్ధులతో, బంధు మిత్రులతో, మంత్రులతో కలసి కుతూహలంతో కూడినవాడై ఎంతో వైభవంగా బయలుదేరాడు. వేదఘోషలు, వాద్య ధ్వనులూ, శంఖ కాహళ వేణు నాదాలూ అతిశయించాయి. పెద్ద భార్య సునీతి, చిన్న భార్య సురుచి బంగారు పల్లకీలు ఎక్కి ఉత్తమునితో కూడినవారై అనుసరించారు. అలా గబ గబ ముందుకు సాగి వెళ్లుతూ పురం వెలుపల ఉపవనం సమీపంలో అల్లంత దూరాన వస్తున్న ధ్రువ కుమారుణ్ణి ఉత్తానపాద మహారాజు చూచాడు.

చ. అరదము డిగ్గి ప్రేమ దొలఁకాడ ససంభ్రముఁడై రమామనో
హరు చరణారవింద యుగళార్చన నిర్దళితాభిలాషు నీ
శ్వర కరుణావలోకన సుజాత సమగ్ర మనోరథున్ సుతుం
గర మనురక్తి డాసి పులకల్ ననలొత్తఁ బ్రమోదితాత్ముఁడై 307

* మహారాజు ఆత్రంగా అనురాగం పొంగి పొరలగా రథం దిగాడు. ధ్రువునికి ఎదురుపోయాడు. రమారమణుని చరణకమలాలను సేవించి పాపాలు పోగొట్టుకొన్నవాడూ, భగవంతుని కరుణాకటాక్షం వల్ల కోరిన కోరికలన్నీ తీరినవాడూ అయిన కుమారుణ్ణి తిలకించి ప్రేమతో పులకించి మైమరచి పోయాడు.

తే. బిగియఁ గౌఁగిటఁ జేర్చి నెమ్మొగము నివిరి, శిరము మూర్కొని చుబుకంబు చేతఁబుణికి
యావ్యయానంద బాష్ప ధారాభిషిక్తుఁ, జేసి యాశీర్వదింప నా చిరయశుండు. 308

* కన్న కొడుకును గట్టిగా కౌగిలించుకున్నాడు. ముఖమంతా నిమిరాడు. శిరస్సు మూర్కొన్నాడు. గడ్డం పుణికాడు. జలజల ప్రవహించే ఆనంద బాష్ప ధారలతో పుత్రుని శిరస్సు అభిషేకించి ఆశీర్వదించాడు.

క. జనకుని యాశీర్వచనము, లనయముఁ గైకొని ప్రమోదియై తత్పదముల్
దన ఫాలతలము సోఁకఁగ, వినతులు గావించి భక్తి విహ్వలుఁ డగుచున్. 309

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* చిరయశస్వి అయిన ధ్రువుడు జనకుని దీవనలు అందుకొని ఆనందించాడు. కన్న తండ్రి అడుగులపై నెన్నుదురు మోపి భక్తి తన్మయుడై నమస్కరించాడు.

తే. అంత నా సజ్జనాగ్రణి యైన ధ్రువుఁడు, దల్లులకు భక్తి వినతులు దగ నొనర్చి
సురుచికిని మ్రొక్క నర్భకుఁ జూచి యెత్తి, నగు మొగంబున నాలింగనంబు సేసి. 310

* తరువాత వినయశీలుడై ధ్రువుడు తల్లులకు భక్తితో నమస్కరించాడు. సురుచి తనకు మ్రొక్కిన ధ్రువుణ్ణి లేవనెత్తి నవ్వుతూ అక్కున చేర్చుకున్నది.

సీ. కరమొప్పు నానంద గద్గద స్వరమున జీవింపు మనుచు నాశీర్వదించె;
భగవంతుఁ డెవ్వనిపై మైత్రి వాటించు సత్కృపానిరతిఁ బ్రసన్నుఁ డగుచు
నతనికిఁ దమయంత ననుకూలమై యుండు సర్వభూతంబులు సమతఁ బేర్చి;
మహిఁ దలపోయ నిమ్న ప్రదేశమునకు ననయంబుఁ జేరు తోయముల పగిదిఁ

తే. గాన ఘను న మ్మహాత్ముని గారవించె, సురుచి పూర్వంబు దలఁపక సుజన చరిత!
విష్ణు భక్తులు ధరను బవిత్రు లగుట, వారి కలుగరు ధరణి నెవ్వారు మఱియు. 311

* సురుచి ఆనందాతిశయంతో వణుకుతున్న కంఠస్వరంతో "చిరంజీవ!" అని దీవించింది. పల్లానికి నీళ్ళు ప్రవహించిన విధంగా భగవంతుని దయకు పాత్రుడైన వాని వద్దకు తమంత తాము అందరూ అనుకూల భావంతో చేరుకొంటారు. అందుకనే సురుచి గతాన్నంతా మరచిపోయి మహనీయుడైన ధ్రువుణ్ణి గౌరవించింది. నాయనా, విదురా! విష్ణు భక్తులు పరమ పవిత్రులు; వారికి శత్రువు లంటూ ఎవరూ ఉండరు. వారిపై ఎవ్వరూ కోపించరు.

వ. కావున నుత్తముండును ధ్రువుండును బ్రేమ విహ్వలు లగుచు నన్యోన్యాలింగితులై పులకాంకురాలం
కృత శరీరులై యానంద బాష్పముల నొప్పి; రంత సునీతియుం దన ప్రాణంబుల కంటెఁ బ్రియుండైన
సుతు నుపగూహనంబు సేసి తదవయవ స్పర్శనంబు చేత నానందంబు నొంది విగతశోక యయ్యె;
నప్పుడు సంతోష బాష్ప ధారాసిక్తంబులై చనుఁబాలునుం గురిసె నంత. 312

* ఉత్తముడూ, ధ్రువుడూ ప్రేమతో ఒడలు మరచి ఒకరి నొకరు కౌగిలించుకున్నారు. వారి శరీరాలు పులకరించాయి. కనులలో ఆనంద బాష్పాలు నిండాయి. అప్పుడు సునీతి తన ప్రాణాలకంటె అధిక ప్రేమాస్పదుడైన కొడుకును గట్టిగా కౌగిలించుకొని అతని తనూ స్పర్శ వల్ల కలిగిన సంతోషంతో తన దుఃఖాన్ని మరచి పోయింది. ఆనంద బాష్ప ధారలతో తడిసిన ఆ తల్లి పాలిండ్లు పొంగులెత్తాయి.

సీ. ఉన్నత సంతోష ముప్పతిల్లఁగఁ బౌర జనము లా ధ్రువుతల్లి నెనయఁ జూచి
తొడరిన భవదీయదుఃఖనాశకుఁ డైన యిట్టి తనూజుఁ డెందేని పెద్ద
కాలంబు క్రిందటఁ గడఁగి నష్టుం డైన వాఁడిప్డు నీ భాగ్యవశము చేతఁ
బ్రతిలబ్ధుఁ డయ్యెను; నితఁడు భూమండల మెల్లను రక్షించు నిద్ధమహిమఁ;

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తే. గమల లోచనుఁ జింతించు ఘనులు లోక, దుర్జయం బైన యట్టి మృత్యువును గెల్తు;
రట్టి ప్రణతార్తి హరుఁడైన యబ్జనాభుఁ, డర్థి నీచేతఁ బూజితుం డగుట నిజము. 313

* అప్పుడు పురప్రజలు ధ్రువుని తల్లియైన సునీతిని చూచి అంతులేని సంతోషంతో ఇలా పొగడారు. చాలా కాలం క్రిందట కనిపించకుండా పోయిన నీ కొడుకు నీ అదృష్టం వల్ల మళ్లీ తిరిగి వచ్చాడు. నీ దుఃఖాన్ని తొలగించాడు. ఇతడు సాటిలేని పరాక్రమంతో సర్వభూమండలాన్నీ పరిపాలిస్తాడు. విష్ణుదేవుని సేవించే మహాత్ములు అజేయమైన మృత్యువును కూడా జయిస్తారు. ప్రసన్నులైన భక్తుల దుఃఖాన్ని తొలగించే నారాయణుని నీవు నిజంగా ఆరాధించావు.

వ. అని ప్రశంసించి, రట్లు పౌరజనంబులచేత నుపలాల్యమానుండగు ధ్రువుని నుత్తాన పాదుం డుత్తమ సమేతంబుగా గజారూఢునింజేసి సంస్తూయమానుండును, ప్రహృష్టాంతరంగుండును నగుచుఁ బురాభిముఖుండై చనుదెంచి. 314

* ఈ విధంగా పురప్రజలచే ఉపలాలింప బడుతున్న ధ్రువుణ్ణి ఉత్తానపాదుడు ఉత్తమునితోకూడా ఏనుగుపైన కూర్చుండ బెట్టి ప్రజల ప్రస్తుతు లందుకుంటూ అంతరంగంలో పొంగిపొరలే సంతోషంతో పురము వైపు బయలు దేరాడు.

సీ. స్వర్ణ పరిచ్ఛద స్వచ్ఛ కుడ్య ద్వార లాలిత గోపురాట్టాలకంబు
ఫల పుష్ప మంజరీ కలిత రంభా స్తంభ పూగ పోతాది విభూషితంబు
ఘనసార కస్తూరికా గంధ జలబంధు రాసిక్తవిపణి మార్గాంచితంబు
మానిత నవరత్న మయ రంగ వల్లీ విరాజిత ప్రతిగృహ ప్రాంగణంబు

తే. శుభ నదీజల కుంభ సంశోభితంబు, తండుల స్వర్ణ లాజాక్షత ప్రసూన
ఫల బలివ్రాత కలిత విభ్రాజితంబు, నగుచు సర్వతోఽలంకృత మైన పురము. 315

వ. ప్రవేశించి రాజమార్గంబునఁ జనుదెంచు నప్పుడు. 316

* గోడలు, తలుపులు, గోపురాలు, చంద్రశాలలు, బంగారు పూతతో తళతళ మెరుస్తున్నాయి. పండ్లతోనూ, పూలగుత్తులతోనూ నిండిన అరటి కంబాలూ, చిన్న చిన్న పోక మ్రాకులు వీథికి ఇరువైపులా కనువిందు చేస్తున్నాయి. అంగళ్ల ముందు పచ్చ కర్పూరం, కస్తూరి, చందనం కలిపిన నీళ్లు చల్లారు. ప్రతి ఇంటి ముంగిట్లోనూ నవరత్నాలతో ముగ్గులు దిద్ది తీర్చారు. పవిత్ర నదీ జలాలతో నిండిన మంగళ కలశాలు నిలిపారు. తండులాలు, బంగారు లాజలు, అక్షతలు, పూలు, పండ్లు, పూజా ద్రవ్యాలు సిద్ధపరిచారు. ఈ విధంగా అంతటా అలంకరింపబడిన పట్టణంలో ప్రవేశించి రాజమార్గం గుండా ఊరేగింపు సాగిపోతున్నది.

మ. హరిమధ్యల్ పురకామినీ తతులు సౌధాగ్రంబులందుండి భా
స్వర సిద్ధార్థ ఫలాక్షత ప్రసవ దూర్వా వ్రాత దధ్యంబువుల్

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

గరవల్లీ మణి హేమ కంకణ ఝణత్కారంబు శోభిల్లఁ జ
ల్లిరి యా భాగవతోత్తమోత్తమునిపై లీలానుమేయంబుగన్. 317

* అప్పుడు సన్నని నడుములు గల పురస్త్రీలు ఒయ్యారంగా మేడలపై నిలబడి, చేతులకు ధరించిన మణులు తాపిన బంగారు గాజులు ఝుణఝుణ ధ్వనులు చేస్తుండగా ఆ ఉత్తమ భక్తశిరోమణిపై తెల్లావాలు, పండ్లూ, పూలు, అక్షతలూ, దూర్వాంకురాలు, పెరుగు కలిపిన నీళ్లూ చల్లారు.

వ. ఇట్లు వాత్సల్యంబునం జల్లుచు సత్యవాక్యంబుల దీవించుచు సువర్ణ పాత్ర రచితమణి దీప నీరాజనంబుల నివాళింపం బౌరజానపద మిత్రామాత్య బంధుజన పరివృతుండై చనుదెంచి. 318

* ఇలా చల్లుతూ చల్లని యథార్థ వాక్కులతో దీవించారు. బంగారు పాత్రలతో మణిదీపాలు ఉంచి హారతు లిచ్చారు. ఈ విధంగా ధ్రువుడు వీరులతో, జానపదులతో, మిత్రులతో, మంత్రులతో, చుట్టాలతో కలిసి ముందుకు సాగాడు.

సీ. కాంచన మయ మరకత కుడ్య మణిజాల సంచయరాజిత సౌధములను
వరసుధా ఫేన పాండుర రుక్మపరికరోదాత్త పరిచ్ఛదతల్పములను
సురతరు శోభిత శుక పిక మిథునాళి గాన విభాసితోద్యానములను
సుమహిత వైదూర్య సోపాన విమల శోభిత జలపూర్ణ వాపీచయముల

తే. వికచ కహ్లార దర దరవింద కైర, వ ప్రదీపిత బక చక్రవాక రాజ
హంస సారస కారండ వాది జల వి, హంగ నినదాభిరామ పద్మాకరముల. 319

* అప్పుడు ధ్రువుడు నగరులో ప్రవేశించాడు. అక్కడి మేడలు పచ్చలు తాపిన బంగారు గోడలతోనూ, మణి ఖచితములైన గవాక్షాల తోనూ మెరిసిపోతున్నాయి. పట్టెమంచాల పరపులపై పాలనురుగుల వలె తెల్లనైన బంగారు జరీ అంచుల దుప్పట్లు పరచబడి ఉన్నాయి. ఉద్యాన వనాలు కల్పవృక్షాలతో నిండి చిలుకలు, కోయిలలు, తుమ్మెదల జంటలు పాడే పాటలతో మారుమ్రోగుతున్నాయి. దిగుడు బావులు వైదూర్యములతో కట్టిన మెట్లతో నిర్మలమైన జలంతో నిండి ప్రకాశిస్తున్నాయి. వికసించిన కలువలతోనూ కమలాలతోనూ విరాజిల్లుతూ కొక్కెరలు, జక్కవలు, రాయంచలు, బెగ్గురు పక్షులు, కన్నెలేళ్లు మొదలైన నీటి పక్షుల కలకల ధ్వనులతో అక్కడి దొరువులూ చెరువులూ అలరారుతున్నాయి.

వ. మఱియును. 320

తే. చారు బహువిధ వస్తువిస్తార మొప్ప, నంగనాయుక్త మగుచుఁ బెంపగ్గలించి
యర్థిఁ దనరారు జనకు గృహంబు సొచ్చె, నెలమిఁ ద్రిదివంబు సొచ్చు దేవేంద్రు పగిది 321

* ఇంకా ఎన్నెన్నో సుందర వస్తువులతోనూ, సుందరీమణులతోనూ కలకలలాడుతూ కనులవిందు చేస్తున్న రాజప్రాసాదంలో స్వర్గంలో దేవేంద్రుడు ప్రవేశించినట్లు ధ్రువుడు ప్రవేశించాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. ఇట్లు ప్రవేశించిన రాజర్షియైన యుత్తానపాదుండు సుతుని యాశ్చర్యకరంబైన ప్రభావంబు వినియుం జూచియు మనంబున విస్మయంబు నొంది ప్రజానురక్తుండును బ్రజాసమ్మతుండును నవయౌవన పరిపూర్ణుండును నైన ధ్రువుని రాజ్యాభిషిక్తుంజేసి వృద్ధవయస్కుండైన తన్నుం దాన యెఱింగి యాత్మగతిఁ బొంద నిచ్ఛయించి విరక్తుండై వనంబునకుం జనియె; నంత నా ధ్రువుండు శింశుమార ప్రజాపతికూఁతురైన భ్రమి యనుదాని వివాహంబై దాని వలనఁ గల్ప వత్సరు లను నిద్దఱు గొడుకులం బడసి వెండియు వాయు పుత్రియైన యిల యను భార్య యందు నుత్కలనామకుండైన కొడుకు నతి మనోహర మైన కన్యారత్నంబును గనియె; నంతఁ దద్భ్రాతయైన యుత్తముండు వివాహంబు లేకుండి మృగయార్థంబు వనంబున కరిగి హిమవంతంబున యక్షుని చేత హతుం డయ్యె; నతని తల్లియుఁ దద్దుఃఖంబున వనంబున కేఁగి యందు గహన దహనంబున మృతిం బొందె; ధ్రువుండు భ్రాతృమరణంబు విని కోపామర్ష శోకవ్యాకులిత చిత్తుండై జైత్రంబగు రథంబెక్కి యుత్తరాభిముఖుండై చని హిమవద్రోణియందు భూతగణసేవితంబును గుహ్యక సంకులంబును నైన యలకాపురంబు వొడగని య మ్మహాబాహుండు. 322

* రాజర్షియైన ఉత్తానపాదుడు అద్భుతమైన కొడుకు ప్రభావానికి ఎంతో ఆశ్చర్యపడ్డాడు. ధ్రువునకు ప్రజలపై గల అనురాగమునూ ప్రజలకు ధ్రువునిపై గల అభిమానమునూ పరికించి నవయౌవనవంతుడైన ధ్రువుణ్ణి రాజ్యానికి పట్టాభిషిక్తుణ్ణి చేశాడు. తనకు ముసలితనం వచ్చిందని తెలుసుకొని, సుగతిని పొందటానికి నిశ్చయించుకొని విరక్తుడై తపోవనానికి వెళ్లాడు.

ఆ తరువాత ధ్రువుడు శింశుమార ప్రజాపతి కూతురయిన భ్రమిని వివాహమాడి ఆమెవల్ల కల్పుడు, వత్సరుండు అను ఇద్దరు కొడుకులను పొందాడు. వాయు పుత్రికయైన ఇలను పెండ్లాడి ఆమెవల్ల ఉత్కలుడు అను కొడుకునూ, సౌందర్యవతియైన కూతురునూ పొందాడు.

ధ్రువుని తమ్ముడైన ఉత్తముడు పెండ్లి కాకముందే వేటాడటానికి హిమవత్పర్వత ప్రాంతంలోని అడవికి వెళ్లి అక్కడ ఒక యక్షుని చేతిలో నిహతుడైనాడు. ఉత్తముని తల్లియైన సురుచి పుత్ర దుఃఖంతో అరణ్యానికి వెళ్లి అక్కడ కారుచిచ్చు మంటలలో చిక్కి మరణించింది.

ధ్రువుడు తమ్ముని మరణవార్త విని కోపంతోనూ, దుఃఖంతోనూ కలత చెందిన మనస్సు కలవాడై జయశీలమైన రథాన్ని అధిరోహించి ఉత్తర దిక్కుగా వెళ్ళాడు. అక్కడ మంచుకొండ లోయలో భూత గణాలతోనూ, యక్షులతోనూ నిండిన అలకాపురాన్ని అవలోకించాడు.

-: ధ్రువుండు కుబేరానుచరులైన గుహ్యకులతో యుద్ధము సేయుట. :-

మ. ఘనశౌర్యోన్నతి తోడ సర్వ కకుభాకాశంబులందుం బ్రతి
ధ్వను లోలిన్ నిగుడంగ శంఖము మహోద్యల్లీలఁ బూరింపఁ ద

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

న్నినదంబున్ విని యక్షకాంతలు భయాన్వీతాత్మలై; రుగ్ర సా
ధనులై యక్షభటుల్ పురిన్ వెడలి రుత్సాహంబు సంధిల్లఁగన్. 323

వ. ఇట్లు వెడలి యా ధ్రువునిం దాఁకిన. 324

* మహావీరుడైన ధ్రువుడు ప్రతాపాతిశయంతో సర్వదిశలూ, ఆకాశమూ మారుమ్రోగేటట్లు శంఖాన్ని పెద్దగా పూరించాడు. ఆ శంఖధ్వనిని విని యక్షకాంతలు భయపడి పోయారు. యక్ష వీరులు భయంకరాలైన ఆయుధాలను ధరించి ఉత్సాహంతో పురి వెడలి ధ్రువుణ్ణి ఎదుర్కొన్నారు.

చ. కరము మహారథుండు భుజగర్వ పరాక్రమశాలియున్ ధను
ర్ధరుఁడును శూరుఁడౌ ధ్రువుఁడు దన్ను నెదిర్చిన యక్షకోటిఁ జె
చ్చెరఁ బదుమూఁడువేల నొకచీరికిఁ గైకొన కొక్కపెట్ట భీ
కరముగ మూఁడు మూఁడు శితకాండములం దగఁ గ్రువ్వనేసినన్. 325

* అప్పుడు మహారథుడు వీరాధివీరు డైన ధ్రువుడు అవక్రపరాక్రమంతో వింటిని ఎక్కుపెట్టి తనను ఎదిరించిన పదమూడు వేల యక్షవీరులనూ మూడు వాడి బాణాలతో గాయపరిచాడు.

ఉ. వారు లలాటముల్ పగిలి వారక సోలియుఁ దేఱి యమ్మహో
దారు పరాక్రమ ప్రకట ధైర్యముఁ దత్కర లాఘవంబుఁ బ
ల్మాఱు నుతించుచుం గుపితమానసులై పదతాడితప్రదు
ష్టోరగకోటి వోలెఁ జటులోగ్ర భయంకర రోషమూర్తులై. 326

* ధ్రువుడు ప్రయోగించిన బాణాలవల్ల నొసళ్లు పగిలి యక్షులు మూర్ఛ పోయారు. వారు తిరిగి తేరుకొని, ఆ మహా వీరుని పరాక్రమమునూ, ధైర్యమునూ, చేతి నేర్పునూ పలుసార్లు మెచ్చుకున్నారు. కాళ్లచేత త్రొక్కబడిన కాలసర్పాలవలె పట్టరాని రోషంతో భయంకరాకారాలతో విజృంభించారు.

ఉ. ఆ రథికోత్తముం దొడరి యందఱు నొక్కటఁ జుట్టు ముట్టి యా
ఱూఱు శిలీముఖంబులఁ దదంగములన్ బగిలించి వెండి వి
స్ఫారగదా శర క్షురిక పట్టిస తోమర శూల ఖడ్గముల్
సారథియుక్తుఁడైన రథిసత్తముపైఁ గురిపించి రేపునన్. 327

* యక్షు లందరూ ఒక్క సారిగా మహాయోధుడైన ధ్రువుణ్ణి చుట్టుముట్టారు. ఆరేసి బాణాలతో ధ్రువుని అవయవాలను భేదించారు. పెద్ద పెద్ద గదలనూ, అమ్ములనూ, చురకత్తులనూ, పట్టిసాలనూ, చిల్లకోలలనూ, శూలాలనూ, ఖడ్గాలనూ ధ్రువునిపైనా, అతని సారథిపైనా ఎడతెగకుండా విసిరారు.

వ. అట్లు గురియించిన నతండు. 328

క. పెంపఱి యుండెను ధారా, సంపాతచ్ఛన్నమైన శైలము భంగిన్
గుంపులు గొని యాకసమునఁ, గంపించుచు నపుడు సిద్ధగణములు వరుసన్. 329

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* అప్పుడు ధ్రువుడు ఎడతెగని వర్షధారలతో కప్పబడిన కొండవలె యక్షుల ఆయుధ వర్షంలో మునిగి పోయాడు. అది చూచి ఆకాశంలోని సిద్ధులు వణికిపోయారు.

క. హాహాకారము లెసఁగఁగ, నోహో యీ రీతి ధ్రువపయోరుహహితుఁ డు
త్సాహము సెడి యిటు దైత్యస, మూహార్ణవమందు నేఁడు మునిఁగెనె యకటా! 330

వ. అని చింతించు సమయంబున. 331

* భయంకంపితులై సిద్ధులు హాహాకారాలు చేశారు. "ధ్రువుడు అనే సూర్యుడు యక్షరాక్షస సమూహం అనే సముద్రంలో మునిగి పోయాడు'' అని అక్రోశించారు.

క. తా మాతని గెలిచితి మని, యా మనుజాశనులు పలుక నట నీహార
స్తోమము సమయించు మహో, ద్దాముండగు సూర్యుఁబోలి తద్దయుఁ దోఁచెన్. 332

* అప్పుడు రాక్షసులు ధ్రువుని జయించా మనుకుంటూ గంతులు వేస్తూ గప్పాలు కొట్టసాగారు. అంతలో దట్టమైన మంచును పటాపంచలు వేస్తూ బయటపడిన సూర్యుడువలె ధ్రువుడు కన్పించాడు.

వ. అట్లు దోఁచిన. 333

మ. అరి దుఃఖావహమైన కార్ముకము శౌర్యస్ఫూర్తితోఁ దాల్చి భీ
కర బాణావళిఁ బింజపింజ గరవంగా నేసి ఝంఝానిలుం
డురు మేఘావళిఁ బాఱఁ దోలుగతి నత్యుగ్రాహిత క్రూర బం
ధుర శస్త్రావళి రూపుమాపె విలసద్దోర్లీల సంధిల్లఁగన్. 334

* ధ్రువుడు శత్రువుల మనస్సులకు సంతాపాన్ని కలిగించే ధనుస్సును చేపట్టాడు. భయంకరాలైన బాణపరంపరలను ఎడతెగకుండా కురిపించాడు. పెనుగాలి మేఘాలను పారదోలునట్లు అవక్రమైన భుజవిక్రమంతో శత్రు వీరుల శస్త్రాస్త్రాలను చెల్లాచెదరు చేశాడు.

చ. మఱి యపు డమ్మహాత్ముఁ డసమానబలుండు మహోగ్రబాణముల్
గఱకరిఁ దాఁక నేసి భుజగర్వ మెలర్ప విరోధి వర్మముల్
పఱియలు సేసి యంగములు భంగము నొందఁగఁ జేసి వ్రేల్మిడిన్
గిఱికొని పర్వతంబుల నొగిం దెగఁగొట్టెడు నింద్రుకైవడిన్. 335

* సాటిలేని మేటి వీరుడైన ధ్రువుడు భయంకరాలైన బాణాలను ప్రయోగించి శత్రువుల కవచాలను ముక్కలు చేశాడు. వారి అవయవాలను తునాతునకలు గావించాడు. పర్వతాలను బ్రద్దలు గొట్టే ఇంద్రునివలె ధ్రువుడు శత్రువులను చుట్టుముట్టి క్షణంలో మట్టుపెట్టాడు.

వ. అయ్యవసరంబున. 336

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

చ. అలఘు చరిత్రుఁ డమ్మనుకులాగ్రణిచే వికలాంగులైన వా
రల సకిరీట కుండల విరాజిత మస్తక కోటిచే సము
జ్జ్వల మణికంకణాంగద లసద్భుజవర్గముచేత సంగర
స్థల మతిరమ్యమై తనరె సంచిత వీరమనోహరాకృతిన్. 337

* మనువంశంలో శ్రేష్ఠుడైన ధ్రువుడు సంహరించిన యక్షరాక్షస సైనికుల కిరీటాలతో కుండలాలతో ప్రకాశించే శిరస్సులూ, మణికంకణాలతో భుజకీర్తులతో ప్రకాశించే బాహువులూ నిండి ఉన్న ఆ యుద్ధభూమి వీరమనోహరంగా విరాజిల్లింది.

వ. అంత హతశేషులు. 338

క. వరబలుఁడగు మను మనుమని, శరసంభిన్నాంగు లగుచు సమరవిముఖులై
హరిరాజముఁ గని పఱచెడు, కరిబృందముఁ బోలెఁ జనిరి కళవళపడుచున్. 339

* అప్పుడు చావగా మిగిలినవారు స్వాయంభువ మనువు మనుమడైన ధ్రువుని శరపరంపరలచేత శరీరాలు తూట్లు పడి యుద్ధం మానుకొని సింహాన్ని చూచి పరుగెత్తే ఏనుగుల గుంపువలె భయపడి పారిపోయారు.

క. అప్పుడు రాక్షసమాయలు, గప్పిన ధ్రువుఁ డసురవరుల కార్యం బెఱుఁగం
జొప్పడక వారిఁ బొడగన, దెప్పర మగుటయును సారథిం గని యంతన్. 340

* అప్పుడు రాక్షసుల మాయలు ధ్రువుణ్ణి కప్పివేశాయి. రాక్షసుల మాయాకృత్యాలను అతడు తెలసుకోలేక పోయాడు. వారు ఆయన కంటికి కన్పించలేదు. అందుచేత ధ్రువుడు తన సారథితో ఇలా అన్నాడు.

క. తల పోయఁగ భువి మాయా, వుల కృత్యం బెఱుఁగ నెవరు వోలుదు రనుచుం
బలుకుచుఁ దత్పురిఁ జొరఁగాఁ, దలఁపఁగ నదిగాన రాక తద్దయు మానెన్. 341

* "ఈ మహీతలంలో మాయావుల మాయలను తెలుసుకొనటం ఎవరికీ సాధ్యం కాదు" అని పలుకుతూ శత్రుపురంలో ప్రవేశించాలని ఉత్సాహపడ్డాడు. కాని శత్రువుల పట్టణం ఎక్కడా ధ్రువుని కంటికి కన్పించలేదు.

వ. అట్లు పురంబున కరుగుట మాని చిత్రరథుండైన యాధ్రువుండు సప్రయత్నుఁ డయ్యును బర ప్రతియోగ శంకితుండై యుండె నయ్యెడ మహాజలధి ఘోషంబు ననుకరించు శబ్దంబు వినంబడె; నంత సకలదిక్తటంబుల వాయుజనితం బయిన రజఃపటలంబు దోఁచె; దత్క్షణంబ యాకాశంబున విస్ఫురత్తటిత్ప్రభాకలిత గర్జారవయుక్త మేఘంబు లమోఘంబులై భయంకరాకారంబులై తోఁచెనంత.342

* అందువల్ల ధ్రువుడు శత్రుపట్టణంలో ప్రవేశించే ప్రయత్నం మానుకున్నాడు. అప్పుడు మహాసముద్రం ధ్వనివంటి ధ్వని వినిపించింది. సకల దిక్కులూ పెనుగాలి రేపిన ధూళితో కప్పబడ్డాయి. ఆకాశంలో మెరుపులు తళతళ మెరిశాయి. మేఘాలు భయంకరంగా గర్జించాయి.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

మ. అనయంబున్ ధ్రువుమీఁద దైత్యకృతమాయాజాల మట్లేఁచి బో
రన మస్తిష్కపురీష మూత్ర పల దుర్గంధాస్థి మేదశ్శరా
సన నిస్త్రింశ శరాసి తోమర గదా చక్ర త్రిశూలాది సా
ధన భూభృ ద్భుజగావళిం గురిసె నుద్దండ క్రియాలోలతన్. 343

* రాక్షసులు ప్రయోగించిన మాయాజాలాలు ధ్రువునిమీద మెదడు, మలము, మూత్రము, మాంసము, క్రుళ్లిన ఎముకలు, క్రొవ్వు కురిపించాయి. విండ్లు, కత్తులు, బాణాలు, కటారులు, చిల్లకోలలు, గదలు, చక్రాలు, త్రిశూలాలు మొదలయిన ఆయుధాలు, కొండలు, సర్పాలు ఎడతెగకుండా ధ్రువునిపై వర్షించాయి.

వ. మఱియు మత్తగజ సింహవ్యాఘ్ర సమూహంబులును నూర్మిభయంకరంబై సర్వతఃప్లవనం బయిన సముద్రంబును గానంబడియె; వెండియుం గల్పాంతంబునందుంబోలె భీషణంబైన మహాహ్రదంబునుం దోఁచె; న వ్విధంబున నానా విధంబులు ననేకంబులు నవిరళభయంకరంబులు నయిన యసురమాయలు గ్రూర ప్రవర్తనులగు యక్షులచేత సృజ్యమానంబులై యడరు నా సమయంబున.344

* మదపుటేనుగులూ, సింహాలూ, పెద్ద పులులూ చుట్టుముట్టాయి. కెరటాలతో భయంకరంగా పొంగిపొరలుతున్న సముద్రం కన్పించింది. ప్రళయకాలంలో వలె భయంకరమైన గొప్ప మడుగు కన్పించింది. ఈ విధంగా క్రూరులైన యక్షులు అనేకవిధాలైన భయంకరాలైన రాక్షస మాయలను సృజించారు.

క. అనయంబును నయ్యక్షుల, ఘనమాయ నెఱింగి మునినికాయము వరుసన్
మనుమనుమని మను మను మని, మనమునఁ దలఁచుచును దత్సమక్షంబునకున్ 345

వ. చనుదెంచి యాధ్రువుం గని యిట్లనిరి. 346

* అప్పుడు యక్షుల మాయలు గ్రహించి మహామునులు మనువు మనుమడైన ధ్రువుణ్ణి "మనుము! మనుము!" అని దీవిస్తూ ఆయన ముందుకు వచ్చి యిలా అన్నారు.

సీ. అనఘాత్మ! లోకు లెవ్వని దివ్య నామంబు సమత నాకర్ణించి సంస్మరించి
దుస్తరంబైన మృత్యువునైన సుఖవృత్తిఁ దరియింతు; రట్టి యీశ్వరుఁడు పరుఁడు
భగవంతుఁడును శార్ఙ్గ పాణియు భక్తజనార్తిహరుండును నైన విభుఁడు
భవదీయ విమతులఁ బరిమార్చుఁగా కని పలికిన మునుల సంభాషణములు

తే. విని కృతాచమనుఁడు రమావిభుని పాద, కమలముఁ దలంచి రిపుభయంకరమహోగ్ర
కలిత నారాయణాస్త్రంబుఁ గార్ముకమునఁ, బూనఁ దడవఁ దదీయ సంధానమునను. 347

* "ఓ పుణ్యాత్ముడా! శ్రీహరి దివ్యనామాన్ని విన్నా, స్మరించినా దాటరాని మృత్యువును కూడా లోకులు దాటగలరు. భక్తుల బాధలను తొలగించే ఆ శ్రీహరి, ఆ భగవంతుడు, ఆ పరాత్పరుడు, ఆ జగన్నాథుడు నీ శత్రువులను సంహరించుగాక!" ఇలా పలుకుతున్న మునుల మాటలు విని ధ్రువుడు ఆచమించి శ్రీహరి పాదపద్మాలను స్మరించి శత్రు భయంకరమైన నారాయణాస్త్రాన్ని వింట సంధించాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తే. కడఁగి గుహ్యక మాయాంధకార మపుడు, వెరవు సెడి దవ్వుదవ్వుల విరిసిపోయె
విమలమైన వివేకోదయమునఁ జేసి, సమయు రాగాదికంబుల సరణి నంత. 348

* ఆ విధంగా ధ్రువుడు నారాయణాస్త్రాన్ని సంధించగానే అచ్చమైన జ్ఞానం ఉదయించగానే అజ్ఞానం సమసిపోయినట్లు యక్షుల మాయలు అనే కారుచీకట్లు క్షణంలో చెదరిపోయాయి.

మ. వరనారాయణ దైవతాస్త్ర భవదుర్వార ప్రభాహేమ పుం
ఖ రుచిస్ఫార మరాళ రాజసిత పక్ష క్రూరధారాపత
చ్ఛర సాహస్రము లోలి భీషణ విపక్షశ్రేణిపై వ్రాలె భీ
కరరావంబునఁ గానఁ జొచ్చు శిఖిసంఘాతంబు చందంబునన్. 349

* వారింప శక్యం కాని ఆ నారాయణాస్త్రం నుండి బంగారు అంచులూ, రాయంచ రెక్కలవంటి రెక్కలూ కల వాడి బాణాలు వేలకొలది పుట్టి అడవిని చుట్టిన అగ్ని జ్వాలల వలె భయంకర ధ్వనితో శత్రుసైనికుల పైన ఎడతెగకుండా వచ్చి పడ్డాయి.

వ. అట్లేసిన. 350

చ. ఖర నిశిత ప్రదీప్తఘన కాండపరంపర వృష్టిచేఁ బొరిం
బొరి వికలాంగులై యడరి పుణ్యజనుల్ పృథుహేతిపాణులై
గరుడునిఁ జూచి భూరిభుజగ ప్రకరంబు లెదిర్చి పేర్చి చె
చ్చెర నడతెంచు చందమునఁ జిత్రరథున్ బలుపూని తాఁకినన్. 351

* నారాయణాస్త్రంనుండి ఉద్భవించిన తళతళ మెరిసే వాడి బాణాలు, రాక్షసులను వికలాంగులను చేశాయి. వారు రెచ్చిపోయి పెద్ద పెద్ద కత్తులను చేతుల్లో ధరించి గరుత్మంతుణ్ణి సర్ప సమూహాలు ఎదిరించినట్లు ధ్రువుణ్ణి ఎదుర్కొన్నారు.

ఉ. వారలఁ జండతీవ్ర శరవర్గము చేత నికృత్తపాద జం
ఘోరు శిరోధరాంబక కరోదర కర్ణులఁ జేసి యోగి పం
కేరుహమిత్ర మండల సకృద్భిద నెట్టి పదంబుఁ జెందు నా
భూరిపదంబునం బెలుచఁ బొందఁగఁ బంపె భూజావిజృంభియై. 352

* అప్పుడు ధ్రువుడు పదునైన భయంకర బాణాలు ప్రయోగించి యక్షుల పాదాలనూ, పిక్కలనూ, తొడలనూ, మెడలనూ, చేతులనూ, చెవులనూ ఖండించాడు. కన్నులను పెకలించాడు. పొట్టలను చీల్చాడు. సూర్యమండలాన్ని భేదించుకొని యోగులు పొందే ఉత్తమ లోకానికి వారిని పంపించాడు.

వ. ఇవ్విధంబున నా చిత్రరథుండగు ధ్రువునిచేత నిహన్య మానులును నిరపరాధులును నయిన గుహ్యకులం జూచి యతని పితామహుండైన స్వాయంభువుండు ఋషిగణ పరివృతుండై చనుదెంచి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ధ్రువునిం జూచి యిట్లనియె; వత్సా! నిరపరాధులైన యీ పుణ్యజనుల నెట్టి రోషంబున వధియించితి, వట్టి నిరయహేతువైన రోషంబు సాలు; భ్రాతృవత్సల! భ్రాతృవధాభితప్తుండవై కావించు నీ యత్నం బుడుగుము. 353

* ఈ విధంగా ధ్రువుడు సంహరిస్తున్న నిరపరాధులైన యక్షులను చూచి ధ్రువుని తాతగారైన స్వాయంభువ మనువు ఋషులతో కూడి వచ్చి ధ్రువునితో ఇలా అన్నాడు. "బిడ్డా! తప్పు చేయని యక్ష రాక్షసులను కోపంతో వధించావు. నరక కారణమైన ఆగ్రహాన్ని చాలించు. తమ్ముని చావునకు పరితపించి చేస్తున్న ఈ ప్రయత్నాన్ని విరమించు.

క. అనఘా! మనుకులమున కిది, యనుచిత కర్మంబ; యొకనికై పెక్కం డ్రి
ట్టని మొనఁ ద్రుంగిరి; యిది నీ, కనయంబును వలవ; దుడుగు మయ్య కుమారా! 354

* ధ్రువకుమారా! మను కులంలో పుట్టిన అనఘుడవు. నీకు ఇది తగనిపని. ఒక్కనికోసం పెక్కుమందిని వధించావు. ఇట్టి కార్యం నీవు చేయరాదు, విరమించు.

వ. అదియునుం గాక దేహాభిమానంబునం బశుప్రాయులై భూతహింస గావించుట హృషీకేశానువర్తనులైన సాధులకుం దగదు; నీవు సర్వభూతంబుల నాత్మభావంబునఁ దలంచి సర్వభూతావాసుండును దురారాధ్యుండును నైన విష్ణుని పదంబులఁ బూజించి తత్పరమపదంబును బొందితి; వట్టి భగవంతుని హృదయంబున ననుధ్యాతుండవు; భాగవతుల చిత్తంబులకును సమ్మతుండవు, మఱియు సాధువర్తనుండ వన నొప్పు నీ వీ పాపకర్మం బెట్లు సేయ సమకట్టితి? వే పురుషుం డైన నేమి మహాత్ములయందుఁ దితిక్షయు, సములయందు మైత్రియు, హీనులయందుఁ గృపయు నితరంబులగు సమస్త జంతువులయందు సమత్వంబును గలిగి వర్తించు వానియందు సర్వాత్మకుండైన భగ వంతుండు ప్రసన్నుం డగు; నతండు ప్రసన్నుం డయిన వాఁడు ప్రకృతి గుణంబులఁ బాసి లింగ శరీర భంగంబు గావించి బ్రహ్మానందంబునుం బొందు; నదియునుంగాక కార్యకారణ సంఘాత రూపంబైన విశ్వం బీశ్వరునందు నయస్కాంత సన్నిధానంబు గలిగిన లోహంబు చందంబున వర్తించు; నందు సర్వేశ్వరుండు నిమిత్తమాత్రంబుగాఁ బరిభ్రమించు; నట్టి యీశ్వరుని మాయాగుణ వ్యతికరంబున నారబ్ధంబులైన పంచభూతంబుల చేత యోషిత్పురుషవ్యవాయంబు వలన యోషిత్పురుషాదిరూప సంభూతి యగు నవ్విధంబునఁ దత్సర్గంబు దత్సంస్థానంబుఁ, దల్లయంబు నగుచు నుండు; నిట్లు దుర్విభావ్యం బైన కాలశక్తిం జేసి గుణక్షోభంబున విభజ్యమాన వీర్యుండు ననంతుండు ననాదియు నైన జనంబులచేత జనంబులం బుట్టించుచుండుటం జేసి యాదికరుండును, మృత్యుహేతువున జనంబుల లయంబు నొందించుటం జేసి యంతకరుండును, ననాది యగుటం జేసి యవ్యయుండును నైన భగవంతుండు జగత్కారణుండగుం; గావున నీ సృష్టిపాలన విలయంబులకుం గర్త గానివాని వడువున దానిఁ జేయుచుండు, నిట్లు మృత్యు రూపుండును బరుండును సమవర్తియు నైన యీశ్వరునికి స్వపక్ష పరపక్షంబులు లేవు;

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కర్మా ధీనంబులైన భూతసంఘంబులు రజంబు మహావాయువు ననుసరించు చాడ్పున నస్వ తంత్రంబు లగుచు నతని ననువర్తించు; నీశ్వరుండును జంతుచయాయు రుపచయాపచయ కరణంబులం దస్పష్టుండును నగు జీవుండు గర్మబద్ధుం డగుటం జేసి కర్మంబు వానికి నాయు రుపచయాపచయంబులం జేయుచుండు; మఱియు సర్వజగత్కర్మసాక్షి యగు సర్వేశ్వరుని. 355

క. కొందఱు స్వభావ మందురు, కొందఱు కర్మం బటంద్రు, కొందఱు కాలం
బందురు, కొందఱు దైవం, బందురు, కొంద ఱొగిఁ గామ మంద్రు మహాత్మా! 356

* దేహం మీది అభిమానంతో పశువులవలె ప్రాణి హింసచేయటం శ్రీహరి భక్తులైన సజ్జనులకు తగదు. నీవు సర్వప్రాణులనూ, నీవలె భావించి సర్వప్రాణి స్వరూపుడైన శ్రీహరిని కొలిచి ఆయన స్థానాన్ని సాధించావు. ఆయన మనస్సునకు ఎక్కావు. హరిభక్తులను మెప్పించావు. నీవు మంచి నడవడి కలవాడవు. ఈ పాపపు పని చేయటానికి ఎలా పూనుకున్నావు?

తనకంటే గొప్పవారియందే సహనభావం, తనతో సమానుల యందు స్నేహభావం, తనకంటే తక్కువవారి యందు దయ, మిగిలిన సమస్త ప్రాణులయందు సమభావం కలిగి వర్తించే వానిని సర్వాంతర్యామి అయిన భగవంతుడు కరుణిస్తాడు. భగవంతుడు కరుణిస్తే మానవుడు ప్రాకృత గుణాలనుండి విముక్తుడై లింగ శరీరాన్ని విడిచి బ్రహ్మానందాన్ని పొందుతాడు.

అయస్కాంత సన్నిధిలో లోహం భ్రమించినట్లు పరమాత్ముని సన్నిధిలో కార్యకారణ స్వరూపమైన ప్రపంచం భ్రమిస్తుంటుంది. సర్వేశ్వరుడు నిమిత్తమాత్రంగా ఉంటాడు. అటువంటి భగవంతుని మాయాగుణ సంబంధంవల్ల పంచభూతాల వల్ల దేహాది ఆకారాలను పొందిన స్త్రీ పురుషుల కలయికచేత స్త్రీ, పురుషుల ఉత్పత్తి జరుగుతుంది. ఈ విధంగా సృష్టీ, స్థితీ, నాశమూ జరుగుతూ ఉంటాయి. ఊహింప శక్యంకాని కాలశక్తి ద్వారా జనములనుండి జనములను పుట్టించటం వల్ల ఆద్యుడు, నశింపజేయటంవల్ల అంతకుడు, అనాది కావటంవల్ల అవ్యయుడు అయి భగవంతుడు జగత్తుకు కారణం అవుతాడు. అందువల్ల సృష్టి స్థితి లయాలను చేయనట్లే ఉండి చేస్తుంటాడు.

ఈ విధంగా మృత్యుస్వరూపుడు, పరుడు, సమవర్తి అయిన భగవంతునకు తనవారనీ, పరులనీ భేదం లేదు. కర్మములకు లోబడిన జీవులు స్వతంత్రత లేనివారై ధూళికణాలు గాలిని అనుసరించిన విధంగా భగవంతుని అనుసరిస్తారు. ఉపచయమూ, అపచయమూ అనేవి లేకుండా స్వస్థుడైన భగవంతుడు ప్రాణుల ఆయుస్సుకు ఉపచయమూ, అపచయమూ కలిగిస్తాడు. సర్వేశ్వరుడు కర్మసాక్షి. ఆయనను కొందరు "స్వభావం" అంటారు. కొందరు "కర్మం" అంటారు. కొందరు "కాలం" అంటారు. కొందరు "దైవం" అంటారు. మరి కొందరు "కామం" అని కూడా అంటారు.

వ. ఇట్టు లవ్యక్తరూపుండును, నప్రమేయుండును, నానాశక్త్యుదయ హేతుభూతుండును నైన భగవంతుండు సేయు కార్యంబుల బ్రహ్మరుద్రాదు లెఱుంగరన నతని తత్త్వంబు నెవ్వరెఱుంగ

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

నోపుదురు? కావునం బుత్రా! యిట్లుత్పత్తి నాశంబులకు దైవంబ కారణం బై యుండుఁ గాన నిద్ధనదానుచరులు భవదీయ భ్రాతృహంత లగుదురే? భూతాత్మకుండు భూతేశుండు భూత భావనుండు సర్వేశ్వరుండు పరాపరుండు నగు నీశుండ మాయాయుక్తుండై స్వశక్తిచే సృష్టిస్థితి లయంబులం జేయు. ఐన ననహంకారంబునంజేసి గుణకర్మంబులచే నస్పృశ్యం డగుచు వర్తించు. అదియునుం గాక యీ ప్రజాపతులు విశ్వసృణ్ణామంబుల నియంత్రితులై ముకుఁద్రాళ్ళు వెట్టిన పశువులం బోలి యెవ్వని యాజ్ఞాధీనకృత్యులై వర్తింతు రట్టి దుష్టజన మృత్యువు, సుజనామృత స్వరూపుండు, సర్వాత్మకుండు, జగత్పరాయణుండు నైన యీశ్వరుని సర్వ ప్రకారంబుల శరణంబుఁ బొందుము. అదియునుం గాక. 357

* నిర్గుణుడు, అప్రమేయుడు అనేక శక్తులకు హేతుభూతుడు అయిన భగవంతుడు చేసే పనులను బ్రహ్మ రుద్రాదులు సైతం తెలుసుకోలేరు. ఇక అతని తత్త్వాన్ని ఎవరు తెలుసుకోగలరు? కాబట్టి నాయనా! పుట్టుకకూ మరణానికీ దైవమే కారణం. అందుచేత ఈ కుబేరుని భటులు నీ తమ్ముణ్ణి చంపారు అని తలపవద్దు. భూతాత్మకుడు, భూతేశుడు, భూతభావనుడు, సర్వేశ్వరుడు, పరాత్పరుడు అయిన భగవంతుడు తన మాయచేత సృష్టి, స్థితి లయాలను చేస్తూ ఉంటాడు. అయినా అహంకార రాహిత్యంవల్ల గుణకర్మలకు అంటరానివాడై ఉంటాడు. ముక్కుత్రాళ్ళతో కట్టబడిన పశువులలాగా, ఈ ప్రజాపతులు భగవంతుని ఆజ్ఞలను పాటించి ప్రవర్తిస్తారు. కాబట్టి దుష్టులకు మృత్యుస్వరూపుడూ, శిష్టులకు అమృతస్వరూపుడూ, సర్వాత్మకుడూ, జగత్పరాయణుడూ అయిన భగవంతుణ్ణి అన్ని విధాల శరణు పొందు.

సీ. అనఘాత్మ! నీవు పంచాబ్ద వయస్కుండ వై పినతల్లి నిన్నాడినట్టి
మాటల నిర్భిన్నమర్మ్ముండ వగుచును జనయిత్రి దిగనాడి వనము కేగి
తప మాచరించి యచ్చపు భక్తి నీశ్వరుఁ బూజించి మహితవిభూతి మెఱసి
రమణఁ ద్రిలోకోత్తరంబైన పదమును బొందితి, వది గాన భూరిభేద

తే. రూప మైన ప్రపంచంబు రూఢి నే మ, హాత్మునందుఁ బ్రతీతమై యలరు నట్టి
యగుణుఁ డద్వితీయుండును నక్షరుండు, నైన యీశ్వరుఁ బరమాత్ము ననుదినంబు. 358

సీ. కైకొని శుద్ధంబు గతమత్సరంబును నమలంబు నగు హృదయంబునందు
సొలయ కన్వేషించుచును బ్రత్యగాత్ముండు భగవంతుఁడును బరబ్రహ్మమయుఁడు
నానందమాత్రుండు నవ్యయుఁ డుపపన్న సకల శక్తియుతుండు సగుణుఁ డజుఁడు
నయిన సర్వేశ్వరునం దుత్తమంబైన సద్భక్తిఁ జేయుచు సమత నొప్పి

తే. రూఢి సోఽహమ్మ మేతి ప్రరూఢ మగుచు, ఘనత కెక్కు నవిద్యయన్ గ్రంథి నీవు
ద్రెంచి వైచితి; కావున ధీవరేణ్య! సర్వశుభహాని యైన రోషంబు వలదు. 359

* నాయనా! నీవు అయిదేండ్ల వయస్సులో పినతల్లి నిన్నాడిన మర్మాంతకాలైన మాటలచేత లోలోపల ఎంతో నొచ్చుకొని కన్న తల్లిని విడిచి అడవికి పోయి తపస్సు చేశావు. అచ్చమైన భక్తితో భగవంతుణ్ణి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

పూజించి మూడు లోకాలకూ మీదిదైన ధ్రువ పదాన్ని పొందావు. భేదరూపమైన ఈ ప్రపంచం ఏ మహాత్మునియందు ప్రతీతమై ఉంటుందో, అక్షరుడూ అద్వితీయుడూ అయిన ఆ భగవంతుని కోసం ప్రతిదినమూ పవిత్రమైన మనస్సుతో అన్వేషించు. ఈ విధంగా సకలశక్తి సంపన్నుడైన సర్వేశ్వరుణ్ణి పూజించినట్లయితే "నేను", "నాది" అనే అవిద్యా రూపమైన గ్రంథిని త్రెంచుకోగలవు. కాబట్టి సర్వశుభాలను హరించే కోపాన్ని విడిచిపెట్టు.

క. విను రోషహృదయుచేతను, ననయము లోకము నశించు; నౌషధములచే
ఘన రోగములు నశించిన యనువున; నది గాన రోష మడఁపు మహాత్మా! 360

* మందులవల్ల రోగాలు నశించినట్లు కోపం గలవాని మూలాన లోకం నశిస్తుంది. కాబట్టి ఆగ్రహాన్ని అణచి వేసుకో.

తే. అనఘ! నీదు సహోదరహంత లనుచుఁ, బెనచి యీ పుణ్యజనులఁ జంపితి కడంగి
పరఁగ నిదియె సదాశివభ్రాత యైన , యర్థవిభునకు నపరాధ మయ్యెఁ గాన. 361

* తమ్ముని చంపినవారు అని తలచి ఈ యక్షులను నీవు వధించావు. శివుని సోదరుడైన కుబేరునిపట్ల అపరాధం చేశావు.

క. నతి నుతులచేత నీ విపుడతనిఁ బ్రసన్నునిఁగఁ జేయు మని మనువు దయా
మతిఁ జెప్పి ధ్రువునిచే స, త్కృతుఁడై నయ మొప్పఁ జనియె ఋషి యుక్తుండై. 362

* కనుక నతులచేతనూ, నుతులచేతనూ కుబేరుని అనుగ్రహం పొందు అని చెప్పి ధ్రువునిచే పూజితుడై స్వాయం భువమనువు ఋషులతో కలిసి అక్కడనుండి వెళ్ళిపోయాడు.

వ. అంత. 363

తే. యక్షచారణసిద్ధ విద్యాధరాది, జనగణస్తూయమానుఁడై ధనదుఁ డంతఁ
బుణ్యజన వైశస నివృత్తు భూరిరోష, రహితుఁ డైనట్టి ధ్రువునిఁ జేరంగ వచ్చె. 364

* ధ్రువుడు శాంతచిత్తుడై యక్షులను సంహరించడం విరమించాడు. అప్పుడు కుబేరుడు యక్షులు, చారణులు, సిద్ధులు, విద్యాధరులు మొదలయినవారు స్తోత్రాలు చేస్తుండగా ధ్రువుని దగ్గరకు వచ్చాడు.

సీ. చనుదెంచి వెసఁ గృతాంజలియైన ధ్రువుఁ జూచి తివుట నిట్లనియె క్షత్రియ కుమార!
తగ భవదీయ పితామహాదేశంబునను దుస్త్యజంబైన ఘనవిరోధ
ముడిగితి; వటు గాన నొనరంగ నిపుడు నీ యందుఁ బ్రసన్నుండనైతి, భూత
జనన లయంబుల కనయంబుఁ గాలంబు కర్తయై వర్తించుఁగాన యుష్మ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తే. దనుజుఁ జంపినవారు లీ యక్షవరులు, గారు; తలపోయ నీ యక్షగణము నిట్లు
నెఱి వధించిన వాఁడవు నీవు గావు, వినుతగుణశీల! మాటలు వేయునేల? 365

* కుబేరుడు దోసిలి ఒగ్గి, ధ్రువునితో ఇలా అన్నాడు. "రాజకుమారా! నీ తాతగారి ఉపదేశాన్ని మన్నించి విడవటానికి శక్యంగాని విరోధాన్ని విడిచి పెట్టావు. అందువల్ల నాకు ఎంతో సంతోషం కల్గింది. జీవుల పుట్టుకకూ, నాశనానికీ కూడా కాలమే కారణం. ఓ సుగుణనిధీ! పలుమాట లెందుకు? నీ తమ్ముణ్ణి చంపినవారు యక్షులూ కాదు; ఈ యక్షులను చంపినది నీవూ కావు."

వ. అదియునుంగాక యే బుద్ధింజేసి కర్మ సంబంధ దుఃఖాదికంబులు దేహాత్మాను సంధానంబునం జేసి సంభవించు, నట్టి యహం త్వమ్మను నపార్థజ్ఞానంబు స్వప్నమందుంబోలెఁ బురుషునకుం దోఁచు నది గావున సర్వభూతాత్మ విగ్రహుండును, నధోక్షజుండును, భవచ్ఛేదకుండును, భజనీయ పాదారవిందుండును, ననంతామేయ శక్తి యుక్తుండును గుణమయియగు నాత్మమాయచే విరహితుండును నైన యీశ్వరుని సేవింపుము; నీకు భద్రం బయ్యెడు; భవదీయ మనోగతం బైన వరంబుఁ గోరుము; నీ వంబుజనాభ పాదారవింద సేవనంబుఁ దిరంబుగఁ జేయుదు వని యెఱుంగుదు నని రాజరాజుచేత నట్లు మహామతియు, భాగవతోత్తముండునైన ధ్రువుండు ప్రేరేపింపంబడి యే హరిస్మరణంబు చేత నప్రయత్నంబున దురత్యయంబైన యజ్ఞానంబుం దరియింతు రట్టి హరిస్మరణం బచలితం బగున ట్లొసంగుమని యడిగిన నట్లకాక యని యంగీకరించి యంతం గుబేరుండును సంప్రీతచిత్తుండయి, ధ్రువునికి శ్రీహరిస్మరణం బట్ల యనుగ్రహించి యంతర్ధానంబు నొందె; నంత ధ్రువుండు యక్ష కిన్నర కింపురుష గణ సంస్తూయమాన వైభవుం డగుచు నాత్మీయపురంబునకు మరలి చనుదెంచి. 366

* దేహాభిమానం కారణంగా, స్వప్నంలో లాగా "నేను, నీవు" అనే భేదబుద్ధి పురుషునికి అజ్ఞానం వల్ల కలుగుతుంది. దానివల్ల బంధము దుఃఖము మొదలైనవి సంభవిస్తాయి. కాబట్టి అధోక్షజుడు, సర్వభూత స్వరూపుడు, సంసార బంధ విమోచకుడు అయిన భగవంతుని సేవించు. ఆయన పాదపద్మాలు భజింపతగినవి. ఆయన త్రిగుణాత్మకమైన మాయకు అతీతుడు. నీకు మేలు కలుగుతుంది. నీ మనస్సులో ఉన్న కోర్కెను కోరుకో!! నీవు శ్రీహరి పాదసేవను స్థిర బుద్ధితో చేస్తావు. కాబట్టి వరాలు పొందటానికి అర్హుడవు." కుబేరుని ప్రోత్సాహ వాక్యాలు విని బుద్ధిమంతుడూ, భాగవతోత్తముడూ ఆయిన ధ్రువుడు ఏ హరి స్మరణం వల్ల దురంతమూ, దుస్తరమూ అయిన అజ్ఞానాన్ని అవలీలగా తరింప గలుగుతామో ఆ శ్రీహరి స్మరణం నా మనస్సులో సుస్థిరంగా ఉండేటట్లు వరం ఇమ్మని అర్థించాడు. కుబేరుడు సంతోషించి ధ్రువునికి ఆ వరాన్ని అనుగ్రహించి అంతర్ధానం అయ్యాడు. ఆ తరువాత ధ్రువుడు యక్షులూ, కిన్నరులూ, కింపురుషులూ తన వైభవాన్ని కీర్తిస్తుండగా నిజరాజధానికి మరలి వచ్చాడు.

సీ. గణుతింప భూరిదక్షిణలచే గడునొప్పు యజ్ఞముల్ సేయ న య్యజ్ఞ విభుఁడు
ద్రవ్యక్రియా దేవతాఫల రూప సత్కర్మఫల ప్రదాత యయి యొప్పు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

పురుషోత్తముని నర్థిఁ బూజించి మఱియు స ర్వోపాధివర్జితుం డుత్తముండు
సర్వాత్మకుఁడు నగు జలజాక్షునందుఁ దీవ్రంబై ప్రవాహరూపంబు నైన

తే. భక్తి సలుపుచు నఖిల ప్రపంచమందు, నలరఁ దనయందు నున్న మహాత్ము హరిని
జిదచిదానందమయుని లక్ష్మీవరుఁ బరము, నీశ్వరేశ్వరుఁ బొడఁ గనె నిద్ధచరిత! 367

* ధ్రువుడు గొప్ప గొప్ప యజ్ఞాలు చేశాడు. మిక్కిలిగా దక్షిణలు ఇచ్చాడు. యజ్ఞవిభుడు, కర్మఫలప్రదాత అయిన పురుషోత్తముణ్ణి పూజించాడు. పరాత్పరుడు, సర్వాత్మకుడు, సర్వోపాధివర్జితుడైన భగవంతునిపై తీవ్రమైన భక్తిని ప్రవాహరూపంగా ప్రసరింపజేశాడు. సర్వజీవులయందూ, తనలో ఉన్న భగవంతుణ్ణి, ఈశ్వరుణ్ణి, ఆనందమయుణ్ణి సందర్శించాడు.

వ. ఇట్లు సుశీల సంపన్నుండును, బ్రహ్మణ్యుండును, ధర్మసేతురక్షకుండును, దీనవత్సలుండు నయి యవనిఁబాలించు ధ్రువుండు దన్నుఁ బ్రజలు దండ్రి యని తలంప నిరువది యాఱువేలేండ్లు భోగంబులచేతం బుణ్యక్షయంబును, నభోగంబులైన యాగాదులచే నశుభక్షయంబునుం జేయుచు బహుకాలంబు దనుకఁ ద్రివర్గ సాధనంబుగ రాజ్యంబుసేసి కొడుకునకుం బట్టంబుగట్టి యచలి తేంద్రియుండై యవిద్యారచిత స్వప్నగంధర్వ నగరోపమం బయిన దేహాదికంబగు విశ్వంబు భగవ న్మాయారచితంబని యాత్మం దలంచుచు వెండియు. 368

* ఈ విధంగా ధ్రువుడు శీలసంపన్నుడు, బ్రహ్మణ్యుడు, ధర్మసేతు రక్షకుడు, దీనబాంధవుడు అయి రాజ్యాన్ని పరిపాలించాడు. ప్రజలు అతనిని తండ్రిగా భావించారు. పుణ్యంకొలదీ భోగాలు అనుభవించాడు. అశుభశాంతి కోసం దేవతలను ఉద్దేశించి యాగాలు ఆచరించాడు.

ఈ విధంగా ధ్రువుడు ఇరువది ఆరువేల ఏండ్లు రాజ్యం చేశాడు. ధర్మార్థకామాలు అనే త్రివర్గాన్ని సాధించాడు. కొడుకుకు రాజ్య పట్టం గట్టాడు. ప్రపంచం భగవంతుని మాయవల్ల సృజింపబడిందనీ అవిద్యచేత కల్పింప బడిన స్వప్నంలోని గంధర్వ నగరంతో తుల్యమైనదనీ భావించాడు.

చ. మనునిభుఁ డంత భృత్యజనమంత్రి పురోహితబంధుమిత్ర సం
దన పశువిత్త రత్న వనితాగృహ రమ్యవిహారశైల వా
రినిధి పరీత భూతల హరిద్విపముఖ్య పదార్థజాలముల్
ఘనమతిచే ననిత్యములుగాఁ దలపోసి విరక్తచిత్తుఁడై. 369

* మనుసన్నిభుడైన ధ్రువుడు, సేవకులూ, మంత్రులూ, పురోహితులూ, బంధుమిత్రులూ, సంతానమూ, పశువులూ, ధనాలు, రత్నాలూ, స్త్రీలూ, గృహాలు, క్రీడాపర్వతాలూ, విశాలమైన రాజ్యమూ, గుర్రాలూ, ఏనుగులూ మొదలైన పదార్థాలు అన్నీ అనిత్యాలు అని బుద్ధికౌశలంతో భావించి విరక్తి చెందాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సీ. పురము వెల్వడి చని పుణ్యభూ బదరికా ఘన విశాలానదీకలిత మంగ
ళాంబుపూరంబుల ననురక్తిమైఁ గ్రుంకి కమనీయ పరిశుద్ధ కరణుఁ డగుచు
బద్మాసనస్థుఁడై పవనుని బంధించి నెలకొని ముకుళితనేత్రుఁ డగుచు
హరిరూపవైభవ ధ్యానంబు సేయుచు భగవంతు నచ్యుతుఁ బద్మనేత్రు

తే. నందు సతతంబు నిశ్చల మైనయట్టి, భక్తిఁ బ్రవహింపఁ జేయుచుఁ బరమమోద
బాష్పధారాభిషిక్తుండు భవ్యయశుఁడుఁ, బులకితాంగుండు నగుచు నిమ్ములఁ దనర్చి. 370

* విరక్తుడైన ధ్రువుడు తన నగరాన్ని వదలి పుణ్యభూమి అయిన బదరికాశ్రమంలో ప్రవేశించాడు. పవిత్రమైన విశాలా నదీజలాలలో ఆసక్తితో స్నానం చేశాడు. శుచియై ఆసనం కల్పించుకొని వాయువును బంధించి కనులు మూసుకొని భగవంతుని రూపాన్ని ధ్యానించాడు. ఆ విశాల యశోధనుడు ఆనందబాష్పాలలో తడిసిపోతూ మేను పులకించగా ఆచంచలమైన భక్తితో పద్మనేత్రుడైన భగవంతుని ఆరాధించాడు.

వ. మఱియు విగతక్లేశుండును, ముక్తలింగుండునునై, ధ్రువుండు తన్నుఁదా మఱచియుండు సమయంబున దశదిక్కుల నుద్యద్రాకానిశా నాయకుండునుంబోలె వెలిఁగించుచు నాకాశంబున నుండి యొక్క విమానంబు ననుదేర నందు దేవశ్రేష్ఠులును, జతుర్భుజులును, రక్తాంబుజేక్షణులును, శ్యామలవర్ణులును, గదా ధరులును, సువాసస్సులును, గిరీటహారాంగదకుండల ధరులును, గౌమార వయస్కులును, నుత్తమశ్లోక కింకరులు నయినవారల నిద్దఱం గని సంభ్రమంబున లేచి మధుసూదన నామంబులు సంస్మరించుచు వారల భగవత్కింకరులంగాఁ దలంచి దండ ప్రణామంబు లాచరించినం గృష్ణపాదారవింద విన్యస్తచిత్తుండుం, గృతాంజలియు, వినమిత కంధరుండు నైన ధ్రువునిం గనుంగొని పుష్కరనాభభక్తులైన సునందనందులు ప్రీతియుక్తులై మంద స్మితు లగుచు నిట్లనిరి. 371

* దుఃఖాన్ని విస్మరించి, శరీరాభిమానాన్ని విడిచి తన్ను తాను మరచి ధ్రువుడు పరమానందాన్ని పొందాడు. అప్పుడు ఉదయించు చున్న పున్నమనాటి చంద్రునివలె పది దిక్కులనూ ప్రకాశింప జేస్తూ, ఒక విమానం ఆకాశం నుండి ధ్రువుని దగ్గరకు దిగి వచ్చింది. ఆ విమానంలో ఇద్దరు విష్ణుకింకరులు ఉన్నారు. వారు కౌమార వయస్సులో ఉన్నారు. వారు చతుర్భుజులు, అరుణ నేత్రులు. శ్యామవర్ణులు. గదాధరులు. వారు మంచి వలువలు ధరించారు. కిరీటాలు, హారాలు, భుజకీర్తులు, కుండలాలు ధరించారు.

ధ్రువుడు ఆ విష్ణుకింకరులను చూచి తటాలున లేచి విష్ణుదేవుని నామాలను స్మరిస్తూ వారికి నమస్కరించాడు. శ్రీహరి పాదపద్మములందే మనస్సు నిల్పి వినయంతో తలవంచి, దోసిలి ఒగ్గి నిలుచున్న ధ్రువుణ్ణి చూచి విష్ణుభక్తులైన, నంద సునందులు ఆనందంతో చిరునవ్వు నవ్వుతూ యిలా అన్నారు.

ఉ. ఓ నృప! నీకు భద్ర మగు నొప్పగుచున్న మదీయ వాక్యముల్
వీనులయందుఁ జొన్పుము; వివేకముతో నయిదేండ్లనాఁడు మే
ధానిధివై యొనర్చిన యుదాత్త తపోవ్రతనిష్ఠచేతఁ దే
జోనయశాలి యైన మధుసూదనుఁ దృప్తి వహింపఁజేయవే! 372

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* రాజా! నీకు శుభమగు గాక! మా హిత వాక్యాలు శ్రద్ధగా ఆకర్ణించు. అయిదేండ్ల చిరుత ప్రాయంలో నీవు ఎంతో గొప్ప తపస్సు చేసి భగవంతుడైన శ్రీహరికి సంతృప్తి కలిగించావు.

ఆ. అట్టి శార్ఙ్గపాణి యఖిల జగత్కర్త, దేవదేవుఁ డతుల దివ్యమూర్తి
మమ్ముఁ బనుప మేము మాధవ పదమున, కర్థి నిన్నుఁ గొనుచు నరుగుటకును. 373

* మేము సర్వజగత్కర్తయైన దేవదేవుని సేవకులం. ఆ స్వామి ఆజ్ఞానుసారం నిన్ను పరమపదానికి తోడ్కొని పోవటానికై వచ్చాము.

వ. వచ్చితిమి; యే పదంబునేని సూరిజనంబులు సర్వోత్తమంబని పొందుదురు; దేనిఁ జంద్రదివాకర గ్రహనక్షత్ర తారాగణంబులు ప్రదక్షిణంబుగాఁ దిరుగుచుండు; మఱియు నీదు పితరుల చేతను నన్యుల చేతను ననధిష్ఠితంబును, జగద్వంద్యంబును, నభక్త జనాతిదుర్జయంబును నయిన నట్టి విష్ణుపదంబుం బొందుదువు; రమ్మిదె విమానశ్రేష్ఠం; బుత్తమశ్లోక జనమౌళియైన శ్రీహరి పుత్తెంచె; దీని నెక్క నర్హుండ వనిన నురుక్రమప్రియుం డయిన ధ్రువుండు తన్మధుర వాక్యంబులు విని కృతాభిషిక్తుం డయి యచ్చటి మునులకుం బ్రణమిల్లి తదాశీర్వాదంబులు గైకొని విమానంబునకుం బ్రదక్షిణార్చనంబులు గావించి హరి పార్షదులైన సునందనందులకు వందనం బాచరించి భగవద్రూపవిన్యస్త చక్షురంతఃకరణాదికుం డగుచు విమానాధిరోహణంబు గావించుటకు హిరణ్మయ రూపంబు ధరియించె నప్పుడు. 374

* ఏ స్థానాన్ని పండితులు అన్నిటికంటే శ్రేష్ఠమైనది అని భావిస్తారో; సూర్యచంద్రులూ, గ్రహాలూ, నక్షత్రాలూ, తారాగాణాలూ ఏ పదానికి ప్రదక్షిణం చేస్తూంటాయో; దేనిని మీ తండ్రితాతలూ, ఇతరులూ పొందలేక పోయారో, ఏది జగద్వంద్యమో; దేనిని భక్తులు కానివారు పొందలేరో- ఆ విష్ణుపదాన్ని నీవు పొందబోతున్నావు. రావయ్యా రా! ఇదిగో! ఈ విమాన రాజాన్ని నీకోసం దేవాదిదేవుడైన శ్రీహరి పంపించారు. దీనిని ఎక్కటానికి నీవు అర్హుడవు అని విష్ణుదూతలు చెప్పగా అప్పుడు ధ్రువుడు వారి మధుర వాక్కులకు ఆనందించి స్నానం చేసి వచ్చి, అక్కడి మునులకు నమస్కరించాడు. వారి దీవెనలు పొందాడు. విమానానికి ప్రదక్షిణం చేసి పూజించాడు. విష్ణుకింకరులైన నందసునందులకు నమస్కరించాడు. భగవంతుని స్వరూపంలో తన దృష్టినీ, మనస్సునూ నిలిపి విమానాన్ని ఆరోహించటానికి తేజోమయమైన రూపం ధరించాడు.

క. సురదుందుభి పణ వానక, మురజాదులు మొరసె విరుల ముసురు గురిసెఁ గి
న్నర గంధర్వుల పాటలు, భరితములై చెలఁగె నపుడు భవ్యచరిత్రా! 375

* అప్పుడు దేవతలు నగారాలు, డోళ్ళు, తప్పెటలు, మద్దెలలు మ్రోగించారు; పూలవానలు కురిపించారు. కిన్నరులూ, గంధర్వులూ మంగళగీతాలు పాడారు.

వ. అట్టి సమయంబున ధ్రువుండు దుర్గమంబగు త్రివిష్టపంబునకు నేగువాఁ డగుచు దీన యగు జననిం దిగనాడి యెట్లు వోవుదు? నని చింతించువానిం బార్షదు లవలోకించి యగ్రభాగంబున విమానారూఢయై యేగుచున్న జననిం జూపిన సంతుష్టాంతరంగుం డగుచు. 376

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* అప్పుడు ధ్రువుడు ఇతరులకు ప్రవేశింప సాధ్యం కాని దేవలోకానికి పోతూ, ఖిన్నురాలైన కన్నతల్లిని ఎలా విడిచిపోవడం అని విచారించాడు. అప్పుడు విష్ణుభక్తులు ధ్రువునికి విమానంలో కూర్చుండి ముందుపోతున్న అతని తల్లిని చూపించారు. ధ్రువుడు పరమానందభరితు డయ్యాడు.

క. జనని సునీతిని మును గనుఁ, గొని యవల విమాన మెక్కి గొనకొని విబుధుల్
దనమీఁదఁ బుష్పవర్షము, లనయముఁ గురియింప ధ్రువుఁడు హర్షముతోడన్. 377

క. చని చని వెస గ్రహమండల, మునుఁ ద్రైలోక్యంబు సప్తమునిమండలమున్
ఘనుఁ డుత్తరించి యవ్వలఁ, దనరెడు హరిపదము నొందెఁ దద్ధయుఁ బ్రీతిన్. 378

* తన ముందు విమానంలో కూర్చున్న తల్లియైన సునీతిని చూచి ధ్రువుడు విమానమెక్కి దేవతలు ఎడతెగకుండా పూలవానలు కురిపించుతుండగా సంతోషంతో చాల దూరం ప్రయాణం చేసి గ్రహమండలాన్నీ, మూడు లోకాలనూ, సప్తర్షి మండలాన్నీ దాటి ఆ పైన ఉన్న విష్ణుపదాన్ని చేరుకున్నాడు.

వ. అది మఱియు నిజకాంతిచేతం ద్రిలోకంబులం బ్రకాశింపం జేయుచు నిర్దయాగమ్యంబును శాంతులు సమదర్శనులు శుద్ధులు సర్వభూతానురంజనులు నచ్యుత భక్త బాంధవులు నయిన భద్రాచారులకు సుగమ్యంబును నయి గంభీర వేగంబు ననిమిషంబు నగు జోతిశ్చక్రంబు సమాహితంబై గోగణంబు మేధియందుంబోలె నెందుఁ బరిభ్రమించుచుండు, నట్టి యచ్యుత పదంబునుం బొంది విష్ణు పరాయణుండైన ధ్రువుండు త్రిలోకచూడామణియై యొప్పుచుండె. అప్పుడు భగవంతుడైన నారదుండు ధ్రువుని మహిమం గనుంగొని ప్రచేతస్సత్త్రంబునందు వీణవాయించుచు. 379

* ఆ విష్ణుపదం తన కాంతిచేత మూడు లోకాలనూ వెలిగిస్తున్నది. కరుణాదూరులైనవారు దానిని పొందలేరు. శాంత స్వభావులూ, సమదర్శనులూ, పవిత్రులూ, సర్వజీవులను సంతోషింపజేసేవారు, విష్ణుభక్తులకు బంధువులైనవారూ, ఆ స్థానాన్ని సులభంగా పొందగలుగుతారు. కట్టుగుంజ చుట్టూ పశుగణం తిరిగినట్లు ఆ విష్ణుపదం చుట్టూ అంతు తెలియని వేగంతో రెప్పపాటు కాలం కూడ ఆగకుండా జ్యోతిశ్చక్రం తిరుగుతుంటుంది. అలాంటి విష్ణుపదాన్ని పొంది విష్ణుభక్తుడైన ధ్రువుడు త్రిలోకాలకు శిరోమణియై ప్రకాశించాడు. అప్పుడు పూజ్యుడైన నారదమహర్షి ధ్రువుని మహిమను అవలోకించి ప్రచేతసుల సత్త్రయాగంలో వీణపై ఇలా గానం చేశాడు.

సీ. పతియె దైవంబుగా భావంబులోపలఁ దలఁచు సునీతినందను తపః ప్ర
భావము క్రియ ధర్మభవ్య నిష్ఠలఁ బొందఁ జాలరు బ్రహ్మర్షి జనము లనిన
క్షత్రియకులు నెన్నఁగా నేల? యెవ్వఁడు పంచసంవత్సర ప్రాయమునను
సురుచి దురుక్త్యుగ్ర శరభిన్న హృదయుఁడై మద్వాక్యహిత బోధమతిఁ దనర్చి

తే. వనమునకు నేగి హరిభక్తివశత నొంది, యజితుఁ డగు హరిఁదనవశుఁడై చరింపఁ
జేసి వెసఁ దత్పదంబును జెందె, నట్టి హరిపదంబును బొంద నె వ్వరికిఁ దరము? 380

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* పరమసాధ్వి అయిన సునీతి కొడుకు ధ్రువుడు తపస్సు చేసి సాధించిన మహాఫలాన్ని బ్రహ్మర్షులు కూడా పొందలేరంటే ఇక క్షత్రియుల మాట చెప్పే దేముంది? ఈ ధ్రువకుమారుడు అయిదేండ్ల లేతవయస్సులో సవతి తల్లి అయిన సురుచి పలికిన దుర్వాక్కులు అనే బాణాలు మనస్సును నొప్పించగా అప్పుడు నా ఉపదేశాన్ని పాటించి అరణ్యాలకేగి భక్తిపారవశ్యంతో శ్రీహరిని మెప్పించాడు. విష్ణుస్థానాన్ని అందుకున్నాడు. ఆ విధంగా హరిపదం సాధించటం ఎవరితరమూ కాదు.

క. అని పొడె ననుచు విదురున, కనఘుఁడు మైత్రేయుఁ డనియె సంచిత భక్తిన్
వినుతోద్దామయశస్కుం, డనఁగల యా ధ్రువుని చరిత మార్యస్తుత్యా! 381

ఈ విధంగా నారదమహర్షి ధ్రువుని యశస్సు గానం చేశాడు అని చెప్పి మైత్రేయ మహర్షి విదురునితో మళ్లీ యిలా అన్నాడు.

సీ. మహితసత్పురుష సమ్మతమును ధన్యంబు స్వర్గప్రదంబు యశస్కరంబు
నాయుష్కరంబుఁ బుణ్యప్రదాయకమును మంగళకర మఘమర్షణంబు
సౌమనస్యముఁ బ్రశంసాయోగ్యమును బాప హరమును ధ్రువపదప్రాపకంబు
నై యొప్పు నీ యుపాఖ్యానంబుఁ దగ నీకు నెఱిఁగించితినిఁ దీని నెవ్వఁడేని

తే. తివుట శ్రద్ధాగరిష్ఠుఁడై తీర్థపాద, చరణ సరసీరుహద్వయాశ్రయుఁడు నగుచు
భవ్యచరితు దినాంత ప్రభాతవేళ, లను సినీవాలి పూర్ణిమ లందు మఱియు 382

తే. ద్వాదశిని పద్మ బాంధవ వాసరమున, శ్రవణ నక్షత్రమున దినక్షయమునందుఁ
బరఁగ సంక్రమణ వ్యతీపాతలందు, సభల భక్తిని వినునట్టి సజ్జనులకు. 383

వ. క్లేశనాశంబును మహాప్రకాశంబును నైన భగవద్భక్తియు శీలాదిగుణంబులును గలుగు; మఱియుఁ దేజఃకామునకుఁ దేజంబును, మనఃకామునకు మనంబును, నిష్కామునకుఁ దత్త్వవిజ్ఞానంబును గలుగు. దీని వినిపించు వారికి దేవతానుగ్రహంబు గలుఁగు; నిట్టి యుపాఖ్యానంబు నీ కెఱింగించితి నని మైత్రేయుండు విదురునకుఁ జెప్పిన క్రమంబున శుకయోగి పరీక్షిత్తున కెఱింగించిన తెఱంగున సూతుండు శౌనకాదులకు వినిపించి వెండియు నిట్లనియె; నట్లు సెప్పిన మైత్రేయునిం గని విదురుం డిట్లనియె. 384

* ధ్రువుడు ప్రశంసనీయమైన యశస్సు కలవాడు. సజ్జన సమ్మతమూ, ధన్యమూ, స్వర్గప్రదమూ, యశస్కరమూ, ఆయుష్కరమూ, పుణ్యప్రదమూ, మంగళకరమూ, అఘమర్షణమూ, సౌమనస్యమూ, ప్రశంసాయోగ్యమూ, పాపహరమూ, ధ్రువపదప్రాపకమూ అయిన ధ్రువుని పుణ్యచరిత్రను నీకు చెప్పాను. ఈ ధ్రువోపాఖ్యానాన్ని మిక్కిలి శ్రద్ధతో ఉదయ, సాయంకాలములందూ, సినీవాలీ పూర్ణిమలందూ, ద్వాదశినాడూ, ఆదివారమునాడూ, శ్రవణ నక్షత్రమునందూ, శూన్య తిథియందూ, వ్యతీపాతములందూ, సంక్రమణములందూ, సభలోనూ పఠించే సజ్జనులకూ, ఆకర్ణించే సత్పురుషులకూ సమస్త క్లేశాలు నశించి పరమపవిత్రమైన భగవద్భక్తి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఉదయిస్తుంది. మంచి శీలం అలవడుతుంది. తేజస్సు కోరే వానికి తేజస్సూ, నిష్కామునకు తత్త్వజ్ఞానమూ లభిస్తాయి. ఈ కథ వినిపించేవారికి దేవతానుగ్రహం కలుగుతుంది. ఇటువంటి పవిత్రమైన కథను నీకు చెప్పాను అని మైత్రేయుడు విదురునికి చెప్పిన విధంగా శుకయోగి పరీక్షిత్తుకు చెప్పాడని సూతుడు శౌనకాది మునీంద్రులకు వినిపించాడు. అప్పుడు విదురుడు మైత్రేయ మహర్షిని చూచి ఇలా అన్నాడు.

సీ. అనఘాత్మ! నారద మునిపతి ధ్రువ చరిత్రము ప్రచేతసుల సత్త్రంబునందు
నర్థిమైఁ గీర్తించె నంటి; ప్రచేతసు లన నెవ్వ రెవ్వరి తనయు? లెట్టి
వంశజుల్? సత్త్ర మె వ్వలనను జేసి? రధ్వరమందు నిజకులధర్మశీలు
రగు ప్రచేతసులచే యజియింపఁగాఁబడె యజ్ఞపురుషుఁ డెట్టు లచ్యుతాంఘ్రి

తే. భక్తియుక్తుఁడు విదిత సద్భాగవతుఁడు, దివిరి హరిపాదసేవా విధి ప్రయుక్త
దేవదర్శనుఁ డగు నట్టి దివ్యయోగి, నారదుం డెట్లు గొనియాడె శౌరికథలు? 385

క. నాకిపు డెఱిఁగింపుము సుశ్లోకుని చరితామృతంబు శ్రోత్రాంజలులం
బైకొని జుఱ్ఱియుఁ దనివిం, గైకొనకున్నది మనంబు గరుణోపేతా! 386

క. అని యడిగిన విదురునిఁ గనుఁ, గొని మైత్రేయుండు పలికె గొనకొని ధ్రువుఁడున్
వనమునకుఁ జనిన నాతని, తనయుం డగు నుత్కలుండు దళితాఘుండై. 387

* మునీంద్రా! నారదమహర్షి ప్రచేతసుల యజ్ఞంలో ధ్రువచరిత్రాన్ని ఎంతో కుతూహలంతో గానం చేశాడు అని చెప్పావు. ఎవ రా ప్రచేతసులు? వారు ఎవ్వరి పుత్రులు? ఏ వంశంలో పుట్టారు? వారు ఎక్కడ యజ్ఞం చేశారు? స్వధర్మ శీలురైన ప్రచేతసులు యజ్ఞ పురుషుడైన శ్రీహరిని ఏ విధంగా అర్చించారు? శ్రీమన్నారాయణ పాదారవిందాలను భక్తితో భజించేవాడూ, ప్రసిద్ధ భాగవతోత్తముడూ, శ్రీహరిని సేవించే విధానం తెలిసినవాడూ, దివ్యదర్శనుడూ, దేవఋషి అయిన నారదుడు ప్రచేతసులకు చెప్పిన విష్ణు కథలను నాకు వినిపించు. ఆ సుశ్లోకుని కథామృతం చెవులు అనే దోసిళ్ళతో ఎంత త్రాగినప్పటికీ నాకు తృప్తి కలగటం లేదు.

సీ. చతురుఁ డాజన్మ ప్రశాంతుండు నిస్సంగుఁడును సమదర్శనుండును ఘనుండు
నై యాత్మయందు లోకావళి, లోకంబు లందు నాత్మను జూచు చనఘమైన
యనుపమయోగక్రియా పావకాదగ్ధ కర్మ మలాశయ కలనఁ బేర్చి
జడుని కైవడి జీఁకుచందంబునను మూకు పగిది నున్మత్తుని భంగిఁ జెవిటి

తే. వడువునను గానఁబడుచు సర్వజ్ఞుఁడై ప్ర, శాంతకీల హుతాశను సరణిఁ బొల్చి
సతత శాంతంబు నంచిత జ్ఞానమయము, నైన బ్రహ్మస్వరూపంబు నాత్మఁ దలఁచి 388

క. తనకంటె నితర మొక టెఱుఁ, గని కతమున సార్వభౌమకశ్రీఁ బొందన్
మనమునఁ గోరక యుండుటఁ, గని కులవృద్ధులును మంత్రిగణములు నంతన్. 389

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* అప్పుడు మైత్రేయ మహర్షి విదురుణ్ణి చూచి యిలా అన్నాడు. ధ్రువుడు తపోవనానికి వెళ్ళాడు కదా! ధ్రువుని పెద్ద కొడుకైన ఉత్కలుడు నిష్కళంకుడు. పుట్టుకతోనే శాంతమూర్తి. నిస్సంగుడు. సమదర్శనుడు. తనలో లోకాలనూ, లోకాలలో తననూ చూస్తూ యోగాభ్యాసం అనే అగ్నిలో కర్మవాసనలను దహింపజేశాడు. మందబుద్ధివలె, గ్రుడ్డివానివలె, మూగవలె, వెర్రివానివలె, చెవిటివానివలె ప్రవర్తించాడు. అతడు సర్వజ్ఞుడు కావటంచేత మంటలు చల్లారి నివురు గప్పిన నిప్పువలె ఉండేవాడు. శాంతమూ, జ్ఞానమయమూ అయిన బ్రహ్మ స్వరూపాన్ని మనస్సులో భావిస్తూ తనకంటే ఇతర పదార్థాన్ని ఎరుగని కారణంచేత అతడు సార్వభౌమ పదాన్ని ఆశింపలేదు. కులంలోని పెద్దలు, మంత్రులు అది గమనించారు.

వ. అతని నున్మత్తునిం గాఁ దెలిసి తదనుజుండైన వత్సరునికిఁ బట్టంబు గట్టి; రా వత్సరునికి సర్వర్థి యను భార్యయందుఁ బుష్పార్ణుండును జంద్రకేతుండును నిషుండును నూర్జుండును వసువును జయుండును నన నార్వురు తనయులు గలిగి; రందుఁ బుష్పార్ణుండను వానికిఁ బ్రభయు దోషయు ననునిద్దఱు భార్యలై; రందుఁ బ్రభ యనుదానికిం బ్రాతర్మధ్యందిన సాయంబు లను సుతత్రయంబును దోషయను దానికిఁ బ్రదోషనిశీథ వ్యుష్ట లనువారు ముగ్గురును బుట్టి; రందు వ్యుష్టుం డను వానికిఁ బుష్కరిణి యను పత్నియందు సర్వతేజుండను సుతుండు వుట్టె; వానికి నాకూతి యను మహిషివలనఁ జక్షుస్సంజ్ఞుండయిన మనువు జనియించె; వానికి నడ్వల యను బార్యయందుఁ బురువును, గుత్సుండును, ద్రితుండును, ద్యుమ్నుండును, సత్యవంతుండును, ఋతుండును, వ్రతుండును, నగ్నిష్టోముండును, నతిరాత్రుండును, ప్రద్యుమ్నుండును, శిబియును, నుల్కుకుండును నను పన్నిద్దఱు తనయులు గలిగి, రందు నుల్కుకునికిఁ బుష్కరిణియను దానివలన నంగుండును, సుమనసుండును, ఖ్యాతియుఁ, గ్రతువును, నంగిరసుండును, గయుండును నను నార్వురు కొడుకులు పుట్టి; రందు నంగునికి సునీథ యనుధర్మపత్నివలన వేనుం డను పుత్రుం డుదయించిన. 390

* వారు ఉత్కలుణ్ణి పిచ్చివానిగా భావించి అతని తమ్ముడైన వత్సరునకు పట్టం కట్టారు. ఆ వత్సరునకు "సర్వర్థి" అనే భార్యవలన పుష్పార్ణుడు, చంద్రకేతుడు, ఇషుడు, ఊర్జుడు, వసువు, జయుడు అనే ఆరుగురు కొడుకులు కలిగారు. వారిలో పుష్పార్ణునకు ప్రభ, దోష అనే వారు ఇద్దరు భార్య లయ్యారు. అందులో ప్రభకు ప్రాతర్మధ్యందిన సాయములు అను ముగ్గురు కొడుకులు జన్మించారు. దోషకు ప్రదోషుడు, నిశీథుడు, వ్యుష్టుడు అను ముగ్గురు కొడుకులు పుట్టారు. అందులో వ్యుష్టుడనే వానికి పుష్కరిణి అనే భార్య వల్ల సర్వతేజుడు అనే కొడుకు పుట్టాడు.

ఆ సర్వతేజునకు "ఆకూతి" అనే ఆమె భార్య అయింది. ఆ దంపతులకు "చక్షుస్సు" అను పేరుగల మనువు జన్మించాడు. చక్షుస్సునకు "నడ్వల" అనే భార్యయందు పురువు, కుత్సుడు, త్రితుడు, ద్యుమ్నుడు, సత్యవంతుడు, ఋతుడు, వ్రతుడు, అగ్నిష్టోముడు, అతిరాత్రుడు, సుద్యుమ్నుడు, శిబి, ఉల్కుకుడు అనే పన్నెండు మంది పుత్రులు కల్గారు. వారిలో ఉల్కుకునికి పుష్కరిణి అనే భార్యవల్ల అంగుడు, సుమనసుడు, ఖ్యాతి, క్రతువు, అంగిరసుడు, గయుడు అనే ఆరుగురు కొడుకులు ఆవిర్భవించారు. అందులో అంగునికి "సునీథ" అనే భార్యవల్ల వేనుడు అనే కొడుకు ఉదయించాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

మ. క్షితినాథోత్తముఁ డాత్మనందనుని దుశ్శీలంబు వీక్షించి దుః
ఖితుఁడై యొంటిగఁ దత్పురిన్ వెడలి యేగెన్ వేగ నెందేని త
ద్గతి వీక్షించి మునీశ్వరుల్ గుపితులై దంభోళిసంకాశ వా
క్యతతిం జావ శపింప వాఁ డపుడు వీఁకం గూలె, న మ్మేదినిన్. 391

* అంగ రాజేంద్రుడు తన కొడుకైన వేనుని చెడు స్వభావాన్ని చూచి దుఃఖించి ఒంటరిగా పురము వెడలి వెళ్ళి పోయాడు. రాజు వెళ్ళిపోయిన సంగతి విని మునీశ్వరులు వేనునిపై కోపించి వజ్రసన్నిభాలైన వాక్కులతో వానిని శపించారు. వేనుడు వెంటనే నేల కూలాడు.

సీ. కైకొని యపుడు లోకం బరాజకమైనఁ బ్రజలు దస్కరపీడఁ బల్లటిల్లఁ
గనుఁగొని దుఃఖించి మునులు గతాసుఁడై పడిన వేనుని వలపలి భుజంబు
నర్థి మథింప నారాయణాంశంబున నాదిరాజన నొప్పునట్టి పృథుఁడు
జనియించె ననవుడు విని విదురుఁడు మునిఁ గనుఁగొని పలికె నో యనఘచరిత!

తే. సాధువు సుశీలనిధియును సజ్జనుండు, నలఘు బ్రహ్మణ్యుఁడును నైనయట్టి యంగ
ధరణివిభునకు దుష్టసంతాన మెట్లు, గలిగె? న య్యంగపతి యేమి కారణమున. 392

వ. విమనస్కుం డగుచుఁ బురంబు విడిచె? ధర్మకోవిదులైన మునులు దండవ్రతధరుండును, రాజును నగు వేనునియందు నే పాపంబు నిరూపించి బ్రహ్మదండం బొనర్చి రదియునుంగాక లోకంబున రాజులు లోకపాల తేజోధరులుఁ, బ్రజాపాలనాసక్తులుఁ గావునఁ గల్మషంబు గలిగినం బ్రజలచేత నవజ్ఞార్హులై యుందురు గావున నా వేనుని చరిత్రంబు శ్రద్ధాగరిష్ఠుండు భక్తుండునైన నాకుం బరాపరవిదగ్రేసరుండ వయిన నీ వెఱింగింప నర్హుండ వనిన మైత్రేయుం డతని కిట్లనియె. 393

* అప్పుడు లోకం రాజులేనిది అయింది. ప్రజలు దొంగల బాధతో తల్లడిల్లి పోయారు. అది చూచి మునులు విచారించినవారై మరణించిన వేనుని కుడిభుజాన్ని మథించారు. వేనుడి కుడి భుజం నుండి నారాయణాంశతో మొదటి చక్రవర్తియైన పృథుడు జన్మించాడు.

అని మైత్రేయ మహర్షి చెప్పగా విని విదురుడు ఇలా ప్రశ్నించాడు.

మహాత్మా! సజ్జనుడు, సుశీలుడు, బ్రహ్మణ్యుడు అయిన అంగభూపతికి చెడ్డ సంతానం ఎందుకు కలిగింది? అంగరాజు ఏ కారణం చేత వ్యాకుల హృదయంలో పట్టణాన్ని పరిత్యజించి వెళ్ళాడు? ధర్మజ్ఞులయిన మునులు చండశాసనుడూ, రాజూ అయిన వేనుని యందు ఏ పాపాన్ని గమనించి బ్రహ్మదండం ప్రయోగించారు? రాజులు దిక్పాలకుల తేజస్సుతో జన్మిస్తారు కదా! ప్రజలను రక్షించే రాజులు ఏదైన తప్పు చేసినప్పటికీ వారిని అవమానించటం ప్రజలకు తగదుకదా! కాబట్టి ఆ వేనుని కథను శ్రద్ధావంతుడనూ, భక్తుడనూ అయిన నాకు వివరించి చెప్పు. నీవు ఇహపరాలు తెలిసిన వారిలో మేటివికదా! అని అడిగిన విదురునితో మైత్రేయమహర్షి ఇట్లా అన్నాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

-: అంగపుత్రుండగు వేనుని చరిత్ర :-

సీ. అనఘాత్మ! రాజర్షి యైనట్టి య య్యంగ మేదినీ విభుఁ డశ్వమేధమఖము
గావింప ఋత్విజ్నికాయంబు చేత నా హూత మయ్యును సురవ్రాత మందు
నాత్మ హవిర్భాగ మంద రాకుండిన నప్పుడు ఋత్విక్కు లద్భుతంబు
నందుచు యజమానుఁడైన య య్యంగ మహీవరుఁ జూచి రాజేంద్ర; యిట్లు

తే. త్రిదశు లిదె పిల్వఁబడియును దివిరి యాత్మ, భాగములఁ బొంద రారైరి భవ్యచరిత!
యేమిహేతువొ యిది మాకు నెఱుఁగఁబడదు;, కనఁగ హోమంబు దుష్టంబు గాదు మఱియు.394

వ. శ్రద్ధాయుక్తులై ధృత వ్రతులైన యీ బ్రహ్మవాదులచేత సంప్రయుక్తంబులైన యీ ఛందస్సులు వీర్యవంతంబు లయియున్నవి; యిందు దేవతాపరాధం బణుమాత్రం బైన నెఱుంగ; మిట్టిచోటం గర్మసాక్షు లయిన దేవతలు స్వకీయ భాగంబు లంగీకరింపకుండుటకుఁ గతం బెయ్యదియో యనిన నయ్యంగుండు దుఃఖితస్వాంతుండై తన్నిమిత్తంబు సదస్యుల నడుగం దలంచి వారల యనుమతిం బడసి మౌనంబు మాని యిట్లనియె. 395

* ఒకసారి రాజర్షి అయిన అంగభూపతి అశ్వమేధ యజ్ఞం చేస్తున్నాడు. ఋత్విజులు ఆహ్వానించి నప్పటికీ దేవతలు హవిర్భాగాలను అందుకోటానికి రాలేదు. అప్పుడు ఋత్విక్కులు ఆశ్చర్యపడుతూ యజమానుడైన అంగభూపాలుణ్ణి చూచి "మహారాజా! ఆహ్వానించి నప్పటికీ హవిర్భాగాలను అందుకోటానికి దేవతలు రాలేదు. కారణం మాకు తెలియడం లేదు. హోమవిధానంలో ఏ దోషమూ లేదు. బ్రహ్మవేత్తలు శ్రద్ధతో, దృఢనియమాలతో సారవంతాలైన మంత్రాలను పఠించారు. దేవతలకు ఏ మాత్రమూ అపరాధం జరగలేదు. అయినప్పటికీ కర్మసాక్షులయిన దేవతలు తమతమ భాగాలను గ్రహింపకుండా ఉండటానికి కారణం ఏమిటో మాకు తెలియడం లేదు" అని అన్నారు.

అప్పుడు అంగుడు మనస్సులో దుఃఖిస్తూ కారణం సదస్యులను అడిగి తెలుసుకొనగోరి వారి ఆజ్ఞను పొంది, మౌనమును విడిచిపెట్టి యిలా అన్నాడు.

ఆ. అనఘ చరితులార! యాహూతు లయ్యు సు, పర్వగణము లాత్మభాగములను
స్వీకరింప; రేను జేసిన యపరాధ, మెట్టి దనిన వార లిట్టు లనిరి. 396

* పుణ్యచరిత్రులారా! పిలిచినప్పటికీ దేవతలు వచ్చి తమ హవిర్భాగాలను స్వీకరింప లేదు. నేను చేసిన అపరాధం ఏమిటి?

అప్పుడు సదస్యులు ఇలా అన్నారు.

క. నరనాథ! యిదియు నిప్పుడు, వొరసిన దుష్కృతము గాదు పూర్వభవమునం
బరఁగిన దురితం బిది యా, దరమున నెఱిఁగింతు మింత ధన్యచరిత్రా! 397

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

రాజా! ఇది ఈ జన్మలో ఇప్పుడు చేసిన పాపం కాదు. ఇది పూర్వజన్మలో చేసిన పాపం. దానిని తెలియజేస్తాము. విను.

క. నీ వింతవాఁడ వయ్యును, భూవర! సంతానలాభమును బొందమి నా
దేవతలు యాగభాగము లీ వేళ భుజింప రైరి యిందుకు నీవున్. 398

తే. పుత్రకామేష్టిఁ గావించి పుత్రుఁ బడయు, మట్లొనర్చిన దేవత లాత్మభాగ
మర్థి నంగీకరింతు; ర య్యజ్ఞ పురుషు, హరి భజించిన సకలకార్యములుఁ గలుగు. 399

* నీవు గొప్పవాడవే అయినప్పటికీ నీకు సంతానం లేదు. అందుచేత దేవతలు హవిర్భాగాలను భుజించటానికి రాలేదు. కాబట్టి నీవు పుత్రకామేష్టిని చేసి పుత్రుణ్ణి పొందాలి. అలా చేస్తే దేవతలు సంతోషపూర్వకంగా తమ భాగాలను గ్రహిస్తారు. యజ్ఞపురుషుడైన శ్రీహరిని సేవించి నట్లయితే సకల కార్యాలూ చక్కగా నెరవేరుతాయి.

వ. అనిన నాతండు సంతానార్థంబు శిపివిష్ట దేవతాకం బయిన పురోడాశంబుచే హోమంబు గావించినం దదీయ హోమకుండంబు నందు హేమమాల్యాంబరాభరణుం డయిన పురుషుండు హిరణ్మయ పాత్రంబున సిద్ధపాయసంబు గొనుచు నుదయించిన నప్పుడు విప్రానుమతంబున నా రాజు దత్పాయసంబు నంజలిచే గ్రహించి సంతోషయుక్తుం డగుచు భార్య కొసంగె నంత. 400

* అప్పుడు అంగభూపతి సంతానం కోసం శిపివిష్ట దేవతాకం అయిన పురోడాశంతో హోమం చేశాడు. ఆ హోమ కుండం నుంచి బంగారు హారాలూ, పట్టువలువలూ ధరించిన ఒక పురుషుడు పాయసంతో నిండిన పసిడి పాత్రను చేత పట్టుకొని ఉదయించాడు. అప్పుడు బ్రాహ్మణుల ఆజ్ఞచేత ఆ రాజు ఆ పాయస పాత్రాన్ని దోసిలితో అందుకొని సంతోషంతో భార్యకు ఇచ్చాడు.

చ. కమలదళాక్షి పాయసము గౌతుక మొప్ప భుజించి భర్తృ సం
గమమునఁజేసి తత్క్షణము గర్భముఁ దాల్చి కుమారుఁ గాంచె న
క్కొమరుఁడు నంత మాతృజనకుం డగు మృత్యువుఁ బోలి తా నధ
ర్మమునఁ జరించుచుండె గుణమండన! వేనుఁ డనంగ నిచ్చలున్. 401

* అంగరాజు భార్య సునీథ పాయసాన్ని ఆనందంతో ఆరగించింది. పతి సంయోగం వల్ల ఆమె వెంటనే గర్భం ధరించి కుమారుణ్ణి కన్నది. ఆ కుమారుని పేరు వేనుడు. ఆ వేనుడు తన తల్లితండ్రియైన మృత్యుదేవతకు సరిపోలి ఆధర్మ మార్గంలో సంచరింపసాగాడు.

చ. ఎనయఁగ బాల్యమందుఁ దన యీడు కుమారులఁ గ్రీడఁబోలె నె
మ్మనమున భీతి లేక కృపమాలి పశుప్రకరంబు నొంచు పో
ల్కిని నరికట్టి చంపుచును గిల్బిషలుబ్ధక వృత్తిమై శరా
సన శరముల్ ధరించి మృగజాతి నసాధు గతిన్ వధించుచున్. 402

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* వేనుడు చిన్నతనంలో ఆటలాడుతూ తన ఈడు పిల్లలను ఈడ్చుకొని వచ్చి జాలి లేకుండా పశువులను చంపి నట్లు చంపేవాడు. అదే అతనికి ఒక ఆట అయింది. క్రూర కిరాతుని వలె ధనుర్బాణాలు ధరించి సాధు మృగాలను వధించేవాడు. వేనుని తల్లి సునీథ మృత్యువుకూతురు. మనుమడైన వేనునికి తాతగారి గుణాలు వచ్చాయి.

వ. ఇట్లు మాతామహ దోషంబునం బాపవర్తనుండై చరియించు కొడుకుం జూచి యంగుండు వివిధ శాసనంబుల దండించియు నతని దుశ్చేష్టితంబులు మానుపం జాలక దుఃఖితాత్ముండై మనంబున.403

* తాతగారి దోషంవల్ల పాపమార్గంలో సంచరించుతున్న కొడుకును అంగరాజు పెక్కు విధాలుగా దండించాడు. అయినా అతని చెడుచేతలను మాన్పలేక దుఃఖిస్తూ యిలా అనుకున్నాడు.

క. అనయము నిట్టి కుపుత్రునిఁ, గని పరితాపంబుఁ బొందుకంటెను ధరలో
ననపత్యం డగు టొప్పును, వనజాక్షు భజించునట్టి వాఁ డగువాఁడున్. 404

* ఇటువంటి చెడ్డ కొడుకును కని దుఃఖించడంకంటే సంతానం లేకుండా ఉండడమే ఎంతో మేలు. అప్పుడు భక్తితో భగవంతుణ్ణి భజించటానికైనా వీలు కలుగుతుంది.

వ. అని వెండియు నిట్లనియె. 405

సీ. జనులకు దుష్పుత్రకునిచేత నపకీర్తి యు నధర్మమును సర్వజనవిరోధ
మును మనోవ్యథయును ననయంబుఁ బ్రాప్తించు నట్టి కుపుత్రమోహంబు విడువఁ
జాలక బహుమాన సంగతిఁ గను నెవ్వఁ డతని గేహంబు దుఃఖాలయంబు
నగునని మఱియు నిట్లను మనుజుండు శోక స్థాన మగు పుత్త్రుకతనఁ జేసి

తే. యనుపమక్లేశ భాజనం బయిన గృహము, విడుచుఁ గావున నిట్టి వివేకహీనుఁ
డగు కుపుత్త్రు సుపుత్త్రుఁగా నాత్మఁ దలఁతు, ననుచు నా రాజు బహుదుఃఖితాత్ముఁ డగుచు. 406

* చెడ్డ కొడుకువల్ల జనులకు అపకీర్తి, అధర్మం, అందరితో విరోధం, మనోవ్యథ కలుగుతాయి. అటువంటి పుత్రునిపై వ్యామోహం విడువలేని వాని యిల్లు దుఃఖానికి నెల వవుతుంది అని మళ్లీ యిలా అనుకున్నాడు. శోకం కలిగించే పుత్రుని వల్ల అనేక కష్టాలు సంభవిస్తాయి. అప్పుడు కన్నతండ్రి గృహాన్ని కూడా విడిచిపెట్టి వెళ్ళి పోతాడు. అందుచేత జ్ఞానహీనుడైన చెడ్డ కొడుకునే మంచి కొడుకుగా భావిస్తున్నాను అని ఆ రాజు మిక్కిలిగా దుఃఖించాడు.

క. తగు సుమహైశ్వర్యోదయ, మగు గృహమును బ్రజల నిద్ర నందిన భార్యన్
దిగవిడిచి యెక్క డేనియు, జగతీశుఁడు సనె నిశీథ సమయమునందున్. 407

* ఇలా విచారించి ఒకనాడు గొప్ప ఐశ్వర్యంతో కూడిన గృహాన్ని, ప్రజలనూ, నిద్రలో ఉన్నభార్యను విడిచి పెట్టి అంగరాజు అర్ధ రాత్రి ఒక్కడే ఎక్కడికో వెళ్లిపోయాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. అంతఁ దద్వృత్తాంతం బంతయు సుహృద్బాంధవ పురోహితామాత్య ప్రభృతు లయిన ప్రజ లెఱింగి దుఃఖించుచున్న సమయంబున భూమియం దెల్లయెడలఁ దదన్వేషణం బాచరించి గూఢుం డయిన పరమ పురుషునిం గానలేని కుయోగి చందంబున నా రాజుం బొడగానలేక విఫలోద్యోగులయి మగిడి పురంబునకు వచ్చిరి. తదనంతరంబ. 408

* అంగుడు రాజ్యాన్ని విడిచివెళ్ళిన సంగతి మిత్రులు, చుట్టాలు, పురోహితులు, మంత్రులు మొదలయినవారు తెలుసుకొని దుఃఖించారు. నేల నలుమూలలా వెదికారు. నిగూఢుడు అయిన భగవంతుని చూడలేని కుయోగులవలె ఆ రాజును కనుగొన లేక తమ ప్రయత్నాలు వ్యర్థం కాగా తమ పట్టణానికి తిరిగి వచ్చారు.

సీ. సమధిక బ్రహ్మనిష్ఠాతిగరిష్ఠులౌ భృగ్వాది మౌనీంద్ర బృంద మపుడు
లోకావనైకావలోకనోత్సుక మౌట జనులు స్వరక్షక జనవిభుండు
లేమిఁ బశుప్రాయులై మెలంగుటఁగని యంత వేనుని మాత యగు సునీథ
యనుమతి నఖిల ప్రజావళి కప్రియుండైన న వ్వేనుఁ బట్టాభిషిక్తుఁ

తే. జేసి; రంతట మహితోగ్రశాసనుఁ డగు, వేనుఁ బట్టంబు గట్టుట విని సమస్త
తస్కరులు సర్పభీతిచేఁ దలఁగు మూష, కముల కైవడి నడఁగిరి గహనములను. 409

* ఆ తరువాత బ్రహ్మనిష్ఠాగరిష్ఠులైన భృగువు మొదలయిన మునీంద్రులు రక్షకుడైన రాజు లేకపోవడంచేత పశువులవలె ప్రవర్తిస్తున్న ప్రజలను చూచి, లోకక్షేమం కోరినవారై వేనుని తల్లి అయిన సునీథ అనుజ్ఞ పొంది ప్రజల కెవ్వరికీ యిష్టుడు కాకపోయినప్పటికీ వేనుడికి పట్టం కట్టారు. చండశాసనుడైన వేనుడు రాజగుట విని పాములకు భయపడి తొలగిపోవు ఎలుకలవలె దొంగలు అడవులలో దాగుకున్నారు.

వ. అంత నతండు. 410

చ. పరుపడి నష్ట లోకపరిపాలక ముఖ్య విభూతియుక్తుఁడై
పరఁగి నృపాసనంబున విభాసితుఁడౌట స్వభావసిద్ధమై
వఱలు మహావలేపమున వారక సంతత మాననీయ స
త్పురుషుల నెల్ల నెందుఁ బరిభూతులఁ జేయుచునుండె నిచ్చలున్. 411

* అప్పుడు అష్టదిక్పాలకుల సంపదను ధిక్కరించే ఐశ్వర్యమును పొంది, సింహాసన మెక్కినా వేనరాజు స్వభావ సిద్ధమైన గర్వాతిశయంతో పూజ్యులైన సజ్జనుల ననుదినమూ అవమానింపసాగాడు.

చ. మఱియు నతండు భూగగనమార్గములం దొకవేళ నొక్కఁ డే
యరదము నెక్కి క్రుమ్మరు నిరంకుశవృత్తిఁ జరించు మత్త సిం
ధురవిభు పోల్కి సత్పురుషదూషిత వర్తన నొప్పుచున్ నిరం
తర సుజనాపరాధకృతి తత్పర మానసుఁడై క్రమంబునన్. 412

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఒక్కొకసారి ఒక్కడే రథమెక్కి భూమిమీదా, ఆకాశం మీదా తిరిగేవాడూ. మదించిన గజరాజువలె నిరంకుశంగా సంచరించేవాడు. పెద్దలైనవారు తన ప్రవర్తనను దూషిస్తుండగా ఎల్లప్పుడూ సజ్జనులకు అపకారం చేసేవాడు.

క. దివ్యులు వెఱఁగందఁగఁ బృ, థ్వీవ్యోమము లగల భేరి వ్రేయించె "న య
ష్టవ్య మదాతవ్య మహో, తవ్యం విప్రాయ" యనుచు దాత్త ధ్వనులన్. 413

* బ్రాహ్మణులారా! "యజ్ఞాలు చేయవద్దు", "దానాలు ఈయవద్దు", అగ్నిలో వేల్చవద్దు"- అని భూమీ, ఆకాశమూ, బ్రద్దలయ్యే టట్లు చాటింపు వేయించాడు. ఆ చాటింపు విని దేవతలు భయపడ్డారు.

క. అని యిట్టుల భేరీరవ, మునఁ జేసి సమస్త ధర్మములు వారింపన్
మును లవినీతుండగు వేనుని దుశ్చరితంబు జనమనోభయ మగుటన్. 414

తే. కని కృపాయత్తు లగుచు నిట్లనిరి యిట్టి రాజచోర భయంబు లీ భూజనులను
బలసి యిరువంకలను బాధపఱుపఁ జొచ్చె, దారువందుల వహ్ని చందనమునఁ బెలుచ. 415

* ఇలా చాటింపు వేయించి సమస్త ధర్మాలను అడ్డగిస్తున్న వేనుని చెడునడవడి ప్రజలను భయం కలిగించింది. అది చూచి మునులు దయామయులై తమలో ఇలా అనుకున్నారు. కట్టెకు రెండు ప్రక్కలనూ అగ్ని అంటుకున్నట్లు రాజ భయమూ, చోరభయమూ రెండు వైపులా ప్రజలను పీడిస్తున్నాయి.

చ. అరయ నరాజకంబగు మహాభయముం దొలఁగింపఁగోరి యి
ట్లెఱుఁగక యీ యనర్హుని మహీపతిఁ జేసినయట్టి దోషముం
బరువడిఁ జెందె దుగ్ధరస పానమునం బరివృద్ధి నొందు న
య్యురగ భయంబు పోషకుని నొందినరీతి ననర్థహేతువై. 416

* రాజు లేకపోవటం వలన కలిగిన భయాన్ని తొలగించడం కోసం, అనర్హు డయిన వేనుణ్ణి ఆలోచించకుండా రాజును చేసిన దోషం దేశాన్ని కట్టికుడుపుతున్నది. పాముకు పాలు పోసి పెంచితే ఆ పాము పాలు పోసిన వానిని కరచి చంపకుండా ఊరకుంటుందా?

వ. అదియునుం గాక 417

క. మునుకొని సునీథ గర్భం, బున జనియించియు స్వభావమున దుర్జనుఁడై
యెనయఁ బ్రజాపాలనమున, కును బాల్పడి ప్రజల మన్ని గొనఁ జొచ్చెఁగదే. 418

* పరమ సాధ్వియైన సునీథ కడుపున పుట్టినప్పటికీ, వీడు స్వభావంచేత దుష్టుడు. కాబట్టి తన్ను రాజును చేసిన ప్రజలను పాలించడం మాని హింసిస్తున్నాడు.

వ. అదిగాక యీ వేనుండు పూర్వంబున జ్ఞాన సంపన్నులఁమైన మనచేత రాజుగాఁ జేయంబడియెఁ, గావున నిట్టివాని మన మందఱమును గూడి ప్రార్థింతము; లోకరక్షణార్థం బగుటఁ దద్దోషంబు మనల

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

స్పృశింపదు; సమీచీ నోక్తులంజేసి వీని ననునయింప వాని గ్రహింపకుండెనేని మున్న లోకధిక్కారాగ్ని సందగ్ధుండగు వీని మన తేజోమహాగ్ని చేత భస్మీభూతుం జేయుద మని యాలోచించి గూఢమన్యు లగుచు వేనునిం గదియం జని యతని కిట్లనిరి. 419

* ఈ వేనుణ్ణి పూర్వం జ్ఞానవంతులై పెద్దలు రాజును చేశారు. కాబట్టి ఇతణ్ణి మన మందరమూ కలిసి వేడుకుందాము. లోకరక్షణ కోసం ప్రార్థించటంలో తప్పులేదు. ఒక వేళ ఉన్నా ఆ దోషం మనలను అంటదు. మంచి మాటలతో వీనిని బతిమాలుకుందాము. మన మాటలను పెడ చెవిని బెట్టినట్లయితే మన తేజోగ్ని జ్వాలల చేత ఇతణ్ణి బూడిద చేద్దాం. వీడు ఇంతకుముందే లోక ధిక్కారం అనే అగ్నిలో కాలిపోయినవాడే కదా! అని ఆలోచించి కోపాన్ని దిగమింగుకొని మునులు వేనుని సమీపించి యిలా అన్నారు.

క. నరపాలక! నీ కాయువు, సిరియును బలమును యశంబుఁ జేకుఱు, వృద్ధిం
బొరయుదుగా కనుచు మనో, హరముగ నాశీర్వదించి యతివినయమునన్. 420

* రాజా! నీకు ఆయుస్సూ, ఐశ్వర్యమూ, బలమూ, కీర్తి చేకూరు గాక! నీకు జయమగుగాక!'' అని మనస్సునకు ఆనందం కలుగునట్లుగా దీవించి మిక్కిలి వినయంతో మళ్లీ ఇలా అన్నారు.

వ. ఇట్లనిరి! నరేంద్రా! యే మొక్కటి విన్నవించెద! మవధరింపుము; పురుషులకు వాఙ్మనఃకాయ వృత్తుల వలన నాచరించు ధర్మంబు సమస్త లోకంబులను విశోకంబులం జేయు; నసంగు లయినవారికి మోక్షంబు నిచ్చు, నట్టి ధర్మంబు ప్రజలకు క్షేమకారణంబు గావున నీయందుఁ జెడకుండుంగాక యని పలికి మఱియు ధర్మంబు నాశంబు నొందిన నైశ్వర్యంబుచే రాజు విడువంబడు నని చెప్పి వెండియు నిట్లనిరి; దుష్టచిత్తులగు సమాత్యుల వలనను దస్కరుల వలనను బ్రజలు నాశంబు నొందకుండ రక్షించుచు యథాన్యాయంబుగ వారలచేఁ గరంబు గొనుచునుండు మహీపతి యిహపర సౌఖ్యంబుల నందు; నదియునుం గాక యెవ్వని రాష్ట్రంబున నే పురంబున యజ్ఞేశ్వరుండయిన పురుషోత్తముండు నిజవర్ణాశ్రమోచితం బయిన ధర్మంబు గల వారిచేత యజింపంబడు, నట్టి నిజశాసనవర్తియగు రాజువలన సర్వభూతభావనుండును, మహాభాగుండును, భగవంతుండును నగు సర్వేశ్వరుండు సంతోషించిన రాష్ట్రాధిపతికి సర్వసౌఖ్యంబులుఁ బ్రాపించు; లోకపాలకు లగువారు సర్వేశ్వరుని కొఱకు బలిప్రదానంబులు సేయుదురు; సమస్తలోక దేవతా యజ్ఞాది సంగ్రహుండును, వేదమయుండును ద్రవ్యమయుండును, దపోమయుండును నగు నారాయణుని విచిత్రంబులైన యజ్ఞంబులచేత యజనంబు నేసిన నీకు నభయంబగు; మోక్షంబునుం గలుగు కావున నీ రాజ్యంబున ముఖంబులు సేయుమని యాజ్ఞాపింపుము. నీ దేశంబునం జేయంబడిన యజ్ఞంబులచేత హరికళా యుక్తంబులగు దేవగణంబులు స్విష్టంబులై, తుష్టంబు లగుచు భవదీయవాంఛితార్థంబుల నిత్తురు; కావున దేవతాతిరస్కారంబు నీకు యుక్తంబు గాదు; వేదచోదితంబులగు ధర్మంబులం దాసక్తుండవు గమ్మనిన వేనుం డిట్లనియె. 421

* రాజా! మా విన్నపాన్ని శ్రద్ధగా విను. పురుషులు త్రికరణ శుద్ధిగా ఆచరించే ధర్మం లోకాల దుఃఖాన్ని తొలగిస్తుంది. నిష్కాము లైనవారికి మోక్షాన్ని ఇస్తుంది. అలాంటి ధర్మం ప్రజలకు మేలు కలిగిస్తుంది.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కాబట్టి అది నీ వల్ల చెడకుండా ఉండాలి. ధర్మం నశించినట్లయితే సంపదలు రాజును విడిచి పెడతాయి. దుష్టులైన మంత్రుల నుండీ, దొంగలనుండీ ప్రజలను రక్షిస్తూ న్యాయమైన పన్నుగైకొనే రాజు, ఈ లోకంలోనూ, పరలోకంలోనూ సుఖాలు పొందుతాడు. ఏ రాజు దేశంలో యజ్ఞేశ్వరుడైన విష్ణువు తమ తమ వర్ణాశ్రమాలకు తగిన ధర్మాలను నిర్వర్తించే ప్రజలచేత పూజింపబడతాడో ఆ రాజును చూచి సర్వేశ్వరుడు, సర్వాంతర్యామి, మహామహిమాన్వితుడు అయిన భగవంతుడు సంతోషిస్తాడు. సర్వేశ్వరుడైన భగవంతుడు సంతోషిస్తే రాజుకు సర్వసౌఖ్యాలు కలుగుతాయి. లోకపాలకులు సర్వేశ్వరునికి పూజలు సమర్పిస్తారు. కాబట్టి నీవు యజ్ఞాలలో సమస్తలోకాధినాథుడు, దేవాదిదేవుడు, యజ్ఞస్వరూపుడు, వేదమయుడు, సర్వవ్యాపి, తపోమయుడు అయిన నారాయణుని ఆరాధిస్తే శుభంతోపాటు నీకు మోక్షం సిద్ధిస్తుంది. కాబట్టి నీ రాజ్యంలో యజ్ఞాలు జరిపించు. యజ్ఞాలవలన హరి అంశ కలిగిన దేవతలు ప్రహృష్టులై సంతుష్టులై నీ కోర్కెలు నెరవేరుస్తారు. దేవతలను తిరస్కరించడం మంచిది కాదు. వేదచోదితాలైన ధర్మాలయందు ఆసక్తి చూపించు అని మునులు పలుకగా విని వేనుడు వారితో ఇలా అన్నాడు.

క. మునులారా! మీర లిప్పుడు, నను నీగతిఁ బడుచుఁదనమునం బలికితి; రై
నను నది యధర్మ; మందుల నెనయఁగ ధర్మమనఁ గలదె? యెచ్చట నైనన్. 422

* మునులారా! మూర్ఖత్వంలో మీరు ఈ విధంగా నాకు ఏమేమో బోధచేశారు. మీరు చెప్పిందంతా కేవలం అధర్మం. అసలు ధర్మమంటూ ఏదైనా ఎక్కడైనా ఉన్నదా?

వ. అదియునుంగాక. 423

చ. ఎనయఁగ జారకామిని నిజేశుని ముచ్చిలి జారపూరుషుం
దనపతిఁ గాఁ దలంచు గతిఁ దద్దయు మూఢమనస్కులై తన
ర్చిన నరపాలరూపము ధరించిన యీశ్వరు నన్నెఱుంగ క
న్యని భజియింప మీ రిహపరోన్నత సౌఖ్యము లంద రెన్నఁడున్. 424

* జారిణి అయిన స్త్రీ తన భర్తను మోసగించి జారపురుషుని తన భర్తగా భావిస్తుంది. అలాగే మీరు మూర్ఖత్వంతో రాజరూపం ధరించిన భగవంతుడనైన నన్ను తెలుసుకొనకుండా యితరుణ్ణి సేవిస్తున్నారు. ఇటువంటి మీకు ఇహపర సుఖాలు లభించనే లభించవు.

వ. అని మఱియు నిట్లనియె; యజ్ఞ పురుషుం డన నెవ్వం; డెవ్వనియందు మీకు భక్తి స్నేహంబు లుదయించె? భర్తృస్నేహవిదూరంబులై కుయోషిద్గణంబులు జారునందుం జేయు భక్తిచందంబునఁ బలికెద; రదియునుంగాక. 425

* యజ్ఞపురుషు డంటే ఎవడు? ఎవనిపై మీకు భక్తి, రక్తి కలిగాయి? మగని మీద మమత లేని దుష్టస్త్రీలు రంకుమగనిపై వలపు ఒలక బోస్తారు. అలాగే మీరు రాజునైన నన్ను విడిచి మరెవ్వని పైననో భక్తి ప్రకటిస్తున్నారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

క. హరి హర హిరణ్యగర్భ, స్వరధీశ్వర వహ్ని శమన జలధిపతి మరు
న్నర వాహన శశి భూ రవి, సురముఖ్యులు నృపశరీర సూచకు లగుటన్. 426

* త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులూ, దిక్పాలకులైన ఇంద్రుడు, అగ్ని, యముడు, వరుణుడు, వాయువు, కుబేరుడు, చంద్రుడు, భూమి, సూర్యుడు మొదలయిన దేవత లందరూ రాజు శరీరంలో నివసిస్తారు. కాబట్టి రాజే భగవంతుడు.

క. పరికించి నను భుజింపుఁడు, ధరణీశుఁడు సర్వదేవతామయుఁ డగు, మ
త్సర ముడుగుఁడు నాకంటెను, బురుషుఁడు మఱి యెవ్వఁ డగ్రపూజార్హుఁ డిలన్? 427

* బాగా ఆలోచించుకొనండి. రాజును సర్వదేవతా స్వరూపునిగా భావించండి. నన్ను సేవించండి. అసూయ విడిచి పెట్టండి. అగ్రపూజకు తగినవాడు నాకంటే లోకంలో మరెవ్వడూ లేడు.

వ. అది గాక మీరు నాయందు బలివిధానంబులు సేయుండని పాపకర్ముండు నసత్ప్రవర్తకుండు నష్ట మంగళుండు విపరీతజ్ఞానుండు నగు వేనుండు పండితమాని యగుచుం బలికి మునుల వచనంబులు నిరాకరించి యూరకున్న న మ్మునులు భగ్నమనోరథులై తమలో నిట్లని; రీ దారుణకర్ముం డయిన పాతకుండు హతుం డగుంగాక! వీఁడు జీవించెనేని వీని చేత నీ జగంబులు భస్మంబులు గాఁగల; విది నిశ్చయంబు; దుర్వృత్తుండగు వీఁడు మహారాజ సింహాసనంబున కర్హుండు గాఁడు; వీఁడు మున్నే సర్వేశ్వరు ననుగ్రహంబున నిట్టి విభూతి యుక్తుం డయ్యె నట్టి యజ్ఞపతియైన శ్రీకృష్ణుని నిందించుచున్నవాడు; గావున నిర్లజ్జుండైన హరిదూషకుని హననంబు సేయవలయునని మును లుద్యోగించి యాత్మప్రకాశితంబైన క్రోధంబునంజేసి హుంకారమాత్రంబున నా యీశ్వర నిందాహతుం డగు వేనునిం బొలియఁ జేసి రంత. 428

* కాబట్టి మీ పూజలూ, పురస్కారాలూ, బలులూ సమస్తమూ నాకే సమర్పించండి అని పాపాత్ముడు, దుర్మార్గుడు, అమంగళుడు, అజ్ఞాని అయిన వేనుడు విపరీతబుద్ధితో మునుల మాటలను నిరాకరించి పలికాడు. అప్పుడు మునులు తమ ప్రయత్నం వ్యర్థం కాగా పరస్పరం ఇలా అనుకున్నారు. భయంకర కృత్యాలకు పాల్పడుతున్న ఈ పాపాత్ముడు నశించిపోవాలి. వీడు బ్రతికి ఉన్నట్లయితే వీని వల్ల ఈ లోకాలన్నీ నశిస్తాయి. దురాచారుడైన వీడు గద్దె నెక్కటానికి అర్హుడు కాడు.

ఏ సర్వేశ్వరుని అనుగ్రహంవల్ల వీడు ఇటువంటి ఐశ్వర్యాన్ని పొందాడో ఆ యజ్ఞపతి అయిన శ్రియః పతినే వీడు నిందిస్తున్నాడు; కాబట్టి సిగ్గు మాలి శ్రీహరిని నిందించే వీనిని హతమార్చాలి అని మునులు తమలో పెల్లుబికిన కోపంతో హుంకరించారు. ఆ మహర్షులు హుంకారానికి భగవన్నిందకుడైన వేనుడి ప్రాణాలు ఎగిరిపోయాయి.

క. అరసి సునీథయు శోకా, తురయై తన సుతుఁడు దనువుఁ దొఱఁగిన దదనం
తరమునను యోగశక్తిం బరువడి నిజ తనయు తనువుఁ బరిపాలించెన్. 429

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* అప్పుడు సునీథ తన కొడుకు మరణానికి దుఃఖించింది. యోగశక్తిచేత అతని శరీరాన్ని చెడిపోకుండా కాపాడింది.

వ. అంత నొక్కనాఁడు. 430

సీ. మునివరేణ్యులు భక్తి దనర సరస్వతీ సలిలంబులను గృతస్నాను లగుచు
మునుకొని తత్తీరమున నగ్నిహోత్రముల్ విలసిల్ల నియతిఁ గావించి యచటఁ
దవిలి సత్పురుషకథా వినోదంబులు సలుపుచు నుండంగ సకలలోక
భయదంబు లగు మహోత్పాతముల్ దోఁచిన మసలి లోకంబు లమంగళములు

తే. వొరయకుండెడుఁగా కని బుద్ధిలోనఁ, దలఁచుచుండఁగఁ బెలుచ నుదగ్ర మగుచు
సర్వదిశలను బాంసువర్షంబు గురిసెఁ; దస్కరులు సర్వజనుల విత్తములు గొనిరి. 431

* ఇలా ఉండగా ఒకనాడు మునీంద్రులు భక్తితో సరస్వతీ నదీ జలాలలో స్నానం చేసి ఆ నదీ తీరాన యథావిధిగా అగ్ని కార్యాలు నిర్వర్తించుకొని ఎంతో ఆసక్తితో సత్పురుషుల కథలు చెప్పుకుంటూ వినోదిస్తున్నారు.

అప్పుడు సకల లోకాలకూ భయం కలిగించే గొప్ప అపశకునాలు గోచరించాయి. ఆ మహోత్పాతాలు చూచి మునీంద్రులు " లోకాలకు అశుభాలు కలుగకుండు గాక!" అని అనుకున్నారు. ఇలా అనుకుంటూ ఉండగానే ప్రచండంగా దుమారం చెలరేగింది. సర్వదిక్కులా ధూళి వర్షం కురిసింది. దొంగలు విజృంభించి ప్రజల సంపదలను దోచుకున్నారు.

వ. ఇట్టి లోకోపద్రవం బెఱింగి జననాథుం డుపరతుం డగుటం జేసి జనపదంబు లరాజకంబులై యన్యోన్య హింసల నొందుచుం దస్కర బాధితంబు లగుచు నుండుట యెఱింగియుఁ దన్నివారణం బునకు సమర్థు లయ్యును జోరాదిబాధలం గనుంగొనుచు మునులు వారింపక యుండిరి; మఱియు సమదర్శనుండును శాంతుండును మననశీలుండును నగు బ్రాహ్మణుండు దీనుల నుపేక్షించిన నతని తపంబు భిన్నభాండగతం బయిన క్షీరంబు చందంబున స్రవించుం గావున నంగ వసుధాధీశ వంశోద్భవులు హరిపదాశ్రయు లగుటం జేసియు వీరల వంశంబు విచ్ఛిత్తి నొందింప ననర్హంబు గాన స్థాపనీయం బని నిశ్చయించి మృతుండైన వేనుని కళేబరంబు డగ్గఱ వచ్చి తదూరుమథనంబు గావింప నందు. 432

* ఈ విధంగా లోకానికి ఉపద్రవం కలగటం మునులు గ్రహించారు. రాజు లేకపోవటం మూలాన దేశమంతా అరాజకమై ఒకరి నొకరు హింసించు కోవడం, దోపిళ్లు ఎక్కువ కావటం జరిగిందని వారు తెలుసుకున్నారు. ఆపడానికి సమర్థు లయినప్పటికీ వారించకుండా ఊరకున్నారు.

సమదర్శనుడూ, శాంత స్వభావుడూ, లోకజ్ఞుడూ అయిన బ్రాహ్మణుడు దీనులను ఉపేక్షించి నట్లయితే అతని తపస్సు పగిలిన కుండలోని పాలవలె నశిస్తుంది. కాబట్టి ఈ ఆపదను తప్పకుండా నివారించాలి.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

అంగవంశంలో పుట్టిన రాజులు హరి భక్తులూ, మహావీరులూ కావటం వల్ల వీరి వంశం ఇంతటితో తుదముట్టకూడదు. ఈ వంశాన్ని నిలబెట్టాలి అని మళ్ళీ నిశ్చయించుకున్నారు. వేనుని శవాన్ని సమీపించి మునీంద్రులు అతని తొడను మథించారు.

సీ. ఘన కాక కృష్ణ సంకాశ వర్ణుండును హ్రస్వావయవుఁడు మహాహనుండు
హ్రస్వబాహుండును హ్రస్వపాదుండును నిమ్న నాసాగ్రుండు నెఱియు రక్త
నయనుండుఁ దామ్రవర్ణశ్మశ్రు కేశుండు నతి దీన వదనుండు నైన యట్టి
యొక్క నిషాదకుం డుదయించి యేమి సే యుదు నని పలుకుచు నున్నఁ జూచి

తే. వరమునులు నిషీద యనుచుఁ బలుకుటయును, దాన వాఁడు నిషాదాభిధానుఁ డయ్యె,
నతని వంశ్యులు గిరికాననాళి వేను, కల్మషముఁ దెల్పుచుండిరి కడఁక మఱియు. 433

* అప్పుడు వేనుని తొడనుండి ఒక బోయవాడు పుట్టాడు. వాడు కాకివలె నల్లగా ఉన్నాడు. పొట్టిగా ఉన్నాడు. పెద్దపెద్ద చెక్కిళ్లు, కురుచ చేతులు, కురుచ కాళ్ళు, చిట్టిముక్కు, ఎర్రని కళ్ళు, రాగిమీసాలు, రాగి గడ్డం, రాగి తల వెంట్రుకలు గల ఆ మరుగుజ్జువాడు దీనముఖంతో "నేను చేయవలసిన పని ఏమిటి?"అని ప్రశ్నించాడు. అప్పుడు మునులు 'నిషీద' అనగా 'కూర్చుండు' అన్నారు. అందుచేత వాని పేరు 'నిషాదుడు'అయింది. అతని కులంలో పుట్టిన వాళ్లంతా నిషాదులై పర్వతాలలో అడవులలో సంచరిస్తూ వేనుని దుష్కీర్తి వెల్లడిస్తున్నారు.

క. కని వా రనపత్యుం డగు, మనుజేంద్రుని బాహు లంత మథియించిన నం
దనఘం బగు నొక మిథునము, జనియించెను సకలజనులు సమ్మదమందన్. 434

* ఆ తరువాత మునులు సంతానహీనుడైన వేనుని హస్తాలను మథించారు. అప్పుడు ఆ చేతుల నుండి ఒక స్త్రీపురుషుల జంట జన్మించింది. అది చూచి సమస్త ప్రజలూ సంతోషించారు.

వ. అందు లోకరక్షణార్థంబుగా నారాయణాంశంబున నొక పురుషుండును, హరికి నిత్యానపాయిని యగు లక్ష్మీకళా కలితయు గుణంబులకు భూషణంబులకు నలంకార ప్రదాత్రియు నగు కామినియు జనియించె, నందుఁ బృథుశ్రవుండును పృథుయశుండు నగుట పృథు చక్రవర్తియను పేరం బ్రసిద్ధుం డయ్యె; న య్యంగనయు నర్చి యను నామంబునం దనరుచు నతని వరియించె, నా సమయంబున.435

* వేనరాజు బాహువుల నుండి లోకసంరక్షణార్థం శ్రీమన్నారాయణాంశతో ఒక పురుషుడు ఆయనను ఎప్పుడూ విడిచి ఉండని లక్ష్మీదేవి అంశతో ఒక కన్యక ఉదయించారు. ఆ కన్యక సుగుణాలే ఆమెకు సహజ భూషణాలు. ఆమె అలంకారాలకు అలంకారం. పెద్ద చెవులు, పెద్ద యశస్సుకల ఆ పురుషుడే "పృథు చక్రవర్తి" అనే పేరుతో సుప్రసిద్ధు డయ్యాడు. ఆ స్త్రీ పేరు అర్చి. ఆమె పృథు చక్రవర్తిని వరించింది.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సీ. అందంద కురియించి రమరులు మునినాథ వితతి మోదం బంద విరులవానఁ;
బరమానురక్తి శుంభల్లీలఁ జూపట్టె సురపతివీట నచ్చరలయాట;
కర్ణ రసాయన క్రమమున వీతెంచెఁ బఱపైన తేటకిన్నరులపాట;
యనిమిషకరహతం బై చాలఁ జెలఁగెను విభవోత్సవంబు దుందుభిరవంబు;

తే. మునినుతి సెలంగె శిఖి గుండముల వెలింగె, నంత నచటికి సరసీరుహాసనుండు
గరుడ గంధర్వ కిన్నర గణముతోడ, నర్థిఁ జనుదెంచి సమ్మోద మతిశయిల్ల. 436

* ఈ విధంగా వేనుని కుడిచేతి నుండి "పృథువూ", ఎడమ చేతి నుండి "అర్చి" పుట్టి దంపతులైన శుభ సమయంలో దేవతలు పూలవానలు కురిపించారు. మునులు సంతోషించారు. స్వర్గంలో అప్సరసలు కనుల విందుగా నాట్యం చేశారు. కిన్నరులు వీనుల విందుగా గానం చేశారు. దేవదుందుభి ధ్వనులు చెలరేగాయి. ప్రజలు సన్నుతించారు. అగ్నిహోత్రాలు హేమకుండాలలో బాగా వెలిగాయి.

అప్పుడు అక్కడికి బ్రహ్మదేవుడు గరుడ గంధర్వ కిన్నరులతో వేంచేశాడు.

వ. అంత. 437

కవిరాజ విరాజితము.

అరయఁగ వైన్యుని దక్షిణహస్తము నందు రమారమణీసుమనో
హరు లలితాయుధ చిహ్నము లంఘ్రులయందు సమగ్రహలాంకుశ భా
స్వర కులిశధ్వజ చాప సరోరుహశంఖ విరాజిత రేఖలు వి
స్ఫురగతి నొప్పఁ బితామహముఖ్యులు చూచి సవిస్మయులైరి తగన్. 438

* అలా వేంచేసిన బ్రహ్మాది దేవతలు పృథుని కుడిచేతిలో విష్ణుదేవుని ఆయుధమైన చక్ర చిహ్నమూ, పాదాలలో హలం, అంకుశం, వజ్రం, ధ్వజం, ధనుస్సు, పద్మం, శంఖం ఇత్యాది రేఖలు విరాజిల్లుతూ ఉండడం చూచి ఎంతో ఆశ్చర్యపడ్డారు.

వ. ఇతండు నారాయణాంశ సంభూతుండు నితని యంగన రమాంశ సంభూతయుం గానోపుదు రని తలంచి ర య్యవసరంబున బ్రహ్మవాదులగు బ్రాహ్మణోత్తము లతనికి విధ్యుక్త ప్రకారంబున రాజ్యాభిషేకంబు గావించిరి; తదనంతరంబ. 439

* ఈ పృథువు నారాయణాంశతో జన్మించాడు. ఇతని భార్య లక్ష్మీదేవి అంశతో పుట్టింది అని నిశ్చయించారు. అనంతరం బ్రహ్మవేత్తలైన బ్రాహ్మణోత్తములు పృథువుకు యథాశాస్త్రంగా రాజ్యాభిషేకం చేశారు.

క. సరిదంభోనిధి ఖగమృగ, ధరణీ సురవర్మ పర్వత ప్రముఖములై
పరఁగిన భూతశ్రేణులు, నరవరునకుఁ దగు నుపాయనము లిచ్చె నొగిన్. 440

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* నదులు, సముద్రాలు, పక్షులు, మృగాలు, భూమి, ఆకాశం, పర్వతాలు మొదలయిన సర్వభూతాలు పృథు మహారాజునకు చక్కని కానుకలు సమర్పించాయి.

తే. సమధికఖ్యాతి నా పృథు చక్రవర్తి, దేవి యగు నర్చితోఁ గూడ దివ్యవస్త్ర
గంధ మాల్య విభూషణ కలితుఁ డగుచుఁ, బావకుఁడుఁ బోలె సత్ప్రభాభాసి యయ్యె. 441

* పృథు చక్రవర్తీ, అతని దేవేరి అయిన అర్చీ, దివ్య వస్త్రాలు కట్టుకున్నారు. తావులు వెదజల్లే పుష్పమాలికలు తాల్చారు. భూషణాలు ధరించారు. అర్చితో కూడిన పృథువు ప్రభతోకూడిన అగ్నివలె ప్రకాశించాడు.

సీ. రాజరా జాపృథురాజుకు హేమమయంబైన వీరవరాసనంబు
జలపతి జలకణ స్రావకం బగు పూర్ణ చంద్ర సన్నిభ సితచ్ఛత్రకమును
బపమానుఁ డతులశోభన మగు వాలవ్యజన సమంచిత సితచామరములు
ధర్ముండు నిర్మలోద్యత్కీర్తిమయమగు మహనీయ నవ పుష్పమాలికయును

తే. జంభవైరి కిరీటంబు శమనుఁ డఖిల, జన నియామక దండంబు జలజభవుఁడు
నిగమమయ కవచంబు వాణీలలామ, స్వచ్ఛ మగు నవ్యహార మొసఁగిరి మఱియు. 442

* పృథు చక్రవర్తికి కుబేరుడు బంగారు సింహాసనం ఇచ్చాడు. వరుణదేవుడు పూర్ణచంద్రునివలె ప్రకాశించే చల్లని వెల్లగొడుగు ఇచ్చాడు. వాయుదేవుడు స్వచ్ఛమైన తెల్లని వింజామరలనూ, ధర్మదేవత విశాల యశోరూపమైన పుష్పమాలికనూ, ఇంద్రుడు కిరీటమునూ, యముడు రాజదండమునూ, బ్రహ్మదేవుడు వేదమయ కవచమునూ, సరస్వతీ దేవి క్రొంగ్రొత్త ముత్యాల హారమునూ బహూకరించారు.

సీ. దామోదరుండు సుదర్శన చక్రంబు నవ్యాహతై శ్వర్య మజ్జపాణి
చంద్రార్ధధరుఁ డర్ధచంద్ర రేఖాంకిత కమనీయ కోశసంకలిత ఖడ్గ
మంబిక శతచంద్ర మను ఫలకముఁ జంద్రుఁ డమృతమయ శ్వేతహయచయంబుఁ
ద్వష్ట రూపాశ్ర యోదాత్త రథంబును భానుండు ఘృణిమయ బాణములును

తే. శిఖియు నజగోవిషాణసంచిత మహాజ, గవ మనందగు చాపంబు నవనిదేవి
యోగమయమైన పాదుకాయుగము గగన, చరులు గీతంబు లిచ్చిరి సంతసమున. 443

* విష్ణువు సుదర్శన చక్రమునూ, లక్ష్మీదేవి తరగిపోని సంపదనూ, పరమేశ్వరుడు అర్ధచంద్రాకారంగల ఒరతోకూడిన కరవాలమునూ, పార్వతీదేవి "శతచంద్రం" అనే డాలునూ, చంద్రుడు అమృతమయాలైన శ్వేతాశ్వాలనూ, త్వష్ట అందమైన వెండి రథమునూ, సూర్యుడు వెలుగులు వెదజల్లే బాణాలనూ, అగ్ని "అజగవం" అనే ధనుస్సునూ, భూదేవి యోగమయా లయిన పాదుకలనూ బహూకరించారు. దేవతలు యశోగీతాలు సంతోషంతో సమర్పించారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. వెండియుం బ్రతిదివసంబు నాకాశంబు పుష్పంబులు గురియింప, మహర్షులు సత్యంబులైన యాశీర్వచనంబులు సలుప, సముద్రుండు శంఖంబును, నదంబులు పర్వతంబులు నదులును రథమార్గంబు నొసంగెఁ; దదనంతరంబ సూత మాగధ వంది జనంబులు దన్ను నుతియించినం బ్రతాపశాలి యగు నవ్వైన్యుండు మందస్మిత సుందర వదనారవిందుండై చతురవచన రచనుండగుచు మేఘగంభీర భాషణంబుల వారల కిట్లనియె. 444

* ఆకాశం ప్రతిదినమూ పృథు చక్రవర్తి మీద పుష్పవర్షం కురిపించింది. మహర్షులు అమోఘమైన ఆశీర్వాదాలు చేశారు. సముద్రుడు శంఖాన్ని కానుకగా ఇచ్చాడు. నదీనదములూ, పర్వతములూ, పృథు చక్రవర్తి రథానికి మార్గం ఇచ్చాయి.

అనంతరం వందిమాగధులూ, సూతులూ ప్రతాపవంతుడయిన పృథు చక్రవర్తిని పరిపరివిధాల ప్రస్తుతించారు. పృథు చక్రవర్తి వారి స్తోత్ర పాఠాలను అలకించి చిరునవ్వు నవ్వుతూ మేఘగర్జనంవంటి గంభీరమైన కంఠస్వరంతో వారితో ఇలా పలికాడు.

సీ. వందిమాగధ సూతవరులార! నా యందుఁ గమనీయగుణములు గలిగెనేని
యర్హంబు నుతిసేయ; నవి లేవు నాయందు; నది గాన మీ నుతి వ్యర్థ మయ్యె;
నిటమీద గుణముల నేపారి యుండిన నపుడు నుతించెద రగుట మీద
సభ్యనియుక్తులై చతురత నుత్తమ శ్లోకుని గుణము లస్తోకభూ ప్ర

తే. సిద్ధములు గాన సన్నుతి సేయుఁ డజుని, నతని బహువిధ భావంబు లభినుతింప
నలవిగాకయె యుండుదు; రదియుఁగాక చతురమతులార! మాగధ జనములార! 445

* ఓ వందిమాగధులారా! నాలో సద్గుణాలు ఉన్నట్లయితే మీరు పొగడవచ్చు. కాని అటువంటివి ఏవీ నాలో లేవు. కాబట్టి మీపొగడ్త వ్యర్థం. ఇక ముందు నాయందు సద్గుణాలు సమృద్ధిగా కన్పిస్తే అప్పుడు మీరు ఎక్కువగా పొగడుదురు గాని, విష్ణుదేవుని సుగుణాలు సర్వలోకాలలో సుప్రసిద్ధాలు కాబట్టి యిప్పుడు మీరు సభ్యుల అభ్యనుజ్ఞను పొంది ఆయన గుణాలను అభివర్ణించండి. విష్ణుదేవుని అనంత కల్యాణ గుణగణాలను పొగడటానికి అసాధ్యమే. అయినా మీరు నేర్పరులు కాబట్టి కొనియాడటానికి ఉపక్రమించండి.

వ. మఱియు మహాత్ముల గుణంబులు దనయందు సంభావితంబులు సేయ సామర్థ్యంబు గలిగిన నందు మహాత్ముల గుణంబులు ప్రసిద్ధంబులు గావునం దత్సమంబుగా నెట్లు నుతింపవచ్చు? నెవ్వండే నొకండు శాస్త్రాభ్యాసంబునం దనకు విద్యా తపోయోగ గుణంబులు గలుగు నని పలికిన వానిం జూచి సభ్యులు పరిహసింతు; రది కుమతి యగువాఁ డెఱుంగం; డదియునుంగాక. 446

* అంతే కాదు! మహాత్ముల గుణాలు తనయందు లేకపోయినా ఉన్నట్లు స్తుతి పాఠకులు వర్ణించుతారు. మహాత్ముల గుణాలు సుప్రసిద్ధాలు కాబట్టి వారు పొగడ గలరు. పొగడే శక్తి వారికి ఉన్నప్పటికీ లేని గుణాలు ఆరోపించి మహాత్ములను పొగడినట్లు ఎలా పొగడగలరు? "శాస్త్రాలు చదవడం వల్ల తాను విద్యా తపోయోగ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

గుణాలను పొందుతాను" అని ఎవడైనా అనవచ్చు. అటువంటి వానిని చూచి సభ్యులైన వారు నవ్వుకుంటారు. ఆ మందమతి ఆ సంగతి గ్రహింపలేడు.

క. అతివిశ్రుతులు సులజ్జా, న్వితులు మహోదారు లధిక నిర్మలు లాత్మ
స్తుతిపరనిందలు దోషము, లతి హేయము లని తలంతు రాత్మల నెపుడున్. 447

* సుప్రసిద్ధులైనా గొప్పవారు నిర్మల మనస్సూ, లజ్జాభిమానాలూ కలిగి ఉంటారు. ఉదాత్తచిత్తు లైనవారు ఆత్మస్తుతినీ, పరనిందలనూ అసహ్యించుకుంటారు.

క. వంది జనంబులు లోకము, లందు నవిదిత వరకర్ములగు భూపతులన్
నందించు టవశ్యంబై, నం దగదు నుతింప శిశుజనంబుల పగిదిన్. 448

* ఉత్తమ కార్యాలు ఏవీ చేయకపోయినా లోకంలో రాజులను స్తుతిపాఠకులు స్తుతిస్తూనే ఉంటారు. అయినా మరీ పసిపిల్లలవలె స్తోత్రం చెయ్యటం మంచిపని కాదు.

క. అన సూత వంది మాగధ. జను లా నరనాయకుని వచనములు వినియున్
మునిచోదితులై క్రమ్మఱ, ననురాగము లుప్పతిల్ల న మ్మనుజేంద్రున్. 449

వ. అమృతోపమానంబు లయిన మధుర వాక్యంబుల నిట్లనిరి. 450

* ఇలా పలుకుతున్న ఆ పృథు చక్రవర్తి వచనాలు వినికూడా సూత వందిమాగధులు మునులచే ప్రేరేపింపబడినవారై అమృతం చిలికే తీయని పలుకులతో ఇలా అన్నారు.

క. వేనాంగ సంభవుండవు, శ్రీనాథ కళాంశజుఁడవు చిరతరగుణ స
మ్మానార్హుండ వతర్కిత, మైన భవన్మహిమఁ బొగడ నలవియె మాకున్. 451

* మహారాజా! నీవు వేనుని శరీరం నుండి జన్మించావు. శ్రీమన్నారాయణాంశ సంభవుడవు. కనుక నీలోని సుగుణాలు ప్రశంసనీయాలు. ఐనా నీ గొప్పతనాన్ని కొనియాడటం మాకు శక్యం కాదు.

క. అని వెండియు నిట్ల ని; రై , నను నొకమార్గంబు గలదు నందింప భవ
ద్ఘనచరితామృతపానం, బునఁ జేసియు మునులవచనములఁ జేసి తగన్. 452

వ. శ్లాఘ్యంబులైన భవదీయచరిత్రంబుల స్తుతియించెద మని యిట్లనిరి. 453

* అయినప్పటికి నిన్ను అభివర్ణించటానికి, మా కొక మార్గం చిక్కింది. నీ చరిత్ర మనే అమృతం త్రాగటం వల్లనూ, మహామునుల ప్రేరణ వల్లనూ మాకు అటువంటి శక్తి లభించింది. శ్లాఘనీయాలైన నీ చరిత్రలను సంస్తుతిస్తాము అని పలికి ఇలా కొనియాడారు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సీ. ఈ వైన్యుఁ డఖిలలోకావళి ధర్మానువర్తనముల నెప్పు వఱలఁ జేసి
ఘనధర్మమార్గ వర్తనులలో ధన్యుఁడై ధర్మ సేతువుఁ బ్రీతిఁ దగిలి ప్రోచు;
ధర్మ శాత్రవులను దండించు నష్ట ది క్పాలకమూర్తి సంకలితుఁ డగుచు;
నయ్యయి కాలంబులందు భాషణదానములఁ బ్రజారంజనములఁ దనర్చు;

తే. సవన సద్వృష్టి కరణాదిసక్తుఁ డగుట, నుభయలోకంబులకుఁ బ్రీతి నొదవఁ జేయు;
న్యాయమార్గంబునను భూజనాళి ధనముఁ, బుచ్చుకొను నిచ్చు సూర్యుండుఁ బోలె నితఁడు. 454

* ఈ పృథు చక్రవర్తి సమస్త లోకాలను ధర్మ మార్గంలో నడిపిస్తాడు. ధర్మప్రభువులకు తలమానికమై ధర్మసేతువును రక్షిస్తాడు. ధర్మ విరోధులను శిక్షిస్తాడు. ఈయన అష్టదిక్పాలకుల స్వరూపం ధరించి ఆయా కాలాలలో మంచి మాటలతోనూ, దానాలతోనూ ప్రజలను సంతోషపెడతాడు. ఈయన చేసే యజ్ఞాలకు సంతుష్టులై దేవతలు వర్షాలు కురిపించుతారు. ఈ విధంగా ఈ మహారాజు ఉభయ లోకాలకూ ప్రీతికలిగిస్తాడు. సూర్యుడు భూమిమీద జలాలను పీల్చి మేఘంగా మార్చి వాన కురిపించు విధంగా ఈయన న్యాయమార్గంలో ప్రజల నుండి పన్నులు పుచ్చుకొని సరి అయిన సమయంలో ఆ ధనాన్ని మళ్లీ వారికి ఇచ్చి రక్షిస్తాడు.

వ. మఱియును. 455

సీ. సర్వభూతములకు సముఁడును బర్యతిక్రమమున లోకాపరాధములను
నతిశాంతి సంయుక్తుఁడై సహించుచు నార్తు లగువారి యెడఁ గృపాయత్తుఁ డగుచు
నరరూపధారియౌ హరిమూర్తి గావున నింద్రుండు వర్షించి యెల్ల ప్రజల
రక్షించుగతిఁ దాను రక్షించు; నమృతాంశు సన్నిభ వదనాబ్జ సస్మితాను

తే. రాగ మిళితావలోకన రాజిఁజేసి, సకల జనులకు సంప్రీతి సంభవింపఁ
జేయు సంతతమును గూఢచిత్తుఁ డగుచు, శత్రువరుల కగమ్యుఁడై సంచరించు. 456

* ఈ చక్రవర్తి సర్వప్రాణులనూ సమానంగా చూస్తాడు. ప్రజల నేరాలను శాంతంతో సహిస్తాడు. ఆర్తులయందు దయ చూపుతాడు. ఈ మహామహుడు మానవ రూపం ధరించిన మహావిష్ణువు. కాబట్టి ఇంద్రుడు వాన కురిపించి ఎల్ల ప్రజలనూ రక్షించే విధంగా తాను రక్షిస్తాడు. అమృతం చిందే చందమామ వంటి ముఖంతో ఎప్పుడూ చిరునవ్వులు విరజిమ్ముతూ చల్లని దయార్ద్ర వీక్షణాలు వెదజల్లుతూ సర్వజనులకూ సంతోషం కలిగిస్తాడు. నిగూఢ చిత్తుడై శత్రువులకు అగమ్యుడై సంచరిస్తాడు.

వ. అని వెండియుఁ బ్రవేశ నిర్గమ శూన్యమార్గ నిరూఢ కార్యుండును, నపరిమిత మహత్త్వాది గుణగణైక ధాముండును, సముద్రునిభంగి గంభీర చిత్తుండును, సుగుప్తవిత్తుండును, వరుణుండునుంబోలె సంవృతా త్ముండును శాత్రవాసహ్య ప్రతాప యుక్తుండును, దురాసదుండును, సమీపవర్తి యయ్యును దూరస్థునిభంగి వర్తించుచు వేనారణిజనిత హుతాశనుండు గావున హుతాశను చందంబున ననన్యదుస్స్పర్శనుండునై, చారుల వలన సకలప్రాణి బాహ్యాభ్యంతర కర్మంబులం దెలియుచు;

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

దేహధారులకు నాత్మభూతుండై సూత్రాత్మకుండైన వాయువు భంగి వర్తించుచు, నాత్మస్తుతి నిందలవలన సుదాసీనుం డగుచు, ధర్మపథంబున వర్తించుచు, నాత్మీయ సుహృద్బంధువుల వలనం దప్పు గలిగినను దండించుచు, నాత్మ శత్రువులనైన నదండ్యుల దండింపక ధర్మమార్గ గతుం డగుచుం, దన యాజ్ఞాచక్రం బప్రతిహతం బగుచు మానసాచలపర్యంతంబు వర్తింప సూర్యుండు నిజకిరణంబులచేత నెంత పర్యంతంబు భూమిం బ్రకాశింపంజేయునంత పర్యంతంబు నిజగుణంబులచేత లోకంబుల రంజిల్లంజేయు; నదియునుం గాక ప్రకృతి రంజకంబులైన గుణంబులచేత దృఢవ్రతుండును, సత్య సంధుండును, బ్రహ్మణ్యుండును, సర్వభూతశరణ్యుండును, వృద్ధసేవకుండును, మాన ప్రదుండును, దీనవత్సలుండును, బరవనితా మాతృభావనుండును, దన పత్ని నర్ధశరీరంబుగాఁ దలచువాఁడును నగుచుం బ్రజల యెడఁ దండ్రివలెఁ బ్రీతి సేయుచు రక్షించుచుండు మఱియును. 457

* ఈ పృథు చక్రవర్తి తన రాకపోకలు ఎవరికీ తెలియకుండా సమస్త కార్యాలూ సాధిస్తాడు. ఈయన అపరిమితమైన మహత్త్వాది గుణగణాలకు ఆటపట్టు. సముద్రుని వలె లోతైన మనస్సు కలవాడు. సంపదను భద్రంగా వృద్ధి చేస్తాడు. వరుణుని వలె సంయతమూర్తి. శత్రువులకు సహింపరాని ప్రతాపం కలవాడు. ఎవరికీ తేరిపార చూడరానివాడు. దగ్గరనే ఉంటూ దూరంగా ఉన్నట్లు ప్రవర్తిస్తాడు. వేన రాజు అనే అరణి నుండి పుట్టిన అగ్నిహోత్రుడు కాబట్టి అగ్నివలె ఇతరులకు స్పృశింపరానివాడు. చారచక్షువై రాజ్యం లోపలా, వెలుపలా జరిగే చర్యలను తెలుసుకుంటాడు. శరీరధారు లందరికీ ఆత్మవంటివాడై పువ్వులలో దారంలా ఉంటూ వాయువువలె సంచరిస్తాడు. తనను ఇతరులు పొగడినా, తెగడినా పట్టించుకోడు. దగ్గరిచుట్టాలైనా సరే తప్పక శిక్షిస్తాడు. తన శత్రువులైనా సరే శిక్షింప దగని వారిని శిక్షింపడు. ఏ మాత్రం పక్షపాతం లేకుండా ధర్మంగా ప్రవర్తిస్తాడు. ఇతని ఆజ్ఞ ఎదురులేనిదై లోకాలోక పర్వతం వరకూ చెల్లుతుంది. సూర్యుడు తన కిరణాలతో భూమిని ఎంత వరకు ప్రకాశింప జేస్తాడో, అంతవరకూ తన గుణాలచేత ప్రజలను రంజింపజేస్తాడు. దృఢవ్రతుడై, సత్యసంధుడై, బ్రహ్మణ్యుడై, సర్వభూత శరణ్యుడై పెద్దలను గౌరవిస్తూ, దీనులను కనికరిస్తూ, ప్రజానీకాన్ని తన సద్గుణ సముదాయం వల్ల సంతోషింపజేస్తాడు. అందరి గౌరవమునూ కాపాడుతాడు. పరస్త్రీలను తల్లులుగా భావిస్తాడు. తన భార్యను అర్ధశరీరంగా ఆదరిస్తాడు. ప్రజలను కన్న తండ్రివలె గారవించి రక్షిస్తాడు.

సీ. తలపోయ బ్రహ్మవిద్యానిష్ఠ జనముల కనయంబుఁ గింకరుం డైనవాఁడు
నఖిలశరీరగుఁ డా ప్తసుహృజ్జన తానంద కరుఁడన నలరువాఁడు
సంసారఘనకర్మ సంగహీనులయందు సంగసంప్రీతుఁడై జరుగువాఁడు
దుర్మార్గమనుజ సందోహంబునకు నుగ్ర దండధరుం డనఁ దనరువాఁడు

తే. ప్రకృతి పురుషావేశుఁడై పరఁగువాఁడు, భగవదవతార యుక్తుఁడై నెగడువాఁడు
నగుచు వర్తించు సమ్మోద మతిశయిల్లఁ జారుతర మూర్తి యీ రాజచక్రవర్తి. 458

* సౌందర్యమూర్తి అయిన ఈ చక్రవర్తి బ్రహ్మ విద్యాపారంగతులైన పెద్దలను ఆరాధిస్తాడు. సమస్త శరీరాలలోనూ తానే ఉన్నట్లు బంధుమిత్రులకు సంతోషం కలిగిస్తాడు. సంసార లంపటులు కానివారితో

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సాంగత్యం చేస్తాడు. దుర్మార్గులకు యమధర్మరాజువలె భయంకరు డౌతాడు. ప్రజలకు ఉత్సాహం కలిగిస్తాడు. సాక్షాత్తూ భగవంతుని అవతారం అని సమస్త జనులూ భావించేటట్లు ఈ పృథుచక్రవర్తి ప్రవర్తిస్తాడు.

వ. మఱియుం ద్రవ్యధీశుండు గూటస్థుఁడుఁ బరమాత్మయు బ్రహ్మకళారూపుండు నగువాఁడునునై యుదయించెం గావున నితనియందు నవిద్యారచితంబైన భేదంబు నిరర్థకం బగు నని పెద్ద లగువారలు చూతురు, మఱియును. 459

* ఈ పృథు చక్రవర్తి త్రిగుణాతీతుడై సర్వాంతర్యామి అయిన భగవంతుని అంశతో జన్మించాడు. ఈయన బ్రహ్మజ్ఞాన స్వరూపుడు. ఈయన ఎవరినీ వేరుగా చూడడు. ఈయనను ఎవరూ వేరుగా చూడరాదు అని పెద్దలు గ్రహిస్తారు.

సీ. ఉదయాద్రి పర్యంత ముర్వీతలం బేక వీరుఁడై రక్షించి వెలయు నీతఁ
డొకనాఁడు విజయ యాత్రోత్సవం బేపార సన్నద్ధుఁడై మణి స్యందనంబు
నెక్కి చాపముఁ బూని దిక్కుల సూర్యుని పగిదిని శత్రుభూపాలతమము
విరియింతు నని చాల వెలుఁ గొందుచును ధరా చక్ర ప్రదక్షిణశాలి యగుచుఁ

తే. దిరుగునెడ సర్వ దిక్పాలవర సమేత, పార్థివోత్తమ నికర ముపాయనంబు
లిచ్చి తనుఁ జక్రపాణికి నెనయు నాది, ధరణివిభుఁ డని నుతియించి తలఁతు రెదల. 460

* ఈ పృథుచక్రవర్తి ఉదయపర్వతం వరకూ సమస్త భూమండలాన్ని ఏకైక వీరత్వంతో రక్షిస్తాడు. ఒకనాడు రత్నఖచితమైన రథాన్ని అధిరోహించి శరశరాసనాలు ధరించి, జైత్ర యాత్రకు బయలుదేరుతాడు. దిక్కులందున్న శత్రురాజు లనే కారుచీకట్లను సూర్యునివలె పటాపంచలు చేస్తాడు. దేదీప్యమానంగా వెలుగుతూ భూచక్రమంతా చుట్టివస్తాడు. ఆ సమయంలో సర్వదిక్పాలకులూ, రాజేంద్రులూ ఈయనకు కానుకలు చెల్లిస్తారు. చక్రపాణికి సాటి వచ్చే ఆదిమహారాజుగా భావించి సేవిస్తారు.

క. ఈ నృపతి ధరాచక్రము, ధేనువుగాఁ జేసి పిదుకు ధృతి నఖిల పదా
ర్థానీకము విబుధులు స, న్మానింపఁగఁ బ్రజకు జీవనప్రదుఁ డగుచున్. 461

* ఈ మహారాజు భూమిని గోవుగా చేసి సమస్త వస్తువులనూ పిదుకుతాడు. ప్రజలకు నవజీవనాన్ని ప్రసాదించి మహనీయులైన విబుధుల మన్ననలు పొందుతాడు.

చ. అమరవరేణ్యుఁ బోలి యనయంబు నితండును గోత్ర భేదన
త్వమునఁ జెలంగుఁ దా నజగవప్రదరాసన శింజినీ నినా
దమును విరోధిభూపతులు దల్లడ మంద నసహ్యసింహ వి
క్రమమున సంచరించు నని కౌతుక మొప్పఁగఁ బల్కి వెండియున్. 462

* ఈ నరేంద్రుడు సురేంద్రునివలె గోత్రాలను భేదిస్తాడు. "అజగవం" అనే ధనుస్సును ధరించి నారి మ్రోగించి శత్రురాజులను సింహవిక్రమంతో సంహరిస్తాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. ఇట్లనిరి. 463

చ. సకలజగన్నుతుం డితఁడు చారుయశోనిధి యశ్వమేధముల్
ప్రకటముగా శతంబు దగఁ బావనమైన సరస్వతీతటీ
నికటధరిత్రిఁ జేయుతఱి నేర్పున నంతిమ యాగమందుఁ గొం
జక మఖసాధనాశ్వమును జంభవిరోధి హరించు నుద్ధతిన్. 464

* ఈ చక్రవర్తి సర్వలోక సంస్తూయమానుడై విశాలమైన యశస్సు గడిస్తాడు. పరమ పవిత్రమైన సరస్వతీ నదీ తీరంలో వంద అశ్వమేధ యాగాలు చేస్తాడు. నూరో అశ్వమేధం చేసేటప్పుడు ఈ రాజేంద్రుని యజ్ఞాశ్వాన్ని అమరేంద్రుడు అహంకారంతో అపహరిస్తాడు.

సీ. ఒకనాఁడు నిజమందిరోపాంత వనముకుఁ జని యందు సద్గుణశాలి యైన
ఘనుని సనత్కుమారునిఁ గాంచి య మ్మునివరు బ్రహ్మ తనయుఁగా నెఱిఁగి భక్తిఁ
బూజించి విజ్ఞానమును బొందు నచ్చట బ్రహ్మవేత్తలు మునిప్రవరు వలన
మానిత లబ్ధవిజ్ఞానులై వర్తింతు, రి మ్మహారాజు మహీతలంబు

తే. నందు విశ్రుతవిక్రముఁ డగుచు మిగులఁ దన కథావళి భూ ప్రజాతతి నుతింప
నక్కడక్కడ వినుచు శౌర్యమున నఖిల, దిక్కులను గెల్చి వర్తించు ధీరయశుఁడు. 465

* ఒకనాడు ఈయన రాజభవనానికి సమీపంలో ఉపవనానికి వెళ్లి అక్కడ బ్రహ్మ మానసపుత్రుడూ, పవిత్ర చరిత్రుడూ అయిన సనత్కుమారుణ్ణి సందర్శించి, భక్తితో పూజిస్తాడు. ఆయన వల్ల ఉత్తమ జ్ఞానాన్ని సంపాదిస్తాడు. అక్కడ ఉన్న బ్రహ్మవేత్తలందరూ ఆ సనత్కుమారుని ఉపదేశంవల్ల తత్త్వజ్ఞానులై ప్రవర్తిస్తారు. ఈ మహారాజు మహీ మండలంలో సుప్రసిద్ధ వీరుడై తన వీరగాథలను లోకులు వినుతింపగా వీనుల విందుగా వింటాడు. శౌర్యాతిశయంతో సర్వదిక్కులనూ జయించి శాశ్వతమైన యశస్సు గడిస్తాడు.

వ. ఇట్లు విపాటిత విరోధి శల్యుండు, సురాసుర జేగీయమాన నిజవైభవుండునై ధరాచక్రంబున కితండు రాజయ్యెడి నని యివ్విధంబున స్తోత్రంబు సేసిన వంది మాగధ సూతజనంబులం బృథుచక్రవర్తి పూజించి మఱియుం బ్రాహ్మణ భృత్యామాత్య పురోహిత పౌరజానపద తైలిక తాంబూలిక ప్రముఖాశేష జనంబులం దత్తదుచిత క్రియలం బూజించె నని మైత్రేయుండు సెప్పిన విని విదురుం డిట్లనియె.466

* ఈయన కంటక ప్రాయులైన విరోధులను పెకలించి వేస్తాడు. సురాసురులు కొనియాడుతున్న వైభవం కలవాడై, ధరామండలాని కంతటికీ రాజు అవుతాడు అని వందిమాగధులు పృథు చక్రవర్తిని పరిపరి విధాల ప్రస్తుతించారు. పృథు చక్రవర్తి వా రందరినీ యథోచితంగా సత్కరించాడు. బ్రాహ్మణులు, భృత్యులు, అమాత్యులు, పురోహితులు, పుర ప్రజలు, గ్రామవాసులు, తైలసేవకులు, తాంబూలవాహకులు మొదలైన సమస్త పరివారాన్నీ వారివారికి తగినట్లుగా ఆదరించాడు అని మైత్రేయ మహర్షి విదురునితో చెప్పాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

-: పృథు చక్రవర్తి గోరూపిణి యగు భూమివలన, నోషధులఁ బిదుకుట :-

సీ. ఏమి నిమిత్తమై భూమి గోరూపిణి యయ్యె? దానికి వత్స మయ్యె నెద్ది?
గొనకొని దోహనమునకు నర్హంబైన పాత్ర మెయ్యది? దలఁపంగ దోగ్ధ
యైన యా పృథు వే పదార్థముల్ పిదికెను? బరికింప నవని స్వభావమునను
విషమమై యుండియు వెలయంగ నే రీతి సమగతిఁ జెందెను? జంభవైరి

తే. క్రతుహయంబును గొనిపోవఁ గార్య మెద్ది?, ధీరనిధి యాతఁడు సనత్కుమారు వలనఁ
గలిత విజ్ఞానుఁ డగుచు నే గతిని బొందె?, ననఘచారిత్ర! మైత్రేయ! యదియుఁగాక. 467

* విదురుడు మైత్రేయ మహామునిని ఇలా ప్రశ్నించాడు. పుణ్యచరిత్రుడా! భూమి ఎందుకు గోరూపం ధరించింది? గోరూప ధారిణి అయిన ధరణికి ఏది దూడ అయింది? పిదుకుటకు తగిన పాత్రయేది? దోగ్ధయైన పృథుచక్రవర్తి ఏ పదార్థాలను పిదికాడు? భూమి సహజంగా మిట్ట పల్లాలతో విషమంగా ఉంటుంది కదా! అది సమరూపం ఎలా పొందింది? ఇంద్రుడు యజ్ఞాశ్వాన్ని ఎందుకు దొంగిలించాడు? సనత్కుమారుని వల్ల విజ్ఞానమును పొందిన పృథుచక్రవర్తి ఎటువంటి సుగతిని పొందాడు?

వ. మఱియుఁ బరబ్రహ్మంబును భగవంతుండును బుణ్యశ్రవణ కీర్తనుండును సర్వనియామకుండును నగు కృష్ణుని యవతారాంతరాశ్రయం బగు దివ్య కథలను భగవంతుండైన పుండరీకాక్షుండు పృథ్వ్యవతారంబు ధరియించి గోరూపిణి యగు పృథివిం బిదికినది మొదలగు కథలన్నియు నీకు నధోక్షజునకు దాసుండ నయిన నాకు నెఱింగింపు మనిన వాసుదేవ కథాసంప్రీత చేతస్కుండగు విదురుం బ్రశంసించి మైత్రేయుం డిట్లనియె, నట్లు బ్రాహ్మణ జనంబులచే రాజ్యంబునం దభిషిక్తుండై పృథువు రాజ్యంబు సేయుచుండు నంత నీరస యగు ధరిత్రియం దన్న రహితు లగుచుం బ్రజలు క్షుత్పీడా క్షీణదేహులై వైన్యునిం జూచి యిట్లనిరి. 468

* మైత్రేయ మహర్షీ! నీకునూ విష్ణుదేవునకునూ భక్తుడనైన నాకు పరబ్రహ్మస్వరూపుడూ, పుణ్య శ్రవణ కీర్తనుడూ, సర్వేశ్వరుడూ, భగవంతుడైన కృష్ణుని ఇతర అవతార పుణ్యకథలను, పుండరీకాక్షుడు పృథుచక్రవర్తి అవతారం ధరించి గోరూపం ధరించిన భూమిని పిదకడం మొదలైన వాటిని అన్నింటినీ వివరంగా చెప్పు అని విదురుడు ప్రశ్నించాడు. అప్పుడు వాసుదేవుని కథలయందు ఆసక్తిగల విదురుని కొనియాడుతూ మైత్రేయుడు ఇలా చెప్పసాగాడు. ఆ విధంగా బ్రాహ్మణుల చేత పట్టాభిషిక్తుడై ప్రజాపరిపాలన కార్యంలో నియుక్తుడైన పృథుచక్రవర్తి రాజ్యం చేస్తున్నాడు. ఆ సమయంలో సారహీనమైన భూమి నుండి అన్నం లభింపక పోవడం చేత, ఆకటి బాధతో ప్రజలు కృశించిపోయి పృథుచక్రవర్తి వద్దకు వెళ్లి యిలా మొరపెట్టుకున్నారు.

క. అరయఁగ నేము బుభుక్షా, పరిపీడం బడితి మయ్య! పైకొని తరు కో
టర జనిత వహ్నిచేతను, దరికొను వృక్షములఁ బోలె ధరణీనాథా! 469

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* రాజా! చెట్టు తొర్రలో పుట్టి అగ్ని చేత దహింపబడే చెట్లవలె మేము ఆకలిబాధతో మలమల మాడి పోతున్నాము.

క. శరణ శరణ్యుఁడ వగు నిను, శరణము వేఁడెదము మాకు సత్కృప నన్నం
బరసి కృపసేసి ప్రోవుము, నరనాయక! యనుచుఁ బ్రజలు నతులై పలుకన్. 470

* కాబట్టి నీవే మాకు దిక్కు. శరణాగతులకు శరణ్యుడవైన నిన్ను శరణు వేడుకుంటున్నాము. ధరణీనాథా! దయతో మాకు అన్నం పెట్టి రక్షించు అని ప్రజలు ప్రభువు కాళ్లపై పడ్డారు.

క. విని దానికి సదుపాయము, జననాయకుఁ డాత్మఁ దలఁచి సక్రోధుండై
ధనువున బాణముఁ దొడిగెను. ఘనరౌద్రుండైన త్రిపుర ఘస్మరు పగిదిన్. 471

* అప్పుడు పృథుచక్రవర్తి ప్రజల దీనాలాపాలను ఆలకించాడు. అందుకు తగిన మంచి ఉపాయాన్ని ఆలోచించాడు. వెంటనే త్రిపుర సంహారుడైన హరుని వలె రౌద్రమూర్తియై వింట బాణాన్ని సంధించాడు.

వ. ఇట్లు దొడిగిన. 472

క. మహిపతి నప్పుడు గనుఁగొని, మహి గోరూపమునఁ గంప్యమానయు నగుచుం
గుహకుం డగు లుబ్ధకుఁ గని, గహనంబునఁ బాఱు హరిణికైవడిఁ బాఱెన్. 473

* ఆ విధంగా వింట బాణం తొడిగిన పృథుచక్రవర్తిని చూచి భూమి గోరూపం ధరించి గజగజ వణకి పోతూ పోటుగాడైన వేటగాణ్ణి చూచి అడవిలో పరుగెత్తే ఆడులేడి వలె పరుగెత్తింది.

వ. ఇట్లు ధరణి వాఱిన నతండు కుపితారుణేక్షణుండై వెంటఁ దగిలి దిక్కులను విదిక్కులను భూభాగ నభోభాగంబుల నెక్కడం జనియె, నక్కడికి వెనుదగిలి యుద్యతాయుంధుండై చనుచుండ నవ్వైన్యునిం గని మృత్యు గ్రస్తులగు ప్రజల చందంబున ననన్య శరణ్యయై యతిభయంబునం బరితప్యమాన హృదయ యగుచు వైన్యా! ధర్మవత్సలుండవును, నాపన్న రక్షకుండవును, మహాత్ముండవును, సకల ప్రాణి పరిపాలనావస్థితుం డవును నయిన నీ వీ దీనయుం బాపరహితయుం గామినియు నగు నన్ను వధియింపం బూని యేల వెనుదగులుచున్న వాఁడవు? ధర్మతత్త్వం బెఱుంగువారు సతీజనంబులు గృతాపరాధలైనం దీనవత్సలతం జేసి వధింప రని పలికి మఱియు నా ధరణీదేవి పృథు చక్రవర్తి కిట్లనియె. 474

* ఆ విధంగా గోరూపిణియై భూమి పరుగెత్తగా పృథుచక్రవర్తి జేవురించిన కన్నులతో వెంబడించాడు. అది దశదిశలలో ఎక్కడికి పోతే అక్కడికి వింటిని ఎక్కుపెట్టి వెంటనంటి పరుగెత్తాడు. అప్పుడు మరొక్క దిక్కులేక మృత్యువుకు భయపడే ప్రజవలె భయపడుతూ పరితపించుతూ భూదేవి పృథువుతో ఇలా అన్నది. "వేనపుత్రా! నీవు ధర్మం తెలిసినవాడవు. ఆపదలో ఉన్న వారిని ఆదుకొనేవాడవు. మహానుభావుడవు. సకల ప్రాణులనూ రక్షించుటకు నియమింపబడిన వాడవు. అటువంటి నీవు ఆడదాననైన నన్ను చంపుటకు ఎందుకు పూనుకున్నావు? నేను దిక్కు లేనిదానను. ఏ తప్పూ చేయని దానను. నా వెంట ఎందుకు పడ్డావు? ధర్మ రహస్యం తెలిసి దీనవత్సలులైన వారు, స్త్రీలు తప్పు చేసిననూ చంపరుకదా!" అని పలికి భూదేవి పృథుచక్రవర్తితో మళ్లీ ఇలా అన్నది.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. జననాథచంద్ర! యీ భూ, జనకోటికి యాన పాత్ర సదృశస్థితితో
ఘనదృఢశరీర యగు నే, ననయము నాధారభూత నగుచుఁ జరింతున్. 475

* భూపాలచంద్రా! నేను మిక్కిలి దృఢ శరీరం కలిగినదానిని. ఈ సమస్త భూప్రజలకు నావ వలె ఎప్పుడూ ఆధారభూతనై ఉంటాను.

తే. ఇట్టి నన్నుఁ గృపామతి యెడలి యిటు వి, పాటనము సేసి త్రుంచెదు? ప్రజలు నీట
మునుఁగకుండంగ నే రీతి ననఘ చరిత!, యరసి రక్షింతు వన నతం డవని కనియె. 476

* ఓ పుణ్యచరిత్రా! అఖిల ప్రజలకు ఆధారమైన నన్ను దయమాలి ఖండఖండాలు చేసి చంపుతానంటున్నావు. నా మీద ఉన్న ప్రజలు నీటిలో మునిగిపోకుండా వారిని ఎలా కాపాడుతావు అని భూదేవి పలుకగా రాజు ఇలా అన్నాడు.

వ. ధరిత్రీ! మదీయాజ్ఞోల్లంఘనంబు సేయు చున్నదాన! వదియునుంగాక నీవు యజ్ఞంబులందు హవిర్భాగంబుల ననుభవించుచు ధాన్యాదికంబుల విస్తరింపం జేయక గోరూపంబు ధరియించి యనయంబుఁ దృణ భక్షణంబు సేయుచుఁ బాలం బిదుకక నీయంద యడంచికొంటివి; నీ యందున్న యోషధీ బీజంబులు బ్రహ్మచేతం బూర్వంబునందె కల్పింపంబడినయవి, వానిని నీ దేహంబునంద యడంచికొని యిప్పుడీయక మూఢ హృదయవు, మందమతివియునై యపరాధంబు చేసిన దురాత్మురాలవగు నిను నా బాణంబులచే జర్జరీభూత శరీరం జేసి వధియించి నీ మేని మాంసంబునం జేసి క్షుద్బాధితులు దీనులు నగు నీ ప్రజల యార్తి నివారించెద, నీవు కామిని నంటివి, స్త్రీ పురుష నపుంసకులలో నెవ్వరేని భూతదయ లేక స్వమాత్ర పోషకులగుచు నిరనుక్రోశంబుగ భూతద్రోహులై వర్తింతురు, వారిని రాజులు వధించినన్ వధంబు గాదు, గాన దానఁ బాపంబు వొరయదు, నీవు కామిని వైనను దుర్మదవు స్తబ్దవు నగుచు మాయాగోరూపంబునం బాఱి పోవుచున్న నిన్నుఁ దిలలంతలు ఖండంబులు సేసి నా యోగ మహిమం బ్రాణికోటి నుద్ధరించెద నని పలికి రోషభీషణాకారంబు ధరియించి దండధరుని వడువున వర్తించు పృథునింజూచి వడంకుచు మేదిని ప్రాంజలియై యిట్లని నుతింపందొడంగె. 477

* ఓ వసుంధరా! నీవు నా ఆజ్ఞను అతిక్రమించుతున్నావు. అంతేకాదు, యజ్ఞాలలో హవిర్భాగాలను అందుకొంటూ ధాన్యం మొదలయిన వానిని పెంపొందింపకుండా ఉన్నావు. గోరూపం ధరించి తృణభక్షణం చేస్తూ పాలు ఇవ్వకుండా నీలోనే దాచి ఉంచుకున్నావు. పూర్వం బ్రహ్మదేవుడు నీలో సృజించిన ఓషధీ బీజాలను నీ దేహమందే అణచి పెట్టుకొని వెలుపలకు రానీయకుండా ఉన్నావు. నీవు మూర్ఖురాలవు. మందబుద్ధివి. ఈ విధంగా తప్పు చేసిన నీ శరీరాన్ని నా అమ్ములతో తూట్లు పొడిచి నిన్ను వధిస్తాను. నీ మాంసంతో ఆకలితో మలమల మాడిపోతున్న ఈప్రజల ఆర్తిని తొలగిస్తాను. స్త్రీవధ దోషం కదా అని అన్నావు. స్త్రీ పురుష నపుంసకులలో భూత దయ లేకుండా తమ పొట్టను మాత్రమే నింపుకొనే ఎవ్వరినైనా సరే రాజులు చంపవచ్చు. అది వధకాదు. కాబట్టి దానివల్ల పాపం రాదు. నీవు స్త్రీవైనా గర్వాంధురాలవై

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కొయ్యబారి ఉన్నావు. మాయా గోరూపం ధరించి పారిపోతున్న నిన్ను నువ్వుగింజలంత ముక్కలుగా నరికి నా యోగప్రభావంతో జీవులను రక్షిస్తాను అంటూ యమునివలె రోష భీషణాకారుడైన పృథుచక్రవర్తిని చూచి భూమి వణకి పోతూ దోసిలి ఒగ్గి ఈ విధంగా ప్రార్థించింది.

క. ఓ నాథ! పరమపురుషుఁడ, వై నిజ మాయా గుణంబు లందినకతనన్
నానావిధ దేహములం, బూనుదు సగుణుండ వగుచు బుధనుత చరితా! 478

* ఓ భూనాథా! నీవు సాక్షాత్తుగా భగవంతుడవు. స్వకీయమైన మాయా గుణంచేత నానావిధాలైన శరీరాలను ధరించి సగుణుడవుగా కన్పిస్తావు. నీ చరిత్ర సంస్తవనీయమైనది.

వ. అట్టి నీవు. 479

క. నను సకల జీవతతికిని, మును నీ వాధార భూతముగ నిర్మింపన్,
విను నాయందుఁ జతుర్విధ, ఘన భూతవిసర్గ మర్థిఁ గైకొన వలసెన్. 480

* భగవంతుడవైన నీవు నన్ను సకల ప్రాణికోటికీ ఆధారంగా పూర్వం సృజించావు. అందువల్లనే నేను నానావిధాలైన ప్రాణికోటిని భరిస్తున్నాను.

వ. అట్లయి యుండ. 481

క. నను నుద్యతాయుధుఁడవై, మనుజేంద్ర! వధింపఁబూని మసలెదు, నీకం
టెను నన్యుని నెవ్వని నే, ఘనముగ శరణంబు సొత్తుఁ గరుణాభరణా! 482

* మనుజేంద్రా! సృజించిన నీవే ఆయుధమెత్తి నన్ను అంతం చేయటానికి పూనుకున్నావు. ఓ కరుణా సముద్రా! ఇంక నేను ఎవరిని శరణు వేడుకుంటాను?

వ. అదియునుం గాక. 483

సీ. అనఘ! స్వకీయంబునై యతర్కితమునై మహిమ నొప్పిన భవన్మాయచేత
సకల చరాచర సర్గంబు నిర్మించి ధర్మపరుండవై తనరు దీశ!
నీ విక్రమము నవనీరజలోచన! సకల లోకులకు దుర్జయము; దలఁపఁ
దగు నట్టి నీవు స్వతంత్రుఁడ వగుటను బ్రహ్మఁ బుట్టించి యా బ్రహ్మచేత

తే. సకల జగములఁ జేయింతు సమతఁ బేర్చి, యేక మయ్యు మహాత్మ! యనేక విధము
లగుచు వెలుఁగొందు చుందు వీ యఖిల మందుఁ, జారుతరమూర్తి! యో పృథుచక్రవర్తి! 484

* ఓ పుణ్యపురుషా! ఊహింపరాని మహిమతో కూడిన నీ మాయచేత ఈచరాచర ప్రపంచాన్ని సృజించావు. నీవు ధర్మ రక్షకుడవు. వికసించుచున్న తామరరేకులవంటి కన్నులు గల ఓ ప్రభూ! నీ మాయను లోకు లెవ్వరూ జయింపలేరు. నీవు స్వతంత్రుడవు. బ్రహ్మను పుట్టించావు. ఆ బ్రహ్మచేత సకలలోకాలను సృజింప జేశావు. సౌందర్య మూర్తివైన ఓ పృథుచక్రవర్తీ! నీవు ఒక్కడవే అయినా పెక్కు విధాలుగా సమస్త మందూ వెలుగొందుతావు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. మఱియు మహాభూతేంద్రియకారక చేతనాహంకారంబులను శక్తులం జేసి యీ జగంబుల కుత్పత్తి స్థితిలయంబులం గావించుచు సముత్కట విరుద్ధ శక్తులు గల పురుషునకు నమస్కరించెద, నట్టి పరమపురుషుండ వయిన నీవు నిజనిర్మితంబును భూతేంద్రియాంతఃకరణాత్మకంబును నైన యీ విశ్వంబు సంస్థాపింపం బూని. 485

* మహాభూతాలు, ఇంద్రియాలు, బుద్ధి, అహంకారం అనే శక్తుల చేత ఈలోకాలను సృజించి, పెంచి, త్రుంచుతున్నావు. విరుద్ధాలైన శక్తులతో నిండి ఉండే నీకు నమస్కారం చేస్తున్నాను. అటువంటి భగవంతుడవైన నీ చేత నిర్మింపబడిన ఈ విశ్వాన్ని సంస్థాపించాలని పూర్వం పూనుకున్నావు.

సీ. ఆది వరాహంబ వగుచు రసాతల గతనైన నన్ను నక్కటికతోడ
నుద్ధరించితి, వట్టి యుదకాగ్ర భాగంబు నం దర్థి నున్న నే ననెడి నావ
యందున్న నిఖిల ప్రజావళి రక్షింపఁ గోరి యీ పృథురూపధారి వైతి,
వట్టి భూభరణుండ వైన నీ విపుడు పయో నిమిత్తంబుగా నుగ్రచరుఁడ
తే. వగుచు నన్ను వధించెద ననుచు బుద్ధిఁ, దలఁచుచున్నాఁడ, విది విచిత్రంబుగాదె!
విశ్వసంపాద్య! నిరవద్య! వేదవేద్య!, భవ్య గుణసాంద్ర! వైన్య భూపాలచంద్ర! 486

* అలా పూనుకొని ఆదివరాహ రూపాన్ని ధరించి పాతాళంలో ఉన్న నన్ను దయతో పైకి లేవనెత్తావు. అలా ఎత్తి మహాజలాలపైన నావవలె నన్ను నిలిపావు. నాపైన ప్రాణులను నిలిపావు. నాపై నున్న ప్రజలను రక్షించటం కోసం "పృథు" రూపం ధరించావు. ఈ విధంగా భూభారం వహించి ప్రజలను రక్షిస్తున్న నీవు కేవలం పాలకోసం నన్ను సంహరించాలని భావిస్తున్నావు, భూపాలచంద్రా! పుణ్యగుణ సాంద్రా! అనవద్యుడవూ, వేదవేద్యుడవూ, విశ్వరక్షకుడవూ అయిన నీ కిది విచిత్రంగా లేదూ!

వ. కావున నీశ్వరగుణ సర్గరూపంబైన మాయచే మోహితాంతః కరణులమైన మా వంటి వారలచేత హరిభక్తుల చేష్టితం బెఱుంగఁ బడదన్న హరిచేష్టితం బెట్లెఱుంగంబడు? నట్టి జితేంద్రియ యశస్కరు లయిన వారలకు నమస్కరింతు ననుచు నవ్విధంబునం గోపప్రస్ఫురితాధరుండైన పృథుని నభినుతించి ధైర్యం బవలంబించి వెండియు నిట్లనియె. 487

* భగవంతుని మహిమోపేతమైన మాయచేత మోహం పొందిన మనస్సుగల మా వంటి వారికి హరిభక్తుల చర్యలు తెలుసుకోవటం శక్యం కాదు. ఇక శ్రీహరి చర్యలను ఎలా తెలుసుకొనగలం? అటువంటి యశోనిధులైన జితేంద్రియులకూ, మహాత్ములకూ మ్రొక్కుతున్నాను, అని ఈ విధంగా కోపంచేత పెదవులు అదురుతున్న పృథుచక్రవర్తిని సంస్తుతించి ధైర్యం తెచ్చుకొని భూమి మళ్లీ యిలా అన్నది.

క. విమలాత్మ! నాకు నభయము, సమకూరెడు నట్లుగాఁగ సన్మతి నీ క్రో
ధము నుపశమించి కరుణిం, పుము, నా విన్నపము వినుము పురుషనిధానా! 488

* నిర్మలమైన మనస్సుకల రాజా! నాకు అభయం ప్రసాదించు. ఆగ్రహాన్ని చాలించు. నన్ను మన్నించి దయతో నా విన్నపం ఆలించు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. ధర విరులు గందకుండఁగ, సరసగతిం బూవుఁదేనెఁ జవిగొను నిందిం
దిరవిభు కైవడి బుధుఁడగు, పురుషుఁడు సారాంశ మాత్మఁబూని గ్రహించున్. 489

* పువ్వులు కందిపోకుండా లోపలి తేనెను మృదువుగా త్రాగే తుమ్మెదలాగా పండితుడైన మానవుడు దేనినీ నొప్పించకుండా అన్నిటి నుండి సారాంశాన్ని నేర్పుగా గ్రహిస్తాడు.

సీ. వినవయ్య! తత్త్వదర్శనులైన యట్టి స న్మునులచే నైహికాముష్మికంబు
లైన ఫలప్రాప్తి కర్థిఁ గృష్యాద్యగ్ని హోత్రాద్యుపాయంబు లుర్విమీఁద
దృష్టంబులును నాచరితములు నగుచుఁ దా నెనయంగఁ దదుపాయ మెవ్వఁ డాచ
రించును వాఁడు ప్రాపించుఁ దత్ఫలమును విద్వాంసుఁడైనను వెలయ దీని

తే. నాదరింపక తనయంత నాచరించె, నేని నాయాసమే యగుఁ గాని తత్ఫ
లమును బొందఁడు బహుళ కాలమునకైన, వినుత గుణశీల! మాటలు వేయునేల? 490

* తత్త్వదర్శనులైన మునులు ఈ లోకంలోనూ పరలోకంలోనూ పురుషులకు ఫలం చేకూర్చేకృషి, అగ్నిహోత్రం మొదలైన ఉపాయాలను దర్శించి ఆచరించారు. ఆ విధంగా ఆ ఉపాయాలను అనుష్ఠించేవాడు ఆ ఫలాన్ని పొందుతాడు. అటువంటి ఉపాయాన్ని లెక్కసేయకుండా తనకు తోచినట్లు చేసేవాడు, ఎంత పండితుడై నప్పటికీ అతనికి ఆయాసమే తప్ప ఫలం సిద్ధించదు. వెయ్యిమాటలెందుకు? ఎంత కాలం గడిచినా వాని స్థితి అంతే.

వ. అని మఱియు మహి యిట్లనియె. 491

చ జలరుహగర్భుచేత మును చాల సృజింపఁగఁ గఁబడ్డ యోషధుల్
కలుషమతిన్ ధృతవ్రతులు గాని యసజ్జనభుజ్యమానమై
వెలయుటఁ జూచి యే నృపతివీరులు మాన్పమిఁ జోరబాధలం
బలుమఱుఁ బొంది యే నపరిపాలితనై కృశియించి వెండియున్. 492

* నిజమే. పూర్వం బ్రహ్మదేవుడు పెక్కు ఓషధులను సృష్టించాడు. అయితే వాటిని కలుషాత్ములు, నియమభ్రష్టులు అయిన దుష్టులు భుజించారు. రాజులు అది చూచికూడా వారిని అడ్డగింపలేదు. అందుచేత నేను పెక్కుసార్లు దొంగల బాధకు గురియై రక్షణలేని దానవై క్రుంగి కృశించిపోయాను.

క. అనుపమ మఖ కర్మ క్రియ, లనయము లేకుంట నే ననాదృత నగుచున్
జననాయక! యీ లోకము, ఘనచోరీభూత మగుటఁ గనుఁగొని యంతన్. 493

* మహారాజా! యజ్ఞ కర్మలు అడుగంటాయి. లోకంలో నాకు ఆదరం లేకుండా పోయింది. మానవులంతా దొంగలుగా మారారు. ఈ పరిస్థితి నేను చూచాను.

క. సవనాది సిద్ధి కొఱకై, తవిలి తదీయౌషధీ వితతులను ధరణీ
ధవ! యే నపుడు గ్రసించితి, నవియును నా యందు జీర్ణమయ్యెఁ గడంకన్. 494

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* మహీపాలా! యజ్ఞాలు మొదలైన సత్కర్మలకు ఉపయోగపడే ఆ ఓషధులను చోరులు దొంగిలించకుండా నేను వాటిని మ్రింగాను. అవి నాలో జీర్ణమైపోయాయి.

క. విను వాని నొక యుపాయం, బునఁ గ్రమ్మఱఁ బడయవచ్చు భూవర చంద్రా!
విను మది యెఱిఁగించెద నీ, కును వత్సలురాల నగుట గురుతర చరితా! 495

* రాజేంద్రా! విను. ఆ ఓషధులును ఒక ఉపాయంచేత మళ్ళీ పొందవచ్చు. ఓ సుచరిత్రా! నీ మీద ఉండే ప్రేమచేత ఆ ఉపాయం నీకు వివరిస్తాను.

క. అనయము నా కొక వత్సము, ననురూప సుదోహనమ్ము ననురూపక దో
గ్ధను గల్పింపుమ యట్లయి, నను నీ భూతముల కవనినాయక! దానన్. 496

క. పరఁగ నభీప్సితములు బల, కరములు నగు, నన్నదుగ్ధకలితము లగు భా
సురకామంబులఁ బిదికెద, నరనాయక చంద్ర! వినుము నా వచనంబుల్. 497

* నరనాథా! నీవు నాకు తగిన దూడనూ, తగిన పాత్రనూ, తగిన దోగ్ధనూ సమకూర్చు. అలా నీవు సమకూర్చినట్లయితే ఈ ప్రాణులకు ఇష్టమైనవీ, బలకరమైనవీ, దుగ్ధాన్న రూపమైనవీ అయిన కోరికలను ప్రసాదిస్తాను. నా మాటలు నమ్ము.

చ. మనుజవరేణ్య! యేను విషమస్థలినై యిపు డున్నదాన, నొ
య్యన జటదాగమోదిత పయః ప్రకరంబు తదాగమంబు వో
యినను దదంబువుల్ పుడమి నింకక యంతట నిల్చునట్లుగా
మనునిభ! నన్ను నిప్పుడు సమస్థలినై పెనుపొందఁ జేయవే. 498

* మహారాజా! యిప్పుడు నేను మిట్టపల్లాలతో విషమంగా ఉన్నాను. వానకారులలో కురిసిన నీరు, ఆ వానకారు గడచిపోయిన తరువాత కూడా భూమిలో ఇంకకుండా అంతటా నిలిచిపోవటానికి వీలుగా నన్ను సమంగా చదును చేయి. మనుసన్నిభా! నా విన్నపం మన్నించు.

క. అని యి వ్విధమున నా భూ, వనితామణి వలుకు మధుర వచనంబులు దా
విని యనురాగము దన మన, మునఁ గడలుకొనంగ రాజముఖ్యుం డంతన్. 499

* ఈ విధంగా భూదేవి పలికిన తియ్యని మాటలను పృథుచక్రవర్తి విన్నాడు. ఆయన మనస్సులో ప్రేమ పొంగులెత్తింది.

చ. మనువును దూడఁ జేసి గరిమన్ నిజపాణితలంబు లీల దో
హనముగఁ జేసి యందు సకలౌషధులం బిదికెం గ్రమంబునం
దనరఁగఁ దద్విధంబునను దత్పృథు వత్సల యైన భూమియం
దనయము వారువారును బ్రియంబగు కోర్కులు వొంది రున్నతిన్. 500

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* అప్పుడు పృథుచక్రవర్తి మనువును గోవత్సంగానూ, తన చేతిని పాత్రంగాను చేసి తాను దోగ్ధయై భూమి నుండి సకలమైన ఓషధులను పిదికాడు. ఈ విధంగా పృథుచక్రవర్తి యందు వాత్సల్యం కల్గిన గోరూపధారిణయైన భూమి నుండి ఇతరులుకూడా తమ అభిమతార్థాలను ఆవిష్కరించుకున్నారు.

సీ. బలసి ఋషుల్ బృహస్పతి వత్సకంబుగా నర్థించి తమయింద్రియంబులందు
సంచిత చ్ఛందోమయ క్షీరమున దేవతలు సురరాజు వత్సంబు గాఁగఁ
గనక పాత్రమునందుఁ దనరు నోజోబల వీర్యామృతంబునై వెలయు పయసు
దైత్య దానవులు దైత్య శ్రేష్ఠుఁడగు గుణశాలిఁ బ్రహ్లాదు వత్సంబుఁ జేసి

తే. ఘన సురాసవరూప దుగ్ధంబు వరుస, నప్సరోజన గంధర్వు లలరి యపుడు
దనర విశ్వావసును వత్సమునుగఁ జేసి, పద్మమయ నిర్మితంబైన పాత్రమందు. 501

వ. మాధుర్య సౌందర్య సహిత గాంధర్వక్షీరంబును బితృదేవతలు సూర్యవత్సకంబుగా నామ పాత్రంబునందుఁ గవ్యంబును దుగ్ధంబును, సిద్ధులు గపిల వత్సకంబుగా నాకాశ పాత్రమందు సంకల్పనా రూపాణిమాది సిద్ధియను క్షీరంబును, విద్యాధరాదులు తద్వత్సకంబును తత్పాత్రకంబునుగా ఖేచరత్వాదివిద్యా వ్యాపారరూప క్షీరంబును, గింపురుషాదులు మయవత్సకంబునునాత్మ పాత్రంబునుంగా సంకల్పమాత్ర ప్రభవంబును నంతర్ధానాద్భుతాత్మ సంబంధియు నగు మాయ యను క్షీరంబును, యక్షరక్షోభూత పిశాచంబులు భూతేశ వత్సకంబుగాఁ గపాల పాత్రకంబునుగా రుధిరాసవంబను క్షీరంబును, నహిదందశూక సర్పనాగంబులు దక్షకవత్సంబును బిలపాత్రంబునుంగా విషరూపక్షీరంబును, బశువులు గోవృషవత్సకంబు నరణ్య పాత్రంబునుంగాఁ గ్రవ్యంబను దుగ్ధంబును, విహంగంబులు సుపర్ణవత్సకంబు నిజకాయ పాత్రంబునుంగాఁ గీటకఫలాదికంబను దుగ్ధంబును, వనస్పతులు వటవత్సకంబుగా భిన్నరోహరూప పయస్సును, గిరులు హిమవద్వత్సకంబును నిజసాను పాత్రకంబునుంగా నానాధాతువులను దుగ్ధంబునుంగా నవ్విధంబున సమస్తచరాచర వర్గంబు స్వముఖ్యవత్సకంబును స్వస్వపాత్రకంబునుంగా భిన్నరూపంబులైన క్షీరంబులం బిదికె నని చెప్పి మఱియును. 502

* ఋషులు బృహస్పతిని దూడగా చేసుకొని ఇంద్రియాలనే పాత్రలో వేదమయమైన క్షీరమునూ, దేవతలు ఇంద్రుడు దూడగా బంగారు పాత్రలో ఓజోబల వీర్యామృతమయమైన క్షీరమునూ, దైత్య దానవులు గుణవంతుడైన ప్రహ్లాదుడు దూడగా, ఇనుప పాత్రలో సురాసవమయమైన క్షీరమునూ, అప్సరసలు, గంధర్వులు, విశ్వావసువు దూడగా పద్మమయమైన పాత్రంలో మాధుర్య సౌందర్యములతో కూడి "గాంధర్వ"మనే క్షీరమునూ పిదుకుకొన్నారు. పితృదేవతలు సూర్యుడు దూడగా ఆమపాత్రంలో "కవ్య"మనే క్షీరమునూ, సిద్ధులు కపిలుడు దూడగా ఆకాశ పాత్రంలో సంకల్పనా రూపమైన "అణిమాదిసిద్ధి" అనే క్షీరమునూ, విద్యాధరులు మొదలైనవారు కపిలుడు దూడగా, ఆకాశపాత్రంలో ఖేచరత్వాది విద్యామయమైన క్షీరమునూ, కింపురుషాదులు మయుడు దూడగా ఆత్మపాత్రంలో సంకల్ప మాత్ర ప్రభవమూ అంతర్ధాన రూపమూ అద్భుతాత్మకమూ అయిన

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

"మాయ"అనే క్షీరమునూ, యక్షరక్షోభూత పిశాచాలు రుద్రుడు దూడగా కపాలపాత్రలో రుధిరాస్వరూపమైన క్షీరమునూ, అహిదందశూక సర్పనాగాలు తక్షకుడు దూడగా బిలపాత్రలో విషరూపమైన క్షీరమునూ; పశువులు ఆబోతు దూడగా అరణ్యపాత్రలో తృణమనే క్షీరమునూ; క్రూర మృగాలు సింహం దూడగా స్వకళేబర పాత్రంలో "మాంసం"అనే క్షీరమునూ, పక్షులు గరుత్మంతుడు దూడగా స్వదేహ పాత్రంలో కీటకాలు ఫలాదులూ అనే క్షీరమునూ, వనస్పతులు వటవృక్షం దూడగా సానువులనే పాత్రంలో కీటకాలు ఫలాదులూ అనే క్షీరమునూ; వనస్పతులు వటవృక్షం దూడగా భిన్నరోహ రూపమైన క్షీరమునూ; పర్వతాలు హిమవంతుడు దూడగా సానువులనే పాత్రలో నానాధాతువులు అనే క్షీరమునూ - ఈ విధంగా సమస్త చరాచర ప్రపంచం తమలో శ్రేష్ఠులు దూడలుగా, తమకు దగిన పాత్రలలో, తమకు తగిన క్షీరాలను భూమినుండి పిండు కున్నారు.

క. క్రమమున నిటు పృథ్వ్యాదులు, దమతమ కామితము లనఁగఁ దగు భిన్న క్షీ
రము దోహన వత్సక భే, దమునం దగఁ బిదికి, రంత ధరణీధవుఁడున్. 503

* ఈ ప్రకారం క్రమక్రమంగా పృథువు మొదలైనవారు వేరు వేరు వత్సములనూ, పాత్రలనూ కల్పించుకొని తమ తమ కోర్కెలు అనే వేరువేరు క్షీరాలను పిదుకు కొన్నారు.

తే. సముచితానందమును బొంది సర్వకామ, దుఘ యనం దగు భూమిని దుహిత గాఁగఁ
గోరి కైకొని నిజధనుఃకోటిచేత, భూరిగిరి కూటములఁ జూర్ణములుగఁ జేసి. 504

తే. చండ దోర్దండలీల భూమండలంబు, సమతలంబుగఁ జేసి శశ్వత్ప్రసిద్ధి
నొంది య ప్విభుఁడీ లోకమందు నెల్ల, బ్రజకుఁ దండ్రియు జీవనప్రదుఁడు నగుచు. 505

* అప్పుడు పృథుచక్రవర్తి ఎంతో సంతోషించి సర్వకామప్రదాత్రి అయిన ధరిత్రిని తన పుత్రిగా స్వీకరించాడు. తన వింటికొప్పుతో పెద్ద పెద్ద పర్వతాల శిఖరాలను పొడి పొడి చేసి తన బాహుబలంతో భూమండలాన్నంతా సమతలంగా చేసి శాశ్వతమైన యశస్సు గడించాడు. తండ్రివలె తన ప్రజలకు బ్రతుకు తెరువు కల్పించాడు.

తే. అక్కడక్కడఁ బూర్వంబునందు లేని, గ్రామ పట్టణ దుర్గ ఖర్వట పుళింద
ఖేట శబరాలయ వ్రజవాట ఘోష, వివిధ నిలయము లర్థిఁ గావించె నంత. 506

* అక్కడక్కడ పూర్వం లేని జనపదాలు, పట్టణాలు, దుర్గాలు, కొండపల్లెలు, బోయపల్లెలు, శబరాలయాలు, వ్రజవాటికలు, ఘోషవాటికలు మొదలగు పెక్కు విధాలైన నివాస స్థానాలను కల్పించాడు.

క. వారును భయవిరహితులై, బోరనఁ దత్తన్నివాసముల యందు సుఖ
శ్రీరుచి నొప్పుచు నుండిరి, వారక యా పృథునిఁ బొగడ వశమె ధరిత్రిన్? 507

* ప్రజలు భయం తొలగి ఆ యా నివాసాలలో సుఖసంపదలతో తులతూగుతూ బ్రతుకుతున్నారు. అటువంటి ధర్మమూర్తి అయిన పృథుచక్రవర్తిని కీర్తించడం ఎవరికీ శక్యం కాదు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

సీ. అని చెప్పి మునినాథుఁడైన మైత్రేయుఁ డవ్విదురున కిట్లను వేడ్కతోడ
నసఘాత్మ! రాజర్షి యైన వైన్యుం డశ్వమేధ శతంబు సన్మేధతోడఁ
గావింతు నని దీక్ష గైకొని వ్రతనిష్ఠఁ దివిరి బ్రహ్మావర్త దేశమందు
నలరు మనుక్షేత్ర మందు సరస్వతీ నది పొంతఁ దా మహోన్నతి నొనర్చు

తే. సవన కర్మ క్రియకు నతిశయ విశేష ఫలము గలిగెడి నని బుద్ధిఁ దలఁచి యచట,
వరుసఁ గావించు నతిశయాధ్వర మహోత్స, వము సహింపక యుండె న య్యమర విభుఁడు.508

* అని చెప్పి మైత్రేయ మహర్షి విదురునితో ఇలా అన్నాడు. రాజర్షియైన పృథుచక్రవర్తి నూరు అశ్వమేధ యాగాలు చేయటానికి దీక్ష పూనాడు. మహానిష్ఠతో బ్రహ్మావర్త దేశంలోని మనుక్షేత్రంలో సరస్వతీనదీ తీరంలో మహావైభవంగా యజ్ఞాలు చేయటంవల్ల విశేషఫలం కలుగుతుంది అని భావించాడు. ఆ విధంగా ఆయన అక్కడ సాగిస్తున్న యాగవైభవాన్ని చూచి ఇంద్రుడు ఓర్వలేకపోయాడు.

-: పృథుచక్రవర్తి యశ్వమేధంబు సేయునెడ నింద్రుం డశ్వము నపహరించుట. :-

సీ. అట్టి యధ్వర కర్మమందు సాక్షాద్భగవంతుఁడు హరి రమేశ్వరుఁడు లోక
గురుఁడును సర్వాత్మకుండును విభుఁడును నీరజభవ భవాన్వితుఁడు లోక
పాలక నిఖిల సుపర్వానుగుండును యజ్ఞాంగుఁ డఖిలాధ్వరాది విభుఁడు
గంధర్వ ముని సిద్ధగణ సాధ్య విద్యాధ రాప్సరో దైత్య గుహ్యాళి దాన

తే. వాది జేగీయ మానుఁ డత్యలఘుయశుఁడు, ప్రకట నందసునందాది పార్షదుండు
కపిల నారద సనకాదిక ప్రముఖ్య, మహిత యోగీంద్ర సంస్తూయమానుఁ డజుఁడు. 509

* పృథుచక్రవర్తి చేస్తున్న అశ్వమేధ యజ్ఞానికి సాక్షాత్తూ భగవంతుడూ, యజ్ఞ స్వరూపుడూ యజ్ఞేశ్వరుడూ, విశ్వగురుడూ, విశ్వాత్మకుడూ, విశ్వవిభుడూ, విశాలయశోవిరాజితుడు, లక్ష్మీవల్లభుడూ అయిన విష్ణుదేవుడు గంధర్వులు, మునులు, సిద్ధులు, సాధ్యులు, విద్యాధరులు, అప్సరసలు, దైత్యులు, యక్షులు, దానవులు, మొదలైనవారు సంకీర్తించుతూ ఉండగా కపిలుడు, నారదుడు, సనకుడు మొదలైన యోగీంద్రులు కొనియాడుతూ ఉండగా, నందుడు సునందుడు మొదలైన పార్షదులతోనూ, బ్రహ్మతోనూ పరమశివునితోనూ, అష్టదిక్పాలకులతోనూ కూడి వేంచేశాడు.

వ. మఱియుం బరమ భాగవత సేవితుండును నారాయణాంశ ప్రభవుండును నైన పృథు చక్రవర్తికి భూమి హవిరాదిద్రోగ్ధియయ్యును సర్వకామదుఘయై సమస్త పదార్థంబులం బిదుకుచుండె, మఱియుఁ దరువులు ఘనతరాకారంబులు గలిగి మకరందస్రావు లగుచు నిక్షుద్రాక్షాది రసంబులును దధిక్షీరాజ్య తక్ర పానకాదికంబులును వర్షింప నవి యెల్ల నదులు వహించె, సముద్రంబులు హీరాది రత్న విశేషంబుల నీనుచుండెఁ, బర్వతంబులు భక్ష్యభోజ్యలేహ్య చోష్యంబు లను చతుర్విధాన్నంబులం గురియుచుండె, లోకపాల సమేతులైన సకలజనంబులు నుపాయనంబులు దెచ్చి యిచ్చుచుండి,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

రట్టి పరిపూర్ణ విభవాభిరాముండై యధోక్షజ సేవాపరాయణుండగు పృథు చక్రవర్తి యేకోన శతాశ్వమేధంబులు సన్మేధంబునం గావించి నూఱవయాగంబు నందు యజ్ఞపతి యైన పుండరీకాక్షుని యజించుచుండం దదీయ పరమోత్సవంబు సహింపం జాలక. 510

* పరమభక్తులచేత సేవింపబడువాడునూ, నారాయణాంశతో పుట్టినవాడునూ అయిన పృథుచక్రవర్తికి హవిస్సులు మొదలగు వానిని సమకూర్చునది అయినప్పటికినీ భూదేవి సర్వ కామితములనూ పిదుకునదై సమస్త పదార్థములనూ సమకూర్చింది. చెట్లు తమ ఆకారాన్ని పెంపొందించి తేనెలను కురుస్తూ చెఱకు, ద్రాక్ష మొదలైన రసములనూ; పెరుగు, పాలు, నెయ్యి, మజ్జిగ, పానకం మొదలగు వానిని వర్షింపగా అవి నదులై ప్రవహించాయి. సముద్రాలు వజ్రాలు మొదలైన వివిధ రత్నాలను సమర్పించాయి. పర్వతాలు భక్ష్య, భోజ్య, లేహ్య, చోష్యాలు అనే నాల్గు విధాలైన పదార్థాలను సిద్ధపరిచాయి. లోకపాలకులతో కూడి సకల జనులు కానుకలు తెచ్చి సమర్పించారు.

* ఈ విధంగా విష్ణుభక్తుడైన పృథుచక్రవర్తి మహావైభవంతో తొంబదితొమ్మిది అశ్వమేధయాగాలను బుద్ధి కౌశలంతో పూర్తిచేసి నూరో యాగాన్ని ప్రారంభించి యజ్ఞేశ్వరుడైన శ్రీహరిని ఆరాధింపసాగాడు. ఇంద్రుడు ఆ మహాయజ్ఞ వైభవాన్ని చూచి అసూయపడ్డాడు.

క. అమరేంద్రుఁడు ఘనరోషో, ద్గముఁడై పాషండ వేషకలితతిరో భా
వమునం దన్మఖపశువుం, గ్రమ మేది హరించి చనియె గగనంబునకున్. 511

* రోషం పట్టలేని దేవేంద్రుడు పాషండ వేషం ధరించి, ఎవరికీ కనుపించకుండా యజ్ఞశాలకు వచ్చి యజ్ఞపశువును అపహరించి ఆకాశమార్గం పట్టాడు.

వ. అట్లు సనునప్పుడు. 512

క. అనఘుండగు నత్రి మహా, మునిచోదితుఁ డగుచుఁ బృథుని పుత్రుఁడు బాణా
సనతూణీర ధరుండై, యనిమిషపతి వెనుకఁ జనియె నతిదర్పమునన్. 513

* అప్పుడు అత్రిమహాముని అది గ్రహించి పృథుచక్రవర్తి యొక్క కొడుకుతో చెప్పాడు. అతడు వింటిని అమ్ముల పొదులను ధరించి దర్పాతిశయంతో దేవేంద్రుని వెంబడించాడు.

వ. అట్లు సని చని ముందట. 514

సీ. యజ్ఞ సాధన పశుహరణుని వధియించు ధర్మంబునందు నధర్మమనెడి
బుద్ధిఁ బుట్టఁగఁ జేయ భూరి మాయావేషధారియై యరుగు సుత్రాముఁ గదిసి
నిలు నిలు మని యార్చి నిజగుణధ్వని సేసి ఘన జటాభస్మాస్థి కలిత మయిన
మూర్తిఁ గనుంగొని మూర్తీభవించిన ధర్మంబ కా బుద్ధిఁ దలఁచి యమర

తే. నాయకుని మీఁద సాయక మేయఁ జాల, కున్నఁ గనుఁగొని యత్రి విద్వన్నుతుండు
వైన్యజున కనె వాసవు వలను సూపి, మనములోపల రోషంబు మల్లడింప. 515

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

క. విను మితఁడు యజ్ఞహంతయు, ననిమిషనికరాధముండు నగు నింద్రుఁడు గా
వున నితని జయింపుము నీ, వని ముమ్మా ఱుచ్చరింప న వైన్యజుఁడున్. 516

* పృథు చక్రవర్తి కుమారుడు ధర్మమందు అధర్మబుద్ధి పుట్టించే మాయావేషం ధరించి యజ్ఞపశువును హరించికొనిపోతున్న ఇంద్రుని సమీపించి "నిలు! నిలు" అని అరచి వింటి నారి మ్రోగించాడు. కాని జడలు ధరించి, బూడిద పూసికొని, ఎముకలను తాల్చిన ఆతని రూపం చూచి, ఆకారం ధరించిన ధర్మ మేమో అని భ్రమించాడు. యజ్ఞసాధనమైన పశువును దొంగిలించువానిని చంపటం ధర్మమైనా అధర్మం అని అనిపించింది. అందుచేత పృథుకుమారుడు ఇంద్రునిపై బాణము విడువలేక పోయాడు. అది చూచి మహాత్ముడైన అత్రిముని రోషంతో ఇంద్రుణ్ణి చూపిస్తూ పృథుపుత్రునితో " ఈ ఇంద్రుడు యజ్ఞ ఘాతకుడు, దేవతలలో పరమపాతకుడు. కాబట్టి నీవు ఇతణ్ణి జయించు" అని మూడు సార్లు పలికాడు.

మ. విను వీథిం జను దేవవల్లభునిపై వీరుండు గ్రోధాంతరం
గ నిరూఢిన్ మృగరాట్కిశోరము మహాగంధద్విపేంద్రంబు మీఁ
దను లంఘించు విధంబునం బడిన నాతం డశ్వచౌర్యైక సా
ధన రూపంబుఁ దదశ్వమున్ విడిచి యంతర్ధానముం బొందినన్. 517

* అప్పుడు పృథుచక్రవర్తి పుత్రుడు కోపంతో, సింహకిశోరం మదపుటేనుగు మీదికి లంఘించినట్లు ఆకాశంలో వెళ్లే ఇంద్రునిపైకి దుమికాడు. ఇంద్రుడు దొంగవేషాన్నీ, గుర్రాన్నీ విడిచిపెట్టి అదృశ్యమయ్యాడు.

క. వీరుఁడు పృథు భూపాల కు, మారుఁడు నిజ యజ్ఞపశువు మరలం గొని దు
ర్వారబలుఁ డగుచు జనకుని, భూరి సవనరాజపుణ్యభూమికి వచ్చెన్. 518

* మహావీరుడైన పృథుకుమారుడు దుర్వారమైన పరాక్రమంతో యజ్ఞాశ్వాన్ని మరలించుకొని పుణ్యభూమియైన జనకుని యజ్ఞభూమికి చనుదెంచాడు.

వ. అయ్యవసరంబున నచ్చట నున్న పరమర్షిపుంగవు లతని యద్భుత కర్మంబు గనుంగొని యాశ్చర్యంబు
నొంది యతనికి జితాశ్వుండను నన్వర్థ నామంబు వెట్టియున్న సమయంబున. 519

* అప్పుడు అక్కడ ఉన్న మహర్షివరేణ్యులు అతని అద్భుత కృత్యాన్ని ఆలోకించి ఆశ్చర్యపడి, అతనికి "జితాశ్వుడు" అనే సార్థకమైన పేరు పెట్టారు.

చ. మఱియును దేవతాపతి తమః పటలంబు జనింపఁజేసి యె
వ్వరుఁ దనుఁ గానకుండ ననివారణఁ గాంచనపాశ బద్ధ మై
సురుచిరయూపదారు పరిశోభితమైన హయంబుఁ గొంచుఁ జె
చ్చెర వినువీథి నేగఁగ ఋషి ప్రవరుం డగు నత్రి సెప్పినన్. 520

క. విని పృథు భూవర తనయుఁడు, ఘన బలమునఁ జని కపాలఖట్వాంగము లో
లిని ధరియించి రయంబునఁ, జను నింద్రునిఁ గాంచి నొంపఁజాలక యంతన్. 521

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఇంద్రుడు చిమ్మచీకటిని కల్పించి అదృశ్యరూపంలో మళ్ళీ వచ్చి బంగారు త్రాళ్లతో యూపస్తంభానికి కట్టివేసి ఉన్న గుర్రాన్ని దొంగిలించి వేగంగా నింగివైపు వెళ్లాడు. అది చూచి అత్రిమహర్షి చెప్పగా రాజపుత్రుడు జితాశ్వుడు ఇంద్రుని వెన్నంటాడు. కాని పుట్టెనూ, ఖట్వాంగాన్నీ ధరించి కపటవేషంలో ఉన్న ఇంద్రుణ్ణి చంపటానికి అతడు సందేహించాడు.

ఉ. క్రమ్మఱ నత్రిచేఁ దెలుపఁగాఁబడి వైన్యతనూభవుండు రో
షమ్మునఁ దోఁకఁ ద్రొక్కిన భుజంగమపుంగవుఁ బోలి యుగ్రుఁడై
య మ్మరిఁబోసినం గని సురాధిపుఁ డెప్పటి యట్లఁ బాఱె న
శ్వమ్మును రూపమున్ విడిచి చాలఁ దిరోహితుఁడై రయంబునన్. 522

వ. అట్లు సనినం బశువుం గొని మరలి య వ్వీరో త్తముండు పితృ యజ్ఞశాలకుం జనుదెంచె నంత. 523

* అప్పుడు అత్రిమహర్షి రాజపుత్రుని మళ్లీ పురికొల్పాడు. పృథుపుత్రుడు తోకత్రొక్కిన సర్పం వలె కోపించి బాణాన్ని సంధించాడు. ఇంద్రుడు కపటరూపాన్ని అశ్వాన్నీ విడిచి మళ్లీ అంతర్ధాన మయ్యాడు. వీరశిరోమణి పృథుపుత్రుడు అశ్వరాజాన్ని తండ్రిగారి యజ్ఞశాలకు తోడ్కొని వచ్చాడు.

సీ. హరిహయుం డధ్వర హయ హరణార్థమై మించి కైకొని విసర్జించి నట్టి
భూరి యమంగళ భూత మాయారూపములను ధరించిరి మూఢజనులు,
పాషండ చిహ్నముల్ పరఁగుట వారలు జగతిపై నగ్న వేషములు గలుగు
జైనులు భూరి కాషాయ వస్త్రంబులు ధరియించు బౌద్ధులుఁ దగ జటాస్థి

తే. భస్మధారులు నయిన కాపాలికాదు, లనఁగ వెలసిరి లోకంబులందుఁ జాలఁ
దలఁప ధర్మోపమం బనఁదగు నధర్మ, మందు నభిరతి వొడమిన యజ్ఞజనులు. 524

వ. తదీయ చిహ్నంబులు పారంపర్యంబుగా ధరియింపం దొడంగిరి, తద్వృత్తాంతంబు భగవంతుం డయిన పృథు చక్రవర్తి యెఱింగి కుపితుండై యుద్యతకార్ముకుం డగుచు నింద్రునిమీఁద బాణంబు నేయ నుద్యమించిన ఋత్విక్కులు శక్రవధోద్యుక్తుండు నసహ్యారంభుండు నయిన పృథుచక్రవర్తిం గనుంగొని యిట్లనిరి.525

* ఇంద్రుడు యజ్ఞాశ్వాన్ని దొంగిలించటం కోసం ధరించి, విడిచిన అమంగళకరాలైన మాయారూపాలను మూర్ఖులైన మానవులు గ్రహించారు. ఆ రూపాలు పాషండ చిహ్నాలు. దిసమొలలతో తిరిగే జైనులు; కావిగుడ్డలు కట్టే బౌద్ధులు, జడలు, ఎముకలు, భస్మం ధరించే కాపాలికులు మొదలైనవారు పాషండులు. ఈ విధంగా లోకంలో అధర్మమందు ఆసక్తి కల్గిన మూర్ఖులు ఆ పాషండ చిహ్నములను పరంపరగా ధరించడం మొదలు పెట్టారు.

ఇంద్రుడు హయాన్ని అపహరించిన సంగతి పృథుచక్రవర్తి తెలుసుకొని కోపంతో విల్లెక్కు పెట్టి అపరాధి అయిన అమరేంద్రుని మీద బాణాన్ని ప్రయోగించడానికి సిద్ధపడ్డాడు. అప్పుడు ఋత్విక్కులు ఇంద్ర సంహారానికి పూనుకున్న పృథుచక్రవర్తిని చూచి యిలా అన్నారు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. జననాయక! యజ్ఞములం, దనుపమ విధిచోదితంబు లనఁదగు పశు బం
ధన హింసల కా కితరుల, ఘనదీక్షితునకు వధింపఁ గాదంద్రు బుధుల్. 526

* మహారాజా! యజ్ఞాలలో యజ్ఞదీక్షితుడైనవాడు యజ్ఞపశువును తప్ప మరి ఎవ్వరినీ వధించరాదని విద్వాంసులు అంటారు.

వ. కావున నీ విపు డింద్రవధోద్యోగం బుపసంహరింపుము, భవదీయ ధర్మ విరోధి యైన యింద్రుని.527

క. జనపాల! వీర్యవంతము, లనఁదగు మంత్రములచేత నాహ్వానము సే
సిన నతఁ డిచటికి వచ్చును, జనుదెంచిన యమర విభుని సరభసతఁ దగన్. 528

క. ధృతి సెదరఁ బట్టి శిఖి కా, హుతిఁ గా వేల్చెదము, దాన నుర్వీవర! నీ
వితత మహో హత వీర్యో, న్నతుఁడై చెడిపోవు నమరనాథుం డంతన్. 529

* కాబట్టి నీవు ఇంద్రుణ్ణి సంహరించే ప్రయత్నాన్ని విరమించు. నీకు విరోధియైన ఇంద్రుణ్ణి శక్తిమంతాలైన మంత్రాలచే మేము ఇక్కడికి రావించి అతణ్ణి అగ్నికి ఆహుతి చేస్తాము. అప్పుడు ఇంద్రుడు నీ మహాతేజస్సుచేత శక్తి కోల్పోయి నశిస్తాడు.

వ. అని పృథుని వారించి ఋత్విగ్జనంబులు గుపితస్వాంతులై హస్తంబుల స్రుక్స్రువంబులు ధరియించి వేల్చు సమయంబునం జతుర్ముఖుండు సనుదెంచి ఋత్విజులం గనుంగొని యిట్లనియె: యజ్ఞంబులందు యజింపంబడు దేవత లెవ్వని యంశంబు, లెవ్వండు యజ్ఞనామకంబగు భగవదంశంబగు, నట్టి యింద్రుండు మీచేత వధార్హుండుగాఁ డితండు భగవదంశసంభవుం డగుట నీ యజ్ఞకర్మ విధ్వంసనేచ్ఛుం డయి కావించు ధర్మ వ్యతికరంబులు సూచుచుండ వలయుంగాని ప్రతీకారంబులు గర్తవ్యంబులు గా, వీ పృథుకీర్తియగు పృథునకు నేకోనశతంబగు నధ్వర ప్రయోగ ఫలంబు సిద్ధించుం గాక యని పృథుచక్రవర్తి కిట్లనియె. 530

* ఋత్విక్కులు ఈ విధంగా పృథు చక్రవర్తిని ఆపి, కోపంతో చేతులలో స్రుక్కులూ, స్రువములూ ధరించి వేల్చుటకు పూనుకున్నారు. అప్పుడు బ్రహ్మదేవుడు అక్కడికి వచ్చి ఋత్విక్కులను చూచి యిలా అన్నాడు. "యజ్ఞాలలో పూజింపబడే దేవతలు ఇంద్రుని అంశాలు. ఈ యింద్రుడు "యజ్ఞుడు"అనే పేరు కల్గిన భగవంతుని అంశం కాబట్టి ఇతడు చంపదగినవాడు కాదు. భగవంతుని అంశంవల్ల పుట్టటం మూలాన యజ్ఞాన్ని పాడు చేయాలనే కోరికతో ఇతడు చేసిన ధర్మవ్యతికరాన్ని ఉపేక్షించి చూస్తూ ఉండవలెనే కాని ప్రతీకారం చేయరాదు. ఈ పృథు చక్రవర్తికి తొంబై తొమ్మిది యజ్ఞాలు చేసిన ఫలం సిద్ధించుతుంది!" అని చెప్పి బ్రహ్మదేవుడు పృథుచక్రవర్తి వంక తిరిగి యిలా అన్నాడు.

సీ. మనుజేంద్ర! మోక్షధర్మము నెఱింగిన నీకు సవనముల్ సేయుట సాలు మఱియు
నే విధంబున నైన దేవేంద్రు మనమునఁ గై కొని రోషంబు గదురకుండ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వర్తింప వలయును, వాసవుండును నీవుఁ బూని సుశ్లోకులు గాన మీకు
మంగళం బగుఁగాక! మానవనాథ! నీ చిత్తంబులోపలఁ జింతఁ దొఱఁగి

తే. మించి మద్వాక్యముల నాదరించి వినుము, దైవ హతమగు యజ్ఞంబుఁ దగిలి చేయు
కొఱకు భవదీయ చిత్తంబు గుంది రోష, కలుషితంబైన నజ్ఞానకలిత మగును. 531

* రాజా! నీకు మోక్షధర్మం తెలుసు కదా! ఇక ఇంతటితో యజ్ఞాలు చేయటం విరమించు. ఇంతవరకు చేసిన యజ్ఞాలు చాలు. మోక్షధర్మం తెలిసినవాడవు కాబట్టి శతయజ్ఞాలు చేయటం వలన వచ్చేఫలం నీవు కోరరానిది. ఏ విధంగానైనా సరే ఇంద్రుడు నిన్ను ద్వేషించకుండా చూడు. నీవు ఇంద్రునిపై రోషం విడిచిపెట్టు. ఇంద్రుడు, నీవు - మీ యిద్దరూ శ్రీహరి అంశం వల్ల పుట్టినవారు. కాబట్టి మీరు కలిసి ఉండాలి కాని కలహింపకూడదు. మీకు శుభం కలుగుతుంది. రాజా! నీవు యజ్ఞం భంగమయిందని చింతింపకు. నా మాటలు జాగ్రత్తగా విను. దైవోపహతమైన యజ్ఞాన్ని చేయటానికి నీవు పూనుకున్నావు, అది నెరవేరలేదు. అందుకని నీవు కోపంతో ఉడికిపోరాదు. కోపంవల్ల అజ్ఞానం పెంపొందుతుంది.

వ. భవదీయ యజ్ఞహననార్థం బశ్వహరణుండైన యింద్రుండు దేవతలలోనన్ దురాగ్రహుం డగుటం జేసి యతనిచేత నిర్మింపంబడి చిత్తాకర్షకంబులైన యీ పాషండ ధర్మంబులచేత ధర్మ వ్యతికరంబు కలుగుం గాన యీ యజ్ఞంబు సాలింపుమని మఱియు నిట్లనియె. 532

* నీ యజ్ఞాన్ని చెడగొట్టడం కోసం ఇంద్రుడు తురంగాన్ని దొంగిలించాడు. ఇంద్రుడు దేవతలలో చాల పట్టుదల కలవాడు. అతనివల్ల నిర్మింపబడిన పాషండ ధర్మాలవల్ల ధర్మానికి హాని కలుగుతుంది. కాబట్టి నీ యజ్ఞాన్ని చాలించు అని మళ్ళీ యిలా అన్నాడు.

సీ. అది గాక వినుము వేనాపచారంబునఁ బూని విలుప్తంబు లైన యట్టి
యలఘు నానా సమయానుధర్మంబులఁ బరిపాలనము సేయఁ బరఁగి వేను
దేహంబు వలనను దివిరి జనించి యున్నాఁడవు, నారాయణాంశజుఁడవు,
గావున నీ నరకలితలోకంబునఁ బుట్టిన తెఱఁగు నీ బుద్ధిఁ దలఁచి

తె. యెవరిచే నేమిటికి సృజియింపఁబడితి, వట్టి యా బ్రహ్మసంకల్ప మవనినాథ!
తప్పకుండంగఁ బాలింపు ధర్మగతిని, జారు శుభమూర్తి! యో పృథు చక్రవర్తి! 533

* అంతేకాదు. మీ తండ్రియైన వేనుడు చేసిన అత్యాచారాలవల్ల నశించిన ధర్మాలను తిరిగి రక్షించు నిమిత్తం విష్ణుదేవుని అంశంవల్ల వేనుని శరీరం నుండి నీవు జన్మించావు. ఈ విశ్వం ఎవరివల్ల పుట్టిందో ఆలోచించు. ఈ విశ్వంలో ఎవరు ఎందుకోసం నిన్ను సృష్టించారో విచారించు. నిన్ను సృజించిన ఆ పరబ్రహ్మ సంకల్పాన్ని నెరవేర్చు. భువనకల్యాణమూర్తీ! పృథుచక్రవర్తీ! ధర్మాన్ని రక్షించు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. అని మఱియు నిట్లనియె; నుపధర్మ మాతయుంబ్రచండ పాషండ మార్గంబు నైన యీ యింద్రకృతం బగు మాయను జయింపు మని వనజసంభవుం డానతిచ్చినం బృథు చక్రవర్తియు దదాజ్ఞాపితుండై దేవేంద్రునితోడ బద్ధ సఖ్యుం డయ్యె; నంత నవభృథానంతరంబున. 534

* అధర్మదాయిని అయిన ఇంద్రుని మాయచేత కల్పితమైన ప్రచండ పాషండ మార్గాన్ని నిరోధించు - అని బ్రహ్మదేవుడు అనుశాసించాడు. పృథుచక్రవర్తి బ్రహ్మ ఆజ్ఞను తలదాల్చి యింద్రునితో మైత్రి చేసుకున్నాడు. యజ్ఞాంతంలో చేయవలసిన అవభృథ స్నానం చేశాడు.

చ. సురుచిర లబ్ధ దక్షిణల సొంపునఁ బొంపిరి వోయి భూసురుల్
వరుసను బెక్కు దీవన లవారణ నిచ్చిరి, సర్వదేవతల్
భరిత ముదంతరంగములఁ బాయని వేడ్క వరంబు లిచ్చి రా
నరవరుఁ డైన వైన్యునకు నందిత కీర్తికిఁ బుణ్యమూర్తికిన్. 535

* యజ్ఞంలో పృథుచక్రవర్తివల్ల భూరి దక్షిణలను పొంది, మిక్కిలి తృప్తి చెందిన బ్రాహ్మణులు పెక్కు దీవెనలు ఇచ్చారు. దేవత లందరూ ప్రీతిచెంది పుణ్యమూర్తియైన పృథుచక్రవర్తికి అనేక వరాలు ప్రసాదించారు.

వ. అంత నచటి జనంబు లిట్లనిరి. 536

తే. అనఘ! నీ చేత నాదృతులైరి సర్వ, జనులు మఱి దానమానోపచారములను
బితృ సుదేవర్షి మానవ వితతి పూజ, నొంది యంచితమోదంబు నొందె నయ్య! 537

* అప్పుడు అక్కడి ప్రజలు ఇలా అన్నారు. "మహారాజ! నీచేత సర్వజనులు సత్కరింపబడ్డారు. పితృదేవతలు, దేవతలు, ఋషులు, మానవులు, దానమానోపచారాలచేత పూజింప బడ్డారు, సంతోషించారు.'

-: నారాయణుండు ప్రసన్నుండై పృథు చక్రవర్తి ననుగ్రహించుట. :-

వ. అని పలుకు సమయంబున యజ్ఞభోక్తయు యజ్ఞవిభుండును భగవంతుండునైన సర్వేశ్వరుం డింద్రసమేతుండై యచ్చటికిం జనుదెంచి యా పృథున కిట్లనియె. 538

క. జనవర! భవదీయంబై, జననుతమగు నశ్వమేధ శతమున కిపు డీ
యనిమిషపతి భంగము సే, సిన కతన క్షమాపణంబు సేసెడిఁగంటే! 539

* ఆ సమయంలో యజ్ఞేశ్వరుడు, యజ్ఞభోక్త అయిన శ్రీహరి యింద్రునితో కూడి అక్కడికి వచ్చి పృథుచక్రవర్తితో "రాజా! నీ శతాశ్వమేధ దీక్షను భంగం చేసినందుకు నీముందు క్షమాపణం చెప్పుకోవటం కోసం ఇంద్రుడు వచ్చాడు. చూడు'' అన్నాడు.

వ. కావున నితని క్షమింపుము, సత్పురుషు లగువారు దేహాభిమానులు గాకుండుటం జేసి భూతంబులయెడ ద్రోహం బాచరింప, రట్లగుటం జేసి నీవంటి మహాత్ములు దేవమాయా మోహితులై పరోపతాపంబులు సేసిరేని దీర్ఘతరంబైన వృద్ధజన సేవ వ్యర్థంబు గాదె! యదియునుం గాక యీ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

శరీరం బవిద్యాకామ కర్మంబులు చేత నారబ్దం బని తెలిసిన భూతద్రోహి గాని పరమజ్ఞాని యీ దేహంబునందు ననుషక్తుండు గాకుండుట సహజం బన, దేహోత్పాదితంబులైన గృహదారాదుల యందు మమత్వంబు లేకుండుటం జెప్పనేల? యిట్టి దేహంబునందున్న యాత్మ యేకంబును, శుద్ధ స్వరూపంబును, స్వయంజ్యోతియు నిర్గుణంబును, గుణాశ్రయంబును, వ్యాప్య వ్యాపకంబును, నసంవృతంబును, సాక్షిభూతంబును, నిరాత్మంబును నగు, దీని దేహంబుకంటె వేఱుగా నెవ్వండు దెలియు వాఁడు మత్పరుం డగుటం జేసి దేహధారియై యుండియుఁ దద్గుణంబులం బొరయక వర్తించు. మఱియు నెవ్వండేని స్వధర్మాచార పరుండును, నిష్కాముండును, శ్రద్ధాయుక్తుండునై నన్నెల్లప్పుడు భజియించు నట్టివాని మనంబు క్రమంబునఁ బ్రసన్నంబగు, నట్లు ప్రసన్న మనస్కుండును, ద్రిగుణాతీతుండును సమ్యగ్దర్శనుండును నైన యతండు మదీయ సమవస్థాన రూపశాంతి నొందు, నదియు కైవల్యపదం బనంబడుఁ, గూటస్థం బైన యీ యాత్మ యుదాసీనభూతం బైనను దీని ద్రవ్యజ్ఞాన క్రియామనంబులకు నీశ్వరుంగా నెవ్వండు దెలియు, వాఁడు భవంబు నొందకుండు, నీ సంసారంబు ద్రవ్య క్రియా కారక చేతనాత్మకం బగుటం జేసి ప్రభిన్న దేహోపాధికంబు గావునఁ బ్రాప్తంబు లైన యావత్సంపదలయందు మత్పరులైన మహాత్ములు వికారంబు నొందరు, గావున నీవు సుఖ దుఃఖంబుల యందు సమచిత్తుండవును, సమానోత్తమ మధ్యమాధముండవును, జితేంద్రియాశ యుండవునై వినిష్పాదితాఖి లామాత్యాది సంయుతుండవై, యఖిలలోక రక్షణంబు సేయు మని వెండియు నిట్లనియె. 540

* అందువల్ల ఇతనిని క్షమించు, సత్పురుషులకు దేహాభిమానం ఉండదు. కాబట్టి వారు జీవులకు ద్రోహం చేయరు. అందువల్ల నీ వంటి మహాత్ములు దేవమాయకు వశులై ఇతరులకు బాధ కల్గింపకూడదు. అలా పరులకు బాధ కల్గించినట్లయితే వారు చాల కాలంనుండి చేసిన వృద్ధజన సేవ వ్యర్థం అయిపోతుంది.

అంతేకాక ' ఈ శరీరం అవిద్యవల్ల పుట్టింది'' అని తెలిసిన పరమజ్ఞాని దేహంపై ఆసక్తి పెంచుకోడు. దేహంపైని ఆసక్తిలేని వానికి ఇంటిమీదా, భార్యాపుత్రులమీదా మమకారం ఉండదు అని చెప్పనక్కరలేదు కదా! దేహమునందలి ఆత్మ పరిశుద్ధమైనది. స్వయంగా ప్రకాశిస్తుంది. సాక్షీభూతమైనది. కాబట్టి ఆత్మను దేహంకంటె వేరని భావించేవాడు నాయందు భక్తి పెంచుకుంటాడు. అందువల్ల దేహధారి అయినప్పటికీ దేహ గుణాలను పొందడు. స్వధర్మాచారములందు ఆసక్తి కలిగి నిష్కాముడై శ్రద్ధతో నన్ను సేవించువాని మనస్సు క్రమంగా నిర్మలం అవుతుంది. ఆ విధంగా నిర్మల మనస్కుడు అయిన వాడు మోక్షాన్ని పొందుతాడు.

కూటస్థమైన ఆత్మ ఉదాసీన మైనప్పటికీ, దానిని ద్రవ్యజ్ఞాన క్రియా మనస్సులకు ఈశ్వరునిగా తెలిసికొనువాడు సంసార బంధాల్లో చిక్కుకొనడు. ఈ సంసారం ద్రవ్యక్రియాకారక చేతనాత్మకం కాబట్టి వేరువేరు దేహాలు ఉపాధులు కలిగి ఉంటుంది. అందువల్ల ఆపదలూ, సంపదలూ ప్రాప్తించినప్పుడు మహాత్ములైన నా భక్తులు వికారం పొందరు. కాబట్టి నీవు సుఖదుఃఖాలను సమంగా చూడు. ఉత్తమ, మధ్యమ, అధమ విషయాలలో సమానుడవై ప్రవర్తించి ఇంద్రియాలను జయించి మంత్రులు మొదలగువారి సాయంతో సమస్త ప్రజలనూ సంరక్షించు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

సీ. పార్థివోత్తములకుఁ బ్రజల రక్షించుట పరమ ధర్మం బగు నరవరేణ్య!
ధరణీశులకుఁ బ్రజాపరిపాలనంబునఁ బూని లోకులు సేయు పుణ్యమందు
షష్ఠాంశ మర్థిని సంప్రాప్త మగు నట్లు ప్రజలఁ బ్రోవని రాజు ప్రజలచేత
నపహృత సత్పుణ్యుఁడై వారు గావించు ఘనపాప ఫలముఁ దా ననుభవించుఁ

తే. గాన నీవును విప్రవరానుమతము, సంప్రదాయక విధమునై జరుగు ధర్మ
మహిమఁ జేపట్టి యర్థకామములయందు, సమత న మ్మూఁటియందు నా సక్తిలేక. 541

* ఓ నరవరేణ్యా! ప్రజలను రక్షించడం రాజులకు పరమ ధర్మం. ప్రజలు చేయు పుణ్యంలో రాజులకు ఆరో పాలు లభిస్తుంది. ప్రజలను రక్షింపని రాజుల పుణ్యాన్ని ప్రజలు అపహరిస్తారు. ఆ ప్రజల పాపాన్ని రాజు అనుభవిస్తాడు. కాబట్టి నీవు బ్రాహ్మణులు సమ్మతించిన ధర్మాన్ని ప్రధానంగా చేసుకో. అర్థకామాలను ఆనుషంగికాలుగా భావించు. ధర్మార్థ కామాలు మూడింటియందునూ ఆసక్తి వీడు.

వ. ఇవ్విధంబున. 542

క. జనులకు ననురక్తుఁడవై, జననాయక! నీవు ధరణి సమచిత్తుఁడవై
యనయముఁ బరిపాలించిన, సనకాదులఁ గాంతు వాత్మసదనమునందున్. 543

* రాజా! ఈ విధంగా నీవు ప్రజల అనురాగాన్ని పొంది సమచిత్తంతో పరిపాలించు. ఇలా చేస్తే నీ యింటిలోనే సనకాది యోగీంద్రులను సందర్శిస్తావు.

సీ. భూవర! యోగ తపో మఖంబుల చేతఁ, గై కొని సులభుండఁ గాని యేను
సమచిత్తులైన సజ్జనుల చిత్తంబుల, వర్తించుచుండెడివాఁడ నగుటఁ
జేసి తావక శమ శీల విమత్సర, కీర్తనముల వశీకృతుఁడ నైతి;
నే నీకు నొక వరం బిచ్చెద వేఁడుము, నావుడు విని మేదినీ వరుండు

తే. లోక గురుఁడైన యప్పుండరీక నయనుఁ, డానతిచ్చిన మృదులలితామృతోప
మాన వాక్యము లాత్మీయ మస్తకమునఁ, దాల్చి సమ్మోదితాత్ముఁడై ధరణి విభుఁడు, 544

క. తన పాదములకు భక్తిన్, వినతుండై యాత్మకర్మ వితతికి లజ్జం
దనరుచు నున్న సురేంద్రుని, గనుఁగొని సత్ప్రేమ మొదవఁ గౌఁగిటఁ జేర్చెన్. 545

* నృపవరేణ్యా! తపోయోగ యజ్ఞాలచేత నేను సులభంగా లభించను. కాని సమచిత్తులయిన సత్పురుషులకు సులభంగా లభిస్తాను కాబట్టి నీ శమశీలాలకూ, అసూయారాహిత్యానికీ, నీ సంస్తుతులకూ వశుడనయ్యాను. నీకొక వరం ప్రసాదిస్తాను, కోరుకో'' అని అన్నాడు. పృథుచక్రవర్తి భగవంతుడైన పుండరీకాక్షుడు అందంగా సున్నితంగా పలికిన అమృతం వంటి తీయని పలుకులను తలపై ధరించి మనస్సులో మహానందం పొందాడు. తన అడుగులకు భక్తితో నమస్కరించి తాను చేసిన నీచపు పనులకు సిగ్గుపడుతున్న సురేంద్రుణ్ణి పృథునరేంద్రుడు ప్రేమతో కౌగిలించుకొన్నాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. ఇట్లు గౌఁగిటం జేర్చి గతద్వేషుండై యున్న యనంతరంబ. 546

మ. భగవంతుండును విశ్వరూపకుఁడునై భాసిల్లు నవ్విష్ణుఁ డా
జగతీనాథకృతార్చనా నతులచే సంప్రీత చేతస్కుఁడున్
నిగ్రహీతాంఘ్రి సరోరుహద్వయుఁడునై నిల్చెం బ్రయాణాభి ము
ఖ్యగరిష్ఠాత్మకుఁ డయ్యు నా పృథునిపైఁ గారుణ్య మేపారఁగన్. 547

వ. ఇట్లు దనమీఁది యనుగ్రహంబునం జేసి విలంబితుం డగుటయు న య్యాది రాజన్యుండైన పృథుచక్రవర్తి య ముకుంద సందర్శనానంద బాష్పజలబిందు సందోహ కందళిత నయనార విందుండై య విభుమూర్తిం గనుంగొని కనుంగొన లేక గద్గద కంఠుండై పలుకలేక యుండియు నెట్టకేలకుఁ దన హృదయంబున నద్దేవుని నుపగూహనంబు గావించి తన్మూర్తి ధరియించి కన్నులం దొరఁగు నానంద బాష్పంబులు దుడిచికొని విలోకనంబు సేయుచు, నతృప్తదృగ్గోచరుండును, గరుడస్కంధ విన్యస్త హస్తుండును, వసుధాతలస్థిత పాదకమలుండును నై యొప్పు న ద్దివ్య పురుషున కిట్లనియె. 548

* ఈ విధంగా పృథువు ఇంద్రునిపై ద్వేషం మాని ఆదరించిన తరువాత భగవంతుడైన విష్ణుదేవుడు పృథుచక్రవర్తి చేసిన పూజా నమస్కారములు గ్రహించి సంతుష్టి చెందాడు. పృథుభూపాలుని భక్తిబంధాలు తన పాదాలను చుట్టుకొని కదలనీయకుండా పట్టుకొనటం వల్ల కనికరంతో ఆగిపోయాడు. తనపైనిగల అనుగ్రహంతో శ్రీహరి జాగుచేస్తున్నాడు అని పృథుచక్రవర్తి గమనించాడు. ఆ రాజుకన్నులు ఆనందాశ్రువులతో నిండిపోయాయి. కన్నులను బాగుగా విప్పి శ్రీహరిని చూడాలనుకున్నాడు. కాని పొంగిపొరలే కన్నీళ్లవల్ల తనివితీరా చూడలేకపోయాడు. డగ్గుత్తికతో పలుకలేకపోయాడు. చివరకు మనస్సులోనే ఆ దేవదేవుని కౌగిలించుకుని కన్నీటిని తుడుచుకున్నాడు. పాదపద్మాలను నేలపై ఉంచి గరుడుని మూపుపై కేలూది నిలిచిన ఆ పురాణ పురుషునితో పృథుచక్రవర్తి ఇలా అన్నాడు.

క. వరదా! యీశ్వర నిను స, త్పురుషుఁడు దేహాభిమాన భోగములకు నీ
వరమెట్లు గోరు నిహసుఖ, వరములు నారకులకైన వఱలవె చెపుమా. 549

* వరదుడవైన వాసుదేవా! సత్పురుషుడైనవాడు దేహాభిమానులు కోరుకునే సుఖాలను ఆశించి నిన్ను వరం ఇమ్మని ఎలా వేడుకుంటాడు? పరమపాతకులకు సైతం ఈ సుఖాలు లభిస్తాయి కదా!

చ. ఘన మగు దేవ! యీ వరమె కాదు మహాత్మక! వాగ్వినిర్గతం
బనఁదగు తావకీన చరణాంబుజ చారు మరందరూపమై
తనరిన కీర్తియున్ విని ముదంబును బొందఁగ లేని మోక్ష మై
నను మదిఁ గోర నొల్ల నఘనాశ! రమేశ! సరోజలోచనా! 550

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* దేవా! పాపహరణా! రమారమణా! పద్మనయనా! ఈ గొప్ప వరాన్నే కాదు. నీ పాదారవిందాల మకరందమై మహాత్ముల వాక్కులనుండి వెలువడే నీ కథాకీర్తనం విని ఆనందం పొందలేని మోక్షాన్ని కూడ నేను అభిలషించను.

క. అది గాన పద్మలోచన!, సదమల భవదీయ ఘనయశము వినుటకునై
పదివేల చెవులు కృప ని, మ్మిదియే నా యభిమతంబు నిపుడు ముకుందా! 551

* కాబట్టి కమలలోచనా! నీ నిర్మల కీర్తిగాథలను ఆలకించటానికి నాకు పదివేల చెవులను ప్రసాదించు. ముకుందా! ముమ్మాటికీ ఇదే నా అభిలాష.

చ. అనఘ! మహాత్మ! వాగ్గళితమైన భవత్పద పంకజాత సం
జనిత సుధాకణానిల వశంబునవిస్మృత తత్త్వమార్గ వ
ర్తనులగు దుష్టయోగులకుఁ గ్రమ్మఱఁ ద త్త్వముఁ జూపఁజాలు ని
ట్లొనరుట దక్క నన్యవర మొల్లఁ బయోరుహ పత్రలోచనా! 552

* మాలిన్యరహితులైన మహాత్ముల వాక్కుల నుండి ప్రసరించే నీ పాదపద్మ సుధాకణాలను మోసికొని వచ్చే మలయమారుతం ద్వారా, ఆత్మ జ్ఞానాన్ని మరచిపోయిన అభాగ్యులకూ, అజ్ఞానులకూ మళ్లీ ఆత్మ జ్ఞానాన్ని చూపించగలిగే వరం అనుగ్రహించు. తామరరేకులవంటి కన్నులు గల స్వామీ! నాకు ఈ వరం తప్ప మరొక వరం అక్కరలేదు.

సీ. వినుత మంగళ యశోవిభవ! సర్వేశ్వర! యిందిర గుణసంగ్రహేచ్ఛఁజేసి
యే నీదుశివతరం బైన సత్కీర్తిని నర్థియై వరియించె నట్టి కీర్తి
చతుర సత్పురుష సంగతము గల్గుచు నుండ ధృతి నెవ్వఁడేని యాదృచ్ఛికతను
జేసియు నొకమాటు చెవులార విన్నవాఁ డనయంబును గుణజ్ఞుఁ డయ్యెనేని

తే. విరతి నేరీతిఁ బొందును ధరణిఁ బశువుఁ, దక్కఁ దక్కిన తద్జ్ఞుండు దనుజ భేది
గాన యుత్సుక మతి నైన యేను లక్ష్మి, కరణి నిన్ను భజింతు నో పరమపురుష! 553

* సకల జగదీశ్వరియై మహనీయ మంగళ యశోమందిర అయిన ఇందిరాదేవి గుణగ్రహణ పారీణ బుద్ధితో కల్యాణకరమైన నీ సత్కీర్తిని వరించింది. అటువంటి నీ యశోగాథలను సత్పురుషుల సహవాసం వల్ల ఒక్కసారి యాదృచ్ఛికంగానైనా సరే చెవులారా విన్న వాడు పశువు కాకుండా గుణజ్ఞుడైనట్లయితే అంతతో తృప్తి పొందక యింకా యింకా వినాలని కోరుకుంటాడు. కనుక ఓ పరమపురుషా! దనుజమర్దనా! నిన్ను నేను లక్ష్మీ దేవివలె సేవిస్తాను.

వ. ఇట్లు భవదీయ సేవాతత్పరులమైన యిందిరయు నేను నేక పదార్థాభిలాషం జేసి స్పర్ధమానుల మగుచున్న మా యిద్దఱకును బర్యాయ సేవంజేసి కలహంబు లేకుండ ని మ్మట్లు గాక భవదీయ చరణసరోరుహ సేవాసక్త మనోవిస్తారుల మగుటం జేసి యేన యేన మున్ను భజియింతు నను తలంపులం గలహం బయిననుం గానిమ్ము, దేవా యని వెండియు నిట్లయె. 554

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* దేవదేవా! నీ భక్తులమూ, సేవాసక్తులమూ అయిన లక్ష్మిదేవీ, నేను ఒకే వస్తువును అభిలషించి పోటీపడుతున్నాం. కాబట్టి మాకు కలహం కలుగకుండా ఒకరి తరువాత ఒకరికి నీ సేవాభాగ్యం అనుగ్రహించు లేదా నిన్ను సేవించాలనే ఉత్కంఠతో "నేను ముందంటే నేను ముందు"అని మాలో మాకు కలహం కలిగినా కలుగనీ! సంతోషమే.

సీ. జగదీశ! దేవ! యుష్మత్పద కైంకర్య పరతఁ దనర్చు సాగరతనూజ
కృత్యంబునందు నకిల్బిష బుద్ధినేఁ బ్రీతిఁ గోరుట జగన్మాత యైన
యా రమాసతితోడి వైర మవశ్యంబుఁ గల్గు నైనను దయాకార! నీవు
దీనవత్సలుఁడవు గాన స్వల్పం బైన నధికంబు సేయుదు, వట్లుగాన

తే. భవ్యచరిత! నిజస్వరూపంబునందు, నభిరతుఁడ వైన నీవు నన్నాదరించు
పగిది నిందిర నాదరింపవు మహాత్మ!, భక్తజనలోక మందార! భవవిదూర! 555

* దేవా! జగన్నాథా! నీ పాదాలను సేవించాలని లక్ష్మీదేవి తహతహ లాడుతున్నది. నేను కూడ ఆమెచేసే పనినే చేయాలనే సద్బుద్ధితో తొందర పడుతున్నాను. కాబట్టి జగన్మాత అయిన లక్ష్మీదేవితో నాకు వివాదం తప్పదు. దయామయా! నీవు దీనవత్సలుడవు. కాబట్టి కొంచెమైనా గొప్ప చేస్తావు. అందుచేత మహాత్ముడవూ, సర్వాంతర్యామివీ, భవభంజనుడవూ, భక్తజన రంజనుడవూ అయిన నీవు నన్ను ఆదరించినంతగా లక్ష్మీదేవిని ఆదరించవు.

వ. ఇట్లగుటం జేసి సత్పురుషు లైనవారలు నిరస్తమాయా గుణ సముదయంబు గల నిన్ను భజియింతురు. వారలు భవత్పాదాను స్మరణరూపంబయిన ప్రయోజనంబు దక్క నితర ప్రయోజనంబుల నెఱుంగరు, దేవా! సేవక జనంబులను వరంబులు వేఁడు మని జగద్విమోహనంబు లైన వాక్యంబులు వలుకుదు, వట్టి భవదీయ వాక్య తంత్రీ నిబద్ధులు లోకులు గాకుండి రేని ఫలకాములై కర్మంబుల నెట్టు లాచరింతు? రీశా! భవదీయ మాయావిమోహితులై జను లేమి కారణంబున నీకంటె నితరంబులఁ గోరుచుందు? రిట్లగుటం జేసి తండ్రి దనంతన బాలహితం బాచరించు నట్లు మాకు నీవ హితాచరణం బాచరింప నర్హుండ వని పలికిన నాదిరాజర్షియైన పృథుచక్రవర్తి యర్థవంతంబులయిన వచనంబులు విని విశ్వద్రష్ట యగు నారాయణుండు సంతుష్టాంతరంగుండై యిట్లనియె? "మహారాజా! దైవ ప్రేరితుండవై నాయెడ నిట్టి బుద్ధి గలుగుటం జేసి యచలాచలం బగు భక్తి వొడము, దానిచే దుస్తరం బగు మదీయమాయం దరింతువు, నీవు నాచే నాదిష్టంబగు కృత్యం బప్రమత్తుండ వగుచు నాచరించిన సకలశుభంబులం బొందుదువు, మదీయ భక్తజనంబులు స్వర్గాపవర్గ నరకంబులం దుల్యంబులుగా నవలోకింతురు, గావున నీ యధ్యవసాయంబు నట్టిదియ, మఱియు మదీయాదేశంబున దుస్త్యజం బగు రోషంబును ద్యజించి నా యెడ భక్తి సలిపితివి గాన నిదియె నాకుఁ బరమహర్షదం బగు, నని యభినందించి యనుగ్రహించి యతండు గావించు పూజలు గయికొని గమనోన్ముఖుం డయ్యె, న య్యవసరంబున. 556

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* అందుకనే సజ్జనులు మాయాతీతుడవైన నిన్ను సేవిస్తారు. వారు నీ పాదస్మరణ రూపమైన ఫలాన్ని తప్ప యింకొక ఫలాన్ని కోరుకోరు. దేవదేవా! సేవకులను వరాలు కోరుకొండని జగత్తును మోసగించే వాక్యాలను పలుకుతున్నావు. లోకులు నీ వాక్యాలనే త్రాళ్లతో కట్టుబడిన వారై ఫలాలను ఆశించి కర్మాసక్తు లవుతారు. నీ మాయా విమోహితులు కాకపోతే జనులు నీ భక్తికంటే యితర వరాలను ఎందుకు కోరుకుంటారు? కాబట్టి తండ్రి తనంతతాను పిల్లలకు మేలుచేసే విధంగా నీవు మాకు హితం చేకూర్చు.

ఇలా పలికిన ఆదిరాజర్షియైన పృథుచక్రవర్తి అర్థవంతాలైన మాటలు వినీ సర్వజ్ఞుడైన నారాయణుడు సంతోషించి యిలా అన్నాడు. "మాహారాజా! దైవప్రేరణ వల్లనే నాయందు నీకు ఇటువంటి బుద్ధి కలిగింది. అందువల్ల కొండవలె నిశ్చలమైన నిండు భక్తి మీకు ప్రాప్తిస్తుంది. ఆ నిశ్చల భక్తివల్ల దాటటానికి శక్యంగాని నా మాయను నీవు దాటగలవు. నేను ఆజ్ఞాపించిన కార్యాన్ని నీవు జాగరూకుడవై ఆచరించి నట్లయితే సకల శుభాలూ పొందుతావు. నా భక్తులు స్వర్గమునూ మోక్షమునూ, నరకమునూ సమానంగా చూస్తారు. నీ భావన కూడ అంతే. నా ఆజ్ఞను తలదాల్చి విడువరాని రోషాన్ని విడిచిపెట్టి నా యందలి నీ భక్తిని వెల్లడించావు. ఇదే నాకు పరమానందం అని అభినందించి పృథుచక్రవర్తి చేసిన పూజలు గైకొని శ్రీహరి వైకుంఠానికి బయలుదేరాడు.

సీ. నర సిద్ధ చారణ సుర ముని గంధర్వ కిన్నర పితృ సాధ్య పన్నగులును
నఖిల జనంబులు హరి పార్శ్వవర్తులు నానంద మగ్నాంగు లగుచు వేడ్క
యజ్ఞేశ చింతనుం డైన యా పృథువుచే సత్కారమునుఁ బొంది సమ్మదమునఁ
జనిరి నిజాధివాసములకు, భగవంతుఁ డైన నారాయణుం డచ్యుతుండు

తే. దగ నుపాధ్యాయ సహితుఁడై తనరు పృథుని, విమలమతు లయి చూచుచు నమరవరులు
దన్ను జయజయ కలిత శబ్దములఁ బొగడఁ, జనియె నప్పుడు వైకుంఠ సదనమునకు. 557

* నరులు, సిద్ధులు, చారణులు, దేవతలు, మునులు, గంధర్వులు, కిన్నరులు, పితృదేవతలు, సాధ్యులు, పన్నగులు, విష్ణుకింకరులు అందరూ విష్ణుభక్తుడైన పృథుచక్రవర్తి చేసిన సత్కారాలు అందుకొని సంతోషంతో తమ తమ నివాసాలకు వెళ్లారు. ఋత్విక్కులతో కూడిన పృథుచక్రవర్తిని ఆనందంగా అవలోకిస్తూ దేవతలందరూ తనను జయజయ ధ్వనులతో సంస్తుతిస్తూండగా శ్రీహరి వైకుంఠధామానికి వేంచేశాడు.

వ. అంతఁ బృథుచక్రవర్తియు నింద్రియాగోచరుం డయ్యును దర్శితాత్ముండును దేవదేవుండును నయిన వాసు దేవునకు నమస్కరించి నిజపురంబునకుం జనుదెంచు సమయంబున మౌక్తిక కుసుమ మాలికా దుకూల స్వర్ణతోరణాలంకృతంబును, లలిత సుగంధ ధూపవిలసితంబును, రత్నమయ రంగ వల్లికా విరాజితంబును, ఫలపుష్ప లాజాక్షత దీపమాలికా స్తంభ పూగపోతాభిరామ ప్రతిగృహ ప్రాంగణంబును, మృగమద ఘనసార చందనాగరు వాఃపూర సంసిక్త రథ్యావళీ విభాసితంబును, దరుపల్లవాభి శోభితంబును నైన పురంబుఁ బ్రవేశించి రాజమార్గంబునం జనుదేర మండిత

This PDF document was edited with Icecream PDF Edi
Upgrade to PRO to remove watermark.

రత్నకుండలమణి మరీచులు గండ ఫలకంబులం దాండవంబులు సలుపం బరకామినులు గనక పాత్ర విరచితంబు లయిన యశేష మంగళ నీరాజనంబుల నివాళింప, శంఖ దుందుభి ప్రముఖ తూర్య ఘోషంబులును, ఋత్విజ్జికాయాశీర్వచనంబులును జెలంగ వందిమాగధ జనసంస్తూయమానుం డగుచు విగత గర్వుండై యంతఃపురంబుం బ్రవేశించి యనంతరంబ. 558

* ఆ తరువాత పృథుచక్రవర్తి కన్నులకు కనిపించకపోయినా మనస్సులో నెలకొని ఉన్న దేవదేవుడైన వాసుదేవునకు వందనం చేసి తన నగరానికి బయలుదేరాడు. పట్టణంలో ఎక్కడ చూచినా ముత్యాల సరాలు, పూలదండలు, తెలిపట్టు చాందినీలు, బంగారు తోరణాలు అలంకరించారు. కమ్మని సుగంధ ధూపాలు పరిమళాలు వెదజల్లుతున్నాయి. రత్నాలతో ముగ్గులు తీర్చారు. ప్రతిగృహంముందూ పండ్లు, పుష్పాలు, లాజలు, అక్షతలు, దీపమాలికలు, అరటికంబాలు, పోకచెట్లు కనువిందు చేస్తున్నాయి. రాజవీథులలో కస్తూరి, పచ్చకర్పూరం, మంచిగంధం, అగరు కలిపిన జలాలు చల్లి, చివురాకు గుత్తులు కైసేశారు. రత్నకుండలాల రమణీయ కాంతులు చెక్కుటద్దాలపై నాట్యం చేస్తుండగా పురస్త్రీలు బంగారు పళ్లెరములలో మంగళహారతులు వెలిగించి రాజమార్గంలో విచ్చేస్తున్న మహారాజుకు నివాళు లిచ్చారు. శంఖ దుందుభి ధ్వానాలు మిన్ను ముట్టాయి. ఋత్విక్కుల ఆశీర్వాద ధ్వనులతో, వంది మాగధుల కైవారాలతో ప్రశాంత హృదయుడైన పృథుచక్రవర్తి అంతఃపురంలో ప్రవేశించాడు.

సీ. సమధికమతిఁ బౌరజన జానపదులచేఁ దనరారు వివిధ పూజనము లొంది
రాజు సంతుష్టాంతరంగుండుఁ బ్రియవర ప్రదుఁడునై వారల బహువిధములఁ
బూజించె, నవ్విధంబున మహత్తరములై నట్టి కర్మంబుల నాచరించు
చును నిరవద్య చేష్టుండై మహత్తముఁ డన నొప్పు నా పృథు మనుజ విభుఁడు

తే. మించి భూమండలంబుఁ బాలించి విశద, యశము సర్వధరాచక్రమందు నిలిపి
చారు శుభమూర్తి రాజన్యచక్రవర్తి, పరమ మోదమునఁ బరమ పదము నొందె. 559

* పురజనులూ, జానపదులూ, మహారాజును అనేక విధాలుగా ఆదరాభిమానాలతో అర్చించి ఆరాధించారు. వారి పూజలకు రాజు సంతోషించాడు. వారి కోర్కెలను ప్రసాదించాడు. ఈ విధంగా పెక్కు ఘనకార్యములను ఆచరిస్తూ నిష్కళంక చరిత్రతో నిరుపమాన మహిమతో సమస్త భూమండలాన్నీ చక్కగా పరిపాలించి స్వచ్ఛమైన సత్కీర్తిని భూమిపై నలుమూలలా నెలకొల్పి పుణ్యమూర్తి అయిన పృథుచక్రవర్తి పరమానందంతో పరమపదం చేరుకున్నాడు.

క. అని మైత్రేయ మహాముని, యనఘుఁడు విదురునకుఁ జెప్పె నని శుకుఁ డభి మ
న్యుని సుతునకుఁ జెప్పిన తెఱఁ, గని సూతుఁడు సెప్పె శౌనకాదుల తోడన్. 560

* అని మైత్రేయమహర్షి విమలహృదయుడైన విదురునకు వినిపించినట్లు శుకుఁడు పరీక్షిత్తునకు వివరించాడని సూతుఁడు శౌనకాది మహర్షులకు చెప్పాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

-: పృథుచక్రవర్తి సభాసదులకు సద్ధర్మముల నుపదేశించి బ్రాహ్మణ ప్రశంస సేయుట :-

వ. అట్లెఱింగించి వెండియు నిట్లనియె, ని ర్విధంబున నశేష గుణ విజృంభితంబును, నిర్దోషంబును, సత్పురుష సత్కృతంబును నగు పృథుచక్రవర్తి యశంబును బ్రకటంబుగాఁ జేయంజాలు మైత్రేయునిం జూచి మహాభాగవతుండైన విదురుం డిట్లనియె. 561

* ఈ విధంగా అనంత గుణవంతమునూ, నిర్దోషమునూ, సజ్జన సంస్తుతమునూ అయిన పృథుచక్రవర్తి కీర్తిని వెల్లడింపగలిగిన మహనీయుణ్ణి మైత్రేయుణ్ణి చూచి విష్ణుభక్తుడైన విదురుడు ఇలా అన్నాడు.

సీ. మునినాథ! విను పృథు జనపాల చంద్రుండు సొబగొప్ప మేదినీసురులచేత
రాజ్యాభిషేక సంపూజ్యుఁడై దేవతా గణముచే లబ్ధార్హ గుణుఁడు నగుచు
వైష్ణవతేజంబు వలనొప్ప ధరియించి యర్థి నే యే కర్మ మాచరించె
నది నాకు నెఱిఁగింపు మనఘాత్మ! భూమి యే రూఢి గవాకృతి రూఢ యెవని

తే. విక్రమోద్దీప్తమై యొప్పి వెలయునట్టి, కర్మమున నిట్టు రాజన్య గణము బ్రదుకు
నట్టి పృథుకీ ర్తి ధరలోన నతి వివేకి, దవిలి యెవ్వఁడు వినకుండు ధన్యచరిత! 562

* మునీంద్రా! మహీసురులచేత మహారాజుగా పట్టాభిషిక్తుడై దేవతలవల్ల యోగ్యమైన వరాలు పొంది వైష్ణవతేజంతో విరాజిల్లుతున్న పృథుచక్రవర్తి చేసిన పనులను నాకు వివరించి చెప్పు. గోరూపం ధరించిన భూదేవినుండి కోరికలను పిదికిన పృథుచక్రవర్తి పరాక్రమోపేతమైన అనుగ్రహాన్ని ఆధారం చేసికొని కదా ఇప్పుడు రాజులు బ్రతుకుతున్నారు? అటువంటి పృథుచక్రవర్తి కీర్తి గాథలను వివేకి అయిన వాడు ఎవ్వడూ వినకుండా ఉండలేడు.

క. నావుడు విని మైత్రేయుం, డా విదురునిఁ జూచి పలికె నతి వినయమునం
బావన చరితుఁడు పృథుఁడు ధ, రావర నుతుఁ డలఘు యశుఁడు ప్రమదం బలరన్. 563

* అప్పుడు మైత్రేయ మహర్షి విదురునితో మృదు మధురంగా ఇలా అన్నాడు.

సీ. రంగ దుత్తుంగ తరంగ గంగా యమునా మధ్యమందు నున్నతి వసించి
కైకొని ప్రారబ్ధ కర్మ క్షయార్థమై యఖిల పుణ్యంబుల ననుభవించు
చును సర్వదేశంబులను దనయాజ్ఞ యప్రతిహత సత్ప్రతాపమునఁ జెల్లఁ
బూని సప్తద్వీపములకుఁ దానొక్కండ వైష్ణవ భూసురావళికిఁ దక్కఁ

తే. దక్కుఁ గల్గిన ప్రజకెల్ల దండధరునిఁ, బోలి వర్తించుచును గొంతకాల మరుగఁ
దవిలి యొకనాఁడు దీర్ఘ సత్త్రంబు సేయ, నర్థిఁ గైకొని దీక్షితుం డయ్యె, నందు. 564

* పవిత్రచరిత్రుడూ, ప్రభువులకు ప్రశంసాపాత్రుడూ, విశాల యశస్వంతుడు అయిన పృథుచక్రవర్తి ఉత్తుంగ తరంగాలు పొంగి పొరలే గంగా యమునా నదుల మధ్యప్రదేశమందు మహోన్నత స్థానంలో

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

విరాజిల్లాడు. పురాకృత సుకృతంవల్ల సంప్రాప్తమైన భోగభాగ్యాలను అనుభవించాడు. అప్రతిహతమైన ప్రతాపంతో అన్ని ప్రదేశాలలో తన ఆజ్ఞ చెల్లించుకుంటూ బ్రాహ్మణులకూ, విష్ణు భక్తులకూ తప్ప దుండగు లందరికీ దండధరుడై సప్తద్వీప పరీతమైన రాజ్యాన్ని పరిపాలించాడు. ఇలా కొంత కాలం జరిగిన అనంతరం ఒకనాడు దీర్ఘసత్రమనే యాగం చేయాలని సంకల్పించి దీక్ష వహించాడు.

తే. రాజఋషి దేవఋషి పితృ బ్రహ్మ ఋషులు, జనవరునిచేత విహిత పూజనము లొంది
సమధికైశ్వర్యగతి నున్న సమయమునను, జిరశుభాకారుఁ డారాజశేఖరుండు. 565

* ఆ దీర్ఘ సత్రంలో రాజ ఋషులను, దేవఋషులను, బ్రహ్మర్షులను, పితృదేవతలను మహారాజు చక్కగా పూజించాడు. ఆ సమయంలో నిత్యమంగళాకారుడైన ఆ రాజశేఖరుడు మహా తేజస్సుతో విరాజిల్లాడు.

సీ. ఉన్నతోన్నతుఁడు సముత్తుంగ భుజుఁడు సన్మహనీయతర శోభమాన ముఖుఁడుఁ
జారుసంపుల్ల కంజారుణేక్షణుఁడు సునాసాపుటుండు మందస్మితుండు
వక్రసూక్ష్మ స్నిగ్ధ వరనీల కేశుండుఁ గమనీయరుచి కంబు కంధరుండు
సుభగ విశాల వక్షుండును ద్రివళి శోభిత మధ్యభాగుండుఁ బృథునితంబ
తే. మండలుండు నావర్త సమాననాభి, వివరుఁడును గాంచనస్తంభ విలసదూరు
రాజితుండును నరుణచరణుఁడును ధృత, నవ దుకూలోత్తరీయుఁ డున్నతయశుండు. 566

* పృథుచక్రవర్తి మిక్కిలి పొడవైనవాడు. ఎగుబుజాలవాడు. మహత్తర శోభావైభవంతో ప్రకాశించే ముఖం కలవాడు. చక్కగా వికసించిన కమలదళాలవంటి ఎర్రని కన్నులు కలవాడు. అందమైన ముక్కుకలవాడు. ఎప్పుడూ చిరునవ్వు నవ్వుతుండే పెదవులు కలవాడు. ఉంగరాలు తిరిగి నునుపుదేరిన నల్లని తల వెంట్రుకలు కలవాడు. శంఖంవంటి సొగసైన మెడ కలవాడు. వెడద రొమ్ము వాడు. మూడుముడతలతో శోభిల్లే నడుము కలవాడు. బలసిన పిరుదులు కలవాడు. సుడిగుండంవలె లోతైన పొక్కిలి కలవాడు. బంగారు స్తంభాలవంటి తొడలు గలవాడు. అరుణకాంతులుగల చరణాలు కలవాడు. నిగినిగ మెరిసే క్రొత్త పట్టువలువను ఉత్తరీయంగా ధరించినవాడు. అన్ని చోట్లా పేరెన్నిక గన్నవాడు.

వ. మఱియు నియమ నిమిత్తంబునం బరిత్యక్త భూషణుం డగుటం జేసి వ్యక్తాశేష గాత్రశ్రీకుండును, గృష్ణాజినధరుండును, శ్రీమంతుండును, గుశహస్తుండును, గృతోచితుండును, శిశిరస్నిగ్ధ తారాక్షుండును నైన పృథుచక్రవర్తి సభామధ్యంబునం దారాగణ మధ్య విభాసితుండును, సకల జనాహ్లాదకరుండును నగు సుధాకరుండునుంబోలె వెలుంగుచు లేచి నిలుచుండి సదస్య సంతోషదాయకంబులును, జిత్రపదవిరా జితంబులును, బ్రసన్నంబులును, పరిశుద్ధంబులును, గంభీరార్థంబులును, నవ్యాకులంబులును నైన భాషణంబుల నిట్లనియె. 567

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* ఆ మహారాజు యాగదీక్షితుడై ఉన్నందువల్ల ఆభరణాలు ధరింపలేదు. అందుచేత సహజమైన శరీరశోభ వెల్ల డవుతున్నది. జింకతోలు ధరించినా శ్రీమంతుడై విలసిల్లుతున్నాడు. చల్లని చూపులు గల పృథుచక్రవర్తి దర్భలు చేత పట్టుకొని సభా మధ్యంలో నక్షత్రగణాల నడుమ విలసిల్లే చంద్రునివలె సకల జనాహ్లాదకరుడై ప్రకాశిస్తూ లేచి నిలబడ్డాడు. సదస్యులకు సంతోషం కలిగించేవీ, చిత్రపదాలతో ప్రకాశించేవీ, ప్రసన్నా లయినవీ, పరిశుద్ధా లయినవీ, గంభీరమైన అర్థములు కలవీ, తడబాటు లేనివీ అయిన మాటలతో ఇలా పలికాడు.

క. వినుఁడీ సభ్యులు ధర్మము, ననయము నెఱుఁగంగఁ గోరునట్టి జనుఁడు దాఁ
దన తలఁపునఁగల యర్థముఁ, జను నెఱిఁగింపంగ ధీరసత్పురుషులకున్. 568

* సభ్యులారా! దయచేసి వినండి. ధర్మము తెలియగోరేవాడు తన మనస్సులోని అభిప్రాయాన్ని ధీరులైన సత్పురుషులకు నివేదించటం లెస్స.

సీ. ఏను నీ లోకవితానంబు నెల్లను శాసించి భూప్రజా సంతతులను
దత్త ద్విహిత వృత్తి దానంబులను జేసి రక్షింప వివిధ మర్యాదఁ దప్పి
పోకుండ నిలుపుటకై కమలజుచే నియోగింపఁ బడితి, ని ట్లొనరియుండ
నట్టి ప్రజాపాలనా ద్యనుష్ఠాన వశంబునఁ బ్రాక్కర్మ సాక్షి యీశుఁ
తే. డెట్టివానికి సంతుష్టి నెసఁగుచుండు, నట్టివానికి నే లోకమంద్రు బుధులు
కామదుఘములు నైన లోకములు నాకు, సరవిఁ గలుగు ననుష్ఠానపరుఁడ నగుట. 569

* లోకాల నన్నిటినీ పరిపాలిస్తూ ప్రజానీకానికి వారి వారికి తగిన వృత్తులను ఒడగూర్చి రక్షించడానికీ, ధర్మం దెబ్బతినకుండా నిలబెట్టడానికీ బ్రహ్మదేవుడు నన్ను నియోగించాడు. ఇటువంటి ధర్మబద్ధమైన ప్రజాపాలనం సమర్థంగా ఆచరించేవానికి కర్మసాక్షి అయిన భగవంతుడు సంతోషించి ఏ లోకాలను అనుగ్రహిస్తాడో అటువంటి అభీష్టదాయకాలైన పుణ్యలోకాలు సదాచారపరుడనైన నాకు లభిస్తాయి.

వ. ఇట్లు ప్రజలను ధర్మంబులయందు ననుశాసింపక యర్థ కాముండై వారివలన నప్పనంబులు గొనెనేని వారల పాపంబు దనకుఁ బ్రాపింపం దేజోహీనుండై భూవిభుండు సెడుం, గావునం బ్రజలు భూపతిహితార్థంబునకు స్వార్థంబునకు నసూయా రహితులై వాసుదేవార్పణ బుద్ధిం జేసి ధర్మంబు నెప్పుడు నాచరింపవలయు, నిదియ నన్ను ననుగ్రహించుట, యదియునుం గాక పితృదేవర్షి తుల్యులగు మీర లనుమోదించి కర్తయు ననుశాసకుండు ననుజ్ఞాతయు నయిన నాకుఁ బరలోకంబున నే ఫలంబు గలుగు నట్టి ఫలంబునకు సదృశంబైన కర్మం బాచరింపవలయు, నట్లయిన సంతోషంబు నొందుదు ననిన వార లా రాజేంద్రున కిట్లనిరి. 570

* ప్రజలను ధర్మమార్గాన పరిపాలింప అర్థకాంక్షతో ప్రజలనుండి పన్నులు గుంజుకొన్న రాజునకు ప్రజల పాపం సంక్రమిస్తుంది. అందుచేత ఆ రాజు తేజోహీనుడై నశిస్తాడు. కాబట్టి ప్రజలు రాజు మేలుకొరకూ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తమ మేలుకొరకూ అసూయారహితులై పరమేశ్వరార్పణ బుద్ధితో ధర్మాన్ని ఎల్లప్పుడూ ఆచరించాలి. మీరు ఇలా చేయడమే నన్ను అనుగ్రహించడమని భావిస్తాను. మీరు నాకు తండ్రులవంటివారు. దేవతలవంటివారు. ఋషులవంటివారు. అటువంటి మీరు దీనికి సమ్మతించి మీ నాయకుడనైన నాకు పరలోకంలో ఏఫలం కలుగుతుందో అటువంటి ఫలానికి తగిన మంచి కార్యాలను ఆచరించాలి. మీరు అలా చేసినట్లయితే నేను సంతోషిస్తాను అని పృథుచక్రవర్తి పలుకగా సభ్యులు ఇలా అన్నారు.

క. జననాయక! ప్రజ లిర వొం, దిన ధర్మము లెల్ల వాసుదేవార్పణ బు
ద్ధిని జేయవలయు నంటివి, యనయంబును వాసుదేవుఁడనఁ గలఁడె మహిన్? 571

* మహారాజా! వాసుదేవార్పణ బుద్ధితో ప్రజలు ధర్మకార్యాలను ఆచరించాలని నీవు చెప్పావు. అసలు వాసుదేవు డనేవాడంటూ ఒకడున్నాడా?

సీ. అన విని వారికి మనుజేశుఁ డను నర్హ, తములార! వినుఁడయ్య తవిలి మీరు
యజ్ఞాధిపతియైన యఖిలేశ్వరుఁడు గొన్ని, మతములఁ గలఁడు ధీమంతులార!
యట్లైన మీరలు నందుకు విప్రతి, పత్తి గల్గుట నుపపన్న మరయఁ
గా దంటిరేని యా ఘనునిచే రచితమై, కాంతిమంత మగు జగంబు గానఁ

తే. బడుచు నున్నది! యిట్టి ప్రపంచ రచిత, కర్మ వైచిత్ర్య మ మ్మేటి గలుగకున్న
నమర నది తదుక్తు లుపపన్నములు గావు!, కాన న వ్వాసుదేవుండు గలఁడు మఱియు. 572

* ఇలా ప్రజలు ప్రశ్నించగా అప్పుడు పృథు చక్రవర్తి సభ్యులతో ఇలా అన్నాడు. పరమ యోగ్యులైన బుద్ధిమంతులారా! వినండి. యజ్ఞాధిపతియైన సర్వేశ్వరుడు ఉన్నాడు. మీరు అందుకు అంగీకరింపకపోతే ఆయన సృజించిన లోకం కన్నుల ముందు స్పష్టంగా కనిపిస్తున్నది కదా! వాసుదేవుడు లేకపోతే ఈ చిత్రవిచిత్రమైన జగత్తు ఎలా పుట్టింది? అందువల్ల ఈశ్వరుడు ఉన్నాడని ఒప్పుకోక తప్పదు.

వ. అదియునుం గాక యీజగద్వైచిత్ర్యంబు కర్తయైన యీశ్వరుండు లేకున్నం గర్మవశంబునం జేసి
యుపపన్నంబగు నంటి రేని. 573

* కర్త అయిన ఈశ్వరుడు లేకున్నప్పటికీ ఈజగత్తు కర్మవశాన పుడుతుంది అని మీరు అనవచ్చు.

సీ. పూని ప్రియవ్రతోత్తానపాద ధ్రువ మనుల కస్మత్పితామహుఁ డనంగఁ
దగు నంగ మేదినీధవునకు మఱియును వినుతి కెక్కిన పృథివీపతులకుఁ
బద్మసంభవ భవ ప్రహ్లాద బలిచక్రవర్తి ప్రముఖ భాగవతుల కర్థి
వర్గసుస్వర్గాపవర్గంబులకు ననుగతకారణుం డన ఘనత కెక్కి

తే. హీను లగు మృత్యుదౌహిత్రుఁడైన వేన, ముఖ దురాత్ములు ధర్మవిమోహితులును
దక్కఁ దక్కిన వారికిఁ దాఁ బ్రసన్న, వరదుఁడై యిచ్చు నభిమతావళుల నతఁడు. 574

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. ఇట్టి విద్వ దనుభవంబున భువనహితుండగు వాసుదేవుండు లేఁ డనుట యుపపన్నంబుగా, దదియునుంగాక. 575

* మృత్యుదేవత మనుమడైన వేనుడు మొదలైన ధర్మహీనుల మాట తీసివేయండి. ప్రియవ్రతుడు, ఉత్తానపాదుడు, ధ్రువుడు, మనువు, మా పితామహుడైన అంగభూపతి మొదలైన వారికీ, ఇంకా ప్రముఖులైన రాజన్యులకూ; బ్రహ్మ, శివుడు, ప్రహ్లాదుడు, బలి చక్రవర్తి మొదలైన భాగవతులకూ వాసుదేవుడు ప్రసన్నుడై వరప్రదాతయై కోరిన కోరికలను ప్రసాదించాడు. స్వర్గాది పుణ్యలోకాలనూ, పరమపదమైన మోక్షాన్నీ అనుగ్రహించేవాడుగా ప్రసిద్ధికెక్కాడు. ఇటువంటి పెద్దల అనుభవాలనుబట్టి విచారిస్తే భగవంతుడు లేడనడం పొసగనిమాట.

ఉ. భూరి తపోభిరామ ముని పూజన మెవ్వని పాదపద్మ సే
వారతి వృద్ధిఁ బొంది యనివారణఁ బూర్వభవానుసార సం
సార మహోగ్రతాపము భృశంబుగఁ బాపఁగ నోపుఁ దత్పదాం
భోరుహజాత దేవనదిఁ బోలి యశేష మనోఘ హారియై. 576

* గొప్ప తపస్సంపన్నులైన మహర్షులను పూజించటం వల్ల ప్రాప్తించిన శ్రీహరి పాదసేవ ఆయన పాదపద్మాల నుండి పుట్టిన పవిత్ర గంగానదివలె జన్మజన్మాంతరాలలో చేసిన పాపాలనూ, సంసార తాపాలనూ పూర్తిగా పోగొడుతుంది. అది సమస్త మనోమాలిన్యాలనూ తుడిచి పెడుతుంది.

వ. మఱియు. 577

చ. అనుపమ భక్తి నెవ్వని పదాంబుజమూలము మందిరంబుగా
ననయముఁ బొందు వాఁడు నిహతాఖిల భూరి మనోమలుండు స
ద్వినుత విరక్తి బోధ ధృతి వీర్య విశేష సమన్వితుండు దా
ననఁ దగి భూరి సంసృతి మహత్తర దుఃఖము నందఁ డెన్నఁడున్. 578

* భక్తితో భగవంతుడైన నారాయణుని పాదపద్మాలను అనవరతమూ ఆశ్రయించుకొన్న వానికి సమస్త మనోదోషాలూ తొలగిపోతాయి. గొప్ప వైరాగ్యం ప్రాప్తిస్తుంది. విజ్ఞానమూ, ధైర్యమూ, శక్తీ లభిస్తాయి. అటువంటివాడు ఏనాడూ అపారమైన సంసార దుఃఖాన్ని పొందడు.

క. నారాయణుండు జగదా, ధారుండగు నీశ్వరుండు, దలఁప నతనికిన్
లే రెందు సములు నధికులు, ధీరోత్తముఁ డతఁడు నద్వితీయుం డగుటన్. 579

* నారాయణుడు జగత్తునకు ఆధారమైన భగవంతుడు. ఆయనతో సమానులు కానీ, ఆయనకంటే అధికులైనవారు కానీ లేరు. ఆయన మహాధీరుడు, అద్వితీయుడు.

వ. అదియునుంగాక. 580

ఉ. కర్మవశంబునన్ జగము గల్గును హెచ్చు నడంగు నన్నచోఁ
గర్మము బుద్ధిఁ జూడ జడకార్యము! గాని ప్రపంచ కల్పనా

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కర్మమునందుఁ గర్త యనఁగా విలసిల్లఁగఁ జాల, దీ జగ
త్కర్మక కార్య కారణము గావున నీశుఁడు విష్ణుఁ డారయన్. 581

* కర్మవంశంచేతనే ఈ లోకం జన్మిస్తుంది. పెంపొందుతుంది; నశిస్తుంది అని మీరంటారేమో! అది కుదరని మాట. కర్మ జడ పదార్థం. కాబట్టి ప్రపంచ సృష్టికి అది కర్త కాజాలదు. ఈ జగత్తు అనే కార్యానికి విష్ణువు కారణం. అందువల్ల ఆయన భగవంతుడు, పరమేశ్వరుడు.

వ. కావున మీర ల వ్వాసుదేవుని నధికారానుసారంబున నిశ్చితార్థ ఫలసిద్ధి గలవారలై మనో వాక్కాయ కర్మంబుల నిష్కపట వృత్తిం దగిలి వినుతి నతిపరిచర్యా పూర్వకంబుగాఁ గామ దుఘుంబు లయిన యతని పాదపంకజంబులు భజియింపుం; డదియునుంగాక. 582

* కాబట్టి మీరు మీ మీ శక్తికి తగినట్లుగా నిశ్చితమైన ఫలసిద్ధీ, త్రికరణశుద్ధీ, నిష్కపటమైన బుద్ధీ కలవారలై స్తుతి నమస్కార సేవల ద్వారా భక్తాభీష్టప్రదాలైన ఆ దేవదేవుని పాద పద్మాలను సేవించండి.

సీ. రూఢి నీశ్వరుఁడు స్వరూపంబునం జేసి పూని విశుద్ధ విజ్ఞానఘనుఁడు
నగుణుండు నయినఁ దా నరయని కర్మ మార్గమునందు వ్రీహ్యాది ద్రవ్యములను
శుక్లాదిగుణము విస్ఫుర దవఘాతాది సత్క్రియలును మంత్రసంచయంబు
సంకల్పమును యాగసాధ్యమైనట్టి యఖండోపకారంబు ఘనపదార్థ

తే. శక్తియు మఱి జ్యోతిష్టోమ సవనముఖ్య, నామత బహు విశేష గుణతను మెఱయు
నట్టి యధ్వరరూపమై యఖిల జగము, నందు ననిశంబుఁ బ్రఖ్యాతి నొందుచుండు. 583

* ఈశ్వరుడు స్వచ్ఛమైన విజ్ఞానమే స్వరూపంగా కలవాడు. ఆయన నిర్గుణుడే అయిన నానావిశేష గుణాలు కలిగిన యజ్ఞం భగవంతుని స్వరూపమే. కర్మ మార్గంలోనే వ్రీహి మొదలైన ద్రవ్యాలూ, తెలుపు మొదలైన గుణాలూ, దంచుట మొదలైన క్రియలూ, మంత్రసమూహమూ, సంకల్పమూ, సాధింపదగిన మహోపకారమూ, గొప్ప పదార్థాలూ, శక్తీ, జ్యోతిష్టోమం మొదలైన నామాలూ ఇటువంటి అనేక గుణాలతో ఏర్పడే యజ్ఞం భగవంతుని స్వరూపంగా సమస్త జగత్తులో ప్రఖ్యాతి గాంచింది.

వ. అదియునుం గాక దారుస్థితంబైన యనలంబు తద్దారు గుణంబు లయిన దైర్ఘ్య వక్రత్వాదికంబుల ననుసరించు చందంబున నవ్యక్తంబు తత్క్షోభకం బయిన కాలంబును వాసనయు నదృష్టంబు నను కారణంబులచేతం బుట్టిన శరీరంబునందు విషయాకారం బయిన బుద్ధి నొంది తద్విషయాభి వ్యంగ్యంబైన యానంద స్వరూపుం డగుచుఁ గ్రియాఫలంబునం బ్రసిద్ధి నొందునని చెప్పి వెండియు నిట్లను: మదీయజనంబు లి మ్మేదినీ తలంబున దృఢవ్రతులై యజ్ఞభుగీశ్వరుండును గురుండును నయిన సర్వేశ్వరుని, హరిని నిరంతరంబును స్వధర్మయోగంబునం బూజించుచున్నవారలు, వారు నన్నాశ్చర్యకరంబుగా ననుగ్రహించువారని హరిభక్తిరతులైన య మ్మహాత్ముల నుతియించి వెండియు నిట్లనియె. 584

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* కట్టె తగులబడుతున్నప్పుడు దాని పొడవు, పొట్టి, వంకర మొదలైన గుణాలు కట్టెలోని నిప్పునకు కూడా సంక్రమిస్తాయి. అలాగే దేహలక్షణాలు దేహమందలి జీవునకూ సంక్రమిస్తాయి. అందుచేత అంతర్యామి దేహధర్మాలను అనుసరించియే వ్యక్త మవుతాడు. దేహం పుట్టుకకు కాలమూ, సంస్కారమూ, అదృష్టమూ కారణాలు. ఇటువంటి దేహంలో అంతర్యామిగా ఉండేవాడు ఆనందమయుడు. అతడే యజ్ఞేశ్వరుడు. యోగఫలం కూడా అతడే అని చెప్పి మహారాజు మళ్లీ ఇలా అన్నాడు.

ఈ లోకంలోని నా ప్రజలు దృఢనియమంతో యజ్ఞ భోక్తలైన దేవతలకు అధీశ్వరుడూ, సర్వగురుడూ, సర్వేశ్వరుడూ అయిన శ్రీహరిని సర్వదా స్వధర్మానుసారం పూజిస్తున్నారు. ఈ విధంగా వారు ఎంతగానో నన్ను అనుగ్రహిస్తున్నారు అని విష్ణుభక్తి పరాయణులైన మహానుభావులను కొనియాడి పృథుచక్రవర్తి మళ్ళీ ఇలా అన్నాడు.

మ. వరసంప ద్విభవ ప్రతాప సుమహైశ్వర్యంబులం బొల్చు నీ
ధరణీనాథులతేజ మంచిత తపోదాంతి క్షమావిద్యలం
గర మొప్పారు ధరాసుపర్వహరిభక్త శ్రేణులం దెప్పుడున్,
ధరలోనం బ్రభవింప కుండునని యద్ధాత్రీవిభుం డిట్లనున్. 585

* గొప్ప సిరిసంపదలతోనూ, మహత్తరమైన ప్రతాపంతోనూ, అఖండమైన వైభవంతోనూ ప్రకాశించే రాజుల తేజస్సు తపస్సుతోనూ, శమదమాదులతోనూ, క్షమాగుణంతోనూ విరాజిల్లే బ్రాహ్మణులపైనా, విష్ణు భక్తుల పైనా ఏ మాత్రం తన ప్రభావాన్ని చూపించలేదు.

చ. అరయఁగ నే ధరామర పదాంబుజరేణువు లర్థిఁ దాల్చి య
ప్పరమ పురాణ పూరుషుఁడు బ్రాహ్మణదేవుఁడు నైనయట్టి యీ
శ్వరుఁడు సదానపాయినిని సాగరకన్యను సర్వలోక వి
స్ఫురిత పవిత్రకీర్తియును బొంది విభూతిఁ దనర్చెఁ గావునన్. 586

* శ్రీ మన్నారాయణుడు బ్రాహ్మణులను దైవములుగా భావిస్తాడు. బ్రాహ్మణుల పాదపద్మ పరాగాలను ప్రీతితో ధరిస్తాడు. అందుచేత తనను ఎప్పుడునూ విడిచి ఉండని లక్ష్మీదేవినీ, సర్వలోకాలలో పరివ్యాప్తమై ప్రకాశించే పవిత్ర కీర్తిని అందుకొని ఆయన విరాజిల్లు తున్నాడు.

సీ. ఏ వసుధామర సేవను జేసి యశేషగుణాన్విత స్థితిఁ దనర్చు
సర్వేశ్వరుఁడు మఱి సంతుష్టుఁడగు నట్టి ధరణిదివిజులఁ దద్ధర్మపరులు
నలఘు వినీతులునై యవశ్యంబును సేవింపరే? ధరాదేవ నిత్య
సేవచేఁ బురుషుఁడు చిరతర జ్ఞానవిద్యాభ్యాసి గాకున్న నైన నతఁడు

తే. వేగమున నంతరంగంబు విశద మగుటఁ, జేసి కైవల్య పదమును జెందు, నట్లు
గాన లోకులు భూదేవతానికరముఁ, దగిలి భజియింప వలయు నుదాత్త మతిని. 587

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* బ్రహ్మవేత్తలైన బ్రాహ్మణులను సేవిస్తే సకల గుణ సంపన్నుడైన సర్వేశ్వరుడు సంతోషిస్తాడు. కాబట్టి అటువంటి బ్రాహ్మణులను ధర్మపరులై వినయ వినమ్రులై అవశ్యం సేవించండి. బ్రాహ్మణులను నిత్యమూ సేవించేవాడు గొప్ప జ్ఞానీ, పండితుడూ కాకపోయినా నిర్మల హృదయం కలవాడై మోక్షాన్ని పొందుతాడు. కాబట్టి లోకులు ఉదాత్త బుద్ధితో భూదేవులను సేవించాలి.

వ. మఱియు. 588

సీ. విజ్ఞాన ఘనుఁడన వెలయు నీశ్వరుఁడు త త్త్వజ్ఞాన యుతులైన వారిచేత
దీపింప నింద్రాది దేవతోద్దేశంబు నను భూమిసుర ముఖంబున హుతంబు
లగు హవిస్సులఁ దృప్తి నందిన గతి నచేతనమైన యా హుతాశన ముఖంబు
వలన వేల్చిన హవిస్సుల చేతఁ దృప్తుండు గాకుండు గావున లోకమందు

తే. నగ్ని ముఖమునకంటె ధరామరేంద్ర, ముఖము పరిశుద్ధ మత్యంతముఖ్య మనఁగఁ
దనరునది గాన భూసురార్చనము సకల, జనులుఁ గావింపఁ దగు నార్యజనములార! 589

* ఆర్య మహాజనులారా! తత్త్వజ్ఞాన సంపన్నులైన వారు ఇంద్రాది దేవతలను ఉద్దేశించి బ్రాహ్మణముఖంగా అర్పించే అన్నం వల్ల తృప్తి చెందినట్లు, అచేతనమైన అగ్నిలో వేల్చిన హవిస్సులవల్ల ఈశ్వరుడు తృప్తి పొందడు. కాబట్టి లోకంలో అగ్నిముఖం కంటె బ్రాహ్మణుల ముఖం పరిశుద్ధమైనది. అత్యంత ప్రధానమైనది. అందువల్ల సకల జనులూ బ్రాహ్మణులకు సమర్పించాలి.

వ. అదియునుం గాక. 590

సీ. ఏ వేదమందేని నీ విశ్వ మెల్లను దర్పణ ప్రతిబింబిత ప్రభూష
నివహంబు కైవడిఁ దివిరి ప్రకాశించు నట్టి విరజమును నవ్యయంబు
నగుచు సనాతనం బగు వేద మే ధరా దేవతాజన మనుదినముఁ దగిలి
మహిత శ్రద్ధాతపో మంగళ మౌన సంయమ సమాధులఁ బొలుపారుచుండి

తే. యర్థి సదసద్విచారులై యధికరింతు, రట్టివారల పదరజం బర్థిఁ దాల్చు
నలఘులకు సర్వపాపక్షయంబు నఖిల, సద్గుణావాప్తియును నగుఁ జతురు లార! 591

* బుద్ధిమంతులారా! అద్దంలో ప్రతిబింబించే భూషణసముదాయం వలె ఈ విశ్వమంతా వేదంలో ప్రకాశిస్తుంది. కళంకం లేనిదీ, నాశం లేనిదీ, సనాతనమైనదీ అయిన వేదాన్ని ఏ బ్రాహ్మణులు ప్రతిదినమూ శ్రద్ధాతపోమౌన సంయమ సమాధులతో సదసద్విచారంతో అధ్యయనం చేస్తారో అటువంటి బ్రహ్మవేత్తల పాదధూళిని తలదాల్చే మహనీయులకు సర్వపాపాలూ నశిస్తాయి. సమస్త సద్గుణాలూ లభిస్తాయి.

వ. కావున నట్టి విప్రపాద సరోజరేణువు లేనును గిరీటంబున ధరియింతు, నిట్లు బ్రాహ్మణ భజనంబునం జేసి యవాప్త సకల గుణుండును శీలధనుండును గృతజ్ఞుండును శ్రద్ధాయుక్తుండును నైన మహాత్ము నఖిల సంపదలుఁ బ్రాపించుం గావున గోబ్రాహ్మణ కులంబును ననుచర సమేతుం డయిన

This PDF document was edited with Icecream PDF Edit
Upgrade to PRO to remove watermark.

జనార్దనుండును నా యెడం బ్రసన్ను లయ్యెదరు గాక యని పలుకుచున్న పృథు చక్రవర్తిం గనుంగొని పితృదేవద్విజ సత్పురుషులు సంతుష్టాంతరంగులై సాధువాదంబుల నభినందించి యిట్లనిరి. 592

* కాబట్టి అటువంటి బ్రాహ్మణుల పాదపద్మ పరాగాన్ని నేను సైతం నా కిరీటంపై ధరిస్తాను. బ్రాహ్మణులను సేవించే వానికి సకల గుణాలూ సంప్రాప్తిస్తాయి. శీలవంతుడూ, కృతజ్ఞుడూ, శ్రద్ధాళువూ అయిన అతణ్ణి సకల సంపదలూ వరిస్తాయి. కాబట్టి గోవులూ, బ్రాహ్మణులూ, పరివార సమేతు డయిన శ్రీమన్నారాయణుడూ నన్ను అనుగ్రహింతురు గాక!

ఇలా పలుకుతున్న పృథుచక్రవర్తి మాటలు విని పితరులూ, దేవతలూ, బ్రాహ్మణులూ, సత్పురుషులూ సంతోషంతో 'మేలు, మేలు' అని అభినందించి యిలా అన్నారు.

క. మనుజేంద్ర! నీ కతంబున, ననుపమ ఘన బ్రహ్మదండహతుఁ డత్యఘ వ
ర్తనుఁడు నగునట్టి వేనుం, డనయము నరకంబు వలన నర్థిఁ దరించెన్. 593

వ. కావునం 'బుత్రేణ లోకాన్ జయతి' యను వేదవచనంబు నిశ్చయం, బదియునుం గాక 594

* మహారాజా! పాపవర్తనుడై బ్రాహ్మణశాపంచేత నిహతుడైన నీ తండ్రి వేనుడు నిన్ను పుత్రునిగా పొందటంచేత నరకలోకంనుండి తరించాడు. కాబట్టి "పుత్రుని వల్ల తండ్రి సర్వలోకాలనూ జయిస్తాడు" అనే వేద వాక్యం యథార్థ మయింది.

చ. పురుషవరేణ్య! హేమకశిపుండు రమా లలనేశు నిందచే
నరకమునొందఁ గోరియు గుణజ్ఞుఁడు భాగవతుండునైన యా
వర తనయ ప్రభావమున వాసికి నెక్కి విధూత పాపుఁడై
నిరయముఁ బొందఁడయ్యె, నతి నిర్మల కీర్తిఁ దనర్చెఁ గావునన్. 595

* పురుషోత్తమా! హిరణ్యకశిపుడు శ్రీహరిని నిందించి నరకాన్ని పొందటానికి అర్హుడయ్యాడు. కాని సుగుణయుక్తుడూ విష్ణుభక్తుడూ అయిన తన కొడుకు ప్రహ్లాదుని ప్రభావంచేత పాపాలన్నీ తొలగి నరకానికి పోకుండా మిక్కిలి స్వచ్ఛమైన యశస్సుతో విరాజిల్లాడు.

క. అని పలికి వీరవర్యుం, డనఁదగు పృథుచక్రవర్తి నయుతాబ్దంబుల్
దనరఁగ జీవింతువు గా, కని తగ నాశీర్వదించి యభిమత మొప్పన్. 596

వ. వెండియు నిట్లనిరి, దేవా! నీకు సకల లోక భర్తయగు నారాయణునందు నిట్టి భక్తి నొడముటం జేసియు బ్రహ్మణ్య దేవుండు నుత్తమ శ్లోకుండునైన సర్వేశ్వరుని సత్కథాజాలంబు వ్యక్తంబు సేయుచున్న నీవు మాకు నాథుండ వగుటం జేసియు నేము ముకుంద దాసులమైతిమి, భవదీయ ప్రజానుశాసనంబు ప్రజానురాగంబు కారుణ్యమూర్తులైన మహాత్ములకు స్వభావంబులు, గావున నాశ్చర్యంబు గాదు, దైవసంజ్ఞితంబులయిన కర్మంబులచేత వినష్టజ్ఞానులమై పరిభ్రమించు మాదగు తమఃపారంబుఁ గంటి, మే సర్వేశ్వరుండు బ్రాహ్మణజాతి నధిష్ఠించి క్షత్రియులను, క్షత్రియజాతి

This PDF document was edited with Icecream PDF Editor. Upgrade to PRO to remove watermark.

నధిష్ఠించి బ్రాహ్మణులను నీ యుభయంబు నధిష్ఠించి విశ్వంబును భరియించు, నట్టి వివృద్ధ సత్త్వుండు సర్వరూపుండు మహాపురుషుండునైన పృథునకు నీశ్వర బుద్ధింజేసి యేము నమస్కరింతు మను సమయంబున. 597

* ఇలా పలికి సదస్యులందరూ ఓ పృథుచక్రవర్తీ! నీవు చిరకాలం జీవింతువుగాక! అని దీవించి మళ్ళీ ఇలా అన్నారు. రాజా! సర్వేశ్వరుడైన శ్రీహరియందలి భక్తిచే నీవు ఉత్తమశ్లోకుడైన భగవంతుని సత్కథలను కొనియాడుతున్నావు. నీవు మాకు అధీశ్వరుడవు కావడంచేత మేముకూడా హరిభక్తుల మైనాము. ఇలాంటి అనుశాసనం ప్రజానురాగం కల దయామయులైన మహాత్ములకు సహజగుణం కాబట్టి ఇందులో ఆశ్చర్యం ఏమీ లేదు. దైవ సంజ్ఞితాలైన కర్మలచేత జ్ఞానం నశించి చీకటిలో పరిభ్రమిస్తున్న మమ్ములను ఒడ్డుకు చేర్చావు. బ్రాహ్మణజాతిని ఆశ్రయించి క్షత్రియులనూ, క్షత్రియజాతిని ఆశ్రయించి బ్రాహ్మణులనూ - వీరిద్దరినీ, విశ్వాన్నీ భరిస్తున్న సత్త్వగుణ సంపన్నుడవూ, సత్యస్వరూపుడవూ, మహాపురుషుడవూ అయిన నిన్ను ఈశ్వరునిగా భావించి నమస్కరిస్తున్నాము అని పృథుచక్రవర్తికి నమస్కరించారు.

-: పృథు చక్రవర్తి యొద్దకు సనకాదు లరుగుదెంచుట :-

క. వినువీథినుండి మెల్లన, చనుదెంచిరి బాలసూర్య సంకాశ తనుల్
జనవినుత! సిద్ధ వర్యులు, సనకాదులు శేముషీ విచక్షణు లంతన్. 598

వ. ఇట్లు సనుదెంచి 599

* ఆ సమయంలో బాలసూర్యుని వలె ప్రకాశించే దేహాలతో పరిణత బుద్ధులైన సనకసనందనాది మహాసిద్ధులు ఆకాశంనుండి దిగి మెల్లగా అచ్చటికి విచ్చేశారు.

క. అనఘాత్ము లతిథి రూపం, బున రా గృహమేధి ప్రాణములు నుద్గతి చేఁ
దనరిన ఁబ్రత్యుద్గతి వం, దనముల మరలం బ్రతిష్ఠితము లగు ననుచున్. 600

క. వినఁబడు వచన న్యాయం, బున నుద్గతములగు ప్రాణముల ఁగ్రమ్మఱఁ బొం
దను గోరువాఁడునుం బలె, ననుచర ఋత్విక్సదస్యుఁడై పృథుఁ డంతన్. 601

తే. ఇంద్రియేశుఁడు గంధాదికేష్ట గుణము, గూర్చి యుద్గమన క్రియఁ గోరి చేయు
పగిదిఁ బృథుచక్రవర్తి సంభ్రమముతోడ, మహితభక్తిని బ్రత్యుద్గమంబు సేసె. 602

* పూజ్యులు అతిథులుగా అరుదెంచినప్పుడు వారిని చూడగానే గృహస్థు ప్రాణాలు లేచి వస్తాయి. వారికి ఎదురేగి నమస్కరించినప్పుడు తిరిగి యథాస్థానంలోనికి వస్తాయి అని శాస్త్రకారుల వచనం.

ఆ మాట చొప్పున పైకి లేచిన ప్రాణాలను మళ్ళీ పొందగోరిన వానివలె పృథుచక్రవర్తి ఋత్విక్కులతోనూ, సదస్యులతోనూ కూడి లేచి ఎదురు వెళ్ళాడు. ఇంద్రియాధిపతి అయిన జీవుడు గంధం మొదలైన అభీష్టగుణాలకోసం ఉద్గమించినట్లు పృథుచక్రవర్తి అత్యంత భక్తితో ససంభ్రమంగా సనకాదులకు ప్రత్యుద్గమనం చేశాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. ఘనగౌరవమున న మ్మునిఁ, జనచిత్త వశీకృతుండు సభ్యుఁడుఁ బ్రియుఁడున్
వినయానతకంధరుఁడై, జనవరుఁ డా పరమయోగిచంద్రుల నెలమిన్. 603

* మునీంద్రుల మనస్సులను లోగొన్నవాడూ, సభ్యత ఎరిగిన వాడూ అయిన మహారాజు వినయ వినమ్రుడై ఆ పరమయోగీంద్రులకు నమస్కరించి తోడ్కొని వచ్చాడు.

సీ. పూని యర్హాసనాసీనులఁ గావించి కర మర్థి విధివత్ప్రకారమునను
బూజించు తత్పదాంభోరుహక్షాళన సలిలంబు లాత్మమస్తమునఁ దాల్చి
హాటక కలిత సింహాసనాసీనులై విహితాగ్నులను బోలి వెలుఁగుచున్న
శర్వాగ్రజన్ముల సనకాదులను జూచి యతుల శ్రద్ధాసంయమాన్వితుండుఁ

తే. బరమ సంప్రీత మతియునై పలికె రాజు, గోరి 'యో మంగళాయనులార! పూర్వ
భవమునం దెద్ది మంగళప్రద సుకర్మ, మేను జేసితి? మిముఁ జూడ నిపుడు గలిగె'. 604

* వారిని తగిన ఆసనములపై కూర్చుండబెట్టి యథావిధిగా పూజించాడు. వారి పాదపద్మాలను కడిగిన జలాలను తన తలపై చల్లుకున్నాడు. బంగారు గద్దెల మీద ఆసీనులై అగ్నులవలె ప్రకాశిస్తున్న బ్రహ్మమానసపుత్రులను జూచి పృథుచక్రవర్తి పరమసంతోషంతో శ్రద్ధాసక్తులతో ఇలా అన్నాడు. మంగళమూర్తులైన మహాత్ములారా! పూర్వజన్మలో నేను చేసిన పుణ్యవిశేషం వల్ల మిమ్ములను ఇప్పుడు దర్శింప గలిగాను.

వ. అని వెండియు. 605

క. భువి నెవ్వని యెడ విప్రులు, భవుఁడును విష్ణుఁడు దదీయభక్తులును బ్రస
న్న వదను లగుదురు వానికి, భువి దివిని నసాధ్యకర్మములు లే వరయన్. 606

* లోకంలో బ్రాహ్మణులూ, శివుడూ, విష్ణువూ, విష్ణుభక్తులూ ఎవరిని అనుగ్రహిస్తారో వారికి భూలోకంలో కానీ, స్వర్గలోకంలో కానీ సాధింపరాని కార్యాలు ఉండవు.

వ. అని మఱియు ననఘాత్ములార! లోకంబుల నీక్షించుచుం బర్యటనంబు సేయు మిమ్ము సర్వదర్శనుం డయిన యాత్మనుం గనుంగొనంజాలని సర్వదృశ్యంబు చందంబున నీ లోకంబు గనుంగొనంజాలకుండు నట్టి మహాత్ముల రయిన మీ దర్శనంబునం జేసి యేను ధన్యుండనైతి, నదియునుంగాక. 607

* పుణ్యాత్ములారా! సర్వదర్శనుడైన ఆత్మను సర్వదృశ్యం చూడలేనట్లు లోకాలన్నింటినీ చూస్తూ సంచరించే మిమ్ము లోకులు చూడజాలరు. అటువంటి మహానుభావులైన మీ దర్శనం వల్ల నేను కృతార్థుణ్ణి అయినాను.

చ. అరయ ధరిత్రి నెవ్వనిగృహంబు మహార్హజనోపయోగ్య వి
స్ఫురిత తృణాంబు భృత్య గృహభూముల సారెఁదనర్చు నట్టి మం

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

దిరపతి పేద యైన జగతిం గడు ధన్యుఁ డటంద్రు గాన సు
స్థిరమతి మీరు వచ్చుట నశేషశుభంబుల నేను బొందెదన్. 608

* ఎవని గృహంలోని తృణకణాలూ, జలమూ, స్థలమూ, భృత్యవర్గమూ పూజ్యులైన వారి సేవకు ఉపయోగ పడతాయో ఆ గృహస్థు పేదవాడు అయినప్పటికీ పరమ ధన్యుడైన భాగ్యవంతుడే. మీ రాకవల్ల నాకు సర్వశుభాలూ సంప్రాప్తిస్తాయి.

వ. అదియునుం గాక. 609

చ. వరమతులార! యెవ్వని నివాసముఁ దీర్థపదాంతరంగులై
పరఁగినయట్టి భాగవత పాదజలంబులు సోఁక వేని త
త్పురుషుఁడు భూరి సంపదలఁ బొంపిరిపోయిననైన వాని మం
దిర మురగ ప్రకీర్ణ జగతీజముఁ బోలు నటంద్రు కోవిదుల్. 610

* మహాత్ములారా! పరమ పవిత్రులై భగవద్భక్తుల పాదజలం సోకనివాని గృహం ఎంతటి సిరిసంపదలతో తులతూగుతున్నా అదిపాములు చుట్టుకున్న చెట్టువలె భయం కలిగిస్తుంది అని పండితులు చెబుతారు.

వ. అని పలికి వెండియు నిట్లనియె. 611

సీ. పరమ పావనులార! బాల్యంబునందుండి, మానిత శ్రద్ధా సమన్వితులును
గుణనిధుల్ ధైర్యయుక్తులు ముముక్షువులునై, యధిక వ్రతంబుల నాచరింతు
రట్టి పుణ్యులు భవదాగమనంబు స్వా, గతమయ్య! సత్కృపాకలితులార!
యనివారిత వ్యసనార్ణవం బయినట్టి, భూరి దుర్లంఘ్య సంసారమందు

తే. మతి విహీన స్వకీయ కర్మములఁ జేసి, యడరి మగ్నులమై యింద్రియార్థములనె
తివిరి పురుషార్థములు గాఁగఁ దెలియు మాకుఁ, గుశల మున్నదె లోకైక కుశలులార! 612

* ఈ విధంగా పలికి పృథుచక్రవర్తి సనకాదులతో మళ్ళీ ఇట్లా అన్నాడు. పవిత్రచరిత్రులారా! మీరు బాల్యం నుండీ మోక్షాన్ని కాంక్షించి శ్రద్ధతో, పట్టుదలతో గొప్ప వ్రతాలు చేస్తున్న పుణ్యాత్ములు. మీ రాక మాకు శుభప్రదం! మీకు స్వాగతం! కృపానిధులారా! మీరు లోకక్షేమంకరులు, స్వకర్మలవల్ల దుఃఖమయమై దాటరాని సంసార సాగరంలో మునిగిపోయి ఇంద్రియార్థాలనే పురుషార్థాలుగా భావించే మాకు ఈ లోకంలో కుశల మెక్కడిది?

వ. మీర లాత్మారాము లగుటం జేసి మీయందుఁ గుశలాకుశల రూపంబులయిన మతివృత్తులు సంభవింపవు గావునం గుశల ప్రశ్నం బుపపన్నంబు గాదు, కాన నేను గృతవిశ్వాసుండనై సంతప్తులయిన వారలకు సుహృత్తులైన మిమ్ము నాకు నీ సంసారంబునందు నేమిట వేగంబ క్షేమంబు గలుగు నని యడిగెద! నాత్మవంతులకు నాత్మయు నాత్మభావనుండు నయిన యీశ్వరుండు భక్తానుగ్రహంబు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కొఱకు నీ లోకంబుల మీ వంటి సిద్ధరూపంబున వర్తించుచుండు నని పలికిన యతని గంభీరార్థ గౌరవంబులును, శుభకరంబులును, న్యాయ సహితంబులును, మితాక్షరంబులును, శ్రోత్ర ప్రియం బులును నయిన వచనంబులు విని సంప్రీత చేతస్కుండును, మందస్మితుండునై సనత్కుమారుం డిట్లనియె. 613

* మీరు ఆత్మారాములు. అందుచేత మీకు "కుశలం", "అకుశలం" అనేవి సంభవింపవు. కాబట్టి మిమ్మల్ని కుశలప్రశ్న చేయటం సముచితం కాదు. మీరు దుఃఖంలో ఉన్నవారికి మిత్రులు. మిమ్ము విశ్వాస పూర్వకంగా అడుగుతున్నాను. సంసారంలో మునిగి ఉన్న నాకు వేగంగా క్షేమం కలిగే ఉపాయం చెప్పండి. పరమాత్మ, విశ్వాత్మ అయిన భగవంతుడు భక్తులను రక్షించటం కోసం మీ వంటి సిద్ధస్వరూపాలతో ఈ భూమిపై సంచరిస్తుంటాడు అని పృథుచక్రవర్తి అన్నాడు.

తక్కువ అక్షరాలతో, ఎక్కువ అర్థం కలిగి వీనుల విందు చేస్తూ శుభకరాలూ న్యాయసమ్మతాలూ అయిన పృథుచక్రవర్తి మాటలు విని, సంతోషించి చిరునవ్వు నవ్వుతూ సనత్కుమారుడు ఇలా అన్నాడు.

మ. ధరణీశోత్తమ! సర్వభూతహిత చేతస్కుండవై ధర్మ సు
స్థిర భాగ్యోదయశాలివై యెసఁగు నీచే సాధులోకోత్తరో
త్తర సంప్రశ్నము సేయఁగాఁబడె మహాత్మా! సాధులోకైక స
చ్చరితంబున్ దలపోయ నిట్టిద కదా! చర్చింప లోకత్రయిన్. 614

* రాజోత్తమా! నీవు సర్వప్రాణుల హితాన్ని కోరే మనస్సు కల వాడవు. ధర్మమార్గమందు సుస్థిరమైన మహాభాగ్యం కలవాడవు. సాధుజన సమ్మతంగా ప్రశ్నించావు. నీకు తెలిసినప్పటికీ తెలియనట్లు అడిగావు. పుణ్యపురుషా! లోకంలో సత్పురుషుల స్వభావం ఇలాగే ఉంటుంది. కదా!

తే. ధరణి సజ్జన సంగంబు దలఁప నుభయ, సమ్మతంబగు వారలు సలుపు నట్టి
సరస సంభాషణ ప్రశ్న సరణి నిఖిల, జనములకు సుఖకర మగు జనవరేణ్య! 615

* జనవరేణ్యా! సాధుసంగమం ఉభయ సమ్మతమై సకలార్థ సాధనం అవుతుంది. ఎందుకంటే సజ్జనుల సరస సంభాషణములూ, సంప్రశ్నములూ సమస్తజనులకూ మేలు కలిగిస్తాయి.

వ. అని యభినందించి మోక్షసాధనోపదేశ కాముండైన పృథు చక్రవర్తికి వెండియు నిట్లనియె. 616

* ఈ విధంగా అభినందించి మోక్షసాధనమైన ఉపదేశాన్ని కోరిన పృథుచక్రవర్తితో సనత్కుమారుడు మళ్ళీ యిలా అన్నాడు.

సీ. ధరణీశ! మధునిషూదనుఁ డైనయట్టి నారాయణు లలిత పాదారవింద
వరగుణ ధ్యాన ధీపరిణత త్వంబున సకలాత్మ మల విమోచనములైన
రతియును నిత్యవైరాగ్యంబు మొదలుగా లోకోత్తరుఁడవైన నీకుఁ గలవు;
సమ్యగ్విచార శాస్త్రములందు జనులకు సేమంబునకును నిశ్చితము లయిన

This PDF document was edited with Icecream PDF Editor. Upgrade to PRO to remove watermark.

తే. యాత్మవ్యతిరిక్త వస్తువులందు వీత, రాగతఁ దలంప నిర్గుణ బ్రహ్మ మయిన
యాత్మయందుల రతియును ననఁగ నివియ, హేతువులు బుద్ధిఁ జింతింప నిద్ధచరిత!. 617

* రాజేంద్రా! మధుసూదనుడైన మహా విష్ణుని పరమ సుందర పాదారవింద సంస్మరణంలో పరిణతి చెందిన వాడవు. మనస్సులోని మాలిన్యాన్ని కడిగివేసి చిత్తశుద్ధి కలిగించే భగవద్రతీ, వైరాగ్యమూ నీకు ముందే ఉన్నాయి. నీ చరిత్ర లోకోత్తరమైనది. ఆత్మ కంటే వేరయిన దేహాదులపై విరక్తీ, నిర్గుణ బ్రహ్మమైన ఆత్మయందు అనురక్తీ జనులకు క్షేమం కలిగిస్తాయని చక్కగా చర్చించి శాస్త్రాలు నిర్ణయించాయి.

వ. కావున శ్రద్ధయు భగవద్ధర్మ చర్యయుఁ దద్విశేష జిజ్ఞాసయు నాధ్యాత్మిక యోగ నిష్ఠయు యోగేశ్వరోపాస్తియుఁ బుణ్యోపాశ్రయుండును, బుణ్యశ్రవణుండునునైన నారాయణ కథాలాపంబులు నర్థేంద్రియారాములైన వారలతోడి సంగతియందు విరక్తియు వారల కభిమతంబులైన యర్థకామంబులందు ననాకాంక్షయు, సర్వేశ్వరుని గుణకీర్త నామృతపానంబు దక్క నితర పదార్థంబులందు వైరాగ్యంబు నొంది యాత్మారామత గలిగి విజనస్థలంబులందుల రుచి గలుగుటయు, నహింసయు, శమాది ప్రధాన వృత్తియు నాత్మ హితానుసంధానంబును భగవత్కథానుస్మరణంబును నకామ్యంబు లయిన యమ నియమంబులును, నితర భక్తిమార్గాగర్హణంబును, యోగక్షేమార్థ క్రియారాహిత్యంబును, శీతోష్ణాది ద్వంద్వ సహిష్ణుతయు, భాగవత కర్ణాలంకార భూతంబులగు భగవద్గుణాభిధానంబులు నను వీనిచేత విజృంభమాణంబయిన భక్తి యోగంబునం జేసి యనాత్మయందు నసంగంబును, గార్యకారణరూపంబుగ నిర్గుణ బ్రహ్మము నందు రతియును, నెప్పుడు గలుగు నప్పుడ సదాచార్యానుగ్రహ వంతుండయిన పురుషుండు బ్రహ్మనిష్ఠులతోడఁ జెలిమిసేయుచు నీషణత్రయంబు వర్జించి ప్రకృతిం జేరక జ్ఞానవైరాగ్య వేగంబునం జేసి. 618

* మహారాజా! శ్రద్ధ, భాగవత ధర్మాలను ఆచరించడం, ఆ యా ధర్మవిశేషాలందు జిజ్ఞాస; ఆధ్యాత్మిక యోగనిష్ఠ, యోగీశ్వరులను ఉపాసించడం, నిరంతరం శ్రీహరి పుణ్యకథలను ఆలకించడం, అర్థ లుబ్ధులూ ఇంద్రియలోలురూ అయినవారికి దూరంగా ఉండడం, వారికి అభిమతాలైన అర్థకామాల మీద ఆసక్తి లేకుండడం, హరిగుణామృత రసాస్వాదనం తప్ప ఇతర వస్తువులందు విరక్తి, ఆత్మారామస్థితి, ఏకాంత వాసమందు అభిరుచి, అహింస, ఇంద్రియ నిగ్రహం, ఆత్మ హితానుసంధానం, సంతత భగవత్కథాచింతనం, యమనియమాలు, ఇతర భక్తి మార్గాలను నిందింపకుండా ఉండడం, తన యోగక్షేమాలకోసం ఎటువంటి కార్యాలూ చేయకుండడం, శీతోష్ణాది ద్వంద్వాలను సహించడం, హరిభక్తుల చెవులకు అలంకారాలైన భగవంతుని సుగుణాలను అభివర్ణించడం - వీనివల్ల భక్తియోగం పెంపొందుతుంది. అటువంటి భక్తి యోగం వల్ల దేహాదుల మీద విరక్తీ, నిర్గుణ పరబ్రహ్మం మీద అనురక్తీ కలుగుతాయి. అవి కలిగిననాడు వెను వెంటనే ఉత్తములైన ఆచార్యుల అనుగ్రహానికి పాత్రుడౌతాడు. అటువంటి పురుషుడు బ్రహ్మనిష్ఠులైన మహాత్ములతో స్నేహం చేసి దారేషణ, ధనేషణ, పుత్రేషణ - అనే ఈషణత్రయాన్ని పరిత్యజిస్తాడు. సంసార బంధాలనుండి విడివడతాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సీ. అనఘ! సాక్షాత్కార మగు భక్తి యోగాగ్నిఁ గడఁగి జీవాధారకమును బంచ
భూతాత్మకంబునై పొలుచు హృద్గ్రంథిని బూని స్వకారణభూత మయిన
యరణి దహించు హుతాశను కైవడి నిర్దహించిన నిట్లు నెఱపి దగ్ధ
చిత్తుఁడై ముక్తనిశ్శేషాత్మ గుణుఁడు సద్ధర్ముఁడు నైన యతండు మిగుల

తే. నర్థి బాహ్యంబు లయిన ఘటాదికములు, నాంతరములైన సౌఖ్యదుఃఖాదికములు
నను విభేదము లాత్మ భేదనము లగుట, న య్యుపాధి వినాశంబు నందఁ గలఁడు 619

* రాజా! ఈ విధంగా అతడు జ్ఞానవైరాగ్యాల వల్ల సాక్షాత్కరించిన భక్తియోగ మనే అగ్నితో పంచ భూతాత్మకమైన అహంకారాన్ని, తన పుట్టుకకు కారణమైన అరణిని అగ్ని దహించినట్లు దహిస్తాడు. ఈ విధంగా హృదయగ్రంథిని దహించడం వల్ల ఉపాధి గుణములైన కర్తృత్వ భోక్తృత్వముల నుండి విముక్తుడై బాహ్యాలైన ఘటాదికాలకూ, అంతరాలైన సుఖదుఃఖాదికాలకూ అతీతు డవుతాడు.

వ. అది యెట్లనిన. 620

చ. పురుషుఁడు నిద్రవోఁ గలలఁ బొందిన యాత్మ సుఖైక హేతువై
పరఁగిన రాజభృత్యజన భావగుణంబులు సంప్రబోధమం
దరయఁగ మిథ్య యైనగతి నాంతర బాహ్యగుణ ప్రభేదముల్
పరువడిఁ గానకుండు జనపాలన శీలన! నిత్యఖేలనా! 621

* ప్రజలను పరిపాలించటంలో నేర్పరివైన మహారాజా! విను. మానవుడు నిద్రపోతాడు. ఆ నిద్రలో కలగంటాడు. ఆ కలలో తాను రాజై రాజ్యాలు ఏలినట్లూ, సిరిసంపదలతో తులతూగినట్లూ, ఏవేవో ఆనందాలు అనుభవిస్తాడు. కల కరిగిపోయి మేలుకోగానే అవన్నీ అసత్యాలు అని తెలుసుకుంటాడు. అదే విధంగా లింగదేహం నశించి ఉపాధి రహితుడైన పురుషునికి బాహ్యవిషయాలైన శబ్దస్పర్శాదులూ, అంతర్విషయాలైన శోకమోహాదులూ ఏవీ అనుభూతాలు కావు.

వ. మఱియును ద్రష్టయైన యాత్మయు దృశ్యంబయిన యింద్రియార్థంబు నను వీనికి నహంకారంబు సంబంధ హేతు వగుటం జేసి యది యంతఃకరణంబునం గలుగుచుండు జాగ్రత్స్వప్నంబులయం దీ భేదంబు గనుంగొను చుండు, నిట్టి యంతఃకరణంబు లేనిది యగు సుషుప్తికాలంబునం బురుషుండు జలదర్పణాది నిమిత్తాభావం బగునప్పుడు బింబప్రతిబింబ భేదంబు గనుంగొనని చందంబున దృశ్యభేదంబు గనుంగొనకుండుఁ, గావున నంతఃకరణ విలయంబు నొందిన బాహ్యాంతర భేదంబు కనకుండుట నిశ్చయం బని వెండియు నిట్లనియె. 622

* ఉపాధి అయిన అంతఃకరణం ఉన్నప్పుడు ద్రష్ట అయిన ఆత్మకూ, దృశ్యమైన ఇంద్రియార్థానికీ అహంకారం సంబంధ హేతు వవుతుంది. అందువల్ల ఉపాధితో కూడిన జీవుడు మేలుకొన్నప్పుడూ కలగన్నప్పుడూ సుఖదుఃఖాలను అనుభవిస్తాడు. అంతఃకరణం లేని సుషుప్తిలో (గాఢ నిద్రలో) పురుషుడు - జల దర్పణాది నిమిత్తాలు లేనప్పుడు బింబ ప్రతిబింబ భేదాన్ని చూడలేనట్లే - దృశ్యభేదాలను దర్శింపలేడు. అందువల్ల అంతఃకరణం నశించినప్పుడు బాహ్యాభ్యంతర భేదాలు గోచరింపవు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సీ. భువి విషయా కృష్ట భూతంబు లయిన యింద్రియముల చేతను దివిరి మనము
దగ విషయాస క్తిఁ దగిలి యాంతరమైన మహిత విచార సామర్థ్యమెల్ల
శరకుశాది స్తంబజాలంబు హ్రదతోయములు గ్రోలుగతిఁ గ్రమంబున హరించు
నీ రీతి నంతర్విచార సామర్థ్యంబు నపహృతం బయినఁ బూర్వాపరాను

తే. మేయ సంధానురూప సంస్మృతి నశించు, నది నశించిన విజ్ఞాన మంతఁ దొలఁగు,
నట్టి విజ్ఞాన నాశంబు నార్యజనులు, స్వాత్మ కది సకలాపహ్నవం బటంద్రు, 623

* విషయ చింతాపరాయణులైన వ్యక్తుల మనస్సు ఇంద్రియాల ప్రభావం వల్ల విషయాలలోనే ఆసక్త మవుతుంది. ఒడ్డున పుట్టిన రెల్లు, దర్భ మొదలయిన దుబ్బులు తమ వ్రేళ్లతో మడుగులోని నీటిని హరించి వేసినట్లు అటువంటి మనస్సు బుద్ధియొక్క విచారశక్తిని క్రమంగా హరిస్తుంది. అంతర్విచార సామర్థ్యం అపహరింప బడినట్లయితే పూర్వాపరాలను సంధానం చేసే స్మృతి చెడుతుంది. స్మృతి నశిస్తే విజ్ఞానం నశిస్తుంది. అటువంటి విజ్ఞాన నాశనాన్నే పెద్దలు "ఆత్మనాశనం" అని అంటారు.

వ. అదియునుం గాక "ఆత్మనస్తు కామాయ సర్వం ప్రియం భవతి"యను వేదవచనంబునం జేసి విషయంబులకుం బ్రియతమత్వంబై యాత్మోపాధికంబు నొంది యాత్మాపహ్నవంబునం బాటిల్లు స్వార్థనాశం బెద్ది గలుగు దాని కంటె లోకంబున నధికంబైన స్వార్థనాశంబు లే, దది యెట్లనిన సర్వార్థ నాశంబునకు స్థైర్యంబు నొందించునట్టి యర్థకామాభిధ్యానంబునం దద్ధేతుకంబైన స్వార్థనాశంబునం బరోక్షాపరోక్షరూపజ్ఞానంబు నశించుం గావున నాత్మాపహ్నవంబునకంటె నధికతరంబైన సర్వార్థ నాశంబు లేదని వెండియు నిట్లనియె. 624

* "ఆత్మను ప్రేమించిన వానికి జగత్తులోని సమస్తమూ ప్రియమె అవుతుంది,"అని వేదం చెపుతున్నది. విషయ వాంఛలపై ప్రీతి ఆత్మజ్ఞానాన్ని మరుగుపరుస్తుంది. ఆత్మజ్ఞానం అపహ్నవ మైనందువల్ల కలిగే స్వార్థనాశాన్ని మించిన స్వార్థనాశం మరొక్కటి లేదు. సర్వనాశనాన్ని భరించటానికి కావలసిన స్థైర్యం అర్థకామాలను ధ్యానించుటవల్ల కలుగుతుంది. ఇందువల్ల పురుషుడు పరోక్షాపరోక్షానుభూతులనుండి భ్రష్టుడై నశిస్తాడు. కావున ఆత్మజ్ఞానం మరుగుపడటం కంటె మించిన సర్వనాశం వేరొకటి లేదు.

సీ. అనఘ! యీ సంసార మతిశయంబునఁ దరియింపంగ మది నిశ్చయించువాఁడు
గై కొని ధర్మార్థకామమోక్షములకు నతి విఘాతుక మెద్ది యట్టి దాని
వలన సంగము సేయ వలవ; దా ధర్మాదులందుఁ ద్రివర్గంబు నంతకోగ్ర
భయయుతం బగుటను బరమమోక్షంబె ముఖ్యార్థమై విలసిల్లునంద్రు బుధులు,

తే. భువి గుణవ్యతికరమునఁ బుట్టి నట్టి, యబ్జజాతాదులకు నస్మదాదులకును
గాల విధ్వంసితాఖిల క్రమము గల్గుఁ, గలుగ దెన్నఁడు సేమంబు గాన వినుము. 625

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* పుణ్యమూర్తివైన పృథుచక్రవర్తీ! సంసార సముద్రాన్ని జాగ్రత్తగా దాటగోరేవాడు ధర్మార్థ కామమోక్షాలను నిర్మూలనం చేసే ఎటువంటి దుస్సంగమునూ చేయకూడదు. ధర్మార్థకామమోక్షాలలో ధర్మార్థకామాలు మూడున్నూ అనిత్యాలైనందువల్ల యమభయంతో కూడి ఉంటాయి. "మోక్షం ఒక్కటే పరమ పురుషార్థం" అని పండితులు చెపుతారు. గుణ సంబంధం వల్ల సంభవించిన బ్రహ్మాదులకునూ, మాబోటి వారికినీ కరాళకాలప్రభావం చేత ఎప్పటికైనా వినాశమేకాని క్షేమం అనేది ఎన్నడూ కలుగదు.

వ. మోక్షంబె పరమ పురుషార్థం బని చెప్పి వెండియు నిట్లనియె. నరేంద్రా! దేహేంద్రియ ప్రాణ బుద్ధ్యహంకార పరివృతంబు లయిన యీ స్థావర జంగమంబుల హృదయంబులందు వ్యాపకుండుఁ బ్రత్యక్షభూతుండుఁ బ్రత్యగ్రూపుండు భగవంతుండు నయిన యీశ్వరుం డంతర్యామిరూపంబునం బ్రకాశించుచుండు, నిది నారాయణుని సద్రూపంబుగాఁ దెలియు మని వెండియు నిట్లనియె. 626

* కాబట్టి మోక్షమే పరమ పురుషార్థం అని చెప్పి మళ్ళీ ఇలా అన్నాడు. సనత్కుమారుడు మహారాజుతో రాజేంద్రా! దేహం, ఇంద్రియాలు, ప్రాణం, బుద్ధి, అహంకారం అనే వానిచేత ఆవృతాలయిన స్థావర జంగమాల హృదయాలలో సర్వవ్యాపీ, సాక్షిభూతుడూ, ప్రత్యగ్రూపుడూ అయిన భగవంతుడు అంతర్యామియై ప్రకాశిస్తుంటాడు. అటువంటి నారాయణుని స్వరూపాన్ని చక్కగా తెలుసుకో!

ఉ. భూవర! యే మహాపురుష భూషణు నందుల నీ సమస్త వి
శ్వావళి లీనమై సదసదాత్మక భావము నొంది భూరి మా
యా విభవంబులం దగి సమగ్ర వివేక నిరోధి స్రగ్ఘనా
శీవిషబుద్ధి దోఁచుచు విశేషగతిన్ వెలుఁగొందు నెప్పుడున్. 627

* రాజేంద్రా! ఈ సమస్త విశ్వమూ పరమేశ్వరునియందు లీనాలీనభావంతో, మాయాప్రభావంతో, వివేకాన్ని నిరోధించే సర్పరజ్జు భ్రాంతితో విశేషంగా ప్రకాశిస్తూ ఉంటుంది.

చ. సుమహిత నిత్యముక్త పరిశుద్ధ విబుద్ధ సుతత్త్వుఁడై యురు
క్రముఁ డభిభూత సత్త్రకృతి కర్మకళంకుఁడు నైనయట్టి యు
త్తమచరితుం గృపాకరు నుదాత్తగుణోన్నతు నీశ్వరేశుఁ జి
త్తమునఁ దలంపుమయ్య! జనతా పరిరక్షణ! దుష్ట శిక్షణా! 628

* అటువంటి నిత్యముక్తుడూ, సత్యస్వరూపుడూ, విశుద్ధసత్త్వుడూ, ఉరుక్రముడూ, ప్రాకృతకర్మకళంక భంజనుడూ, కృపారంజనుడూ, ఉత్తమచరితుడూ, ఉదాత్తగుణోన్నతుడూ అయిన పరమేశ్వరుణ్ణి దుష్టజన శిక్షణుడవూ శిష్ట జనరక్షణుడవూ అయిన రాజా! నీవు నీ మనస్సులో స్మరించు.

సీ. వసుమతీనాథ! యెవ్వని పాదపద్మ పలాశ విలాస సల్లలిత భక్తి
సంస్మరణంబుచే సజ్జన ప్రకరంబు ఘనకర్మ సంచయ గ్రథితమగు న

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

హంకార మను హృదయగ్రంథిఁ జెఱుతురు; వివరింప నిట్లు నిర్విషయమతులు
మహి నిరుద్దేంద్రియ మార్గులు నైనట్టి యతులకుఁ జేరంగ నలవి గాని

తే. యట్టి పరమేశుఁ గేశవు నాదిపురుషు, వాసుదేవుని భువనపావన చరిత్రు
నర్థి శరణంబుగాఁ దత్పదాంబుజములు, భక్తి సేవింపు గుణసాంద్ర! పార్థివేంద్ర! 629

* మహారాజా! ఆ మహానుభావుని పాదపద్మాలను భక్తితో సంస్మరించి సజ్జనులైనవారు కర్మవాసనామయమైన అహంకార మనే హృదయ గ్రంథిని నిర్మూలిస్తారు. ఇటువంటి కార్యం ఇంద్రియాలను నిగ్రహించిన వారూ, విషయాసక్తులు కానివారూ అయిన యతులకు కూడా సాధ్యం కాదు. సుగుణసాంద్రుడవైన నరేంద్రా! భక్తిమాత్రసాధ్యుడూ, భువన పావన చరిత్రుడూ, ఆదిపురుషుడూ, దేవాదిదేవుడూ అయిన వాసుదేవుని శరణుజొచ్చి ఆ పరమేశ్వరుని చరణపద్మాలను భక్తితో సేవించు.

మ. అరిషడ్వర్గ మహోర్మినక్ర నికర వ్యాకీర్ణ సంసార సా
గర మబ్జోదర కీర్తనా తరణి సాంగత్యంబునం బాసి తా
మరుదారంగ నఘాపహాప్రకట యోగాది క్రియాయు క్తిచేఁ
దరియింపన్ మదిఁ గోరువారలకు దుర్దాంతం బగుం గావునన్. 630

* అరిషడ్వర్గం అనే మహోగ్రతరంగాలతోనూ, పెద్దపెద్ద మొసళ్ళతోనూ నిండిన సంసార సముద్రాన్ని పరమేశ్వర సంకీర్తనం అనే నావలేకుండా దాటటం సాధ్యం కాదు. అత్యంత కష్టసాధ్యాలైన హఠయోగాదులవల్ల ఈ మహాసాగరాన్ని తరించటం అసంభవం.

మ. ధరణీశోత్తమ! నీవు కేవలసముద్యద్భక్తి ధీయుక్తిమై
వరగోవింద పదారవింద యుగభాస్వన్నావ సంధించి దు
స్తర భూరివ్యసనాకరోల్లసిత దుర్దాంతోగ్ర గంభీర సం
సరణాంభోధిఁ దరింపవయ్య పరమోత్సాహంబు దీపింపఁగన్. 631

* రాజోత్తమా! నీవు కేవలం అచంచలమైన భక్తియుక్తితో గోవింద పదారవింద వందనం అనే అందమైన నావను ఆశ్రయించు. దాని సాయంతో దుస్తరమూ, దురంతమూ, దుఃఖమయమూ, కఠోరమూ, గంభీరమూ అయిన ఈ సంసార సముద్రాన్ని పరమసంతోషంతో తరించు.

క. అని యీ గతిఁ బంకరుహా, సనసుతుఁడును బ్రహ్మబోధశాలియు నగు నా
ఘన యోగివల్లభునిచే, తను దెలియఁగఁ బడిన బ్రహ్మతత్త్వం డగుచున్. 632

* అని ఈ విధంగా బ్రహ్మపుత్రుడునూ, బ్రహ్మవిదుడునూ పరమ యోగీంద్రుడునూ అయిన సనత్కుమారుడు పృథుచక్రవర్తికి బ్రహ్మ తత్త్వాన్ని చక్కగా బోధించాడు.

క. జనపతి మునిఁ బొగడి ముదం, బున నిట్లనుఁ బూర్వజన్మమున నే దీనా
వనుఁడైన యీశ్వరుని చే, తను నిక్క మనుగ్రహింపఁ దగితి మునీంద్రా! 633

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* అప్పుడు పృథుచక్రవర్తి సనత్కుమారుని కొనియాడుతూ సంతోషంతో ఇలా అన్నాడు. మునీంద్రా! పూర్వజన్మంలో దీనరక్షకుడైన భగవంతుని అనుగ్రహం నా మీద బాగా ప్రసరించి ఉంటుంది.

క. వినుఁ డట్టి యనుగ్రహ సా, ధనమునకై మీర లిపుడు దగ నిచ్చటికిం
జనుదెంచితిరి దయాళురు, ననఘులు భాగవతవరులు నగు నుత్తములున్. 634

* ఆ అనుగ్రహాన్ని సార్థకం చేయటంకోసం మీరు ఇచ్చటకు విచ్చేశారు. మీరు దయామయులు. పాపరహితులు. మునిసత్తములు. పరమ భాగవతోత్తములు.

సీ. నిరతంబు నాయందు నిష్పాదితములగు దేహసమేత మదీయరాజ్య
సర్వసంపదలును సద్విజ దత్తముల్ గావునఁ బ్రాణకాంతా విభూతి
మందిర సుత రాజ్య మహి బల కోశ పరిచ్ఛదంబుల నెల్ల ధృతిఁ దలంప
రాజుకు భృత్యుండు రాజకీయములగు తాంబూలముఖ పదార్థములఁ జేసి

తే. రమణ సంతర్పణోపచారములు నడపు, గతిని వారల కవి నివేదితము లయ్యెఁ!
గాన మీ కుపచార మేగతి నొనర్తు, నతులగుణసాంద్ర! యోగికులాబ్ధి చంద్ర! 635

* అటువంటి మీరు బ్రహ్మజ్ఞానాన్ని ప్రబోధించారు. ఇందుకు మీకు దక్షిణగా నేను ఏ మీయగలను? నా దేహమూ, నా రాజ్యమూ, నా సర్వసంపదలూ ఉత్తమ బ్రాహ్మణులు నాకు అనుగ్రహించినవే. అటువంటి నా ప్రాణాలూ, సిరిసంపదలూ, గృహాలూ, సుతులూ, రాజ్యాలూ, భూములూ, సైన్యాలూ, ధనాగారాలూ, సమస్త పదార్థాలూ, సేవకుడు రాజుకు తాంబూలాదులు సమర్పించి సేవించిన విధంగా నేను బ్రాహ్మణోత్తములకే అర్పించి వేశాను. కాబట్టి సద్గుణసాంద్రులూ, సంయమి చంద్రులూ అయిన మీకు నేను ఇప్పుడు ఏమి సమర్పించుకోగలను?

వ. అది యెట్లు బ్రాహ్మణాధీనం బంటిరేని సేనాధిపత్య రాజ్యదండనేతృత్వ సర్వలోకాధిపత్యంబులు వేదశాస్త్రవేది యైన బ్రాహ్మణునక కాని యితరులకు యోగ్యంబులు గావు! కావున బ్రాహ్మణులకు భోజన వసనదానంబులు స్వకీయంబులై యుండు, క్షత్రియాదులకు బ్రాహ్మణానుగ్రహంబున నన్న మాత్రంబు దక్కం దక్కిన వస్తుస్వాతంత్ర్యంబు లేదు, గావున మీకు గురుదక్షిణ యేమి సమర్పించు వాఁడ? నదియునుం గాక స్వాతంత్ర్యంబు గలిగిన నిట్టి యధ్యాత్మ విచారులు వేదాంతవేదులు నై భగవద్భక్తి నుపదేశించెడు, మీ వంటి పుణ్యాత్ములకుం బరిహాసాస్పదుండు దక్కఁ దక్కినవా డెవ్వం డంజలి మాత్రంబు దక్కఁ దక్కిన ప్రత్యుపకారంబు సేయం దలంచు? నది గావున దయాళువులైన మీరలు స్వకృతోపచారంబులం జేసి సంతుష్టాంతరంగు లగుదురు గా కని పలుకుచున్న యాదిరా జయిన పృథుచక్రవర్తి చేతం బూజితులై యాత్మ యోగనిష్ఠులైన సనకాదు లతని స్వభావంబుం బ్రశంసించుచు సమస్త జనంబులుఁ జూచుచుండ నాకాశ గమనంబునం జని రయ్యవసరంబున. 636

* సేనాపతిత్వమూ, రాజ్యాధికారమూ, దండనాయకత్వమూ, సర్వలోకాధిపత్యమూ, వేదశాస్త్రవేత్త లయిన బ్రాహ్మణులకే తప్ప ఇతరులకు గ్రాహ్యాలు కావు. అన్న వస్త్రదానాలు బ్రాహ్మణుల స్వకీయాలు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

బ్రాహ్మణుడు తన అన్నమే తాను భుజిస్తాడు. తన వస్త్రమే తాను ధరిస్తాడు. తన సొమ్మే తాను దానం చేస్తాడు. క్షత్రియాదులు బ్రాహ్మణుల అనుగ్రహం చేతనే అన్నపానీయాలు అనుభవిస్తున్నారు. అంతేకాని తక్కిన వస్తువులమీద వారికి స్వాతంత్ర్యం లేదు. అందుచే అస్వతంత్రుడనైన నేను మీకు గురుదక్షిణగా ఏమి సమర్పించుకోగలను? మీరు వేదాంతవేత్తలు, అధ్యాత్మ తత్త్వవిదులు. సర్వస్వతంత్రులు. నాకు భగవద్భక్తిని ఉపదేశించారు. మీ వంటిపుణ్యాత్ములకు భక్తితో చేతులు మోడ్చి నమస్కరించటం తప్ప మరేమీ చేయలేను. మీకు ఏదయినా ప్రత్యుపకారానికి పూనుకోటం నవ్వుల పాలు కావటమే కాబట్టి దయామయులైన మీరు మీ ఉపకారానికి బదులు నా నమస్కారం అందుకొని ఆనందం పొందుదురు గాక! అని చక్రవర్తి విన్నవించి వారిని సన్నుతించాడు. దివ్యజ్ఞానమహనీయులైన సనకాది మునీంద్రులు ఆయన పూజలు అందుకొని ఆయన స్వభావాన్ని ప్రశంసిస్తూ, ప్రజలందరూ చూస్తుండగా ఆకాశగమనంతో వెళ్లిపోయారు.

-: పృథు చక్రవర్తి జ్ఞాన వైరాగ్య వంతుండై ముక్తినొందుట :-

ఆ. విను మహాత్మ, ముఖ్యుఁడన నొప్పు వైన్యుఁ డే, కాగ్రచిత్తుఁ డగుచు నాత్మనిష్ఠుఁ
డైనయట్టి తను నవాప్త కామునిఁ గాఁగ, బుద్ధిలోనఁ దలఁచె భూవరుండు. 637

* విదురా! విను. మహాత్ములలో ముఖ్యు డనదగిన పృథుచక్రవర్తి అధ్యాత్మ శిక్షచేత ఏకాగ్రత పొందాడు. ఆ ఏకాగ్రత వలన ఆత్మ నిష్ఠుడయ్యాడు. తనను అవాప్తకామునిగా భావించుకున్నాడు.

వ. అంత. 638

సీ. కర్మంబులను యథాకాల దేశోచిత బలవిత్తములు గాఁగఁ బరఁగు ధర్మ
ములను బ్రహ్మార్పణ బుద్ధిని జేసి కర్మాసక్తుఁ డగుచు సమాహితుండు
ప్రకృతికంటెను దన్నుఁ బరమైన యాత్మను గర్మసంచయ సాక్షిగాఁగ బుద్ధి
నర్థిఁ దలంచుచు నాచరించుచు నట్ల మెఱసి సామ్రాజ్యలక్ష్మీ సమేత

తే. మందిరోద్యాన వనభూములందు రాజ్య, గరిమ వర్తింపఁగా నహంకార రహితుఁ
డగుచుఁ దన చిత్తమున నింద్రియార్థములను, దగులకయ యుండె సన్మహోదారుఁ డగుచు.639

* అనంతరం దేశ కాల బల విత్తములకు తగినట్లు బ్రహ్మార్పణ బుద్ధితో సత్కర్మములనూ ధర్మములనూ ఆచరించాడు. ఫలాన్ని బ్రహ్మార్పణం చేసి కర్మలందు అనాసక్తు డయ్యాడు. ప్రకృతికంటె పరమైన తనను కర్మసాక్షిగా భావించి కర్మలను ఆచరించాడు. సామ్రాజ్య లక్ష్మీ సమేతుడై సుందర మందిరోద్యాన భూములలో తిరుగుతూ ఉన్నప్పటికీ అహంకార రహితుడై తన చిత్తం ఇంద్రియార్థాలలో చిక్కుకొనకుండా సూర్యునిలాగా ప్రవర్తించాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. ఇట్లధ్యాత్మయోగనిష్ఠుండై కర్మంబుల నాచరించుచు నర్చి యను భార్యయందు విజితాశ్వుండు, ధూమ్రకేశుండు, హర్యశ్వుండు, ద్రవిణుండు, వృకుండు నను నాత్మసములైన పుత్త్రుల నేవురం గనియె నంత. 640

* ఈ విధంగా పృథుచక్రవర్తి అధ్యాత్మయోగ పరాయణుడై ఆ యా కర్మలను ఆచరిస్తూ భార్యయైన అర్చిమహాదేవి వల్ల తనతో సమానులయిన విజితాశ్వుడు, ధూమ్రకేశుడు, హర్యశ్వుడు, ద్రవిణుడు, వృకుడు అనే ఐదుగురు పుత్రులను పొందాడు.

క. జనవినుత! భూమివలనను, ధనముల మర్యాదఁ గొనుచు దాననిమిత్తం
బునఁ గ్రమ్మఱఁ దా నిచ్చుచు, దిననాయకుఁ బోలి వసుమతీపతి యొప్పెన్. 641

* సూర్యుడు భూమినుంచి నీటిని గ్రహించి అవసర మైనప్పుడు వర్షించు విధంగా పృథుచక్రవర్తి ప్రజలనుండి పన్నులు గ్రహిస్తూ, అవసర మైనప్పుడు తిరిగి ప్రజలకే దానరూపంలో పంచి ఇచ్చేవాడు.

వ. అతండు మఱియు నగ్ని చందంబునం దేజోదుర్ధర్షుండును. మహేంద్రుని పగిది దుర్జయుండును, ధరణి కరణి సతతక్షమా యుక్తుండును, స్వర్గంబునుం బోలె నభీష్టదుండును, బర్జన్యుని భాతిఁ గామిత ప్రవర్షణుండును, సముద్రు రీతి గాంభీర్య యుక్తుండును, మేరువు పోలికి సత్త్వవంతుండును, ధర్మరాజు కైవడి ననుశాసకుండును, మహేంద్రుని విధంబున నైశ్వర్య వంతుండును, గుబేరుని మాడ్కి ధనవంతుండును, వరుణుని సరణి గుప్తార్థుండును, సర్వాత్మకుండగు వాయువు చెలువున బలౌజస్తేజోయుక్తుండును, రుద్రుని పగిది నసహ్యతేజుండును, గందర్పుని యనువున సౌందర్య వంతుండును, మృగరాజు నోజ నధిక శౌర్యోపేతుండును, మనువు ననువున వాత్సల్య యుక్తుండును, నజుని చందంబునం బ్రభుత్వ సమేతుండును, బృహస్పతి గరిమ బ్రహ్మవాదియు, సర్వేశ్వరుని జాడ జితేంద్రియుండునునై విష్వక్సేనానువర్తనులైన గోగురు విప్రజనంబులందు భక్తి గలిగి లజ్జా వినయశీలంబులందును, బరోపకారంబు నందును నిరుపముండై యివ్విధంబున సర్వలోక పాలక పృథగ్విధ గుణంబుల నన్నింటినిం దానొక్కరుండు ధరియించి. 642

* ఆ పృథుచక్రవర్తి అగ్నివలె చెనకరాని తేజస్సు కలవాడు. ఇంద్రునివలె జయింపరానివాడు. భూమివలె ఓర్పు కలవాడు. స్వర్గం వలె ప్రజల కోర్కెలను తీర్చేవాడు. మేఘునివలె వాంఛితాలను వర్షిస్తాడు. సముద్రం వలె గంభీరుడు. మేరుపర్వతం వలె ధీరుడు. యముని వలె శాసించేవాడు. కుబేరునివలె ధనవంతుడు. వరుణునివలె గుప్తార్థుడు, సర్వాంతర్యామి అయిన వాయువువలె బలము, ఓజస్సు, తేజస్సు కలవాడు. రుద్రునివలె సహింపరాని ప్రతాపం కలవాడు. మన్మథుని వలె సుందరుడు. సింహం వలె శౌర్యవంతుడు. మనువు వలె వాత్సల్యం కలవాడు. బ్రహ్మవలె ప్రాభవం కలవాడు. బృహస్పతి వలె బ్రహ్మవాది. శ్రీహరివలె జితేంద్రియుడు. విష్ణుభక్తులైన గోవులందు, గురువులందు, బ్రాహ్మణులయందు భక్తి గలవాడు. లజ్జాశీలుడు. వినయ వినమ్రుడు. మంచి నడవడి గలవాడు. పరోపకార పరాయణుడు. ఈ విధంగా సకల లోకపాలకుల సుగుణాల నన్నింటినీ పృథుచక్రవర్తి తనవశం చేసుకున్నాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. అనఘాత్మక! లోకత్రయ, మున సజ్జన కర్ణరంధ్రముల వినఁబడు నా
వినుత యశోమహనీయుఁడు, జనవినుతుం డైన రామచంద్రుని మాడ్కిన్. 643

* ముజ్జగాలలోని సజ్జనులకూ వీనులవిందు చేసే విశాల యశోవిరాజితుడైన ఆ రాజచంద్రుడు జనులు తన విజయగాథలను గానం చేస్తుండగా రామచంద్రునివలె ప్రకాశించాడు.

చ. సరస వచోఽర్థ సత్పురుష సంఘ సమంచిత గీయమాన సు
స్థిర వరకీర్తి పూరము సుధీజన కర్ణములందు నించి తా
నిరుపమ సౌమ్య భాషణ మనీషల చేతఁ బ్రజానురక్తుఁడై
ధరణిని రాజనామమునఁ దాఁదగు రెండవ చంద్రుఁడో యనన్. 644

* ఆ రాజేంద్రుడు రసవంతాలై రమణీయార్థాలైన వాక్కులు కలిగిన సత్పురుషులు చక్కగా గానంచేసే తన కీర్తిలహరులు విద్వాంసుల వీనులకు విందుచేయగా తన మృదుమధుర వాక్కుల చేతనూ, బుద్ధి వైభవం చేతనూ ప్రజలకు అనురాగ పాత్రుడై రెండవ చంద్రుడేమో అన్నట్లు "రాజ" శబ్దాన్ని సార్థకం చేసుకున్నాడు.

వ. మఱియు న మ్మహాత్ముండు విజ్ఞానియు, వర్ధితాశేష స్వానుసర్గుండును, ప్రజాపాలకుండును. స్థావర జంగమ వృత్తి దాయకుండును, సత్పురుష ధర్మవర్తనుండును, నిష్పాది తేశ్వరాదేశుండును నైన పృథుం డొక్కనాఁడు దన వార్ధకంబు వీక్షించి నిజాత్మజ నాత్మజుల యందు నిలిపి ప్రజలు చింతాతు రచిత్తు లగుచుండ నిజ భార్యాసమేతుండై యప్రతిహత నియమంబున వైఖానస సమ్మతంబైన యుగ్రతపంబు నందుఁ బూర్వంబున దిగ్విజయ ప్రవృత్తుండగు చందంబునం బ్రవృత్తుండై తపోవనంబునకుం జని యందు. 645

* మహానుభావుడూ, విజ్ఞానవంతుడూ అయిన పృథుచక్రవర్తి పట్టణాలనూ పల్లెలనూ వృద్ధిపొందించాడు. చక్కగా ప్రజలను రక్షించాడు. అందరికీ వృత్తులు ఏర్పాటు చేశాడు. ధర్మాన్ని సంస్థాపించాడు. ఈ విధంగా ఈశ్వరాదేశమైన తన కర్తవ్యాన్ని నిర్వర్తించాడు. ఒకనాడు ఆ మహారాజు తనకు వార్ధక్యం వచ్చినదని గ్రహించి తన ప్రియపుత్రి వంటిదైన ధరిత్రిని కొడుకులకు అప్పగించాడు. ప్రజలు విచారంతో వీక్షిస్తూ ఉండగా భార్యాసహితుడై తపోవనానికి వెళ్ళాడు. పూర్వం దిగ్విజయం చేయటానికి ఉత్సాహంతో ముందడుగు వేసినట్లే నిశ్చల నియమంతో వానప్రస్థులకు ఉచితమైన ఉగ్రతపస్సు ఆచరించటానికి ఉత్సాహంతో ముందంజ వేశాడు.

మత్త.కందమూల ఫలాశియై బహుకాల ముగ్ర తపః పరి
స్పందుఁడై యటమీఁదటం దృణపర్ణ భక్షణసేసి యా
చంద మేది జలాశి యై నృపసత్తముం డది మాని తా
మంద గంధవహాశి యయ్యెఁ గ్రమంబునన్ దృఢచిత్తుఁడై 646

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఆ మహారాజు అరణ్యంలో కందమూలాలనూ, పండ్లనూ ఆరగిస్తూ ఆరగిస్తూ బహుకాలం ప్రచండమైన తపస్సు చేశాడు. ఆపైన తృణపర్ణాలను భక్షించాడు. ఆ తర్వాత నీళ్లు మాత్రమే స్వీకరించాడు. ఆ మీద కేవలం వాయుభక్షణం చేయసాగాడు. ఈ విధంగా మహోగ్రమైన తపస్సుచేసి మనస్సును గట్టి చేసుకున్నాడు.

వ. ఇట్లు వర్తించుచు. 647

సీ. మెండుగా మిటమిట మండు వేసవి యందుఁ, దప్త పంచాగ్ని మధ్యమున నిలిచి
మానక జడిగొన్న వానకాలంబునఁ, బైఁగోక వేయక బయట నిలిచి
జనులు హూహూ యను చలివేళఁ గుత్తుక, బంటి తోయముల లోపల వసించి
శిశిరంబు సాల నల్దిశలఁ బర్వినవేళ, వెలయ భూశయనుఁడై విశ్రమించి

తే. మహిత నియతిఁ దితిక్షాసమన్వితుండు, నియత పరిభాషణుఁడు జితానిలుఁడు దాంతుఁ
డిద్ధమతి యీశ్వరార్పిత బుద్ధి యనఘుఁ, డూర్ధ్వరేతస్కుఁడునునై క్రమోచితముగ. 648

* ఈ విధంగా పృథుచక్రవర్తి ప్రచండమైన మండు వేసవిలో పంచాగ్నుల మధ్యలో నిలబడి తపస్సు చేశాడు. జోరున వర్షించే వానకారులో మీద బట్టలేకుండా బయట నిలిచి తడుస్తూ తపస్సు చేశాడు. వడవడ వణకించే చలిలో కుత్తుకబంటి నీటిలో నివసించి తపించాడు. శిశిర ఋతువులో ముదిరిన చలిలో కటిక నేలమీద పరుండి ధ్యాననిమగ్నుడైనాడు. గొప్పనియమంతో, ఓర్పుతో జితేంద్రియుడై మౌనవ్రతం అవలంబించి ఊర్ధ్వరేతస్కుడై వాయువును నిరోధించి ఈశ్వరార్పిత బుద్ధితో ఆ మహారాజు అత్యంత ఘోరమైన తపస్సు ఆచరించాడు.

వ. అతిఘోరం బయిన తపం బాచరించె, నివ్విధంబునం గ్రమానుసిద్ధం బయిన తపంబున విధ్వస్తాశేష కర్మమలాశయుండును బ్రాణాయామంబులచే జితారిషడ్వర్గుండును ఛిన్నబంధనుండునునై పురుషశ్రేష్ఠుండైన పృథుచక్రవర్తి భగవంతుండైన సనత్కుమారుం డెఱింగించిన యోగ మార్గంబున సర్వేశ్వర భజనంబు గావించె, నిట్లు భగవద్ధర్మపరుండును సాధువర్తనుండును శ్రద్ధాసమన్వితుండును నైన పృథునకు నారాయణునందు భక్తి, యనన్యవిషయంబై ప్రవృద్ధం బయ్యె, న వ్విధంబున. 649

* ఈ విధంగా క్రమంగా ప్రాప్తించిన తపోమహిమవల్ల సమస్త కర్మమాలిన్యాన్నీ తొలగించుకొని చిత్తశుద్ధి పొందాడు. ప్రాణాయామం చేత అరిషడ్వర్గాన్ని జయించాడు, బంధ విముక్తుడైనాడు. పరమ యోగి వరేణ్యుడైన సనత్కుమారుడు ఉపదేశించిన యోగమార్గాన్ని సంభావించి భగవంతుని సేవించాడు. ఈ విధంగా భగవద్భక్తిపరుడు, సాధువర్తనుడు, శ్రద్ధాసమన్వితుడు అయిన పృథుచక్రవర్తికి నానాటికీ భగవంతునిపై అనన్యమైన భక్తి పరిఢవిల్లింది.

క. నరలోకోత్తర భగవ, త్పరిచర్యారాధనమునఁ బరిశుద్ధాంతః
కరణుండగు నా పృథునకు, సరసిరుహోదరు కథానుసంస్మరణమునన్. 650

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. పరిపూర్ణంబగు భక్తిని, గర మనిశము సంశయాత్మకంబై చాలన్
వఱలిన హృదయగ్రంథిని, నిరసించు విరక్తి యుత మనీష జనించెన్. 651

* విదురా! భగవత్పరిచర్యచేతా, ఆరాధనంచేతా పృథుచక్రవర్తి అంతఃకరణం పరిశుద్ధమయింది. నిరంతర హరికథా సంస్మరణంచేత పరిపూర్ణమైన భక్తి ప్రభవించింది. ఆ భక్తి ప్రభావంవల్ల సంశయాలకు ఆశ్రయమైన హృదయగ్రంథి విచ్ఛిన్నమై విరక్తితో కూడిన విజ్ఞానం ఉదయించింది.

వ. దానంజేసి యతండు సంఛిన్న దేహాత్మజ్ఞానుండు నధిగతాత్మ స్వరూపుండునై గదాగ్రజుం డయిన శ్రీకృష్ణుని కథాసక్తి నొంది సమస్త యోగ సిద్ధులందు నిస్పృహుం డగుటను హృదయ గ్రంథి విచ్ఛేదకం బయిన జ్ఞానయోగంబును విడిచి యాత్మయందు నాత్మయోగంబుఁ గావించి బ్రహ్మభూతుండయి నిజకళేబరంబు విడువ నిశ్చయించి. 652

* అటువంటి జ్ఞానోదయంవల్ల ఆయనకు దేహాత్మబుద్ధి నశించింది. ఆత్మ స్వరూపం అవగతం అయింది. శ్రీహరి కథలలో ఆసక్తి కలిగిన వారికి యోగసిద్ధులందు ఆసక్తి ఉండదు. హృదయగ్రంథి విచ్ఛేదకమైన జ్ఞానయోగం ప్రాప్తించిన తరువాత ఆత్మయందు ఆత్మానుసంధానం చేసి కేవలం బ్రహ్మభూతుడై నిజశరీరాన్ని విడిచిపెట్టటానికి నిశ్చయించుకున్నాడు.

సీ. కోరి మడమలచే గుదపీడనము సేసి పూని ముక్తాసనాసీనుఁ డగుచుఁ
దనరు మూలాధారమున నుండి వాయువు నొయ్యన నెగయించి యొనర నాభి
కలితంబు గావించి క్రమమున హృద్వత్స కంఠ శిరః కోష్ఠకములఁ జేర్చి
కైకొని మూర్ధభాగములకు నెగయించి ప్రాణముల్ విడిచి యా పవనుఁ బవనుఁ

తే. నందు నాకాశ మాకాశమందుఁ దేజ, మందుఁ దేజంబు నుదకంబునందు నుదక
మర్థిఁ గాయంబు మేదినియందుఁ గలిపెఁ, బూని వాని యథోచితస్థానములుగ. 653

* పృథుమహారాజు చీలమండలచే గుదస్థానాన్ని పీడించి ముక్తాసనంలో ఆసీను డయ్యాడు. మూలాధారం నుండి వాయువును మెల్లగా పైకి లేపి నాభిస్థానంలోని మణిపూరక చక్రంలో నిలిపాడు. అక్కడి నుండి క్రమంగా హృదయస్థానంలోని అనాహత చక్రంలోనికి, అక్కడి నుండి కంఠానికి దిగువ ఉన్న విశుద్ధ చక్రంలోనికి అక్కడినుండి భ్రూమధ్యంలో ఉన్న ఆజ్ఞాచక్రంలోనికి ప్రవేశపెట్టాడు. అనంతరం క్రమంగా మూర్ధభాగంలోని బ్రహ్మరంధ్రంలోనికి చేర్చాడు. ఆ తర్వాత పంచభూతాలను విభజించి ప్రాణవాయువును బాహ్యవాయువునందు ఏకం చేశాడు.

వ. మఱియు భూమి నుదకంబునందును, నుదకంబును దేజమందు, దేజంబును వాయువున, వాయువు నాకాశంబునందు, నాకాశంబును మనంబున, మనంబు నింద్రియంబుల, నింద్రియంబులఁ దన్మాత్రలఁ, దన్మాత్రల భూతాదియైన యహంకారంబునందు, నహంకారంబు మహత్తత్త్వంబు నందును గూర్చి జీవోపాధి భూతంబయిన ప్రకృతియందుఁ గలిపి జీవభూతుం డయిన పృథుండు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

జ్ఞానవైరాగ్యంబుల చేత బ్రహ్మనిష్ఠుండై మాయోపాధిం బాసి ముక్తుం డయ్యె నని చెప్పి వెండియు నిట్లనియె. 654

* అదే విధంగా ఆకాశాన్ని ఆకాశమందూ, తేజస్సును తేజస్సునందూ, జలాన్ని జలమందూ, పార్థివ శరీరాన్ని పృథివియందూ కలిపి వేశాడు. పంచభూతాల ఉత్పత్తి క్రమానుసారం భూమిని జలంలోనూ, జలాన్ని తేజస్సులోనూ, తేజస్సును వాయువులోనూ, వాయువును ఆకాశంలోనూ, ఆకాశాన్ని మనస్సులోనూ, మనస్సును ఇంద్రియాలలోనూ, ఇంద్రియాలను తన్మాత్రలలోనూ, తన్మాత్రలను అహంకారంలోనూ, అహంకారాన్ని మహత్తత్త్వంలోనూ ఏకం చేశాడు. ఆ మహత్తత్త్వాన్ని ప్రకృతిలో కలిపివేశాడు. ఈ ప్రకారం పృథుచక్రవర్తి జ్ఞానవైరాగ్యాల ప్రభావంతో మాయోపాధిని విడిచిపెట్టి బ్రహ్మనిష్ఠుడై ముక్తుడైనాడు.

సీ. అంత నా పృథుని భార్యామణి యగు నర్చి పుడమిపై వడి నడుగిడినఁ గందు
సుకుమారపాదాబ్జ సుందరీరత్నంబు నతుల పతివ్రత యగుటఁజేసి
యాత్మేశకృత సువ్రతాచరణంబును సుమహిత భక్తి శుశ్రూషణమును
నార్షేయ మగు దేహయాత్రయు నను వీని చేత మిక్కిలి కృశీభూత దేహ

తే. యయ్యుఁ బ్రియనాథ కృత కరుణావలోక, కరతల స్పర్శనాది సత్కారములను
నబల సుఖవృత్తిఁ జెంది య య్యడవులందుఁ, గృశత మదిఁ దోఁపకుండఁ జరించు నపుడు.655

* పృథుచక్రవర్తి భార్య అర్చిమహాదేవి. ఆమె పుడమిపై అడుగు ఉంచితే కందిపోయే పాదారవిందాలు, సౌందర్య సౌకుమార్యాలు కల ముద్దరాలు, సాటిలేని మహాపతివ్రత. భర్తగారి వ్రత నియమాలతో, పతిశుశ్రూషతో, తపోమయ జీవనంతో ఆమె కోమల శరీరం కృశించిపోయింది. అయినప్పటికీ ప్రాణనాథుని ప్రసన్న వీక్షణాలూ, అనురాగమయ కరస్పర్శలూ మొదలైన ఆదరాభిమానాల వల్ల ఆనందపడుతూ ఆ అడవిలో కష్టాలన్నీ మరచిపోయి కాలం గడిపింది.

క. తన మనమున నే దుఃఖము, ననయంబు నెఱుంగనట్టి యర్చి నిజాధీ
శుని ప్రాణరహిత దేహము, గనుఁగొని విలపించి విగతకౌతుక యగుచున్. 656

* ఏనాడూ ఆమె దుఃఖం అన్నమాట ఎరుగదు. ఈనాడు ప్రాణం లేని భర్త శరీరాన్ని చూచి గోడుగోడున విలపించింది. ఆమె సంతోషం అంతరించింది.

సీ. మానిత మందర సానుప్రదేశంబు నందుఁ జితారోప మర్థిఁజేసి
లలిత మహానదీ సలిల సుస్నాతయై కలిత మహోదార కర్ముఁడయిన
నాథున కుదకదాన క్రియల్ గావించి యతిభక్తి సురలకు నతు లొనర్చి
వహ్నికి ముమ్మాటు వలగొని పతిపాద కమల యుగంబుఁ జిత్తమున నిలిపి

తే. వీరవరుఁడైన పృథు పృథివీతలేశు, నందు ననుగమనము సేయునట్టి సాధ్వి
నర్చిఁ గనుఁగొని దేవాంగనా సహస్ర, మాత్మనాథులఁ గూడి నెయ్యంబుతోడ. 657

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఆ మహాసాధ్వి మందరపర్వతం చరియలలో చితిని సిద్ధపరచింది. నదీజలాలలో స్నానం చేసి వచ్చింది. పతికి ఉదక తర్పణం కావించింది. మిక్కిలి భక్తితో దేవతలకు నమస్కరించింది. చితికి అగ్ని ముట్టించింది. మండుతున్న అగ్నికి మూడుసార్లు ప్రదక్షిణం చేసింది. మహావీరుడైన పతిదేవుని పాదపద్మాలను మనస్సులో ధ్యానిస్తూ సహగమనం చేసింది. పతితో చితిమీద సహగమనం చేస్తున్న ఆ పరమ సాధ్విని వేలకొలది దేవతాకాంతలు తమ భర్తలతో గూడి తిలకించి పులకించారు.

క. పరమోత్కంఠను న మ్మం, దరగిరి సాను ప్రదేశతలమున వరుసం
గురియించిరి నవ సురభిత, వర మందార ప్రసూన వర్షము లంతన్. 658

* అతిశయించిన కుతూహలంతో మందరపర్వత సానుప్రదేశాలనిండా క్రొత్త నెత్తావులు వెదజల్లే మందారపుష్ప వర్షాన్ని ఎడతెగకుండా కురిపించారు.

క. తరమిడి యచ్చర లాడిరి, మొరయించిరి శంఖతూర్యములు దివిజులు పా
డిరి కిన్నరజనులు పర, స్పరనుతు లొనరించి రా సుపర్వాంగనలున్. 659

* అప్సరసలు నాట్యం చేశారు. దేవతలు శంఖాలు పూరించి మంగళ వాద్యాలు మ్రోగించారు. కిన్నరులు గానం చేశారు. సురసుందరులు స్తుతించారు.

వ. మఱియు నిట్లనిరి. 660

సీ. చర్చింప నిట్టి యాశ్చర్య మెందేనియుఁ, గనుఁగొంటిరే యర్చి యను లతాంగి
ధన్యాత్మురాలు గదా తన విభుఁ గూడి, యిందిరా రమణి యజ్ఞేశుఁ గూడి
వెనుచను కైవడి ననుగమనము సేసె, ని య్యమ నిజహృదయేశుఁ డయిన
ఘను వైన్య నూర్ధ్వలోకమ్మును బొందును, నేఁ డింతవట్టును నిశ్చితంబు

తే. పరమ యోగీంద్రులకు దుర్విభావ్యమైన, దృఢ సుకర్మమువలన నతిక్రమించి
వైన్య భూమీశు వెనుచని వరుస నూర్ధ్వ, గామినియు నయ్యె నీ యింతి ఘనత నొంది. 661

* ఇంతటి వింత మనము ఎక్కడా చూడలేదు. ఈ అర్చి పుణ్యాత్మురాలు. లక్ష్మీదేవి విష్ణుదేవుని అనుసరించినట్లు తన పతిని ఈ మహాసాధ్వి అధిగమించింది. తన భర్తతోపాటు పుణ్యలోకాలకు ఈమె తప్పకుండా వెళ్లుతుంది. ఇది ముమ్మాటికీ నిజం. పరమ యోగీంద్రులకు కూడా సాధ్యంకాని పవిత్ర ప్రవర్తనం వల్ల ఈ వధూమణి పృథు చక్రవర్తిని అనుసరించి అనన్య సామాన్యంగా ఊర్ధ్వలోకములకు వెళ్లిపోతున్నది.

వ. కాన పతివ్రతలకు నసాధ్యం బెందునుం గలదే యని మఱియును. 662

క. పరికింపఁగ నే మనుజుఁడు, హరి పదమును బొందఁ జేయు నట్టి వివేక
స్ఫురణం దనర్చు వానికిఁ, బరువడి నిలఁ బొందరాని పదముం గలదే! 663

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* పతివ్రతలకు సాధ్యం కానిది ఎక్కడా ఏదీ ఉండదు. శ్రీహరి స్థానాన్ని అందించే ఉత్తమ జ్ఞానాన్ని సంపాదించిన పుణ్యాత్ములకు పొందరాని స్థానం అంటూ లేదు.

తే. అట్టి యపవర్గ సాధన మైన మనుజ, భావ మొందియు విషయ సంబద్ధు డగుచు
వసుధ నెవ్వఁడు వర్తించు వాఁడు ధరణి, ననయము నిజాత్మ వంచకుఁ డనఁగఁ బరఁగు. 664

* అటువంటి మోక్షానికి సాధనమైన మనుష్యజన్మ ఎత్తి కూడా విషయ బంధాలలో తగుల్కొని ప్రవర్తించే వాడు తనను తాను మోసగించుకొని ఆత్మవంచకు డౌతున్నాడు.

క. అని వారలు ద న్నర్థిని, వినుతింపఁగ నర్చి యాత్మవిభుఁడగు పృథుఁ డొం
దిన యచ్యుతలోకంబున, ననుపమ విభవమును బొందె నని విదురునకున్. 665

* ఈ విధంగా దేవతలు తనను కొనియాడుతుండగా అర్చిమహాదేవి తన పతియైన పృథుచక్రవర్తి పొందిన విశేష వైభవోపేతమైన విష్ణులోకాన్ని పొందింది.

క. మునివరుఁడగు మైత్రేయుఁడు, వినయంబున నెఱుఁగఁ జెప్పి వెండియుఁ దగ ని
ట్లను న మ్మహాను భావుం, డనఘుఁడు భగవత్తముండు నగుఁ బృథుఁ డనఘా! 666

క. ఏ నీ కిప్పుడు సెప్పితి, మానుగ నీ పుణ్యకథను మహితశ్రద్ధా
ధీనుండై విస్ఫుర దవ, ధానుండై యెవ్వఁడేని తనరిన భక్తిన్. 667

క. వినినఁ బఠించిన వ్రాసిన, వినిపించిన వాఁడు పృథుఁడు విమల గతిం బొ
దిన క్రియ హరిపద మొందెడు, ననయము నిర్ధూతపాపుఁ డగుచు మహాత్మా! 668

* ఈ విధంగా మైత్రేయ మహర్షి విదురునికి వివరించి చెప్పి మళ్ళీ ఇలా అన్నాడు. పృథుచక్రవర్తి మహానుభావుడు. పాపరహితుడు. పరమభాగవతుడు. ఆ పృథుచక్రవర్తి చరిత్రను నీకు చెప్పాను. ఈ పుణ్యకథను గొప్ప శ్రద్ధతో, భక్తితో వినేవారూ, చదివేవారూ, వ్రాసేవారూ, వినిపించేవారూ పాపాలు తొలగి పృథుచక్రవర్తివలె పరమ పదాన్ని అందుకుంటారు.

సీ. బ్రాహ్మణుం డంచిత భక్తిఁ బఠించిన బ్రహ్మవర్చసము సంప్రాప్త మగును,
క్షత్రియుం డర్థిమైఁ జదివిన విన్నను జగతీ విభుత్వంబు సంభవించు,
వైశ్యుండు విని ధనవంతుఁడై యొప్పును శూద్రుండు వినిన సుశ్లోకుఁ డగును
మఱియును భక్తి ముమ్మాఱు పఠించిన విత్తవిహీనుండు విత్తపతియు
తే. నప్రసిద్ధుఁడు ప్రఖ్యాత యశుఁడు ప్రజలు లేని యధముఁడు వితత సంతానయుతుఁడు
మూర్ఖచిత్తుండు విజ్ఞాన బోధమతియు, నగుచు నుతి కెక్కుదురు మహితాత్మ! మఱియు. 669

* ఈ పుణ్యకథను భక్తితో పఠించిన బ్రాహ్మణుడు బ్రహ్మవర్చసమునూ, క్షత్రియుడు అఖండ రాజ్యమునూ, వైశ్యుడు అపార ధనమునూ, శూద్రుడు అత్యంత కీర్తినీ పొందుతారు. ఈ పుణ్యచరిత్రను భక్తితో ముమ్మారు చదివితే దరిద్రుడు ధనవంతు డౌతాడు. అప్రసిద్ధుడు సుప్రసిద్ధు డౌతాడు. సంతానహీనుడు సంతానవంతు డౌతాడు. అజ్ఞాని విజ్ఞానవంతుడై విశేషఖ్యాతిని ఆర్జిస్తాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. ఈ లోకంబునం బురుషులకు స్వస్త్యయనంబును నమంగళ నివారణంబును ధనప్రదంబును యశస్కరంబును నాయుష్కరంబును స్వర్గదాయకంబును గలిమలాపహంబును నైన యీ పుణ్యచరిత్రంబు చతుర్విధ పురుషార్థ కాములైన వారికిఁ జతుర్విధ పురుషార్థ కారణం బగుం గావున వినం దగు, సంగ్రామాభిముఖుండైన రా జీ చరిత్రంబు ననుసంధించి విరోధి నెదిర్చిన న ద్విరోధి పృథునకుం బోలెఁ గప్పంబు లిచ్చు, ముక్తాన్యసంగుండును భగవద్భక్తుండును నైన వాఁడు పుణ్యంబును వైన్యమాహాత్మ్య సూచకంబును నైన యీ చరిత్రంబు వినుచుం బఠియించుచుం గృతమతియై దినదినంబును నాదరంబునం బ్రకటంబు సేయువాఁడు భవసింధు పోత పాదుండైన సర్వేశ్వరుని యందు నచలం బయిన భక్తి గలిగి పృథుచక్రవర్తి వొందిన విష్ణుపదంబుం బొందునని యిప్పుణ్య చరిత్రంబు మైత్రేయుండు విదురున కెఱింగించి వెండియు నిట్లనియె. 670

* ఈ పుణ్య చరిత్ర శుభాలను కలిగిస్తుంది. అశుభాలను తొలగిస్తుంది. ధనాన్ని ఇస్తుంది. కీర్తి చేకూరుస్తుంది ఆయుస్సును పెంచుతుంది. స్వర్గాన్ని అందిస్తుంది. కలిదోషాన్ని హరిస్తుంది. చతుర్విధ పురుషార్థాలను కోరేవారికి ధర్మార్థకామ మోక్షాలను సిద్ధింపజేస్తుంది. అందువల్ల ఈ చరిత్ర వినదగినది. యుద్ధమునకు పోయేముందు రాజు ఈ చరిత్రను విని శత్రువును ఎదుర్కొంటే పృథుచక్రవర్తికి శత్రువులు చెల్లించినట్లు, శత్రువులు ఆరాజుకు కప్పాలు సమర్పిస్తారు. ఇతరసంగం మాని భగవంతునిపై మనస్సు నిలిపినవాడై ఈ పుణ్యచరిత్రను విని, చదివి, ప్రతిదినము పలువురికి చెప్పే ధన్యాత్మునికి సంసార సముద్రాన్ని దాటించే నావవంటి శ్రీహరిపాదాల మీద నిశ్చలమైన భక్తి కలుగుతుంది. అతడు పృథుచక్రవర్తి పొందిన విష్ణుపదాన్ని పొందుతాడు.

ఈ విధంగా పుణ్యచరిత్రను మైత్రేయ మహర్షి విదురునికి చెప్పి మళ్ళీ ఇలా అన్నాడు.

క. పృథునకు నర్చికిఁ బుట్టిన, పృథు కీర్తిధనుండు ఘనుఁడు పృథుతుల్యుండై
పృథుశౌర్య ధైర్య ధుర్యుఁడు, పృథివిన్ విజితాశ్వుఁ డొప్పెఁ బృథివీపతియై 671

* పృథుచక్రవర్తికీ అర్చి మహాదేవికి పుట్టిన కుమారుడు విజితాశ్వుడు. ఇంద్రుణ్ణి జయించి అశ్వాన్ని తీసుకొనిరావడంవల్ల అతని కాపేరు సార్థక మయింది. విజితాశ్వుడు వీరాధివీరుడై, విశాల యశోవిరాజితుడై, శౌర్య ధైర్యాది గుణసంపన్నుడై, తండ్రికి తగిన తనయుడై, పృథుచక్రవర్తి అనంతరం పృథివిని పరిపాలించాడు.

క. విను మంతర్ధానగతిం, దనరు సునాసీరు వలనఁ దగ విజితాశ్వం
డును మఱి యంతర్ధానుం, డనుపేరఁ బ్రసిద్ధుఁ డయ్యె నతి చతురుండై. 672

* ఇంద్రుడు అంతర్ధానం చెంది అశ్వాన్ని అపహరించిన సందర్భంలో తానుకూడా అంతర్ధాన విద్యతో ఇంద్రుణ్ణి జయించినందువల్ల 'విజితాశ్వుడు', 'అంతర్ధానుడు' అనే బిరుదనామంతో ప్రసిద్ధుడైనాడు.

సీ. స్థిరమతి రాజ్యాభిషిక్తుఁడై య మ్మేటి సమమతి న య్యనుజన్ములైన
హర్యశ్వునకు సమాదరమునఁ దూర్పు, దక్షిణదిశఁ దగ ధూమ్రకేశునకును,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

బరఁగంగ వృకునకుఁ బశ్చిమభాగంబు ద్రవిణున కర్ధి నుత్తరపు దిశను,
గొమ రొప్ప నలువురకును బంచి యిచ్చి స్వకాంత యైనట్టి శిఖండినికిని

తే. మనుజ యోనిని జనియింపుఁ డనుచు మున్ను, పలికినట్టి వసిష్ఠ శాపమునఁ జేసి
పూని త్రేతాగ్ను లతనికిఁ బుత్రు లగుచు, జనన మొందిరి సజ్జనస్తవ్య చరిత! 673

* విజితాశ్వుడు మహారాజైన తరువాత తన నలుగురు తమ్ములలో హర్యశ్వునకు తూర్పు దిక్కునూ, ధూమ్రకేశునకు దక్షిణ దిక్కునూ, వృకునకు పడమటిదిక్కునూ, ద్రవిణునకు ఉత్తర దిక్కునూ, సమంగా పంచి యిచ్చాడు. విజితాశ్వుని భార్యపేరు శిఖండిని. "మనుష్యులై పుట్టండి"అని పూర్వం వసిష్ఠుడు ఇచ్చిన శాపంచేత గార్హపత్యము, ఆహవనీయము, దక్షిణాగ్ని అనే త్రేతాగ్నులు విజితాశ్వునికీ, శిఖండినికీ పుత్రులై జన్మించారు.

వ. వారలు పావకుండుఁ బవమానుండు శుచియు నను నామంబుల మనుష్య యోనిం బుట్టియు నాత్మప్రభావంబునం గ్రమ్మఱ నగ్నులయి చనిరి తదనంతరంబ. 674

* పావకుడు, పవమానుడు, శుచి అని వారి పేర్లు. వారు మనుష్యులై పుట్టినప్పటికీ తమ ప్రభావంచేత మళ్ళీ అగ్నులుగా రూపొంది యథాస్థానాలకు వెళ్లిపోయారు.

క. అతఁడు నభస్వతి యనియెడి, ద్వితీయ పత్ని వలనను హవిర్ధానుఁడు నా
సుతుఁగని విజితాశ్వుం డా, నతవిమతుఁడు రాజ్యవర్తనము దలపోయన్. 675

* విజితాశ్వుడు "నభస్వతి" అనే రెండవ భార్యవల్ల "హవిర్ధానుడు" అనే పుత్రుణ్ణి కన్నాడు. శత్రురాజులను లోబరచుకున్నాడు. కొంతకాలం చక్కగా రాజ్యపాలనం చేశాడు.

క. విమలాత్మ! కరాదానము, దమశుల్కాదికము గరము దారుణ మని ధై
ర్యమునన్ దీర్ఘమఖ వ్యా, జమునం దద్వర్తనంబు సమమతి విడిచెన్. 676

వ. ఇట్లు విడిచి. 677

క. అతఁ డాత్మదర్శనుం డయి, చతురతఁ బరమాత్ము హంసు సర్వేశ్వరుఁ ద
త్క్రతువున యజించి కుశలా, ద్భుత యోగసమాధి ముక్తిఁ బొందె మహాత్మా! 678

* విదురా! విను. ప్రజలను పీడించి పన్నులూ, కప్పములూ, సుంకములూ పుచ్చుకోవటం క్రూరకృత్యమని విజితాశ్వుడు భావించి ఆ పద్ధతిని పరిత్యజించాడు. సమదర్శనుడై దీర్ఘసత్రం అనే మహాయజ్ఞాన్ని ప్రారంభించాడు. ఆ యజ్ఞంలో సర్వేశ్వరుడూ హంస స్వరూపుడైన భగవంతుణ్ణి ఆరాధించి అత్యద్భుతమైన యోగసమాధి ద్వారా ముక్తిని పొందాడు.

వ. అంత విజితాశ్వుండు పరలోకగతుం డయిన హవిర్ధానుండు హవిర్ధాని యను భార్యవలన బర్హిష్మదుండు గయుండు శుక్లుండుఁ గృష్ణుండు సత్యుండు జితవ్రతుండు నను పుత్రుల నార్వురం గాంచె, నందు బర్హిష్మదుండు. 679

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* విజితాశ్వుని అనంతరం అతని కొడుకైన హవిర్ధానుడికి, "హవిర్ధాని"అనే భార్యవల్ల బర్హిష్మదుడు, గయుడు, శుక్రుడు, కృష్ణుడు, సత్యుడు, జితవ్రతుడు అనే ఆరుగురు పుత్రులు కలిగారు.

సీ. సంతత సవన దీక్షాశాలి యగుచు ధరాతలం బెల్లను గ్రతువులకును
విలసిల్లు యజనశాలలు వేఱువేఱ కల్పించి యజ్ఞములు గావించుచుండి
చిరకీర్తి యతఁడు ప్రాచీనాగ్రకుశలచే క్షితితలం బెల్ల నాస్తృతము సేయ
వసుధ యెల్లను యజ్ఞవాటమై విలసిల్ల సత్క్రియాకాండ నిష్ణాతుఁ డగుచు

తే. సుభగయోగ సమాధి నిష్ఠుఁడు ప్రజాప, తి యగునని తన్ను జనము నుతింప వెలయు
నట్టి ఘనుఁడు హవిర్ధాని యఖిల జగతిఁ, బఱపి కుశలను బ్రాచీనబర్హి యయ్యె. 680

* హవిర్ధానుని పుత్రులలో బర్హిష్మదుడు నిత్య యజ్ఞదీక్షతో భూమండలము అంతా యజ్ఞశాలలతో నింపాడు. సమస్త భూమినీ యజ్ఞవాటం చేశాడు. ప్రాచీనాగ్రాలై (తూర్పు దిక్కుకు కొనలు గల) దర్భలను భూమండలమంతా పరచి "ప్రాచీనబర్హి" అనే పేరు పొందాడు. అతని ధర్మకార్యాలకు జనులంతా మెచ్చుకొని అతణ్ణి యోగ సమాధి నిష్ఠుడనీ, ప్రజాపతి అనీ వేనోళ్ల సంస్తుతించి సంతోషించారు.

వ. మఱియు నతండు. 681

చ. అలవడ నే సతీమణి సమంచితలీల వివాహవేళ ను
త్కలికఁ బ్రదక్షిణంబు లిడఁగాఁ గని హవ్యవహుండు దొల్లి యి
మ్ముల శుకిఁజూచి మోహమును బొందినరీతి విమోహి యయ్యె నా
లలిత వినూత్న భూషణ యలంకృత చారు శుభాంగి వెండియున్. 682

* ఆయన సముద్రుని కూతురైన శతధృతి అనే అమ్మాయిని వివాహమాడాడు. శరీరమంతా నగలతో చక్కగా అలంకరించుకొని పెండ్లినాడు ప్రదక్షిణం చేస్తున్న శతధృతిని చూచి పూర్వం అగ్ని దేవుడు శుకిని మోహించినట్లే ప్రాచీనబర్హి విమోహితుడైనాడు.

చ. సురుచిర భంగి నా సతి కిశోర వయఃపరిపాకయై రణ
ద్వరమణి హేమనూపుర రవంబు సెలంగఁగ నాడుచున్ దివా
కరరుచి రేఖ నొప్పెసఁగఁ గాంచి వినిర్జితులైరి దేవ కి
న్నర నర సిద్ధ సాధ్య ముని నాగ నభశ్చరముఖ్యు లందఱున్. 683

* సూర్యకాంతివలె మెఱసిపోతూ కాళ్లయందలి బంగారు అందెలు ఘల్లు ఘల్లుమని మనోహరంగా మ్రోగుతుండగా తిరుగుతున్న నవయౌవనవతియైన శతధృతి సౌందర్య వైభవం దేవతలు, కిన్నరులు, నరులు, సిద్ధులు, సాధ్యులు, మునులు, నాగులు, ఖేచరులు మున్నగు వారి నందరినీ మంత్రముగ్ధులను చేసింది.

వ. అట్టి సౌందర్యఖనియు సముద్రపుత్రియు నయిన శతధృతి యను కన్యం బ్రహ్మోదేశంబునం
బాణిగ్రహణంబు సేసె, నా శతధృతి వలనం బ్రాచీనబర్హికిఁ బదుగురు కొడుకులు జనియించిరి,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వారలు తుల్యనామ వ్రతులును ధర్మపారగులును నయిన ప్రచేతసులు, వారు ప్రజాసర్గంబునందుఁ దండ్రిచేత నాజ్ఞాపితులయి తపంబు గావింప వనంబునకుం జను సమయంబునం దన్మార్గంబునఁ బ్రసన్నుం డగుచు దృశ్యమానుండైన రుద్రునిచేత నేది యుపదేశింపంబడె దాని జపధ్యాన పూజా నియమంబుల సేవించుచుఁ దపఃపతి యైన నారాయణుం బదివేల దివ్య వత్సరంబులు పూజించి రని చెప్పిన విని విదురుండు మైత్రేయున కిట్లనియె. 684

* అంతటి సౌందర్యవతీ, సముద్రపుత్రీ అయిన ఆ శతధృతిని బ్రహ్మదేవుని ఆజ్ఞానుసారం ప్రాచీనబర్హి పెండ్లి చేసుకున్నాడు. శతధృతివల్ల ప్రాచీనబర్హికి పదిమంది కొడుకులు జన్మించి 'ప్రచేతసులు' అని ప్రఖ్యాతి గాంచారు. వారు సమవ్రతులు, సమనాములు, ధర్మజ్ఞులు. ఆ ప్రచేతసులు తండ్రి ఆజ్ఞ తలదాల్చి ప్రజలను సృజించటం కోసం తపస్సు చేయటానికి అడవికి బయలుదేరారు. త్రోవలో వారికి రుద్రుడు సాక్షాత్కరించి దయతో నారాయణ మంత్రం ఉపదేశించాడు. ప్రచేతసులు ఆ ఉపదేశానుసారం జపధ్యాన పూజానియమాలతో నారాయణుని పదివేల సంవత్సరాలు ఆరాధించారు అని చెప్పగా విని విదురుడు మైత్రేయ మహర్షిని ఇలా ప్రశ్నించాడు.

సీ. తాపసోత్తమ! ప్రచేతసులకు నా వన మార్గంబునందు నా భర్గుతోడ
సంగ మెట్లయ్యెఁ? బ్రసన్నుఁడై హరుఁ డెద్ది తిపుట వారల కుపదేశ మిచ్చె?
జీవరాసులకు నా శివుతోడి సంగంబు గడు దుర్లభం, బీ జగంబునందుఁ
జర్చింప న మ్మేటి సన్మునీంద్రులకును సంచిత ధ్యానగోచరుఁడు గాని

తే. పుడమిఁ బ్రత్యక్షమునఁ గానఁ బడఁడు, మఱియు, నంచితాత్మ సదారాముఁ డఖిల లోక
రక్షణార్థంబుగా విరూపాక్షుఁ డాత్మ, శక్తితోఁ గూడి జగతిపై సంచరించు. 685

* మునీంద్రా! ప్రచేతసులు వనమార్గంలో శివుని ఎలా కలుసుకున్నారు? శివుడు ప్రసన్నుడయి వారికి ఏమి ఉపదేశించాడు? ప్రాణులకు శివసాక్షాత్కారం ఈ లోకంలో దుర్లభం కదా! గొప్ప గొప్ప మునీంద్రులకు కూడా ఆయన ధ్యానంలోనే తప్ప ప్రత్యక్షంగా కన్పించడు కదా! అంతేగాక ఆత్మారాముడైన ఆ విరూపాక్షుడు అఖిలలోక సంరక్షణార్థమై స్వయంశక్తి సంపన్నుడై సర్వత్ర సంచరిస్తుంటాడు.

-: రుద్రుండు ప్రచేతసులకు యోగాదేశ మను స్తోత్రముం దెల్పుట :-

క. కావున భగవంతుండును, దేవాధీశుండు నయిన దేవుని సంగం
బే వెరవున ఘటియించెనో, యా విధ మంతయును దెలియ నానతి యీవే. 686

* అటువంటి భగవంతుడూ, దేవాదిదేవుడూ అయిన మహాదేవునితో ప్రచేతసులకు సమాగమం ఎలా కలిగింది? ఈ విషయమంతా నాకు వివరించి చెప్పు.

క. అనవుడు విదురున కమ్మని, జననాయకుఁ డనియె నట్టి సాధుమనీషం
దనరు ప్రచేతసులును నిజ, జనకుని సద్భాషణములు సమ్మతి తోడన్. 687

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. శిరమున వహించి పడమటి, కరిగెడి సమయమున నెదుర నంబుధికంటెం
బఱ పగు నొక సరసి మనో, హర నిర్మల సలిల పూర్ణమై యది మఱియున్. 688

* ఈ విధంగా ప్రశ్నించిన విదురునితో మైత్రేయమహాముని యిలా చెప్పాడు. జ్ఞానసంపన్నులయిన ప్రచేతసులు తమ తండ్రి మాటను తలదాల్చి తపస్సు చేయటానికి పశ్చిమ దిశగా వెళ్లుతూ సముద్రంకంటే విశాలమైన ఒక పెద్ద సరస్సును చూచారు. ఆ చక్కని సరస్సు స్వచ్ఛమైన నీటితో నిండి వారి మనస్సుకు ఆనందం కలిగించింది.

సీ. రక్తోత్ప లేందీవరప్రఫుల్లాంభోజ కమనీయ కహ్లార కలిత మగుచుఁ
గంజాత కింజల్క పుంజ విక్షేపక మందగంధానిలానంద మగుచు
రమణీయ హంస సారస చక్రవాక కారండవ నినదాభిరామ మగుచు
వర మత్త మధుప సుస్వర మోద పల్లవాంకురిత లతా తరు భరిత మగుచు

తే. సిద్ధచారణ గంధర్వ సేవ్య మగుచుఁ, బుణ్యముల కాలయం బయి పొలుపు మిగిలి
లలితమై చూడ నొప్పగు లక్షణములఁ, బరఁగి శుచి లఘు మధురాంబు భవ్య మగుచు. 689

* ఆ కొలనిలో ఎర్రకలువలు, నల్లకలువలు, కమలాలు, కల్హారాలు చక్కగా వికసించి ఉన్నవి. మదించిన తుమ్మెదల మధుర ధ్వనులకు సంతోషంతో పులకరించినట్లుగా ఒడ్డున ఉన్న తీగలూ, చెట్లూ చిగురు తొడిగాయి. పద్మాలలోని పరాగాలను దిక్కులకు విరజిమ్ముతూ ఆనందంగా మందమలయానిలాలు వీస్తున్నవి. ముద్దులుమూట గట్టే హంసలూ, బెగ్గురు పక్షులూ, చక్రవాకాలూ, కన్నెలేడి పిట్టలూ వీనులవిందుగా కూస్తున్నవి. సిద్ధులు, చారణులు, గంధర్వులు అక్కడ విహరిస్తున్నారు. పుణ్యాలకు ఆలవాలమైన ఆ కొలనిలోని నీరు శుచిగా తేటగా తియ్యగా ఉన్నది.

తే. సజ్జనుని హృదయముఁ బోలి స్వచ్ఛ మగుచు, హరిపదాకృతి దివిజవిహార మగుచు
ఘనుని సిరి భంగి నర్హజీవనము నగుచు, మానవతి వృత్తి గతిని నిమ్నంబు నగుచు. 690

* ఆ సరస్సు సజ్జనుని మనస్సువలె నిర్మలంగా ఉన్నది. వైకుంఠంవలె దేవతల సంచారం కలిగి ఉన్నది. గొప్పవాని సంపదవలె యోగ్యమైన జీవనంతో ఒప్పుతున్నది. స్త్రీ స్వభావంవలె గంభీరమై ఉన్నది.

తే. శశికరంబులుఁ బోలి విశదము లగుచు, హరికథలఁ బోలి కల్మషహరము లగుచు
వహ్నులునుబోలి భువన పావనము లగుచుఁ, బొగడఁదగు నీరములచేఁ బ్రపూర్ణ మగుచు. 691

* ఆ కొలనులోని నీళ్లు చంద్రకిరణాలవలె తెల్లనివి. హరికథలవలె కల్మషాలను హరించేవి. అగ్నులవలె భువనపావనము లైనవి. అటువంటి ప్రశస్తములైన జలాలలో ఆ సరస్సు పరిపూర్ణమై ఉన్నది.

వ. ఒప్పునట్టి సరోవరంబుఁ బొడగని యందు నొక్క దివ్య పురుషునిం గని రతండును వారు. 692

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

మ. సమదశ్రీక మృదంగ వేణుముఖ భాస్వన్నాదమై దివ్య మా
ర్గ మనోరంజకమై తనర్చు విలసద్గాంధర్వగానంబు నె
య్యము సంధిల్లఁగ వించుఁ దన్మహిమ కత్యాశ్చర్యముం బొంది వే
గమునం దత్కమలాకరంబు వెడలెం గౌతూహలోల్లాసియై. 693

* ప్రచేతసులు ఆభవ్యమైన సరస్సులో ఒక దివ్యపురుషుణ్ణి చూచారు. వారు వీనులవిందుగా మృదంగ, వేణునాదాలతో కూడి మనోరంజకమైన గంధర్వగానాన్ని ఆలకించి ఆ సంగీత మాధుర్యానికి ఆశ్చర్య చకితు లగుచుండగా ఆ కొలనులో నుండి ఆ దివ్యపురుషుడు సంతోషంతో తటాలున వెడలి వచ్చాడు.

వ. ఇట్లు వెడలివచ్చిన. 694

మ. కని రా తాపసపుంగవుల్ దివిజలోక శ్రేష్ఠునిం దప్తకాం
చన వర్ణున్ సనకాది యోగిజన భాస్వద్గీయమానుం ద్రిలో
చను భక్తానుగుణానుగున్ సుమహితైశ్వర్యుం బ్రసాదాభిశో
భనవక్త్రున్ నిహతాఘకర్తృజన సంపద్భద్రునిన్ రుద్రునిన్. 695

* కొలనులోనుండి బయటకు వచ్చిన కారుణ్యసముద్రుడైన రుద్రుణ్ణి ఆ ప్రచేతసులు చూచారు. ఆ శంకరుడు దేవతలలో అగ్రగణ్యుడు. మేలిమి బంగారుచాయ గలవాడు. సనకాది యోగివర్యులచే సంస్తుతింప బడుతున్నవాడు. నెన్నుదుట కన్నుగలవాడు. భక్తులను వెంబడించువాడు. మహైశ్వర్య సంపన్నుడు. ప్రసన్నవదనం గలవాడు. సజ్జనులకు సంపదలు అనుగ్రహించేవాడు.

క. కని వారలు దమ మనముల, ననురాగము నద్భుతంబు ననయము వొడమన్
వినయము దోఁపఁగఁ దత్పద, వనజములకు మ్రొక్కి భక్తి వశగతు లగుచున్. 696

* ప్రచేతసులు పరమేశ్వరుణ్ణి చూచి తమ మనస్సులలో అనురాగం, అద్భుతం కలుగఁగా భక్తి పరవశులయి సవినయంగా ఆయన పాదపద్మాలకు మ్రొక్కారు.

వ. భగవంతుండును నఖిల ధర్మజ్ఞుండును గృపాళుండును భక్తవత్సలుండును దర్శనంబున నఖిల పాపహారుండును నయిన హరుండు ప్రీతుం డగుచుఁ బ్రసన్నాంతఃకరణులు ధర్మజ్ఞులు శీల సంపన్నులు సంప్రీతులు నయిన వారల కిట్లనియె. 697

* భగవంతుడూ, సకలధర్మము లెఱిగినవాడూ, దయామయుడూ, భక్తులయందు వాత్సల్యము కలవాడూ, దర్శనమాత్రంతో అన్ని పాపాలనూ తొలగించువాడూ అయిన శంకరుడు సంతోషించి పరిశుద్ధములైన మనస్సులు కలిగిన ప్రచేతసులతో ఇలా అన్నాడు.

సీ. వినుఁడు నృపాల నందనులార! మీ మదిఁ గల తలం పెల్లను గానవచ్చె,
మీకు భద్రం బగు, మీ యెడ నే ననుగ్రహబుద్ధిచే నిటు గానఁబడితిఁ,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

గైకొని యిపుడు సూక్ష్మముఁ ద్రిగుణాత్మకము నగు నా ప్రకృతి కంటెను ధరణిని
బరఁగు జీవుని కంటెఁ బరుఁడైన వాసుదేవుని చరణాబ్జముల్ దనరు భక్తి

తే. నర్థి నెవ్వరు భజియింతు రట్టివారు, నాకుఁ బ్రియతముల్, వారికి నయచరిత్రు
లార! యేను బ్రియుండనై భూరి మహిమ, వెలయు చుండుదు, నది గాక వినుఁడ మీరు. 698

*రాజపుత్రులారా! మీ మనస్సులోని అభిప్రాయాన్ని గ్రహించి, మీకు మేలు చేయటం కోసం దర్శనం ఇచ్చాను. భగవంతుడైన శ్రీహరి పాదపద్మాలను భక్తితో సేవించేవారు నాకు మిక్కిలి ఇష్టులు. వారికి నేను ఇష్టుడను.

వ. స్వధర్మ నిరతుండైన పురుషుం డనేక జన్మాంతరసుకృత విశేషంబులం జతుర్ముఖత్వంబు నొంది, తదనంతరంబునం బుణ్యాతిరేకంబున నన్నుం బొంది యధికారాంతంబున నేనును దేవతా గణంబులును నవ్యాకృతంబైన యే హరిపదంబును బొందుదు, మట్టి పదంబు భాగవతుండు దనంతనె పొందుం, గావున మీరు భాగవతత్వంబు నొందుటం జేసి నాకు బ్రియంబు ఘటియింపుఁడు, భాగవత జనంబులకు నా కంటె నధిక ప్రియుండు లేఁడు, గాన వివిక్తంబును జప్యంబును బవిత్రంబును మంగళంబును నిశ్రేయస కరంబును నైన నా వచనంబు నాకర్ణింపుఁడు, సర్గాదిని బ్రహ్మ నిజనందనుల కెఱింగించిన శ్రీహరి స్తోత్రంబు మీకు నెఱింగింతు, వినుం డది యెట్టిదనిన. 699

* పెక్కు జన్మాలలో స్వధర్మాన్ని ఆచరించిన పుణ్యంచేత పురుషుడు బ్రహ్మత్వమును పొందుతాడు. అంతకంటె ఎక్కువ పుణ్యం చేసినవాడు నన్ను పొందుతాడు. నేను బ్రహ్మాది దేవతలు అధికారాంతంలో పొందే విష్ణుపదాన్ని హరిభక్తుడు తనంతతానే పొందగలడు. మీరు భాగవతులు కాబట్టి నాకు సంతోషం కలిగించండి. భక్తులకు నాకంటే ఇష్టుడు మరొకడు లేడు. కాబట్టి రహస్యం, పవిత్రం, శుభప్రదం, మోక్షప్రదం అయిన నా ఉపదేశాన్ని విని జపించండి. సృష్టి మొదట బ్రహ్మ తన పుత్రులకు చెప్పిన శ్రీహరి స్తోత్రాన్ని మీకు ఇప్పుడు చెపుతాను.

క. వనజాసనుఁ డాత్మజు లగు, సనకాదులఁ జూచి పలికె సమ్మతితోడన్
వినుఁడు కమారకులారా!, వనజోదరు మంగళ స్తవం బెఱిఁగింతున్. 700

* బ్రహ్మ పుత్రులయిన సనకాదులను చూచి యిలా అన్నాడు. పుత్రులారా! వినండి. మీకు శుభప్రదమైన నారాయణ స్తోత్రాన్ని చెపుతాను.

వ. అని హరి నుద్దేశించి వారలు విన నిట్లనియె, ' నో యీశా! యాత్మవేదులైన వారలకు భవదీ యోత్కర్షంబు స్వానందలాభకరంబు గావున నట్టి స్వానందలాభంబు మాకుం గలుగ వలయు, నీవు పరిపూర్ణానంద స్వరూపుండ, విట్టి సర్వాత్మకుండవైన నీకు నమస్కరింతు నని వెండియు నిట్లనియె.701

* బ్రహ్మ తన పుత్రులు వింటుండగా శ్రీహరిని తలచి ఇలా అన్నాడు. ఈశ్వరా! ఆత్మజ్ఞానులకు నీ ఉత్కర్షం ఆనందం కలిగిస్తుంది. కాబట్టి అట్టి ఆనందం మాకు కలుగుగాక! నీవు సంపూర్ణానంద స్వరూపుడవు. నీకు నమస్కారం అని మళ్ళీ ఇలా అన్నాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సీ. పంకజనాభాయ సంకర్షణాయ శాం, తాయ విశ్వప్రబోధాయ భూత
సూక్ష్మేంద్రియాత్మనే సూక్ష్మాయ వాసుదే, వాయ పూర్ణాయ పుణ్యాయ నిర్వి
కారాయ కర్మనిస్తారకాయ త్రయీ, పాలాయ త్రైలోక్యపాలకాయ
సోమరూపాయ తేజోబలాఢ్యాయ స్వ, యం జ్యోతిషే దురంతాయ కర్మ

తే. సాధనాయ పురాపురుషాయ యజ్ఞ, రేతసే జీవతృప్తాయ పృథ్వీరూప
కాయ లోకాయ నభసేఽన్తకాయ విశ్వ యోనయే విష్ణవే జిష్ణవే నమోఽస్తు. 702

* లోకాత్మకమైన పద్మము నీ బొడ్డున ఉంటుంది. అహంకారానికి అధిష్ఠాత వయిన సంకర్షణుడవు నీవు. నీవు శాంతుడవు. విశ్వమునకు ఉపదేశకుడవు. తన్మాత్రలకు, ఇంద్రియాలకు నీవే ఆశ్రయము. నీవు అవ్యక్తుడవు. చిత్తమునకు అధిష్ఠాత వయిన వాసుదేవుడవు నీవు. నీవు విశ్వమెల్లా నిండినవాడవు. పుణ్యశరీరుడవు. నిర్వికారుడవు. కర్మముల నుండి దాటించువాడవు. వేదసంరక్షకుడవు. ప్రాణరూపంలో ముల్లోకాలను కాపాడే వాయురూపుడవు. నీవు సోమరూపుడవు. తేజో బలములు కలవాడవు. స్వయంగా ప్రకాశిస్తావు. నీవు అంతములేని వాడవు. కర్మములకు సాధనమైనవాడవు. పురాణ పురుషుడవు. యజ్ఞఫల రూపుడవు. జీవ తృప్తుడవు. భూ స్వరూపుడవు. లోక స్వరూపుడవు. ఆకాశం నీవే. నీవు ముఖాగ్నిచేత లోకాన్ని దహిస్తావు. నీవు సృష్టికర్తవు. విష్ణుడవు. జిష్ణుడవు. నీకు నమస్కారం.

సీ. స్వర్గాపవర్గ సుద్వారాయ సర్వ ర, సాత్మనే పరమహంసాయ ధర్మ
పాలాయ సద్ధిత ఫలరూపకాయ కృ, ష్ణాయ ధర్మాత్మనే సర్వశక్తి
యుక్తాయ ఘన సాంఖ్య యోగీశ్వరాయ హి, రణ్య వీర్యాయ రుద్రాయ శిష్ట
నాథాయ దుష్ట వినాశాయ శూన్య ప్ర, వృత్తాయ కర్మణే మృత్యవే వి

తే. రాట్ఛరీరాయ నిఖిల ధర్మాయ వాగ్వి, భూతయే నివృత్తాయ సత్పుణ్య భూరి
వర్చసేఽఖిల ధర్మదేహాయ చాత్మ, నేఽ నిరుద్ధాయ నిభృతాత్మనే నమోఽస్తు. 703

* స్వర్గాన్ని, మోక్షాన్ని పొందటానికి నీవే సాధనం. నీవు జలరూపుడవు. సూర్యుడవు. ధర్మరక్షకుడవు. మంచివారికి హితమైన ఫలాలను ప్రసాదిస్తావు. నీవు కృష్ణుడవు. ధర్మాత్ముడవు. సర్వశక్తి యుక్తుడవు. నీవు కపిలుడవు. హిరణ్యగర్భుడవు. అగ్నిరూపుడవు. రుద్రుడవు. శిష్టరక్షకుడవు. దుష్టశిక్షకుడవు. శూన్యప్రవృత్తుడవు. నీవు కర్మ స్వరూపుడవు. నీవు మృత్యుదేవతవు. నీవు విరాట్ శరీరాన్ని ధరిస్తావు. నీవు సర్వధర్మ స్వరూపుడవు. వాక్ స్వరూపుడవు. నివృత్తుడవు. గొప్ప వర్చస్సు కలవాడవు. సకల ధర్మదేహుడవు. ఆత్మ స్వరూపుడవు. అనిరుద్ధుడవు. వృద్ధిక్షయాలు లేనివాడవు. నీకు నమస్కారం.

తే. సర్వ సత్తాయ దేవాయ సన్నియామ, కాయ బహిర న్తరాత్మనే కారణాత్మ
నే సమస్తార్థ లిఙ్గాయ నిర్గుణాయ, వేధసే జితాత్మక సాధవే నమోఽస్తు. 704

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* నీవు సర్వ సత్త్వుడవు. దేవుడవు. నియామకుడవు. బయటా లోపలా వ్యాపించి ఉంటావు. నీవు సమస్తార్థచిహ్న స్వరూపుడవు. నిర్గుణుడవు. సృష్టికర్తవు. జితాత్మక సాధు స్వరూపుడవు. నీకు నమస్కారం.

వ. అని మఱియుఁ బ్రద్యుమ్నుం డవు నంతరాత్మవు సమస్త శేషకారణుండవు చాతుర్హోత్రరూపుండవు నంతకుండవు సర్వజ్ఞుండవు జ్ఞాన క్రియా రూపుండవు నంతఃకరణ వాసివియు నైన నీకు నమస్కరింతునని. 705

* నీవు ప్రద్యుమ్నుడవు. నీవు అంతరాత్మవు. సమస్త శేషకారణుండవు. నాలుగు హోత్రములు నీవే. నీవు సర్వము తెలిసినవాడవు. నీవు జ్ఞానక్రియా స్వరూపుడవు. అంతఃకరణమందు నివసిస్తావు. నీకు నమస్కారం.

క. అనఘా! దేవ! భవత్పద, వనరుహ సందర్శనేచ్ఛ వఱలిన మాకున్
విను వైష్ణవ సత్కృతమై, యెనయు భవద్దర్శనంబు నీవె మహాత్మా! 706

* మేము నీ పాదపద్మాలను చూడగోరుతున్నాము. పరమ భక్తులు పూజించిన నీ దర్శనాన్ని మాకు ప్రసాదించు.

వ. అది యెట్టి దనిన. 707

క. అనఘ! సకలేంద్రియగుణాం, జనమును భక్త ప్రియంబు జలదశ్యామం
బును సౌందర్య సమగ్రము, ననుపమమును నిత్య మంగళావహ మగుచున్. 708

* నీ రూపం సర్వేంద్రియాలకు ఆనందం కల్గిస్తుంది. భక్తులకు ప్రియమైనది. సంపూర్ణమైన సౌందర్యం కలది. సాటిలేనిది. శాశ్వతమైన శుభాలను సమకూరుస్తుంది.

వ. మఱియును. 709

సీ. అళికులోపమ లసదలక శోభిత మగు, నమృతాంశు రేఖానిభాననమును
సమకర్ణ దివ్య భూషా ప్రభాకలితంబు, సుందర భ్రూనాస సురుచిరంబు
సలలిత కుంద కుట్మల సన్నిభ ద్విజ, పూరిత స్నిగ్ధ కపోల యుగముఁ
బద్మ పలాశ శోభన లోచనంబును, మందస్మితాపాంగ సుందరమును

తే. సస్మితాలోక సతత ప్రసన్న ముఖముఁ, గంబు సుందర రుచిర మంగళ గళంబు
హారమణి కుండల ప్రభాపూర కలిత, చారు మృగరాజ సన్నిభ స్కంధ యుతము. 710

* తుమ్మెదల గుంపువలె నీ తలవెంట్రుకలు నల్లగా శోభిస్తాయి. నీ ముఖం చంద్రునికి సాటి వస్తుంది. దివ్య భూషణాల కాంతులతో నీ చెవులు ప్రకాశిస్తాయి. నీ కనుబొమలు, ముక్కు మిక్కిలి సొగసైనవి. నీ దంతాలు మొల్ల మొగ్గలవలె తెల్లగా ఉంటాయి. నీ చెక్కిళ్లు నిగ్గు దేరుతుంటాయి. నీ కన్నులు కలువరేకులవలె ప్రకాశిస్తాయి. నీ కడకన్నులు చిరునవ్వులను చిందుతాయి. నీ ముఖం ఎప్పుడూ చిరునవ్వుతో ప్రసన్నంగా ఉంటుంది. నీ కంఠం శంఖానికి సాటి. మణికుండలాల కాంతులతో నీ మేను జిగేలుమంటుంది. నీ నడుము సింహం నడుములాగా సన్నగా ఉంటుంది.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. వెండియు శంఖ చక్ర గదా పద్మ కలితాయత బాహు చతుష్టయంబును, వైజయంతీ వనమాలికా కౌస్తుభమణి శ్రీవిరాజితంబును, నిత్యానపాయిని యయిన యిందిరా సుందరీ రత్న పరిస్పందంబునం దనరి తిరస్కృత నికషోపల వక్షస్థలంబును, నుచ్ఛ్వాస నిశ్వాసంబులం జంచలంబులైన వళిత్రయ రుచిర ప్రకాశమాన దళోదరంబును, బూర్వవినిర్గత నిఖిల విశ్వంబునుం బ్రవిష్టంబుఁ జేయురీతి నొందు సలిలావర్తసన్నిభ గంభీరనాభీ వివరంబును, బంకజ కింజల్క విభాసిత దుకూలనిబద్ధ కనక మేఖలా కలాప శోభితశ్యామ పృథు నితంబ బింబంబును, నీల కదళీ స్తంభరుచిరోరు యుగళంబును, సమచారు జంఘంబును, నిమ్నజాను యుగళంబును, బద్మపత్త్ర భాసుర పాదద్వయంబును, మదీయాంతరంగ తమోనివారక నిర్మల చంద్రశకల సన్నిభనఖంబును, గిరీట కుండల గ్రైవేయహార కేయూర వలయ ముద్రికా మణి నూపురాది వివిధ భూషణ భూషితంబును, నిరస్త సమస్త నతజన సాధ్వసంబును, భక్తజన మనోహరంబును సర్వమంగళాకరంబును నైన భవద్దివ్య రూపంబుఁ దామసజన సన్మార్గ ప్రదర్శకుండవైన నీవు మాకుఁ జూపి మమ్ముఁ గృతార్థులం జేయుమని వెండియు నిట్లనియె. 711

* నీ నాల్గుచేతులలో శంఖం, చక్రం, గద, పద్మం ఉంటాయి. "వైజయంతి"అనే వనమాలికను, "కౌస్తుభం"అనే మణిని, లక్ష్మీదేవి అనే రత్నపుటద్దమును నీవు రొమ్మున ధరిస్తావు. అందుచేత నీ రొమ్ము గీటురాయివలె ఉంటుంది. రావి ఆకువంటి నీ పొట్ట మీద ఏర్పడిన మూడుముడుతలు నీ ఉచ్ఛ్వాస నిశ్వాసాలకు కదలుతుంటాయి. నీటి సుడిగుండంవలె లోతైన నీ నాభిరంధ్రం పూర్వం బయటికి వచ్చిన సర్వప్రపంచమునూ మరల లోపలికి తీసుకొనునట్లు ఉంటుంది. నీ నల్లని బలిష్ఠమైన కటిప్రదేశంపై పద్మకేసరాల రంగుగల పట్టుపీతాంబరం, బంగారు మొలనూలూ ప్రకాశిస్తుంటాయి. నీ తొడలు నల్లని అరటి బోదెలవలె మెరుగులు చిమ్ముతాయి. నీ పిక్కలు సమంగా అందంగా ఉంటాయి. నీ మోకాళ్ళు పల్లంగా ఉంటాయి. నీ పాదాలు తామరరేకులవలె ఉంటాయి. నీ గోరు నా మనస్సులోని చీకటిని పారదోలు నెలవంకవలె ఉంటుంది. కిరీటం, కుండలాలు, కంఠహారాలు, ముత్యాల దండలు, భుజకీర్తులు, కంకణాలు, ఉంగరాలు, మణులు తాపిన అందెలు మొదలైన నానావిధాల నగలతో నీ శరీరం అలంకరింపబడి ఉంటుంది. నీ దివ్య రూపం భక్తుల సమస్త పాపాలనూ పోగొడుతుంది. భక్తుల మనస్సులకు ఆనందం కలిగిస్తుంది. నీ రూపం సర్వశుభాలకు నిలయం. నీవు అజ్ఞానులకు మంచి మార్గాన్ని చూపిస్తావు. నీవు మాకు నీ దివ్య రూపాన్ని చూపి మమ్మల్ని ధన్యుల్ని చేయవలసినదిగా వేడుకుంటున్నాము.

సీ. ఆత్మకుఁ బరిశుద్ధి నర్థించు వారికి ధ్యేయ వస్తువు భవద్దివ్యమూర్తి!
యంచిత స్వర్గరాజ్యాభిషిక్తున కైన సమధిక స్పృహణీయతముఁడ వీవు,
సద్భక్తియుత భక్తజన సులభుండవు దుష్టాత్ములకుఁ గడు దుర్లభుండ.
వాత్మదర్శనులకు నరయ గమ్యుండవు నై యర్థి విలసిల్లు దనఘచరిత!

తే. యిట్టి నిఖిల దురారాధ్యు నీశు నిన్ను, నెఱయ సుజనులకైన వర్ణింపరాదు,
వఱల నెవ్వఁడు పూజించువాడు విడువఁ, జాలునే పద్మదళ నేత్ర! సచ్చరిత్ర! 712

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఆత్మ పరిశుద్ధిని కోరే వారికి నీ దివ్యమూర్తి ధ్యానింపదగినది. స్వర్గాధిపతికి అయిననూ నీవు కోరదగినవాడవే. నీవు భక్తులకు సులభుడవు. దుష్టులకు దుర్లభుడవు. ఆత్మదర్శనులు నిన్ను పొందగలరు. నీవు దురారాధ్యుడవు. నిన్ను సజ్జనులు కూడ వర్ణింపలేరు. నిన్ను పూజించువాడు నిన్ను విడువలేడు.

చ. ఎనసిన భక్తి యోగమున నే భవదీయపదాబ్జ మొందఁగా
ననయముఁ గోరువాఁడు చటులాగ్రహభీషణ వీర్యశౌర్య త
ర్జనములచే ననూనగతి సర్వజగంబులు సంహరించు న
య్యనుపముఁడైన కాలుని భయంబును బొందఁడు సుమ్ము కావునన్. 713

* భక్తియోగంచేత నీ పాదపద్మాలను ఆశ్రయించినవాడు తీవ్రకోపంతో బెదరిస్తూ సర్వలోకాలనూ ధ్వంసం చేసే యమునికి కూడా భయపడడు.

తే. ఇట్టి నీ పాదమూలంబు లెవ్వఁడేని, పొంది ధన్యాత్ముఁడౌ నట్టి పుణ్యుఁ డొందు
మనము లోపలఁ గోరునే మఱచియైన, నవ్యయానంద! గోవింద! హరి! ముకుంద! 714

* నీ పాదమూలాన్ని ఆశ్రయించిన పుణ్యాత్ముడు మరచిపోయి అయినా మనస్సులో మరొకటి కోరుకొనడు.

క. హరి! నీ భక్త జనులతో, నిరుపమగతిఁ జెలిమిసేయు నిమిషార్ధముతో
సరిగాదు మోక్ష మనిన న, చిరశుభ మగు మర్త్య సుఖముఁ జెప్పఁగ నేలా? 715

* నీ భక్తులతో చెలిమి చేసే అరనిముసంతో మోక్షం కూడా సమానం కాదు. ఇక క్షణికాలయిన లౌకిక సుఖాలను గూర్చి చెప్పేదేమిటి?

క. దురిత వినాశక పదపం, కరుహ! భవత్కీర్తి తీర్థకణచయ బాహ్యం
తర సేక ధూత కల్మష, పురుషులు ధరమీఁదఁ దీర్థభూతులు గారే! 716

* పాపాలను నశింపజేసే పాదపద్మాలు కల పరమ పురుషా! నీ కీర్తి అనే జలకణాలతో లోపలి, బయటి మాలిన్యాన్ని తొలగించుకొన్నవారు పవిత్రులు :

వ. అట్టి భూతదయా సమేతులును రాగాది విరహిత చిత్తులును నార్జవాది గుణ యుక్తులును నయిన భాగవత జనుల సంగంబు మాకుం గలుగంజేయు, మిదియ మమ్మనుగ్రహించుట యని వెండియు నిట్లనియె. 717

* ప్రాణులయందు దయకలవారూ, రాగద్వేషాలు లేని మనస్సు కలవారూ, కపటం లేనివారూ అయిన సద్భక్తుల సహవాసాన్ని మాకు కలుగచెయ్య. ఇదే మమ్ములను అనుగ్రహించడం.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

చ. సరసిజనాభ! సత్పురుష సంగసమంచిత భక్తి యోగ వి
స్ఫురణ ననుగ్రహింపఁబడి శుద్ధము నొందినవాని చిత్త మ
స్థిర బహిరంగముం గనదు, చెందదు భూరితమస్స్వరూపసం
సరణ గుహం జిరంబు గనఁజాలు భవన్మహనీయతత్త్వమున్ 718

* సత్పురుష స్నేహం వల్ల సంప్రాప్తమైన భక్తియోగంచేత పరిశుద్ధుడయిన వాని మనస్సు అస్థిరాలైన బాహ్య విషయాలలో చిక్కుకొనదు. తమోరూపమైన సంసారగుహలో ప్రవేశించదు (వినాశం పొందదు). అది స్వరూపాన్ని చక్కగా తెలుసుకోగలదు.

వ. అది యెట్టిదనిన. 719

సీ. అరయంగ నేమిటి యందు నీ విశ్వంబు విదితమై యుండు నీ విశ్వమందు
నేది ప్రకాశించు? నెప్పుడు నట్టి స్వయంజ్యోతి నిత్యంబు నవ్యయంబు
నాకాశమును బోలి యవిరళ వ్యాపక మగు నాత్మతత్త్వంబు నధిక మహిమ
నమరు పరబ్రహ్మ మగు నని పల్కి యి ట్టనియె నవిక్రియుండైన వాఁడు

తే. నెవ్వఁ డాతఁడు దనయందు నెపుడు నాత్మ, కార్యకరణ సమర్థంబు గాని భేద
బుద్ధి జనకంబు నాఁదగు భూరిమాయఁ, జేసి విశ్వంబు సత్యంబుగా సృజించె. 720

* దేనిలోపల ఈ విశ్వం ప్రకాశిస్తుందో ఈ విశ్వం లోపల ఏది ప్రకాశిస్తుందో అటువంటి స్వయంప్రకాశమూ, శాశ్వతమూ అయిన ఆత్మతత్త్వమే పరబ్రహ్మం. ఆ పరబ్రహ్మం వికారం లేనిది. అతడు భేద బుద్ధిని కలిగించే మాయచేత విశ్వాన్ని సృజించాడు.

ఆ. మరలఁ మరలఁ బెక్కుమాఱు లీ విశ్వంబు, జనన వృద్ధి విలయ సంగతులను
నందఁ జేయుచుండు నట్టి యీశ్వరుఁడవై, తనరు నిన్ను నాత్మ తత్త్వముగను. 721

మాటిమాటికీ ఈ విశ్వాన్ని పుట్టించి, పోషించి, ధ్వంసం చేసే ఈశ్వరుడవు నీవే అని తెలుసుకున్నాము.

వ. తెలియుదు మని వెండియు నిట్లనియె, యోగపరాయణు లగువారు శ్రద్ధా సమన్వితులై క్రియాకలాపంబుల నంతఃకరణోపలక్షితం బయిన భవదీయ రూపంబు యజింతురు, వారు వేదాగమతత్త్వ జ్ఞానులు, నీ వాద్యుండవును ననాదియు నద్వితీయుండవును మాయాశక్తి యుక్తుండవునునై విలసిల్లుచుండుదు వట్టి మాయాశక్తిచేత. 722

* శ్రద్ధతో స్వకర్మలను ఆచరిస్తూ నీ రూపాన్ని ఆరాధించే యోగులే వేదాగమ తత్త్వజ్ఞానులు. నీవు ఆద్యుడవు. అద్వితీయుడవు.

సీ. చతురాత్మ! సత్త్వరజస్తమోగుణములు వరుస జనించెను, వాని వలన
మహదహంకార తన్మాత్రనభోమరు దనల జలావని ముని సుపర్వ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

భూతగణాత్మక స్ఫురణ నీ విశ్వంబు భిన్న రూపమున నుత్పన్న మయ్యె,
దేవ! యీ గతి భవదీయ మాయను జేసి రూఢిఁ జతుర్విధ రూపమైన

తే. పురము నాత్మాంశమునఁ జెందు పురుషుఁ డింద్రి, యములచే విషయ సుఖము లనుభవించు
మహిని మధుమక్షికాకృత మధువుఁ బోలి, యతనిఁ బురవర్తి యగు జీవుఁ డంద్రు మఱియు.723

* నీ మాయాశక్తిచేత సత్త్వ రజస్తమో గుణాలు వరుసగా జన్మించాయి. ఆ త్రిగుణాలవల్ల మహత్తూ, అహంకారము, పంచతన్మాత్రలు, ఆకాశము, గాలి, అగ్ని, నీరు, భూమి, ఋషులు, దేవతలు, భూతగణాలు మున్నగు విశ్వం పుట్టింది. ఈ విధంగా మాయచేత నీవు సృజించిన చతుర్విధ రూపమైన పురాన్ని (దేహాన్ని) ఆత్మాంశలో పురుషుడు ప్రవేశించి తేనెను త్రాగునట్లు ఇంద్రియాలతో విషయ సుఖాలను అనుభవిస్తాడు. అతనిని జీవుడు అని అంటారు.

వ. ఇట్టి జగత్సర్జకుండవైన నీవు. 724

క. భూత గణంబుల చేతనె, భూతగణంబులను మేఘ పుంజంబుల ని
ర్ధూతముగఁ జేయు ననిలుని, భాతిని జరియింపఁ జేసి పౌరుష మొప్పన్. 725

* నీవు జగత్తుకు సృష్టికర్తవు. మేఘాలను చెదరగొట్టే పెనుగాలిలాగా నీవు ప్రాణులచేతనే ప్రాణులను నశింపజేస్తావు.

తే. రూఢిఁ దత్క్రియాలబ్ధ రూపుఁ డవును, సుమహిత స్ఫురదమిత తేజుఁడవుఁ జండ
వేగుఁడవు నయి ఘన భుజా విపుల మహిమ, విశ్వసంహార మర్థిఁ గావింతు వీశ! 726

* ఆయా కార్యాలకు ఆయా రూపాలను పొంది, గొప్ప తేజస్సుతో, తీవ్రవేగంతో, గొప్ప భుజబలంతో నీవు విశ్వసంహారం చేస్తావు.

వ. అది యెట్లనిన. 727

క. ఇతి కర్తవ్య విచారక, మతిచేఁదగ నెప్పుడుం బ్రమత్తంబును సం
చిత విషయ లాలసము నూ, ర్జిత లోభము నైన యట్టి సృష్టి గడంకన్. 728

తే. అప్రమత్తుండ వగుచుఁ బద్మాక్ష! నీవు, మ్రింగుదువు చాల నాఁకట వ్రేఁగు చుండి
నాలుకలు గ్రోయు భూరిపన్నగము వాతఁ బడిన యెలుకను భక్షించు పగిది ననఘ! 729

* ఆకలి బాధతో నాలుకలు చాచుపాము తన నోటబడిన ఎలుకను తిన్నట్లు విషయ సుఖాలలో తగుల్కొని మదించి కర్తవ్యాన్ని ఎరుగని సృష్టిని నీవు మెలకువతో మ్రింగివేస్తావు.

చ. అనిశము నస్మదీయగురుఁడైన సరోరుహ సంభవుండు న
మ్మనువులు నాత్మసంశయము మాని భజించు భవత్పదాబ్జముల్

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

మనమున నిల్పి యుష్మదవమాన మహావ్యథఁ జెందునట్టి స
జ్జనుఁడు పరిత్యజించునె? భుజంగమతల్పక! భక్త కల్పకా! 730

క. కావున నాకును సూరి జ, నావళికిని సర్వసంశయంబులు వాపం
గావను బ్రోవను దగు గతి, నీవని వినుతించు నట్టి యీ స్తవ మెలమిన్. 731

* నా తండ్రియైన బ్రహ్మదేవుడు, మనువులు దృఢ విశ్వాసంతో నిత్యమూ కొలిచే పాదపద్మాలను సజ్జనుడు విడిచి పెట్టడు.

నీ నిరాదరణవల్ల అతడు గొప్ప వ్యథకు గురి అవుతాడు. కాబట్టి నాకూ, పండితులకూ సర్వసందేహాలను తొలగించి కాపాడగలవాడవు నీవే!

వ. రుద్రుండు ప్రచేతసుల కెఱింగించి వెండియు నిట్లనియెఁ, బ్రచేతసులారా! యిట్టి యోగాదేశ నామకంబైన యీ స్తోత్రంబు బహువారావృత్తిచేఁ బఠించి మనంబున ధరియించి సమాహిత చిత్తులై మీరందఱు నాదరంబున విశ్వాసయుక్తులును, స్వధర్మాచార వంతులును భగవదర్పితాశయులును నై జపియించుచు సర్వభూతావస్థితుండు నాత్మారాముండు నైన సర్వేశ్వరుని నుతించుచు ధ్యానయుక్తంబుగాఁ బూజించుచుండుఁడు, తొల్లి యీ స్తోత్రంబు భగవంతుండైన పద్మసంభవుండు సిసృక్షు వగుచు నాత్మజులమైన మాకును సృజియింప నిచ్చగించు భృగ్వాదులకును నెఱింగించె, మేము నా భృగ్వాదులును ప్రజాసర్గంబునందు బ్రహ్మ చోదితులమై యీ స్తోత్రంబునం జేసి విధ్వస్త సమస్త తమోగుణులమై వివిధ ప్రజాసర్గంబు గావించితిమి, కావున నీ స్తోత్రంబు నెల్లప్పుడు నేకాగ్ర చిత్తుండును వాసుదేవ పరాయణుండునై యెవ్వండు జపియించు, వాఁడు వేగంబె శ్రేయస్సును బొంది తదీయ జ్ఞాన ప్లవంబున వ్యసనార్ణవ రూపంబయిన సంసారంబును సుఖతరంబుగఁ దరియించు, నిట్టి మదుపదిష్టంబయిన శ్రీహరి స్తవంబు నెవ్వండు సదువుచు దురారాధ్యుండైన శ్రీహరిం బూజించు వాఁడు మదుక్త స్తోత్ర గాన సంతుష్టుండును శ్రేయస్సులకు నేకాశ్రయ భూతుండును నగు, శ్రీమన్నారాయణుని వలన సమస్తాభీష్టంబులం బొందు, నెవ్వండు ప్రభాతంబున లేచి ప్రాంజలియు శ్రద్ధా సమన్వితుండునై యీ మంగళస్తవరాజంబును విను, వినుపించు వాఁడు కర్మబంధ విముక్తుండగు నని మఱియు నిట్లనియె. 732

* అని కొనియాడినట్టి స్తవమును రుద్రుడు ప్రచేతసులకు చెప్పి మళ్లీ యిలా అన్నాడు. ప్రచేతసులారా! ఈ స్తోత్రం పేరు 'యోగాదేశము''. దీనిని పలుమారు వల్లించి మనస్సులో నిలిపి విశ్వాసంతో జపిస్తూ హరిని పూజించండి. ఈ స్తోత్రాన్ని ప్రజా సృష్టిచేయ గోరి పుత్రులమయిన మాకూ, భృగ్వాదులకూ బ్రహ్మ ఉపదేశించాడు. ప్రజాసృష్టి చేయుటకు బ్రహ్మ పురికొల్పగా మేమూ, ఆ భృగ్వాదులూ ఈ స్తోత్రాన్ని జపించాము. అందువల్ల మా తమోగుణం నశించింది. వివిధ ప్రజలను సృష్టించాము. కాబట్టి ఏకాగ్రతతో శ్రీహరిపై మనస్సు నిల్చి ఈ స్తోత్రాన్ని జపించేవాడు కొద్ది కాలంలోనే శ్రేయస్సును పొందుతాడు. ఆ జ్ఞానం అనే నావచేత దుఃఖమయమైన సంసార సముద్రాన్ని మిక్కిలి తేలికగా దాటగలడు. నేను మీకు ఉపదేశించిన

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

శ్రీహరి స్తవాన్ని పఠిస్తూ శ్రీహరిని పూజించేవాడు శ్రేయస్సులకు ఏకాశ్రయమైన నారాయణునివల్ల కోరిన కోర్కెలను పొందుతాడు. వేకువయందు శ్రద్ధతో ఈ స్తోత్రాన్ని వినినా లేక యితరులకు వినిపించినా, కర్మబంధాలనుండి విముక్తుడౌతాడు.

క. నరదేవతనయులారా!, పురుషాధీశుండుఁ బరమపురుషుఁడు నగు నీ
శ్వరు సుస్తోత్రము మీ కా, దరమునఁ దెలిపితిని, మీరు దద్దయు భ క్తిన్. 733

క. ఏకాగ్రచిత్తులును సు, శ్లోకులునై జపము సేయుచును ఘనతపముం
గైకొని చేసిన మీకును, జేకుఱు మహితేప్సితార్థ సిద్ధి గడంకన్. 734

క. అని యీ గతి నుపదేశం, బొనరించి సదాశివుండు నొగి వారలచే
తను బూజితుఁడై వారలు, గన నంతర్ధానుఁ డయ్యెఁ గౌతుక మొప్పన్. 735

* రాజపుత్రులారా! పురుషోత్తముడైన శ్రీహరి స్తోత్రమును మీకు ఎరిగించాను. మీరు ఏకాగ్రతతో ఈ స్తోత్రమును జపిస్తూ గొప్ప తపస్సు చేయండి. మీ కోర్కెలు సిద్ధిస్తాయి అని ఉపదేశించి ప్రచేతసులు చేసిన పూజలను గ్రహించి శివుడు అంతర్ధాన మయ్యాడు.

వ. అంత. 736

తే. తివుట వారలు రుద్రోపదిష్టమైన, యచ్యుత స్తవము జపించు చయుత సంఖ్య
వత్సరము లుగ్ర తపము దుర్వార వారి, మధ్యమునఁ జేయుచున్న సమయమునందు. 737

* రుద్రుడు ఉపదేశించిన నారాయణ స్తోత్రమును జపిస్తూ ప్రచేతసులు పదివేల సంవత్సరాలు నీటి నడుమ నిలబడి భయంకరమైన తపస్సు చేశారు.

-: నారదుండు ప్రాచీన బర్హికి జ్ఞాన మార్గమును దెలియఁ జేయుట :-

వ. ఘనకర్మాసక్త చిత్తుండై యున్న ప్రాచీనబర్హి కడకు నధ్యాత్మవేదియుం గృపాళువు నైన నారదుండు సనుదెంచి యా రాజునకు జ్ఞాన బోధంబు సేయుకొఱకు నతనితో నిట్లనియె, రాజా! యీ కర్మంబునం జేసి యెట్టి శ్రేయస్సు నభిలషించుచున్న వాఁడవట్టి యనిష్ట నిరసనంబును నభీష్ట ప్రాప్తి కరంబు నయిన శ్రేయం బీ కర్మంబు వలన లభింప దనినం బ్రాచీనబర్హి నారదున కిట్లనియె. 738

* ఒకనాడు కర్మాసక్తుడయిన ప్రాచీనబర్హి వద్దకు అధ్యాత్మ తత్త్వవేత్త అయిన నారదమహర్షి దయతో విచ్చేసి ఈ విధంగా జ్ఞానబోధ చేశాడు. 'రాజా! దుఃఖమును తొలగించి, కోర్కెలను ప్రసాదించు శ్రేయస్సును నీవు కోరుతున్నావు. కాని అట్టి శ్రేయస్సు నీకు ఈ కర్మలవల్ల లభించదు'. అనగా విని ప్రాచీనబర్హి నారదునితో ఇలా అన్నాడు.

సీ. అనఘ! మునీంద్ర! మహాభాగ! యేను గర్మాపహత జ్ఞాని నగుచు మోక్ష
మెఱుఁగంగ లే నైతి నిట్టి నా కిప్పుడు గడు విమలంబును గర్మబంధ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నాశకంబును నగు జ్ఞానోపదేశంబు గావింపు మతిదయాకార! కూట
ధర్మంబులగు గేహతతులందుఁ జెంది జా, యా తనూజాత ధనాదికములె

తే. భూరి పురుషార్థములు గాఁగ బుద్ధిఁ దలఁచు, మతివిహీనుండు సంసార మార్గములను
దగఁ బరిభ్రామ్యమాణుఁడై యొగిని మోక్ష, పదము నొందంగఁ జాలఁడు భవ్యచరిత! 739

* మహానుభావా! కర్మాసక్తివల్ల నాకు జ్ఞానం నశించింది. అందుచేత నేను శ్రేయస్సును (మోక్షాన్ని) తెలుసుకోలేక పోయాను. కాబట్టి నాకు ఇప్పుడు కర్మబంధాలను నిర్మూలించే నిర్మలమైన జ్ఞానాన్ని ఉపదేశించు. దయామూర్తీ! కపట ధర్మాలకు ఆలవాలాలైన గృహాలలో భార్యాపుత్రులూ ధనధాన్యాలే గొప్ప పురుషార్థాలుగా భావించి సంసార బంధాలలో బద్ధుడైన బుద్ధిహీనుడు మోక్షాన్ని పొందలేడు.

క. అనవుఁడు నతనికి నతఁ డను, ననఘా! యీ యధ్వరంబులందును గృప మా
లిన నీచే విశసింపం, జని కూలిన పసుల వేల సంఖ్యలఁ గనుమా! 740

వ. కావునం బశువ్రాతంబులు త్వదీయవైశసంబును స్మరించు చున్నవై లోహయంత్రమయ శృంగంబులచేత నెప్పుడు నీవు పరలోకంబు నొందెద వప్పుడు నిన్ను హింసింతు మని భవదీయమృతికి నెదురుచూచు చున్న, విట్టి సంకటంబు నొందం గల నీకు నిస్తారకం బయిన యొక్క యితిహాసంబు గల దెఱింగింతు విను మని యిట్లనియె. 741

* ఆ మాటలు విని నారదమహర్షి ప్రాచీనబర్హితో ఇలా అన్నాడు. నీవు యజ్ఞాలలో దయమాలి వేలకొలది పశువులను చంపావు. అవి నీ హింసాకార్యాన్ని స్మరిస్తూ నీవు పరలోకం చేరినపుడు లోహయంత్ర మయా లయిన కొమ్ములతో నిన్ను పొడిచి హింసించాలని నిశ్చయించి నీ చావు కోసం ఎదురు చూస్తున్నాయి. ఇటువంటి గొప్ప ప్రమాదాన్ని పొందబోతున్న నీకు నిస్తారకమైన ఒక ఇతిహాసాన్ని వినిపిస్తాను విను మని ఇలా అన్నాడు.

-: పురంజనోపాఖ్యానము :-

సీ. భూమీశ! విను మయ్య పూర్వకాలమునఁ బురంజనుం డను నొక్క రాజు గలఁడు,
అతని కవిజ్ఞాతుఁ డనుపేరఁ దగిలి విజ్ఞాత చేష్టితుఁ డగు సఖుఁడు కలఁడు,
ఆ పురంజనుఁడు పురాన్వేషియై ధరాచక్రంబుఁ గలయంగ సంచరించి
తన కనురూపమై పెనుపొందు పుర మెందు వీక్షింపఁ జాలక విమనుఁ డగుచు

తే. నే పురము లుర్విఁ బొడఁగనె నా పురములు, గామములఁ గోరు తనకు న క్కామములను
బొందుటకు వానిని ననర్హములుగఁ దన మ, నమునఁ దలఁచి యొకానొకనాఁ డతండు. 742

* పూర్వకాలంలో పురంజనుడు అనే ఒక రాజు ఉండేవాడు. అతనికి అవిజ్ఞాతుడు అనే పేరు కలిగిన మిత్రుడు ఉండేవాడు. అతడు విజ్ఞాత చేష్టితుడు. ఆ పురంజనుడు తాను సకల భోగాలనూ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

అనుభవించటానికి తగిన పురాన్ని వెదకుతూ భూమండలంమంతా తిరిగాడు. కాని అతనికి అలాంటి పురము కన్పించలేదు. అందుకు అతడు దిగులు పడ్డాడు. తాను భూమిమీద చూచిన పురములు, తాను కోరిన కోర్కెలను పొందటానికి అనువైనవి కావని మనస్సులో భావించాడు.

వ. చనుచున్న సమయంబున హిమవత్పర్వత దక్షిణ సానువులందు. 743

సీ. వరనవ ద్వార కవాట గవాక్ష తోరణ దేహళీగోపురముల నొప్పి
ప్రాకార యంత్రవప్రప్రతోళీ పరిఖాట్టాల కోపవనాళిఁ దనరి
సౌవర్ణ రౌప్యాయస ఘన శృంగంబుల రమణీయ వివిధ గేహముల మించి
రథ్యాసభా చత్వరధ్వజ క్రీడాయతన సుచైత్యాపణతతిఁ దనర్చి

తే. మరకత స్ఫటిక విదూర మణి వినూత్న, మౌక్తికాయుత ఖచిత హర్మ్యములు గలిగి
విద్రుమ ద్రుమ వేదుల వెలయు నొక్క, పురముఁ గనియె భోగవతినిఁ బోలు దాని. 744

* ఒకనాడు పురంజనుడు హిమవత్పర్వతం దక్షిణసానువులలో ఒక పురమును చూశాడు. తొమ్మిది ద్వారాలు, తలుపులు, కిటికీలు, బయటి ద్వారం, గుమ్మాలు, గోపురాలు, ప్రహరిపై యంత్రాలు, కోటగోడలు, పెద్ద వీథులు, కోట బురుజులు, ఉద్యానవనాలు, బంగారు వెండి యినుముతో చేసిన పెద్ద శిఖరాలతో మెరిసే సుందర గృహాలు, రాజమార్గాలు, కొలువు కూటాలు, చతుష్పథాలు, జెండా స్తంభాలు, జూదగృహాలు, రచ్చబండలు, అంగళ్ళు; పచ్చలు, స్ఫటికాలు, రత్నాలు, మణులు, క్రొత్త ముత్యాలు తాపిన మేడలు, పగడాలు కూర్చికట్టిన తిన్నెలు మున్నగు సర్వలక్షణాలు కలిగి ఆ పురము నాగులపురమైన పాతాళంలాగా ఉన్నది.

వ. ఇట్లు గనుంగొని యనంతరంబ ముందటం బురబాహ్యాంతరంబున దివ్యద్రుమ లతాకుంజ పుంజంబును, సమద నదద్విహంగ మత్త మధుకర కుల కోలాహల సంకుల జలాశయ శోభితంబును, హిమనిర్ఝ రబిందు సందోహ పరిస్పంద కందళిత మందమలయ మరుదుచ్చలిత ప్రవాళ విటప నళినీతటంబును, బాంధజన మనోరంజనాహ్వాన బుద్ధిజనక కలహంస రాజకీర కోకి లాలాప విరాజమానంబును, మునివ్రత నానావిధ వనమృగవ్రాత బాధా రహితంబును, నైన పురబాహ్యోద్యాన వనంబునందు యాదృచ్ఛికంబుగ నేకైక శతనాయకంబైన యనుచర దశకంబును, బంచమస్తకసర్ప ప్రతీహారుండును దోడరా! జనుదెంచుచున్న భర్తృన్వేషిణియుం గామరూపిణియు నప్రౌఢయు నయినయట్టి. 745

* ఆ పురము వెలుపల దివ్య వృక్షాలతో పొదరిండ్లతో నిండిన ఉద్యానవనం ఉన్నది. అక్కడ పక్షులు, తుమ్మెదలు చేసే ధ్వనులతో సరస్సులు కోలాహలంగా ఉన్నాయి. సెలయేళ్లలోని మంచునీటి మీదుగా వచ్చే పిల్లగాలులకు, కొలనుల ఒడ్డున ఉన్న చెట్ల కొమ్మలూ, చిగురులూ ఊగుతున్నాయి. బాటసారులను పిలుస్తున్నవేమో అన్నట్లుగా రాజహంసలు, చిలుకలు, కోయిలలు తియ్యగా కూస్తున్నాయి. పెక్కరకాల వన్యమృగాలు ఎవ్వరికీ హానిచేయకుండా తిరుగుతున్నాయి. ఆ తోటలో పురంజనుడు ఒక యువతిని

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

చూశాడు. పదిమంది అనుచరులు అమెతో వస్తున్నారు. వారిలో ఒక్కొక్కడు నూరుమందికి నాయకుడు. ఆమెకు కావలిగా ఐదు తలలపాము ముందు నడుస్తున్నది. ఆ స్త్రీ కామరూపిణి, వరునికోసం వెదకుతున్నది.

సీ. ఘన సమవిన్యస్త కర్ణ కుండల రుచుల్ గండభాగంబుల నిండి పర్వఁ
దమ్మిరేకులసిరిఁ దటమటింపఁగ జాలు మెఱుఁగుఁ గన్నులు దలఁ దిరిగి రాఁగ
జఘన సంకలిత పిశంగ నీవీద్యుతి కనక కాంచీరుచిఁ గరము పెనుపఁ
జరణ సరోజ భాసుర చలన్నూపుర ఝుణ ఝుణ ధ్వని నర్మ సరణిఁ జూప

తే. లలిత యౌవన లక్ష్మీ విలాస భాసు, రోదయ వ్యంజిత ప్రభాయుక్త పీన
సమ నిరంతర కుచకుట్మలముల వ్రీడఁ, జెంది పయ్యెదఁ గప్పు బాలేందుముఖిని. 746

వ. మఱియును బాలయు సుదతియు గజగామినియు నయిన యొక్క ప్రమదోత్తమం గాంచి. 747

* ఆమె చెవికుండలాల కాంతి చెక్కిళ్లపై వ్యాపిస్తున్నది. ఆమె కన్నులు తామరపూల రేకులవలె సోగలై తలను చుట్టి వస్తున్నాయి. ఆమె పిరుదులపై ధరించిన పసుపు పచ్చని వలువ బంగారు మొలనూలి కాంతిని అధికం చేస్తున్నది. ఆమె కాలి అందెల ఝుణఝుణ ధ్వనులు మేలమాడు తున్నట్లుగా ఉన్నాయి.

యౌవనం రావటం వల్ల నిండుగా అందంగా ఉన్న చందోయి సిగ్గుపడుతూ పైటతో కప్పుతున్నది. ఆమె దంతాలు తళ తళ మెరుస్తున్నవి. ఆ గజగమన మెల్లగా వస్తున్నది.

క. తరమిడి ప్రేమోద్గమమై, మరువిండ్లం బోలు కన్బొమలు గల తరుణీ
సరసాపాంగ విలోకన, శరపరివిద్ధాంగుఁ డగుచు జనవిభుఁ డనియెన్. 748

* ఆమె కనుబొమలు మన్మథుని ధనుస్సులాగా ఉన్నాయి. ఆమె కడకంటి చూపులు బాణాలలాగా ఉన్నాయి. ఆమె చూపులు తన శరీరానికి తగిలి వలపు కలిగిన రాజు ఇలా అన్నాడు.

క. 'ఎవ్వరి దానవు? జనకుం, డెవ్వఁడు? పేరేమి? భృత్యు లీ పది యొక రిం
దెవ్వరు? సతు లెవ్వరు? మఱి, యివ్వనమున నుండఁ గార్య మెద్ది మృగాక్షీ! 749

క. భవదీయ పురస్సరుఁ డగు, పవనాశనుఁ డెవ్వఁ డతికృపామతి నాకున్
వివరింపు మనుచు వెండియు, ధవళేక్షణఁ జూచి ధరణిధవుఁ డిట్లనియెన్. 750

* "నీవు ఎవరి దానవు? నీ తండ్రి ఎవరు? నీ పేరేమిటి? ఈ పది మంది సేవకులూ ఎవరు? ఈ స్త్రీలు ఎవ్వరు? ఈ అడవిలో ఎందుకు ఉంటున్నావు? నీ ముందు నడుస్తున్న ఈ పాము ఎవరు? నాకు వివరించు" అని రాజు మళ్లీ ఇలా అన్నాడు.

సీ. తరళాక్షి! పతి యగు ధర్ము నన్వేషింపఁ జరియించు హ్రీ యను సతివొ, కాక
రుద్రు నన్వేషించు రుద్రాణివో కాక బ్రహ్మను వెదకు భారతివొ, కాక,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నారాయణుని భక్తిఁ గోరి యన్వేషించు నిందిరవో, కాక యెవ్వరీవు?
త్వత్పాద కామనత్వమునను సంప్రాప్త సకల కాముండగు సరసు నెట్టి

తే వాని వెదకెదు? తరుణీ? భవత్కరాగ్ర, పద్మకోశంబు నేఁడెందుఁ బతిత మయ్యె?
నాకు నెఱిఁగింపఁ దగుదు వివేక చరిత, యని నృపాలుఁడు మఱియు నిట్లనియె సతికి. 751

* నీవు ధర్ముని భర్తగా కోరి వెదకుచున్న హ్రీవా! లేక పరమశివుని వెదకు పార్వతివా? బ్రహ్మను వెదకు భారతివా? శ్రీహరిని వెదకు శ్రీదేవివా? నీ వెవరవు? నీ పాదములను కోరిన రసికుడు సకల కామములను పొందుతాడు కదా! నీవు వెదికే సరసు డెవరు?

క. కర మొప్పఁగ నీ విటు భూ, చర వగుటను హ్రీవి శివవు శారదవును సా
గర కన్యవుఁ గాకుండుటఁ, దరుణీ? పొడగంటి నని పదంపడి పలికెన్. 752

* నీవు నేలపై అడుగులు మోపి తిరుగుతున్నందువల్ల నీవు హ్రీవి, పార్వతివి, సరస్వతివి, లక్ష్మివి కావు అని నేను గ్రహించాను.

సీ. మొనసి యదభ్రకర్ముఁడ నైన నాచేత నిపుడు పాలితమైన యీ పురంబు
సరసిజోదరుని భుజాపాలితోదాత్త లలిత వైకుంఠ మలంకరించు
నిందిరా సుందరి చందంబునను నీ వ లంకరింపఁ గడంగు పంకజాక్షి!
యది గాక తావకీనాపాంగరుచి మోహితాంతరంగుండ నైనట్టి నన్ను

తే. మహిత సవ్రీడ భావ సన్మందహాస, చారు విభ్రమ భ్రూలతా ప్రేరితుఁడుగఁ
దనరు భగవంతుఁ డగునట్టి మనసిజుండు, పడఁతి! యుడుగక పీడింపఁ దొడఁగె నిపుడు. 753

* విష్ణువు పాలించే వైకుంఠాన్ని లక్ష్మీదేవి అలంకరించునట్లు నేను పరిపాలించే ఈ పురాన్ని నీవు అలంకరించు. నీ కడగంటి చూపుల కాంతికి నా మనస్సు లొంగిపోయింది. నీ సిగ్గు, చిరునవ్వు, విలాసాలు వెదజల్లే కనుబొమలు - వీటిచేత పురికొల్పబడి మన్మథుడు నన్ను బాధిస్తున్నాడు.

వ. కావున 754

చ. తరుణి! సుతారలోచన యుతంబును మంజుసుధాసమాన భా
సుర మృదువాక్యయుక్తమును శోభిత కోమల లంబమాన సుం
దర చికురాభిరామము నుదారము నైన భవన్ముఖాబ్జమున్
సురుచిరలీల నెత్తి ననుఁ జూడుము, సిగ్గును జెంద నేటికిన్? 755

* కమనీయమైన కనీనికలు గల కన్నులతో, అమృతంలాగా తీయనైన పలుకులతో, పొడవైన తలవెంట్రుకలతో, సొగసులు విరజిమ్మే నీ ముఖ పద్మాన్ని ఎత్తి నా వంక చూడు. సిగ్గుపడకు."

వ. అని యి ప్రిధంబున నధీరుం డై పలుకు పురంజనుం జూచి యా ప్రమదోత్తమ వీరమోహితయై
సస్మితానన యగుచు నానందంబు నొంది యిట్లనియె. 756

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఇలా ధైర్యం కోల్పోయి పలుకుతున్న వీరుడైన పురంజనుని చూచి వలచి, చిరునవ్వు చిందిస్తూ ఆమె ఇలా అన్నది.

క. పురుషవర! నాకు నీకును, గురువును నామమును గులముఁ గోరి యెఱుఁగ నీ
పురమున నుండుదుఁగా, కీ, పురమును నిర్మించి నట్టి పురుషు నెఱుంగన్. 757

* "పురుష వరేణ్యా! నన్ను, నిన్ను ఎవరు సృష్టించారో నాకు తెలియదు. నీకూ, నాకూ, కులమూ, పేరూ ఏర్పరచిన వారెవరో నాకు తెలియదు. నేను ఈ పురంలో ఉంటాను. కాని ఈ పురాన్ని ఎవరు నిర్మించారో నాకు తెలియదు.

క. వీరుల నా సఖు లీలల, నారత్నము లార్యవినుత! నా చెలు! లీ వృ
ద్ధోరగ మే నిద్రింపఁగ, ధీరత మేల్కాంచి పురము ధృతిఁ బాలించున్. 758

* ఈ పురుషులు నా స్నేహితులు. ఈ స్త్రీలు నా చెలికత్తెలు, ఈ ముసలి పాము నేను నిద్రించినప్పుడు మేల్కొని ఉండి పురాన్ని రక్షిస్తుంది.

వ. వెండియు నిట్లనియె. 759

సీ. మనుజ నాయక! నీవు మద్భాగ్య వశమున నిటకు నేతెంచితి, విపుడు నీకు
మంగళంబగు, నీవు మహితేంద్రియగ్రామ భోగ్యంబు లగు కామపుంజములను
నర్థి సంపాదింతుఁ వనఘాత్మ! యీ నవ ద్వార ప్రయుక్తమై తనరు పురము
నీవు గైకొని యేలు, నీ కంటె దీనికి నధిపుఁ డన్యుండు లేఁ డనఘ! యందు

తే. మదుపనీతములైన కామముల ననుభ, వింపఁగ సమాశత మధిష్ఠింపు మెలమిఁ,
గోరి నీకంటెఁ బ్రియులు నెవ్వారు నాకు? నరసి చూడంగ మనుజేంద్ర! యదియుఁగాక. 760

* రాజేంద్రా! నా అభీష్టం వల్ల నీవు ఇక్కడికి వచ్చావు. నీకు శుభం కలుగుతుంది. నీవు ఇంద్రియాలచేత అనుభవింపదగిన సుఖములను పొందుతావు. తొమ్మిది ద్వారములు కలిగిన ఈ పురమును నీవు స్వీకరించి పరిపాలించు. ఇందుకు నీకంటె తగిన రాజు మరొకడు లేడు. నేను అందించే సౌఖ్యాలను ఈ పురములో నూరేండ్లు అనుభవించు. నీకంటే నాకు ఇష్టులయిన వారు లేరు.

వ. మఱియు రతిజ్ఞాన విహీనుండు నకోవిదుండు నిహపరచింతా శూన్యుండుఁ బశుప్రాయుండుఁ ద్వదన్యుండు నైన వాని నెవ్వని వరియింతు? గృహస్థాశ్రమమందు ధర్మార్థ కామ మోక్ష ప్రజానందంబులును యశంబును యతి వేద్యంబులు గాని రజస్తమో విహీన పుణ్యలోకంబులును గలుగుఁ, బితృదేవర్షి మర్త్యభూత గణంబులకుం దనకు నీ లోకంబున గృహస్థాశ్రమంబు సర్వక్షేమార్థం బయిన యాశ్రమం బండ్రు, గావున వదాన్యుండవు, వీర విఖ్యాతుండవు, ప్రియదర్శనుండవు, స్వయం ప్రాప్తుండవు నయి భోగి భోగ సదృశ భుజాదండంబులచే నొప్పు భవాదృశుం దగిలి మాదృశయగు కన్య వరియింపకుండునే యని వెండియు. 761

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* నిన్ను కాదని రతిజ్ఞానము లేనివాడూ, అపండితుడూ, ఇహపరచింతా శూన్యుడూ, పశుప్రాయుడూ అయిన మరొకనిని ఎలా వరిస్తాను? గృహస్థాశ్రమంలో ధర్మార్థకామ మోక్షాలు, సంతాన సుఖం, కీర్తి, రజస్తమస్సులు లేని పుణ్యలోకాలు లభిస్తాయి. పితృదేవతలకు దేవర్షులకు, మానవులకు, భూతగణాలకు తనకు గృహస్థాశ్రమం ఈ లోకంలో సర్వక్షేమాలూ కలిగించే ఆశ్రమం అని అంటారు. కాబట్టి దాతవు, వీరుడవు, సుందరుడవు, స్వయంగా లభించిన వాడవు, సర్పాలవంటి భుజదండాలు కలిగినవాడవు అయిన నిన్ను నావంటి కన్య వరించకుండా ఎలా ఉండగలదు?

క. కరుణారస పరిపూర్ణ, స్ఫురిత స్మిత రుచి విలోక పుంజముచేతం
గర మర్థి దీన జన భయ, హరణుఁడవై సంచరింపు మఖిల జగములన్. 762

* కరుణా రసంతో నిండి, చిరునవ్వు కాంతులు విరజిమ్ము చూపులతో దిక్కులేనివారి భయాన్ని తొలగిస్తూ సర్వలోకాలలో విహరించు".

క. అని యీ గతిఁ బలికిన యా, వనజాక్షిఁ బురంజనుండు వరియించి ముదం
బున నన్యోన్య ప్రీతిం, దనరుచుఁ దత్పురము సొచ్చి ధన్యం డగుచున్. 763

* అని యీ విధంగా పల్కిన ఆ స్త్రీని పురంజనుడు వరించాడు. వారిద్దరూ ఒకరిపై నొకరు ప్రీతిగలవారై ఆ పట్టణంలో ప్రవేశించారు.

చ. శతసమకాల మప్పురి నజస్రము భూరి సమస్త సౌఖ్య సం
గతులఁ దనర్చి వందిజన గాయక సద్వినుతోరు గాన మో
దిత మతి నొప్పి సుందరసతీ జనసేవితుఁడై నృపాల కో
చిత లలితస్థలంబుల వసించుచుఁ గ్రీడలు సల్పుచుండఁగన్. 764

* పురంజనుడు ఆ పురంలో సర్వసౌఖ్యాలూ పొంది వందిగాయకుల గానాలను విని సంతోషిస్తూ, అందగత్తెల సేవలు అందుకుంటూ, రాజులకు తగిన సుందర ప్రదేశాలలో నివసిస్తూ వందసంవత్సరాలు క్రీడించాడు.

క. నరనాథుఁడు లోకభయం, కరగతి వర్తించు గ్రీష్మకాలము దోఁపం
దరళ లహరీ మనోహర, వరహ్రోదిని సలలిమందు వసియించెఁ దగన్. 765

* అంతలో లోకభీకరమైన వేసవి కాలం వచ్చింది. పురంజనుడు తళతళ మెరుస్తున్న కెరటాలతో మనస్సునకు విందు చేస్తున్న ఏటినీటిలో ప్రవేశించాడు.

వ. ఇట్లు వసియించి కతిపయ దినంబు లగు సమయంబున. 766

సీ. అవనీశ్వరో త్తమ! య ప్పురంబున నాల్గు వంకలనున్న గవఁకులు వినుము
తూర్పు దిక్కునను నై దును దక్షిణోత్తరంబుల రెండుఁ బశ్చిమంబునను రెండుఁ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

గాఁగ నా తొమ్మిది గవఁకుల నుపరి దిక్కున నేడుఁ గ్రింది దిక్కునను రెండు
నయి యుండు, మఱి వానియందుఁ బృథగ్విధ విషయ గత్యర్థమై వెలయు నీశ్వ

తే. రుం డొకం డరయఁ గలండు రూఢిఁ దత్పు, రంబుఁ బాలించునట్టి పురంజనుండు
నా పురద్వార నవకంబు, నందులోన, నర్థిఁ బ్రాగ్ద్వార పంచకమందు వరుస. 767

వ. ఖద్యోతయు హవిర్ముఖియు నను నామంబులు గల ద్వార యుగంబున ద్యుమత్సఖుఁడై విభ్రాజితాఖ్య జనపదంబును బొందు, వెండియు నళినియు నాళినియు నను పేళ్లు గల వాకిళ్లు రెంటియందు నవధూతసఖుండై సౌరభరూపంబులయిన విషయంబులం బొందు, మఱియు ముఖ్యానామకం బైన ప్రధానప్రాగ్ద్వారంబున రసజ్ఞ విపణాన్వితుండై యాపణబహూదనంబులను విషయంబులనొందుఁ, బితృహూ నామకం బయిన దక్షిణద్వారంబున శ్రుతధరాన్వితుండై దక్షిణ పాంచాలంబను రాష్ట్రంబు నొందు, దేవహూ నామకం బైన యుత్తరపు వాకిట శ్రుతధరాన్వితుండై యుత్తర పాంచాలంబను రాష్ట్రంబు నొందు, వెండియుం బడమటి వాకిళ్లు రెంటియందు నాసురీ నామకంబైన వాకిట దుర్మద సమేతుండై గ్రామక నామకంబైన విషయంబును, నిర్ఋతి నామకం బయిన వాకిటియందు లుబ్ధకయుక్తుండై వైశసంబను విషయంబు నొందుచుండు, వెండియుం బురంజను డప్పురంబునం బౌరజనంబులందు నిర్వా క్పేశస్కరులను నిద్దఱంధులు గలరు. వారలచేత గమన కరణంబులను క్రియలనొందుచు నంతః పురగతుండగు నప్పుడు విషూచీన సమన్వితుండై జాయాత్మ జోద్భవంబులైన మోహ ప్రసాద హర్షంబుల నొందుచుండు, నివ్విధంబునం గర్మాసక్తుఁడు గామాత్మకుండునై బుద్ధియను మహిషిచేత వంచితుం డయ్యె, న క్కామినియు. 768

* ఆ పురములో తూర్పున ఐదు, దక్షిణమున ఒకటి, ఉత్తరమున ఒకటి, పడమట రెండు - ఈ విధంగా నాల్గు దిక్కులలో మొత్తం తొమ్మిది ద్వారాలు ఉన్నాయి.

ఆ తొమ్మిది ద్వారాలలో పై భాగంలో ఏడు, క్రింది భాగంలో రెండు ఉన్నాయి. అందులో వేరువేరుగా విషయాలను పొందటానికి ఒక పురుషుడు ఉన్నాడు. అతడు ఆ పురాన్ని పరిపాలిస్తూ ఉంటాడు. అతని పేరు పురంజనుడు. ఖద్యోత, హవిర్ముఖి అనే పేర్లు గల రెండు తూర్పు ద్వారాలు ఒక్కచోట ఉంటాయి.

ఆ పురుషుడు ద్యుమంతుడు అనే చెలికాని తోడ్పాటుతో ఆ ద్వారాలలో నుండి విభ్రాజితము అనే జనపదానికి వెళ్లుతుంటాడు. నళిని, నాళిని అనే రెండు తూర్పు ద్వారాలు ఒక్కచోట ఉంటాయి. వాటి నుండి అవధూత అనే స్నేహితుని తోడ్పాటుతో సౌరభము అనే విషయమునకు వెళ్లుతుంటారు. తూర్పున ఉన్న ప్రధాన ద్వారం పేరు ముఖ్య. అది ఒక్కటే ఒకచోట ఉంటుంది. ఆ పురరాజు రసజ్ఞుడు, విపణుడు అనే మిత్రుల తోడ్పాటుతో ఆపణ బహూదనములు అనే విషయాలకు పోతుంటాడు.

దక్షిణ ద్వారం పేరు పితృహువు. శ్రుతధరునితో గూడి దాని నుండి దక్షిణ పాంచాలం అనే రాష్ట్రానికి పోతుంటాడు. ఆసురి అనే పడమటి వాకిలినుండి దుర్మదునితో గూడి గ్రామకము అనే దేశానికి పోతుంటాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నిర్ఋతి అనే పడమటి వాకిలి నుండి లుబ్ధకునితో గూడి వైశసము అనే విషయానికి వెళ్లుతుంటాడు. దేవహువు అనే పేరు కల్గిన ఉత్తరపు వాకిలినుండి శ్రుతధరునితో గూడ ఉత్తర పాంచాలం అనే రాష్ట్రానికి పోతుంటాడు.

ఆ పురంజనుడు ఆ పురంలోని పౌరులలో ఉండే నిర్వాక్కు, పేశస్కరుడు అనే ఇద్దరు గ్రుడ్డివారి సాయంతో గమనము, కరణము అనే పనులను నెరవేరుస్తాడు. అంతఃపురంలో ఉన్నప్పుడు విషూచీనముతో కలిసి భార్యాపుత్రులవల్ల కలిగిన మోహ ప్రసాద హర్షములను పొందుతుంటాడు. ఈ విధంగా పురంజనుడు కామాసక్తుడై కామసాధనములైన కర్మములలో తగుల్కొని బుద్ధి అనే పట్టపుదేవిచేత మోసగింపబడ్డాడు.

సీ. పానంబు సేసినఁ దానుఁ బానముఁ జేయుఁ గుడిచినఁ దానును గుడుచు మఱియు
భక్షింపఁ దానును భక్షించు, నడచిన నడచును, నవ్విన నవ్వు, నేడ్వ
నేడుచుఁ, బాడినఁ బాడు, విన్నను వినుఁ, జూచినఁ జూచు, గూర్చున్న నుండు,
దుఃఖింప దీనుఁడై దుఃఖించు, నిలిచిన నిలుచు, నిద్రింపఁగ నిద్రవోవు

తే. ముట్టినను ముట్టు, మూర్కొన్న మూరు కొనును, బలుకఁ బలుకును, బవళింపఁ బవ్వళించు
హర్షమును బొంద నాత్మను హర్ష మొందు, మోదమును బొంద దానును మొద మందు. 769

* పురంజనుడు రాణి త్రాగితే తాను త్రాగుతాడు. ఆమె భుజిస్తే తాను భుజిస్తాడు. నడిస్తే నడుస్తాడు. నవ్వితే నవ్వుతాడు. ఏడిస్తే ఏడుస్తాడు. పాడితే పాడుతాడు. వింటే వింటాడు. చూస్తే చూస్తాడు. కూర్చుంటే కూర్చుంటాడు. దుఃఖిస్తే దుఃఖిస్తాడు. నిలబడితే నిలబడతాడు. నిద్రిస్తే నిదురిస్తాడు. ముట్టుకుంటే ముట్టుకుంటాడు. వాసన చూస్తే వాసన చూస్తాడు. పలికితే పలుకుతాడు. పవళిస్తే పవళిస్తాడు. ఆమె సంతోషిస్తే సంతోషిస్తాడు.

వ. ఇవ్విధంబున నతండు మహిషీ విప్రలబ్ధుండును వంచిత స్వభావుండునునై పారవశ్యంబునం జేసి యజ్ఞుండును నితరేచ్ఛా విరహితుండునునై క్రీడామృగంబు చాడ్పున వర్తించుచు నా పురంబునఁ గాపురం బుండఁ గొన్ని దినంబుల కా పురంజనుం డొకానొక దినంబున ధనుర్ధరుండై. 770

* ఈ విధంగా అతడు రాణి చేత మోసగింపబడ్డాడు. మరే కోరిక లేనివాడై అజ్ఞతతో ఆటబొమ్మవలె ఆ పురంలో నివసిస్తున్నాడు.

సీ. పంచాస్య యుక్తంబుఁ బంచ బంధనముఁ జక్రద్వితయములు యుగద్వయంబు
నాశు వేగంబు నేకాక్షంబుఁ గూబర ద్వయముఁ బతాకాత్రితయ యుతంబు
నేక రశ్మియుతంబు నేకసారథికంబు సప్తవరూధంబు స్వర్గ భూష
మును బంచ విక్రమమును నేక నీడంబుఁ బ్రకట పంచ ప్రహరణము నయిన

తే. రథము కాంచన రచిత వర్మము ధరించి, విలస దక్షయ తూణీర కలితుఁ డగుచుఁ
గడఁక దీపింప నెక్కి యేకాదశ ప్ర, సంఖ్య సేనాసమేతుఁడై సరభసముగ. 771

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఒకనాడు పురంజనుడు బంగారు కవచాన్నీ, అక్షయతూణీరాలనూ, ధనుస్సునూ ధరించాడు. ఐదు గుర్రాలు, ఐదు బంధనాలు, రెండు చక్రాలు, రెండు యుగాలు, ఒక అక్షం, రెండు నొగలు, మూడు జెండాలు, ఒక పగ్గం. ఒక సారథి, ఏడు పై కప్పులు, బంగారు నగలు, ఐదు గతిప్రకారాలు, ఒక గూడు, అయిదు ఆయుధములు, ఆశువేగం కలిగిన రథాన్ని ఎక్కి పదకొండు మంది సేనాధిపతులతో కూడి వేగంగా పురం వెడలి బయలుదేరాడు.

వ. పురంబు వెడలి పంచప్రస్థంబను వనంబునకుం జని యందు విడువరాని మహిషిని విడిచి మృగయాసక్తుండై దృప్తుం డగుచు ధనుర్బాణంబులు ధరియించి సంచరించుచు నాసురవర్తనంబునం దగిలి ఘోరాత్ముండు నదయుండునై నిశాతసాయకంబుల చేత నమ్మృగ వ్రాతంబులం బరిమార్చె, రాజులకు మృగయా వినోదంబు విహితానుష్ఠానం బగుచుండ నాసురవృత్తి యెట్లయ్యె? నని యంటి వే? నిది రాగప్రాప్తం బగుటను విహితంబు గాదు, వినుము. శ్రాద్ధాదులందే ప్రఖ్యాత శ్రాద్ధ దివసంబుల యందే, రాజైన వాఁడే, మేధ్యంబులయిన పశువులనే, వనంబునందే యథోపయుక్తంబుగానే వధియింపం జను నను నియమ మాత్రంబు గలదు, గావున జ్ఞానియైన విద్వాంసుం డాచరింపండు గాన యాచరించినం గర్మానుష్ఠానజనితం బయిన జ్ఞానంబునం జేసి యందుఁ బొరయం, డట్టుగాక నియమోల్లంఘనంబునం గర్మాచరణుం డగువాఁ డభిమానంబు నొంది కర్మబద్ధుండై గుణప్రవాహ పతితుండును, నష్టప్రజ్ఞుండునునై యధోగతిం గూలు, నిట్లగుటం జేసి సాధుజనులకు సర్వప్రకారంబుల నాసురవృత్తి మానందగు నని వెండియు నిట్లనియె. నంతం బురంజనుం డవ్వనంబున. 772

* పురంజనుడు పంచప్రస్థము అనే అడవికి వెళ్లాడు. ఆ అడవిలో విడువదగని రాణిని విడిచి పెట్టాడు. వేటాడే కోర్కెతో ధనుర్బాణాలు ధరించి మదించి విహరించాడు. ఆసురవృత్తిని అవలంబించి పాపాత్ముడై దయమాలి వాడి బాణాలతో అడవిలోని మృగ గణాలను చంపాడు. రాజులకు వేట విధింపబడిన ఆచారమే. అయినా లాలసతతో వేటాడరాదు. సామాన్య నిత్యశ్రాద్ధాది సమయాలలో కాక, ప్రఖ్యాతములైన శ్రాద్ధ దినాలలో మాత్రమే మేధ్యపశువులను మాత్రమే, వనములందు మాత్రమే, రాజు మాత్రమే, కావలసి నన్నిటిని మాత్రమే చంపాలి అని నియమం ఉన్నది. కాబట్టి జ్ఞాని అయిన విద్వాంసుడు నియమాన్ని బట్టి నడచుకుంటాడు. కర్మాచరణవల్ల పుట్టిన జ్ఞానంచేత ఆ కర్మను పొందడు. అలా కాకుండా నియమం మీరి నడిచేవాడు, కర్తృత్వాభిమానాన్ని పొంది కర్మబద్ధుడై ప్రజ్ఞ చెడి సంసారప్రవాహంలోపడి అధోగతిపాలు అవుతాడు. అందుచేత సత్పురుషులు అన్ని విధాలా రాక్షస ప్రవర్తనను మానుకోవాలి.

క. వర చిత్ర పక్ష సునిశిత, శరములచే శశ వరాహ చమరీ రురు కా
సర గవయ శల్య హరిణీ, కరి హరి వృక పుండరీక కపి ఖడ్గములన్. 773

వ. వధియించి మఱియును. 774

* ఆ అడవిలో పురంజనుడు కుందేలు, పంది, ఆడు సవరపు మెకం, నల్ల చారల దుప్పి, కారెనుపోతు, గురుపోతు, ఏదుపంది, ఆడుజింక, ఏనుగు, సింహం, తోడేలు, పెద్దపులి, కోతి, ఖడ్గమృగం మొదలైన మృగాలను తన వాడి బాణాలకు ఎరచేశాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సీ. వరుస మేధ్యామేధ్య వనమృగంబుల ఘృణ సన దుస్సహ క్రీడ సంహరించి
శ్రమయుక్తుఁడై వేఁట సాలించి మరలి మం దిరమున కర్థి నే తెంచి యందు
సముచిత స్నాన భోజన కృత్యములు దీర్చి యతి పరిశ్రాంతి శయానుఁ డగుచుఁ
బరిమళ మిళిత ధూపవ్రాత వాసిత సర్వాంగుఁ డగుచు స్రక్చందనములు

తే. వివిధ భూషణ చేలముల్ వెలయఁ దాల్చి, తుష్టుఁడును హృష్టుఁడున్ మఱి ధృష్టుఁడై య
నన్యజాకృష్ట చిత్తుండునై రతి ప్ర, సంగ కౌతుక మాత్మను దొంగలింప. 775

వ. అంత స్వకీయ ప్రాణవల్లభ యగు మహిషియందు మనంబు నునిచిన యా వరారోహయు గృహమేధినియు నయిన గృహిణిం గానక విమనస్కుండై నిజాంతఃపుర కామినులం గనుంగొని యిట్లనియె. 776

* ఈ విధంగా పురంజనుడు మేధ్యామేధ్య విచారం లేకుండా అడవిలోని జంతువులను నిర్దయుడై వేటాడి అలసిపోయి, వేటమాని ఇంటికి తిరిగి వచ్చాడు. ఉచితములైన స్నాన భోజనాలను నిర్వర్తించి, అలసట తీర్చుకున్నాడు. శరీరానికి గంధం పూసుకున్నాడు. దండలు ధరించాడు. పలురకాల నగలు, వలువలు ధరించాడు. ధూపములచేత దేహం ఘుమఘుమ లాడుతుండగా, సంతోషంతో సెజ్జపై చేరాడు. అప్పుడు అతనికి నిలుపరాని రతివాంఛ కలిగి రాణిపై మనస్సు నిలిపాడు. కాని రాణి కనిపించలేదు. అందుచేత మనస్సు కలత చెంది అంతఃపురంలోని స్త్రీలను చూచి ఇలా అన్నాడు.

క. రామాజన సంఘము లా, రా, మానవతీ లలామ రామామణి నా
రామకృప వడసి మెలఁగుదు, రా? మానుగఁ గుశలమా? పరామర్శింపన్. 777

ఉ. సార వివేకలారా! గృహసంపద లీ యెడఁ బూర్వరీతిచే
నారయఁగా రుచింపవు గృహస్థునకుం గృహమందు మాతగా
నీ రమణానుకూల రమణీ మణియై తనురారు భార్య గా
నీ రుచి నొందకున్నఁ గన నేర్చునె తద్గృహమేధి సౌఖ్యముల్. 778

* కాంతలారా! రాణి మానవతి. ఆమె దయను పొంది సంచరిస్తున్నారా? మీకు సేమమా? పూర్వంలాగా గృహంలోని సంపదలు నాకు ఆనందం కల్గించడం లేదు. ఇంట్లో తల్లిగాని, అనుకూలవతి అయిన భార్యగాని లేకపోతే గృహస్థునికి సౌఖ్యం లేదు గదా!

వ. అదియునుం గాక. 779

క. పొగ డొందు జనని గానీ, తగవున వర్తించునట్టి దయితయు కానీ
తగ నుండని గృహమున నుం, టగుఁ జక్ర విహీన రథమునందుం టరయన్. 780

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ప్రేమమూర్తి అయిన తల్లిగాని, అనుకూలవతి అయిన భార్యగాని లేని యింటిలో నివసించటం చక్రాలు లేని రథంపై కూర్చోవటం వంటిది.

ప. కావున. 781

చ. తలకొని నాకుఁ దాననుపదంబును బ్రజ్ఞ జనింపఁజేసి సం
చల దురు దుర్భర వ్యసన సాగరమగ్నుఁడ నైన నన్ను ని
శ్చలమతి నుద్ధరించి యనిశంబును మత్ప్రియమైన భార్య యే
వలనఁ జరించుచున్న దనివారణ నా కెఱిఁగింపరే దయన్. 782

* తెలివి నేర్పి కష్ట సముద్రంలో మునిగిన నన్ను పైకి లేవనెత్తి నిత్యమూ నాకు సంతోషం కలిగించే నా భార్య ఎక్కడ ఉన్నదో నాకు దయతో చెప్పండి'' అని వేడుకున్నాడు.

క. అనవుడు విని య క్కాంతలు, జనపతి కిట్లనిరి రాజసత్తమ! యిదిగోఁ
దన కొంగైనను బఱపుగ, నొనరింపక నేలఁ బొరలుచున్నది వగలన్. 783

తే. ఏమి కతమున నున్నదో యెఱుఁగ మేము, నీవు సూడు మటన్న నా భూవరుండు
నేలఁ బడి పొరలెడు భార్యఁ బోలఁ జూచి, మనములో దుఃఖ తాపంబు మల్లడింప. 784

* అప్పుడు రాణి చెలికత్తెలు రాజుతో ఇలా అన్నారు. రాజేంద్రా! ఇదిగో రాణి! నేలమీద కొంగైనా పరచుకొనకుండా దుఃఖంతో పొర్లాడుతున్నది. కారణం మాకు తెలియదు, చూడు - అని అన్నారు. అప్పుడు రాజు నేలమద పొరలాడుతున్న భార్యను చూచి దుఃఖించాడు.

వ. అంత. 785

ఆ. జలజనేత్ర! ప్రణయ సంజాత రోష భా, వమున నయిన యట్టి వక్రదృష్టి
జన విభుండు సూచి యనునయ కోవిదుఁ, డగుచు నప్పయోరుహాక్షిఁ జేరి. 786

క. పొలఁతుకఁ దన యుత్సంగం, బుల నిడి తత్పాద యుగళమును నంటుచు మం
జుల మృదు భాషణముల నా, లలనామణిఁ జూచి పలికె లాలన మొప్పన్. 787

* ప్రణయ కోపంతో రాణి చూచిన వంకర చూపులను గమనించి నేర్పుతో ఓదార్చటం కోసం ఆమెను సమీపించి తన ఒడిలో ఆమె పాదాలను ఉంచుకొని తాకుతూ మృదు మధుర వాక్కులతో ఇలా బుజ్జగించాడు.

చ. రమణిరో! భృత్యులందు నపరాధము గల్గిన నాయకుల్ స్వప
క్షముఁ దలపోసి యుగ్రతర శాసనముం దెగిచేయ రట్లు గా
క మనసులోని కిన్కఁ దమకంబున నాజ్ఞ యొనర్చి రేని ని
క్కముగ ననుగ్రహించుటయ కాక తలంపగ నాజ్ఞ సేయుటే? 788

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* రమణీ! సేవకులు నేరం చేసినప్పుడు ప్రభువులు తమవారు అని దయ తలచి గట్టిగా శిక్షించరు. అలా కాకుండా కోపంతో శిక్ష విధిస్తే అది సేవకులను అనుగ్రహించటమే. అంతేకాని శిక్షించటం కాదు.

క. కమలానన! బాంధవ కృ, త్యముఁ దలఁపక రోషచిత్తుఁడగు కుటిలాత్ముఁన్
సమదామర్షుఁడు నీతి, క్రమరహితుఁడు నైన బాలుఁగా నెన్నఁదగున్. 789

* కాబట్టి శిక్ష విధించకుండా భృత్యులమీద కోపం ప్రకటించే వానిని అజ్ఞాని అని చెప్పాలి.

వ. అని వెండియు నిట్లనియె. సుదతీ హృదయేశ్వరి వైన నీవు. 790

మ. సరసోదార సుధా రసోపమ వచశ్చాతుర్య సౌభాగ్యమై
హరినీలోపమ కోమలాలక యుతంబై విభ్రమ భ్రూలతా
పరిజుష్ట స్మిత సద్విలోకనమునై భాసిల్లు యుష్మన్ముఖాం
బురుహంబున్ భవదీయ దాసునకుఁ బూఁబోఁడీ, కృపం జూపవే. 791

* సుందరీ! అమృతం లాగా తీయనైన చతుర వాక్కులతోనూ, ఇంద్రనీలాల లాగా నల్లనైన నెఱి వెంట్రుకలతోనూ, విలాసాలు విరజిమ్మే కనుబొమలతోనూ, చిరునవ్వులు చిందించే చూపుతోనూ ప్రకాశించే నీ ముఖ పద్మాన్ని దయతో నీ దాసునికి చూపించు.

క. విను వీరపత్ని నీ యెడ, ననయంబును బ్రాహ్మణులును హరి భక్తులుఁ ద
క్కను నితరు లెగ్గు సేసిన, వనితా! శిక్షింతు నెంతవారల నయినన్. 792

క. ఈ ముల్లోకము లందును, నా మనమున రోష మొదవినన్ భయ రహితుం
డై మదిలోఁ బరితోషము, తో మెలఁ గెడువానిఁ గానఁ దోయజనేత్రా! 793

* నీవు వీరపత్నివి. నీకు బ్రాహ్మణులు, విష్ణుభక్తులు తప్ప ఇతరులు అపకారం చేసినట్లయితే వారు ఎంతటి వారైనా నేను దండిస్తాను. నేను కోపిస్తే భయపడకుండా సంతోషంగా తిరగ గల్గిన వాడు ఈ ముల్లోకాలలో ఒక్కడైనా ఉండడు.

సీ. ఇందీవరేక్షణ! యే నెందు భవదీయ తిలక విరహితము మలినయుతము
హర్ష శూన్యంబు మనోప్రకాశకమునై యత్యమర్షయుతంబు నయిన ముఖము
గళితాశ్రుబిందు సంకలిత సంచిత శోభ మాన పీనస్తన మండలమును
రమణీయ తాంబూలరాగ విహీన మై నట్టి సుపక్వ బింబాధరంబుఁ

తే. గాన నిట్లుంట కిపుడేమి కతము? నాకు, నర్థి నెఱిఁగింపవే మృగయాతిసక్తి
నబల! నీ కెఱిఁగింపక యరిగి నట్టి, తప్పు సైరించి కావంగఁ దగుదు నేను. 794

* కాంతా! నీవు బొట్టు పెట్టుకోలేదు. నీ ముఖం వాడిపోయింది. కోపంగా ఉన్నది. నీ ముఖంలో సంతోషం కనపడడంలేదు. కారిన కన్నీటి బిందువులు పడి స్తనద్వయం శోభాశూన్యంగా ఉన్నది.

This PDF document was edited with Icecream PDF Edi
Upgrade to PRO to remove watermark.

దొండపండువంటి నీ పెదవి తాంబూలరాగం లేకుండా ఉన్నది. నీవు ఈ విధంగా ఉండటం నేనెప్పుడూ చూడలేదు. ఇందుకు కారణం ఏమిటి? నాకు చెప్పు. వేట తమకంతో నీకు చెప్పకుండా వెళ్లిపోయాను. ఆ తప్పును క్షమించి నన్ను కాపాడు.

క. వనితాజన పరవశుఁడై, మనసిజ శర బాధ్యమాన మానసుఁ డగు వా
నిని దగఁ గర్తవ్యార్థము, లను భజియింపక తొలంగు లలనలు గలరే? 795

* కాంతలకు వశుడై మన్మథుని బాణాలు మనస్సున నాటి తపించే వానిని తగిన ఉపచారాలతో సేవించకుండా ఉపేక్షించే స్త్రీలు ఉండరు గదా!"

వ. అనుచుం దదీయ విభ్రమ వశంగతుండై పలికిన విని. 796

క. కంజాతపత్ర నేత్రపు, రంజను దెస రోష ముడిగి రమణీయశ్రీ
మంజుల మృదూక్తుల మనము, రంజించుచుఁ బలికె సదనురాగ మెలర్పన్. 797

* ఈ విధంగా పురంజనుడు ఆమె విలాసములకు లొంగిపోయి వేడుకున్నాడు. అప్పుడు రాణి అలుకమాని ప్రేమతో మృదుమధురంగా మాటలాడి పురంజనుని మనస్సును సంతోష పెట్టింది.

వ. అంత. 798

సీ. ఆ మ్మహాదేవి నెయ్యంబున మంగళ, స్నాతయై మృదుల వస్త్రములు గట్టి
స్రక్చందనాది భూషణములు ధరియించి, కమనీయ మోహనాకార యగుచుఁ
బతికడ నిలిచిన నతఁడు సంతుష్టాంత, రంగుఁడై యభ్యంతరమున నుండి
యన్యోన్య సరస గాఢాలింగనంబులు, గావించి గోప్య వాక్యముల చేత,

తే. నతఁడు ప్రమదా పరిగ్రహ వ్యసనమునకు, గడఁక నపకృష్టఘన వివేకంబు గలిగి
పగలు రేయని ప్రొద్దు లేర్పఱుప రాక, యెనసి యా యుర్వ్యయంబు దా నెఱుఁగఁ డయ్యె. 799

* రాణి స్నానం చేసి సన్నని పలువలు కట్టింది. పూలదండలు ధరించింది. గంధం అలదుకొన్నది. నగలు పెట్టుకొన్నది. ఈ విధంగా అలంకరించుకొని మోహనాకారంతో మగనిని సమీపించింది. అతడు పొంగిపోయాడు. వారిద్దరూ అంతఃపుర మందిరంలో ఒకరి నొకరు గట్టిగా కౌగిలించుకున్నారు. రహస్యపు మాటలు చెప్పుకున్నారు. ఈ విధంగా పురంజనుడు స్త్రీ వ్యసనంచేత వివేకాన్ని కోల్పోయి ఇది పగలని, ఇది రాత్రని లేక రాణితో గడుపుతూ తన ఆయుస్సు క్షీణించటం తెలిసికోలేక పోయాడు.

వ. మఱియు నతం డున్నద్ధమదుండును మహామనుండును నర్హశయ్యా శయానుండును మహిషీ భుజోపధానుండునునై యజ్ఞానాభిభూతుం డగుటం జేసి స్వరూప భూత పరమ పురుషార్థంబు నెఱుంగక నిజమహిషియె పరమ పురుషార్థంబుగాఁ దలంచుచు రమించుచుం గామ కశ్మలచిత్తుం డైన యతనికి నవయౌవనంబైన కాలంబు క్షణార్ధంబునుం బోలె గతం బయ్యె, నంత. 800

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* అతడు మదించి పాన్పుపై రాణి భుజమే తలగడగా చేసుకొని, ఆమెనే పరమ పురుషార్థంగా భావించాడు. అతని యౌవనకాలమంతా అరక్షణం లాగా గడచిపోయింది.

క. విశద యశోజలనిధి యా, శశిముఖి యగు భార్య వలన సమ్మతి నేకా
దశ శత పుత్రుల రణక, ర్కశ దేహులఁ గాంచి కౌతుకంబున మఱియున్. 801

క. గురు శీలౌదార్య గుణో, త్తరలను సల్లలిత గుణ కదంబలఁ బ్రియలన్
వరకుల పావనల దశో, త్తర శత దుహితలను గాంచెఁ దత్పతి వలనన్. 802

* ఆ పురంజనుడు భార్యవల్ల పదకొండు వందలమంది పుత్రులను పొందాడు. వారంతా గొప్ప యుద్ధవీరులు. నూటపదిమంది కుమార్తెలను కూడా కన్నాడు. వారు గుణవతులు.

వ. ఇట్లు పుత్ర పుత్రికా జనంబు గని యున్నంత. 803

క. విను మాతని యాయువులో, నను నర్ధం బరిగె, నంత నరపతి కుల వ
ర్ధను లగు సుతులకుఁ బరిణయ, మొనరించెన్ సదృశ లయిన యువిదల తోడన్. 804

క. నరనాథుఁ డాడు బిడ్డల, వరరూప వయో విలాస వైభవములచేఁ
బరఁగిన నిజతనయల సమ, వరులకు సంప్రీతితో వివాహము చేసెన్. 805

* ఇంతలో అతని ఆయుస్సు సగం తరిగిపోయింది. కొడుకులకు తగిన కన్యలతో వివాహం చేశాడు. రూపవతులు, విలాసవతులు, యౌవనవతులు అయిన తన పుత్రికలకు తగిన వరులతో వివాహం జరిపించాడు.

వ. అట్లు వివాహంబులు గావించి యున్న సమయంబున. 806

క. విను, తత్సుతు లొక్కొకనికి, ననయముఁ బాంచాల దేశమందులఁ బౌరం
జన కులవర్ధను లగుచున్, జనియించిరి నూర్వురేసి శౌర్య బలాఢ్యుల్. 807

* పురంజనుని కొడుకులకు ఒక్కొక్కనికీ నూరుగురేసి కొడుకులు జన్మించారు. వారంతా మహాశూరులు. వారివల్ల పాంచాల దేశంలో పురంజనుని వంశం తామర తంపరగా వర్ధిల్లింది.

ఆ. అనఘ! యట్టి రిక్తహారుల గేహకో, శానుజీవ యుతులు నయిన యట్టి
నందనాదులందుఁ జెందిన మమత ని, బద్ధుఁడయ్యె నంతఁ బార్థివుండు. 808

చ. తిరమగు నిష్ఠతో నతఁడు దీక్షితుఁడై పశుమారకంబులున్
సరవి భయంకరంబులగు సన్మఖముల్ దగఁ బెక్కు సేసి యా
దరమున నీవునుం బలెను దత్తదనూన ఫలాప్తి కాముఁడై
సురపితృ భూత సంఘము నసూయ దనర్ప భజించె భూవరా! 809

* అతని కొడుకులూ, మనుమలూ ధనాన్ని దొంగిలిస్తున్నారు. ఇంటిలో ఉన్న ధనంమీద ఆధారపడి బ్రతుకుతున్నారు. అయినా వారిమీద పురంజనుడు మమత పెంచుకున్నాడు. అందుచేత అతడు

This PDF document was edited with Icecream PDF Edit
Upgrade to PRO to remove watermark.

విషయబద్ధుడై నీవలె ఆ యా కోర్కెలను పొందగోరి దీక్షపూని పశుమారకాలు అయిన పెక్కు యజ్ఞాలను చేసి దేవతలనూ, పితృదేవతలనూ, భూతగణాలనూ పూజించాడు.

వ. ఇట్లాత్మహితంబు లైన కర్మంబులయం దనవహితుండును గుటుంబాసక్త మానసుండునునై యున్న యతనికి విరోధియై ప్రియాంగనాజనంబులకు నప్రియంబగు కాలంబు సంభవించినం జండవేగ విఖ్యాతుండును గంధర్వాధీశుండు షష్ట్యుత్తర శతత్రయ సంఖ్యాకులైన గంధర్వులును నందఱ గంధర్విజనంబులును సితాసిత వర్ణంబులు గలిగి మిథునీభూతు లగుచు ననుగమింపం జనుదెంచి స్వపరిభ్రమణంబుచేతనే సర్వకామంబుల నిర్మితంబగు నా పురంబు నిరోధించిన నప్పు డా చండవేగానుచరులైన గంధర్వు లా పురంజను పురంబు వ్యాకులత్వంబు నొందించుచు నపహరింప నుపక్రమించు సమయంబునఁ బురంజన పురాధ్యక్షుండైన ప్రజాగరుం డనువాఁడు వింశత్యుత్తర సప్తశతంబులైన గంధర్వ గంధర్వీ జనంబుల నివారించి బలవంతుడై సవత్సరశతంబు యుద్ధంబు గావించి యొక్కరుం డయ్యు నప్పెక్కండ్రతో నిట్లు పోరి క్షీణుండైనం బురంజనుండు దాన నిలిచి తత్పురంబున నల్పసుఖంబు లనుభవించుచుం బాంచాల దేశంబులందు నిజపార్షదులచేత నానీతంబులైన పదార్థంబుల నొందుచుం గామినీ జన సమేతుండై భయపర్యాలోచనంబు సేయ నేరక రాష్ట్ర పురబాంధవ సమేతుండై యార్తి నొంది చింతాక్రాంతుండై యుండె: నంత, 810

* ఈ విధంగా ఆత్మకు హితం కలిగించే కర్మలపై శ్రద్ధ విడిచి, కుటుంబంపై ఆసక్తి పెంచుకొన్న పురంజనునికి శత్రువై ప్రియకాంతలకు అప్రియమైన కాలం (ముసలితనం) వచ్చింది. అప్పుడు చండవేగుడు అనే గంధర్వరాజు మూడువందల అరవైమంది గంధర్వులును, అంతే సంఖ్యగల గంధర్వ స్త్రీలును తెలుపు నలుపు రంగులు గలిగి జంటలై వెంటరాగా వచ్చి ఆ పురాన్ని ముట్టడించాడు. ఆ సమయంలో పురంజన పురమునకు అధ్యక్షుడయిన ప్రజాగరుడు ఏడువందల యిరవైమంది గంధర్వ, గంధర్వీజనాలను అడ్డుకొని నూరేండ్లు ఒక్కడే యుద్ధం చేసి క్షీణబలుడు అయ్యాడు. కాని పురంజనుడు, పురములోనే ఉండి పోయి నీచ సుఖములను అనుభవిస్తూ స్త్రీలతో వినోదిస్తూ సంభవించిన ఆపదను గురించి ఆలోచించలేదు. అందుచేత రాష్ట్ర పుర బాంధవ సమేతంగా చింతాక్రాంతు డయ్యాడు.

క. అనయంబుఁ గాల పుత్రిక, యను నొక కామిని వరేచ్ఛ నఖిల జగంబుం
దనయంతఁ గలయఁ దిరుగుచుఁ, జని చని యొకనాఁడు రాజసత్తమ! వింటే. 811

సీ. అనఘాత్మ! రాజర్షి యైన యయాతి కుమారకుం డయినట్టి పూరుచేత
వరియింపఁగాఁ బడి వలనొప్ప నతనికి వర మిచ్చి దౌర్భాగ్యవశత నొంది
ప్రఖ్యాతి గనుట దుర్భగ యనుపేరను బరఁగు న క్కాంత నే పురుషవరుఁడు
వరియింపఁ డయ్యె, నా తరుణియు నొక నాఁడు గర మొప్ప బ్రహ్మలోకమున నుండి
తే. వసుధ కేతెంచి విను బృహద్వ్రతుఁడ నయిన, నన్ను వరియింపఁ గోరి మనమునఁ గామ
శరవిమోహిత యై వేఁడఁ గరము నేను, సమ్మతింపక యున్న రోషమున నలిగి. 812

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. ఇట్లను, మునీంద్రా! మదీయాశా విముఖుండవైన నీకు నేకత్రావస్థానంబు లేక యుండుంగాక! యని శపించి విహత సంకల్పుమై మదుపదేశంబునం జని యవనేశ్వరుండును భయ నామకుండును నయిన వానిం గదిసి యిట్లనియె. 813

* కాలుని పుత్రిక అయిన ఒక కన్య వరుని కోరి తనంత తానే అన్ని లోకాలలోనూ తిరిగింది. రాజర్షి అయిన యయాతి కొడుకు పూరుడు ఆమెను వరించాడు. ఆమె సంతోషించి అతనికి వరమును ప్రసాదించింది. తన దౌర్భాగ్యవశంచేత ఆమె దుర్భగ అని పేరుపొందింది. ఆ తరువాత ఆమెను ఏ పురుషుడూ వరింపలేదు. ఒకనాడు బ్రహ్మలోకం నుండి భూలోకమునకు వచ్చిన నన్ను వరింపగోరి మన్మథుని బాణాలకు తాళలేక వేడుకున్నది. నేను అంగీకరించలేదు. అందుకు ఆమె కోపించి "మునీంద్రా! నా కోర్కెను నీవు నెరవేర్చలేదు. కాబట్టి ఒక చోట నిలువక నీవు నిత్యమూ తిరుగుతూ ఉంటావు" అని శపించింది. నా ఉపదేశం వల్ల యవనేశ్వరుడైన భయుడు అనే వాని వద్దకు వెళ్లి ఇలా అన్నది.

క. అవనీపతి! భయనామక, యవనకులాధీశ్వరుండ వగు నినుఁ బతిఁగాఁ
దవిలి వరింపఁగ వచ్చితి, సవినయముగ వినుము భూత సంకల్పమునన్. 814

వ. కలుగు మత్కామితంబు వృథ గాదు, లోకంబున వేదంబులందు దేయగ్రాహ్యరూపం బైన వస్తువు యాచ్యమానం బగుచుండ నెవ్వం డొసంగం, డెవ్వం డిందు దీయమానం బగు చుండం గోరం డట్టి వీర లిద్దఱును జడ స్వభావు లని సత్పురుషులు శోకంబు నొందుదురు! గావున నిన్ను భజియించుచున్న నన్నుం గరుణార్ద్ర చిత్తుండవై భజియింపు మిట్టి యార్తానుకంపయుఁ బురుషధర్మం బని పలికిన నక్కాలపుత్రిక వచనంబులు విని యవనేశ్వరుండు దేవగుహ్యచికీర్షు వగు దానిం గనుంగొని మందస్మిత వదనుం డగుచు నిట్లనియె. 815

* "రాజా! నిన్ను భర్తగా వరింప వచ్చాను. భూత సంకల్పం చేత నాకు కల్గిన కోర్కె వ్యర్థం కాదు. ఇవ్వదగిన వస్తువును అడిగినప్పుడు ఇవ్వనివాడూ, గ్రహింప దగిన వస్తువును ఇచ్చినప్పుడు కోరుకోనివాడూ- వీరు ఇద్దరూ మంద బుద్ధులు. కాబట్టి నన్ను దయతో గ్రహించు. దీనులపై దయచూపటం పురుషధర్మం" అని వేడుకున్నది. అప్పుడు యవనేశ్వరుడు దేవరహస్యాన్ని (మరణం) చేయబూనిన ఆ కాల కన్యకను చూచి చిరునవ్వుతో ఇలా అన్నాడు.

క. విను తరణి! యాచ్యమానం, బనఁదగు నీ లోకమందు నత్యశుభవు స
జ్జనముల కసమ్మతవు నగు, నిను నభినందింపకుండ్రు నెఱి నెవ్వారున్. 816

* "తరుణీ! ఈ లోకంలో నీవు కోరినవారు అందరూ నీవు దుర్భగవు కావటంచేత నిన్ను మెచ్చుకోవటం లేదు.

వ. కావున నేను జ్ఞానదృష్టిం జేసి నీకుం బతి నిరూపణంబు సేసెద, నది యెట్లనిన మదీయసేనా సాహాయ్యంబు వడసి ప్రజానాశం బొనరించునట్టి నీ వవ్యక్తగతివై కర్మనిర్మితంబైన లోకంబు

This PDF document was edited with Icecream PDF Edit
Upgrade to PRO to remove watermark.

ననుభవింపు, మీ ప్రజ్వారుం డనువాఁడు నాకు సహోదరుండు, నీవు మదీయ భగినివి. మీ యిద్దఱం గూడి యీ లోకంబునందు నవ్యక్తుండును భీమసైనికుండును నై యేను వర్తింతు ననిన నా భయనామకుం డయిన యవనేశ్వరుని దిష్టకారులైన సైనికులు ప్రజ్వార కాలకన్యాయుక్తులై భూమండలం బెల్ల దిరుగుచు నొక్కనాఁ డతివేగంబున భూమ భోగాఢ్యంబును జరత్పన్నగ పాలితంబును నయిన బురంజను పురంబు నావరించి యున్నంత స్వాభిభూతుం డయిన పురుషునకు నిస్సారత్వంబు గలిగించునట్టి కాలకన్యక బలాత్కారంబున నా పురంజను పురంబు ననుభవించె, నట్లు కాలకన్య కోపభుజ్యమానంబైన పురంబు సర్వద్వారంబులందును సర్వతోఽధికంబుగా న య్యవనులు ప్రవేశించి తత్పురంబు సమస్తంబును బీడింప నిట్లు పురంబు ప్రపీడ్యమానం బగుచుండ నభిమానియైన పురంజనుండు. 817

* కాబట్టి నేను జ్ఞానదృష్టితో నీకు భర్తను నిర్ణయిస్తాను. నీవు అవ్యక్తగతివై లోకమంతటా తిరుగుతూ కర్మనిర్మితమైన లోకమును అనుభవించు. నా సేవను నీకు తోడుగా పంపిస్తాను. ఆ సాయంతో ప్రజానాశమును చేయగలవు. ఈ ప్రజ్వారుడు అనే వాడు నాకు సోదరుడు. నీవు నాకు చెల్లెలివి. మీ యిద్దరితో కూడి నేను అవ్యక్తుడనై, భీమ సైనికుడనై ఈ లోకంలో సంచరిస్తాను"అని అన్నాడు. ఆ యవన రాజు ఆజ్ఞను నెరవేర్చటం కోసం సైనికులు ప్రజ్వారునితోను, కాలకన్యకతోను కూడి లోకమంతా తిరుగుతూ ఒకనాడు లౌకిక సంపదలతో నిండి ముసలి పాముచేత రక్షింపబడుతున్న పురంజనుని పురాన్ని ముట్టడించారు. తనచేత ఆక్రమింపబడిన పురుషుడికి నిస్సారత్వం కలిగించే కాలకన్యక బలవంతంగా ఆ పురంజనుని పురాన్ని అనుభవించింది. కాలకన్యక చేత అనుభవింపబడుతున్న పురంలో యవనులందరూ సర్వద్వారాలలో నుండి ప్రవేశించి ఆ పురాన్ని పీడింపసాగారు.

సీ. అనఘ! యెంతయు మమతాకుల చిత్తుఁడై బహువిధ భూరితాపములఁ బొందె,
ఘనకుటుంబియుఁ గాలకన్యోపగూఢుండు నష్టసంపదుఁడు వినష్టమతియు
విషయాత్మకుండును వినిహతైశ్వరుండుఁ గృపణుండు సాల నకించనుండు
నగు పురంజనుఁడు శోకావిలభావుఁడై, గంధర్వ యవన సంఘములచేత

తే. నోజ సెడి వికలత నొందు నైజపురముఁ, దవిలి ప్రతికూలురును ననాదరణయుతులు
నయిన పుత్త్రులఁ బౌత్త్రుల ననుచరులను, సచివ పౌరోహితుల నిజసతినిఁ జూచి. 818

వ. మఱియుఁ గాలకన్యాగ్రస్తుం డయిన తన్నును నరిదూషితంబులైన పాంచాల బలంబులనుం జూచి యపార చింత నొంది తత్ప్రతీకారంబు సేయ నెఱుంగక కాలకన్యాపహృతవీర్యంబు లయినం గామంబుల నభిలషించుచు దీనుండును విగతాత్మగతికుండును స్నేహంబునం జేసి పుత్రదారోపలాలన పరుండునునై కాలకన్యోపమర్దితంబును గంధర్వ యవనాక్రాంతంబును నైన పురంబు విడువ నిచ్ఛ లేకయు విడువ నుపక్రమించె, నప్పుడు. 819

* అప్పుడు పురంజనుడు మమకారంచేత వ్యాకులపాటు చెంది దుఃఖించాడు. కాలకన్య కౌగిలిలో నలిగి సిరి తొలగి, ప్రజ్ఞ చెడి దరిద్రుడయిన పురంజనుడు వాపోయాడు. గంధర్వ యవనులు ఆక్రమించటం

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

చేత కాంతిని కోల్పోయిన తన పురాన్నీ, ఎదురు తిరిగి అవమానిస్తున్న కొడుకులనూ, మనుమలనూ, పరిజనమునూ, మంత్రులనూ, పురోహితులనూ, భార్యనూ, కాలకన్యచేత కబళింపబడిన తననూ, శత్రువులచే ధ్వంసం చేయబడ్డ పాంచాల సైన్యాలనూ చూచి అంతులేని శోకంతో అలమటించాడు. అతనికి ప్రతిక్రియ తోచలేదు. కాలకన్య కారణంగా నిస్సారా లైనప్పటికీ కామాలను కోరుకుంటూ, ప్రేమబంధాన్ని త్రెంచుకోలేక పుత్రులనూ, భార్యనూ బుజ్జగించాడు. గంధర్వులు, యవనులు ముట్టడించిన పురాన్ని విడవటం ఇష్టం లేక పోయినా విడవటానికి పూనుకున్నాడు.

క. అనఘా! భయనామాగ్రజుఁ, డనఁగల ప్రజ్వారుఁ డపుడ యరుదెంచి పురం
బును సకలంబును భయనా, మునికిం బ్రీతిగ దహించె మునుకొని యంతన్. 820

* అప్పుడు యవనేశ్వరుడైన భయనాముని అన్న ప్రజ్వారుడు వచ్చి పురంజనుని పురాన్ని పూర్తిగా కాల్చి భయునికి ప్రీతి కలిగించాడు.

వ. అట్లు పురంబు దహ్యమానం బగుచుండఁ బౌరభృత్యవర్గాది సమన్వితుండును, గౌటుంబికుండును, పుత్రాది సమన్వితుండును, యవనోపరుద్ధాలయుండును, గాలకన్యాగ్రస్తుండును నయిన పురంజనుం డప్పురంబునందుఁ బ్రజ్వార సంస్పృష్టుండై యనుతాపంబునొంది తత్పురపాలనంబు నందు సమర్థుండు గాక పురకృచ్ఛ్రోరువేపథుండయి యం దుండ నశక్తుం డయ్యె, నంత 821

క. దవశిఖియుత తరుకోటర, నివసిత పన్నగము పగిది నిజపురి వెడలం,
దివురుచు నతఁడు శిథిల దవ, యువుఁడును గంధర్వ గణ విహత శౌర్యుండున్. 822

* కాలిపోతున్న పురమును రక్షించే శక్తిలేక పురంజనుడు దుఃఖించాడు. వణకి పోయాడు. గంధర్వు దాడి చేత బలం కోల్పోయాడు. అతని అవయవాలు శిథిలత్వం పొందాయి. కార్చిచ్చు చుట్టుముట్టిన చెట్టు తొర్ర నుండి వెలువడటానికి ప్రయత్నించే పాములాగా ఆ పట్టణం నుండి వెలువడటానికి ప్రయత్నించాడు.

సీ. అయి చాల ఘుర ఘుర మనుశబ్ద మడరంగ మనమునఁ జింతానిమగ్నుఁ డగుచుఁ
గొడుకులఁ గోడండ్రఁ గూఁతుల నల్లుర మనుమల నాప్తుల ననుచరాళి
ననయంబు నల్పమాత్రావశిష్టం బైన గృహకోశనివహ పరిచ్ఛదముల
మసలు నహంకార మమకారములఁ జేసి మతిహీనుఁ డగుచు నెమ్మనములోనఁ

తే. గడఁకఁ దలఁచుచు విప్రయోగమునఁ దాను, గటకటా! యిట్లు పరలోక గతుఁడ నైన
నిట్టి భార్య యనాథయై యీ కుమార, వరుల నేరీతిఁ బ్రోచునో యరసి యనుచు. 823

* అతని గొంతులో గురగురమనే శబ్దం బయలుదేరింది. దుఃఖంలో మునిగి పోయాడు. కొడుకులను, కోడండ్రను, కూతుండ్రను, అల్లుండ్రను, మనుమలను, చుట్టాలను, సేవకులను తలచుకున్నాడు. తన మందిరంలో కొద్దిగా మిగిలిన ధనాన్ని, వస్త్రాలనూ తలచుకున్నాడు. అహంకారం వల్ల మమకారంవల్ల అతని బుద్ధి చెడింది. తన ఎడబాటు వల్ల అనాథగా మారే తన భార్య కొడుకులను కాపాడగలదో లేదో అని విలపించాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. మఱియు నిట్లని తలంచు. 824

సీ. పడఁతి యే మును భుజింపక భుజింపదు నేను, నిద్ర వోవక మఱి నిద్ర వోదు,
నేను నీళ్లాడక నీళ్లాడ నొల్లదు పదరి యేఁ గోపింప భయము నొందు,
భర్జించినను మాఱుపలుకక వాయోడు బుద్ధిహీనుఁడనైన బుద్ధి సెప్పు!
లలి మీఱ నిట్టి కళత్రంబుతో నేను గడఁగి దేహాంతరగతుఁడ నైన

తే. ననయమును దాను బుత్రిణి యగుటఁ జేసి, యాత్మశోచిని యగుచు గృహస్థ ధర్మ
మాచరించుచు నుండునో? యనుగమనము, సేయునో యని మనమునఁ జింత నొంది. 825

* నాకంటే ముందు భుజింపదు. నిద్ర పోదు. స్నానం చేయదు. నేను కోపిస్తే భయపడుతుంది. అదలిస్తే బెదరి ఎదురాడదు. నేను తెలివి తక్కువతో ఏ పనికైనా పూనుకుంటే నాకు బుద్ధి చెపుతుంది. ఇటువంటి అనుకూలవతి అయిన భార్య నేను మరణించిన తరువాత బిడ్డలను రక్షించటానికి బ్రతికి ఉంటుందో లేక సహగమనం చేస్తుందో'' అని చింతించాడు.

క. తన పుత్త్రులుఁ దన పౌత్త్రులు, ననయముఁదాఁ జనినయెడ నిరాశ్రయు లగుచున్
వనధి మధ్యంబున నవి, సిన కలముం బోలి యెట్లు జీవించెదరో? 826

* తన మరణానంతరం తన పుత్రులు, మనుమలు దిక్కులేని వారై నడి సముద్రంలో పగిలిపోయిన ఓడలాగా చెల్లాచెదరై పోతారని దుఃఖించాడు.

క. అని యి వ్విధమునఁ గృపణుని, యనువున ఘనదుఃఖ విహ్వలానర్హుం డ
య్యును దుఃఖించు పురంజను, ననయముఁ గొనిపోవ నిశ్చితాత్ముం డగుచున్. 827

క. చనుదెంచెను భయనాముం, డనువాఁ డప్పుడు పురంజనాఖ్యుఁడు పెలుచన్.
వినుతాత్మ! పశువు భంగిని, మనము గలఁగ యవన నీయమానుం డయ్యెన్. 828

* ఈ విధంగా దీనుడిలాగా దుఃఖించే పురంజనుని కొని పోవటానికి నిశ్చయించుకొని, భయనాముడు వచ్చాడు. పురంజనుని పట్టుకొని పశువును కట్టినట్లు కట్టి ఈడ్చుకొని పోయాడు.

వ. అనుచర వర్గంబు భృశాతురులును దుఃఖితులునై వెనుచనుచుండ నుపరుద్ధంబగు భుజంగమం బప్పురంబు నెప్పుడు వాసె నప్పు డాపురంబు పురంజనుం బాసి విశీర్ణంబై ప్రకృతిం బొందె, బలవంతుం డయిన యవనునిచేత బలాత్కారంబున వికృష్యమాణుండైన పురంజనుండు దమఃపిహితుండై పూర్వ సుహృత్తగు సఖు నీశ్వరు నెఱుంగకుండె, నంతం బరలోకగతుండైన పురంజనుం గదిసి పూర్వంబున నదయుండైన యతనిచేత హింసింపంబడిన యజ్ఞపశువులు క్రోధోద్రేకంబునఁ గుఠారంబుల నతని నఱకె, నవ్విధంబునఁ బ్రమదా సంగ దోష దూషితుండును, నపార తమోనిమగ్నుండును, నష్ట జ్ఞానుండును నయి పురంజనుం డనేక కాలంబు పరలోకంబున నార్తి

This PDF document was edited with Icecream PDF Editor. Upgrade to PRO to remove watermark.

ననుభవించి తద్భార్యయైన ప్రమదోత్తమం జిత్తంబున నశ్రాంతంబును దలంచుచుండం దదీయ సంస్మరణంబునం జేసి తరువాతి జన్మంబున విదర్భరాజ గృహంబునం బ్రమదో త్తమయై జన్మించె నంత. 829

* అప్పుడు పురంజనుని పరిజనులు దుఃఖిస్తూ వెంబడించారు. పురాన్ని రక్షించే పాము విడిచిపోగానే ఆ పురము పురంజనుని విడిచి పంచభూతాలలో కలిసిపోయింది. శక్తిశాలి అయిన యవనునిచేత బలవంతంగా లాగుకొని పోబడుతున్న పురంజనుడు అజ్ఞానంతో తన మిత్రుడైన ఈశ్వరుని తెలిసికోలేక పోయాడు. పరలోకంలో పూర్వం అతడు దయమాలి చంపిన యజ్ఞపశువులు మహాకోపంతో గొడ్డళ్లతో అతనిని నరికివేశాయి. స్త్రీ సంగ దోషంచేత దూషితుడై జ్ఞానం కోల్పోయిన పురంజనుడు చాలకాలం పరలోకంలో దుఃఖాన్ని అనుభవించాడు. భార్యను మనస్సులో ఎల్లప్పుడూ స్మరిస్తూ ఉండటంచేత తరువాతి జన్మలో విదర్భరాజు కుమార్తెగా జన్మించాడు.

సీ. అవనీశ! వీర్యపణాత్త యైనట్టి వైదర్భిని మలయకేతనుఁ డనంగఁ
బరపురంజయుఁడైన పాండ్య భూమీశుండు దారుణ సంగర స్థలమునందు
శక్తి ననేక రాజన్యుల నిర్జించి పరిణయం బయ్యె, నా గురుభుజుండు
నా విదర్భాత్మజయం దసితేక్షణ యైన కూఁతును ద్రావిడాధినాథు

తే. లైన కొడుకుల నేడ్వుర నర్థిఁ గనియె, వారలకు నెల్ల నొక్కొక్క వరుస నర్బు
దార్బుద సుతులు సంజాతు లైరి యతని, సుత ధృతవ్రత నా యగస్త్యుఁడు వరించె. 830

* పాండ్యరాజైన మలయధ్వజుడు యుద్ధంలో ఎందరో రాజులను గెలిచి ఆ విదర్భరాజు పుత్రికను వీర్యశుల్కంగా పొందాడు. ఆమెవల్ల అతనికి ఒక కుమార్తె, ఏడుగురు కుమారులు కలిగారు. ఆ కుమారులకు ఒకొక్కరికి పదికోట్లమంది కొడుకులు జన్మించి ద్రవిడ దేశాన్ని నేర్పుతో పరిపాలించారు. మలయధ్వజుని కుమార్తె అగస్త్యుని వరించింది.

క. అతఁ డా కన్యక వలనను, జతురుండై యిధ్మవాహజనకుఁ డగు దృఢ
చ్యుతుఁడను మునీంద్రుఁ గనియెను, మతి నంత విరుక్తుఁ డగుచు మలయధ్వజుఁడున్. 831

తే. క్ష్మాతలం బెల్ల నిజతనూజాతులకును, బంచి యిచ్చి సరోజాక్ష పాదపంక
జార్చనాయత్తుఁ డగుచుఁ గులాద్రి కరుగ, నంత మదిరాక్షి సతి యగు నా విదర్భి 832

తే. కడఁగ గృహములు నఖిల భోగములు విడిచి, చంద్రు వెనుచను చంద్రిక చందమునను
భక్తి దళుకొత్తఁ బాండ్య భూపాలుఁ డయిన, మలయకేతను వెనుకొని మగువ సనియె. 833

* అగస్త్యుడు మలయధ్వజుని కుమార్తెవల్ల దృఢచ్యుతుడు అనే పుత్రుని పొందాడు. ఆదృఢచ్యుతునకు ఇధ్మవాహుడు జన్మించాడు. అప్పుడు మలయధ్వజుడు విరక్తి చెంది భూమినంతటినీ తన కొడుకులకు

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

పంచియిచ్చి శ్రీహరిని కొలువబూని కులపర్వతం వద్దకు వెళ్లాడు. మలయధ్వజుని భార్య వైదర్భి గృహాలనూ, సర్వభోగాలనూ విడిచి పెట్టి చంద్రుని వెన్నంటి వెళ్లే వెన్నెలలాగా భక్తితో భర్తను అనుసరించింది.

వ. ఇట్లు ధర్మపత్ని వెంట రాఁ జని యందుఁ జంద్రమసా తామ్రపర్ణీ నవోదక లను నదుల పుణ్య జలంబుల సుస్నాతుండయి ప్రక్షాళిత బాహ్యాభ్యంతరుండును గందమూల ఫలబీజ పుష్ప పర్ణతృణ తోయాహారుండునై కాయకర్శనంబైన తపం బాచరించుచు శీతోష్ణ వర్ష వాతంబులు క్షుత్పిపాసలుఁ బ్రియా ప్రియంబులు సుఖదుఃఖంబులు నను ద్వంద్వంబుల సమదర్శనుండై జయించి తపో విద్యాయమ నియమంబులం జేసి పక్వకషాయుండై బ్రహ్మంబునందు నిజాత్మ ననుసంధించి విజి తేంద్రియ ప్రాణచిత్తుండై స్థాణువుంబోలె దివ్యవర్షశతంబు దపంబు సేసి భగవంతుం డయిన వాసుదేవుని యందుఁ బ్రీతి వహించుచు నన్యం బెఱుంగక వర్తించుచుఁ దన్ను స్వప్నమందు 'మమేదం శిర శ్ఛిన్న మిత్యాది' ప్రతీతియందుం బలె వ్యతిరిక్తునిఁగ వ్యాపకునిఁగ నంతఃకరణవృత్తి సాక్షిగా నెఱింగి. 834

* మలయధ్వజుడు భార్యతో చంద్రమస, తామ్రపర్ణి, నవోదకము లనే నదులలో తీర్థమాడి మనసులోని మాలిన్యాన్నీ, దేహంలోని మాలిన్యాన్నీ తొలగించుకున్నాడు. కందమూలాలను, పండ్లను, విత్తనాలను, పువ్వులను, ఆకులను, గడ్డిని, నీళ్లను ఆహారంగా తీసుకొని గొప్ప తపస్సు చేసాడు. శీతోష్ణాలు, వర్షపాతాలు, ఆకలి దప్పులు, ప్రియా ప్రియాలు, సుఖదుఃఖాలు అనే ద్వంద్వాలను సమానంగా భావించాడు. తపోవిద్యలచేత, యమ నియమాలచేత, కామాది వాసనలను దహించి బ్రహ్మములో తన ఆత్మను కూర్చి, ఇంద్రియాలను, ప్రాణాన్ని, మనస్సును గెలిచాడు. మ్రోడులాగా నిలిచి నూరు దివ్యసంవత్సరాలు తపస్సు చేశాడు. భగవంతుడైన శ్రీహరిపై ప్రీతి తప్ప మరొకటి తెలియక ప్రవర్తించాడు. తనను దేహానికి భిన్నంగా సాక్షిగా తెలిసికొన్నాడు.

సీ. సాక్షాత్కృతుండును సర్వేశ్వరుండును భగవంతుఁడును గృపాపరుఁడునైన
హరి యను లోకైక గురునిచే నుక్తమై సర్వతోముఖమును స్వప్రకాశి
తము నగు మహిత శుద్ధ జ్ఞానదీప ప్రభాతతిచేఁ బరబ్రహ్మమందుఁ
దన్నును, దనయందుఁ దగఁ బరబ్రహ్మంబు నెనయఁ గన్గొనుచు దగ్ధేంధనాగ్ని

తే. భంగి నీషణములఁ, బెడఁబాసి భూరి, వ్యసన సాగర సంసృతి వలనఁ జాల,
నుపరతుం డయ్యె, నా మహితోన్నతుండు, నవని నాయక! విను మప్పు డతని భార్య. 835

* దయామయుడైన శ్రీహరి అనే ఆచార్యుడు అనుగ్రహించిన జ్ఞానం అనే దీపపు కాంతిచేత పరబ్రహ్మలో తనను, తనలో పరబ్రహ్మను దర్శించాడు. కాలిన కట్టెలను అగ్ని విడిచినట్లు, ఈషణ త్రయాన్ని విడిచిపెట్టాడు. దుఃఖ సముద్రమైన సంసారం నుండి వైదొలగాడు.

క. పతిదైవత శీల సమం, చిత వేణీ భూత చికుర చీరాంబర సు
వ్రత చర్య క్షామాంగి వి, గతదోష విదర్భరాజ కన్యక యచటన్. 836

* మలయధ్వజుని భార్య వైదర్భి పతినే దైవంగా భావించి, జడలు తాల్చి, నారవస్త్రాలు కట్టి, వ్రతని యమాలచేత బాగా చిక్కిపోయింది.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తే. కమలలోచన నిఖిలభోగముల దొఱఁగి, మలయకేతనుఁ బరమ ధర్మజ్ఞుఁ జేరి
నిరుపమైన పతివ్రతా నియమ మొప్ప, సాధ్వియై భక్తిఁ బరిచర్య సలుపుచుండె. 837

క. విమలమతి నిజేశు సమీ, పమునన్ సతి ధూమరహిత పవమానసఖా
గ్రమున వెలుఁగొందు కీల వి, ధమునఁ బ్రకాశించు చుండెఁ దద్దయు వేడ్కన్. 838

* సర్వభోగాలను విడిచి భర్తను భక్తితో సేవించింది. పొగలేని అగ్నిని శుద్ధమైన జ్వాల విడువనట్లు పతిని ఎడబాయక పరిచర్యలు చేసింది.

క. సతి దన ప్రాణేశ్వరుఁ డుప, రతుఁ డగుట మనంబులో నరయకయె పూర్వ
స్థితి నుపచార క్రియ లం, చితమతిఁ గావింపఁ దలఁచి చిరతరభక్తిన్. 839

క. అనుపమ సుస్థిర నియమా, సనుఁడగు నిజనాథు డాయఁ జని పూర్వగతిన్
వినమితయై సతి తత్పద, వనజము లర్చించునపుడు వరుపాదములన్. 840

క. విను మూష్మత లేకున్నను, గని యూథభ్రష్ట హరిణి కైవడి సతి నె
మ్మనమున బెగడుచు దీనత, ననయంబును బంధురహితయై శోకించెన్. 841

* భర్త మరణించటం తెలియని వైదర్భి పూర్వంలాగా సేవించాలని కదలకుండా కూర్చున్న భర్తను సమీపించి నమస్కరించింది. భర్త పాదాలలో వేడి లేకపోవటం గమనించి గుంపునుండి తప్పిపోయిన ఆడులేడి లాగా భయపడుతూ పలవించింది.

చ. అనయము నిట్లు శోకవిపులాశ్రుపయః కణసిక్త మానిత
స్తనయుగయై వియోగపరితాపమునన్ హృదయంబు మాఁడ శో
భన లలితాధరోష్ఠ నవపద్మము గందఁగ సుస్వరంబుగా
వనజదళాక్షి యేడ్చె ననివారణఁ దద్విపినాంతరంబునన్. 842

* చనుదోయి కన్నీటితో తడిసిపోగా, విరహ వేదనతో హృదయం దహించుకొనిపోగా, సుకుమారమైన పద్మంవంటి పెదవి కందిపోగా నిర్జనమైన అడవిలో వైదర్భి ఎలుగెత్తి ఏడ్చింది.

ఉ. హా! నరనాథ! హా! సుమహితాత్మక! హా! గుణశాలి! యింక నం
భోనిధి మేఖలాకలిత భూమి యధార్మిక రాజ చోర పీ
డా నిరతిం గృశింప నకటా! తగునయ్య యుపేక్షసేయ! శో
భా నయశాలి! నీవు పరిపాలన సేయుము, లెమ్ము భూవరా!' 843

చ. అని విలపించుచున్ సరసిజాక్షి నిజేశు పదారవిందముల్
దన నిటలంబు సోఁకఁ బరితాపమునం బడి బిట్టు చాల రో
దన మొనరించుచుం దగిలి దారువులం జితిఁబేర్చి యందులోఁ
బెనుపగు తత్కళేబరముఁ బెట్టి శిఖిం దరికొల్చి యిమ్ములన్. 844

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* " ఓరాజా! ఓ మహాత్మా! ఓ సద్గుణమూర్తీ! దొంగలైన క్షత్రియాధముల పీడ చేత కృశించిన భూమండలాన్ని రక్షించకుండా ఉపేక్షించటం నీకు తగదు. లేచి వచ్చి రక్షించు" అని పతి పాదపద్మాలపై తన నుదురు మోపి విలపించింది. కట్టెలు తెచ్చి, చితిపేర్చి ఆ చితిలో పతి కళేబరాన్ని పెట్టి నిప్పు ముట్టించింది.

క. తా ననుగమనము సేయం, బూనుటయును నంతలోనఁ బూర్వసఖుఁడు వి
జ్ఞాన స్వరూపకుండును, నైన ధరాదివిజుఁ డొక్కఁ డబలం గదియన్. 845

క. చనుదెంచి య త్తలోదరి, సునయోక్తుల ననునయించుచుం దగ ననియెన్
వనితా! నీ వెవ్వతె? వె, వ్వని దాన? వితం డెవండు? వగచెద వేలా?' 846

క. అని యడిగి వెండియును ని, ట్లనియెను నీ సృష్టి పూర్వమందును నీ వె
వ్వనితోడ సఖ్య సౌఖ్యము, లనవరతము ననుభవించి తట్టి సఖుండన్. 847

క. న న్నెఱుఁగు దేని మనమున, న న్నెఱుఁగక యున్న నై న నలినదళాక్షీ!
నన్నుఁ బురాతన సఖుఁగా, నెన్నంగలదాన; వై న నెఱుఁగవె చెపుమా! 848

* తాను భర్తతో సహగమనం చేయటానికి పూనుకున్నది. అంతలో పూర్వజన్మలో పురంజనునకు మిత్రుడయిన అవిజ్ఞాతుడు అనే బ్రాహ్మణుడు అక్కడకి వచ్చి ఆమెను చూచి, మంచి మాటలతో ఓదారుస్తూ ఇలా అన్నాడు. "వనితా! నీవు ఎవతెవు? ఎవని భార్యవు? ఇత డెవ్వడు?ఎందుకు దుఃఖిస్తున్నావు? నన్ను ఎరుగుదువా? నేను నీ మిత్రుడను. పూర్వం మనం ఇద్దరమూ స్నేహ సుఖాన్ని నిత్యమూ అనుభవించాము. నీవు నన్ను ఎరిగినా, ఎరుగక పోయినా, పూర్వమిత్రునిగా తెలుసుకో.

వ. కావున నీవును నేనునుం బూర్వంబునందు మానస నివాసులమైన హంసలమై యుండి గృహంబుఁ బాసి సహస్రవత్సరంబులు సఖులమై వర్తించు నంత నీవు ననుం బాసి భౌమభోగ రతుండవై పదంబు నిచ్చగించుచు మహీమండలంబు గలయం గ్రుమ్మరునప్పు డొక్క కామినీ నిర్మితంబుం బంచారామంబు నవద్వారసమేతంబు నేకపాలకంబుఁ ద్రికోష్ఠంబు షట్కులంబుఁ బంచవిపణంబుఁ బంచ ప్రకృతియు స్త్రీ నాయకంబు నైన యొక్క పురంబు వొడగంటి, వది యెట్టి దనినం బంచారామంబు లనం బంచేంద్రియార్థంబులు, నవద్వారంబు లన నాసికాది ద్వారంబు, లేకపాలకం బనం బ్రాణపాలనంబు, త్రికోష్ఠంబు లనం దేజోభిన్నంబులు, షట్కులంబు లన నింద్రియ సంగ్రహంబు, విపణంబులనం గర్మేంద్రియంబులు, పంచ ప్రకృతి యనం బంచ భూతంబులు, ప్రకృతి యను కామిని యన బుద్ధి, యిట్టి పురంబునం బ్రవిష్టుండైన పురుషం డంగనా పరతంత్రుఁడు నజ్ఞుండు. నైన నీవ య ప్పురంబునం గామినీ సంస్పృష్టుండవై రమియించుచుఁ దత్సంగమంబున నష్టస్మృతివై వైదర్భీ జనసంభావిత సుఖాభాసంబులగు దుఃఖంబులచే నిట్టి పాపిష్ఠంబైన దశం బొందితివి, గావున. 849

* పూర్వం నీవూ నేనూ మానస సరస్సులో నివసించే హంసలం. మనం మిత్రులం. నివాసాన్ని విడిచిపెట్టి వేయి సంవత్సరాలు సంచరించాము. నీవు నన్ను విడిచిపెట్టి క్షుద్రసుఖాలను, అధికారాన్ని కోరి భూమండలంలో తిరిగావు. కామినీ నిర్మితం. పంచారామం, నవద్వారం, ఏకపాలకం, త్రికోష్ఠకం, షట్కులం, పంచవిపణం,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

పంచప్రకృతి, స్త్రీనాయకం అయిన ఒక పురాన్ని చూశావు. అది ఎలాంటిదో వివరిస్తాను విను. పంచారామములు అంటే పంచేంద్రియార్థములైన శబ్దం, స్పర్శం, రూపం, రసం, గంధం అనేవి ఐదు. నవద్వారాలు అంటే ముక్కు మొదలైన తొమ్మిది రంధ్రాలు. ఏకపాలకము - అంటే ప్రాణం: త్రికోష్ఠాలు - అంటే భూమి, జలం అగ్ని అనేవి మూడు. షట్కులములు - అంటే నాలుక, కన్ను, చెవి, ముక్కు, చర్మం, మనస్సు అనే జ్ఞానేంద్రియాలు - అనేవి ఆరు. విపణములు - అంటే వాక్కు, పాణి, పాదము, పాయువు, ఉపస్థ అనే కర్మేంద్రియాలు, పంచ ప్రకృతి అంటే "పృథివి, జలం, అగ్ని, వాయువు, ఆకాశం అనే పంచభూతాలు. కామిని అంటే బుద్ధి. ఇటువంటి పురం (దేహం)లో, స్త్రీకాముకుడవు, అజ్ఞుడవు అయి నీవు ప్రవేశించావు. నీవు ఆ కామినికి చిక్కి ఆమెతో క్రీడిస్తూ, ఆమె సంగమంచేత స్మృతిని కోల్పోయి ఈ మహాపాపదశను పొందావు.

సీ. నీవు వై దర్భివి గావు, వీరుఁ డితండు వివరింపఁగాఁ గాఁడు విభుఁడు నీకు
నొగి మున్ను పురమున నుపరుద్ధుఁ జేసిన యా పురంజన పతి వరయఁ గావు
మఱియు నీ వన్య సీమంతిని యనియును జర్చింపఁగాఁ బూర్వ జన్మమందు
బురుషుండ వనియును బుద్ధిఁ దలంచుట యరయంగ నీ యుభయము నసత్య

తే. మింతయును మామకీనమై యెసఁగు మాయఁ జేసి కల్పిత మయ్యెఁ జర్చింప మనము
పూర్వమున హంసలమ యని పూని యెఱుఁగఁ, బలికితిఁ దెలియు మనల రూపంబుఁ జూడు.850

* కాబట్టి నీవు విదర్భరాజు పుత్రికవు కావు. ఈ మలయధ్వజుడు నీకు మగడు కాదు. నీకు పూర్వం పురంలో నివసించిన ఆ పురంజనరాజువు కావు. నీవు ఈ జన్మంలో ఇతరుని భార్యను అని, పూర్వజన్మలో పురుషుడను అని అనుకోవటం కూడా అసత్యమే. ఇదంతా నేను నా మాయచేత సృష్టించాను. మనం ఇరువురం పూర్వం హంసలం (పరమ పరిశుద్ధులం) అని చెప్పాను కదా! మన స్వరూపాన్ని చూడు.

వ. నేనే నీవు గాని యన్యుండవు గావు, నీవే నేఁ గాని యన్యుండం గా, నిట్లని యెఱుంగుము, విద్వాంసులు మన యిద్దఱయందు నంతరంబు నీక్షింపరు, పురుషుండు ద న్నొక్కనినె యాదర్శ చక్షువులందు భిన్న రూపునింగాఁ దలంచు చందంబున మన యిద్దఱికిని భేదంబు గలిగిన యట్ల దోఁచు, నని యివ్విధంబున నతం డతని చేత నీవు పూర్వంబున మదీయసఖుండవైన హంస వని తెలుపం బడి స్వస్థుండై తద్వియోగ నష్టంబైన జ్ఞానంబు గ్రమ్మఱం బొందె నని చెప్పి నారదుండు ప్రాచీన బర్హింజూచి యీ యధ్యాత్మ తత్త్వంబు రాజకథామిషంబున నీకు నెఱింగించితి ననిన. 851

* నేనే నీవు. నీవే నేను. అంతేకాని వేరుకాదు. పండితులు మనలో తేడాను చూడరు. దేహం ఒక్కటే అయిన అద్దంలో ప్రతిబింబించే రూపమూ బింబరూపమూ వేరుగా తోచినట్లు మన యిద్దరికీ భేదం లేకున్నా, భేదం ఉన్నట్లు కన్పిస్తుంది." ఈ విధంగా అ విజ్ఞాతుడు చేసిన బోధవల్ల తేరుకొని అతని యెడబాటువల్ల తాను కోల్పోయిన జ్ఞానాన్ని వైదర్భి రూపంలో ఉన్న పురంజనుడు పొందాడు అని చెప్పి నారదుడు ప్రాచీనబర్హిని చూచి " ఈ అధ్యాత్మతత్త్వాన్ని రాజుకథ నెపంతో నీకు చెప్పాను"అని అన్నాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

క. విన భూమీశుఁడు నారద, ముని కను భవదీయ వచనములు సూరులు ద
క్కను గర్మ మోహితులమై, వనరెడు నే మెట్లు దెలియు వారము చెపుమా! 852

* అప్పుడు ప్రాచీనబర్హి నారదమహర్షితో ఇలా అన్నాడు. "నీ మాటలు పండితులు తప్ప కర్మబద్ధులమై దుఃఖించు మేము తెలిసికో లేముకదా! కాబట్టి నాకు వివరించి చెప్పు" అని వేడుకున్నాడు. నారదుడు ఇలా చెప్పసాగాడు.

వ. అనిన యోగీంద్రుండు రాజేంద్రున కిట్లనియె. నరేంద్రా! యేమి కతంబున నాత్మచేత నేక ద్విత్రి చతుష్పాదం బును బహుపాదంబును నపాదంబు నగుచుఁ బురంజను దేహంబు ప్రకటం బగుచుండు, నా కతంబునం బురంజనుండును బురుషుం డయ్యె, నట్టి పురుషునకు నామ క్రియా గుణంబుల విజ్ఞాతుండు గాకుండుటం జేసి యవిజ్ఞాత శబ్దంబునం జెప్పంబడు. సఖుం డీశ్వరుండు, పురుషుండు సాకల్యంబునం జేసి దేహపరిగ్రహంబు సేయ నిచ్ఛించునప్పుడు నవద్వార కలితంబన ద్విహస్తచరణ యుక్తంబును నయిన పురం బేది గల, దదియ లెస్స యని తలంచి య ప్పురంబన దేహంబునందుఁ బురుషుం డింద్రియంబులం జేసి యే బుద్ధి నధిష్ఠించి విషయంబుల ననుభవించు, నహంకార మమకారంబులకు నే బుద్ధితత్త్వంబు గారణంబగు నట్టి బుద్ధి ప్రమదోత్తమ యనంబడె, దానికి సఖులు జ్ఞానకర్మ కారణంబులైన యింద్రియ గుణంబులు, సఖీజనంబులు దదీయ వృత్తులు, పంచముఖోరగం బనం బంచవృత్తియైన ప్రాణంబు, నేకాదశ మహాభటులన బృహద్బలుండు నుభయేంద్రియ నాయకుండునైన మనంబు, నవద్వార సమేతంబైన యప్పురంబు చుట్టివచ్చిన పాంచాలదేశంబు లనం బంచ విషయంబులు, నవద్వారంబులన నాసికాకర్ణముఖ గుదశిశ్నంబులు, నందు నక్షినాసాస్యంబు లైదునుం బ్రాగ్ద్వారపురస్కృతంబులు, దక్షిణోత్తర కర్ణంబులు దక్షిణోత్తర ద్వారంబులు, గుద శిశ్నంబులు పశ్చిమ ద్వారంబు, లందు నేకస్థల నిర్మితంబు లయిన ఖద్యోతా విర్ముఖులు నేత్రంబులు, విభ్రాజితంబన రూపంబు,ద్యుమంతుం డనం జక్షురింద్రియంబు, నళినీ నాళిను లన నాసికా ద్వారంబులు, సౌరభం బనం గంధంబు, నవధూత యన ఘ్రాణేంద్రి యంబు, ముఖ్య యన నాస్యంబు, విపణం బనవాక్కు, రసజ్ఞుం డన రసనం, బాపణం బన వ్యవహారంబు, బహూదనం బన వివిధాన్నంబు, పితృహు వన దక్షిణ కర్ణంబు, దేవహు వన నుత్తర కర్ణంబు, చండవేగుం డనం గాలోపలక్షకంబైన సంవత్సరంబు, గంధర్వు లన దివంబులు, గంధర్వీ జనంబు లన రాత్రులు, పరీవర్తనం బన నాయుర్హరణంబు, గాలకన్యక యన జర, యవనేశ్వరుం డన మృత్యు, వతని సైనికులన నాధివ్యాధులు, ప్రజ్వారుం డనం బ్రాణిహింసయందు శీఘ్రవేగంబు గలిగి శీతోష్ణభేదంబులం ద్వివిధంబైన జ్వరంబు, దక్షిణ పాంచాలం బనం బితృలోక ప్రాపకంబును బ్రవృత్తి రూపకంబునైన శాస్త్రం, బుత్తర పాంచాలం బన దేవలోక ప్రాపకంబు నివృత్తి సంజ్ఞికంబు నయి శాస్త్రంబు, శ్రుతధరుం డన శ్రోత్రంబు, నాసురీ నామకం బనం బశ్చాద్ద్వారంబయిన మేఢ్రంబు, గ్రామకం బన సురత సుఖంబు, దుర్మదుం డన గుహ్యేంద్రియంబు, నిర్ఋతినామకంబైన పశ్చిమ ద్వారం బన గుదంబు, వైశసం బన నరకంబు, లుబ్ధకుం డనం బాయువు, నంధు లన హస్తపాదంబు, లంతఃపురం బన హృదయంబు, విషూచి యన మనం బని వెండియు నిట్లనియె. 853

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* రాజేంద్రా! ఒకటి, రెండు, మూడు, నాలుగు పాదాలు కలదై, పెక్కు పాదాలు కలదై, పాదాలు లేనిదై ఈ విధంగా పెక్కురకాలుగా చేతనతో కూడిన జీవునివల్ల దేహం వ్యక్తమవుతుంది. కాబట్టి పురంజనుడు అంటే పురుషుడు (జీవుడు). ఆ పురుషునికి నామ క్రియాగుణములచే తెలియబడిన అవిజ్ఞాతుడు అనే మిత్రుడే ఈశ్వరుడు. పురుషుడు తొమ్మిది ద్వారాలతోను, రెండు చేతులతోను, పాదాలతోను కూడిన దోషరహితమైన దేహంలో ప్రవేశించాలని కోరుకుంటాడు. కాబట్టి పురం అంటే దేహం. పురుషుడు బుద్ధిని ఆశ్రయించి ఇంద్రియాలచేత విషయసుఖాలను అనుభవిస్తాడు. అహంకార మమకారాలను పొందుతాడు. కాబట్టి ఉత్తమస్త్రీ అంటే బుద్ధి. ఆ బుద్ధికి స్నేహితులు అంటే జ్ఞాన, కర్మ కారణాలయిన ఇంద్రియ గుణాలు. చెలికత్తెలు అంటే ఇంద్రియ వ్యాపారాలు. అయిదు తలల పాము అంటే పంచవృత్తి అయిన ప్రాణం. పదకొండుమంది మహాభటులు అంటే జ్ఞాన కర్మేంద్రియాలు పది, వాటిని ప్రేరేపించే మనస్సు (బృహద్బలుడు). తొమ్మిది ద్వారాలతో కూడిన ఆ పురాన్ని చుట్టి వచ్చిన పాంచాల దేశములు అంటే శబ్దం మొదలైన పంచ విషయాలు. నవద్వారాలు అంటే రెండు కన్నులు, రెండు ముక్కు రంధ్రాలు, ఒక నోరు, రెండు చెవులు, గుదం, మగగురి. అందులో రెండు కన్నులు, రెండు ముక్కు రంధ్రాలు, ఒకనోరు - ఈ ఐదూ తూర్పున ఉండే ద్వారాలు. కుడి చెవి దక్షిణ ద్వారం. ఎడమచెవి ఉత్తర ద్వారం. గుదం, శిశ్నం అనేవి రెండూ పడమటి వాకిళ్లు. అందులో ఒకే చోట నిర్మింపబడిన ఖద్యోత, ఆవిర్ముఖి అంటే కన్నులు. విభ్రాజితం అంటే రూపం. ద్యుమంతుడు అంటే నేత్రేంద్రియం. నళిని, నాళిని అంటే ముక్కు రంధ్రాలు. సౌరభం అంటే గంధం. అవధూత అంటే ఘ్రాణేంద్రియం. ముఖ్య అంటే నోరు. విపణం అంటే వాగింద్రియం. రసజ్ఞుడు అంటే రసనేంద్రియం. ఆపణం అంటే సంభాషణం. బహూదనం అంటే పలురకాలైన అన్నం. పితృహువు అంటే కుడి చెవి. దేవహువు అంటే ఎడమ చెవి. చంద్ర వేగుడు అంటే కాలాన్ని సూచించే సంవత్సరం. గంధర్వులు అంటే పగళ్లు. గంధర్వీజనులు అంటే రాత్రులు. పరీవర్తనం అంటే ఆయుఃక్షయం. కాలకన్యక అంటే ముసలితనం. యవనేశ్వరుడు అంటే మృత్యువు. అతని సైనికులు ఆధి వ్యాధులు. ప్రజ్వారుడు అంటే వేగంగా చావును కలిగించే జ్వరం; శీతం, ఉష్ణం అని ఈ జ్వరం రెండు రకాలు. దక్షిణ పాంచాలం అంటే పితృలోకాన్ని పొందించేదీ, ప్రవృత్తి రూపకమూ అయిన శాస్త్రం. ఉత్తర పాంచాలం అంటే దేవలోకాన్ని పొందించేదీ, నివృత్తి రూపకమూ అయిన శాస్త్రం. శ్రుతధరుడు అంటే చెవి. ఆసురి అనే పేరుకల్గిన పడమటి ద్వారం శిశ్నం. గ్రామకం అంటే రతి. దుర్మదుడు అంటే యోని. నిర్ఋతి అనే పేరు కలిగిన పడమటి ద్వారం గుదం. వైశసం అంటే నరకం.లుబ్ధకుడు అంటే మలద్వారం. సంధులు అంటే చేతులు, కాళ్ళు. అంతఃపురం అంటే హృదయం. విషూచి అంటే మనస్సు.

సీ. అనఘాత్మ! వినుము జాయాత్మజులును గుణా క్తం బగు మఱి బుద్ధితత్త్వ మర్థి
వెలయ నే యే గతి వికృతి సేయం బడు నే యే తెఱంగుల నింద్రియములు
వికృతిని బొందు నా విధమునఁ దద్గుణాన్వితుఁడును వరుసఁ దద్వృత్తులకును
ఘనుఁడు నుపద్రష్టయును దగు నాత్మయుఁ దద్వృత్తులను బలాత్కారమునను

తే. ననుకరింపంగ నర్థిఁ జేయంగఁ బడుట, ననయమును నాత్మమహిషిని ననుసరించు
టయు నెఱుఁగఁ జెప్పి యిట్టు లనియెను మఱియు, జనవరేణ్యునితో యోగిసత్తముండు. 854

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* భార్యాపుత్రులు అనే గుణలిప్తమైన బుద్ధి తత్త్వం ఏయే విధంగా వికారాన్ని పొందుతుందో, ఏయే విధాలుగా ఇంద్రియాలు వికారాన్ని పొందుతాయో ఆ గుణాలు కలిగి ఆ వృత్తులను అనగా తమ స్సత్త్వరజోధర్మాలయిన మోహ, ప్రసాదహర్షాలను బలవంతంగా పురంజనుడు అనుకరించేవాడు.

వ. 'మఱియు నరదం బన దేహంబు, దురంగంబులన నింద్రియంబు, లీషాద్వయం బన సంవత్సరంబును దత్కృత వయస్సును, జక్రద్వయం బనం బుణ్యపాప కర్మద్వయంబు, వేణుత్రయం బన గుణత్రయంబు, పంచబంధనం బనం బంచప్రాణంబులు, రశ్మి యన మనంబు, సారథి యన బుద్ధి, రథికోపవేశస్థానం బన హృదయంబు, గూబరంబు లన శోకమోహంబులు, పంచ ప్రహరణంబు లనం బంచేంద్రియార్థప్రక్షేపంబు, పంచవిక్రమం బనం గర్మేంద్రియంబులు, సప్త వరూధంబు లన ధాతువులు, హైమోపస్కరం బన రజోగుణం, బక్షయతూణీరం బన ననంత వాసనాహంకారోపాధి, యేకాదశ చమూపతి యన నేకా దశేంద్రియంబైన మనం, బాసురీవృత్తి యనం బాహ్యవిక్రమంబు, పంచేంద్రియంబులచేత మృగయా వినోదంబు చందంబున హింసాదులం జేసి విషయంబు లనుభవించుటయ మృగయాచరణం, బీ విధంబున నుండ జీవుండు దేహంబున స్వప్న సుషుప్తి జాగ్రదవస్థలయందు నాధ్యాత్మి కాధిదైవి కాధిభౌతికంబులైన బహువిధ దుఃఖంబులం జేసి క్లేశంబుల ననుభవించుచు నజ్ఞానావృతుండయి వర్షశతంబు నిర్గుణుం డయ్యును బ్రాణేంద్రియ మనోధర్మం బులం దనయందు నధ్యవసించి కామలవంబుల ధ్యానంబు సేయుచు నహంకార మమకార సహితంబుగాఁ గర్మాచరణంబు సేయుచుండు. 855

* రథం అంటే శరీరం. గుఱ్ఱాలు అంటే ఇంద్రియాలు. రెండు యుగాలు అంటే సంవత్సరం, వయస్సు, రెండు చక్రాలు అంటే పుణ్యపాప కర్మాలు. మూడు జెండాలు అంటే త్రిగుణాలు. పంచబంధనాలు అంటే పంచ ప్రాణాలు. పగ్గం అంటే మనస్సు. సారథి అంటే బుద్ధి. గూడు అంటే హృదయం. రెండు నొగలు అంటే శోకమోహాలు. పంచ ప్రహరణాలు అంటే ఐదు ఇంద్రియార్థాలు. పంచవిక్రమాలు అంటే కర్మేంద్రియాలు. సప్తవరూధాలు అంటే రసం, రక్తం, మాంసం, మేదస్సు, అస్థి, మజ్జ, శుక్రం అనే ఏడు ధాతువులు. స్వర్ణాభరణం అంటే రజోగుణం. అక్షయ తూణీరం అంటే అనంత వాసనాహంకార ఉపాధి. ఏకాదశ సేనాపతి అంటే పది ఇంద్రియాలూ, మనస్సూ; ఆసురీవృత్తి అంటే బాహ్యవిక్రమం. పంచేంద్రియాలచేత హింసాదులను చేసి విషయాలను అనుభవించుటయే వేట. పురుషుడు దేహంతో స్వప్న సుషుప్తి జాగ్రదవస్థలతో ఆధ్యాత్మిక, ఆధిదైవిక, ఆధిభౌతికాలైన బహువిధ దుఃఖాలచేత కష్టాలను అనుభవిస్తాడు. అజ్ఞానం చేత కప్పబడి నిర్గుణుడు ఐనా ప్రాణేంద్రియ మనోధర్మాలను తన యందు ఆరోపించి కామలేశాలను ధ్యానిస్తూ అహంకార మమకారాలతో గూడ వందయేండ్లు కర్మలను ఆచరిస్తాడు.

క. పురుషుఁడు నిజప్రకాశతఁ, బరఁగియు నలఘుఁడుఁ బరుండు భగవంతుండున్
గురుఁడును నగు న య్యాత్మను, బరువడి నెఱుఁగంగ లేక ప్రకృతి గుణములన్. 856

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. విను మెపుడు దగులు నప్పుడ, యొనరంగ గుణాభిమానియును గర్మవశుం
డనఁ దగు నా పురుషుఁడు దా, ఘనమగు త్రైగుణ్య కర్మకలితుం డగుచున్. 857

* పురుషుడు తాను స్వయంప్రకాశుడనీ, ప్రకృతికి పరుడైన పరమాత్ముడనీ, గురుడనీ, తెలుసుకోలేక ప్రకృతి గుణాలలో ఆసక్తుడయితే, గుణాభిమానియై కర్మవశుడై త్రిగుణాలకు సంబంధించిన కర్మలలో మునిగి తేలుతుంటాడు.

సీ. ధృతి నొప్పుచున్న సాత్త్విక కర్మమునను బ్రకాశ భూయిష్ఠ లోకముల భూరి
రాజస ప్రకట కర్మమున దుఃఖోదర్క లోలక్రియాయాస లోకములను
గైకొని తామస కర్మంబునను దమ శ్శోక మోహోత్కట లోకములను
బొందుచుఁ బుంస్త్రీ నపుంసక మూర్తుల దేవతిర్యఙ్మర్త్య భావములను

తే. గలుగుఁ గర్మానుగుణములు గాఁగ జగతిఁ, బుట్టి చచ్చుచుఁ గ్రమ్మఱఁ బుట్టు చిట్లు
దివిరి కామాశయుండైన దేహి యెప్డు, నున్నతానతపదముల నొందుచుండు. 858

* సాత్త్విక కర్మలవల్ల ప్రకాశ భూయిష్ఠములైన లోకాలను, రాజసకర్మలవల్ల దుఃఖ భూయిష్ఠములైన లోకాలను, తామస కర్మలవల్ల తమ శ్శోక మోహ భూయిష్ఠములైన లోకాలను పొందుతాడు. ఒకప్పుడు పురుషుడై ఒకప్పుడు స్త్రీయై, ఒకప్పుడు నపుంసకుడై ఆయా కర్మలకు తగినట్లు దేవ, మనుష్య, తిర్యక్ రూపాలతో జన్మిస్తాడు. ఈ విధంగా కామాసక్తుడయిన పురుషుడు పుట్టుతూ, చస్తూ, మళ్ళీ పుట్టుతూ ఉన్నత స్థానాలను, నీచస్థానాలను పొందుతూ ఉంటాడు.

వ. అని మఱియు నిట్లనియె. 859

మ. ఎనయన్ క్షుత్పరిపీడఁ గుంది శునకం బింటింటికిం బోవఁ బూ
నినఁ దద్దైవిక మైన దండహతి గానీ, కాక చౌర్యాన్నమై
నను గానీ తగఁ బొందు చందమున నెన్నన్ దైవయోగంబు పెం
పున నీ జీవుఁడు దాఁ బ్రియా ప్రియములం బొందుం ద్రిలోకంబులన్. 860

* ఆకటి బాధతో కుక్క యింటింటికి తిరిగి దైవికంగా కఱ్ఱ దెబ్బలనో, దొంగకూడునో తిన్నట్లు జీవుడు దైవికంగా ప్రాప్తించిన ప్రియా ప్రియాలను మూడు లోకాలలోను అనుభవిస్తాడు.

చ. గొనకొని యిట్టి దుఃఖములకుం బ్రతికారము మానవేంద్ర! క
ల్గిన విను తత్ప్రతిక్రియ నకించనవృత్తి జనుండు మస్తకం
బున నిడుమోపు మూఁపునను బూనినఁ దద్భర దుఃఖ మాత్మఁ బా
యని గతి జీవుఁడుం ద్రివిధమై తగు దుఃఖముఁ బాయఁ డెన్నఁడున్. 861

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఇటువంటి దుఃఖాలకు ప్రతిక్రియ లేదు. ఒకవేళ ఉన్నా అది తాత్కాలికమే. బరువు మోసే నిరుపేదవాడు తలమీద బరువును భుజం మీదికి మార్చుకున్నప్పటికీ దాన్ని మోయటం వల్ల కలిగే దుఃఖాన్ని తప్పించుకోలేడు. అలాగే జీవుడు మూడురకాలైన దుఃఖాన్ని తప్పించుకోలేడు.

క. ఘన దుఃఖ హేతుకర్మం, బును దత్ప్రతికార కర్మమును నివి మాయా
జననము లగుటను బురుషుఁడు, గనుఁ గలలోఁ దోఁచి నట్టి కల చందమునన్. 862

వ. సవాసనోచ్ఛేదకంబు గా దని వెండియు నిట్లనియె. 863

* కలలో మళ్ళీ కల వచ్చినట్లు, దుఃఖాన్ని కలిగించే కర్మం, ప్రతీకార కర్మం అవిద్యచేత కలుగుతాయి.

సీ. నరనాథ! వినుము స్వప్నంబు చందంబున నజ్ఞాన విలసితం బగుటఁ జేసి
తివిరి మిథ్యాభూత దేహాదికమునకు నరయ నివర్తనాయాస మేటి
కని యంటివేనియు నర్థంబు లేకున్న నర్థి సోపాధికం బైన మనము
వాంఛతో స్వప్నము వర్తింపఁ బురుషునిఁ బూని జాగ్రద్బోధచే నుపాధి

తే. చెడక స్వాప్నిక సంస్కృతి విడువనట్లు, తత్త్వ విజ్ఞానమున నవిద్యా నివృత్తి
దారదేహాదిక నివృత్తి దగులకున్నఁ, దివుట సంసృతి దా నివర్తింప కుండు. 864

* రాజా! దేహం స్వప్నంవలె అజ్ఞానంవల్ల ప్రాప్తిస్తుంది. కాబట్టి అసత్యమైనదే కదా! దానిని ప్రయాసపడి తొలగించుకోవటం ఎందుకు అని అనరాదు. ప్రయోజనం లేకపోయినా కలలో ఉపాధితో కూడిన మనస్సు పురుషుని ఆశ్రయించి మెలకువ వచ్చిన తరువాత కూడా స్వప్న సంసారాన్ని విడిచిపెట్టదు. అలాగే వైరాగ్యంచేత అజ్ఞానాన్ని తొలగించుకోలేకపోయినా; భార్యను, శరీరాన్ని విడిచిపెట్ట లేక పోయినా, సంసారం నుండి విడుదల లేదు.

చ. ఘన పురుషార్థభూత మనఁగాఁ దగు నాత్మకు నే నిమిత్తమై
యొనర ననర్థహేతు వన నూల్కొను సంసృతి సంభవించు న
ట్లనయముఁ దన్నిమిత్త పరిహారక మర్థి జగద్గురుండు నాఁ
దనరిన వాసుదేవ పద తామరస స్ఫుటభక్తి యారయన్. 865

* పరమ పురుషార్థం అనదగిన ఆత్మకు ఏకారణంవల్ల అనర్థాలను కలిగించే సంసారం కలుగుతుందో, ఆ కారణాన్ని జగద్గురుడైన వాసు దేవుని పాదపద్మాలమీద భక్తి నశింప జేస్తుంది.

క. పూనిన తద్భక్తి సమీ, చీనగతిం దెలియ ననఘ! చిరవైరాగ్య
జ్ఞాన జనక మగు భక్తిని, ధానము గోవింద వరకథాశ్రయము యగున్. 866

వ. కావున నది తత్కథాకర్ణన గాన నిరతుండు, విశ్వాస సంయుక్తుండు నైన వానికి సంభవించు, మఱియును 867

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* వాసుదేవుని యందలి భక్తి శాశ్వతములైన వైరాగ్య జ్ఞానాలను కలిగిస్తుంది. ఆ భక్తి గోవిందుని సత్కథలను వినటం వల్లనే కలుగుతుంది.

క. ధర సాధులు విమలాంతః, కరణులు భగవద్గుణానుకథన శ్రవణ
స్ఫురిత స్వాంతులు ననఘులు, వరధిషణులు నైన భాగవత జనుల సభన్. 868

క. సరసోదార మహాత్మము, ఖరితము లగు మధు విరోధి కమనీయ గుణో
త్కర సురుచిర చరితామృత, పరిపూరిత వాహినులను బరమ ప్రీతిన్. 869

క. మన మలరఁగ శ్రోత్రాంజలు, లను బానము సేయు పుణ్యులకు క్షుత్తృష్ణా
ఘన భయ శోకవిమోహము, లనయంబును సోఁకకుండు నవనీనాథా! 870

* భగవంతుని గుణాలను కీర్తించటంచేత, వినటంచేత పరిశుద్ధమైన మనస్సు కలిగిన భక్తుల సభలకు వెళ్ళి అక్కడ హరికథామృత ప్రవాహాలను చెవులు అనే దోసిళ్లతో తనివితీరా త్రాగేవారికి ఆకలీ, దాహమూ, భయమూ, శోకమూ, విమోహమూ సోకవు.

వ. కావున నిట్టి భాగవత సహవాసంబు లేక తనంతన భగవద్భాగవత గుణాభివర్ణన కథానుచింత నాదులయందుం బ్రవర్తించిన నాలస్యాది దోషంబు లొంది యీ జీవలోకంబు సహజక్షుధాదికంబున నుపద్రుతంబై సర్వేశ్వరకథామృత వాహిని యందు రతిం జేయ, దిది నిశ్చితం బని మఱియు నిట్లనియె. 871

* సత్సంగం లేకుండా స్వయంగా హరికథా చింతనాదులవల్ల భక్తి కలుగదు. సహజములైన ఆకలిదప్పులచేత బాధపడే జీవులకు, సోమరితనంవల్ల, రసావేశం లేనందువల్ల హరికథామృతపానంలో ఆసక్తి కలుగదు.

సీ. పద్మసంభవుఁడును భవుఁడును మనుకుల సమితి దక్షాది ప్రజాపతులును
నైష్ఠికులైన సనకముఖ్య మునులుఁ బులస్త్యుండు భృగువుఁ బులహుఁడుఁ గ్రతువు
నత్రి మరీచియు నంగిరసుండు నరుంధతీ విభుఁడును రూఢి మెఱయఁ
బహుపుణ్యు లేఁ గడపలఁ గాఁగఁ గల బ్రహ్మ వాదులు నందఱు వాక్కులకును

తే. నెనయ నీశ్వరులై యుండియును సమగ్ర, మతిఁ దపో యోగ విద్యా సమాధి వర వి
చారులై యుండియును సర్వసాక్షి యైన, యీశ్వరుని వెదకియుఁ గాన రిద్ధచరిత! 872

* బ్రహ్మ, మహేశ్వరుడు, మనువులు, దక్షుడు మొదలైన ప్రజాపతులు, సనకాదిమునులు, పులస్త్యుడు, భృగువు, పులహుడు, క్రతువు, అత్రి, మరీచి, అంగిరసుడు, వసిష్ఠుడు, నేను (నారదుడు) వేదాంతులం, వాచస్పతులం, తపోయోగవిద్యా సమాధులు అనే ఉపాయాలతో ఆలోచించేవారం, అయినా సర్వసాక్షి అయిన పరమాత్ముని చూడలేము.

వ. అది యెట్లంటేని. 873

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

మ. ఘనవిస్తార మపార మద్వయ మనంగా నొప్పు వేదంబు దా
మనువర్తించుచు మంత్రయుక్తి వివిధంబై నట్టి దేవాఖ్య శో
భనసామర్థ్యముచేత నింద్ర ముఖరూపం బిష్టదైవంబుగాఁ
గని వేడ్కన్ భజియించువారలు గనంగా నేర్తురే యీశ్వరున్. 874

* ఏమంటే మిక్కిలి విస్తారమైనదీ, అంతులేనిదీ, అద్వితీయమైనదీ అయిన వేదాన్ని అనుసరించి మంత్రాలచేత పెక్కు దేవతలను ఆరాధిస్తూ ఇంద్రాది దేవతలను ఇష్టదైవతాలుగా భజించేవారు సర్వేశ్వరుడైన పరమాత్మను దర్శింపలేరు.

క. విను మాత్మ భావింతు డన, నెనసిన భగవంతుఁ డెప్పు డెవ్వనిఁ గరుణం
దనరుచు ననుగ్రహించును, మనుజేశ్వర! యపుడు వాఁడు మహితాత్మకుఁడై, 875

క. ధీరత నీ లోకవ్యవ, హారంబును వైదికంబు ననఁదగు కర్మా
చారములందు వినిష్ఠిత, మై రూఢిఁ దనర్చు బుద్ధి నర్థిన్ విడుచున్. 876

* భగవదనుగ్రహానికి పాత్రుడైనవాడు మహితాత్ముడై ఆత్మభావం పొంది లోకవ్యవహారంలోనూ, వైదిక కర్మాచరణంలోనూ నెలకొన్న బుద్ధిని త్యజిస్తాడు.

సీ. కావున రాజేంద్ర! నీవును బరమార్థ, రూపంబు లగుచుఁ బ్రరోచమాన
ములును గర్ణప్రియంబులును నస్పష్ట వ, స్తువులును నైన యీ వివిధ కర్మ
ములయందుఁ బురుషార్థ బుద్ధి గావింపకు, మతిఘన స్వాంతు లైనట్టివారు
పరఁగు జనార్దన ప్రతిపాదకంబైన, శ్రుతిఁ గర్మపర మని చూపుచుండు

తే. వారు వేదజ్ఞు లనఁదగువారు గారు, రూఢి మఱివారు నిత్యస్వరూపభూత
మైన యీ యాత్మతత్త్వంబు నలరు వేద, కలిత తాత్పర్యమని యాత్మఁ దెలియలేరు. 877

* కాబట్టి రాజేంద్రా! పరమార్థాలలాగా కనిపిస్తూ, ఆసక్తి కల్పిస్తూ, వినటానికి ఇంపై, అవాస్తవములైన ఈ వివిధ కర్మలను పరమార్థాలు అని అనుకోకు. మలిన బుద్ధులు జనార్దనుని ప్రతిపాదించే వేదాన్ని కర్మపరమని వాదిస్తారు. వారు వేదతత్త్వం తెలిసినవారు కారు.

వ. కావునం బ్రాగగ్రంబులైన దర్భలచేత సకలక్షితిమండలాస్తరణంబు గావించి యహంకార యుక్తుండవు నవినీతుండవు పెక్కుపశువులఁ జంపనే కాని కర్మస్వరూపంబును విద్యాస్వరూపంబును నెఱుంగ, వా కర్మ విద్యాస్వరూపంబు లెట్టి వనిన సర్వేశ్వర పరితోషకం బేది, యదియ కర్మం, బా సర్వేశ్వరునియందు నేమిట మతి సంభవించు నదియ విద్య, యతండే దేహులకు నాత్మయు నీశ్వరుండు నగుచుండుఁ, గావునఁ బురుషులకు క్షేమ కరంబైన యాశ్రయంబు తద్పాద మూలంబ, యతండు ప్రియతముండును సేవ్యమానుండును నగుచుండ నణుమాత్రం బయిన దుఃఖంబులే, దట్టి యా భగవత్స్వరూపం బెవ్వం డెఱుంగు, వాఁడు విద్వాంసుండును గురుండును హరియు నని చెప్పి వెండియు నిట్లనియె. 878

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ప్రాచీనాగ్రములైన (తూర్పువైపు కొనలుగల) దర్భలను భూమండలమంతా పరచి అహంకారంతో, అవినయంతో అనేక పశువులను చంపావు. కర్మ స్వరూపాన్ని విద్యాస్వరూపాన్ని తెలిసికోలేక పోయావు. ఆ కర్మ విద్యాస్వరూపాలను గురించి చెపుతాను విను. హరికి సంతోషాన్ని కలిగించేదే కర్మము.

భగవంతునిపై మతిని నెలకొల్పేదే విద్య. హరియే దేహులకు ఆత్మ. హరియే పరమాత్మ. భద్రతను కోరేవారికి హరిపాదమూలమే శరణము. హరిని పరమ ప్రియునిగా భావించి కొలిచే వారికి ఆవంతయైనా దుఃఖం కలుగదు. భగవత్ స్వరూపాన్ని తెలిసికొన్నవాడే విద్వాంసుడు. అతడే గురువు. అతడే హరి.

క. అవనీశ! యీ విధంబున, భవదీయ ప్రశ్న మిట్లు పరిహృత మయ్యెం,
దవిలి యిఁక నొక్క గోప్యము, వివరించెదఁ జిత్తగింపు విమలచరిత్రా! 879

* రాజేంద్రా! నీ ప్రశ్నకు పూర్తిగా సమాధానం చెప్పాను. ఇక ఒక రహస్యం వివరిస్తాను. సావధానంగా విను.

సీ. లలి సుమనో వాటికల యందు నల్ప ప్రసూన మరంద గంధానుమోద
సంచారియును మృగీసహితముఁ దన్నివేశిత చిత్తమును మధువ్రత నినాద
మేదుర శ్రవణానుమోదితమును బురోభాగ చరన్నిజ ప్రాణహారి
దీపిత వృక గణాధిష్ఠితమును లుబ్ధక క్రూర ఘన సాయక ప్రభిన్న

తే. పృష్ఠభాగంబునై తగ నెదను మృత్యు, భీతి వాటిల్ల నొందు దప్పింప వెరవు
గాన కడవిఁ జరించు మృగంబు పగిది, భూవరోత్తమ! వినవయ్య! పురుషుఁ డెపుడు. 880

* అందమైన పూలతోటలో హాయిగా విహరిస్తూ చిన్నారి పూలతీయని తేనెలకు, కమ్మని సువాసనలకు జుమ్మనే తుమ్మెదపాటలకు ప్రీతి చెందుతూ ఒక మగలేడి ఆడులేడితో కలిసి నెమ్మదిగా సంచరిస్తున్నది. దాని మనస్సు ఆడులేడిమీదనే నిమగ్నమై ఉన్నది. ఆ మగలేడికి ముందుభాగంలో ప్రాణాలకు హాని కలిగించే తోడేళ్ల గుంపు తిరుగుతున్నది. ఇంతలో వెనుక నుండి బోయవాడు విడిచిన వాడి బాణం లేడి పృష్ఠభాగాన్ని చీల్చి వేసింది. తప్పించుకొనే దారిలేక ఆ మగలేడి అడవిలో మృత్యువుపాలయింది. రాజేంద్రా! పురుషుడు ఆ మగలేడివంటి వాడే సుమా!

వ. అంగనా నివాసంబుల యందు క్షుద్రతమంబగు కామ్య కర్మ పరిపాక జనితంబైన జిహ్వోపస్థాది కామజనిత సుఖలేశంబుల నన్వేషించుచుఁ, గామినీయుక్తుండును, దన్నివేశిత మానసుండును నతిమనోహర వనితాజనాలాప శ్రవణ తత్పర చిత్తుండును, బ్రత్యక్షంబున నాయుర్హరణ కారణా హోరాత్రాది కాలవిశేషగణనా పరుండునుగాక పరోక్షంబునం గృతాంత శరనిర్భిన్న గాత్రుండును నగుచు నీ జీవుండు విహరించు చుండుం, గావున నీవు నీ జీవుని మృగచేష్టితునిఁగా విచారించి శ్రోత్రాదులందున్న శబ్దాదులం బోలె బాహ్య వృత్తులగు శ్రౌతస్మార్తాది రూప కర్మంబును హృదయంబునందు నియమించుచు నసజ్జనయూథ వార్తాసహితం బైన గృహాశ్రమంబు విడువుము, సకల జీవాశ్రయుండైన యీశ్వరుని భజియింపు, మిట్లు సర్వతో విరక్తుండవు గమ్మని నారదుండు వలికినం బ్రాచీనబర్హి యిట్లనియె. 881

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* పురుషుడు పూలవంటి స్త్రీల యిండ్లను ఆశ్రయిస్తాడు. పూల తేనెలలాగా సువాసనలలాగా మిక్కిలి క్షుద్రమై, కామ్యకర్మ పరిపాకము నుండి పుట్టిన జిహ్వా, ఉపస్థ మొదలైన కామ జనిత సుఖలేశాన్ని అన్వేషిస్తాడు. స్త్రీయందే మనస్సు నిల్పుతాడు. తుమ్మెద పాటలలాగా మనస్సును కొల్లగొట్టే స్త్రీల మాటలను వినగోరుతాడు. కనులముందే తోడేళ్ల గుంపులాగా ఆయుస్సును హరించే రాత్రింబవళ్ళను లెక్కచేయడు. వెనుకనుండి బోయవాని వంటి యముడు శరీరాన్ని చీల్చివేస్తుండగా జీవుడు విహరిస్తాడు. కాబట్టి నీవు ఈ జీవుని లేడివంటి చేష్టలు కల వానినిగా భావించు. బాహ్యవ్యాపారాలైన శ్రౌతస్మార్తాది రూపకర్మలను హృదయంలో నిగ్రహించు. అతి కాముకుల గాథలతో కూడిన సంసారాన్ని విడిచిపెట్టి, సర్వజీవులకు దిక్కైన భగవంతుని సేవించు, సంపూర్ణ విరక్తిని పొందు'' అని నారదుడు బోధించాడు. ప్రాచీనబర్హి ఇలా అన్నాడు.

క. మునివర! భగవంతుండవు, ననుపమ విజ్ఞాననిధివి ననఁదగు నీచే
తను వివరింపంగాఁ దగి, యెనసిన యీ యాత్మతత్త్వ మిట నా చేతన్. 882

వ. శ్రుతంబును విచారితంబును నయ్యెఁ, గర్మనిష్ఠ లగు నుపాధ్యాయు లైనవార లీ యాత్మ తత్త్వంబును నెఱుంగ, రెఱింగిరేని యుపదేశింపరు. కావునఁ దద్భ్రమంబయిన మహా సంశయంబు నీ చేత నివృత్తం బయ్యెనని వెండియు నిట్లనియె. 883

* "మునీంద్రా! మేటి విజ్ఞానివి అయిన నీవు చెప్పిన ఆత్మ తత్త్వాన్ని విన్నాను. బాగా ఆలోచించాను. నాకు కర్మమును బోధించిన ఆచార్యులకు ఈ ఆత్మ తత్త్వము తెలియదు. తెలిస్తే కర్మను ఉపదేశించరు కదా! ఆ ఆచార్యులు ఉపదేశంచేత నాకు ఆత్మతత్త్వం విషయంలో కల్గిన మహాసంశయం నీ వల్ల పటాపంచ లయింది'' అని ఇంకా ఇలా అన్నాడు.

సీ. అనఘాత్మ! యేమిటి యందు నీ యింద్రియ వృత్తులు దగఁ బ్రర్తింపకుండు
టను జేసి ఋషులైన ఘనముగ మోహింతు రట్టి యర్థము నందు నాత్మ సంశ
యము గల్గుచున్నది, యది యెట్టి దనినను బురుషుఁ డే యే దేహమునను జేసి
కర్మముల్ సేసి తత్కాయంబు నీ లోక మందునే విడిచి తా నన్యదేహ

తే. మర్థితో ఘటియించి లోకాంతరమును, బొంది తత్కర్మఫలమును బొందు ననుచుఁ
బ్రకటముగ వేదవేత్తలు వలుకు చుందు, రన్న నది యెట్లు విన నుపపన్న మగును? 884

* ఇంద్రియ వృత్తులయందు అప్రవృత్తులై ఋషులు మోహించే అర్థం గురించి నాకు సంశయం కలుగుతున్నది. పురుషుడు ఏ దేహం చేత కర్మలు చేస్తాడో ఆ దేహాన్ని ఈ లోకంలోనే విడిచి పెట్టి తాను మరొక దేహాన్ని ధరించి మరొక లోకాన్ని చేరి అక్కడ కర్మఫలాన్ని అనుభవిస్తాడని వేదవేత్తలు చెపుతారు. ఇది యెట్లా పొసగుతుంది?

వ. అదియునుం గాక యాచరితంబైన కర్మంబు తత్క్షణంబు వినష్టం బగుటంజేసి జీవుండు దేహాంతర లోకాంతర భావి యయిన ఫలం బెట్లు సంభవించు ననిన ప్రాచీనబర్హికి నారదుం డిట్లనియె.

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

నరేంద్రా! స్వప్నావస్థయందు లింగశరీరాధిష్ఠితమైన జీవుండు జాగ్రద్దేహాభిమానంబు విడిచి తాదృశంబ కాని యతాదృశంబ కాని యైన శరీరాంతరంబు నొంది మనంబునందు సంస్కార రూపంబున నాహితంబైన కర్మంబు ననుభవించు చందంబునం బురుషుం డే లింగశరీరంబునం జేసి కర్మంబు నాచరించు, నా లింగశరీరంబుననే లోకాంతరంబున దేహవిభేదంబు నొందక తత్ఫలం బనుభవించు, నదియునుం గాక దాన ప్రతిగ్రహాదుల యందు స్థూలదేహంబునకుం గర్తృత్వంబు గల దంటివేని నహంకార మమకార యుక్తుండైన పురుషుండు మనంబునం జేసి యే యే దేహంబు పరిగ్రహించు, నా యా దేహంబున సిద్ధంబైన కర్మం బా జీవుం డనుభవించు, నట్లు గాకున్నఁ గర్మంబు పునర్భవ కారణం బగుట యుపపన్నంబు గాకుండుఁ, గావున మనఃప్రధానం బైన లింగశరీరంబునకే కర్తృత్వం బుపపన్నం బగునని వెండియు నిట్లనియె. 885

* అంతే కాదు. చేసిన వేదోక్తమైన కర్మ ఆ క్షణంలోనే నశిస్తుంది కదా! ఇంక జీవుడు మరొక దేహం పొంది లోకాంతరంలో ఎలా అనుభవించగలడు?" అని ప్రశ్నించాడు. అప్పుడు నారదుడు ప్రాచీన బర్హితో ఇలా అన్నాడు. "రాజా! లింగశరీరాన్ని ఆశ్రయించి ఉండే జీవుడు కలలో జాగ్రద్దేహాభిమానాన్ని విడిచి, అటువంటిదో లేక అటువంటిది కానిదో అయిన మరొక శరీరం పొందుతాడు. మనస్సులో సంస్కార రూపంలో ఆ హితమైన కర్మను ఆచరిస్తాడు. అలాగే జీవుడు ఏ లింగ శరీరం చేత కర్మను చేస్తాడో ఆ లింగశరీరం చేతనే లోకాంతరంలో ఆ ఫలాన్ని అనుభవిస్తాడు. భిన్న దేహాన్ని పొందడు. ఇవ్వటం, పుచ్చుకొనటం మొదలైన వానియందు స్థూల దేహానికి కర్తృత్వం ఉన్నది అని భ్రమించకూడదు. జీవుడు అహంకారంతోను మమకారంతోను కూడిన వాడు. ఆ జీవుడు మనస్సు చేత ఏ దేహాన్ని పొందుతాడో, ఆ దేహం చేతనే ప్రాప్తించిన కర్మను అనుభవిస్తాడు. అలాకాకుంటే కర్మ పునర్జన్మకు కారణం కావటం పొసగదు. కాబట్టి మనః ప్రధానమైన లింగశరీరానికే కర్తృత్వం పొసగుతుంది.

క. క్షితి నుభయేంద్రియ కర్మ, స్థితు లనుభవ మందఁబడిన చిత్తము పగిదిన్
ధృతిఁ జిత్తవృత్తులను ల, క్షిత మగుఁ దత్పూర్వ దేహకృత కర్మంబుల్. 886

* జ్ఞానరూపాలు, కర్మరూపాలు అయిన ఇంద్రియాల కర్మ ప్రవృత్తులచేత చిత్తాన్ని ఊహించవచ్చు. అలాగే చిత్త వృత్తులను బట్టి పూర్వదేహంచేత చేయబడిన కర్మలను ఊహించవచ్చు.

వ. అది యెట్లనిన నీ దేహంబునం జేసి యే రూపంబు నే ప్రకారంబున నెప్పు డెచట నగు, నది యనను భూతంబును నదృష్టంబును నశ్రుతంబునునై యుండు, నట్టిది యొకానొక కాలంబున వాసనాశ్రయుం డయిన పురుషునకుఁ దదనుభవాది యుక్తం బగు పూర్వదేహంబున ననుభూతంబును దృష్టంబును శ్రుతంబును నని విశ్వసింపు, మీ మనంబున అననుభూతార్థంబు గోచరింపఁజాల, దీ మనంబు పురుషులకు శుభాశుభ నిమిత్తంబులైన పూర్వాపర దేహంబులం బ్రకాశింపం జేయుచుండు, నీ మనంబునందు నదృష్టంబు నశ్రుతంబు నైన యర్థంబు స్వప్నాదికమందుం దోఁచు నంటివేని నది దేశకాల క్రియాశ్రయంబని తలంపం దగు, నీ సమస్త విషయంబులఁ గ్రమానురోధంబున మనంబునం జేసి భోగ్యంబులగు నని మఱియు నిట్లనియె. 887

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* దేహం చేత అనుభవింపబడనిది, చూడబడనిది, వినబడనిది అయినటువంటిది వాసనాశ్రయుడైన జీవునికి పూర్వ దేహంలో అనుభవింప బడినది, చూడబడినది, వినబడినది అవుతుంది. అనుభవింపబడిన విషయం మనస్సులో స్ఫురించదు. ఈ మనస్సే జీవులకు శుభాశుభములకు కారణమైన పూర్వపరదేహాలను తెలుపుతుంది. ఈ మనస్సులో చూడబడనిది, వినబడనిది అయిన విషయం కలలో కనిపించే మాట నిజమే. కాని ఆ కల దేశకాల క్రియలను ఆశ్రయించి ఉంటుంది. సమస్త విషయాలు క్రమాన్ని అనుసరించి మనస్సుచేత అనుభవింపబడతాయి.

చ. సుమహిత శుద్ధ సత్త్వగుణ శోభితమున్ సరసీరుహోదరో
త్తమ గుణచింతనాపరము ధన్యము నైన మనంబునందు భూ
రమణ! సుధాంశునందు నుపరాగమునన్ దివిఁ దోఁచు రాహు చం
దమునను గోచరంబగు నుదారత నీ యఖిల ప్రపంచమున్. 888

* శుద్ధ సత్త్వ గుణం కలిగి వాసుదేవుని ఉత్తమ గుణాలను ధ్యానించటంలో నిమగ్నమైన మనస్సులో, గ్రహణం నాడు చంద్రమండలంలో రాహువు కనిపించినట్లు ప్రపంచ సర్వమూ కనిపిస్తుంది.

వ. అని వెండియు నిట్లనియె. లింగదేహమునకు గర్తృత్వ భోక్తృత్వంబులు స్థూలదేహద్వారకంబు లగుటంజేసి స్థూలదేహ వినాశంబు గలుగం జీవునకుఁ గర్తృత్వ భోక్తృత్వంబులు లేకుండుటం జేసి ముక్తి గలుగు నంటివేని నీ స్థూలదేహ సంబంధంబు జీవునియందు బుద్ధి మనోమోక్షార్థ గుణవ్యూహ రూపాది లింగ శరీరభంగ పర్యంతంబు గలుగుచుండును, సుషుప్తి మూర్ఛాదులందు నిష్టవియోగాది దుఃఖమందు నహంకారంబు గలిగియుండు, నది యింద్రియోపహతింజేసి యమావాస్య యందలి చంద్రుండునుంబోలెఁ దరుణపురుషునకు గర్భ బాల్యావస్థలయందు నింద్రియ పాష్కల్యంబు లేకుండుటం జేసి యేకాదశేంద్రియ స్ఫురణ సమర్థం బయిన యహంకారంబు గర్భాదులకుఁ బ్రకాశింపని చందంబుం దోఁపకుండుఁ గావున స్థూలదేహ విచ్ఛేదంబు లేకుండుటం జేసి వస్తుభూతార్థంబు లేకున్న నీ సంసారంబు విషయంబులయం దాసక్తుండగు జీవునకు స్వాప్ని కానర్థాగమనంబునుంబోలె నివర్తింప, దీ తీరునం బంచతన్మాత్రాత్మకంబును ద్రిగుణాత్మకంబును షోడశ వికారాత్మకంబునునై విస్మృతంబు నయిన లింగ శరీరంబు నధిష్ఠించి చేతనాయుక్తుండైన జీవుండని చెప్పంబడు, మఱియును. 889

* స్థూల దేహం ద్వారానే లింగదేహం కర్తృత్వ భోక్తృత్వాలు పొందటంచేత స్థూలదేహం నశించగానే జీవునికి కర్తృత్వ భోక్తృత్వాలు ఉండవు. కాబట్టి ముక్తి కలుగుతుంది అని చెప్పటం సరికాదు. లింగశరీరం ఎందాకా ఉంటుందో అందాకా స్థూలదేహంతో జీవునికి సంబంధం ఉంటుంది. గాఢనిద్ర, మూర్ఛ మొదలైన వానిలో అహంకారం ఉన్నప్పటికీ ప్రకాశించదు. అమావాస్యనాడు చంద్రునిలాగా బాల్యంలో అహంకారం

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

స్పష్టపడదు. స్థూలదేహంతో ఎడబాటు ఉండదు. కాబట్టి అర్థం లేకపోయినా విషయాసక్తుడైన వానికి కలలో అనర్థ దర్శనం కలిగినట్లు సంసారం (జన్మ) ఉడుగదు. ఈ విధంగా లింగ శరీరాన్ని ఆశ్రయించి చైతన్యాన్ని కలిగించే పురుషుడే జీవుడు అని చెప్పబడతాడు.

సీ. తివిరి యప్పురుషుండు దేహంబుననుజేసి, యనయంబుఁ బెక్కు దేహాంతరముల
నంగీకరించుచు నవి విసర్జించుచు, సుఖ దుఃఖ భయ మోహ శోకములను
బొలుపొందు తద్దేహములనె పొందుచు నుండు, నది యెట్టు లన్నను నగ్రభాగ
తృణ మూఁది మఱి పూర్వతృణ పరిత్యాగంబు, గావించు తృణజలూకయును బోలె

ఆ. జీవుఁడవనిఁ గొంత జీవించి మ్రియమాణు, డగుచు నొందు దేహ మర్థిఁ జెంది
కాని పూర్వమైన కాయంబు విడువఁడు, గాన మనమె జన్మకారణంబు. 890

* పురుషుడు ఈ లింగదేహంచేత ఒక స్థూలదేహాన్ని విడిచి, మరొక దేహాన్ని పొందుతూ, తిరిగి దానిని విడిచిపెడుతూ సుఖ, దుఃఖ, భయ, మోహ, శోకాలను ఈ లింగదేహం చేతనే అనుభవిస్తాడు. జలగ ముందున్న తృణాన్ని పట్టుకొని ఆ తరువాతనే వెనకటి తృణాన్ని విడిచిపెడుతుంది. అలాగే జీవుడు కొంతకాలం బ్రతికి చనిపోతూ, మరొక దేహం పొందిన తరువాతనే పూర్వదేహాన్ని విడిచిపెడతాడు. కాబట్టి మనస్సే జన్మకు హేతువు.

తరలము

నరవరోత్తమ! యట్లు గాన మనంబె జీవులకెల్ల సం
సరణకారణ, మట్టి కర్మవశంబునన్ సకలేంద్రియా
చరణుఁడౌట నవిద్య గల్గును, సంతతంబు నవిద్యచేఁ
బరఁగుటన్ బహుదేహకర్మనిబంధముల్ గలుగుం జుమీ! 891

* మనస్సే జీవులకు అందరికీ జన్మకారణం. కర్మవశాన అవిద్య కలుగుతుంది. అవిద్యచేత దేహానికి కర్మబంధం కలుగుతుంది. కర్మ బంధం వల్ల బహు జన్మలను పొందక తప్పదు సుమా!

చ. విను మది గాన భూవర! యవిద్య లయించుటకై రమాపతిన్
ఘనజనన స్థితి ప్రళయకారణ భూతునిఁ బద్మపత్త్ర లో
చనుఁ బరమేశు నీశ్వరుని సర్వజగంబుఁ దదాత్మకంబుగాఁ
గనుఁగొనుచుం దదీయపదకంజము లర్థి భజింపు మెప్పుడున్. 892

* కాబట్టి రాజా! వాసుదేవుడే సృష్టి స్థితి లయాలకు కారణమనీ, ఈ జగమంతా వాసుదేవాత్మకమనీ తలపోసి ఈశ్వరుడైన వాసుదేవుని సేవించు. నీ అవిద్య నశిస్తుంది.''

క. అని యీ గతి భగవంతుం, డనఘుఁడు భాగవతముఖ్యుఁడగు నారదుఁ డా
ఘనునకు జీవేశ్వర గతి, ఘనకృప నెఱిఁగించి సిద్ధ గతిఁ జనిన యెడన్. 893

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఈ విధంగా భక్తులలో శ్రేష్ఠుడైన నారదుడు ప్రాచీనబర్హికి జీవేశ్వరుల తత్త్వాన్ని తెలిపి సిద్ధలోకానికి వెళ్ళాడు.

సీ. రాజర్షి యైనట్టి ప్రాచీనబర్హి దాఁ దగఁ బ్రజాపాలనార్థంబు సుతుల
ధరకు నియోగించి తపము సేయుటకునై కపిలాశ్రమంబున కపుడు వోయి
యచ్చట నియతి నేకాగ్రచిత్తుండును ముక్తసంగుండును భూరిధైర్య
యుక్తుండు నగుచు సద్భక్తి యోగంబున ననఘ! గోవిందపదారవింద

తే. చింతనామృత పాన విశేషచిత్తుఁ, డగుచు విధిరుద్ర ముఖ్యుల కందరాని
యవ్య యానందమయ పద మందె నప్పు, డనుచు మైత్రేయముని విదురునకుఁ జెప్పి. 894

* అప్పుడు రాజర్షి అయిన ప్రాచీనబర్హి ప్రజారక్షణకు కొడుకులను నియోగించి, తపస్సు చేయటానికి కపిలాశ్రమానికి వెళ్ళాడు. ఆ కపిలాశ్రమంలో ముక్తసంగుడై, ఏకాగ్రమైన చిత్తంతో సద్భక్తియోగంతో, గోవిందుని పాదపద్మాలను ఆరాధించాడు. బ్రహ్మరుద్రాదులకు పొందశక్యం కాని అవ్యయానందమయమైన పదాన్ని పొందాడు అని మైత్రేయముని విదురునితో చెప్పి మళ్లీ ఇలా అన్నాడు.

వ. వెండియు నిట్లనియె, నిట్లు ముకుందయశంబునం జేసి భువనపావనంబు, మనశ్శుద్ధికరంబు సర్వోత్కృష్ట ఫలప్రదాయకంబు, దేవర్షివర్య ముఖ వినిస్సృతంబునైన యీ యధ్యాత్మ పారోక్ష్యంబు నెవ్వండు పఠియించు, నెవ్వఁడు విను, నట్టివాఁడు లింగ శరీర విధూననంబు గావించి ముక్తసమస్త బంధుండయి విదేహకైవల్యంబు నొంది సంసారంబునందుఁ బరిభ్రమింపం డనిన మైత్రేయునకు విదురుం డిట్లనియె. 895

* "నారదముని బోధించిన హరికీర్తిని కొనియాడే ఈ అధ్యాత్మ పారోక్ష్యం లోకాన్ని పవిత్రం చేస్తుంది. మనశ్శుద్ధిని కలిగిస్తుంది. అన్నిటికంటే గొప్పదైన ఫలాన్ని ఇస్తుంది. కాబట్టి దీనిని చదివేవాడు, విన్నవాడు లింగశరీరాన్ని విడిచి సమస్తబంధాలను త్రెంచుకొని విదేహ కైవల్యాన్ని పొందుతాడు. సంసారంలో భ్రమించడు" అని చెప్పిన మైత్రేయునితో విదురుడు ఇలా అన్నాడు.

క. మునినాథ! ప్రచేతసు లా, ఘన మగు రుద్రోపదిష్ట కమలోదర కీ
ర్తనమున నే గతిఁ బొందిరి, వనజాక్షుఁడు సంతసింప వా రనఘాత్మా! 896

"మునీంద్రా! ప్రచేతసులు శివుడు ఉపదేశించిన శ్రీహరి స్తోత్రాన్ని జపించి ఏ గతిని పొందారు?

-: ప్రచేతసుల తపంబునకు భగవంతుండు మెచ్చి వరంబు లిచ్చుట. :-

తే. కడఁగి మఱివారు యాదృచ్ఛికమునఁ జేసి, హరికి నిత్యప్రియుండగు హరునిఁ గాంచి
యతని వలన ననుగ్రహ మంది మోక్ష, మంది రని చెప్పి, తది నిశ్చయంబు మఱియు. 897

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* వారు అప్రయత్నంగా శ్రీహరికి ఇష్టుడైన శివుని దర్శించి ఆయన అనుగ్రహం వల్ల మోక్షం పొందారు అని చెప్పావు కదా! అది నిజమే!

క. హరి దర్శన పూర్వం బిహ, పరలోకములందు నా నృపాల తనయు లం
దిరి యే ఫలముల నందఱు, నిరతి నెఱింగింపు మన మునివరుఁడు వలికెన్. 898

* శ్రీహరిని దర్శించటానికి ముందు ఈ లోకంలోనూ, పరలోకం లోనూ ఈ రాజపుత్రులు ఏ ఫలాలను పొందారు నాకు చెప్పు'' అని విదురుడు అడిగాడు. అప్పుడు మైత్రేయ మహర్షి ఇలా అన్నాడు.

క. విను జనకాదేశము ముద, మునఁ దాల్చి నృపాత్మజులు సముద్రోదరమం
దనుపమ జపయజ్ఞంబున, నొనరఁ దపం బూని ముదము నొందుచు నుండన్. 899

* "తండ్రి ఆనతిని తలదాల్చి ప్రచేతసులు సముద్రమధ్యంలో రుద్రగీతమును జపిస్తూ తపస్సును ప్రారంభించారు.

క. పదివే లేఁడులు నిష్ఠను, వదలక తప మాచరింప వారల కర్థిన్
సదయాంతరంగుఁ డభయ, ప్రదుఁడు సనాతనుఁడు నైన పద్మోదరుఁడున్. 900

క. అనుపమ శాంతము లగు నిజ, తను రశ్మలచే నృపాల తనయ తపో వే
దనలు శమింపఁగఁ జేయుచు, ననయముఁ బ్రత్యక్ష మయ్యె, నచ్యుతుఁ డంతన్. 901

* వారు పదివేల యేండ్లు నిష్ఠతో తపస్సు చేశారు. అప్పుడు దయామయుడైన శ్రీహరి తన శరీరకాంతులచేత వారి తపఃక్లేశాన్ని శమింపజేస్తూ ప్రత్యక్షమయ్యాడు.

సీ. ఘనమేరు శృంగ సంగత నీల మేఘంబు, నెఱి గరుడస్కంధ నివసితుండుఁ
గమనీయ నిజదేహకాంతి విపాటితాభీలాఖి లాశాంతరాళ తముఁడు
సుమహితాష్టాయుధ సుమనో మునీశ్వర, సేవక పరిజన సేవితుండు
మండిత కాంచన కుండల రుచిరోప, లాలిత వదన కపోలతలుడుఁ

తే. జారు నవరత్న దివ్య కోటీరధరుఁడుఁ, గౌస్తుభప్రవిలంబ మంగళ గళుండు
లలిత పీతాంబర ప్రభాలంకృతుండు, హారకేయూర వలయ మంజీర యుతుఁడు. 902

* ఆయన మేరుపర్వత శిఖరంపై నల్లని మేఘం వలె గరుడుని మూపుపై కూర్చున్నాడు. తన శరీరకాంతులతో నలు దిక్కుల నడుమ వ్యాపించిన చీకటిని తొలగిస్తున్నాడు. అష్టాయుధములు మూర్తి మంతములై ఆయనను సేవిస్తున్నవి. దేవతలు, మునీశ్వరులు సేవకులై కొలుస్తున్నారు. ఆయన చెవులకు ధరించిన బంగారు కుండలాల కాంతి ముఖం మీద, చెక్కిళ్లమీద వ్యాపిస్తున్నది. నవరత్నమయమైన కిరీటాన్ని ధరించాడు. కౌస్తుభమణి కంఠంలో వ్రేలాడుతున్నది. బంగారు వలువను కట్టుకున్నాడు. ముత్యాలహారాలు, భుజకీర్తులు, కడియాలు, అందెలు ధరించాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. లలితాయతాష్ట భుజ మం, డల మధ్య స్ఫురిత రుచి విడంబిత లక్ష్మీ
లలనా కాంత స్పర్ధా, కలిత లసద్వైజయంతికా శోభితుఁడున్. 903

* లక్ష్మీదేవితో పోటీపడుతూ ఆయన ఎనిమిది భుజాల మధ్య వైజయంతిక అనే వనమాల ప్రకాశిస్తున్నది.

క. సురగరుడ యక్షకిన్నర, నిరుపమ జేగీయ మాన నిఖిలాశా సం
భరిత యశోమహనీయ, స్ఫురణుఁడు నగు న ప్పురాణ పురుషుం డెలమిన్. 904

* సురలు, గరుడులు, యక్షులు, కిన్నరులు దిక్కుల నడుమ నిండిన శ్రీహరి కీర్తిని గానం చేస్తున్నారు.

క. కరుణావలోకనంబులు, నిరవొంద నృపాలసుతుల నీక్షించి రమా
వరుఁ డంబుద గంభీర మ, ధుర భాషలఁ బలికెఁ బ్రియము దూఁకొనుచుండన్. 905

* అప్పుడు ఆ పురాణపురుషుడు దయను వెలార్చే చూపులతో ప్రచేతసులను చూచి, మేఘ గంభీర మధుర వాక్కులతో ఇలా అన్నాడు.

తే. తాపసోత్తములగు ప్రచేతసులు! వేడ్క, వినుఁడు మీరలు సౌహార్దమున నభిన్న
ధర్ము లగుట భవత్సౌహృదమున కేను, జాలఁ బరితోష మందితి సమత నేఁడు. 906

* తాపసశ్రేష్ఠులారా! ప్రచేతసులారా! మీరు అందరూ కలిసి మెలిసి ఒకే ధర్మాన్ని ఆచరిస్తున్నారు. మీ స్నేహానికి నేను చాల తృప్తి చెందాను.

క. అనయమును మీ మనోరథ, మొనరింతు, నెఱుంగఁ బలుకుఁ డుత్తములగు మి
మ్మనుదినము నెవ్వఁడు సుఖశ, యనుఁడై మదిలోనఁ దలఁచు నా నరుఁ డెపుడున్. 907

క. భ్రాతృజన సౌహృదంబును, భూతదయాగుణము విమల బుద్ధియు సుజన
ప్రీతియుఁ గల్గి సుఖించును, వీత సమస్తాఘుఁ డగుచు విశ్వములోనన్. 908

* కాబట్టి మీకు వరం ఇస్తాను అడగండి. మిమ్ము నిత్యమూ నిద్రపోయే ముందు మనస్సులో స్మరించేవాడు సోదర స్నేహాన్ని, భూతదయను, నిర్మల బుద్ధిని, సజ్జనుల ప్రేమను పొంది సుఖిస్తాడు. అతని సమస్త పాపాలూ నశిస్తాయి.

వ. మఱియు రుద్రగీతం బయిన మదీయస్తవం బెవ్వ రనుదినంబును స్తోత్రంబు సేయుదురు, వారల కభిమత వరంబులు, శోభన కరంబగు ప్రజ్ఞయు నిత్తు, మీరలు ముదన్వితులై జనకాదేశం బంగీకరించుటం జేసి మీ కీర్తి లోకంబుల విస్తరిల్లు, మీకు ననూన బ్రహ్మగుణుండు నాత్మసంతతిం జేసి లోకత్రయ పరిపూర్ణ గుణాకరుండు నైన పుత్రుండు సంభవింపంగలండు, కండు మహాముని తపోవినాశార్థంబుగా నింద్రునిచేతఁ బ్రేషిత యగు ప్రమ్లోచయను నప్సరస గర్భంబు దాల్చి య మ్మునీంద్రుని వీడ్కొని దివంబునకుం జను సమయంబునం బ్రసూతయై తత్పుత్రిని వృక్షంబులందుఁ బెట్టి చనిన. 909

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* రుద్రునిచే గానం చేయబడిన నా స్తోత్రాన్ని నిత్యమూ జపించే వారికి కోరిన వరాలను, శుభకరమైన ప్రజ్ఞను ప్రసాదిస్తాను. మీరు జనకుని ఆనతిని సంతోషంగా తలపై ధరించారు. కాబట్టి మీ కీర్తి లోకంలో వ్యాపిస్తుంది. గుణాలలో బ్రహ్మకు తక్కువ కానివాడు, తన సంతతివల్ల మూడు లోకాలలోనూ వ్యాపించే కీర్తి కలవాడూ అయిన పుత్రుడు మీకు జన్మిస్తాడు. పూర్వం కండుమహాముని చేస్తున్న తపస్సును భగ్నం చేయటానికి ఇంద్రుడు ప్రమ్లోచ అనే అప్సరసను పంపించాడు. ప్రమ్లోచ కండుమునివల్ల గర్భం ధరించి పుత్రికను ప్రసవించి చెట్లయందు ఉంచి స్వర్గానికి వెళ్లిపోయింది.

సీ. ఆ శిశు వపుడు పేరాఁకలిచేఁ గుంది వావిచ్చి బిట్టు వాపోవుచుండ
నాలించి యటకు రాజైన సోముఁడు వచ్చి వలనొప్ప నవసుధావర్షి యైన
యాత్మీయ తర్జని నర్థిఁ బానమ్ము సేయింపంగఁ బెరిఁగి య య్యిందువదనఁ
గన్య వరారోహఁ గడఁక మారిషయను చెలువఁ బుణ్యుండు ప్రాచీనబర్హి

తే. యన్నృపునిచేఁ బ్రజావిసర్గావసరము, నందు వేడ్కఁ దదాదిష్టు లైన మీర
లందఱును నెయ్యమున వివాహంబు గండ, యని సరోరుహనయనుఁ డిట్లనియె మఱియు. 910

* ఆ శిశువు ఆకలి బాధతో నోరు తెరచి గట్టిగా ఏడ్వసాగింది. ఆ ఏడ్పు విని రాజైన చంద్రుడు వచ్చి అమృతం స్రవించే తన చూపుడు వ్రేలిని శిశువు నోటిలో ఉంచాడు. శిశువు అమృతం త్రాగి పెరిగింది. యౌవనవతి అయింది. ఆమె పేరు మారిష. మీ తండ్రి ప్రాచీనబర్హి ఆజ్ఞచేత ప్రజాసృష్టి చేయటానికి పూనుకొన్న మీరు అందరూ ప్రేమతో ఆమెను పెండ్లాడండి.

వ. అనఘాత్ములారా! యభిన్న ధర్మశీలు రయిన మీకు నందఱకు నా సుమధ్యమయైన కన్య యభిన్న ధర్మశీలయు భవ దర్పితాశయయు నయిన భార్య యగు, మీర లప్రతిహత తేజస్కులై దివ్యవర్ష సహస్రంబులు భౌమ దివ్యభోగంబులు మదనుగ్రహులై యనుభవించెద, రంత నా యందుల భక్తిం జేసి నిర్మలాంతఃకరణులై యీ భోగంబులు నిరయ ప్రాయంబులుఁ గాఁ దలంచి మదీయ స్థానంబు నొందెద రని వెండియు నిట్లనియె. 911

* పుణ్యాత్ములారా! మీరు అభిన్నమైన ధర్మశీలం కలవారు. ఆమెకూడా అభిన్న ధర్మశీలయై మిమ్ము నందరినీ సమానమైన ప్రేమతో సేవింపగలదు. మీరు గొప్ప బలవంతులై వేలకొలది దివ్య సంవత్సరాలు భూలోక సుఖాలు, స్వర్గలోక సుఖాలు నా అనుగ్రహం చేత అనుభవిస్తారు. ఆ తరువాత నాయందుండే భక్తివల్ల చిత్తశుద్ధిని పొంది ఆ సుఖాలను నరకంతో సమానంగా భావించి నా స్థానాన్ని చేరుకుంటారు.

చ. అరయ గృహస్థు లయ్యును మదర్పిత కర్ములు నస్మదీయ సుం
దర చరితామృత శ్రవణ తత్పరమానస యాతయాములున్
సరస గుణాఢ్యులై తనరు సాధుల కీ గృహముల్ దలంప దు
ష్కరభవబంధ హేతువులు గావు, నృపాత్మజులార! యెన్నఁడున్. 912

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* గృహస్థు లైనప్పటికీ కర్మలను నాకు సమర్పించి అమృతం వంటి నా కథలను వింటూ కాలాన్ని గడిపే సజ్జనులకు గృహాలు బంధాలు కానే కావు.

వ. అది యెట్లంటిరేని. 913

చ. అనుపమ బ్రహ్మవాదు లగు నంచిత యోగిజనానుగీయమా
న నిజకథా సముత్సుకుఁ డనందగు నేను మదీయులంద నూ
తనముగ నుందుఁ గావున నుదారత వారికి నీ గృహావళుల్
ఘనభవబంధ హేతువులు గా, విది యంతయు నిక్కమారయన్. 914

* బ్రహ్మవాదులైన యోగిజనులు నా కథలను గానం చేస్తారు. అందుచేత నేను నా కథాగానాన్ని వినేవారి హృదయాలలో ఎప్పటికప్పుడు క్రొత్తగా నివసిస్తాను కాబట్టి నా భక్తులకు గృహాలు బంధాలు కానేకావు.

క. సరసుఁడ నగు ననుఁ బొందిన, పురుషులు ఘనశోక మోహమోదంబులఁ బొం
దరు, గావున నెనయఁగను ద్రి, పురుషాధీశ్వరుఁడ బ్రహ్మభూతుఁడ నగుదున్. 915

* నన్ను మనస్సులో నిల్పుకొన్నవారు శోకాన్ని గాని, మోహాన్ని గాని, మోదాన్ని గాని పొందరు. నేను త్రిపురుషులకు అధిపతిని, నేను బ్రహ్మను.''

వ. అని యిట్లు పలుకుచున్న పురుషార్థ భాజనుండగు జనార్దనుని దర్శించి తద్దర్శన విధ్వస్త రజస్తమోగుణు లయిన ప్రచేతసులు. 916

చ. కరసరసీరుహంబు లెసకం బెసఁగన్ ముకుళించి గద్గద
స్వరములఁ జేసి యిట్లనిరి, సర్వశరణ్యు నగణ్యు నిందిరా
వరు నజితున్ గుణాఢ్యు ననవద్య చరిత్రుఁ బవిత్రు నచ్యుతుం
బరుఁ బరమేశు నీశు భవబంధవిమోచనుఁ బద్మలోచనున్. 917

* అని పలుకుతున్న శ్రీహరిని దర్శించి, ఆయన దర్శనం వలన రజస్తమో గుణాలు తొలగిన ప్రచేతసులు చేతులు మోడ్చి సంతోషంతో నోటమాట రాక వణకుతున్న స్వరంతో ఆ శ్రీహరిని ఇలా స్తుతించారు.

సీ. కేశవ! సంతత క్లేశనాశనుఁడవు గురుసన్మనో వాగగోచరుఁడవు
నిద్ధమనోరథ హేతుభూతోదార గుణనాముఁడవు సత్త్వగుణుఁడ వఖిల
విశ్వోద్భవ స్థితి విలయార్థ ధృతనిత్య విపుల మాయాగుణ విగ్రహుఁడవు
మహితాఖిలేంద్రియ మార్గ నిరధిగత మార్గుండ వతిశాంతమానసుఁడవు

తే. తవిలి సంసార హారిమేధస్కుఁడవును, దేవదేవుఁడవును వాసుదేవుఁడవును
సర్వభూత నివాసివి సర్వసాక్షి, వైన నీకు నమస్కారమయ్య! కృష్ణ! 918

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* "కేశవా! నీవు దుఃఖాన్ని తొలగిస్తావు. భక్తుల మనస్సునకు, మాటలకు అందవు. సకల శ్రేయస్సులను కలిగించే ఉదారగుణాలు, పేర్లు కలవాడవు. సత్త్వగుణం కలవాడవు. ప్రపంచసృష్టి, స్థితి, విలయాల కోసం మాయామయమైన బ్రహ్మాది గుణ విగ్రహాన్ని ధరిస్తావు. నీవు సర్వేంద్రియ మార్గాలచేత తెలియబడని మార్గం కలవాడవు. ప్రశాంతమైన మనస్సు కలవాడవు. సంసారాన్ని హరించే జ్ఞానం కలవాడవు. దేవదేవుడవు వాసుదేవుడవు. నీవు సర్వప్రాణులలో నివసిస్తావు. నీవు సర్వసాక్షివి. కృష్ణా! నీకు నమస్కారం.

వ. మఱియును. 919

ఉ. తోయరుహోదరాయ! భవదుఃఖహరాయ! నమో నమః పరే
శాయ! సరోజకేసర పిశంగ వినిర్మల దివ్య భర్మ వ
స్త్రాయ! పయోజ సన్నిభ పదాయ! సరోరుహ మాలికాయ! కృ
ష్ణాయ! పరాపరాయ! సుగుణాయ! సురారిహరాయ! వేధసే! 920

* కమలనాభా! నీవు సంసార దుఃఖాన్ని హరిస్తావు. నీవు పరానికి నాథుడవు. తమ్మి పుప్పొడి వలె పసుపు పచ్చని రంగుగల బంగారు వస్త్రాన్ని ధరిస్తావు. పద్మమాలికలు ధరిస్తావు. నీవు సుగుణవంతుడవు. నీవు సృష్టికర్తవు. నీవు రాక్షసులను సంహరిస్తావు. నీకు నమస్కారం.

వ. అని వినుతించి. 921

చ. కమలదళాక్ష! దుఃఖలయ కారణమై తగు తావకీన రూ
పము ననివార్య దుర్భర విపద్దశ దుఃఖము నొందు మాకు నీ
సుమహిత సత్కృపాగరిమఁ జూపుట కంటె ననుగ్రహంబు లో
కమునఁ దలంప నొండొకటి గల్గునె? భక్త ఫల ప్రదాయకా! 922

* భక్తుల కోర్కెలను తీర్చే పద్మపత్ర నేత్రా! దుఃఖాన్ని నశింపజేసే నీ రూపాన్ని భరించరాని కష్టాలతో విచారించే మాకు చూపించావు. ఇంతకంటే అనుగ్రహం మరొకటి లోకంలో ఉండదు.

ఉ. భూరి శివేతరాపహవిభూతి సమేత! మహాత్మ! దీన ర
క్షా రతి నొప్పు నీవు చిరకాలమునన్ సుఖవృత్తి వీరు మా
వార లటంచు బుద్ధి ననవద్య! తలంచిన యంతమాత్ర స
త్కారమె చాలు నట్లగుట గా కిటు సన్నిధి వైతి వీశ్వరా! 923

* నీవు అశుభాలను తొలగిస్తావు. నీవు మహాత్ముడవు. దీనరక్షణ నీ దీక్ష. వీరు మావారు అని భావిస్తున్నావు. అందుచేతనే మాకు సాక్షాత్కరించావు. ఆ మాత్రం గౌరవం మాకు చాలు.

చ. అరయఁగ క్షుద్రభూత హృదయంబుల యందుల నంతరాత్మవై
తిరముగ నుండు నీవు భవదీయ పదాంబురుహ ద్వయార్చనా

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

పరమతు లైన మాకును శుభప్రద భూరి మనోరథంబు లీ
వెఱుఁగవె? భక్తలోక హృదయేప్సిత దాయక! ముక్తినాయకా! 924

* నీవు నీచ ప్రాణుల హృదయాలలోకూడా అంతర్యామివై స్థిరంగా ఉంటావు. నీ పాదపద్మాలను పరమభక్తితో పూజించే మాకు శుభాన్ని కలిగించే వరాలేవో నీకు తెలియవా? నీవు ముక్తినాథుడవు. భక్తుల హృదయాలలోని కోర్కెలను నెరవేరుస్తావు.

సీ. అయినను విను సరోజాయత లోచన! వర మోక్ష మార్గ ప్రవర్తకుఁడవుఁ.
బురుషార్థ భూత విస్తరుఁడవు నగు నీవు దగిలి ప్రసన్నుఁడ వగుట మాకు
నర్థి మనోభీష్ట మైన వరం బయ్యె నైనను నాథ! పరాపరుండ
వై న నిన్నొక వరం బర్థింతు మని నను భువిఁ దావకీన విభూతు లెన్న

తే. నంత మెఱుఁగంగ రామి ననంతుఁ డనుచుఁ, బలుకుదురు నిన్ను, నది గానఁ బరమ పురుష!
యే వరం బని కోరుదు మేము? దప్పి, గొన్న బాలకుఁ డబ్ధి నీ ళ్లెన్ని గ్రోలు? 925

* భగవంతుడవైన నీవు మాకు ప్రసన్నుడవు కావటమే మాకు ఇష్టమైన వరం. ఒకవేళ నిన్ను ఒక వరాన్ని అడుగదలచినా అదీ కష్టమే. ఎందుకంటే నీవు అనంతుడవు. నీ విభూతులు అనంతాలు. అందుచేత నిన్ను అనంతు డంటారు. కాబట్టి నిన్ను ఏ వరమని కోరగలం? దప్పికొన్న బాలుడు సముద్రంలోని నీళ్లను ఎన్ని త్రాగగలడు?

వ. ఇదియునుం గాక. 926

ఉ. పూని భవత్పదాంబురుహ మూల నివాసులమైన మేము మే
ధానిధి! నీ విలోకనముఁదక్కఁగ నన్యముఁ గోర నేర్తుమే?
మానిత పారిజాత కుసుమ స్ఫుట నవ్యమరందలుబ్ధ శో
భా నయశాలి యైన మధుపంబు భజించునె యన్యపుష్పముల్? 927

* నీ పాదాలను ఆశ్రయించుకున్న మేము నీ దర్శనం తప్ప మరొకటి కోరగలమా? పారిజాత పుష్పం లోని తేనెను రుచి మరగిన తుమ్మెద మరొక పుష్పం దగ్గరికి వెళ్లదు కదా!

చ. హరి! భవదీయమాయ ననయంబును జెందిన నేము నిచ్చలుం
గర మనురక్తి నేది తుదిగా భవకర్ములమై ధరిత్రి పైఁ
దిరుగుదు, మంతదాఁక భవదీయజనంబులతోడి సంగతిన్
గురుమతి జన్మజన్మములకున్ సమకూరఁగఁజేయు మాధవా! 928

* నీ మాయకు చిక్కి మేము కర్మమార్గంలో ఎంతకాలం నిత్యమూ తిరుగుతూ ఉంటామో అంతవరకూ మాకు నీ భక్తులతో సహవాసాన్ని జన్మ జన్మలలోనూ సమకూర్చు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

మ. కమలాధీశ్వర! తావకీన వర భక్తి వ్రాత సంసర్గ లే
శముతోడన్ సరిగాఁ దలంప, మెలమిన్ స్వర్గాపవర్గాది సౌ
ఖ్యము లన్నన్ విను మానుషంబు లగు నీ కామంబులం జెప్ప నే
ల! మునీంద్ర స్తుత పాదపద్మ! సుజనాలాపానుమోదాత్మకా! 929

* స్వర్గ సౌఖ్యాలుగాని, అపవర్గ సౌఖ్యాలుగాని, భక్తి సంసర్గంతో కొంచెమైనా సాటి రావు. ఇక మానవ లోకంలోని క్షణికాలైన క్షుద్రసౌఖ్యాల మాట చెప్పటం దేనికి?

వ. మఱియు భగవద్భక్త సంగంబుల యందుఁ దృష్ణా ప్రశమనంబులైన మృష్ట కథలు చెప్పంబడుటచే భూతంబులయందు వైరంబును నుద్వేగంబును లేకుండు నని. 930

* భగవద్భక్తుల సభలలో పేరాసలను నశింపజేసే నీ మధుర గాథలను కీర్తిస్తారు. ఆ కథలను ఆలకించటం వల్ల ప్రాణులయందు ద్వేషమూ, భయమూ, నశిస్తాయి.

చ. వనముల ముక్తసంగు లగువారు నుతింపఁ దనర్తు వీవు, గా
వున నిలఁ బుణ్యతీర్థములఁ బోలఁ బవిత్రము సేయఁ బూని య
ర్థిని బదచారులై ధరఁ జరించు భవత్పద భక్త సంగమం
బనుపమభూరి సంసృతి భయస్థుని బుద్ధి రుచింపకుండునే? 931

* అడవులలో ముక్తసంగు లైనవారు నిన్ను నుతిస్తారు. కాబట్టి పుణ్యతీర్థాలలాగా పవిత్రం చేయటానికి పూనుకొని పాదచారులై భూమిపై సంచరించే నీ భక్తులతోడి సహవాసం సంసార భీతుడైన వాని మనస్సుకు ఎలా రుచించకుండా ఉంటుంది?

వ. కావున. 932

చ. వనరుహ పత్రలోచన! భవత్సఖుఁడైన సుధాంశుమౌళి తో
డి నిమిషమాత్ర సంగతిఁ గడింది వ్రణంబును దుశ్చికిత్సము
న్నఁ దగు జన్మరోగమున కర్మిలి వైద్యుఁడ వైన నిన్ను నే
మనయముఁ జూడఁ గంటిమి, కృతార్థులమై తగ మంటి మీశ్వరా! 933

సర్వేశ్వరా! కమలనయనా! నీ మిత్రుడైన శివునితో ఒక్కక్షణకాలం మాకు కలిగిన సమాగమం వల్ల పెద్ద పుండు అనదగినదై చికిత్సకు అసాధ్యమైన జన్మరోగాన్ని మాన్పే మేటి వైద్యుడవైన నిన్ను దర్శించి కృతార్థులం అయ్యాము.

వ. దేవా! మదీయ స్వాధ్యాయాధ్యయనంబులును, గురుప్రసాదంబును విప్రవృద్ధానువర్తనంబును, నార్యజన నమస్కరణంబును, సర్వభూతానసూయయు, నన్నవిరహితంబుగా ననేకకాలం బుదకంబులయందు సుతప్తంబయిన తపంబు సేయుటయు, నివి యన్నియును బురాణ పురుషుండవైన భవదీయ పరితోషంబు కొఱకు నగుంగాక యని విన్నవించెద మని వెండియు నిట్లనిరి. 934

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* స్వామీ! మా వేదాధ్యయనం, గురుప్రసాదం, విప్రవృద్ధసేవ, ఆర్యజన వందనం, సకల జీవులయందు అసూయ లేకపోవటం, అన్నం లేకుండా చాలకాలం నీటిలో ఉగ్రతపం చేయటం - ఇవి అన్నీ పురాణ పురుషుడ వయిన నీకు సంతోషాన్ని కలిగించుగాక!

మ. మను పద్మాసన ధూర్జటి ప్రముఖ ధీమంతుల్ తపోజ్ఞాన స
త్త్వ నిరూఢిం దగువారు నీ మహిమమున్ వర్ణింపఁ బారం బెఱుం
గని వారయ్యును నోపినంత వినుతుల్ గావింతు, రట్లౌట నే
మును నిన్నర్థి నుతింతు మీశ! వరదా! బుద్ధ్యాది మూలంబుగన్. 935

* తపోజ్ఞాన సత్త్వ సంపన్నులైన మనువు, బ్రహ్మ, శివుడు మొదలైనవారే నీ మహామహిమను వర్ణించలేరు. అయినా శక్తికొలది నుతిస్తారు. అందుచేత మేము కూడా మా శక్తికొలది నిన్ను నుతిస్తాము.

వ. అని మఱియు సముండవు, నాదిపురుషుండవుఁ, బరుండవు, శుద్ధుండవు, వాసుదేవుండవు, సత్త్వమూర్తివి, భగవంతుండవు నైన నీకు నమస్కరించెద మని యిట్లు ప్రచేతసుల చేత నుతింపంబడి శరణ్యవత్సలుం డగు హరి సంతుష్టాంతరంగుండై వారలు కోరినయట్ల వరంబు లిచ్చిన. 936

* నీవు అందరియందు సముడవు. ఆదిపురుషుడవు, పరుడవు, రాగాదులు లేని పరిశుద్ధుడవు. వాసుదేవుడవు, సత్త్వమూర్తివి, భగవంతుడవు. నీకు నమస్కారం." ఈ విధంగా ప్రచేతసులు నుతించారు. భక్తవత్సలుడైన శ్రీహరి సంతృప్తి పొంది వారు కోరినట్లు వరాలు ప్రసాదించారు.

తరలము. అనయ మా నృపనందనుల్ ముదమార సన్నుతిఁ జేయఁగా
మనములోఁ బరితోషమంది రమాహృదీశుఁడు భక్త పా
లన కరుండు తదీయ దర్శన లాలసాత్మకు లాత్మలం
దనివి సాలక చూడ నాత్మపదంబు కేఁగె రయంబునన్. 937

* రాజపుత్రులైన ప్రచేతసులు సంతోషంతో చేసిన నుతిని మెచ్చి, భక్తరక్షకుడైన శ్రీహరి ఎంత చూచినా తనివితీరక వారు తనవంక చూస్తుండగా తన స్థానానికి వేంచేశాడు.

వ. తదనంతరంబ ప్రచేతసులు భగవదాజ్ఞ శిరంబుల ధరియించి సముద్ర సలిల నిర్గతు లయి.938

క. భూరి సమున్నతి నాక, ద్వార నిరోధంబు గాఁగఁ దగఁ బెరిఁగిన యా
భూరుహ సంఛన్నాఖిల,ధారుణి నీక్షించి రాజతనయులు వరుసన్. 939

* ఆ తరువాత ప్రచేతసులు శ్రీహరి ఆనతిని తలదాల్చి, మున్నీటి నీటిలో నుండి వెలువడ్డారు. మిక్కిలి పొడవుగా పెరిగి స్వర్గద్వారాన్ని అడ్డగించిన చెట్లతో కప్పబడిన భూమిని చూశారు.

చ. ఘనకుపితాత్ములై విలయకాల భయంకర హవ్యవాహ లో
చను గతి నుగ్రులై ధరణి చక్రము నిర్వసుధారుహంబుగా

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ననయముఁ జేయఁ బూనిన జనాధిపసూనుల మోముఁదమ్ముల
న్ననల సమీరముల్ జనన మంది కుజంబులఁ గాల్పఁ జొచ్చినన్. 940

* వారికి పట్టరాని ఆగ్రహం కలిగింది. ప్రళయకాలంలోని కాలాగ్ని రుద్రునివలె భయంకరులై భూమండలం మీది సర్వవృక్షాలనూ నాశనం చేయటానికి పూనుకున్నారు. ఆ రాజపుత్రుల ముఖాలనుండి అగ్గిగాలులు పుట్టి ఆ చెట్లను దహింపసాగాయి.

క. నలినభవుఁ డా మహీజ, ప్రళయముఁ గని వచ్చి ధరణిపాల తనూజా
తుల మధురోక్తుల నుపశాం, తులఁ గావించుచును బ్రియము దూఁకొనఁ బలికెన్. 941

* చెట్లకు కలిగిన వినాశనాన్ని చూచి బ్రహ్మ దిగివచ్చి, తియ్యని మాటలతో ప్రచేతసులను శాంతింప జేశాడు.

వ. అట్లు పలికి వారల నుపశమితక్రోధులం జేసిన యనంతరంబ. 942

సీ. అవశిష్ట ధరణీరుహంబులు భయ మంది తివిరి చతుర్ముఖాదేశమునను
మారిష యను సతీమణిఁ దమ కూఁతును నా ప్రచేతసులకు నర్థి నిచ్చె,
నా నరపాలక సూనులు దక్షున కరయంగ మున్నీశ్వరాపరాధ
మునఁ బ్రాప్త మైనట్టి జనపాల జన్మంబునకుఁ గారణం బైన నలిననయన
తే. నాదరంబునఁ గమలజు నాజ్ఞఁ జేసి, కడఁక దీపింప విధివత్ప్రకారమునను
వరుస నందఱుఁ గూడి వివాహ మైరి, గడవ వచ్చునె దైవ సంకల్ప మెందు? 943

* కాలగా మిగిలిన చెట్లు భయపడి బ్రహ్మ ఆజ్ఞచేత మారిష అనే తమ పుత్రికను ఆ ప్రచేతసులకు సమర్పించాయి. బ్రహ్మ ఆజ్ఞచేత ప్రచేతసు లందరూ విధియుతంగా ఆమెను పెండ్లి చేసుకున్నారు. దైవ సంకల్పాన్ని ఎవరూ దాటలేరు కదా!

క. కలదే జగతిం బదురు నృ, పుల కిల నొక భార్య యందుఁ బొసఁగునె? వినఁగా
నలినోదరు ఘనమాయా, కలితాద్భుతములకు నతులు గావింపఁదగున్. 944

* పదిమంది రాజులకు ఒక్కతె భార్య కావటం లోకంలో ఎక్కడా లేదు. విష్ణుమాయవల్ల అనేక అద్భుతాలు జరుగుతుంటాయి. ఆ అద్భుతాలకు మనం నమస్కరించటమే మంచిది.

వ. అంతఁ జాక్షుషమన్వంతరంబున దైవచోదితుండై యిష్ట ప్రజాసర్గంబు గావించుచుఁ ప్రతిశుద్ధుండైన దక్షుండు పూర్వ దేహంబు గాల విద్రుతం బగుచుండం బ్రచేతసులకు న మ్మారిష యను భార్యయందు సంభవించి నిజకాంతిం జేసి సమస్త తేజోధనుల తేజంబును బిహితంబుగాఁ జేయుచుఁ గర్మ దాక్ష్యంబున దక్షుండను నామంబు వహించి బ్రహ్మచేతం బ్రజాసర్గ రక్షయందు నియోగింపంబడి మరీచ్యాదులం దత్త ద్వ్యాపారంబులందు నియోగించి యుండె, నంత. 945

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* పూర్వం చాక్షుష మన్వంతరంలో శివదూషణం చేసిన కారణం చేత దక్షుడు మనుష్యుడై ప్రచేతసులకు మారిషకు పుట్టాడు. కర్మలో దక్షు డవటం చేత దక్షుడు అనే పేరు అతడు ధరించాడు. బ్రహ్మచేత ప్రజాసృష్టి చేయటానికి నియోగింపబడిన దక్షుడు, మరీచుడు మొదలైన వారిని ఆ యా పనులలో నియోగించాడు.

సీ. ఒనరఁ బ్రచేతసు లుత్పన్న విజ్ఞాను లగుచు వేగంబ నారాయణోక్తిఁ
దలఁచుచు నాత్మనందను కడ నిజభార్య నిడి వనవాసులై కడఁగి మున్ను
జాబాలి యను మునీశ్వరుఁడు సిద్ధుండైన భూరి పశ్చిమ వార్ధి తీరమునను
సర్వభూతాత్మ విజ్ఞానంబు గల యాత్మ ఘన విమర్శకృత సంకల్పులైరి

తే. యంత నచటికి సమ్మోద మతిశయిల్ల, నరసురాసుర యక్ష కిన్నర వరేణ్య
మానితోన్నత సంపూజ్య మానుఁడైన, నారదుండు వివేక విశారదుండు. 946

* విజ్ఞానాన్ని పొందిన ప్రచేతసులు భార్యను కొడుకు దగ్గర ఉంచి, సన్న్యసించి, పశ్చిమ సముద్ర తీరంలోని జాబాలి ఆశ్రమానికి వెళ్లారు. సర్వభూతాత్మ భావనతో ఆత్మ విచారం చేయటానికి సంకల్పించారు. అప్పుడు వారిదగ్గరకు నారదుడు వేంచేశాడు.

వ. చనుదెంచి నిర్జితప్రాణ మనో వాగ్దర్శనులును జితాసనులును శాంతులును నసమాన విగ్రహులును నిర్మలంబైన పరబ్రహ్మంబు నందు నియోజితంబైన యంతఃకరణంబును గలవారును నైన రాజనందనుల కడ నిలిచిన. 947

* ఇంద్రియాలను నిగ్రహించి, మనస్సును నిర్జించి, ప్రాణములను కుదించి, ఆసనమును జయించి శాంతమూర్తులై పరబ్రహ్మలో ఆత్మను కూర్చిన రాజపుత్రులను చూశాడు.

క. చనుదెంచిన నారదమునిఁ, గనుఁగొని నృపసుతులు లేచి కౌతుక మొప్పన్
వినమితులై సముచిత పూ, జనములఁ బరితుష్టుఁ జేసి సద్వినయమునన్. 948

* నారదమునిని చూచి రాజపుత్రులు లేచి భక్తితో నమస్కరించారు. తగిన పూజలు చేసి తృప్తి కలిగించి ఆయనతో వినయంగా ఇలా అన్నారు.

చ. అనఘ! మునీంద్ర చంద్ర! భగవదాగమనంబు సమస్త లోక శో
భన మగు, నస్మదీయమగు భాగ్యవశంబున నేఁడు విశ్వ పా
వన! నినుఁ జూడఁగంటి మనివార్య భవద్భ్రమణంబు లోక లో
చనుగతి వోలెఁ బ్రాణులకు సర్వ భయాపహరంబు గావునన్. 949

* "మునీంద్రా! నీ రాక సమస్త లోకాలకూ శుభం కలిగిస్తుంది. మా అదృష్టవశాన నేడు నిన్ను చూడగలిగాము. సూర్యుని సంచారం లాగా నీ సంచారం ప్రాణులకు సర్వ భయాలనూ తొలగించి శుభాలను కలిగిస్తుంది.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. అని మఱియు నిట్లనిరి. 950

సీ. 'అనఘాత్మ! భగవంతులైన కేశవ వామదేవులచే నుపదిష్టమైన
యాత్మతత్త్వంబు గృహస్థుల మగు మాకు ననయంబు విస్మృతం బయ్యె నట్టి
కలిత తత్త్వార్థ ప్రకాశకంబును భూరి ఘోర సంసారాబ్ధి తారకంబు,
నై కర మొప్పారు నాత్మతత్త్వము నేఁడు చిరదయామతిఁ బ్రకాశింపఁ జేయు'

తే. మని ప్రచేతసు లర్థిఁ బల్కినఁ జెలంగి, భగవదాయత్త చిత్తుండు భవ్యగుణుఁడు
నఖిలలోక విహారుండు నైన యట్టి, నారదుఁడు వల్కె నా రాకుమారులకును. 951

* పుణ్యాత్మా! పూజ్యులైన నారాయణుడు, రుద్రుడు ఉపదేశించిన ఆత్మజ్ఞానాన్ని సంసారంలో మునిగి మేము మరచిపోయాము. భయంకరమైన సంసార సముద్రాన్ని దాటించే ఆత్మ తత్త్వాన్ని నేడు మాకు మరల ప్రసాదించు'' అని ప్రచేతసులు ప్రార్థించారు. అందుకు సంతోషించి శ్రీమన్నారాయణ చరణాయత్త చిత్తుడు, సద్గుణ సంపన్నుడు, త్రిలోక విహారుడు అయిన నారదమహర్షి ప్రచేతసులతో ఇలా అన్నాడు.

సీ. చర్చింప నరుల కే జన్మ కర్మాయుర్మనో వచనంబుల దేవదేవుఁ
డఖిల విశ్వాత్మకుం డైన గోవిందుండు విలసిల్లు భక్తి సేవింపఁబడెడు
నవియ పో, జన్మ కర్మాయుర్మనో వచనములను ధరణి నెన్నంగఁ దగును
వనరుహనాభ సేవా రహితము లైన జననోపనయన దీక్షాకృతంబు

తే. లైన జన్మంబు లేల? దీర్ఘాయు వేల? వేద చోదిత యగు కర్మవితతి యేల?
జప తపశ్శ్రుత వాగ్విలాసంబు లేల?, మహిత నానావధాన సామర్థ్య మేల? 952

* దేవదేవుడైన గోవిందుని సేవించే జన్మయే జన్మ, అదే కర్మ, అదే ఆయుస్సు, అదే మనస్సు, అదే వాక్కు, హరిని సేవించని జన్మ వృథా. ఉపనయనం మొదలైన సంస్కారాలు వృథా, దీర్ఘాయువు వ్యర్థం, వేదకర్మలను ఆచరించటం వల్ల ప్రయోజనం లేదు. జపం, తపం, పాండిత్యం, వాక్చమత్కారం మొదలైనవి నిష్ఫలములు.

వ. మఱియు హరి విరహితంబైన యింద్రియ పాటవంబును నిపుణయైన బుద్ధియుఁ బ్రాణాయామాది యోగంబును దేహాది వ్యతిరిక్తాత్మ జ్ఞానంబును సన్న్యాసాధ్యయనంబులును దక్కిన వ్రతవైరాగ్యాది శ్రేయస్సాధనంబులును నేల? సర్వేశ్వరుండు సమస్త శ్రేయస్స్వరూపుండును సమస్త శ్రేయోఽవధిభూతుండును సర్వభూతావాసుండును సర్వభూతాత్మప్రదుండును సర్వభూత ప్రియుండును సర్వవ్యాపకుండునుం గావున. 953

* హరిని సేవించకపోతే ఇంద్రియశక్తి, నిపుణ బుద్ధి, ప్రాణాయామాది యోగం, ఆత్మజ్ఞానం, సన్న్యాసం, వేదాధ్యయనం, వైరాగ్యం మొదలైన శ్రేయస్సును కలిగించే సాధనాలు నిష్ప్రయోజనాలు. హరిని మించిన శ్రేయస్సు లేదు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

మ. కమలాధీశ్వరుఁ బూజ సేయుట సమగ్ర ప్రీతిఁ బ్రాణోపహా
రము సర్వేంద్రియ తృప్తి హేతువును సర్వక్ష్మాజమూలాభిషే
కము శాఖాభుజపుష్టిదంబు నగు రేఖన్ సర్వదేవార్హణ
క్రమమై యొప్పు ధరావరేణ్య సుతులారా! బుద్ధి నూహించినన్. 954

* చెట్టు మొదటికి నీళ్లుపోస్తే కొమ్మలకూ, రెమ్మలకూ పత్రపుష్పములకూ పుష్టి కలుగుతుంది. అలాగే శ్రీహరిని పూజిస్తే సర్వేంద్రియాలకూ తృప్తి కలుగుతుంది. శ్రీహరిని సేవిస్తే సర్వభూతాలనూ సేవించినట్లే. శ్రీహరిని సేవించటంకంటే ప్రాణులకు మరొక కానుక లేదు.

ప. అదియునుం గాక. 955

క. పెను పగు వర్షాకాలం, బున దిననాయకుని వలనఁ బొడమిన సలిలం
బనయముఁ గ్రమ్మఱ గ్రీష్మం, బున సూర్యునియందు డిందుపోలిక మఱియున్. 956

క. ధరణిఁ జరాచర భూతము, లరయఁగ జనియించి యందె యణఁగిన పగిదిన్
హరిచేఁ బుట్టిన విశ్వము, హరియందె లయంబు నొందు, నది యెట్లన్నన్. 957

* వర్షాకాలంలో సూర్యుని కిరణాలవల్ల ఆవిరై మేఘంగా మారిన నీరు తిరిగి గ్రీష్మకాలంలో ఆ సూర్యునియందే లయమైనట్లు, పుడమి యందు జన్మించిన చరాచర భూతాలు తిరిగి పుడమి యందే అణగి పోయినట్లు శ్రీహరి నుండి జన్మించిన ఈ మహావిశ్వం తిరిగి శ్రీహరి లోనే లయమవుతుంది.

మ. అరుదౌ నభ్ర తమఃప్ర భల్ మును నభంబం దొప్పఁగాఁ దోఁచి క్ర
మ్మఱ వీక్షింపఁగ నందె లేనిగతి బ్రహ్మంబందు నీ శక్తులుం
బరికింపం ద్రిగుణ ప్రవాహమున నుత్పన్నంబులై క్రమ్మఱన్
విరతిం బొందుచు నుండుఁ గావున హరిన్ విష్ణున్ భజింపం దగున్. 958

* ఆకాశంలో మేఘాలు, తమస్సులు, ప్రకాశాలు ఒకప్పుడు కనిపిస్తాయి. మళ్ళీ చూద్దామంటే కనిపించవు. అదేవిధంగా విశ్వసృష్టికి, రక్షణకు, విలయానికి కారణాలైన త్రిగుణశక్తులు పరబ్రహ్మంలోనే ఒకప్పుడు ఆవిర్భవిస్తూ వెంటనే అణగిపోతూ ఉంటాయి. కాబట్టి శ్రీహరిని సేవించాలి.

వ. మఱియును సమస్త దేహులకు నాత్మయు, నిమిత్త భూతుండును, నద్వితీయుండును శ శ్వత్ప్రకాశుండును, బ్రధాన పురుషుండును, స్వతేజో విధ్వస్త గుణప్రవాహుండును, మానస బుద్ధి సుఖేచ్ఛా ద్వేషాది వికల్పరహితుండును, నగుణుండును దేహాత్మ భ్రమ నివృత్త్యుపలభ్యుండును, నాది మధ్యాంత రహితుండును, నిత్యానంద స్వరూపుండును, సర్వజ్ఞుండును, బరమేశ్వరుండు నైన నారాయణు నభేదబుద్ధింజేసి భజింపుం, డతండు సర్వభూత దయాళువులును నెంతమాత్రంబు సంభవించు నంతమాత్రంబున సంతుష్ట చిత్తులును, సర్వేంద్రియోపశాంతులును నగు పురుషులయెడ సంతుష్టుం డగు నని వెండియు నిట్లనియె. 959

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* శ్రీహరి సమస్త శరీరాలకు ఆత్మ, అద్వితీయుడు. ఆదిమధ్యాంతరహితుడు. నిత్యానంద స్వరూపుడు. సర్వజ్ఞుడు. పరమేశ్వరుడు. ఆయనను అభేద బుద్ధితో సేవించండి. సర్వభూతదయ, దొరికిన దానితో తృప్తి పడడం, సర్వేంద్రియాల ఉపశాంతి - ఇవి కలవారిని చూచి హరి సంతుష్టి పొందుతాడు.

చ. చతురత నట్టి యీశ్వరుఁడు సజ్జనలోక నిరస్త సర్వ కా
మిత విమలాంతరంగమున మిశ్రిత భావనఁ జేసి సన్నిధా
పితుఁ డగుచున్ దయాకర గభీర గుణంబులఁ జాల నొప్పి యా
శ్రిత జన పారతంత్ర్యమును జేకొని పాయక యుండు నిచ్చలున్. 960

* భగవంతుడు ఆశ్రితజన వత్సలుడు. కాబట్టి పరిశుద్ధమైన సజ్జనుల మనస్సులో చేరి విడువకుండా నిత్యమూ అక్కడే ఉంటాడు.

క. శ్రుత ధన కుల కర్మ సము, న్నత మదములఁ జేసి సజ్జన ప్రతతికి సం
తతమును నెగ్గొనరించు కు, మతు లర్థిం జేయు పూజ మతిఁ గొనఁ డెందున్. 961

* విద్యా ధన కుల కర్మలవల్ల మదించి సజ్జనులకు కీడు చేసే దుర్జనుల పూజను ఆయన స్వీకరింపడు.

వ. అది యెట్లనిన. 962

సీ. వలనొప్పఁ దను ననువర్తించు నిందిరా కామినీ మణిఁ దదాకాంక్షు లగుచు
ధృతి ననువర్తించు దేవేంద్రముఖ్యుల నే ననువర్తింప కెప్పు డాత్మ
నిత్య స్వతంత్రుని నిజభక్త వరదుని దీనవత్సలు గుణాధీశు నజునిఁ
బురుషోత్తముని జగద్భరితు సర్వేశ్వరు నారాయణునిఁ జిదానందమయుని

తే. నజితు నచ్యుతుఁ బుండరీకాయతాక్షుఁ, దవిలి సేవింపకుండునే? ధర రసజ్ఞుఁ
డైన పురుషుండు సమ్మోదితాత్ముఁ డగుచుఁ, జారుమతులార! రాజకుమారులార! 963

* తనను కోరి అనుసరించే లక్ష్మీదేవిని ఐశ్వర్యంకోసం అనుసరించే దేవేంద్రుడు మున్నగువారిని కూడా శ్రీహరి ఆదరింపడు. తన భక్తులను మాత్రమే ఆదరిస్తాడు. రసజ్ఞు డయినవాడు ఆ హరిని సేవించ కుండా విడిచి పెట్టగలడా!

వ. అని మఱియు నిట్లనియె, భవదీయ వంశ ధుర్యుండుఁ జిత్రరథుండు నగు ధ్రువుండు సపత్నీమాతృ వాగ్బాణ భిన్న హృదయుండై పంచవర్షార్భకుం డగుచుఁ దపోవనంబున కరుగు నపుడు మార్గంబున నాచే నుపదిష్టంబైన క్రమంబున భగవంతుండగు పుండరీకాక్షు నారాధించి యితరులచే నొందరాని సర్వోత్తమంబగు పదంబు నొందెఁ గాన మీరును రుద్రోపదేశ క్రమంబున సర్వభూతాంతర్యామి యగు నీశ్వరు భవచ్ఛేదంబునకై భజయింపుండు. 964

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* మీ వంశంలో ప్రసిద్ధుడైన ధ్రువుడు సవతి తల్లి వాగ్బాణాలచేత మనస్సునొచ్చి అయిదేండ్ల వయస్సులో తపోవనానికి బయలుదేరాడు. దారిలో నేను ఉపదేశించిన విధంగా హరిని సేవించాడు. అందువల్ల ఇతరులు పొందరాని సర్వోత్తమ మైన ధ్రువపదాన్ని పొందాడు. కాబట్టి మీరు కూడా రుద్రుని ఉపదేశాన్ని అనుసరించి సర్వాంతర్యామి అయిన నారాయణుని భజించి సంసారాన్ని తరించండి.

క. అని యివ్విధమున నారద, ముని రాజకుమారులకును ముదము దలిర్పన్
వనజోదరు సచ్చరితము, వినిపించి సరోజభవుని వీటికిఁ జనియెన్. 965

* ఈ విధంగా నారదమహర్షి రాజపుత్రులైన ప్రచేతసులకు నారాయణుని సచ్చరిత్రాన్ని వినిపించి బ్రహ్మలోకానికి వెళ్ళాడు.

వ. అట్లు నారదుండు సనిన యనంతరంబ. 966

చ. నరవర నందనుల్ గడఁక నారద వక్త్ర వినిర్గతంబు సుం
దరమును మంగళావహము ధన్యము లోకమలాపహంబునై
పరఁగిన విష్ణు సద్యశము భక్తి నుతించి ముకుంద చింతనా
నిరుపమ భక్తిఁజెంది హరినిత్య పదంబును బొంది రున్నతిన్. 967

* రాజపుత్రులైన ప్రచేతసులు నారదముని వర్ణించిన లోకమాలిన్యాన్ని తొలగించే నారాయణుని కీర్తి మహిమను పొగడి ఆయనను భక్తితో సేవించి హరిపదాన్ని పొందాడు.

వ. అని మైత్రేయుండు విదురున కిట్లనియె. మహాత్మా! నీవు నన్నడిగిన ప్రచేతో నారద సంవాద రూపంబైన హరికీర్తనంబు మను పుత్త్రుండైన యుత్తానపాదుని వంశప్రకారంబును జెప్పితి నని వెండియు నిట్లనియె. నారదు వలనం బ్రియవ్రతుం డాత్మ విజ్ఞానంబు నొంది మహీమండలంబుఁ బరిపాలించి యనంతరంబునఁ బుత్త్రులకు రాజ్యంబుఁ బంచి యిచ్చి పరలోకగతుం డయ్యె, నని. 968

* అని చెప్పి మైత్రేయ మహర్షి విదురునితో ఇలా అన్నాడు. "మహాత్మా! నీవు అడిగిన ప్రచేతో నారదసంవాదాన్నీ మనుపుత్రుడయిన ఉత్తానపాదుని వంశపద్ధతినీ నీకు వినిపించాను. నారదునివల్ల ప్రియవ్రతుడు అధ్యాత్మ విద్యను గ్రహించి భూమిని పరిపాలించి ఆ తరువాత పుత్రులకు రాజ్యాన్ని పంచియిచ్చి పరమపదించాడు అని ముగించాడు.

క. విని విదురుం డా మునివరు, ఘన చరణము లాత్మమస్తకంబున మధు సూ
దను చరణాంభోరుహములు, మనమునఁ దగఁ దాల్చి పలికె మైత్రేయునితోన్. 969

* అప్పుడు విదురుడు మైత్రేయమహర్షి పాదాలను తలయందు, శ్రీహరి పాదాలను మనస్సునందు ధరించి మైత్రేయునితో ఇలా అన్నాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. మునినాథ చంద్ర! కరుణా, వననిధి! నీ చేత భక్త వత్సలుఁడగు నా
వనజాక్షు తత్త్వ మెఱిఁగితి, నని తత్పదములకు వినతుఁడై వినయమునన్. 970

క. ఆ మునిచే నా మంత్రితుఁ, డై మనమున బంధు దర్శనాకాంక్షితుఁడై
ధీ మహితుఁడైన విదురుఁడు, సామజ పురమునకుఁ జనియె సమ్మద మొప్పన్. 971

* మునీంద్రా! కరుణాసముద్రుడవైన నీవల్ల భక్తవత్సలుడు అయిన శ్రీహరి తత్త్వాన్ని తెలుసుకున్నాను అని వినయంతో ఆయన పాదాలకు నమస్కరించి ఆయన దగ్గర సెలవు తీసుకొని బంధువులను చూచే కోరికతో జ్ఞానసంపన్నుడైన విదురుడు హస్తినాపురమునకు వెళ్లాడు.

క. అని శుకుఁడు పరీక్షిత్తున, కనుకంపం జెప్పె నీ యుపాఖ్యానంబున్
వినువాఁ డైశ్వర్యాయు, ర్ధన కీర్తి స్వస్తి గతులఁ దగఁ బ్రాపించున్. 972

* అని శుకమహర్షి పరీక్షిత్తుకు చెప్పాడు. ఈ కథను విన్నవారు ఐశ్వర్యాన్ని, ఆయుస్సును, ధనాన్ని, కీర్తిని, శుభాలను పొందుతారు.

క. అని శుకయోగి పరీక్షి, జ్జనపాల సుధాపయోధి చంద్రున కర్థిన్
వినిపించిన కథ మోదం, బున సూతుఁడు శౌనకాది మునులకుఁ జెప్పెన్. 973

* శుకయోగి పరీక్షిన్మహారాజుకు చెప్పిన కథను సూతుడు శౌనకాది మునులకు వినిపించాడు.

చ. సరస వచో విలాస! గుణసాగర! సాగర మేఖలా మహీ
భరణ ధురంధర ప్రకట భవ్య భుజా భుజగేంద్ర! రాజ శే
ఖర! ఖర దూషణ ప్రముఖ గాఢ తమః పటల ప్రచండ భా
స్కర! కఱకంఠ కార్ముక విఖండన ఖేలన! భక్త పాలనా! 974

* రసవంతమైన వాక్కులను పలికేవాడా! గుణసముద్రుడా! సముద్రాలవరకు వ్యాపించిన భూభారాన్ని, మోసే పటిష్ఠమైన బాహుదండములు కలవాడా! రాజచూడామణీ! ఖరదూషణాదుల దురహంకారమనే గాఢాంధకారాన్ని పటాపంచలు చేసే ప్రచండమార్తాండుడా! అలవోకగా హరధనుస్సును విరిచినవాడా! భక్తులను రక్షించేవాడా!

క. శర విదళిత సారంగా!, సరస దయాపాంగ! భక్త జలధితరంగా!
దురిత ధ్వాంత పతంగా!, వర జనకసుతానుషంగ! వననిధి భంగా! 975

* స్వామీ! నీవు అలవోకగా ఒక్క బాణంతో మాయామారీచుణ్ణి సంహరించావు. ప్రసన్నమైన కడగంటి చూపులు కలవాడవు. భక్తుల హృదయాలలో భక్తి తరంగాలను పొంగిపొరలించేవాడవు. పాపమనే అంధకారాన్ని అణచివేయటంలో సూర్యునివంటివాడవు. సముద్రుని అహంకారాన్ని అణచివేసినవాడవు. శ్రీ సీతాభిరామా! శ్రీరామా!

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

మాలిని.

సుర విమత విదారీ! సుందరీ శంబరారీ!
సరస వినుత సూరీ! సర్వలోకోపకారీ!
నిరుపమ గుణ హారీ! నిర్మలానంద కారీ!
గురుసమర విహారీ! ఘోర దైత్య ప్రహారీ! 976

* స్వామీ! నీవు రాక్షసులను సంహరించినవాడవు. జగన్మోహనాకారుడవు. విద్వాంసులు కొనియాడేవాడవు. సర్వలోకాలకు మేలు చేసేవాడవు. సాటిలేని సుగుణాలతో ఒప్పేవాడవు. స్వచ్ఛమైన ఆనందాన్ని అందించేవాడవు. మహారణరంగంలో విహరించేవాడవు. భయంకర రాక్షసులను ప్రహరించినవాడవు.

గద్యము.

ఇది శ్రీ పరమేశ్వర కరుణాకలిత కవితా విచిత్ర కేసన మంత్రిపుత్ర సహజ పాండిత్య పోతనామాత్య ప్రణీతంబైన శ్రీ మహాభాగవతం బను మహాపురాణంబునందు స్వాయంభువ మనువునకు నాకూతి, దేవహూతి, ప్రసూతి, ప్రియవ్రతోత్తాన పాదులు జన్మించుటయు, నందు నాకూతిని రుచి ప్రజాపతికి నిచ్చుటయు, నా రుచి ప్రజాపతికి నాకూతి దేవియందు శ్రీ విష్ణు మూర్త్యంశజుండైన యజ్ఞుండును, లక్ష్మీ కళాంశజ యగు దక్షిణ యను కన్యకయు నుద్భవించుటయు, మనుపుత్రియైన దేవహూతిని గర్దమున కిచ్చుటయుఁ, బ్రసూతిం దక్ష ప్రజాపతి కిచ్చుటయుఁ, బ్రసూతి దక్షుల వలనం బ్రజాపరంపరలు గలుగుటయు, మఱియుం గర్దమ ప్రజాపతి పుత్రికా సముదయంబును క్షత్త్ర బ్రహ్మర్షుల కిచ్చుటయుఁ గర్దమ పుత్రి యైన కళవలన మరీచికిం గశ్యపుం డను పుత్రుండును బూర్ణిమ యను కూఁతురుం బుట్టుటయును, బూర్ణిమవలన గంగయు విరజుం డనెడు కుమారుండును జన్మించుటయు, గశ్యప ప్రజాపతివలన నయిన ప్రజా పరంపరలచే ముల్లోకంబు లాపూర్ణంబు లగుటయు, నత్రిమహాముని తపంబును, నతనికి హరిహర బ్రహ్మలు ప్రత్యక్షం బగుటయు, ననసూయా పాతివ్రత్య మాహాత్మ్యంబు వలన ననసూయాత్రులకుం ద్రిమూర్తుల కళాంశజు లయిన చంద్ర దత్తాత్రేయ దుర్వాసుల జన్మంబును, దక్షాత్మజల జన్మంబును, భృగువువలన ఖ్యాతి యను నంగనకు శ్రీమహాలక్ష్మి జన్మించుటయును, భృగుపౌత్రుం డయిన మార్కండేయు జన్మంబును, ధర్మునకు మూర్తివలన నర నారాయణులు సంభవించు టయును, సత్త్రయాగంబునందు దక్షుండు శివుని నిందించుటయును, దక్షాధ్వర ధ్వంసంబును, బ్రహ్మచేఁ బ్రార్థితుండై శివుండు దక్షాదుల ననుగ్రహించుటయును, దక్షాదికృత శ్రీహరి స్తవంబును, శ్రీహరి ప్రసన్నుండై దక్షుని యజ్ఞంబు సఫలంబుగా ననుగ్రహించుటయును, సతీదేవి హిమవంతునకు జనించి హరునకుం బ్రాప్తించుటయు, నుత్తానపాదుని వృత్తాంతంబును, ధ్రువోపాఖ్యానంబును, ధ్రువుండు దండ్రిచేత నవమానితుండై నారదోపదేశంబున మధువనంబునకుం జని తపంబు సేయుటయును, హరి ప్రసన్నుండై యతని మనోరథంబు లిచ్చుటయును, నతండు మరలఁ బురంబునకు వచ్చుటయు, గుబేరానుచరులైన యక్షులతోడి యుద్ధంబును, ధ్రువుండు యజ్ఞంబులు సేయుచు రాజ్య భోగంబులం దనిసి తనయు నుల్కలునిం బట్టంబు గట్టి హరియనుగ్రహంబున ధ్రువక్షితిని నిలుచుటయు, నుల్కలుండు వత్సరుం డను తన సుతునిఁ బట్టంబు గట్టి హరిం జేరుటయు, వత్సరుని వంశపరంపరయు, నందు నంగుని సుతుండయిన వేను కళేబరంబున

This PDF document was edited with Icecream PDF Ed
Upgrade to PRO to remove watermark.

లక్ష్మీనారాయణుల యంశంబున నర్చియు బృథుండును జన్మించుటయుఁ, బృథుండు భూమిం గామధేనువురీతి నఖిల వస్తువులుం బిదుక నియమించి నిమ్నస్థలిం జేసి యింద్రుండు వశవర్తియై యుండ బహు యజ్ఞంబులు సేసిన నతనికి హరి ప్రత్యక్షం బగుటయు, నధ్యాత్మ ప్రబోధంబును, నింద్రుని వలనఁ బాషండ సంభవంబును, నింద్రుని జయించిన విజితాశ్వుని నతని తమ్ములను బృథివీపాలనంబునకు నిలిపి పృథుండు నర్చియుం బరమపదప్రాప్తు లగుటయు, విజితాశ్వునకు వసిష్ఠ శాపంబునం ద్రేతాగ్నులు దనయులై జనించుటయుఁ, బృథునిపౌత్రుండయిన ప్రాచీనబర్హి రాజ్యంబును నతని యజ్ఞంబు లసంఖ్యాతంబులైన నారదుండు మాన్పందలంచి పురంజను కథ నధ్యాత్మ ప్రపంచంబుగాఁ దెలుపుటయుఁ, బ్రాచీనబర్హి సుతులయిన ప్రచేతసులు పదువురకు శ్రీ మహాదేవుండు ప్రత్యక్షంబై హరి స్తవంబుపదేశించుటయుఁ, బ్రచేతసుల తపంబునకు మెచ్చి హరి ప్రత్యక్షం బగుటయు, వారికి మారిష వలన దక్షుండు పూర్వకాలంబున శివవిద్వేష ప్రయుక్త శాపంబునం బుత్రుండై జనియించుటయును, బ్రచేతసులు ముక్తికిం జనుటయును, విదురుండు మైత్రేయుని వీడ్కొని హస్తి పురంబున కరుగుటయు నను కథలు గల చతుర్థ స్కంధము. 977

* ఇది పరమశివుని దయవల్ల కలిగిన కవితావైభవం కలవాడు. కేసనామాత్యుని కుమారుడు, సహజమైన పాండిత్యం కలవాడు అయిన పోతనామాత్యుడు వ్రాసిన మహాభాగవతం అనే గొప్ప పురాణంలోని నాల్గవ స్కంధం. స్వాయంభువ మనువుకు ఆకూతి, దేవహూతి, ప్రసూతి, ప్రియవ్రతుడు, ఉత్తానపాదుడు అనేవారు జన్మించటం, వారిలో ఆకూతిని రుచి ప్రజాపతి వివాహం చేసుకొనటం, ఆ దంపతులకు విష్ణ్వంశతో యజ్ఞుడు అనే కొడుకు, లక్ష్మీదేవి అంశతో దక్షిణ అనే కూతురు కలగటం, దేవహూతి కర్దముల వివాహం, ప్రసూతి దక్షప్రజాపతుల వివాహం, వీరికి ప్రజాసంతతులు కలగటం, కర్దమప్రజాపతి తన పుత్రికలను రాజులకు బ్రహ్మర్షులకు ఇచ్చి పరిణయం చేయటం, కర్దముని పుత్రిక అయిన కళవల్ల మరీచికి కశ్యపుడనే కొడుకు, పూర్ణిమ అనే కూతురు కలగటం, పూర్ణిమకు గంగ అనే కూతురు విరజుడనే కొడుకు జన్మించటం, కశ్యప ప్రజాపతి వల్ల జన్మించిన జనప్రవాహంతో మూడు లోకాలు నిండిపోవటం, అత్రిమహాముని తపస్సు, ఆయనకు త్రిమూర్తులు సాక్షాత్కరించటం, అనసూయాదేవి సాధ్వీత్వ మహిమవల్ల ఆమెకు త్రిమూర్తుల అంశలతో చంద్రుడు, దత్తాత్రేయుడు, దుర్వాసుడు జన్మించటం, దక్షుని పుత్రికల జననం, భృగువువల్ల ఖ్యాతి అనే వనితకు లక్ష్మీదేవి కలగటం, భృగువు మనుమడైన మార్కండేయుని ఉద్భవం, ధర్మునికి మూర్తికి నరనారాయణులు జన్మించటం, సత్రయాగంలో దక్షుడు శివనింద చేయటం, దక్షయజ్ఞ విధ్వంసనం, బ్రహ్మ ప్రార్థించినందువల్ల శివుడు దక్షుడు మొదలైనవారిని మన్నించటం, దక్షాదులు విష్ణుస్తుతి చేయటం, విష్ణువు ప్రసన్నుడై దక్షయజ్ఞం సఫలమయ్యేలా చేయటం, సతీదేవి హిమవంతునికి పుత్రికగా పుట్టి శివుని వివాహమాడటం, ఉత్తానపాదుని వృత్తాంతం, ధ్రువుని ఉదంతం, ధ్రువుడు తండ్రిచేత అవమానింపబడి నారదుని ఉపదేశంవల్ల మధువనంలో తపస్సు చేయటం, విష్ణువు అతనికి సాక్షాత్కరించి వరాలు ఇవ్వటం, ధ్రువుడు తిరిగి తన నగరానికి రావటం, కుబేరుని సైనికులైన యక్షులతో ధ్రువుడు యుద్ధం చేయటం, అనేక యజ్ఞాలు చేసి రాజభోగాల వల్ల విరక్తిచెంది తన కొడుకైన ఉల్కలునికి రాజ్యం అప్పగించి విష్ణుని దయతో ధ్రువభూమిపై నిలవటం, ఉల్కలుడు వత్సరుడనే తన తనయునికి రాజ్యాభిషేకం చేసి విష్ణువును

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

చేరటం, వత్సరుని వంశం, ఆ వంశంలో అంగుని పుత్రుడైన వేనుని దేహంనుండి లక్ష్మీనారాయణుల అంశలతో అర్చి అనే అమ్మాయి, పృథువు అనే అబ్బాయి జన్మించటం, పృథుడు భూమిని కామధేనువులాగా సకల వస్తువులను పిదుకుమని చెప్పి సమస్థలిగా చేయటం, దేవేంద్రుని లోబరచుకొని ఎన్నో యాగాలు చేయటం, అందుకు విష్ణువు సాక్షాత్కరించటం, వేదాంతప్రబోధం, దేవేంద్రుని జయించిన విజితాశ్వుని పట్టాభిషిక్తుని చేసి పృథుడు, అర్చి పుణ్యలోకానికి పోవటం, వసిష్ఠుని శాపంవల్ల ఆహవనీయం, గార్హపత్యం, దక్షిణాగ్ని అనే అగ్నులు మూడూ విజితాశ్వునికి పుత్రులై పుట్టటం, పృథువు మనుమడైన ప్రాచీనబర్హి రాజ్యాన్ని అతని అనంతమైన యజ్ఞాలను నారదుడు ఆపివేయాలని నిశ్చయించుకొని పురంజనుని కథను వేదాంతపరంగా చెప్పటం, ప్రాచీనబర్హి పుత్రులైన ప్రచేతసులు పదిమందికి పరమేశ్వరుడు ప్రత్యక్షమై విష్ణుస్తుతిని తెలపటం, ప్రచేతసుల తపస్సుకు సంతోషించి విష్ణువు వారికి సాక్షాత్కరించటం, ప్రచేతసులకు మారిషవల్ల దక్షుడు కుమారుడై జన్మించటం, ప్రచేతసులు మోక్షాన్ని పొందటం, విదురుడు మైత్రేయుని వీడ్కొని హస్తినాపురానికి వెళ్లటం అనేవి ఈ చతుర్థ స్కంధం లోని కథలు.

శ్రీ కృష్ణార్పణ మస్తు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

పోతన భాగవతము

రెండవ సంపుటము

ఐదవ స్కంధము

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ప్రవేశిక

ప్రాచీన సాహిత్య సర్వస్వాలుగానూ భారతీయ సంస్కృతి భాండారాలు గానూ పేరెన్నిక గన్న మహాగ్రంథాలు భారత భాగవత రామాయణాలు. ఈ మూడు గ్రంథాలూ సమగ్రంగా సర్వాంగ సుందరంగా సంస్కృత భాషలో నుంచి తెలుగుభాషలోకి అనువదింపబడటం అదృష్టం.

అయితే విచిత్ర విషయం ఏమిటంటే ఆంధ్రీకరింపబడిన ఈ మూడు గ్రంథాలలో ఏ ఒక్కటీ, ఏ ఒక్క కవి చేతి మీదుగా పూర్తి కాలేదు. పదునెన్మిది పర్వాల భారతంలో నన్నయగారు ఆది సభా పర్వాలూ, అరణ్య పర్వంలో కొంత భాగమూ రచించారు. తరువాత రెండువందల ఏండ్లకు తిక్కన గారు విరాటపర్వం మొదలుకొని స్వర్గారోహణ పర్వం వరకూ పదిహేను పర్వాలూ నిర్వహించారు. ఆ తరువాత వంద సంవత్సరాలకు ఎఱ్ఱన గారు అరణ్యపర్వశేషాన్ని పూరించారు. ఈ విధంగా ముగ్గురు మహాకవులు పూనుకొని మూడు వందల సంవత్సరాల కాలంలో అష్టాదశ పర్వాలతో కూడిన ఆంధ్ర మహాభారతాన్ని మనకు అందించారు.

రామాయణాలలో సుప్రసిద్ధమైన "భాస్కర రామాయణం" విషయంలో కూడా దాదాపు అంతే జరిగింది. భాస్కరుడూ, ఆయన పుత్రుడైన మల్లికార్జున భట్టూ, ఛాత్రుడైన కుమార రుద్రదేవుడూ, మిత్రుడైన అయ్యలార్యుడూ నలుగురూ కలిసి నాలుగు చేతులు వేస్తేనే గాని షట్కాండలతో కూడిన భాస్కరరామాయణం సంపూర్తి కాలేదు. నలుగురు కవులు కలిసి రచించినా ప్రధానవ్యక్తి భాస్కరుడే కావటం వల్ల దీనికి "భాస్కర రామాయణం" అనే ప్రసిద్ధి రావటం న్యాయం గానే ఉంది.

తెలుగులో భారత రామాయణాలకు ప్రాప్తించిన బహుకర్తృకత్వం భాగవతానికి కూడా తప్పలేదు. భాగవతం పన్నెండు స్కంధాలలోనూ ప్రథమ ద్వితీయ తృతీయ చతుర్థ స్కంధాలూ, సప్తమ అష్టమ నవమ స్కంధాలూ పోతన్నగారే దిద్ది తీర్చారనీ, పంచమస్కంధం బొప్పరాజు గంగనార్యుడు, షష్ఠస్కంధం ఏల్చూరి సింగయగారూ, ఏకాదశ ద్వాదశ స్కంధాలు వెలిగందల నారయగారూ తెనిగించారనీ ఆయా స్కంధాల చివర ఉన్న గద్యలు వెల్లడిస్తున్నాయి. అయినా మొత్తం మీద ఈ మహాగ్రంథం "పోతనభాగవతం" గానే ప్రసిద్ధి కెక్కింది. పోతన తెనిగించిన స్కంధాలు ఇతర కవులు రచించిన స్కంధాలన్నింటి కంటే అన్ని విధాలా మిన్నగా ఉండటమే అందుకు కారణం. భాగవతరచనలో ఇతర కవుల చేతులు కలవటానికి కారణం ఇదమిత్థమని చెప్పటం కష్టం. ఈ విషయంలో మూడు విధాలైన అభిప్రాయాలు ఉన్నాయి.

1. ఇంత పెద్ద గ్రంథాన్ని ఒక్కచేతి మీదుగా ఆంధ్రీకరించటం కష్టమని భావించి స్వయంగా పోతన్న గారే స్కంధాలు తన శిష్యులకు అప్పగించారనీ; ఆ విధంగా చతుర్థం గంగనగారూ, పంచమం సింగనగారూ, ఏకాదశ ద్వాదశాలు నారయగారూ అనువదించారని మిగిలిన భాగవత మంతా పోతన్న గారు ఆంధ్రీకరించారనీ కొంతమంది అభిప్రాయం.

2. భాగవతాన్ని తనకు అంకితం ఇయ్యలేదన్న కోపంతో సర్వజ్ఞ సింగమనీడు ఆగ్రంథాన్ని భూమిలో పాతి పెట్టించాడనీ, తర్వాత కొంత కాలానికి పోతనగారి శిష్యులు త్రవ్వి తీశారనీ, అప్పటికే ఆ గ్రంథం

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

క్రిమిదష్టమై కొంత భాగం నష్టమైనదనీ ఆ నష్టమైన భాగాలను నారయాదులు పూర్తి చేశారనీ కొందరి అభిప్రాయం.

3. పోతన్నగారే భాగవతం పన్నెండు స్కంధాలూ సంపూర్ణంగా తెనిగించారనీ అవసాన కాలంలో ఆ గ్రంథాన్ని పూజామందిరంలో భద్రపరచి కుమారుడైన మల్లన్నకు చెప్పి కన్ను మూశారనీ, ఆయన మరణానంతరం తీసి చూడగా కొన్ని స్కంధాలు చెదలు పట్టి నష్టమైనాయనీ, ఆ భాగాలను పోతన్నగారి శిష్యులు తెనిగించారనీ మరి కొందరి అభిప్రాయం.

ఈ మూడు విధాలైన అభిప్రాయాలలో మూడవదే వాస్తవానికి కొంత దగ్గరగా ఉంది. పోతన్న గారికి సాక్షాత్కరించిన శ్రీరామభద్రుడు 'మన్నా మాంకితంబుగా నీవు శ్రీమన్మహాభాగవతంబు తెనుంగు సేయుము" అన్నాడే కాని "నీవు నీ శిష్యులూ కలిసి తెలుగు చేయండి" అని కానీ, నీవు "కొన్ని స్కంధాలు మాత్రమే తెనుగు చేయు" మని కానీ అనలేదు.

నన్నయ్య తిక్కనాది మహాకవులు భారత రామాయణాలను మాత్రమే తెనిగించి భాగవతాన్ని తనకోసం అట్టి పెట్టటం తన పురాకృత పుణ్య విశేషంగా భావించి పొంగి పులకించి పోయిన పోతన్న గారు -

"దీనిం దెనిగించి నా జననంబున్ సఫలంబు సేసెద పునర్జన్మంబు లేకుండఁగన్" అని భాగవతరచనా దీక్షితుడైన పోతన్నగారు-

"పలికెడిది భాగవతమఁట, పలికించెడివాడు రామభద్రుండఁట" అన్న దృఢ విశ్వాసంతో గంటం పట్టిన పోతన్నగారు- తానే స్వయంగా, సర్వాంగ సుందరంగా, సమగ్రంగా భాగవతాన్ని తెనుగు చేయాలని పూనుకుంటాడు. కానీ అందులో కొన్ని స్కంధాలు మాత్రమే తాను తీసుకొని కొన్ని స్కంధాలు పూరించమని శిష్యుల కీయటం జరుగదు.

సర్వజ్ఞ సింగమనీడు ఎందరో కవి పండితులను ఆదరించి గౌరవించిన రసజ్ఞ ప్రభువు. కవితా మర్మజ్ఞుడు . అలంకారశాస్త్ర నిష్ణాతుడు. అటువంటి వాడు తనకు అంకితం ఇవ్వకపోయినా భగవంతునికి అంకితం చేస్తున్నందుకు సంతోషిస్తాడే కాని పోతన్న గారిమీద ఆగ్రహిస్తాడా? ఆ మహాగ్రంథాన్ని భూమిలో పాతి పెట్టిస్తాడా? ఇది అభూతకల్పన. మరి ఈ పరిస్థితి భాగవతానికి ఎందుకు వచ్చింది?

పన్నెండు స్కంధాల భాగవతాన్ని పరిపూర్ణంగా బమ్మెర పోతన్న గారే ఆంధ్రీకరించి ఉంటారనటంలో ఏమీ సందేహంలేదు. అవసానకాలంలో పూజామందిరంలో భద్రపరిచి కన్ను మూసి ఉంటారు. పోతన్న గారి మరణానంతరం ఆ పూరింటి పూజామందిరంలో ఉంచిన తాళపత్ర సంపుటాలకు చెదలు పట్టి కొంత భాగం శిథిలమయింది. ఆ భాగాలను ఆయన ప్రియశిష్యులు సింగన మొదలైనవారు పూర్తి చేసి ఉంటారు.

ఇక్కడ మరొక ప్రశ్న ఉంది. పన్నెండు స్కంధాలు ఒకే సంపుటంగా సమకూర్చబడిన భాగవతంలో తక్కిన స్కంధాలన్నీ సరిగా ఉండి, 5,6,11,12 స్కంధాలు మాత్రమే కచ్చితంగా చెదలుపట్టి శిథిలం కావటం ఎలా సంభవిస్తుంది. అని-

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

దానికి సమాధానం మనవి చేస్తాను. తాళపత్రాలలో వ్రాయబడి ఉన్న పన్నెండు స్కంధాల భాగవతాన్నీ ఒకే సంపుటంగా పేర్చి కట్టటం ఎంతమాత్రం కుదరని పని. పన్నెండు స్కంధాలూ పన్నెండు సంపుటాలుగా అయినా వ్రాసి ఉండటం సంభవం. వానిని 1,2,3,4,5,6, స్కంధాలు ఒక కట్టగానూ 7,8,9,10,11,12 స్కంధాలు ఒక కట్టగానూ చేసి ఈ రెండు కట్టలనూ ఒకటిగా కట్టి భద్రపరచి ఉంటారు. ఇలా ఉంచిన రెండు కట్టలలో అడుగున ఉన్న 5,6,11,12 స్కంధాలు చెదలు పట్టి నష్టం కావటం స్పష్టం. అడుగునుంచి పట్టిన చెదలు అడుగున ఉన్న ఆ స్కంధాలను బాగా తిని అక్కడక్కడ కన్నాల ద్వారా పై స్కంధాలలో కూడా కొంత కొంత తిని ఉండటమూ సహజం. ఈ విధంగా నష్టమైన భాగవతంలో 5వ స్కంధం బొప్పరాజు గంగన్న, 6 వ స్కంధం ఏల్చూరి సింగన్న, 11,12 స్కంధాలు వెలిగందల నారయగార్లు పూర్చిచేసి ఉంటారు. 3,4 స్కంధాలలోనూ, 10 వ స్కంధం ఉత్తరభాగంలోనూ అక్కడక్కడ ఇతరుల శైలి మనకు కనిపించటానికి కూడా ఇదే కారణం.

ఇప్పుడు తమ చేతిలో ఉన్న భాగవతం పంచమ స్కంధం. తెనిగించినవారు బొప్పరాజు గంగనార్యుడు. ఈ స్కంధంలో 349 గద్య పద్యాలు మాత్రమే ఉన్నాయి. ఇంత చిన్న స్కంధాన్ని రెండు ఆశ్వాసాలుగా ఎందుకు గంగన్న గారు విభజించారో ఊహించలేము. ఈ స్కంధంలోని ప్రథమాశ్వాసంలో స్వాయంభువ మనువు కుమారుడైన ప్రియవ్రతుని వంశం వర్ణించబడింది.

ప్రియవ్రతుడు విశ్వకర్మ ప్రజాపతి పుత్రిక అయిన బర్హిష్మతిని వివాహం చేసుకున్నాడు. ఆయనకు పదిమంది కుమారులు కలిగారు. ప్రియవ్రతుడు రాత్రు లన్నింటినీ పగళ్లుగా మారుస్తానని రెండవ సూర్యుని వలె వెలిగిపోతూ తన రథాన్ని నడిపించాడట. ఆయన రథ చక్రాల ఒత్తిడికి సప్త సముద్రాలూ, సప్త ద్వీపాలూ ఏర్పడ్డాయట.

ప్రియవ్రతుని పెద్దకుమారుడు ఆగ్నీధ్రుడు. ఆయన సంతానం కోసం బ్రహ్మదేవుణ్ణి గురించి తపస్సు చేశాడు. బ్రహ్మ తన సన్నిధిలో సంగీతం పాడే " పూర్వ చిత్తి" అనే అమ్మాయిని పంపించాడు. ఆగ్నీధ్రుడికీ పూర్వచిత్తి" వల్ల తొమ్మిది మంది కొడుకులు పుట్టారు. వారిలో పెద్దవాడైన నాభిరాజు మేరుపుత్రిక అయిన మేరు దేవిని పెండ్లాడాడు. నాభిరాజు శ్రీమన్నారాయణుని ప్రార్థించి ప్రసన్నుని చేసుకొని "నీవంటి కుమారుడు కావాలి" అని కోరుకున్నాడు. "నావంటి వాణ్ణి నేనే కదా!" అని భగవంతుడు మేరుదేవి గర్భాన "ఋషభుడు" అనే పేరుతో జన్మించిచాడు. ఆ ఋషభుని భార్య జయంతి. ఆ దంపతులకు ఉదయించిన కుమారులలో భరతుడు పెద్దవాడు. తండ్రి అనంతరం పట్టాభిషిక్తుడైనాడు. ఆ భరతుడు పాలించటం వల్లనే ఈ భూభాగానికి "భారత వర్షం" అని పేరు వచ్చింది.

భరతుడు తన రాజ్యాన్ని కుమారుడైన సుమతికి అప్పగించి రాజ్యభోగాలు పరిత్యజించి పులహాశ్రమంలో గండకీ నదీతీరాన తపస్సు చేయ సాగాడు. ఒకనాడు భరతుడు స్నానం చేస్తూ ఉండగా పూర్ణగర్భిణి అయిన ఒక ఆడులేడి నదిలో నీరు త్రాగటం కోసం వచ్చింది. అది నీరు త్రాగుతున్న సమయంలో ఒక భయంకరమైన సింహగర్జన వినిపించింది. లేడి తత్తరపాటుతో ఎగిరి దూకటంలో దాని గర్భంలో ఉన్న శిశువు నదీ జలాలలో పడిపోయింది. తల్లిలేడి వేగంగా దూకటంలో ఒక బండ మీద పడి చచ్చిపోయింది. నీళ్లలో పడి విలవిల

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

కొట్టుకుంటున్న తల్లిలేని లేడి పిల్లను భరతుడు చూశాడు. దాన్ని జాగ్రత్తగా తీసుకొని పోయి తన ఆశ్రమంలో ఉంచుకొని పెంచి పెద్దచేశాడు. క్రమంగా భరతునికి జపతపాలు దూరమైనాయి. ఆ లేడిపిల్లే సర్వస్వమయింది. చివరకు అవసానకాలంలో కూడా ఆ లేడిపిల్లనే చూస్తూ ప్రాణం విడిచాడు.

అందువల్ల అతడు మరుజన్మలో లేడిగా పుట్టాడు. అయితే పూర్వ స్మృతి ఉన్నందువల్ల భగవద్ధ్యానంతోనే జీవితమంతా గడిపి ఆ పుణ్య విశేషం వల్ల ఒక ఉత్తమ బ్రాహ్మణుని యింట భరతుడనే పేరుతో జన్మించాడు. పూర్వజన్మ సంస్కారం వల్ల ప్రాపంచిక విషయాలకు దూరంగా ఉన్నాడు. అతని సవతి కుమారులు ఆతనికి జడభరతుడని పేరు పెట్టి చాలా హీనంగా చూశారు. ఇంటి పనులన్నీ చేయించారు. చివరకు పంటపొలానికి కాపలా కాయించారు. వెర్రిబాగులవాడుగా ఉన్న భరతుణ్ణి ఆ ఊరి కాపు నాయకుడు కాళికాదేవికి బలి యివ్వాలని పట్టుకు వెళ్ళాడు. భరతుని బ్రహ్మ తేజస్సు చూచి కాళికాదేవి అతణ్ణి అనుగ్రహించింది. అతడు యథాప్రకారం పొలం కాపలా కాస్తున్నాడు.

రహూగణుడు అనే సింధు దేశపు రాజు తత్త్వోపదేశం కోసం కపిలమహర్షి దగ్గరకు పల్లకీలో బయలుదేరాడు. పల్లకీ బోయీలు భరతుణ్ణి తీసుకొనిపోయి రాజుగారి పల్లకీ మోయించారు. పల్లకీ సరిగా నడవక పోవటం వల్ల రాజుగారికి ఇబ్బంది కలిగింది. అతడు భరతుణ్ణి నానా మాటలూ అన్నాడు. చివరకు భరతుని సమాధానం విని సాష్టాంగ నమస్కారం చేశాడు. భరతుడు సింధురాజును కరుణించి అతని సందేహాలు తీర్చి తత్త్వజ్ఞానం ఉపదేశించాడు. ఇది ప్రథమాశ్వాస కథ.

ద్వితీయాశ్వాసంలో సప్త ద్వీపాలూ, సప్త సముద్రాలూ, సరిహద్దు పర్వతాలూ, ద్వీపాలలో ఉన్న భూభాగాలూ, నదులూ వర్ణితములైనాయి. తరువాత సూర్యచంద్రాది నవగ్రహాలూ, శింశుమార చక్రమూ సప్త పాతాళాలూ వర్ణింపబడ్డాయి. అనంతరం నానావిధాలైన నరక లోకాల స్వరూపం నిరూపింపబడింది.

గంగన్న గారి శైలికి ఈ క్రింది పద్యాలు ఉదాహరింపవచ్చు - దిక్కులేని లేడిపిల్లను గురించి భరతుడు తన మనస్సులో అనుకుంటాడు.

"అక్కట ! తల్లిఁ బాసి హరిణార్భక మాప్తులు లేమిఁజేసి యే
దిక్కును లేకయున్న నిటఁ దెచ్చితి నాయెడ నీ మృగార్భకం
బెక్కుడు ప్రేమఁజేసి చరియింపుచు నున్నది నాదు సన్నిధిన్,
మక్కువ చేసి దీనిఁ గడు మన్ననలం దగఁ బ్రోతు నెంతయున్." **5-1-103**

మరుజన్మలో లేడిగా పుట్టిన భరతుడు ఇలా పరితపిస్తాడు-

రాజులు ప్రస్తుతింప సురరాజసమానుఁడనై తనూజులన్
రాజులఁజేసి తాపసుల రాజఋషీంద్రుఁ డటంచుఁ బల్కగాఁ
దేజము నొంది యీ హరిణ దేహము నందలిఁ బ్రీతిఁ జేసి నా
యోజ చెడంగ నేఁ జెడితి యోగిజనంబులలోన బేలనై. **5-1-117**

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

పోతన భాగవతము

(సరళ గద్యానువాద సహితము)

అయిదవ స్కంధము

మొదటి ఆశ్వాసము

శ్రీ కర కరుణా సాగర!, ప్రాకటలక్ష్మీకళత్ర భవ్య చరిత్రా !
లోకాతీతగుణాశ్రయ!, గోకులవిస్తార ! నందగోపకుమారా ! 1

* సంపదలను ప్రసాదించేవాడవూ, దయకు సముద్రంవంటి వాడవూ, లక్ష్మీదేవిని గృహలక్ష్మిగా కలవాడవూ, పవిత్రమయిన చరిత్రం కలవాడవూ, లోకాతీతమయిన గుణాలకు ఆశ్రయం అయినవాడవూ, ఆల మందలను విస్తరింపజేసిన వాడవూ, నందగోవుని కుమారుడవూ అయిన కృష్ణా! అవధరించు.

వ. సకల పురాణార్థజ్ఞాన విఖ్యాతుండగు సూతుండు శౌనకాది మహామునుల కిట్లనియె. 2

అన్ని పురాణాల్లోని పరమార్థ జ్ఞానాన్ని విశదం చేయడంలో విఖ్యాతుడయిన సూతుడు శౌనకాది మహామునులతో ఈవిధంగా చెప్పాడు.

-: ప్రియవ్రతుని చరిత్రము :-

క. భూ నాథుఁ డుత్తరాత్మజుఁ, డైన పరీక్షిన్నరేంద్రుఁ డభిమన్యు సుతుం
డానందమంది ఘన సు, జ్ఞానుండగు శుకుని గాంచి సరసతఁ బలికెన్. 3

మునులారా ! ఉత్తరాభిమన్యుల కుమారుడయిన పరీక్షిన్న రేంద్రుడు మహాజ్ఞాని అయిన శుకుణ్ణి చూచి సంతోషంతో సరసంగా ఇలా ప్రశ్నించాడు.

వ. మునీంద్రా ! పరమభాగవతుండు నాత్మారాముండునైన ప్రియవ్రతుండు గృహంబున నుండి యెట్లు రమించెఁ? గర్మ బంధంబు లయిన పరాభవంబులు గల గృహంబులయందు ముక్త సంబంధులైన పురుషులకు సంతోషంబు గా నేర; దుత్తమ శ్లోకుండైన పుండరీకాక్షుని పాదచ్ఛాయం జేసి నిర్వృత చిత్తులైన మహాత్ములు గుటుంబంబునందు నిస్పృహత సేయుదురు; గాన ప్రియవ్రతునికి సంసారంబునందుఁ దగులంబు గలుగు టెట్లు? దారాగారసుతాదులందుఁ దగులంబు గలుగ వానికి నెట్లు సిద్ధి గలుగు? శ్రీహరియం దస్ఖలితమతి యెట్లు గలుగు? నీ సంశయంబుఁ దేట పఱపు మని పరీక్షిన్నరేంద్రుఁ డడిగిన శుక యోగీంద్రుం డిట్లనియె. 4

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* మునీంద్రా! ప్రియవ్రతుడు పరమభాగవతుడు, ఆత్మారాముడు కదా! అటువంటివాడు ఇంట్లోనే ఉంటూ సుఖభోగాదులను ఎలా అనుభవించాడు? గృహస్థధర్మం పాటించేవారికి కర్మబంధాలూ, వాటివల్ల కలిగే అవమానాదులూ తప్పవుకదా! బంధాలు తెంచుకున్న వారు సంతోషంగా ఎలా ఉంటారు? ఉత్తములు నిరంతరం కీర్తించే ఆ విష్ణుభగవానుని అడుగుజాడల్లో పయనిస్తూ చిత్తశాంతిని పొందినవారు కుటుంబ జీవితం పట్ల అనాసక్తులుగా ఉంటారు. ఇల్లూ, ఇల్లాలూ, పిల్లలంటే మమకారం పెంచుకున్న వాడికి మోక్షసిద్ధి ఎలా కలుగుతుంది? శ్రీహరిమీద గురి ఎలా కుదురుతుంది? ఈ సందేహాన్ని తీర్చు స్వామీ! అని పరీక్షిత్తు అడిగినంత శుకయోగి ఈ విధంగా వివరించాడు.

క. హరిచరణాంబుజ మకరం, ద రసావేశిత మనః ప్రధానుండగు స
త్పురుషుఁ డొకవేళ విఘ్నముఁ, బొరసినఁ దన పూర్వ మార్గమును విడువఁ డిలన్. 5

* రాజా! విను. విష్ణుమూర్తి పాదపద్మాలలోని మకరంద రసపానంలో లీనమై పరవశించిన మనసు కలిగిన మంచి మనుష్యుడు, ఒకవేళ ఆటంకాలు అడ్డుతగిలినా పూర్వ మార్గాన్ని సుతరామూ వదిలి పెట్టడు.

క. ధరణీవల్లభ! విను మా, నరవరుఁడు ప్రియవ్రతుండు నారదముని స
చ్చరణోపసేవఁ జెందుచు, నరుదుగ నధ్యాత్మ సత్త్ర యాగంబందున్. 6

* ఓ రాజా! విను, ప్రియవ్రతుడు ఒక రాజు. అతడు నారద మహర్షి పాదసేవ చేసుకుంటున్నవాడు. అత డొకసారి అధ్యాత్మ సత్త్రయాగం చేపట్టాడు.

సీ. దీక్షితుండై ధరిత్రీపాలనముఁ దండ్రి పనిచిన సుజ్ఞాన భంగ మనుచు
నంగీకరింపమి నంతయుఁ దెలిసి పద్మాసనుఁ డతనికి నతుల రాజ్య
మందుల మిక్కిలి యాసక్తిఁ బుట్టింతు ననుచును దన చిత్తమందుఁ దలఁచి
తారకాద్యనుసృత తారాధిపుని మాడ్కి శ్రుతులతోఁ గూడి యచ్యుత విభూతి

తే. హంసవాహనుఁ డగుచు నింద్రాదు లెల్లఁ, గదిసి సేవింప బ్రహ్మలోకమున నుండి
సన్మునీంద్రులు దన్నుఁ బ్రశంససేయ, నల్ల నల్లన యుడువీథి నరుగు దెంచె. 7

* రాజ్యపాలన చేపట్టవలసిందిగా తండ్రి ఆజ్ఞాపించినా, అటువంటి లౌకిక వ్యవహారాలు తన జ్ఞానానికి ఆటంకాలని ప్రియవ్రతుడు భావించుకొని రాజ్యపాలనం అంగీకరించలేదు. ఇవన్నీ తెలుసుకున్న బ్రహ్మదేవుడు ప్రియవ్రతునికి రాజ్యపాలనం పట్ల ఆసక్తి కలిగించడానికి సంకల్పించాడు. ఇంద్రాదులు తన్ను సేవిస్తుండగా, సన్మునీంద్రులు సన్నుతించుతుండగా చుక్కలతో కూడిన సుధాకరునిలాగా వేదాలతో కూడి వెలిగిపోతూ బ్రహ్మదేవుడు హంసవాహన మెక్కినవాడై సత్యలోకం నుండి మెల్ల మెల్లగా తారాపథంలో బయలుదేరాడు.

వ. మఱియు నయ్యె మార్గంబులయందు సిద్ధ సాధ్య గంధర్వ చారణ గరుడ కింపురుష లిరు దెసల స్తోత్రంబులు సేయుచుండ గంధమాదనద్రోణులం బ్రకాశంబు నొందించుచుఁ జనుదెంచిన

This PDF document was edited with Icecream PDF Edit
Upgrade to PRO to remove watermark.

పద్మాసనునకు నారదుండు స్వాయంభువ ప్రియవ్రతులతోఁ గూడి ముకుళిత కరకమలుండై యెదురు చనుదెంచి సంస్తుతి స్తబకంబులం బూజించిరి; విరించి సంతసించి ప్రియవ్రతునిం జూచి నవ్వుచు నిట్లనియె. 8

* చతుర్ముఖుడు మానవలోకం వైపు వస్తున్నప్పుడు ఆయా మార్గాలలో అటూ ఇటూ నిలుచుండి సిద్ధులూ, సాధ్యులూ, గంధర్వులూ, చారణులూ, గరుడులూ, కింపురుషులూ స్తుతించడం మొదలుపెట్టారు. గంధ మాదన పర్వతం చరియలు కాంతు లీనేటట్టు బ్రహ్మదేవుడు వస్తుండగా నారదుడు స్వాయంభువ ప్రియవ్రతులతో పాటు చేతులు జోడిస్తూ ఎదురేగాడు. వారు ముగ్గురూ స్తుతులనే పూలగుత్తులతో చతుర్ముఖుణ్ణి పూజించారు. విరించి సంతోషించి ప్రియవ్రతుణ్ణి వీక్షించి నవ్వుతూ ఇలా అన్నాడు.

క. హరి నా ముఖమున నీకును, గర మెఱిఁగింపంగఁ బనిచెఁ గావున నిదె సు
స్థిర మతి విను మంతయు శ్రీ, హరి వాక్యముగా నెఱింగి యవనీ నాథా! 9

* "ఓ రాజా! విష్ణుమూర్తి నా నోటితో నీకు చెప్పమన్న విషయాన్ని చెబుతున్నాను. అందుచేత నా మాటలు శ్రీహరి పలుకులుగానే భావించి నిశ్చలమైన మనస్సుతో ఆలకించు.

ఆ. కోరి వేడ్క నీవు నారదుండును నేను, నందఱమును నీశ్వరాజ్ఞఁ బూని
యుడుగ కెపుడు సేయనున్న వారము గాన, నతని యాజ్ఞఁదప్ప నలవి గాదు. 10

* నీవుగానీ, నారదుడు గానీ, నేనుగానీ అందరం ఆ నారాయణుని ఆజ్ఞానుసారం నడిచేవాళ్లమే. అందువల్ల ఆయన ఆజ్ఞ కాదని స్వతంత్రంగా ప్రవర్తించడం మనకు సాధ్యం కాని పని.

వ. మఱియు శ్రీహరి యాజ్ఞను జీవుండు తపోవిద్యలను యోగవీర్యజ్ఞానార్థ ధర్మంబులను దనచేత నొరులచేతం దప్పింప సమర్థుండు గాఁడుత్పత్తి స్థితి నాశంబులకు శోకమోహభయ సుఖదుఃఖంబులకు నీశ్వరాధీనుండె కాని జీవుండు స్వతంత్రుండు గాఁడు; శ్రీహరి వాగ్రూపంబు లయిన శ్రుతులందు గుణత్రయంబను రజ్జువున బంధింపంబడిన యస్మదాదులము ముకుఁద్రాటిచేఁ బశువు మనుష్యులకు వశంబయిన చందంబున నీశ్వరాజ్ఞం బ్రవర్తించుచుందుము; నరుండు సుఖదుఃఖానుభవంబులకు నీశ్వరాధీనుండు; నేత్రంబులు గలవానిచేతఁ దివియంబడిన యంధుండునుం బోలె నీశ్వరుం డిచ్చిన సుఖదుఃఖంబు లనుభవించుచున్న వారము; స్వప్నంబునం గన్న పదార్థంబు మేల్కొంచి మిథ్యగాఁ దలంచిన చందంబున మోక్షార్థియైన సుజ్ఞానవంతుండు ప్రారబ్ధ సుఖ దుఃఖంబు లనుభవించుచు దేహాంతరారంభ కర్మంబులం బాయనొల్లఁడు; వనవాసి యైనను జితేంద్రియుండు గాకుండెనేనిఁ గామాది సహితుం డగుటంజేసి సంసారబంధంబులు గలుగు; గృహస్థాశ్రమంబందును జితేంద్రి యుండై యాత్మ జ్ఞానంబుగల పురుషునకు మోక్షంబు సిద్ధించు, శత్రువులఁ గెలువ నిచ్ఛయించిన పురుషుండు దుర్గం బాశ్రయించి శత్రువుల జయించిన మాడ్కిని మోక్షార్థియగు నీవును గృహాశ్రయుండ వగుచు శ్రీ నారాయణ చరణారవిందంబు లను దుర్గం బాశ్రయించి యరిషడ్వర్గంబు జయించి ముక్త సంగుండవై యీశ్వర కల్పితంబులగు భోగంబుల ననుభవించి ముక్తిం జెందు

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

మనినఁ బ్రియవ్రతుండు త్రిభువన గురుండయిన చతురానను వాక్యంబులవనత మస్తకుండై బహుమాన పూర్వకంబుగ నంగీకరించె నంత. 11

* శ్రీహరి ఆజ్ఞానుసారం జీవుడు తపస్సు చేయడం, విద్యలు నేర్చుకోవడం, యోగాన్ని అభ్యసించడం, శౌర్యాన్ని ప్రదర్శించడం, జ్ఞానాన్ని ఆర్జించడం, ఆర్థిక వసతులను సమకూర్చుకోవడం, ధర్మం పాటించడం వంటి కర్మలు చేస్తాడు. ఈ కర్మాదులకు కర్త దేవుడు కాని జీవుడు కాడు. అలాంటప్పుడు వీటి నుండి ఎవ డయినా తప్పుకోవడంగానీ మరొకరిని తప్పించడంగానీ శక్యం కాని పని. పుట్టడానికిగానీ, చావడానికి గానీ, భయానికి గాని, సుఖానికి గానీ, దుఃఖానికి గానీ, ఈశ్వరుడు కర్తగాని జీవుడు కానే కాడు.

శ్రీహరి వాక్కులే వేదాలు. సత్త్వరజస్తమో గుణాలనే ముప్పేటల త్రాటితో కట్టబడిన వాళ్లం మన మందరం. ముకుతాడు వేసిన పశువులు యజమాని చెప్పుచేతలలో ఎలా ఉంటాయో అలాగే మన మందరమూ ఈశ్వరాజ్ఞకు లోబడి ఉంటాము. మనిషి సుఖ దుఃఖాలకు ఈశ్వరుడే కర్త. కళ్ళున్న వాడు గుడ్డివాణ్ణి ఎలా నడిపిస్తాడో అలాగే ఈశ్వరుడు మనలను నడిపిస్తాడు. ఆయనకు లోబడి, ఆయన ప్రసాదించిన సుఖదుఃఖాలను అనుభవిస్తున్నాము. కలలో చూచిన పదార్థాలను నిద్ర మేల్కొన్న తర్వాత అంతా అబద్ధమని అనుకున్నట్టు ముక్తి కోసం ప్రయత్నించే జ్ఞాని తాను పొందవలసిన సుఖదుఃఖాలను అనుభవిస్తూ ఇక రాబోయే కర్మఫలాలకు దూరంగా ఉంటాడు. అడవికి పోయిన ఇంద్రియ వ్యాపారాలను జయించలేక కామాదులకు లోనయిన వాడికి సంసార బంధాలే మిగులుతాయి. గృహస్థాశ్రమంలో ఉన్నా ఇంద్రియాలను జయించి ఆత్మజ్ఞానం కలిగిన పురుషునికి మోక్షం తప్పక సిద్ధిస్తుంది.

విరోధులను గెలవడానికి సిద్ధమయిన మేటి కోటలోనే ఉండి శత్రువులను జయించినట్టుగా మోక్షం కోరే పురుషుడు గృహస్థాశ్రమంలో ఉంటూ శ్రీమన్నారాయణుని చరణారవిందా లనే కోటను ఆశ్రయించి కామక్రోధాదు లనే అరిషడ్వర్గాన్ని జయిస్తాడు. అలాగే నీవు కూడా ఈశ్వర కల్పితాలయిన భోగాదులను అనుభవిస్తూ ముక్త సంగుడవై ముక్తి దక్కించుకోవయ్యా'' అన్నాడు. అపుడు ప్రియవ్రతుడు ముల్లోకాలకూ గురు వయిన బ్రహ్మదేవుని వాక్యాలను తలవంచి గౌరవపూర్వకంగా అంగీకరించాడు.

ఆ. సరసిజాసనుండు స్వాయంభువుని చేత, నధికమైన పూజలంది నార
దుండు నా ప్రియవ్రతుండును జూడంగఁ, జనియెఁ దనదు పూర్వ సదనమునకు. 12

* చతుర్ముఖుడు స్వాయంభువ మనువు శ్రద్ధాభక్తులతో చేసి పూజలందుకున్నాడు. అనంతరం ప్రియవ్రతుడూ నారదుడూ చూస్తుండగా బ్రహ్మదేవుడు తన లోకానికి బయలుదేరాడు.

ఆ. సత్యసంధుఁడైన స్వాయంభువుం డను, మనువు బ్రహ్మచేత మన్ననఁ దగ
నంది యంత నారదానుమతంబునఁ, దనదు సుతుని రాజ్యమునను నిలిపె. 13

* బ్రహ్మ సంకల్పంతో నారదుని అనుమతితో సత్యసంధుడైన స్వాయంభువ మనువు తన కుమారుడైన ప్రియవ్రతునికి రాజ్యభారాన్ని అప్పగించాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. ఇట్లు స్వాయంభువ మనువు భూచక్ర పరిపాలనంబునకుఁ బ్రియవ్రతునిఁ బట్టంబు గట్టి విషమంబులగు విషయంబుల వలన విముక్తుండై వనంబునకుం జనియె; నంత. 14

* స్వాయంభువ మనువు భూలోక పరిపాలనకోసం ప్రియవ్రతునికి పట్టాభిషేకం చేసి జంజాటాల నుండి బయటపడి తాను అరణ్యాలకు వెళ్లిపోయాడు.

మ. ధరణీవల్లభుఁ డా ప్రియవ్రతుఁడు మోదం బందుచున్ లీల నీ
శ్వర వాక్యంబునఁ గర్మతంత్ర పరుఁడై సంగంబులం బాపు శ్రీ
హరిపాదాంబుజ చింతనం దగిలి నిత్యానందముం బొంది దు
ర్భర రాగాదులఁ బాఱఁదోలి ప్రజలం బాలించె నత్యున్నతిన్. 15

* ధరణీవల్లభుడైన ప్రియవ్రతుడు భగవంతుని ఆదేశంతో కర్మ తంత్రపరుడయినా, శ్రీహరి పాదపద్మాలను స్మరిస్తూ, రాగద్వేషాదులను వదలిపెట్టి అనుదినమూ అనిర్వచనీయ మయిన ఆనందం అనుభవిస్తూ ప్రజలను చాల చక్కగా పరిపాలించాడు.

వ. ఇట్లు ప్రియవ్రతుండు రాజ్యంబు సేయుచు విశ్వకర్మ ప్రజాపతి పుత్రిక యగు బర్హిష్మతి యనుదానిం బత్నిగాఁ బడసి, యా సతివలన శీల వృత్త గుణ రూప వీర్యౌదార్యంబులం దనకు సమానులైన యాగ్నీ ధ్రేధ్మజిహ్వ, యజ్ఞబాహు, మహావీర, హిరణ్యరేతో, ఘృతపృష్ఠ, సవన, మేధాతిథి, వీతిహోత్ర, కవులను నామంబులు గల పుత్రదశకంబును, నూర్జస్వతి యను నొక్క కన్యకను గాంచె నందుఁ గవి మహావీర సవనులు బాలకులయ్యు నూర్ధ్వ రేతస్కులై బ్రహ్మవిద్యా నిష్ణాతులై యుపశమనశీలు రగుచుం బారమహంస్య యోగం బాశ్రయించి, సర్వ జీవనికాయావాసుండును, భవభీతజన శరణ్యుండును, సర్వాంతర్యామియు భగవంతుండునగు వాసుదేవుని చరణారవిందావిరత స్మరణానుగత పరమభక్తి యోగానుభావంబున విశోధితాంతః కరణు లగుచు నీశ్వరు తాదాత్మ్యంబుఁ బొంది రంత. 16

* ప్రియవ్రతుడు రాజ్యాన్ని పరిపాలిస్తూ విశ్వకర్మ ప్రజాపతి కుమార్తె "బర్హిష్మతి" అనే యువతిని పెళ్లాడినాడు. ఆమెవల్ల గుణశీల రూప పరాక్రమములలో తనతో సమానులైన పదిమంది కొడుకులనూ, ఒక కుమార్తెనూ కన్నాడు. వారు ఆగ్నీధ్రుడు, ఇధ్మజిహ్వుడు, యజ్ఞ బాహువు, మహావీరుడు, హిరణ్యరేతసుడు, ఘృతపృష్ఠుడు, సవనుడు, మేధాతిథి, వీతిహోత్రుడు, కవి అనేవారు. కుమార్తె పేరు ఊర్జస్వతి, వారిలో కవి, మహావీరుడు, సవనుడు అనేవారు ముగ్గురూ చిన్న వారయినా బ్రహ్మచర్యం అవలంబించి బ్రహ్మవిద్యా నిష్ణాతు లయినారు. వారు శాంతమే తమ స్వభావంగా మలచుకొని "పరమహంస యోగము" నవలంబించి సన్న్యాసాశ్రమం స్వీకరించారు. వారు సమస్త జీవులకూ ఆవాసమయినవాడూ, సంసారభయభ్రాంతులకు శరణ్యమైనవాడూ, సర్వాంతర్యామీ, భగవంతుడూ అయిన వాసుదేవుని పద్మాలవంటి పాదాలను సర్వదా సంస్మరిస్తూ అందువల్ల ప్రాప్తించిన భక్తియోగ ప్రభావంతో మనస్సు మరింత పరిశుద్ధం కాగా ఈశ్వర తాదాత్మ్యం పొందారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

సీ. వసుధేశ! యా ప్రియవ్రతుఁ డొందు కాంతయం దధికుల మన్వంతరాధిపతుల
మఱియు నుత్తముఁడు తామసుఁడు రైవతుఁ డను సుతులను బుట్టించె సుమహితులను;
మున్ను జన్మించిన ముప్పురు పుత్త్రులు నవ్యయ పదవికి నరుగుటయును
నంతఁ బ్రియవ్రతుఁ డఖిల శాత్రవకోటిఁ దన బాహుబలముచేతను జయించి.

తే. యతఁడు బర్హిష్మతీ కాంతయందుఁ బ్రీతి, గలిగి యౌవన లీలా వికాస హాస
హేలనాదులఁ జిత్తంబు గీలుకొల్పి, గత వివేకుండువోలె భోగములఁ బొందె. 17

* అనంతరం ప్రియవ్రతుడు మరొక్క భార్యవల్ల ముగ్గురు కుమారులను కన్నాడు. వారే ఉత్తముడు, తామసుడు, రైవతుడు అనేవారు. వారందరూ చాలా గొప్పవారు. వారు మనువులై మన్వంతరాలకు అధిపతులయ్యారు. ముందు పుట్టిన కవి, మహావీర, సవనులు అక్షయమైన మోక్షపదాన్ని అందుకున్నారు. అనంతరం ప్రియవ్రతుడు తన బాహుబలంతో సమస్త శత్రుసమూహాన్నీ జయించాడు. బర్హిష్మతిమీద అతిశయించిన అనురాగంతో యౌవనవికాసాలైన హాసలీలావిలాసాలలో మనస్సు లగ్నంచేసి వివేకం గోల్పోయిన వానిలాగా అఖండభోగాలు అనుభవించాడు.

వ. ఇట్లు ప్రియవ్రతుం డేకాదశార్బుద పరివత్సరంబులు రాజ్యంబుసేసి యొక్కనాఁడు మేరునగ ప్రదక్షిణంబు సేయు సూర్యునకు నపరభాగంబునం బ్రవర్తించు నంధకారంబు నివర్తింపంబూని భగవదుపాసనా జనితాతిపురుష ప్రభావుండై సవిత్రరథసదృక్ష వేగంబు గలిగి తేజోమయంబైన రథంబు నారోహణంబు సేసి రాత్రుల నెల్ల దినంబు లొనర్తునని సప్త వారంబులు ద్వితీయ తపనుండునుం బోలె నరదంబు వఱపుటయు నా రథనేమి మార్గంబులు సప్తసముద్రంబులును నా మధ్య భూసంధులు సప్త ద్వీపంబులు నయ్యె నందు. 18

* ఈ విధంగా ప్రియవ్రతుడు పదునొకండు అర్బుద సంవత్సరాలు రాజ్యం పరిపాలించాడు. ఒకనాడు మేరు పర్వతానికి ప్రదక్షిణం చేస్తున్న సూర్యునికి ఆవలి భాగంలో కనిపించే చీకటిని రూపు మాపాలని అనుకున్నాడు. సూర్యుని రథంతో సమానమై తేజోమయమయిన రథం ఎక్కాడు. అతనికి ఆ శక్తి భగవంతుణ్ణి నిరంతరం ధ్యానించడం వల్లనే కలిగింది. రాత్రులను పగళ్లుగా మారుస్తానని ప్రియవ్రతుడు రథారూఢుడై రెండవ సూర్యునిలాగా వెలిగిపోతూ ఏడుమార్లు సూర్యుని చుట్టూ ప్రదక్షిణం చేశాడు. అప్పుడు బ్రహ్మదేవుడు వచ్చి ఆయనను వారించాడు. ప్రియవ్రతుని రథచక్రాలు గాళ్ళ పడ్డదారులు సప్త సముద్రాలు అయ్యాయి. ఆ గాళ్ళకు నడుమ నున్న భూమి సప్తద్వీపా లయ్యాయి.

సీ. సరస జంబూప్లక్ష శాల్మలిద్వీప కుశ క్రౌంచ శాక పుష్కరము లనఁగ
నలరు నా ద్వీపంబులందు జంబూద్వీప మొనరంగ లక్షయోజనము లయ్యె;
నట యుత్తరోత్త రాయత సంఖ్యఁ దా ద్విగుణిత మయి యొండొంటి కతిశయిల్లు
క్షారేక్షురస సురాజ్యక్షీర దధ్యుదకంబులు గలుగు సాగరము లేడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తే. ద్వీప పరిమాణములు గల్గి విస్తరిల్లు, సంధి సంధిని బరిఖల చందమునను
గ్రమము దప్పక యొండొంటిఁ గలయకుండు, సకల జీవుల కెల్ల నాశ్చర్యముగను. 19

* జంబూద్వీపం, ప్లక్షద్వీపం, శాల్మలీద్వీపం, కుశద్వీపం, క్రౌంచద్వీపం, శాకద్వీపం, పుష్కరద్వీపం అనేవి సప్తద్వీపాలు. వాటిలో జంబూద్వీపం ఒక లక్ష యోజనాల విస్తీర్ణం కలిగి ఉంటుంది. ఈలాగే ఒక దాని కొకటి రెట్టింపు వైశాల్యం కలిగి వరుసగా ఏడు ద్వీపాలూ ఉన్నాయి. వాటి నడుమ ఉప్పు సముద్రం, చెరకు సముద్రం, మద్య సముద్రం, ఘృత సముద్రం, పాల సముద్రం, పెరుగు సముద్రం, మంచినీటి సముద్రం అనే ఏడు సముద్రాలున్నాయి. ఒక ద్వీపంతో ఇంకొక ద్వీపం కలిసిపోకుండా ఉండడానికి సముద్రాలు ఏర్పడ్డాయి. అవి ద్వీపాల చుట్టూ అగడ్తల లాగా ఉన్నాయి. ఈ ద్వీప సముద్ర నిర్మాణాలు సకల జీవులకూ ఆశ్చర్యం గొలిపే అద్భుత దృశ్యాలు.

వ. అట్టి ద్వీపంబుల యందుఁ బరిపాలనంబునకుం బ్రియవ్రతుం డాత్మభవులు నాత్మసమాన శీలురునైన యాగ్నీ ధ్రేధ్మజిహ్వ యజ్ఞబాహు హిరణ్యరేతో ఘృతపృష్ఠ మేధాతిథి వీతిహోత్రుల నొక్కొక్కని నొక్కొక ద్వీపంబునకుం బట్టంబు గట్టి యూర్జస్వతి యను కన్యకను భార్గవున కిచ్చిన నా భార్గవునకు నూర్జస్వతి యందు దేవయాని యను కన్యారత్నంబు జనించె; నట్టి బలపరాక్రమవంతుండైన ప్రియవ్రతుండు విరక్తుండై యొక్కనాఁడు నిజ గురువగు నారదుని చరణానుసేవానుపతిత రాజ్యాది ప్రపంచ సంసర్గంబుఁ దలంచి యిట్లనియె. 20

* ప్రియవ్రతుడు తనంతటి వారైన తన కుమారులను - ఆగ్నీధ్రుడు, ఇధ్మజిహ్వుడు, యజ్ఞబాహువు, హిరణ్యరేతసుడు, ఘృతపృష్ఠుడు, మేధాతిథి, వీతిహోత్రుడు అనేవారిని ఒక్కొక్క ద్వీపానికి ఒక్కొక్కరిని పట్టం కట్టించాడు. "ఊర్జస్వతి" అనే కన్యను భార్గవుని కిచ్చి పెళ్లి చేశాడు. ఆ దంపతులకు "దేవయాని" అనే కన్యారత్నం పుట్టింది. ఆ తరువాత మహా పరాక్రమవంతుడయిన ప్రియవ్రతుడు విరక్తు డయ్యాడు. ఒకనాడు నారదుని పాదసేవవల్ల ప్రాప్తించిన రాజ్యసంపదలనూ, సంసార బంధాలనూ తలచుకొని ఈలా విచారించాడు.

సీ. అక్కట! యే నింద్రియములచేఁ గట్టంగఁ బడియుండి యందులఁ బాయలేక
యజ్ఞాన విరచితం బగు సర్వవిషయములను నంధకూపంబులందు నడఁగి
తరుణుల కే వినోదమృగంబనై యుండి యవి యెల్ల నే నొల్ల ననుచు రోసి
హరికృపచే నప్పు డబ్బిన యాత్మ విద్యను గల్గి తనవెంట నరుగుదెంచు

తే. కొడుకులకు నెల్ల రాజ్యము గుదురుపఱిచి, తనదు పత్నుల దిగనాడి ధనము విడిచి
హరివిహారంబు చిత్తంబునందు నిలిపి, పరఁగ నల్లన నారదపదవి కరిగె. 21

* "అయ్యో! నేను పంచేంద్రియాలకు బందీనై ఆ బంధనాల నుండి తప్పించుకోలేక అజ్ఞానంతో నిండిన విషయసుఖాలనే చీకటినూతిలో పడిపోయాను. విలాసవతులగు సతులకు వినోదమృగంలా

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

అయినాను. ఇక ఇటువంటి సుఖాలకు నే నే మాత్రం ఇష్టపడను" అని నిశ్చయించుకున్నాడు. శ్రీహరి అనుగ్రహంవల్ల అబ్బిన ఆత్మవిద్యను అందుకున్నాడు. తన వెంట వచ్చిన కుమారులందరినీ రాజ్యంలో కుదురుగా పదిలపరిచాడు. భార్యలను పరిత్యజించాడు. ధనాన్ని వదులుకున్నాడు. చిత్తంలో శ్రీహరిని నిలుపుకున్నాడు. నారదుని అడుగుజాడలలో బయలుదేరాడు.

వ. ఇట్లు దన రథమార్గంబులు సప్తద్వీపసాగరంబులుగాఁ జేసి సూర్యునకుఁ బ్రతిసూర్యుండై సరిద్గిరివనాదులచే భూత నిర్వృతి కొఱకుఁ బ్రతిద్వీపంబునకు నవధులు గల్పించి ద్వీపవర్ష నిర్ణయంబులం బుట్టించి పాతాళ భూ స్వర్గాది సుఖంబులు నరకసమానంబులుగాఁ దలంచి విరక్తిం బొంది నిరంతర భగవద్ధ్యాన విమలీకృతాశయుం డగుచు హరిభక్తి ప్రియుండయిన ప్రియవ్రతు చరిత్రంబు లీశ్వరునకుఁ దక్క నన్యుల కెఱుంగఁ దరంబుగా; దతని మహిమంబులు నేఁడునుం గొనియాడుదురని శుకుండు మఱియు నిట్లనియె. 22

* ఈ విధంగా ప్రియవ్రతుడు తన రథమార్గాలతో ఏడు ద్వీపాలనూ, ఏడు సముద్రాలను ఏర్పరచాడు. సూర్యునికి ప్రతిసూర్యుడుగా ప్రకాశించాడు. నదులను, కొండలను, వనములను సరిహద్దులుగా నిర్ణయించి, జీవరాసులకు తృప్తి కలిగించాడు. ద్వీపాలలో దేశవిభాగం కల్పించాడు. భూలోక, స్వర్గలోక, నాగలోక సుఖాలను నరక సమానంగా భావించాడు. విరక్తి పొందాడు. నిరంతరం భగవంతుని ధ్యానించడంతో, నిర్మల మయిన ఆశయాలు కలిగిన వా డయ్యాడు. అలాంటి హరి భక్తి పరాయణు డయిన ప్రియవ్రతుని పవిత్ర చరిత్రలోని ఆధిక్యం తెలుసుకోవడం ఈశ్వరునికి తప్ప మరెవ్వరికీ శక్యం కాదు. ఆ ప్రియవ్రతుని మహిమలను జనులు నేటికీ కొనియాడుతున్నారు అని చెప్పి శుక మహర్షి ఇంకా అన్నాడు.

క. హరిసేవనాప్రియవ్రతుఁ, డరయఁగఁ గైవల్యపదవి నందుట యరుదే?
ధరఁ జండాలుం డైనను, హరి నామస్మరణఁ జెందు నవ్యయపదమున్. 23

* ప్రియవ్రతుడు హరిసేవా ప్రభావంవల్ల ముక్తి పదవిని అందుకొన్నాడంటే అందులో ఆశ్చర్యం ఏముంది? చండాలు డయినా సరే హరి చరణ స్మరణం వల్ల అక్షరమైన మోక్షపదవిని చేరుకోగలడు.

వ. అని పలికి శుకుండు మఱియు నిట్లనియె. 24

* అని చెప్పి శుకుడు మరలా ఈలా అన్నాడు.

మ. జనుకుం డిట్లు విరక్తుఁ డైనను దదాజ్ఞం జేసి యాగ్నీధ్రుఁ డే
పున ధర్మ ప్రతిపాలనుం డగుచు జంబూద్వీపము న్నేలుచుం
దన సత్పుత్రులమాడ్కి నెల్ల ప్రజలం దాత్పర్య చిత్తంబునన్
ఘనతం బ్రోచె ననేకకాల మిలఁ బ్రఖ్యాతంబుగా భూవరా! 25

* రాజా! ఆ తరువాత వృత్తాంతం విను. తండ్రి అయిన ప్రియవ్రతుడు విరక్తుడు కాగా అతని ఆజ్ఞప్రకారం అతని కుమారుడు ఆగ్నీధ్రుడు జంబూద్వీపాన్ని ధర్మమార్గంలో పరిపాలించాడు. అతడు ప్రజలందరినీ కన్న కొడుకుల లాగా లాలిస్తూ చాలా కాలం రాజ్యం చేశాడు. ప్రఖ్యాతి గడించాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. ఇట్లాగ్నీధ్రుండు రాజ్యంబు సేయుచు నొక్కనాఁడు పుత్రకాముండై మందరాద్రి సమీపంబున నఖిలోపచారంబుల నేకాగ్రచిత్తుండై యర్చించినం గమలసంభవుండు సంతసిల్లి తన సమ్ముఖంబున సంగీతంబు సేయు పూర్వచిత్తియను నప్సరోంగనం బంపుటయు, నా యప్సరోంగన చనుదెంచి రమణీయ వివిధ నిబిడ విటపి విటప సమాశ్లిష్ట సమీప సువర్ణ లతికారూఢస్థల విహంగమ మిథునోచ్చార్యమాణ షడ్జాది స్వరంబులచే బోధ్యమాన సలిల కుక్కుట కారండవ బక కలహంసాది విచిత్ర కూజిత సంకులంబు లయిన నిర్మలోదక కమలాకరంబులు గల తదాశ్రమోపవనంబు నందు విహరించుచు విలాస విభ్రమ గతి విశేషంబులం జలనంబు నొందు స్వర్ణ చరణాభరణస్వనం బన్నరదేవ కుమారుం డాలించి యోగసమాధింజేసి ముకుళిత నేత్రుండై యుండి యల్లన కనువిచ్చి చూచి తన సమీపంబున మధుకరాంగనయుంబోలెఁ బుష్పాఘ్రాణంబు సేయుచు దేవమానవుల మనోనయనంబుల కాహ్లాదంబు బుట్టించుచున్న గతి విహార వినయావలోకన సుస్వరావయవంబుల మన్మథ శరపరంపరల నొందించుచు ముఖకమల విగళితామృత సమానహాస భాషణామోద మదాంధంబు లయిన మధుకర మిథునంబుల వంచించి, శీఘ్ర గమనంబునం జలించు కుచకచమేఖలలు గల దేవిం గనుంగొని చిత్తచలనంబు నొంది మన్మథపరవశుండై జడుని చందంబున నిట్లనియె. 26

* ఈ విధంగా ఆగ్నీధ్రుడు జంబూద్వీపాన్ని పరిపాలిస్తూ ఒకనాడు సంతానంకోసం మందర పర్వత సమీపానికి వెళ్లి అక్కడ అచంచలమైన మనస్సుతో అఖిలోపచారాలతో బ్రహ్మదేవుణ్ణి ఆరాధించాడు. ఆగ్నీధ్రుని భక్తి ప్రపత్తులకు బ్రహ్మదేవుడు పరమానందభరితుడై సత్యలోకంలో సమక్షంలో సంగీతం ఆలపించే "పూర్వచిత్తి"అనే అప్సరసను ఆయన దగ్గరకు పంపాడు. ఆ అమరకాంత ఆగ్నీధ్రుడు ఉన్న ఆశ్రమ వాటికకు వచ్చింది.

అక్కడ రకరకాల రంగురంగుల పూలతీగెలు దట్టమైన చెట్లకొమ్మలను గట్టిగా పెనవేసుకున్నాయి. ఆ తీగలమీద ఊగే నెమళ్లు మొదలైన పక్షుల జంటలు షడ్జాది స్వరాలతో సందడి చేస్తున్నాయి. ఆ ధ్వనులకు మేల్కొన్న నీటికోళ్ళూ, బాతులూ, కొంగలూ కలకల ధ్వనులు చేస్తున్నాయి. అటువంటి విహంగాలతో నిర్మల జలాలతోనూ, నిండిన సరస్సులు కన్నులవిందు చేస్తున్నాయి.

ఆశ్రమవాటికను ఆనుకొని ఉన్న ఉపవనంలో ఆ అప్సరస విహరించడం మొదలు పెట్టింది. వంపుసొంపులతో ఒయ్యారంగా నడిచే ఆ సురసుందరి నడకలకు తగినట్టుగా కదులుతున్న ఆమె బంగారు అందియల రవళిని ఆగ్నీధ్రుడు ఆలకించాడు. యోగసమాధిలో కన్నులు మోడ్చి ఉన్న అతడు మెల్లగా కన్నులు విప్పి ఆ వన్నెలాడిని చూశాడు. ఆ సమయంలో ఆడు తుమ్మెద వలె "పూర్వచిత్తి" పూలసౌరభాన్ని ఆఘ్రాణిస్తున్నది. ఆమె అందచందాలు దేవతలకూ మానవులకూ కనులవిందులై మనస్సులను పరవశింప చేస్తున్నాయి. పూర్వచిత్తి ఒయ్యారపు నడకలూ, విభ్రమ విహారాలు, వాలుచూపులూ, కంఠమాధుర్యమూ, అంగసౌష్ఠవమూ మన్మథుని శరపరంపరలను కురిపించుతున్నాయి. ఆమె ముఖపద్మం నుండి మకరందం

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వంటి మందహాసం చిందుతున్నది. ఆమె పలుకులు పరిమళాలు విరజిమ్ముతున్నాయి. ఆ సుగంధాలకు ముసురుకొని మై మరచిన తుమ్మెద జంటలను తప్పించుకొని ఆ సురసుందరి చరచరా నడుస్తుంటే ఆ గమన వేగానికి ఆమె చనుగవ, జుట్టుముడి, మొలనూలు చలిస్తున్నాయి. అటువంటి పూర్వచిత్తిని చూచి ఆగ్నీధ్రుడు కామపరవశుడై చలించిన చిత్తంతో మూర్ఖునిలాగా ఆవిడతో ఈ విధంగా సంభాషణ మొదలు పెట్టాడు.

క. సతి! నీ వెవ్వతె వీ ప, ర్వతమున కేమేనిఁ గోరివచ్చిన వన దే
వతవో, శారదవో రతి, పతి పంచిన మాయవో, తపస్సారమవో! 27

* నెచ్చెలీ? ఎవరు నీవు? ఈ కొండ దగ్గరకు ఏ పనిమీద వచ్చావు? నీవు వనదేవతవా! సరస్వతీ దేవివా? లేకపోతే మన్మథుడు పంపిన మాయామూర్తివా? కాకపోతే ఫలించిన నా తపస్సంపదవా?

ఉ. అంగజుఁ డెక్కుడించిన శరాసనమున్ ధరియించి యంత నా
యంగజు వేఁట మానవమృగావళిఁ జూచుచు నున్న దానవో!
రంగగు నీ నిజాకృతి తెఱం గెఱుఁగంగ నిజంబు వల్కుమా
యంగన నిన్నుఁ గన్గొనిన యంత ననంగుఁడు సందడించెడున్. 28

* ఓ మగువా! మదనుడు ఎక్కుపెట్టి దించిన విల్లును చేతపట్టుకుని మన్మథుని వెంబడి ఈ అడవిలోని క్రొత్త మృగాలను (మానవ మృగాలను) వేటాడుతున్నావా? నీ అసలు స్వరూపం నాకు స్పష్టంగా తెలిసే లాగా చెప్పు. నిన్ను చూస్తుంటే మదనుడు నాలో కోలాహలం చేస్తున్నాడు.

క. పొలుపగుచున్న విలాసం, బుల నంగజు బాణములను బోలెడి నీచం
చల సత్కటాక్షవీక్షణ, ముల నెవ్వని నింతి చిత్తమునఁ గలఁచెదవే! 29

* ఓ కోమలాంగీ! నీ కులుకులతో, తళుకు బెళుకులతో మన్మథుని వాడితూపులవంటి కడగంటి చూపులతో ఎవరి మనసును చీకాకు పరుస్తున్నావు?

చ. చెదరఁగ వేదముల్ సదువు శిష్యులపైఁ దగఁ బుష్పవృష్టి స
మ్మదమున నంతలోఁ గురియు మాడ్కిని మన్మథసామగానముల్
సదివెడు శిష్యులో యనఁగ షట్పదపంక్తులు సేరి మ్రోయఁగాఁ
బదపడి మీఁద రాలు గచభారము నందుల జాఱు క్రొవ్విరుల్. 30

* మన్మథ సామగానాలు ఆలపించే శిష్యులేమో అన్నట్టు తుమ్మెదల గుంపులు నీకు వంత పాడుతున్నాయి. వేదాలు చదివే శిష్యులపయిన విరులవాన కురిసే విధంగా ఆ తుమ్మెదల మీద నీ వాలుజడ నుండి పూలు జలజల రాలుతున్నాయి.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. అందియల వెలయు రత్నము, లందంబుగ లలిత పదములన్ సుభగములై
యందంద మ్రోయుచును నా, డెందంబునఁ దగిలి సందడించెడిఁ దరుణీ! 31

* ఓ తరుణి! నీవు వడివడిగా అడుగులు పెడుతూ నడుస్తుంటే నీ కాలి అందియలు కంగుకంగున మ్రోగుతున్నాయి. దుందుభులవంటి ఆ అందెల సవ్వడులు నా మనస్సును తాకి ప్రతిధ్వనిస్తూ సందడి చేస్తున్నాయి.

క. పాయక కదంబ పుష్ప, చ్ఛాయం గల వస్త్రకాంతి సల్లెడుఁ గంటే
యా యెడ నితంబరోచులు, గాయుచు నెడతెగక తఱిమి కప్పెడుఁ దన్వీ! 32

* ఓ తన్వీ! కడిమి పువ్వుల కాంతులను పుణికి పుచ్చుకునే నీ చీర నిగనిగలు ఎడతెగకుండా బయటకు ప్రసరించే నీ కటి కాంతులను కప్పివేస్తున్నవి కదా!

క. నిరతము నీ తనుమధ్యముఁ, గర మరుదుగ నరసి చూడఁ గానంబడ, దీ
కరికుంభంబులఁ బోలెడి, గురుకుచముల నెట్లు నిలుపు కొంటి లతాంగీ! 33

* ఓ లతాంగీ! చూద్దామన్నా నీ నడుము కనబడదు? అలాంటప్పుడు ఏనుగు కుంభస్థలం లాంటి స్తనద్వయాన్ని ఏలా మోస్తున్నావు?

క. పొంకములగు కుచములపైఁ, గుంకుమ పంకంబుఁ బూసికొని వాసనలం
గొంకక వెదచల్లెడు నీ, బింకం బగు చన్నుదోయి పెంపో సొంపో. 34

* పువ్వుబోణీ! పొంకమయిన నీ స్తనాలమీద కుంకుమ సుగంధం పూసుకున్నావు. పరిమళాలు వెదచల్లే బింకమయిన నీ చందోయి పెంపునూ, సొంపునూ, వర్ణించడం నాకు చేతనవుతుందా?

శా. ఏ లోకంబున నుండి వచ్చితివి? నీ విచ్చోటికిన్ మున్ను నే
నే లోకంబునఁ జెప్పఁ జూప నెఱుఁగన్ నీ సుందరాకారమున్
నీ లాలిత్యము లీ వినోదములు నీ కిట్లొప్పునే? కామినీ?
భూలోకంబున కెట్టు వచ్చితివి నా పుణ్యం బగణ్యంబుగన్? 35

* కామినీ! ఏ లోకం నుండి ఇక్కడికి వచ్చావు? నీలాంటి అందగత్తెను గురించి ఎక్కడా చెప్పుకోవడం నేను వినలేదు. లోకంలో ఎవరూ నీలాంటి సుందరిని చూచినట్టూ చెప్పలేదు. అందమైన నీ ఆకారమూ, నీ లావణ్యమూ, నీ లీలావిలాసమూ, ఎంత గొప్పగా ఉన్నాయో! నేను చేసుకున్న అంతులేని పుణ్యం ఫలించినట్లు ఈ భూలోకానికి ఎలా దిగి వచ్చావు?

క. హాసావలోకనంబుల, భాసిల్లెడు నీ ముఖంబు పలుమఱు నిపు డే
యాసలు పుట్టింపఁగ నే, నాసగొనెద నిన్నుఁ జూచి యంబుజనేత్రా. 36

* కమల దళాలవంటి కన్నులు కలదానా! చిరునవ్వులతో వాల్చూపులతో శోభించే నీ సుందరవదనాన్ని చూస్తున్న కొద్దీ నాలో ఎన్నో కోరికలు చివురించుతున్నాయి. నీ కోసం నేను ఆశపడుతున్నాను.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఆ. కందులేని యిందుకళ మించి నెమ్మోము, కాంతి యుక్త మగుచుఁ గానుపించెఁ
గాన విష్ణుకలయుఁ గాఁబోలు నని నా మ, నంబునందుఁ దోఁచె నళిననేత్ర! 37

* నళిన నయనా! మచ్చలేని చంద్రకళ చందాన నీ ముద్దుల మొగం వెలుగులు వెదజల్లుతున్నది. ఆహా! అందుకనే కాబోలు, అది నిజంగా "విష్ణుకళ" అని మనస్సులో భావిస్తున్నాను.

మ. పటుతాటంక రథాంగ యుగ్మమునకుం బల్మాఱు భీతిల్లుచున్
నటనం బందెడు గండుమీనములతో నాసన్న నీలాలకో
త్కట భృంగావళితో ద్విజావళి లసత్కాంతిన్ విడంబించు మా
ఱట కాసారముఁ బోలి నెమ్మొగము దా రంజిల్లు నత్యున్నతిన్. 38

* ఓ ముద్దుగుమ్మా! నీ చెవుల దుద్దులు రెండూ చక్రవాకాలయితే, నీ కన్నులు వాటిని చూసి భయపడుతున్న చేపల్లాగ కదలుతుంటే నీ నల్లని ముంగురులు క్రమ్ముకొన్న తుమ్మెదల గుంపులయితే, ద్విజపంక్తులతో తేజరిల్లుతున్న నీ ముద్దుముఖం చక్కని సరోవరం లా ఉన్నదనడం చాల సముచితంగా ఉంటుంది.

చ. కరువలిఁ బాయువస్త్రమును గట్ట నెఱుంగవు, చూడ్కి దిక్కులం
బఱపుచుఁ జంచరీకముల భాతిఁ జెలంగెడు కంధరంబునం
బొరలెడు ముక్తకేశభరముం దుఱుమంగఁ దలంప, విప్పు డి
ట్లరుదుగ రత్నకందుక విహారము సల్పెదు సంభ్రమంబునన్. 39

* ఓ యువతీ! నవరత్నాల బంతితో ఆడుకొనే సంబరంలో నీవు కట్టుకున్న చీర గాలికి తొలగినా నీవు పట్టించుకోవడం లేదు. దిక్కులు పరికిస్తూ తుమ్మెదలవంటి శిరోజాలు ముడి విడిపోయి మెడపై పడుతున్నా నీవు సవరించుకోవడం లేదు. ఎంత మైమరపో!

వ. మఱియు నిట్లనుఁ దపోధనులగు వారల తపంబులను నీ రూపంబున నపహ్నవించిన దాన, వీ చక్కఁదనం బేమి తపంబున సంపాదించితివి? నా తోడం గూడి తపంబు సేయుము; సంసారంబు వృద్ధిఁ బొందం జేయుము; పద్మాసనుండు నాకుం బ్రత్యక్షంబై నిన్ను నిచ్చిన వాఁడు; గావున నిన్ను విడువంజాలను; నీ సఖీజనంబులు నా వాక్యంబులకు ననుకూలింతురు గాక! నీవు చను చోటికి నన్నుం దోడ్కొని చనుమని స్త్రీలకు ననుకూలంబుగాఁ బలుక నేర్చిన యాగ్నీధ్రుండు పెక్కు భంగులం బలికిన నా పూర్వచిత్తియు నతని యనునయ వాక్యంబులకు సమ్మతించి వీర శ్రేష్ఠుండగు నా రాజవర్యుని బుద్ధిరూపశీలౌదార్య విద్యావయశ్శ్రీలచేఁ బరాధీనచిత్త యగుచు జంబూద్వీపాధిపతి యగు నా రాజశ్రేష్ఠునితోడం గూడి శతసహస్ర సంవత్సరంబులు భూస్వర్గభోగంబు లనుభవించె; నంత నాగ్నీధ్రుం డా పూర్వచిత్తివలన నాభి కింపురుష హరివర్షేలావృత రమ్యక హిరణ్మయ కురు భద్రాశ్వ కేతుమాల సంజ్ఞలు గల కుమారులఁ బ్రతిసంవత్సరంబు నొక్కొక్కనిగఁ దొమ్మండ్రంగాంచె;

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నంత నా పూర్వచిత్తి యా యర్భకుల గృహంబున విడిచి యాగ్నీధ్రుం బాసి బ్రహ్మలోకంబునకుం జనిన నా యాగ్నీధ్రపుత్రులు మాతృసామర్థ్యంబునం జేసి స్వభావంబునన శరీరబలయుక్తు లగుచుఁ దండ్రిచేత ననుజ్ఞాతులై తమ నామంబులఁ బ్రసిద్ధంబు లయిన జంబూద్వీపాది వర్షంబులం బాలించుచుండి; రంత నాగ్నీధ్రుండు నా పూర్వచిత్తి వలనం గామోపభోగంబులం దృప్తి బొందక పూర్వచిత్తిం దలంచుచు వేదోక్తంబులగు కర్మంబులం జేసి తత్సలోకంబగు బ్రహ్మలోకంబునకుం జనియె; నిట్లు దండ్రి పరలోకంబునకుం జనిన నాభిప్రముఖులగు నాగ్నీధ్రకుమారులు దొమ్మండ్రును మేరుదేవియుఁ బ్రతిరూపయు, నుగ్రదంష్ట్రయు, లతయు, రమ్యయు, శ్యామయు, నారియు, భద్రయు, దేవవతియు నను నామంబులు గల మేరు పుత్రికలగు తొమ్మండ్రు కన్యకలను వివాహంబై రంత.40

* ఆగ్నీధ్రుడు ఆ అప్సరసతో ఇంకా ఇలా అన్నాడు. "తలోదరీ! తపస్సు చేస్తున్న తపోధనుల తపస్సునంతా నీవు నీ అందచందాలతో కప్పిపుచ్చుతున్నట్టుంది. ఈ చక్కదనమంతా ఏ తపస్సు వల్ల దక్కించుకున్నావు? నాతోపాటు నీవుకూడా తపస్సు సాగించు. నా సంసారాన్ని పెంచు. బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై నిన్ను నాకు ప్రసాదించాడు. అందుచేత నిన్ను వదలిపెట్టను. నీ చెలికత్తెలు నేను చెప్పే మాటలకు తప్పక అంగీకరిస్తారు. నీవు వెళ్లే చోటికి నన్ను కూడా పిలుచుకొనిపో!" అంటూ స్త్రీల మనస్తత్వానికి అనుగుణంగా పలుకనేర్చిన ఆగ్నీధ్రుడు పరిపరివిధాల తన భావాన్ని ప్రకటించాడు. పూర్వచిత్తి కూడా అతని అనునయ వాక్యాలకు సమ్మతించింది. వీరశ్రేష్ఠుడైన ఆ రాజేంద్రుని బుద్ధికీ, రూపానికీ, శీలానికీ, ఔదార్యానికీ, విద్యకూ, వయస్సుకూ, సంపదకూ లొంగిపోయింది. జంబూద్వీపాధిపతియైన ఆ ఆగ్నీధ్రునితో గూడి నూరువేల సంవత్సరాలు భూలోకంలో స్వర్గసౌఖ్యాలు అనుభవించింది.

ఆగ్నీధ్రుడు పూర్వచిత్తివల్ల వరుసగా నాభి, కింపురుషుడు, హరివర్షుడు, ఇలావృతుడు, రమ్యకుడు, హిరణ్మయుడు, కురువు, భద్రాశ్వుడు, కేతుమాలుడు అనే నామాలుగల తొమ్మండుగురు కొడుకులను కన్నాడు. ఆ తరువాత పూర్వచిత్తి పిల్లలను ఇంట్లో వదలిపెట్టి ఆగ్నీధ్రుణ్ణి విడిచి బ్రహ్మలోకానికి వెళ్లిపోయింది. ఆగ్నీధ్రుని కుమారులు తల్లి సామర్థ్యం వల్ల స్వభావసిద్ధంగానే గొప్ప బలిష్ఠులయ్యారు. తండ్రి అనుమతితో జంబూద్వీపాన్ని వర్షాలుగా విభజించుకొని పరిపాలించారు. వారు పరిపాలించిన ప్రదేశాలు వారివారి నామాలతో ప్రసిద్ధ మయినాయి.

పూర్వచిత్తితో ఆగ్నీధ్రుడు ఎంతోకాలం కామోపభోగాలు అనుభవించినా అతనికి తృప్తి కలగలేదు. ఆ తరువాత ఆగ్నీధ్రుడు భార్యను తలచుకొంటూ వేదోక్తకర్మలు ఆచరిస్తూ చివరకు భార్య ఉన్న లోకానికి చేరుకున్నాడు. ఈ విధంగా తండ్రి పరలోకగతుడు గాగా నాభి మొదలైన ఆగ్నీధ్రుని కుమారులు మేరు కుమార్తె లయిన మేరుదేవి, ప్రతిరూప, ఉగ్రదంష్ట్ర, లత, రమ్య, శ్యామ, నారి, భద్ర, దేవి అనువారిని వరుసగా వివాహమాడారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

-: భగవంతుండగు నారాయణుండు ఋషభావతార మెత్తుట :-

ఆ. నరవరేణ్యుఁడైన నాభి సంతానార్థ, మంగనయును దాను యజ్ఞ పురుషుఁ
డయిన వాసుదేవు నతులభక్తి శ్రద్ధ, లను జెలంగి పూజ లొనరఁజేసి. 41

* నరవరేణ్యుడైన నాభి భార్య మేరుదేవి. నాభి సంతానార్థం భార్యాసమేతంగా శ్రద్ధాభక్తులతో యజ్ఞపురుషుడయిన వాసుదేవుణ్ణి పూజించాడు.

వ. మఱియుం బ్రవర్గ్యసంజ్ఞికంబు లగు ధర్మంబులు శ్రద్ధా విశుద్ధ ద్రవ్యదేశకాల మంత్రర్త్విగ్దక్షిణా విధాన యోగంబులం బరమేశ్వరుని మెప్పించిన, నెవ్వరికిఁ బ్రసన్నుండు గాని పుండరీకాక్షుండు భక్తవత్సలుండై సురుచిరావయవంబులతో యజనశీలం బయిన యాతని హృదయంబునందుఁ బాయని రూపంబు గలిగి మనోనయనానంద కరావయవంబులు గల తన స్వరూపం బాతనికిఁ జూపం దలంచి. 42

* నాభి ప్రవర్గ్యమనే ధర్మక్రతువును శ్రద్ధతో, పరిశుద్ధమయిన ద్రవ్యాలతో, ఉచిత ప్రదేశంలో దేశకాలానుగుణంగా, విధివిహితంగా మంత్రవేత్తలయిన ఋత్విక్కులతో భూరిదక్షిణలతో ఆరంభించాడు. ప్రకాశవంతమయిన అవయవ సౌష్ఠవంతో నాభి హృదయంలో తాను సదా నెలకొని ఉన్నప్పటికినీ భక్తవత్సలు డయిన పుండరీకాక్షుడు ప్రత్యక్షరూపంలో కనులకు పండువుగా మనసుకు నిండుగా తన స్వరూపాన్ని అతనికి చూపా లనుకున్నాడు.

సీ. అంత నావిష్కృత కాంత చతుర్భుజంబులును బీతాంబరంబును వెలుంగ
శ్రీవత్సకౌస్తుభ శ్రీరమా చిహ్నంబు లురమందు రమ్యమై యిరవు పడఁగ
శంఖ చక్రగదాంబుజాత ఖడ్గాది దివ్యాయుధంబులు సేతులందు మెఱయ
నతులిత నవ రత్నహాట కాంకిత నూత్న ఘనకిరీటద్యుతుల్ గడలుకొనఁగఁ

తే. గర్ణ కుండల కటి సూత్ర కనకరత్న, హారకేయూర వర నూపురాది భూష
ణముల భూషితుఁడైన శ్రీనాయకుండు, దంపతుల కప్పు డెదురఁ బ్రత్యక్షమయ్యె. 43

* ప్రకాశమానములైన చతుర్భుజాలతో, పట్టుపీతాంబరంతో, రమణీయమయిన శ్రీవత్సం, కౌస్తుభమణి, శ్రీదేవి విరాజిల్లే వక్షఃస్థలంతో; శంఖం, చక్రం, గద, పద్మం, ఖడ్గం మొదలయిన దివ్యాయుధాలతో; సాటిలేని నవరత్నాల కాంతుల వెదజల్లే బంగారు కిరీటంతో; మకర కుండలాలూ, మొలనూలూ, మణులు చెక్కిన స్వర్ణహారాలూ; బాహుపురులూ, కాలి అందెలూ ప్రకాశింపగా లక్ష్మీరమణుడు ఆ దంపతుల ముందు ప్రత్యక్షమైనాడు.

తే. ఇట్లు ప్రత్యక్ష మగు పరమేశ్వరునకుఁ, బెన్నిధానంబుఁ గనుఁగొన్న పేద మాడ్కి
హర్షమున ఋత్విగాదికు లవనతాస్యు,లగుచు నభినుతి సేసి రిట్లనుచు నపుడు. 44

* ఈ విధంగా ప్రత్యక్షమయిన భగవంతుణ్ణి ఋత్విక్కులూ చూచారు. పెన్నిధిని దర్శించిన పేదలలాగ సంతోషంతో వారందరూ తలలు వంచి ఈ విధంగా స్తోత్రాలు చేశారు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. పరిపూర్ణుఁ డవై యుండియు, మఱవక మా పూజ లెల్ల మన్నింతువు; నీ
చరణార విందసేవయు, ధరఁ బెద్దలు వినిచినటులు దగఁ జేసెదమో. 45

* "స్వామీ! నీవు పరిపూర్ణుడవు. అయినా మమ్మల్ని మరచిపోకుండా మా పూజలను స్వీకరిస్తున్నావు. పెద్దలు మాకు చెప్పినట్టు నీ చరణారవిందములను సేవిస్తాము.

క. ఏ మిపుడు సేయు సంస్తుతి, నీ మహిమ నెఱింగి కాదు; నిరతముఁ బెద్దల్
దా మెది యుపదేశించిరొ, యా మతమునఁ బ్రస్తుతింతు మయ్య మహాత్మా! 46

* మహాత్మా! మేము నీ మహిమలు తెలిసి సంస్తుతి చేయడం లేదు. పెద్దలు మాకు ఏ విధంగా ఉపదేశించారో ఆ విధంగా ప్రస్తుతి చేస్తున్నాము.

వ. మఱియు నీవు సంసారాసక్త మతి గలిగిన వారికి వశ్యుండవుగా; వీశ్వరుండవును బ్రకృతి పురుష వ్యతిరిక్తుండవును బరమ పురుషుండవును నయిన నిన్నుఁ బొందని ప్రపంచాంతర్గతంబు లయిన నామరూపంబులు గల యస్మదాదులచేత నిరూపింప నశక్యం బగుఁ; సర్వజీవులం జెందిన దురిత సంఘంబుల నిరసించు స్వభావంబు గల నీ యుత్తమ గుణంబులయందు నేకదేశంబ గాని సర్వగుణ నిరూపణంబు సేయ శక్యంబు గా నేరదు; నీ భక్తులు మిక్కిలి భక్తింజేసి సంస్తుతించు గద్గదాక్షరంబులను సలిల శుద్ధ పల్లవ తులసీదళ దూర్వాంకురంబులను సంపాదించిన పూజచే సంతసిల్లెడి నీకు బహువిధ ద్రవ్య సంపాదనంబు గలిగి విభవ యుక్తంబు లయిన యశ్వమేధాదులును దృప్తికరంబులు గా నేరవు; స్వభావంబున సర్వకాలంబులందును సాక్షాత్కరించి యతిశయంబై వర్తించుచు నశేషపురుషార్థ స్వరూపంబు బరమానంద రూపంబు నైనవాఁడ వగుటం జేసి యజ్ఞాదుల యందు నీకుఁ దృప్తి లేకయున్న నస్మదాదుల కోరికల నాపాదించు కొఱకు యజ్ఞాదుల నొనరింతు మని మఱియు నిట్లనిరి. 47

* సంసారంలో మునిగి తేలేవారికి నీవు పట్టువడవు. నీవు ఈశ్వరుడవు. ప్రకృతికన్నా జీవునికన్నా భిన్నమయినవాడవు. పరమ పురుషుడవు. అయితే మేము పంచభూతాల సృష్టికి లోనయిన నామరూపాలు ధరించిన వాళ్లం. అటువంటి మాకు నీ తత్త్వాన్ని నిరూపించడం సాధ్యం కాదు. సకలజీవరాసుల పాపసమూహాలను తొలగించడం నీ స్వభావం. అటువంటి నీ ఉత్తమ గుణాలలో ఏదో ఒక అంశమే గాని సమస్త గుణాలను నిరూపించడం ఎవరికీ ఏ మాత్రం శక్యం కాదు. నీ భక్తులు భక్తితో డగ్గుత్తికతో సంస్తుతిస్తూ, నీ కర్పించే నిర్మల జలం, చిగురుటాకులు, తులసీ దళాలు, దూర్వాంకురాలు మొదలైన వాటితో నీవు సంతృప్తి పడతావు. అంతేకాని నానావిధ ద్రవ్యాలు సంతరించుకొని మహావైభవంతో చేసే అశ్వమేధాది యాగాలుకూడా నీకు సంతృప్తి కలిగించవు. స్వాభావికంగానే నీవు సర్వకాలాలలోనూ సాక్షాత్కరిస్తావు. నీవు సర్వాతిశాయివి. సమస్త పురుషార్థాలు నీవే. పరమానంద స్వరూపుడవైన నీకు యజ్ఞయాగాదుల వల్ల తృప్తిలేకున్నా మా కోరికలను తీర్చుకోవడం కోసం మేము యజ్ఞాలు చేస్తున్నాము.

క. బాలిశుల మగుచు మిక్కిలి, మే లెఱుఁగని మమ్ము నీదు మించిన దయచేఁ
బాలించి యిత్తు వెప్పుడుఁ, జాలఁగ నిహపరములందు సకల సుఖంబుల్. 48

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* దయానిధీ! మేము మూర్ఖులం. మా కేది మంచిదో ఏది కాదో మాకే తెలియదు. అయినా ఎంతో దయతో మమ్మల్ని కాపాడి ఇహపరాలకు తగిన సకల సుఖాలను నీవు మాకు ప్రసాదిస్తున్నావు.

ఆ. ఇపుడు మేము నీకు నిష్టంబు లగు పూజ, లాచరింపకున్న నైన నధిక
మయిన నీ కృపాకటాక్ష వీక్షణములఁ, జక్కఁ జూచి తగఁ బ్రసన్నుఁ డగుచు. 49

* ఇపుడు మేము నీకు సంతుష్టి కలిగేటట్లు ఇష్టమైన పూజలు చేయకపోయినా మా మీద కరుణాకటాక్ష వీక్షణాలను ప్రసరింపజేసి ప్రసన్నుడవైనావు.

క. వర మీయఁ దలఁచి మమ్ముం, గరుణించితి గాక! నిన్నుఁ గనుఁగొనుటకునై
యరసి నుతింపఁగ మాకుం, దర మగునే? వరద! నీరదశ్యామాంగా! 50

* కోరిన కోరికలను అనుగ్రహించేవాడా! నీలమేఘంలాంటి శరీర ఛాయ కలవాడా! వరమివ్వడంకోసం నీవు మా ముందు సాక్షాత్కరించావు. నిన్ను సందర్శించడానికి గానీ మరి సంస్తుతించడానికి గానీ మాకు సాధ్యమవుతుందా?

వ. మఱియు నిస్సంగులై నిశితజ్ఞానంబునం జేసి దోషరహితులై భగవత్స్వభావులు నాత్మారాములు నగు మునులకు స్తుతియింపఁ దగిన గుణంబులు గలవాఁడ వగుచుండియుఁ బ్రసన్నుండవు, స్ఖలన క్షుత పతన జృంభణాది దురవస్థలందును జ్వరమరణాది దుర్దశలందును వివశుల మగు మాకుఁ గల్మష నాశకరంబులయిన భవ ద్దివ్యనామంబులు మా వచనగోచరంబు లగుంగాక, మఱియు నీ రాజర్షి పుత్త్రకాముండై నీ తోడ సమానుండయిన కుమారునిం గోరి కామంబుల స్వర్గాపవర్గంబుల నీ నోపిన నినుం బూజించి ధనకాముం డైనవాఁడు ధనవంతునిం జేరి తుషమాత్రం బడిగిన చందంబున మోక్షనాథుండవైన నీవలన సంతానంబు గోరుచున్న వాఁడు; జయింపరాని నీ మాయచేత నెవ్వండు మోహంబు నొంది విషయాసక్తుండుగాక యుండు? నర్థకాములము మదాంధులము నగు మేము నిన్ను నాహ్వానంబు సేసిన యపరాధంబు సర్వాత్మకుండ వగుటంజేసి సామ్యంబుచే మన్నింపం దగుదువు; మమ్ము దయఁ జూడుమని ప్రణమిల్లిన దేవతాశ్రేష్ఠుండైన సర్వేశ్వరుండు వర్షాధిపతియగు నాభిచేతను, ఋత్విక్కుల చేతను వంద్యమానుండై దయాకలితుం డగుచు నిట్లనియె. 51

* మునులు కోరికలు లేనివారు సునిశ్చితమైన జ్ఞానం కలవారు. దోషరహితులు. భగవంతుని ప్రతిరూపాలు. ఆత్మారాములు. అలాంటి మునులకు స్తోత్రార్హుడ వయినప్పటికినీ అందరిపట్ల అనుగ్రహం చూపుతున్నావు. కాలు జారినప్పుడూ, కింద పడ్డప్పుడూ, తుమ్మినప్పుడూ, ఆవులించి నప్పుడూ, జ్వరంతో పీడింపబడుతున్నప్పుడూ, చావుకు చేరువ అయినప్పుడూ, మా మీద మాకే అధికారం తప్పినప్పుడూ మా పాపాలను పోగొట్టే నీ దివ్యనామాలు మా నోటివెంట వెడలునట్లు అనుగ్రహించు!

ఈ రాజర్షి అయిన నాభి నీకు సమానమైన సంతానం కావాలని నిన్ను పూజించాడు. కోరిన కోరికలనూ, స్వర్గాన్నీ మోక్షాన్ని సైతం ఇవ్వగల నిన్ను ఈలా అడగడం ధనం కోసం ధనవంతుని దగ్గరికి వెళ్లి ఊక అడిగినట్టుంది. మోక్ష ప్రదాత వయిన నిన్ను సంతానం కోసం ప్రార్థిస్తున్నాడు. మీ మాయ దాటరానిది.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

అలాంటి మాయకు లోబడి ఇంద్రియకాంక్షలకు లోనుకాని వా డెవడు? ప్రతి పనిని ప్రయోజనం దృష్టిలో పెట్టుకొని చేసేవాళ్లం మేము. గర్వాంధులము. అయినా నిన్ను ఆహ్వానించిన మా అపరాధాన్ని మన్నించు. "మమ్ము అనుగ్రహించు" అని నమస్కరించారు. అపుడు సర్వేశ్వరుడు జంబూద్వీపంలోని ఒక వర్షానికి అధిపతి అయిన నాభి, ఋత్విక్కులతో కలిసి చేసిన వందనాలు అందుకొంటూ దయతో ఈలా అన్నాడు.

క. మునులార! వేదవాక్యము, లను బ్రస్తుతి సేసి సర్వలక్షణముల నా
కెన యగు పుత్త్రుని నిమ్మని, వినఁ బలికితి రిపుడు మిగుల వేడుకతోడన్. 52

* మునులారా! నన్ను వేదమంత్రాలతో ప్రస్తుతి చేశారు. సకల శుభలక్షణాలు కలిగి, నాకు సాటి రాదగిన కొడుకును ప్రసాదించవలసిందిగా ఎంతో కుతూహలంతో మీరు నన్ను కోరారు.

క. నాకాది లోకములలో, నాకున్ సరివచ్చునట్టి నందను నెటు నా
లోకింప లేరు; గావున, నాకున్ సరి నేన కా మనమున నెఱుఁగుఁడీ! 53

* స్వర్గాది లోకాలలో నాకు సాటి రాదగ్గ కుమారుడు ఎక్కడా కనుపింపడు. నాకు సాటి నేనే. ఈ విషయం మీరు తెలుసుకోండి.

వ. అదియునుంగాక భూసురోత్తములు నా ముఖం బగుటంజేసి విప్రవాక్యంబు దప్పింపరాదు; మీరు నా యీడు కుమారు నడిగితిరి గావున నాభిపత్ని యగు మేరుదేవియందు నేన పుత్త్రుండనై జనియించెదనని పలికి పరమేశ్వరుం డాగ్నీధ్రీయపత్ని యగు మేరుదేవి సూచుచుండ నా యజ్ఞంబున నంతర్ధానంబు నొంది యా నాభి మీఁది దయంజేసి దిగంబరులును దపస్వులును జ్ఞానులును నూర్ధ్వరేతస్కులును నగు నైష్ఠికులకు యోగధర్మంబుల నెఱింగింపం దలంచి పుండరీకాక్షుండు నాభి పత్ని యగు మేరుదేవి గర్భాగారంబునం బ్రవేశించె నంత. 54

* అంతేగాక బ్రాహ్మణులు నాకు ముఖంలాంటి వారు, బ్రాహ్మణ వాక్యం దాటడానికి వీలుకానిది. నాకు సమానుడయిన కుమారుణ్ణి మీరు కోరారు. అందుచేత నాభిరాజేంద్రుని పత్ని అయిన మేరుదేవికి నేనే కొడుకునై పుడతాను" అని రాజదంపతులు చూస్తుండగా అంతర్ధాన మయ్యాడు. ఆ తర్వాత దిగంబరులూ, తాపసులూ, జ్ఞానులూ, ఊర్ధ్వరేతస్కులూ, అయిన నైష్ఠికులకు యోగధర్మాలు బోధించటం కోసం నాభి మీద దయతో నారాయణుడు మేరుదేవి గర్భంలో ప్రవేశించాడు.

ఆ. మేరుదేవియందు మేరుధీరుం డగు, హరి సమస్త లక్షణాన్వితుండు
శమదమాది గుణ విశారదుం డుదయించె, సకలజనుల కపుడు సంతసముగ. 55

* సమస్త శుభలక్షణాలు కలవాడూ, శమదమాది గుణ సంపన్నుడూ మేరుధీరుడైన శ్రీహరి మేరుదేవికి కుమారుడుగా అవతరించాడు. సమస్త జనులూ సంతోషించారు.

ఆ. ధవళ కాంతియుక్తిఁ దనరు దేహంబును, మహిత బలపరాక్రమంబు వీర్య
మును దలంచి చూచి జనకుండు పేరిడె, సుతుని ఋషభుఁ డనుచు సొంపుతోడ. 56

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* నరనాథుడైన నాభి, పుట్టిన శిశువు వెలుగు వెదజల్లుతూ ఉండడం గుర్తించాడు. శిశువు వైఖరినిబట్టి అతడు బలవంతుడనీ, పరాక్రమవంతుడనీ, శౌర్యం కలవాడనీ అర్థం చేసుకున్నాడు. అందువల్ల తన కుమారునికి 'ఋషభుడు' అని పేరు పెట్టాడు.

క. ధరణీసురులును మంత్రులుఁ, బరివారము హితులుఁ బ్రజలు బాంధవులును సు
స్థిరమతి నా బాలకునిం, గర మనురాగమున రాజుగాఁ జూచి రిలన్. 57

* బ్రాహ్మణులు, మంత్రులు, రాజపరివారం, హితులు, ప్రజలు, బంధువులు అనురాగాతిశయంతో ఆ ఋషభుని తమ రాజుగానే భావించారు.

క. పురుహూతుఁ డతని మహిమలు, సరగున విని చిత్తమునకు సహ్యము గామిం
బరికించి ఋషభుఁ దేలెడి, ధరణి ననావృష్టి మిగుల దట్టము సేసెన్. 58

* ఋషభుని మహిమలు విని ఇంద్రుడు లోలోపల కుళ్ళుకున్నాడు, అందుచేత ఋషభుడు పరిపాలించే రాజ్యంలో వానచినుకు పడకుండా చేశాడు.

ఆ. అది యెఱింగి ఋషభుఁ డంతట యోగ మా, యా బలంబుకతన నఖిల రాజ్య
మందుఁ గురియఁ జేసె నత్యంత సంపూర్ణ, వృష్టి దినదినంబు వృద్ధిఁ బొంద. 59

* ఇంద్రుని దౌష్ట్యాన్ని ఋషభుడు గుర్తించాడు. తన యోగ మాయాబలంతో దినదినాభివృద్ధిగా సర్వసమృద్ధిగా వర్షం కురిపించాడు.

వ. ఇట్లు ఋషభుండు పురందరుండు సేయు దౌష్ట్యంబునకు నవ్వి యజనాభం బను తన మండలంబు సుభిక్షంబుగాఁ జేసె, నాభియుం దన కోరిన చందంబునం బుత్త్రుండు జనియించి వర్ధిల్లుటకు సంతసిల్లి తనచేత నంగీకరింపబడు నరలోక ధర్మంబు గల పుండరీకాక్షుని మాయావిలసిత మతింజేసి బాలకు, నా తండ్రి యని మోహంబున నుపలాలించుచుఁ బ్రజానురాగంబున సర్వసమ్మతుం డయిన పుత్త్రుని సమయసేతు రక్షణంబునకుఁ బూజ్యం బైన రాజ్యంబునం దభిషిక్తుంజేసి భూసురులకుఁ బ్రధానవర్గంబునకు నప్పగించి మేరుదేవిం గూడి నరనారాయణ స్థానంబయిన బదరికాశ్రమంబునకుం జని, యచ్చట మహాయోగ సమాధిచే నర నారాయణాఖ్యుండుఁ బురుషోత్తముండు నగు వాసుదేవు నారాధించి క్షీణదేహుండై యా నాభి హరి తాదాత్మ్యంబు నొందె నంత. 60

* దేవేంద్రుని దుర్బుద్ధికి ఋషభుడు నవ్వుకున్నాడు. "అజనాభ" మనే పేరుతో వ్యవహరింపబడే తన భూమండలాన్ని సుభిక్షం చేశాడు. తాను కోరినట్టు కొడుకు పుట్టడం, పెరగడం చూచి నాభి చాల సంబరపడ్డాడు. పుండరీకాక్షుని మాయ కారణంగానూ భూలోక ధర్మాల కనుగుణంగానూ నాభి తన ప్రియనందనుణ్ణి "నాయనా! నా తండ్రీ!" అంటూ వ్యామోహంతో ముద్దాడాడు. ప్రజల అభిమానం చూరగొన్న వాడున్నూ, అన్ని వర్గాల వారికీ ఆమోద యోగ్యుడూ అయిన తన కుమారుడు రాజ్యపాలనకు తగినవాడని భావించి పట్టం కట్టాడు. బ్రాహ్మణులకూ, మంత్రి వర్గానికీ అతణ్ణి అప్పగించాడు. ఆ తరువాత భార్య మేరుదేవితో

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కూడి నరనారాయణులకు నిలయ మయిన బదరికాశ్రమం చేరుకున్నాడు. అక్కడ నరనారాయణ స్వరూపుడూ, పురుషోత్తముడూ అయిన వాసుదేవుని తదేక ధ్యానంతో ఆరాధించాడు. క్రమంగా శరీరం పట్టు తప్పుతుంటే చివరకు సతీసమేతుడైన నాభి శ్రీహరితో తాదాత్మ్యం పొందాడు.

చ. సరసత నే నృపాలకుని జన్మము నందును భూసురోత్తముల్
సరసిజనాభునిం దగఁ బ్రసన్నతఁ బెట్టిన నంత మెచ్చి యీ
శ్వరుఁడు దనంత గర్భమున వచ్చి తనూభవుఁడై జనించె, నా
నరపతి నాభికిన్ సరి యనం దగునే నరనాథ! యన్యులన్. 61

* ఏ రాజు యజ్ఞంలో బ్రాహ్మణోత్తములైన ఋత్విక్కులు విష్ణుమూర్తిని ప్రార్థించి ప్రసన్నం చేసుకున్నారో, ఏ రాజు భార్య గర్భంలో నుంచి ఈశ్వరుడు తనంత తాను కొడుకుగా పుట్టాడో అలాంటి మహారాజుకు నాభికి సాటికాగల రాజు లెవరూ భూమండలంలో లేరు.

వ. అంత 62

* ఆ తరువాత కథ విను

సీ. భూవరుఁ డగు ఋషభుఁడు దన రాజ్యంబుఁ గర్మభూమిగ నాత్మఁ గాంచి జనుల
కందఱకును బ్రియం బగునట్లు కర్మతంత్రంబెల్లఁ దెలుపంగఁ దలఁచి కర్మ
ములు సేయుటకు గురువుల యొద్ద వేదంబు సదివి వారల యనుజ్ఞను వహించి
శతమన్యుఁ డిచ్చిన సతి జయంతీ కన్యఁ బరిణయంబై యట్టి పడఁతి వలన

తే. భరతుఁ డాదిగ సుతుల నూర్వురను గాంచె, నట్టి భరతుని పేరను నవనితలము
పురవరాశ్రమ గిరితరుపూర్ణ మగుచు, నమరి భారత వర్ష నామమున మించె. 63

* రాజైన ఋషభుడు తన రాజ్యాన్ని కర్మభూమిగా భావించాడు.

జనుల కందరికీ ప్రియ మయ్యేటట్టు కర్మతంత్రం తెలియ జేయాలనుకున్నాడు. అందుచేత కర్మలు ఆచరించడానికి తానే స్వయంగా గురువులవద్ద వేదాలు చదివాడు, వారి ఆజ్ఞ శిరసావహించి దేవేంద్రుడు ఇచ్చిన "జయంతి" ని ఋషభుడు వివాహం చేసుకున్నాడు. ఆ జయంతి వల్ల భరతుడు మొదలయిన నూర్గురు కొడుకులను కన్నాడు. పట్టణాలతో, ఆశ్రమాలతో, కొండలతో, చెట్టుచేమలతో నిండిన భూమండలం భరతుని పేరుమీదుగా "భరతవర్ష" మనే ప్రశస్తి గడించింది.

వ. ఆ మహాభారతవర్షంబునందుఁ దమతమ పేరంబరఁగు భూములకుఁ గుశావర్తేలావర్త బ్రహ్మావర్తార్యావర్త మలయకేతు భద్రసేనేంద్రస్పృగ్విదర్భ కీకటులను తొమ్మండ్రు కుమారులను దక్కుంగల తొంబండ్రు పుత్త్రులకుఁ బ్రధానులంజేసె; నంతం గవి హర్యంతరిక్ష ప్రబుద్ధ పిప్పలాయ నావిర్హోత్ర ద్రమీళ చమస కరభాజను లను వారు దొమ్మండ్రును భాగవత ధర్మప్రకాశకులైరి; భగవ న్మహిమోపబృంహితంబు లగు వారల చరిత్రంబులు ముంద రెఱింగించెదఁ; దక్కిన యెనుబది యొక్క కుమారులు

This PDF document was edited with Icecream PDF Edit
Upgrade to PRO to remove watermark.

పిత్రాదేశకరులు నతివినీతులు మహాశ్రోత్రియులు యజ్ఞశీలురుఁ గర్మనిష్ఠులు నయిన బ్రాహ్మణోత్తము లైరి; ఋషభుండు స్వతంత్రుండై సంసారధర్మంబులం బొరయక కేవలానందానుభవుం డయిన యీశ్వరుండై యుండియు బ్రాకృతుండునుం బోలెఁ గాలానుగతంబులగు ధర్మంబుల నాచరించుచు ధర్మ ప్రవర్తకులకు సముండును నుపశాంతుండును మైత్రుండును గారుణికుండునునై ధర్మార్థయశః ప్రజానందామృతావరోధంబుచే గృహస్థాశ్రమంబులం బ్రజల నియమించుచుఁ గొంత కాలంబు నీతి మార్గంబు దప్పక ప్రజాపాలనంబు సేయుచు వేద రహస్యంబులగు సకల ధర్మంబులును స్వవిదితంబులైనను బ్రాహ్మణోపదేశ పూర్వకంబుగా ద్రవ్యదేశకాల వయశ్శ్రద్ధర్త్విగ్విధోద్దేశోపచితంబులుగా నొక్కొక్క క్రతువును శతవారంబు యథావిధిగఁ జేసి సుఖం బుండె నంత. 64

* భారతవర్షమనే పేరుతో ప్రసిద్ధి పొందిన భూమండలంలోని ఆయా భాగాలకు భరతుడు తన తొంబది తొమ్మిదిమంది సోదరులలో కుశావర్తుడు, ఇలావర్తుడు, బ్రహ్మావర్తుడు, ఆర్యావర్తుడు, మలయకేతువు, భద్రసేనుడు, ఇంద్రస్పృశుడు, విదర్భుడు, కీకటుడు అనే తొమ్మిదిమందిని ప్రధానులుగా నియమించాడు. వారి కప్పగించిన భూభాగాలు వారివారి పేర్లతో ప్రసిద్ధి పొందాయి. కవి, హరి, అంతరిక్షుడు, ప్రబుద్ధుడు, పిప్పలాయనుడు, ఆవిర్హోత్రుడు, ద్రమీఢుడు, చమసుడు, కరభాజనుడు అనే తొమ్మండుగురు భాగవత ధర్మాన్ని ప్రకాశింపజేశారు. దేవుని మహిమల్ని వ్యాప్తిచేసే వారి చరిత్రలు నీకు తరువాత చెబుతాను. తక్కిన ఎనభైయొక్క మంది కుమారులు తమ తండ్రియైన ఋషభుని మాట జవదాటనివారు. వారందరు మహావినయ సంపన్నులు. వేదధర్మాలు అనుష్ఠించేవారు. యాగాలన్నా, కర్మలన్నా శ్రద్ధ కలవారు. అందుచేత వారు బ్రాహ్మణోత్తములుగా పేరెన్నిక గన్నారు.

ఋషభుడు సాంసారిక బంధాలలో చిక్కుకోలేదు. స్వతంత్రుడయి మెలిగాడు. తాను ఆనందానుభూతి కలిగిన ఈశ్వరు డయినా సామాన్యునిలా ప్రవర్తించాడు. ఆ యా కాలాలలో చేయవలసిన ధర్మాలను ఆచరించేవాడు. ధర్మ ప్రవర్తకులపట్ల సమబుద్ధి కలిగి ఉండేవాడు. శాంతస్వభావంతో జీవులపట్ల కరుణ గలిగి మైత్రీభావంతో ఉండేవాడు. ధర్మం, అర్థం, కీర్తి, సంతతి, ఆనందం, అమృతత్వం చక్కగా సాగడం కోసం గృహస్థాశ్రమం పాటించ వలసిందిగా ప్రజలను అనుశాసించేవాడు. ఈ విధంగా ఋషభుడు నీతిమార్గం తప్పకుండా ప్రజాపాలనం చేశాడు. వేదాలలోని ధర్మరహస్యాలు తనకు అవగత మయినా బ్రాహ్మణులు బోధించినట్లు ఋత్విక్కులు ఉపదేశించినట్లు వస్తు సంభారాలతో, దేశకాలానుగుణంగా శ్రద్ధాపూర్వకంగా తన వయస్సుకు తగినట్టు ఒక్కొక్క యాగాన్ని నూరు పర్యాయాలు యథావిధిగా చేసి సుఖజీవనం సాధించాడు.

క. జనవర! ఋషభుని రాజ్యం, బున నైహిక ఫలముఁ గోరు పురుషుని నొకనిం
గనుఁగొనఁ నెఱుంగ మెన్నఁడు, నినతేజుం డతని మహిమ లేమని చెప్పన్. 65

* రాజా! ఆ ఋషభదేవుని రాజ్యంలో పారలౌకిక ఫలమే తప్ప ఇహలోకఫలం కోరేవాడు ఒక్కడూ కనబడడు. అతడు సూర్యుని వంటి తేజస్సు కలవాడు. అతని మహిమలను ఏమని వర్ణించేది?

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సీ. ఆ ఋషభుండు రాజ్యంబు సేయుచునుండి యంతట నొక్కనాఁ డాత్మయందుఁ
దలపోసి భూలోక ఫల మపేక్షింపక మోహంబు దిగనాడి పుత్త్రులకును
దనరాజ్యమెల్ల నప్పన చేసి వెనువెంటఁ గొడుకులు మంత్రులుఁ గొలిచి రాఁగ
నల్లన యరిగి బ్రహ్మావర్త దేశంబు నందుల నపుడు మహాత్ములయిన

తే. యట్టి మునిజన సమ్ముఖంబందుఁ జేరి, తనదు పుత్రుల నందఱ దాయఁ బిలిచి
పరమ పుణ్యుండు ఋషభుండు ప్రణయ మొప్ప హర్ష మందుచు నప్పు డిట్లనుచుఁ బలికె. 66

* ఋషభుడు ఈ ప్రకారంగా కొంతకాలం రాజ్యపరిపాలన సాగించాడు. అతడు ఇహలోక ఫలాన్ని ఏ మాత్రం అపేక్షించలేదు. సంసార వ్యామోహాన్ని వదలిపెట్టాడు. కొడుకులకు రాజ్యమంతా అప్పగించాడు. ఆ తరువాత మెల్లగా బ్రహ్మావర్త దేశానికి పయనించాడు. కొడుకులూ, మంత్రులూ ఆ ఋషభుని అనుసరించారు. అక్కడ బ్రహ్మావర్త దేశంలో మహాత్ములయిన మునిజనుల సమక్షంలో కుమారుల నందరినీ దగ్గరికి పిలిచాడు. మహాపుణ్యాత్ముడైన ఆ ఋషభదేవుడు సంతోషంతో ఈలా అన్నాడు.

ఆ. తనయులార! వినుఁడు ధరలోనఁ బుట్టిన, పురుషులకును శునకములకు లేని
కష్టములను దెచ్చుఁ గానఁ గామంబుల, వలన బుద్ధి సేయవలదు మీరు. 67

* బిడ్డలారా! ఈ గడ్డమీద పుట్టిన మనుష్యులు కామానికి లొంగిపోతే కుక్కలకు కూడా రాని కష్టాలు వారికి ఎదురవుతాయి. అందువల్ల కోరికలకు మీరు దూరంగా ఉండాలి.

చ. నరులకు నే తపంబున ననంతసుఖంబులు గల్గుచుండు, శ్రీ
కరమతి నా తపంబుఁ దగఁ గైకొని చేసిన బ్రహ్మసౌఖ్యముం
దిరముగఁ గల్గు, వృద్ధులను దీనులఁ బ్రోవుఁడు; దుష్ట వర్తనన్
జరుగుచునుండు కాముకుల సంగతిఁ బోకుఁడు; మీఁద మేలగున్. 68

* తపస్సువల్ల మానవులకు తరగని సుఖం కలుగుతుంది. ఆలాంటి తపస్సు అవలంబించితే బ్రహ్మానందం తప్పక సిద్ధిస్తుంది. వృద్ధులనూ, దీనులనూ దయతో కాపాడండి. చెడుమార్గాలలో నడిచే కాముకుల సహవాసం పూర్తిగా వదలిపెట్టండి. మీకు శుభం కలుగుతుంది.

వ. మఱియు నంగనాసక్తులగు కాముకుల సంగంబు నిరయరూపం బయిన సంసారంబగు; మహత్సంగంబు మోక్షద్వారం బగు; నట్టి మహాత్ము లెవ్వరనిన శత్రు మిత్రవివేకంబు లేక సమచిత్తులును శాంతులును గ్రోధరహితులును సకలభూత దయాపరులును సాధువులును నగు వారలు మహాత్ములనం దగుదు; రట్టి మహాత్ములు నా యందలి స్నేహంబె ప్రయోజనంబుగాఁ గలిగి యుండుటం జేసి విషయవార్తా ప్రవృత్తులగు కుజనులందుఁ దమ దేహగృహమిత్ర దారాత్మజాదులందుఁ బ్రీతిలేక యుండుదురు; విషయాసక్తుఁ డయినవాఁడు వ్యర్థ కర్మంబులం జేయు; నట్టి దుష్కృత కర్మంబులం జేయువాఁ డెప్పుడును బాపకర్ముం డగుచుం గ్లేశదంబగు దేహంబు నొందుచుండుఁ; గావునఁ బాపమూలంబు లయిన కామంబులు గోరకుఁ; డీ జ్ఞానం బెంతకాలంబుఁ లేకయుండు నంతకాలంబు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నాత్మతత్త్వం బెఱుంగంబడ; దా తత్త్వం బెఱుంగ కుండుటం జేసి దేహికి దుఃఖం బధికంబై యుండు; లింగదేహం బెంత దడవుండు నంత దడవును మనంబు కర్మ వశంబై జ్ఞానవంతంబుగాక యవిద్యం బాయకుండు, శరీరంబు గర్మమూలం బగుటవలనఁ గర్మంబులు సేయఁజనదు; వాసుదేవుం డగు నాయందుఁ బ్రీతి యెంతదడవు లేక యుండు నంతదడవును దేహ ధర్మంబులు బాధించు, విద్వాంసుడైనను దేహేంద్రియాదులయందుఁ బ్రీతిసేసిన మిథునీభావసుఖ ప్రధానంబగు గృహస్థాశ్రమంబు నంగీకరించి స్వరూప స్మృతిశూన్యుండై మూఢుం డగుచు, నందు సంసార తాపంబులఁ బొందు; బురుషుండు స్త్రీతోడం గూడి యేకీభావంబు నొందుట దనకు హృదయ గ్రంథియై యుండు; నందు జనునకు గృహ క్షేత్ర సుతాప్త విత్తంబులందు 'నేను నాయది' యనియెడి మోహంబు గలుగు; నట్టి స్త్రీ పురుష మిథునీ భావంబుచే సంతానంబు గలుగు; నా సంతాన కారణంబున గృహ క్షేత్ర విత్తాదులు సంపాదింపఁబడు; నందు మోహం బధికం బగుటంజేసి మోక్షమార్గంబు దవ్వగు; నిట్లు సంసారంబునం దుండియు మనంబున నెప్పుడు ముక్తిచింతం జేయు నప్పుడు సంసారంబును బాయు; మోక్షోపాయంబులు పరమ గురుండనైన నా యందుల భక్తి సేయుటకు విగతతృష్ణయు, ద్వంద్వ తితిక్షయు, సర్వలోకంబులందుల జంతు వ్యసనావగతియు, నీశ్వరవిషయక జ్ఞానాపేక్షయుఁ, దపంబును, విగతేచ్ఛయు, మత్కృతకర్మంబులు, మత్కథలు వినుటయు, నన్నె దైవంబుగా నెఱుంగుటయు, నస్మద్గుణ కీర్తనంబులును, నిర్వైరత్వ సామ్యోపశమంబులును, దేహ గేహంబులందు నాత్మ బుద్ధి జిహాసయు, నధ్యాత్మ యోగంబును, నేకాంత సేవయుఁ, బ్రాణేంద్రియాత్మల గెలుచుటయుఁ, గర్తవ్యాపరిత్యాగంబును, సచ్ఛ్రద్ధయు, బ్రహ్మచర్యంబును, గర్త వ్యకృత్యంబులందుల నప్రమత్తుం డగుటయు, వాఙ్నియమనంబును, సర్వంబు నన్న కాఁదలంచుటయు, జ్ఞానంబును, విజ్ఞాన విజృంభితంబైన యోగంబును, ధృత్యుద్యమంబును, సాత్త్వికంబును నాదిగాఁ గల తెఱంగులచేత లింగదేహంబు జయించి దేహి కుశలుం డగుచు నుండవలయు. 69

* ఆడువారంటే మోజుపడి కామవాంఛ తీర్చుకోవడమే ప్రధాన మనుకొన్నవారికి సంసారం సాక్షాత్తు నరకమే అవుతుంది. పెద్దల సహవాసం మోక్షానికి దారి తీస్తుంది. పెద్దలయిన మహాత్ములు ఎవరని అంటారా? వినండి. వీడు విరోధి, వీడు స్నేహితుడు- అనే భేదభావం లేకుండా సమదృష్టి కలవారునూ, శాంతస్వభావులూ, ఏ మాత్రం కోపం లేనివారూ, సమస్తజీవులపట్ల పరమ కారుణ్యస్వభావం కలవారూ, కపటం లేని వారూ, మహాత్ములని పిలువబడతారు. అలాంటి మహానుభావులకు నా యందే పరిపూర్ణభక్తి ఉంటుంది. అందువల్ల వారు విషయ లంపటు లయిన దుర్మార్గులపట్ల ప్రీతి కలిగి ఉండరు. తమ ఇల్లన్నా, దేహమన్నా, మిత్రులన్నా, భార్యాపుత్రులన్నా వారికి వ్యామోహం ఏ మాత్రం ఉండదు.

ఇంద్రియ సుఖాలకు లోనయినవాడు పనికిరాని పాడుపనులు చేస్తుంటాడు. చెడ్డపనులు చేసేవాడు పాపం కొనితెచ్చుకుంటాడు. దుఃఖకారణమయిన దేహాన్ని మోస్తుంటాడు. అందువల్ల మీరు పాపాలకు మూలమయిన కోరికలను కోరకండి. యథార్థ జ్ఞానం ప్రాప్తించనంత వరకూ మీకు ఆత్మతత్త్వం బోధపడదు. ఆ తత్త్వం తెలియని కారణం వల్ల దేహికి దుఃఖం మిక్కుట మవుతుంది. లింగదేహ మెంతకాలం ఉంటుందో

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

అంతకాలం మనస్సు కర్మవశమై ఉంటుంది. జ్ఞానం లభించదు. అవిద్య వదలదు. శరీరం కర్మమూలం. అందుచేత కర్మలు చేయడం తగదు. వాసుదేవుడినైన నా మీద ఆసక్తి కుదరనంతవరకూ మిమ్మల్ని దేహధర్మాలు బాధిస్తాయి. ఎంత చదువుకున్న వాడయినా, దేహేంద్రియ సుఖములందు ఆసక్తుడై సంభోగ సుఖప్రధాన మయిన గృహస్థాశ్రమం స్వీకరిస్తాడు. మూఢుడై సంసార క్లేశాలకు లోనౌతాడు.

సంసారికి ఇల్లన్నా, పొలాలన్నా, కొడుకులన్నా, ఆప్తులన్నా, ధనమన్నా, "నేను, నాది" అనే వ్యామోహం పెరుగుతుంది. స్త్రీ పురుషుల కలయిక వల్ల సంతానం కలుగుతుంది. ఆ సంతానం కోసం ఇల్లు కట్టడమో, పొలాలు కొనడమో, ధనం సంపాదించడమో జరుగుతుంది. వాటిపట్ల మోహం పెంచుకోవడంతో వానికి మోక్షమార్గం దూరమవుతుంది. సంసారంలో మునిగి ఉన్నవానికి ఎపుడయితే మోక్షాసక్తి కలుగుతుందో అపుడే అతడు సంసారాన్ని వదలిపెడతాడు.

మోక్షోపాయాలు చెబుతాను! పరమేశ్వరుడనైన నా మీద భక్తి కలిగి ఉండడం, కోరికలు లేకపోవడం, సుఖ దుఃఖాలలో సహనం, సమస్తజీవుల కష్టాలపట్ల సానుభూతి కలిగి ఉండడం, భగవద్విషయమైన జ్ఞానంపట్ల ఆసక్తి, తపస్సు, నా కథలనూ లీలలనూ ఆలకించడం. నన్నే దైవంగా భావించడం, నాగుణాలను కీర్తించడం, ఎవరితోనూ విరోధ భావం లేకుండడం, సర్వత్ర సమబుద్ధి కలిగి ఉండడం, శాంతితో జీవించడం, " నా గేహం, నా దేహం" అనే బుద్ధిని వదలిపెట్టడం, ఆధ్యాత్మయోగం అవలంబించడం, ఏకాంత భక్తిభావం, ఇంద్రియాలను జయించడం, కర్తవ్య పరాయణత్వం, సత్కార్యములందు శ్రద్ధ, బ్రహ్మచర్యం, జాగరూకత, వాక్కులను సంయమనంతో వాడడం, అన్నిటిలో నన్నే చూడడం - ఇవి ముక్తి మార్గాలు. జ్ఞానంతో విజ్ఞాన విజృంభిత మయిన యోగంతో, గుండెదిటవుతో, సాత్త్విక ప్రవృత్తితో లింగదేహాన్ని జయించి మానవుడు శాశ్వత సుఖం సంపాదించాలి.

ఆ. అరయఁ గర్మరూప మగు నవిద్యాజన్మ, మైన హృదయబంధనాది లతల
నప్రమత్తయోగ మను మహాఘురికచేఁ, ద్రెంపవలయు నంతఁ దెంపుతోడ. 70

* అజ్ఞానం నుండి పుట్టిన హృదయ బంధన మనే తీగను యోగం అనే చురకత్తితో ధైర్యంగా తెంపివేయాలి.

ఆ. ఒనర నిట్లు యోగయుక్తుండు గురుఁడైన, భూపుఁడైన శిష్యపుత్ర వరుల
యోగయుతులఁ జేయ నొప్పుగా వలయును, గర్మపరులఁ జేయఁగాదు కాదు. 71

* అటువంటి యోగం అనుష్ఠించే వ్యక్తి గురువయితే శిష్యులనూ, తండ్రి అయితే బిడ్డలనూ, రాజయితే ప్రజలనూ, తాను నేర్చిన యోగ మార్గంలో పెట్టవలెనేగాని కర్మఫలాలపై ఆసక్తులను చేయకూడదు.

సీ. జనులెల్ల నర్థ వాంఛలఁ జేసి యత్యంత మూఢులై యైహికంబులు మనంబు
లందును గోరుదు; రల్ప సౌఖ్యములకు నన్యోన్య వైరంబు లంది దుఃఖ
ములఁ బొందుదురు; గాన మునుకొని గురుఁడైన వాఁడు మాయామోహవశుఁడు నెంత
జడుఁడు నైనట్టి యా జంతువులందును దయ గల్గి మిక్కిలి ధర్మబుద్ధిఁ

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఆ. గన్నులున్నవాఁడు గానని వానికి, దెరువుఁ జూపి నట్లు దెలియఁ బలికి
యతుల మగుచు దివ్యమైన యా మోక్ష మా, ర్గంబుఁ జూప వలయు రమణతోడ. 72

* ప్రజలందరూ ఏవో ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనులు చేస్తుంటారు. మూర్ఖులయి ఎల్లప్పుడూ మనసులో ఐహిక ఫలాలను కోరుతుంటారు. అల్పసౌఖ్యంకోసం ఒకరిపై మరొకరు వైరం పెంచుకుంటారు. అంతులేని దుఃఖంలో మునిగిపోతారు. అందుచేత గురువయినవాడు తానే ముందు నడిచి మాయామోహాలకు లోబడి మూర్ఖులయిన జీవులపట్ల సానుభూతి చూపాలి. కళ్లున్నవాడు గ్రుడ్డివానికి దారి చూపిన విధంగా అజ్ఞానులకు బోధించి సహాయపడాలి. సాటిలేనిదీ, దివ్యమయినదీ, అయిన మోక్షానికి మార్గం చూపాలి.

వ. మఱియుఁ బితృ గురుజననీ బంధు పతి దైవతంబులలో నెవ్వరైననూ సంసార రూప మృత్యురహితం బైన మోక్షమార్గంబుం జూపకుండిరేని వా రెవ్వరును హితులు గానేరరు; నాదు శరీరంబు దుర్విభావ్యంబు; నాదు మనంబు సత్త్వయుక్తంబును, ధర్మసమేతంబును, బాపరహితంబు నగుటంజేసి పెద్దలు నన్ను ఋషభుం డంద్రు; గావున శుద్ధ సత్త్వమయంబైన శరీరంబునం బుట్టిన కుమారులైన మీర లందఱును సోదరుండును మహాత్ముండును నగ్రజుండును నైన భరతు నన్నెకాఁజూచి యక్లిష్టబుద్ధిచే భజింపుం; డదియ నాకు శుశ్రూషణంబు; ప్రజాపాలనంబు సేయుట మీకును బరమ ధర్మంబని మఱియు నిట్లనియె. 73

* అంతేగాదు. తండ్రిగానీ, తల్లిగానీ, గురువుగానీ, బంధువుగానీ చివరకు భర్త అయినా సరే అక్షయమైన మోక్షమార్గం చూపలేక పోతే వారెవరూ హితులు కారు.

నా శరీరం ఎలా ఏర్పడిందో మీ రేమాత్రం ఊహించలేరు. నా మనస్సు సత్త్వగుణంతో కూడింది. ధర్మంతో కూడింది. పాపరహితమైంది. అందువల్లనే ఆర్యులు నన్ను, 'ఋషభు'డన్నారు. శుద్ధసాత్త్విక మయిన నా శరీరం నుండి పుట్టినవారే మీరందరూ, కుమారులారా! తోడబుట్టినవాడూ, మీ అందరికీ పెద్దవాడూ, మహాత్ముడూ అయిన భరతుణ్ణి నాలాగే భావించి సద్బుద్ధితో సేవించండి. అదే మీరు నాకు చేసే శుశ్రూష, ప్రజలను పరిపాలించడమే మీకు పరమ ధర్మం- అని బోధించి ఋషభదేవుడు మరల ఈలా అన్నాడు.

సీ. భూతజాలములందు భూజముల్ వర్యముల్ భూరుహముల కంటె భోగి కులము
భోగి సంతతి కన్న బోధనిష్ఠులు బోధ మాన్యుల కన్నను మనుజవరులు
వీరి కన్నను సిద్ధ విబుధ గంధర్వులు వారి కన్న ను సురుల్ వారికన్న
నింద్రాది దేవత లిందఱి కన్నను దక్షాది సన్మునుల్ దలఁప నెక్కు

తే. డంతకన్నను భర్గుఁ డా యభవుకన్నఁ, గనులభవుఁ డెక్కుఁ; డాతని కంటె విష్ణుఁ
డధికుఁ డాతఁడు విప్రుల నాదరించుఁ, గాన విప్రుండు దైవంబు మానవునకు. 74

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* సమస్త జీవరాసులలో వృక్షములు శ్రేష్ఠమైనవి. చెట్లకంటె సర్పములు శ్రేష్ఠములు. పాములకంటే మేధావులు ఉత్తములు. బుద్ధిమంతులకంటే భూపతులు గొప్పవారు. రాజులకంటే సిద్ధులు, కిన్నరులు గంధర్వులు శ్రేష్ఠులు, వారికంటే దేవతలు గొప్పవారు. వారిని మించి ఇంద్రాది దిక్పాలకులు, వీరికంటే దక్షుడు, రుద్రునికంటే బ్రహ్మ, బ్రహ్మ కంటే విష్ణువు అధికులు. ఆయన బ్రాహ్మణులను ఆదరిస్తాడు. అందుచేత మానవులకు బ్రాహ్మణుడే దైవం.

క. భూసురులకు సరిదైవం, బీ సచరాచరమునందు నెఱుఁగను; నాకున్
భూసురులు గుడుచునప్పటి, యా సంతోషంబు దోఁప దగ్నులయందున్. 75

* ఈ చరాచర ప్రపంచంలో నాకు తెలిసినంతవరకు బ్రాహ్మణులకు సాటి అయిన దైవం లేదు. విధి విహితంగా అగ్నులలో వేల్చే హవిస్సు కంటే బ్రాహ్మణులు భోజనం చేస్తుంటే నాకు ఎక్కువ సంతోషం కలుగుతుంది.

సీ. మంగళం బైన బ్రహ్మస్వరూపంబును వేదరూపంబు ననాది రూప
మగుచున్న నాదు దేహము బ్రాహ్మణోత్తముల్ ధరియింతు రెప్పుడుఁ దత్త్వబుద్ధి
శమదమానుగ్రహ సత్యతపస్తితిక్షలు గల్గు విప్రుండు సద్గురుండు;
గాన మిక్కిలి భక్తి గల్గి యకించను లైన భూసురుల దేహముల వలన

తే. నందుచుండును నాదు దేహంబు గాఁగ, నెఱిఁగి వరులగు విప్రులనెల్ల భక్తిఁ
బూజసేయుటయే నన్నుఁ బూజసేయు, టనుచు వినిపించి మఱియు నిట్లనుచుఁ బలికె. 76

* నాదేహం పరబ్రహ్మం స్వరూపం, వేదమయం. దీనికి ఆదిలేదు. అలాంటి వేదరూపమైన నాదేహాన్ని బ్రాహ్మణోత్తములు ధరిస్తారు. సత్త్వగుణం కలవాడూ, జితేంద్రియుడూ, దయాళువూ, సత్యసంధుడూ, తపస్వీ, సహనశీలీ అయిన బ్రాహ్మణుడే మంచి గురువు. అందుచేత నేను పరమభక్తులూ, మహానుభావులూ అయిన బ్రాహ్మణుల దేహంతో కనిపిస్తుంటాను. పైన చెప్పిన గుణాలు కలిగన బ్రాహ్మణులను నా రూపంగా భావించుకుని పూజసేయడం నన్ను పూజ చేయడమే అవుతుంది అని మళ్లీ ఈలా అన్నాడు.

క. ఈ తెఱఁగు దెలిసి భూసుర, జాతిం బూజించునట్టి జనుఁడును మాయా
తీతుండై నిక్కంబుగ, భూతలమున మోక్షమార్గమును బొడగాంచున్. 77

* ఈ రహస్యం తెలుసుకొని బ్రహ్మవేత్తలైన విప్రులను పూజించే మానవుడు మాయాతీతు డవుతాడు. భూలోకంలోనే మోక్షానికి మార్గం గుర్తిస్తాడు.

వ. ఇట్లు సదాచారు లగు కుమారులకు లోకానుశాసనార్థం బాచారంబు లుపదేశించి మహాత్ముండును బరమసుహృత్తును నగు భగవంతుండు ఋషభాపదేశంబునం గర్మత్యాగంబు సేసి యుపశమ శీలురగు మునులకు భక్తిజ్ఞానవైరాగ్య లక్షణంబులు గల పారమహంస్య ధర్మం బుపదేశింపంప గలవాఁ డగుచుఁ బుత్రశతంబునం దగ్రజుండును బరమ భాగవతుండును భగవజ్జన పరాయణుండును

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

నగు భరతుని ధరణీపాలనంబునకుఁ బట్టంబు గట్టి తాను గృహమందె దేహమాత్రావలంబనంబు సేసి దిగంబరుండై యున్మత్తాకారుం డగుచుం బ్రకీర్ణ కేశుండై యగ్నుల నాత్మారోపణంబు సేసి బ్రహ్మావర్తదేశంబును బాసి జడాంధ బధిర మూక పిశాచోన్మాదులుం బోలె నవధూత వేషంబు నొంది జనులకు మాఱు పలుకక మౌన వ్రతంబునం బుర గ్రామాకర జనపదారామ శిబిర వ్రజఘోష సార్థగిరి వనాశ్రమాదుల యందు వెంటంజనుదెంచు దుర్జన తర్జన తాడనావమాన మేహన నిష్ఠీవన పాషాణశకృద్రజః ప్రక్షేపణపూతి వాత దురుక్తులం బరిభూతుం డయ్యును గణనం బెట్టక వనమదేభంబు మక్షికాది కృతోపద్రవంబునుం బోలెఁ గై కొనక దేహాభిమానంబునం జిత్త చలనంబు నొందక యేకాకియై చరియించు చుండ నతి సుకుమారంబులగు కరచరణోరస్స్థలంబులు విపులంబులగు బాహ్వంసకంఠ వదనాద్యవయవ విన్యాసంబులుం గలిగి ప్రకృతి సుందరం బగుచు స్వతస్సిద్ధదరహాసరుచిర ముఖారవిందంబై, నవ నళిన దళంబులంబోలి శిశిర కనీనికలం జెలువొంది, యరుణాయతంబులగు నయనంబులచే నొప్పి యన్యూనాధికంబులగు కపోల కర్ణ కంఠ నాసాదండంబులచేఁ దేజరిల్లుచు నిగూఢస్మితవదన విభ్రమంబులం బ్రకాశించు తన దివ్య మంగళ విగ్రహంబుచేఁ బుర సుందరుల మనంబుల కత్యంత మోహంబు గలుగఁజేయుచు. 78

* సదాచార సంపన్నులైన కుమారులకు, లోకానికి వెల్లడించు నిమిత్తం అవసరమైన ఆచారాలను ఋషభదేవుడు ఉపదేశించాడు. మహానుభావుడూ లోక బాంధవుడూ అయిన భగవంతుడు ఋషభుని రూపంలో కర్మపరిత్యాగం కావించి శాంతస్వభావులైన మునులకున్నూ భక్తి జ్ఞాన వైరాగ్యాలతో కూడిన పరమహంస ధర్మాలను ఉపదేశించాలని ఉద్దేశించాడు. ఆయన తన నూరుమంది కొడుకులలో పెద్దవాడు. పరమ భాగవతుడు అయిన భరతునికి పట్టంగట్టి రాజ్యభారం అప్పగించాడు. అనంతరం శరీరమాత్ర సహాయుడై, దిగంబరుడై చింపిరి జుట్టుతో పిచ్చి వానిలాగా ప్రవర్తిస్తూ అగ్నుల్ని తనలో ఆరోపించుకొని కొంతకాలం గడిపాడు. తర్వాత బ్రహ్మావర్తదేశాన్ని వదలిపెట్టి వెళ్ళిపోయాడు. జడుని లాగా, చెవిటివానిలాగా, మూగవానిలాగా, పిశాచం ఆవహించినట్టులగా పిచ్చివాని విధంగా అవధూత వేషం ధరించాడు. ఎవరయినా పలకరించినా బదులు చెప్పకుండా మౌనవ్రతం చేపట్టాడు.

నగరాలు, గ్రామాలు, పల్లెలు, తోటలు, శిబిరాలు, బిడారాలు, గొల్లపల్లెలు, గొడ్లపాకలు, కొండలు, తపోవనాలు, ఋష్యాశ్రమాలు దాటి పోసాగాడు. అక్క డక్కడ కొందరు వెంటపడేవారు. దుండగులు కొడుతున్నా, తిడుతున్నా, రాళ్లు విసురుతున్నా, దుమ్ము చల్లుతున్నా, తనపై మూత్ర విసర్జనం చేసినా, ఉమ్మివేసినా, కుళ్ళిన వస్తువులు పైకి విసిరి వేసినా, బూతుకూతలు కూస్తున్నా ఏ మాత్రం పట్టించుకోకుండా జోరీగలను లెక్కపెట్టని అడవి యేనుగు లాగా ముందుకు నడచి పోతున్నాడు. ఏ మాత్రం దేహాభిమానం లేకుండా నిశ్చలమైన చిత్తంతో ఏకాకిగా సంచరిస్తున్నాడు.

అతని చేతులు, కాళ్ళు ఉరోభాగం చాలా సుకుమారంగా ఉన్నాయి. భుజాలు, కంఠసీమ, ముఖం మొదలయిన అవయవాలు విశాలంగా తీర్చినట్లున్నాయి. అతని రూపం సహజ సుందరంగా ఉంది. పద్మంవంటి ముఖంలో స్వతస్సిద్ధమైన చిరునవ్వులు చిందుతున్నాయి. కొంగ్రొత్త తామర రేకులలాగా

This PDF document was edited with Icecream PDF Editor. Upgrade to PRO to remove watermark.

చల్లని కనుపాపలు కనిపిస్తున్నాయి. విప్పారిన కళ్లల్లో ఎర్రదనం ప్రకాశిస్తున్నది. చెక్కిళ్ళుగాని, చెవులుగాని, మెడభాగంగాని, ముకు పుటాలుగాని ఏ మాత్రం లోపం లేకుండా దిద్ది తీర్చినట్లున్నాయి. అతని పెదవుల లోపలి చిరునవ్వు ఇతరులను భ్రమింపజేసే లాగా ఉంది. అటువంటి అతని దివ్య మంగళ విగ్రహం ముద్దుగుమ్మలను మోహంలో ముంచెత్తుతున్నది.

ఆ. ధూళిచేత మిగుల ధూసరితంబునై, జడలు గట్టి కడుఁ బిశంగవర్ణ
ము నగు కేశపాశమును వెలిఁగించుచు, నితరు లెవరుఁ దన్ను నెఱుఁగకుండ. 79

* ఋషభుని జుట్టు దుమ్ముకొట్టుకొని ధూసరవర్ణం ధరించింది. వెంట్రుకలు జడలుకట్టి గోరోచనం రంగుతో మెరిసి పోతున్నాయి. అటువంటి వేషంలో అతడు ఎవరూ గుర్తుపట్టకుండా తిరుగుతున్నాడు.

క. అవధూత వేషమున ని, ట్లవనిన్ మలినంబులైన యవయవములతో
దవిలి చరించుచు నుండును, భువి భూతాక్రాంతుఁ డయిన పురుషుని మాడ్కిన్. 80

*నా ఋషభుడు పిశాచాక్రాంతుడైన వానిలాగా మురికిపట్టిన అవయవాలతో అవధూత వేషంలో సంచరింప సాగాడు.

ఆ. జనుల కిట్లు యోగసంచార మెల్ల వి, రుద్ధ మనుచు నాత్మ బుద్ధిఁ జూచి
యజగరంబు మాడ్కి నవనిపై నుండె బీ, భత్సకర్మమునకుఁ బాలు పడుచు. 81

* తన అవధూత వేషం, తన యోగవిధానం ప్రజలకు వింతగా ఉంటుందని ఋషభుడు గ్రహించి ఒకేచోట 'అజగరం' లాగా పొరల సాగాడు.

వ. ఇట్లు బీభత్సరూపంబున వసుంధరం బడియుండి యన్నంబు భుజించుచు నీరు ద్రావుచు మూత్రపురీషంబులు విడుచుచు నవి శరీరంబున నంటం బొరలుచుండు, మఱియు దత్పురీష సౌగంధ యుక్తంబగు వాయువు దశదిశలన్ దశయోజన పర్యంతంబు బరిమళింపం జేయుచుండ గోమృగకాక చర్యలం జరియించుచు భగవదంశంబైన ఋషభుండు మహానందంబు ననుభవించుచుం దనయందు సర్వభూతాంతర్యామి యగు వాసుదేవునిం బ్రత్యక్షంబుగాఁ గనుంగొనుచు సిద్ధిం బొందిన వైహాయస మనోజవ పరకాయ ప్రవేశాంతర్ధాన దూర గ్రహణ శ్రవణాది యోగ సిద్ధులు దమంత వచ్చినం గైకొనక యుండె నని పలికిన శుకయోగీంద్రునకుం బరీక్షిన్నరేంద్రుం డిట్లనియె. 82

* ఈ విధంగా ఆయన జుగుప్స కలిగించే తీరున నేలమీద పరుండి ఉండేవాడు. అన్నం తింటూ, నీరు తాగుతూ, మల మూత్రాదులలో పొరలుతుండేవాడు. అతని మల సుగంధంతో కూడిన వాయువు పది దిక్కులలోనూ పది ఆమడల దూరం పరిమళిస్తుండగా భగవదంశ సంభూతుడైన ఋషభుడు వృషభం వలె, మృగం వలె, వాయసం వలె ప్రవర్తిస్తూ మహదానందం పొందేవాడు. సర్వాంతర్యామి అయిన వాసుదేవుణ్ణి తనలో ప్రత్యక్షంగా దర్శించుకుంటూ యోగసిద్ధుడైనాడు. అపుడు ఆకాశగమనం, మనోవేగం, పరకాయ ప్రవేశం, అంతర్ధానం, దూర దర్శనం, దూరశ్రవణం మొదలయిన సిద్ధులు తమంత తాము ఋషభుణ్ణి ఆశ్రయించాయి.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

అయినా ఋషభుడు ఆ సిద్ధులను స్వీకరించలేదు- అని శుకయోగి ఋషభుని వృత్తాంతం చెప్పగా పరీక్షిత్తు తన సందేహం ఇలా వెలిపుచ్చాడు.

క. మునివర! యోగజ్ఞానం, బునఁ జెఱుపంబడ్డ కర్మములు గల పెద్దల్
గని యుండెడి యైశ్వర్యం, బును ఋషభుం డెఱిఁగి యేల పొందక యుండెన్? 83

* మునివరేణ్యా! యోగాభ్యాసం వల్ల జ్ఞానం కలుగుతుంది, కర్మలు నశిస్తాయి. అలాంటి మహనీయులకు మహాసిద్ధులు ప్రాప్తిస్తాయి. అయినా తమంత తాము వచ్చిన ఐశ్వర్యాలను ఋషభు డెందుకు స్వీకరించలేదు. స్వామీ!

వ. అనిన శుకుం డిట్లనియె. 84

* తనకు కలిగిన సందేహం వెలిపుచ్చిన పరీక్షిత్తుకు శుకయోగి ఈలా సమాధాన మిచ్చాడు.

మ. ధరణీవల్లభ! నీదు వాక్యములు దథ్యం బింతయుం దప్ప, దె
ట్లరయన్ వన్యమృగంబు పట్టుపడి తా నా వేళ నాలుబ్దకున్
ధర వంచించిన మాడ్కి నింద్రియములన్ దండించి చిత్తంబు ని
ర్భరకామాదుల కాస యిచ్చుఁ గడు సంరంభంబుతోఁ గ్రమ్మఱన్. 85

* ఓ రాజా! నీ వన్నది నిజమే. అడవిలోని మృగాలు వేటగానికి పట్టువడుతాయి. అయినా ఏదో విధంగా వాణ్ణి వంచించి తప్పించుకొని బయట పడతాయి. అలాగే ఇంద్రియాలను లొంగదీసుకున్నా మనస్సు మరల ఏదో విధంగా విజృంభించి కోరికలకు అవకాశమిస్తుంది.

క. చిరకాల తపము నైనను, హరియింపఁగ నోపుఁ జిత్త మని పెద్దలు న
మ్మరు జారులకున్ జారిణి, కరణిని నడరించు మనసు కామాదులకున్. 86

* మహీనాథా! మనసు చాల చిత్ర మయినది. చాలాకాలం శ్రమపడి సాధించుకున్న తపస్సు నయినా అది హరిస్తుంది. అందుచేత పెద్దలు మనస్సును నమ్మరు. విటులను ఆకర్షించే జారిణిలాగా మనస్సు నిలకడ కోల్పోయి కామక్రోధాదులను ఆహ్వానిస్తుంది.

క. కామక్రోధాదికముల్, భూమీశ్వర! కర్మబంధములు మఱియును జే
తో మూలము లగుటను దా, రీ మహిలో మనసు నమ్మ రెప్పుడుఁ బెద్దల్. 87

* నరేంద్రా! కామక్రోధాది అరిషడ్వర్గాలకూ, కర్మబంధాలకూ మనస్సే మూలకారణం. అందుచేత ఆర్యులు మనస్సును సుతరామూ విశ్వసింపరు.

సీ. అదిగాన నెన్నఁడు నైశ్వర్యములను జే పట్టఁ జూడుఁడు, లోకభవ్యులైన
వారలచే నభివందనంబులు వొంది వెలయంగ నవధూతవేష భాష
ణంబుల నెఱిఁగికొనఁగరాని భగవత్స్వరూపంబు గలిగి యా రూపమందుఁ
బరమ యోగధ్యాన పరులకు నెల్ల దేహత్యాగ సమయంబు నంతలోనఁ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తే. జూపు చుండియు దేహంబుఁ బాప నిచ్చ, గించె; నచ్చట దివ్య యోగీంద్రుఁ డాద్యుఁ
డతుల దివ్యప్రకాశకుఁ డమర గురుఁడు, పరమపురుషుండు ఋషభుండు పార్థివేంద్ర! 88

* ఓ రాజా! మనసు గతులు తెలిసినవాడు కావడం బట్టే తమంత తాము వచ్చినా సిద్ధులను ఋషభుడు చేపట్టలేదు. కనీసం వాటివంక చూడనయినా చూడలేదు. లోకాలకు శుభం కోరే వారి అభివందనాలను ఆ మహాత్ముడు అందుకున్నాడు. వేషంలోని గాని, మాటల్లోగాని ఋషభుడని గుర్తుపట్టడానికి వీలులేనట్టుగా భగవత్స్వరూపంతో ఋషభుడు వెలిగిపోతున్నాడు. పరమయోగాన్ని ధ్యానించే వారి కందరికి దేహత్యాగం చేయదగ్గ సమయాన్ని ఋషభుడు సూచిస్తున్నాడు. మహాయోగులలో శ్రేష్ఠుడయినవాడు, మహాత్ములలో అగ్రేసరుడు, సాటిలేని దివ్య తేజస్సుతో ప్రకాశించేవాడు, దేవతలకు గురు వయినవాడు, పరమ పురుషుడు అయిన ఋషభుడు శరీరం విడవడానికి నిశ్చయించాడు.

వ. అంత విముక్తలింగుండు భగవంతుండునగు ఋషభుండు మనంబున దేహాభిమానంబు విసర్జించి కులాల చక్రంబు కులాలుని చేత భ్రమియింపంబడి విసృష్టంబయ్యు భ్రమియించు గతిం బ్రాచీన సంస్కార విశేషంబగు నభిమానాభాసంబున దేహచలనాదికంబుల నొప్పి యుండియు, యోగమాయా వాసనచే యుక్తుండయ్యె; మఱియు నా ఋషభుం డొక్క దినంబునం గోంకణవంక పట కుటకంబులను దక్షిణ కర్ణాట దేశంబులకు యదృచ్ఛం జని కుటకాచలోపవనంబున నిజాస్యకృతశిలా కబళుం డగుచు నున్మత్తుని చందంబున వికీర్ణ కేశుండు, దిగంబరుండునై సంచరింప, వాయువేగ విధూత వేణుసంఘర్షణ సంజాతంబగు నుగ్రదావానలంబు తద్వనంబు దహింప నందు దగ్ధుండయ్యె; నంత నతని కృత్యంబులు తద్దేశవాసులగు జనంబులు సెప్ప నర్హన్నామకుండగు దద్రాష్ట్రాధిపతి విని, నిజధర్మంబులం బరిత్యజించి స్వదేశస్థులతోడం గూడి, దా నా యాచారంబుల నంగీకరించి, యధర్మ బహుళం బగు కలియుగంబున భవితవ్యతచే విమోహితుండై మనుజుల నసమంజసం బగు పాషండ మతాభినివేశులం జేసె; మఱియును గలియుగంబునందు మనుజాధములు దేవమాయా మోహితులై శాస్త్రోక్త శౌచాచారంబులు విడిచి నిజేచ్ఛం జేసి దేవతా హేళనంబులు సేయుచు, నస్నానానాచమనాశౌచ కేశోల్లుంఛనాది కాపవిత్ర వ్రతంబులం జేయుచు నధర్మ బహుళం బగు కలియుగంబునం బెఱుపంబడ్డ బుద్ధి ధర్మంబులం గలిగి వేద బ్రాహ్మణ యజ్ఞపురుషుల దూషించుచు లోకంబులం దమ తమ మతంబులకుం దామే సంతసిల్లుచు నవేద మూలంబగు స్వేచ్ఛం జేసి ప్రవర్తించి యంధపరంపరచే విశ్వాసంబు సేసి తమంతన యంధ తమసంబునం బడుచు నుండుదు; రీ ఋషభుని యవతారంబు రజోవ్యాప్తులగు పురుషులకు మోక్ష మార్గంబు నుపదేశించుటకు నయ్యె; నదియునుంగాక సప్త సముద్ర పరివృతంబులగు నీ భూద్వీప వర్షంబులందలి జనంబులు దివ్యావతార ప్రతిపాదకంబు లతిశుద్ధంబులు నగు నెవ్వని కృత్యంబులు గీర్తింతురు, మఱియు నెవ్వని యంశంబున నతికీర్తిమంతుండగు ప్రియవ్రతుండు గలిగె, నెందు జగదాద్యుండగు పురాణపురుషుం డవతారంబు నొంది కర్మహేతుకంబులుగాని మోక్ష ధర్మంబులం దెలిపె, నెండియు నెవ్వండు యోగమాయా సిద్ధుల నసద్భూతంబు లగుటం జేసి నిరసించె, నట్టి ఋషభునితోడఁ దత్సిద్ధికృత ప్రయత్నుల

This PDF document was edited with Icecream PDF E
Upgrade to PRO to remove watermark.

నితర యోగీశ్వరులు మనోరథంబుననైన నెట్లు సరియగుదు? రిట్లు సకల వేదలోక దేవబ్రాహ్మణులకు గోవులకుం బరమ గురుండు, భగవంతుండు నగు ఋషభుని చరిత్రంబు వినినవారలకు దుశ్చరితంబులు దొలంగు; మంగళంబులు సిద్ధించు; మిక్కిలి శ్రద్ధతోడ నెవ్వండు విను, వినిపించు, వానికి హరిభక్తి దృఢం బగు; నట్టి హరి భక్తి తాత్పర్యంబునం బెద్దలు భాగవతు లగుటం జేసి సంప్రాప్త సర్వపురుషార్థు లగుచు వివిధ వృజిన హేతుకంబగు సంసారతాపంబును బాసి యవిరతంబుఁ దద్భక్తియోగామృత స్నానంబు సేసి పరమ పురుషార్థంబయిన మోక్షంబును జెందుదురని సప్తద్వీపంబులవారు నేఁడునుం గొనియాడుచుండుదురు. 89

* భగవంతుని అవతారమైన ఋషభుడు మనసులో దేహాభిమానాన్ని వదలుకున్నాడు. కుమ్మరివాడు సారెచక్రమును వేగంగా త్రిప్పి విడిచిపెట్టిన తర్వాతకూడా ఆ చక్రం కొంతసేపు తిరుగుతున్నట్లే, పూర్వసంస్కార విశేషంవల్ల ఆయన దేహ సంచలనం పూర్తిగా ఆగిపోదు. ఋషభుడు లింగదేహాన్ని వదలిపెట్టినా యోగమాయా వాసనల కారణంగా లౌకికంగా దేహధారిగా చరించాడు. అతడు కోంకణం, వేంకటం, కుటక పర్వత సమీపంలోని ఉపవనం చేరుకున్నాడు. అక్కడ శిలాఖండాలను నోటిలో పెట్టుకొని పిచ్చివానిలాగా జుట్టు విరియబోసుకొని దిగంబరుడై సంచరించాడు. అపుడు వీచిన సుడిగాలి విసురుకు దుమ్ము రేగింది, దుమ్ముతో కూడిన గాలికి అడవిలో నిప్పంటుకుంది. ఆనిప్పు కార్చిచ్చులాగా అడవినంతా అలముకుంది. ఆ కార్చిచ్చు మంటలలో ఋషభుడు కాలిపోయాడు. ఋషభుని చేతలను ఆ ప్రాంతంవారు చెప్పుకోగా "అర్హతుడు" అనే పేరుగల ఆ రాష్ట్రాధికారి ఆలకించాడు. అతడు స్వధర్మం వదలిపెట్టి స్వదేశస్థులతో ఆ ఆచారానికి ఆమోదం తెలిపాడు. అధర్మ బహుళమయిన కలియుగంలో భవిష్యత్తుకు లోబడి పోయి తన రాష్ట్రంలోని మానవులను అయోగ్యమయిన వేద బాహ్యమతంపట్ల మొగ్గేటట్లు చేశాడు.

కలియుగంలో అధములైన మానవులు దేవమాయవల్ల మోహితు లవుతారు. శాస్త్రాలలో ప్రవచనం చేయబడ్డ శౌచాలనూ ఆచారాలనూ వదలిపెడతారు. తమకు ఇష్టం వచ్చినట్లు దేవతలను పరిహసిస్తారు. స్నానం చేయరు. ఆచమనం అసలే లేదు. శుచిత్వం సున్న. జుట్టు గొరిగించుకొంటారు. అపవిత్ర వ్రతాలను పాటిస్తారు. అధర్మాలు పెచ్చు పెరిగిన కలియుగంలో బుద్ధి చెడిపోగా వేదాలనూ, బ్రాహ్మణులనూ, యజ్ఞ పురుషులనూ నోటికి వచ్చినట్టు అనరాని మాటలంటారు. తమ తమ అభిప్రాయాలకు తామే తెగ మురిసిపోతారు. వేదవిరుద్ధంగా ప్రవర్తిస్తారు. గుడ్డిగా వ్యాపించే దురాచారాలపట్ల నమ్మకం పెంచుకుంటారు. చివరకు అంధ తమసంలో పతన మవుతారు.

రజోగుణంతో నిండిన పురుషులకు మోక్షమార్గం ఉపదేశించడం కోసమే ఋషభుని అవతారం. ఏడు సముద్రాలతో కూడిన ఈ ద్వీపాలలోని జనులు దివ్యమైన ఎవని అవతార లీలలను కీర్తిస్తారో, ఎవడు ఎంతో కీర్తి గడించిన ప్రియవ్రతుని వంశంలో జన్మించాడో, ఎవడు లోకాలకు ఆది అయిన పురాణపురుషుడో అలాంటి ఋషభ దేవుడు భూలోకంలో అవతరించి కర్మ సంబంధం లేని మోక్షధర్మాన్ని ప్రబోధించాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

యోగమాయవల్ల తమకు తామై లభించిన సిద్ధులన్నిటినీ తృణీకారభావంతో తిరస్కరించాడు. అలాంటి మహావ్యక్తికి సిద్ధులకోసం ప్రయత్నించే యోగీశ్వరులు ఏ విధంగా సాటి అవుతారు?

అన్ని వేదాలకూ, అన్ని లోకాలకూ, సమస్త దేవతలకూ, బ్రాహ్మణులకూ, గోవులకూ పరమ గురు వయినవాడు, భగవంతు డయినవాడు ఋషభుడు. ఆయన చరిత్రం వింటే దుశ్చరిత్రుల దురితం తొలగిపోతుంది. శుభాలు చేకూరుతాయి. ఎవరయితే ఋషభుని చరిత్రం మిక్కిలి శ్రద్ధతో వింటారో, ఎవరు ఇతరులకు వినిపిస్తారో వారికి సుదృఢమైన భక్తి లభిస్తుంది. అటువంటి హరిభక్తి పట్ల తత్పరత కలిగిన పెద్దలైన భాగవతులు హరికృపవల్ల ధర్మ, అర్థ, కామ, మోక్షాలనే పురుషార్థాలను సాధించుకుంటారు. నానావిధ పాపకారణమయిన సంసార తాపాన్ని పోగొట్టుకుంటారు. హరిభక్తి యోగమనే అమృతస్నానం చేసి పవిత్రు లవుతారు. పరమ పురుషార్థమైన మోక్షాన్ని సిద్ధింపజేసుకుంటారు. ఈ విధంగా సప్తద్వీపాలలోని జనులు నేడుకూడా ఋషభుని మహిమను పొగడుతుంటారు.

ఆ. యాదవులకు మీకు నత్యంత కులగురు, వైన కృష్ణుఁ డెచట నైన గలఁడు;
కొలుచువారి కెల్ల సులభుఁడై మోక్షంబు, నిచ్చు (జింతసేయ నేల నీకు? 90

* పరీక్షిన్మహారాజా! యాదవులకున్నూ, మీకున్నూ (పాండవులకు) కులగురువయిన శ్రీకృష్ణుడు ఈ చోట ఆ చోట అనకుండా అన్ని చోట్లా ఉన్నాడు. కొలిచే వారికి అతడు కొంగుబంగారమై తప్పక మోక్షం ప్రసాదిస్తాడు. నీ వే మాత్రం దిగులు పడవద్దు.

సీ. నిత్యానుభూతమౌ నిజరూపలాభ నివృత్తమై తగు మహాతృష్ణ గలిగి
యతులిత విపుల మాయారచితంబైన లాభంబునకుఁ దగులంబు లేని
మతి గల్గి లోకుల నతి వేడ్కఁ గరుణించి యభయదానం బిచ్చి యందఱ కిల
నవ్యయంబై దివ్యమై మహానందమై యత్యంత సేవ్యమై యతులమైన

తే. తనదు లోకంబు చూపంగఁ దగిన యట్టి, మోక్షమార్గంబు నెఱిఁగించి ముక్త దేహుఁ
డగుచుఁ దాదాత్మ్య మొందెఁ బ్రత్యక్ష విష్ణు, వైన ఋషభుండు జనులకు నద్భుతముగ. 91

* ఋషభదేవుడు నిత్యానుభూతయైన స్వస్వరూప లాభంవల్ల తృష్ణను నివారింపజేశాడు. యోగమాయా ప్రాప్తములైన మహాసిద్ధుల చేత ఆయన బుద్ధి ఆకర్షింపబడలేదు. ఆ మహానుభావుడు లోకులందరినీ కనికరించి అభయమిచ్చాడు. నిత్యమైనదీ, దివ్యమయినదీ, ఆనంద ప్రదమైనదీ, సేవింప దగినదీ, సాటిలేనిదీ, అయిన వైకుంఠ లోకాన్ని అందింపగల మోక్షమార్గాన్ని అందరికీ ఉపదేశించాడు. ఆ తరువాత దేహమును వదలి జనులంతా ఆశ్చర్యచకితు లయ్యేటట్లు విష్ణుమూర్తితో తాదాత్మ్యం పొందాడు. ఋషభుడు సామాన్యుడు కాడు. ఆయన సాక్షాత్తుగా విష్ణువు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

-: భరతోపాఖ్యానము :-

మ. భరతుం డంత ధరాతలంబుఁ గడఁకం బాలించుచున్ ధారుణీ
శ్వరచంద్రుండగు విశ్వరూపునకు మున్ సంజాతయై యుండి ని
ర్భరకాంతిన్ విలసిల్లు పంచజని పేరం గల్గు కాంతామణిం
గర మర్థిన్ ధరఁ బెండ్లియాడె శుభలగ్నం బందు భూవల్లభా! 92

* పరీక్షిత్తుతో శుకుడు చెప్పసాగాడు. రాజా! ఋషభుని అనంతరం ఆయన పెద్దకుమారుడైన భరతుడు భూమండలాన్ని ఎంతో దీక్షతో పరిపాలించాడు. అతని కాలంలో విశ్వరూపుడనే రాజుండేవాడు. అతడు రాజులలో చంద్రునివంటివాడు. అతనికి 'పంచజని' అనే కుమార్తె ఉంది. ఆమె అత్యంత కాంతిమతి అయిన కాంతామణి. అటువంటి 'పంచజని' ని భరతుడు సుముహూర్తంలో కోరి పెళ్ళిచేసుకున్నాడు.

వ. ఇట్లు వివాహితుండై యా పంచజని వలన నహంకారంబునం బంచతన్మాత్రలు జనించిన తెఱంగున సుమతి రాష్ట్ర భృత్సుదర్శనాచరణ ధూమ్రకేతువులను నేవురు పుత్రులం బుట్టించె; నటమున్న యజనాభంబను పేరం బరఁగు వర్షంబు భరతుండు పాలించు కతంబున భారత వర్షంబు నాఁ బరగె నంత. 93

* అహంకారానికి శబ్ద, స్పర్శ, రూప, రస గంధాలనే పంచతన్మాత్రలు పుట్టినట్లు మహారాజైన భరతునికి 'పంచజని' వల్ల సుమతి, రాష్ట్రభృత్తు, సుదర్శనుడు. ఆచరణుడు, ధూమ్రకేతువు అనే అయిదుగురు కొడుకులు పుట్టారు. ఇంతకుముందు 'అజనాభ' మనే పేరుతో పిలువబడే ఈ భూభాగాన్ని భరతుడు పాలించడం వల్ల దీనికి 'భరతవర్షం'' అనే పేరు రూఢమయింది.

క. భరతుఁడు నిజపిత లేలిన, కరణినిఁ గర్మముల నెల్లఁగైకొని ప్రజలన్
హరికృప నొందుచు నేలెను, ధరణీసురవరులు వొగడ ధరణీనాథా! 94

* మహారాజైన భరతుడు తన పూర్వులు పాలించిన విధంగానే శ్రీహరి అనుగ్రహంతో బ్రాహ్మణోత్తముల ఆశీర్వాదంతో సత్కర్మలు ఆచరిస్తూ ప్రజలను పరిపాలించాడు.

సీ. భగవంతుఁడగు జగద్భరితు నల్పంబులు నధికంబు లైన పెక్కధ్వరముల
దర్శపూర్ణిమలచేఁ దగను జాతుర్మాస్యముల నగ్నిహోత్రము వలనఁ గడఁకఁ
బశుసోమములచేతఁ బలుమాఱుఁ బూజించి వేదోక్తమైన యా విమల కర్మ
ములఁ గల్గు ధర్మంబు బురుషోత్తమార్పణంబుగఁ జేయుచును మఖంబులను మంత్ర

తే. ములను బలికెడు నా దైవములను శ్రీశు, నవయవంబులు గాఁగ భూధవుఁడు ప్రేమ
ననుదినంబును బాయక ఘనత దలఁచి యఖిల రాజ్యానుసంధానుఁ డగుచు నుండె. 95

* భరతుడు అండపిండ బ్రహ్మాండాది లోకాలను భరించే భగవంతుణ్ణి చిన్నవీ, పెద్దవీ అయిన యజ్ఞాలతో ఆరాధించాడు. అమావాస్య పూర్ణిమలలో చేసే సత్కర్మలనూ, చాతుర్మాస్యల కాలంలో చేసే

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

అగ్నిహోత్రాదులనూ ఆచరించాడు. ఇంకా పశుయాగాలు, సోమయాగాలు నిర్వర్తించాడు. వేదోక్తంగా నిర్వహించిన ఆ సత్కర్మ ఫలాన్ని పరమేశ్వరార్పణం చేశాడు. యాగాలలోను మంత్రాలలోను పలికే దేవతలను వాసుదేవుని అవయవాలుగా భావించాడు. ఆ మహారాజు భగవంతుని గొప్పతనాన్ని తలచుకుంటూ భక్తి మయమైన హృదయంతో శ్రద్ధతో సమస్త రాజ్యాన్ని పరిపాలించాడు.

క. ఈ రీతిఁ గర్మసిద్ధుల, నారయ నత్యంత శుద్ధ మగు చిత్తముతో
నారాచపట్టి భరతుఁడు, ధారుణిఁ బాలించె నధిక ధర్మాన్వితుఁడై. 96

* ఈ విధంగా పరిశుద్ధమయిన చిత్తంతో, ధర్మదీక్షతో, తాను చేస్తున్న కర్మలు ఫలించేలాగా రాజకుమారు డయిన భరతుడు భూమండలాన్ని ఏలాడు.

వ. మఱియు నా భరతుడు శ్రీవత్స కౌస్తుభ వనమాలాలంకృతుండును, సుదర్శనాద్యాయుధోపలక్షితుండును, నిజభక్తజన హృదయారవింద నివాసుండును, బరమ పురుషుండును నైన వాసుదేవుని యందు నధికభక్తి ననుదినంబును జేయుచుఁ నేఁబది లక్షల వేలేండ్లు రాజ్యంబు సేసి పితృ పితామహాద్యాయాతంబగు నా ధనంబును యథార్హంబుగఁ బుత్రులకుఁ బంచి యిచ్చి బహువిధ సంపదలు గల గృహంబును బాసి పులహాశ్రమంబున కరిగె; నంత. 97

* శ్రీవత్సం, కౌస్తుభం, వనమాల అలంకరించుకొన్నవాడూ; సుదర్శనం మొదలైన పంచాయుధాలను ధరించినవాడూ; ఆత్మీయ భక్తుల హృదయ పద్మాలలో నివసించేవాడూ, పరమపురుషుడూ అయిన వాసుదేవుని పట్ల భక్తి ప్రపత్తులతో భరతుడు యాభై లక్షల వేల సంవత్సరాలు రాజ్యపరిపాలన సాగించాడు. తాత తండ్రులకాలం నుండి తరతరాలుగా సంక్రమించిన ధనరాశిని తగినట్లు తన తనయులకు పంచియిచ్చి భోగభాగ్యాలనూ, అపార సంపదనూ, రాజసౌధాలనూ వదలిపెట్టి తాను పులహాశ్రమానికి వెళ్ళిపోయాడు.

సీ. ఏ యాశ్రమంబున నిందిరాధీశ్వరుఁ డచ్చటివారల నాదరించి
ప్రత్యక్షమున నుండుఁ బాయక యెప్పుడు నట్టి రమ్యంబైన యాశ్రమమున
నిలిచి సాలగ్రామములు గల గండకీ నది యెందు నెంతయుఁ గదిసి యుండు
నచ్చోట నేకాకి యగుచును భరతుండు బహువిధ నవపుష్ప పల్లవముల

తే. నతుల తులసీ దళంబుల నంబువులను, గందమూలాది ఫలములఁ గంజములను
ఘనత నర్పించు నిచ్చలుఁ దనివిలేక, సేవ సేయుచు నుండె నా శ్రీశు హరిని. 98

* ఆ ఆశ్రమంలో శ్రీమన్నారాయణుడు ఆశ్రమవాసులను వాత్సల్యంతో ఆదరిస్తూ ప్రత్యక్ష రూపంలో నిలిచి ఉంటాడు. సాలగ్రామాలకు ఆలవాలమైన గండకీనది ఆ ఆశ్రమ సమీపంలో ప్రవహిస్తూ ఉంటుంది. అటువంటి రమణీయమైన ఆశ్రమంలో భరతుడు ఒంటరిగా ఉంటూ శ్రీహరిని నానావిధాలైన పువ్వులతో, చిగుళ్ళతో, తులసీ దళాలతో, తీర్థ జలాలతో, కమలాలతో, కందమూల ఫలాలతో అర్చిస్తూ తనివితీరా సేవ చేస్తున్నాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. దానం జేసి విగత విషయాభిలాషుండై శమదమాది గుణంబులు గలిగి యథేచ్ఛం జేసి యెడతెగక పరమపురుషుని పరిచర్యాభక్తి భరంబున శిథిలీకృత హృదయగ్రంథిం గలిగి సంతోషాతిశయంబునం బులకితాంగుండు, నానంద బాష్పనిరుద్ధావలోక నయనుండు నగుచు నిజస్వామియైన హరిచరణారవిందానుధ్యాన పరిచిత భక్తి యోగంబునం బరమానంద గంభీర హృదయంబను నమృత హ్రదంబున నిమగ్నుం డగుచుఁ దా నపుడు పూజించు పూజ నెఱుంగక యిట్లు భగవద్వ్రతంబు ధరియించి యేణాజిన వాసస్త్రిషవణ స్నానంబుల నార్ద్రకుటిల కపిశవర్ణ జటాకలాపంబులు గలిగి మార్తాండాంతర్గతుం డయిన పరమేశ్వరుని హిరణ్మయ పురుషునిగాఁ దలంచుచు నిట్లనియె. 99

* ఇటువంటి హరిసేవవల్ల భరతునికి విషయవాంఛలు నశించాయి. శమదమాది గుణసంపత్తి అలవడింది. పరమపురుషుణ్ణి భక్తి భావంతో ఎడతెగకుండా భజిస్తుంటే అహంకారమనే ముడి విడిపోయి ఆనందానుభూతి కలిగింది. ఆయన మేను పులకించింది. ఆయన కన్నులలో ఆనందాశ్రువులు పొంగిపొరలాయి.

ఇష్టదైవమైన పరంధాముని పాదపద్మాలను ధ్యానించడంవల్ల ప్రాప్తమైన భక్తియోగం కారణంగా ఆయన హృదయం పరమానందంతో నిండింది. ఆ ఆనందానుభవం అమృత సరోవరంలో అవగాహనం చేసినట్టుగా అనిపించింది. ఈ అనుభూతితో భరతునికి తాను చేస్తున్న పూజ కూడా తెలియనంత తన్మయత్వం కలిగించింది. ఈ విధంగా భగవంతుని సేవావ్రతంలో మునిగిపోయిన భరతుడు జింక చర్మం ధరించాడు. మంత్ర పూర్వకంగా మూడు వేళలా స్నానం ఆచరించాడు. నిత్యమూ స్నానంచేయడం మూలాన తల వెంట్రుకలు తడిసి వంపులు తిరిగి జడలు గట్టి రాగి రంగుతో మెరువసాగాయి.

మార్తాండ మండల మధ్యవర్తి అయిన పరమేశ్వరుణ్ణి హిరణ్మయ పురుషునిగా భావిస్తూ భరతుడు ఈలా ప్రస్తుతించాడు.

సీ. కర్మఫలంబులఁ గడఁక నిచ్చుచు మనో వ్యాపారమున నిట్టి యఖిలలోక
ములఁజేసి యా లోకములకు నంతర్యామి యగుచుఁ బ్రవేశించి యంత మీఁద
నానంద రూప మైనట్టి బ్రహ్మముఁ గోరు చున్న జీవునిఁ దనలోని యోగ
శక్తిచేఁ దగ ననిశంబుఁ బాలన సేయు చుండి యంతటను మర్తాండమధ్య

ఆ. వర్తి యగుచు నిట్లు వఱలుచు జగముల, యందు నుండి ప్రకృతిఁ బొంద కంత
నతుల దివ్యమూర్తియైన యానంద రూ, పమును శరణ మొందె భరతవిభుఁడు. 100

* పరమేశ్వరా! జీవులకు కర్మఫలాలను ప్రసాదించేవాడవు. కేవలం సంకల్ప మాత్రంతో ఈ లోకాలను సృష్టించావు. మరి నీవే ఈ లోకాలలో అంతర్యామివై ఉన్నావు. ఆనంద స్వరూప మయిన బ్రహ్మాన్ని అందుకోవాలనే జీవులను నీ యందలి యోగశక్తితో కాపాడుతున్నావు. సూర్య మండలం మధ్యభాగంలో ప్రకాశిస్తూ సమస్త లోకాలలో నిండి ప్రకృతికి అందకుండా ప్రకాశిస్తున్నావు- అంటూ ఆనందమయుడూ దివ్యమంగళ స్వరూపుడూ అయిన భగవానుణ్ణి భరతుడు శరణు వేడాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. అంత నాభరతుం డొక్కనాఁ డా మహానదిం గృతాభిషేకుండయి ముహూర్త త్రయం బంతర్జలంబు లందుఁ బ్రణవోచ్చారణంబు సేయుచుండు సమయంబున నిర్భరగర్భిణియగు నొక్క హరిణి జలార్థినియై యొంటి జలాశయ సమీపంబునకు వచ్చి, జలపానంబు సేయునెడ నా సమీపంబున మృగపతి గర్జించి లోకభయంకరంబుగ నాదంబు సేయ నాహరిణి స్వభావంబున భీత యగుటం జేసి బెగ్గడిలి హరివిలోకనవ్యాకుల చిత్తయై దిగ్గన నదరి గగనంబునకు నెగిరి , యపగత తృష యగుచు నది నుల్లంఘించు నెడ నధిక భయంబునం జేసి యా గర్భంబు యోని ద్వారంబున గళితంబై జలంబులం బడియె; నా హరిణి యుల్లంఘనాది భయంబునం జేసి తత్తీరంబున నుండు గిరిదరింబడి శరీరంబుఁ బాసె; నంత నా హరిణపోతంబు జలంబులం దేలుచున్న భరతుండు గను విచ్చి చూచి కరుణార్ద్ర చిత్తుండై మృత జనని యగు నా హరిణపోతంబును దన యాశ్రమంబునకుం గొంపోయి మిక్కిలి ప్రీతిం జేసి యుపలాలనంబు సేయుచుండఁ బోషణ పాలనప్రీణన లాల నానుధ్యానంబుల భరతునకు నాత్మనియమంబు లైన అష్టాంగయోగంబులును బరమ పురుష పూజా పరిచర్యాదులు నొక్కొక్కటిగఁ గ్రమక్రమంబునం గొన్ని దినంబులకు సమస్తంబును నుత్సన్నం బయ్యె; నంత. 101

* ఒకనాడు భరతుడు గండకీ నదిలో స్నానంచేసి మూడు మహూర్తాలకాలం నీటిలో నిలబడి ప్రణవం జపిస్తున్నాడు. అపుడు నిండు చూలాలయిన లేడి ఒకటి నీరు తాగాలని ఒంటరిగా నదీతీరానికి వచ్చింది. అదినీరు త్రాగుతుండగా ఆ నదీ సమీపంలో ఒక సింహం దిక్కులు దద్దరిల్లేటట్లు భయంకరంగా గర్జించింది. పుట్టుకతోనే భయ స్వభావం గలిగిన ఆ లేడి ఆ ధ్వనిని విని అదిరిపడింది. ఆ హరిణాంగన తత్తరపాటుతో దప్పిక తీర్చుకోకుండానే ఆకాశంవైపు అమాంతం ఎగిరి ఆవలకు ఒక్క దూకు దూకింది. అలా అకస్మాత్తుగా కలిగిన భయంతో లంఘించడంలో దాని గర్భంలోని పిల్ల జారి నదీ జలాలలో పడింది. ఆందోళనతో ఒక్కసారిగా దూకటంలో తల్లి జింక ఆ నదీ తీరంలోని కొండరాతి మీద పడి ప్రాణాలు విడిచింది. అపుడు ఆ నదీజలాలలో విలవిలలాడుతూ మునిగి తేలుతున్న లేడి పిల్లను చూచిన భరతుని హృదయం తల్లడిల్లింది. దయార్ద్రచిత్తుడైన భరతుడు ఆ తల్లి లేని పిల్లను తన ఆశ్రమంలోనికి తీసుకొని వచ్చాడు. ఆ బాలకురంగాన్ని ఎంతో గారాబంతో సాకడం మొదలు పెట్టాడు. దానిని లాలించడం పాలించడంలో, దానిని ముద్దుగా పెంచి పెద్ద చేయడంలో ఆసక్తుడై క్రమంగా భరతుడు తన నిత్యకృత్యాలయిన అష్టాంగ యోగాలనూ, భగవంతుని పూజాకైంకర్యాలనూ మరిచిపోయాడు. క్రమక్రమంగా అతని నిత్యనైమిత్తిక క్రియాకలాపాలు ఒక్కొక్కటే మూలబడ్డాయి.

క. ఘనతపము చలన మొందుట, యును భరతుం డెఱుఁగ కాత్మయోగంబునఁ జ
య్యనఁ బాసె హరిణపోతముఁ, దన మదిలో నిల్పి ప్రీతిఁ దప్పక పలికెన్. 102

* తాను తపస్సుకు దూరం కావడాన్ని అతడు గుర్తించలేదు. తన ఆత్మ యోగానికి విఘ్నం వాటిల్లిందని అతడు గమనించలేదు. అస్తమానం ఆ జింకపిల్లతో ఆడుతూ పాడుతూ దానిమీది గారాబంతో తన మనస్సులో ఈలా అనుకున్నాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఉ. అక్కట! తల్లిఁ బాసి హరిణార్భక మాప్తులు లేమిఁజేసి యే
దిక్కును లేకయున్న నిటఁ దెచ్చితి, నాయెడ నీ మృగార్భకం
బెక్కుడు ప్రేమఁ జేసి చరియించుచు నున్నది; నాదు సన్నిధిన్
మక్కువ చేసి దీనిఁ గడు మన్ననలం దగఁ బ్రోతు నెంతయున్. 103

* పాపం ! ఆ జింక పిల్లకు తల్లిలేదు. ఆప్తులా అసలు లేరు. దిక్కెవ్వరూ లేని కారణం వల్ల ఈ జింక పిల్లను ఇక్కడికి తీసుకొని వచ్చాను. నే నంటే దీనికి ఎంతో ప్రేమ. నా దగ్గరే నన్నంటి పెట్టుకొని తిరుగుతుంది. అందుచేత నేను నాచేత నయినంత వరకు ఈ తల్లిలేని పిల్లను తప్పక కాపాడుతాను.

క. శరణని వచ్చిన జంతువుఁ, గరుణం గను విచ్చి చూచి కాచినఁ బుణ్యం
బరయఁగ నధికం బని మున్, కర మెఱిఁగించెను మునీంద్రగణములు ప్రేమన్. 104

* నీవే దిక్కంటూ కాళ్లబడ్డ ఏ జంతువు నయినా సరే కనికరంతో కన్నెత్తి చూచి కాపాడడం కంటే మహాపుణ్యం మరేదీ లేదని సన్మునీంద్రులు చెప్పారు.

వ. అని యిట్లు హరిణపోతంబుం దన యాశ్రమంబున నత్యాసక్తిం జేసి యాసన శయనాటనస్నాన సమిత్కుశ కుసుమ ఫల పలాశ మూలోదకాహరణ దేవపూజాజపాదుల యెడం దన యొద్దన యునిచి కొనుచు, వృక సాలా వృకాది క్రూరమృగంబుల వలని భయంబున వనంబుల వెనువెంటం దిరుగుచు నధిక ప్రణయభర పరీతహృదయుం డగుచు నతి స్నేహంబునం జేసి కొంతసేపు స్కంధంబుల వహించుచు, మఱి కొంత తడ వురంబున నుత్సంగంబున నుంచికొని లాలించుచు సంతసంబు నొందు; మఱియు నా భరతుండు నిత్య నైమిత్తికాది క్రియాకలాపంబు నిర్వర్తించు నెడ నంత నంత లేచి హరిణకుణకంబుం జూచుచుఁ గించిత్సుష్ఠ హృదయుండై దాని నాశీః పరంపరల నభిసంధించుచుఁ జుంబనాదులం బ్రీతి సేయుచు నతిమోహంబునం బెంచుచుండునెడ. 105

* ఇలా భావించినవాడై భరతుండెంతో ఆసక్తితో అనురాగంతో లేడి పిల్లను సాకడం మొదలు పెట్టాడు. కూర్చున్నప్పుడు, పడుకున్నప్పుడు, ఎక్కడికయినా వెళ్ళినప్పుడు, స్నానం చేసేటప్పుడు, సమిధలు ఏరి తెచ్చుకొనేటప్పుడు, దర్భలు నీళ్ళ తెచ్చుకొనేటప్పుడు, దుంపలు త్రవ్వి తెచ్చుకొనేటప్పుడు, నీళ్ళు తెచ్చుకొనేటప్పుడు దేవతార్చన చేసేటప్పుడు చివరకు జపం చేసేటప్పుడు కూడా అతడు ఆ బాలహరిణాన్ని తన ప్రక్కనే అట్టిపెట్టుకొనేవాడు. తోడేళ్ళు, నక్కలు మొదలైన క్రూరమృగాలు జింక పిల్లను ఏం చేస్తాయో అని దాని వెనువెంట అడవులకు వెళ్ళేవాడు. రానురాను ఆ జింకపై మమకారం ఎక్కువవుతుంటే దాన్ని భుజాలపై కెక్కించుకొనే వాడు. గుండెలపై పడుకోబెట్టుకొనేవాడు. ఒడిలో చేర్చుకుని బుజ్జిగించేవాడు. నిత్యనైమిత్తిక కర్మలు ఆచరించేటప్పుడు కూడా అప్పుడప్పుడు లేచి జింక పిల్ల ఏమయిందో అని చూచేవాడు. ఆ జింకపిల్ల కనబడఁగానే మనసు కుదుటపరచుకొనేవాడు. ఒక్కొక్కప్పుడు ఆ లేడిపిల్లను దీవించేవాడు. నానాటికి ముద్దు మురిపాలతో పెంచుకుంటూ దానిమీద మోహం పెంచుకున్నాడు భరతుడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

చ. గురువులు వాఱి బిట్టుఱికి కొమ్ములఁ జిమ్ముచు నంత నంత డ
గ్గఱుచును గాలు ద్రవ్వుచు నఖంబుల గీఱుచు గాసి సేయుచున్
నొఱగుచు ధారణీశ్వరుని యూరువులన్ శయనించి యంతలో
నఱకడ యెక్కుచుం బొదలి యాడుచు నా హరిణంబు లీలతోన్. 106

* ఆ బాలకురంగం చెంగుచెంగున పరుగులు తీస్తూ దుముకుతూ ఉన్నట్టుండి ఆ రాజర్షిని రాచుకొనేది. కొమ్ములతో గోకేది. దగ్గరికి వస్తూ కాళ్లు రాస్తూ గిట్టలతో గీకుతూ మారాం చేసేది. ఒక్కోసారి భరతుని తొడలపై హాయిగా పడుకుని చెంగుమంటూ లేచి భుజాల మీదికి ఎక్కి ఆడుకునేది.

తే. గరిమ నీ రీతి మెల్లన కెరలు వొడిచి, చెలఁగి యాడంగ భరతుండు చిత్తమందు
సంతసిల్లుచునుండె నాశ్రమముఁ బాసి, హరిణడింభక మంతలో సురిఁగి చనిన. 107

* పరీక్షిన్నరేంద్రా! ఆ జింక పిల్ల ఈ విధంగా తనపై బడి ఆట లాడుతున్నా రాజర్షి భరతుడు సంతోషించేవాడేగాని ఏ మాత్రం ఆగ్రహించే వాడు కాడు. పైగా ఎంతో మురిసిపోయేవాడు. ఇలా ఉండగా ఒకనాడు ఆ లేడిపిల్ల ఆశ్రమం విడిచి పారిపోయింది.

వ. భరతుండంతం దన్మృగశాబకంబు గానంబడమికి వ్యాకులచిత్తుం డగుచు నష్టధనుండునుం బోలె
నతిదీనుండై కరుణతోడం గూడి తద్విరహవిహ్వల మతియై దానిన తలంచుచు నతిశోకంబుతో
మనంబున దుఃఖించి యిట్లనియె. 108

* ఆ లేడిపిల్ల కనిపించక పోయేసరికి భరతునికి మనసు చెదరి పోయింది. ధనం పోగొట్టుకొన్న వానిలాగ అతడు దిగాలు పడ్డాడు. బెంగతో బాధతో మనస్సులో తహతహలాడుతూ మాటి మాటికి జింకను తలచుకొంటూ వాపోయాడు.

తే. హరిణపోతంబ! నీకు వనాంతమందుఁ, గ్రూరమృగబాధ లేకుండఁ గోరుచుండఁ,
దలఁగి పోయితె యనుచుఁ జిత్తంబునందు, రాజవృషభుఁడు భరతు డారాట మొంది. 109

* " ఓ జింకపిల్లా! అడవిలోని క్రూరమృగాల బాధ నీ కే మాత్రం లేకుండా నేను జాగ్రత్తపడ్డాను. అయినా నీవు నా కనులు గప్పి వెళ్ళి పోయావా" అంటూ భరతుడు ఎంతగానో ఆరాటపడ్డాడు.

తే. తల్లి చచ్చిన హరిణపోతంబు వచ్చి, పుణ్య హీనుండ నగు నన్నుఁ బొంది పాసె,
నేమి సేయుదు? నే నింక నెట్లు గందుఁ?, జేరి యే రీతిఁ గాంచి రక్షించుకొందు? 110

* "అయ్యో! తల్లి చచ్చిన ఈ జింకపిల్ల దురదృష్టవంతుడ నయిన నా పాలబడింది. ఇప్పుడు తప్పించుకొని పోయింది. ఇంక నేనేమి చేయాలి? అసలు ఆ జింకపిల్లను ఈ జన్మలో మళ్ళీ చూస్తానా? దాన్ని ఇదివరకు లాగా గారాబంగా కాపాడుకోగలనా?"

క. కట్టా! యీ యాశ్రమమునఁ, బుట్టిన తృణచయము మేసి పొదలిన హరిణం
బిట్టట్టుఁ దిరుగు చుండఁగఁ, బట్టి మృగేంద్రుండు గొట్టి బాధించె నొకో! 111

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* "అయ్యో! ఈ ఆశ్రమంలో మొలిచిన పచ్చిగడ్డి పరకలు తిని నవనవలాడుతూ అటునిటూ తిరుగుతున్న నా లేడిపిల్లను ఏ సింహం పొట్టనపెట్టుకుందో!"

వ. ఇట్లు భరతుండు హరిణకుణక క్షేమంబు గోరుచు నెప్పుడు వచ్చి నన్ను సంతోషపఱచు? నానా ప్రకారంబులైన తన గతులచేత నన్ను నెప్పుడానందంబు నొందించు? ధ్యానసమాధి నున్నప్పుడు నన్నుఁ గొమ్ముల గోకుచు నుండు; నట్టి వినోదంబు లెప్పుడు గనుఁగొందు? దేవ పూజా ద్రవ్యంబులు ద్రొక్కి మూర్కొనినం గోపించి చూచినం గుమారుండునుంబోలె దూరంబునకుం జని నిలిచి మరల నేఁ బిలిచిన వెనుక నిలిచియుండు; నిట్టి మెలఁకువ స్వభావంబు గలుగుట యెట్టు? లీ భూదేవి యెంత తపంబు చేసినదియో? ఏ హరిణ పాదస్పర్శంబులం బవిత్రమైన భూమి స్వర్గాపవర్గకాములైన మునులకు యజ్ఞార్హయగు నట్టి హరిణ పోతంబు నెట్లు గనుఁగొందు? నదియునుంగాక భగవంతుడగు చంద్రుండు మృగపతిభయంబున మృత జననియు, స్వాశ్రమపరిభ్రష్టంబునైన మృగశాబకంబును గొనిపోయి పెంచుచున్నవాఁడో! మున్ను పుత్ర వియోగతాపంబును జంద్రకిరణబులం బాపుదు; నిపుడు హరిణపోతంబు దన శరీర స్పర్శంజేసి చంద్రకిరణంబులకన్న నధికం బగుచుం బుత్ర వియోగతాపంబు నివర్తింపఁజేసె ననుచుం బెక్కు భంగుల హరిణ నిమిత్తంబులైన మనోరథంబుల చేతం బూర్వకర్మవశంబున యోగభ్రష్టుండగు భరతుండు భగవదారాధనంబు వలన విభ్రంశితుం డగుచు నితరజాతింబుట్టిన హరిణపోతంబు మీఁది మోహం బగ్గలం బగుచుండ నుండెనని పలికి శుకయోగీంద్రుండు మఱియు నిట్లనియె. 112

* ఇలా అనుకుంటూ, లేడిపిల్ల క్షేమంగా ఉండాలని భరతుడు మనసులో కోరుకుంటూ మళ్ళీ ఈ విధంగా తహతహలాడాడు. ఆ జింక పిల్ల ఎపుడు నా దగ్గరకు వచ్చి నన్ను సంతోషపెడుతుందో! నానావిధాలయిన తన నడకల హోయలుతో నన్నెపుడు మురిపిస్తుందో!

నేను ధ్యానం చేసుకొనేటప్పుడు నన్ను కొమ్ములతో గోకేదికదా! మరల ఆలాంటి మనోవినోదాలు నేనెపుడు అనుభవిస్తానో! దేవపూజకని తెచ్చిన వస్తువులను తొక్కి వాసన చూసినపుడు నేను కోపంగా చూస్తే చప్పున చిన్న బిడ్డలాగా దూరంగా పోయి, ఆ తరువాత నేను పిలువగానే మెల్లగా వచ్చి నా వెనుక నిలుచుండేది. ఇంత తెలివితేటలతో మసలుకొనే స్వభావం దాని కెలా అబ్బిందో! ఈ భూదేవి ఎంత పుణ్యం చేసుకుందో; ఇటువంటి జింక పిల్ల పాదస్పర్శవల్ల ముక్తి కాములైన మునుల యజ్ఞవాటిక కావటానికి యోగ్యత సంపాదించుకుంది.

ఇప్పు డా హరిణ శాబకం కోసం నే నెక్కడని వెదకను? తల్లిని పోగొట్టుకుందనీ, ఆశ్రమంనుండి పారిపోయి వచ్చిందనీ, జాలిపడి సింహాల నోట్లో పడకుండా భగవంతుడయిన చంద్రుడు ఆ జింకపిల్లను ఎత్తుకునిపోయి పెంచుకుంటున్నాడేమో!"

"పూర్వం నేను పుత్ర వియోగ తాపాన్ని చంద్ర కిరణాలతో శాంతింప జేసుకుండే వాణ్ణి. తర్వాత ఈ జింకపిల్ల చంద్రకిరణాలకంటే చల్లనైన తన శరీర స్పర్శతో ఆ సంతాపాన్ని పోగొట్టింది" అని హరిణ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

శాబకాన్ని గురించి పరిపరివిధాలుగా భావించి పరితపించుతున్న భరతుడు యోగభ్రష్టు డయ్యాడు. భగవంతుణ్ణి ఆరాధించడం మానుకున్నాడు. మృగజాతిలో పుట్టిన జింకపిల్ల మీద మమకారం పెంచుకున్నాడు. అని శుక యోగీంద్రుడు పరీక్షిన్నరేంద్రునికి భరతుని కథ చెబుతూ మళ్లీ ఈలా అన్నాడు.

సీ. జననాథ! మున్ను మోక్షవిరోధ మని పాయఁగా రాని పుత్రాదికంబునెల్లఁ
బాసి తపస్వియై భరతుండు హరిణ శాబక పోషణంబునఁ బాలనమున
నతి లాలనప్రీణనానుషంగంబుల మూషకబిల మతిరోషమునను
సర్పంబు సొచ్చిన చందంబునను యోగ విఘ్నంబు మిక్కిలి విస్తరిల్లెఁ

ఆ. గాన నెంతవానికైనను గాలంబు, గడవ రామి నట్లు గాక పోదు
పరమమునుల కైనఁ బాయవు కర్మంబు, లొరు లనంగ నెంత? నరవరేణ్య! 113

* ఓ రాజా! పూర్వం భరతుడు ముక్తి మార్గానికి ఆటంకమనే భావనతో ఇల్లు, ఇల్లాలు, పిల్లలు మొదలైన సమస్తమూ వదలిపెట్టి తపస్వి అయ్యాడు. అయితే ఇంతలో ఒక జింకపిల్ల అతనికి తటస్థ పడింది. దానిని లాలించి పాలించాడు. బుజ్జగించడం, పెంచడంలో నిమగ్నమైనాడు. కోడెత్రాచు ఎలుక కన్నంలో ప్రవేశించినట్లు వారింప రాని విఘ్నం అతనిలో చోటుచేసుకుంది. భ్రష్టుణ్ణి చేసింది. ఎటువంటి వారికయినా విధిని దాటడం ఏమాత్రం సాధ్యం కాదు. మహర్షుల కయినా కర్మబంధాలను తప్పుకోవడం సాధ్యం కాదు; అటువంటప్పుడు సామాన్యుల సంగతి చెప్పేదేముంది.

వ. ఇట్లు భరతుండు మృగవియోగ తాపంబు నొందుచుండు నెడ నా మృగశాబకంబు సనుదెంచిన సంతసిల్లుచుండె; నంత నొక్కనాఁడు. 114

* ఈ విధంగా భరతుడు బాధపడుతున్న సమయంలో ఆ జింకపిల్ల తిరిగి వచ్చింది. దానిని చూచి భరతుడెంతో సంబరపడ్డాడు. ఇలా కొంతకాలం గడిచి పోయింది.

మ. భరతుం డల్లన నంత్యకాలము వెసం బ్రాపింపఁగా నప్పు డా
హరిణంబుం గడుభక్తిఁ బుత్రుగతి నత్యాసక్తి వీక్షింప నా
హరిణంబుం దన యాత్మలో నిలిపి దేహం బంతటం బాసి తా
హరిణీగర్భమునన్ జనించి హరిణంబై యొప్పెఁ బూర్వస్మృతిన్. 115

* భరతునికి చివరి క్షణం రానే వచ్చింది. ఆ అంత్యకాలంలో కన్నకొడుకు వైపు చూస్తున్నట్టు ఆ జింకవైపు ఆసక్తితో చూస్తూ మనసులో ఆ జింకనే భావించుకుంటూ భరతుడు ప్రాణాలు విడిచాడు. అయినా అతనికి పూర్వస్మృతి మాత్రం పోలేదు.

వ. ఇట్లు భరతుండు హరిణీగర్భంబునం బుట్టియు భగవ దారా ధన సామర్థ్యంబునం దన మృగత్వకారణంబుఁ దెలిసి కడుందాపంబు నొందుచు నిట్లనియె. 116

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఈ విధంగా భరతుడు లేడికడుపున పుట్టినా, పూర్వజన్మంలో భగవంతుణ్ణి ఆరాధించిన పుణ్యపరిపాకం చేత తానెందుకు జింకగా పుట్టవలసి వచ్చిందో తెలుసుకుని బాధపడుతూ ఈ లాగున అనుకున్నాడు.

ఉ. రాజులు ప్రస్తుతింప సురరాజసమానుఁడనై తనూజులన్
రాజులఁ జేసి తాపసులు రాజఋషీంద్రుఁ డటంచుఁ బల్కఁగాఁ
దేజము నొంది యా హరిణ దేహమునందలి ప్రీతిఁజేసి నా
యోజ సెడంగ నేఁ జెడితి యోగిజనంబులలోన బేలనై. 117

* రాజు లందరూ నన్ను తెగ పొగిడారు. నేను దేవేంద్ర వైభవాలను తనివితీరా అనుభవించాను. నా కుమారులను రాజులుగా చేసి రాజ్యభారం అప్పగించి, అడవికి వచ్చి తపస్వినైనాను. తాపసు లందరూ నన్ను గొప్ప రాజర్షి అని గౌరవించారు. చివరకు ఒక జింకపిల్ల మీద మోహం పెంచుకుని నా గత వైభవమంతా పోగొట్టుకొని సాటి యోగులలో భ్రష్టుడ నయిపోయాను.

వ. ఇట్లు శ్రీహరి శ్రవణ మనన సంకీర్తనారాధనానుస్మరణాభియోగంబులం జేసి యశూన్య సకలయామంబగు కాలంబు గల నాకు హరిణపోతస్మరణంబు కతంబున యోగవిఘ్నంబు ప్రాప్తంబయ్యె; మోక్షదూరుండనైతి నని నిగూఢ నిర్వేదుం డగుచుఁ దల్లిం బాసి క్రమ్మఱ నుపశమశీల మునిగణ సేవితంబయి భగవత్క్షేత్రంబైన సాలతరునిబిడ తమ గ్రామసమీపపులస్త్య పులహాశ్రమంబునకుం గాలాంజన పర్వతంబు వలనఁ జనుదెంచి యందు మృగదేహత్యాగావసానంబు గోరుచు సంగంబు విడిచి యేకాకి యగుచు శుష్క పర్ణ తృణవీరు దాహారుండై మృగత్వనిమిత్తం బగు నా నదీతీర్థంబు నందు దత్తీరోదక క్లిన్నంబగుచు నుండు శరీరంబు విడిచె నని శుక యోగీంద్రుండు పరీక్షిన్నరేంద్రునకు వినిపించి మఱియు నిట్లనియె. 118

* హరికథలను వినడం, హరిని తలచుకోవడం, హరినామ కీర్తనం చేయడం, హరిపూజలు చేయడం, హరిభక్తుల ననుసరించడం, మొదలైన సత్కర్మలలో క్షణకాలం కూడా వ్యర్థం చేయని నాకు ఈ లేడి పిల్లవల్ల విఘ్నం కలిగింది. మోక్షానికి దూరమయ్యాను అని లోలోపల మథన పడ్డాడు. ఆ తర్వాత తన జన్మకు కారణమయిన తల్లి జింకను వదలి కాలాంజన పర్వతాన్ని విడిచిపెట్టి దట్టమైన సాల వృక్షములచే నిండిన సాలగ్రామ సమీపంలో ఉన్న పులస్త్య పులహాశ్రమం చేరుకున్నాడు. ఆ ఆశ్రమంలో శాంతస్వభావులైన మునీశ్వరు లున్నారు. అది ఒక భగవత్ క్షేత్రం. అక్కడికి వచ్చి తనకు ప్రాప్తించిన హరిణ దేహాన్ని వదలిపెట్టడానికి తగిన సమయం కోసం ఎదురు చూడసాగాడు. ఎవరితోనూ సంబంధం లేకుండా ఒంటరిగా ఉండి ఎండిన ఆకులూ, గడ్డిపరకలూ, తీగదుబ్బలూ తింటూ తన జింక జన్మకు కారణ మయిన ఆ నదీ తీర్థంలోనే బ్రతుకు ముగించాలని కోరుతూ కాలం గడిపాడు. చివరకు ఆ పుణ్యనదిలో స్నానం చేస్తూనే తన హరిణ శరీరం వదలిపెట్టాడు- అని శుకయోగీంద్రుడు పరీక్షిత్తునకు చెప్పి ఆ తరువాతి వృత్తాంతం ఈలా వినిపించాడు.

సీ. హరిణ దేహముఁ బాసి యంత నాంగిర సాహ్వయుండు శుద్ధుఁడుఁ బవిత్రుండు ఘనుఁడు
శమదమఘనతపస్స్వాధ్యాయ నిరతుండు గుణగరిష్ఠుఁడు నీతికోవిదుండు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నైన బ్రాహ్మణునకు నాత్మజుండై పుట్టి సంగంబు వలనను జకితుఁ డగుచుఁ
గర్మ బంధంబుల ఖండింపఁ జాలు నీశ్వరుని నచ్యుతు నజు శ్రవణ మనన

తే. ములను హరిచరణధ్యానములను విఘ్న, భయమునను జేసి మనమందుఁ బాయనీక
నిలిపి సంస్తుతి సేయుచు నిలిచి యుండె, భరితయశుఁడైన భరతుండు పార్థివేంద్ర! 119

* మహారాజా! భరతుడు లేడి దేహాన్ని వదలిపెట్టి తరువాతి జన్మలో ఆంగిరస గోత్రుడైన ఒక బ్రాహ్మణునికి కుమారుడుగా పుట్టాడు. ఆ బ్రాహ్మణుడు పవిత్రుడు. సద్వంశ సంభవుడు. శమదమాది గుణ సంపన్నుడు. తపోనిరతుడు. వేదాధ్యయనం చేసేవాడు. సుగుణ గరిష్ఠుడు. నీతి కోవిదుడు. అటువంటి బ్రాహ్మణునికి భరతుడు పుత్రుడుగా జన్మించాడు. పుట్టినది. మొదలు సంసార బంధాలకు దూరంగా ఉన్నాడు. కర్మ బంధాలను త్రెంపి వేసేవాడూ, సర్వేశ్వరుడూ, అచ్యుతుడూ, జననం లేనివాడూ అయిన విష్ణుమూర్తి పాదాలను నిరంతరం ధ్యానిస్తూ ఆయన కథలను ఆలకిస్తూ మళ్లీ ఎటువంటి ఆటంకమూ రాకుండా ఆయనను సంస్తుతిస్తూ యశోభరితుడైన భరతుడు కాలం గడప సాగాడు.

వ. ఇట్లాంగిరసుండు ప్రథమభార్యయందుఁ బుత్రనవకంబును, గనిష్ఠ భార్యయందు స్త్రీపురుషుల నిద్దఱను గలుగం జేసిన నందుఁ బురుషుండు పరమ భాగవతుండును రాజర్షి ప్రవరుండును నుత్పృష్ట మృగశరీరుండను జరమశరీరంబునం బ్రాప్తవిప్రశరీరుండును నగు భరతుండయ్యె; నతం డా జన్మంబున నన్యజన సంగంబు జన్మపరంపరలకుఁ గారణం బని యత్యంత భయంబు నొంది కర్మబంధ విధ్వంసన శ్రవణస్మరణాదుల శ్రీహరి యనుగ్రహంబునం బూర్వజన్మపరంపరల సంస్మరించుచుఁ దన స్వరూపంబు నున్మత్తజడాంధబధిర రూపంబుల లోకులకుం జూపుచుండె, నంత. 120

* ఆ బ్రాహ్మణునికి ఇద్దరు భార్యలు. పెద్ద భార్యకు తొమ్మిది మంది పుత్రులు పుట్టారు. చిన్న భార్యకు ఒక కుమార్తె, ఒక కుమారుడు జన్మించారు. ఆ చిన్న భార్య కుమారుడే మన భరతుడు. పరమ భాగవతుడూ, రాజర్షిపుంగవుడూ అయిన భరతుడు తన హరిణ శరీరాన్ని పరిత్యజించి ఈ జన్మలో బ్రాహ్మణుని ఇంట జన్మించాడు. ఇతరులతోడి సాంగత్యం జన్మపరంపరలకు కారణ మౌతుందని భయపడిన భరతునికి శ్రీహరి అనుగ్రహంవల్ల పూర్వజన్మ స్మృతి కలిగింది. అందువల్ల అతడు బంధవిముక్తి కోసం ఉన్మత్తుడుగా, జడుడుగా, అంధుడుగా, చెవిటి వాడుగా లోకులకు కనిపిస్తూ జీవితం గడుపుతున్నాడు.

మ. జనకుండాంగిరసుండు నాత్మజుని వాత్సల్యంబునం బెంచుచుం
దనరం జౌలముఖాగ్ర్య కర్మముల చేతన్ సంస్కృతుం జేసి పా
యని మోహంబున నిచ్చలుం గడఁక శౌచాచారముల్ సెప్పినన్
ఘనుఁ డా భాగవతుం డసమ్మతిని దత్కర్మంబులం గైకొనెన్. 121

* భరతుని తండ్రి చిన్న కుమారుణ్ణి ఎంతో గారాబంగా పెంచాడు. పుట్టు వెంట్రుకలు తీయించడం మొదలైన సంస్కారాలు చేయించాడు. కుమారునిమీద ఉన్న అనురాగాతిశయంతో నిత్యమూ శౌచసదాచారాలు నేర్పాడు. అవి ఏ మాత్రం తనకు ఇష్టం లేకున్నా భరతుడు విధేయతతో వాటిని నేర్చుకున్నాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. ఇట్లు బ్రాహ్మణకుమారుండు గర్మంబులయందు నిచ్చలేక యుండియును బితృనియోగ నిర్బంధంబునం బితృసన్నిధి యందు యసమీచీనంబుగా వ్యాహృతి ప్రణవ శిరస్సహితం బగునట్లు గాయత్రీ మంత్రోపదేశంబు నొంది చైత్రాది చతుర్మాసంబుల సమవేతంబుగ వేదంబుల నధ్యయనంబు సేయుచుండె; జనకుండాత్మజుని శిష్టాచారంబుచే శిక్షింపవలయు నను లోకాచారంబు ననువర్తించి యాత్మభూతుండగు నాత్మజునందు నభినివేశిత చిత్తుం డగుచు శౌచాచమనాధ్యయన వ్రత నియమగుర్వనల శుశ్రూషణాదికంబుల ననభియుక్తంబు లయినం బుత్రునిచే నొనరింపించుచు నప్రాప్తమనోరథుం డయ్యె; నంత. 122

* బ్రాహ్మణ కుమారుడయిన భరతునికి కర్మలంటే ఏ మాత్రం ఆసక్తి లేకపోయినా, బోధించేవాడు తండ్రి కావడం వల్ల వాటిని పాటించడం తప్పనిసరి అయింది. తండ్రి దగ్గర ప్రణవం వ్యాహృతులతో కూడిన 'గాయత్రి' మంత్రోపదేశం పొందాడు. ప్రతి సంవత్సరం తప్పకుండా చైత్ర, వైశాఖ, జ్యేష్ఠ, ఆషాఢ మాసాలలో ఇతరులతో కలిసి వేదాధ్యయనం చేశాడు. తండ్రి కుమారునకు శిష్టాచారం నేర్పాలనే లోకాచారం మేరకు తన కుమారుడైన భరతునికి అతని తండ్రి శౌచవిధి, ఆచమనవిధి, అధ్యయనవిధి, వ్రతవిధి మొదలైన నియమాలను అగ్ని ఆరాధనం గురు శుశ్రూషవంటి సత్కార్యాలను నేర్పాడు. అయినా కుమారునికి వాటిపట్ల అభినివేశం లేకుండటం గుర్తించి తన ప్రయత్నం యావత్తూ వ్యర్థమయిందనీ, తన కోరిక నెరవేరలేదనీ నిరాశ పడ్డాడు.

క. ఈ రీతిని గొడుకున కా, చారంబులు గఱపి చింత సద్గ్రహమున సం
సారి యగుచుండి విప్రుడు, బోరన దేహంబుఁ బాసి పోయినమీఁదన్. 123

* ఈ విధంగా తన తనయునికి సదాచారాలు నేర్పే ప్రయత్నం చేసి కొంతకాలం సంసార జీవితం సాగించి ఆంగిరస గోత్రజుడైన ఆ విప్రుడు ఆకస్మికంగా పరలోకగతుడైనాడు.

ఆ. తల్లి తండ్రితోడఁ దా నగ్నిఁ జొచ్చిన, నతని మహిమ లెఱుఁగ కంతలోన
సవతి తల్లి కొడుకు లవినీతు లగుచును, శాస్త్రవిద్య లతనిఁ జదువనీక. 124

* తండ్రి చనిపోగానే తల్లి భర్తతో సహగమనం చేసింది. సవతి తల్లి కొడుకులు అవినీతిపరులు. అందుచేత వారు భరతుని గొప్పతనాన్ని తెలుసుకోలేకపోయారు. వారు భరతుని శాస్త్రాదులు కూడా చదువనీయలేదు.

వ. ఇట్లు బ్రాహ్మణకుమారుని సవతితల్లి కొడుకులు వేద విద్యల వలనం బాపి గృహకర్మంబుల నతని నియమించిన. 125

* ఈ విధంగా తండ్రి మరణానంతరం సవతి తల్లి కొడుకులు భరతుణ్ణి వేదవిద్యలు చదువనీయకుండా ఇంటి పనులు చేయమని శాసించారు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

;

క. ధరణీసురోత్తముఁడు దా, నరుదుగఁ దమవారు సెప్పినవి యెల్లను నే
మఱ కందుఁ బ్రీతిసేయక, నిరతము గృహకర్మ మట్లు నెఱపుచు నుండెన్. 126

* అయినా భరతుడు వారు చెప్పిన పనులను ఏ మాత్రం కాదన కుండా, పనులలో ఏమాత్రం ఏమరుపాటు లేకుండా చేస్తున్నాడు. అయితే ఆ పనులపట్ల అతనికి ఆసక్తి మాత్రం లేకపోయింది.

వ. ఇట్లు గృహకర్మ ప్రవర్తనుం డగుచు నుండ మూఢులగు ద్విపాత్పశువులచే నున్మత్తజడబధిర యని యాహాయమానుం డగునపుడు తదనురూపంబులగు సంభాషణంబుల నొనర్చుచుఁ బరేచ్ఛాయదృచ్ఛలం జేసి విష్టివేతన యాచ్ఞాదులవలన నియుక్త కర్మంబులం బ్రవర్తించుచు. 127

* భరతుడు ఇంటిపనులన్నీ చెప్పినట్లు చేస్తున్నాడు. నీచ స్వభావులూ మూర్ఖులూ పశుప్రాయులూ అయిన జనులు భరతుని చిత్తవృత్తిని తెలుసుకోలేక "ఒరే పిచ్చివాడా! మొద్దూ! చెవిటివాడా" అని గద్దించే వారు, ఈసడించుకునేవారు. భరతుడుకూడా అందుకు తగినట్టు వారితో సంభాషించుతూ తలవంచుకొని వారి ఆజ్ఞమేరకు నడచుకునేవాడు. బరువులు మోసేవాడు. కూలిపని చేసేవాడు. బిచ్చమెత్తేవాడు. ఈలాగు భరతుడు కాలం గడపసాగాడు.

తే. అతుల మృష్టాన్నమైనఁ గదన్నమైన, నెద్ది వెట్టిన జిహ్వకు హితముగానె
తలఁచి భక్షించుఁగా; కొండు దలఁచి మిగులఁ, బ్రీతి సేయఁడు రుచులందుఁ బెంపుతోడ. 128

* షడ్రసోపేతమైన అన్నం పెట్టినా, పాసిపోయిన అన్నం పెట్టినా కాదనకుండా ఒకే విధంగా స్వీకరించేవాడు. అదీ ఇదీ కావాలని రుచుల కోసం అర్రులు సాచేవాడు కాడు.

వ. మఱియు నా విప్రుం డాత్మనిత్యానంద సుఖలాభంబు గలిగి సుఖదుఃఖంబులందు దేహాభిమానంబు సేయక శీతోష్ణ వాత వర్షాతపంబులకు నోడి పై చీరగప్పక వృషభంబునుం బోలెఁ బీనుండును గఠినాంగుండును నగుచు స్థండిలశాయియై రజఃపటలంబునం గప్పంబడిన దివ్యమాణిక్యంబునుం బోలె ననభివ్యక్త బ్రహ్మవర్చసుండై మలినాంబర పరీతకటితటుండు నతి మషీలిప్త యజ్ఞోపవీతుండు నగుటం జేసి యజ్ఞజనంబు లతండు బ్రాహ్మణాభాసుండు మందుండునని పలుక సంచరించుచుండం గర్మమూలంబునం బరులవలన నాహారంబు గొనునపుడు దమవారును వ్యవసాయకర్మంబునందు నియమించిన క్షేత్ర విహిత సమవిషమ న్యూనాధికంబుల నెఱుంగక ప్రవర్తిల్లుచు నూఁక తవుడు తెలికపిండి పొట్టు మాఁడు ద్రబ్బెడ యాదిగాఁ గల ద్రవ్యంబుల యందు నమృతంబు పగిది రుచిసేసి భక్షించుచుం జేని కావలి యుండునెడ నొక్కనాఁడు. 129

* భరతుడెప్పుడూ ఆత్మానుభూతి పొంది ఆనందంగా ఉండేవాడు. అతనికి సుఖదుఃఖాలు తెలియవు. దేహంపై ఏ మాత్రం శ్రద్ధలేదు. చలి, వేడి, గాలి, వానలకు భయపడేవాడు కాదు. ఒంటిమీద బట్ట కప్పుకునేవాడు కాదు. ఆబోతులాగా బలసి గట్టిపడిన దేహంతో వట్టి కటిక నేలపై పడుకునేవాడు. మట్టి గొట్టుకున్న మాణిక్యంలాగా ప్రకాశిస్తూ బ్రహ్మవర్చస్సుతో కనిపించే వాడు. ఒక్కొక్కసారి మాసిన బట్టలతో, మడ్డిపట్టిన యజ్ఞోపవీతంతో తిరిగేవాడు. ఆలాంటి వాణ్ణి చూచి అజ్ఞాను లైనవారు వీడు వేషానికి బ్రాహ్మణుడు గాని

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వట్టి పనికిమాలిన మొద్దని అనుకునేవారు. ఏదయినా పనిచేసి గాని భరతుడు ఊరక ఇతరులనుండి స్వీకరించేవాడు కాడు.

ఇదంతా చూచి సవతి తల్లికొడుకులు కొంతకాలం అతనికి పొలం పనులు అప్పజెప్పారు. అయినా ఆ పనులేవీ అతనికి తెలియవు. మంచివా చెడ్డవా, చిన్నవా పెద్దవా అనే ఆలోచన లేకుండా చెప్పిన పనులు చేసేవాడు. అతని సోదరులు నూకలు, తవుడు, తెలికపిండి, ఊక, పొట్టు, మాడు చెక్కలు- ఏవి పెట్టినా వద్దనకుండా తినేవాడు. వాటిని అమృతంలాగా భావించుతూ ఆప్యాయంగా భక్షించుతూ పొలానికి కాపలా కాస్తుండేవాడు.

-: వృషల రాజభృత్యులు కాళిబలికి భరతునిఁ గొంపోవుట :-

క. పురిలోన వృషలపతి దా, నరుదుగ సంతాన కాముఁడై వేడుకతోఁ
పురుషుఁడగు పశువుఁ గాళికిఁ, దఱుముక కొనిపోవఁ బశువు దలఁగిన భృత్యుల్. 130

* భరతుడు కాపలా కాస్తున్న పొలానికి దగ్గర్లో ఒక నగరం ఉంది. ఆ నగరానికి నాయకుడైన భిల్లరాజుకు పిల్లలు లేరు. అందు చేత ఆయన కాళికాదేవికి నరబలి ఇవ్వడం కోసం ఒక మనుష్యుణ్ణి వెంట బెట్టుకొని పోతున్నాడు. అయితే మార్గమధ్యంలో ఆ బలిపశువు తప్పించుకుని పారిపోయాడు. సేవకులు వాని కోసం గాలించారు.

ఆ. అరసి కానలేక యా రాత్రి వీరాస, నమునఁ జేనికాపు విమల బుద్ధి
నున్న విప్రయోగి నొయ్యనఁ బొడగాంచి, పశువు మంచి దనుచుఁ బట్టి రతని. 131

* ఆ రాత్రి ఎంత వెదకినా ఆ వ్యక్తి కనబడలేదు. చేలో ఒక చోట వీరాసనం వేసికొని పొలానికి కావలి కాస్తున్న బ్రాహ్మణ కుమారుడు భరతుడు భటులకు కన్పించాడు. నరబలికి తగిన పశువు దొరికిందికదా అని భటులు ఆ బ్రాహ్మణ యోగిని పట్టుకున్నారు.

క. ఆ రీతిని భూసురవరు, నారయ నా కాళికాగృహమునకు భృత్యుల్
బోరనఁ గొని చని సల్పిరి, చారుత రాభ్యంజనాది సంస్కారంబుల్. 132

* ఆ సేవకులు ఆ బ్రాహ్మణ శ్రేష్ఠుని వెంటనే కాళికాలయానికి గొనిపోయారు. బాగా తలంటిపోశారు.

వ. ఇట్లభ్యంజనాది కృత్యంబులు దీర్చి నూతన వసనంబు గట్టనిచ్చి గంధపుష్పాభరణాక్షతాలంకృతునిం జేసి మృష్టాన్నంబులు భుజియింపంబెట్టి ధూపదీప మాల్యలాజకిసలయాంకుర ఫలోపహారాదులు సమర్పించి పంచ మహావాద్య ఘోషంబులతోడ నా పురుషపశువుం గాళికాదేవి సమ్ముఖంబున నాసీనుం గావించి యా వృషలపతి పురుషపశువు రక్తంబున భద్రకాళి సంతోషపెట్టం దలంచి కాళికామంత్రాభి మంత్రితంబు నతికరాళంబు నైన ఖడ్గంబంది నిజాభీష్ట సిద్ధికి హింసింపం దలంచిన. 133

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

* ఈ విధంగా భరతుణ్ణి అభ్యంజనస్నానం చేయించి కొత్తబట్టలు కట్టించారు. ఒంటినిండా గంధం పూశారు. మెడనిండా పూలదండలు చుట్టారు. ఆభరణాలు అలంకరించారు. అక్షతలు చల్లారు. విందు భోజనం పెట్టారు. అమ్మవారికి ధూపం వేశారు. దీపం వెలిగించారు. పుష్పమాలలు, పేలాలు, చివుళ్లు, పండ్లు, ఉపహారాలు సమర్పించారు. డప్పులు డోళ్ళు, తప్పెటలు మ్రోగించారు. బలిపశువును కాళికాదేవికి ఎదురుగా కూర్చోపెట్టారు. భిల్లరాజు నరబలితో వేడిరక్తంతో అమ్మవారిని సంతోషపెట్ట తలచాడు. కాళికా మంత్రంతో పవిత్రమై భయంకరమయిన కత్తి పట్టుకుని తన కోరిక నెరవేరడం కోసం భరతుణ్ణి నరికి బలివ్వటానికి సిద్ధమయ్యారు.

సీ. సర్వభూతములకు సఖుఁడును బ్రహ్మభూతాత్ముఁడు నిర్వైరుఁ డయిన బ్రహ్మ
సుతుని తేజం బంతఁ జూడ దుస్సహమైన భయమంది వడఁకుచు భద్రకాళి
క్రోధంబు ముమ్మడి గొనఁగ హుంకారంబు సలుపుచు నట్టహాసంబు సేసి
పాపాత్ములును దౌష్ట్యపరులును రాజస తామస కర్మ సంధాను లగుచు

తే. విప్రవరు నట్లు హింసించు వృషలపతిని, భృత్యవర్గంబుతోఁ దలల్ పృథ్విఁ గూల్చి
యపుడు వృషలాధిపుని శిరమంది లీలఁ, బాడి యాడుచు నందంద క్రీడ సలిపె. 134

* భరతు డే మాత్రం తొణకలేదు. బెదరలేదు. అతడు పరబ్రహ్మ స్వరూపుడు. సర్వజీవరాసులకు మిత్రుడయినవాడు. ఎవరిపట్ల కూడా వైరభావం లేనివాడు. అటువంటి బ్రాహ్మణోత్తముడైన భరతుని తేజస్సును చూడలేక కాళికాదేవి భయపడింది. వెంటనే కాళికాదేవి ముప్పిరి గొన్న క్రోధంతో కంపించిపోతూ హుంకారంతో వికటాట్టహాసం చేసింది. పాపాత్ములూ, దౌష్ట్యానికి తలపడినవారూ, రజోగుణ తమోగుణాల ప్రేరణలతో బ్రాహ్మణహింసకు పూనుకున్న వారూ అయిన ఆ బోయరాజు మీదా అతని పరిచారకుల మీదా విజృంభించింది. వారి శిరస్సులు నేలకూల్చింది. నాయకుడైన భిల్లరాజు శిరస్సు చేతపట్టుకుని ఆడుతూ పాడుతూ ఆనంద తాండవం చేసింది.

క. ధరలోన నెవ్వరేనియు, ధరణీసురవరుల కెగ్గు దగఁ దలఁచిన వా
రరయఁగఁ జెడుదురు, నిక్కము, హరి ధరణీసురవరేణ్యులం దుండుటచేన్. 135

* విప్రులలో అంతర్యామిగా విష్ణువు ఉంటాడు. కనుక లోకంలో ఎవరయినా సరే బ్రాహ్మణులకు అపకారం తలపెడితే వారే తప్పక చెడిపోతారు.

వ. మఱియును. 136

ఉ. అచ్చట విప్రసూనుఁడు భయం బొకయించుక లేక చంపఁగా
వచ్చిన వారియందుఁ గరవాలమునందును గాళియందుఁ దా
నచ్యుత భావ ముంచి హృదయంబునఁ బద్మదళాక్షు నెంతయున్
మచ్చికతోడ నిల్పి యనుమానము నొందక యుండె నత్తఱిన్. 137

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* తన్ను చంపడానికి వచ్చినవారన్నా, మరి జళిపించి పై కెత్తిన కత్తి అన్నా, సాక్షాత్కరించిన కాళికాదేవి అన్నా బ్రాహ్మణకుమారు డయిన భరతునికి ఏ మాత్రం భయం కలుగలేదు. అన్నిట్లోనూ, అందరిలోనూ అచ్యుత భావమే ఆయనకు తోచింది. శ్రీమన్నారాయణుని చిత్తంలో నిలుపుకొని ఏలాంటి అనుమానం లేకుండా నిశ్చలంగా భరతుడు నిలబడ్డాడు.

వ. మఱియు నా విప్రవరుండు చండికాగృహంబు వెలువడి క్రమ్మఱం జని కావలి యుండు నెడ.138

* తర్వాత బ్రాహ్మణవరుడైన భరతుడు కాళికాలయం వదలిపెట్టి మరల పొలం దగ్గరికి వచ్చి ఎప్పటిలాగా కాపలా కాస్తున్నాడు.

సీ. అంతటఁ గొన్ని హాయనములు సన సింధు భూపాలనము సేయు భూవరుండు
ధీరత నిక్షుమతీ తీరమున నున్న కపిల మహామునిఁ గాంచి తత్త్వ
విజ్ఞాన మెఱిఁగెడు వేడ్క తోడుత శిబికారోహణము సేసి యరుగుచుండ
నాలోన నా శిబికావహు లా చేనఁ గాపున్న విప్రునిఁ గాంచి తెచ్చి

తే. శిబిక మోపింత మీతని చేత ననుచుఁ, బట్టి మూఁపునఁ బల్లకిఁ బెట్టి మోవు
మనుచు మోపించునంత ధరామరుండు, శిబిక మూఁపున నిడి యందుఁ జింత లేక. 139

* ఇలా కొన్ని సంవత్సరాలు గడిచిపోయాయి. ఒకసారి సింధుదేశాన్ని పరిపాలించే "రహూగణు" డనే రాజుకు "అధ్యాత్మ విద్య" తెలుసుకోవాలని బుద్ధి పుట్టింది. అందువల్ల ఇక్షుమతీనదీ తీరంలోని కపిల మహామునిని దర్శించడానికి పల్లకి ఎక్కి బయలుదేరాడు. పల్లకి మోసే బోయీలు పొలానికి కావలి ఉన్న భరతుణ్ణి చూశారు. పల్లకీ మోయటానికి వీడు చాలా బలంగా ఉన్నాడు అని అనుకున్నారు. భరతుని తీసుకొని వచ్చి ఒకవైపు పల్లకి బొంగును అతని భుజంమీద పెట్టారు. అయినా భరతుడు ఎదురు చెప్పకుండా చీకూచింతా లేకుండా మోస్తున్నాడు.

క. తన మనసు కొలఁది నప్పుడు, మునుకొని యట్ల ప్రయత్నమున నడవఁగ నా
జనపతి నిమ్నోన్నతమై, చనుట యెఱిఁగి శిబిక మోయు జనులకు ననియెన్. 140

* అలవాటులేని భరతుడు మనసుకు తోచినట్టు మామూలు ప్రకారం నడుస్తున్నాడు. కాని పల్లకి సరైన పద్ధతిలో సాగడం లేదు. అందువల్ల తక్కిన బోయీల నడకతో అతని నడక కుదరలేదు. పల్లకి ఎగుడు దిగుడుగా ఊగుతుంటే రాజు బోయీలను చూచి ఈలా అన్నాడు.

ఆ. మీర లిప్పు డిచటఁ జేరి మిక్కిలి ప్రయ, త్నంబుతోడఁ దగిలి నడుచుచుండ
విషమ మగుచు గమన వేగంబు నను బాధఁ, బెట్టుచున్న దనిన బెస్త లనిరి. 141

* "మీ రేమో ఎంతో శ్రమ తీసుకుని పల్లకి మోస్తున్నారు. కాని మీ నడకలలో కుదురు కనిపించడం లేదు. మీ ఎగుడు దిగుడు నడకవల్ల కుదుపు ఎక్కువై నాకు బాధగా ఉన్నది." అని అనగానే బోయీలు రాజు గారికి ఈలా సమాధాన మిచ్చారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. దేవా! యీ విషమగమనంబు మావలన నైనది గా; దీ తురీయవాహకుండు సుఖగమనంబుగా నడువ నేరండు; వీనితోడ మేమును నడువనేర మనిన రహూగణుండను నా రాజుపాసితవృద్ధజనుండైనను బలాత్కారంబునం బుట్టిన కోపంబునం గోపించి విమర్శ దప్పి నీఱు గప్పిన నిప్పునుం బోలె నెఱుంగ రాని బ్రహ్మతేజంబు గల బ్రాహ్మణునికిం గంటకంబుగా నిష్ఠురవాక్యంబుల నిట్లనియె. 142

* "మహాప్రభూ! ఈ ఎగుడుదిగుడు నడక మాది కాదు. ఈ నాల్గవ బోయీవాడు సరిగా నడవడం లేదు. వీనితో పాటు మేము సరిగా నడవలేకున్నాం" అన్నారు. ఆ మాటలు వినగానే సింధురాజయిన రహూగణునికి ఉన్నట్టుండి కోపం కట్టలు తెంచుకొని ప్రవహించింది. అతడు మంచివాడే . పెద్దలను సేవించినవాడే. అయినా కోపాన్ని దిగమింగు కోలేకపోయాడు. నివురుగప్పిన నిప్పులాగా కనిపించని బ్రహ్మతేజస్సుతో ఉన్న బ్రాహ్మణుని చూచి పరుషవాక్కులతో ఇలా గద్దించాడు.

చ. అలసితి, వెంతయున్ ముసలి, వాఁకట డస్సితి, వెన్ను మిక్కిలిం
బలుచన యున్న దీ శిబిక భారము; దూరము మోసి తేగతిన్
నిలిచెద? వంచు భూవరుఁడు నిష్ఠురముల్ దగఁ బల్క నా యెడం
బలుకక మోసె నా శిబిక బ్రాహ్మణవర్యుఁడు పార్థివేశ్వరా! 143

* "ఓయీ! నీవు బాగా అలసిపోయావు. పైగా ముసలివాడివి. పాపం! ఆకలితో నకనకలాడుతున్నావు. నీ వెన్నెముక చాల పలుచగా ఉంది. ఈ పల్లకి ఏమో బరువయింది. ఎంతో దూరం మోశావు. ఎలా నిలబడగలుగుతున్నావో"! అని రాజు ఎత్తి పొడుపుగా మాట్లాడినా బ్రహ్మణకుమారుడైన భరతుడు ఏమీ బదులాడకుండా పల్లకిని అలా మోస్తూనే ఉన్నాడు.

వ. అప్పు డావిప్రవరుండు దనకుం గడపటిదియగు కళేబరంబునందు నహంకార మమకారంబులం బొరయక మిథ్యాజ్ఞాన రహితుండై బ్రహ్మభూతుండై మౌనవ్రతంబున నా శిబిక మోయు చున్న విషమగమనంబుఁ జూచి యతికుపితుం డగుచు నా భూవరుండు వెండియు నిట్లనియె. 144

* భరతునికి ఇదే తన కడపటి జన్మమని తెలుసు. అందువలన అహంకార మమకారాలకు మనసులో అవకాశం ఇవ్వలేదు. పైగా అతడు జ్ఞాని, పరబ్రహ్మస్వరూపుడు. అందుచేత ఏమీ ఎదురు చెప్పక మౌనంగా పల్లకిని మోస్తూనే ఉన్నాడు. పల్లకి యథాతథంగా ఎగుడు దిగుడుగా పోతూ ఉంటే రహూగణుడు పిచ్చి కోపంతో ఈలా అరిచాడు.

సీ. ఓరి దుర్మద! విన రోరి జీవన్మృత! నా యాజ్ఞఁ దప్పించి నడిచె దీవు,
ఈ వక్రమార్గంబు లిన్నియు విడిపించి నడపింతు నిన్ను సన్మార్గమందు
నని రాజగర్వాంధుఁ డగుచు గుణత్రయంబున వృద్ధిఁ బొందిన భూవరుం డ
బద్ధ ప్రలాపముల్ పల్కు చుండినఁ జూచి శమదమాదులచేఁ బ్రశస్తుఁ డగుచు

తే. జగతి బ్రహ్మస్వరూపమై సకల భూత, ములకు నత్యంత హితుఁడైన భూసురుండు
యోగి వర్తన దెలియ లేకున్న రాజు, నంత వీక్షించి యల్ల ని ట్లనుచుఁ బలికె. 145

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఓరీ! పొగరుబోతా! నడపీనుగా! నేను చెప్పింది అసలు వినిపించుకోకుండా నడుస్తున్నావు. నీ కుంటి నడకలను వదిలించి సరి అయిన మార్గంలో నడిపిస్తాను అని అధికారమదంతో తమోగుణ ప్రకోపంతో కారుకూతలు కూశాడు. అపుడు శమదమాది గుణసంపన్నుడూ, బ్రహ్మస్వరూపుడూ, సమస్త జీవరాసుల హితం కోరేవాడూ అయిన ఆ బ్రాహ్మణుడు యోగుల స్వభావం బొత్తిగా తెలియని ఆ రాజును చూచి ఈలా అన్నాడు.

-: భరతుండు రహూగణుని మాటలకుఁ బ్రత్యుత్తరంబు లిచ్చుట :-

వ. నరేంద్రా! నీవు సెప్పినది సత్యంబు; భారం బీ శరీరంబునకే కాని నాకుం గలుగనేర; దైనను స్థౌల్యకార్శ్యంబులు వ్యాధులు నాధులు క్షుత్తృష్ణలు నిచ్ఛావిరోధభయంబులు జరామరణంబులు రోషనిద్రా జాగరణంబులు నహంకార మమకార మదశోషణాదులును దేహంబు తోడన జనియించుంగాని నాకుం గలుగనేరవు; జీవన్ముక్తుండ నేన కా దాద్యంతంబులు గలుగుటం జేసి యందఱియందును గలిగియుండు; స్వామిభృత్య సంబంధంబులు విధికృతంబు లగుచు వ్యవహారంబులం జేసి శరీరంబులకుం గలుగుంగాని జీవునికి లేక యుండు; నదియునుం గాక రాజాభిమానంబున నీవు నన్నాజ్ఞాపించెద వేనియుం బ్రమత్తుండవైన నీకుం బూర్వస్వభావం బెట్లుండె నట్లుగాక యే నేమి సేయుదు? నెఱింగింపు; మున్మత్తమూకాంధ జడులుంబోలె సహజ స్వభావంబునుం బొందిన నా యందు నీ శిక్షయేమి లాభంబుఁ బొందింప నేర్చు? నదియునుంగాక స్తబ్ధుండు మత్తుండునైన నాకు నీ శిక్ష వ్యర్థంబగు నని పలికి యుపశమ శీలుండైన మునివరుండు పూర్వకర్మ శేషంబునం గల్గు భారవాహకత్వంబుం దలంగం ద్రోయుటకు భారంబు వహించి శిబిక మోచుచుం జనునెడ నా రాజవల్లభుండు దత్త్వజ్ఞానాపేక్షితుండై చనియెడి వాఁ డగుటం దన హృదయ గ్రంథి విమోచకంబులును బహుయోగ గ్రంథ సమ్మతంబులును నగు బ్రాహ్మణవాక్యంబులును విని యా శిబిక దిగ్గన డిగ్గ నుఱికి యా విప్రునికి సాష్టాంగదండ ప్రణామంబు లాచరించి సర్వగర్వవర్జితుండై ముకుళితహస్తుం డగుచు నిట్లనియె. 146

* ఓ రాజా! నీవు చెప్పింది ముమ్మాటికి నిజం. బరువు శరీరానికే గాని నాకే మాత్రం కాదు. మనిషి బలిసి పోవడం చిక్కిపోవడం, శరీరానికి మనసుకూ సంబంధించిన జబ్బులు, ఆకలి దప్పులూ, ఇష్టపడడం, ద్వేషించడం, భయపడడం, వార్ధక్యం, మరణం, రోషం, నిద్ర, మెలకువ, అహంకార మమకారాలు, మదమాత్సర్యాలు దేహంతో పుడుతాయి. కాని నాకు లేవు. జీవన్ముక్తుడను నేను మాత్రమే కాదు. జనన మరణాలు కలిగిఉన్న వారందరూ జీవన్ముక్తులే. యజమాని సేవకుడు అనే సంబంధం కర్మవల్ల కలిగినది. కనుక అది శరీరానికే గాని జీవునికి సంబంధించినది కాదు. 'నేను రాజును కదా' అనే అభిమానంతో నీవు నన్ను ఆజ్ఞాపించావు. అంటే నీవు మదోన్మత్తుడవై ఉన్నావన్నమాట. అది నీ వెనుకటి స్వభావం గాని మరేం కాదు. అందుకు నేనేం చేయగలను? పిచ్చివాడూ, మూగవాడూ, గుడ్డివాడూ, తెలివిలేనివాడూ, ఎంతో నేనూ అంతే. అందుచేత నన్ను శిక్షించడంలో నీకు కలిగే లాభం ఏమీ లేదు. అంతే గాకుండా జడుడనూ మత్తుడనూ అయిన నాకు శిక్ష విధించిన నీ శ్రమ వ్యర్థం." ఇలా పలికి శాంతస్వభావు డయిన ఆ మునిశ్రేష్ఠుడైన భరతుడు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

పూర్వకర్మఫలాన్ని అనుభవించక తప్పదనే భావంతో దండె వదలిపెట్టకుండా ఎప్పటిలాగే పల్లకిని మోయసాగాడు. శాస్త్ర సమ్మతాలైన బ్రాహ్మణుని వాక్యాలను రాజు విన్నాడు. ఆ మాటలు తత్త్వజ్ఞానాపేక్షతో పోతున్న ఆ రాజేంద్రుని హృదయానికి సూటిగా తగిలాయి. అతనిలోని అహంకారం తొలగింది. ఆ రాజు వెంటనే పల్లకి నుండి దిగాడు. బ్రాహ్మణునికి సాష్టాంగ దండ ప్రణామం చేశాడు. వినయ వినమ్రుడై చేతులు జోడిస్తూ ఈలా అన్నాడు.

సీ. ధరణీసురులలోనఁ దలఁప నెవ్వఁడవు నీ వవధూతవేషివై యవని యందు
నేమిటికై చరియింపంగ వచ్చి? తిచ్చటికి నొక్కఁడ వొంటి ననుట నేఁడు
ననుఁ గృతార్థునిఁ జేయ ననుకూలుఁ డగుచున్న యట్టి యా కపిల మహామునీంద్రుఁ
డవొ? నీ మహత్త్వంబు దవిలి విచారింప నెఱుఁగక చేసితిఁ; గరుణఁ జూడు

తే. తప్పు సైరింపు; నే యమదండమునకు, హరుని శూలంబునకును వజ్రాయుధమున
కనల చంద్రార్క ధనదశస్త్రాస్త్రములకు వెఱవ విప్రుని కే మది వెఱచినట్లు. 147

* "నీవు సామాన్య బ్రాహ్మణుడవు కాదు. అవధూతలా కనిపిస్తున్నావు. అయితే ఎందుకు ఈ వేషంలో ఒంటరిగా తిరుగుతున్నావు? నన్ను ధన్యుణ్ణి చేయడం కోసం దయతో వచ్చిన కపిల మహామునీంద్రుడవు కావు గదా! నీ మహిమలు తెలుసుకోలేక నేను అపచారం చేశాను. నన్ను దయతో చూడు. నా తప్పును క్షమించు. నేను బ్రాహ్మణునకు భయపడినట్లు యమధర్మరాజు కాలదండానికి గానీ, శివుని శూలాయుధానికి గానీ, ఇంద్రుని వజ్రాయుధానికి గానీ, అగ్ని చంద్ర సూర్య వరుణుల శస్త్రాస్త్రాలకు గానీ ఏ మాత్రం భయపడను సుమా!

వ. మఱియు నిస్సంగుండవయి జడుడుంబోలె నిగూఢ విజ్ఞానంబు గలిగి చరియించుచు నున్న వాఁడవు; నీ వచనంబులు యోగశాస్త్ర సమానంబులై వాఙ్మానసంబులకు నభేద్యంబులయి యున్నవే; నవ్విష్ణుకళావతీర్ణుండు సాక్షాద్ధరియునగు కపిలమహామునివలన బ్రహ్మవిద్య దెలియంగోరి చనుచున్నవాఁడ; నీవు లోక నిరీక్షణార్థం బవ్యక్తలింగుండవై చరియించుచున్న కపిల మహామునీంద్రుండవు గాఁబోలుదువు; మందుండైన గృహస్థుండు యోగీశ్వర చరిత్రంబు లెట్టు లెఱుంగనేర్చుఁ? గర్మవశంబున దృష్టంబై శ్రాంతి వహించుచు నడుచుచున్న యీ యాశ్రమంబు నాకునుంబోలె నీకు నగునని తోఁచుచున్న; దది యెట్లనిన ఘటంబు లేక జలంబు దేనేరని తెఱంగున లేనిది గలుగ నేరదు; గావునం బ్రమాణమూలం బయిన లోకవ్యవహారంబు సత్పథంబున సమ్మతంబై యుండుటం జేసి నీ వాడు వాక్యంబులు నాకు సమ్మతంబు గానేర వని సింధు దేశాధీశ్వరుండు వినిపించిన నా విప్రుండు లోక వ్యవహారంబునకు నిత్యత్వం బౌపాధికం బగుఁ గాని నిత్యంబు గా నేరదని దృష్టాంత నిదర్శనంబుగా నిట్లనియె. 148

* నీవు కోరికలు లేనివాడవై కూడా పైకి జడునివలె కనిపిస్తున్నావు. నిగూఢమయిన విజ్ఞాన రహస్యాలు నీకు తెలిసినట్టే ఉంది. నీ మాటలు యోగశాస్త్రాలలోని వాక్యాలకు దీటుగా ఉన్నాయి. నీ వాక్యాలు వాక్కుకు గాని మనసుకుగాని విడదీయడానికి వీలు లేనట్టుగా ఉన్నాయి.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నే నిపుడు విష్ణుదేవుని అంశతో అవతరించినవాడూ, సాక్షాత్ విష్ణు స్వరూపుడూ అయిన కపిలమహాముని వల్ల బ్రహ్మవిద్యోపదేశం పొందాలని వెళుతున్నాను. నీవు లోకులను పరీక్షించడంకోసం, ఇతరులు గుర్తించడానికి వీలులేని ఆకారంలో తిరుగుతున్న సాక్షాత్ కపిల మహామునీంద్రుడవే అనుకుంటున్నాను. మూర్ఖుడైన నా వంటి గృహస్థుడు మీ వంటి యోగీశ్వరుల చరిత్రలను ఎలా తెలుసుకోగలుగుతాడు? ఈ గృహస్థాశ్రమం బాదరబందీ నాకు లాగా నీకు ఉన్నట్టుంది. కుండ లేకపోతే నీరు తీసుకురావడం కుదరదు. అందువల్ల అసలు లేనిది అనుభవానికి రానేరాదు. ప్రమాణాలనుబట్టి "లోకవ్యవహారాన్ని నమ్ముతున్నాము. అందువల్ల నీ మాటలు నాకు సరిపడుటలే దనిపిస్తున్నది" అని సింధుదేశమునకు అధిపతి యయిన రహూగణుడు అన్నాడు. ఆ మాటలు విని బ్రాహ్మణ కుమారుడైన భరతుడు లోకవ్యవహారంలోని నిత్యత్వం ఉపాధిపై ఆధారపడి ఉంటుందే గాని అది సత్యం కానేకాదు" అని ఉదాహరణాలతో ఈలా విశదీకరించాడు.

సీ. పావన శిఖలచే భాండంబు దాఁ దప్త మగుఁ; దప్తఘటముచే నందు నున్న
జలము తపించు; నా జలముచేఁ దండులంబులు తప్తమొంది యప్పుడు విశిష్ట
మైన యన్నం బగు; నా చందమునను దా దేహేంద్రియంబులఁ దెలివితోడ
నాశ్రయించుక యున్న యట్టి జీవునకు దేహంబునఁ బ్రాణేంద్రియాదికమున

ఆ. జరుగుచుండు నిట్లు సంసారఘట శిక్ష, రక్షకుండు నయిన రాజు దుష్ట
కర్మములకుఁ బాసి కంజాక్షపద సేవఁ, జేసెనేని భవముఁ జెందకుండు. 149

* అగ్ని జ్వాలలతో కుండ కాలుతుంది. కాలిన కుండ కారణంగా అందులో పోసిన నీరు వేడెక్కుతుంది. ఆ నీటిలో వేసిన బియ్యపు గింజలు బాగా ఉడికి పక్వమయి అన్నం సిద్ధమవుతుంది. అలాగే దేహాన్నీ ఇంద్రియాలనూ ఆశ్రయించుకుని జీవుడున్నాడు. దేహం లోనే ప్రాణం ఇంద్రియాలు ఉన్నాయి. అందువల్ల దేహేంద్రియాలకు సంబంధించిన వన్నీ జీవునకూ సంక్రమిస్తాయి.

ప్రజల శిక్షణ, రక్షణల కోసం రాజున్నాడు. ఆ రాజు చెడు కర్మలు వదలిపెట్టి విష్ణుపాదాలను సేవిస్తే, సంసార బంధాలనుండి విముక్తు డవుతాడు.

ఆ. అనుచు ధారుణీసురాత్మజుఁ డీ రీతిఁ, బలుకుటయును రాజు పరిణమించి
వినయవాక్యములను వినుతించి క్రమ్మఱఁ, బుణ్యుఁడైన సింధు భూవరుండు. 150

* బ్రాహ్మణ కుమారుడయిన భరతుడు ఈలా పలుకగానే రాజులో మార్పు కలిగింది. ఆ తరువాత వినయోక్తులతో స్తుతించి భరతునితో సింధురాజు ఈలా అన్నాడు.

వ. మహాత్మా! నేను రాజు ననియెడి యభిమాన మదాంధుండనై మహాత్ములం దిరస్కరించిన నన్నుం గరుణింపుము; నీ వార్త బంధుండవు; నీ కృపాదృష్టింజేసి మహాత్ముల నవమానంబు సేసిన

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

దురితంబువలన విముక్తుండ నయ్యెద. విశ్వసుహృత్తు వైన నీకుం గోపంబు గలుగనేర; దసమర్థు లయిన మాబోఁటి వారలు మహాజనావమానంబున శీఘ్రంబె నశింతురు; గావున నీవు దయాళుండ వయి నన్ను మన్నింపు మనిన నా విప్రుం డిట్లనియె. 151

* మహాత్మా! నేను రాజుననే దురహంకారంతో కన్నులు గానక మహాత్ముడవైన నిన్ను తిరస్కరించాను. అపరాధినైన నన్ను కరుణించు. నీవు నా వంటి దీనులకు దగ్గరి చుట్టానివి. నీవు నాపై నీ కృపాకటాక్ష వీక్షణం ప్రసరింపజేస్తే, మహాత్ములను అవమానం చేసిన పాపం నుండి నేను విముక్తుణ్ణి అవుతాను. నీవు లోకానికి ఆప్తమిత్రుడవు. అందువల్ల నీకు అసలు కోపమనేదే ఉండదు. మేము ఏమీ చేతగాని వాళ్ళం గొప్ప వారిని అవమానించడమనే పాపకర్మవల్ల తొందరగా వినాశనం కొని తెచ్చుకుంటాము. అందువల్ల దయాదృష్టితో నన్ను క్షమించు'' అని క్షమాభిక్ష వేడిన రాజును జూచి బ్రాహ్మణుడైన భరతుడు ఈలా అన్నాడు.

క. కడువేడ్క నీ వవిద్వాం, సుఁడవై యుండియును మిగులఁ జోద్యము విద్వాం
సుఁడుఁ బోలెను బలికెద వి, ప్పుడు మే లనవచ్చుఁ గొంత పురుషులలోనన్. 152

* "నీవు విద్వాంసుడవు కావు. అయినా విద్వాంసునిలాగా మాట్లాడుతున్నావు. ఇది చాలా చిత్రంగా ఉంది. అయినా నిన్ను కొంత మెచ్చుకోవచ్చు.

ఆ. పరఁగఁ బెద్ద లీ ప్రపంచమంతయుఁ దథ్య, మనరు; నీవు తథ్య మనుచుఁ బలికి;
తట్లుగాన నిన్ను నధికుండ వని పల్క, రాదు నాకుఁ జూడ రాజచంద్ర? 153

* "రాజచంద్రా! పెద్ద లెవరుగాని ఈ ప్రపంచం సత్యమని చెప్పరు. అయితే నీవు సత్య మంటున్నావు. వ్యవహార సత్యం అసలు సత్యం కాదు. అందువల్ల నీ ఆధిక్యాన్ని అంగీకరించడానికి వీలులేదు.

సీ. యజ్ఞాదికములందు నామ్నాయములయందుఁ దఱచుగాఁ దత్త్వవాదంబు లేదు
స్వప్నంబులందుల సౌఖ్యమాకారంబు నందుల నిత్యమై యంతలేని
యట్టి చందమున వేదాంత వాక్యంబులు తత్త్వంబు నెఱిఁగించి తలఁగుఁగాని
నిత్యంబులై యుండనేరవు; పురుషుని చిత్తంబు గుణములఁ జెంది యెంత

తే. కాలముండును మరి యంత కాలమందు, నరయ విజ్ఞాన కర్మేంద్రియముల చేత
మరగి ధర్మంబులను నధర్మంబులట్లు, దగిలి పుట్టించుచుండు నత్యంత మహిమ. 154

* యజ్ఞాల్లోగానీ, వేదాలలో గానీ, స్వస్వరూప స్థాపనమనేది లేదు. కలలో అనుభవించిన సౌఖ్యాలకు ఆకారాలు ఉన్నాయి. కలలో అవి సత్యాలే. అయితే మెలకువలో అవి అసత్యాలు. అలాగే వేదాంత వాక్యాలనేవి తత్త్వస్వరూపం అనుభవమయ్యే వరకూ సత్యాలుగా భాసిస్తాయి. కాని అవి నిత్యాలుకావు. జీవుని చిత్తం ఎంతకాలం త్రిగుణాలతో కూడి ఉంటుందో అంతకాలం జ్ఞానేంద్రియాలతోను, కర్మేంద్రియాలతోనూ సన్నిహితత్వం కలిగి ఉంటుంది. ఈ అలవాట్లు ధర్మాలో, అధర్మాలో మనసులో పుడుతుంటాయి.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. మఱియు ధర్మాధర్మ వాసనాయుక్తంబు విషయానురక్తంబునైన చిత్తంబు గుణ ప్రవాహంబులచేత వికారంబు నొంది దేవతిర్యఙ్మనుష్యరూపంబు లయిన దేహంబులం బుట్టించుచుఁ గాల ప్రాప్తంబులైన సుఖదుఃఖ తదుభయ ఫలంబుల ననుభవించుచు ననవరతంబు జీవునికిం బ్రత్యక్షం బగుచు స్థూల సూక్ష్మరూపంబుల నుండు; స్వాంతంబు గుణరహితంబైన ముక్తి కారణంబగు; ఘృతవర్తులు గల దీపంబు సధూమశిఖలం బుట్టించు; ఘృతవర్తులు నాశంబు నొందిన స్వరూపంబుఁ బొందు; నీ తెఱంగున మనంబు గుణకర్మానుబంధంబైన జన్మాదులం బుట్టించు, గుణకర్మంబులం బాసెనేనిం బరతత్త్వంబు నొందు; జ్ఞానేంద్రియంబు లేనును విషయంబుల మీఁదఁ దోఁచు; బుద్ధు లేనును నభిమానంబు నను నేకాదశవృత్తులం గూడిన మనంబు జీవుని నసంఖ్యంబు లయిన జన్మంబులం బొందించు; మనోవృత్తుల నతిక్రమించిన జీవుండు పరంజ్యోతియైన నారాయణ స్వరూపంబుగా నెఱుంగుము; స్థావర జంగమంబు లయిన జీవులకుం బవనుండు ప్రాణంబై యున్న చందంబున నీశ్వరుండు సర్వభూతాంతర్యామి యగుచు జీవాత్మ స్వరూపంబున నుండు; జీవాత్ముండు జ్ఞానోదయంబునం జేసి మాయ నెంత కాలంబు గెలువకుండు నంతకాలంబు ముక్తసంగుండు గాఁ; డరిషడ్వర్గంబును జయించి పరతత్త్వంబు నెఱింగిన నీశ్వరుం డగుఁ; జిత్తం బెంతకాలంబు విషయాసక్తం బగు నంతదడవు సంసారచక్రంబునందు సంచరించుం గావున మహావీరుం డయినను దనకు శత్రువైన మనంబు నప్రమత్తుండయి యుపేక్షా బుద్ధింజేసి యిచ్ఛా విహారంబున జరగనీక పరమగురుండైన శ్రీహరి చరణోపాసనాస్త్రంబునం జిత్తంబు గెలిచినం బరతత్త్వంబు నొందునని విప్రుండు వలికిన నతని మహిమకు వెఱఁగంది బ్రాహ్మణునకు నమస్కారంబు సేయుచు భూవరుం డిట్లనియె. 155

* మనసుకు ఒక సంస్కారం ఉంది. ఆ సంస్కారం ధర్మ, అధర్మాల రూపంలో ఉంటుంది. ఆ మనస్సు ఇంద్రియ వ్యసనాలపట్ల అనురక్తి కలిగి ఉంటుంది. సత్త్వ రజస్తమోగుణాల ప్రవాహాలతో వికారం పొందుతుంది. ఈ సంస్కారాన్ని బట్టి జీవుడు దేవతలు, జంతువులు, మానవులు అనే రూపాలను ధరిస్తుంటాడు. అటువంటి దేహాలలోని మనస్సు ఆయా కాలాలలో ప్రాప్తించే సుఖ దుఃఖఫలాలను అనుభవిస్తూ జీవునికి ఎల్లప్పుడూ ప్రత్యక్షమవుతూ స్థూలసూక్ష్మ రూపాలతో ఉంటుంది.

మనసు గుణరహిత మయినపుడు కలుగు అనుభవమే ముక్తి. నేతిలో వత్తులు పెట్టి దీపం వెలిగిస్తే పొగలతో కూడిన జ్యోతి పుడుతుంది. నేయీ వత్తీ రెండూ లేకపోతే స్వస్వరూపాన్ని పొందుతుంది. అలాగే గుణకర్మాల సంబంధం కలిగిన మనస్సు ఆయా గుణాలకూ, కర్మలకూ తగిన జన్మలకు కారణమవుతుంది. గుణాలూ, కర్మలూ అసలు లేకపోతే మనసు అనేదే ఉండదు. కేవలం పరతత్త్వంగా మిగులుతుంది.

జ్ఞానేంద్రియాలు ఐదు. ఇంద్రియార్థాలమీద పనిచేసే ప్రజ్ఞలైదు. అభిమానం అనే పదుకొండున్నూ, మనసుకు ఏర్పడే వృత్తులు . ఈ పదకొండు వృత్తులతో కూడిన మనస్సు, ఈ జీవునికి లెక్కలేనన్ని జన్మలను కలిగిస్తుంది. పైని చెప్పిన మనోవృత్తులను దాటిన జీవుడు పరంజ్యోతి అయిన నారాయణ స్వరూపమే అవుతాడు. చరములూ అయిన జీవులకు వాయువు ప్రాణంగా ఉన్నట్టు, ఈశ్వరుడు అన్ని ప్రాణులలోను ఉంటూ జీవాత్మ స్వరూపుడుగా గోచరించుతాడు. మనస్సు ఎంతకాలం ఇంద్రియలంపటత్వంలో

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సంచరింపక తప్పదు. అందుచేత మహావీరుడయిన వా డెవ్వడైననూ తనకు శత్రువయిన మనోవృత్తులపట్ల ఏ మాత్రం ఏమరుపాటు లేకుండా ఉండాలి. మనస్సును తోచినట్లు తిరుగనీయరాదు. జీవుడు శ్రీహరి పాదధ్యానమనే ఆయుధంతో మనస్సును గెలిచినట్లయితే పరతత్త్వాన్ని అందుకుంటాడు'' - అని బ్రాహ్మణుడయిన భరతుడు పలుకగానే, అతని మహిమకు ఆశ్చర్యపడి అతనికి నమస్కారం చేసి రాజయిన రహూగణుడు ఈలా అన్నాడు.

ఉ. కారణ విగ్రహంబు నురుకాయము నీ యవధూతవేషమున్
భూరిధరామరత్వమును బూర్వసమాగమ మాత్మభావముం
జారువిహార మత్యతుల శాంతి గుణంబును గూఢవర్తనం
బారయఁగల్గు నీకు ననయంబును మ్రొక్కెదఁ బెక్కుభంగులన్. 156

* కారణ జన్మమయిన ఈ నిండైన విగ్రహం ఈ అవధూత వేషం, ఈ బ్రాహ్మణత్వం, జన్మాంతర సమాగతమైన ఈ ఆత్మజ్ఞానం, ఈ స్వేచ్ఛా విహారం, సాటిలేని ఈ శాంతగుణం, ఈ విధమైన రహస్య ప్రవర్తనం కలిగిన నీకు సదా నమస్కరిస్తున్నాను.

మ. జ్వరితార్తుండగు రోగి కౌషధ మతీష్టంబైన చందంబునన్
ధరలో నాతపతప్త దేహి గడు శీతంబైన తోయంబునున్
గరిమం గోరినరీతి నెంతయు నహంకారాహి దష్టుండనై
పరఁగున్ నాకును నీ వచోఽమృతము దప్పన్ మందు వేఱున్నదే? 157

* జ్వరంతో బాధపడే రోగికి రుచికరమయిన మందు దొరికినట్టు ఎండలో తపించిన వానికి చల్లని నీరు సమకూరినట్లు, అహంకారమనే పాముకాటుకు గురి అయిన నాకు నీ మాటలనే అమృతం ప్రాప్తించింది. ఇంతకంటే నాకు ఇంకో మందు ఏమి కావాలి?

ఆ. విప్రవర్య! నేను వేడ్కతో నా సంశ, యంబులెల్ల నిన్ను నడిగి తెలియఁ
దలఁచి యున్నవాఁడఁ; దప్పక యెఱిఁగింపు, ముచితవృత్తిఁ దత్త్వయోగమెల్ల. 158

* బ్రాహ్మణ శ్రేష్ఠుడా! నా సందేహా లన్నిటినీ నివారించుకోవాలని కుతూహలపడుతున్నాను. దయచేసి నాకు అధ్యాత్మ తత్త్వాన్ని సమగ్రంగా వివరించు.

వ. అని యడిగిన యా రాజునకు విప్రుం డిట్లనియె. 159

* ఈ విధంగా అడిగిన రాజుతో భరతుడు ఇలా అన్నాడు-

తే. కానవచ్చిన ఫలములు కర్మమూల, ము లగుటను జేసి సంసారములను జిత్త
మెపుడు వర్తించుచుండఁగా నెఱుఁగలేవు, తత్త్వయోగంబు మిగుల నిత్యం బటంచు. 160

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* రాజా! పూర్వ జన్మలలో చేసిన కర్మలను బట్టే ఫలితాలు కలుగుతుంటాయి. ఆ ఫలితాలనే మానవుడు ఈ జన్మలో తన యుక్తి శక్తుల వల్ల కలిగాయని భావిస్తుంటాడు. మనస్సు సంసారబంధంలో చిక్కుకొని ఉన్నంత వరకు తత్త్వయోగం నిత్యమైనదని తెలుసుకోలేవు.

వ. మఱియు నీ వసుంధర నున్న చరణంబులకు నెక్కుడు జంఘలు నా మీఁద జానువులా పొడవున నూరువు లందులకు నుపరిప్రదేశంబున మధ్యం బట మీఁద నుర మందులకు నెక్కువ కంఠం బఁట మీఁద స్కంధం బందుల దారు వా దారువున శిబిక శిబిక యందు రాజు ననియెడి యభిమానంబు గలిగి నీ వున్న వాఁడ విట్టి శోచ్యులై కష్టదశం బొందిన జనుల దయలేక నిగ్రహించి నీవు ప్రజాపాలనంబు సేయుచున్నవాఁడ; నను గర్వంబున మా వంటి మహాత్ముల సభలలోనం బూజ్యుండవుగాక యున్నవాఁడ; వీ స్థావరజంగమంబులకు నివాసస్థానంబు వసుంధరయైన చందంబున సత్క్రియలచేత నెఱుంగం దగిన జగత్కారణంబైన తత్త్వంబు నెఱింగించెదఁ; బరమాణు సముదయం బీ ధరిత్రియైన చందంబున నవిద్యామనంబులచేతం గల్పితంబయిన కృశస్థూల బృహ దణుసద సజ్జీవాజీవ ద్రవ్య స్వభావాశయ కాలనామబుద్ధి రూపంబైన మాయచే జగత్తు రెండవదియై కల్పింపంబడియె; బాహ్యాభ్యంతరంబులం గలిగి స్వప్రకాశంబై భగవచ్ఛబ్ద వాచ్యంబును విశుద్ధంబును బరమార్థంబును జ్ఞానరూపంబునునైన బ్రహ్మం బొకటియే సత్యంబు; జగత్తసత్యం బగు నని పలికి మఱియును. 161

* ఈ భూమి ఆధారంగా నా పాదాలు ఉన్నాయి. పాదాలకు పై భాగంలో పిక్కలు, ఆ పైన మోకాళ్లు, ఆ పైన తొడలు, ఆ పైన నడుము, ఆ పైన వక్షం, ఆ పైన కంఠం, ఆ దాపున మూపు, ఆ మూపుపైన పల్లకి బొంగు ఉన్నది. ఆ బొంగు ఆధారంగా పల్లకి ఉన్నది. పల్లకిలో నీవున్నావు. నేను రాజుననే అహంకారం నీలో ఉన్నది. కష్టపడే వారిని చూచి వారిపట్ల దయ చూపడం మాని వారిని బెదరించి, పీడించి ప్రజాపాలనం చేస్తున్నావు. 'నేను పరిపాలిస్తున్నాను, ఇతరు లందరు నాచేత పరిపాలింపబడుతున్నా'' రనే అహంకారం నీ కుండడం వల్ల మావంటి వారున్న సభలలో నీకు పూజ్యత లేదు.

ఈ సమస్త జీవరాసులకు భూమి నివాసస్థానం. అందువల్ల ప్రపంచ సృష్టికి కారణమయిన తత్త్వం తెలియజేస్తున్నాను. ఈ భూమి పరమాణువుల సమూహంతో ఏర్పడింది. అవిద్య మనస్సుల కలయికచే ఈ జగత్తు పుట్టింది. ఈ అవిద్య కారణంగా జగత్తు రెండవది అయింది. ఇట్లొకటి రెండుగా కల్పింపబడడం మాయ. ఈ కల్పన అనేక విధాలు, సన్నము లావు, పెద్దది చిన్నది, ఉన్నది లేనిది. ఇట్లే జీవుడు, ద్రవ్యము, అణు భేదాలూ, నామ భేదాలు, బుద్ధి భేదాలున్నూ, లోపల వెలుపల అనే భేదాలు కలిగిందీ, తనంతట తాను ప్రకాశించేదీ, భగవంతుడనే మాటతో పిలుపబడేదీ, పరిశుద్ధ మయినదీ, జ్ఞానరూప మయినదీ బ్రహ్మమొకటే సత్యం; జగత్తు అసత్యం అని విశదీకరించి మరల భరతుడు ఈలాగున అన్నాడు.

సీ. ధరలోన బ్రహ్మంబుఁ దపమున దానంబు లను గృహధర్మంబులను జలాగ్ని
సోమసూర్యులచేత శ్రుతులచే నైనను బరమ భాగవతుల పాదసేవఁ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

బొందిన మాడ్కిని బొందంగ రాదని పలుకుదు రార్యులఁ బరమమునులు
ఘనతపోబాహ్య సౌఖ్యములకు విముఖులు నైపుణ్యులు హరిగుణానువాద

తే. మోదితాత్ములు నగు బుధపాదసేవ, ననుదినంబును జేసిన నంత మీఁద
మోక్ష మార్గంబునకును బద్మాక్షునందుఁ, బట్టువడి యుండు నెప్పుడుఁ బరఁగ బుద్ధి. 162

* పరమ భాగవతుల పాదసేవవల్ల లాభించనంత సులభంగా పరబ్రహ్మ తపస్సువల్లగానీ, దానంవల్లగానీ, గృహస్థాశ్రమ ధర్మం వల్లగానీ, స్నానాలవల్లగానీ, హోమాలవల్ల గానీ, సూర్య చంద్రోపాసనం వల్లగానీ, వేదాధ్యయనం వల్లగానీ లభించదు. భగవద్భక్తుల చరణ సేవయే పరబ్రహ్మప్రాప్తికి సులభమార్గం అని ఆర్యులంటారు. బాహ్య సౌఖ్యాలకు విముఖులై శ్రీమన్నారాయణుని సద్గుణ కీర్తనలో సంతోష మనుభవించే భాగవతులను అనుదినమూ ఆరాధించితే మన బుద్ధి మోక్షమార్గంవైపు పయనిస్తుంది. నారాయణుని యందు నెలకొంటుంది.

వ. నరేంద్రా! యేను పూర్వంబున భరతుండను రాజును; సర్వసంగపరిత్యాగంబు సేసి భగవదారాధనంబు సేయుచు మృగంబుతోడి స్నేహంబు కతన మృగంబనై పుట్టియు నందును హరిభక్తి దప్పకుండిన కతంబున నిప్పుడు మనుష్యుండనై మనుష్య సంసర్గంబును బాసి యేకాకినై చరియుంచుచున్నవాఁడ; నరుండు వృద్ధసంసేవం జేసి సంసారమోహంబును బాసి హరిధ్యాన కథలచే లబ్ధజ్ఞానుండై పుండరీకాక్షునిం బూజించుచుం బరలోకంబునుం బొందునని పలికి విప్రుండు మఱియు నిట్లనియె. 163

* నరేంద్రా! నేను పూర్వజన్మలో భరతుడనే రాజును. నేను సర్వసంగ పరిత్యాగం చేశాను. తరువాత భగవంతుని భక్తితో భజించాను. చివరకు ఒకానొక జింకపిల్లమీద మమత పెంచుకొన్నాను. ఆ కారణంగా లేడిగా జన్మమెత్తాను. అయితే ఆ జన్మలో కూడా హరిభక్తి విడనాడలేదు. ఆ పుణ్యవిశేషంతో నాకు మరల మానవజన్మ లభించింది. నేను సర్వసంగ పరిత్యాగినై ఇపుడు ఒంటరిగా తిరుగుతున్నాను. నరుడయినవాడు పెద్దలను సేవించడం వల్ల క్రమంగా సంసారం మీది వ్యామోహాన్ని వదలిపెడతాడు. శ్రీహరిని సదా ధ్యానించడం వల్లనూ, శ్రీహరి కథలు వినడం వల్లనూ అతడు జ్ఞానవంతు డవుతాడు. చివరకు శ్రీమన్నారాయణుని పూజిస్తూ పరమపదం చేరుకొంటాడు అని పలికి పరమభాగవతుడైన భరతుడు మరలా ఈ లాగున అన్నాడు.

సీ. ధరణీశ! మాయచేతను దాఁటఁగా రాని పథమునఁ బెట్టంగఁ బడ్డ జీవుఁ
డెలమిమై గుణకర్మములఁ జేయుచును లాభ మాశించి తిరుగు బేహారి మాడ్కి
ఫల మపేక్షించుచుఁ బాయక జీవుండు సంసారగహన సంచారి యగుచు
నవవరతము నుండు నా మహావనమందుఁ గామలోభాది తస్కరులు గూడి

తే. ధరణి విజితేంద్రియుఁడు గాని నరునిఁబట్టి, ధర్మ మనియెడి యా మహాధనము నెల్ల
నరసి కొనిపోవుచుండుదు రనుదినంబుఁ, గాన సంసారమందు నాకాంక్ష వలదు. 164

* భూపాలా! మాయ వల్ల దృఢమైన సంసార బంధాలలో బంధింపబడిన జీవుడు ప్రయోజనం ఆశించిన వర్తకుని లాగా లాభదృష్టితో కర్మలు ఆచరిస్తూ సంచరిస్తాడు. సంసారం ఒక పెద్ద అడవి వంటిది.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఆ అడవిలో కామం, లోభం మొదలైన దొంగలు తిరుగుతుంటారు. ఆ తస్కరులు ఇంద్రియాలను జయించలేని మనిషిని చుట్టుముట్టి పట్టుకొంటారు. వాడు దాచుకున్న ధర్మమనే మహాధనాన్ని దోచుకు పోతారు. అందువల్ల సంసారం పట్ల కోరికలు పెంచుకోకూడదు.

క. అరయఁగ సంసారాటవిఁ, దరలక యీ పుత్రమిత్ర దారాదు లనం
బరఁగుచు నుండెడు వృకములు, పరువడి నరబస్తములను భక్షించు వడిన్. 165

* సంసారం అడవి వంటిదని చెప్పాను. ఆ అడవిలో కొడుకులూ, స్నేహితులూ, భార్యలూ మొదలయిన వారందరూ తోడేళ్ళు మేకలను భక్షించి నట్లు పురుషుణ్ణి పీక్కుతింటారు.

తరలము.

మలసి సంసృతి ఘోరకానన మందిరమ్ముల నెల్లచోఁ
జెలఁగి గుల్మలతాతృణాదులచేత గహ్వరమైన ని
శ్చలనికుంజములందు దుర్జన సంజ్ఞలం గల మక్షికం
బుల నిరోధము దన్ను సోఁకినఁ బొందు చుందురు దుర్దశన్. 166

* సంసార మనేది భయంకర మయిన అడవిలోని మందిరం వంటిది. ఆ మందిరం చుట్టూ తీగలూ, పొదలూ, దట్టంగా అల్లుకుని ఉన్నట్లు జీవి చుట్టూ ఆపద లుంటాయి. దుర్జనులనే కందిరీగలు జీవులను బాధిస్తుంటాయి. ఆ కారణంగా జీవులు ఆపదలకు లోనవుతారు.

ఆ. మఱియు నీ గృహస్థమార్గంబునం దెల్ల, విషయములను బొంది విశ్వమెల్ల
గడఁకతోడ నిట్లు గంధర్వనగరంబుఁ, గాఁ దలంచి మిగుల మోదమందు. 167

* గృహస్థాశ్రమంలో ఉన్నవాఁడు ఇంద్రియ సుఖాలకు అలవాటు పడతాడు. వాడికి విశ్వమంతా ఒక గంధర్వనగరంగా కన్పించుతుంది. ఆ సుఖాలన్నీ శాశ్వత మనుకుంటూ సంతోషపడుతుంటాడు.

ఆ. మరగి కాననమునఁ గొఱవిదయ్యముఁ గాంచి, యగ్నిఁ గోరి వెంట నరుగు మాడ్కిఁ
గాంచనంబు గోరి కలవారి యిండ్ల పం, చలను దిరుగు నరుఁడు చలనమంది. 168

* అడవిలో రాత్రిపూట కొరవిదయ్యాన్ని చూచి ఏదో నిప్పు అనే భ్రాంతితో దాని కోసం దానివెంట బడి తిరిగినట్లు ధనం కోసం భాగ్యవంతుల ఇళ్ల చుట్టూ ఊరకే రాకపోకలు చేస్తూ నరుడు వ్యథలకు లోనవుతాడు.

ఆ. బహుకుటుంబి యగుచు బహుధనా పేక్షచే, నెండ మావులఁగని యేఁగు మృగము
కరణిఁ బ్రేమఁజేసి పరువులు వాఱుచు, నొక్కచోట నిలువకుండు నెపుడు. 169

* పెరుగుతున్న కుటుంబాన్ని పోషించుకోవడం కోసం ధనం సంపాదించాలనే ఆరాటంతో ఎండమావుల వెంబడి పరుగెత్తే మృగం లాగున నరుడు పరుగులు పెడుతూ తిరుగుతుంటాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఆ. మఱియు నొక్క చోట మత్తుఁడై పవన ర, జో హతాక్షుఁ డగుచుఁ జూపు దప్పి
దిక్కెఱుంగ కొండుదిశ కేగు పురుషుని, కరణిఁ దిరుగు నరుఁడు నరవరేణ్య! 170

* రాజేంద్రా! అడవిలో పోతున్నవాడు ఒకచోట మైమరచి ఆగిపోయి సుడిగాలి వల్ల రేగిన దుమ్ము కనుల నిండాపడి చూపు తప్పి దిక్కు తెలియక మరొక దిక్కుకు పోయిన విధంగా నరుడు సంసారంలో త్రోవతప్పి అక్కడక్కడే తిరుగుతుంటాడు.

వ. మఱియు నొక్కటోట నులూక ఝిల్లీస్వనంబులతోడ సమానంబు లయిన శత్రురాజి తిరస్కారంబులకు దుఃఖపడుచు, నొక్క చోట క్షుధార్దితుండై యపుణ్య ఫలవృక్షంబుల నాశించు మాడ్కిఁ బాపకర్ములు ద్రవ్యహీనులు నగు వారి నాశ్రయించుచు, నొక్క యెడం బిపాసాతురుండై జలహీనంబయిన నదికిఁ జనినరీతి నిహపరదూరులైన పాషండుల సేవించుచు, మఱియు నొక్క ప్రదేశంబునం దగ్నిచేతం దప్తుండయిన వాఁడు దావాగ్నిం జేరి వ్యథ నొందురీతి నన్నార్థి యగుచు దాయాదులం జేరి దుఃఖించుచు, మఱియు నొక్కచోట పరబాధం జేసి మున్ను గానక రాజ్యాభిలాషం బ్రాణసఖులైన పితృపుత్రభ్రాతృ జ్యేష్ఠుల నైనను వధియించుచు, మఱియు శూరులచేతం గొట్టువడి సర్వధనంబును బోనాడి చింతాపరవశుండై దుఃఖించుచు నున్నంత గంధర్వనగర ప్రాయంబైన సంసార సుఖంబు ననుభవించి మోదించుచు, మఱియు నగారోహణంబు సేయు నరుండు కంటక పాషాణాదుల వలనం బాధాపీడితుం డగుచు దుఃఖించు చందంబున గృహాశ్రమోచిత మహానుష్ఠానంబునకు నుపక్రమించి వ్యసన కంటక శర్కరాపీడితుండై దుఃఖించుచు, నొక్కచోటన్ జఠరాగ్ని పీడితుండై కుటుంబంబు మీఁద నాగ్రహించుచు వనంబున నజగర గృహీతుండై నిగీర్ణుండైన చందంబున రాత్రి గృహాటవియందు నిద్రాపరవశుండై యెఱుంగక వర్తించుచు మఱియును వనంబునఁ దృణచ్ఛన్న కూపపతితుం డగుచు సర్పదష్టుండైన తెఱంగున సంసారియై దుర్జనుల చేత వ్యథిత హృదయుం డగుచు నంధుండై యజ్ఞానాంధ కూపంబునం బడుచు, నొక్కయెడ జుంటి తేనియకునై మక్షికాబాధ నత్యంత దుఃఖితుండయిన మాడ్కిని సంసారకాముండై పరదార ద్రవ్యాభిలాషి యగుచు భూపాలకుల చేతనైనను గృహపతిచేతనైనం దాడితుండయి నరకంబునం బడుచు, యౌవనంబున సంపాదించిన ద్రవ్యంబులు పరులచేతం బోనాడిన విధంబున శీతవాతాద్యనేక ప్రయాసలబ్ధంబైన ధనంబు వోనాడి సంసారి యతిచింతా క్రాంతుండై యుండు; మఱియును వనంబున లుబ్ధకులు సంస్పృష్టంబయిన యల్పామిషంబునకు నన్యోన్య వైషమ్యంబునం గలహించిన విధంబున సంస్పృష్టవ్యవహారియై యల్పద్రవ్యంబులకుం బోరాడుచుండు నని భూపాలునకు విప్రుండు సంసారాటవి తెఱంగెఱింగించి వెండియు నిట్లనియె. 171

* అయ్యా! నరుడు పడే నానావిధాలైన పాట్లు ఎన్నని చెప్పను, అడవిలో సంచారం చేసేటప్పుడు గుడ్లగూబల కూతలకూ, కీచురాళ్ల రొదలకూ లాగే సంసారి విరోధుల తిరస్కారాలకు భయపడతాడు; బాధపడతాడు. అడవిలో ఏమీ దొరక్కపోతే చివరకు ఏ పిచ్చిచెట్ల పళ్లనో తినడానికి సిద్ధమయినట్లు పాపాత్ములైన ధనవంతులను ఆశ్రయిస్తుంటాడు. దప్పికకు ఏ మాత్రం తట్టుకోలేక విసిగివేసారి చివరకు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఎక్కడయినా కాసంత నీరు దొరుకుతుందేమోననే ఆశతో వట్టిపోయిన నది దగ్గరికి వెళ్ళినట్లు ఇహానికి పరానికి దూరులయిన పాషండులను సేవిస్తుంటాడు.

మంటలు చుట్టుకోగా తప్పించుకుందామని ప్రయత్నించి కారుచిచ్చులో చిక్కుకొన్నట్టు అన్నంకోసం దాయాదుల పంచజేరి వంచింపబడుతుంటాడు. ఒక్కొక్కసారి ఇతరులు తనకు కలిగించే బాధలకు తట్టుకోలేక రాజ్యాభిలాషతో తండ్రినీ, కొడుకునూ, అన్ననూ, చివరకు ప్రాణమిచ్చిన మిత్రుణ్ణి కూడ నామరూపాలు లేకుండా చేస్తాడు. చివరకు బలవంతు లయిన వారిచేత చావుదెబ్బలు తిని, డబ్బు యావత్తూ పోగొట్టుకొని దిగులుతో క్రుంగిపోతాడు.

గగనంలోని గంధర్వనగరంలోని గాలి మేడలను ఊహించుకుని మురిసిపోయినట్లు సారంలేని సంసార సుఖాలు అనుభవిస్తూ అందులో ఏదో ఆనందాన్ని జుర్రుతూ జీవిస్తాడు. కొండలెక్కేవాడు ముళ్ళూ, రాళ్ళూ గుచ్చుకొని పాదాలు బొబ్బలెక్కి బాధపడుతున్నట్టుగా గృహస్థాశ్రమంలో చేపట్టవలసిన కార్యక్రమాలలో నానావిధాలైన బాధలతో వ్యసనాలతో పీడింపబడతాడు. ఒక్కొక్కసారి ఆకలి మంటలకు తట్టుకోలేక ఇంట్లో అందరిమీదా అనవసరంగా విసుగుకొని కసురుకుంటాడు. అడవిలో కొండచిలువ వాతబడి మెలికలు తిరిగి స్పృహ గోల్పోయినట్టుగా ఇల్లనే అడవిలో రాత్రివేళ ఎలా తోచక నిద్రలో మైమరచి పొరలుతుంటాడు.

అరణ్యంలో గడ్డితో కప్పబడిన పాడు బావిలో పడిపోయి పాము కాటుకు గురి అయినట్టు సంసారంలో దుర్జనులు పెట్టే బాధలకు మనస్సు కల్లోలపడి కనులు గానక అజ్ఞానమనే చీకటిగోతిలో పడతాడు. ఒక్కొక్క సారి తేనెకోసం తేనె తెట్టెను రేపి తేనెటీగల బారిపడినట్లు సంసారసుఖాన్ని కోరి ఇతరుల భార్యలనూ, ఇతరుల వస్తువులనూ అభిలషించి ఇంటి యజమానుల చేతనో లేదా రాజులచేతనో తన్నులు తిని నరకయాతన అనుభవిస్తాడు. యౌవనంలో ఎంతో కష్టపడి సంపాదించిన ఆస్తిని ముసలితనంలో పరులపాలు చేసినట్లు సంసారి అయినవాడు చలికీ గాలికీ వానకూ ఓర్చుకొని సంపాదించిన సొమ్ము ఇతరులు హరింపగా దిగులుతో క్రుంగిపోతాడు. అంతే గాకుండా అడవిలో ప్రాప్తించిన అల్ప జంతువుల మాంసానికి బోయలు కొట్లాడుకున్నట్లు సంసారంలో కుట్రలు కుతంత్రాలు పన్నుతూ అల్పవిత్తాల కోసం తన్నులాడుకొంటారు.

ఈ విధంగా రహూగణుడనే సింధురాజుకు పరమభాగవతుడైన భరతుడు సంసారమనే అడవిలోని అగచాట్లను విశదపరచి మళ్లీ ఇలా అన్నాడు.

ఆ. అల్పధనుఁడు విశ్రమాస్థానములఁ దృప్తిఁ, బొంద కొరుల ధనముఁ బొందఁ గోరి
యరిగి వారివలన నవమానములఁ బొంది, యధికమైన దుఃఖ మనుభవించు. 172

* రాజా! ఏదో కొంతధనం సంపాదించుకున్నవాడు తాను సంపాదించుకొన్న ఇల్లువాకిలితో సంతోషపడక ఇతరుల ఆస్తి కాజేయాలని ప్రయత్నం చేస్తాడు. ఈ దుశ్చర్యవల్ల వాడు చివరకు చీవాట్లు తిని అవమానం పొంది ఎంతో దుఃఖాన్ని కొని తెచ్చుకొంటాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఆ. అంతఁ గొందఱల్ల నన్యోన్య విత్తాది, వినిమయమునఁ గడుఁ బ్రవృద్ధమైన
వైరములను బొంది పోరాట నొందుదు, రాత్మచింత లేక యనుదినంబు. 173

* ఇంకా కొందరు వస్తువులనూ, డబ్బునూ మార్పిడి చేసుకోవడంలో పట్టుదలలు పెంచుకొని వైరభావంతో ఆత్మచింత లేక అనుదినమూ అలమటిస్తారు.

సీ. సంసారమార్గ సంచారుఁడై యధిక ప్రయాసంబునన గూర్చు నర్థములను
విహరించుచును గొంద ఱిహలోక ఫలములఁ గోరుచు మోక్షంబు గోర కంతఁ
జెడిపోవుచుందు; రెప్పుడు గాని యందుకుఁ గడపటి యోగంబుఁ గాన లేరు;
మానవంతులు నసమానశౌర్యులు నగు వారు మిక్కిలియైన వైరబుద్ధి

తే. నాహవంబున మడియుదు; రంతెకాని, మోక్షమార్గంబు గానరు మూఢవృత్తి
ననుచు సంసార గహన విహారమెల్లఁ, దెలిపి క్రమ్మఱ ననియె ధాత్రీసురుండు. 174

* మరికొందరు సంసారంలో సంచరించుతూ ఆ సంసార పోషణకు అంతులేని ప్రయాసపడుతూ అందుకుగాను వస్తుసంభారాలను సమకూర్చుకొంటూ ఇహలోక సుఖాలకే అలవాటు పడతారు. అవే ఇంకా కావాలనీ కోరుతారు. అంతేకాని మోక్షమంటూ ఉందనీ ఆ ముక్తి వల్ల కలిగే ఆనందం శాశ్వతమనీ తెలుసుకోలేరు. అందుకు అవసరమైన అధ్యాత్మ యోగాన్ని అవలంబించక చెడిపోతుంటారు.

అభిమానవంతు లయిన వారూ, సాటిలేని శౌర్యవంతులైన వారూ పరస్పరం వైరం పెంచుకొని సమరంలో ఒకరినొకరు చంపుకొంటారు. అంతేకాని ఆ మందబుద్ధులు మోక్షమార్గాన్ని అసలు దర్శించనే లేరు. ఈ విధంగా సంసారమనే అరణ్యంలో విహరించేవారి వృత్తాంతాన్ని భరతుడు తెలియజేసి మరలా సింధురాజుతో ఈలా అన్నాడు.

వ. మఱియుం గాలచక్రనియంత్రితుండై చక్రాయుధునిం గొల్వక కాక గృధ్ర బకసమానులైన పాషండులతోడి సఖ్యంబునం జేసి వారలచేత వచింతుండై బ్రాహ్మణకులంబునం జేసి శ్రౌతస్మార్త కర్మానుష్ఠానపరుండై విషయసుఖంబులందుఁ దగులువడి కాలంబుతుద నెఱుంగక వృక్షంబులుంబోలె నైహికార్థంబుల యందుఁ దృష్ణ గలిగి మైథున నిమిత్తంబు సుతదారాదుల యందు స్నేహంబు సేయుచుఁ బథికుండు మాతంగంబులయందు భయంబున దీర్ఘనిమ్న కూపంబునం బడిన తెఱంగున సంసారమృత్యుగజ భయంబున గిరికందర ప్రాయంబయిన యజ్ఞాన తమంబునం బడుం గావున మాయచేత సంసార మార్గంబైన రాజభావంబు విడిచి సర్వభూతమైత్రి గలిగి జితేంద్రియుండవై జ్ఞానాసిచే మార్గంబు కడపల గనుమని పలికిన భూపాలుం డిట్లనియె. 175

* కొందరు కాలచక్రమునే నియమించిన ఆ చక్రాయుధుని కొలువక కాకుల్లాంటివారూ, గ్రద్దలాంటివారూ, కొంగల్లాంటివారూ అయిన పాషండులతో స్నేహం పెంచుకొంటారు. వారి వలలోపడి వంచింపబడతారు. కొందరు బ్రాహ్మణుకులంలో పుట్టి శ్రౌతం, స్మార్తం మొదలయిన వైదిక కర్మలు నియమ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నిష్ఠలతో చేస్తున్నా విషయసుఖాలకు లోబడి పోతారు. చెట్టులాగా వయసు పెరుగుతుంది గాని నరుడు మనసా పెరుగడు. అంత్యకాలం సమీపించుతున్నా ఇహలోక సుఖాల మీద ఆశ పెంచుకొంటాడు. స్త్రీపురుష సంగమాభిలాషకు లోనై భార్యాపుత్రులందు స్నేహం పెంచుకొంటాడు. ఏనుగులకు భయపడ్డ బాటసారి తెలియక ఏనుగుల కోసం తవ్విన గోతులలో పడ్డట్టు సంసారి మృత్యువనే ఏనుగు భయంతో కొండగుహలాంటి అజ్ఞానమనే చీకటిలో పడతాడు. అందుచేత మాయను తొలగించుకొని, సంసార కారణమయిన నీ రాజభావాన్ని వదలిపెట్టు. అన్ని ప్రాణులపట్ల మైత్రి పెంచుకొని, ఇంద్రియాలను జయించు, జ్ఞానమనే కత్తి చేబట్టి మార్గం చేసుకొని భయంకరమైన ఆ అడవినుండి బయటపడు- అని బోధించగా రహూగణుడు భరతునితో ఇలా అన్నాడు.

క. అక్కట, మానుష జన్మము, పెక్కువయై యుండు నెపు డభేదమతిం బెం
పెక్కిన యోగిసమాగమ, మక్కజముగఁ గలిగెనేని యఖిలాత్ములకున్. 176

* భూలోకంలో అన్ని జన్మలలో మానవ జన్మం శ్రేష్ఠమని అంటారు. ఇది నిజమని ఏలాగున నమ్మాలి. మీ వంటి సర్వసములైన మహానీయుల సందర్శనం కలిగినప్పుడే ఇది సత్యమవుతుంది.

క. ధరణీసురవర! నీ శ్రీ, చరణాంబుజ యుగళ రేణు సంస్పర్శము నా
దురితంబు లడఁచె; నింతట, హరిభక్తియు నంతకంత కధికం బయ్యెన్. 177

* భూసుర శ్రేష్ఠా! నీ శ్రీపాదపద్మపరాగాల సంస్పర్శనం నా పాపాలన్నింటినీ పటాపంచలు చేసింది అంతకంతకూ నాలో హరిభక్తి అతిశయించింది.

వ. మఱియు విప్రవరులయందు యోగేశ్వరు లవధూత వేషంబునం జరియింపు చుందురు; గావున విప్రులు పిన్నలు పెద్దలనక యందఱకు నమస్కారం బని స్తుతియించిన నా యోగీశ్వరుండును సింధుపతికిఁ గరుణాన్వితుం డగుచుఁ దత్త్వజ్ఞానం బుపదేశించి యా రాజుచేత వందితచరణుండై పూర్ణార్ణవంబునుం బోలె సంపూర్ణ కరుణారసపూరిత స్వాంతుండై వసుంధరం జరియించు చుండె; సింధుభూపతియును సుజన సమాగమంబున లబ్ధతత్త్వ జ్ఞానుండయి దేహాత్మ భ్రమం బాసె నని పలికిన శుకయోగీంద్రునకుం బరీక్షిన్నరేంద్రుం డిట్లనియె. 178

* యోగీశ్వరులు పరివ్రాజక వేషంలో బ్రాహ్మణరూపంలో తిరుగు తుంటారు. వారికి వయసుతో నిమిత్తం లేదు. అందుచేత చిన్న పెద్ద తేడాలు చూడకుండా బ్రహ్మజ్ఞానం కలిగిన వారికందరికీ నా నమస్కారం అంటూ సింధుదేశాధిపతి భరతుణ్ణి స్తుతించాడు. కరుణా సముద్రుడైన ఆ యోగీశ్వరుడు సింధుపతి అయిన రహూగణునికి తత్త్వజ్ఞానం ఉపదేశించాడు. సింధుపతి మ్రొక్కులు అందుకొని భరతుడు పొంగి పొరలే మహాసముద్రంలా దయారస పరిపూర్ణమైన హృదయంతో భూమి మీద సంచరిస్తున్నాడు. సింధుభూపతి కూడ సత్పురుష సాంగత్యం కారణంగా తత్త్వజ్ఞానం పొందాడు. అతనికి దేహమే ఆత్మ అనే భ్రమ నశించింది అని చెప్పిన శుకయోగీంద్రునితో పరీక్షిన్నరేంద్రుడు ఈ విధంగా అన్నాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

చ. అరయఁగ మక్షికంబు వినతాత్మజుఁ గూడఁగలేని రీతి యీ
భరతుని సచ్చరిత్రములు ప్రస్తుతి సేయఁగ నీ వసుంధరన్
నరపతు లెల్ల నోపరు మనంబున నైనను నెంచ, నింక నా
భరతుని పుణ్యవర్తనముఁ బ్రస్తుతి సేయఁగ నాకు శక్యమే? 179

* మహానుభావా! ఈగ ఎంత ఎగిరినా గరుత్మంతుని చేరుకోగలుగుతుందా? అలాగే రాజులందరూ కలసినా భరతుని సచ్చరిత్రం కొనియాడడం శక్యం గాదు. మనస్సుతో కూడా ఊహించలేరు. అందువల్ల భరతుని పవిత్ర చరిత్రం ప్రస్తుతించడం నాకు సాధ్యం కాని పని.

వ. నరేంద్రా! భరతుండు సుతదారరాజ్యాదులను బూర్వ కాలంబునంద విడిచి భగవత్పరుండగుచు యజ్ఞరూపంబును ధర్మస్వరూపంబును సాంఖ్యయోగంబును బ్రకృతి పురుష స్వరూపంబును బాసె, నట్టి భరతుని చరిత్రం బెవ్వరు సెప్పిన నెవ్వరు వినిన నట్టివారలఁ బుండరీకాక్షుండు రక్షించు, నాయు రభివృద్ధి యగు; ధనధాన్య సమృద్ధియు నగుచుండ స్వర్గోపభోగంబులం బొందుదురని. 180

* నరేంద్రా! భరతుడు పూర్వమందే పుత్రులనూ, భార్యలనూ, రాజ్యవైభవాన్ని వదలిపెట్టాడు. భగవంతునిపట్ల నిష్ఠ పెంచుకొన్నాడు. యజ్ఞమయుడూ, ధర్మ స్వరూపుడూ, సాంఖ్య యోగీశ్వరుడూ, ప్రకృతి పురుషాత్మకుడూ అయిన నారాయణునికి నమస్కారమంటూ హరిణరూపాన్ని పరిత్యజించాడు. అటువంటి పుణ్యపురుషుడైన భరతుని చరిత్రాన్ని వినిపించిన వారినీ, విన్నవారినీ శ్రీమన్నారాయణుడు తప్పక రక్షిస్తాడు. వారికి ఆయురభివృద్ధీ, ధనధాన్య సమృద్ధీ సిద్ధిస్తుంది. ఆ తరువాత వారు స్వర్గసౌఖ్యాలు అనుభవిస్తారు.

మ. నరదేవాసుర యక్షరాక్షస మునీంద్రస్తుత్య! దివ్యాంబరా
భరణాలంకృత! భక్త వత్సల! కృపాపారీణ! వైకుంఠ మం
దిర! బృందావన భాసుర ప్రియధరిత్రీనాథ! గోవింద! శ్రీ
కర! పుణ్యాకర! వాసుదేవ! త్రిజగత్కల్యాణ! గోపాలకా! 181

* మానవులూ దేవతలూ యక్షులూ రాక్షసులూ మహామునులూ స్తుతించేవాడవూ; దివ్య వస్త్రాలూ, దివ్యభూషణాలూ అలంకరించుకున్న వాడవూ, భక్తులంటే అవ్యాజమయిన వాత్సల్యం ప్రదర్శించేవాడవూ, వైకుంఠం నివాసంగా కలవాడవూ, బృందావనంలో ప్రకాశించేవాడవూ, భూదేవికి ప్రియమైన వాడవూ, గోవులను సంతోషపెట్టువాడవూ, సంపదలను ప్రసాదించేవాడవూ, ముల్లోకాలకూ శుభం అందించే వాడవూ, అయిన శ్రీకృష్ణా! నీకు నమస్కారం.

క. పరమపదవాస! దుష్కృత, హర!కరుణాకర! మహాత్మ! హతదితిసుత! భా
సురగోపికామనోహర!, సరసిజదళనేత్ర! భక్త జననుతగాత్రా! 182

* ఉత్తమోత్తమ మయిన పరమపదం నీ నివాసం. భక్తుల పాపాలను హరించుతావు. దయకు నిలయమయినవాడవు. మహానుభావుడవు. రాక్షసులను సంహరించినవాడవు. అందమైన గోపికల మనస్సులను చూరగొన్న వాడవు. కమల దళాలవంటి కన్నులు కలవాడవు; భక్తజనులచే స్తుతింపబడే దివ్యదేహం కల శ్రీకృష్ణా! నీకు నమస్కారం.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

మాలిని.

సరస హృదయవాసా! చారులక్ష్మీ విలాసా!, భరితశుభచరిత్రా! భాస్కరాబ్జారినేత్రా!
నిరుపమఘనగాత్రా! నిర్మలజ్ఞానపాత్రా!, గురుతరభవదూరా! గోపికాచిత్తచోరా! 183

* సరసుల హృదయాలలో నివసించేవాడవు, భువనమోహిని అయిన లక్ష్మీదేవితో విహరించేవాడవూ, శుభప్రదమయిన చరిత్ర కలవాడవు, సూర్యచంద్రులు కన్నులుగా కలవాడవు, పోలికకు అందని నీలమేఘచ్ఛాయగల అవయవాలు కలవాడవు. స్వచ్ఛమైన జ్ఞానముచే ఒప్పువాడవు, భారమైన సంసార బాధలను దూరం చేసేవాడవూ, గోపికల హృదయాలను అపహరించిన వాడవూ అయిన శ్రీకృష్ణా! నీకు నమస్కారం.

గ. ఇది సకల కవిజనానందకర బొప్పనామాత్యపుత్రగంగ నార్య ప్రణీతంబైన శ్రీమహాభాగవత పురాణంబు నందుఁ బ్రియవ్రతుని సుజ్ఞానదీక్షయు, బ్రహ్మదర్శనంబును, నాగ్నీధ్రాదుల జన్మంబును, నుత్తమతామస రైవతుల జన్మంబును, బ్రియవ్రతుండు వనంబునకుం జనుటయు, నాగ్నీధ్రుం డప్సరసం బరిగ్రహించుటయు, వర్షాధిపతుల జన్మంబును, నాగ్నీధ్రుండు వనంబునకుం జనుటయును, నాభిప్రముఖుల రాజ్యంబును, నాభియజ్ఞంబును, ఋషభుని జన్మంబును, ఋషభుని రాజ్యాభిషేకంబును, భరతుండు వనంబునకుఁ జనుటయు, భరతుండు హరిణపోతంబునందలి ప్రీతింజేసి హరిణగర్భంబున జనియించుటయు, మరల విప్రసుతుండై జనియించుటయు, విప్రుండు చండికా గృహంబున బ్రదికి వచ్చుటయు, సింధుపతి విప్రసంవాదంబును నను కథలు గల పంచమ స్కంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

* సకల సుకవుల సమూహానికి ఎంతో సంతోషం కలిగించేవాడయిన బొప్పనామాత్యుని కుమారుడు గంగనార్యుడు రచించిన శ్రీమహాభాగవత పురాణం పంచమ స్కంధంలోని ప్రథమాశ్వాసమిది.

ఈ ఆశ్వాసంలో ప్రియవ్రతుడు పొందిన సుజ్ఞానదీక్ష, బ్రహ్మదేవుని సాక్షాత్కారం, ఆగ్నీధ్రుడు మొదలయినవారి జన్మవృత్తాంతం, ఉత్తమ తామస రైవత మనువుల పుట్టుక, ప్రియవ్రతుడు వనములకు వెళ్ళడం, ఆగ్నీధ్రుడు అప్సరస స్త్రీని వివాహ మాడడం, వర్షాధిపతుల జననం, ఆగ్నీధ్రుడు అడవికి వెళ్ళడం నాభిరాజు మొదలయినవారి రాజ్యపరిపాలనం, నాభిరాజు యజ్ఞం, ఋషభుని జననం, ఋషభుని రాజ్యపాలనం, భరతుని పుట్టుక, ఋషభుడు తపస్సు నిమిత్తం వనాలకు వెళ్ళుతూ కుమారులకు విశిష్ట జ్ఞానం ఉపదేశించడం, భరతుని పట్టాభిషేకం, భరతుడు అరణ్యాలకు పోవడం, భరతుడు జింకపిల్ల మీద మమకారం పెంచుకొని జింక కడుపున పుట్టడం, అనంతరం బ్రాహ్మణునికి కుమారుడై జన్మించడం, బలిపశువుగా బంధితుడై చండికాలయం నుండి తప్పించుకొని బయటపడడం, సింధుదేశాధిపతి అయిన రహూగణుని ప్రశ్నలకు సమాధానం చెప్పడం మొదలయిన సన్నివేశాలు వర్ణింపబడ్డాయి.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

పోతన భాగవతము

అయిదవ స్కంధము

రెండవ ఆశ్వాసము

శ్రీకాంతాహృదయప్రియ! లోకాలోకప్రచార! లోకేశ్వర సు
శ్లోక! భవభయనివారక!, గోకులమందార! నందగోపకుమారా! 1

* లక్ష్మీదేవి మెప్పు పొందినవాడవూ, సమస్త లోకాలలో పేరెన్నిక గన్నవాడవూ, లోకాలన్నింటికీ ప్రభువయిన వాడవూ, మంచి యశస్సు కలవాడవూ, సంసారభయాలను నివారించేవాడవూ, గోకులంలోని వారికి కల్పవృక్షం వంటివాడవూ, నందగోపుని కుమారుడవూ అయిన శ్రీకృష్ణా! అవధరించు!

వ. సకల పురాణార్థ జ్ఞాన విఖ్యాతుండయిన సూతుం డిట్లనియె. 2

* సకల పురాణ గాథల రహస్యాలను తెలుసుకోవడంలో విఖ్యాతుడైన సూతుడు శౌనకాది మహామునులతో ఈ విధంగా చెప్పాడు.

క. మునులార! బాదరాయణి, యనఘాత్మకుఁడైన యుత్తరాత్మజునకు స
ద్వినయోక్తి భరతుచరితము, వినిపించుచు మఱియు నిట్లు వినిపించెఁ దగన్. 3

* మునులారా! బాదరాయణుని కుమారుడయిన శ్రీశుకుడు పుణ్యాత్ముడూ ఉత్తరానందనుడూ అయిన పరీక్షిత్తుకు భరతుని చరిత్రం చక్కగా వినిపించి ఈలా అన్నాడు.

ఆ. పార్థివేంద్ర! యట్లు భరతాత్మజుండైన, సుమతి, ధర్మవర్తనమునఁ దిరుగ
నది యెఱింగి దుష్టులైన పాషండులు, దమమతంబు మిగులఁ దలఁచి పొగడి. 4

* రాజేంద్రా! భరతుని కుమారుడయిన సుమతి ధర్మయుక్తంగా పరిపాలన సాగిస్తున్న సమయంలో దుర్మార్గులయిన పాషండులు తమ మతాన్ని స్థాపించాలనే ఉద్దేశంతో అతని దగ్గరకు వచ్చి ఈ విధంగా పొగడసాగారు.

క. ధరణీవల్లభ! నిన్నును, నిరతంబును బుద్ధదేవుని గొలిచిన యా
తెఱఁగునఁ గొలిచెద మని భా, సురమతి బోధించి రపుడు సుమతిం బ్రీతిన్. 5

* "ఓ మహారాజా! మేము నిత్యమూ బుద్ధ దేవుణ్ణి కొలిచినట్లుగా నిన్ను సేవిస్తాం" అంటూ ప్రియోక్తులు పలికి ఎంతో తెలివితేటలు ప్రదర్శిస్తూ తమ ధర్మాలను సుమతికి బోధింపసాగారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. ఇట్లు పాషండబోధితుండైన సుమతికి ధ్రువసేనయందు దేవతాజిత్తను పుత్త్రుండు జనించె వానికి దేవద్యుమ్నుండను సత్పుత్రుం డాసురియం దుదయించె; న మ్మహాత్మునకు ధేనుమతియందుఁ బరమేష్ఠి జనియించె, నతనికి సువర్చలయందుఁ బ్రతీహుం డనువాఁడు సుతుండయ్యె, నప్పరమ పురుషుండు సకల జనులకు బ్రహ్మోపదేశంబు సేసి తాను శుద్ధాత్ముండై హరి స్మరణ సేయుచు యజ్ఞకరణ నిపుణులగు ప్రతిహర్త ప్రస్తోత యుద్గాత యను సత్పుత్రులం గాంచె, నా ప్రతిహర్తకు స్తుతి యందు వ్యోమభూమనామక పుత్త్రద్వయం బుత్పన్నంబయ్యె; నందు భూమునకు ఋషికుల్యయందు నుద్గీథుం డను సుతుండు జనియించె, నతనికి దేవకుల్య యందుఁ బ్రస్తోత గలిగె; నా ప్రస్తోతకు వరరుత్సయందు విభుండను తనయుం డుద్భవించె; నతనికి భారతియందుఁ బృథుషేణుం డుదయించె; నతనికి నాకూతియందు నక్తుండు గలిగె; నా నక్తునకు రాజర్షి శ్రేష్ఠుండగు గయుం డను మహాకీర్తి సంపన్నుం డుదయించె. 6

* వేదనిందకు లయిన పాషండులు క్రమంగా సుమతిని ప్రోత్సహిస్తూనే ఉన్నారు. అటువంటి సమయంలోనే సుమతి భార్య అయిన దేవసేనకు "దేవతాజిత్తు" అనే కొడుకు పుట్టాడు. అతడికి "ఆసురి" అనే భార్యవల్ల "దేవద్యుమ్ను" డనే సుపుత్రుడు జన్మించాడు. మహాపురుషుడైన ఆ దేవద్యుమ్నునికి ధేనుమతివల్ల 'పరమేష్ఠి' పుట్టాడు. సత్యసంధుడైన అతనికి సువర్చల వల్ల 'ప్రతీహుడు' కలిగాడు. అతడు చాల గొప్పవాడు. అందువల్ల జనుల కందరికీ బ్రహ్మోపదేశం చేశాడు. పరిశుద్ధ మయిన మనస్సుతో హరిస్మరణ చేస్తుండేవాడు. ఆ ప్రతీహుడికి ప్రతిహర్త, ప్రస్తోత, ఉద్గాత అనే ముగ్గురు కుమారులు పుట్టారు. వారు ముగ్గురూ యజ్ఞాలు చేయడంలో నిపుణులు. వారిలో ప్రతిహర్తకు 'స్తుతి' అనే భార్యవల్ల వ్యోముడు, భూముడు అనే ఇద్దరు కొడుకులు పుట్టారు. వారిలో భూమునికి 'ఋషికుల్య' అనే భార్యవల్ల ఉద్గీథుడు అనే కొడుకు పుట్టాడు. అతనికి దేవకుల్యవల్ల 'ప్రస్తోత' అనే కుమారుడు జనించాడు. ఆ ప్రస్తోతకు 'వరరుత్స' వల్ల 'విభు'డనే కొడుకు పుట్టాడు. అతనికి 'భారతి' వల్ల పృథుషేణుడు కలిగాడు. పృథుషేణునికి 'ఆకూతి' వల్ల 'నక్తుడు' జనించాడు. ఆ నక్తుని కుమారుడే గయుడు రాజర్షులలో చాల గొప్పవాడై ఎంతో కీర్తి గడించాడు.

ఆ. అట్టి గయునివలన నఖిల జీవులఁ బ్రోవఁ, దలఁచి సాత్త్విక ప్రధాన మయిన
యట్టి మేను దాల్చి యాత్మతత్త్వ జ్ఞానుఁ, డగుచు నుండె హరి నిజాంశమునను, 7

* సకల జీవరాసులనూ రక్షించడం కోసం, విష్ణువు సత్త్వ ప్రధానమయిన దేహం ధరించి ఆత్మ తత్త్వాన్ని తెలసిన వాడుగా గయుని రూపంలో అవతరించాడు అని పెద్దలు చెబుతారు.

వ. ఇట్టి మహనీయ సుగుణాకరుండగు గయుని గాథానువర్ణనంబు పురావిదులగు మహాత్ములచే నీ తెఱంగున నుతింపఁబడు చున్నది, సావధాన మనస్కుండవై యాలకింపు మని యిట్లనియె. 8

* రాజా! గయుడు మహాసద్గుణ సంపన్నుడు. అతని కథలన్నీ పురాణవేత్తలయిన మహాత్ములకు బాగా తెలుసు. వారందరూ గయుణ్ణి ఏ విధంగా స్తుతిస్తున్నారో చెబుతాను. నీవు శ్రద్ధగా విను.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సీ. ధర్మమార్గంబున ధారుణీ జనులను బ్రేమతోఁ బోషణ ప్రేషణోప
లాలనశాసనలక్షణాదులచేతఁ బోషించుచును యజ్ఞములను యజ్ఞ
పురుషు నీశ్వరు జిత్తమున నిల్పి సేవించి స్వాంతమందున్న యీశ్వరునిఁ గాంచి
యఖిలజీవతతికి నానంద మొసఁగుచు నిరభిమానతమెయి ధరణినేలె

ఆ. సత్యమందు మిగుల సత్సేవయందును, ధర్మమందు యజ్ఞకర్మమందు
గయుడు వసుధలోనఁ గంజాక్షుఁడే కాని, మానవుండు గాఁడు మానవేంద్ర! 9

* పరీక్షిన్నరేంద్రా! గయుడు ధర్మమార్గానుసారంగా ప్రజలను సత్కర్మలలో నియోగిస్తూ, మంచి మాటలతో బుజ్జగిస్తూ మంచి పనులకు ప్రోత్సహిస్తూ, అవసర మయినపుడు గట్టిగా మందలిస్తూ, ఎంతో సంతోషిస్తూ పరిపాలించాడు. యజ్ఞసమయాలలో తన మనస్సులో యజ్ఞపురుషుడయిన ఈశ్వరుణ్ణి నిలిపి సేవించాడు. హృదయస్థుడైన ఈశ్వరుణ్ణి సందర్శించాడు. సకల జీవరాశికి ఆనందం కలిగేలాగున స్వాభిమానం లేకుండా భూమిని పరిపాలించాడు. సత్య విషయంలో నేమి, మంచివారిని సేవించడంలో నేమి, ధర్మసంబంధంలో నేమి, యజ్ఞ కర్మల విషయంలో నేమి గయుడు సాక్షాత్తు విష్ణుస్వరూపుడే గాని మానవమాత్రుడు కానేకాడు.

వ. అట్టి మహాపురుషగుణగణ పరిపూర్ణుండగు గయునికి దక్ష కన్యకలగు శ్రద్ధామైత్రిదయాదులు దమయంతన వచ్చి కోరిక లొసంగ, నతని ప్రజలకు వసుంధర కామధేనువై పిదుక, వేదంబులు సకల కామంబుల నిచ్చుచుండ, సంగరమున భంగంబు నొందిన రాజు లప్పనంబు సేయ, విప్రులు ధర్మం బాఱవపాలు పంచియిడ, నిరంతర సోమపానంబును శ్రద్ధాభక్తి యోగంబులు గలిగి యొనర్చు యజ్ఞంబుల నింద్రాదిదేవతలు తృప్తులై యజ్ఞఫలంబుల నొసంగ, బ్రహ్మాది తృణగుల్మలతా పర్యంతంబు సకల లోకంబుల వారినిం దృప్తిం బొందించుచు, శ్రీహరిం దృప్తిం బొందఁజేయుచు, గయుండు పెక్కుకాలంబు రాజ్యంబు సేసె; నట్టి గయునికి జయంతి యందుఁ జిత్రరథ స్వాత్యవరోధను లను ముప్పురు గొడుకులు పుట్టిరి; నా చిత్రరథునికి నూర్ణయందు సమ్రాట్టును, వానికి నుత్కళయందు మరీచియు, నా మేటికి బిందుమతియందు బిందుమంతుండును, నా బిందుమంతునకు సరఘయందు మధువును, మధువునకు సుమనస యను దాని యందు వీరవ్రతుండును, నా వీరవ్రతునకు భోజయందు మన్యు ప్రమన్యువులను నిరువురును, నందు మన్యువునకు సత్యయందు భువనుండును, నతనికి దోషయందుఁ ద్వష్టయు, నా త్వష్టకు విరోచనయందు విరజుండనువాఁడును జనియించిరంత. 10

* మహాపురుషులకు ఎటువంటి గుణాలు ఉండవలెనో అటువంటి గుణాలు కలిగినవాడు గయుడు. అందుచేత దక్షప్రజాపతి పుత్రికలయిన శ్రద్ధ, మైత్రి, దయ మొదలయిన దేవతలు తమంత తాముగా వచ్చి వరాలు ప్రసాదించారు. భూదేవి ఆయన ప్రజలపాలిటి కామధేను వయింది. వేదాలు కోరిన కోరికలు అనుగ్రహిస్తున్నాయి. యుద్ధంలో ఓడిపోయిన రాజులు కప్పం చెల్లిస్తున్నారు. బ్రాహ్మణులు తమ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

పుణ్యసంపదలో ఆరవభాగం పంచియిస్తున్నారు. ఎడతెగని సోమపానంతో, శ్రద్ధా భక్తులతో చేసే యజ్ఞాలతో ఇంద్రాది దేవతలు సంతృప్తి పడుతూ యజ్ఞఫలాన్ని ప్రసాదిస్తున్నారు. బ్రహ్మ మొదలు గడ్డిపరక పర్యంతం అన్ని లోకాల ప్రాణులనూ గయుడు సంతృప్తి పరిచాడు. ఇందువల్ల శ్రీహరికూడా సంతుష్టుడైనాడు ఈ విధంగా గయుడు చాలా కాలం రాజ్యపరిపాలన సాగించాడు.

అటువంటి గయునికి 'జయంతి' అనే భార్యవల్ల చిత్రరథుడు, స్వాతి, అవరోధనుడు అనే ముగ్గురు కొడుకులు పుట్టారు. చిత్రరథునికి 'ఊర్ణ' వల్ల సమ్రాట్టు పుట్టాడు. ఆ సమ్రాట్టుకు 'ఉత్కళ' వల్ల మరీచి కలిగాడు. మరీచికి 'బిందుమతి' వల్ల బిందుమంతుడు పుట్టాడు. ఆ బిందుమంతునికి 'సరఘ' వల్ల మధువు జన్మించాడు. మధువునకు 'సుమనస' వల్ల వీరవ్రతుడు ఉదయించాడు. ఆ వీరవ్రతునికి 'భోజ' వల్ల మన్యు ప్రమన్యువులనే ఇద్దరు కుమారులు కలిగారు. వారిలో మన్యువుకు 'సత్య' వల్ల భువనుడు పుట్టాడు. భువనునికి 'దోష' వల్ల త్వష్ట జనించాడు. ధర్మాత్ముడైన త్వష్టకు విరోచనవల్ల 'విరజు' డనే వాడు జన్మించాడు.

క. ఆ విరజున కుదయించిరి, భూవినుత విషూచియందుఁ బుత్ర శతంబు
న్నావల నొక కన్యకయు, న్నావేళ సమస్త జనులు హర్షం బందన్. 11

* ఓ రాజా! ఆ విరజునికి 'విషూచి' వల్ల నూరుగురు కొడుకులు పుట్టారు. వారందరూ శత్రువులను జయించగలవారు. వారికి ఒక చెల్లెలు కూడా పుట్టింది. విరజునికి కలిగిన సంతాన సంపత్తికి ప్రజలు చాలా సంతోషించారు.

క. ఘనుఁడు ప్రియవ్రతు వంశం, బునకుం దుదయై విరజుఁడు భూవిభువంశం
బును దా నలంకరించెను, విను మింద్రావరజుఁ డయిన విష్ణుని మాడ్కిన్. 12

* విరజుడు ప్రియవ్రతుని వంశంలో చివరివాడు, ఇంద్రుని తమ్ముడయిన ఉపేంద్రుని లాగున అతడు రాజవంశంలో రాణించాడు.

క. అని పలికిన శుకయోగిం, గనుఁగొని యభిమన్యు సుతుఁడు గడు మోదముతో
వనజదళాక్షుని మహిమలు, విని సంతస మంది యనియె వేడుక మఱియున్. 13

* ఈ విధంగా విష్ణుమూర్తి శుకమహర్షి మాటలకు పరీక్షిత్తు చాల సంతోషించాడు. తానింకా విష్ణుమూర్తి మహిమలను వినాలనే కుతూహలంతో మరల ఈ విధంగా ప్రశ్నించాడు.

వ. మునీంద్రా! సూర్యరశ్మి యెందాఁకం బ్రవర్తిల్లు, నక్షత్ర యుక్తంబులైన చంద్రకిరణంబు లెంతమేరఁ దిరుగు, నంత దూరంబు ప్రియవ్రతుని రథనేమి ఘట్టనలచేత సప్తద్వీపంబులును, సప్తసముద్రంబులు నయ్యెనని పలికితి వా ద్వీపసముద్రంబుల పరిమాణంబులు సవిస్తరంబులుగా నెఱింగింపుము; గుణమయంబును స్థూలరూపంబును నయిన శ్రీహరి శరీరంబగు నీ లోకంబునందు నిలిపిన చిత్తం బగుణంబును, సూక్ష్మంబును, నాత్మ జ్యోతియు బ్రహ్మంబును నైన వాసుదేవుని యందు నిల్చుం గావున, ద్వీపవర్షాదివిస్తారంబు వినిపింపు మనిన శుకయోగీంద్రుం డిట్లనియె. 14

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* మునీంద్రా! ఎందాకా సూర్యరశ్మి ప్రసరిస్తుందో, ఎందాకా నక్షత్రాలతో కూడిన చంద్రుని కిరణాలు వ్యాపిస్తుంటాయో, అందాకా ప్రియ వ్రతుని రథచక్రాల ఒరపిడివల్ల సప్తద్వీపాలూ, సప్త సముద్రాలూ ఏర్పడ్డాయని చెప్పావు గదా! ఆ ద్వీపాల పరిమాణాలనూ సముద్రాల పరిమాణాలనూ సవిస్తరంగా వివరించి చెప్పు. ఈ లోకమంతా గుణమయమైన శ్రీహరి స్థూల స్వరూపమే. అందువల్ల అటువంటి భావనము లోక మందు నిలిపి నట్లయితే నిర్గుణమూ, సూక్ష్మమూ, స్వయంప్రకాశమూ, బ్రహ్మస్వరూపమూ, అయిన వాసుదేవుని యందు మనస్సు సుస్థిరంగా లగ్న మవుతుంది. అందుచేత ద్వీపాలకూ, వర్షాలకూ, సముద్రాలకూ సంబంధించిన విశేషాలను సవిస్తరంగా వెల్లడించు'' - అని ప్రార్థింపగా శుకయోగి పరీక్షిత్తుతో ఈలా అన్నాడు.

క. ధరణీ వల్లభ! విను శ్రీ, హరిమాయా గుణవిభూతు లగు జల నిధులుం
బరఁగిన దీవులు వర్షము, లరయంగాఁ గొలఁది వెట్ట నలవియె జగతిన్? 15

* "రాజా! నీ వడిగినదానికి సమాధానం చెబుతాను విను. ఈ సముద్రాలూ; ఈ ద్వీపాలు, ఈ వర్షాలూ అన్నీ కూడా శ్రీహరి మాయవల్ల పుట్టిన వైభవాలే. వాటిని సంపూర్ణంగా వర్ణించి చెప్పడం ఎవరికి చేతనవుతుంది?

ఆ. తెలిసినంత వట్టు దెలిపెద సంక్షేప, మునను జిత్త గించి వినుము దెలియ
ననుచుఁ జెప్పఁ దొడఁగె నభిమన్యుసుతునకు, నింపుగాను శుకమునీంద్రుఁ డిట్లు. 16

* "రాజేంద్రా! నాకు తెలిసినంతవరకు సంక్షేపంగా వర్ణించి చెబుతాను. నీవు ఏకాగ్రచిత్తంతో విను'' - అని శుకమునీంద్రుడు పరీక్షిన్నరేంద్రునకు ఈ విధంగా చెప్పసాగాడు.

-: శుకయోగి యుపదేశమునఁ దెల్పు భూగోళ నిర్ణయము :-

వ. నరేంద్రా! జంబూద్వీపంబు భూపద్మంబునకు మధ్యప్రదేశంబున లక్షయోజనంబుల వెడల్పు నంతియ నిడుపునుం గలిగి కమలపత్రంబునుం బోలె వర్తులాకారంబయి నవసహస్రయోజన పరిమితాయామంబు గల నవవర్షంబులు నష్ట మర్యాదా గిరులునుం గలిగి విభక్తంబయి యుండు; నందు మధ్య వర్షం బిలావృతవర్షంబగు; నందు మధ్యప్రదేశంబున సువర్ణమయంబయి. 17

* నరేంద్రా! భూమి పద్మాకారంగా ఉంది. ఆ పద్మాకారమయిన భూమిలో జంబూద్వీపం తామరరేకు లాగున గుండ్రంగా కనిపిస్తుంది. అది లక్షయోజనాల పొడవూ లక్షయోజనాల వెడల్పూ కలిగి ఉంటుంది. దానిలో గుండ్రటి ఆకారాలతో తొమ్మిది వేల యోజనాల విస్తీర్ణం గల తొమ్మిది వర్షాలు ఉన్నాయి. వాటి నన్నిటినీ విభజించే సరిహద్దులుగా ఎనిమిది పర్వతాలున్నాయి. ఆ తొమ్మిది వర్షాలలో నట్టనడుమ 'ఇలావృత' మనే వర్షం ఉంది. దాని నడుమ బంగారు రంగుతో కూడిన పర్వతం ఉంది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

క. భూపద్మమునకు మేరువు, దీపించుచుఁ గర్ణికాకృతిని బెం పగుచుం
బ్రాపై కులగిరిరాజుగఁ, జూపట్టును సురగణాళి చోద్యం బందన్. 18

* అదే సువర్ణమయమైన సుమేరు పర్వతం, భూమి పద్మ మయితే సుమేరు పర్వతం దాని కర్ణిక లాగున ప్రకాశిస్తుంది. సుమేరువు సామాన్య మయినది కాదు. అది కులగిరులకే రాజు వంటిది. దేవత లందరూ ఆ పర్వతాన్ని చూచి ఆశ్చర్యచకితు లవుతుంటారు.

సీ. మఱియును నా మేరుగిరి లక్షయోజనో న్నత మగుచుండి యా నడిమి దళము
విదితమై పదియాఱువేల యోజనములు నంతియ పాఁతునై యతిశయిల్లు;
నామీఁద విస్తార మరయ ముప్పది రెండు వేల యోజనముల వెలసి యుండు;
నా గిరి కుత్తరంబందు నీల శ్వేత శృంగ పర్వతములు నింగి ముట్టి

ఆ. యుండు; రెండువేల యోజనంబుల దాఁకఁ, బఱపు గలిగి పూర్వపశ్చిమాయ
తంబు దక్షిణోత్తరంబును విస్తార, మగుచు మిగుల రమ్యమై నరేంద్ర ! 19

* నరేంద్రా! ఆ మేరుగిరి లక్షయోజనాల ఎత్తు కలిగి ఉంది. దాని పాదప్రదేశం పదారువేల యోజనాల విస్తృతి గలిగి అంతే కొలత గల లోతు కలిగి ఉంది. అది పైన ముప్పది రెండువేల యోజనాల విస్తృతి కలిగి ఉంది. దానికి ఉత్తరపు దిక్కులో నీలము, శ్వేతము, శృంగవంతయు అనే పర్వతాలు ఆకాశాన్ని అంటుతూ నిలిచి ఉన్నాయి. వీని విస్తారము రెండువేల యోజనాలు. ఇవి తూర్పు నుండి పడమర వరకూ, ఉత్తరం నుండి దక్షిణానికి విస్తరించి ఉంటాయి. ఈ దృశ్యం చాల రమణీయంగా ఉంటుంది.

వ. ఇట్లు పూర్వపశ్చిమంబులు లవణ సాగరాంతంబులై యున్న సీమాపర్వతంబులయందు నీలశ్వేతశృంగవ త్పర్వతంబులు నిడివిని యథాక్రమంబున దశమాంశ న్యూనప్రమాణ యోజనంబులు గలవిగా నుండు; వీని మధ్య ప్రదేశంబున రమ్యక హిరణ్మయ కురువర్షంబు లను నామంబులు గల వర్షంబు లుండు; వాని విస్తారంబులు నవ సహస్ర యోజనంబులు గలిగి లవణ సముద్రాంతంబులై క్రమంబున నీలాది పర్వత దీర్ఘ పరిమాణంబుల నుండు; నిలావృత వర్షంబునకు దక్షిణంబున నిషధ హేమకూట హిమవత్పర్వతంబులును సీమా పర్వతంబులును, బూర్వ పశ్చిమంబులు నిడుపును, దక్షిణోత్తరంబులు విశాలంబును నగుచు, నా నీలాదిపర్వతంబుల తీరున నుండు; నా గిరుల మధ్య ప్రదేశంబున హరివర్ష కింపురుషవర్ష భారతవర్షంబులను నామంబులు గల వర్షంబు లుండు; నా యిలా వృతవర్షంబునకుఁ బశ్చిమంబున మాల్యవత్పర్వతంబును, బూర్వ భాగంబున గంధమాదనంబను సీమా పర్వంతంబులు; పూర్వపశ్చిమంబులు నిడుపును, దక్షిణోత్తరంబులు విశాలంబును నగుచు నీలపర్వత నిషధపర్వతంబులం గదిసి, ద్విసహస్ర యోజనంబుల విస్తారంబై యుండు; మాల్యవత్పర్వతంబు పశ్చిమ సముద్రాంతంబై కేతుమాలవర్షంబును, గంధమాదన పర్వతంబునకుఁ బూర్వ భాగంబున సముద్రాంతం బగుచు భద్రాశ్వవర్షంబును, మేరువునకుం దూర్పున మందరపర్వతంబును, దక్షిణంబున మేరుమందర పర్వతంబులును, బడమటి పార్శ్వంబుల నుత్తరమునం గుముద పర్వతంబులు నను నామంబులు గలిగి యయుత యోజనోన్నతంబులయి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

మేరునగం బను మధ్యోన్నత మేధిస్తంభంబునకుం జతుర్ముఖంబుల హ్రస్వస్తంభములుం బోలె నుండు; నా చతుస్స్తంభంబుల యందును బర్వతశిఖరంబుల వెలుఁగొందు కేతువులునుంబోలెఁ జూతజంబు కదంబ న్యగ్రోధంబు లను వృక్షరాజంబులు గ్రమంబున నొండొంటికి నేకాదశశత యోజనాయతంబును శతయోజనవిస్తారంబును గలిగియుండు; మఱియు నా పర్వత శిఖరంబులఁ గ్రమంబునం బయో మ ధ్విక్షురస మృష్ట జలంబులు గలిగి శతయోజన విస్తారంబులయిన సరోవరంబులు దేజరిల్లు; నందు సుస్నాతు లగువారలకు యోగైశ్వర్యంబులు స్వభావంబునం గలుగు; మఱియు నందన చైత్ర రథ వైభ్రాజిక సర్వతోభద్రంబులను నామంబులు గల దేవోద్యానంబు లా పర్వత శిఖరంబుల వెలుఁగొందుచుండు; నందు దేవతాగణంబులు దేవాంగనలం గూడి గంధర్వుల గీతనృత్యంబులు గనుంగొనుచు విహరింతు రంత. 20

* తూరుపు పడమరలలో ఉప్పునీటి సముద్రం వరకూ ఉన్న సరిహద్దు పర్వతాలలో నీలశ్వేత శృంగవత్పర్వతాలు క్రమంగా ఒకదాని కంటె ఒకటి పదియోజనాలు తక్కువ పొడవు కలిగి ఉంటాయి. ఈ మూడు పర్వతాల నడిమి ప్రదేశంలో రమ్యక, హిరణ్మయ, కురునామాలు గల మూడు వర్షాలు ఉన్నాయి. అవి ఒక్కొక్కటి తొమ్మిది వేలయోజనాల విస్తృతి కలిగి ఉన్నాయి . అవన్నీ సముద్రం దాకా వ్యాపించి ఉన్నాయి. ఆ మూడు వర్షాల పొడవు నీలశ్వేత శృంగవత్పర్వతాల పొడవుతో సమానంగా ఉంటుంది.

ఇలావృత వర్షానికి దక్షిణంగా మూడు సరిహద్దు పర్వతాలు ఉన్నాయి. అవే నిషధ పర్వతం, హేమకూట పర్వతం, హిమవత్పర్వతం. ఇవి తూర్పు నుండి పడమటి వరకూ పొడవూ, ఉత్తరం నుండి దక్షిణం వరకూ వెడల్పూ కలిగి ఉన్నాయి. వీని నిడివి నీలశ్వేత శృంగవత్ పర్వతాలతో సమానంగా ఉంటుంది. ఈ మూడు కొండల నడుమ మూడు భూప్రదేశాలున్నాయి. అవే హరివర్షం, కింపురుషం, భారతవర్షం అనేవి.

ఇలావృత వర్షానికి పశ్చిమంలో మాల్యవంతం, తూర్పున గంధమాదనం అనే సరిహద్దు పర్వతాలున్నాయి. అవి తూర్పు పడమరలకు పొడవూ, ఉత్తర దక్షిణాలకు వెడల్పూ కలిగి నీలపర్వత నిషధ పర్వతాలను ఆనుకొని ఉన్నాయి. వాని విస్తృతి రెండువేల యోజనాలు. మాల్యవంతం, గంధమాదనం అనే ఈ రెండూ కేతుమాల భద్రాశ్వ వర్షాలకు సరిహద్దు పర్వతాలుగా ఉన్నాయి. సుమేరు పర్వతానికి తూర్పున మందర పర్వతం, దక్షిణాన మేరుమందర పర్వతం, పడమట సుపార్శ్వ పర్వతం, ఉత్తరాన కుముద పర్వతం ఉన్నాయి, ఈ నాలుగు పర్వతాలు పదివేల యోజనాలు ఎత్తు కలిగి ఉన్నవి.

ఇన్నిటికీ నడుమ మేరుపర్వతం ఎత్తుగా పొడుగైన స్తంభంలాగా ఉంటే మిగిలిన పర్వతాలు నాలుగు పక్కల నాటిన పొట్టి గుంజల లాగున ఉన్నాయి.

ఈ నాలుగు పర్వత శిఖరాలమీద పతాకాల లాగున క్రమంగా పెద్ద పెద్ద మామిడి చెట్లూ, నేరేడు చెట్లూ, కడిమి చెట్లూ, మర్రి చెట్లూ ఉంటాయి. ఈ వృక్షరాజాలు ఒక్కొక్కటి పదకొండు వందల యోజనాల పొడవూ, నూరు యోజనాలు వెడల్పూ కలిగి ఉంటాయి. ఇంతే గాక ఆ నాలుగు పర్వత శిఖరాలమీద

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

శతయోజన విస్తీర్ణము లయిన నాలుగు పెద్ద పెద్ద సరోవరాలు ఉన్నాయి. క్రమంగా వాటి పేర్లు క్షీర సరస్సు, మధు సరస్సు, ఇక్షురస సరస్సు, నిర్మల జల సరస్సు. ఆ సరస్సులలో స్నానం చేసేవారికి స్వభావం చేతనే యోగ నిష్ఠా, అణిమాది సిద్ధులూ సిద్ధిస్తాయి. ఇంకా ఆ పర్వత శిఖరాలపైన నందనం, చైత్రరథం, వైభ్రాజకం, సర్వతోభద్రం- అనే దేవోద్యానాలు ఉన్నాయి. ఈ ఉద్యాన వనాలలో దేవతలు దేవకాంతలతో కూడి గంధర్వుల ఆటపాటలను ఆలకించుతూ ఆలోకించుతూ ఆనందంగా విహరిస్తారు.

ఉ. మందరపర్వతంబు తుది మామిడి పం డ్లమృతోపమానమై
మందరశైల శృంగక సమానములై గిరిమీఁద వ్రాల మా
కందఫలామృతంబు గలఁగం బడి జాఱి మహాప్రవాహమై
యం దరుణోదనామమున నద్భుతమై విలసిల్లు నెంతయున్. 21

* మందర పర్వతం మీద మామిడి చెట్లు ఉన్నాయి. ఆ చెట్ల పండ్లు పర్వత శిఖరాలంత పెద్దవి. ఆ పండ్ల రుచి అమృతంతో సమానంగా ఉంటుంది. బాగా మాగిన ఆ పండ్లు చెట్ల నుండి ఆ కొండమీద రాలుతాయి. ఆ పండ్లు పడి పగిలినపుడు ఆ పండ్లరసం అద్భుతమైన మహాప్రవాహమై "అరుణోదం" అనే నదిగా ప్రవహిస్తుంది.

చ. కడు మధురంబునన్ సురభిగంధముచే నరుణ ప్రకాశతన్
వడిగొని మందరాచలము వంతల చెంతల జాఱి యంతలోఁ
దొడితొడి నాయిలావృత్తముఁ దోఁచుచు వింతగఁ బూర్వవాహియై
యడరుఁ దరంగ సంతతుల నందఱి నచ్చటఁ జేయు ధన్యులన్. 22

* ఆ నదీరసాలు చాలా తియ్యనివి. సుగంధంతో కూడినవి. ఎర్రని రంగు గలవి. ఆ నది మందరాచలం నుండి బయల్వెడలి తూర్పు వైపుగా ఇలావృత వర్షాన్ని ఒరుసుకుంటూ సాగిపోతుంది. ఆ నదీ తరంగాలు అందరినీ పవిత్రం చేస్తుంటాయి.

ఆ. ఆ నదీజలంబు లాడిన యచ్చటి, యంబికానుచరుల యంగగంధ
మంది పవనుఁ డంత మనుజేశ! పదియోజ, నములు సుట్టుఁ బరిమళముల నింపు. 23

* ఓ రాజా! ఆ నదీజలాలలో పార్వతీదేవి చెలికత్తెలు స్నానం చేస్తారు. వారి శరీరమందలి దివ్యపరిమళాన్ని గ్రహించిన వాయువు పదివేల యోజనాల పర్యంతమూ సుగంధాలు వెదజల్లుతుంది.

ఆ. మేరు మందరముల మీఁద జంబూఫలం, బులు మహాగజోపములుగ వ్రాలి
యవిసి యంతఁ దద్రసామృతం బల్లన, య మ్మహానగంబునందుఁ బొడమి. 24

* మేరుమందర పర్వతం మీద నేరేడు పండ్లున్నాయి. ఆ పండ్లు పెద్ద ఏనుగులంత ఉంటాయి. చెట్ల నుండి రాలిపడి పగిలిన ఆ పండ్ల రసమే ప్రవాహంగా ఆ కొండమీద జాలు వారుతుంది.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. అనుపమ మగు జంబూనది, యను పేరను వెలసి లీల నరుగుచు నంతన్
ఘనత నిలావృత వర్షము, పనుపడఁ దడుపుచును ధరణిఁ బ్రవహించుఁ దగన్. 25

* ఆ నేరేడు పండ్ల రసం నదిగా ప్రవహిస్తుంది. ఆ నది పేరు జంబూనది. సాటిలేని ఆ నది ఇలావృత వర్షప్రదేశాన్ని తడుపుతూ ఆ భూభాగం మీద ప్రవహిస్తుంది.

ఉ. ఆ నదినీటఁ దోఁగి పదనై యటు మృత్తని లార్కసంగతిం
బూని కడున్ విపాకమునఁ బొందుచు శుద్ధసువర్ణజాతి జాం
బూనద నామమొంది సురముఖ్యుల కెల్లను భూషణార్హమై
మానుగ వన్నె మించి కడు మంచిదియై విలసిల్లు నెంతయున్. 26

* ఆ జంబూనదీ జలంతో బాగా నానిన మట్టి వాయు సూర్యసంపర్కంవల్ల పరిపక్వమై బంగారంలాగా మారిపోతుంది. ఆ కారణంగా బంగారానికి "జంబూపదం" అనే పేరు వచ్చింది. మంచి వన్నె గల ఆ శుద్ధ సువర్ణాన్ని దేవతలు భూషణాలుగా చేసుకొని అలంకరించుకుంటారు.

వ. మఱియు సుపార్శ్వ నగాగ్రంబునందుఁ బంచవ్యామపరీణాహ బంధురంబులగు నైదు మధుధారా ప్రవాహంబులు పంచముఖంబులు వెడలి సుపార్శ్వనగ శృంగంబులం బడి యిలావృత వర్షంబు పశ్చిమభాగంబుఁ దడుపుచుం బ్రవహించు, నా తేనియ ననుభవించువారల ముఖమారుత సుగంధంబు శతయోజన పర్యంతంబుఁ బరిమళించు. 27

* సుపార్శ్వమనే పర్వతం మీద పెద్ద కడిమి చెట్టున్నది. ఆ వృక్ష కోటరముల నుండి ఐదు మధుధారా ప్రవాహాలు ఐదు దిక్కులా ప్రవహిస్తూ ఉంటాయి.

ఒక్కొక్క ప్రవాహం ఐదు బారల వెడల్పు కలిగి చిన్న నదిగా ఉంటుంది. ఈ ఐదు ప్రవాహాలూ సుపార్శ్వ పర్వత శిఖరం మీద నుండి కిందికి ప్రవహిస్తూ ఇలావృత వర్షం పడమటి భాగాన్ని తడుపు తుంటాయి. ఆ ఐదు తేనె ప్రవాహాలనూ ఆస్వాదించినవారి ముఖాల నుండి వెలువడిన పరిమళం నూరు యోజనాల పర్యంతం వ్యాపిస్తుంది.

సీ. కుముద పర్వత శిఖాగ్రమున నుత్పన్నమై కనుపట్టు వటతరు స్కంధమునను
నుదయించునట్టి పయో దధి ఘృత మధు గుడ విశిష్టాన్నంబు లుడుగ కెపుడు
నంబర శయ్యాసనాభరణాది వస్తువులు గోరికలు దీర్చుచును గుముద
పర్వతాగ్రంబునఁ బడి యిలావృతవర్షమున జనులకు నెల్ల భోగ్యములను

ఆ. వదల కొసఁగు, వారి వళిపలితంబులు, దలఁగు దుష్టగంధములను బాయు
మరణభయము ముదిమి పొరయ దెన్నఁడును శీ, తోష్ణబాధ సెందకుండు నధిప! 28

* ఓ రాజా! కుముద పర్వత శిఖరం మీద బాగా పెరిగిన పెద్ద మర్రిచెట్టు ఉన్నది. ఆ మర్రి మాను నుండి పాలు, పెరుగు, నేయి, తేనె, బెల్లం ఇంకా రకరకాల రుచులు కలిగిన ఆహారపదార్థాలు ఎప్పుడూ

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఉత్పన్న మవుతుంటాయి. వస్త్రాలు, పాన్పులు, ఆసనాలు, నగలు మొదలయిన వస్తువులను ఆ వటవృక్షం ప్రసాదిస్తుంది. ఆ మర్రిమాను కోరిన కోరికలు తీరుస్తూ ఇలావృత వర్షంలో నివసించే ప్రజల కందరికీ సమస్త విధాలయిన సుఖ సంపత్తిని ప్రసాదిస్తుంది. ఆ ఆహార పదార్థాలు వాడడం వల్లనూ ఆ ప్రదేశంలో అయాచితంగా దక్కే సుఖభోగానుభవం వల్లనూ అక్కడ ఎవరికీ ముసలితనం రాదు. చర్మం ముడుతలు పడదు. జుట్టు నరిసిపోదు. శరీర దుర్గంధం ఉండదు. మరణభయం అసలు లేదు. చలి, ఎండ బాధలు ఉండనే ఉండవు.

ఆ. దేవదానవులును దివ్యమునీంద్ర గం, ధర్వు లాదిగాఁగఁ దగిలి యాశ్ర
యించి యుందు, రా గిరీంద్ర మూలమునందు, హర్షమంది ఘన విహార లీల. 29

* దేవతలు, రాక్షసులు, దివ్యమునీంద్రులు, గంధర్వులు మొదలయిన వారందరూ ఆ కుముద పర్వతాన్ని ఆశ్రయించి పట్టరాని సంతోషంతో విహరిస్తుంటారు.

వ. నరేంద్రా! కురంగ కురర కుసుంభ వైకంకత త్రికూట శిశిర పతంగ రుచక నిషధ శితివాస కపిల శంఖాదులయిన పర్వతంబులు మేరుపర్వతకర్ణికకుఁ గేసరంబులయి పరివేష్టించి యుండు, నామేరు నగేంద్రంబునకుఁ బూర్వభాగంబున జఠర దేవకూటంబులును, బశ్చిమంబునం బవనపారియాత్రంబులు నను పర్వతంబులు నాలుగు, నొండొంటికి దక్షిణోత్తరంబుల నష్టాదశ సహస్ర యోజనంబుల నిడుపును బూర్వ పశ్చిమంబుల ద్విసహస్ర యోజనంబుల వెడల్పును నగుచు దక్షిణంబునఁ గైలాసకర వీరంబులును, నుత్తరంబునఁ ద్రిశృంగమకరంబులను నామంబులు గల పర్వతంబులు నాలుగును, బూర్వపశ్చిమంబుల నష్టాదశసహస్ర యోజనంబుల నిడుపును, దక్షిణోత్తరంబులు ద్విసహస్రయోజనంబుల వెడల్పును నగుచు నగ్నిపురుషునకుం బ్రదక్షిణం బగుచున్న పరిస్తరణంబుల చందంబున మేరువునకుం బ్రదక్షిణంబుగా నష్ట నగంబులు నిలిచియుండు, మేరు శిఖరంబున దశసహస్ర యోజనంబుల నిడుపు నంతియ విస్తారంబు నగుచు సువర్ణమయంబయిన బ్రహ్మపురంబు దేజరిల్లుచుండు, నా పట్టణంబునకు నష్టదిక్కుల యందును లోక పాలుర పురంబు లుండు. 30

* నరేంద్రా! మేరుపర్వతం తామరదుద్దు; దానిచుట్టూ కురంగం, కురరం, కుసుంభం, వైకంకతం, త్రికూటం, శిశిరం, పతంగం, రుచకం, విషధం, శితివాసం, కపిలం, శంఖం మొదలయిన పర్వతాలు కేసరాలుగా ఉన్నాయి. ఆ మేరుపర్వతానికి తూర్పుభాగంలో జఠరగిరి, దేవకూటంఅనే కొండలున్నాయి. పడమట పవనగిరి, పారియాత్రం అనే పర్వతాలున్నాయి. ఈ నాలుగు పర్వతాలు ఒక్కొక్కటి దక్షిణం నుంచి ఉత్తరం వరకూ పద్దెనిమిది వేల యోజనాలు పొడవు, తూర్పు నుండి పడమటి వరకూ రెండువేల యోజనాల వెడల్పు కలిగి ఉంటాయి. ఆ కొండలు ఒక్కొక్క దానికి తూర్పు నుండి పడమరకు పద్దెనిమిది యోజనాల పొడవూ, దక్షిణం నుండి ఉత్తరానికి రెండువేల యోజనాల వెడల్పూ ఉంటుంది. మేరువు చుట్టూ ఉన్న ఎనిమిది కొండలు అగ్నిహోత్రునికి ప్రదక్షిణం చేస్తున్న జ్వాలల లాగున నిలిచి ఉన్నాయి. మేరు పర్వతశిఖరంలో బ్రహ్మపురం ఉన్నది. అది పదివేల యోజనాల పొడవు, అంతే వెడల్పు కలిగిన ప్రదేశం. ఇదంతా బంగారు భూమి. ఆ బ్రహ్మపురానికి ఎనిమిది దిక్కుల లోనూ అష్టదిక్పాలకుల పట్టణాలున్నాయి.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. పరమేష్ఠి పట్టణంబున, హరి మున్ను త్రివిక్రమణము లందన్ సర్వే
శ్వర చరణాగ్ర నఖాహతిఁ, బరువడి నూర్ధ్వాండ మంతఁ బగిలె నరేంద్రా! 31

* ఓ రాజా! బ్రహ్మపట్టణంలో నారాయణుడు త్రివిక్రమత్వాన్ని ప్రదర్శించాడు. అప్పుడాయన కాలిగోటి దెబ్బకు బ్రహ్మాండం పై భాగం చిట్లి బద్దలయింది.

వ. ఇట్లు చరణనఖస్పర్శంజేసి భేదింపంబడ్డ యూర్ధ్వకటాహ వివరంబు వలన నంతః ప్రవేశంబు సేయుచున్న బాహ్యజలధార శ్రీహరిపాదస్పర్శం జేయుచుఁ, జనుదెంచి సకలలోకజనంబుల దురితంబులు వాపుచు భగవత్పాది యనుపేరం దేజరిల్లుచు దీర్ఘ కాలంబు స్వర్గంబున విహరించుచు, విష్ణుపదంబున నుత్తానపాద పుత్త్రుండును బరమ భాగవతుండునైన ధ్రువుండు తన కులదేవతయైన శ్రీహరి పాదోదకంబుఁ బ్రతిదినంబును భక్తియోగంబున నిమీలితనేత్రుండై యానందబాష్పంబుల రోమాంచితగాత్రుండై యత్యాదరంబున నేఁడును శిరంబున ధరియించుచున్నవాఁ; డతనికి నధోభాగంబున నుండు మండలాధిపతులైన సప్తర్షులును హరిపాదోదక ప్రభావంబు నెఱింగి తాము పొందు తపశ్శుద్ధి యాకాశగంగాజలంబుల స్నాతు లగుటయే యని సర్వభూతాంతర్యామి యగు నీశ్వరునియందు భక్తి సలిపి యితర పదార్థాపేక్ష సేయక మోక్షార్థి ముక్తి మార్గంబు బహుమానంబు సేయు తెఱంగున బహుమానయుక్తంబుగాఁ దమ జటాజూటంబుల యందు నేఁడును ధరియించుచుండుదురు. 32

* త్రివిక్రమావతారం ప్రదర్శించిన శ్రీమన్నారాయణుని వామపాదాంగుష్ఠనఖంచేత బ్రహ్మాండం పై కప్పు బద్దలు కాగా ఒక రంధ్రం ఏర్పడింది. అపుడు అంతవరకూ వెలుపలి వైపు ప్రవహిస్తున్న జలధార అంతర్వాహినియై త్రివిక్రమదేవుని పాదాన్ని స్పృశిస్తూ ప్రవహించింది. ఆ ప్రవాహమే 'భగవత్పాది' అనే పేరుతో సకల లోకాల పాపాలను పరిహరిస్తూ చాలకాలం స్వర్గంలో విహరించింది. ఉత్తానపాదుని కుమారుడూ, భాగవతులలో అగ్రేసరుడూ అయిన ధ్రువుడు తన ఇలవేల్పయిన శ్రీహరి పాదోదకాన్ని ప్రతిదినం నిమీలితనేత్రుడై భక్తితో స్వీకరిస్తూ, ఆనంద బాష్పాలతో, పులకించిన దేహంతో, ఎంతో ఆదరంతో నేటికీ తలపై చల్లుకొంటున్నాడు. ఆ ధ్రువునికి దిగువ భాగంలోనే మండలాధి పతులయిన సప్తర్షులున్నారు. వారు శ్రీమన్నారాయణుని పాదోదక ప్రభావం తెలుసుకొని ఆకాశగంగలో స్నానం చేయడమే తమ తపస్సిద్ధి అని భావిస్తారు. అలా స్నానం చేయడం వల్ల తమ జన్మ చరితార్థ మవుతున్నట్టు విశ్వసిస్తారు. అఖిల జగత్తులో అంతర్యామిగా ఉన్న శ్రీమన్నారాయణునిపై భక్తి దృఢంగా నిలిపి, వేరే ప్రాపంచిక మయిన వస్తువులపై అపేక్ష లేకుండా, మోక్షం కోరే వ్యక్తి, ముక్తి మార్గాన్ని గౌరవించినట్లు భక్త గౌరవాలతో సప్తమహర్షులు ఆ ఆకాశగంగా జలాన్ని తమ జటాజూటాలలో ఈ నాటికీ ధరిస్తుంటారు.

సీ. అంత నసంఖ్యంబులైన దివ్య విమాన సంకులంబుల సువిశాలమైన
దేవమార్గంబున దిగి వచ్చి చంద్రమండలముఁ దోఁచుచు మేరునగ శిఖాగ్ర
మునను నా బ్రహ్మదేవుని పట్టణమునకు వచ్చి యందులఁ జతుర్ద్వారములను
వరుసతో దీర్ఘ ప్రవాహంబు లగుచును బ్రవహించి యమల ప్రభావములను

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఆ. నరుగు లవణసాగరాంతంబులుగ నాల్గు, మోములందు నాల్గు నామములను
దన్నుఁ గన్నవారిఁ దన వారిఁదోఁగిన, వారికెల్ల నమృతవారి యగుచు. 33

* విష్ణుమూర్తి పాదం నుండి వినిర్గతమైన ఆకాశగంగ లెక్కలేనన్ని దివ్యవిమానాలతో నిండి సువిశాలమయిన దేవమార్గం గుండా వచ్చి చంద్రమండలాన్ని ఒరుసుకుంటూ మేరుపర్వత శిఖరాగ్రానికి చేరుకుంటుంది. అక్కడి ఆ బ్రహ్మపట్టణం నాలుగు ద్వారాలగుండా సీత, చక్షువు, భద్ర, అలకనంద అనే నాలుగు నామాలతో నాలుగు విధాలుగా ప్రవహించి చివరకు లవణ సముద్రంలో కలిసిపోతుంది. ఆ గంగా జలాలు తమను దర్శించే వారికినీ, తమలో స్నానం చేసేవారికినీ అమృతత్వం ప్రసాదిస్తూ ఉంటాయి.

వ. ఇట్లు సీత యను పేర వినుతి నొందిన యమ్మహానదీప్రవాహంబు బ్రహ్మసదన పూర్వ ద్వారంబున వెడలి కేసరావలయంబుఁ దడుపుచు గంధమాదనాద్రికిం జని భద్రాశ్వవర్షంబుం బావనంబు సేయుచుఁ బూర్వ లవణసాగరంబునం బ్రవేశించుఁ; జక్షు వనుపేరం దేజరిల్లెడు దీర్ఘ ప్రవాహంబు పశ్చిమ ద్వారంబున వెడలి మాల్యవత్పర్వతంబు నుత్తరించి కేతుమాలవర్షంబుం బవిత్రంబు సేయుచుఁ బశ్చిమ లవణార్ణవంబునం గలియు, భద్ర యను పేర వెలుఁగొందిన యతుల ప్రవాహం బుత్తర ద్వారంబున వెడలి కుముదనీల శ్వేతాఖ్య పర్వత శిఖరంబులం గ్రమంబునం బ్రవహించుచు శృంగనగరంబునకుం జని మానసోత్తరంబు లగు నుత్తర కురుభూములఁ బవిత్రంబు సేయుచు నుత్తర లవణ సాగరంబు జేరు, నలకనంద యనం బ్రఖ్యాతిఁ గాంచిన యమ్మహానదీ ప్రవాహంబు బ్రహ్మసదన దక్షిణద్వారంబున వెడలి యత్యంత దుర్గమంబు లైన భూధరంబులఁ గడచి హేమకూట హిమకూట నగంబుల నుత్తరించి యతివేగంబునఁ గర్మక్షేత్రంబగు భారత వర్షంబుఁ బావనంబు సేయుచు దక్షిణ లవణాంబుధిం గలయు నంత. 34

* 'సీత' అనే పేరుతో ప్రఖ్యాతమయిన నదీ ప్రవాహం బ్రహ్మపురం తూర్పుద్వారం నుంచి ప్రవహించి కేసరగిరి శిఖరాలను తడుపుతూ గంధమాదన పర్వతం మీదుగా సాగి 'భద్రాశ్వ వర్షాన్ని' పవిత్రం చేస్తూ తూర్పువైపున లవణ సముద్రంలో ప్రవేశిస్తుంది.

బ్రహ్మపురం పడమటి ద్వారం నుండి వెలువడిన ప్రవాహం పేరు 'చక్షువు'. ఆ ప్రవాహం మాల్యవంత మనే పర్వతాన్ని దాటి కేతుమాల వర్షాన్ని పవిత్రంచేస్తూ పడమటి సముద్రంలో సంగ మిస్తుంది.

బ్రహ్మపట్టణం ఉత్తరద్వారం గుండా వెలువడిన ప్రవాహం పేరు 'భద్ర'. అది కుముదం, నీల, శ్వేతం అనే పర్వత శిఖరాల మీదుగా ప్రవహిస్తూ, శృంగనగరం చేరుకొని, అక్కడ నుండి మానసోత్తరాలైన కురుభూములను పవిత్రం చేస్తూ ఉత్తర సముద్రంలో కలుస్తుంది.

బ్రహ్మనగరం దక్షిణద్వారం నుండి వెలువడిన నది పేరు 'అలకనంద'. అది మిక్కిలి దుర్గమాలైన పర్వత పంక్తులగుండా ప్రవహించి హేమకూటం, హిమకూటం అనే పర్వత ప్రాంతాలను దాటి వచ్చి చాల ఉరవడితో కర్మక్షేత్రమయిన భారత వర్షాన్ని పవిత్రం చేస్తుంది. ఆ తరువాత దక్షిణ సముద్రంలో కలిసిపోతుంది.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సీ. జగతిలో మేరు వాదిగఁ బర్వతములకుఁ బుత్రిక లైనట్టి పుణ్యతీర్థ
ములు వేల సంఖ్యలు గలవు; జంబూద్వీప మందు భారతవర్ష మరయఁ గర్మ
భూమి; దక్కిన వర్షముల దివంబున నుండి భువికి వచ్చినవారు పుణ్యశేష
ములు భుజించుచు నుండ్రు; భూస్వర్గ మనఁదగు నా వర్షముల నుండునట్టి వార

ఆ. లయుత సంఖ్య వత్సరాయువు లయుత మా, తంగబలులు దేవతాసమాను
లతులవజ్రదేహు లధిక ప్రమోదితు, లప్రమత్తు లార్యు లనఘు లధిప! 35

* ఓ రాజా! ప్రపంచంలో మేరువువంటి పర్వతాలు ఎన్నో ఉన్నాయి. వాటికి పుత్రిక లేమో అన్నట్లుగా పుణ్యతీర్థాలు ఉన్నాయి. వాటిని లెక్కపెట్టడం వీలుకాని పని. అవి వేల సంఖ్యలో ఉన్నాయి. జంబూద్వీపంలో భారతవర్షం కర్మభూమి. తక్కిన వర్షాలు భోగభూములు. స్వర్గం నుండి భూమికి దిగివచ్చినవారు, అక్కడ పుణ్యఫలాలు అనుభవిస్తుంటారు. భూలోక స్వర్గం వంటి ఆ వర్షాలలో జీవించే వారు పదివేల సంవత్సరాల ఆయుర్దాయం కలిగి ఉంటారు. పదివేల ఏనుగుల బలం కలిగి ఉంటారు. దేవతలతో సమానులుగా ఉంటారు. వజ్రాలవంటి దృఢమయిన దేహాలు కలిగి ఉంటారు. వారు ఎంతో సంతోషంతో జీవిస్తారు. వారి ప్రవర్తనలో ఎటువంటి పొరపాట్లు ఉండవు. వారు పూజ్యులు; అంతే కాదు పుణ్యాత్ములు.

వ. మఱియు సురతసుఖానందంబున మోక్షంబునైనం గైకొనక సకృత్ప్రసూతు లగుచు ననవరతంబును ద్రేతాయుగ కాలంబు గలిగి ప్రవర్తింతు; రీ యష్టవర్షంబులయందు దేవతాగణంబులు దమ భృత్యవర్గంబు లత్యుపచారంబులు సేయుచుండ నెల్ల ఋతువుల యందుం గిసలయ కుసుమ ఫల భరితంబులైన లతాదుల శోభితంబు లగు వనంబులు గల వర్ష నిధిగిరి ద్రోణుల యందును, వికచ వివిధ నవ కమలామోద ముదిత రాజహంస కలహంసలు గల సరోవరంబుల యందును జలకుక్కుట కారండవ సారస చక్రవాకాది వినోదంబులు గలిగి మత్తాళిఝుంకృతి మనోహరంబులై నానా విధంబులైన కొలంకులయందును దేవాంగనల కామోద్రేకజంబు లయిన విలాస హాస లీలావలోకనంబులం దివియంబడిన మనోదృష్టులు గలిగి విచిత్ర వినోదంబులం దగిలి యిచ్ఛావిహారంబులు సలుపుచుండుదురు. 36

* ఈ ఎనిమిది వర్షాలలో ఉన్నవారు సురత సుఖానంద పరవశులై మోక్షాన్ని సైతం కోరరు. అక్కడి స్త్రీలు ఒక్క పర్యాయం మాత్రమే బిడ్డలను కంటారు. అక్కడ ఎల్లప్పుడూ త్రేతాయుగమే ప్రవర్తిస్తుంది. ఈ ఎనిమిది వర్షాలలోనూ దేవతలు తమ సేవకులు చేసే ఉపచారాలు గ్రహిస్తూ విహరిస్తుంటారు. అన్ని ఋతువులందూ చివుళ్లతో, పువ్వులతో, ఫలాలతో నిండిన తీగెలు, వృక్షాలూ గల వనాలు అక్కడ ఉంటాయి. సరోవరాలలో వికసించిన పద్మాలు ఉంటాయి. ఆ పద్మాల పరిమళం ఆఘ్రాణిస్తూ రాజహంసలు, కలహంసలు విహరిస్తుంటాయి. నీటి కోళ్ళు, కొక్కెరలు, బెగ్గురుపక్షులు, జక్కవలు కొలకులలో ఈదులాడుతుంటాయి. మత్తెక్కిన తుమ్మెదలు ఝుంకారాలు చేస్తుంటాయి. అటువంటి వనాలలో, సరస్సులలో కొండ లోయలలో దేవతా స్త్రీలు విహరిస్తూ విలాసంగా ఆడుతూ, పాడుతూ, పకపక నవ్వుతూ,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

పక్కచూపులు చూస్తూ కామోద్రేకం కలిగిస్తూ సంచరిస్తూంటారు. వారి విలాస చేష్టలకు ఆకర్షితులైన పురుషులు అక్కడ స్వేచ్ఛావిహారాలు చేస్తుంటారు.

క. ఈ నవవర్షంబులయం, దా నారాయణుఁడు వచ్చి యనవరతము లో
కానుగ్రహమునకై సు, జ్ఞానం బీఁ దలఁచి లీలఁ జరియించుఁ దగన్. 37

* ఈ తొమ్మిది వర్షాలలోనూ జీవులకు సరియైన జ్ఞానం అనుగ్రహించడంకోసం నారాయణుడు అనేక లీలావిలాసాలు ప్రదర్శిస్తూ సంచరిస్తుంటాడు.

సీ. వసుధ నిలావృత వర్షాధిపతియైన పురహరుం డా వర్షమున వనంబు
నందు నుండుటకు నా యంబికాశాప వశంబును నా వనస్థలములందు
నెవ్వరు వచ్చిన నింతులై యుందు రా వనమందుఁ బార్వతి యనుదినంబు
నంగనాజన సహస్రార్బుదంబులతోడ నసమలోచనుఁ గొల్చు నతులభక్తి

ఆ. నట్టి శివునిఁ గోరి యా యిలావృతవర్షమునఁ జరించు జనులు మోదమునను
గదిసి తత్ప్రకాశకములైన మంత్ర తం, త్రములఁ బూజఁ జేసి తలఁతు రెపుడు. 38

* ఇలావృత వర్షానికి త్రిపురాసుర సంహారకుడైన శివుడు అధిపతి'. ఆ ఇలావృత వర్షంలో పార్వతీదేవి విహరించే ఉద్యానవనం ఉంది. ఆ వనంలోకి పురుషు లెవరయినా ప్రవేశిస్తే వారందరూ స్త్రీలవుతారని జగజ్జనని శాపం. అక్కడ పార్వతీదేవి వేలకొలది చెలికత్తెలతో వచ్చి ప్రతినిత్యమూ పరమేశ్వరుణ్ణి పరమభక్తితో సేవిస్తుంటుంది. ఆ ఇలావృతవర్షంలోని జనులు ఎంతో సంతోషంతో ఆయా మంత్ర తంత్రాలతో పరమేశ్వరుణ్ణి పూజించి సదా సంస్మరించి తరిస్తుంటారు.

క. భద్రాశ్వవర్షమందుల, భద్రశ్రవుఁ డనెడి పేరఁ బరఁగుచుఁ దపనీ
యాద్రి సమధైర్యుఁ డగుచు స, ముద్రాంతంబైన జగతిఁ బొలుపుగ నేలున్. 39

* భద్రాశ్వ వర్షానికి భద్రశ్రవుడు అధిపతి. అతడు మేరుపర్వతం వంటి ధైర్యం కలవాడు. అతడు సముద్రాలు హద్దుగా కలిగిన భూమిని పరిపాలించాడు.

క. ఆ నరవరునకుఁ బ్రియతముఁ, డైన హయగ్రీవమూర్తి ననవరతంబున్
ధ్యానస్తోత్రజపాను, ష్ఠానాదులఁ బూజసేసి సజ్జను లంతన్. 40

* ఆ భద్రశ్రవునికి హయగ్రీవుడు ఇష్టదైవం, ఆ హయగ్రీవమూర్తిని ధ్యానాలతో, జపాలతో, స్తోత్రాలతో, అనుష్ఠానాలతో సజ్జనులు సేవించి తరిస్తుంటారు.

ఆ. తత్ప్రకాశకృ త్ప్రధాన మంత్రార్థ సం, సిద్ధిఁ జేసి ముక్తిఁ జెంది రప్పు
డట్టి వర్షమందు నా హయగ్రీవునిఁ, దలఁచి కొలిచి మిగుల ధన్యు లగుచు. 41

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఆ హయగ్రీవ తత్త్వాన్ని ప్రకాశింపజేసే ప్రధాన మంత్రాలు ఉన్నాయి. ఆ మంత్రాలు మహిమతో ఆ వర్షంలోని వారు హయగ్రీవుణ్ణి అర్చించి, స్తుతించి, ధ్యానించి ముక్తి పొందుతున్నారు.

సీ. హరివర్ష పతియైన నరహరి ననిశంబు నందున్న జనులు మహాత్ములయిన
దైత్యదానవ కులోత్తములు ప్రహ్లాదాది వృద్ధులఁగూడి సంప్రీతితోడ
సుస్నాతులై భక్తిఁ జూచుచు నుందురు రమ్యదుకూలాంబరములు దాల్చి
తత్ప్రకాశక మంత్ర తంత్రజపస్తోత్ర పఠన సుధ్యానతపః ప్రధాన

గీ. మైన సత్పూజలను జేసి యచల బుద్ధి, శ్రీ నృసింహునిఁ జేరి పూజించి యతని
కరుణ నొందుచు నతుల ప్రకాశు లగుచు, భుక్తిముక్తులఁ గైకొందు భూపవర్య! 42

* ఓ రాజా! హరివర్షంవారికి 'నరసింహుడు' ఇష్టదైవం. అక్కడున్న జనులు దైత్య, దానవ వంశాలలో ఉత్తము లయినవారు. వారు ప్రహ్లాదుడు మొదలయిన పెద్దలతో కలిసి స్నానం చేసి శుచులై నరసింహుణ్ణి సేవిస్తుంటారు. రమణీయము లయిన పట్టుబట్టలు కట్టుకొని ఆ నరసింహతత్త్వాన్ని ప్రకాశింపజేసే మంత్రం జపిస్తూ, ఆ మంత్రానికి సంబంధించిన తంత్ర కార్యాలను నిర్వహిస్తూ నరసింహునికి ప్రీతిపాత్ర మయిన ధ్యానాలూ, జపాలూ, తపాలూ, స్తోత్రాలూ చేస్తూ నిలుకడ గల బుద్ధితో స్వామిని సేవిస్తుంటారు. ఆ స్వామి కరుణకు పాత్రులై ఇహపర సుఖాలను అనుభవిస్తుంటారు.

వ. మఱియుఁ గేతుమాల వర్షంబునందు భగవంతుండు శ్రీదేవికి సంతోషంబు నొసంగుటకుఁ గామ దేవరూపంబున నుండు; నమ్మహాపురుషుని యస్త్రతేజః ప్రకాశంబునఁ బ్రజాపతి దుహితలగు రాత్ర్యధి దేవతల గర్భంబులు సంవత్సరాంతంబున నిర్జీవంబులై స్రవించు, నా కామదేవుండును దన గతి విలాసలీలావిలోకన సుందర భ్రూమండల సుభగ వదనారవింద కాంతులం జేసి శ్రీరమాదేవిని రమింపంజేయు; భగవన్మాయారూపిణి యగు శ్రీదేవియుఁ బ్రజాపతి పుత్రికలును బుత్రులునైన రాత్రులం బగళ్లం గూడి కామదేవుని స్తోత్రపఠన పూజాధ్యానాదులం బూజించు చుండు; మఱియును. 43

* కేతుమాల వర్షంలో భగవంతుడు శ్రీదేవిని సంతోషపెట్టడం కోసం మన్మథరూపంలో సాక్షాత్కరిస్తాడు. ఆ కామదేవుని అస్త్ర ప్రభావంవల్ల ధాత్రీదేవతల గర్భాలు సంవత్సరకాలం సంరక్షింపబడి నప్పటికీ నిర్జీవములై స్రవిస్తాయి. తన నడకల సొగసులతో, విలాస వీక్షణాలతో, అందమైన కనుబొమలతో, పద్మాలవంటి మనోహర ముఖకాంతులతో ఆ కామదేవుని రూపంలో ఉన్న శ్రీహరి రమాదేవిని సంతోషపెడతాడు. భగవంతుని మాయకు ప్రతిరూపమయిన ఆ శ్రీదేవికూడా ప్రజాపతి పుత్రికలూ, పుత్రులూ అయిన రాత్రులతో , పగళ్ళతో కామదేవుణ్ణి స్తుతిస్తూ పూజలు చేస్తూ ధ్యానిస్తూ, ఆరాధిస్తూ ఉంటుంది.

క. విమలమతిఁ జిత్తగింపుము, రమణీయంబైన విమలరమ్యక మను వ
ర్షమునకు నధిదేవత దా, నమరంగా మత్స్యరూపుఁడగు హరి దలఁపన్. 44

* ఓ పరీక్షిన్నరేంద్రా! పరిశుద్ధమయిన మనసుతో శ్రద్ధగా విను. రమణీయమైన 'రమ్యక' మనే వర్షానికి మత్స్యరూపుడయిన హరి అధిదేవత.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఆ. అట్టి వర్షమునకు నధిపతి యగుచున్న, మనువు పుత్రపౌత్ర మంత్రివరులఁ
గూడి మత్స్యమైన కుంభినీధరుఁ జిత్త, మతుల భక్తియుక్తి హత్తఁ గొలుచు. 45

* ఆ రమ్యక వర్షానికి మనువు అధిపతి. అతడు కొడుకులతో, మనుమలతో, మంత్రివరులతో మత్స్యరూపుడయిన శ్రీహరిని అనుపమానమైన భక్తితో ఆరాధిస్తుంటాడు.

ఆ. తత్ప్రకాశ కృత్ప్రధాన మంత్రస్తోత్ర, ములను ధర్మకర్మములను హోమ
ములను జనులు సేసి పుణ్యులై భుక్తి ము, క్తులను బొందుచుందు రెలమితోడ. 46

* ఆ రమ్యక వర్షంలోని వారు అధిదేవత అయిన మత్స్యమూర్తిని ప్రకాశింపజేసే మంత్రాలతో, స్తోత్రాలతో అర్చిస్తూ, ధర్మకార్యాలు నిర్వహిస్తూ అగ్నికార్యాలు నెరవేరుస్తూ పుణ్యాత్ములై భక్తి ముక్తులను ఆనందంగా అనుభవిస్తారు.

క. వినుము; హిరణ్మయ వర్షం, బునకుం గూర్మావతారమును దాల్చిన యా
వనజోదరుఁ డధిదేవత, యనఘుఁడు పితృపతి మహాత్ముఁ డర్యముఁడు నృపా! 47

* హిరణ్మయ వర్షానికి కూర్మావతారం ధరించిన ఆ శ్రీహరి అధిదేవత. పాపరహితు డయినవాడూ పితృదేవతలకు అధిపతి అయినవాడూ మహాత్ముడూ అయిన అర్యముడు ఆ భూభారాన్ని పరిపాలిస్తుంటాడు.

క. ఆ వర్షమందు నర్యముఁ, డా వర్షజనంబుఁగూడి హరిఁ జిత్తముతో
భావించి సంస్తవంబులు, గావించుచు భుక్తి ముక్తి గాంతు గడంకన్. 48

* అర్యముడు హిరణ్మయ వర్షంలోని జనులందరితో కూడా కలిసి కూర్మరూపుడయిన శ్రీహరిని మనసులో ధ్యానిస్తూ స్తోత్రాలతో సంస్తుతిస్తూ భుక్తి ముక్తులు అందుకుంటాడు.

క. ఉత్తర కురుభూములఁ దను, హత్తుకొని వరాహదేవుఁ డధిపతియైనన్
సత్తుగ భూసతి యతనిం, జిత్తములో నిలిపి పూజ సేయుచు నుండున్. 49

* ఉత్తర కురువర్షానికి వరాహదేవుడు అధిపతి. అక్కడ భూదేవి వరాహదేవుడయిన శ్రీహరిని మనసులో నిలుపుకొని పూజలు చేస్తుంటుంది.

క. ఆ వర్షమందులను బ్రజ, లా విపులవరాహమూర్తి ననవరతంబున్
సేవించి కొలిచి సంస్తుతిఁ, గావించుచుఁ గాంతు రంతఁ గైవల్యంబున్. 50

* ఆ ఉత్తర కురువర్షంలోని ప్రజలు వరాహమూర్తిని అనుదినమూ సేవిస్తూ, సంభావిస్తూ, సంస్తుతులు గావిస్తూ, మోక్షపదాన్ని చేరుకొంటారు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. అరయఁగ సీతాలక్ష్మణ, పరివృతుఁడై వచ్చి రామభద్రుఁడు గడిమిం
బరఁగు నధిదేవతగఁ గిం, పురుష మహావర్షమునకు భూపవరేణ్యా! 51

* పరీక్షిన్మహారాజా! కింపురుష వర్షానికి సీతా లక్ష్మణ సమేతుడయిన శ్రీరామభద్రుడు అధిదేవత.

ఆ. అట్టి రామభద్రు నంజనీసుతుఁడు గిం, పురుషగణముఁ గూడి పూజ సేసి
తత్ప్రకాశ కృత్ప్రధానమంత్ర స్తోత్ర పఠనములను దగ నుపాస్తి సేయు. 52

* ఆ కింపురుష వర్షంలో అంజనాదేవి కుమారుడయిన ఆంజనేయుడు కింపురుషగణాలతోకూడి మహనీయములైన మంత్రస్తోత్రాదులతో శ్రీరామచంద్రుణ్ణి ఆరాధిస్తుంటాడు.

సీ. భారతవర్షాధిపతియైన బదరికాశ్రమమున నున్న నారాయణుండు
భూనాథ! యా మహాత్ముని నారదాదులు భారతవర్షంబు ప్రజలఁ బ్రేమఁ
బాయక చేరి యుపాస్తి సేయుచు సాంఖ్య యోగంబు నుపదేశ ముచితవృత్తి
నంది యందఱును గృతార్థులై యట్టి నారాయణదేవు నారాధనంబు

ఆ. సేసి యాత్మఁ జాలఁ జింతించి తత్ప్రకా, శకము లయిన మంత్ర సంస్తవములఁ
బూజసేసి ముక్తిఁ బొందుచు నుండుదు, రచలమైన భక్తి ననుదినంబు. 53

* భారతవర్షానికి బదరికాశ్రమవాసి అయిన నారాయణుడు అధిపతి. ఈ భారత వర్షంలోని వారు మహాత్ములయిన నారదాది మునుల సాంగత్యంతో సాంఖ్యయోగాన్ని ఉపదేశంగా పొంది తమ జన్మలను సార్థకం చేసుకొంటారు. నారాయణ దేవుణ్ణి ఆరాధించి ఆ దేవునికి ప్రియమైన మంత్ర స్తోత్రాదులతో పూజలు చేస్తారు. భక్తితో మ్రొక్కి ముక్తి దక్కించుకొంటారు.

క. భారతవర్షమునందుల, సారాంశములైన పుణ్యశైలంబులు గం
భీర ప్రవాహములుఁ గల, వారయ నెఱిఁగింతు వాని నవనీనాథా! 54

* ఓ రాజా! భారత వర్షంలో లెక్కలేనన్ని పుణ్య పర్వతాలున్నాయి. అంతే గాకుండా లోతయిన నదీప్రవాహాలుకూడా ఉన్నాయి. వాటి విశేషాలను నేను వినిపిస్తాను.

వ. మలయపర్వతంబును, మంగళ ప్రస్థంబును, మైనాకంబును, ద్రికూటంబును, ఋషభపర్వతంబును, గూటరంబును, గోల్లంబును, సహ్యపర్వతంబును, వేదగిరియు, ఋష్యమూక పర్వతంబును, శ్రీశైలంబును, వేంకటాద్రియును, మహేంద్రంబును, వారిధరంబును, వింధ్య పర్వతంబును, శుక్తి మత్పర్వతంబును, ఋక్షగిరియును, బారియాత్రంబును, ద్రోణపర్వతంబును, జిత్రకూటంబును గోవర్ధనాద్రియును, రైవతకంబును, గుకుంభంబును, నీలగిరియును, గాకముఖంబును, నింద్ర కీలంబును, రామగిరియు నాదిగాఁగల పుణ్యపర్వతంబు లనేకంబులుగల, వా పర్వతపుత్రికలైన చంద్రపటయుఁ, దామ్రపర్ణియు, నవటోదయుఁ, గృతమాలయు, వైహాయసియుఁ, గావేరియు, వేణియుఁ, బయస్వినియుఁ, బయోదయు, శర్కరావర్తయుఁ, దుంగభద్రయుఁ, గృష్ణవేణియు,

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

భీమరథియు, గోదావరియు, నిర్వింధ్యయుఁ బయోష్ణయుఁ, దాపియు, రేవానదియు, శిలానదియు, సురసయుఁ, గౌశికియు, మందాకినియు, యమునయు, సరస్వతియు, దృషద్వతియు, గోమతియు, సరయువును, భోగవతియు, సుషమయు, శతద్రువును, జంద్రభాగయు, మరుద్వృధయు, వితస్తయు, నసిక్నియు, విశ్వయు నను నీ మహానదులును; నర్మద, సింధువు, శోణయను నందంబులును నైన మహాప్రవాహంబు లీ భారత వర్షంబునఁ గల; వందు సుస్నాతులైన మానవులు ముక్తిం జెందుదురు; మఱియు నీ భారత వర్షంబున జన్మించిన పురుషులు శుక్ల లోహిత కృష్ణవర్ణ రూపంబులగు త్రివిధ కర్మంబులంజేసి క్రమంబుగ దేవ మనుష్య నరకగతులను త్రివిధ గతులం బొందుదురు; వినుము; రాగద్వేషాది శూన్యుండు నవాఙ్మానసగోచరుండు, ననాధారుండునగు శ్రీవాసుదేవమూర్తి యందుఁ జిత్తంబు నిలిపి భక్తియోగంబున నారాధించెడు మహాత్ము లవిద్యాగ్రంథి దహనంబు గావించుటం జేసి పరమభాగవతోత్తములు పొందెడు నుత్తమగతిం జెందుదురు; కావున భారతవర్షంబు మిగుల నుత్తమం బని మహాపురుషు లిట్లు స్తుతింపుచుండుదురు. 55

* భారతవర్షంలోని పుణ్యపర్వతాలలో మలయం, మంగళప్రస్థం, మైనాకం, త్రికూటం, ఋషభం, కూటరం, గోల్లం, సహ్యాద్రి, వేదాద్రి, ఋశ్యమూకం, శ్రీశైలం, వేంకటాద్రి, మహేంద్రగిరి, మేఘపర్వతం, వింధ్యపర్వతం, శుక్తి మంతం, ఋక్షగిరి, పారియాత్రం, ద్రోణగిరి, చిత్రకూటం, గోవర్ధనం, రైవతకం, కుకుంభం, నీలగిరి, కాకముఖం, ఇంద్రకీలాద్రి, రామగిరి మొదలయినవి ప్రసిద్ధ పర్వతాలు.

ఆ పర్వతాలకు పుత్రికల వంటివయిన చంద్రవట, తామ్రపర్ణి, అవటోద, కృతమాల, వైహాయసి, కావేరి, వేణి, పయస్విని, పయోద, శర్కరావర్త, తుంగభద్ర, కృష్ణవేణి, భీమరథి, గోదావరి, నిర్వింధ్య, పయోష్ణ, తాపి, రేవా, శిలా, సురస, చర్మణ్వతి, వేదస్మృతి, ఋషికుల్య, త్రిసమ, కౌశికి, మందాకిని, యమున, సరస్వతి, దృషద్వతి, గోమతి, సరయువు, భోగవతి, సుషమ, శతద్రువు, చంద్రభాగ, మరుద్వృధ, వితస్త, అసిక్ని, విశ్వ మొదలయినవి ప్రధానమైన నదులు. నర్మద, సింధు, శోణ అనునవి నదములు. ఇట్టి మహానదులు భారతవర్షంలో ఎన్నో ఉన్నాయి. వీటిలో స్నానం చేసిన మానవులకు ముక్తి కరతలామలకం.

ఈ భారతవర్షంలో పుట్టిన మానవులు మూడు విధాలయిన కర్మలు చేస్తుంటారు. కొన్ని తెల్లనివి, కొన్ని ఎర్రనివి, కొన్ని నల్లనివి. తెల్లనివి సత్త్వగుణ ప్రధానమైన కర్మలు. ఎర్రనివి రజోగుణ ప్రధానమైన కర్మలు. నల్లనివి తమోగుణ ప్రధానమైన కర్మలు. ఇట్టి కర్మల కారణంగా భారతవర్షంలో పుట్టిన ప్రజలు క్రమంగా దేవలోకం, మానవలోకం, నరకలోకం చేరుకొంటారు. ఇంతేగాదు- మరొక్క విశేషం విను.

రాగం, ద్వేషం మొదలైనవి లేనివాడూ, వాక్కులకు గానీ, మనసుకుగానీ అందనివాడూ, సర్వమునకూ తానే ఆధారమైనవాడూ అయిన శ్రీవాసుదేవమూర్తియందు హృదయం పదిలంగా నిలుపుకొని భక్తితో ఆరాధించేవారు. ఉత్తమగతి తప్పక పొందుతారు. అటువంటి మహాత్ములు అజ్ఞానం రూపుమాసిపోగా పరమభాగవతులు పొందే పుణ్యలోకాలకు యోగ్యు లవుతారు. అందువలన మహాపురుషులు, 'భారతవర్షం' ఉత్తమోత్తమ మైనదని ఈ విధంగా కొనియాడుతుంటారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఉ. భారతవర్ష జంతువుల భాగ్యము లేమని చెప్పవచ్చు? నీ
భారతవర్షమందు హరి పల్మఱుఁ బుట్టుచు జీవకోటికిన్
ధీరతతోడఁ దత్త్వ ముపదేశము సేయుచుఁ జెల్మి సేయుచు
న్నారయ బాంధవాకృతిఁ గృతార్థులఁ జేయుచు నుండు నెంతయున్. 56

* భారతవర్షంలో పుట్టిన జీవుల అదృష్టమే అదృష్టం. ఈ భారతవర్షంలోనే శ్రీమన్నారాయణుడు ఎన్నో అవతారాలు ఎత్తాడు. ఇందలి మానవులకు తత్త్వం ఉపదేశించాడు. వారితో స్నేహం చేశాడు. ఆత్మ బంధువు లాగున జీవుల కష్టసుఖాలలో భాగం పంచుకొని వారిని కృతార్థులను చేశాడు.

క. తన జన్మ కర్మములనుం, గొనియాడెడి వారికెల్లఁ గోరిన వెల్లం
దనియఁగ నొసఁగుచు మోక్షం, బనయముఁ గృపసేయుఁ గృష్ణుఁ డవనీనాథా! 57

* ఓ రాజా! కృష్ణుని మహిమ లేమని వర్ణించేది? ఆయన తన అవతారాలనూ, లీలా విలాసాలనూ కొనియాడే వారి కందరికీ కోరిన వరాలన్నీ ప్రసాదిస్తాడు. అంతే కాదు; మోక్షం కూడ అనుగ్రహిస్తాడు.

వ. ఇట్లు భారత వర్షంబునందుల జనంబులకు నెద్దియు నసాధ్యంబు లేదు. నారాయణ స్మరణంబు సకల దురితంబుల నడంచుఁ; దన్నామస్మరణ రహితంబులైన యజ్ఞ తపో దానాదులు దురితంబుల నడంపలేవు, బ్రహ్మకల్పాంతంబు బ్రతికెడి యితర స్థానంబునం బునర్జన్మ భయంబున భీతిల్లుచు నుండుటకన్న భారత వర్షంబునందు క్షణమాత్రంబు మనంబున సర్వసంగ పరిత్యాగంబు సేసిన పురుషశ్రేష్ఠునకు శ్రీమన్నారాయణ పదప్రాప్తి యతి సులభంబుగ సంభవించుం; గావున నట్టి యుత్తమంబగు నీ భారత వర్షంబె కోరుచుండుదురు; మఱియు నెక్కడ వైకుంఠుని కథావాసన లేకుండు, నే దేశంబున సత్పురుషులైన పరమభాగవతులు లేకుండుదు, రే భూమిని యజ్ఞేశ్వరుని మహోత్సవంబులు లేక యుండు, నది సురేంద్రలోకంబైన నుండందగదు; జ్ఞానానుష్ఠాన ద్రవ్య కలాపంబుచేత మనుష్యజాతిం బొంది తపంబున ముక్తిం బొందకుండెనేని మృగంబుల మాడ్కి నతండు దనుకుం దానె బంధనంబు నొందు; భారతవర్షంబునందుఁ బ్రజలచేత శ్రద్ధాయుక్తంబుగా ననుష్ఠింపంబడిన యజ్ఞములయందు వేల్పంబడు హవిస్సులను బెక్కునామంబులం బుండరీకాక్షుం డంది తనమీఁది భక్తి యధికంబుగాఁ జేయు; నట్టి భారతవర్షంబు నందలి ప్రజమీఁదం గరుణించి సర్వేశ్వరుం డిహపర సౌఖ్యంబుల నొసంగుచుండు; జంబూద్వీపంబున సగరాత్మజు లశ్వమేధాశ్వంబు నన్వేషింపంబూని భూఖననంబు సేయుటం జేసి స్వర్ణప్రస్థ చంద్రశుక్లావర్తన రమణక మందేహారుణ పాంచజన్య సింహళ లంకాద్వీపంబులను నెనిమిది యుపద్వీపంబులు గలిగె. 58

* భారతవర్షంలో పుట్టిన జనులకు సాధ్యం కాని దంటూ లేనేలేదు. శ్రీమన్నారాయణుని సంస్మరణం సమస్త పాపాలను పటాపంచలు చేస్తుంది. ఆ శ్రీమన్నారాయణుని స్మరణంలేని యజ్ఞాలూ, తపస్సులూ, దానాలూ, నిరర్థకాలు. వాటివల్ల పాపాలు పోవు.

పునర్జన్మ మరల వస్తుందేమో అన్న భయంతో ఇతర ప్రదేశాలలో బ్రహ్మకల్పం చివరిదాకా జీవించడం కంటే భారతవర్షంలో క్షణకాలం జీవించి సర్వసంగ పరిత్యాగం చేసినట్టయితే అటువంటి పురుషశ్రేష్ఠునికి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

శ్రీమన్నారాయణ పదప్రాప్తి చాల సులభంగా దక్కుతుంది. అందుచేత అందరూ భారతవర్షంలో జన్మించాలని కోరుకుంటారు. అదీగాక ఏ స్థలంలో వైకుంఠనిలయుని పుణ్యకథల వాసన ఆవంత అయిన ఉండదో, ఏ ప్రదేశంలో పుణ్య పురుషులైన భాగవతోత్తములు ఉండరో, ఏ స్థలంలో యజ్ఞేశ్వరుని ఉత్సవాలు జరుగుతుండవో అటువంటి ప్రదేశం దేవేంద్ర లోకమైనా ఆ చోట నివసింప కూడదు.

మానవజన్మ ఎత్తి జ్ఞానమూ, సదనుష్ఠానమూ, ద్రవ్యసంపత్తీ అన్నీ ఉండికూడా తపస్సు ద్వారా ముక్తి అందుకోలేని మానవులు పశువులలాగా తమకు తామే బంధనాల పాలవుతారు. భారతవర్షంలోని ప్రజలు శ్రద్ధతో యజ్ఞాలు నిర్వహించినట్లయితే, ఆ హోమాలలోని హవిస్సును అనేక నామాలతో ఆ పుండరీకాక్షుడు అందుకొని ప్రసన్నుడై వారికి తన మీది భక్తిని అతిశయింప జేస్తాడు. భారత వర్షంలోని ప్రజలమీద అపరిమితమయిన అనుగ్రహం ప్రకటిస్తూ ఆ భగవంతుడు ఇహలోక సౌఖ్యాన్నీ పరలోక సౌఖ్యాన్నీ వారికి ప్రసాదిస్తాడు. జంబూద్వీపంలో సగరుని కుమారులు అపహరింపబడిన అశ్వమేధాశ్వాన్ని అన్వేషించుతూ నలువైపులా భూమిని త్రవ్వినపుడు ఎనిమిది ఉపద్వీపాలు ఏర్పడ్డాయి. అవే స్వర్ణప్రస్థం, చంద్రశుక్లం, ఆవర్తనం, రమణకం, మందేహారుణం, పాంచజన్యం, సింహళం, లంక అనేవి.

సీ. లక్షయోజనములు లవణాబ్ధి పరివృత మగుచు జంబూద్వీప మతిశయిల్లు;
విను రెండు లక్షలు విస్తృతముగను బ్లక్షద్వీపముండు నా క్షార సాగ
రముఁ జుట్టి, యందుల రమ్యమై యొప్పెడు వృక్షంబు ప్లక్షంబు విదితముగను;
దనరు నా ద్వీపంబు దరునామ మహిమచే మిగులఁ బ్లక్షం బన మించి రహిని;

ఆ. నందు సంచరించు నట్టి వారల కగ్ని, దేవుఁ డమరు నాదిదేవతయుఁగ,
నందులోన నా ప్రియవ్రత సుతుఁడగు, నిధ్మజిహ్వుఁడను మహీవరుండు. 59

* రాజా! జంబూద్వీపం లక్షయోజనాల వైశాల్యం కలిగి ఉంది. దాని చుట్టూ అంతే ప్రమాణం లవణ సముద్రం ఉంది. ఆ తర్వాత ప్లక్షద్వీపం రెండు లక్షల యోజనాల విస్తృతి కలిగి ఉంది. దానిని అంతటి పరిమాణం గల చెరకు రస సముద్రం పరివేష్టించి ఉంటుంది.

ఆ ప్లక్షద్వీపం నట్టనడుమ ఒక పెద్ద జువ్వి చెట్టున్నది. ఆ చెట్టు కారణంగానే ఆ ద్వీపానికి "ప్లక్షద్వీప" మని పేరు వచ్చింది. ఆ ద్వీపంలో నివసించే వారికి అగ్నిదేవుడు అధిదేవత. ఆ ద్వీపాన్ని ఇధ్మజిహ్వుడు పరిపాలిస్తున్నాడు. అతడు ప్రియవ్రతుని కుమారుడు.

వ. నరేంద్రా! యా యిధ్మజిహ్వుం డా ప్లక్షద్వీపంబు నేడు వర్షంబులుగ విభజించి యందు నా వర్ష నామధారులుగ నుండు తన పుత్త్రులగు శివ యశస్య సుభద్ర శాంత క్షేమాభయామృతు లనియెడు నేడుగుర నేడు వర్షంబుల కధిపతులం గావించి తపంబునకుం జనియె, నా వర్షంబులయందు మణికూట వజ్రకూటేంద్ర సేన జ్యోతిష్మద్ధూమ్రవర్ణ హిరణ్యగ్రీవ మేఘమాలంబులను నామంబులు గల సప్త కులపర్వతంబులను, నరుణయు నృమణయు నంగిరసియు సావిత్రియు సుప్రభాతయు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఋతంభరయు సత్యంభరయు నన సప్త మహానదులును, నా నదుల యందు సుస్నాతు లగుచు గత పాపులైన హంసపతం గోర్ధ్వాయన సత్యాంగులను నామంబులుగల చాతుర్వర్ణ్యంబును గలిగి యుండు, నందుఁ బురుషులు సహస్ర వత్సర జీవులును దేవతాసములును దృష్టిమాత్రంబునం గ్లమస్వేదాది రహితంబగు నపత్యోత్పాదనంబు గలవార లగుచు వేదత్రయాత్మకుండును, స్వర్గద్వారభూతుండును, భగవత్స్వరూపియు నగు సూర్యుని వేదత్రయమున సేవింపుదురు; ప్లక్షద్వీపం బాదిగా మీఁదటి ద్వీపపంచకంబు నందలి పురుషులకు నాయు రింద్రియ పటుత్వంబులను దేజో బలంబులును దోడనే జనియించుచుండు. 60

* పరీక్షిన్నరేంద్రా! ఇధ్మజిహ్వుడు ప్లక్షద్వీపాన్ని ఏడు వర్షాలుగా విభజించాడు. ఆ వర్షముల పేర్లు గల తన కుమారులు ఏడుగురుని శివుడు, యశస్యుడు, సుభద్రుడు, శాంతుడు, క్షేముడు, అభయుడు, అమృతుడు- అనే వారిని ఆ ఏడు వర్షాలకూ అధిపతులను జేశాడు. ఆ తరువాత ఇధ్మజిహ్వుడు నిస్సంగుడై తపస్సుకై అడవికి వెళ్ళిపోయాడు. విభజింపబడిన ఒక్కొక్క వర్షంలో ఒక్కొక్క కులపర్వతమూ, ఒక్కొక్క మహానదీ ఉన్నాయి. ఆవిధంగా ఆ సప్త వర్షాలలో వరుసగా మణికూటం, వజ్రకూటం, ఇంద్రసేనం, జ్యోతిష్మంతం, ధూమ్రవర్ణం, హిరణ్యగ్రీవం, మేఘమాలం- అనే ఏడు కులపర్వతాలు ఉన్నాయి. అరుణ, స్మరణ, అంగిరసి, సావిత్రి, సుప్రభాత, ఋతంభర, సత్యంభర- అనే పేర్లు గల ఏడు మహానదులున్నాయి ఆ నదులలో స్నానం చేసి నాలుగు వర్ణాలవారును పాపం పోగొట్టుకొంటారు. ఆ నాలుగు వర్ణాలవారు హంసులు, పతంగులు, ఊర్ధ్వాయనులు, సత్యాంగులు- అని వ్యవహరింపబడతారు. ప్లక్షద్వీపంలో నివసించే పురుషుల ఆయుర్దాయం వేయి సంవత్సరాలు. వారు దేవతలతో సమానమైన వారు. కేవలం చూపుతోనే శ్రమస్వేదాదులు లేని సంతానాన్ని అనుగ్రహింపగలవారు. వేదస్వరూపుడూ, స్వర్గానికి ద్వారమైనవాడూ, భగవంతుడూ అయిన సూర్యుణ్ణి వారు ఋగ్యజుస్సామ వేదమంత్రాలతో సేవిస్తుంటారు. ప్లక్షద్వీపం మొదలయిన ముందు చెప్పబోయే ఐదు ద్వీపాలలోని పురుషులకూ ఆయుర్బలం, ఇంద్రియపటుత్వం, తేజోబలం పుట్టుకతోనే సంక్రమిస్తాయి.

క. ప్లక్షద్వీపము, ద్విగుణిత, లక్షేక్షురసాబ్ధి సుట్టిరా విలసిల్లు;
న్నిక్షురసోదద్విగుణం, బక్షయముగ శాల్మలీ మహాద్వీప మిలన్. 61

* ప్లక్షద్వీపం చుట్టూ రెండు లక్షల యోజనాల విస్తృతి కలిగిన చెరకురస సముద్రం ఉంది. దీనికి రెట్టింపు విస్తృతితో శాల్మలీ ద్వీపం ఉంది.

వ. అందు శాల్మలీ వృక్షంబు ప్లక్షాయామంబై తేజరిల్లు; నా వృక్షరాజంబునకు నధోభాగంబునం బతత్త్రిరాజుగా నుండు గరుత్మంతుండు నిలుకడగా వసించు; నా శాల్మలీ వృక్షంబు పేర నా ద్వీపంబు శాల్మలీ ద్వీపంబన విలసిల్లు; నా ద్వీపపతియైన ప్రియవ్రతాత్మజుండగు యజ్ఞబాహువు దన పుత్రులగు సురోచన సౌమనస్య రమణక దేవబర్హ పారిబర్హాప్యాయ నాభిజ్ఞాతు లనియెడు వారిపేర నేడు వర్షంబుల నేర్పఱచి యా వర్షంబులయం దేడ్వురఁ గుమారుల నభిషిక్తులంజేసె; నా వర్షంబులయందు స్వరస, శతశృంగ,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వాసుదేవ, కుముద, ముకుంద, పుష్పవర్ష, శతశ్రుతులను పర్వత సప్తకంబును ననుమతియు, సినీవాలియు, సరస్వతియుఁ, గుహువును, రజనియు, నందయు, రాకయునను సప్తమహానదులును గల; వందు శ్రుతధర, విద్యాధర, వసుంధ, రేధ్మధర, సంజ్ఞులగు నా వర్ష పురుషులు భగవత్స్వరూపుండును, వేదమయుండు, నాత్మ స్వరూపుండునగు సోముని వేదమంత్రంబులచే నారాధింపుదు; రాద్వీపంబు లక్షచతుష్టయ పరిమిత యోజన విస్తృతం బయిన సురాసముద్రంబుచే నా వృతంబై తేజరిల్లు; నందు.62

* ఈ ద్వీపంలో ఉన్న శాల్మలీవృక్షం వల్లనే దీనికి "శాల్మలీ ద్వీప" మనే పేరు వచ్చింది. ఈ శాల్మలీ వృక్షం (బూరుగు చెట్టు) కూడా ప్లక్షద్వీపంలో ఉన్న జువ్వి చెట్టంత ఉంది. ఈ బూరుగు చెట్టు దిగువ భాగంలో పక్షులకు రాజయిన గరుత్మంతుడు స్థిరనివాసం చేస్తుంటాడు. ఈ ద్వీపాన్ని పరిపాలించేవాడు ప్రియవ్రతుని పుత్రుడైన యజ్ఞబాహువు. అతడు తాను పాలించే భూభాగాన్ని ఏడు వర్షాలుగా విభజించాడు. ఒక్కొక్క వర్షంలో ఒక్కొక్క పర్వతమూ, ఒక్కొక్క నదీ ఉన్నాయి. ఆ వర్షాలకు తన ఏడుగురు కుమారులను అభిషిక్తులను చేశాడు. వారి పేర్లతోనే ఆ వర్షాలు వ్యవహరింపబడుతున్నాయి. వారి పేర్లు సురోచనుడు, సౌమనస్యుడు, రమణకుడు, దేవబర్హుడు, వారిబర్హుడు, ఆప్యాయనుడు, అభిజ్ఞాతుడు.

ఈ ఏడు వర్షాలలో స్వరసం, శతశృంగం, వామదేవం, కుముదం, ముకుందం, పుష్పవర్షం, శతశ్రుతి అనే పర్వాతాలున్నాయి. వరుసగా అనుమతి, సినీవాలి, సరస్వతి, కుహువు, రజని, నంద, రాక అనే ఏడు మహానదు లున్నాయి. ఆ వర్షంలోని పురుషులు శ్రుతధరులు,విద్యాధరులు, ఇధ్మధరులు అని పిలువబడతారు. వారు భగవత్ స్వరూపుడూ, వేదమయుడూ, ఆత్మస్వరూపుడూ అయిన సోముణ్ణి వేదమంత్రాలతో ఆరాధిస్తారు. ఆ ద్వీపం చుట్టూ నాలుగు లక్షల యోజనాల విస్తృతి కలిగిన సురా (కల్లు) సముద్రం ఉంది.

సీ. భూనాథ! యా సురాంభోధికిఁ జుట్టుగా నుండు కుశద్వీప ముర్విమీఁదఁ;
దోరమై తా ద్విచతుర్లక్ష యోజనంబులను విస్తారమై పొలుపు మిగులు;
నందుఁ గుశస్తంబ మనిశంబు దేవతా కల్పితం బైనట్టి కాంతిచేత
దిక్కులు వెలిఁగించు ద్వీపంబునకుఁ దన పేర సత్కీర్తి పెంపుసేయు;

తే. నట్టి దీవికి నధిపతి యగు ప్రియవ్ర, త తనయుండు హిరణ్య రేతసుఁ డనం ద
నరెడి భూపతి తన సుతనామములను, వర్షములు సేసె నత్యంత హర్షమునను. 63

* ఓ రాజా! ఆ సురా సముద్రం ఆవల "కుశద్వీప" ముంది. అది ఎనిమిది లక్షల యోజనాల విస్తృతి కలిగింది. ఆ ద్వీపం మధ్య ఒక పెద్ద కుశస్తంబం (దర్భదుబ్బు) మొలిచి ఎత్తుగా పెరిగి ఉంది. అది దివ్యకాంతులతో జిగేలుమంటూ దిక్కులను వెలిగింపచేస్తుంది. ఈ కారణం వల్లనే దీనికి "కుశద్వీప" మనే పేరు కలిగింది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. ఇట్లు హిరణ్యరేతుసుండు వసుదాన దృఢరుచి నాభి గుప్త సత్యవ్రత విప్ర వామదేవులను నామంబులు గల పుత్త్రుల నామంబుల సప్తవర్షంబులం గావించి యా కుమారుల నందు నిలిపి తాను దపంబునకుం జనియె; నా వర్షంబునందు బభ్రు చతుశ్శృంగ కపిల చిత్రకూట దేవానీకోర్ధ్వరోమ ద్రవిణంబులను నామంబులు గల సప్తగిరులును; రసకుల్యయు, మధుకుల్యయు, శ్రుతవిందయు, మిత్రవిందయు, దేవగర్భయు, ఘృతచ్యుతయు, మంత్రమాలయు నను సప్త మహానదులును గల; వా నదీ జలంబులఁ గృతమజ్జను లగుచు భగవంతుండగు యజ్ఞపురుషునిఁ గుశల కోవిదాభియుక్తకులక సంజ్ఞలు గల వర్షపురుషు లారాధించు చుందురు. 64

* ఈ కుశద్వీపానికి ప్రియవ్రత కుమారుడైన హిరణ్యరేతసుడు అధిపతి. వసుదానుడు, దృఢరుచి, నాభి, గుప్తుడు, సత్యవ్రతుడు, విప్రుడు, వామదేవుడు అనువారు హిరణ్యరేతసుని కుమారులు, తండ్రి అయిన హిరణ్యరేతసుడు తన తనయుల పేర్లతో విభజించిన కుశద్వీపంలోని ఏడు వర్షాలలో ఏడుగురు కుమారులను నియమించాడు. అనంతరం తపస్సు చేయడానికి అడవికి వెళ్లాడు. ఆ కుశవర్షంలో బభ్రువు, చతుశ్శృంగం, కపిలం, చిత్రకూటం, దేవానీకం, ఊర్ధ్వరోమం, ద్రవిణం అనే పేర్లు గల ఏడు పర్వతాలున్నాయి. అలాగే రసకుల్య, మధుకుల్య, శ్రుతవింద, మిత్రవింద, దేవగర్భ, ఘృతచ్యుత, మంత్రమాల- అనే పేర్లుగల ఏడు మహానదులున్నాయి. కుశలులు, కోవిదులు, అభియుక్తులు, కులకులు అనే పేర్లు గల నాలుగు వర్ణాలవారు ఆ పవిత్ర నదీజలాలలో స్నానం చేసి శుచులై భగవంతుడయిన యజ్ఞపురుషుని ఆరాధిస్తుంటారు.

సీ. ఆ కుశద్వీపంబు నరికట్టుకొని యుండు నెనిమిది లక్షల ఘనఘృతాబ్ధి;
యా ఘృతసాగరం బవ్వల షోడశ లక్షయోజనముల లలిత మగుచు
నుండుఁ గ్రౌంచద్వీప, ముర్వీశ యందు మధ్యప్రదేశంబున నట్టి దీవి
పేరుగాఁ దన పేరఁ బెద్దగాఁ జేసిన క్రౌంచాద్రి గల; దా నగంబు మున్ను

ఆ. షణ్ముఖుండు దివ్య శరమున ఘననితం, బంబు దూయ నేయఁ బాలవెల్లి
గరిమఁ దడుపుచుండు వరుణుండు రక్షింప, నందు మిగుల భయము నొందకుండె. 65

* ఆ కుశద్వీపం చుట్టూ ఎనిమిది లక్షల యోజనాల పరిమాణం కలిగిన ఘృత (నేతి) సముద్రం ఉన్నది. ఆ నేతి సముద్రం ఆవల పదునారు లక్షల యోజనాల విస్తృతి కలిగిన అందమయిన "క్రౌంచద్వీపం" ఉన్నది. ఆ ద్వీపం మధ్యభాగంలోనే "క్రౌంచాద్రి" ఉన్నది. ఆ పర్వతంమూలంగానే ఆ ద్వీపానికి ఆ పేరు వచ్చింది. ఒకసారి ఆరు మొగముల స్వామి దివ్యశరం ప్రయోగించగా అది ఆ క్రౌంచపర్వతానికి కన్నం చేస్తూ దూసుకుపోయింది. ఆ కన్నంగుండా పాలవెల్లి ప్రవాహం వెలువడింది. ఆ ప్రవాహమే ఆ క్రౌంచద్వీపాన్ని తడపుతూ ఉంది. వరుణదేవుడు ఆ ప్రదేశాన్ని కాపాడుతూ ఏమాత్రం ఎవరికీ భయం లేకుండేటట్లు చూస్తుంటాడు.

వ. నరేంద్రా! యా క్రౌంచద్వీపపతియగు ఘృతపృష్ఠుండు దన కుమారుల నాపేళ్ళు గల యామోద మధు వహ మేఘపృష్ఠ సుదామ ఋషిజ్య లోహితార్ణ వనస్పతులను వర్షంబుల కభిషిక్తులం జేసి,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

పరమకల్యాణగుణ యుక్తుండయిన శ్రీహరి చరణారవిందంబుల సేవించుచుం దపంబునకుం జనియె, నా వర్షంబులయందు శుక్ల వర్ధమాన భోజనోపబర్హణానంద నందన సర్వతోభద్రంబులను సప్త సీమాపర్వతంబులును నభయయు నమృతౌఘయు నార్యకయుఁ దీర్థవతియు, దృప్తిరూపయుఁ బవిత్రవతియు, శుక్లయు నను సప్తనదులును గల, వందులఁ బవిత్రోదకంబు లనుభవించుచు గురు ఋషభ ద్రవిణక దేవక సంజ్ఞలు గలిగి వరుణ దేవుని నుదకాంజలులం బూజించుచున్న చాతుర్వర్ణ్యంబుండు. 66

* నరేంద్రా! క్రౌంచద్వీపానికి అధిపతి ప్రియవ్రతుని కుమారుడైన ఘృతపృష్ఠుడు, అతనికి ఏడుగురు కొడుకులు- వారే ఆమోదుడు, మధువహుడు, మేఘపృష్ఠుడు, సుదాముడు, ఋషిజ్యుడు, లోహితార్ణుడు, వనస్పతి అనువారు. తన కుమారుల పేరు మీదుగా క్రౌంచద్వీపాన్ని ఘృతపృష్ఠుడు ఏడు వర్షాలుగా విభాగంచేసి ఒక్కొక్క భూభాగానికి ఒక్కొక్క కుమారుని రాజుగా నియమించాడు. తాను మంగళ గుణ నిలయు డయిన శ్రీహరి పాదపద్మాలను సేవిస్తూ తపం చేయడానికి కానలకు కదలి వెళ్లాడు. ఆ క్రౌంచద్వీపంలోని ఏడు వర్షాలలో శుక్లం, వర్ధమానం, భోజనం, ఉపబర్హణం, ఆనందం, నందనం, సర్వతోభద్రం అనే ఏడు కొండలూ వరుసగా అభయ, అమృతౌఘ, ఆర్యక, తీర్థవతి, తృప్తిరూప, పవిత్రవతి, శుక్ల- అనే ఏడు నదులూ ఉన్నాయి. ఆ నదీజలాలలో స్నానం చేసి గురువులు ఋషభులు, ద్రవిణకులు, దేవకులు- అనే నాలుగు వర్ణాలవారున్నూ జలాంజలులు సమర్పిస్తూ వరుణదేవుని సేవిస్తుంటారు.

సీ. జగతీశ! వినుము క్రౌంచద్వీపమును జుట్టి యుండు షోడశ లక్ష యోజనముల
విస్తారమై పాలవెల్లి, యందునను శాకద్వీప మతుల ప్రకాశ మొందు,
దండిమై ముప్పది రెండు లక్షల యోజనముల విస్తారమై యమరి యుండు,
నందుల శాకవృక్షామోద మా ద్వీపమును సుగంధంబునఁ బెనఁగఁ జేసి

తే. యంతఁ దనపేర దీవి ప్రఖ్యాత మగుటఁ, జేసి యందుల మిగులఁ బ్రసిద్ధి కెక్కె;
నందు మేధాతిథియుఁ గర్త యగుచునుండెఁ, దవిలి వేడుకఁ దనదు నందనులఁజూచి. 67

* పరీక్షిన్నరేంద్రా! విను. క్రౌంచద్వీపం చుట్టూ పదునారు వేల యోజనాల విస్తృతిలో పాలసముద్రం ఉంది. క్రౌంచద్వీపానికి ఆవల "శాకద్వీపం" ప్రసిద్ధి పొందిన ద్వీపం. ఆ ద్వీపం ముప్పదిరెండు లక్షల యోజనాల విస్తృతి కలిగింది. ఆ ద్వీపంలో ఒక పెద్ద శాకవృక్షం ఉన్నది. దాని సుగంధంవల్ల ఆ ద్వీపమంతా పరిమళవంతంగా ఉంటుంది. ఆ కారణంగానే ఆ ద్వీపానికి 'శాకద్వీప' మనే పేరు వచ్చింది. ఆ ద్వీపానికి ప్రియవ్రతనందనుడైన మేధాతిథి అధీశ్వరుడు.

వ. మఱియు నా ప్రియవ్రతపుత్త్రుం డయిన మేధాతిథి దనపుత్రుల పేరం గల పురోజన మనోజన వేపమాన ధూమ్రానీక చిత్రరథ బహురూప విశ్వచారంబులను సంజ్ఞలు గల సప్తవర్షంబుల యందు వారలకుఁ బట్టంబు గట్టి శ్రీహరి పాదసేవ సేయుచుఁ దపోవనంబుకుఁ జనియె, నా శాకద్వీపంబునందు నీశానోరుశృంగ బలభద్ర శతకేసర సహస్రస్రోతో దేవపాల మహానస నామంబులు గల సీమాగిరులును,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ననుఘాయుర్ధోభయ సృష్ట్యపరాజిత పంచపరీ సహస్రసృతి నిజధృతులను సప్తనదులును గల, వా నదీ జలంబు లుపయోగించి యచ్చటి వారలు ప్రాణాయామంబు సేసి విధ్వస్తరజ స్తమోగుణులయి పరమ సమాధిని వాయురూపంబైన భగవంతుని సేవింతురు; ఋతవ్రత సత్యవ్రత దానవ్రత సువ్రత నామంబులుగల చాతుర్వర్ణ్యం బందుఁ గలిగి యుండు. 68

* మేధాతిథికి పురోజనుడు, మనోజనుడు, వేపమానుడు, ధూమ్రానీకుడు, చిత్రరథుడు, బహురూపుడు, విశ్వచారుడు అనే కొడుకులున్నారు. వారికి వారి పేర్లతో ప్రసిద్ధాలైన శాకద్వీపంలోని ఏడు భూభాగాలు (వర్షాలు) పంచియిచ్చి పట్టంగట్టి మేధాతిథి శ్రీహరి పాదసేవచేస్తూ తపోవనానికి వెళ్ళాడు. ఆ ఏడు వర్షాలలో క్రమంగా ఈశానం, ఉరుశృంగం, బలభద్రం, శతకేసరం, సహస్ర స్రోతం, దేవపాలం, మహానసం అనే సరిహద్దు పర్వతాలూ; అనఘ, ఆయుర్ద, ఉభయసృష్టి, అపరాజిత, పంచపరి, సహస్ర సృతి, నిజధృతి అనే ఏడు నదులూ ఉన్నాయి. ఆ ద్వీపవాసులు ఆ నదీ జలాలు సేవిస్తూ ప్రాణాయామం చేస్తూ రజోగుణ, తమోగుణాలను నశింపజేసుకొని సమాధి నిష్ఠులయి వాయురూపు డయిన భగవంతుని ఆరాధిస్తారు. అక్కడ ఋతవ్రతులు, సత్యవ్రతులు, దానవ్రతులు, సువ్రతులు- అనే నాలుగు వర్ణాల వారున్నారు.

సీ. అట్టి శాకద్వీప మరికట్టి తత్ప్రమాణంబున దధిసముద్రంబు వెలుఁగు,
నందుకుఁ బరివృతంబై పుష్కరద్వీప మిలఁ జతుష్షష్టి లక్షల విశాల;
మ మ్మహాద్వీపమం దయుత కాంచన పత్రములు గల్గి కమల గర్భునకు నాస
నంబగు పంకేరుహంబుండు, నా ద్వీప మధ్యంబునను నొక్కమానసోత్త

ఆ. రం బనంగఁ బర్వతం; బుండుఁ దనకుఁ బూ, ర్వాపరముల నుండునట్టి వర్ష
ములకు రెంటి కిట్లు నిలిచిన మర్యాద, నగ మనంగఁ జాలఁ బొగడ నెగడు. 69

* శాకద్వీపం చుట్టూ అంతే పరిమాణం కలిగిన దధి (పెరుగు) సముద్రం ఉంది. దాని తర్వాత అరవైనాలుగు లక్షల యోజనాల విస్తారం కలిగిన "పుష్కరద్వీపం" ఉంది. ఆ మహాద్వీపంలో పదివేల బంగారు రేకులు కలిగి బ్రహ్మదేవుని ఆసనమైన పద్మం ఉన్నది. ఆ ద్వీపం నడుమ 'మానసోత్తర' మనే పెద్ద పర్వతం ఉంది. తూర్పు పడమరలలో గల వర్షాల రెండింటికి ఆ మానసోత్తరం సరిహద్దు కొండ.

వ. ఇట్లు దనకు లోపలి వెలుపలి వర్షంబులు రెంటికి మర్యాదాచలంబునుంబోలె నున్న మానసోత్తర పర్వతం బయుత యోజన విస్తారంబును, నంతియ యౌన్నత్యంబును గలిగి యుండు, నా నగంబునకు నలుదిక్కులయందు నాలుగు లోకపాలుర పురంబులుండు, నా మానసోత్తర పర్వతంబు తుద సూర్యరథ చక్రంబు సంవత్సరాత్మకంబయి యహోరాత్రంబులయందు మేరు ప్రదక్షిణంబు సేయు, నందు నా పుష్కరద్వీపాధిపతి యగు వీతి హోత్రుండు రమణక ధాతకనామంబులు గల పుత్త్రుల నిరువుర వర్షద్వయంబునందు నభిషిక్తులం జేసి తాను బూర్వజు లేగిన తెఱంగున భగవత్కర్మశీలుం డగుచుఁ దపంబునకుం జనియె; నంత 70

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఈ విధంగా లోపల వెలుపల ఉన్న వర్షాలకు సరిహద్దుగా ఉన్న మానసోత్తర పర్వతం పదివేల యోజనాల విస్తీర్ణమూ, అంతే ఎత్తు కలది. ఆ పర్వతానికి నాలుగు దిక్కులలోనూ నలుగురు లోకపాలకుల పట్టణాలు ఉన్నాయి. ఆ మానసోత్తర పర్వత శిఖరాన సంవత్సరాత్మకమైన సూర్యరథచక్రం తిరుగుతూ రాత్రింబగళ్ళు మేరువునకు ప్రదక్షిణం చేస్తుంటుంది. ఆ పుష్కర ద్వీపాధిపతి వీతిహోత్రుడు. అతనికి రమణకుడు, ధాతకుడు- ఇద్దరు కుమారులు, వీతిహోత్రుడు పుష్కరద్వీపాన్ని రెండు వర్షాలుగా విభజించి, ఆ భూభాగాలకు తన కొడుకులను రాజులను చేశాడు. తన అన్నల అడుగుజాడల్లో వీతిహోత్రుడు భగవత్ప్రీతికరాలైన కార్యాలు ఆచరిస్తూ తపోవనానికి వెళ్ళిపోయాడు.

క. మనుజేశ్వర! యా వర్షం, బున నప్పుడు సంచరించు పురుషులు పద్మా
సను దగ సకర్మకారా, ధన సేయుదు రచల బుద్ధి తాత్పర్యమునన్. 71

* ప్రజలకు రక్షకుడ వయిన పరీక్షిన్నరేంద్రా! ఈ పుష్కర ద్వీపంలో సంచరించేవారు వేదోక్త కర్మలను ఆచరిస్తూ చతుర్ముఖుణ్ణి కొలుస్తుంటారు. వారు నిశ్చలమయిన బుద్ధిబలం, నియమ నిష్ఠలు కలిగిన వారు.

క. ధరణీవల్లభ! విను పు, ష్కర మను ద్వీపమున లేరు చాతుర్వర్ణ్యుల్,
పరగఁగ భేదము లేకే, సరసత సము లగుదు రందు సకల జనంబుల్. 72

* ధరణీనాథా! పుష్కరమనే ద్వీపంలో నాలుగు వర్ణాల విభాగం లేదు. అక్కడి వారందరూ భేదభావం లేకుండా సమభావంతో కలిసి మెలిసి సంచరిస్తారు.

వ. మఱియు పుష్కరద్వీపంబు చతుష్షష్టి లక్షయోజన విస్తారంబైన శుద్ధోదక సముద్రముద్రితం బగుచుండు, నవ్వల లోకాలోక పర్వతంబుండు, శుద్ధోదక సముద్ర లోకాలోకపర్వతంబుల నడుమ రెండుకోట్ల యోజన విస్తారంబయిన నిర్జన భూమిదర్పణోదర సమానంబై దేవతావాస యోగ్యంబుగా నుండు, నా భూమిం జేరిన పదార్థంబు మరలఁ బొంద నశక్యంబుగ నుండు; నట మీఁద లోకాలోకపర్వతం బెనిమిది కోట్ల యోజనంబులు సువర్ణభూమియు సూర్యాది ధ్రువాంతంబు లగు జ్యోతిర్గణంబులు మధ్యంబున నుండుటం జేసి లోకాలోక పర్వతం బనందగి యుండు; బంచాశత్కోటి యోజన విస్తృతంబగు భూమండల మానంబునకుఁ దురీయాంశ ప్రమాణంబు గల యా లోకాలోకపర్వతంబు మీఁద నఖిల జగద్గురువగు బ్రహ్మచేతఁ జతుర్దిశలయందు ఋషభ పుష్కర చూడ వామ నాపరాజిత సంజ్ఞలు గల దిగ్గజంబులు నాలుగును లోకరక్షణార్థంబు నిర్మితంబై యుండు; మఱియును. 73

* ఆ పుష్కరద్వీపం అరవై నాలుగు లక్షల యోజనాల విస్తృతి కలిగి ఉంటుంది. దాని చుట్టూ అంతే విస్తీర్ణం కలిగి పరిశుద్ధమయిన జలంతో నిండిన సముద్రం ఉంది. ఆ సముద్రానికి ఆవల లోకాలోక పర్వతముంది. సముద్రానికీ, ఆ పర్వతానికీ మధ్యగల ప్రదేశం రెండు కోట్ల యోజనాల విస్తీర్ణం కలిగి ఉంటుంది. అక్కడ మానవసంచారం లేదు. ఆ భూమి అద్దంలాగా స్వచ్ఛంగా నున్నగా ఉంటుంది. అది దేవతలు నివసించడానికి ప్రయత్నించినా చేతికందదు. ఆ పైన ఎనిమిది కోట్ల యోజనాల ప్రదేశం

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

బంగారుభూమిలాగా ప్రకాశిస్తుంటుంది. సూర్యుని నుండి ధ్రువతార వరకు వ్యాపించిన జ్యోతిర్గణం మధ్య ఉండడం వల్ల ఆ పర్వతానికి లోకాలోక పర్వతమనే పేరు సార్థకం అవుతున్నది. ఈ భూమండలమంతా యాభైకోట్ల యోజనాల విస్తృతి కలిగింది. అందులో నాల్గవవంతు లోకాలోక పర్వతం. ఆ పర్వతం మీద సకలలోక గురుడైన బ్రహ్మదేవుడు ఋషభం, పుష్కరచూడం, వామనం, అపరాజితం అనే దిగ్గజాలను లోకరక్షణార్థం నిలిపి ఉంచాడు.

సీ. తనదు విభూతులై తనరిన యా దేవ బృందతేజశ్శౌర్య బృంహణార్థ
మై భగవంతుండు నాదిదేవుండును నైన జగద్గురుం డచ్యుతుండు
సరిలేని ధర్మవిజ్ఞాన వైరాగ్యాదు లయిన విభూతుల నలరి యున్న
యట్టి విష్వక్సేనుఁ డాదిగాఁ గలుగు పార్షదులతోఁ గూడి ప్రశస్తమైన

గీ. నిజవరాయుధ దోర్దండ నిత్య సత్త్వు, డగుచు నా పర్వతంబుపై నఖిల లోక
రక్షణార్థంబు కల్పపర్యంత మతఁడు, యోగమాయా పరీతుఁడై యొప్పుచుండు. 74

* ఆ లోకాలోక పర్వతం మీద ఆదిదేవుడూ, జగద్గురుడూ, భగవంతుడూ అయిన శ్రీమన్నారాయణుడు లోకాలను రక్షించడం కోసం యోగ మాయా సహితుడై కల్పాంత పర్యంతం ఉంటాడు. దేవతల సమూహమంతా శ్రీమన్నారాయణుని వైభవస్వరూపమే. ఆ దేవతల తేజస్సూ, పరాక్రమమూ విస్తరింపజేయడం కోసం విష్ణుభగవానుడు ధర్మం, జ్ఞానం, వైరాగ్యం అనే విభూతులతో ప్రకాశించే విష్వక్సేనుడు మొదలయిన పార్షదులతో కూడి చతుర్బాహువులలో శ్రేష్ఠమయిన ఆయుధాలు ధరించి ఆ పర్వతం మీద ప్రకాశిస్తాడు.

వ. ఇట్లు వివిధమంత్ర గోపనార్థం బా నగాగ్రంబున నున్న భగవంతుండు దక్క లోకాలోక పర్వతంబునకు నవ్వల నొరులకు సంచరింప నశక్యంబయి యుండు; బ్రహ్మాండంబునకు సూర్యుండు మధ్యగతుండై యుండ; నా సూర్యునకు నుభయ పక్షంబుల యందు నిరువదేనుకోట్ల యోజనపరిమాణంబున నండకటాహం బుండు; నట్టి సూర్యుని చేత నాకాశదిక్స్వర్గాపవర్గంబులును నరకంబులును నిర్ణయింపంబడు; దేవతిర్య జ్మనుష్య నాగ పక్షి తృణగుల్మలతాది సర్వజీవులకును సూర్యుం డాత్మ యగుచు నుండు. 75

* ఆ లోకాలోక పర్వతంమీద భగవంతుడు వివిధ మంత్రాలను రహస్యంగా రక్షిస్తుంటాడు. ఆ భగవంతునికి తప్ప ఆ లోకాలోక పర్వతానికి ఆవల ఎవరికిగానీ సంచరించడానికి శక్యం గాదు. బ్రహ్మాండానికి మధ్య భాగంలో సూర్యుడు ఉన్నాడు. ఆ సూర్యునికి ఇరువైపులా ఇరవై అయిదుకోట్ల యోజనాల దూరంలో బ్రహ్మాండ కటాహం ఉంది. ఆ సూర్యభగవానుడే ఆకాశం, దిక్కులు, స్వర్గనరకాలు, మోక్షం అనే వాటిని నిర్దేశిస్తాడు. దేవతలకూ, మనుష్యులకూ, జంతువులకూ, సర్పాలకూ, పక్షులకూ, గడ్డిపోచలకూ, తీగలకూ, పొదలకూ, సర్వజీవరాసులకూ సూర్యుడే ఆత్మ.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. కరమనురాగంబున నీ, ధరణీమండలము సంవిధానం బెల్లన్
నరవర! యెఱుఁగం జెప్పితి, మఱి చెప్పెద వినుము దివ్యమాన మ్మెల్లన్. 76

* ఓ రాజా! నీవంటే నాకున్న ప్రీతి కారణంగా భూమండల నిర్మాణానికి సంబంధించిన విశేషాలన్నీ తెలియజేశాను. ఇంతే కాదు; ఇపుడు సృష్టి కొలతలను కూడ చెబుతాను విను.

-: భగణ విషయము :-

ఆ. కమలజాండ మధ్యగతుఁడైన సూర్యుండు, భరితమైన యాతపంబుచేత
మూఁడు లోకములను ముంచి తపింపంగఁ, జేసి కాంతి నొందఁ జేయుచుండు. 77

* బ్రహ్మాండం మధ్యలో ప్రకాశించే సూర్యుడు తన వెలుగుతో, వేడిమితో ముల్లోకాలనూ ముంచెత్తుతూ ప్రకాశింప జేస్తాడు.

వ. అట్టి భాస్కరుం డుత్తరాయణ దక్షిణాయన విషువులను నామంబులు గల మాంద్య తీవ్ర సమానగతుల నారోహణావరోహణ స్థానంబుల యందు దీర్ఘ హ్రస్వ సమానంబులుగాఁ జేయుచుండు. 78

* సూర్యునికి ఉత్తరాయణం, దక్షిణాయనం, విషువత్తు అనే మూడు గమనాలు ఉన్నాయి. ఉత్తరాయణంలో ఆ గమనం మందకొడిగా , దక్షిణాయనంలో తీవ్రంగా, విషువత్తులో సమానంగా ఉంటుంది. సూర్యుని ఈ మూడు గమనాలను అనుసరించి ఆరోహణ అవరోహణ సమస్థానాలలో రాత్రింబవళ్లు దీర్ఘములుగా హ్రస్వములుగా సమానములుగా మారుతుంటాయి.

ఆ. మేషతులలయందు మిహిరుం డహోరాత్రు, లందుఁ దిరుగు సమవిహారములను,
బరఁగఁగ వృషభాది పంచ రాసులను, నొక్కొక్క గడియ రాత్రి దక్కి నడచు. 79

* మేషరాశిలోనూ, తులారాశిలోనూ సూర్యుడు సంచరించుతున్నప్పుడు పగలు రాత్రీ సమానంగా ఉంటాయి. వృషభం మిథునం, కర్కాటకం, సింహం, కన్య ఈ ఐదు రాసులలో సంచరించే సమయంలో ఒక్కొక్క గడియ ప్రకారం రాత్రి కాలం తగ్గుతూ వస్తుంది. పగలు పెరుగుతూంటుంది.

ఆ. మించి వృశ్చికాది పంచరాసులను నొ, క్కొక్క గడియ రాత్రి నిక్కి నడుచు,
దివములందు నెల్ల దిగజాఱు నొక్కొక్క, గడియ నెలకుఁ దత్ప్రకారమునను. 80

* అలాగే సూర్యుడు వృశ్చికం, ధనుస్సు, మకరం, కుంభం, మీనం అనే ఐదు రాసులలో ఉన్నప్పుడు ఒక్కొక్క గడియ ప్రకారం రాత్రి పెరుగుతుంటుంది. పగటి కాలం తగ్గిపోతుంది.

వ. మఱియు ని ట్విధంబున దివసంబు లుత్తరాయణ దక్షిణాయనంబుల వృద్ధిక్షయంబుల నొంద నొక్క యహోరాత్రంబున నేకపంచాశదుత్తర నవ కోటియోజనంబుల పరిమాణంబు గల మానసోత్తర పర్వతంబునందుఁ దూర్పున దేవధాని యను నింద్రపురంబును, దక్షిణంబున సంయమని యను యమనగరంబును, బశ్చిమంబున నిమ్లోచని యను వరుణ పట్టణంబును, నుత్తరంబున విభావరి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

యను సోముని పుటభేదనంబును దేజరిల్లుచుండు; నా పట్టణంబుల యందు నుదయ మధ్యాహ్న సమయ నిశీథంబు లనియెడు కాలభేదంబులను భూతప్రవృత్తి నివృత్తి నిమిత్తం బచ్చటి జనులకుఁ బుట్టించుచుండు, సూర్యుం డెపుడింద్ర నగరంబున నుండి గమనించు నది యాదిగాఁ బదియేను గడియలను రెండుకోట్ల ముప్పదియేడు లక్షల డెబ్బదియైదువేల యోజనంబులు నడుచు, ని ప్విధంబున నింద్ర యమ వరుణ సోమపురంబుల మీఁదఁ జంద్రాది గ్రహ నక్షత్రంబులంగూడి సంచరించుచుఁ బండ్రెండంచులు, నాఱు కమ్ములును, మూడు దొలులుం గలిగి సంవత్సరాత్మ కంబయి యేకచక్రం బయిన సూర్యుని రథంబు ముహూర్తమాత్రంబున ముప్పది నాలుగు లక్షలు నెనమన్నూఱు యోజనంబులు సంచరించు. 81

* ఈ ప్రకారంగా అహోరాత్రాలను ఉత్తరాయణ దక్షిణాయనములలో పెంచుతూ తగ్గించుచు ఒక్క దినంలో తొమ్మిదికోట్ల యాభైఒక్క లక్షల యోజనాల పరిమాణం కలిగిన దూరం మానసోత్తర పర్వతం నలువైపులా సూర్యరథం తిరుగుతుంటుంది. ఈ పర్వతం తూర్పున "దేవధాని" అనే ఇంద్రుని పట్టణం, దక్షిణంలో "సంయమని" అనే యముని పట్టణం, పశ్చిమంలో 'నిమ్లోచని' అనే వరుణుని పట్టణం, ఉత్తరంలో 'విభావరి' అనే సోముని పట్టణం ఉన్నాయి. ఈ నాలుగు పట్టణాలలోనూ సూర్యుడు క్రమంగా ఉదయం మధ్యాహ్నం, అస్తమయం, అర్ధరాత్రం అనే కాలభేదాలను కల్పిస్తుంటాడు. ఈ ఉదయాదులు అచ్చటి జీవుల ప్రవృత్తి నివృత్తులకు కారణా లవుతుంటాయి. సూర్యుడు ఇంద్రనగరం నుండి యమనగరానికి పయనించేటప్పుడు పదునైదు గడియలలో రెండు కోట్ల ముప్పదిఏడు లక్షల డెబ్బది ఐదువేల యోజనాలు అతిక్రమించి యమనగరానికీ, ఇదేవిధంగా అక్కడి నుంచి వరుణ, సోమనగరాలకూ, చంద్రాది గ్రహాలతో, నక్షత్రాలతో, సంచరిస్తాడు. పన్నెండు ఆకులూ, ఆరు కమ్ములూ, మూడు కుండలూ, (నాభి ప్రదేశాలూ) కలిగి ఏకచక్రంతో కూడి సంవత్సరాత్మకమైన సూర్యుని రథం ఒక ముహూర్త కాలంలో ముప్పది నాలుగు లక్షల ఎనిమిది వందల యోజనాలు ప్రయాణం చేస్తుంది.

సీ. ఇనురథంబున నున్న యిరుసొక్కటియు మేరు శిఖరంబునందును జేరి యుండు;
నొనరఁ జక్రము మానసోత్తర పర్వతం బందులఁ దిరిగెడు నా రథంబు
నిరుసున నున్న రెం డిరుసులు దగులంగఁ బవన పాశంబుల బద్ధ మగుచు
ధ్రువమండలంబునందుల నంటి యుండఁగా సంచరించుచు నుండు సంతతంబు;

గీ. నట్టి యరదంబు ముప్పది యాఱులక్ష, లందు నంటిన కాఁడియు నన్ని యోజ
నముల విస్తారమై తురంగముల కంధ, రములఁ దగులుచు వెలుఁగొందు రమణతోడ. 82

* సూర్యరథ చక్రానికి ఒక ఇరుసు అమర్చబడి ఉన్నది. ఆ ఇరుసుకు ఒకవైపు మేరుపర్వతమూ, రెండవవైపు మానసోత్తర పర్వతమూ ఉన్నాయి. రెండువైపులూ వాయుపాశాలతో గట్టిగా బిగింపబడి ఉన్నాయి. ఇవి భూమి రెండు ధ్రువాలకూ అంటి ఉన్నాయి. అటువంటి సూర్యరథానికి అమర్చబడిన కాడి ముప్పయి ఆరు లక్షల యోజనాల పొడవు ఉంటుంది. ఆ కాడి సూర్యరథానికి కట్టిన గుర్రాల మెడలపై మోపబడి ఉంటుంది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. ఆ రథంబునకు గాయత్రీచ్ఛందం బాదిగా సప్తచ్ఛందంబులు నశ్వంబులై సంచరించు, భాస్కరునకు నగ్రభాగంబున నరుణుండు నియుక్తుండై రథంబు గడపుచుండు; వెండియు నంగుష్ఠపర్వమాత్ర శరీరంబులు గల యఱువదివేల వాలఖిల్యాఖ్యులగు ఋషివరులు సూర్యుని ముందట సౌరసూక్తంబుల స్తుతియింప, మఱియు ననేక మునులును గంధర్వ కిన్నర కింపురుష నాగాప్సరః పతంగాదులును నెలనెల వరుసక్రమంబున సేవింపం దొమ్మిదికోట్లు నే బదియొక లక్షయోజనంబుల పరిమాణంబు గల భూమండలంబునందొక క్షణంబున సూర్యుండు రెండువేల యేఁబది యోజనంబులు సంచరించుచు, నొక యహోరాత్రంబునందె యీ భూమండలం బంతయు సంచరించు, ననిన శుకయోగీంద్రునకుఁ బరీక్షిన్నరేంద్రుం డిట్లనియె. 83

* ఆ సూర్యరథానికి గాయత్రి, బృహస్పతి, ఉష్ణిక్, జగతి, త్రిష్టుప్, అనుష్టుప్, పంక్తి అనబడే ఏడు ఛందస్సులు గుర్రాలుగా ఉన్నాయి. సూర్యునికి అరుణుడు సారథి. అతడు సూర్యుని ముందు భాగంలో కూర్చుండి రథాన్ని నడుపుతుంటాడు. బొటనవ్రేలి కణుపు పరిమాణం దేహం కలిగిన వాలఖిల్యులనే ఋషిపుంగవులు అరవై వేల మంది జ్యోతిర్మయ స్వరూపాలు ధరించినవారు సూర్యుని ముందుండి వేద సూక్తాలతో స్తోత్రం చేస్తుంటారు. ఎందరో మునులు, గంధర్వులు, కిన్నరులు, కింపురుషులు, నాగులు, అప్సరసలు, గరుడులు మొదలయినవారు క్రమం తప్పకుండా సూర్యుణ్ణి సేవిస్తుంటారు. తొమ్మిది కోట్ల ఏబది యొక్క లక్షల యోజనాల పరిమాణం కలిగిన భూమండలం చుట్టూ సూర్యుడు క్షణానికి రెండువేల యాభై యోజనాల చొప్పున అహోరాత్రంలో సంచరిస్తాడు'' అని చెప్పిన శుకయోగీంద్రుని చూచి పరీక్షిత్తు కుతూహలంతో ఈ విధంగా ప్రశ్నించాడు.

క. మునివర! మేరుధ్రువులకు, నొనరఁ బ్రదక్షిణము దిరుగుచుండెడు నజుఁ డా
యినుఁ డభిముఖుఁడై రాసుల, కనుకూలత నేగునంటి; వది యెట్లొప్పున్? 84

* మునీంద్రా! సూర్యుడు మేరువుకూ, ధ్రువునికి ప్రదక్షిణంగా తిరుగుతుంటాడని చెప్పావు కదా! బ్రహ్మ స్వరూపుడయిన సూర్యుడు పండ్రెండు రాసులలోనూ అభిముఖుడై తిరుగుతాడని కూడా అన్నావు. అది ఎలా పొసగుతుంది? నా సందేహాన్ని తీర్చు.

క. అని పలికిన భూవరునిం, గనుఁగొని శుకయోగి మిగులఁ గరుణాన్వితుఁడై
మనమున శ్రీహరిఁ దలఁచుచు, విను మని క్రమ్మఱఁగ నిట్లు వినిపించెఁ దగన్. 85

* పరీక్షిత్తు కుతూహలంతో కూడిన సందేహాన్ని విన్న శుకయోగి ఒకమారు కళ్ళు మూసుకొని శ్రీహరిని తలచుకొని ఈ విధంగా సమాధానం చెప్పాడు.

వ. నరేంద్రా! యతివేగంబునం దిరుగుచుండు కులాల చక్రంబునందుఁ జక్రభ్రమణంబునకు వేఱైన గతి నొంది బంతిసాగి తిరిగెడు పిపీలికాదుల చందంబున నక్షత్రరాసులతోడం గూడిన కాలచక్రంబు ధ్రువమేరువులం బ్రదక్షిణంబు దిరుగునపు డా కాలచక్రంబు వెంట సంచరించు సూర్యాదిగ్రహంబు లకు నక్షత్రాంతరంబులయందును రాశ్యంతరంబులయందును నునికి గలుగుటం జేసి సూర్యాది

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

గ్రహంబులకుఁ జక్రగతి స్వగతులవలన గతిద్వయంబు గలుగుచుండు; మఱియు నా సూర్యుండాది నారాయణమూర్తి యగుచు లోకంబుల యోగక్షేమంబులకు వేదత్రయాత్మకంబై కర్మసిద్ధి నిమిత్తంబై దేవర్షి గణంబులచే వేదాంతార్థంబుల ననవరతంబు వితర్క్యమానం బగుచున్న తన స్వరూపంబును ద్వాదశ విధంబులుగ విభజించి వసంతాది ఋతువుల నా యా కాలవిశేషంబులయందుఁ గలుగఁ జేయుచుండు; నట్టి పరమపురుషుని మహిమ నీ లోకంబున మహాత్ములగు పురుషులు దమ తమ వర్ణాశ్రమాచారంబుల చొప్పున వేదోక్త ప్రకారంబుగా భక్త్యతిశయంబున నారాధించుచు క్షేమంబు నొందుచుందు; రట్టి యాదినారాయణమూర్తి జ్యోతిశ్చక్రాంతర్వర్తియై స్వకీయతేజః పుంజదీపితాఖిల జ్యోతిర్గణంబులు గలవాఁడై ద్వాదశరాసులయందు నొక సంవత్సరంబున సంచరించుచుండు; నట్టి యాదిపురుషుని గమన విశేషకాలంబును లోకు లయన ఋతు మాస పక్ష తిథ్యాదులచే వ్యవహరించు చుందురు; మఱియు నప్పరమ పురుషుం డా రాసులయందు షష్ఠాంశ సంచారంబు నొందిన సమయంబును ఋతువని వ్యవహరింపుదు; రా రాసులయందు నర్ధాంశ సంచారమ్మున రాశిషట్క భోగం బొందిన తఱి యయనం బని చెప్పుదురు; సమగ్రంబుగా రాసుల యందు సంచార మొందినయెడల నట్టి కాలంబును సంవత్సరం బని నిర్ణయింపుదు; రిట్టి సమగ్రరాశి సంచారంబునందు శీఘ్రగతి మందగతి సమగతు లనియెడు త్రివిధగతి విశేషంబుల వలన వేఱుపడెడు నా వత్సరంబును సంవత్సరంబు పరివత్సరం బిడావత్సరం బనువత్సరం బిద్వత్సరంబని బంచ విధంబులఁ జెప్పుదురు, చంద్రుండు నీ తెఱంగున నా సూర్యమండలంబు మీఁద లక్షయోజనంబుల నుండి సంవత్సర పక్ష రాశి నక్షత్ర భుక్తులు గ్రహించుచు నగ్రచారియై శీఘ్రగతిం జరించునంత వృద్ధిక్షయ రూపంబునం బితృగణంబులకుఁ బూర్వపక్షాపరపక్షంబులచే నహోరాత్రంబుఁ గలుగఁ జేయుచు సకల జీవ ప్రాణంబై యొక్క నక్షత్రంబు త్రింశన్ముహూర్తంబు లనుభవించుచు షోడశ కళలు గలిగి మనోమయాన్నమ యామృతమయ దేహుండై దేవ పితృ మనుష్య భూత పశు పక్షి సరీసృప వీరుత్ప్రభృతులకుఁ బ్రాణాప్యాయన శీలుం డగుటం జేసి సర్వసముం డనంబడు. 86

* నరేంద్రా! కుమ్మరి సారె వేగంగా గిరగిరా తిరుగుతుంటుంది. ఆ సారెమీద చీమల బారులు తిరుగుతుంటాయి. అయితే వాటి గమనం ఆ చక్ర భ్రమణానికి భిన్నంగా ఉంటుంది. అదే విధంగా నక్షత్రాలతో రాసులతో కూడిన కాలచక్రం తిరుగుతున్నది. ఆ కాలచక్రం ధ్రువ మేరువుల్ని ప్రదక్షిణం చేస్తూ తిరిగేటప్పుడు ఆ కాలచక్రం వెంట తిరిగే సూర్యాది గ్రహాలు నక్షత్రాలలోనూ, రాసులలోనూ సంచరిస్తుంటాయి. అందువల్ల సూర్యాది గ్రహాలకు కాలచక్ర గమనమూ స్వగమనమూ అనే రెండు రకాల గమనాలు కలుగుతున్నాయి. అంటే తమంత తాము తిరగడమున్ను, కాలచక్ర గమనముతో పాటు తిరగడమున్నూ. ఆదినారాయణుడే సూర్యుడుగా ప్రకాశిస్తున్నాడు. ఆ సూర్యభగవానుడు సమస్త లోకవాసుల యోగక్షేమాలు కోరేవాడు. అతడు ఋగ్యజుస్సామ వేదస్వరూపుడు. మానవులు నిర్వహించే కర్మలకు సిద్ధి ప్రదాత. ఆ దేవుని స్వరూపాన్ని దేవర్షి గణాలు వేదాంతపరంగా భావించి సంభావిస్తుంటారు. అటువంటి సూర్యుడు తన స్వరూపాన్ని పన్నెండు విధాలుగా విభజించి వసంతం గ్రీష్మం మొదలయిన ఋతువులను

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఆయా కాలాలలో కలుగ జేస్తుంటాడు. అటువంటి పరమ పురుషుని మహిమను అర్థం చేసుకొన్న మహాత్ములు వర్ణాశ్రమాచారాలు పాటిస్తూ వేదాలలో చెప్పబడ్డట్టు, అతిశయమయిన భక్తితో ఆయనను ఆరాధిస్తూ క్షేమంగా ఉంటారు.

సూర్యరూపు డయిన ఆదినారాయణమూర్తి జ్యోతిశ్చక్రంలో తిరుగుతూ తన తేజస్సుతో గ్రహగోళాదులను వెలిగిస్తూ ద్వాదశరాసులలో ఒక సంవత్సరకాలం సంచరిస్తాడు. ఆ ఆదిపురుషుని గమనవిశేషాన్ని లోకులు అయనాలు, ఋతువులు, మాసాలు, పక్షాలు, తిథులు- అనే పేర్లతో వ్యవహరిస్తుంటారు. రాసులలో ఆరవభాగం సంచారంచేసే కాలాన్ని 'ఋతు' వని వ్యవహరిస్తారు. ఆ రాసులలో సగభాగం సంచరిస్తూ ఆరు రాసులలో తిరిగే కాలాన్ని "అయన" మంటారు. రాసులన్నిటిలోనూ పూర్తిగా తిరిగిన కాలాన్ని "సంవత్సర" మని నిర్ణయిస్తారు. ఆ సమగ్ర రాశి సంచారంలో మూడు రకాలయిన గమనాలు ఉంటాయి. మొదటిది శీఘ్రగతి. రెండవది మందగతి. మూడవది సమగతి. ఈ గతుల కారణంగా సంవత్సరంలో కలిగిన మార్పులను వరుసగా వత్సరం, పరివత్సరం, ఇడావత్సరం, అనువత్సరం, ఇద్వత్సరం అని ఐదు విధాలుగా చెబుతారు. ఇదే పద్ధతిలో చంద్రుడు సూర్యమండలం మీద లక్షయోజనాల దూరం నుండి సంవత్సరం పక్షాలు, రాసులు, నక్షత్రాలు భుక్తులను గ్రహిస్తూ ముందుండి వేగంగా సంచరిస్తాడు. చంద్రుని వృద్ధిక్షయాల వల్ల పితృగణాలకు పూర్వపక్షం, అపరపక్షం అనేవి ఏర్పడతాయి. వీటి వల్లనే పగలు రాత్రులు కలుగుతాయి. చంద్రుడు ఒక్కొక్క నక్షత్రంలో ముప్పది ముహూర్తాల కాలం సంచరిస్తాడు. పదునారు కళలతో మనోమయ, అన్నమయ, అమృతమయ దేహంతో ఒప్పుతుంటాడు. దేవతలకూ, పితృగణానికి, మానవులకూ, భూతాలకూ, జంతువులకూ, పక్షులకూ, పాములు మొదలైన వాటికీ, తీగలకూ, పొదలకూ ప్రాణప్రదమైన తన స్పర్శవల్ల సంతృప్తి కలిగిస్తూ చంద్రుడు సర్వసముడుగా ప్రకాశిస్తాడు.

క. చందురునకు మీఁదై యా, నందంబున లక్షయోజనంబులఁ దారల్
గ్రందుకొని మేరుశైలం, బంది ప్రదక్షిణము దిరుగు నభిజిద్భముతోన్. 87

* చంద్రుని పైన లక్షయోజనాలు ఎత్తు ప్రదేశంలో నక్షత్ర మండలం ఉంది. అందలి నక్షత్రాలన్నీ అభిజిత్తుతో కూడా కలిసి మేరు శైలానికి ప్రదక్షిణం చేస్తుంటాయి.

సీ. అట మీఁదఁ దారల కన్నిటి కుపరియై రెండు లక్షల శుక్రుఁడుండి భాస్క
రుని ముందఱం బిఱుందను సామ్యమృదు శీఘ్ర సంచారములను భాస్కరుని మాడ్కిఁ
జరియించుచుండును జనులకు ననుకూలుఁ డై వృష్టి నొసఁగుచు నంతనంతఁ
జతురత వృష్టి విష్కంభక గ్రహశాంతి నొనరించువారల కొసఁగు శుభము

తే. లుండు నామీఁద సౌమ్యుండు రెండు లక్ష, లను జరించుచు రవిమండలంబుఁ బాసి
కానఁబడినను జనులకు క్షామ డాంబ, రాది భయములఁ బుట్టించు నతుల మహిమ. 88

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* నక్షత్రమండలానికి రెండులక్షల యోజనాల ఎత్తున శుక్రుడు సంచరిస్తుంటాడు. ఈతడు సూర్యునికి ముందూ, వెనుకా ఉదయిస్తూ సూర్యునిలాగే సంచారం చేస్తాడు. ఈతని గమనం కొన్నిసార్లు మెల్లగా కొన్నిసార్లు మృదువుగా మరికొన్ని సార్లు తొందరగా సాగుతుంటుంది. ఈ శుక్రుడు ప్రజల కందరికీ అనుకూలుడై వర్షం కురిపిస్తాడు. వర్షాలకు ఆటంకం కలిగించే గ్రహాలకు శాంతి చేసినట్లయితే శుక్రుడు సంతుష్టి పొంది శుభం కలుగజేస్తాడు. శుక్రునికంటె పైన రెండు లక్షల యోజనాల దూరంలో బుధుడు తిరుగుతుంటాడు. అతడు సూర్యమండలాన్ని వదలి దూరంగా కనిపించినా ప్రజలందరికీ కరువు కాటకాలు, దోపిడీల భయం కలిగిస్తాడు.

సీ. ధరణీతనూజుఁ డంతటిమీఁద రెండు లక్షల నుండు మూఁడు పక్షముల నొక్క
రాశి దాఁటుచు నుండుఁ; గ్రమమున ద్వాదశ రాసులు భుజియించు రాజసమున;
వక్రించియైన నవక్రత నైనను దఱచుగాఁ బీడలు నరుల కొసఁగు;
నంగారకుని టెంకి కావల రెండు లక్షల యోజనంబుల ఘనత మించి

ఆ. యొక్క రాశినుండి యొక్కొక్క వత్సరం, బనుభవించుచుండు నమరగురుఁడు
వక్రమందునైన వసుధామరులకును, శుభము నొసఁగు నెపుడు నభినవముగ. 89

* బుధునికన్న పైన రెండు లక్షల యోజనాల దూరంలో అంగారకు డున్నాడు. అతడు మూడు పక్షాలకాలంలో ఒక్కొక్క రాశి దాటుతూ సంచారం చేస్తాడు. ఈవిధంగా అంగారకుడు పండ్రెండు రాసులలో రాజసంతో సంచరిస్తుంటాడు. వక్రగతిలో గానీ, వక్రగతిలో లేనప్పుడు గానీ అంగారకుడు ప్రజలకు పీడలే కలిగిస్తాడు. అతనికి రెండులక్షల యోజనాల దూరంలో బృహస్పతి సంచరిస్తున్నాడు. ఆ అమర గురుడు ప్రతిఒక్క రాశిలో ఒక్కొక్క సంవత్సరం చరిస్తుంటాడు. ఈ గురుడు వక్రగతిలో ఉన్నా బ్రాహ్మణులకు ఎప్పటి కప్పుడు శుభపరంపరలను ప్రసాదిస్తుంటాడు.

క. సురగురునకు మీఁదై భా, స్కరసుతుఁ డిరు లక్షలను జగములకుఁ బీడల్
జరపుచుఁ ద్రింశన్మాసము, లరుదుగ నొక్కొక్క రాశి యందు వసించున్. 90

* బృహస్పతికన్న రెండు లక్షల యోజనాలకు పైన శని తిరుగుతుంటాడు. ఇతడు ప్రతిరాశిలోను, ముప్పయి మాసాలు చరిస్తాడు. ఈ ముప్పయి మాసాలలోనూ శని ప్రజలకు కష్టాలే కలిగిస్తాడు.

క. ప్రాకటముగ రవి సుతునకు, నేకాదశ లక్షలను మహీసురులకు నీ
లోకులకు మేలు గోరుచు, జోకగ మునిసప్తకంబు సొంపు వహించెన్. 91

* శనికి పదునొకండు లక్షల యోజనాలు దూరంలో సప్తర్షి మండలం ఉంది. ఈ మండలంలోని ఋషులు బ్రాహ్మణులకూ, ప్రజలకూ మేలు కోరుతుంటారు.

క. మునిసప్తకమున కెగువం, దనరుచు నా మీఁదఁ ద్రియుత దశలక్షలఁ బెం
పున శింశుమారచక్రం, బనఁగా నిన్నిటికి నుపరి యగుచుండు నృపా! 92

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* రాజా! సప్తఋషులకన్న పదుమూడు లక్షల యోజనాల ఎత్తులో శింశుమారచక్రం ఉంది. ఇదే ఆకాశంలో అన్నిటికన్న పైన ఉన్న చక్రం.

సీ. ఆ శింశు మారాఖ్యమగు చక్రమున భాగవతుఁడైన ధ్రువుఁ డింద్ర వరుణ కశ్య
ప ప్రజాపతి యమ ప్రముఖులతోఁ గూడి బహుమానముగ విష్ణుపదముఁజేరి
కణఁక నిచ్చలుఁ బ్రదక్షిణముగాఁ దిరుగుచుఁ జెలఁగి యుండును గల్పజీవి యగుచు;
ననఘుఁ డుత్తాన పాదాత్మజుఁ డార్యుఁడు నయిన యా ధ్రువుని మహత్త్వమెల్లఁ

తే. దెలిసి వర్ణింప బ్రహ్మకు నలవిగాదు, నే నెఱింగిన యంతయు నీకు మున్న
తెలియఁ బలికితిఁ; గ్రమ్మఱఁ దలఁచికొనుము, జితరిపువ్రాత! శ్రీపరీక్షిన్నరేంద్ర! 93

* పరీక్షిన్మహారాజా! ఆ శింశుమారచక్రంలో పరమ భక్తాగ్రేసరు డయిన ధ్రువుడు ఉన్నాడు. అతడు ఇంద్రుడు, వరుణుడు, కశ్యపుడు,యముడు మొదలగు దేవతలతో, ప్రజాపతులతో విష్ణుపదానికి ప్రతినిత్యం ప్రదక్షిణం చేస్తుంటాడు. అతడు కల్పం చివరిదాకా జీవిస్తాడు. ఉత్తానపాదుని కుమారుడైన ఆ ధ్రువుడు పూజ్యుడు, మహాత్ముడు. ఆయన మహిమలను బ్రహ్మకూడా వర్ణించలేడు. నాకు తెలిసిన విశేషాలన్నీ నీకు ముందే తెలియజేశాను. ఒకసారి ఆ కథలన్నీ గుర్తుకు తెచ్చుకో,

వ. మఱియు నా ధ్రువుండు గాలంబుచేత నిమిషమాత్రం బెడ లేక సంచరించు జ్యోతిర్గ్రహ నక్షత్రంబులకు నీశ్వరునిచేత ధాన్యాక్రమణంబునఁ బశువులకై యేర్పఱచిన మేధిస్తంభంబు తెఱంగున మేటిగాఁ గల్పింపంబడి ప్రకాశించుచుండు; గగనంబు నందు మేఘంబులును శ్యేనాదిపక్షులును వాయు వశంబునం గర్మ సారథులై చరించు తెఱంగున జ్యోతిర్గణంబులును బ్రకృతిపురుష యోగ గృహీతాశులై కర్మ నిమిత్తగతి గలిగి వసుంధరం బడకుందురు. 94

* ధాన్యం నూర్చే కళ్లంలో పశువులను కట్టడం కోసం మధ్యలో పాతిన స్తంభలాగున ధ్రువుడు ఆ శింశుమారచక్రం నడుమ ప్రకాశిస్తూ ఉన్నాడు. అతని చుట్టూ గ్రహాలూ, నక్షత్రాలూ ఉన్నాయి. అవన్నీ కాలవిభాగంలో నిమేషమాత్రం కూడా ఏమరుపాటులేక ధ్రువుని చుట్టూ ప్రదక్షిణంగా తిరుగుతుంటాయి. ఆకాశంలో మేఘాలూ, డేగలు మొదలయిన పక్షులూ కర్మానుసారంగా గాలికి లోబడి ఆకాశంలో ఏలా పరిభ్రమిస్తున్నాయో అలాగే జ్యోతిర్గణాలు కర్మను అవలంబించి ప్రకృతి పురుషులకు లోబడి గగనాన తిరుగుతూ ఉంటాయి. ఈ కారణంవల్లనే ఆ గ్రహాలు నేలమీద పడడం లేదు.

క. పొందుగ జ్యోతిర్గణముల, నందఱ నా శింశుమారమందుల నుండం
గొందఱు దఱచుగఁ జెప్పుచు, నుందురు; వినిపింతు, విను మనూనచరిత్రా! 95

* సచ్చరిత్రుడవైన రాజా! జ్యోతిర్గణాలన్నీ శింశుమారచక్రంలో ఉన్నాయని కొందరు చెబుతుంటారు. ఆ శింశుమారచక్ర స్వరూపం నీకు వివరిస్తాను, విను.

క. తలక్రిందై వట్రువయై, సలలితమగు శింశుమార చక్రము నందున్
నెలకొని పుచ్ఛాగ్రంబున నిలిచి ధ్రువుం డుండు నెపుడు నిర్మల చరితా. 96

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* నిర్మల చరిత్రా! శింశుమారచక్రం తలక్రిందుగా, గుండ్రంగా అందంగా ఉంటుంది. ఆచక్రం తోక చివర ధ్రువుడు సర్వదా ప్రకాశిస్తూ ఉంటాడు.

వ. మఱియు నా శింశుమార చక్రపుచ్ఛంబునఁ బ్రజాపతియు నగ్నీంద్ర ధర్ములును, బుచ్ఛమూలంబున ధాతృవిధాతలును, గటి ప్రదేశంబున ఋషి సప్తకంబును, దక్షిణావర్త కుండలీభూత శరీరంబునకు నుదగయన నక్షత్రంబులును, దక్షిణపార్శ్వంబున దక్షిణాయన నక్షత్రంబులును, బృష్ఠంబున దేవమార్గంబును, నాకాశగంగయు, నుత్తరభాగంబునఁ బునర్వసు పుష్యంబులును, దక్షిణాయనంబున నార్ద్రాశ్లేషలును, దక్షిణ వామపాదంబుల నభిజి దుత్తరాషాఢలును, దక్షిణ వామ నాసారంధ్రంబుల శ్రవణ పూర్వాషాఢలును, దక్షిణ వామలోచనంబుల ధనిష్ఠామూలలును, దక్షిణ వామకర్ణంబుల మఘాద్యష్ట నక్షత్రంబులును, వామపార్శ్వంబున దక్షిణాయనంబును, దక్షిణపార్శ్వంబునఁ గృత్తికాది నక్షత్ర త్రయంబును, నుత్తరాయణంబును. వామదక్షిణ స్కంధంబుల శతభిష్జ్యేష్ఠలును, నుత్తరహనువున నగస్త్యుండును, నపర హనువున యముండును, ముఖంబున నంగారకుండును, గుహ్యంబున శనైశ్చరుండును, మేఢ్రంబున బృహస్పతియును, వక్షంబున నాదిత్యుండను, నాభిని శుక్రుండును, మనంబునం జంద్రుండును, స్తనంబుల నశ్వినులును, బ్రాణాపానంబుల బుధుండును, గళంబున రాహువును, సర్వాంగంబులఁ గేతుగ్రహంబును, రోమంబులఁ దారలును నుండు; నది సర్వదేవతామయంబైన పుండరీకాక్షుని దివ్యదేహంబు ధ్రువునింగా నెఱుంగుము. 97

* ఆ శింశుమారచక్రం తోకభాగంలో ప్రజాపతి, అగ్ని, ఇంద్రుడు, ధర్ముడు అను వా రుంటారు. తోక ముందు భాగంలో ధాత, విధాత ఉన్నారు. నడుము భాగంలో సప్తర్షులున్నారు. దక్షిణావర్తమై (కుడివైపుకు చుట్టుకొని) కుండలీ భూతంగా ఉన్నదానికి ఉత్తర భాగంలో ఉత్తరాయణ నక్షత్రాలూ, దక్షిణ భాగంలో దక్షిణాయన నక్షత్రాలూ, వీపుమీద దేవమార్గం అనబడే తారకాసముదాయమూ అక్కడే ఆకాశగంగ కూడా ఉన్నాయి. ఉత్తర భాగంలో పునర్వసు, పుష్యమి నక్షత్రాలు, దక్షిణభాగంలో ఆర్ద్ర, ఆశ్లేషలు, కుడిపాదంలో అభిజిత్తు, ఎడమపాదంలో ఉత్తరాషాఢ, కుడివైపు ముక్కుపుటంలో శ్రవణం, ఎడమవైపున పూర్వాషాఢ ఉన్నాయి. కుడి ఎడమ నేత్రాలలో ధనిష్ఠ మూల ఉన్నాయి. కుడి ఎడమ చెవులలో మఘ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ నక్షత్రాలు ఉన్నాయి. ఎడమ ప్రక్క దక్షిణాయన నక్షత్రాలు, కుడిప్రక్క కృత్తిక, రోహిణి, మృగశిర అనే మూడు నక్షత్రాలు ఉన్నాయి. ఇవి గాక ఉత్తరాయణ నక్షత్రాలు కూడ అక్కడే ఉన్నాయి. ఎడమ కుడివైపుల మూపులయందు శతభిషం, జ్యేష్ఠం నక్షత్రాలున్నాయి. పై దవడ ప్రదేశంలో అగస్త్యుడు, క్రింది దవడ స్థానంలో యముడు, ముఖమందు అంగారకుడు, మర్మావయవ స్థానంలో శని, పురుషాంగంగా బృహస్పతి ఉన్నారు. వక్షోభాగంలో సూర్యుడు, నాభిలో శుక్రుడు, మనసులో చంద్రుడు, స్తనాలందు అశ్వినులు, ప్రాణాపానము లందు బుధుడు, కంఠభాగంలో రాహువు ఉన్నారు. అయితే కేతువు మాత్రం అన్నీ అవయవాలు ఆవరించి వుంటాడు. ఈ శింశుమార చక్రానికి రోమాలుగా ఇంకా ఎన్నో నక్షత్రాలున్నాయి. ఇది సర్వదేవతామయ మయిన నారాయణుని దివ్య స్వరూపం. ఇది స్థిరమైనది. ధ్రువమైనది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

సీ. ఇట్టి దివ్యశరీర మెవ్వఁడు ప్రతిదినం బందు సంధ్యాకాల మతుల భక్తి
మనమందు నిలిపి యేమఱక మిక్కిలి ప్రయత్నంబున నియతుఁడై తత్త్వబుద్ధి
మౌనవ్రతంబునఁ బూని వీక్షించుచు నీ సంస్తవంబు దానెంతొ ప్రేమ
జపియించి కడుఁ బ్రశస్తమును మునీంద్ర సేవ్యమును జ్యోతిస్స్వరూపమున వెలుఁగు

ఆ. విపుల శింశుమార విగ్రహంబునకు వం, దనము వందనంబు లనుచు నిలిచి
సన్నుతించెనేని సకలార్థ సిద్ధులఁ, బొందు మీఁద ముక్తిఁ జెందు నధిప! 98

* రాజేంద్రా! ఈ దివ్య శరీర సందర్శనం వల్ల కలిగే ఫలితాలను చెబుతాను- విను. ఈ శింశుమారచక్రం శ్రీమన్నారాయణుని దివ్య శరీరం. ఎవరు ప్రతిదినమూ సంధ్యాకాలంలో ఈ దివ్య శరీరాన్ని మనసులో నిలుపుకొని దీక్షతో, నియమంతో, భక్తితో స్మరిస్తారో; తత్త్వాన్ని గ్రహించి మౌనవ్రతం చేపట్టి ఈ చక్రదర్శనంచేస్తూ ఎవరు ఈ స్తోత్రాన్ని ప్రీతితో జపించి నమస్కరిస్తారో; ఎవరు ప్రశస్తమూ, మునీంద్ర సేవ్యమూ, జ్యోతిస్స్వరూపమూ అయిన శింశుమారచక్రానికి "వందనం, వందనం" అంటూ మొక్కులు చెల్లిస్తారో అటువంటి వారికి ఇహలోకంలో సకల సిద్ధులూ లభిస్తాయి, పరలోకంలో ముక్తీ ప్రాప్తిస్తుంది.

క. ఇనమండలంబునకుఁ గ్రిం, దను దశసాహస్ర యోజనంబుల స్వర్భా
నుని మండలంబు గ్రహమై, ఘనముగ నపసవ్యమార్గగతి నుండు నృపా! 99

* ఓ రాజా! సూర్యమండలానికి దిగువ పదివేల యోజనాల దూరంలో రాహుమండలం ఉన్నది. ఈ రాహువు అపసవ్యంగా నడుస్తుంటాడు.

క. అసురాధముఁడగు రాహువు, బిసరుహసంభవుని వరము పెంపున నెంతో
పసయగు నమరత్వంబున, నసమానంబైన గ్రహవిహారముఁ బొందెన్. 100

* రాహువు రాక్షసులలో అధముడు. అయితే అతనికి బ్రహ్మదేవుని వరం ఉంది. ఆ వరం కారణంగా అతడు అమరత్వం పొంది గ్రహములతో పాటు తా నొక గ్రహమై విహరిస్తుంటాడు.

సీ. జననాథ! రాహువు జన్మకర్మంబులు వినిపింతు ముందఱ విస్తరించి
యయుత యోజన విస్తృతార్క మండలము ద్వి షట్సహస్ర విశాల చంద్రమండ
లముఁ బర్వకాలంబులను ద్రయోదశ సహస్ర విశాలమై మీఁద రాహు గప్పు
నది చూచి యుపరాగ మనుచును బలుకుదు రెల్ల వారును స్వధర్మేచ్ఛు లగుచు.

ఆ. నంతలోన నినశశాంక మండలములఁ, గరుణఁ బ్రోవఁదలఁచి హరిసుదర్శ
నంబు వచ్చునను భయంబున నై దాఱు, గడియలకును రాహు నడిఁకి తొలఁగు. 101

* రాజా! రాహువు యొక్క జన్మ, కర్మాలనుగూర్చి సవిస్తరంగా చెబుతాను. ఈ రాహువు సామాన్యుడు కాదుసుమా! పదివేల యోజనాల విస్తృతి కలిగిన సూర్యమండలాన్నీ, పండ్రెండు వేల యోజనాల విస్తృతి కలిగిన చంద్రమండలాన్నీ రాహువు కప్పేస్తాడు. రాహుమండలం పదమూడువేల యోజనాలు వైశాల్యం

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కలిగింది. పూర్ణిమ పర్వదినంలో చంద్రుణ్ణి, అమావాస్య పర్వదినంలో సూర్యుణ్ణి రాహువు మాటు పరుస్తాడు. దీనినే "గ్రహణం" అని అంటారు. ఆ గ్రహణకాలంలో జనులందరూ తమతమ జపతపో రూపాలయిన ధర్మాలను చక్కగా ఆచరించుకొంటారు. అయితే దయామయుడైన శ్రీహరి సుదర్శనచక్రం సూర్య చంద్రమండలాలను రక్షించడానికి వస్తుందేమో అనే భయంతో ఐదారు గడియలలోనే రాహువు వారిని వదలిపెట్టి తొలగిపోతాడు.

క. నరవర! యా రాహువునకు, సరసత నాక్రింద సిద్ధచారణవిద్యా
ధరు లయుత యోజనంబులఁ, దిరముగ వసియించి లీలఁ దిరుగుదు రచటన్. 102

* నరేంద్రా! రాహువుకు దిగువ పదివేల యోజనాల దూరంలో సిద్ధులు, చారణులు, విద్యాధరులు స్థిరనివాస మేర్పరచుకొని తిరుగుతుంటారు.

క. పరికింప సిద్ధ విద్యా, ధరులకుఁ బదివేలు క్రిందఁ దరలక యక్షుల్
మఱియును భూత ప్రేతలు, చరియింతురు రాక్షసులు పిశాచులు గొలువన్. 103

* సిద్ధ విద్యాధరుల నివాసస్థానానికి క్రింద పదివేల యోజనాల దూరంలో రాక్షసులు, పిశాచాలు సేవిస్తుంటే యక్షులూ, భూత ప్రేతాలూ తిరుగుతుంటారు.

ఆ. వారిక్రిందఁ దగిలి వాయువశంబున, మలయుచుండు మేఘమండలంబు
మేఘమండలంబు మీఁ దగుచుండు భూ, మండలంబు క్రిందనుండు నధిప! 104

* వారి క్రింద మేఘమండలం ఉంది. ఆ మబ్బులన్నీ గాలికి చలిస్తూ ఉంటాయి. మేఘమండలం పై భాగంలో ఉంటే దానికి క్రింది భాగంలో భూమండలం ఉన్నది.

వ. అట్టి భూమండలంబు క్రింద యోజనాయుతాంతరంబున నండ కటాహాయామంబు గలిగి క్రమంబున నొండొంటికిఁ గ్రిందగుచు నతల వితల సుతల రసాతల తలాతల మహాతల పాతాళ లోకంబు లుండు; నట్టి బిల స్వర్గంబులయందు నుపరి స్వర్గంబున కధికంబైన కామభోగంబుల నైశ్వర్యానందంబులను సుసమృద్ధ వనోద్యాన క్రీడా విహారస్థానంబుల ననుభవించుచు దైత్యదానవ కాద్రవేయాది దేవయోనులు నిత్య ప్రముదితానురక్తు లగుచుఁ గళత్రాపత్య సుహృద్బంధు దాసీదాస పరిజనులతోఁ జేరుకొని మణిగణఖచితంబులగు నతి రమణీయ గృహంబులయందు నీశ్వరుని వలనం జేటులేని కాయంబులు గలిగి వివిధ మాయా విశేష వినిర్మిత నూతన కేళీసదన విహరణ మండప విచిత్రోద్యానాదులయందు గేళీవినోదంబులు సలుపుచుఁ జరియింతు; రంత. 105

* ఆ భూమండలం క్రింద ఒకదాని క్రింద ఒకటిగా అతలం, వితలం, సుతలం, తలాతలం, రసాతలం, మహాతలం, పాతాళం అనే లోకాలున్నాయి. ఈ లోకాలలో ఒక్కొక్కదానికీ మధ్య పదివేల యోజనాలదూరం ఉంటుంది. ఇవి క్రింద ఉన్నా స్వర్గం వంటివే. నిజం చెప్పాలంటే ఈ క్రింది స్వర్గాలు పైనున్న స్వర్గంకంటే ఎంతో గొప్పవి. ఇక్కడ దైత్యులూ, దానవులూ, నాగులూ మొదలయిన దేవజాతికి చెందినవారు ఉంటారు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వారందరూ ఐశ్వర్యం వల్ల సంక్రమించిన ఆనందానుభవంతో సుఖభోగాలతో తులతూగుతూ జీవిస్తారు. సర్వాంగసుందరాలైన ఉద్యానవనాలలో, క్రీడా ప్రదేశాలలో విహరిస్తుంటారు. దైత్యులూ, దానవులూ, నాగులూ మొదలయిన దేవజాతి విశేషాలు భార్యలతో, బిడ్డలతో, చెలికాండ్రతో, చుట్టాలతో, దాసదాసీజనంతో మణులు చెక్కిన రమణీయమయిన గృహాలలో సర్వదా సంతోషం అనుభవిస్తుంటారు. ఈశ్వరుని కరుణవల్ల వారికి దైహికమయిన ఎటువంటి వ్యాధులూ లేవు. మాయలతో నిర్మింపబడ్డ కొంగ్రొత్త కేళీగృహాలలో, విహార మంటపాలలో, చిత్ర విచిత్ర మయిన ఉద్యానవనాలలో క్రీడా వినోదాలతో సంచరిస్తుంటారు.

సీ. అట్టి పాతాళంబులందును మయకల్పితములగు పుటభేదనములయందు
బహురత్న నిర్మిత ప్రాకార భవన గోపుర సభా చైత్య చత్వర విశేష
ములయందు నాగాసురుల మిథునములచే శుక పిక శారికా నికర సంకు
లముల శోభిల్లు కృత్రిమ భూములును గల గృహములచే నలంకృతము లగుచు

ఆ. గుసుమచయ సుగంధి కిసలయ స్తబక సం, తతులచేత ఫలవితతులచేత
నతులరుచిర నవలతాంగ నాలింగిత, విటపములను గలుగు విభవములను. 106

* అటువంటి పాతాళలోకాలలో మయుడు సృష్టించిన మాయా పట్టణాలు ఎన్నో ఉన్నాయి. ఆ పట్టణాలలో నానావిధ రత్నాలతో నిర్మించిన ప్రాకారాలూ, గోపురాలు, సౌధాలూ, విశాలమయిన సభాసమావేశ స్థలాలూ, చైత్యాలూ ఉన్నాయి. వాటియందూ దైత్య దానవ నాగ దంపతులు విహరిస్తుంటారు. మాయతో వారు నిర్మించుకున్న విహార ప్రదేశాలలో చిలుకలూ, కోకిలలూ, గోరువంకలూ కలకలారావాలు చేస్తుంటాయి. పూల వాసనలు, చిగురుటాకుల గుత్తుల బొత్తులు, రకరకాల ఫలాలు సమృద్ధిగా గల ఆ ఉద్యానాలలో లతాసుందరులు పెనవేసుకున్న తరుశాఖలు కన్నుల పండువు చేస్తుంటాయి.

వ. మఱియు మానసేంద్రియంబుల కానందకరంబులైన నానావిధ జలవిహంగమ మిథునంబులు గలిగి నిర్మల జలపూరితంబులై మత్స్యకుల సంచర క్షుభితంబులైన కుముదకువలయ కహ్లార లోహిత శతపత్రాదికంబులఁ దేజరిల్లెడు సరోవరంబులు గల యుద్యాన వనంబుల యందుఁ గృతనికేతనులై స్వర్గభూముల నతిశయించిన వివిధ విహారంబులు గలిగి యహోరాత్రాది కాల విభాగ భయంబులు లేక మహాహిప్రవరులయిన శేషాదుల శిరోమణి దీధితులచే నంధకారోపద్రవంబు లేక యెల్లప్పుడు దివసాయమానంబుగా నుండు; నా లోకంబునందు నఖిల జనులు దివ్యౌషధి రస రసాయనంబుల ననవరతంబు నన్న పానంబులుగా సేవించుటం జేసి యచ్చటివారలకు నాధివ్యాధులును, వలిత పలితంబులును, జరారోగంబులును, శరీర వైవర్ణ్యంబులును, స్వేదదౌర్గంధ్యంబులును గలుగక పరమకల్యాణ మూర్తు లగుచు హరిచక్రభయంబు దక్క నన్యంబగు మృత్యుభయంబు నొందక యుందు; రదియునుంగాక. 107

* మనసుకు, ఇంద్రియాలకూ ఆహ్లాదం కలిగించే సరస్సులు కూడ అక్కడ ఉన్నాయి. ఆ సరోవరాలలో రకరకాలయిన నీటి పక్షుల జంటలు విహరిస్తుంటాయి. అక్కడ నీరు నిర్మలంగా ఉంటుంది. చేపలు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఈదుతూ కోనేటిలో కదలికలు కలిగిస్తాయి. ఆ సరోవరాలలో తెల్లకలువలూ, నల్ల కలువలూ, ఎర్రకలువలూ, రంగు రంగుల తామర పూలూ ఉన్నాయి. అటువంటి సరస్సులు గలిగిన ఉద్యానవనాలలో వారు ఇళ్ళు ఏర్పరచుకొంటారు. స్వర్గ భోగాలను మించిన భోగాలు వారికి అందుబాటులో ఉంటాయి. వారికి పగలు, రాత్రి అనే కాలభేదాలు ఉండవు. శేషుడు మొదలయిన సర్పరాజుల పడగలమీద ఉన్న మణులవల్ల వారికి చీకట్లు ఉండవు. అక్కడ ఎప్పుడూ పట్టపగలు లాగా ఉంటుంది. అక్కడి వారు దివ్యమయిన మూలికలనూ రసరసాయనములనూ ఆహారంగా స్వీకరించడంవల్ల దేహవ్యాధులు గానీ మనోవ్యాధులుగానీ వారికి ఉండవు. దేహం పాలిపోదు. ముడతలు పడదు. జుట్టు నరసిపోదు. ముసలితనం రాదు. రోగాలు లేవు. చెమట, దుర్వాసనలు ఉండవు. ఆకర్షణీయ మయిన ఆకారాలు కలిగి ఉంటారు. వారికి సుదర్శనచక్రభయం తప్ప మరే మృత్యుభయమూ లేదు.

తే. అట్టి పాతాళలోకంబునందు విష్ణు, చక్ర మెప్పుడేని బ్రవేశంబు నొందు
నప్పుడెల్లను దైత్యకులాంగనలకు, గర్భసంపద లందంద కరఁగుచుండు. 108

* అటువంటి పాతాళలోకంలో విష్ణుభగవానుని సుదర్శన చక్రం ఎపుడు ప్రవేశిస్తుందో అపుడే రాక్షస స్త్రీలకు గర్భస్రావం కలుగుతుంటుంది.

చ. అతలమునందు నమ్మయుని యాత్మజుఁడైన బలాసురుండు స
మ్మతిఁ జరియించు షణ్ణవతి మాయలఁ గూడి వినోద మందుచుం
గుతలములందు నేఁడు నొక కొందఱు నచ్చటి మాయఁ జెంది సం
తతముఁ జరించుచుండుదురు దప్పక మోహనిబద్ధ చిత్తులై. 109

* 'అతల' మనే లోకంలో మయుని కుమారుడయిన బలాసురుడు స్వేచ్ఛగా విహరిస్తుంటాడు. అతడు తొంభై యారు విధాలైన మాయలతో వినోదిస్తుంటాడు. ఈ మాయలకు భూలోకంలోని వారు కొందరు లొంగిపోయి సమ్మోహితాత్ములై చరిస్తుంటారు.

వ. అట్టి బలుని యావలింతలను స్వైరిణులు కామినులు పుంశ్చలు లను స్త్రీ గణంబులు జనియించి; రా కామినీ జనంబులు పాతాళంబుఁ బ్రవేశించిన పురుషునికి హాటక రసం బనియెడు సిద్ధరసఘుటిక నిచ్చి రససిద్ధునిం గావించి యతని యందు స్వవిలాసావలోక నానురాగస్మిత సల్లాపోపగూహనాదుల నిచ్చా విహారంబులు సలుపుచుండ నా పురుషుండు మదాంధుండై తానే సిద్ధుండ ననియును నాగాయుత బలుండ ననియును దలంచి నానావిధ రతిక్రీడలఁ బరమానందంబు నొందుచుండు. 110

* బలాసురుని ఆవులింతల నుండి స్వైరిణులూ, కామినులూ, పుంశ్చలులూ అనే స్త్రీ సమూహాలు పుట్టారు. ఆ స్త్రీలు పాతాళంలో ప్రవేశించిన పురుషునికి "హాటకరస" మనే సిద్ధరసఘుటికను ఇచ్చి అతనిని శృంగారరస సిద్ధుణ్ణి చేస్తారు. తమ తళుకు బెళుకు చూపులతో, అనురాగ ప్రదర్శనలతో, చిరునవ్వులతో, సరససల్లాపాలతో, కౌగిలింతలతో అతనిని లోబరచుకొంటారు. తమకు నచ్చిన రీతిలో ఆ పురుషునితో విహారం సాగిస్తారు. అపుడు పాతాళం ప్రవేశించిన ఆ పురుషుడు తానే సిద్ధపురుషుడని భావిస్తాడు. దర్పంతో

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

అతని కళ్ళు నెత్తి కెక్కుతాయి. తాను పదివేల ఏనుగుల బలం కలవాడనని భావించుకొని రకరకాల రతిక్రీడలతో పరమానందం అనుభవిస్తుంటాడు.

సీ. హాటకేశ్వరుఁడైన యంబికాధీశుండు వితలంబునందున వేడ్క నిలిచి
తనదు పార్షదభూతతతులతో బ్రహ్మ సర్గోపబృంహణమున నొక్క చోటఁ
బార్వతీ సంభోగపరుఁ డగుచుండఁగా వారల వీర్యంబు వలనఁ బుట్టి
నట్టిది హాటకి యనియెడు నది యనిలాగ్నులు భక్షించి యంద నుమియ

తే. నదియు హాటక మనుపేర నతిశయిల్లి, వన్నె మీఱుచు శుద్ధసువర్ణమయ్యె
నా సువర్ణంబు నాలోకమందు నున్న, జనులకెల్లను వినుతభూషణము లయ్యె. 111

* 'వితల' మనే లోకానికి హాటకేశ్వరుడనే పేరుగల వాడూ, పార్వతీ పతీ అయిన శివుడు అధి దేవత. భూతగణ సమేతుడైన శివుడు బ్రహ్మసృష్టిని వృద్ధిపొందించటం కోసం పార్వతీ సంభోగ పరవశు డవుతాడు. అపుడు వారి వీర్యం నుండి 'హాటకి' అనే నది పుట్టింది. ఆ నదిలోని జలరూపమైన వీర్యాన్ని వాయువుతో కూడ అగ్ని ఆహారంగా తీసుకొని ఉమియగా 'హాటకం' అనే పరిశుద్ధ మయిన బంగారం పుట్టింది. అ వితలలోకంలోని వారి కందరికినీ ఆ బంగారం భూషణ రూపంలో ఉపయోగ పడుతున్నది.

సీ. ఆ క్రింద సుతలంబు నందు మహాపుణ్యుఁ డగు విరోచనపుత్రుఁడైన యట్టి
బలిచక్రవర్తి యా పాకశాసనునకు ముద మొసంగఁగఁ గోరి, యదితిగర్భ
మున వామనాకృతిఁ బుట్టి యంతటఁ ద్రివిక్రమ రూపమునను లోకత్రయంబు
నాక్రమించిన దానవారాతిచేత ముందటన యీఁబడిన యింద్రత్వ మిట్లు

ఆ. గలుగువాఁడు పుణ్యకర్మసంధానుండు, హరిపదాంబుజార్చ నాభిలాషుఁ
డగుచుఁ శ్రీరమేశు నారాధనము సేయు, చుండు నెపుడు నతిమహోత్సవమున. 112

* 'వితలం' క్రింద సుతలం ఉంది. సుతలంలో బలిచక్రవర్తి ఉన్నాడు. అతడు పుణ్యవంతుడయిన విరోచనుని కుమారుడు. శ్రీమన్నారాయణుడు ఇంద్రుణ్ణి సంతోషపెట్టాలనుకొని అదితిగర్భంలో వామనుడై పుట్టాడు. త్రివిక్రమరూపం ప్రదర్శించి ముల్లోకాలను ఆక్రమించాడు. చివరకు విష్ణువు బలిచక్రవర్తికి సుతలంలో ఇంద్రత్వం అనుగ్రహించాడు. ఆ బలిచక్రవర్తి ఎన్నో పుణ్యకర్మలు చేశాడు. శ్రీహరి పాదపద్మాలను సేవించవలెననే అభిలాష కలవాడు. అతడు ఎంతో ఉత్సాహంతో లక్ష్మీశుడయిన శ్రీమన్నారాయణుని ఆరాధిస్తుంటాడు.

వ. నరేంద్రా! సకల భూతాంతర్యామియుఁ దీర్థభూతుండును నయిన వాసుదేవుని యందుఁ జిత్తంబు గలిగి యిచ్చిన భూదానంబునకు సాక్షాత్కరించిన మోక్షంబు ఫలం బగుం; గాని పాతాళ స్వర్గరాజ్యంబులు ఫలంబులు గానేర వయిన నెవ్వరికిని మోక్షంబు సాక్షాత్కృతంబు గాకుండుటంజేసి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

లోక ప్రదర్శనార్థంబు పాతాళ స్వర్గరాజ్యంబుల నిచ్చె; క్షుత పతన ప్రస్ఖల నాదులందును వివశుండైన యెడల నామస్మరణంబు సేయు పురుషుండు గర్మబంధంబు వలన విముక్తుం డగుచు సుజ్ఞానంబునం బొందు; నట్టి వాసుదేవుం డాత్మజ్ఞాన ప్రపోషణంబు సేయు మాయామయంబు లయిన భోగైశ్వర్యంబుల నెల్ల నెట్లొసంగు ననవలదు; భగవంతుండు యాచనచేసి సకల సంపదలఁ జేకొని శరీరమాత్రావశిష్టునిం జేసి వారుణపాశంబులం గట్టి విడిచినప్పుడు బలీంద్రు డిట్లనియె.113

* ఓ రాజా! వాసుదేవుడు అన్ని ప్రాణులలోను అంతర్యామిగా ఉండేవాడు. పైగా పుణ్యతీర్థం లాగున పవిత్రుడు. అటువంటి వాసు దేవుని మనసులో నిలుపుకొని బలిచక్రవర్తి భూదానం చేశాడు. ఇటువంటి భూదానానికి శ్రీమన్నారాయణుడు మెచ్చుకొని సాక్షాత్కరించాడు. ఆ సాక్షాత్కారానికి మోక్షమే ఫలం. అంతేగాని స్వర్గరాజ్యం గానీ, పాతాళరాజ్యం గానీ ఫలాలు కావు. అయితే ముక్తి అన్నది ఎవరికీ కనిపించేది కాదు. అందువల్ల శ్రీహరి బలిచక్రవర్తికి లోక ప్రదర్శనార్థం పాతాళ స్వర్గరాజ్యాలు ఇచ్చాడు.

తుమ్మినపుడూ, పడినప్పుడూ, కాలుజారినపుడూ, తెలివి తప్పి నపుడూ శ్రీమన్నారాయణుని నామస్మరణం చేసే పురుషునికి కర్మబంధాలు ఉండవు. ఆ బంధాల నుండి విముక్తి పొంది సుజ్ఞానవంతు డవుతాడు. ఆత్మజ్ఞానం అనుగ్రహించే వాసుదేవుడు మాయామయమయిన ఇహలోక భోగాలనూ, అశాశ్వతమయిన ఐశ్వర్యాలనూ ఏ విధంగా ప్రసాదిస్తాడనే సందేహం వద్దు. శ్రీహరి యాచన నెపంతో బలిచక్రవర్తి సర్వసంపదలను హరించాడు. బలిని కేవలం శరీరమాత్రావశిష్టుణ్ణి చేశాడు. వారుణ పాశాలతో బంధించి చివరకు వదలిపెట్టినపుడు బలిచక్రవర్తి ఈ విధంగా అన్నాడు-

సీ. పరమేశ్వరునకు నెప్పటి పదార్థములందు దృష్ణ లేకుండుట దెలిసినాఁడ
నింద్రాదులెల్ల నుపేంద్రునిఁ బ్రార్థించి యడిగిరి గాని శ్రీహరికిఁ గోరి
కలు లేవు; మిక్కిలి గంభీరమగు మహాకాలస్వభావంబు గలుగుచుండు
నరయఁగ మన్వంత రాధిపత్యమును లోకత్రయంబును నెంత గానఁ దలఁప

ఆ. మత్పితామహుండు మానవంతుండు ప్ర, హ్లాదవిభునిఁ జూచి హర్షమంది
యెద్దియైనఁ గోరు మిచ్చెద ననుటకు, నంతలోన నీశ్వరాజ్ఞఁ దెలిసి. 114

* భగవంతునికి ఎటువంటి పదార్థాలపైనా కాంక్ష లేదని నాకు తెలుసు. ఇంద్రుడు మొదలయిన దేవతలు ఉపేంద్రుని ప్రార్థించడం వల్ల ఆ స్వామివచ్చి నన్ను యాచించాడు. అంతేకాని అసలు శ్రీహరికి కోరికలనేవి లేవు. అదే గంభీరమైన ఆయన స్వభావం. దృష్టి ఉన్న వారికి మన్వంతరాధిపత్య మెంత? త్రిలోకాధిపత్య మెంత! మా పితామహుడు ప్రహ్లాదుడు అభిమానవంతుడు నరసింహావతారంలో ఆ స్వామి ఎంతో సంతోషంతో మా తాతను చూచి ఏది అడిగితే అది ఇస్తానని అన్నాడు. అప్పుడు మహానుభావుడైన ప్రహ్లాదుడు ఈశ్వరాజ్ఞలోని అంతరార్థాన్ని తెలుసుకొన్నాడు.

వ. ఇట్లకుతోభయంబు, పిత్ర్యంబయిన రాజ్యంబు నొల్లక పరమేశ్వరు దాస్యంబ కోరె, నా ప్రహ్లాద చరిత్ర కథనావసరమ్మున నీ తండ్రికిని నీకును విశేషంబుగానే పురుషుండు భగవదనుగ్రహంబుఁ బొంద నోపు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నని పుండరీకాక్షుం డానతిచ్చిన వాక్యంబులు వక్ష్యమాణగ్రంథంబున విస్తరించెద! నా బలిచక్రవర్తి గృహద్వారంబున నఖిల లోకగురుండైన శ్రీమన్నారాయణుండు గదా పాణియును నిజజనాను కంపితుండును శంఖచక్రాద్యాయుధ ధరుండును నగుచు నిప్పుడును దేజరిల్లుచుండు; నట్టి బలిద్వారంబున లోకంబుల గెలువ నిచ్చగొన్న దశగ్రీవుం డుల్లంఘిత శాసనుండై ప్రవేశంబు గావింప నయ్యాదిపురుషుండు దన పాదాంగుష్ఠంబున యోజనాయుతాయుతంబులం బాఱఁజిమ్మె, వినుము.115

* అందువలన ఆయన ఎవరివల్లా భయములేని తన తండ్రి రాజ్యం కావాలని కోరలేదు. పరమేశ్వరుని దాస్యాన్నే కోరాడు. అప్పుడు "నీ తండ్రికంటే నీకంటే విశేషంగా ఏ పురుషుడు భగవదనుగ్రహం పొందగలుగుతాడు?" అంటూ ఆ పుండరీకాక్షుడు పలికిన పలుకుల సారాన్ని తరువాతి భాగంలో (సప్తమస్కంధంలో) విస్తరించి చెబుతాను. సకల జగద్గురుడైన శ్రీమన్నారాయణుడు తనవారిపట్ల దయ కలిగినవాడై శంఖం, చక్రం మొదలయిన ఆయుధాలతో గదను ధరించి ఆ బలిచక్రవర్తి గృహద్వారంలో ఇప్పటికి కూడా కాపలా కాస్తున్నాడు. అటువంటి బలిచక్రవర్తి ఉండే సుతలలోకాన్ని జయించాలనే వాంఛ గొన్న రావణుడు అనుజ్ఞలేకుండా సుతలంలోనికి ప్రవేశించినపుడు ఆ శ్రీమన్నారాయణుడు తన కాలిబొటన వ్రేలితో లంకేశ్వరుణ్ణి పదికోట్ల యోజనాల దూరంలో పడేటట్లు చిమ్మివేశాడు.

క. ఆ సుతలమునకుఁ గ్రిందై, భాసిల్లుఁ దలాతలంబు; ప్రభువందు మయుం
డాసురపుర నిర్మాతగ, వాసిగఁ బొగడంది యేలు వసుధాధీశా! 116

* ఆ సుతలానికి క్రింది భాగంలో తలాతలం ఉంది. ఆ తలాతలానికి మయుడు ప్రభువు. రాక్షసుల పట్టణాల నిర్మించిన మహాశిల్పిగా ప్రసిద్ధుడయిన మయుడు తలాతలాన్ని పాలిస్తుంటాడు.

చ. పురహరుచే రమేశ్వరుఁడు భూతహితార్థముగాఁ బురత్రయం
బరుదుగ నీఱుసేసె; శరణాగతు నా మయుఁ గాఁచి యెంతయుం
గరుణఁ దలాతలంబునకుఁ గర్తఁగ నిల్పిన నున్నవాఁడు శ్రీ
ధరుని సుదర్శనంబునకుఁ దప్పి విముక్తభయుండుఁగాఁ దగన్. 117

* శ్రీమహావిష్ణువు ముల్లోకాలకు హితం కలిగించడం కోసం శివుని చేత త్రిపురాలను బూడిద చేయించాడు. అప్పుడు మయుడు విష్ణువును శరణుపొందాడు. శ్రీహరి మయుణ్ణి కనికరించి తలాతలానికి రాజుగా చేశాడు. అతనికి విష్ణుదేవుని సుదర్శన చక్రం వల్ల తప్ప మరిదేని వల్లనూ మరణభయం లేదు.

క. తలఁపఁగ నా క్రింద మహా, తలమునఁ గద్రువవధూటి తనయులు సర్పం
బులు గలవు పెక్కు శిరములు, నలరంగాఁ గ్రోధవశగణావళి యనఁగన్. 118

* తలాతలానికి క్రింద మహాతలం ఉంది. ఆ మహాతలంలో కద్రువ కొడుకులయిన సర్పరాజులు ఉన్నారు. వారికి ఒక్కొక్కరికి పెక్కు పడగ లున్నాయి. ఆ సర్పగణం కోపోద్రేకంతో ప్రవర్తిస్తుంటారు.

వ. మఱియును గుహక తక్షక కాళియ సుషేణాది ప్రధాను లయినవార లతులశరీరంబులు గలిగి యాదిపురుషుని వాహనంబైన పతగరాజభయంబున ననవరతంబు నుద్వేజితు లగుచు స్వకళ

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

త్రాపత్య సుహృద్బాంధవ సమేతు లయి యుండుదు; రా క్రింద రసాతలంబున దైత్యులు దానవులు నగు నివాతకవచ కాలకేయులను హిరణ్యపుర నివాసులగు దేవతాశత్రువులు మహాసాహసులును దేజోఽధికులును నగుచు సకల లోకాధీశ్వరుండైన శ్రీహరితేజంబునం బ్రతిహతులై వల్మీకంబులందు నడంగియున్న సర్పంబుల చందంబున నింద్రదూతి యగు సరమచేఁ జెప్పఁబడెడు మంత్రాత్మక వాక్యంబులకు భయంబు నొందు చుండుదురు. 119

* ఆ మహాతలంలో కుహకుడు, తక్షకుడు, కాళియుడు, సుషేణుడు మొదలయిన సర్ప ముఖ్యులున్నారు. సాటిలేని మేటిరూపం కలవారు. ఆదిపురుషుడయిన నారాయణుని వాహనమయిన గరుత్మంతుని భయంవల్ల కలవరపడుతూ ఎల్లప్పుడూ భార్యలతో, బిడ్డలతో, మిత్రులతో బాంధవులతో కలసి ఉంటారు.

మహా తలం కింద రసాతలం ఉన్నది. ఆ రసాతలంలో దైత్యులు, దానవులూ అయిన హిరణ్యపురవాసులు, నివాతకవచులు, కాలకేయులు అనేవారు నివాసం చేస్తుంటారు. వారు దేవతలపట్ల శత్రుత్వం వహించి ఉంటారు. మహాసాహసవంతులు. తేజస్సు కలవారు. అయినా అన్ని లోకాలకూ ప్రభువైన శ్రీహరి తేజస్సుకు లొంగిపోయినవారై పుట్టలలో దాగిన సర్పాలమాదిరిగా భయంతో బతుకుతుంటారు. ఇంద్రుని దూతి అయిన సరమ ఉచ్చరించే మంత్రాలకు బద్ధులై దిగులుగా జీవిస్తారు.

క. ఇందుకులోద్భవ! వినుమా, క్రిందటి పాతాళమునను గ్రీడించుచు నా
నందము నొందుచు నుండును, సందడిఁబడి నాగకులము చతురతతోడన్. 120

* చంద్రవంశంలో పుట్టిన మహారాజా! విను, అన్నిటికన్నా దిగువ పాతాళలోకముంది. ఆ పాతాళలోకంలోని నాగజాతివారు ఎంతో తెలివిగలవారై ఎంతో ఉత్సాహంగా తిరుగుతుంటారు.

వ. ఇట్లు వాసుకి ప్రముఖులైన శంఖ కుళిక మహాశంఖ శ్వేత ధనంజయ ధృతరాష్ట్ర శంఖచూడ కంబళాశ్వతర దేవదత్తాదు లయిన మహానాగంబు లై దాఱేడు పదియు నూఱు వేయు శిరంబులు గలిగి ఫణామణికాంతులం జేసి పాతాళ తిమిరంబును బాపుచుండుదురు. 121

* వాసుకి, శంఖుడు, కుళికుడు, మహాశంఖుడు, శ్వేతుడు, ధనంజయుడు, ధృతరాష్ట్రుడు. శంఖచూడుడు, కంబళుడు, అశ్వతరుడు, దేవదత్తుడు మొదలయినవారు పాతాళలోక వాసులైన మహానాగులు. వారిలో కొందరు ఐదు తలలవారు, కొందరు నూరుతలలవారు, వేయి తలలవారు కూడా ఉన్నారు. వారి పడగలమీద మణులు మెరుస్తుంటాయి. ఆ మణుల కాంతులు పాతాళంలోని చీకట్లను పారదోలుతుంటాయి.

సీ. పాతాళలోకంబు పాఁతున శేషుండు వెలయంగ ముప్పది వేల యోజ
నంబుల వెడలుపునను దోఁకఁ జుట్టఁగాఁ జుట్టుకయుండు; విష్ణుని మహోగ్ర
మైన శరీరంబు; దానై యనంతాఖ్య సంకర్షణుం డుండు సంతతంబు,
నట్టి యనంత నామాభిధానుని మస్తకమున సిద్ధార్థంబు కరణి ధరణి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఆ. యంత నా విభుండు నఖిలలోకంబుల, సంహరింపఁగోరి చండకోప
వశత సృజనఁ జేయు వరుస నేకాదశ రుద్రమూర్తు లనెడు రౌద్రమతుల. 122

పాతాళలోకం అడుగున ఆదిశేషుడు ఉన్నాడు. అతడు ముప్పది వేల యోజనాల వెడల్పున చుట్టచుట్టుకొని ఉంటాడు. విష్ణుదేవుని మహత్తర శరీరమైన ఆ ఆదిశేషునికే అనంతుడు, సంకర్షణుడు అని పేర్లు. అనంతుడని పేరు కలిగిన ఆదిశేషుని తలమీద ఆవగింజలాగున ఈ భూమండలం ఉన్నది. ప్రళయకాలంలో లోకాలను సంహరించే నిమిత్తం ఈ ఆదిశేషుడు ప్రచండమయిన కోపంతో పదునొకండు మంది రుద్రులను సృష్టిస్తాడు.

ఆ. అట్టి రుద్రమూర్తు లతులత్రినేత్రులు, నఖిలశూల హస్తు లగుచు నుందు;
రందు నున్న ఫణికులాధిపుల్ శేషుని, పాదపంకజముల భక్తిఁ జేరి. 123

* ఆరుద్రమూర్తులందరూ మూడు కన్నులు కలవారు, అందరూ త్రిశూలధారులు. ఆలోకంలోని సర్పరాజులు ఆదిశేషుని పాదపద్మాలపై భక్తి కలిగి ఉంటారు.

ఆ. నమ్రు లగుచు ననుదినంబును మౌళి ర, త్నములచేతఁ గడు ముదంబు నొంది
కోరికలు దలిర్ప నీరాజనంబుల, నిచ్చుచుందు రెపుడు మచ్చికలను. 124

* ఆ సర్ప రాజులు ఆదిశేషునిపట్ల వినమ్రత కలవారై ప్రతిదినమూ తమ పడగలమీది రత్నాల కాంతులతో ఆయనకు నీరాజనాలు అర్పిస్తుంటారు.

వ. మఱియు నా సంకర్షణమూర్తిం జేరి నాగకన్యకలు కోరికలు గలవార లగుచు నొప్పెడి శరీర విలాసంబులంజేసి యగురు చందన కుంకుమ పంకంబు లను లేపనంబులు సేయుచు, సంకర్షణ మూర్తి దర్శన స్పర్శనాదుల నుద్బోధిత మకరధ్వజావేశిత చిత్తంబులు గలిగి చిఱునవ్వు లొలయ నధికాభిలాషం జేసి స్మితావలోకనంబుల సవ్రీడితలై యవలోకించుచుండ ననంత గుణంబులు గల యనంత దేవుం డుపసంహరింపఁ బడిన క్రోధంబు గలిగి లోకంబులకు క్షేమంబు గోరుచు సురాసుర సిద్ధ గంధర్వ విద్యాధర మునిగణంబు లనవరతంబు ధ్యానంబు సేయ సంతత సంతోషాతిశయంబున మ్రోఁగన్ను వెట్టుచు, సలలిత గీతావాద్యంబుల నానందంబు నొందుచుఁ, దన పరిజనంబుల నతి స్నేహంబున నవలోకించుచు, నవతులసీగంధ పుష్పరసామోదిత మధుకర వ్రాత మధుర గీతంబులు గల వైజయంతీ వనమాలికల ధరియించుచు నీలాంబరధరుండును, హలధరుండును నగుచు నితండు మహేంద్రుడొ హరుండొ యనుచు జనంబులు వలుకుచుండఁ గాంచనాంబరధరుండై ముముక్షువులు ధ్యానంబులు సేయ నధ్యాత్మ విద్యాయుక్తంబయిన యానంద హృదయ గ్రంథిని భేదించు నట్టి శేషుని స్వాయంభువుండగు నారదుండు తుంబురు ప్రభృతులగు ఋషి శ్రేష్ఠులతోఁ జేరుకొని కమలాసనుని సభాస్థానంబునందు నిట్లు స్తుతియించుచుండు. 125

* సంకర్షణమూర్తి అయిన ఆ ఆదిశేషుని దగ్గరికి తమ కోరికలు తీర్చుకోడానికి నాగకన్యకలు వస్తుంటారు. ఆయన సమక్షంలో తమ శరీరవిలాసాలు ప్రదర్శిస్తుంటారు. అగరు, చందనం, కుంకుమ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

పువ్వు కలిపిన సుగంధలేపనాలతో ఆయనను అర్చిస్తారు. ఆ తరువాత ఆ అనంతుని ఆపురూపమయిన రూపాన్ని తనివితీరా చూడడం వల్లనూ, ఆ మూర్తిని తాకడం వల్లనూ, కామోద్రేకం కలిగినవారవుతారు. ఆ కారణంగా చిరునవ్వును చిందిస్తూ, సిగ్గు లొలకబోస్తు, క్రీగంటి చూపులు ప్రసరింపజేస్తూ ఆయనవంక చూస్తుంటారు. అప్పుడు అనంత గుణ సంపన్నుడైన అనంతుడు తన సహజ కోపాన్ని వదలిపెట్టి శాంతుడవుతాడు. లోకాలన్నింటికి క్షేమాన్ని కాంక్షిస్తాడు. దేవతలు, అసురులు, సిద్ధులు, గంధర్వులు, విద్యాధరులు, మునులు అనంతుని సదా ధ్యానం చేస్తుంటారు. అపుడు అనంతుడు సంతోషంతో అరగన్ను మోడ్పులతో, లలితగీతాలతో కూడిన మనోహరమైన వాద్యధ్వనులకు ఆనందిస్తుంటాడు. తన పరిజనాన్ని ప్రీతితో కటాక్షిస్తుంటాడు. వైజయంతీ వనమాలికలను ధరిస్తుంటాడు. ఆ మాలికలు అపుడే కూర్చిన తులసీ మంజరులతో కూడినవై ఉంటాయి. ఆ మంజరుల మకరంద సుగంధాలకు క్రమ్ముకొన్న తుమ్మెదలు జుంజుమ్మని పాటలు పాడుతుంటాయి. అతడెప్పుడూ నల్లని వస్త్రాలు ధరించి నాగేటిని ఆయుధంగా పట్టుకుని ఉంటాడు. అతణ్ణి మహేంద్రుడో, శివుడో అని జనులు భావిస్తుంటారు. ఆ శేషుడు మోక్షార్థులై తనను ధ్యానించే వారి హృదయ గ్రంథిని తొలగించి అధ్యాత్మవిద్యతో కూడిన ఆనందాన్ని కలిగిస్తాడు. అందువల్లనే ముక్తిని కోరేవారు అనంతుని భక్తితో ఆరాధిస్తుంటారు.ఇన్ని మహిమలు కలిగినవాడు కావడం వల్లనే బ్రహ్మమానసపుత్రుడైన నారదుడు, తుంబురుడు మొదలైన ఋషి పుంగవులతో కూడి బ్రహ్మదేవుని పేరోలగంలో అనంతుణ్ణి ఈ విధంగా స్తుతిస్తుంటాడు.

సీ. ఓలిమై నెవ్వని లీలా వినోదముల్ జన్మ సంరక్షణ క్షయములకును
హేతువు లగుచుండు, నెవ్వని చూపుల జనియించె సత్త్వరజస్తమంబు,
లెవ్వని రూపంబు లేకమై బహువిధంబులను జగత్తులఁ బ్రోచుచుండు,
నెవ్వని నామంబు లెఱుగఁక తలఁచిన యంతన దురితంబు లడఁగుచుండు

తే. నట్టి సంకర్షణాఖ్యుండు నవ్యయుండు, నైన శేషుని వినుతి సేయంగఁ దరమె?
తలఁప నెప్పుడు వాఙ్మనంబులకు నింక, మూఁడు లోకంబులందును భూతతతికి. 126

* "ఎవని లీలావినోదాలు సృష్టిస్థితి సంహారాలకు హేతువు లవుతాయో, ఎవని చూపులవల్ల సత్త్వరజస్తమో గుణాలు పుట్టాయో, ఎవని రూపం లోకాలను అనేక విధాలుగా కాపాడుతుంటుందో, ఎవరి పేరును తెలియక పలికినా పాపాలు పటాపంచలవుతాయో, అటువంటి సంకర్షణుడూ, అవ్యయుడూ అయిన ఆదిశేషుని పొగడడం ఎవరికీ సాధ్యంకాని పని. ఆ అనంతుడు వాక్కుకూ, మనస్సుకూ అందనివాడు. ముల్లోకాల వారికి అంతు చిక్కని వాడు."

ఆ. మఱియుఁ బెక్కు గతుల మాబోఁటి వారలఁ, బ్రోవఁ దలఁచి శేషమూర్తి సాత్త్వి
క స్వభావ మొందెఁ గడఁకతో నట్టి శే, షునకు మ్రొక్కుచుందు ననుదినంబు. 127

* "మావంటి వారిని కాపాడడంకోసం ఆ ఆదిశేషుడు సాత్త్విక స్వరూపుడయి ఉన్నాడు. అటువంటి అనంతునికి ప్రతి దినమూ నమస్కరిస్తాము.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. మఱియు నా శేషుని నెవ్వండేని నాకస్మికంబుగ నయినను నార్తుండగుచు నయినను స్మరించిన మాత్రాన యఖిలపాపంబులం బాసి సకల శ్రేయస్సులం బొందు, నట్టి శేషుని నే ముముక్షువు లాశ్రయించి ధ్యానం బొనర్చి భవబంధ నిర్ముక్తు లగుదు, రతని ఫణంబుల యందు భూగోళం బణుమాత్రం బగుచు నుండు; నతని మహామహిమలు గణుతింప సహస్ర జిహ్వలు గల పురుషుండైన నోపండని పలుకుచుందు; రా యనంతుండు పాతాళంబున నుండి సకలలోకహితార్థంబు భూమిని ధరియించునని లోకతిర్యఙ్మనుష్య గతులను లోకస్థితియును శుకయోగీంద్రుండు వినిపించి యింకనేమి వినిపింతు నెఱింగింపు మనినం బరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రున కిట్లనియె. 128

* ఆ ఆదిశేషుణ్ణి ఎవరయినా సరే అకస్మాత్తుగా తలచుకొన్నా, బాధలలో చిక్కుకొని మొరపెట్టినా, అటువంటి వ్యక్తుల పాపాలను పోగొడతాడు. సకల శ్రేయస్సులూ ప్రసాదిస్తాడు. అందువలన ముక్తి కోరేవారు అనంతుని ఆశ్రయించి ధ్యానించి భవబంధాలకు దూరమవుతారు. అతని పడగలమీద భూగోళం అణుమాత్రంగా నిలిచి ఉంటుంది. ఆ అనంతుని మహిమలు లెక్కించడం వేయి నాలుకలున్న వానికి కూడ అలవిగాని పని.

ఆ అనంతుడు పాతాళంలో నివసిస్తూ అన్ని లోకాలకూ మేలు కోరువాడై భూమిని ధరిస్తాడు- అంటూ లోకాల స్వరూపాలు, జంతువుల స్వభావాలూ, మానవుల నైజాలనూ శుకుడు పరీక్షిత్తుకు విశదంగా బోధించి 'ఇంకా ఏమేమి వినదలచుకొన్నావో అడుగవలసిందని పలికాడు. అప్పుడు పరీక్షిన్నరేంద్రుడు శుకయోగీంద్రునితో ఈ విధంగా అన్నాడు.

క. మునివర! లోక చరిత్రం, బనుపమము మహావిచిత్ర మగునట్లుగ నా
కును వినిపించితి వంతయుఁ, బనుపడి నా చిత్తమందుఁ బాయక నిలిచెన్. 129

* మునీంద్రా! అతల వితలాది లోకాల స్వరూపాలను నా మనసులో నాటే విధంగా నీవు విశదీకరించావు. ఆ లోకాలన్నీ ఒక దానికొకటి సాటిలేనివి. పైగా చాల చిత్ర విచిత్రమైనవి.

వ. అనిన శుకయోగీంద్రుం డిట్లనియె. 130

* పరీక్షిత్తు ఈ విధంగా పలుకగా శుకమహర్షి మరల ఈలా అన్నాడు.

ఆ. జంతుజాలములకు శ్రద్ధలు త్రిగుణాత్మ, కములు గాన వారి కర్మ గతుల
తారతమ్యములును దగిలి యిన్నియు వివి, ధంబు లగుచు సంతతంబు నుండు. 131

* రాజా! ఈ లోకంలోని జీవులకు సత్త్వ రజస్తమో గుణాలను అనుసరించి శ్రద్ధలు వేరువేరుగా ఉంటాయి. సాత్త్విక శ్రద్ధ, రాజస శ్రద్ధ, తామస శ్రద్ధ అనే వానికి అనుగుణంగా వారి కార్యకలాపాలు కూడా వివిధంగా ఉంటాయి. ఈ తారతమ్యాలు ఎల్లప్పుడూ ఉంటూనే ఉంటాయి.

వ. నరేంద్రా! ప్రతిషిద్ధలక్షణంబగు నధర్మం బాచరించు నరుని శ్రద్ధ విపరీతంబుగాఁ బ్రవర్తిల్లు నట్టి వానికిఁ గలిగెడి కర్మఫలంబును విపరీతంబుగానె యుండుం గావున ననాద్యవిద్యాకామ ప్రవర్తనల

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వలనఁ బెక్కు తెఱంగులఁ గలిగెడి కర్మగతుల సంగ్రహంబుగ నెఱింగించెద ననిన శుకునితోఁ బరీక్షిన్నరేంద్రుం డిట్లనియె. 132

* నరేంద్రా! 'ఇది తగదు అని చెప్పడం' ప్రతిషిద్ధం. తగదని చెప్పిన పనులను చేయడం అధర్మం. అటువంటి ప్రతిషిద్ధ లక్షణమైన అధర్మాన్ని ఆచరించే మానవుని శ్రద్ధ విపరీతంగా ఉంటుంది. శ్రద్ధయే భిన్నంగా ఉండడంవల్ల కర్మఫలాలు కూడా భిన్నంగానే ఉంటాయి. అందు వల్ల అనాదికాలం నుంచీ ఉన్నవీ, అజ్ఞానంవల్ల ఏర్పడేవీ, స్వేచ్ఛా ప్రవర్తనవల్ల కలిగేవీ అయిన నానావిధ కర్మగతులనూ సంగ్రహంగా చెబుతాను విను, అనగానే పరీక్షిత్తు శుకునితో ఈ విధంగా అన్నాడు.

ఆ. మునివరేణ్య! నరకములు ముజ్జగంబుల, యందొ యంతరాళమందొ వెలినొ
యదియుఁ గాక దేశమందుండు భూవిశే, షముల యందొ తెలుపు సంతసమున. 133

* "మునులలో శ్రేష్ఠుడవయిన శుకయోగీంద్రా! నరకాలు ఉన్నాయని అంటారు. అవి ఎక్కడ ఉన్నాయి? ముల్లోకాలలోనా? లేక రెండు లోకాల నడుమనా? ఈ రెండు గాక వెలుపల వేరే ప్రదేశంలోనా? ఎక్కడ ఉన్నాయి? నరకాలకంటూ ప్రత్యేకంగా ఏవైనా లోకాలు ఉన్నాయా? నాకు వివరించి చెప్పు. వినాలని చాలా కుతూహల పడుతున్నాను."

వ. అనిన శుకయోగీంద్రుం డిట్లనియె. 134

* పరీక్షిత్తు కోరికను విన్న శుకుడు నరకాల స్వరూపాల్ని విశదం చేయడానికి ప్రారంభించాడు.

-: శుకయోగి పరీక్షిత్తునకుఁ దెలిపెడి నరకలోక వర్ణనము :-

క. ఎడతెగక ముజ్జగంబుల, కడపల నయ్యామ్యదిశను గదలక నిలుచుం
గడు ఘోరములుగ నరకము, లడరంగా నంతరాళమందుల నధిపా! 135

* ఓ రాజా! విను ముల్లోకాలకు ఆవల, దక్షిణ దిక్కులో, భూమ్యాకాశాల నడుమ మహాభయంకర మయిన నరకాలు ఏర్పడి ఉన్నాయి.

వ. మఱియును దక్షిణంబున నగ్నిష్వాత్తాది పితృగణంబులు దమ గోత్రజులకు మేలు గలుగుట కొఱకు సత్యంబులగు నాశీర్వాదంబులు నొసంగుచుండుదు; రచ్చటి పితృపతియగు శమనుండు దన లోకంబునకుం జనుదెంచు జంతువుల కర్మంబులకుం దగిన ఫలంబుల నిచ్చి శిక్షించుచు నుండు; నందుఁ దామిస్రంబును నంధతామిస్రంబును రౌరవంబును మహారౌరవంబును గుంభీ పాకంబును గాలసూత్రంబును నసిపత్రవనంబును సూకరముఖంబును నంధకూపంబును గ్రిమి భోజనంబును సందంశంబును దప్తోర్మియు వజ్రకంటకశాల్మలియు వైతరణియుఁ బూయో దంబును బ్రాణరోధంబును విశసనంబును లాలాభక్షణంబును సారమేయాదరంబును నవీచిర యంబును రేతః పానంబును నను నేకవింశతి మహా నరకంబులును, మఱియును క్షారకర్దమంబును రక్షోగణ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

భోజనంబును శూలప్రోతంబును దందశూకంబును నవట నిరోధనంబును నపర్యావర్తనంబును సూచీముఖంబు నన సప్త విధ నరకంబుల తోడఁ గూడి యష్టావింశతి నరకంబులు గల వని కొందఱు నొడువుదు, రందు. 136

* అంతేగాకుండా దక్షిణంలోనే ఉన్న అగ్నిష్వాత్తులు మొదలయిన పితృదేవతలుకూడా తమ తమ గోత్రాలలో పుట్టిన వారికి శుభం కలగడం కోసం సత్యమైన దీవెన లిస్తుంటారు. అక్కడ పితృపతి అయిన యముడుకూడా తనలోకం చేరుకొనే జీవులకు జీవితకాలంలో వారు వారు చేసిన కర్మలకు తగినట్టు ఫలం ప్రసాదిస్తూ శిక్షిస్తుంటాడు. ఆ యమలోకంలో తామిస్రం అంధతామిస్రం, రౌరవం, మహారౌరవం, కుంభీపాకం, కాలసూత్రం, అసిపత్రవనం, సూకరముఖం, అంధకూపం, క్రిమిభోజనం, సందంశం, తప్తోర్మి, వజ్రకంటకశాల్మలి, వైతరణి, పూయోదం, ప్రాణరోధం, విశసనం, లాలాభక్షణం, సారమేయోదనం, అవీచిరయం, రేతఃపానం అనే ఇరవై యొక్క నరకాలున్నాయి. అవేగాకుండా క్షారకర్దమం, రక్షోగణభోజనం, శూలప్రోతం, దందశూకం, అవటనిరోధనం, అపర్యావర్తనం, సూచీముఖం అనే మరి ఏడునరకాలున్నాయి. వెరసి దక్షిణంలో ఇరవై ఎనిమిది నరకాలున్నాయని కొందరు చెబుతారు.

క. పరపుత్ర కళత్రంబులఁ బరికింపక యపహసించు పాపాత్ముఁడు దు
ష్కరపాశ బద్ధుఁడై యమ, పురుషులచే నధిక బాధఁ బొందుచు నుండున్. 137

* ఇతరుల బిడ్డలూ, భార్యలూ అనే ఆదరభావం ఏ మాత్రం లేకుండా అకారణంగా వారిని అపహసించే పాపాత్ముణ్ణి యమకింకరులు తాళ్లతో బంధించి పరిపరివిధాలుగా బాధిస్తారు.

వ. మఱియు నవ్విధంబున బాధితుం డగుచుఁ దామిస్ర నరకంబునంబడి యనశనాద్రిపాతన దండతాడన తర్జనాది బాధలం జెంది కడు భయంబున మూర్ఛలం బొందుచుండు. 138

* అంతేగాకుండా వారిని 'తామిస్ర'మనే నరకంలో పడవేస్తారు. అన్నం పెట్టక, కొండపై నుండి దొరలిస్తూ, కర్రతో చావమోదుతూ, బెదరిస్తూ యమకింకరులు నానావిధాలుగా శిక్షిస్తారు. ఆ బాధలకు తాళ లేక జీవులు భయకంపితులై మూర్ఛ పోతుంటారు.

క. పరకాంత నెవ్వఁడేనిం, బురుషుం డుండంగ మొఱఁగి పొందిన యమ కిం
కరు లతనిఁ బట్టి వడిఁ ద, త్తరమునఁ బడవైతు రంధ్రతామిస్రమునన్. 139

* మగడు ఉండగానే అతణ్ణి మోసగించి అతని ఇల్లాలిని కామించి అనుభవించిన వాణ్ణి పట్టుకొని యమకింకరులు సంకోచం లేకుండా అతణ్ణి పట్టరాని కోపంతో "అంధతామిస్రం" అనే నరకంలో తోస్తారు.

వ. నరేంద్రా! యెవ్వఁడేనిం గుటుంబ పోషణార్థంబు పరులకు ద్రోహంబు సేయు, నా నరుండు రౌరవ నరకంబునం బడు; నెవ్వం డిహలోకంబునందు స్వేచ్ఛా విహారంబున సంచరించుచుఁ బరోపద్రవ పరాఙ్ముఖంబు లయియుండు పశుపక్షి మృగాదుల బాధించు, నా యామృగంబులు రురురూపంబులఁ దాల్చి యట్టి పాపజనుల నానా విధ యాతనల బాధించుటం జేసి రౌరవ మహా రౌరవ నరకంబులం

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

బడు; నెవ్వండేని దేహపోషణార్థంబు మూషకాదుల బిలనిరోధంబు సేసి వధించు, నా నిష్కరుణుండైన పురుషుని గుంభీపాక నరకంబుల యందుఁ గల తప్త తైలంబులం బెక్కు బాధలం బొందింతురు140.

* ఓ రాజా! ఎవరయితే తన కుటుంబపోషణకోసం ఇతరులకు ద్రోహం చేస్తారో అటువంటి వారు రౌరవ నరకంలో పడతారు. ఎవరయితే ఈ లోకంలో ఇష్టం వచ్చినట్టు తిరుగుతూ, ఇతరులకు ఏ మాత్రం అపకారం తలపెట్టని పశుపక్షి మృగాదులను బాధిస్తారో అటువంటి పాపాత్ములను ఆయా మృగాలు భయంకర రూపాలతో నానాబాధలు పెడతాయి. అటువంటివారు రౌరవ మహారౌరవ నరకంలో పడతారు. ఎవరయితే తమ కడుపు నింపుకోవడం కోసం ఎలుకల కన్నాలు మూసి వాటిని చంపుతారో అటువంటి నిర్దయులను కుంభీపాక నరకంలో పడవేసి హింసిస్తారు.

సీ. తల్లిదండ్రులకును ధరణీ సురులకును నహితంబు సేసిన యట్టివాఁడు
కాలసూత్రం బను కడుఁదీవ్రనరకంబు నందును నందంద యయుత యోజ
నాయతపాత్రాదులందుల సూర్యుఁ డా మీఁద గ్రిందను వహ్ని మిగుల మండ
నత్యంత క్షుత్పిపాసాదులచేతను బాధితుం డగుచుండుఁ బాయ కెపుడుఁ

ఆ. బరువు వెట్టుచున్నఁ బడియున్న నిలిచినఁ, గదలకున్నఁ జాల నొదిఁగియున్న
బాధఁ బొందుచుండుఁ బశురోమముల లెక్క, వరుస నపరిమేయ వత్సరములు. 141

* తల్లిదండ్రులకూ, బ్రాహ్మణులకూ కీడు తలపెట్టేవాడు 'కాలసూత్ర' మనే భయంకర నరకంలో పడతాడు. అక్కడ పదివేల యోజనాల పొడవుగల లోహపాత్రలమీద అతణ్ణి నడిపిస్తారు. పైన ఎండ మండిపోతుంటుంది. కింద మంటలు భగభగ మండుతుంటాయి. ఆ పాత్రల మీద పరుగెత్తుతూ పడుతూ లేస్తూ నిలబడుతూ పక్కకు తప్పుకుంటూ ఆకలితో దప్పికతో అలమటిస్తుంటాడు. ఆవు ఒంటిమీద ఎన్ని రోమాలున్నయో అన్ని సంవత్సరాలు అక్కడ యమకింకరులు వాణ్ణి బాధిస్తారు.

వ. మఱియు వేదమార్గంబు విడిచి పాషండమార్గంబు లాచరించు పురుషుని నసిపత్రవనంబునందు యమకింకరులు తఱట్ల నడచుచుఁ బరిహసించుచుం దోలు నెడ యసిపత్రంబు లిరుగెలంకుల శరీరంబుం ద్రెంచుచుండ నడుగడుగున బిట్టు మొఱవెట్టుచుండ బాధించుచుండుదురు. 142

* వేదమార్గాన్ని వదలిపెట్టి పాషండమార్గం అవలంబించే పురుషుణ్ణి "అసిపత్రవన' మనే నరకంలో పడవేస్తారు. అక్కడ కత్తుల చెట్ల నడుమ ఇరుపక్కల కత్తుల వంటి చెట్ల ఆకులు తగిలి శరీరభాగాలు తెగిపోతుంటాయి. అపు డా జీవుడు అడుగడుగునా మొరపెడుతున్నా వినకుండా యమకింకరులు వాణ్ణి వేధిస్తుంటారు.

క. దండింపఁ దగని వారల, దండించిన విప్రవరుల తనువులు ముట్టం
దండించిన దుర్మతులం, దండింతురు కాలసూత్ర నరకము లందున్. 143

* దండించ తగని సాధువులను దండించి, బ్రాహ్మణ శ్రేష్ఠులను శారీరకంగా హింసించినా అటువంటి దుర్మార్గుణ్ణి 'కాలసూత్ర నరకం' లో పడవేసి కఠినంగా దండిస్తారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఆ. మఱియు నట్టి దుష్టమానవుఁ గింకరుల్, విఱిచి చెఱకుఁగోల విఱచినట్లు
బాధపెట్టుచుండఁ బడి మూర్ఛఁ జెందుచు, మొఱలు వెట్టుచుండు భూపవర్య! 144

* అక్కడ ఆ దుర్మార్గుణ్ణి పట్టుకొని యమభటులు చెరకుగడ విరిచినట్టుగా నడిమికి విరిచి హింస పెడుతుంటే వాడు అరుస్తూ, ఆక్రోశిస్తూ మూర్ఛపోతూ మొరపెడుతూ ఉంటాడు.

వ. నరేంద్రా! యెవ్వండేని నీశ్వరకల్పితవృత్తి గల జంతువుల హింసించు నట్టివాని నంధకూపంబను నరకంబునఁ బడవైచిన నందు నతండు దొల్లి తాను జేసిన భూత ద్రోహంబున నచ్చట వివిధక్రూర పక్షి మృగ పశు సర్ప మశక మత్కుణ మక్షికాదుల చేత హింసం బొందుచు, మహాంధకారంబునందు నిద్రానుభవసుఖ లేశంబును లేక కుశరీరంబు నందుల జీవుండునుంబోలె మృతప్రాయుండై యుండు; నంత. 145

* నరేంద్రా! విధి నియమించిన విధంగా తమ బతుకు తాము గడుపుతున్న జంతువులను హింసించేవాణ్ణి అంధకూప నరకంలో పడతోస్తారు. అక్కడ తాము చేసిన ద్రోహం కారణంగా ఆ నరక కూపంలో దొర్లుతూ ఏ జీవుల నయితే తాను బాధించాడో క్రూరములయిన ఆ పక్షులు, మృగాలూ, పశువులూ, పాములూ, దోమలూ, నల్లులూ, ఈగలూ వాణ్ణి పీక్కుతింటాయి. కటిక చీకటిలో నిదురకు నోచుకోక తిండికి మొగం వాచి, కుత్సిత శరీరంలోని జీవునిలాగా సగం చచ్చిపడి ఉంటాడు.

క. తన కలిమి నెవ్వఁడేనియుఁ, దన బాంధవవరులఁగూడి తగఁ గుడువక తా
నును వాయసంబు భక్షిం, చిన మాడ్కిం దిన్నవాఁడు శీఘ్రమె యచటన్. 146

క. క్రిమిభోజన మనియెడి నర, కమునం బడి క్రిములె కూడుగాఁ గుడుచుచుఁ దాఁ
గ్రిమి యగుచు లక్షపరిమా, ణము గల క్రిమికుండ మందు నాటుక యుండున్. 147

* రాజా! తాను కూడ బెట్టిన సంపదలో ఏ కొంచెం కూడా తనవారికి పెట్టకుండా, తా నొక్కడే కాకిలాగా భక్షించినవాణ్ణి "క్రిమిభోజన" మనే నరకంలో తోస్తారు. అక్కడ వాడు పురుగై సుమారు లక్షయోజనాల విస్తీర్ణం కలిగిన పురుగుల గుంటలో కూరుకపోయి పురుగులను ఆహారంగా తింటూ ఉంటాడు.

వ. మఱియు నీ భూలోకంబున నెవ్వఁడేనియు నవిపన్నుండై చౌర్యవృత్తిచే బ్రాహ్మణాదుల హిరణ్య రత్నాది ద్రవ్యంబుల నపహరించు, నట్టి పురుషుని నగ్ని వర్ణంబులగు నయః పిండంబుల నగ్ని తప్తంబులగు శూలంబుల నతని శరీరంబునం దివియుచుండుదురు; మఱియును మదనాతురు లగుచు స్త్రీపురుషు లగమ్యాగమనంబులు సేసిరేని నట్టివారిని యమలోకంబున నతితీక్ష్ణ కశాతాడితులంజేసి యగ్నిమయంబు లయిన యుక్కు ప్రతిమల నాలింగనంబు సేయింతురు.148

* ఈ భూలోకంలో ఎవడయితే తనకు ఎటువంటి కష్టమూ లేక పోయినా దొంగతనంగా బ్రాహ్మణాదుల బంగారాన్నీ, రత్నాలనూ, విలువ అయిన వస్తువులనూ అపహరిస్తాడో అటువంటివాణ్ణి "అగ్నితప్త" నరకంలో

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

పడవేస్తారు. ఎర్రగా కాలిన ఇనుపచువ్వలు గుచ్చుతారు. మోహంతో కామంతో కళ్ళు కనబడక వావివరుసలు లేకుండా ప్రవర్తించిన స్త్రీ పురుషులను యమలోకంలో తీవ్రమయిన కొరడాలతో కొట్టి గనగన మండుతున్న ఉక్కుబొమ్మలను కౌగిలించుకోమని ఆజ్ఞాపిస్తారు.

ఆ. సర్వజంతుజాల సంగమ మొందెడు, వానిఁ బట్టి కట్టి వజ్ర దంష్ట్ర
కముల గలుగునట్టి ఘనతర శాల్మలీ, తరువులందుఁ జేర్చి దంతు రెపుడు. 149

* జంతువులతో సంగమం చేసినవాణ్ణి పట్టుకొని వజ్రాల మేకులు గల బూరుగుచెట్టుకు కట్టి చితుక కొడుతారు.

ఆ. పార్థివేంద్ర! నరుఁడు పాషండదర్శనుఁ, డగుచు ధర్మమార్గ మడఁచెనేని
వాఁడు నరకమందు వైతరణీనది, నుడుగ కెపుడుఁ బొరలి పడుచునుండు. 15౦

* ఓ రాజేంద్రా! ఎవడయితే పాషండమతంపట్ల ఆసక్తి పెంచుకొని ధర్మమార్గాన్ని పరిత్యజిస్తాడో అటువంటివాడు నరకలోకంలో వైతరణీ నదిలోపడి పొరలుతుంటాడు.

వ. మఱియు నట్టి వైతరణీనది యందు జలగ్రాహంబులు దిగిచి భక్షింపం బ్రాణంబులు నిర్గమింపఁ దన పాపంబు లుచ్చరించుచు విణ్మూత్రపూయ శోణిత కేశ నఖాస్థి మేదోమాంస వసావాహిని యందుఁ దప్పుం డగుచు నుండు; విప్రుండు శూద్రకామినులం బొంది శౌచాచారంబులం బాసి గతలజ్జుండై పశువుంబోలెఁ జరియించెనేని నతండు నరకంబునుం బొంది యందుఁ బూయ విణ్మూత్రలాలాశ్లేష్మ పూర్ణార్ణవమందు ద్రొబ్బంబడి యతిబీభత్సితంబులగు నా ద్రవ్యంబుల భుజియించుచుండు. 151

* ఆ వైతరిణీనదిలోని మొసళ్ళు పాషండమతంపట్ల మోజు పెంచుకొన్న వాణ్ణి పీక్కుతింటాయి. అటువంటి పాషండులు ప్రాణాలు పోతుంటే తాము చేసిన తప్పుల్ని తలచుకుంటూ మలమూత్రాలూ, చీమూ, నెత్తురు, వెంట్రుకలూ, గోళ్ళూ, ఎముకలూ, కొవ్వూ, మాంసమూ, కలిసిన ప్రవాహంలో మునుగుతూ తేలుతూ పడి కొట్టుకొంటుంటారు. ఎవడయితే బ్రాహ్మణుడై కూడా శుచిత్వం, సదాచారం వదలిపెట్టి సిగ్గు బిడియం లేకుండా శూద్రస్త్రీలతో పశువువలె ప్రవర్తిస్తాడో అటువంటివాడు నరక లోకంలో మలమూత్రాలు, లాలాజలం, కఫంతోకూడిన ప్రవాహంలో త్రోయబడి అసహ్యమయిన ఆ వస్తువులనే భుజించుతూ కాలం గడుపుతాడు.

క. శునకములఁ బెంచి యెవ్వం, డనయంబును వేఁట సలిపి యాత్మార్థముగా
వనమృగములఁ జంపును నా, మనుజాధము నస్త్రములను మర్దింతు రొగిన్. 152

* ఎవడయితే వేటకుక్కల్ని పెంచి ఎప్పుడు పడితే అపుడు వేటకు పోతూ మాంసం కోసం అడవిలోని మృగాలను హింసించుతాడో అటువంటి నీచుణ్ణి యమలోకంలో పదునైన ఆయుధాలతో నలగ పొడుస్తారు.

ఆ. జృంభణమున నెవఁడు దంభార్థమై పశు, వులను జంపి జన్నములను జేయు
వానిఁబట్టి యమునివారలు గోయుచు, నుందు రెపుడు మిగుల సందడిలుచు. 153

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* ఎవడయితే డాబు దర్పంకోసం పశువులను చంపి ఆడంబరంగా యాగాలు నిర్వహిస్తాడో అటువంటి వాణ్ణి యమకింకరులు పొలికేకలు వేస్తూ రంపాలతో పరపర కోస్తుంటారు.

వ. కామమోహితుండై యెవ్వండేనియుఁ దన భార్యచేత రేతఃపానంబు సేయించు నా పాపాత్ముని రేతోహ్రదంబునం ద్రోచి యా రేతంబునే పానంబు సేయించుదురు; రాజభటులైనను జోరులైనను ధనికుల గ్రామంబులపైఁ బడి యందు గృహదాహంబు సేయువారలను, విషాదుల వలన నన్యులఁ జంపెడు వారలను, వజ్ర దంష్ట్రలు గల వింశత్యుత్తర సప్త శతశునకంబు లెడతెగక తిగిచి భక్షించుచుండు. 154

* ఎవడయితే కామంతో కళ్ళు మూసుకపోయి తన భార్య చేత రేతఃపానం చేయిస్తాడో ఆ పాపాత్ముణ్ణి రేతస్సుతో కూడిన మడుగులో త్రోసి ఆ రేతస్సునే వానిచేత త్రాగిస్తారు. రాజభటులయినా, దొంగలయినా గ్రామాలపై పడి ఇళ్లకు నిప్పు అంటించేవారినీ, మందుమాకు పెట్టి ఇతరుల్ని చంపేవారినీ వజ్రాల కోరలున్న ఏడువందల ఇరవై కుక్కలు ప్రతిదినమూ చుట్టుముట్టి పీక్కొని తింటాయి.

సీ. లంచంబుఁ గొని సాక్షి వంచించి యనృతంబు పలికెడు పాపాత్ముఁ బట్టి కట్టి
యంత మానక వీచి యను నరకమునందు శతయోజనోన్నత శైల శిఖర
మునఁ దలక్రిందుగా నునిచి యధోముఖంబుగఁ బడద్రొబ్బిన బొబ్బలిడుచుఁ
గల్లోలములు లేని కమలాకరముఁబోలెఁ జదరమైయున్న పాషాణమందుఁ

తే. బడిన యంతన దేహంబు పగిలి పెక్కు, తునుకలై పాసి యది గూడికొనుచు నుండ
దండి యాకులతను బొందుచుండుఁగాని, చావు లేకుండు నా దుష్టజంతువునకు. 155

* లంచం పుచ్చుకొని దొంగసాక్ష్యం చెప్పి ఎదుటివారిని మోసగించిన పాపాత్ముణ్ణి "వీచి" అనే నరకంలో పడవేస్తారు. అక్కడ వాణ్ణి పట్టుకొని బంధించి నూరు యోజనాల ఎత్తయిన కొండ శిఖరం నుండి తలకిందుగా క్రిందికి విసిరివేస్తారు. అపుడు వాడు పెడబొబ్బలు పెడుతూ అలలు లేని కొలనువలె నున్నగా నున్న చట్రాతి మీదపడి పోతాడు. అట్ల పడి శరీరం ముక్కలు ముక్కలై మరల అవి కలుసుకొంటుంటే చావురాక బ్రతుకలేక ఆకులపాటుతో అవస్థ పడుతుంటాడు

ఆ. సోమయాజిభార్యఁ గామించి పొందిన, వానిఁ గపట మద్యపాన సోమ
పాన మనుదినంబుఁ బానంబు సేయు విట్, క్షత్రియులను బట్టి సంభ్రమమున. 156

* సోమయాజి పెళ్లాన్ని కామించి అనుభవించినవాణ్ణీ, సోమపానమంటూ దొంగచాటుగా మద్యపానం చేసే వైశ్యులనూ, క్షత్రియులనూ, బ్రహ్మణులనూ వదలిపెట్టరు.

ఆ. తొమ్ముఁ ద్రొక్కి మోము తిమ్మవట్టఁగ మోఁది, యనలముఖమునందు నగ్నివర్ణ
ముగను గాఁచి వక్త్రమున నిండఁగా నుక్కు, నీరు వోతు రేచి నిష్ఠురముగ. 157

* అటువంటి వారిని యమదూతలు పట్టి బంధించి రొమ్ము త్రొక్కి పట్టి దిమ్మ తిరిగేటట్లు ముఖం మీద మొత్తుతూ, స్పృహ రాగానే ఎర్రగా సలసల కాచిన ఉక్కు నీటిని నోటినిండా పోస్తారు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. మఱియు నీచవర్ణుండు నిష్ఠ సలుపుచుం దపో దాన విద్యాచారంబులఁ బెద్దల కవమానంబు సేయు వాఁడు క్షారకర్దమంబను నరకంబునందు నధోముఖుం డగుచు బాధలం బొందు; స్త్రీ పురుషు లెవ్వరేని శరీర రక్షణార్థంబు పశువుల మానవుల బలి యిచ్చి రేని వారలను నిరయంబునందు యమకింకరులు సురియలం దునిమి తద్రక్తంబు పానంబు సేయుచుం బాఱాడుచుందురు; గ్రామారణ్యంబులయందు జంతువుల శూలప్రోతంబులఁ గావించి హింసించుచు హర్షించుచున్న వారలను శూలప్రోతంబను నరకంబునందు శూలప్రోతుల జేసిన క్షుత్పిపాసాపరు లగుచుండఁ గంకగృధ్రాదులు దీక్ష్ణతుండాగ్రంబులం దిగిచి భక్షించుచుండు; మఱియు ధూర్త స్వభావంబునం జంతుపీడనంబుఁ గావించెడు పాపాత్ముల దందశూకంబను నరకంబునందు వైవ నైదు నేడు ముఖంబుల సర్పంబులు గఱచుచుండు. 158

* తక్కువ వర్ణంవాడు ఆడంబరంతో కూడిన నిష్ఠలతో తపస్సు, దానం, విద్య; ఆచార వ్యవహారాలతో అహంకరించి పెద్దలను అవమానించినట్లయితే అటువంటి వాణ్ణి 'క్షారకర్దమం' అనే నరకంలో తలకిందుగా వేలాడదీసి బాధలు పెడతారు.

ఆడవాళ్ళుగాని లేదా మగవాళ్ళు గాని తమ ప్రాణాలు కాపాడు కోవడానికి క్షుద్రదేవతకు జంతువులనూ, మనుష్యులనూ బలిఇస్తే అటువంటి దుర్మార్గులను యమకింకరులు చురకత్తులతో పొడిచి రక్తం తాగుతారు.

ఊళ్లలోనూ అడవులలోనూ ఉండే జంతువుల కడుపులలో శూలాలు గ్రుచ్చి హింసిస్తూ ఆ జంతువులు గిలగిల తన్నుకుని బాధ పడుతుంటే గంతులువేస్తూ సంతోషించేవారిని యమకింకరులు "శూలప్రోత" మనే నరకంలో త్రోసి శూలాలతో గ్రుచ్చుతారు. అక్కడివారు ఆకలిదప్పులతో నకనకలాడుతుంటే రాబందులూ, గ్రద్దలూ పదునైన ఉక్కుముక్కులతో వారి దేహాలను పొడుచుకొని తింటాయి.

ఇంతేకాక నిర్దాక్షిణ్యంగా నోరులేని జంతువులను పీడించే పాపాత్ములను "దందశూక" మనే నరకంలో పడవేస్తారు. అక్కడ ఐదు తలలూ, ఏడుతలలూ గల సర్పాలు వాళ్లను కరుస్తుంటాయి.

ఆ. ఎనయ దొడ్లలోన నిండ్లలో నై నను, బశుపతంగ హరిణ పంక్తి నెల్లఁ
బట్టి హింపసేయు పాపాత్ము విషవహ్ని, ధూమశిఖల ద్రొబ్బుదురు నృపాల! 159

* నరేంద్రా! ఇళ్లలో గానీ, పెరళ్లలోగానీ తిరిగే పశువుల్నీ, పక్షుల్నీ లేళ్లనూ పట్టి హింసించే పాపాత్ములను విషంతోనూ, నిప్పుతోనూ, పొగల సెగలతోనూ నిండిన నరకాలలో విసిరివేస్తారు.

క. తన యింటికి వచ్చిన మను, జుని నతిథిం గ్రోధదృష్టిఁ జూచినవానిం
గనుఁగవల వజ్రదంష్ట్రలఁ, దనరిన యా కంక గృధ్రతతి భక్షించున్. 160

* తన ఇంటికి అతిథిగా అరుదెంచిన మానవుణ్ణి ఆదరించకుండా చీదరించుకొని కోపోద్రేకంతో చూచిన దుర్మార్గుల కన్నులను వజ్రాల కోరలు గల రాబందులూ గద్దలూ పొడుచుకొని తింటాయి.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

మ. ధనవంతుండగు మానవుండు గడఁకన్ ధర్మోపకారంబులన్
ఘనతం జేయక యుండెనేని యమలోకంబందు సూచీముఖం
బను నా దుర్గతిఁ బట్టి త్రోచి నిధికా పై యున్న భూతం బటం
చును బాశంబులఁ బట్టి కట్టి వడితో నొప్పింతు రత్యుగ్రులై. 161

* రాజా! ధనరాసులున్న భాగ్యవంతుడు ధర్మకార్యాలు చేయకుండా ఇతరులకు ఏ మాత్రం ఉపకారం చేయకుండా ధనం కూడబెట్టడమే తన ధ్యేయంగా భావించినవాడు చనిపోతే వాణ్ణి యమభటులు "సూచీ ముఖ'' మనే నరకంలో పడతోస్తారు. అక్కడ భయంకరులైన యమకింకరులు "డబ్బుకు కాపలా ఉన్న దయ్యమా'' అంటూ వాణ్ణి పట్టి తాళ్లతో కట్టి నానాబాధలు పెడతారు.

ఆ. నరవరేణ్య! యిట్టి నరకముల్ యమలోక, మందుఁ గలవు మఱి సహస్ర సంఖ్య,
లందు శమనదూత లనిశంబు బాధింతు రవని ధర్మదూరు లయిన నరుల. 162

* నరవరేణ్యా! ఇటువంటి నరకాలు యమలోకంలో వేలసంఖ్యలో ఉన్నాయి. ఆ నరకాలలో యమదూతలు అధర్మపరులను ఎల్లప్పుడూ బాధిస్తుంటారు.

ఆ. ధర్మవంతులెల్లఁ దప్పక స్వర్గంబునందు భోగసమితిఁ బొందుచుందు;
రెలమిఁ బుణ్యపాపముల శేషములవల్లఁ బుట్టుచుందు రవనిఁ బుణ్యచరిత. 163

* పుణ్యచరితా! ధర్మపరులైన మానవులందరూ స్వర్గంలో సుఖ భోగాలు అనుభవిస్తారు. వారు వారు చేసుకొన్న పుణ్యపాపాలను బట్టి భూలోకంలో పుడుతూ ఉంటారు.

వ. నరేంద్రా! మోక్షమార్గంబు మున్నె వినిపించితి; నిప్పుడు నీ కెఱింగించిన వెల్లను బ్రహ్మాండ కోశంబునం జతుర్దశ కోశంబులు గలవని పురాణంబులు పలుకుచుండు; నట్టి బ్రహ్మాండంబు శ్రీమన్నారాయణుని స్థూలశరీరం బగుటం జేసి బ్రహ్మాండం బెవ్వరు వర్ణింతు రెవ్వరు విందురు వారలకు సకల శ్రేయస్సులుం గలుగు; నీశ్వర స్థూలశరీరంబుఁ దెలిసినవారికి శ్రద్ధాభక్తులం జేసి సూక్ష్మదేహంబు నెఱుంగ వచ్చు; భూద్వీప వర్ష సరి ద్రి నభస్సముద్ర పాతాళ దిఙ్నరక తారాగణ లోకసంస్థితం బయిన సకల జీవనికాయ్యంబై యద్భుతంబైన శ్రీహరి స్థూలశరీర ప్రకారంబు వినిపించితిని. 164

* ఓ రాజా! మోక్షమార్గం నీకు ముందే వినిపించాను. ఈ బ్రహ్మాండంలో పదునాల్గు లోకాలు ఉన్నాయని పురాణాలు చెబుతున్నాయి. అటువంటి బ్రహ్మాండం శ్రీమన్నారాయణుని స్థూల శరీరం. అందువల్ల బ్రహ్మాండ వర్ణన చేసేవారూ, అది విన్న వారూ అన్ని రకాల శుభాలను అనుభవిస్తారు. ఈశ్వరుని స్థూలశరీరం తెలిసిన వారికి శ్రద్ధ వల్లనయితేనేమి, భక్తి వల్ల నయితేనేమి భగవానుని సూక్ష్మరూపం తెలుసుకోవడానికి వీలుంది. భూగోళం అందలి సప్తద్వీపాలు, తొమ్మిది వర్షాలు, వాటిలోని నదులు, పర్వతాలు, ఆకాశం, సముద్రం, పాతాళం, దిక్కులు, నరకం, నక్షత్ర సముదాయం మొదలైన సకల జీవరాసులతోకూడి అత్యద్భుతమైన శ్రీమన్నారాయణుని స్థూలశరీర స్వరూపాన్ని నీకు వినిపించాను.

చ. జలజభవాదిదేవ మునిసన్నుత తీర్థపదాంబుజాత! ని
ర్మల నవరత్న నూపురవిరాజిత! కౌస్తుభ భూషణాంగ! యు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

జ్జ్వల తులసీ కురంగ మదవాసన వాసిత దివ్యదేహ! శ్రీ
నిలయ శరీర! కృష్ణ! ధరణీధర! భాను శశాంకలోచనా! 165

* బ్రహ్మ మొదలయిన దేవతలూ, ఋషులూ స్తుతించేవి, పుణ్య తీర్థాలవలె పవిత్రమైనవీ అయిన పాదపద్మాలు కలవాడవూ, నవరత్నాలతో ప్రకాశించే కాలి అందెలు గలవాడవూ, కౌస్తుభమణిని భూషణంగా ధరించినవాడవూ, వెల్లివిరిసే తులసీదళాల పరిమళాలూ, కస్తూరీ సుగంధాలూ, గుబాళించే దివ్యదేహం కలవాడవూ, లక్ష్మీదేవికి నివాసమయిన వక్షఃస్థలం కలవాడవూ, భూభారాన్ని వహించేవాడవూ, సూర్యచంద్రులే కన్నులుగా కలవాడవూ అయిన శ్రీకృష్ణా! నీకు నమస్కారం.

క. శ్రీ తరుణీ హృదయస్థిత!, పాతకహర! సర్వలోకపావన! భువనా
తీత గుణాశ్రయ! యతి వి, ఖ్యాత! సురార్చిత పదాబ్జ! కంసవిదారీ! 166

* లక్ష్మీదేవి హృదయంలో నిత్యం నివసిస్తూ జీవుల పాపాలనూ హరిస్తూ, లోకా లన్నింటినీ పవిత్రం చేస్తూ, అలౌకిక గుణాలకు ఆశ్రయమయిన వాడవై, ప్రసిద్ధు లయిన దేవతలచే అర్చింపబడే పాదపద్మాలు కలవాడవై, కంసుణ్ణి సంహరించిన వాడవైన శ్రీకృష్ణా! నీకు నమస్కారం.

మత్తకోకిలము.

దండితారిసమూహా! భక్తినిధాన! దానవిహార! మా
ర్తాండ మండల మధ్య సంస్థిత! తత్త్వరూప! గదాసి కో
దండ శంఖ సుదర్శనాంక! సుధాకరార్క సునేత్ర! భూ
మండలోద్ధరణార్త పోషణ! మత్తదైత్య నివారణా! 167

* శత్రుబృందాలను రూపుమాపేవాడవూ, భక్తులపాలి పెన్నిధివీ, దానశీలుడవూ, సూర్య మండలం మధ్యలో ప్రకాశించుతున్న వాడవూ, సత్యస్వరూపుడవూ; గద, ఖడ్గం, ధనుస్సు, శంఖం, చక్రం అనే పంచాయుధాలు ధరించిన వాడవూ, సూర్యచంద్రులు కన్నులుగా కలిగిన వాడవూ, భూమండలాన్ని ఉద్ధరించిన వాడవూ, ఆర్తులను ఆదుకొనే వాడవూ, మదోన్మత్తులైన రాక్షసులను అణగద్రొక్కే వాడవూ అయిన శ్రీకృష్ణా! నీకు నమస్కారం.

గద్యము-ఇది శ్రీ సకల సుకవిజనానందకర బొప్పనామాత్యపుత్ర గంగనార్య ప్రణీతంబైన శ్రీమద్భాగవత మహాపురాణంబునందు భరతాత్మజుండయిన సుమతికి రాజ్యాభిషేకంబును, బాషండ దర్శనంబును, సుమతి పుత్ర జన్మ విస్తారంబును, గయుని చరిత్రంబును, గయుని సంస్తుతియు, భూద్వీప వర్ష సరిదద్రి నభస్సముద్ర పాతాళ దిఙ్నరక తారకాగణ సంస్థితియు నను కథలు గల పంచమ స్కంధంబునందు ద్వితీయాశ్వాసము.

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

* ఇది సకల సుకవులకూ ఎంతో సంతోషం కలిగించేవాడూ, బొప్పనామాత్యుని కుమారుడూ అయిన గంగనార్యుడు రచించిన శ్రీమహాభాగవత పురాణం పంచమ స్కంధంలో రెండవ ఆశ్వాసం.

ఈ ఆశ్వాసంలో భరతుని కుమారుడయిన సుమతి రాజ్యాభిషేకమూ, పాషండదర్శనమూ, సుమతి పుత్రుల జన్మమూ, గయుని చరిత్రమూ, గయుని సంకీర్తనమూ, భూగోళం, ద్వీపాలు, వర్షాలు, నదులు, కొండలు, ఆకాశం, సముద్రాలు, పాతాళాలు, నక్షత్రాలు- వీని స్థితులూ, నానావిధ నరకాల స్వరూపాలు మొదలైన వృత్తాంతాలు అభివర్ణింపబడ్డాయి.

శ్రీ కృష్ణార్పణమస్తు

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

పోతన భాగవతము

రెండవ సంపుటము

ఆరవ స్కంధము

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ప్రవేశిక

సహృదయపాఠకుల కరకమలాలను అలంకరించిన ఈ గ్రంథం ఆంధ్రమహాభాగవతంలోని షష్ఠస్కంధం. ఈ స్కంధాన్ని అనువదించిన కవి ఏర్పూరి సింగయగారు. వీరిది శ్రీవత్సగోత్రం. ఆపస్తంబసూత్రం. తల్లిపేరు ముమ్మడమ్మ, తండ్రిపేరు కసువయమంత్రి.

సింగయగారి నివాసస్థానం ఓరుగల్లు మండలంలో ఉన్న ఏర్పూరు. గ్రామ నామమే గృహనామంగా మారింది.

సింగయగారికి పోతన్న గారంటే వల్లమాలిన భక్తి. ఆయన కవిత్వమంటే ఎంతో ఇష్టం, ఎంతో గౌరవం. అందుకనే పోతన్న గారి భాగవతానికి సమగ్రత సమకూర్చటం కోసం షష్ఠస్కంధాన్ని అనువదించటానికి పూనుకొన్నారు.

పోతనగారివలెనే సింగయగారు కూడా గ్రంథారంభంలో ఇష్టదేవతా వందనమూ, కవిస్తుతీ, స్వప్నవృత్తాంతమూ, కవివంశవర్ణనమూ, షష్ఠ్యంతాలూ రచించారు. సంస్కృత కవీంద్రులనూ, నన్నయ తిక్కన ఎర్రనలనూ, భాస్కరుణ్ణీ, నాచనసోమనాథుణ్ణీ, శ్రీనాథుణ్ణీ ఒకే ఒక సీసపద్యంలో సంస్తుతించిన తర్వాత సింగయగారు బమ్మెరవారికోసం ప్రత్యేకంగా ఒక ఉత్పలమాలను కూర్చి సమర్పించి మ్రొక్కు చెల్లించారు. చిత్తగించండి-

ఎమ్మెలు సెప్పనేల? జగమెన్నఁగఁ బన్నగరాజ శాయికిన్
సొమ్ముగ వాక్యసంపదలు సూఱలు చేసినవాని భక్తిలో
నమ్మినవాని భాగవత నైష్ఠికుఁడై తగువానిఁ బేర్మితో
బమ్మెరపోతరాజు కవిపట్టపురాజుఁ దలంచి మ్రొక్కెదన్. **(షష్ఠ. స్కం. 12)**

ఈ పద్యంలో పోతరాజుగారిని కవి పట్టపురాజుగా అభివర్ణించడమూ భాగవత నైష్ఠికునిగా పేర్కొనడమూ సింగయగారికి బమ్మెరవారి పట్లగల భక్తి ప్రవత్తులకు చక్కని నిదర్శనం.

పోతన్నగారు చెప్పుకున్నట్లే సింగయగారు తమ పూర్వులు శివభక్తియుక్తులనీ తాను "శివపూజందనరినవాఁడ"ననీ చెప్పుకున్నారు. పోతన్నగారికి శ్రీరామచంద్రుడు సాక్షాత్కరించినట్లే సింగయ్యగారికి స్వప్నంలో దేవవాణి సరస్వతీదేవి సాక్షాత్కరించింది - ఆ జగన్మాతను ఆయన ఇలా వర్ణించారు -

ఉరవడి ప్రాగ్వీథి నుదయించి మార్తాండ కోటిబింబచ్ఛాయ గూడినట్లు
హరి హర బ్రహ్మల యాత్మలలో నుబ్బి కరుణ యొక్కట మూర్తి బెరసినట్లు
ఖరకర కర తీవ్ర గతినిఁ గరంగుచు హేమాద్రి సోగ పెల్లెగసినట్లు
ఫణిరాజ ఫణరాజి మణిగణ విస్ఫూర్తి సుషిరంపు వెలిదల చూపినట్లు

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఉట్టిపడ్డట్లు కట్టెఱ్ఱ నూఁదినట్లు, తేజ మెసఁగంగ నామ్రోల దివ్యవాణి
పూని సాక్షాత్కరించి సంపూర్ణదృష్టిఁ, జూచి యిట్లని పలికె మంజులముగాను. (షష్ఠ. స్కం.17)

పోతనగారు తమ తల్లిగారైన లక్కాంబ గుణగణాలను ఈ విధంగా వెల్లడించారు -

నడవదు నిలయము వెలువడి, తడవదు పరపురుషుగుణముఁ దనపతి నుడువుం
గడవదు వితరణ కరుణలు, విడువదు లక్కాంబ విబుధ విసరము వొగడన్.

సింగయ్యగారు కూడా తమ మాతృదేవి ఐన ముమ్మడమ్మను గూర్చి ఇటువంటి పద్యమే వ్రాశారు-

ఆడదు భర్తమాట కెదురాడదు వచ్చినవారి వీడఁగా
నాడదు పెక్కుభాష లెడనాడదు వాకిలి వెళ్లి కల్ల మా
టాడదు మిన్నకేని సుగుణావళి కిందిరగాక సాటి యే
చేడియ లేదు చూరికులశేఖరు కస్వయముమ్మడమ్మకున్. (షష్ఠ. స్కం. 27)

ఈ పద్యం నాలుగో పాదంలో చిన్నపేచీ ఉన్నది. వావిళ్లవారి ప్రతిలోనూ, వేమూరివారి ప్రతిలోనూ కూడా ఈ పద్యం ఈ విధంగానే ముద్రితమైనది.

ముమ్మడమ్మకు ఇందిరగాక సాటి ఏ చేడియ లేదు అని విడదీసి అర్థం చెప్పవచ్చుగాని తర్వాత ఉన్న "చూరికులశేఖరు" అన్నదానికి సరైన అర్థం కుదరదు. కొందరు పెద్దలు 'చూరి'ని 'సూరి'గా మార్చి 'సూరి కులశేఖరు' అని అర్థం చెబుతామన్నారు గాని అది సరసమూ సముచితమూ కాదు.

సాహిత్య అకాడమీ వారి ప్రతిలోకూడా పై పద్యం పై విధంగానే ముద్రించి అధోజ్ఞాపికలో "చేడియ లేరుచూరి కులశేఖరు" అని యుండనగును - అని సూచించారు. నిజానికి దే సరసమైన పాఠం.

ఇదంతా 'ఏరుచూరి' అన్నది సింగయ్యగారి ఇంటిపేరని గుర్తించక పోవడం వల్ల వచ్చిన గందరగోళం. సింగయ్యగారు తన ముత్తాత గారిని "ఏర్చూరిశాసను" డని స్పష్టంగా పేర్కొన్నారు.

'చేడియ' ఏకవచనం కనుక 'లేదు' అనే క్రియకూడా ఏకవచనం లోనే భ్రాంతి మూలకంగానో 'రు' 'దు' అక్షరాల రూపసాదృశ్యం వల్లనో, లేఖక ప్రమాదం వల్లనో అసంగతమైన పాఠం అన్ని ప్రతులలో చోటు చేసుకున్నది.

"చేడియ లేరుచూరికులశేఖరు కస్వయ ముమ్మడమ్మకున్"అన్నదే సరైన పాఠం. ఇందిరగాక సాటియే చేడియలు ఏరుచూరికులశేఖరు కస్వయ ముమ్మడమ్మకున్ - అని విడదీసి చెప్పుకుంటే పద్యం హృద్యంగా ఉంటుంది. అర్థం సుసంగత మౌతుంది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

పోతన్నగారి వలెనే సింగయకూడా భాగవతాన్ని అనువదించే సందర్భంలో తన వినయ వినమ్రతలను ప్రదర్శించాడు -

"భాగవతము తెలిసి పలుకుట చిత్రంబు, శూలికైన తమ్మి చూలికైన
విబుధవరుల వలన విన్నంత కన్నంత, తెలియు వచ్చినంత తేటపఱుతు." **(ప్రథ. స్కం.17)**

అన్న పోతన్నగారి పద్యానికి ప్రతిగా సింగయ్య ఇలా వ్రాశారు -

భాగవతము తేటపఱుప నెవ్వఁడు సాలు, శుకుఁడు దక్క నరుని సఖుఁడు దక్క
బుద్ధిఁ దోఁచినంత బుధులచే విన్నంత, భక్తి నిగిడి నంత పలుకువాఁడ. **(షష్ఠ.స్కం.23)**

సింగయ్య కవితాధార ధారాళంగా గంగాప్రవాహంలాగా సాగిపోతుందనటానికి ఈ క్రింది పద్యం మచ్చుతునుక -

ఆడించున్ హరి దివ్యనాటక గుణవ్యాపార నృత్యంబులం
బాడించున్ జలజాతనేత్ర బిరుద ప్రఖ్యాత గీతంబులం
గూడించున్ సతతంబు జిహ్వలతుదిన్ గోవిందనామావళుల్
క్రీడిం గిన్నర యక్ష కామినులచేఁ గృష్ణార్పిత స్వాంతుఁడై. **(షష్ఠ. స్కం. 484)**

చిన్న చిన్న పదాలతో భావాన్ని ప్రస్ఫుటం చేయటంలో ఈయన అందెవేసిన చెయ్యి. వృత్రాసురుడు రణరంగంలో జబ్బచరచి బొబ్బపెట్టిన సందర్భాన్ని వర్ణించాడు చూడండి -

కూడె జగంబు లన్నియును, గ్రుంకిరి సూర్య సుధాంశు, లద్రు లూ
టాడె, నభస్థలం బగిలె, నంబుధు లింకె, నుడుగ్రహాళి స
ట్టూడె, వడిందిశల్ వగిలె, నుర్వర గ్రుంగె. నజాండభాండ మ
ల్లాడె, విధాత బెగ్గడిలె నార్చుచు వృత్రుఁడు బొబ్బవెట్టినన్. **(షష్ఠ. స్కం. 384)**

సంస్కృతమూలాన్ని ఉన్నది ఉన్నట్లుగా చక్కగా సరసంగా సింగయ తెనిగించడంలో కృతకృత్యుడైనా డనటంలో సందేహం లేదు -

అజాత పక్షా ఇవ మాతరం ఖగాః, స్తన్యం యథా వత్సతరా క్షుధార్తాః,
ప్రియం ప్రియేవ వ్యుషితం విషణ్ణా, మనోరవిందాక్ష! దిదృక్షతే త్వామ్. **(భాగ. షష్ఠ. 11.26)**

ఆఁకలిగొన్న క్రేపులు, రయంబున నీఁకలురాని పక్షులుం
దీకొని తల్లికిన్, మఱి విదేశగతుం డగు భర్త కంగజ
వ్యాకుల చిత్తయైన జవరాలును దత్తఱమందు భంగి, నో
శ్రీకర! పంకజాక్ష! నినుఁ జేరఁగ నా మది గోరెడుం గదే! **(షష్ఠ-స్కం -400)**

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

పోతన్నగారివలెనే అక్కడక్కడ మూలాన్ని రసవంతంగా పెంచి వ్రాయటంకూడా సింగయ కవిత్వంలో మనం చూడవచ్చు. విద్యాధర చక్రవర్తి ఐన చిత్రకేతువు భగవంతుడైన ఆదిశేషుణ్ణి సందర్శించిన సందర్భం మూలంలో ఇలా ఉన్నది -

మృణాలగౌరం శితివాససం స్ఫురత్, కిరీటకేయూర కటిత్ర కంకణమ్।
ప్రసన్న వక్త్రారుణలోచనం వృతం, దదర్శ సిద్ధేశ్వర మండలైః ప్రభుమ్.॥

ఈ శ్లోక భావాన్ని సింగయ్యగారి సీసపద్యంలో చిత్తగించండి -

తార హార పటీర ధవళదేహము వాని రమణీయ నీలాంబరంబు వాని
మణి కిరీట స్ఫురన్మస్తకంబుల వాని కంకణ కేయూరకముల వాని
కర్బుర మయదీప్త కటిసూత్రముల వాని తరళ యజ్ఞోపవీతముల వాని
అతి సుప్రసన్న వక్త్రాంబుజంబుల వాని తరుణ వివృత్త నేత్రముల వాని

సిద్ధమండలంబు సేవింపఁ బుణ్య ప్ర, సిద్ధి వెలసినట్టి యిద్ధచరితు
పద్మలోచనునకుఁ బాద పీఠంబై న, ఘనునిఁ బన్నగేంద్రుఁ గాంచె నతఁడు. (షష్ఠ. స్కం. 476)

శబ్దసౌందర్యానికి పేరెన్నికగన్న పోతన్నగారి అంత్యప్రాస నియమాలనూ, యమక గమకాలనూ పుణికి పుచ్చుకున్నారు సింగయ్యగారు -

ఆ విద్యాధరభర్త గాంచె హరనీహారామృతాహాసమున్
శ్రీవిభ్రాజితమున్ నిర స్తగిరిజా సేవాగతాయాసమున్
దేవానీక వికాసమున్ శుభమహాదేవాంఘ్రిసంవాసమున్
భూవిఖ్యాత విలాసమున్ ద్రిభువనీ పూతంబుఁ గెలాసమున్. (షష్ఠ.స్కం.487)

కింకరుల, ధర్మరాజ వ, శంకరుల, దురంత దురిత సమధికజన నా
శంకరుల, సకలలోక భ, యంకరులం గనియె నింద్రియాకులుఁ డగుచున్. (షష్ఠ.స్కం.68)

హరి భక్తులతో మాటలు, ధర నెన్నఁడుఁ జెడని పుణ్యధనముల మూటల్
వర ముక్తికాంత తేటలు, నరిషడ్వర్గంబు సొరని యరుదగు కోటల్. (షష్ఠ.స్కం.153)

నవయౌవనంలో అడుగుపెట్టిన అజామిళుని మీసాలను కనులకు కట్టించే ఈ అందమైన కందంలోని ఔపమ్యం రమ్యంగా ఉంది -

తమ్మివిరి మీఁదవ్రాలిన, తుమ్మెద పంక్తులునుబోలెఁ దోరపు లీలం
గ్రమ్ముకొని విప్రతనయుని, నెమ్మొగమునఁ గానఁ బడియె నెఱి మీసమ్ముల్. (షష్ఠ.స్కం. 93)

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వీరాధి వీరుడైన వృత్రాసురుని అవక్రపరాక్రమానికి పరాజితులైన ఇంద్రాది దిక్పాలురు వాసుదేవునితో తమ భంగపాటు విన్నవించుకొన్న సన్నివేశం చాలా చమత్కారంగా చిత్రించాడు సింగయ.

మొదలాఱిన రక్కసులకు, మొదలై, మా కాపదలకు మూలం బగుచున్
దుది మొదలు లేని రక్కసు, తుదిఁ జూపఁగదయ్య! తుదకుఁ దుదియైన హరీ! (ష.స్కం. 338)

మొదలాఱుట చక్కని జాతీయం. తిట్టేటప్పుడు "ఓరీ నీ మొదలార!" అంటారు. దిక్కులేనివారం దిక్కుమాలిన వారమైనా మంటున్నారు -

అకట దిక్కులకెల్ల దిక్కైన మాకు, నొక్కదిక్కును లేదు కాలూన నైన;
దిక్కుగావయ్య! నేఁడు మాదిక్కుఁజూచి, దిక్కులేకున్న వారల దిక్కునీవ. (షష్ఠ. స్కం. 339)

ఈ క్రింది పద్యంలోని తెనుగుదనం తిలకించండి -

ఎన్నఁడుఁ దెలియఁగ నేరరు పన్నగపతిశాయి తత్త్వభావము, మేనం
గన్నులవేల్పును, డాపలఁ జన్నమరినవేల్పు, ముదుక చదువుల వేల్పున్. (షష్ఠ. స్కం. 117)

తీయ తీయని జాతీయాలు సింగయ కవితలో కుప్పలు తెప్పలు -

చదువు చట్టువడియె; శాస్త్రంబు మన్నయ్యె; బుద్ధి పరువు మేసె; పుణ్యమడఁగె;
నీతి మట్టు వడియె; నిర్మల జ్ఞానంబు, ముట్ట నుడిగె, బోధ మూరిఁబోయె. (షష్ఠ. స్కం.135)

ఈ విధంగా చెప్పుకుంటూపోతే గ్రంథమంతా ఉదాహరించ వలసి వస్తుంది. షష్ఠస్కంధంలో అజామిళోపాఖ్యానం, వృత్రాసుర జన్మ వృత్తాంతం, దధీచి మహర్షి త్యాగం, దేవాసురయుద్ధం, చిత్రకేతూపాఖ్యానం మొదలైనవి చాలా రసవత్తర ఘట్టాలు. సింగయగారు వీటిని ఎంతో సమర్థంగా అనువదించారు.

పోతన్నగారి కవిత్వమంత ప్రసన్న మధురమూ సర్వాంగ సుందరమూ కాకపోయినా సింగయ్యగారి రచన దాదాపు సహజ పాండిత్యుని అడుగు జాడలలో నడచిందనటంలో సంశయం లేదు.

ఏర్పూరి సింగయ్యగారే కాక నంది మల్లయ, ఘంట సింగయ అనే జంటకవులు "శృంగారషష్ఠం" అనే పేరుతో భాగవతషష్ఠస్కంధాన్ని తెనిగించారు. కాని ఆ గ్రంథం నేడు ఉపలబ్ధం కాదు. అందలి కొన్ని పద్యాలు మాత్రం అప్పకవీయంలోనూ, కూచిమంచి తిమ్మకవి "సర్వలక్షణ సారసంగ్రహం" లోనూ ఉదాహృతాలైనాయి.

16వ శతాబ్దం వాడైన హరిభట్టుకూడా షష్ఠస్కంధాన్ని ఆంధ్రీకరించాడు. ఇది అముద్రితం. దీని తాళపత్రప్రతులు లభిస్తాయి.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

పోతన భాగవతము

(సరళ గద్యానువాద సహితము)

ఆరవ స్కంధము

శ్రీ వత్సాంకిత కౌస్తుభస్ఫురిత లక్ష్మీచారు వక్షస్థల
శ్రీవిభ్రాజితు నీలవర్ణు శుభరాజీవాక్షుఁ గంజాత భూ
దేవేంద్రాది సమస్తదేవ మకుటోద్దీప్తోరు రత్నప్రభా
వ్యావిద్ధాంఘ్రిసరోజు నచ్యుతుఁ గృపావాసుం బ్రశంసించెదన్. 1

* శ్రీవత్సమనే పుట్టుమచ్చతో ముచ్చట గొల్పుతూ కౌస్తుభమనే మణితో ముద్దులు మూటగడుతూ లక్ష్మీదేవికి నెలవైన చెలువైన వక్షస్థ్సలంతో విరాజిల్లేవాడూ, శ్యామసుందర స్వరూపుడూ, లోకాలకు శుభం చేకూర్చేవాడూ, తామరరేకులవంటి కన్నులు గలవాడూ, బ్రహ్మేంద్రాది సకల సురాధినాథుల కిరీటాలలోని చిరత్నరత్నకాంతులతో దేదీప్యమానమైన పాదపద్మాలు గలవాడూ, దయకు పెన్నిధీ అయిన శ్రీమన్నారాయణుణ్ణి సన్నుతిస్తాను.

ఉ. నిండుమతిం దలంతుఁ గమనీయ భుజంగమ రాజమండలీ
మండనుఁ జంద్రఖండ పరిమండితమస్తకుఁ దారమల్లికా
పాండురవర్ణుఁ జండతరభండను హేమగిరీంద్రచారు కో
దండు మహేశు గంధగజదానవభంజను భక్తరంజనున్. 2

* అందమైన నాగరాజులను భూషణాలు ధరించుకొని, తలమీద నెలవంకను అలంకరించుకొని, పులు గడిగిన ముత్యంవలె మొల్లపువ్వువలె తెల్లని మైచాయ కలవాడూ, సంగరరంగంలో వీరాధివీరుడై మేరుపర్వతాన్ని చాపంగా చేపట్టినవాడూ, గజాసుర గర్వభంజనుడూ, భక్తజనరంజనుడూ అయిన పరమేశ్వరుణ్ణి నిండుమనస్సుతో సంస్మరిస్తాను.

ఉ. హంసతురంగముం బరమహంసము నంచితదేవతా కులో
త్తంసము నాగమాంత విదిత ధ్రువపుణ్య రమావతంసముం
గంసజిఘాంసు నంశమును గర్భరసూత్ర సమావృతాంసమున్
హింస నడంచు బ్రహ్మము నహీనశుభంబులకై భజించెదన్. 3.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* హంసవాహనంమీద చరించేవాడూ, పరమహంస స్వరూపంతో గోచరించేవాడూ, మాననీయులైన దేవతలకు తలమానిక మైనవాడూ, ఉపనిషత్తులలో నిక్షిప్తమైన అక్షయ పుణ్యసంపదలకు సాక్షిభూతుడైన వాడూ, వాసుదేవుని అంశావతార మైనవాడూ, కాంచన యజ్ఞోపవీతాలు కైసేసిన భుజాగ్రం కలవాడూ, హింసాప్రవృత్తిని నివృత్తి చేసేవాడూ అయిన బ్రహ్మదేవుణ్ణి అనంత శుభాలు అందుకొనేటందుకు ఆరాధిస్తాను.

ఉ. మోదకహస్తునిన్ సమదమూషకవాహను నేకదంతు లం
బోదరు నంబికాతనయు నూర్జితపుణ్యు గణేశు దేవతా
హ్లాదగరిష్ఠ దంతిముఖు నంచిత భక్తఫల ప్రదాయకున్
మోదముతోడ హస్తములు మోడ్చి భజించెద నిష్టసిద్ధికిన్. 4

* అమరులకు ఆనంద సంధాయకుడూ, ఆశ్రితులకు అభీష్టఫల ప్రదాయకుడూ అయిన గణనాయకుణ్ణి ప్రీతిపూర్వకంగా చేతులు మోడ్చి సేవిస్తాను. ఆ మోదకహస్తుడు, ఆ మూషికవాహనుడు, ఆ ఏకదంతుడు, ఆ సౌభాగ్యవంతుడు, ఆ గజాననుడు, ఆ గౌరీనందనుడు, ఆ పెద్దబొజ్జ గుజ్జువేలుపు మా కోరికలు తీర్చాలి, మా కార్యాలు నెరవేర్చాలి.

ఉ. కల్లతనంబు గాక పొడగట్టిన పూర్వపురీతి నేఁడు నా
యుల్లమునందు నుండుము సమున్నత తేజముతోడ భక్తి రం
జిల్లిన చూపుగూడ విధిఁ జెందిన ప్రోడ బుధాళి నీడ మా
తల్లి దయామతల్లి ప్రణతద్రుమకల్పకవల్లి భారతీ! 5

* అమ్మా! భారతీ! ఆనాడు నిజంగానే నీవు నాకు సాక్షాత్కరించావు. ఈనాడుకూడా అదే విధంగా వెలుగులు వెదజల్లే రూపుతో, రమ్యత్వం రంజిల్లే చూపుతో నా హృదయంలో కదలకుండా ఉండు. విధాతను చెట్టబట్టిన ప్రోడవు. బుధాళికి తోడునీడవు. నీవు మా తల్లివి. దయామతల్లివి. ఆశ్రితజన కల్పవల్లివి.

క. విలస త్కంకణరవరవ, కలితం బగు నభయ వరద కరములు బెరయం
జెలరేఁగి భక్తులకు నల, కలుములు దయసేయు జలధికన్యకఁ దలఁతున్. 6

* తళతళలాడే కంకణాలు గలగలలాడగా, అభయ హస్తంతో భయం తీర్చి, వరదహస్తంతో కోరిన వరాలు చేకూర్చి, భక్తులకు భాగ్యాలు ప్రసాదించే సముద్రుని కుమార్తె అయిన లక్ష్మీదేవిని భావించి సేవిస్తాను.

క. కాళికి బహుసన్నుత లో, కాళికి కమనీయ వలయ కరకీలిత కం
కాళికిఁ దాపస మానస, కేళికి వందనము సేసి కీర్తింతు మదిన్. 7

* కమనీయ కనకకంకణాలు కై సేసిన కరకమలంలో కపాలం ధరించునదీ, లోకాలన్నీ సాగిలపడి నమస్కరించునదీ, మహామునుల మనస్సులలో విహరించునదీ అయిన కాళీమాతను హస్తాలు మోడ్చి స్తుతిస్తాను.

వ. అని యిష్టదేవతా ప్రార్థనంబు సేసి. 8

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

చ. పరమసమాధిధుర్యుఁ బటు పావనకర్మ విధేయ దేవతా
వర నర వంద్య సద్విమలవాక్కు జనార్దన కీర్తన క్రియా
భరణ సమర్థ వేద చయ పారగు భవ్యుఁ ద్రికాలవేది భా
సురమతిఁ గొల్చు టొప్పు బుధశోభితుఁ బుణ్యుఁ బరాశరాత్మజున్. 9

క. వ్యాసుని భగవ త్పదసం, వాసుని నాగమ పురాణ వర విష్ణుకథా
వాసుని నిర్మల కవితా, భ్యాసుని పదపద్మయుగము భావింతు మదిన్. 10

* ఈ విధంగా ఇష్టదేవతలను ప్రార్థించిన అనంతరం పరమపుణ్యచరిత్రుడూ, పరాశర మహర్షి పుత్రుడూ అయిన వేదవ్యాసుని పాదపద్మాలను పవిత్రమైన మనస్సుతో భావిస్తాను. ఆ మహానుభావుడు మిక్కిలి నిశ్చలమైన అంతరంగం కలవాడు. అత్యంత పావనములైన సత్కృత్యములు ఆచరించేవాడు. నరులకేకాక సురలకు సైతం నమస్కరింపదగిన వాడు. మాలిన్యం లేని మంచివాక్కులు కలవాడు. విష్ణుసంకీర్తనంలో నిష్ణాతుడు. వేదవేత్త. భూతభవిష్యద్వర్తమానాలు గుర్తించినవాడు. భవ్యుడు. బుధజన సంసేవ్యుడు. ఇంకా ఆ మహనీయుడు భగవత్పదకమల విధేయుడు. ఆగమ పురాణ ధురీణుడు. హరికథా పారీణుడు. కమనీయ కవితా ప్రవీణుడు.

సీ. వరకవిత్వోద్రేకి వాల్మీకిఁ గొనియాడి భాగవతార్థ వైభవముఁ బలుకు
శుకమంజులాలాపు శుకయోగిఁ బ్రార్థించి బాణ మయూరుల ప్రతిభ నొడివి
భాస సౌమిల్లక భారవి మాఘుల ఘన సుధా మధుర వాక్యములఁ దలఁచి
కాళిదాసుఁ గవీంద్రకల్పవృక్షము గొల్చి నన్నపాచార్య వర్ణనలఁ బొగడి

తే. వెలయఁ దిక్కన సోమయాజుల భజించి, యెఱ్ఱనామాత్య భాస్కరు నిచ్చ నునిచి
సుకవిసోముని నాచన సోము నెఱఁగి, కవిమనోనాథు శ్రీనాథు ఘనత మెచ్చి. 11

* ఉత్తమ కవితావేశం ఉరకలువేసే వాల్మీకి మహర్షికి వందనం చేస్తాను. భాగవత పరమార్థాన్ని చక్కగా వివరించి చెప్పిన శుకయోగిని స్తుతిస్తాను. ప్రతిభానిధులైన భట్టభాణుణ్ణీ, మయూరకవినీ కొనియాడుతాను. సుధామధురోక్తులకు పేరెన్నికగన్న భాసుణ్ణీ, సౌమిల్లకుణ్ణీ, భారవినీ, మాఘుణ్ణీ సంస్మరిస్తాను. కవులపాలిటి కల్పవృక్షమైన కాళిదాసుణ్ణి కైవారం చేస్తాను. నన్న పార్యుణ్ణీ, తిక్కన సోమయాజినీ, ఎఱ్ఱాప్రెగ్గడనూ, భాస్కరుణ్ణీ ప్రస్తుతిస్తాను. సుకవి లలాముడైన నాచనసోమునికి నమస్కరిస్తాను. కవిజన మనోనాథుడైన శ్రీనాథునికి కై మోడ్పులు ఘటిస్తాను.

ఉ. ఎమ్మెలు సెప్పనేల? జగ మెన్నఁగఁ బన్నగరాజ శాయికిన్
సొమ్ముగ వాక్యసంపదలు సూఱలు చేసినవాని భక్తి లో
నమ్మినవాని భాగవత నైష్ఠికుఁడై తగువానిఁ బేర్మితో
బమ్మెర పోతరాజు కవిపట్టపురాజుఁ దలంచి మ్రొక్కెదన్. 12

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* మొగ మిచ్చకాలు కాదు; జగమంతా మెచ్చగా పన్నగరాజు శయ్యపై పవళించే భగవంతునికి తన కవితాసంపదలనే భూషణాలను కోకొల్లలుగా సమర్పించుకొన్నవాడూ, భక్తి విశ్వాసాలతో, పరమ నిష్ఠతో భాగవత మహాగ్రంథాన్ని రచించినవాడూ, కవిరాజులకు పట్టపురాజూ అయిన బమ్మెరపోతరాజును తలంచి తలవంచి నమస్కరిస్తాను.

వ. అని సకల సుకవి నికరంబులకు ముకుళిత కరకమలుండనై. 13

ఉ. ఎయ్యది కర్మబంధముల నెల్ల హరించు విభూతి కారణం
బెయ్యది సన్మునీంద్రులకు నెల్లఁ గవిత్వసమాశ్రయంబు ము
న్నెయ్యది సర్వమంత్రముల నేలిన దెయ్యది మోక్షలక్ష్మి రూ
పెయ్యది దానిఁ బల్కెద సుహృద్యము భాగవతాఖ్య మంత్రమున్. 14

* ఈ విధంగా సకల సత్కవుల సమూహానికీ చేతులు జోడించిన వాడనై కర్మబంధా లన్నింటినీ నశింపజేసేదీ, మహైశ్వర్యాన్ని ప్రసాదించేదీ, పూర్వం నుంచీ మునిశ్రేష్ఠుల కవితాసంపదకు సమాశ్రయమైనదీ, మంత్రాలన్నింటికీ పెన్నిధియై పరిపాలించేదీ, మోక్షలక్ష్మీ స్వరూపమైనదీ అయిన భాగవతమనే మనోహర మంత్రాన్ని పల్కుతాను.

వ. అని శ్రీమహాభాగవత పురాణంబునందు షష్ఠస్కంధం బాంధ్రభాష రచియింపంబూని మదీయ కవితామహాలక్ష్మికి నారాయణుండె నాథుఁడగుటంజేసి యీ కృతి కృష్ణార్పణంబుఁ జేసితి. అది యెట్లనిన, నేను విద్యాభ్యాసంబునం దగిలి కొండుక నై యుండ నొక్కనాఁడు దివంబున. 15

* ఇప్పుడు శ్రీ మహాభాగవత పురాణంలోని షష్ఠస్కంధాన్ని ఆంధ్రభాషలో రచించటానికి సంకల్పించాను. ఈ నా కృతికన్యకు పతిగా ఏ దేవు డున్నాడా? అని దీర్ఘంగా ఆలోచించాను. నాకు కవితా సంపద సంప్రాప్తమైన ఆనాటి సంగతిని గుర్తుచేసుకొన్నాను. చివరకు నా కృతికి శ్రీమన్నారాయణుడే అధిపతి అని నిశ్చయించుకొన్నాను. నా కోరిక సఫలమయింది కదా అని సంతోషించి ఈ కృతికన్యకను భగవంతుడైన శ్రీకృష్ణునకే అర్పించాను. నేను విద్య నేర్చుకొనే దినాలవి. బాల్యంలో ఉన్నాను. ఆ నాటి సన్నివేశాన్ని విన్నవించుకొంటాను. ఒకనాటి పట్టపగలు ఒక దృశ్యాన్ని చూచాను.

చ. కలిత విశేషవస్త్రములు గట్టి హిమాంబు సుగంధ చందనం
బలఁది వినూత్న భూషణము లారయఁ దాల్చి వినోదలీల నిం
పుల మృదుశయ్య నిద్రఁ దగఁ బొందినచోఁ గనుపట్టెఁ బల్మఱుం
గలయఁ దటిద్విలాసములు గట్టిగ నొక్కట నిల్చు పోలికన్. 16

* విలువైన వస్త్రాలు ధరించి పన్నీరు కలిపిన సుగంధాన్ని పూసుకొని అభినవాలైన ఆభరణాలు అలంకరించుకొని వినోదంగా సరిక్రొత్త మెత్తని శయ్యపై నిద్రిస్తున్నాను. ఆ నిద్రలో ఒక కల వచ్చింది. ఆ కలలో దట్టమైన క్రొమ్మెరుపులు దండాకృతి ధరించినట్లు ఒకానొక తేజోమయ రూపం నా ముందు సాక్షాత్కరించింది.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సీ. ఉరవడి ప్రాగ్వీథి నుదయించు మార్తాండ కోటిబింబచ్ఛాయ గూడినట్లు
హరిహర బ్రహ్మల యాత్మలలో నుబ్బి కరుణ యొక్కట మూర్తి బెరసినట్లు
ఖరకర కర తీవ్ర గతినిఁ గరంగుచు హేమాద్రి సోగ పెల్లెగసినట్లు
ఫణిరాజ ఫణరాజి మణిగణ విస్ఫూర్తి సుషిరంపు వెలిదల చూపినట్లు
తే. ఉట్టిపడ్డట్లు కట్టెఱ్ఱ నూఁదినట్లు, తేజ మెసఁగంగ నా మ్రోల దివ్యవాణి
పూని సాక్షాత్కరించి సంపూర్ణదృష్టిఁ, జూచి యిట్లని పలికె మంజులముగాను. 17

* ఒక్కమాటుగా కోటి సూర్యబింబాలు తూర్పు దిక్కున ఉదయించిన విధంగా, బ్రహ్మ విష్ణు మహేశ్వరుల అంతరంగాలలోని అనురాగ తరంగాలు పొంగిపొరలినట్లుగా, సూర్యకిరణాల వేడికి కరగిన మేరు పర్వతం నా చెంగట బంగారు నీరు క్రుమ్మరించిన రీతిగా, నాగరాజైన ఆదిశేషుని పడగలమీది రత్నసమూహాల రమణీయ దీప్తులు పుట్టరంధ్రాల నుంచి వెలువడినట్లుగా, కట్టెఱ్ఱ కాంతులు ఉట్టిపడే దివ్యవాణి నా యెదుట ప్రత్యక్షమై సంపూర్ణ దృష్టితో నన్ను వీక్షించి మృదుభాషణాలతో ఈ విధంగా అన్నది.

ఉ. ఆటలు పాటలుం జదువు లద్భుతముల్ వినసొప్పు వాద్యముల్
సాటి దలంపరాని బలుసాములు మున్నగు విద్యలెల్ల నీ
కాటలు పాట లయ్యె విను మన్నిటికిన్ మెఱుఁగిడ్డ భంగి నా
చాటునఁ జాటుకారపద సాధుకవిత్వముఁ జెప్పు మింపుగన్. 18

* నీ ఆటపాటలూ చదువుసంధ్యలూ అద్భుతంగా సాగాయి. వీనుల విందైన వాద్యాలు సాటిలేని సాముగరిడీలు మొదలైన విద్యలన్నీ నీకు అలవోకగా అలవడ్డాయి. ఇదిగో విను. వీటి అన్నింటికీ మెరుగు పెట్టే రీతిగా మృదుపదాలతో కమ్మని కవిత్వాన్ని చెప్పు. నా అండదండలు నీకుంటాయి.

వ. అని యానతిచ్చు జగన్మాతృ కృపావలోకన సుశ్లోకుండనై యే నొక శ్లోకంబు నా క్షణంబు నొడివితి. అది యెట్టి దనిన. 19

* ఈ ప్రకారంగా ఆజ్ఞాపించిన జగన్మాత కరుణాకటాక్ష వీక్షణంవల్ల కృతార్థుడనై ఆ క్షణంలోనే నేనొక శ్లోకాన్ని రచించాను. అది యిది.

శ్లో. హంసాయ సత్త్వనిలయాయ సదాశ్రయాయ, నారాయణాయ నిఖిలాయ నిరాశ్రయాయ ।
స త్సంగ్రహాయ సగుణాయ నిరీశ్వరాయ, సంపూర్ణ పుణ్యపతయే హరయే నమస్తే ॥ 20

* "పరమహంస స్వరూపుడూ, సత్త్వగుణ సంపూర్ణుడూ, సుజనులకు ఆశ్రయభూతుడూ, సర్వాంతర్యామీ, మంచిని గ్రహించేవాడూ, తాను అందరికీ ఆశ్రయమైనవాడూ, మహాప్రభువైనవాడూ, పుణ్యలోకాలకు నాయకుడూ అయిన నారాయణునకు నమస్కారం".

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. ఈ శ్లోకం బద్దేవి యంగీకరించె. అంత మేలుకాంచి యానంద భరితుండ నై నాఁటనుండి, చంద్రానుగత యగు చంద్రికయుం బోలె, నారాయణాంకితం బైన కవిత్వ తత్త్వ జ్ఞానంబు గోచరం బయ్యె. దానికి ఫలంబుగా గోపికావల్లభుని నుల్లంబున నిడుకొని. 21

ఆ. పలుకఁ గలిగె మొదలు భాగవతార్థంబు, భర్త కృష్ణుఁ డాయె భాగ్య మొదవె
నమృతరసము గోర నలరు చింతామణి, పాత్ర సంభవించు భంగి నిపుడు. 22

* మొదటిది - భాగవతాన్ని పలికే భాగ్యం ప్రాప్తించింది. రెండవది - ఆ భాగవతానికి కృతిభర్త శ్రీకృష్ణుడైనాడు. ఎంత అదృష్టం. అమృతరసాన్ని త్రాగటానికి చింతామణి పాత్ర లభించిన విధంగా ఉన్నది.

ఆ. భాగవతము తేటపఱుప నెవ్వఁడు సాలు, శుకుఁడు దక్క నరుని సఖుఁడు దక్క
బుద్ధిఁ దోఁచినంత బుధులచే విన్నంత, భక్తి నిగిడినంత పలుకువాఁడ. 23

* భాగవత పరమార్థాన్ని తేటతెల్లంగా వెల్లడించడానికి శ్రీశుకుడైనా కావాలి లేదా శ్రీకృష్ణుడైనా రావాలి. అంతేకాని నా వంటి వాడికి సాధ్యం కాదు. అయితే నా బుద్ధికి తోచినంతగా, పండితులవల్ల విన్నంతగా, నా భక్తికి సాధ్యమైనంతగా పలుకుతాను.

ఉ. పుట్టిననాఁట నుండియును బుట్టద యెట్టియ దట్టు నైనఁ జే
పట్టి నుతింపఁ జిత్తము శుభం బగు మద్వరవాక్యసీమకుం
బట్టము గట్టినాఁడ హరిఁ బాయక తత్కథనామృతంబు నే
నుట్టిపడంగఁ జెప్పుదు బుధోత్తము లానుఁడు శ్రోత్రపద్ధతిన్. 24

* పుట్టిననాటి నుంచి ఏలాంటి గర్వమూ నాలో పుట్టి ఎరుగను. శ్రీహరిని చేపట్టి కొనియాడితే చిత్తం నిర్మలం అవుతుంది. అందుకని రమ్యమైన నా కవితారాజ్యానికి శ్రీహరిని పట్టంగట్టాను. ఆ మధుసూదనుని కథలు సుధలు చిందిపడే చందాన చెబుతాను. పండితవరేణ్యులు వీనులవిందుగా గ్రోలండి.

వ. అని, 25

సీ. శ్రీవత్స గోత్రుండు శివభక్తి యుక్తుఁ డాపస్తంబ సూత్రుఁ డపార గుణుఁడు
నేర్చూరి శాసనుం డెఱ్ఱన ప్రెగ్గడ పుత్త్రుండు వీరన పుణ్యమూర్తి
కాత్మజుం డగు నాదెయామాత్యునకుఁ బోలమాంబకు నందను లమితయశులు
కసువనామాత్యుండు ఘనుఁడు వీరనమంత్రి సింగధీమణియు నంచితగుణాఢ్యు

తే. లుద్భవించిరి తేజంబు లూర్జితముగ, సారిది మూర్తిత్రయం బన శుభ్రకీర్తిఁ
బరఁగి రందులఁ గసువన ప్రభువునకును, ముమ్మడమ్మను సాధ్వి యిమ్ములను వెలసె. 26

* ఇప్పుడు నా వంశాన్ని అభివర్ణిస్తాను. శ్రీవత్సగోత్రుడు, శివభక్తుడు, ఆపస్తంబ సూత్రుడు, సుగుణ సంపన్నుడు అయిన ఎఱ్ఱన్న ఏర్చూరుకు శాసకుడు. ఎఱ్ఱన్న కుమారుడు వీరన్న. ఆ పుణ్యమూర్తి నందనుడు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నాదయామాత్యుడు ఆయన భార్య పోలమ్మ. ఈ దంపతులకు కసువన్న, వీరన్న సింగన్న అనే ముగ్గురు పుత్రులు త్రిమూర్తుల వలె వరుసగా జన్మించారు. ఈ ముగ్గురు నిర్మల కీర్తిమంతులై సుగుణవంతులై వర్ధిల్లారు. వారిలో కసువన మంత్రికి ముమ్మడమ్మ అనే సాధ్వి అనుకూలవతి అయిన సతిగా అలరారింది.

ఉ. ఆడదు భర్తమాట కెదురాడదు వచ్చినవారి వీఁడగా
నాడదు పెక్కుభాష లెడనాడదు వాకిలి వెళ్ళి, కల్ల మా
టాడదు మిన్నకేని సుగుణావళి కిందిరగాక సాటి యే
చేడియ లేదు చూరికుల శేఖరు కస్వయ మమ్ముడమ్మకున్. 27

* ముమ్మడమ్మ భర్తమాటకు ఎదురాడదు. ఇంటికి వచ్చిన వారిని వెళ్లిపోవునట్లు తెగనాడదు. అవసరమైన దానికంటె అధికంగా మాటలాడదు. ఇల్లు విడిచి తిరుగాడదు. హాస్యానికైనా అసత్యమాడదు. ఏరుచూరి కులశేఖరుడైన కసువన్న భార్యయైన ఆ ముమ్మడమ్మకు, ఆ సుగణాలదీవికి లక్ష్మీదేవియే సాటి. ఆమె కాక మరి ఏ బోటియున్నూ ఆమెకు సాటి కాదు.

క. ఆ కసువయమంత్రికిఁ బు, ణ్యాకల్పశుభాంగి ముమ్మడమ్మయు మము న
వ్యాకుల చిత్తుల నిరువుర, శ్రీకర గుణగణులఁ బుణ్యశీలురఁ గాంచెన్. 28

* ఆ కసువన మంత్రికి, పుణ్యశీల అయిన ముమ్మడమ్మకు మేము ఇరువురం కుమారులం పుట్టాము. మేము చీకాకు లేని చిత్తం కలవారం. సద్గుణ సంపన్నులం. సాధువర్తనులం.

క. అంగజసమ లావణ్య శు, భాంగుల హరి దివ్యపద యుగాంబుజ విలస
ద్భృంగాయమాన చిత్తులు, సింగయ తెలగయలు మంత్రిశేఖరు లనఁగన్. 29

* మేము మన్మథుని సౌందర్యాన్ని మించిన సౌందర్యంతో మంగళకరమైన శరీరాలు కలవారం. మా మనస్సులు తుమ్మెదలవలె శ్రీహరి పాదకమలాలను ఆశ్రయించాయి. నా పేరు సింగయ్య. నా తమ్మునిపేరు తెలగయ్య.

క. అం దగ్రజుండ శివపూ, జం దనరినవాఁడ విష్ణుచరితామృత ని
ష్యంది పటు వాగ్విలాసా, నందోచిత మానసుఁడను నయకోవిదుఁడన్. 30

* మా యిద్దరిలో నేను పెద్దవాడను. శివపూజా పరాయణుడను. శ్రీహరిచరితమనే అమృతం స్రవించే వాక్యసంపద కలవాడను. ఆ ఆనందంలో మునిగితేలే మనస్సు కలవాడను.

వ. కావునం గృష్ణపాదారవింద సందర్శ నాదర్శతలాయమాన చిత్తుండ నై. 31

* అటువంటి నేను నందనందనుని పాదారవిందాలను సందర్శించటానికి నా హృదయాన్ని అద్దంలాగా దిద్ది తీర్చు కొన్నాను.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

-: షష్ఠ్యంతములు :-

క. శ్రీపతికి మత్పతికి నుత, గోపతికిఁ ద్రిలోకపతికి గురుజనబుధ సం
తాప నివారణ మతికినిఁ, బ్రాపితసనకాది తతికి బహుతర ధృతికిన్. 32

* లక్ష్మీదేవి ప్రాణేశ్వరుడూ, నా జీవితానికి అధీశ్వరుడూ, దేవేంద్రునిచే స్తుతింపబడేవాడూ, ముల్లోకాలకు అధినాథుడూ పెద్దలైన పండితుల సంతాపాన్ని నివారించేవాడూ, సనకసనందనాది మహర్షులకు ఆశ్రయమైనవాడూ, మేరునమాసధీరుడూ అయిన శ్రీకృష్ణునకు (ఈకృతిని సమర్పిస్తున్నాను)

క. హరికి గురు కలుషకుంజర, హరికి బలాభీలహరికి నంతస్థిత గ
హ్వరికి నరహరికి రక్షిత, కరికిఁ గరాగ్రస్థగిరికి ఘనతరకిరికిన్. 33

* భక్తుల పాపాలు పోగొట్టేవాడూ, భయంకరాలైన దురితాలనే ఏనుగులను సింహంవలె చీల్చి చెండాడేవాడూ, తనశక్తిచేత ఇంద్రుని గర్వం హరించినవాడూ, సజ్జనుల హృదయాంతరాలలో నివసించేవాడూ, నరసింహస్వరూపుడూ, గజేంద్రుని కాపాడినవాడూ, కొనగోటితో గోవర్ధనం ఎత్తినవాడూ, ఆదివరాహావతారుడూ అయిన శ్రీకృష్ణునకు (ఈ కృతిని సమర్పిస్తున్నారు)

క. గుణికి సమాశ్రిత చింతా, మణికి మహేంద్రాది దివిజమండల చూడా
మణికిఁ బ్రకల్పితశయ్యా, ఫణికి నురోభాగ కౌస్తుభ ప్రియమణికిన్. 34

* సుగుణవంతుడూ, సగుణస్వరూపుడూ, ఆశ్రితులకు కోరిన కోర్కులు ఇచ్చే చింతామణి వంటివాడూ, దేవేంద్రాది దేవతలకు శిరోరత్నమైనవాడూ, ఆదిశేషుని పాన్పుగా అమర్చుకొన్నవాడూ, వక్షఃస్థలంమీద ప్రకాశించే కౌస్తుభమణి కలవాడూ అయిన శ్రీకృష్ణునకు (ఈకృతిని సమర్పిస్తున్నాను).

క. కంసాసుర సంహారున, కంసాంచిత కర్ణకుండ లాభరణునకున్
హింసాపర పరమస్తక, మాంసకరాళిత గదాభిమత హస్తునకున్. 35

* జగత్కంటకుడైన కంసుణ్ణి సంహరించినవాడూ, బుజాలు తాకే కర్ణకుండలాలు ధరించినవాడూ, హింసాపరులైన విరోధుల శిరస్సులను చితుకబాదినవాడూ, ఆ మాంసఖండాలతో నిండిన గదాదండాన్ని చేతిలో ధరించినవాడూ అయిన శ్రీకృష్ణునకు (ఈకృతిని సమర్పిస్తున్నాను).

క. వరయోగిమానసాంతః, కరణ సుధాంభోధి భావకల్లోల లస
త్పరతత్త్వ శేషశాయికిఁ, జిరదాయికి సకలభక్త చింతామణికిన్. 36

* పరమయోగీంద్రుల అంతరంగమనే పాలసముద్రంలో భావతరంగాలలో తేలియాడే శేషతల్పంపై శయనించి ఉన్న పరతత్త్వమూ, శాశ్వతమైన మేలు కలిగించేవాడు, భక్తులపాలి చింతామణి అయిన శ్రీకృష్ణునకు (ఈకృతిని సమర్పిస్తున్నాను).

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

-: కథా ప్రారంభము :-

వ. సమర్పితంబుగా నా యొనర్పం బూనిన షష్ఠస్కంధంబునకుం గథా ప్రారంభక్రమం బెట్టిదనిన, హరి చరణస్మరణ పరిణామ వినోదు లయిన శౌనకాదులకు నిఖిల పురాణేతిహాస నిర్ణయ విఖ్యాతుండైన సూతుం డిట్లనియె. 37

* శ్రీకృష్ణదేవునకు అంకితంగా నేను రచింప దలచిన మహాభాగవతంలోని షష్ఠస్కంధాన్ని ప్రారంభిస్తున్నాను. శ్రీహరి చరణకమల సంస్మరణంవల్ల హర్షోత్కర్షులైన శౌనకాది మహర్షులతో సమస్త పురాణాలలోని ఇతిహాస విశేషాలను వివరించి చెప్పటంలో విఖ్యాతుడైన సూతుడు ఈ విధంగా అన్నాడు.

క. శ్రీరమణీ రమణ కథా, పారాయణ చిత్తుఁడగుచుఁ బలికెఁ బరీక్షి
ద్భూరమణుఁ డాదరంబున, సూరిజనానందసాంద్రు శుకయోగీంద్రున్. 38

* శ్రీమన్నారాయణుని కథలను పారాయణం చేయటంలో పరవశించిన చిత్తం కల పరీక్షిన్నరేంద్రుడు ఆనందసాంద్రుడైన శుకయోగీంద్రుణ్ణి ఈప్రకారంగా అడిగాడు.

సీ. షడ్గుణైశ్వర్య శాశ్వతమూర్తి వైనట్టి మునినాథ! దయతోడ ముక్తిపదము
మున్నుగా నే మార్గమును వినిపించితి వారయ నపవర్గ భూరిమహిమఁ
గ్రమ యోగసంభవ బ్రహ్మంబు తోడన యనువొంద నగు నవి వినుతి కెక్క
మఱియు సత్త్వరజ స్తమః ప్రభావంబులఁ గడిఁదియై యున్నట్టి కర్మచయము

తే. నప్పటప్పటి కణఁగని యట్టి ప్రకృతిఁ, గలుగు పురుషుని భోగార్థఘటన దేహ
కారణారంభరూప మార్గంబు మొదలు, మాటిమాటికి నన్నియుఁ దేటపడఁగ. 39

* ఐశ్వర్యం, ధైర్యం, కీర్తి, తేజస్సు,జ్ఞానం, వైరాగ్యం అనే షడ్గుణ సంపత్తితో నిరంతరం వెలుగొందే మునిచంద్రా! మునుముందుగా ముక్తి మార్గాన్ని గూర్చి నాకు చక్కగా వివరించి చెప్పావు. నివృత్తి మార్గాన్ని అనుసరించిన మానవుడు క్రమంగా జ్ఞానయోగం ద్వారా బ్రహ్మసాయుజ్యాన్ని పొందుతాడని వెల్లడించావు. మానవుడు సత్త్వరజస్తమో గుణాల ప్రభావంవల్ల ప్రకృతికి లొంగిపోయి అనేక దుష్కర్మలు ఆచరిస్తాడు. ఆ దుష్కర్మల ఫలితంగా మాటిమాటికీ దేహాలు ధరించి సంసార బంధాల్లో చిక్కుకొంటాడు. దీనినే ప్రవృత్తిమార్గం అంటారు. ఈ మార్గాన్నికూడా నాకు తేటతెల్లంగా తెలిపావు.

వ. మఱియు ననేక పాపలక్షణంబులగు నానావిధ నరకంబులును వాని కాద్యంతంబులును, స్వాయంభువ సంబంధియగు మన్వంతరంబును, బ్రియవ్రతోత్తానపాదుల వంశంబును, దచ్చరిత్రంబును, ద్వీప వర్ష సముద్రాద్రి న ద్యుద్యాన వనస్పతులును, భూమండల సంస్థానంబును, వాని పరిమాణంబును, జ్యోతిశ్చక్రచలన ప్రకారంబును, విభుండైన పరమేశ్వరుం డె వ్విధంబున నిర్మించె, నా విధం బంతయు నెఱింగించినాఁడవు. ఇప్పుడు. 40

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఇంతేకాకుండా అనేక పాపాలకు ఫలస్వరూపాలైన నానావిధనరకాలనుకూడ ఆద్యంతం అభివర్ణించావు. బ్రహ్మమానస పుత్రుడైన స్వాయంభువ మనువు చరిత్రం వివరించావు. ఆ మన్వంతర వృత్తాంతం కూడ విశదీకరించావు. స్వాయంభువమనువు కుమారులైన ప్రియవ్రత ఉత్తానపాదుల వంశాలనూ, వారి వారి చరిత్రలనూ అభివర్ణించావు. ఇంతేకాకుండా సప్తద్వీపాలనూ, సప్తసముద్రాలనూ, నవవర్షాలనూ, నదులనూ, ఉద్యానాలనూ, వృక్షవిశేషాలనూ, కులపర్వతాలనూ వర్ణించి చెప్పావు. సకల లోకాధీశ్వరుడైన భగవంతుడు ఈ భూమండలాన్ని ఎలా సంస్థాపించాడో, జ్యోతిశ్చక్రం ఉనికినీ చలనాన్నీ ఏ విధంగాఏర్పాటు చేశాడో ఆయా సంగతులన్నీ వ్యక్తం చేశావు.

తే. కడఁది వేదనలకుఁ గారణంబై యుండు, గుఱుతు లేని నరక కూపరాశి
పాలుగాక నరుఁడు బ్రతికెడు మార్గంబు, పరమపుణ్య! తెలియఁ బలుకవయ్య! 41

* మహానుభావా! శుకదేవా! ఇప్పుడు నాకు ఈ విషయం వివరించి చెప్పు. ఈ ప్రపంచంలోని మానవుడు భరింపరాని బాధలతో నిండిన నానా విధ నరకకూపాలలో పడిపోకుండా సుఖంగా జీవించే మార్గం ఏదైనా ఉందా! ఉంటే దానిని నాకు విశదీకరించు.

వ. అనినం బరీక్షిన్నరేంద్రునకు శుకయోగీంద్రుం డిట్లనియె. 42

* ఈ విధంగా ప్రశ్నించిన పరీక్షిన్నరేంద్రునితో శుకయోగీంద్రుడు ఇలా అన్నాడు.

క. కట్టా! త్రికరణములచేఁ, బుట్టిన దురితముల నపుడు పొలియింపని యా
కట్టఁడి దేహం బుడిగినఁ, గొట్టాడును బిట్టు నరకకూపంబులలోన్. 43

* రాజా! మనస్సూ, వాక్కూ, శరీరం అనే ఈ మూడింటినీ త్రికరణము లంటారు. ఈ మూడూ సమైక్యంగా ఉండి పనిచేయాలి. అటువంటి త్రికరణశుద్ధి లేని మానవుడు ఎన్నో పాపకర్మలు చేస్తాడు. ఆ పాపాలకు ప్రతిక్రియలు చెయ్యకుండా చనిపోయిన ఆ మూర్ఖుడు నరక కూపాలలో పడి నానాబాధలు అనుభవిస్తాడు.

ఉ. కాపునఁ గాలకింకర వికారముఁ గానకమున్న మృత్యు దు
ర్భావన చిత్తమున్ వెడఁగుపాటును జెందకమున్న మేనిలో
జీవము వెల్గుచుండి తన చెల్వము దప్పకమున్న మున్నుగాఁ
బావనచిత్తుఁడై యఘముఁ బాయుతెఱం గొనరింపఁగాఁదగున్. 44

* అందువల్ల యమకింకరుల భయంకర స్వరూపాలు కంటిముందు కన్పించకముందే, చచ్చిపోతామనే భావంతో చిత్తం చీకాకుపడక ముందే, తనలోని ప్రాణశక్తి ఆరిపోకముందే, దేహం పటుత్వాన్ని కోల్పోకముందే నిర్మలమైన మనస్సుతో పాపాలను పరిహారం చేసుకొనే మార్గం అవలంబించాలి.

క. కాలం బెడగని పాపము, మూలముఁ బెఱుపంగవలయు మును రోగములన్
దేలిన దోషము నెఱుఁగుచు, వాలాయము దాని నడఁచు వైద్యుని భంగిన్. 45

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* తెలివిగల వైద్యుడు రోగాలకు మూలకారణాన్ని కనిపెట్టి దాన్ని చక్కబరచటానికి వైద్యం చేసి వ్యాధులను పోగొట్టిన విధంగా మానవుడు తన పాపాలకు హేతువును తెలుసుకొని కాలాతీతం కాకుండా దీనిని నశింపజేసుకోవాలి.

సీ. అనవుడు నాతని కనియె భూకాంతుండు కనుకలి వినుకలి గలిగినట్టి
పాపము దనకు నొప్పని దని కని చాలఁ బరితృప్తుండయ్యుఁ గ్రమ్మఱ నొనర్చు
మూఢాత్మునకు దోషమోచనం బెయ్యది యారయ నెఱిఁగింపు మదియుఁగాక
కలుష మొక్కొకచోటఁ గావించు నొకచోటఁ గావింపకుండుఁ దత్కర్మమెఱిఁగి

తే. యట్టి జనుఁడు పుణ్య మేరీతిఁ జేసిన, నది ఫలింపనేర దని తలంతు
సలిలమందు మేలి మలినంబు వోవంగ గజము గ్రుంకువెట్టు గతియుఁ బోలె. 46

* ఆ మాటలు విని పరీక్షిత్తు శుకునితో ఇలా అన్నాడు - పాపకృత్యాలను కన్నులారా కనీ, వీనులారా వినీ మానవుడు పాపాలు చేయటం నరక హేతువని తెలుసుకొంటాడు. చేసిన పాపాలకు పశ్చాత్తాపం చెందుతాడు. అట్లా పశ్చాత్తప్తుడై కూడా అలవాటు ప్రకారం మళ్ళీ పాపకృత్యాలు ఆచరిస్తాడు. అటువంటి పరమమూఢుని పాపాలకు పరిహారమంటూ ఉంటుందా? అదీకాక జీవుడు ఒక్కొక్క సందర్భంలో దుష్కర్మలు చేస్తాడు. ఒక్కొక్క సందర్భంలో దుష్కృత్యాలు చెయ్యడానికి వెనుకాడతాడు. ఇటువంటి చంచల హృదయుడు పుణ్యకార్యాలు చేయనే చేయడు. ఒక వేళ చేసినా లాభం ఉండదని నా నమ్మకం. అది గజస్నానం లాగా నిరర్థకమే అవుతుంది. ఏనుగు నీళ్లలో మునిగి వచ్చినా దాని ఒంటిమీది బురద అలాగే ఉంటుంది. అది చాలక తొండంతో మరింత దుమ్ము పైన చల్లుకొంటుంది.

వ. అనిన శుకుం డిట్లనియె. 47

క. కర్మము కర్మముచేతను, నిర్మూలము గాదు తెలియనేరక తా నే
కర్మము సేసినఁ ద త్ప్రతి, కర్మం బొనరింప వలయుఁ గలుషవిదూరా! 48

* పరీక్షిత్తు పలుకులు విని శుకమహర్షి ఇలా అన్నాడు - పుణ్యాత్ముడా! ఒక కర్మం మరొక కర్మం చేసినందువల్ల నిర్మూలనం కాదు. అంటే తెలిసి చేసిన దుష్కర్మదోషం తర్వాత చేసిన సత్కర్మ వల్ల పరిహారం కాదు. చేసిన దుష్కర్మ ఫలం దానికి తగిన ప్రాయశ్చిత్తం చేసి నప్పుడే నశిస్తుంది. పశ్చాత్తాపపడి ప్రాయశ్చిత్తం చేసుకొంటేనేగాని పాపాలు పరిహారం గావు.

క. హితము గల కుడుపు మఱి రు, గ్వితతులఁ బొడమంగ నీని విధమున నతి స
ద్వ్రతుఁ డైనవాఁడు నిర్మల, మతిచే నఘరాశి నెల్ల మట్టము సేయున్. 49

* హితకరమైన భోజనం రోగాలను పారద్రోలి మానవునకు ఆరోగ్యం కలిగించిన విధంగా పెద్దల ఉపదేశానుసారంగా సత్ప్రవర్తనం అలవరచుకొన్నవాడు నిర్మలమైన హృదయం కలిగి పాపాల నన్నింటిని పటాపంచలు చేసి ప్రశాంత జీవనం గడుపుతాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

చ. తపమున బ్రహ్మచర్యమున దానములన్ శమ సద్దమంబులన్
జపముల సత్యశౌచముల సన్నియమాది యమంబులన్ గృపా
నిపుణులు ధర్మవర్తనులు నిక్కము హృత్తను వాక్యజంపుఁ బా
పపు గుదిఁ ద్రుంతు రగ్ని శతపర్వ వనంబుల నేర్చుకైవడిన్. 50

* దయార్ద్ర హృదయులూ, ధర్మవర్తనులూ అయినవారు తపస్సు, బ్రహ్మచర్యం, దానం, అంతరింద్రియనిగ్రహం, బాహ్యేంద్రియ నిగ్రహం, జపం, సత్యం, శుచిత్వం, యమనియమాలు మొదలైన ఉత్తమగుణాలను అలవరచుకొని మనోవాక్కాయ కర్మలకు సంబంధించిన పాపసమూహాన్ని అగ్నిదేవుడు వెదురు పొదలను దహించివేసి నట్లు దహించి వేస్తారు.

వ. అదియునుం గాక. 51

ఉ. కొందఱు పుణ్యవర్తనులు గోపకుమార పదారవింద జా
నంద మరందపాన కలనారత షట్పదచిత్తు లౌచు గో
విందు పరాయణుల్ విమల వేషులు దోష మడంతు రాత్మలం
జెందిన భక్తిచేత రవి చేకొని మంచు నడంచు కైవడిన్. 52

* అంతేకాదు, నంద నందన పాదారవింద మకరందాన్ని ఆస్వాదించటంలో తుమ్మెదలవంటి హృదయాలు గల కొందరు పుణ్యాత్ము లుంటారు. నిరాడంబర వేషులైన ఆ నారాయణ భక్తి పరాయణులు తమ హృదయాలలో పెంపొందిన భక్తిచేత మార్తాండుడు మంచును హరించి నట్టు సమస్త దోషాలను రూపుమాపుతారు.

క. మరి భక్తి చేతఁ గొందఱు, బరిమార్తురు. మొదలు ముట్టఁ బాపంబుల ని
ష్ఠురతర కరముల సూర్యుం, డరుదుగఁ బెనుమంచుఁ బించ మణఁచిన భంగిన్. 53

* మరికొందరు హరిభక్తులు తమ భక్తి ప్రభావంచేత ప్రభాకరుడు తన ప్రచండ కిరణాలతో కారు చీకట్లను పారద్రోలినట్లు ఘోరమైన పాపసమూహాన్ని మొదలంటా నిర్మూలిస్తారు.

క దంతిపురనాథ! విను మొక, మంతన మెఱిఁగింతు శమ దమంబులు నంహో
వంతు శుభవంతుఁ జేయవు, కంతుని గురుభక్తి ముక్తిఁ గలిగించుగతిన్. 54

* హస్తినాపురాధినాథుడవైన పరీక్షిన్మహారాజా! ఒక రహస్యం చెబుతాను విను. శ్రీహరి భక్తి పాపాత్ముడి పాపాలను పటాపంచలు చేసి అతడికి మోక్షాన్ని ప్రసాదిస్తుంది. శమదమాది సద్గుణాలు కూడ హరి భక్తివలె పాపాత్ముణ్ణి పుణ్యాత్ముణ్ణిగా మార్చలేవు.

సీ. హరికి నర్థముఁ బ్రాణ మర్పితంబుగ నుండు వాని కైవల్య మెవ్వనికి లేదు
వనజలోచను భక్తచరుల సేవించిన వాని కైవల్య మెవ్వనికి లేదు
వైకుంఠ నిర్మల వ్రతపరుం డై నట్టి, వాని కైవల్య మెవ్వనికి లేదు
సరసిజోదరు కథాశ్రవణ లోలుండైన వాని కైవల్య మెవ్వనికి లేదు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తే. లేదు తపముల బ్రహ్మచర్యాది నిరతి, శమ దమాదుల సత్యశౌచముల దాన
ధర్మసుఖముల సుస్థిర స్థానమైన, వైష్ణవజ్ఞాన జనిత నిర్వాణపదము. 55

* రాజా! ఎవరైతే శ్రీహరికి తమ అర్థమూ, ప్రాణమూ సమర్పిస్తారో, ఎవరైతే పుండరీకాక్షుని భక్తులను సేవిస్తారో, ఎవరైతే నారాయణ వ్రత పరాయణులో, ఎవరైతే మాధవ కథలను ఆసక్తితో వింటారో అటువంటివారికి లభించే మోక్షం మరెవ్వరికీ లభించదు. విష్ణుభక్తి వల్ల సంప్రాప్తించే సుస్థిరమైన కైవల్యపదం తపస్సుల వల్లకాని, బ్రహ్మచర్యాది నియమాల వల్లకాని, అంతరింద్రియ బాహ్యేంద్రియ నిగ్రహం వల్లకాని, సత్యపరిపాలనం వల్లకాని, శుచిత్వం వల్లకాని, దానధర్మాలవల్లకాని, యజ్ఞాలు చేయటం వల్లకాని ప్రాప్తించదు.

తే. అరయ నెన్నఁడుఁ జేటు లేనట్టి ముక్తి, వర్త్మ మీ లోకమందు నెవ్వనికిఁ గలదు?
సాధులును బుణ్యశీలురు సజ్జనులును, హరిపరాయణ తత్పరు లగుటఁ గాక. 56

* సాధు స్వభావులు, పుణ్యమూర్తులు, హరిభక్తి పరాయణులైన సత్పురుషులకే తప్ప పునరావృత్తి రహితమైన శాశ్వత మోక్షమార్గం ఈ లోకంలో మరెవ్వరికీ లభ్యం కాదు.

క. అరుదుగ నరహరి భక్తిం, బొరయని యా పురుషు సుకృతి పుంజంబులు వే
మఱు పుణ్యుఁ జేయ నేరవు, నరవర! మధుఘటముఁ బెక్కునదులుం బోలెన్. 57

* ఎన్ని, పుణ్యాలు చేసినా హరిభక్తి లేనినాడు అన్నీ నిరుపయోగములే. ఎన్నినదులు కలిసినా మద్య భాండాన్ని పవిత్రం చేయలేనట్లు హరిభక్తి వినా, పుణ్యసమూహాలు వేలకు వేలైనా పాపాత్ముడైన నరుణ్ణి పవిత్రుణ్ణి చేయలేవు.

చ. సతతముఁ గృష్ణపాద జలజంబులయందు మనంబు నిల్పు సు
వ్రతులు తదీయ శుద్ధ గుణరాగులు కాలుని యుగ్రపాశ సం
హతుల ధరించు తత్సుభటవర్గములం గలలోనఁ గానరే
గతులను దుష్టకర్మములు గైకొని వారలఁ జెందనేర్చునే? 58

* రాజా! ఎల్లప్పుడూ శ్రీకృష్ణదేవుని పాదపద్మాలపై మనస్సు లగ్నంచేసిన మహాభక్తులూ, ఆ వాసుదేవుని సుగుణముల యందు అనురక్తులూ యముణ్ణి కానీ యమపాశములు ధరించిన యమభటుల సమూహాలను కానీ కలలోకూడా కనగొనరు. అటువంటి మహానుభావులను మహాభక్తులను ఎటువంటి పాపకర్మములూ ఏ మాత్రమూ ఆవహింపవు.

వ. కావున నీ యర్థంబునకుం బురాతనంబగు నొక్క యితిహాసంబు గలదు. అది విష్ణుదూత యమదూతల సంవాదం బనంబడు. దాని నెఱింగింతు. ఆకర్ణింపుము. 59

* పరీక్షిన్నరేంద్రా! ఈ విషయాన్ని వివరించే ఒకానొక పురాతనమైన ఇతిహాసం ఉన్నది. దానిని విష్ణుదూత యమదూతల సంవాదం అంటారు. ఆ ఇతిహాసాన్ని నీకు వినిపిస్తాను విను.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

-: అజామిళోపాఖ్యానము :-

సీ. నరనాథ! వినుము కన్యాకుబ్జపురమునఁ గలఁడు బ్రాహ్మణుఁ డజామిళుఁ డనంగ
బాతకుం డతుల నిర్భాగ్యుం డవజ్ఞుండు నష్టసదాచారి కష్టరతుఁడు
జూదంబులందు దుర్వాదంబు లందును జౌర్యంబునందు మచ్చరము గలిగి
తొత్తును బత్నిగా మత్తుఁడై వరియించి కొడుకులఁ బదుగురం బడసి చాల

తే. మోహజలధిలోన మునిఁగి ముచ్చట దీర, బాల లాలనాది లీలఁ దగిలి
పెద్దకాల మతఁడు పెంపార సుఖియించి, బలిత మెల్లఁ దొలఁగి పలితుఁడయ్యె. 60

* మహారాజా! పూర్వం కన్యాకుబ్జమనే పట్టణంలో అజామిళుడు అనే ఒక బ్రాహ్మణుడు ఉండేవాడు. అతడు మహాపాపాత్ముడు. పరమదరిద్రుడు. నింద్యచరిత్రుడు. అజ్ఞాని. దురాచారపరుడు. నికృష్ట జీవనుడు. జూదాలన్నా, వివాదాలన్నా ఆదరం మెండు. దొంగతనానికి పెట్టింది పేరు. అతడు యౌవనపు మత్తులో ఒక దాసీదానిని భార్యగా చేసుకొన్నాడు. దానియందు పదిమంది కొడుకులను కన్నాడు. ఆతడు ఆ వ్యామోహసముద్రంలో మునిగిపోయాడు. ఆ పిల్లల లాలన పాలనలో, ముద్దుముచ్చట్లలో చాలాకాలం గడిపాడు. సంసారలంపటుడై ఆనందంలో మైమరచాడు. ఆ మురిపాలన్నీ ముగిసి ముసలివాడైనాడు.

సీ. నిర్మలం బనఁ జాలనెఱయు చిత్తం బన నల్లని వెంద్రుకల్ తెల్లనయ్యెఁ
దగు మోహపాశ బంధంబు జాఱిన మాడ్కిఁ బొదలిన యంగంబు వదల వ్రాలె
నింద్రియంబుల కోర్కులిఁక నొల్ల ననుభంగి నుడుగక తల చాల వడఁకఁ జొచ్చెఁ
దమకంబు ప్రాయంబు దగిలిపోయిన మాడ్కి లోచనంబుల చూడ్కి నీచమయ్యె

తే. వగరు పుట్టె నంతఁ బెగలె దంతంబులు, నుక్కిసయును దగ్గుఁ బిక్కటిల్లె
శిరసు నొవ్వఁదొడఁగెఁ జెదరె మనం బంతఁ, గడిఁది యైన ముప్పుకాలమునను. 61

* మలినమైన మనస్సు ఎప్పటికైనా నిర్మల మవుతుందన్నట్లుగా అజామిళుని నల్లనివెంద్రుకలు తెల్లబడినాయి. మోహబంధాలు జారిన రీతిగా బలం సన్నగిల్లి అవయవాలు పట్టుదప్పి వ్రేలాడాయి. ఇంద్రియ వాంఛలు ఇక నాకు అక్కరలేదు అన్నట్లు తల అడ్డంగా వణకసాగింది. కామోద్రేకం వయస్సుతోపాటు తరిగి పోయిన విధంగా కంటిచూపు కుంటుపడింది. రొప్పు పుట్టింది. పండ్లు ఊడిపోయాయి. దగ్గు, ఆయాసం పెచ్చరిల్లాయి. తలనొప్పి మొదలయింది. మనస్సు చెదరిపోయింది. ముసలితనం ముంచుకు వచ్చింది.

తే. ఎనయ నతని కెనుబ దెనిమిది వర్షంబు, లంత నరుగుటయును భ్రాంతుఁ డగుచుఁ
గోరి పిన్నకొడుకు నారాయణాఖ్యుండు, బాలుఁ డగుట మిగుల భక్తిఁ జేసి. 62

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఆ బ్రాహ్మణునికి ఎనబై యెనిమిదేండ్లు నిండటం వల్ల మతి చలించింది. అయినా భ్రాంతి పోలేదు. అతని చిన్నకొడుకు పేరు నారాయణుడు. అతడంటే అజామిళుడికి ప్రాణం.

క. తన సతియుఁ దానుఁ గూరిమి, మనమునఁ బెనఁగొనఁగ న క్కుమారుని ననిశం
బును ముద్దు సేయుచుండెను, జనవర! వాత్సల్య మాత్మ సందడిఁ గొనఁగన్. 63

* రాజా! పుత్రవాత్సల్యం ఆత్మలో పొంగిపొరలగా అజామిళుడూ, అతని భార్యా ఆ కుమారుణ్ణి సదా ముద్దుచేస్తూ ఉండేవారు.

క. బాలునిఁ ముగ్ధవచోబుజు, ఫాలుని నిజ జనక బంధు పరిణామ కళా
శీలుని లోలతఁ గనుఁగొని, యాలరి బ్రాహ్మణుఁడు నందితాత్ముం డగుచున్. 64

* అమాయకపు మాటలాడుతూ అందమైన కనుముక్కు తీరుగలిగి చక్కటి ఫాలభాగం గల ఆ పిల్లవాణ్ణి జూచి ఆ దుష్ట బ్రాహ్మణుడు సంతుష్టాత్ముడై మురిసిపోతూ ముద్దులాడసాగాడు.

క. అత్యంత పాన భోజన, కృత్యంబులఁ బొత్తు గలిగి క్రీడలఁ దత్సాం
గత్యంబు వదల కాగత, మృత్యువుఁ గన నేరఁ డయ్యె మిక్కిలి జడుఁడై. 65

* నారాయణుడు ప్రక్కన కూర్చుండనిదే భోజనం చేయడు. నీళ్లు తాగడు. ఆటపాటలలో సైతం వాడితో కలిసి ఆడుతూ పాడుతూ కాలం గడపసాగాడు. ఆ పారవశ్యంలో అజామిళుడు రాబోవు మరణాన్ని కూడా తెలుసుకోలేక పోయాడు.

తే. తెలియ కీ రీతి నతఁడు వర్తింపుచుండ, భయద మగు మృత్యుకాలంబు ప్రాప్తమైన
భూరి వాత్సల్య వృత్తి న ప్పుత్రుఁ దలఁచి, యాత్మఁ బ్రలపించు నారాయణా యటంచు. 66

* ఈ విధంగా ఆ భూసురుడు కాలచక్రగమనాన్ని గమనించ కుండా కాలక్షేపం చేస్తుండగా అతడికి భయంకరమైన మరణకాలం ప్రాప్తించింది. అప్పుడు అతడు ప్రేమాతిశయంతో తన కుమారుణ్ణి తలచుకొని "నారాయణా!"అంటూ పెద్దగా కేక పెట్టాడు.

వ. అప్పుడు. 67

క. కింకరుల ధర్మరాజ వ, శంకరుల దురంత దురిత సమధిక జన నా
శంకరుల సకలలోక భ, యంకరులను గనియె నింద్రియాకులుఁ డగుచున్. 68

* ఆ సమయంలో అత్యంత పాపాత్ములను పట్టి బంధించి బాధించటానికి వచ్చిన సకలలోక భయంకరులైన యమకింకరులు అతడికి కన్పించారు. వాళ్లను చూడగానే వాడిగుండెలు చెదరిపోయాయి.

క. ఘాతకుల దండ దండిత, పాతకుల మహోగ్ర కర్మ భర నిష్కరుణా
జాతకులఁ బ్రేతనాయక, దూతక సంతతుల నతఁడు దూరమునందున్. 69

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

మ. కనియెన్ బ్రాహ్మణుఁ డంత్యకాలమున వీఁకన్ రోషనిష్ఠ్యూతులన్
ఘనపీనోష్ఠ వికారవక్త్ర విలస ద్గర్వేక్షణోపేతులన్
జన సంత్రాస కరోద్యతాయత సుపాశ శ్రేణికా హేతులన్
హననవ్యాప్తి విభీతులన్ ముపుర నాత్మానేతలన్ దూతలన్. 70

* జీవులను హింసించేవారూ, పాపులను భయంకరంగా దండించేవారూ, దయాదాక్షిణ్యాలు లేనివారూ, ఉగ్రస్వరూపులూ అయిన యమకింకరులను అజామిళుడు దూరంగా చూచాడు. అంత్యకాలంలో అతడికి ముగ్గురు దూతలు కన్పించారు. వాళ్ళు కోపంతో నిప్పులు గక్కుతున్నారు. లావుపాటి పెదవులతో వికారమైన ముఖాలతో క్రూరమైన చూపులతో మీదికి దూకుతున్నారు. వారిచేతుల్లో భయంకరాలైన త్రాళ్లూ కత్తులూ కటారులూ పైకిలేస్తూ ప్రాణాలు తీయటానికి సిద్ధంగా ఉన్నాయి.

వ. ఇట్లతివికృత తుండ గండభాగ విషమ వివృత్త నేత్రులు, నతి పుష్ట నిష్ఠుర తనుయష్టి సంవేష్టిత మహోర్ధ్వరోములు, నభ్యస్త సమస్త జీవాపహరణ కరణ ప్రశస్త హస్త విన్యస్త పాశధారులు నగు యమభటుల ముప్పురం గనుంగొని యజామిళుండు వికలేంద్రియుండును, వికంపిత ప్రాణుండును వికృతలోచనుండును, విహ్వాలాత్మకుండు నై. 71

* మిక్కిలి వికారమైన ముక్కులూ, తెగబలిసిన బుగ్గలూ, వికృతంగా తిరుగుతున్న మిడిగ్రుడ్లూ, కండలు తిరిగిన కర్కశదేహాలూ, నిక్కపొడుచుకొన్న రోమాలూ గల యమకింకరులు అజామిళునికి కన్పించారు. వారి చేతులలో ప్రాణుల ప్రాణాలను బలవంతంగా అపహరించే భయంకర కాలపాశాలు ఉన్నాయి. అటువంటి యమభటులను చూడగానే అజామిళుని ఇంద్రియాలు పట్టుతప్పాయి. ప్రాణాలు కంపించాయి. నిలువుగ్రుడ్లు పడ్డాయి. అతడి ఆత్మ గిలగిల లాడింది.

క. దూరమున నాడు బాలుఁడు, బోరనఁ దన చిత్తసీమఁ బొడగట్టిన నో
నారాయణ! నారాయణ!, నారాయణ! యనుచు నాత్మనందను నొడివెన్. 72

* ఆ క్షణంలో దూరంగా ఆడుకొంటూ ఉన్న అతడి చిన్న కుమారుడు అతడి హృదయసీమలో గోచరించాడు. వెంటనే "నారాయణా! నారాయణా! నారాయణా!"అంటూ తన కుమారుణ్ణి పిలిచాడు.

చ. మరణపువేల న ద్దనుజమర్దను సంస్మరణంబు సేయఁ ద
త్పరిసరవర్తు లాత్మపరిపాలకు నామము నాలకించి ని
ష్ఠురగతి నేగుదెంచి పొడసూపి యదల్చిరి కాలుదాసులన్
ఖరతరభాషులన్ వికట కల్పిత వేషుల దీర్ఘ రోషులన్. 73

* ఆ విధంగా అజామిళుడు మరణసమయంలో నారాయణ నామస్మరణ చేస్తూండగా ఆ పరిసరాలలో తిరుగుతున్న దేవదూతలు తమ ప్రభువు నామాన్ని విన్నారు. మిక్కిలి వేగంతో అక్కడికి వచ్చారు. వికృతవేషాలతో అధికరోషాలతో పెద్దగా కేకలు వేస్తున్న యమకింకరులను అడ్డగించారు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. దాసీభర్త నజామిళ, భూసురుఁ దత్తనువువలన బోరన వెలికిం
దీసెడు యమభటులను బోఁ, ద్రోసిరి శ్రీవరుని కూర్మిదూతలు కడిమిన్. 74

* దాసీ భర్త అయిన అజామిళుని శరీరంనుండి పాశాలతో ప్రాణాలను బయటికి గుంజుతున్న యమభటులను భగవంతుని దూతలు బలవంతంగా పడద్రోశారు.

-: విష్ణుదూత యమదూతల సంవాదము. :-

వ. ఇట్లు విష్ణుదూతల వలన నిర్ధూత ప్రయత్నులై యమదూత లిట్లనిరి. 75

* ఈ విధంగా తమ ప్రయత్నాన్ని భగ్నం చేసిన విష్ణుదూతలతో యమదూతలు ఇట్లా అన్నారు.

క. ఎవ్వనివారలు? మాతోఁ, జివ్వకుఁ గత మేమి? యిట్లు చిక్కినవానిం
గ్రొవ్వున విడిపించితి; రిఁక, నవ్వులకో? జముని శాసనంబులు జగతిన్. 76

* అయ్యా! మీరెవ్వరి భటులు? మాతో కలహానికి తలపడ్డా రెందుకు? మా చేతిలో చిక్కినవాణ్ణి మీరు వీరావేశంతో విడిపించారు. ప్రపంచంలో ఇక యముని శాసనాలు నవ్వులాటకే నన్నమాట!

వ. అదియునుం గాక. 77

సీ. ఎవ్వరు మీ రయ్య! యీ భవ్యరూపముల్ కన్నుల కద్భుతక్రమ మొనర్చె;
దివిజులో భువిజులో? దేవతాప్రవరులో? సిద్ధులో? సాధ్యులో? చెప్పరయ్య!
దళిత పాండుర పద్మదళ దీర్ఘ నేత్రులు వర పీత కౌశేయ వాసు లరయ
గండమండల నటత్కుండల ద్వయులును బటు కిరీటప్రభా భాసితులును

తే. భూరి పుష్కర మాలికా చారువక్షు, లమిత కోమల నవయౌవ నాధికులును
బాహు కేయూర మణిగణ భ్రాజమాన, ఘన చతుర్భుజు లభ్రసంకాశ రుచులు. 78

* ఆ మాట అట్లా ఉంచండి. ఇంతకూ మీరెవ్వరో చెప్పండి? మీ శుభకరమైన రూపాలు మా కన్నులకు ఆశ్చర్యాన్ని కల్గించాయి. మీరు నింగిలోని వారా? నేలమీది వారా? దేవతలా! సిద్ధులా? సాధ్యులా! వికసించిన తెల్ల తామర రేకులవంటి విశాల నేత్రాలు కలవారూ, శ్రేష్ఠమైన పసుపు పచ్చని పట్టు వస్త్రాలను ధరించిన వారూ, చెక్కిళుల యందు నాట్యమాడే కుండలాలు ధరించినవారూ, కిరీటాలతో ప్రకాశించేవారూ, మెట్టదామర మాలలతో అందమైన రొమ్ములు కలవారూ, మిక్కిలి సుకుమారమైన యౌవన ప్రాయంలో ఉన్నవారూ, రత్న ఖచితాలైన భుజకీర్తులతో విరాజిల్లే నాలుగు భుజాలు కలిగినవారూ, నీలమేఘాల వంటి దేహచ్ఛాయలు కలవారూ అయిన మీరు ఎవ్వరు?

క. ధనువులు నిషంగచయములు, కన దంబుజ శంఖ చక్ర ఖడ్గ గదా సా
ధనములు ధరయించిన మీ, తనువులు లోకముల కద్భుతం బొనరించెన్. 79

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ధనుస్సులూ, అమ్ములపొదులూ, పద్మం, శంఖం, చక్రం, ఖడ్గం, గద మొదలైన ఆయుధాలూ ధరించిన మీ స్వరూపాలు లోకాలకు అచ్చెరువు గొల్పుతూ ఉన్నాయి.

క. శాంతంబు లైన మీ తను, కాంతులు జగములను దిశలఁ గలిగిన బహుళ
ధ్వాంతములఁ బాఱఁదోలుచు, సంతస మొనరించె నిపుడు సర్వంకషమై. 80

* శాంతంతో కూడిన మీ శరీరకాంతులు లోకమంతటా నిండి దిగంతాలు వ్యాపించే కారుచీకటులను పారదోలుతూ సంతోషాన్ని కల్గించుతున్నాయి.

వ. ఇట్లఖిల లోకానందకర క్రమాకారులు, నఖిల విభ్రాజమాన తేజో దుర్నిరీక్ష్యమాణులును, నిఖిలధర్మ పాలురునగు మీరు ధర్మ పరిపాలుర మమ్ము నడ్డపెట్టం గతం బేమి? యనిన మందస్మిత కందళిత ముఖారవిందులై గోవిందుని కందువ మందిరంబు కావలి వారలు వారివాహ గంభీర నిర్ఘోష పరిపోషణంబులైన విశేషభాషణంబుల నిట్లనిరి. 81

* లోకాలన్నింటికి ఆనందాన్ని కలిగించే సుందర విగ్రహాలు కలవారూ, చూచుటకు సాధ్యం కాని తేజస్సుతో విరాజిల్లుతున్న వారూ, సర్వధర్మాలను పాలించు వారైన మీరు యమధర్మరాజు దూతలమైన మమ్ములను అడ్డగించడానికి కారణ మేమిటని ప్రశ్నించిన యమదూతలను చూచి చిరునవ్వు చిందుతున్న ముఖారవిందాలు కలవారై గోవిందుని దూతలు మేఘగంభీర భాషణాలతో ఇలా అన్నారు.

ఉ. మీరు పరేతనాయకుని మేలిమి దూత లటేనిఁ బల్కుఁ డా
తోరపుఁ బుణ్యలక్షణము, దుష్కృతభావము, దండకృత్యమున్
బీరముతోడ నీతని కభీష్టనివాసము, పూని దండ్యు లె
వ్వారలు? సర్వభూతములొ? వారక కొందఱు పాపకర్ములో? 82

* ఐతే మీరు పరేతనాయకుడైన యముని కింకరు లన్నమాట. మంచిది! అలా అయితే పుణ్య లక్షణాలనూ పాపస్వరూపాన్నీ వివరించండి. ఎవరు దండింప తగినవారో ఎవరు కారో తెల్పండి. వీని నివాస స్థానమెక్కడో వెల్లడించండి. జగత్తులోని సర్వప్రాణులూ దండనీయులో లేక పాపకర్ములు మాత్రమే దండనీయులో విశదీకరించండి.

వ. అనిన యమభటు లి ట్లనిరి 83

* విష్ణుదూతల పలుకులు విని యమదూతలు ఈ విధంగా అన్నారు.

క. వేద ప్రణిహితమే యను, మోదంబుగ ధర్మ మయ్యె మున్ను, త దన్యం
బేది యగు నది యధర్మం, బాదియు హరిరూపు వేద మన విను కతనన్. 84

* వేదాలలో ఏది కర్తవ్యమని చెప్పబడిందో అదే అందరికీ ఆమోదకరమైన ధర్మం. అంతకంటే వేరైనది అధర్మం. వేదం సాక్షాత్తూ నారాయణ స్వరూపమని పెద్దలు చెప్పగా విన్నాము.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సీ. ఎవ్వనిచేఁ దన యిరవొందు త్రిగుణ స్వభావమైనట్టి యీ ప్రాణిచయము
లనుగుణ నామక్రియా రూపములచేత నెంతయుఁ దమయంత నెఱుఁగఁబడును
నర్యముం డనలంబు నాకాశమును ప్రభంజనుఁడు గోచయమును శశధరుండు
సంధ్యలు దినములు శర్వరీచయములు కాలంబు వసుమతీ జాలములును

తే. దేహధారికి సాక్షులై తెలుపుచుండ, దండన స్థాన విధము సద్ధర్మగతియుఁ
దగుల మీ రీ క్రమానురోధనము చేసి, యఖిల కర్ములు దండార్హు లరయ నెపుడు. 85

* ఎవని వలన సత్త్వరజస్తమో గుణమయులైన జీవులు ఏర్పడు తున్నారో, ఎవని వలన ఈ జీవులు తమకు అనుగుణమైన గుణాలనూ, నామాలనూ, ప్రవర్తనలనూ, ఆకారాలనూ పొందుతున్నారో, ఎవని వలన ఈ విషయం తెలియబడుతున్నదో ఆ నారాయణు డంతర్యామియై సర్వప్రాణులందూ నిండి ఉన్నాడు. సూర్యుడు, అగ్ని, ఆకాశం, వాయువు, చంద్రుడు, సంధ్యలు, పగళ్లు, రాత్రులు, కాలం, భూమి- ఇవన్నీ ఈ దేహధారులైన జీవుల సర్వకర్మలకూ సాక్షులు. వీని సాక్ష్యాన్ని అనుసరించే ధర్మాధర్మాల నిర్ణయం జరిగి అధర్మపరులు దండింప బడతారు. ఇప్పుడు మీరు ఈ క్రమపద్ధతికి అడ్డు తగిలారు. కర్మబద్ధులైన జీవులందరూ దండింప దగినవారే అవుతున్నారు.

తే. కోరి కర్మంబు నడపెడువారి కెల్లఁ, గలిత శుభములు నశుభముల్ గలుగుచుండు!
నరయఁగా దేహి గుణసంగి యైన యపుడె, పూని కర్మంబు సేయక మానరాదు. 86

* విధివిహితములైన కర్మలు తప్పక చేయవలసిందే. కాని చేయవలసిన కర్మలు కాకుండా, కావలెనని కోరి కొన్ని కర్మలను చేసే వారు కొందరున్నారు. అటువంటివారికి ఆ కర్మల ననుసరించి శుభాలు కానీ అశుభాలు కానీ ప్రాప్తిస్తూ ఉంటాయి. దేహధారులకు సత్త్వరజస్తమో గుణ సంపర్కం తప్పదు. అందువల్ల దేహి అయిన ప్రతిజీవీ కర్మ చేయకుండా ఉండలేడు.

క. ప్రకృతమునఁ దా నొనర్చిన, సుకృతము దుష్కృతము నెంత చూడఁగ నంతే
వికృతిఁ గని యనుభవించు, న్నకృతమతిన్ ద త్ఫలంబు నతి నిపుణుండై. 87

* ఈ జన్మలో ప్రస్తుతం తాను ఎంత సుకృతం చేస్తాడో, ఎంత దుష్కృతం చేస్తాడో ఆ పుణ్యపాపాల పరిమాణాన్ని అనుసరించే భవిష్యత్తులో ఫలాలు ప్రాప్తిస్తాయి. ఆ జన్మలో ఆయా సుకృత దుష్కృత ఫలితాలను తప్పనిసరిగా అనుభవిస్తాడు.

వ. మఱియు వినుండు, జన్మంబు శాంత ఘోర మూఢ గుణంబులచేత నైనను, సుఖదుఃఖ గుణంబుల చేత నయినను, ధార్మికాది గుణంబులచేత నైనను, సకల భూతంబులు త్రైవిధ్యంబు నే ప్రకారంబునం బొందు, నా ప్రకారంబున జన్మాంతరంబునం బొందుచుండు, దేవుండైన యముండు సర్వ జీవాంతర్యామియై ధర్మాధర్మయుక్తంబైన పూర్వరూపంబులను మనస్సుచే విశేషంబుగఁ జూచుచుండి,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వాని కనురూపంబులఁ జింతింపుచుండు. అవిద్యోపాధి జీవుండు తమోగుణయుక్తుండై ప్రాచీన కర్మంబుల నేర్పడ్డ వర్తమాన దేహంబు, నే నని తలంపుచుండి, నష్ట జన్మస్మృతి గలవాఁడై పూర్వాపరంబు లెఱుంగం జాలకుండు. మఱియుఁ గర్మేంద్రియములచేతఁ గర్మంబులఁ జేయుచుండి, జ్ఞానేంద్రియంబుల చేతఁ దమోవిషయంబు లయిన శబ్దస్పర్శ రూప రసగంధంబుల నెఱుంగుచుండి, పదియాఱవది యైన మనంబుతోఁ గూడి, పదియేడవవాఁ డగుచుండి, షోడశోపాధ్యంతర్గతుం డై యొక్కరుం డైన జీవుండు, సర్వేంద్రియ విషయ ప్రతి సంధానంబు కొఱకు జ్ఞానేంద్రియ కర్మేంద్రియ మనోవిషయంబులం బొందుచుండి, షోడశ కళలం గలిగి, లింగ శరీరం బనంబరఁగి, గుణత్రయకార్యం బను నిమిత్తంబున హర్షశోక భయంబుల నిచ్చుచున్న సంసారంబు ధరియింపుచుండు. అజిత షడ్వర్గుండైన దేహి కర్మంబు లొల్లని బుద్ధి నెఱింగియు, వినియుఁ, గర్మంబులు సేయుచుండి, తన సంచార కర్మంబునం జుట్టుకొన్న పసిరికాయ పురువునుం బోలె నిర్గమోపాయం బెఱుంగక నాశంబు నొందుచుండు. వర్తమాన వసంతాది కాలంబు, భూత భావి వసంతకాల యోగ్యం బైన పుష్ప ఫలాదులు తత్కాల జ్ఞాపకంబు నెట్లు సేయు, నట్లు భూత భావి జన్మంబులకు ధర్మాధర్మంబులు నిదర్శనంబులు సేయుచుండు. ఒక్కనరుండు నొక క్షణంబును గర్మంబుఁ జేయకుండువాఁడు లేఁడు. పూర్వసంస్కారంబులం గల గుణంబుల చేతఁ బురుషుం డవశుండు గావునఁ బలిమిఁ గర్మంబులు సేయింపబడుచుండు. అవ్యక్తనిమిత్తంబు నొంది తదనురూపంబు లైన స్థూల సూక్ష్మ శరీరంబులు మాతా పితృ సదృశంబు లగుచుండు. ఇట్టి విపర్యయంబు పురుషునికిఁ బ్రకృతి సంగమంబునం గలుగుచుండు. ఆ ప్రకృతి పురాణ పురుషుం డైన య ప్పరమేశ్వరుని సేవించినఁ దలంగుచుండు. 88

* ఇంకా వినండి. ఈ లోకంలో ప్రాణులు గుణత్రయ సంబంధంచేత మూడు విధాలుగా ఉంటారు. శాంతస్వభావులు, ఘోర స్వభావులు, మూఢస్వభావులు అని. వీరిలో శాంతస్వభావులు ధర్మమార్గంలో ప్రవర్తిస్తూ సుఖపడతారు. ఘోరస్వభావులు కూడని మార్గాలలో నడచి నానాకష్టాల పాలవుతారు. మూఢ స్వభావులు కొంతమంచిగా కొంత చెడుగా ప్రవర్తిస్తూ సుఖ దుఃఖాలను కొని తెచ్చుకుంటారు. వారి ప్రవర్తనలకు అనుగుణంగానే వారికి రాబోవు జన్మలు ప్రాప్తిస్తాయి.

ధర్మస్వరూపుడైన యముడు సమస్త జీవులలో అంతర్యామిగా ఉంటాడు. అలా ఉండి ఆ యా జీవుల ధర్మాధర్మాల స్వరూపాలను విశేష దృష్టితో గమనిస్తూ వాటికి అనురూపమైన మార్గాలను కల్పిస్తుంటాడు. అజ్ఞానము ఉపాధిగా గల జీవుడు తమోగుణంతో కూడినవాడై పూర్వకర్మలచేత ఏర్పడిన ఇప్పటి ఈ దేహమే తానని భావిస్తాడు. అందువల్ల పూర్వజన్మ స్మృతిని కోల్పోతాడు. కాళ్లు, చేతులు మొదలైన కర్మేంద్రియాలతో ఏవేవో కర్మలు చేస్తుంటాడు. కన్నులు, చెవులు మొదలైన జ్ఞానేంద్రియాల ద్వారా జ్ఞానాన్ని సముపార్జించకుండా కేవలం శబ్దస్పర్శ రూపరసగంధాలను మాత్రమే గ్రహిస్తుంటాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

అయిదు కర్మేంద్రియాలు, అయిదు జ్ఞానేంద్రియాలు, అయిదు తన్మాత్రలు, ఒక మనస్సు మొత్తం పదునారు, జీవుడు పదునేడవవాడై ఈ పదునారు ఉపాధులతో సంబంధ సంస్పర్శలు కలిగి సంసార బంధాలలో చిక్కుకొని ఉక్కిరి బిక్కిరి అవుతుంటాడు. పది ఇంద్రియాలు పంచ తన్మాత్రలు, మనస్సు అనే పదునారు కళలతోకూడి గుణత్రయ విశిష్టమైన లింగశరీరం సత్త్వగుణంవల్ల హర్షాన్నీ, రజోగుణంవల్ల శోకాన్నీ, తమోగుణంవల్ల భయాన్నీ జీవునికి కలిగిస్తుంది.

ఈ విధంగా కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాలనే అరిషడ్వర్గాన్ని జయించలేక సంసార బద్ధుడైన జీవుడు కర్మలు బంధహేతువు లని తెలిసి కూడా పూర్వజన్మ సంస్కార ప్రాబల్యం వల్ల ఇష్టం లేక పోయినా బలవంతంగా కర్మలు చేస్తున్నాడు. పట్టుపురుగు తన నోటిలో నుండి వచ్చిన దారాలతోనే తన చుట్టూ ఒక గూడు అల్లుకొని దానిలో నుండి బయటపడే మార్గంలేక నశించినట్లే జీవుడు స్వయంగా తనచుట్టూ ఏర్పరచుకొన్న కర్మబంధాలలో చిక్కి స్రుక్కి సురిగి పోతున్నాడు.

వర్తమానకాలంలో మనముందు నడుస్తున్న వసంతం మొదలైన ఋతువుల స్వరూపస్వభావాలను బట్టి జరిగిపోయిన, జరుగనున్న వసంతాదులలోని పుష్పాలను, ఫలాలను, శీతోష్ణ స్థితులను ఊహిస్తాము. అదే విధంగా జీవుని వర్తమాన జీవితంలోని నడవడిని బట్టి అతడు పూర్వ జన్మంలో ఎట్లా ఉండేవాడో, రాబోవు జన్మలో ఎట్లా ఉంటాడో నిర్ణయింపవచ్చు.

ఏ జీవి అయినా ఒక్క క్షణకాలం కూడా కర్మచేయకుండా ఉండలేడు. పూర్వజన్మ సంస్కారానికి అనుగుణంగానే పురుషుని గుణాలు ఉంటాయి. ఆ గుణాలు అతణ్ణి లొంగతీసుకొని అతనిచేత బలవంతంగా కర్మలు చేయిస్తుంటాయి. అవ్యక్తమైన ఆ పూర్వజన్మ సంస్కారం నుండి జీవుని స్థూల సూక్ష్మ శరీరాలు ఏర్పడుతుంటాయి. అవి అప్పటి తల్లిదండ్రుల పోలికలను సంతరించుకుంటాయి.

పురుషునికి విచిత్రమైన ఈ విపర్యయం ప్రకృతి సంబంధంవల్ల కలుగుతుంది. సంసార కారణమైన ఈ ప్రకృతిని తొలగించుకోవాలంటే పురాణ పురుషుడైన పరమేశ్వరుని సంసేవనం తప్ప మరోమార్గం లేదు.

సీ. కావున నితఁడు సత్కర్మ వర్తనమున భూదేవకులమునఁ బుట్టినాఁడు
దాంతుఁడై శాంతుఁడై ధర్మసంశీలుఁడై సకల వేదంబులఁ జదివినాఁడు
అనయంబు గురువుల నతిథులఁ బెద్దలఁ జేరి శుశ్రూషలు చేసినాఁడు
సర్వభూతములకు సమబుద్ధియై చాల బహు మంత్ర సిద్ధులుఁ బడసినాఁడు

తే. సత్యభాషణ నియమంబు జరపినాఁడు, నిత్యనైమిత్తికాదుల నెఱపినాఁడు
దండి లోభాది గుణములఁ దరపినాఁడు, మంచిగుణములు దనయందు మరపినాఁడు. 89

* ఈ అజామిళుడు పూర్వజన్మంలో మంచిపనులు చేసి చక్కగా ప్రవర్తించినవాడై బ్రాహ్మణకులంలో జన్మించినాడు. ఇంద్రియాలను జయించి శాంతచిత్తుడై ధర్మమార్గాన నడచుకుంటూ వేదాలన్నింటినీ

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

పఠించాడు. సర్వదా గురువులనూ, అతిథులనూ, పెద్దలనూ ఆశ్రయించి సేవలు చేశాడు. సర్వజీవులయందును సమబుద్ధి గలవాడై ఎన్నెన్నో మంత్రసిద్ధులను పొందినాడు. సత్యసంధుడై నియమంగా నిత్యకృత్యాలను నైమిత్తిక కర్మలనూ నెరవేర్చాడు. లోభం మొదలైన దుర్గుణాలను విడిచి సద్గుణాలనే తన యందు నిల్పుకున్నాడు.

క. సతతాచార సమంచిత, మతియై సుజ్ఞానములకు మరగెడి తఱి నా
యతగతి నాతని కంగజ, మతమై నవయౌవనాగమం బెడ సొచ్చెన్. 90

* సంతతమూ సదాచారాన్ని పాటించే బుద్ధిగలవాడై ఉత్తమమైన జ్ఞానమార్గాన్ని అవలంబించే సమయంలో మదనోన్మాదాన్ని కలిగించే నవయౌవనం అతడి హృదయంలో జొరబడింది.

సీ. కడకంట యౌవనగర్వంబు వొడ గట్టె మదిలోన నుద్రేకమదము దొట్టెఁ
గడు మేనఁ గామవికారంబు దలసూపె ముఖమునఁ జిఱునవ్వు మొలకలెత్తె
నతిపుష్టి నిష్ఠురం బయ్యె దేహం బెల్లఁ గచభారమున నెఱికప్పు మెఱసె
కటిభారమున నూరుకాండముల్ జిగి మీఱె బాహుశాఖలు దీర్ఘభంగిఁ దోఁచె

తే. నురము విపుల మయ్యె నుల్లసద్వరకాంతి, పూర మంగకమునఁ బొందుపడియె
భూరితేజుఁ డైన భూసురాన్వయునకు నభినవైక యౌవ నాగమమున. 91

* అభినవమైన యౌవనం ఆవిర్భవించిన సమయంలో అజామిళుడి కడకన్నుల్లో యౌవన గర్వం కానుపించింది. మనస్సులో ఉద్రేకం ఉప్పొంగింది. శరీరమంతటా కామవికారం తలచూపింది. మోముపై చిరునవ్వు మొలకెత్తింది. బాగా బలిసి దేహమంతా గట్టిపడింది. వెంట్రుకలు నల్లగా నిగనిగ మెరిశాయి. నడుము పెద్దదయింది. తొడలు నున్నపడ్డాయి. బాహువులు పొడవైనాయి. రొమ్ము విశాలమయింది. అవయవములన్నీ నవ నవ కాంతులతో మెరుస్తూ కుదురుకున్నాయి. ఈ విధంగా ఆ బ్రాహ్మణుడు యౌవనంలో అడుగుపెట్టి అధికతేజోవంతు డైనాడు.

క. హృదయమునఁ బొడము యౌవన, మదము వెలిం దోఁచుభంగి మానితరుచిఁ ద
ద్వదనమున నూఁగుమీసలు, పొదలుచుఁ గప్పడరి చూడఁ బొంకం బయ్యెన్. 92

* హృదయంలో మొలకెత్తిన యౌవనమదం బయటికి ఉబికి వచ్చిన విధంగా అందమైన ఆతని ముఖంపై నూనూగు మీసాలు మొలకెత్తి నల్లగా చూడముచ్చటగా కన్పించాయి.

వ. మఱియును. 93

క. తమ్మివిరిమీఁద వ్రాలిన, తుమ్మెద పంక్తియును బోలెఁ దోరపులీలం
గ్రమ్ముకొని విప్రతనయుని, నెమ్మొగమునఁ గానఁబడియె నెఱిమీసంబుల్. 94

* తామరపుష్పంమీద వ్రాలిన తుమ్మెదల బారులాగా ఆ బ్రాహ్మణ కుమారుని నెమ్మోముపై అందమైన మీసాలు క్రమ్ముకొని కానవచ్చాయి.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. అంత ననంగ బ్రహ్మతంత్రంబునకు వసంతుం డొనర్చు నంకురార్పణారంభంబునుం బోలె లలిత కిసలయ విసర ప్రసార భాసుర బహు పాదపాది పురోపవన పవన జవనప్రభావ పరికంపిత విట విటీజన హృదయ ప్రఫుల్ల పల్లవ భల్లంబును, ననూన ప్రసూన నిర్భర గర్భావిర్భూత సురభి పరాగపటల పటఘటిత నభోమండలంబును. నమంద నిష్యంద మరంద బిందుసందోహ కందళిత చిత్తమత్త మధుప సంకుల ఝుంకార ముఖరిత సకల దిశావలయంబును, నిరంతర ధారాళ రసభరిత పరిపక్వ ఫలానుభవ ప్రభవ సమ్మోదవాద శుకప్రముఖ పతంగ కోలాహలంబు నైన మధుమాసంబు సర్వజన మనోహరంబునై నిఖిల వనపాదపంబుల నలంకరించె. అయ్యవసరంబున నజామిళుండు పితృనిర్దేశం బునం గుశ సమిత్పుష్ప ఫలార్థంబు వనంబున కరిగి, తిరిగి వచ్చు సమయంబున నొక్క లతాభవనంబున. 95

* ఇంతలో వసంత ఋతువు వచ్చింది. మన్మథుడనే బ్రహ్మదేవుడు ప్రారంభించిన యజ్ఞానికి వసంతుడనే పురోహితుడు అంకురారోపణం చేసినట్లు ఉద్యానవనాలలోని చెట్లకొమ్మలు క్రొత్తచిగుళ్లు తొడిగాయి. వాయువేగానికి కదలుతున్న ఆ చిగురాకులు కంపించుతున్న జారజారిణీ జనహృదయాలలో గ్రుచ్చుకొనే బాకులు లాగా ఉన్నవి. చక్కగా వికసించిన పువ్వులలో నుండి చేలరేగిన పుప్పొడి దుమారాలు ఆకాశాన వ్రేలాడగట్టిన చాందినీలవలె ప్రకాశిస్తున్నాయి. పూలలో చిందుతున్న మకరంద బిందువుల విందులతో మైమరచిన మధుకరాల మధుర ఝుంకార నాదాలతో దిక్కులన్నీ పిక్కటిల్లు తున్నాయి. బాగా పండి పగిలిన ఫలాలను ఆరగిస్తూ ఆనందంతో చిలుకలు మొదలైన పక్షులు కలకల ధ్వనులు చేస్తున్నాయి. ఈ విధంగా అందరికీ ఆనంద దాయకమైన మధుమాసం చెట్లన్నింటికీ క్రొత్తసొగసులు చేకూర్చింది. ఆ సమయంలో అజామిళుడు తన తండ్రి ఆజ్ఞానుసారం దర్భలూ, సమిధలూ, పుష్పాలూ, పండ్లూ తీసుకొని రావటం కోసం తోటలోనికి వెళ్లి తిరిగివస్తూ ఒక దట్టమైన పొదరింట్లో ఒక దృశ్యాన్ని తిలకించాడు.

క. బద్ధానురాగయై స్మర, యుద్ధంబున కలరు బుద్ధి నురు కామకళా
సిద్ధ యగు వృషలితోఁ బ్రియ, వృద్ధిం దగఁ గూడియున్న విటు నొరుఁ గాంచెన్. 96

* ఆ పువ్వుటీరంలో పొంగిపొరలే కామోద్రేకంతో, అంతకంతకు అతిశయించుతున్న ఆసక్తితో రతిక్రీడలలో చతురురాలైన తన ప్రియురాలితో ఆనందిస్తున్న ఒకానొక కాముకుణ్ణి అజామిళుడు అవలోకించాడు.

క. భటునిన్ రతిశాస్త్ర కళా, ర్భటునిన్ వర యౌవనానుభవ మదవిభవో
ద్భటునిన్ సురతేచ్ఛా సం, ఘటునిన్ విగతాంబరోరుకటునిన్ విటునిన్. 97

* ఆ జారుడు రతిశాస్త్రంలో ఆరితేరినవీరుడు. నవయౌవనంలో కామోన్మత్తుడై ఉన్నాడు. సంభోగకాంక్షతో తహతహ లాడుతున్నాడు. మొలమీద గుడ్డ జారిపోవడం కూడా తెలియనంత మత్తులో ఉన్న ఆ జారపురుషుణ్ణి అజామిళుడు చూచాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

శా. హాలా ఘూర్ణిత నేత్రతో మదన తంత్రారంభ సంరంభతో
ఖేలాపాలన యోగ్య భూవిభవతోఁ గీర్ణాలకాజాలతో
హేలాలింగన భంగి వేషవతితో నిచ్ఛావతీ మూర్తితోఁ
గేళిం దేలుచునున్న వానిఁ గనెఁ బుంఖీభూత రోమాంచుఁడై 98

* వాడితో క్రీడిస్తున్న ఆడది కల్లుతాగిన మైకంలో కనుగ్రుడ్లు త్రిప్పుతూ మళ్ళీ మళ్ళీ సంభోగం కోసం పై పైకి విజృంభిస్తున్నది. కనుబొమలు నాట్యం చేస్తున్నాయి. నుదుటిమీద ముంగురులు చెదురుతున్నాయి. ఆలింగనం కోసం వేగిర పడుతు వివిధ భంగిమలు ప్రదర్శిస్తున్నది. మూర్తీభవించిన కామవాంఛలాగున ఉన్న ప్రియురాలితో శృంగారకేళిలో తేలియాడుతున్న అతణ్ణి తిలకిస్తున్న అజామిళుడికి శరీరం పులకించింది.

క. కలికి వగ మదన కదనపుఁ, బలుకుల కలకలము బెడఁగు వడు మేఖల ము
వ్వల రవళిఁ దగిలి గతిగొనఁ, గలకంఠి రతంబు సలుపు గమకముఁ గనియెన్. 99

* రతి పారవశ్యంలో ఆ సొగసుకాని కంఠంలోనుండి ఏవేవో అవ్యక్త మధురధ్వనులు వినిపించుతున్నాయి. ఆ శబ్దాలకు ఆ అందకత్తె నడుమున కదులుతున్న ఒడ్డాణపు మువ్వ సవ్వడి లయ తప్పకుండా తాళం వేస్తున్నది. ఈ విధంగా తన ప్రియునితో సురత క్రీడలో ఆసక్తురాలై ఉన్న ఆ వెలయాలి తమకాన్నీ గమకాన్నీ అజామిళుడు కనుగొన్నాడు.

క. కవకవనై పదనూపుర, రవరవ లాగుబ్బుకొన్న రతిపతి గతులం
జివచివనై విటు చెవులకు, రవళిన్ రతిసల్పు రతుల రవరవఁ గనియెన్. 100

* ఆ వెలయాలి కాలి అందెలు ఘల్లు ఘల్లుమని ఒకదానితో ఒకటి పోటీపడి ధ్వనిస్తూన్నాయి. ఆ అందెల చప్పుళ్లు విటునికి వీనుల విందుగా వినిపించుతున్నాయి. ఇలా ఒకరిపైకి ఒకరు ఎగబడి సాగించుతున్న సంభోగ చమత్కారాలను అజామిళుడు ఆలోకించాడు.

చ. కురు లళికంబుపై నెగయఁ గ్రొమ్ముడి వీఁడగ గుబ్బదోయిపై
సరములు చౌకళింపఁ గటిసంగతి మేఖల తాళగింప స
త్కర వర కంకణావళులు గర్జిలఁ గౌ నసియాడ మీఁదుగా
మరుని వినోదముల్ సలిపె మానిని యౌవన గర్వరేఖతోన్. 101

* కురులు కనుబొమలపై ఎగురుతుండగా, కొప్పుముడి వీడగా, వక్షోజాలపై ముత్యాల సరాలు నాట్యమాడగా, మొలనూలు చిరుగంటలు తాళం వేయగా అందాల కరకంకణాలు ధ్వనింపగా నడుం తూగాడగా యౌవనగర్వంతో ప్రియుని పైకొని ఆ మగువ మన్మథకేళి సల్పింది.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. మవ్వపు సుకుమారాంగిని, జవ్వని నుపగూహనాది సముచిత రతులన్
నివ్వటిలుదానిఁ గని మది, నువ్విళ్ళూరంగ మన్మథోద్దీపనుఁడై 102

* మిస మిస లాడే మృదువైన శరీరంగల దానిని నవయౌవన వతిని - కౌగిలింతలు మొదలైన శృంగార క్రీడలలో ఆరితేరిన దానిని ఆ వెలయాలిని చూచి అజామిళుడు కామోద్రేకంతో ఉవ్విళ్లూరాడు.

తరలము.

బహుళ దృక్పరిపాక మోహ నిబద్ధుఁ డౌచు మనంబులో
సహజ కర్మము వేదశాస్త్రము సాత్త్వికంబుఁ దలంచి త
న్నిహిత చిత్తము వట్టి పట్టఁగ నేరఁడయ్యె సదా మనో
గహనమందు మరుండు పావకు కైవడిన్ జరియింపఁగాన్. 103

* తేప తేపకూ ఏపుమీరిన ఆమె చూపులనే మోహపాశాలలో చిక్కుకొన్న ఆ బ్రాహ్మణ కుమారుడు నిత్యకృత్యాలైన వైదిక కర్మలనూ శాస్త్రపాఠాలనూ జపతపాలనూ మరచిపోయాడు. అతడి మనస్సనే అరణ్యంలో కామోద్రేకమనే కార్చిచ్చు చెలరేగ సాగింది. నియమబద్ధమైన అతడి చిత్తం పట్టు తప్పిపోయింది.

శా. ఆ లీలావతి గండపాళికలపై హాస ప్రసాదంబు పై
నాలోలాలక పంక్తిపై నొసలిపై నాకర్ణ దృగ్భాతి పై
హేలాపాది కుచద్వ యోరు కటిపై నిచ్చల్ పిసాళింపఁగా
జాలిం బొందుచు నాత్మఁ గుందుచు మనోజాతానలోపేతుఁడై 104

* అజామిళుడు ఆ క్షణం మొదలు ఆ అందాల భామ చిక్కని చెక్కిళ్లనూ, చక్కని చిరునవ్వునూ, కదలుతున్న ముంగురులనూ, నున్నని నుదురునూ, చెవులదాకా వ్యాపించిన వాల్గన్నులనూ, బిగువైన కుచాలనూ, విశాలమైన కటిప్రదేశాన్నీ, మాటి మాటికీ స్మరింపసాగాడు. అతడి మనస్సులో ఆమెను పొందాలనే కోరిక చెలరేగింది. దిగులుతో క్రుంగిపోయాడు. విచారించాడు. కామావేశానికి లోనైనాడు.

గీ. మఱి కులాచార వర్తన మాటు చేసి, పరగు పిత్రర్థములు దాని పాలు చేసి
సాధు లక్షణ గుణవృత్తిఁ జాలు చేసి, లోలలోచన పసఁ జెంది లోలుఁ డయ్యె. 105

* కులాచార మర్యాదలను కూలద్రోశాడు. తండ్రిగారు సంపాదించిన ఆస్తి నంతటినీ దానిపాలు చేశాడు. సాధులక్షణాలైన సద్గుణాలను విడనాడాడు. బాగా రుచి మరగి ఆ వాలుగన్నుల వెలయాలి అందచందాలకు లొంగిపోయాడు.

క. శ్యామఁ గుసుమాస్త్ర ఖేలన, కామఁ గులస్త్రీలలామఁ గమనీయగుణ
స్తోమ నిజభామ నొల్లక, ధామంబున డించి క్రించుఁదనమునఁ బొడవై. 106

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఇంటి వద్ద తనభార్య ఉన్నది. ఆమె ఎంతో సౌందర్యవతి. సుగుణవతి. సౌభాగ్యవతి. నవయౌవనవతి. అటువంటి అందాలరాశిని విడిచిపెట్టి ఆ పరమ మూర్ఖుడు సిగ్గుఎగ్గులు వదలి ఆ వెలయాలి ఇంటిలోనే కాపురం పెట్టాడు.

ఉ. బంధులఁ దిట్టి సజ్జనుల బాధలఁ బెట్టి యనాథకోటిఁ బెన్
బందెలు సుట్టి యీరములు పట్టి పథంబులు గొట్టి దిట్టయై
నిందల కోర్చి సాధులకు నిందితుఁడై గడియించు విత్త మా
సుందరి కిచ్చి మచ్చికలు సొంపెదఁ గూర్చి వసించెఁ దత్కృపన్. 107

* ఈ విధంగా అజామిళుడు చుట్టపక్కాలను దూషించాడు. సజ్జనులను ద్వేషించాడు. దిక్కులేని దీనులను చిక్కులపాలు చేశాడు. చిట్టచివరకు ధనం కోసం దారులు కాచి వచ్చేపోయ్యే జనాన్ని దోచుకున్నాడు. దొంగతనంలో ఆరితేరాడు. ఎవరు ఏ మనుకొన్నా ఎన్ని తిట్టినా లెక్కచెయ్యకుండా దారులకొట్టి సంపాదించిన ధనమంతా ఆ పడుపుకత్తె చేతుల్లో పోసి దానికి దాసుడై దాని దయా దాక్షిణ్యాలపై జీవింపసాగాడు.

సీ. సముచిత శ్రుతిచర్చ చర్చింప నొల్లక సతి కుచద్వయచర్చఁ జర్చసేయుఁ
దర్క కర్కశ పాఠ తర్కంబు గాదని కలికితోఁ బ్రణయ తర్కంబు సేయు
స్మృతి పదవాక్య సంగతిఁ గాక తత్సతి పదవాక్య సంగతిఁ బరఁగఁ జేయు
నాటకాలంకార నైపుణం బుడిగి త న్నాటకాలంకార పాటిఁ దిరుగుఁ

గీ. బరఁగఁ జిరకాల మీ రీతిఁ బాపనియతి, రమణ దాసీ కుటుంబ భారము వహించి
యది కుటుంబిని గాఁగఁ బాపాత్ముఁ డగుచు, నశుచియును దుష్టవర్తనుఁడై మెలంగె. 108

* సముచితమైన వేదాలను గూర్చి చర్చించడం మానివేసి ప్రియురాలి పాలిండ్లజంటపై చందనచర్చ సాగించాడు. తర్కశాస్త్ర పాఠాలను మాని ఉంచుకొన్న దానితో ప్రణయతర్కాలు ప్రారంభించాడు. ధర్మశాస్త్రాలలోని పదాలనూ వాక్యాలనూ చర్చింపక ఆమె పదాలనూ వాక్యాలనూ మెచ్చుకొని ముచ్చటించటం మొదలు పెట్టాడు. నాటకాలలోని అలంకారాలలోని నైపుణ్యాన్ని విడిచి ప్రియురాలి నటనలనూ అలంకారాలనూ వర్ణిస్తూ తిరుగ సాగాడు. చాలాకాలం ఈ ప్రకారంగా అజామిళుడు భ్రష్టాచారుడై ఆ వేశ్యకుటుంబ భారాన్ని మోస్తూ అదియే భార్యగా భావిస్తూ పాపచిత్తుడై మలినదేహుడై చెడు మార్గంలో ప్రవర్తింప సాగాడు.

క. అటు గానఁ బాపకర్ముని, గుటిలుని సుజనార్తు ధూర్తుఁ గ్రూరుని నే మా
రటమునఁ గొని యేగెద మం, తట దండమువలన నితఁడు ధన్యత నొందున్. 109

* అందువల్ల ఈ పాపాత్ముణ్ణి ఈ కుటిల చిత్తుణ్ణి, ఈ సజ్జన కంటకుణ్ణి - ఈ ధూర్తుణ్ణి - ఈక్రూరుణ్ణి మేము బలవంతంగా బంధించి తీసుకొని పోతున్నాము. ఇటు పిమ్మట ఇతడు తగిన దండనంవల్ల ధన్యుడౌతాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. ఇట్లు పలుకుచున్న యమదూతల వారించి, నయకోవిదులైన భగవద్దూత లిట్టనిరి. 110

* అని పల్కుతున్న యమభటులను నివారించి నీతి శాస్త్రపండితులైన భగవంతుని దూతలు ఈ విధంగా అన్నారు.

క. అవురా! ధర్మవివేక, ప్రవరుల పస గానఁ బడియెఁ బాపము పుణ్యో
ద్భవుల నదండ్యుల దండన, వివరం బొనరింపఁ బడియె విధి యెఱుఁగమిచేన్. 111

* ఆహాహా! ఏమి మీ తెలివితేటలు! మీయుక్తాయుక్త వివేకం, మీ ధర్మనిర్ణయ పాండిత్యం తెలిసిపోయింది. అదండ్యులైన పుణ్యపురుషులను దండించే మీ అజ్ఞానం వెల్లడయింది.

చ. సములును సాధులున్ విహితశాసనులున్ సుదయాళురున్ శుభో
త్తమగుణులైన యట్టి తలిదండ్రులు బిడ్డల కెగ్గు సేయుచోఁ
గ్రమమున వార లెవ్వరికిఁ గైకొని కుయ్యిడఁ జాలువారు సం
భ్రమమున మీ మనంబులఁ దిరంబుగఁ జర్చ యొనర్చి చూడుఁడా! 112

* సమబుద్ధి గలవారు, సాధువర్తనులు, నియమబద్ధులు, మంచి దయాపరులు, గొప్ప సుగుణాలు కల్గిన తల్లి దండ్రులే తమ బిడ్డలకు కీడు చేయ తలపెట్టితే ఇక ఆ బిడ్డలు ఎవరితో మొర పెట్టుకోగలరు? మీ మనస్సులలో మీరే కొంచెం ఆలోచించి చూడండి.

గీ. ఎఱుక గలుగు నాతఁ డేది యొనర్చిన, నదియ చేతు రితరు లైన వార
లతఁడు సత్య మిట్టి దనె నేని లోకంబు, తత్ప్రవర్తనమునఁ దగిలి యుండు. 113

* లోకంలో జ్ఞానం కలవాడు ఏది చేస్తే ఇతరులుకూడా దానినే చేస్తారు. ఆతడు దేనిని సత్యం అని నిర్ణయం చేస్తాడో లోకం దానినే నమ్మి అదే విధంగా ప్రవర్తించుతుంది.

గీ. నెమ్మిఁ దొడలమీఁద నిద్రించు చెలికాని, నమ్మఁదగినవాఁడు నయము విడిచి
ద్రోహబుద్ధిఁ జంపఁ దొడరునే? యెందైనఁ, బ్రీతి లేక ధర్మదూతలార! 114

* మీరు ధర్మదేవత దూతలుగదా! నమ్మి తన తొడలపై నిద్రించే మిత్రుణ్ణి నీతిని విడిచి ప్రీతిలేక ద్రోహబుద్ధితో ఎక్కడైనా ఎవ్వడైనా చంపపూనుకుంటాడా! మీరే చెప్పండి.

గీ. చిత్తమెల్ల నిచ్చి చెలితనంబున వచ్చి, నచ్చి కలయ మెచ్చి నమ్ముమానిఁ
గరుణ గలుగువాఁడుఁ గడుసౌమ్యుఁ డగువాఁడుఁ, జింతసేయ కెట్లు సెఱుప నేర్చు? 115

* స్నేహభావంతో వచ్చి, హృదయమంతా ఇచ్చి, తనకు బాగా నచ్చి, తనను మెచ్చి నమ్ముకున్న వ్యక్తికి దయాదాక్షిణ్యాలు గల బుద్ధిమంతుడు ఏ మాత్రం ఆలోచనలేకుండా అపకారం చేస్తాడా?

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. అదియునుం గాక. 116

ఉ. ఈతఁడు కోటి సంఖ్యలకు నెక్కుడు పుట్టువులందుఁ జెంది యా
యాతము లైన పాప నివహంబుల నన్నిటిఁ బాఱఁ దోలెఁ బ్ర
ఖ్యాత మతిన్ మహామరణ కాలమునన్ హరిపుణ్యనామ సం
భూత సుధామయాద్భుత విభూతికరాక్షర సంగ్రహంబునన్. 117

* అంతే కాకుండా ఇతడు కోటి కంటే ఎక్కువ జన్మాలలో చేసిన పాపసమూహాలను ఈ జన్మలో ఇప్పుడు బుద్ధిమంతుడై పారద్రోలాడు. మరణ సమయంలో అమృతంవంటి భగవంతుని పుణ్యనామ సంకీర్తనం చేసిన మహాభాగ్యం ఇతడికి అబ్బింది.

సీ. బ్రహ్మహత్యానేక పాపాటవుల కగ్ని కీలలు హరినామ కీర్తనములు
గురుతల్ప కల్మష క్రూర సర్పములకుఁ గేకులు హరినామ కీర్తనములు
తపనీయ చౌర్య సంతమసంబునకు సూర్య కిరణముల్ హరినామ కీర్తనములు
మధుపాన కిల్బిష మదనాగ సమితికిఁ గేసరుల్ హరినామ కీర్తనములు

గీ. మహిత యోగోగ్ర నిత్యసమాధి విధుల, నలరు బ్రహ్మాది సురులకు నందరాని
భూరి నిర్వాణ సామ్రాజ్య భోగభాగ్య, ఖేలనంబులు హరినామ కీర్తనములు. 118

* భగవంతుని నామసంకీర్తనలు బ్రహ్మహత్య మొదలైన పాపాలనే అడవులకు అగ్నిజ్వాలలు. హరినామ కీర్తనలు గురుద్రోహమనే ఘోర సర్పాలకు నెమళ్లు. భగవన్నామ కీర్తనలు బంగారాన్ని దొంగిలించడమనే మహా పాపరూపమైన చీకట్లను పోగొట్టే సూర్యకిరణాలు. హరినామ సంకీర్తనలు మధుపాన మహాపాపమనే మదపుటేనుగులను సంహరించే సింహాలు. మహిమతోగూడిన యోగసమాధి విధులతో ఒప్పే బ్రహ్మ మొదలగు దేవతలకు కూడా అందరాని మోక్ష సామ్రాజ్య వైభవ విలాసాలు హరినామ కీర్తనలు.

సీ. ముక్తికాంతైకాంత మోహన కృత్యముల్ కేలిమై హరినామ కీర్తనములు
సత్యలోకానంద సౌభాగ్యయుక్తముల్ కేలిమై హరినామ కీర్తనములు
మహిత నిర్వాణ సామ్రాజ్యాభిషిక్తముల్ కేలిమై హరినామ కీర్తనములు
బహుకాల జనిత తపఃఫల సారముల్ కేలిమై హరినామ కీర్తనములు

గీ. పుణ్యమూలంబు లనపాయ పోషకంబు, లభిమతార్థంబు లజ్ఞాన హరణ కరము
లాగమాంతోపలబ్ధంబు లమృతసేవ, లార్తశుభములు హరినామ కీర్తనములు. 119

* నారాయణ నామసంకీర్తనలు ముక్తికాంత ఏకాంత మోహన విహారాలు, బ్రహ్మలోక నివాసాన్ని ప్రసాదించే ఆనందసౌభాగ్య విలాసాలు, మోక్షసామ్రాజ్య పట్టాభిషేక స్వరూపాలు, అనేకజన్మలలో ఆర్జించిన తపఃఫలాల సారాంశాలు, నారాయణ నామసంస్మరణాలు పుణ్యాలకు పుట్టినిండ్లు, సర్వదా సంరక్షకాలు,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

అభిమతార్థ ప్రదాయకాలు, అజ్ఞాన భంజకాలు, ఆర్తజన రంజకాలు. వేదాంతసారమైన అమృత పూరాన్ని అందించి శుభాన్ని చేకూర్చేవి హరినామ సంకీర్తనలు.

క. కామంబు పుణ్యమార్గ, స్థేమంబు మునీంద్ర సాంద్ర చేతస్సరసీ
ధామంబు జిష్ణు నిర్మల, నామంబుఁ దలంచువాఁడు నాథుఁడు గాఁడే? 120

* వాసుదేవుని నామంకంటే వాంఛనీయం మరేమున్నది? అది నిఖిల పుణ్యమార్గాలకూ నిలయం. అఖిల మునీంద్రుల అంతరంగాలనే సరోవరాలే దానికి ఆలయం. అటువంటి పరమ పురుషుని పవిత్ర నామం స్మరించేవాని ప్రాభవం చెప్పేదేముంది?

క. డెందంబు పుత్రు వలనన్, జెందిన దని తలఁప వలదు శ్రీపతి పే రే
చందమున నైనఁ బలికిన, నందకధరుఁ డందె కలఁడు నాథుం డగుచున్. 121

* ఈతడు "నారాయణా"అని పిలిచినప్పుడు ఇతని హృదయం కుమారుని మీద ఆసక్తమై ఉన్నదని మీరు తలంపవద్దు. భగవంతుని పేరును ఏ విధంగా పలికినప్పటికీ వాసుదేవుడు రక్షకుడై అందులో ఉండనే ఉంటాడు.

గీ. బిడ్డపేరుఁ బెట్టి పిలుచుట విశ్రామ, కేళి నైన మిగుల గేలి నైన
పద్య గద్య గీత భావార్థముల నైనఁ, గమలనయనుఁ దలఁపఁ గలుషహరము. 122

* కుమారుని పేరు పెట్టి పిలిచినా, విశ్రాంతి వేళలోనైనా, ఆటలోనైనా, పరిహాసంగానైనా పద్య-వచన-గీత- భావార్థాలతోనైనా సరే కమలాక్షుణ్ణి స్మరిస్తే చాలు, పాపం పరిహరింప బడుతుంది.

ఉ. కూలినచోటఁ గొట్టుపడి కుందినచోట మహాజ్వరాదులం
బ్రేలినచోట సర్పముఖ పీడల నందినచోట నార్తులై
తూలినచోట విష్ణు భవదూరునిఁ బేర్కొనిరేని మీఁద న
క్కాలుని యాతనావితతిఁ గానరు పూనరు దుఃఖభావముల్. 123

* నేలమీద తూలి కూలి పడినప్పుడుగానీ, దెబ్బలు తిని దుఃఖపడి నప్పుడుగానీ, భయంకరాలైన జ్వరాలతో ఏవేవో పిచ్చిమాటలు ప్రేలేటప్పుడుగానీ, పాము మొదలైన విషజంతువుల బాధ కలిగినప్పుడుగాని, ఆర్తితో అలమటించు నప్పుడుగానీ అమ్మో! బాబో! అనకుండా ఆ వాసుదేవుని నామం ఒక్కమాటు ఉచ్చరించితే చాలు, అటువంటి వారికి ఎటువంటి యమబాధలూ ఉండవు, సంసార దుఃఖాలూ దరిజేరవు.

సీ. అతిపాపములకుఁ బ్రయత్న పూర్వకముగఁ దనుపాపములకు మితంబుగాఁగ
సన్ముని వరులచే సంప్రోక్తమై యుండు నిర్మలం బగు పాప నిష్కృతములు
క్రమరూపమున నుపశమనంబులగుఁ గాని తత్క్షణంబున నవి దరువలేవు
సర్వకర్మంబుల సంహార మొనరించి చిత్తంబునకుఁ దత్త్వసిద్ధి నొసఁగు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

గీ. నొనర నీశుసేవ యోగిమానస సరో, వాసుసేవ హేమవాసు సేవ
వేదవేద్యుసేవ వేదాంత విభుసేవ, పరమపురుష పాదపద్మ సేవ. 124

* పెద్ద పాపాలకు పెద్దప్రాయశ్చిత్తాలనూ, చిన్న పాపాలకు చిన్న ప్రాయశ్చిత్తాలనూ మహానుభావులైన మునులు నిర్ణయించే ఉన్నారు. కాని ఆప్రాయశ్చిత్తాలవల్ల ఆ పాపాలు తాత్కాలికంగా ఉపశమిస్తాయి తప్ప పూర్తిగా పరిహారం కావు. సమస్త పాపాలనూ సంపూర్ణంగా సంహరించి మనస్సును పరిశుద్ధం చెయ్యాలంటే భగవంతుని సేవ ఒక్కటే సరి అయిన త్రోవ. ఆ పరమేశ్వరుణ్ణి, ఆ యోగిమానస వాసుణ్ణి, ఆ కనకాంబరధారుణ్ణి, ఆ వేదవేద్యుణ్ణి, ఆ పురుషోత్తముణ్ణి సంస్మరిస్తూ ఆయన పాదాలు సేవిస్తే మోక్షం సిద్ధిస్తుంది.

క. హరి నెఱుఁగని యా బాలుఁడు, హరి భక్తులతోడఁ గూడి హరియను వాఁడున్
సరియై దోషము లడఁచును, గరువలితో నగ్ని తృణముఁ గాల్చిన భంగిన్. 125

* భగవంతు డంటే ఏమిటో ఎరుగని బాలుడు కూడా హరిభక్తులలో జేరి హరిహరి అని పలుకుతూ ఉంటే చాలు అగ్నిగాలితో కూడి గడ్డిని కాల్చి వేసినట్లు హరినామస్మరణం పాపా లన్నింటినీ పటాపంచలు చేస్తుంది.

ఉ. ఆరయ వీర్యవంత మగు నౌషధమెట్లు యదృచ్ఛఁ గొన్నఁ ద
చ్చారు గుణంబు రోగములఁ జయ్యనఁ బాపినమాడ్కిఁ బుణ్య వి
స్ఫారుని నంబుజోదరునిఁ బామరుఁ డజ్ఞుఁ డవజ్ఞఁ బల్కినన్
వారక తత్ప్రభావము ధ్రువంబుగ నాత్మగుణంబుఁ జూపదే! 126

* సారవంతమైన ఔషధం అనుకోకుండా పొరపాటున సేవించినప్పటికి దాని గుణం వృథాగా పోదు. దాని ప్రభావం రోగాలను పోగొట్టి తీరుతుంది. అదే విధంగా పరమపావనుడైన భగవంతుని నామం తెలియక పలికిననూ, తిరస్కారభావంతో పలికిననూ దాని ప్రభావం ఊరకే పోదు. దాని మహత్తర గుణాన్ని అది తప్పకుండా చూపించి తీరుతుంది.

క. ధృతి దప్పిన తఱినిఁ బురా, కృతమునఁ గాకెట్లు దోఁచుఁ గేశవుఁడు మదిన్
మితిలేని జగముఁ దాల్చిన, యతఁ డొక్కని మనములోన నణఁగెఁడు వాఁడే? 127

* అంత్యకాలం సమీపించి ధైర్యం సన్నగిల్లినప్పుడు ఏదో పూర్వ జన్మపుణ్య విశేషం ఉంటేనేగాని పరాత్పరుడు మనస్సులోకి రాడు. ముజ్జగాలను బొజ్జలో ధరించిన ఆ అనంతుడు ఆభగవంతుడు ఒకానొక మానవుని పరిమితమైన మనస్సులో ఊరకనే ఎలా ఇముడుతాడు? మరణకాలంలో మతి తప్పినప్పుడు పురాకృత సుకృతం ఉంటేనేగాని నారాయణ నామస్మరణం చేసే భాగ్యం ప్రాప్తించదు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

మ. నిరతంబై నిరవద్యమై నిఖిల చిన్నిర్మాణమై నిత్యమై
నిరహంకార గుణాఢ్యమై నియమమై నిర్దోష మైనట్టి శ్రీ
హరి నామస్మర ణామృతం బితఁడు ప్రత్యక్షంబు సేవించెఁ దా
మరణాంతంబున నిట్టి సజ్జనుని ధర్మంబేల వ్యర్థం బగున్? 128

* ఇక ఈ అజామిళుని విషయమంటారా! మరణకాలంలో ఈ మహనీయుడు శ్రీహరినామస్మరణం అనే అమృతాన్ని ప్రత్యక్షంగానే ఆస్వాదించాడు. శాశ్వతమైనదీ, నిర్దోషమైనదీ సమస్తమైన చైతన్యానికి ఆలవాల మైనదీ, నిత్యసత్యమైనదీ, అహంకార రహితములైన సుగుణాలతో కూడినదీ, నియమబద్ధ మైనదీ, నిర్మలమైనదీ అయిన నారాయణ నామస్మరణం వ్యర్థంగా ఎందుకు పోతుంది? బాహాటంగా భగవంతుని నామం ఉచ్చరించిన ఈ సత్పురుషుని జీవితం ఎందుకు వృథా అవుతుంది?

వ. అని యిట్లు భగవద్దూతలు భాగవత ధర్మంబు నిర్ణయించి, యీ యర్థంబున మీకు సంశయంబు గలదేని మీ రాజు నడుగుఁడు. పొండు అని పలికి బ్రాహ్మణుని నతిఘోరం బైన యామ్యపాశ బంధ నిర్ముక్తునిం గావించి, మృత్యువు వలని యెడరు వాపిరి. అంత నా యమదూతలు చేయునది లేక యమ లోకంబునకుం జని, పితృపతికి సర్వంబును నెఱింగించిరి. అంత. 129

* ఈ విధంగా దేవదేవుడైన వాసుదేవుని దూతలు భాగవత ధర్మాన్నీ, భగవన్నామ మహత్త్వాన్నీ నిర్ణయం చేశారు. వెంటనే ఆ బ్రాహ్మణుణ్ణి పరమభయంకరమైన యమపాశాల నుండి విముక్తుణ్ణి చేశారు. యమకింకరులను చూచి భయపడుతున్న అతనికి ధైర్యం కలిగించారు. అనంతరం యమదూతలు దేవదూతలతో జరిగిన సంభాషణంవల్ల ప్రభావితులైనవారై తమ మనస్సులలోని అగ్రహావేశాలను శాంతింపజేసుకున్నారు. భగవంతుని తత్త్వం తమకు పూర్తిగా తెలియదనీ, తెలుసుకో వలసింది ఇంకా ఉన్నదన్న సంగతి వారికి పూర్తిగా అర్థమైంది. అప్పుడు వారు ఏమీ చేయలేక నిరాకరింపబడినవారై వట్టి చేతులతో యమలోకానికి వెళ్ళారు. తమ ప్రభువైన యమధర్మరాజుకు జరిగిన సంగతి సమస్తమూ విన్నవించారు.

క. అతఁడును బాశచ్యుతుఁడై, గతభయుఁడై ప్రకృతి నొంది కడు నుత్సవ సం
గతిఁ జూచి మ్రొక్కి మదిలో, నతులిత ముద మొదవి పొదలి హరిదాసులకున్. 130

* ఇక్కడ అజామిళుడు యమపాశబంధాలు వీడిపోయినందువల్ల భయం తొలగిపోయి ధైర్యం వహించాడు. ఎదుట నున్న విష్ణుదూతలకు ఎంతో ఆనందంతో చేతులెత్తి నమస్కరించాడు.

తే. నిలిచి కేలు మొగిచి పలుక నుద్యోగించి, చెలఁగుచున్న లోనితలఁపుఁ దెలిసి
చక్రధరుని కూర్మిసహచరు లరిగి ర దృశ్య లగుచు దేవదేవు కడకు. 131

* నిలుపబడి నమస్కరించి అజామిళుడు దేవదూతలతో ఏదో పలుక బోతున్నాడు. అతని మనస్సులోని భావం తెలుసుకున్న విష్ణుదూతలు అంతర్ధానం చెంది దేవదేవుడైన వాసుదేవుని సన్నిధికి వెళ్లిపోయారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

క. వేదత్రయ సంపాద్యము, మోదంబు గుణాశ్రయంబు మును భగవ ద్ధ
ర్మాదేశంబగు తద్భట, వాదంబు నజామిళుండు వదలక వినుచున్. 132

* మూడు వేదాలసారమూ, ఆనందదాయకము, కల్యాణ గుణాలకు ఆలవాలమూ, భగవంతుని ధర్మాన్ని ప్రబోధించేదీ అయిన ఆ విష్ణుదూతల యమదూతల సంవాదాన్ని అజామిళుడు సమగ్రంగా ఆలకించాడు.

క. శ్రీమన్నారాయణ పద, తామరస ధ్యానసలిల ధౌత మహాఘ
స్తోముండై సద్భక్తికి, ధామం బగుచుండెఁ దెలిసి తత్క్షణ మాత్రన్. 133

* శ్రీమన్నారాయణుని చరణకమల స్మరణమనే నిర్మల జలం అతని మహాపాతక సమూహా లన్నింటినీ కడిగివేసింది. అతని హృదయం నిశ్చల భక్తికి నిలయమై క్షణమాత్రంలో అతనికి జ్ఞానోదయ మయింది.

క. బరవసమున నరికట్టిన, దురితంబులఁ దలఁచి తలఁచి తుదిఁ దాపమునన్
హరి నీశు నాశ్రయింపుచుఁ, బరితాపము నొంది పలికె బ్రాహ్మణుఁ డాత్మన్. 134

* తాను ఎన్నెన్నో పాపాలు చేశాడు. అవన్నీ అతడి మనస్సులో బలవంతంగా అణచిపెట్టబడి ఉన్నాయి. ఇప్పుడు అవి మాటిమాటికీ తలంపుకు వచ్చాయి. అతడి మనస్సు పరితాపంతో క్రుంగిపోయింది. పరమేశ్వరుడైన శ్రీహరికి శరణాగతుడైనాడు. పశ్చాత్తాపంతో ఈ విధంగా అనుకున్నాడు.

సీ. వృషలియం దనురాగ వృద్ధి బిడ్డలఁ గని కులము గోదావరిఁ గూలఁ ద్రోచి
రచ్చల కెక్కిపెన్ రజ్జుసేతల సరి వారిలోపలఁ దలవంపు చేసి
కట్టిఁడిముదుక నై కర్మబంధంబుల పుట్టనై నిందల ప్రోవ నగుచుఁ
దరుణుల రోఁతల దవిలి భోగించిన కడిఁది నా జన్మంబు గాలిపోయెఁ
ఆ. జదువు చట్టువడియె శాస్త్రంబు మన్నయ్యె, బుద్ధి పురువు మేసెఁ బుణ్య మణఁగె
నీతి మట్టుపడియె నిర్మలజ్ఞానంబు, మొదలి కుడిగె బోధ మూరిఁబోయె. 135

* నేను ఆ శూద్రకాంతమీద అనురాగం పెంచుకున్నాను. ఆ జారిణియందు సంతానాన్ని కన్నాను. కులగౌరవాన్ని గోదావరిలో కలిపి వేశాను. నా బ్రతుకు రచ్చల కెక్కించాను. సిగ్గుమాలిన పనులకు పాల్పడి సాటివారిలో తలవంపులు తెచ్చుకొన్నాను. వార్ధక్యం పైనబడి నప్పటికీ సంసార బంధాలనుంచి బయటపడలేక లోకనిందలను లెక్క చేయకుండా వారకాంతా పరాయణుండనై ఆ రోత సుఖాల రొచ్చులో మునిగి తేలుతూ నా బ్రతుకంతా పాడుచేసుకున్నాను. పవిత్రమైన జీవితం భస్మమైపోయింది. నా చదువు చట్టుబండలైంది. నా శాస్త్రజ్ఞానమంతా శూన్యమై పోయింది. నా బుద్ధి పురువు మేసింది. పుణ్యం బుగ్గి అయింది. నీతి అడుగంటింది. నియమం మరుగుపడింది. నా తెలివి తెల్లవారింది.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. చిక్కని చక్కని చన్నుల, మక్కువ యిల్లాలి విడిచి మాయలు గల యీ
వెక్కసపు మద్యపానపు, డొక్కపసం దగిలి దుర్విటుఁడనై చెడితిన్. 136

* నేనెంత పొరపాటుచేశాను! నా ధర్మపత్నిని, నవయౌవనంతో మిసమిసలాడే చక్కని చుక్కను, నేనంటే మక్కువగల దానిని లెక్కచేయక ధిక్కరించాను. త్రాగి తైతక్కలాడే ఈ డొక్కుముండ మాయలో చిక్కుకున్నాను. అన్ని విధాలా చెడిపోయాను.

ఉ. అక్కట! ఘోర దుష్కృత మహానలకీలలు నన్ను ముట్టి పే
రుక్కణఁగింప కిట్లు ధృతి నుండఁగ నిచ్చెనహో! దురాత్మునిం
గ్రక్కునఁ దల్లిదండ్రుల నకల్మషచిత్తులఁ బెద్దలన్ మఱే
దిక్కును లేనివారిఁ బెనుతీపులఁ బెట్టుచుఁ బాఱఁ దోలితిన్. 137

* అయ్యయ్యో! నే నెంత దుర్మార్గుణ్ణి! అమాయకులైన నా తల్లి దండ్రులను ముసలివారిని నేను తప్ప మరోదిక్కు లేని వారిని ఎన్నెన్నో బాధలు పెట్టాను. ఇంట్లోనుంచి వెళ్లగొట్టాను. నా భయంకర పాపాగ్ని జ్వాలలు నన్ను చుట్టుముట్టి కాల్చి భస్మం చెయ్యకుండా ఎందుకు విడిచి పెట్టాయో గదా!

క. అకృతజ్ఞుఁడ నై విడిచితిఁ, బ్రకృతిం గల బంధువులను బాల్యమున ననున్
వికృతిఁ జనకుండఁ బెంచిన, సుకృతుల మజ్జనకవరుల శోభనకరులన్. 138

* నే నెంత కృతఘ్నుణ్ణి! నా కెంతో మేలు చేసినవారిని. ఆత్మీయులైన చుట్టపక్కాలను పరిత్యజించాను చిన్నప్పుడు ఏ లోటూ లేకుండా నన్ను పెంచి పెద్దచేసిన పుణ్యాత్ములను, నా మేలు కోరేవారిని తండ్రి వైపు దాయాదులను వదలివేశాను.

వ. అప్పుడు 139

తే. పెక్కు పాతకముల భృశదారుణం బైన, దొడ్డ నరకమందుఁ బడ్డ నన్ను
నాపదలకుఁ బాపి యరికట్టి రక్షించి, రిట్టి ధర్మపురుషు లెందు వారొ? 140

* అటువంటి సందర్భంలో ఎన్నెన్నో పాపాలకు ఒడిగట్టి అత్యంత భయంకరమైన నరకకూపంలోపడి కొట్టుకొనిపోతున్న నన్ను దయతలచి అడ్డుకొని ఆపదలు బాపి రక్షించిన ఆపుణ్యపురుషు లెవరో! ఎక్కడివారో!

శా. చోద్యంబై కలవోలె నీ క్షణమునం జూడంగఁ బ్రత్యక్షమై
వేద్యం బయ్యెను నన్ను నీడ్చిన మహావీరుల్ భృశోదగ్రు లా
యుద్యోగంబుల వారు పాశధరు లీ యుత్సాహముల్ మాని సం
పాద్యానేక వికారరూప కుటిల ప్రఖ్యాతు లెం దేఁ గిరో? 141

* ఇది చాలా ఆశ్చర్యంగా ఉన్నది. ముందు ఏదో కలలాగు అనిపించింది. మరుక్షణంలో ప్రత్యక్షంగా కనిపించింది. నన్ను మృత్యుపాశాలతో బంధించి ఈడ్చుకొని వచ్చిన ఆ భయంకర స్వరూపాలు ఆ మహావీరులు ఆ వికృతాకారులు ఆ వక్రమార్గసంచారులు తమ ఉద్రేకాన్నీ ఉత్సాహాన్నీ వదలిపెట్టి ఎక్కడికి వెళ్లారో!

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఉ. దారుణ పాశబంధన విధానములన్ నరకార్ణవంబులోఁ
గూరినవాని నన్నుఁ జెడకుండ నొనర్చిన పుణ్యవంతు లం
భోరుహనేత్రు లుజ్జ్వల నభోమణితేజులు లోచనోత్సవుల్
చారుదయా సమంచిత విచారులు నల్వురు నెందుఁ బోయిరో? 142

* భయంకరమైన పాశబంధాలతో నరక సముద్రంలోబడిన నన్ను నాశనం గాకుండా రక్షించిన పుణ్యమూర్తులు కమలనేత్రులు, సూర్యుని వంటి తేజస్సు గలవారు, కనుపండువు చేయువారు, దయాసముద్రులు, అయిన ఆ నల్వురు ఎందుబోయారో!

మ. నను రక్షించిన పుణ్యవంతులు కన న్నాళీకపత్రాక్షు లం
జనసంకాశులు శంఖచక్రధరు లాజానూరుబాహుల్ స్మితా
నను లాలంబిత కర్ణవేష్టన సువర్ణచ్ఛాయ దివ్యాంబరుల్
ఘన కారుణ్య రసైక పూర్ణులు సమగ్రస్ఫూర్తి నెం దేఁగిరో? 143

* నన్ను రక్షించిన ఆ పుణ్యమూర్తులు, పద్మాక్షులు, నీలవర్ణులు, శంఖచక్రాలను ధరించినవారు, ఆజానుబాహులు, బంగారు రంగు వలువలను దాల్చినవారు, చిరునవ్వు లొలుకబోయు ముఖాలవారు, భుజాల పర్యంతం వ్రేలాడే మకర కుండలాలు గలవారు, కరుణారస పరిపూరితులు, పూర్ణశోభతో కూడిన ఆ మహాత్ములు ఎక్కడి కేగినారో!

వ. పాతకుండ నగు నాకు ని ర్విబుధోత్తమ దర్శనంబు పురాకృత మదీయ పుణ్య విశేషంబునం గాని పొంద శక్యంబు గాదు. త త్సందర్శనం బాత్మకు నతిసుప్రసన్నంబై యొప్పు. అట్లు గాకుండె నేనిఁ గలుషవర్తనంబుల వృషలీభర్తనై యుండి మృతిం బొందుచున్న నాదు జిహ్వకు శ్రీమన్నారాయణ నామ గ్రహణంబు సంభవింపనేరదు. మఱియును. 144

* పాపాత్ముడనగు నాకు ఆ దేవతా శ్రేష్ఠుల సందర్శనం పూర్వ జన్మంలో చేసిన పుణ్యవిశేషం వల్లకాని ప్రాప్తం కాదు. వారి దర్శనం నా ఆత్మకు ఎంతో ఆనందాన్ని చేకూర్చింది. అలా కానిచో పాపవర్తనంతో కూడి శూద్రస్త్రీకి భర్తనై మరణిస్తున్న సమయంలో నా నాలుకకు భగవంతుని నామాన్ని ఉచ్చరించే భాగ్యం ఎట్లా అబ్బుతుంది?

ఆ. పాతకుఁడను జడుఁడ బ్రహ్మఘాతకుఁడను, మాన లోభ మోహ మత్సరుండ
నాకు నెట్లు దొరకు? నారాయణుని దివ్య, నామ విమల కీర్తనంబు మదికి. 145

* పాపాత్ముడను, మూర్ఖుడను, బ్రహ్మహత్య చేసినవాడను, దురభిమానం - పిసినిగొట్టుతనం - మోహం- మాత్సర్యం గలవాడను. అటువంటి నాకు ఆ భగవంతుని దివ్యనామ సంకీర్తనం ఎలా దొరుకుతుంది?

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సీ. దారుణ మోహాంధకార పూరితుఁడను హరి విస్మయ స్మరణార్హ మతినె?
పంచ మహాతీవ్ర పాతకోపేతుఁడ హరి విస్మయ స్మరణార్హ మతినె?
కౌటిల్య కితవ వికార పారీణుండ హరి విస్మయ స్మరణార్హ మతినె?
అఖిల దుఃఖైక ఘోరార్ణవ మగ్నుండ హరి విస్మయ స్మరణార్హ మతినె?

తే. నిందలకు నెల్ల నెలవైన నిర్గుణుండ, మందభాగ్యుండ నే నేడ? మధువిదారి
దివ్య గుణనామ కీర్తన తెఱఁగదేడ?, పూర్వ సుకృతంబు లే కెట్లు పొందఁ గలుగు? 146

* భయంకరమైన మోహమనే చీకటితో నిండిన నేను భగవన్నామస్మరణ చేయడానికి యోగ్యుడనా? తీవ్రమైన పంచమహాపాపాలతో గూడిన నేను హరిని స్మరించడానికి యోగ్యుడనా? కుటిల స్వభావుడను, జూదగాడను ఐన నేను భగవంతుని ధ్యానించడానికి అర్హుడనా? నానావిధ దుఃఖసముద్రంలో మునిగి తేలుతున్న నేను నారాయణ నామస్మరణ చేయడానికి అర్హుడనా? నిందలకు నిలయ మైనవాడను, గుణహీనుడను, దురదృష్టవంతుడను, నేనెక్కడ? భగవంతుని పవిత్ర నామాన్ని ఆలపించు టెక్కడ? ఇదంతా పూర్వపుణ్యఫలం లేనిదే ఏ విధంగా సాధ్యమవుతుంది?

వ. అని వితర్కించి. 147

మ. యతచిత్తేంద్రియ మారుతుండ నగుచున్ యత్నం బొనర్తున్ హరి
వ్రత సంపత్తికిఁ బుణ్యవృత్తికిఁ జిదావాసోన్ము ఖాసక్తికిన్
యుత నిర్వాణ పదానురక్తికి సుఖోద్యోగ క్రియాశక్తికిన్
ధృతి లబ్ధో త్తమ ముక్తికిన్ సకల ధాత్రీధుర్య సద్భక్తికిన్. 148

* ఈ విధంగా ఆలోచించి అజామిళుడు ఒక నిర్ణయానికి వచ్చాడు. నేను నా చిత్తాన్ని లొంగదీసుకుని. ఇంద్రియాలను జయించి, శ్వాసను నియమించి శ్రీమన్నారాయణుని శరణు పొందుతాను. శ్రీహరి భక్తి సమస్త విశ్వానికి ఆధారమైనది. పుణ్యప్రవృత్తికి మూలమైనది ఆత్మజ్ఞానానికి ఆలవాలమైనది. మోక్షమార్గానికి సాధనమైనది. సుఖంగా సుముఖంగా ముందుకు నడిపించేది. ధైర్యాన్ని చేకూర్చి దైన్యాన్ని పోకార్చేది.

క. విడిచిత భవబంధంబుల, నడఁచితి మాయావిమోహ మయిన తమంబు
న్నొడిచితి నరివర్గంబులఁ, గడచితి నా జన్మ దుఃఖ కర్మార్ణవమున్. 149

* ఇదిగో భవబంధాలను విడిచి వేశాను. మాయతో గూడిన అజ్ఞానాంధకారాన్ని అణచివేశాను. కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాలు అనే ఆర్గురు శత్రువులనూ జయించాను. జనన మరణాలనే సముద్రాన్ని తరించాను.

క. యోషి ద్రూపంబున నను, నేషణ ముఖగహ్వరమున నెగమ్రింగి కడున్
ద్వేషమునఁ గోఁతిఁ జేసిన, దోషద యగు నాత్మ మాయఁ దొలఁగం గంటిన్. 150

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* జారస్త్రీ రూపంతో ఎదురువచ్చి కోరికలనే నోరుతెరచి మాయ నన్ను మ్రింగివేసింది. ద్వేషంతో నన్ను గోతిలోకి దించింది. కోతిని చేసి ఆడించింది. అటువంటి దోషభూయిష్ఠమైన మాయనుండి తొలగి బైటపడ్డాను.

వ. అని యిట్లు వైష్ణవ జ్ఞానదీపం బాత్మస్నేహంబునం దోఁచిన బ్రాహ్మణుండు. 151

మ. భగవద్ధర్మపరాయ ణోత్తముల సంభాషైక మంత్రంబులన్
మిగులన్ జ్ఞానము పుట్ట మోహ భవ సమ్మిశ్రాత్మబంధంబులన్
దెగ ఖండించి సబంధు మిత్ర సుత పత్నీ మోహ విశ్రాంతుఁడై
జగతీనాథు రమేశుఁ గృష్ణుని దయైశ్వర్యంబులం గోరుచున్. 152

* ఈ విధంగా ఆ బ్రాహ్మణుని హృదయంలో ఆత్మజ్ఞానమనే తైలంతో నిండిన బ్రహ్మజ్ఞానమనే దీపం ప్రకాశించింది. అప్పుడు అతడు భగవద్భక్తులైన ఉత్తమ పురుషులతో స్నేహం చేశాడు. వారితో జరిపిన సంభాషణలే మంత్రాలై అతనికి జ్ఞానాన్ని చేకూర్చాయి. మోహం వల్ల కలిగిన సంసారబంధాలన్నీ తెగిపోయాయి. చుట్టాలు, స్నేహితులు, కుమారులు, భార్యలు అనే వ్యామోహం నశించింది. జగన్నాథుడూ, లక్ష్మీనాథుడూ అయిన వాసుదేవుని దయాదాక్షిణ్యాలనే మహాభాగ్యాన్ని అతడు వాంఛించాడు.

క. హరిభక్తులతో మాటలు, ధర నెన్నఁడుఁ జెడని పుణ్యధనముల మూటల్
వర ముక్తికాంత తేటలు, నరిషడ్వర్గంబు చొరని యరుదగు కోటల్. 153

* "హరి భక్తులతో మాటలాడే మాటలు ఎన్నటికినీ చెడని పుణ్యధనాల మూటలు, మోక్షలక్ష్మి విహరించే పూలతోటలు. ఆర్గురు శత్రువులకూ ప్రవేశింపరాని అద్భుతమైన కోటలు" అని అజామిళుడు భావించాడు.

సీ. అనుచు నా బ్రాహ్మణుం డతి తత్త్వవేదియై భవబంధముల నెల్లఁ బాఱఁదోలి
మొనసి గంగాద్వారమున కేగి యచ్చటఁ బ్రబ్బిన దేవతాభవనమందు
నాసీనుఁడై యోగ మాశ్రయించి చెలంగు దేహేంద్రియాదుల తెరువువలన
దనుఁ బాపుకొని పరతత్త్వంబుతోఁ గూర్చి మానుగా యోగసమాధిచేత
ఆ. గుణగణంబుఁ బాసి కొమ రొప్పిన భగవ, దనుభవాత్మయందు నాత్మఁ గలిసి
రమణఁ దన్ను మొదల రక్షించినట్టి యా, పురుషవరులఁ గాంచి పొసఁగ మ్రొక్కె. 154

* ఈ విధంగా భావించి ఆ విప్రుడు గొప్ప తత్త్వజ్ఞానియై సంసార బంధాలన్నింటినీ పారద్రోలి గంగా ద్వారానికి వెళ్లిపోయాడు. అక్కడ ఒక దేవాలయంలో కూర్చుండి యోగమార్గాన్ని ఆశ్రయించాడు. దేహం ఇంద్రియాలు మొదలైన వాని మార్గం నుండి విడివడి తనను యోగ సమాధిద్వారా పరతత్త్వంతో జోడించాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

గుణాతీతుడైన తన ఆత్మను పరమాత్మలో లీనంచేశాడు. అప్పుడు అతనికి మొదట తనను రక్షించిన ఆ దివ్యపురుషులు కన్పించారు. అతడు వారికి నమస్కరించాడు.

వ. అ ట్లజామిళుండు యోగమార్గంబున దేహంబు విడిచి పుణ్య శరీరుండై యగ్రభాగంబునం బ్రా గుపలబ్ధులైన మహా పురుష కింకరులం గాంచి, సమంచిత రోమాంచిత చల చ్ఛటా పింజరిత స్వేదబిందు సందోహ మిష నిష్యంద మహానందవల్లికా మతల్లికాంకుర సంకుల పరిశోభిత తనుండును, హర్ష నికర్షమాణ మానసోద్యోగ యోగప్రభా వోత్సాహ విస్మయ మందస్మిత ముఖారవింద కందళితుండును, నిఖిల జగజ్జేగీయమానాఖండ శుభప్రద శుభాకార సందర్శన సమాసాదిత కుతూహల మానసుండును నై, ప్రణామంబు లాచరించుచు భాగీరథీ తీరంబునఁ గళేబరంబు విడిచి, తత్క్షణంబున హరిపార్శ్వవర్తను లైన దాసవరుల స్వరూపంబుఁ దాల్చి, యా విష్ణుసేవకులతోఁ గూడి దివ్య మణి గణ ఖచితంబగు సువర్ణమయం బయిన యసమాన విమానం బెక్కి, నిఖిలానంద భోగభాగ్యానుభ వాకుంఠితం బైన వైకుంఠంబున శ్రీమన్నారాయణ పాదారవింద సేవాచరణ పరిణామ స్థితికిం జనియె. ఇట్లు విప్లావిత సర్వధర్ముండైన దాసీపతి, గర్హిత కర్మంబులచేతఁ బతితుండును, హతవ్రతుండును నై నరకంబునం గూలుచుండి, భగవన్నామ గ్రహణంబున సద్యోముక్తుం డయ్యెఁ గావున. 155

* ఈ ప్రకారంగా అజామిళుడు యోగమార్గం ద్వారా తన శరీరాన్ని పరిత్యజించి దివ్యదేహం ధరించినవాడై మున్ను తన్ను రక్షించిన విష్ణుకింకరులను తన కనులముందు సందర్శించాడు. వారిని తిలకించగానే అతని దేహం ఆనందంతో పులకించింది. పారవశ్యంతో ఒడలంతా చెమర్చింది. ఆనందవల్లి చిగిర్చింది. హృదయం హర్షంతో నిండింది. యోగప్రభావం ప్రకాశించింది. విస్మయంతో ఉత్సాహంతో కూడిన మందహాసం అతని ముఖారవిందం మీద చిందులు త్రొక్కింది. సమస్తలోకాలనూ ప్రకాశింపజేసేదీ, మంగళ ప్రదమైనదీ అయిన భగవంతుని శుభాకారాన్ని సందర్శించాలనే కుతూహలం మనస్సులో కలిగింది. అజామిళుడు విష్ణుదూతలకు చేతులు మోడ్చుతూ గంగాతీరంలో శరీరం విడిచాడు. వెనువెంటనే అతనికి నారాయణ పార్శ్వచరులైన మహాభక్తుల స్వరూపం ప్రాప్తించింది. అనంతరం అతడు విష్ణుదూతలతో కలిసి రత్నాలు చెక్కిన బంగారు విమానాన్ని అధిష్ఠించి ఆనందమయమూ, భోగ భాగ్య నిలయమూ అయిన వైకుంఠ నగరంలో ప్రవేశించి శ్రీమన్నారాయణుని చరణారవిందాలను సేవించే పరిణత దశకు చేరుకున్నాడు. ఈ విధంగా అజామిళుడు. సర్వధర్మాలనూ ఉల్లంఘించినవాడూ, దాసీపుత్రిని పెండ్లాడినవాడూ, దుష్కర్మలచేత భ్రష్టుడైన వాడూ అయి నరకంలో పడబోతూ నారాయణ నామస్మరణం వల్ల క్షణమాత్రంలో మోక్షాన్ని అందుకున్నాడు.

క. కర్మంబు లెల్లఁ బాయను, మర్మము దలఁపంగ లేదు మధురిపు పేరే
పేర్మిని నొడువుటకంటెను, దుర్మదమునఁ జిత్త మెన్ని త్రోవలఁ జన్నన్. 156

* కర్మాలన్నీ విడిపోవటానికి వేరే ఉపాయం ఏదీ లేదు. చెప్పిన మాట వినకుండా ఎదురుతిరిగి మనస్సు ఎన్నిమార్గాల్లో పోయినా సర్వదా నారాయణ నామాన్ని ఉచ్చరించటమే సరైన ఉపాయం.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఉ. పాండవ వంశపావన నృపాలక! యీ యితిహాస మెవ్వఁ డే
నొండొక భక్తి లేక విను నొప్పుమెయిం బఠియించు నాతఁ డు
ద్దండత ముక్తికామినికిఁ దానకమై దనుజారిలోకమం
దుండు మహావిభూతి యమదూతల చూడ్కి కగోచరాకృతిన్ 157

* పాండవ కులతిలకా! పరీక్షిన్మహారాజా! ఈ యితిహాసాన్ని ఎవడైనా సరే ఏకాగ్రచిత్తంతో ఆలకించినా, చదివినా, అతడు ముక్తికాంతకు నెలవై యమదూతలకు కనబడని రూపంతో, విష్ణులోకంలో మహావైభవంతో ఉంటాడు.

తే. అరయ పుత్రోపచారిత మైన విష్ణు, నామ మవసానకాలంబునను భజించి
శార్ఙ్గినిలయంబుఁ జేరె నజామిళుండు, నిట్లు సద్భక్తిఁ దలఁచిన నేమి చెప్ప? 158

* అజామిళుడు అవసానకాలంలో కుమారుని పేరు పెట్టి పిలిచాడు. కాని శ్రీహరిని పిలువలేదు. అయిన పుత్రుని పేరుతో విష్ణునామాన్ని మరణకాలమందు ఉచ్చరించినందువల్ల హరిసాన్నిధ్యాన్ని చేరగలిగినాడు. ఇక భక్తిపూర్వంగా భగవంతుని నామాన్ని పలికితే చెప్పేదేముంది?

క. కోరినవారల కెల్లను, జేరువ కైవల్యపదము సిరివరుని మదిం
గోరనివారల కెల్లను, దూరము మోక్షాప్తి యెన్ని త్రోవలనైనన్. 159

* మనసారా కోరినవారికి అందరకూ మోక్షమార్గం సమీపంలోనే ఉంటుంది. ఆ విధంగా శ్రీమన్నారాయణుని కోరిన వారికి ఎన్ని విధాల ప్రయత్నించినా మోక్షమార్గం చాలా దూరంగా పోతుంది.

వ. అనినం బరీక్షిన్న రేంద్రుం డిట్లనియె. మునీంద్రా! ఆజ్ఞా భ్రష్టుం డై యమధర్మరాజు శ్రీవిష్ణు నిర్దేశకులచేత నిహతు లైన భటులచేత వర్ణింపంబడ్డ నారాయణుని నామప్రభావం బాకర్ణించి, వారల కే మనియె? మఱియు, నెన్నఁడేనియు యమదండంబు విఫలం బై పోయిన తెఱంగు గలదేని వినవలయు. ఈ సందేహంబుఁ బాప మహాత్మా! నీవు దక్కఁ దక్కినవారలు సమర్థులు గా రని తలంచుచున్నవాఁడ. చిత్తంబును బ్రసాదాయత్తంబుగా భవదీయ వచన సుధాధారలఁ బ్రసాదింప వలయు అనిన శుకుం డిట్లనియె. 160

* ఆ మాటలు విని పరీక్షిన్నరేంద్రుడు శుకయోగీంద్రునితో ఇట్లా అన్నాడు. మునీంద్రా! తన ఆజ్ఞ వ్యర్థమైనందుకు యమధర్మరాజు ఏమని భావించాడు? విష్ణుదూతలచే ఎదిరింప బడిన తన భటులు వర్ణించిన భగవంతుని నామ ప్రభావాన్ని విని వారితో ఏ మన్నాడు? ఇదిగాక మరి ఎన్నడైనా యమదండనం వ్యర్థమై పోయిన సందర్భం ఉన్నదా? ఉంటే వినాలని ఉంది. ఈ సందేహాన్ని తొలగించటానికి మహాత్మా! నీవుకాక సమర్థులు మరెవ్వరున్నారు? నా హృదయం ఆనందమయం అయ్యేటట్లు నీ వచనామృతధారలు ప్రసాదించాలి. ఈ విధంగా అడిగిన నరేంద్రునితో మునీంద్రు డిట్లా అన్నాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. శ్రీకృష్ణభటులచేత ని, రాకృతులయి యామ్యభటులు యమునకు నాత్మ
స్వీకృత విప్రకథాక్రమ, మీ క్రియ మున్ దెలిపి రదియు నెఱిఁగింతుఁ దగన్. 161

* విష్ణుదూతలచే తిరస్కరింప బడినవారైన యమదూతలు తమ చేతులలో నుండి విముక్తుడైన విప్రుని కథాక్రమాన్ని యముని ముందు విన్నవించిన విధానాన్ని విశదంగా చెపుతాను విను.

తే. చేరి త్రివిధకర్మలఁ జేయు జీవతతికిఁ, గర్మ ఫలములఁ దెలిపెడు కారణంబు
నగుచు శిక్షించువారు లీ యవనిమీఁద, దేవ! యెందఱు గలరయ్య? తెలియవలయు. 162

* యమదూతలు తమ నాయకునితో ఇట్లా అన్నారు. ఓ దేవా! సాత్త్విక రాజస తామస స్వభావాలతో మూడు విధాలుగా ఉన్న జీవసమూహానికి వారి వారి కర్మఫలాలకు తగినట్లు శిక్షించువారలు ఎందరు గలరో తెలపండి.

క. దక్షిణదిశాధినాయక!, శిక్షం దగఁ జేయువారు క్షితిఁ బెక్కం డ్రే
నీ క్షయము న్నక్షయమును, సాక్షాత్తుగ రెండు నెందు సంపన్న మగున్? 163

* దక్షిణదిశాధీశ్వరా! నిజమైన శిక్షాధికారివి నీవొక్కడవేయని మా ఉద్దేశం. అట్లా కాకుండా శిక్షించువారు భూమిపై చాలమంది ఉన్నట్లయితే నాశనం - నాశనం జెందని (క్షయ అక్షయములు) దాన్ని ప్రత్యక్షంగా లోకంలో జీవుల చావుపుట్టుకలు రెండూ ఎట్లా సంపన్న మవుతాయి?

తే. దట్టమైనట్టి కర్మబంధముల నెల్ల, నాజ్ఞ పెట్టెడువారు పెక్కైనచోట
నకట! శాస్తృత్వ ముపచార మయ్యెఁ గాదె!, శూరులై నట్టి మండలేశులకుఁ బోలె. 164

* తరుగని కర్మబంధాల ననుసరించి శిక్షలను నిర్ణయించేవాడు ఒక్కడే ఉండాలి. అలాకాక అధికమైనచో "శాసకుడు" అనే మాట కేవలం మర్యాదకోసమే. మండలాధిపతులను పరిపాలకు లన్నట్లు నామమాత్రమే అవుతుంది.

ఉ. కావున నీవ యొక్కఁడవ కర్తవు మూఁడు జగంబులందు సం
భావిత భూతకోటిఁ బరిపాకవశంబున శిక్ష సేయఁగా
నీ వర శాసనం బఖిలనిర్ణయమై తనరారుచుండ నేఁ
డీవలఁ గ్రమ్మఱింప మఱి యెవ్వఁడు శక్తుఁడు ? ధర్మపాలకా! 165

* ముల్లోకాలలో జన్మించిన ప్రాణికోటినీ కర్మఫలాలను అనుసరించి శిక్షించటానికి నీ వొక్కడవే కర్తవు. నీ శ్రేష్ఠమైన శాసనం సర్వవిధాలా తిరుగులేనిది. ఓ ధర్మపాలకా! నీ శాసనాన్ని మరలించటానికి ఈ లోకంలో ఎవడికి సాధ్య మవుతుంది?

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

క. చండ కర తనయ! యొరులకు, దండధరత్వంబు గలదె! తన జగమున ను
ద్దండధరవృత్తి నొత్తిలి, దండింతువు నిన్ను దండధరుఁ డని పొగడన్. 166

* కర్మసాక్షి అయిన సూర్యభగవానుడు నీ తండ్రి. నీకు గాక దండించే అధికారం లోకంలో మరెవ్వరికీ లేదు. దండింప తగినవారిని ఉద్దండంగా దండిస్తావు. అందుకనే నిన్ను అందరూ దండధరుడని స్తుతిస్తారు.

సీ. ఇట్టి నీ దండంబ యీ మూఁడు జగములఁ దెగువమై నేఁడు వర్తిల్లుచుండ
మనుజలోకంబుల మహితాద్భు తాకార సిద్ధుల మిగులఁ బ్రసిద్ధు లైన
వారు నల్వురు వేగ వచ్చి నిర్దేశంబు భంగించి మ మ్మంతఁ బాఱఁదోలి
మీ శాసనంబున మే మీడ్చి కొని వచ్చు క్రూరచిత్తునిఁ బుచ్చి కొని యదల్చి

తే. పాశబంధంబు లీసునఁ బట్టి త్రెంచి, బలిమి మిగులంగ మమ్మునుఁ బాఱఁ దోలి
యిచ్చఁ జనినారు వారు దా మెచటివార, లాదరమ్మున నేఁడు మా కానతిమ్ము. 167

* ఇలాంటి శాసనం ముల్లోకాలలో నేడు నిరాటంకంగా వర్తిస్తున్నది. అటువంటప్పుడు మానవలోకంలో ఇందుకు భిన్నంగా ఒక విచిత్రం జరిగింది. ఎవరో దివ్యపురుషులు నల్గురు త్వరితంగా వచ్చి నీ శాసనం మేరకు మేము ఈడ్చుకొని వస్తున్న క్రూరాత్ముణ్ణి బలవంతగా తీసుకొని పోయారు. మీ ఆజ్ఞను భంగం చేశారు. మమ్ములను పారద్రోలారు. వాడికి కట్టి ఉన్న పాశ బంధాలను ఈర్ష్యతో తెంచి పారవేశారు. మమ్ములను తరిమికొట్టి ఇష్టం వచ్చినట్లు పోయారు. వారెచ్చటివారో ఎవ్వరో దయచేసి ఆనతీయండి.

వ. అనిరి. అని మఱియు శుకుం డిట్లనియె. అట్లు దూతలు పరితాప సమేతులై పలికిన, దండధరుండు పుండరీకాక్షుని చరణ కమలంబుల మానసంబున సన్నిహితంబులుగఁ జేసి, వందనం బాచరించి, పరమ భక్తిపరుండై వారల కిట్లనియె. 168

* యమదూతలు యముణ్ణి ఇలా అడిగారని ఇంకా శుకుడు ఇలా అన్నాడు. ఆ విధంగా పరితప్త హృదయులై పలికిన దూతల పలుకులు విని యముడు దేవదేవుని పాదపద్మాలను తన హృదయంలో సన్నిహితం చేసుకొని నమస్కరించి భక్తిపరవశుడై తన భటులతో ఇట్లా అన్నాడు.

సీ. కలఁడు మదన్యుండు ఘనుఁ డొక్కఁ డతఁ డెందు వెలికిఁ గానఁగరాక విశ్వమెల్ల
నతిలీనమై మహాద్భుత సమగ్రస్ఫూర్తి నుండును గోక నూలున్నభంగి
దామెనఁ బశువులు దగిలి యుండెడుమాడ్కి నామసంకీర్తన స్థేమగతుల
విహరించు నెవ్వఁడు విలసిత మత్పూజ లెవ్వని పదముల నివ్వటిల్లుఁ

ఆ. గనుట మనుట చనుట గల్గు నెవ్వనిలీల, లందు లోక మెవనియందుఁ బొందు
నెన్నఁబడుచుఁ బుడమి నెవ్వని నామముల్, కర్మబంధనముల పేర్మి నడఁచు. 169

* ఉన్నాడు. నాకంటే ఘనుడైనవాడు ఒకడున్నాడు. అతడు బయటికి కానరాకుండా ప్రపంచమంతటా నిండి ఉన్నాడు. అత్యద్భుతంగా సమగ్రంగా చీరలో దారాల రీతిగా వ్యాపించి ఉన్నాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

అతని ఆజ్ఞానుసారం జీవులందరూ త్రాళ్లతో అంటగట్టబడిన పశువుల మాదిరిగా ఆ యా నామాలతో సంకేతాలతో గిరగిర తిరుగుతున్నారు. నేను చేసే పూజలన్ని ఆయన పాదాలకే అంకితం. జనం పుట్టటం బ్రతకటం మరణించటం అన్నీ ఆయన లీలావిలాసాలే. ఈ సమస్త జగత్తూ ఆయనలోనే లీనమై ఉంటుంది. ఆయన నామాలు ఉచ్చరించితే చాలు సమస్త కర్మబంధాలూ నిర్మూలమైపోతాయి.

తరళము

వినుఁడు నేను మహేంద్రుఁ డప్పతి వీతిహోత్రుఁడు రాక్షసుం
డనిలుఁ డర్కుఁడు చంద్రుఁడుం గమలాసనుండు మరుద్గణం
బును మహేశుఁడు రుద్రవర్గము భూరి సంయమి సిద్ధులున్
మొనసి కన్గొనఁజాల రెవ్వని మూర్తి విశ్రుతకీర్తిమై. 170

* దూతలారా! వినండి. నేను, ఇంద్రుడు, వరుణుడు, అగ్ని దేవుడు, నైఋతి, వాయుదేవుడు, సూర్యచంద్రులు, బ్రహ్మదేవుడు, దేవగణాలు, శివుడు, ప్రమథ గణాలు, సిద్ధిబొందిన మునీంద్రులు అందరమూ కలిసికూడా సుప్రసిద్ధమైన ఆయన మూర్తిని కనుగొనజాలము.

క. సత్యేతర గుణ పాశ వ, శత్వంబునఁ బొంద వీరు జలజాక్షు సదై
కత్వంబు గాన నోపరు, సత్త్వ ప్రాధాన్య లితర జనులకుఁ దరమే? 171

* లోకంలో రజస్తమోగుణాలనే పాశాలతో బద్ధులైన మానవులు అంతర్యామి అయిన భగవంతుని సర్వవ్యాపకత్వాన్ని గుర్తింపలేరు. సత్త్వగుణ ప్రధానులైన వారు మాత్రం కొంత కొంత మాత్రమే గుర్తిస్తారు. ఇక ఇతరుల సంగతి చెప్పేదేముంది? భగవంతుణ్ణి గుర్తించటం వారి వశం కాదు.

చ. అభవు నమేయు నవ్యయు ననంతు ననారతుఁ బూని మేనిలో
నుభయము నై వెలుంగు పురుషోత్తముఁ గానరు చిత్తకర్మ వా
గ్విభవ గరిష్ఠులై వెదకి వీఱిఁడి ప్రాణులు; సర్వవస్తువుల్
శుభగతిఁ జూడనేర్చి తనుఁ జూడఁగ నేరని కంటిపోలికన్. 172

* భగవంతుడు పుట్టుక లేనివాడు. కొలతలకు అందనివాడు. అనంతుడు. శాశ్వతుడు. మానవుల శరీరంలో క్షరపురుషుడు, అక్షర పురుషుడూకూడా తానే అయి ప్రకాశించే పురుషోత్తముడు, మనోవాక్కాయ కర్మల వైభవంలో ఆరితేరిన మానవులుకూడా అంతర్యామియైన పరమాత్మను దర్శింపలేరు. చూచేవాడిలో భగవంతుడు అంతర్యామిగా ఉన్నాడు గదా! మరి ఎందుకు దర్శింపలేడు అనే సందేహం సరికాదు. ఏమంటే సమస్త వస్తువులనూ సందర్శించే కన్ను తన్ను తాను చూచుకోలేదు గదా!

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

చ. పరముని భక్తలోక పరిపాలన శీలుని దుష్టలోక సం
హరుని పతంగపుంగవ విహారుని కూరిమి దూతలా మనో
హరులు సురేంద్రవందితులు నా హరిరూప గుణ స్వభావులై
తిరుగుచునుందు రెల్లెడల దిక్కులఁ దేజము పిక్కటిల్లఁగన్ 173

* ఆయన పరమాత్ముడు. భక్తులను పరిపాలించేవాడు. దుష్టులను సంహరించేవాడు. గరుత్మంతునిపై అధిష్ఠించి సమస్త లోకాలలో విహరించుతూ ఉంటాడు. ఆ మహానుభావుని ప్రియమైన దూతలుకూడా ఆకారములో గుణాలలో స్వభావంలో ఆ శ్రీహరినే పోలి ఉంటారు. ఆ దేవుని దూతలకు దేవేంద్రుడు సైతం చేతులు మోడ్చి నమస్కరిస్తాడు. అటువంటి విష్ణుదూతలు తమ దేహకాంతులు దిక్కులనిండా వ్యాపింపగా లోకమంతటా సంచరిస్తుంటారు.

ఉ. లెక్కకు నెక్కువై కసటులేని మహాద్భుత తేజ మెల్లెడం
బిక్కటిలం జరింతు రతి భీమబలాఢ్యులు విష్ణుదూత లా
చక్కని ధర్మశాంతు లతిసాహసవంతులు దేవపూజితుల్
గ్రక్కుఱి సీ జగంబునను గేశవసేవక రక్షణార్థమై. 174

* లెక్కకు మిక్కుటంగా విష్ణుదూతలు ఈ జగత్తులో సర్వత్రా శ్రీ హరి భక్తులను రక్షించటం కోసం తిరుగుతుంటారు. వారి తేజస్సు మిక్కిలి అద్భుతమైనది. కళంకము లేనిది. వారు మహాబలాఢ్యులు. ధర్మసహితమైన శాంతస్వభావం కలవారు. ధైర్యసాహసాలతోకూడిన వారు. వారిని చూచి దేవతలు సైతం చేతులెత్తి నమస్కరిస్తారు.

క. నా వలనను మీ వలనను, దేవాసుర గణమువలనఁ ద్రిజగంబులలో
నే వగలఁ బొందకుండఁగఁ, గావం గలవారు పుడమిఁ గల వైష్ణవులన్. 175

* నా వలనా, మీ వలనా, దేవరాక్షస సమూహంవలనా, మూడు లోకాలయందూ ఏలాంటి దుఃఖాన్ని పొందకుండా భూమిపై గల విష్ణు భక్తులను వారు కాపాడుతూ ఉంటారు.

క. భగవ త్ప్రణిహిత ధర్మం, బగపడ దెవ్వారి మతికి ననిమిష గరుడో
రగ సిద్ధ సాధ్య నర సుర, ఖగ తాపస యక్ష దివిజ ఖచరుల కైనన్. 176

* దేవతలు, గరుడులు, ఉరగులు, సిద్ధులు, సాధ్యులు, మానవులు, పక్షులు, మునులు, యక్షులు, విద్యాధరులు, ఖేచరులు మొదలైన వారు ఎవ్వరుకూడా భగవంతుని దైవత్వాన్ని గుర్తింపలేరు. భగవత్తత్త్వం వీరి బుద్ధికి అగుపించదు.

క. ఎన్నఁడుఁ దెలియఁగ నేరరు, పన్నగపతిశాయి తత్త్వభావము మేనం
గన్నుల వేల్పును డాపలఁ, జన్నమరిన వేల్పు ముదుక చదువుల వేల్పున్. 177

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* పన్నగశాయి అయిన ఆ వెన్నుని మహత్త్వాన్ని సహస్రాక్షుడైన ఇంద్రుడుగానీ, అర్ధనారీశ్వరుడైన శివుడుగానీ, వేదవేత్త అయిన బ్రహ్మదేవుడు గానీ ఎన్నడూ ఏ మాత్రమూ తెలుసుకోలేరు.

సీ. వర మహాద్భుత మైన వైష్ణవజ్ఞానంబు తిరముగా నెవ్వరు తెలియఁగలరు?
దేవాదిదేవుండు త్రిపుర సంహరుఁ డొండెఁ గమలసంభవుం డొండెఁ గార్తికేయ
కపిల నారదు లొండె గంగాత్మజుండొండె మను వొండె బలి యొండె జనకుఁ డొండెఁ
బ్రహ్లాదుఁ డొండె నేర్పాటుగా శుకుఁడొండె భాసురతర మతి వ్యాసుఁ డొండెఁ

తే. గాక యన్యుల తరమె? యీ లోకమందు, నీ సుబోధంబు సద్బోధ మీ పదార్థ
మీ సదానంద చిన్మయ మీ యగమ్య, మీ విశుద్ధంబు గుహ్యంబు నీ శుభంబు. 178

* దేవాదిదేవుడైన పరమశివుడు, బ్రహ్మ, కుమారస్వామి, కపిలుడు, నారదుడు, భీష్ముడు, మనువు, బలిచక్రవర్తి, జనకమహారాజు, ప్రహ్లాదుడు, శ్రీశుకుడు, వేదవ్యాసుడు అనువారు మాత్రమే కొంతవరకు అత్యద్భుతమైన వైష్ణవతత్త్వాన్ని తెలుసుకోగలరేమో! వీరుగాక ఇతరులైన వారికి మరెవ్వరికీ ఈ ఉత్తమ జ్ఞానం, ఈ విశేషజ్ఞానం, బ్రహ్మ పదార్థమూ, సదానంద చిన్మయమూ, అగమ్యమూ, పరిశుద్ధమూ, పరమ రహస్యమూ, శుభంకరమూ అయిన ఈ వైష్ణవజ్ఞానం సాధ్యమయ్యేది కాదు.

క. ఈ పన్నిద్దఱు దక్కఁగ, నోపరు తక్కొరులు తెలియ నుపనిష దుచిత
శ్రీపతినామ మహాద్భుత, దీపిత భాగవత ధర్మ దివ్యక్రమమున్. 179

* పైన చెప్పిన పన్నెండుమంది తప్ప తక్కిన వారెవ్వరూ ఉపనిషద్రహస్యమైన నారాయణ నామ మహత్త్వాన్ని వివరించి చెప్పలేరు. వారికి భాగవత ధర్మమూ దాని దివ్యత్వమూ ఏ మాత్రం గోచరం కాదు.

తే. ఏది జపియింప నమృతమై యెసఁగుచుండు, నేది సద్ధర్మపథ మని యెఱుఁగఁ దగిన
దదియె సద్భక్తి యోగంబు నలవరించు, మూర్తిమంతంబు దా హరికీర్తనంబు. 180

* ఏ నామం జపించినకొలదీ అమృతమై అతిశయమై అలరారుతుంటుందో, ఏది ఉత్తమమైన ధర్మమార్గమో అదియే హరినామ సంకీర్తనం. మూర్తీభవించిన భక్తియోగమే హరినామ కీర్తనం.

తే. కంటిరే మీరు సుతులార! కమలనేత్రు, భవ్య మగు నామకీర్తన ఫలము నేఁడు
తవిలి మృత్యువు పాశబంధములవలన, జాణతనమున వీడె నజామిళుండు. 181

* నాయనలార! భగవంతుని పవిత్రనామ సంకీర్తన ఫలాన్ని నేడు మీరు కనులారా కన్నారుగదా! మృత్యుదేవత పాశబంధాలలో చిక్కుకున్న అజామిళుడు ఎంతో నేర్పుగా బయటపడ్డాడు.

ఉ. ఏటికి జాలిఁ బొంద? నరు లీ క్రియఁ, గృష్ణుని కీర్తనంబు పా
పాటవులం దహింపఁ గల దౌటకు సందియ మేల? యిప్పు డీ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తూఁటరి దోసకారి పెనుదోషి యజామిళుడంత మొందుచుం
బాటిగ విష్ణునామమును బల్కుచుఁ గేవలముక్తి కేగఁడే? 182

* ఈ విధంగా మానవులు దిగులు చెందటం దేనికి? "భగవంతుని నామసంకీర్తనం పాపాటవులను కాల్చి వేస్తుంది" అనడానికి సందేహం ఎందుకు? ఇప్పు డీ తుంటరి, దుష్టుడు, పాపాత్ముడు - అజామిళుడు మరణం చెందుతూ భగవంతుని పేరు ఉచ్చరించాడు. అదికూడా తన కుమారుని పేరనుకొని పిలిచాడుగాని భగవంతుని పేరని భావించి కాదు. అటువంటి సందర్భంలో ఆ విధంగా పిలిచిన అజామిళుడే మోక్షాన్ని చూరగొన్నాడు. ఇంతకంటే ఉదాహరణం ఏమి కావాలి?

క. ఇంతయును దథ్య మని మది, నెంతయుఁ దెలియంగ లేరు హీనాత్ములు దు
ర్దాంతతర ఘటిత మాయా, క్రాంతాత్యంత ప్రకాశ గౌరవ జడులై. 183

* బుద్ధిహీనులైన మానవులు ఈ యథార్థమైన విషయాన్ని తమ మనస్సులో కొంచెమైననూ ఆలోచించి తెలుసుకోలేరు. దాటశక్యం కాని మహామాయలో చిక్కుకొని తమ తెలివిని గోల్పోతున్నారు. మందబుద్ధు లౌతున్నారు.

మంగళ మహాశ్రీవృత్తము.

ఈ విధమునన్ విబుధు లేకతమ చిత్తముల నేకతము లేక హరి నీశున్
భావమున నిల్పి తగు భాగవతయోగ పరిపాకమున నొందుదురు వారిన్
దేవలదు దండనగతిన్ జనదు మాకు గుఱుతింప నఘముల్ దలఁగు మీఁదన్
శ్రీవరుని చక్రము విశేషగతిఁ గాఁచు సురసేవితులు ముక్తిఁ గడుఁ బెద్దల్. 184

* ఈ విధంగా జ్ఞానవంతులు ఏకాంతంగా భగవంతుణ్ణి అనన్యమైన భావంతో తమ మనస్సులో నిల్పుకొని యోగ సాధనతో పరమభాగవతులై పొలుపొందుతున్నారు. ఓ దూతలారా! అటువంటివారిని తీసుకొనిరావలదు. వారిని దండించటం సరికాదు. ఆ పని మా వల్లకాదు. అటువంటి భక్తులను గుర్తించినచో పాపాలు మాయమైపోతాయి. అదీగాక విష్ణుదేవుని చక్రం విశేషంగా వారిని రక్షించుతూ ఉంటుంది. దేవుని సేవించు పెద్దలు తప్పక మోక్షాన్ని పొందుతారు.

ఉ. ఎవ్వరు సిద్ధసాధ్య ఖచరేశ లస త్పరిగీత గాథలం
దెవ్వరు ముక్తిభోగతల హేమ మనోహర చంద్రశాలలం
దెవ్వరు శంఖచక్ర గురుహేతి గదా రుచిరోగ్రపాణు లా
మవ్వపు రూపవంతు లసమానులు వో ధరలోని వైష్ణవుల్. 185

* విష్ణుభక్తులైన మహానుభావుల కీర్తిని సిద్ధులు, సాధ్యులు, ఖేచరులు లలితగీతాలతో గానం చేస్తుంటారు. అటువంటి భాగవతులు ముక్తి సౌధంలో అందమైన చంద్రశాలలలో నివసిస్తుంటారు. సాటిలేనివారూ సౌందర్యవంతులూ ఐన వైష్ణవోత్తముల అరచేతులలో రేఖాకారంలో శంఖచక్రాలూ గదాఖడ్గాలూ విరాజిల్లుతుంటాయి.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సీ. శ్రుత్యంత విశ్రాంత మత్యనుక్రమణీయ భగవ త్ప్రసంగతుల్ భాగవతులు
సనకాదిముని యోగిజన సదానందైక పరమ భాగ్యోదయుల్ భాగవతులు
కృష్ణ పద ధ్యాన కేవ లామృతపాన పరిణామ యుతులు శ్రీభాగవతులు
బహుపాత కానీక పరిభవ ప్రక్రియా పరుషోగ్ర మూర్తులు భాగవతులు
తే. భావ తత్త్వార్థ వేదులు భాగవతులు, బ్రహ్మవా దానువాదులు భాగవతులు
సిరులు దనరంగ నెన్నఁడుఁ జేటులేని, పదవి నొప్పారువారు వో భాగవతులు. 186

* భగవద్భక్తుల మనస్సు ఎల్లప్పుడూ వేదాంత వీథులలో విహరిస్తుంటుంది. వారు సర్వదా భగవంతునికి సంబంధించిన ప్రసంగాలే చేస్తుంటారు. భగవద్భక్తు లైనవారు సనకసనందాది మహాయోగులు అనుభవించే బ్రహ్మానందాన్ని అందుకోగల అదృష్టవంతులు. భాగవతులు శ్రీకృష్ణ చరణకమల స్మరణమనే మధుర సుధారసాన్ని తనివితీరా పానంచేసి బ్రతుకులు పండించుకుంటారు. భగవద్భక్తులు బహువిధాలైన భయంకర పాపసమూహాలను చించి చెండాడుతారు. పరతత్త్వాన్ని గుర్తించి బ్రహ్మస్వరూపాన్ని ఆరాధించుతూ ఉండే పరమైశ్వర్య సంపన్నులే భాగవతులు. వారు తమ మహోన్నతస్థానం నుంచి ఏ మాత్రం చలించరు.

క. అదిగాన విష్ణుభక్తులఁ, గదియఁగఁ జనవలదు మీరు కరివరదు లస
త్పదపద్మ వినతి విముఖులఁ, దుది నంటఁగఁ గట్టి తెండు ధూర్తులు వారల్. 187

* దూతలారా! అటువంటి విష్ణుభక్తుల దరిదాపులకు మీరు పొరపాటునకూడా వెళ్లవద్దు. శ్రీహరి పాదపద్మారాధనకు విముఖులైన ధూర్తులను పట్టి బంధించి తీసుకొనిరండి.

సీ. ఎకసక్కెమున కైన నిందిరా రమణునిఁ బలుకంగలేని దుర్భాషితులను
గలలోన నైన శ్రీకాంతుని సత్పాద కమలముల్ సూడని కర్మరతుల
నవ్వుచు నైనఁ గృష్ణప్రశంసకుఁ జెవిఁ దార్పనేరని దుష్కథా ప్రవణుల
యాత్రోత్సవంబుల నైన నీశుని గుడి త్రోవఁ ద్రొక్కఁగలేని దుష్పదులను
ఆ. బరమ భాగవతుల పాదధూళి సమస్త, తీర్థసార మనుచుఁ దెలియలేని
వారి వారివారి వారిఁ జేరినవారిఁ, దొలుతఁ గట్టి తెండు దూతలార! 188

* సేవకులారా! నవ్వులాటకైనా నారాయణుని నామం ఉచ్చరించని వదరుబోతులనూ, కలలోనైనా కమలాక్షుని పాదకమలాలను దర్శించని పొగరుబోతులనూ, పరిహాసానికైనా పద్మనాభుని యశోగాథలను వీనులవిందుగా వినని సోమరిపోతులను, ఉత్సవదినాలలో సైతం దేవాలయాల ప్రక్కనుంచికూడా నడచి పోలేని తిరుగుబోతులనూ పట్టి కట్టి లాగుకొనిరండి. అంతేకాదు; భగవద్భక్తుల పాదధూళి పరమ పవిత్ర మైనదని భావింపలేని వారిని, వారికి సంబంధించిన వారినీ, వారిని ఆశ్రయించినవారినీ పాశాలతో బంధించి పట్టుకొని రండి.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఆ. ఎల్లపాపములకు నిల్లైన యింటిలో, బద్ధతృష్ణ లగుచు బుద్ధిఁ దలఁగి
పరమహంసకులము గుఱితప్పి వర్తించు, ధూర్తజనులఁ దెండు దూతలార! 189

* కింకరులారా! తమ గృహాన్నే సమస్త పాపాలకూ స్థావరంగా చేసుకొని ఆశకు దాసులై తెలివిమాలినవారై మహాత్ములైన పెద్దలను అగౌరవపరిచే మోసగాండ్రను తీసుకొని రండి.

ఆ. అరయఁ దనదు జిహ్వ హరిపేరు నుడువదు, చిత్త మతని పాదచింతఁ జనదు,
తలఁపఁ దమకు ముక్తి తంగేటి జున్నొకో?, సకల విష్ణు భక్తులకును బోలె. 190

* వీళ్ల నాలుక భగవంతుని నామాలను పలుకదు. వీరి చిత్తం శ్రీహరి పాదపద్మాలను చింతింపదు. వాస్తవానికి విష్ణుభక్తులకు మోక్షం లభించినట్లు వీళ్లకు ఎందుకు లభిస్తుంది? అట్లా తేరగా లభించటానికి అదేమన్నా దొడ్డిలోని తంగేటి చెట్టుకు పట్టిన తేనెపట్టా?

ఆ. పద్మనయను మీఁది భక్తి యోగం బెల్ల, ముక్తియోగ మనుచు మొద లెఱుంగు
వారి వారివారి వారిఁ జేరినవారి, త్రోవఁ బోవ వలదు దూతలార! 191

* దూతలారా! పద్మాక్షుని మీది భక్తి యోగమే ముక్తి యోగమని భావించే తత్త్వవేత్తలైన వారినీ, వారికి సంబంధించిన వారినీ, వారిని ఆశ్రయించిన వారినీ మీరు కన్నెత్తి కూడా చూడవద్దు. వారి దిక్కుకు పోవద్దు.

వ. అని పలికెనని చెప్పి మఱియు శుకుం డిట్లనియె. శ్రీకృష్ణనామ సంకీర్తనంబు జగన్మంగళం బనియును, జగన్మోహనం బనియును, జగజ్జేగీయమానం బనియును, నిఖిల మాయాగుణ విచ్ఛేదకం బనియును, ఉద్దామంబు లగు హరి వీర్యంబుల నాకర్ణించు వారల చిత్తంబు లతినిర్మలంబులగు భంగిం దక్కిన వ్రతాచరణంబులుం గావనియు, శ్రీకృష్ణ పదపద్మంబులు హృత్పద్మంబుల నిలుపువారలన్య పాపకర్మంబు లగు నవిద్యావ్యసనంబులం బొరయనేర రనియును, నిజస్వామి యైన యమధర్మ రాజుచేత గీర్తింపఁబడ్డ భగవ న్మహత్త్వంబు నాకర్ణించి, విస్మితులై కాలకింకరులు నాఁటనుండియు వైష్ణవజనంబులం దేఱిచూడ వెఱతురు. నరేంద్రా! పరమగుహ్యంబగు నీ యితిహాసంబును బూర్వకాలంబున సకల విజ్ఞాన గోచరుండైన కుంభసంభవుండు సకల దుఃఖవిలయంబును, సకల పుణ్యనిలయంబును నైన మలయంబునఁ బురాణ పురుషుండైన పురుషోత్తము నారాధనంబు సేయుచుండి నా కెఱింగించెను అని చెప్పిన విని విస్మయానంద హృదయుండై పరీక్షిజ్జనపాలుం డిట్లనియె. 192

* ఈ విధంగా చెప్పి శుకమహర్షి పరీక్షిత్తుతో ఇంకా ఇట్లా అన్నాడు. శ్రీకృష్ణనామ సంకీర్తనం లోకాలకు శుభాలను ప్రసాదిస్తుందనీ, లోకాలను సమ్మోహింపజేస్తుందనీ, లోకులందరిచేతా విశేషంగా గానం చేయబడుతుందనీ, పలువిధాలైన మాయాబంధాలనూ త్రెంపివేస్తుందనీ, అమోఘాలయిన హరిపరాక్రమ గాథలను ఆకర్షించేవారి అంతరంగాలు అత్యంత నిర్మలంగా ఉంటాయనీ, ఈ విధంగా వ్రతాలవల్ల గానీ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నియమాలవల్ల గానీ మనస్సులు నిర్మలాలు కావనీ, శ్రీకృష్ణదేవుని పాదపద్మాలను హృదయపద్మంలో నిలుపుకొని ఆరాధించే వారిని ఇతర పాపాలుగానీ, అజ్ఞానంగానీ, వ్యసనాలుగానీ అంటనేరవని యమధర్మరాజు తన కింకరులకు ఉపదేశించాడు. తమ ప్రభువుచేత కీర్తింపబడిన దేవదేవుని మహామహిమలను విని కాలకింకరులు ఆశ్చర్యచకితులైనారు. వారు ఆనాటి నుంచీ విష్ణుభక్తుల వైపు కన్నెత్తి చూడటానికి సైతం భయపడసాగారు. ఓ పరీక్షిన్మహారాజా! పరమరహస్యమైన ఈ ఇతిహాసాన్ని సర్వజ్ఞుడైన అగస్త్య మహర్షి నాకు వెల్లడించాడు. ఆ మహానుభావుడు సమస్త దుఃఖాలనూ విలయం చేసేదీ, సమస్త పుణ్యాలకూ నిలయమైనదీ అయిన మలయపర్వతంమీద దేవాదిదేవుడైన వాసుదేవుణ్ణి ఆరాధిస్తూ నాకీ వృత్తాంతాన్ని ఎరిగించాడు. శుకయోగీంద్రుని మాటలు విని పరీక్షిన్నరేంద్రుడు ఆశ్చర్యానందాలు నిండిన హృదయంతో ఇలా అన్నాడు.

క. స్వాయంభువ మనువేళల, నో యయ్య! సురాసురాండ జోరగ నర వ
ర్గాయత సర్గముఁ దెలిపితి, పాయక యది విస్తరించి పలుకం గదవే. 193

* అయ్యా! శుకమహర్షీ! ఇంతకుముందు స్వాయంభువ మనువు వృత్తాంతం చెప్పావు. ఆయన పరిపాలించే కాలంలో దేవతలు, రాక్షసులు, పక్షులు, పాములు, మానవులు మొదలైన ప్రాణుల సృష్టిక్రమాన్ని గూర్చి కొంతకొంత చెప్పావు. ఆ విషయాన్నే ఇంకా విస్తారంగా వివరించి చెప్పు.

క. ఉత్తర కొడు కిట్లడిగిన, యుత్తరమును న మ్మునీంద్రుఁ డుత్తమ చేతో
వృత్తి ముదమంది పలికెను, దత్తరపా టుడిగి వినుఁడు తాపసులారా! 194

* ఉత్తరానందనుడైన పరీక్షిత్తు అడిగిన దానికి సంతోషించిన వాడై శుకమహర్షి ఈ విధంగా సమాధానం చెప్పాడని శౌనకాది మహర్షులను సంబోధించి సూతుడు ఇలా పలుక సాగాడు.

సీ. పూని ప్రచేతసుపుత్రులు పదుగురు ప్రాచీనబర్హిష ప్రాఖ్య గలుగు
వారు మహాంభోధి వలన వెల్వడి వచ్చి తగ వృక్ష వృతమైన ధరణిఁ జూచి
మేదినీజములపై మిక్కిలి కోపించి మదిలోన దీపితమన్యు లగుచు
వక్త్రంబులను మహావాయు సంయుతమైన యనలంబుఁ గల్పించి యవనిజములఁ

తే. బెల్లువడఁ గాల్పఁ దొడఁగినఁ దల్లడిల్లి, వారి కోపంబు వారించువాఁడ పోలెఁ
బలికెఁ జందురుఁ డో మహాభాగులార!, దీనములు వృక్షములమీఁదఁ దెగుట తగునె? 195

* "ప్రాచీన బర్హిషు"లని పేరెన్నిక గన్నవారూ, సముద్ర గర్భంలో తపస్సుచేస్తున్న వారూ అయిన ప్రచేతసుని పుత్రులు పదిమంది తపస్సు చాలించి సముద్రంలో నుండి వెలుపలికి వచ్చి నలుదిక్కులూ చూచారు. భూమి సమస్తమూ వృక్షములతో నిండి ఉన్నది. ఆ విధంగా సందు లేకుండా భూమిని ఆక్రమించి ఉన్న చెట్లమీద వారికి ఆగ్రహం వచ్చింది. ప్రాచేతసులు క్రోధావేశంతో తమ కోపాగ్ని జ్వాలలను మహావాయువుతో ప్రసరింపజేశారు. ఆ మంటలకు వృక్ష సముదాయమంతా కాలి భస్మమై పోసాగింది. ఈ భయంకర దృశ్యాన్ని సోముడు చూచి సహింపలేకపోయాడు. ఆయన ప్రాచేతసుల క్రోధాన్ని శాంతింపజేసి

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వృక్షజాతిని రక్షించాలనుకున్నాడు. వారిని సమీపించి సోముడు ఈ విధంగా అన్నాడు. ఓ మహానుభావులారా! నోరులేని చెట్లమీద మీ కింత ఆగ్రహ మెందుకు కలిగింది?

తే. మొదల వర్ధిష్ణు లగు మిమ్ము సదయ హృదయు, లగు ప్రజాపతు లనుచు సర్వాత్ముఁ డనియె,
నట్టి మీరు ప్రజాసృష్టి కైన వార, లీ వనస్పతి తతుల దహింపఁ దగునె? 196

* వర్ధమానులయిన మిమ్ములను సదయ హృదయులైన ప్రజాపతులుగా భగవంతుడు వాక్రుచ్చినాడు. వాస్తవానికి ప్రజాసృష్టికోసమే మిమ్ములను సృష్టించినాడు. అటువంటి మీరే ఈ విధంగా ఆగ్రహోదగ్రులై అమాయికములైన మహీరుహాలను దహించటం ధర్మమా చెప్పండి?

సీ. ఆదికాలంబున నా ప్రజాపతి పతి యయిన లోకేశ్వరుం డచ్యుతుండు
పద్మనేత్రుఁడు వనస్పతుల నోషధి ముఖ్య జాతంబు నిషము నూర్జంబుఁ గోరి
కల్పించె; నందు ముఖ్యంబైన యన్నంబు నచరంబు లైనట్టి యపద మెల్ల
బాదచారులకును బాల్పెట్టి యిరుగాళ్ళు చేతులు గలిగిన జీవతతికి

తే. హస్తములు లేని యా చతుష్పాదు లెల్ల, నన్నముగఁ బూని కావించె నదియుఁగాక
యా మహాభాగుఁ డచ్యుతుఁ డాదరమున, మీకు ననఘాఖ్య విఖ్యాతి జోకపఱిచె. 197

* ఓ ప్రచేతసులారా! సృష్టికి ప్రారంభంలో ప్రజాపతులకు అధిపతి అయిన శ్రీమన్నారాయణుడు వనస్పతులనూ ఓషధులనూ సృష్టించాడు. అఖిలలోకాధినాథుడూ అచ్యుతుడూ అయిన ఆ పద్మలోచనుడు జీవులకు ఆహారంగా ఇష్టమైన రుచుల కోసమూ, శరీరానికి శక్తి ఇయ్యటం కోసమూ ఈ వృక్షాలను ఏర్పాటు చేశాడు. చరములూ పాదచారులూ అయిన జీవులకు అచరములూ, పాదరహితములూ అయిన వానిని ఆహారంగా కల్పించాడు. రెండుచేతులు, రెండుకాళ్లు గల ప్రాణులకు నాలుగు కాళ్ళ జంతువులనూ, వృక్షాలనూ ఆహారంగా ఏర్పాటు చేశాడు. అందువలన మీరు ఈ విధంగా చెట్లను కాల్చివేయటం న్యాయం కాదు. అదీగాక తపస్సుచేసి పుణ్యవంతులై వెలువడుటకు ఆ దయామయుడైన నారాయణుని అనుగ్రహమే గదా కారణం. ఆ మహానుభావుడైన అచ్యుతుడేగా మీకు లోకమంతటా "అనఘులు" అనే ప్రఖ్యాతి కల్పించింది.

క. నిజముగ దేవాధీశ్వరుఁ, డజుఁడు ప్రజాసర్గమునకు ననఘుల మిమ్మున్
సృజియించె నిట్టివారికిఁ, గుజదహనము సేయ నెట్లు కోరిక వొడమెన్? 198

* నిజానికి దేవదేవుడైన బ్రహ్మదేవుడు ప్రజాసృష్టికోసం పాపరహితులైన మిమ్మల్ని సృష్టించాడు. అటువంటి మీకు వృక్షాలను దహించాలనే ఇటువంటి క్రూరమైన కోరిక ఎట్లా పుట్టింది?

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

చ. సతత మహత్త్వ సత్త్వగుణ సత్పురుష స్మృతిఁ బొందరయ్య! మీ
పితరులునుం బితామహులుఁ బెద్దలు నెన్నఁడుఁ బొందనట్టి దు
ష్కృతమతమైన కోపమునఁ గిల్బిషభావము మానరయ్య! సం
భృత కరుణావలోకమున భీత తరుప్రకరంబుఁ జూచుచున్. 199

* సద్గుణాలు సంపాదించుకొని సత్పురుషులుగా జగత్తులో ప్రశస్తి గాంచాలనే పవిత్రభావంతో ప్రకాశించండి. మీ తండ్రులూ, తాతలూ, పెద్దలూ ఎవ్వరూ ఎన్నడూ అవలంబించని కోపతాపాలకు లోనై పాపం గట్టుకోకండి. భయంతో గడగడ వడకుతున్న ఈ తరుసమూహాన్ని దయార్ద్ర దృష్టులతో దర్శించండి.

ఉ. తప్పక యర్భకావళికిఁ దల్లియుఁ దండ్రియు నేత్రపంక్తికిన్
ఱెప్పలు నాతికిం బతి నరేంద్రుఁడు లోకుల కెల్ల నర్థికి
న్నొప్ప గృహస్థ మూఢులకు నుత్తము లెన్నఁగ వీరు బంధువుల్
ముప్పునఁ గావలేని కడుమూర్ఖులు గారు నిజాల బంధువుల్. 200

* పిల్లలకు తల్లిదండ్రులు సంరక్షకులు, అట్లాగే కన్నులకు రెప్పలు రక్షకములు. అదే విధంగా సతికి పతీ, ప్రజకు ప్రభువూ సంరక్షకులు. యాచకులకు గృహస్థులూ, మందబుద్ధులకు బుద్ధిమంతులూ సంరక్షకులు. వారే వారికి నిజమైన ఆప్తబాంధవులు. అంతేకాని ఆపద సమయాలలో ఆదుకోలేని కఠినచిత్తులు బంధువులు కానేకారు.

సీ. అఖిల భూతముల దేహాంతస్థ మగు నాత్మ యీశుఁ డచ్యుతుఁడని యెఱుఁగవలయు,
నెఱిఁగి సర్వం బైన యిందిరారమణు లో చూపునఁ దనివిగాఁ జూడవలయుఁ,
జూచిన చిద్రూప శుద్ధాత్ము లగు మిమ్ము నెనసిన వేడ్కతో నిచ్చ మెచ్చు,
మెచ్చిన సర్వాత్ము మీ రెఱింగినచోటఁ గోపగుణంబులఁ బాపవలయుఁ;
ఆ. బాపి దగ్ధశేష పాదపజాలంబుఁ, దియ్య మెసఁగ బ్రతుకనీయవలయు;
ననఘులార! మీర లస్మదీయ ప్రార్థ, నంబు పరఁగఁ జేకొనంగవలయు. 201

* ఇంకా సోముడు ప్రాచేతసులను ఇట్లా వేడుకొన్నాడు - సమస్త జీవరాసుల దేహాలలోపల సర్వేశ్వరుడైన శ్రీమన్నారాయణుడు ఆత్మ స్వరూపంలో ఉన్నాడని మీరు తెలుసుకోవాలి. అట్లా తెలుసుకొని సర్వత్ర నిండి ఉన్న ఆ ఇందిరారమణుడైన గోవిందుని లోచూపులతో తనివితీరా చూడాలి. అట్లా చూచినట్లయితే పరిశుద్ధాత్ములూ జ్ఞానస్వరూపులూ అయిన మిమ్మల్ని ఆ భగవంతుడు ఎంతో మెచ్చుకుంటాడు. అట్లా మెచ్చుకొన్న పరాత్పరుడు మీరు చూచే ప్రదేశమంతటా అన్నిట్లోనూ ఉన్నాడని తెలుసుకొని మీరు మీ కోపాన్ని శాంతింపజేసుకోవాలి. ఆగ్రహాన్ని త్యజించినవారై మీరు దహింపగా మిగిలిన వృక్షాలను ఇకనైనా సంతోషంగా బ్రతుకనీయాలి. ఓ పుణ్యాత్ములారా! మీరు నా ప్రార్థనను అంగీకరించాలి.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

క. ఇదె వృక్ష సముద్భవ యగు, మది రేక్షణ నాప్సరసిఁ గుమారిక నిత్తున్
వదలక పత్నిఁగఁ జేకొని, ముద మందుఁడు పాదపముల మోసము వాయన్. 202

* ఇదిగో! ఈ అమ్మాయిని చూడండి. ఈమె అప్సరస పుత్రిక. ఈమె పేరు మారిష. ఈ వృక్షాల నడుమ జన్మించిన ఈ సుందరిని మీకు ఇస్తున్నాను. ఈ లతాంగిని అర్ధాంగిగా స్వీకరించండి. సంతోషంగా ఉండండి. ఈ తరువులను ఆపదనుండి కాపాడండి.

వ. అని యి ట్లామంత్రణంబు సేసి, మారిష యను కన్యకను వారల కిచ్చి చంద్రుండు సనియె. నప్పుడు 203

* ఈ విధంగా ప్రాచేతసులకు నచ్చజెప్పి ఒప్పించి మారిషను వారికి అప్పగించి సోముడు వెళ్లిపోయాడు.

క. వారలు పర్యాయంబున, నీరేజముఖిన్ వరించి నెఱి రమియింపన్
ధీరుఁడు ప్రాచేతసుఁడై, వారక దక్షుండు పుట్టె వనజజ సముఁడై. 204

* ప్రాచేతసులు క్రమంగా ఆమెను వివాహమాడారు. ఎంతో సంతోషంతో ఆమెతో విహరించారు. అప్పుడు వారికి మారిషయందు ధీరస్వభావుడూ, బ్రహ్మదేవునితో సమానుడూ అయిన దక్షుడు జన్మించాడు.

క. ఎవ్వని సంతానంబులు, నివ్వటిలెన్ వసుధ నెల్ల నెఱి నా దక్షుం
డి వ్వలన జగము లన్నిటఁ, బ్రవ్వ జలము నిలిపినట్లు ప్రజఁ బుట్టించెన్. 205

* నేల నాలుగు చెరగులా నిండిఉన్న జీవరాసులన్నీ ఈ దక్షుని సంతానమే. ఈ విధంగా దక్షప్రజాపతి కుండలో జలం నింపినట్లు భూమి నంతా తన సంతానంతో నింపివేశాడు.

ఉ. వారని వేడ్కతో దుహితృ వత్సలదక్షుఁడుఁ దక్షుఁడాత్మచేఁ
గోరి సృజించెఁ గొన్నిటి నకుంఠిత వీర్యముచేతఁ గొన్నిటిం
బోరన ఖేచరంబులను భూచరముఖ్య వనేచరంబుల
న్నీరచర వ్రజంబు రజనీచరజాల దివాచరంబులన్. 206

* ఆడపిల్లలంటే వేడుకపడే దక్షుడు కొంత మందిని తన ఆత్మశక్తితో పుట్టించాడు. మరి కొంత మందిని తన వీర్యం ద్వారా సృష్టించాడు. ఈ విధంగా జనించిన జీవరాసులలో కొందరు ఖేచరులు; కొందరు భూచరులు; కొన్ని వనచరాలు; మరికొన్ని జలచరాలు; కొన్ని రాత్రిళ్లు సంచరించేవి; ఇంకా కొన్ని పగటిపూట సంచరించేవి.

క. నరసుర గరు డోరగ కి, న్నర దానవ యక్ష పక్షి నగ వృక్షములం
దరమిడి సృష్టి యొనర్చెను, దిరముగ దక్షప్రజాపతి వితతకీర్తిన్. 207

* దక్షప్రజాపతి మానవులనూ, దేవతలనూ, గరుడులనూ, ఉరగులనూ, కిన్నరులనూ, రాక్షసులనూ, యక్షులనూ, పక్షులనూ, వృక్షాలనూ, పర్వతాలనూ వరుసగా సృష్టించి విశాలమైన యశస్సును సంపాదించాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. బహువిధముల బహుముఖముల, బహురూపము లైన ప్రజల బహులోకములన్
బహుళముగఁ జేసి మదిలో, బహుమానము నొందఁ డయ్యెఁ బ్రఖ్యాతముగన్. 208

* ఈ విధంగా అనేక రూపాలతో కూడిన జీవులను అనేకవిధాలుగా అపారంగా సృష్టించికూడా దక్షప్రజాపతికి సంతుష్టి కలుగలేదు.

తే. అప్రజాసర్గ బృంహితం బైన జగము, దక్షుఁ డీక్షించి మదిలోనఁ దాప మొంది
మఱియు జననంబు నొందించు మతము రోసి, పరమపురుషుని నాశ్రయింపంగఁ దలఁచె. 209

* నానావిధాలైన ప్రాణులతో నిండి ఉన్న లోకాన్ని ఆలోకించి దక్షప్రజాపతి అంతరంగంలో ఎంతో సంతాపం చెందాడు. సృష్టించాలనే కుతూహలాన్ని విసర్జించాడు. పరమపురుషుణ్ణి శరణు పొందాలనే నిశ్చయానికి వచ్చాడు.

వ. ఇట్లు దక్షప్రజాపతి ప్రజాసర్గంబు చాలక చింతించి మంతనంబున లక్ష్మీకాంతుని సంతుష్టుం జేయువాఁడై 210

* దక్షప్రజాపతికి తాను చేసిన సృష్టి సంతుష్టి కలిగించలేదు. ఆయన ఏకాంతంగా చింతించి శ్రీకాంతుణ్ణి సంతుష్ట స్వాంతుణ్ణి చేయాలని సంకల్పించాడు.

క. మోదం బై పరిదూషిత, ఖేదం బై శాబరీద్ధ కిలికించిత దృ
గ్భేదం బై బహుసౌఖ్యా, పాదం బై యొప్పు వింధ్యపాదంబునకున్. 211

* దక్షప్రజాపతి తపస్సు చేయటంకోసం వింధ్య పర్వతానికి వెళ్లాడు. ఆ వింధ్యగిరి మనస్తాపాన్ని పోకార్చి ఆనందాన్ని చేకూర్చేదిగా ఉన్నది. ఆ కొండచరియల మీద శబరస్త్రీలు తమ విలాసవీక్షణాలు ప్రసరింపజేస్తూ విహరిస్తుంటారు. ఆ కొండలోయలు అపారమైన ఆనందానికి ఆలవాలాలై ఉంటాయి.

వ. అరిగి, యం దఘమర్షణం బను తీర్థంబు సర్వ దురితహరం బై యొప్పుదాని ననుసవనంబు సేవించి, యతిఘోరం బైన తపంబు సేయుచు హరిం బ్రసన్నుంజేసి, హంసగుహ్యం బను స్తవరాజంబున నిట్లని స్తుతించె. 212

* ఆ వింధ్యపర్వతం లోయలలోకి దక్షుడు ప్రవేశించాడు. అక్కడ సమస్త పాపాలనూ శాంతింపజేసే "అఘమర్షణం"అనే తీర్థం ఉన్నది. ఆ తీర్థంలో నిత్యమూ స్నానం చేస్తూ దక్షప్రజాపతి అతిఘోరమైన తపస్సుచేసి శ్రీమన్నారాయణుని ప్రసన్నం చేసుకొన్నాడు. తనముందు సాక్షాత్కరించిన శ్రీహరిని "హంసగుహ్యం" అనే స్తోత్రంతో దక్షుడు ఈ విధంగా సంస్తుతించాడు.

-: దక్షుఁడు కావించిన హంసగుహ్యం బను స్తవరాజము :-

తే. పరమునికి వందనము సేతుఁ బరిఢవించి, ము న్నవితథానుభూతికి మ్రొక్కికొందు,
మెఱయు గుణములఁ దేలు నిమిత్తమాత్ర, బంధుఁడై నట్టి వానికిఁ బ్రణుతి సేతు. 213

* సర్వేశ్వరుడైన వానికి నమస్కారం చేస్తున్నాను. అమోఘమైన అనుభూతియే ఆకారమైన వానికి నమస్కారం. గుణవంతుడై విరాజిల్లుతూ నిమిత్తమాత్రంగా బంధుమిత్రుల రూపంతో వెలుగొందే పరమాత్మకు ప్రణామం చేస్తున్నాను.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఆ. తవిలి గుణముచేతఁ దత్త్వబుద్ధులచేత, నిగిడి కానరాని నెలవువాని
మొదలఁ దాన కలిగి ముక్తి మానావధి, రూపమైనవాని ప్రాపుఁ గందు. 214

* గుణాలలో చిక్కుకున్నవారికీ, కేవలం తాత్త్విక బుద్ధితో అన్వేషించే వారికీ నీ ఉనికి తెలియరానిది. మొదటినుండి ఉన్నవాడవు నీవు! మోక్షానికి పరమావధివై ప్రకాశించు వాడవు నీవు! అటువంటి అంతర్యామివైన స్వామిని నిన్ను ఆశ్రయిస్తున్నాను.

తే. ఎల్ల తనువులందు నిరవొంది తనతోడఁ, బొందు సేసినట్టి పొందుకాని
పొందు వొందలేఁడు పురుషుండు గుణముఁదా, గుణినిఁ బోలె నట్టి గుణి భజింతు. 215

* సమస్త జీవుల దేహములందును ఆత్మరూపంలో నివసిస్తున్నావు. కాని ఆ జీవులు అంతర్యామిగా ఉన్న నిన్ను గుర్తించటం లేదు. వారు తమలో తాము స్నేహం చేస్తున్నారేకాని పరమాత్మవైన నీతో పొందుచేయటం లేదు. గుణములలో చిక్కుకున్న ఈ జీవులు గుణములకు అధీశ్వరుడవైన నిన్ను దర్శింపలేకున్నారు. అటువంటి గుణవంతుడవైన భగవంతుణ్ణి సన్నుతిస్తున్నాను.

ఉ. పూని మనంబులుం దనువు భూతములున్ మఱి యింద్రియంబులున్
బ్రాణములున్ వివేక గతిఁ బాయక యన్యముఁ దమ్ము నెమ్మెయిం
గానఁగ నేర వా గుణనికాయములం బరికించునట్టి స
ర్వానుగతు న్సమస్తహితు నాదిమపూరుషు నాశ్రయించెదన్. 216

* మనస్సు, దేహం, పంచభూతాలు, పంచేంద్రియాలు, పంచప్రాణాలు కలిగి యున్న జీవులు ఈ దేహమే తాము అనుకుంటున్నారు. ఆ భావంతోనే అంతర్యామివైన నిన్ను గుర్తింప లేకున్నారు. వారికి వివేకబుద్ధి ప్రాప్తించినప్పుడు ఇంద్రియాదులు వేరనీ, జీవుడు వేరనీ తెలుసుకుంటున్నారు. ఈ సృష్టి నంతటినీ పరికించువాడూ సమస్తమునకూ మూలమైనవాడూ విశ్వహితుడైన ఆదిపురుషుడు ఒకడున్నాడు. అటువంటి పరమ పురుషుడవైన నిన్ను ఆశ్రయిస్తున్నాను.

వ. మఱియు బహువిధ నామ రూప నిరూప్యంబగు మనంబునకు దృష్టస్మృతుల నాశంబువలన గలిగెడు నుపరామం బగు సమాధియందుఁ గేవల జ్ఞానస్వరూపంబునఁ దోఁచు నిర్మల ప్రతీతిస్థానంబైన హంసస్వరూపికి నమస్కరింతు. దారువందు నతిగూఢంబైన వీతిహోత్రుని బుద్ధిచేతం బ్రకాశంబు నొందించు భంగి బుద్ధిమంతులు హృదంతరంబున సన్నివేశుం డైన పరమపురుషుని నాత్మశక్తిత్రయం బుల చేతం దేజరిల్లం జేయుదురు. అట్టి దేవుండు సకల మాయావిచ్ఛేదకం బైన నిర్వాణ సుఖాను భవంబులం గూడి యుచ్చరింపం గొలఁదిగాని శక్తిగల విశ్వరూపి నాకుం బ్రసన్నుండగుం గాక.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వాగ్బుద్ధీంద్రియ మానసంబులచేతం జెప్పను, నిట్టి దని నిరూపింపను, నలవిగాక ఎవ్వని గుణరూపం బులు వర్తించు, నెవ్వఁడు నిర్గుణుండు, సర్వంబు నెవ్వని వలన నుత్పన్నంబగు, నెవ్వని వలన స్థితిం బొందు, నెవ్వని వలన లయంబగు, నట్టి పరాపరంబులకుఁ బరమంబై, యనన్యంబై సర్వవ్యాప కంబై, యదియ బ్రహ్మంబై, యాదికారణంబై యున్న తత్త్వంబు నాశ్రయింతు. ఎవ్వని ప్రభావంబు మాటలాడెడు వారలకు, వాదంబు సేయువారలకు వివాదస్థలం బగుచు, నప్పటప్పటికి మోహంబు నొందింపుచుండు, నట్టి యనంతగుణంబులు గల మహాత్మునకుం బ్రణామంబు సేయుచు నస్తి నాస్తి యను వస్తుద్వయ నిష్ఠలం గలిగి, యొక్కటనఁ గలిగియుండి, విరుద్ధ ధర్మంబులుగ నుపాసనా శాస్త్ర సాంఖ్యశాస్త్రంబులకు సమంబై, వీక్షింపఁదగిన పరమంబు నాకు ననుకూలంబగుం గాక, ఎవ్వఁ డు నామరూపంబులు లేకుండియు, జగదనుగ్రహంబు కొఱకు జన్మకర్మంబులచేత నామరూపం బులు గల్గి తేజరిల్లు, నట్టి యనంతుండైన భగవంతుండు సుప్రసన్నుండగుఁగాక. ఎవ్వఁడు జనుల పురాకృత జ్ఞాన పదంబుచేత నంతర్గతుండై, మేదినింగలుగు గంధాది గుణంబుల నాశ్రయించిన వాయువుభంగి మెలంగుచుండు నా పరమేశ్వరుండు మదీయ మనోరథంబు సఫలంబు సేయుంగాక అనుచు భక్తి పరవశుండై యుక్తి విశేషంబున స్తుతియింపుచున్న దక్షునికి భక్తవత్సలుం డైన శ్రీవత్సలాంఛనుండు ప్రాదుర్భావంబు నొందిప్రత్యక్షం బయ్యె నంత. 217

* మనస్సు అనునది నానావిధాలైన నామరూపాలను నిరూపించుటకు ఏర్పడినది. ఆ మనస్సుచేత గమనింపబడినవీ, స్మరింపబడినవీ అయిన విషయాలు మాటి మాటికీ అదృశ్యమవుతూ ఉంటాయి. ఆ విధముగా అవి తొలగిపోయినప్పుడు మనస్సు అనేది ఉండదు. కేవలం జ్ఞానస్వరూపమైన ఆత్మమాత్రమే గోచరించుతుంది. ఈ అనుభవాన్నే 'సమాధి'అంటారు. అటువంటి సమాధికి ఆశ్రయభూతుడవైన హంస స్వరూపుడవు నీవు. అటువంటి నీకు ప్రణమిల్లుతున్నాను.

బుద్ధిమంతు లైనవారు తమ బుద్ధి విశేషం చేత ఎండుకట్టెలో దాగి ఉన్న అగ్నిని రగుల్కొల్పి ప్రకాశింపజేస్తారు. అదే విధంగా వివేకవంతులు తమ హృదయాంతరాలలో అంతర్యామిగా ఉన్న పరమపురుషుణ్ణి తమలోని శక్తిత్రయం చేత ప్రకాశింపజేస్తారు. అటువంటి భగవంతుడు సమస్త విధాలైన మాయలకు అతీతమైన మోక్షసంబంధమైన ఆనందానుభూతితో విలసిల్లుతుంటాడు.

మాటలకు అందని మహత్తరశక్తితో కూడి ఉన్న ఆ విశ్వరూపుడు నన్ను అనుగ్రహించుగాక! వాక్కు, బుద్ధి, ఇంద్రియాలు, మనస్సు మొదలైనవి ఆ పరమాత్ముని స్వరూపాన్ని వెల్లడించలేవు. అది ఇటువంటిదని నిరూపింపనూ లేవు. ఇంద్రియాదులకు అతీతములైన గుణరూపాలతో వర్తించుతూ ఉన్న ఆ నిర్గుణ స్వరూపునికి నమస్కరిస్తున్నాను.

ఈ సమస్త విశ్వం ఏ మహాశక్తి వలన సృష్టింప బడుతున్నదో, ఏ మహాశక్తివలన రక్షింపబడుతున్నదో, ఏ మహాశక్తి వలన లయం పొందుతున్నదో అటువంటి పరమాత్మ స్వరూపం పరాపరములకంటే ఉత్తమమైనది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

అనన్యమైనది. అనాది కాలం నుండీ ప్రసిద్ధమైనది. అంతటా వ్యాపించి ఉన్నది. అన్నిటికీ మూలకారణమైనది. ఆ పరబ్రహ్మను ఆశ్రయిస్తున్నాను. ఆ పరమాత్మ ప్రభావం వల్లనే ప్రాణులు మాటలాడుతున్నారు. వాదోపవాదాలు చేస్తున్నారు. వివాదాలు పడుతున్నారు. అన్నింటికీ కారణం ఆ పరమాత్ముని అనంతగుణాలే. జీవులను ఎప్పటి కప్పుడు మోహంలో ముంచితేల్చే ఆ భగవంతునికి ప్రణామం చేస్తున్నాను.

ఉన్నది లేదు అనే వస్తుద్వయానికి ఆలవాలాలై పైకి విరుద్ధ ధర్మాలుగా కనబడుతున్న యోగసాంఖ్య దర్శనాలను రెంటికీ సమత్వం సమకూర్చే పరమాత్మ నన్ను అనుగ్రహించును గాక!

ఏ దేవుడు మానవుల పురాకృత పుణ్యవిశేషాలచేత సుగంధాన్ని ఆశ్రయించిన వాయువువలె అంతర్యామియై ఈ భూమిమీద ఉద్భవిస్తుంటాడో ఆ పరమేశ్వరుడు నా మనోరథాన్ని సఫలం చేయుగాక!

ఈ విధంగా దక్షప్రజాపతి భక్తిపరవశుడై తన ఉక్తివిశేషాలను వ్యక్తీకరిస్తూ భగవంతుణ్ణి సంస్తుతించాడు. అప్పుడు భక్తవత్సలుడైన శ్రీమన్నారాయణుడు దాక్షిణ్యంతో దక్షుని ముందు సాక్షాత్కరించాడు.

సీ. భర్మాచలేంద్ర ప్రపాతద్వయంబునఁ గలిగిన నీలంపుఁ గను లనంగ
మొనసి తార్క్ష్యుని యిరుమూఁపుపై నిడినట్టి పదముల కాంతులు పరిఢవింపఁ
జండ దిఙ్మండల శుండాల కరముల కైవడి నెనిమిది కరము లమరఁ
జక్ర కోదండాసి శంఖ నందక పాశ చర్మ గదాదుల సరవిఁబూని

ఆ. నల్లమేను మెఱయ నగుమొగం బలరంగఁ, జల్లచూపు విబుధ సమితిఁబ్రోవ
బసిఁడికాసెఁ బూని బహు భూషణ కిరీట కుండలముల కాంతి మెండు కొనఁగ. 218

* శ్రీమన్నారాయణుడు గరుత్మంతుని మీద ఆసీనుడై ఉన్నాడు. గరుడుని రెండు భుజాలమీద చాచిన ఆ స్వామి పాదాలు మేరు పర్వతం చరియకు రెండుప్రక్కలా ప్రకాశించే ఇంద్రనీలమణుల గనులవలె ఉన్నాయి. ఆయన అష్టబాహువులూ అందంగా పైకి చాచిన అష్టదిగ్గజాల తొండాలవలె ప్రకాశిస్తున్నాయి. ఎనిమిది చేతులలోనూ చక్రమూ, ధనుస్సూ, పద్మమూ, శంఖమూ, ఖడ్గమూ, పాశమూ, డాలూ, గదా దండమూ విరాజిల్లుతున్నాయి. నల్లని దేహంతో నగుమొగంతో సాధుజనులను సంరక్షించే చల్లని చూపులతో బంగారు రంగు పట్టుపీతాంబరంతో మణిమయ కిరీటంతో నలుమూలలా కాంతులు విరజిమ్మే భూషణాలతో మకర కుండలాలతో పుండరీకాక్షుడు దక్షుని ముందు ప్రత్యక్షమైనాడు.

సీ. కుండల మణి దీప్తి గండస్థలంబులఁ బూర్ణేందురాగంబుఁ బొందుపఱుప
దివ్యకిరీట ప్రదీప్తు లంబర రమా సతికిఁ గౌసుంభవస్త్రంబు గాఁగ
వక్షస్స్థలంబుపై వనమాల మాలికల్ శ్రీవత్స కౌస్తుభ శ్రీల నొఱయ
నీలాద్రిఁ బెనఁగొని నిలిచిన విద్యుల్లతలభాతిఁ గనకాంగదములు మెఱయ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఆ. నఖిలలోక మోహనాకార యుక్తుఁడై, నారదాది మునులు చేరి పొగడఁ
గదిసి మునులు పొగడ గంధర్వ కిన్నర, సిద్ధ గానరవము సెవుల నలర. 219

* ఆయన కర్ణకుండలాల కాంతులు ప్రసరించి చెక్కిళ్లు చంద్రబింబాలలాగా తళతళ లాడుతున్నాయి. తలమీద ధరించిన కిరీటం తన దివ్యదీప్తులతో గగనలక్ష్మికి కుంకుమరంగు చీరను అలంకరిస్తున్నది. ఆయన వక్షస్థలంమీద విరాజిల్లే వనమాలిక శోభలు శ్రీవత్సంతోనూ కౌస్తుభంతోనూ పోటీపడుతున్నాయి. బాహువులకు చుట్టకొని ఉన్న భుజకీర్తులు నీలగిరికి చుట్టుకొన్న మెరపు తీగలవలె మెరుస్తున్నాయి. ఆ స్వామి సౌందర్యం సమస్తలోకాలనూ మోహంలో ముంచి తేలుస్తున్నది. నారదాది మహర్షులు చుట్టూ చేరి సేవిస్తున్నారు. దేవతా బృందాలు కైవారాలు సలుపుతున్నారు. గంధర్వులు, కిన్నరులు, సిద్ధులు వీనులవిందుగా గానం చేస్తున్నారు.

క. సర్వేశుఁడు సర్వాత్ముఁడు, సర్వగతుం డచ్యుతుండు సర్వమయుండై
సర్వంబు చేరి గొలువఁగ, సర్వదుఁడై దక్షునకుఁ బ్రసన్నుం డయ్యెన్. 220

* సర్వేశ్వరుడు, సర్వాత్ముడు, సర్వాంతర్యామీ, సర్వమయుడూ అయిన శ్రీమహావిష్ణువు సమస్తపరివార సమేతుడై దక్షప్రజాపతి దయతో దర్శన మిచ్చాడు.

వ. ఇట్లు ప్రసన్నుండైన సర్వేశ్వరుని సర్వంకషంబై మహదాశ్చర్యధుర్యంబై తేజరిల్లు దివ్యరూపంబుం గాంచి, భయంబును, హర్షంబును, విస్మయంబును జిత్తంబున ముప్పిరిగొని చొప్పు దప్పింపం దెప్పిఱి, కప్పరపాటునఁ బుడమిపై నిడుసాగిలంబడి, దండప్రణామంబు లాచరించి, కరకమలంబులు మొగిడ్చి సెలయేఱులతోఁ గొట్టువడి, యిట్టట్టు పట్టుచాలక నిట్టవాడిచి, మున్నీరు దన్ని నిలిచిన పెన్నీరునుంబోలె, సర్వాంగంబులుం దొంగలింపఁ, జిత్తంబు నాత్మాయత్తంబు సేసి, పిక్కటిల్లిన సంతోషంబుచేత భగవంతుం బలుకను, నత్యంత మంగళసందోహోపాదకంబు లైన తన్నామంబు లుగ్గడింపను, నతి నిర్మలంబులైన తదీయ కర్మంబులు దడవను, విబుధ హర్షకరంబులైన తత్పౌరుషంబులు పొగడను, నాత్మీయ మనోరథంబు వాక్రువ్వను నోపక ప్రజాకాముండై యూరకున్న ప్రజాపతిం జూచి, సర్వజీవ దయాపరుండును, సర్వసత్త్వ హృదంతరస్థుండును, సర్వజ్ఞుండునుం గావున నతని భావంబు దెలిసి, జగన్నాథుం డార్త పోషణంబుల భాషణంబుల నిట్లనియె. 221

* ఈ విధంగా సాక్షాత్కరించిన సర్వేశ్వరుని దివ్యరూపం సర్వదిక్కులనూ వెలిగిస్తూ మహాశ్చర్యాన్ని కలిగించింది. అలా ప్రకాశించే ఆ దేవదేవుని తేజోమయమూర్తిని వీక్షించి దక్షుని హృదయంలో భయమూ, ఆనందమూ, ఆశ్చర్యమూ ముప్పిరి గొన్నాయి. ఎలాగో ఆ తన్మయత్వంలో నుంచి తెప్పరిల్లి తొట్రుపాటుతో దక్షుడు స్వామికి సాష్టాంగ దండ ప్రణామం చేశాడు. చేతులు మోడ్చి నిలుచున్నాడు. సెలయేళ్లు కలయికతో దరులొరసి పొంగి మిన్నంటి సముద్రాన్ని దరిసిన మహానదీ ప్రవాహంవలె దక్షప్రజాపతి పులకించిన దేహంతో భగవంతుని ముందు నిలిచాడు. ఆయన పరవశించిన తన హృదయాన్ని ఎలాగో స్వాధీనం చేసుకొని

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

పొంగిపొరలే ఆనందంతో ఆ పరమేశ్వరునితో ఏమేమో పలుకవలె ననుకొన్నాడు. పరమ మంగళ దాయకాలైన ఆయన పవిత్రనామాలను ఉచ్చరించాలనుకొన్నాడు. పరమ పవిత్రాలైన ఆయన లీలలను అభివర్ణించాలను కొన్నాడు. విబుధులకు సంతోషాన్ని కలిగించే ఆయన పరాక్రమాన్ని ప్రస్తుతించాలనుకొన్నాడు. తన మనస్సులోని కోరికను వెల్లడించాలనుకొన్నాడు. కానీ పాపం! ఏమీ చేయలేక పోయాడు. ఆ విధంగా మైమరచి నోట మాటరాక మౌనం వహించి ఉన్న ప్రజాకాముడైన ప్రజాపతిని చూచి సర్వజ్ఞుడూ సర్వప్రాణి హృదయాంతర్యామీ అయిన ఆ స్వామి ఆతని అభిప్రాయాన్ని గ్రహించి ఆర్తజన పరిపోషణాలైన భాషణాలతో ఇలా అన్నాడు.

క. మెచ్చితి ప్రాచేతస ! తప, మిచ్చుట ఫలసిద్ధి మయ్యె నిట్లతిభక్తిన్
హెచ్చగు మద్వరవిభవము, నచ్చుపడం బొంద నెవ్వఁ డర్హుఁడు? జగతిన్. 222

* ఓ దక్షప్రజాపతీ! నిన్ను మెచ్చుకొన్నాను. నీ తపస్సు ఫలించింది. ఈ విధంగా అచంచలమైన భక్తితో నన్ను సేవించి నా నుంచి వైభవోపేతమైన వరాలను అందుకోటానికి నీ కంటే అర్హుడైన వాడు ఈ జగత్తులో మరెవ్వడున్నాడు?

ఆ. తపము చాలు నింకఁ దగ భూతతతికి వి, భూతు లొనరుఁ గాక పొందుపడఁగ,
నిదియ సుమ్ము మాకు నిచ్చలోఁ గలకోర్కి, పొసఁగ నీదువలనఁ బొందుపడియె. 223

* ఇక నీ తపస్సు చాలించు! సకల ప్రాణికోటికి సమస్త శుభాలూ చక్కగా సమకూరుగాక! నీవు సృష్టిచేయాలనే కోరికతో నన్ను గూర్చి తపస్సు చేశావు. నా మనస్సులోని సంకల్పంకూడా ఇదే. నా సంకల్పం ఈ విధంగా నెరవేరింది.

వ. వినుము, బ్రహ్మయు, భర్గుండును, బ్రజాపతులును, మనువులును, నింద్రులును, వీరలు నిఖిల భూతంబులకు భూతి హేతువులైన మద్భూతి విభవంబులు. మఱియు నాకు యమ నియమాది సహిత సంధ్యావందనాది రూపంబగు తపంబు హృదయంబు. సాంగ జపవ ద్ధ్యానరూపం బగు విద్య శరీరంబు. ధ్యానాది విషయ పుంవ్యాపారంబుగా నుండు భావనాది శబ్దవాచ్యంబగు క్రియ యాకృతి. క్రతు జాతంబు లంగంబులు. ధర్మం బాత్మ. దేవతలు ప్రాణంబులు. నిగమంబు మత్స్వరూపంబు. జగదుత్పత్తికి నాదియందు నే నొక్కండన తేజరిల్లుచుంటి. బహిరంతరంబుల వేఱొక్కటియు లేదు. సుషుప్త్యవస్థయందు సర్వంబు లీనం బగుటం జేసి సంజ్ఞామాత్రుండును, నవ్యక్తుఁడునుఁగా నుండు జీవునిభంగి నొక్కఁడన యుండుదు. అనంతుండ నయి యనంత గుణంబు వలన గుణవిగ్రహం బగు బ్రహ్మాండంబును, నయోనిజుఁడు స్వయంభవుం డగు బ్రహ్మయును నుదయించిరి. మదీయ వీర్యోపబృంహితుండై మహాదేవుం డగు నా బ్రహ్మ యసమర్థునిఁబోలె నకృతార్థమ్మన్యమాన మనస్కుఁ డై, సృజింప నుద్యమించు తఱి తపం బాచరించుమని నాచేత బోధితుండై, యఘోరంబైన తపం బాచరించి తొలుత సృష్టికర్తృత్వము వహించిన మిమ్ము సృజించె. అంతఁ బంచజనుం డను

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

ప్రజాపతి తనూజ యగు నసిక్ని యను పేరిట వినుత నొందియున్న యిక్కన్యకను నీ కిచ్చితి. దీనిం బత్నిగాఁ గైకొని మిథునవ్యవాయ ధర్మంబు గలవాఁడవై, మిథునవ్యవాయ ధర్మంబుగల యీ నాతియందుఁ బ్రజాసర్గంబు నతి విపులంబుగ గావింపం గలవాఁడవు. మఱియు నీకుఁ బిదప నిదే క్రమంబున నిఖిల ప్రజలును మన్మాయా మోహితు లయి, మిథునవ్యవాయ ధర్మంబునఁ బ్రజావృద్ధి నొందించి మదారాధనపరులై యుండఁ గలవారు అని పల్కి, విశ్వభావనుండైన హరి, స్వప్నోపలబ్ధార్థంబునుం బోలె నంతర్ధానంబు నొందె. అప్పుడు దక్షుండు విష్ణుమాయోపబృంహితుండై పాంచజని యగు నసిక్ని యందు హర్యశ్వ సంజ్ఞల వినుతిఁ జెందియున్న యయుత సంఖ్యా పరిగణితులైన పుత్త్రులం గాంచె. అప్పు డా ధర్మశీలురైన దాక్షాయణులు, పితృనిర్దేశంబునం బ్రజాసర్గంబు కొఱకుఁ దపంబు సేయువారై పశ్చిమదిశకుం జని, యచ్చట సింధు సముద్ర సంగమంబున సమస్త దేవ ముని సిద్ధగణ సేవితంబై, దర్శనమాత్రంబున నిర్ధూత కల్మషులను, నిర్మల చిత్తులం జేయుచున్న నారాయణ సర స్సనం బరఁగు తీర్థరాజంబున నవగాహనంబుఁ జేసి, నిర్మలాంతరంగులై పరమహంస ధర్మంబు నందు నుత్పన్న మతులై ప్రజాసర్గంబు కొఱకుఁ దండ్రి యనుమతంబున నుగ్రతపంబు సేయుచుండ. వారికడకు నారదుండు వచ్చి యిట్లనియె. 224

* ప్రజాపతీ! విను. బ్రహ్మదేవుడు, శివుడు, ప్రజాపతులు, మనువులు, ఇంద్రులు మొదలైన సమస్త భూతజాలాలూ నా మహాశక్తి వలన జన్మించినవారే! ఇంద్రియ నిగ్రహం, నియమం సంధ్యావందనం మొదలైన వానితో కూడిన తపస్సే నా హృదయం. అంగోపాంగ సహితమై ధ్యానరూపమైన విద్యయే నా దేహం. ధ్యానం మొదలైన విషయాలలో ప్రవర్తించే భావనాది క్రియయే నా ఆకారం. యజ్ఞాలే నా అవయవాలు. ధర్మమే నా ఆత్మ. దేవతలే నా ప్రాణాలు వేదమే నా స్వరూపం.

ఈ జగత్తు ఉద్భవించటానికి పూర్వం నేను ఒక్కడినే ఉన్నాను. వెలుపలగానీ, లోపలగానీ వేరొక పదార్థం లేదు. అప్పుడు ఈ సమస్త విశ్వమూ సుషుప్తి అవస్థలో ఉండగా నే నొక్కడనే సంజ్ఞామాత్రంగా అవ్యక్తంగా ఉండి ఉన్నాను. నేను అనంతుడనే. అనంతగుణాలతో కూడిన నా మాయవల్ల గుణశరీరమైన ఈ బ్రహ్మాండాన్ని అయోనిజుడైన బ్రహ్మనూ సృష్టించాను. నా తేజస్సుతో నిండిన ఆ చతుర్ముఖ బ్రహ్మ సృష్టికార్యాన్ని చేపట్టికూడా తనను కృతార్థుడైన వానినిగా తలపలేదు. అసమర్థతతో ఈ సృష్టి తన వల్లకాదని భావించాడు. అప్పుడు తపస్సు చేయమని బ్రహ్మను నేను ప్రబోధించాను. చతుర్ముఖుడు నా చేత ప్రబోధితుడై ఘోరమైన తపస్సు ఆచరించి మొట్టమొదటిసారిగా సృష్టి కర్తలైన మిమ్మల్ని ప్రజాపతులను సృష్టించాడు.

దక్షప్రజాపతీ! ఇప్పుడు పంచజన ప్రజాపతి పుత్రిక అయిన "అసిక్ని"అనే పేరుగల ఈ కన్యను నీకు ఇస్తున్నాను. నీవు ఈమెను భార్యగా పరిగ్రహించు. ఈమెయందు దాంపత్యధర్మంతో ప్రవర్తించి విస్తారంగా ప్రజలను సృష్టించు. అనంతరం ప్రజలందరూ నా మాయచే మోహితులై దాంపత్యధర్మాన్ని అవలంబించి ప్రజాభివృద్ధి కావించి నన్ను సేవించ గలరు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఈ విధంగా దక్షప్రజాపతిని ఉద్దేశించి పలికినవాడై శ్రీమన్నారాయణుడు కలలో కన్పించిన పదార్థంలాగా అంతర్ధాన మైనాడు. అనంతరం దక్షప్రజాపతి విష్ణుదేవుని మాయచేత విమోహితుడై పంచజనుని పుత్రి అయిన 'అసిక్ని"అనే పత్నియందు "హర్యశ్వులు"అను పేరుగల వారిని పదివేలమంది కుమారులను కన్నాడు. ధర్మస్వభావులైన ఆ దక్షుని కుమారులు పదివేలమందీ తమ తండ్రిగారి ఆజ్ఞానుసారంగా ప్రజలను సృష్టించే నిమిత్తం తపస్సు చేయాలని నిశ్చయించారు. ఆ హర్యశ్వులు పశ్చిమదిశగా ప్రయాణం చేశారు. అక్కడ సింధునది సముద్రంలో సంగమించే ప్రదేశంలో "నారాయణ సరస్సు"అనే తీర్థ రాజాన్ని చూచారు. ఆ పుణ్యతీర్థం సమస్త దేవతలచేతా, మునీశ్వరులచేతా, సిద్ధపురుషులచేతా సేవింపబడుతూ ఉంటుంది. ఆ తీర్థాన్ని దర్శించినవారు సమస్తపాపాల నుండీ విముక్తులై నిర్మల హృదయులౌతారు. అటువంటి పవిత్ర తీర్థంలో ఆ హర్యశ్వులు స్నానం చేశారు. పరిశుద్ధమైన మనస్సులు కలవారై ప్రజాసర్గం నిమిత్తం పరమాత్మను ఉద్దేశించి భయంకరమైన తపస్సును ప్రారంభించారు. ఇలా ఉండగా నారదుడు ఒకనాడు వారి దగ్గరకు వచ్చి వారితో ఇలా అన్నాడు.

సీ. మీ రతిమూఢులు మీఁదటి గతి గాన రెన్నంగఁ బసిబిడ్డ లన్నలార!
పుడమిఁ దా నింతని కడ పరికింపరు ప్రజలఁ బుట్టించ నే ప్రతిభ కలదు?
అట్లైన నొక్క మహాత్ముఁడు పురుషుండు బహురూపములు గల భామ యొకతె
పుంశ్చలీ భర్తయుఁ బురణింప నుభయ ప్రవాహంబు గల నది వఱలఁ గదల

ఆ. నంచ యొకటి యిరువదై దింటి మహిమలఁ, గలిగియుండు తెరువు గానరాక
వజ్రనిబిడ మగుచు వరుసఁ దనంతన, తిరుగు, రాష్ట్రబిలము దేటపడఁగ. 225

* నాయనలారా! మీరు మిక్కిలి మూఢులుగా కన్పించుతున్నారు. మీ భవిష్యత్తును విచారించుకొనలేకున్నారు. మీరు పసిబిడ్డలు. ఈ భూమి పరిమాణమెంతో తెలియనివారు. ఇక జీవులను ఏ విధంగా సృష్టింపగలరు? సర్వాంతర్యామియైన ఆత్మస్వరూపుడు పురుషుడు ఒక డున్నాడు. స్త్రీరూపిణియై అనేక రూపాలు ధరించిన ప్రకృతి ఒకటున్నది. మాయలమారి అయిన ఆ ప్రకృతి పురుషుణ్ణి లోబరచుకుంటుంది. ప్రకృతీ పురుషుడూ కలిసి సంసార ప్రవాహాన్ని సాగిస్తారు. ఈ సంసారమనే నది రెండువైపుల నుండీ ప్రవహించుతూ ఉంటుంది. ఆ ప్రవాహాన్ని అనుసరించి ఒక హంస విహరిస్తూ ఉంటుంది. ఆ హంసకు ఇరవై అయిదు మహిమ లుంటాయి. అయినప్పటికీ ఆ హంస సరియైన మార్గం కానరాక వజ్రకాంతులతో మెరుస్తున్న జలప్రవాహం పడే గోతిచుట్టు తిరుగుతుంటుంది. ఆ గోతిలో పడితే మళ్ళీ బయటపడటమంటూ లేదు.

క. వినుఁ డందుల యనురూపము, నను వొందఁగ నెఱుఁగ కాత్మ నాత్మగురూక్తిం
గొనసాగించెద మను మి, మ్మన నేమియు లేదు మూఢు లని తెలిసి తగన్. 226

* హరిదశ్వులారా! వినండి. ఈ సంగతులను గుర్తించండి. ఇందుకు తగ్గట్టుగా ప్రవర్తించండి. ఈ సృష్టి రహస్యాన్ని ఏ మాత్రమూ తెలుసుకోకుండా కేవలం మీ తండ్రిగారి ఆజ్ఞలను కొనసాగించటానికి పూనుకొన్నారు. అటువంటి మిమ్ములను ఇంత తెలివి తక్కువ వాళ్లను ఏమనాలి?

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. అని నారదుండు బోధించిన హర్యశ్వులు సహజబుద్ధిచేత నారద వాక్యంబులను దమలో నిట్లని వితర్కించిరి. 227

* ఈ విధంగా నారదమహర్షి హెచ్చరించాడు. హర్యశ్వులు నారదుని ప్రబోధవాక్యాలు ఆలకించి తమ బుద్ధితో విమర్శించుకొని తమలో తాము ఇలా తర్కించు కొన్నారు.

తే. సారిది క్షేత్రజ్ఞుఁ డన నతిసూక్ష్మ బుద్ధి, నరయ నజ్ఞానబంధనం బగుచు లింగ
దేహమున నెద్ది గల దది దెలియకున్నఁ, గలదె? మోక్షంబు దుష్కర్మ గతులచేత. 228

* ముందు క్షేత్రజ్ఞుడు అంటే ఎవరో మనం సూక్ష్మబుద్ధితో తెలుసుకోవాలి. తర్వాత అజ్ఞానబంధనరూపమైన లింగదేహమంటే ఏమిటో గ్రహించాలి. ఆత్మ, దేహం ఈ రెండింటి స్వరూపాన్ని తెలుసుకోకుండా కేవలం నిరుపయోగాలైన కర్మలు ఆచరించిన మాత్రాన మోక్షం ప్రాప్తించదు.

తే. కలఁడు జగదేక సన్నుత కారణుండు, స్వామి భగవంతుఁ డభవుండు స్వాశ్రయుండు
పరముఁ డాతనిఁ జూడక బ్రహ్మకైనఁ, గలుగునే? ముక్తిపదము దుష్కర్మగతుల. 229

* ఈ సమస్త లోకాలకూ మూలకారణమైన భగవంతు డొక డున్నాడు. ఆయన సర్వేశ్వరుడు. పుట్టుక లేనివాడు. ఆత్మాశ్రయుడు. పురుషోత్తముడు. అటువంటి అంతర్యామి అయిన స్వామిని దర్శింప లేనిచో బ్రహ్మదేవునికైనా మోక్షం లభించదు.

ఆ. పురుషుఁ డెట్టులేని పూని బిల స్వర్గ, గతుఁడు వోలె వర్తకంబు మాను
నట్టి బ్రహ్మ మెఱుఁగు నయ్యకు స్వర్భోగ, కర్మగతుల నేమి కానఁబడును? 230

* ఈ లోకంలో జీవుడు సంసారమనే పాతాళ కూపంలో కూరుకొని పోయి గిలగిలలాడుతున్నాడు. ఈ సంసార బంధం నుండి బయట పడకుండా అతడు పరబ్రహ్మస్వరూపాన్ని ఎట్లా గుర్తించగలుగుతాడు? కర్మలు ఆచరించటం వల్ల స్వర్గఫలాలు ప్రాప్తిస్తాయి. కాని కైవల్యం చేకూరదు.

శా. త న్నిష్ఠాగతి లేనివారికి నసత్కర్మ ప్రచారంబుచే
మున్నేమయ్యెడి నాత్మబుద్ధి గుణసమ్మోహంబునం దోఁచుచున్
వన్నెల్ వెట్టుక వింతబాగుల తఱిన్ వర్తించు దౌర్గుణ్య సం
పన్న స్త్రీయునుబోలె నెల్లగతులం బ్రఖ్యాతమై యుండఁగన్ 231

* జీవునికి దేవునియందు ఆసక్తి ఉండటం ఎంతో అవసరం. భగవన్నిష్ఠ లేకుండా ఎన్నెన్నో దుష్కర్మలు చేసుకుంటూ పోయేవానికి ఏమీ ఉపయోగం ఉండదు. మానవుని బుద్ధి ఎంతో చంచలమైనది. అది చెడుగుణాల వ్యామోహానికి లొంగిపోయి రంగులు పులుముకొని వింత వింత వేషాలు వేస్తూ ఉంటుంది. అటువంటి దుర్గుణాల వలయంలో చిక్కుకొని దిక్కుతోచని వానికి మోక్షం అందనే అందదు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

సీ. అనువొంద సృష్టి నవ్యయముగఁ జేయుచుఁ బ్రచుర ప్రవాహ సంపతిత మైన
నెఱయఁ గూలం బను నిర్గమ స్థానంబు నందు వేగముగల క్రందు మాయఁ
గదలి యహంకార గతివశంబునఁ జాల వివశుఁ డై బోధకు విపరి యైన
వానికి నీరీతి వలవంత కర్మ ప్రచారంబులను మీఁదఁ జక్కనైన

ఆ. జన్మ మరణ ముఖ్య జాడ్యంబుతోఁ బాసి, యఖిల సౌఖ్య పదవి నరసి కర్మ
మార్గ మైన యట్టి మహనీయ ధామంబు, చిత్త మార నెట్లు చేరఁ గలఁడు! 232

* లేని అవకాశం కల్పించుకొని మానవుడు ఎడతెరిపి లేకుండా సంతతిని సృష్టించుతూ ఆ ప్రవాహంలో పడి కొట్టుకు పోతుంటాడు. అల్లంతదూరంలో గట్టు కనిపిస్తున్నా దానిని అందుకోలేడు. మాయ వల్ల అతిశయించిన ప్రవాహవేగాన్ని తట్టుకోలేక క్రిందా మీదా పడుతుంటాడు. అహంకారం అతణ్ణి వివశుణ్ణి చేసి జ్ఞానమార్గానికి దూరం చేస్తుంది. బలవంతంగా వానిచేత దుష్కర్మలు చేయిస్తుంది. ఈ విధంగా పుట్టుక, చావు, రోగం అనే దురవస్థలలో మునిగి తేలే జీవుడు ఆ బంధాలలో నుండి బయటపడి సకల సౌఖ్యాలకూ ఆకరమూ, పరమ సుందరమూ ఐన మోక్షమార్గాన్ని ఎలా అందుకోగలడు?

తే. దాని సంసర్గ గుణములు దప్పి నడచు, కుచ్చితపు భార్యఁ జేకొన్న కుమతివోలె
తివిరి సుఖదుఃఖములఁ గూడి తిరుగు జీవ, రూప మెఱుఁగని వారికిఁ బ్రాపు గలదె? 233

* దుర్బుద్ధిగల పురుషుడు వక్రబుద్ధిగల స్త్రీని పెండ్లాడినట్లయితే ఆ సంసారం సరసంగా నడవదు. ఆ భార్యభర్తలు ఒకరిమాట మరొకరు వినిపించుకోకుండా కాపురాన్ని కడగండ్లపాలు చేసుకుంటారు. అటువంటి హీనమైన దుఃఖమయమైన సంసారంలో పడిన జీవునికి తిరిగి స్వస్వరూపాన్ని తెలుసుకోటం సాధ్యం కాదు. అటువంటి వానికి మోక్షం ప్రాప్తించదు.

మత్తకోకిల.

పంచవింశతి తత్త్వరాశి కపారదర్పణ మయ్యుఁ దాఁ
గొంచెమై పురుషుండు తత్త్వముఁ గోరి పట్టఁగ నేర కే
మంచుఁ గించుఁ దలంచువార లమార్గ కర్మము సేయఁగా
మంచిలోకము వారి కేటికి మానుగా సమకూరెడిన్? 234

* పంచజ్ఞానేంద్రియాలూ, పంచకర్మేంద్రియాలూ, పంచతన్మాత్రలూ, పంచభూతాలు, మనసూ, బుద్ధీ, చిత్తమూ, అహంకారమూ, పురుషుడూ- ఈ ఇరవైయైదు తత్త్వాలూ ప్రతిబింబించే అద్దం వంటిది పరతత్త్వం. అటువంటి పరతత్త్వాన్ని పట్టుకొనే ఉపాయం తెలుసుకోవాలి. అది లేకుండా జీవుడు ఏవేవో పనికిమాలిన కర్మలు చేస్తూ కూర్చుంటే అటువంటి వానికి ఉత్తమ మయిన ముక్తి మార్గం ఎందుకు అందుతుంది?

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. బంధానుమోక్షణ క్రమ, సంధా నైశ్వర్యధుర్య శాస్త్ర సమగ్ర
గ్రంథంబు మాను చిద్రూ పాంధునకు నకర్మ గతుల నగునే శుభముల్. 235

* సంసారబంధంలో చిక్కుకొన్న వారికి మోక్షాన్ని అనుసంధానం చేసేది ఆధ్యాత్మిక విద్య. అటువంటి పరతత్త్వ విద్యను పరిత్యజించి కర్మ కలాపంలో పడిన అజ్ఞానాంధుడైన అభాగ్యునికి శుభం కలుగుతుందా?

మత్త కోకిల.

చూడ నీ జగమంతయున్ వెసఁ జుట్టి పుట్టుక లీల నే
జోడులేక రయంబునం గుడి చుట్టినట్టి స్వతంత్రముం
గూడి యుండిన కాలచక్రముఁ గోరిచూడని వారి కే
జాడఁ గల్గు నకర్మ సంగతిఁ జారుమోక్ష పదం బిలన్? 236

* ఈ కాలచక్రం చాలా శక్తిమంతమైనది. ఈ సమస్త జగత్తునూ చుట్టచుట్టి పట్టుకొని సున్న చుట్టి మటుమాయం చేసే కిటుకులు దానికి తెలుసు. అటువంటి కాలస్వరూపాన్ని తెలుసుకోకుండా ఊరకే కర్మలు చేస్తూ కూర్చుంటే వానికి అక్షయమైన మోక్షపదం ఎట్లా దక్కుతుంది?

ఆ. జన్మ హేతు వైన జనకునిర్దేశంబు, తనకుఁజేయ రాని దనుచుఁ దెలిసి
గుణమయ ప్రవృత్తి ఘోరాధ్వ నిశ్వాస, నిరతుఁ డగుచుఁ జేయ నేరఁ డతఁడు. 237

* ఇంతకూ అసలు సంగతేమంటే ఈ సృష్టికార్యాన్ని మనతండ్రి అయిన దక్షప్రజాపతికి అయిన తండ్రి బ్రహ్మదేవుడు అప్పగించాడు. అతి భయంకరమైన ప్రవృత్తి మార్గాన్ని అవలంబించటం ఇష్టం లేక మన తండ్రి తన తండ్రి చెప్పిన పనిని మనకు అప్పగించాడు.

వ. అని తనలో వితర్కించి యా కుమారు లప్పుడు- 238

సీ. వినవయ్య! భూపాల! మునివరేణ్యుని మాట లనువొందఁ దలపోసి వినయ మలర
వలగొని యతనికి వందనం బొనరించి తిరిగి యెన్నఁడు రాని తెరువు వట్టి
చయ్యన నేగిరి సహజస్వర బ్రహ్మ మయమైన పంకజనయను పాద
పద్మ మరందంబు పానంబు సేయుచు మత్తిల్లి నిలిచిన మానసాళి

తే. పరిణమింప విష్ణుఁ బాడుచుఁ దత్కీర్తి, సరణిమ్రోయు మహతి సంఘటించి
నారదుండు గుణవిశారదుం డెందేనిఁ జనియె జగము దన్ను సన్నుతింప. 239

* ఈ విధంగా దక్షుని కుమారులైన హర్యశ్వులు తమలో తాము తర్కించుకొని నారదమునీంద్రుని హితోపదేశాన్ని శిరసావహించారు. ఆయనకు భక్తితో ప్రదక్షిణ నమస్కారాలు ఆచరించి తత్క్షణమే మోక్ష మార్గాన్ని అవలంబించి కృతార్థులైనారు. సహజ మధురమైన శ్రీమన్నారాయణుని పాదకమల మకరందాన్ని పానంచేసి తన మనోమధుకరం పరవశింపగా గుణవిశారదుడైన నారదుడు శ్రీహరి లీలలు మహతీ వీణపై మ్రోగిస్తూ యథేచ్ఛగా వెళ్లిపోయినాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. అప్పుడు దక్షుఁడు తనయులు, దప్పి మహాపథము గనుట తగ నారదుఁడే
చెప్పినఁ గప్పిన శోకము, ముప్పిరిగొని చిత్తవృత్తి మూరిం బోవన్. 240

* నారదమహర్షి పనికట్టుకొని దక్షప్రజాపతి దగ్గరకు పోయి "నీ కుమారులు హర్యశ్వులు ప్రవృత్తి మార్గాన్ని పరిత్యజించి నివృత్తి మార్గాన్ని స్వీకరించి మోక్షప్రవృత్తులైనా"రని చెప్పాడు. ఆ మాటలు విని దక్షునికి దుఃఖం పొంగివచ్చింది. ఆయన హృదయం వ్యాకుల మయింది.

చ. అడలుచు నున్న వచ్చి కమలాసనుఁ డూఱడిలంగఁ బల్కె మున్
పడసిన లీలఁ బుత్రుల నపార గుణాఢ్యులఁ గాంచుమన్న నా
పడఁతుక వల్లఁగ్రమ్మఱను బల్వురఁ దా శబళాశ్వ సంజ్ఞలం
బెడఁగగు వారి పుణ్యములఁ బేర్చినవారి సహస్ర సంఖ్యులన్. 241

* దక్షప్రజాపతి దుఃఖిస్తూ ఉండగా అక్కడికి బ్రహ్మదేవుడు వచ్చి ఓదార్చి ధైర్యం చెప్పాడు. వెనుకటిలాగానే అపార గుణాఢ్యులైన ఆత్మజులను పుట్టించవలసిందిగా ప్రోత్సహించాడు. దక్షుడు తన తండ్రి ఆజ్ఞానుసారం తన భార్య అయిన "అసిక్ని"యందు వేలకొలది పుత్రులను కన్నాడు. వారి పేరు శబలాశ్వులు. వారు చక్కనివారు. మిక్కిలి పుణ్యపురుషులు.

క. పుట్టించిన జనకుని మదిఁ, బుట్టిన తలఁపెఱిఁగి వారు పూనిక ప్రజలం
బుట్టించు వ్రతము గై కొని, గట్టిగఁ దప మాచరింపఁగాఁ జనిరి వెసన్. 242

* ఆ శబలాశ్వులు తమ తండ్రిగారి సంకల్పం తెలుసుకొన్నారు. ప్రజలను సృష్టించటానికి దీక్ష వహించారు. అందు నిమిత్తం తపస్సు చేయటానికి బయలుదేరి వెళ్లారు.

వ. ఇట్లు శబళాశ్వులు ప్రజాసర్గంబు కొరకుఁ దండ్రి పంపునం దపంబు సేయువారై యే తీర్థంబు తీర్థరాజం బై సకల తీర్థఫలంబులు నాలోకన మాత్రంబున ననుగ్రహించుచు సకలపాపంబుల నిగ్రహించు, నే తీర్థప్రభావంబున నగ్రజన్ములు ఫలసిద్ధిం బొందుదు, రట్టి నారాయణ సరస్సను పుణ్యతీర్థంబునకుం జని, త దుపస్పర్శ మాత్రంబున నిర్ధూత మలాశయులై, 243

* ఆ శబలాశ్వులు తండ్రి ఆజ్ఞానుసారం సృష్టికాములై తపస్సు చేయటం కోసం పరమపావనమైన నారాయణసరోవరం చేశారు. ఆ పుణ్యతీర్థం దర్శనమాత్రంచేతనే సమస్త పుణ్యతీర్థాలలో స్నానం చేసిన ఫలాన్ని అనుగ్రహిస్తుంది. సకల పాతకాలనూ నిగ్రహిస్తుంది. అటువంటి తీర్థరాజాన్ని దర్శించి ఆపుణ్యజలాలను సంస్మరించి పరమ పవిత్రులైనారు.

శా. బ్రహ్మేంద్రాదులు నందనేరని పరబ్రహ్మంబుఁ జింతింపుచున్
బ్రహ్మానందముఁ బొంది జిహ్వికలపై బ్రహ్మణ్యమంత్రంబు స
ద్బ్రహ్మాలోకన వాంఛతో నిలుపుచున్ బ్రహ్మం బితం డంచు మున్
బ్రహ్మజ్ఞాన గురున్ హరిం దపమునం బాటించి ర బ్బాలకుల్. 244

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* శబలాశ్వులు ఆ పుణ్యతీర్థంలో స్నానంచేసి బ్రహ్మ, ఇంద్రుడు మొదలైన దేవతలు సైతం అందుకోలేని పరబ్రహ్మాన్ని బ్రహ్మానందంతో ధ్యానం చేశారు. ఆ బాలకులు తమ నాలుకలతో పరమాత్మకు సంబంధించిన మంత్రాలను ఉచ్చరిస్తూ భగవంతుణ్ణి దర్శించాలనే కుతూహలంతో సమస్తమూ ఆ పరబ్రహ్మ స్వరూపంగా భావించి ఆనందమయుడైన ఆ దేవదేవుణ్ణిగూర్చి తపస్సు చేశారు.

సీ. ఏకపాదాంగుష్ఠ మిలమీఁద సవరించి నిశ్చల కాయులై నిక్కి నిలిచి
కరములు గీలించి సరవి మీఁదికి నెత్తి గుఱుతుగాఁ బెనుబయల్ గుట్టి పట్టి
నిడివిగాఁ గ్రూరమై నిగిడిన చూడ్కులఁ గడు తీవ్రభానునిఁ బొదివిపట్టి
వడిఁ గొంతకాలంబు వాయువు భక్షించి యంతనుండియు నిరాహారు లగుచు

తే. సకల లోకములకు సంహారకరమును బేర్చి దేవతలకు భీతికరముఁ
గాఁగ ఘోరతపముఁ గావింపఁ దొడఁగిరి, మహిత చిత్తు లక్కుమారవరులు, 245

* దక్షుని కుమారులు ఒంటికాలి బొటనవ్రేలు నేలమీద మోపి నిక్కి నిశ్చలదేహులై నిలబడ్డారు. రెండు చేతులూ జోడించి పైకెత్తి ఆకాశంలోకి చూచారు. సూటిగా ప్రసరించే చురుకైన చూపులతో సూర్యుణ్ణి చూస్తూ కొంతకాలం వాయుభక్షణం చేస్తూ మరికొంతకాలం నిరాహారులై తీవ్రమైన తపస్సు కొనసాగించారు. నిర్మల చిత్తులైన ఆ శబలాశ్వుల తపస్సుకు లోకాలన్నీ కంపించాయి. దేవతలుకూడా భయపడ్డారు.

-: నారదుండు శబలాశ్వులకు నివృత్తి మార్గంబు నుపదేశించుట :-

వ. ఇట్లతిభయంకరంబైన తపంబు సేయుచు, నెడతెగక భగవన్మంత్రంబుల నొడువుచుఁ, బ్రజాసర్గ కాములై యున్న యచ్చిన్ని బాలుర కడకు నారదుండు సనుదెంచి, పూర్వవిధంబునం బలుకుచు నిట్లనియె. భ్రాతృవత్సలులై యున్న మీరలు వేదాంతసారంబు వలుకుచున్న నా వచనంబు లాదరించి తోఁబుట్టువులు సనిన మార్గంబునఁ జనుండు. ఎవ్వఁడేనియుఁ దన యగ్రజులు గన్న మార్గంబునం దానుమం దప్పక వర్తించు, నట్టివాని విశేషధర్మం బెఱింగిన వాఁడంద్రు, సతతంబును బుణ్య బంధువులైన దేవతలంగూడి సుఖం బుండుం. డని పల్కి నారదుండు సనియె. వారలు సర్వకర్మంబులయందు నిర్మోహితులై పరమ పదంబునకు నాస్పదంబులైన దేవర్షి వాక్యంబుల నాశ్రయించి. 246

* ఈ ప్రకారం ఘోరమైన తపస్సు చేస్తూ ఎడతెగకుండా భగవన్మంత్రాలను ఉచ్చరిస్తూ సృష్టి చేయాలనే కోరికతో ఉన్న ఆ కుమారుల దగ్గరకు మళ్లీ నారదమహర్షి వచ్చి మునుపటిలాగానే ఇలా పలికాడు.

"మీరు మీ అన్నలమీద ఎంతో ఆదరాభిమానాలు కలవారు. వేదాంతసారం ఒలుకుతున్న నా పలుకులు శ్రద్ధగా ఆలకించండి. మీ తోబుట్టువులు వెళ్లిన మంచి మార్గంలోనే మీరుకూడా నడవండి. లోకంలో అన్నల మార్గం అవలంబించినవారు విశేష ధర్మజ్ఞులుగా ప్రశంసలు అందుకుంటారు. దేవతలు పుణ్యపురుషులైన వారికి ఆత్మబంధువులు. మీరు ఆ దేవతల లోకానికి వెళ్లి సుఖంగా ఉండండి".

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఈ విధంగా బోధించి నారదమహర్షి వెళ్లి పోయాడు. శబలాశ్వులు సృష్టిచేయాలనే కర్మ వ్యామోహాన్ని వదలిపెట్టి పరమపదానికి ఆస్పదమైన నారదుని హితోపదేశాన్ని ఆమోదించారు.

ఉ. అప్పుడు లజ్జతోడ శబళాశ్వులు పూర్వజు లేగినట్టి యా
చొప్పున నెన్నఁడుం దిరిగి చూడని త్రోవ విశేష పద్ధతిం
దప్పక పోయిరయ్య! గుణధాములు, నేఁడును మళ్ళరేమి నేఁ
జెప్పెదఁ గాక రాక కడఁజేరిన రాత్రులఁబోలి భూవరా. 247

* సద్గుణవంతులైన శబలాశ్వులు తమ నడవడికి సిగ్గుపడినవారై తమ అన్నలు చన్న మార్గాన్ని అనుసరించారు. పునరావృత్తి రహితమైన మోక్షాన్ని కాంక్షించారు. పరీక్షిన్నరేంద్రా! జరిగిపోయిన రాత్రులు తిరిగిరానట్లు వారు తిరుగులేని పరమపదాన్ని అందుకొన్నారు.

క. దక్షున కా కాలంబున, లక్షిత మై యుండెఁ బెక్కు లాగుల నుత్పా
త క్షోభంబులు వానికి, రూక్షవ్యథ నొంది యా పురుష నాశమునున్. 248

క. నారదకృత మని యెఱిఁగి మ, హా రోషముతోడ నేగి యాతనిఁ గని దుః
ఖారూఢ చిత్తుఁడై మది, నూఱడిలం దెరువు లేక యుగ్రుం డగుచున్. 249

* అప్పుడు దక్షప్రజాపతికి అనేక విధాలైన ఉత్పాతాలు గోచరించాయి. ఆయన మనస్సు అధికమైన వ్యథతో క్షోభించింది. తన కుమారులు ప్రజాసృష్టికి పరాఙ్ముఖులై పోయారని తెలుసుకున్నాడు. ఇదంతా నారదుడు నడిపించిన నాటకమని గ్రహించాడు. పట్టరాని దుఃఖావేశంతో ఆగ్రహోదగ్రుడై ఆ దేవర్షిమీద నిప్పులు గ్రక్కాడు.

తే. మోము జేవుఱింప ముడివడ బొమదోయి, చూపు వెంట మంట సుడిగొనంగఁ
బెదవు లదరఁ బండ్లు పెటపెటఁ గొఱుకుచు, దక్షుఁ డాగ్రహించి తపసిఁ బలికె. 250

* దక్షుని ముఖం ఎర్రబడింది. కనుబొమలు ముడివడ్డాయి. చూపులవెంట మంటలు చెలరేగాయి. పెదవులు అదరాయి. పండ్లు పటపట కొరకుతూ నారదునితో ఇట్లా అన్నాడు.

చ. నెరయఁగ సాధురూపమున నీ వతి బాలుర కాత్మజాళికిం
గఱకున భిక్షుమార్గ మగు కందువ సెప్పితి వేల? ధూర్తవై
మఱుఁగక యుండవచ్చునె? కుమారుల నీ దురితంబు వొంద, ని
న్నొఱలఁగఁద్రోతు నాదు సమదోగ్ర మహాగ్రహ శాపవహ్నులన్. 251

* "నీవు పరమ ధూర్తుడవు. పరమసాధువు లాగా వచ్చి మోసం చేశావు. చిన్ని బిడ్డలకు మోక్షధర్మాన్ని ఉపదేశించి సన్న్యాసులనుగా మార్చావు. ఈ కడుపుకోతను నేను సహించలేను. నిన్ను నా భయానక శాపాగ్ని జ్వాలలకు ఆహుతి చేస్తాను."

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

-: దక్షుండు నారదుని శపియించి ప్రజాసర్గం బొనరించుట :-

వ. అది యెట్లంటేని, దేవర్షి పితృ ఋణంబులు దీర్చక అమీమాంసిత కర్మంబులు గల బాలురకు బుద్ధిఁ జెఱిచి వారలకు నుభయ లోకంబుల శ్రేయోహాని నొనర్చితివి. ఇట్లీ పాతకంబున భాగవతోత్తములలో లజ్జాహీనుండవై యశోహానిం బొంది చరింపుదువు గాక! నిరపరాధులై వైరంబులేని నా పుత్త్రుల పట్ల ద్రోహకృత్యం బొనర్చిన నీవు తప్పఁ దక్కిన భాగవతోత్తములు సకల భూతానుగ్రహ పరవశులు. అతి కుతూహలంబున నీ చేత స్నేహపాశ నిక్కృంతనం బైన మిత్రభేదంబె కాని తదుపశమనంబు గాకుండెడు. ఇంతనుండియుఁ బురుషుండు విషయ తీక్ష్ణత్వంబు లనుభవింపక కాని తెలియ కుండెడు. జ్ఞానంబు తనంతనె కాని యొరులచే బోధింపఁబడి తెలియరాకుండెడి. నిరంతరంబును లోకసంచారియైన నీకు నే లోకంబున నునికిపట్టు లేకుండుఁ గాక అని నిర్దయుండై శాపం బిచ్చె. అంత నారదుండు త త్క్రోధవాక్యంబుల కలుగక యట్ల కానిమ్మని సమ్మతించి చనియె. ఇట్టి శాంతభావం బెవ్వనివలనం గలుగు, నతండు సర్వాతీతుండై సర్వేశ్వరుం డనంబడు.

మఱియు, దక్షుండు తన మనోరథంబు విఫలం బగుటం జేసి యతి దుఃఖిత మనస్కుండై పొగులుచున్న పితామహుండు చనుదెంచి, మఱియుఁ బ్రజాసర్గోపాయం బుపదేశించిన, నా ప్రజాపతి ప్రియభామ యైన యసిక్నియందుఁ బితృ వత్సల లైన పుత్రికల నఱువదుండ్రం బుట్టించి వారిలో ధర్మునకుం బదువురను, గశ్యపునకుం బదుముగ్గురను, జంద్రునకు నిరువదేడ్గురను; భూతునకు, నాంగిరసునకుఁ, గృశాశ్వునకు నిద్దరేసి చొప్పున నార్గురును, తార్క్ష్యుఁడను నామాంతరము దాల్చిన కశ్యపునకు మరలఁ గడమ నల్గుర న్నీ క్రమంబున నిచ్చె. వారి నామంబు లాకర్ణింపుము. 252

* "ఇదిగో! విను. దేవఋణం, ఋషిఋణం, పితృఋణం- ఈ మూడు ఋణాలూ అవశ్యం తీర్చవలసినవి గదా! అటువంటి ఋణాలు తీరనివారూ కర్మలలో ఆరితేరనివారూ అయిన నా కుమారులను ఐహిక సుఖాలకు విముఖులను గావించావు. వారికి ప్రవృత్తి మార్గం మీద వెగటు పుట్టించి నివృత్తి మార్గం ఉపదేశించి ఇహపర సుఖాలకు దూరం చేశావు. నా బిడ్డల శ్రేయస్సును నాశనం చేశావు. కనుక దీనికి ఫలితంగా ఉత్తములైన భగవద్భక్తులమధ్య సిగ్గుమాలినవాడవై తిరుగుతూ అప్రతిష్ఠపొందుదువుగాక! ఎంటువంటి లోపం లేనివారూ, ఏ పాపం ఎరుగని వారూ, ఎవరితోనూ వైరం పెట్టుకోనివారూ అయిన నా కుమారులకు ద్రోహం చేసినందుకు లోకానుగ్రహబుద్ధిగల తక్కిన భాగవతోత్తములవలె గాక లోకసంచారివై ఒకచోట నిలుకడ లేకుండా ఉందువు గాక!"

ఈ విధంగా దక్షుడు నిర్దాక్షిణ్యంగా నారదుణ్ణి శపించాడు. నారద మహర్షి దక్షుని క్రోధవచనాలకు కోపం తెచ్చుకోకుండా శాపాన్ని పరిగ్రహించి మౌనంగా వెళ్లిపోయాడు. ఇటువంటి శాంతస్వభావం గల వారే పరమేశ్వర స్వరూపులుగా భావింపబడతారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

తన మనోరథం సిద్ధించనందుకు దక్షుడు మిక్కిలి విచారించాడు. ఆ సమయంలో బ్రహ్మదేవుడు వచ్చి ప్రజాసృష్టికి తగిన శక్తిని అతనికి అనుగ్రహించాడు. అనంతరం దక్షప్రజాపతి తన అర్ధాంగి అయిన "అసిక్ని" యందు అరువది మంది పుత్రికలను పుట్టించాడు. వారందరూ తమ తండ్రిమీద అమితమైన ఆదరాభిమానాలు కలవారే.

దక్షుడు తన కుమార్తెలలో ధర్మునికి పదిమందినీ, కశ్యపప్రజాపతికి పదముగ్గురినీ, చంద్రునికి ఇరవైఏడుగురినీ ఇచ్చి వివాహం చేశాడు. మిగిలిన కుమార్తెలలో భూతునికి ఇద్దరినీ, ఆంగిరసునికి ఇద్దరినీ, కృశాశ్వునికి ఇద్దరినీ, తార్క్ష్యకశ్యపునికి నలుగురినీ ఇచ్చి పెండ్లి చేశాడు.

ఆ. ఎట్టి పుణ్యవతులొ? యీ చేడియలు సెప్ప, సవతు లేనియట్టి సవతులయ్యుఁ
గడుపు వడసి రెట్టి కడుపున ఁ బుట్టిరో, కడిఁది త్రిజగ మెల్లఁ గడుపు గాఁగ. 253

* దక్షప్రజాపతి తనయలు ఎంతటి పుణ్యసతులో చెప్పలేను. సవతులై కూడా సాటిలేని సతీమతల్లులై సంసారం చక్కదిద్దుకొన్నారు. వారి తల్లి కడుపు చల్లగా ముల్లోకాలనూ కడుపున మోసి కన్నారు.

వ. వార లెవ్వరనిన భానువును, లంబయుఁ, గకుప్పును, జామియు, విశ్వయు, సాధ్యయు, మరుత్వతియు, వసువును, ముహూర్తయు, సంకల్పయు ననంబదుగురు ధర్మునకుఁ బత్నులై కొడుకులం బడసిరి. వారెవ్వ రంటేని భానువునకు వేదబుషభుండు పుట్టె. ఆతనికి నింద్రసేనుండు నుదయించె. లంబకు విద్యోతుండు గలిగె. అతనికి స్తనయిత్నువు లనువారు పుట్టిరి. కకుబ్దేవికి సంకుటుండు పుట్టె, సంకుటునకుం కీకటుండు పుట్టె. కీకటునకు దుర్గాభిమానినులైన దేవతలు జన్మించిరి. జామిదేవికి దుర్గభూముల కధిష్ఠాన దేవతలు జనియించిరి. వారికి స్వర్గుండును, నందియు జన్మించిరి. విశ్వ యనుదానికి విశ్వేదేవతలు జన్మించిరి. వార లపుత్త్రకు లనం బరఁగిరి. సాధ్యయను దానికి సాధ్యగణంబులు పుట్టె. వానికి నర్థసిద్ధి యను వాఁడు పుట్టె. మరుత్వతి యనుదానికి మరుత్వతుండు, జయంతుం డనువార లుదయించిరి. అందు జయంతుండు వాసుదేవాంశజుండైన యుపేంద్రుం డనంబడి, వినుతి నొందె. ముహూర్త యనుదానికి సకల భూతంబులకు నా యా కాలంబులఁ గలిగెడు నా యా ఫలంబుల నిచ్చు మౌహూర్తికు లనియెడు దేవగణంబులు పుట్టిరి. సంకల్పయను దానికి సంకల్పుం డుదయించె. ఆ సంకల్పునకు కాముండు జనించె. వసు వను దానికి ద్రోణుండును, ప్రాణుండును, ధ్రువుండును, నర్కుండును, నగ్నియును, దోషుండును, వస్తువును, విభావసు వను నెనమండ్రు వసువు లుదయంబు నొందిరి. అందు ద్రోణునకు నభిమతి యను భార్యయందు హర్ష శోక భయాదులు పుట్టిరి. ప్రాణునకు భార్యయైన యూర్జస్వతియందు సహుండును, నాయువును, బురోజవుఁడను వారును గలిగిరి, ధ్రువుని భార్యయగు ధరణియందు వివిధంబులగు పురంబులు పుట్టె. అర్కునికి భార్యయగు వాసనయందు తర్షాదులుదయించిరి. అగ్నికి భార్యయైన వసోర్ధారయందు ద్రవిణ కాదులు పుట్టిరి. మఱియుఁ గృత్తికలకు స్కందుండు గలిగె. ఆ స్కందునకు విశాఖాదు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

లుదయించిరి. దోషునకు శర్వరి యను భార్యయందు హరికళయగు శింశుమారుం డుదయించె. వస్తువునకు నాంగిరసయందు విశ్వకర్మ యనుశిల్పాచార్యుం డుదయంబందె. ఆ విశ్వకర్మకు నా కృతి యను సతియందు చాక్షుషుం డను మనువు జనించె. ఆ మనువువలన విశ్వులు, సాధ్యులు ననువారలు వుట్టిరి. విభావసునకు నుష యను భార్యయందు వ్యుష్టియు, రోచిస్సును, నాతపుండును జనించిరి. అందు నాతపునికిఁ బంచ యామునిడను దివసాభిమాన దేవత జనించె. శంకరాంశజుండైన భూతునకు సురూప యను భార్యయందుఁ గోట్ల సంఖ్యలైన రుద్రగణంబు లుదయించిరి. మఱియు రైవతుండు, నజుండు, భవుండు, భీముండు, వాముండు, నగ్రుండు, వృషాకపియు, నజైకపాత్తును, నహిర్బుధ్న్యుండును, బహురూపుండును. మహాంతుండును ననువారలును, రుద్రపారిషదులును నతిభయంకరులైన ప్రేతలును, వినాయకులును బుట్టిరి. అంగిరసుండను ప్రజాపతికి స్వధ యను భార్యయందుఁ బితృగణంబులు వుట్టిరి. సతియను భార్యకు నథర్వవేదాభిమాన దేవతలు వుట్టిరి. కృతాశ్వునకు అర్చిస్సను భార్యయందు ధూమ్రకేశుం డను పుత్రుం డుదయించె. వేదశిరస్సుకు ధిషణ యను భార్యయందు దేవలుండును, వయునుండును. మనువునుం బుట్టిరి. తార్యునకు వినత కద్రువ, పతంగి యామిని యను నలువురు భార్యలు. అందుఁ బతంగికిఁ బక్షులు వుట్టె, యామినికి శలభంబులు వుట్టె. వినతకు సాక్షాత్కరించిన యజ్ఞాధిపతికి వాహనం బైన గరుడుండును. సూర్యునకు సారథియైన యనూరుండును జనియించిరి. కద్రువకుఁ బెక్కు తెఱంగుల భుజంగమంబులు వుట్టె. చంద్రునకుఁ గృత్తికాది నక్షత్రంబులు భార్యలు. వారలయందుఁ జంద్రుఁడు రోహిణియందు మాత్రము మోహితుం డగుటంజేసి దక్షశాపంబున క్షయ రోగగ్రస్తుండై సంతానంబు వడయనేరఁడయ్యె. అంత దక్షప్రసాదంబున క్షయపీడితంబు లగు కళల మరలం బొందె. మఱియును.

* దక్షప్రజాపతి తన కుమార్తెలలో ధర్మునికి పదిమందిని ఇచ్చాడు గదా! వారిపేర్లు ఇవి - భానువు, లంబ, కకుబ్దేవి, జామిదేవి, విశ్వ, సాధ్య, మరుత్వతి, వసువు, ముహూర్త, సంకల్ప.

వీరిలో "భానువు"కు వేదబుషభుడు జన్మించాడు; అతడికి ఇంద్రసేనుడు పుట్టాడు. "లంబ"కు విద్యోతుడు జనించాడు. అతనికి స్తనయిత్నువులు కలిగారు. "కకుబ్దేవి"కి సంకుటుడు పుట్టాడు; ఆ సంకుటుడికి కీకటుడు జన్మించాడు; ఆ కీకటుడికి దుర్గాభిమానులైన దేవతలు ఉదయించారు. "జామిదేవి"కి కోటలకు అధిష్ఠాన దేవతలు పుట్టారు; వారికి స్వర్గుడు, నంది జనించారు. "విశ్వ"కు విశ్వదేవతలు కలిగారు; వీరికి సంతానం కలుగలేదు. "సాధ్య"అనే ఆమెకు సాధ్యులు జన్మించారు; వీరికి అర్థసిద్ధి పుట్టాడు. "మరుత్వతి"కి మరుత్వంతుడు, జయంతుడు అనే వారు జనించారు; వారిలో జయంతుడు వాసుదేవాంశతో ఉపేంద్రుడుగా ప్రసిద్ధికెక్కాడు. "ముహూర్త"అనే ఆమెకు మౌహూర్తికు లనే దేవగణాలు పుట్టారు. "సంకల్ప"అనే ఆమెకు సంకల్పుడు జన్మించాడు; ఆ సంకల్పుడికి కాముడు ఉద్భవించాడు. వసువు అనే ఆమెకు ఎనిమిది మంది కుమారులు కలిగారు; వారి పేర్లు ఇవి - ద్రోణుడు, ప్రాణుడు, ధ్రువుడు, అర్కుడు, అగ్ని, దోషుడు, వస్తువు, విభావసువు. వీరు వసువులుగా పేరెన్నిక గన్నారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వీరిలో ద్రోణుని భార్య అభిమతి. ఆమె హర్షం, శోకం, భయం అనే బిడ్డలను కన్నది. ప్రాణునికి ఊర్జస్వతి అనే భార్యయందు సహుడు, ఆయువు, పురోజవుడు అనే కొడుకులు పుట్టారు.

ధ్రువుని భార్యపేరు ధరణి; నానావిధపురాలను ప్రసవించింది. అర్కుని భార్య వాసన; ఈ దంపతులకు తర్షుడు మొదలైన వారు పుట్టారు. అగ్నికి వసోర్ధార అనే భార్యయందు ద్రవిణకుడు మొదలైన వారు జన్మించారు; మరియూ కృత్తిక అనే భార్యయందు స్కందుడు ఉదయించాడు; ఆ స్కందునికి విశాఖుడు మొదలైన వారు పుట్టారు.

దోషుని భార్య శర్వరి. ఆమెకు శ్రీహరి అంశతో శింశుమారుడు ఉదయించాడు. వస్తువు అనేవానికి అంగీరస అనే భార్యయందు విశ్వకర్మ అనే శిల్పాచార్యుడు జనించాడు; ఆ విశ్వకర్మకు ఆకృతి అనే భార్యయందు చాక్షుషమనువు జన్మించాడు; ఆ మనువుకు విశ్వులు, సాధ్యులు ఉదయించారు.

విభావసువు అనే వాని భార్య ఉష; ఆ దంపతులకు వ్యుష్టి, రోచి, ఆతపుడు అనేవారు పుట్టారు. వీరిలో ఆతపుడికి దినాధిదేవత అయిన పంచయాముడు అనేవాడు ఉదయించాడు.

దక్షప్రజాపతి కుమార్తెలలో ఇద్దరు భూతు డనే వానికి భార్యలైనారు. వారిలో సురూప అనే ఆమెకు కోట్ల కొలది రుద్రగణాలు పుట్టారు. మఱియు రైవతుడు, అజుడు, భవుడు, భీముడు, వాముడు, ఉగ్రుడు, వృషాకపి, అజైకపాదుడు, అహిర్బుధ్న్యుడు, బహురూపుడు, మహాంతుడు అనేవారు రుద్రపారిషదులు, ఇంకను అతిభయంకరులైన ప్రేతలు, వినాయకుడును పుట్టారు.

దక్షుని పుత్రికలలో ఇద్దరు అంగిరసునికి భార్యలైనారు. వారిలో స్వధ అనే ఆమెకు పితృగణాలు జన్మించారు. సతి అనే ఆమెకు అథర్వవేదాభిమానులైన దేవతలు ఉద్భవించారు.

దక్షుని తనయులలో ఇద్దరు కృశాశ్వుని భార్యలైనారు. వారిద్దరిలో అర్చి అనే ఆమెకు ధూమ్రకేతువు జనించాడు. ధిషణ అనే ఆమెకు దేవలుడు, వయునుడు, మనువు అనే కుమారులు పుట్టారు.

దక్షుని పుత్రికలలో నలుగురు తార్క్ష్యకశ్యపునికి భార్యలైనారు గదా! వారి పేర్లు వినత, కద్రువ, పతంగి, యామిని- వీరిలో పతంగికి పక్షులు పుట్టాయి. యామినికి మిడుతలు మొదలైన కీటకాలు జన్మించాయి.

వినతకు అనూరుడు, గరుత్మంతుడు అనే ఇరువురు కుమారులు ఉద్భవించారు. వీరిలో అనూరుడు సూర్యునికి సారథియైనాడు. గరుత్మంతుడు యజ్ఞేశ్వరుడైన శ్రీ మహావిష్ణువుకు వాహన మైనాడు. కద్రువ అనే ఆమె నానా విధాలైన నాగులను కన్నది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

దక్షుని కుమార్తెలలో ఇరవై ఏడుగురిని చంద్రుడు పెండ్లాడినాడు. కృత్తిక మొదలైన మిగిలిన భార్యలందరూ ఉన్నప్పటికీ రోహిణి మీదనే వ్యామోహం కలిగి ఉన్నందువల్ల చంద్రుడు మామగారైన దక్షుని శాపానికి గురి అయి క్షయరోగగ్రస్తుడైనాడు. అందువల్ల అతనికి సంతానం కలుగలేదు. మళ్లీ దక్షుని అనుగ్రహంవల్ల శాపం తొలగి షోడశకళాపూర్ణుడైనాడు.

సీ. కామిత ప్రదుఁడైన కశ్యపు కౌఁగిట ముచ్చట దీర్తురే ముద్దరాండ్రు,
అఖిల లోకములకు నవ్వలై జగమెల్లఁ బూజింప నందురే పూవుఁబోండ్లు,
బలియురై పుత్త్రులుఁ బౌత్త్రులుఁ ద్రిజగంబు లేలంగఁ జూతురే యిందుముఖులు,
ముంగొంగు పసిఁడియై మూల్గు పుణ్యంబుల విఱ్ఱవీఁగుదు రెట్టి వింతరాండ్రు,

తే. వారి కలగంప కడుపుల నేరుపఱుప, నరిది బిడ్డలఁ బడసిన బిరుదుసతుల
నామములు నన్వయంబులు నీ మనంబు, పూనఁజెప్పుదు వినవయ్య! మానవేంద్ర! 255

* పరీక్షిన్నరేంద్రా! దక్షుని కుమార్తెలలో పదముగ్గురు కశ్యప ప్రజాపతి భార్యలన్న సంగతి విన్నావుగదా! ఆ ఒప్పుల కుప్పల గొప్ప దనం చెప్పటం నాకు శక్యం కాదు.

ఏ ముద్దరాండ్రు కామితార్థప్రదాత అయిన కశ్యప ప్రజాపతి ప్రేమానురాగాలు చూఱఁగొన్నారో, ఏ పువ్వుబోండ్లు ఎల్లజగత్తుకూ తల్లులై లోకుల పూజలు అందుకున్నారో, ఏ యిందుముఖులు తమ కొడుకులూ, మనుమలూ ముజ్జగాలను పాలిస్తూ ఉంటే చూచి మురిసిపోతారో, ఏ అంగనామణులు ముంగొంగు బంగారమైన పుణ్యరాసులతో పొంగి పులకించి పోతుంటారో, ఆ సతీమతల్లుల అంతులేని సంతాన సౌభాగ్యాలను లెక్కించి చెప్పటం సాధ్యం కానిపని. ఆ పుణ్యకాంతల నామధేయాలూ, వంశాలూ మాత్రం వివరిస్తాను.

తరల.

అదితియుం దితి కాష్ఠయుం దను వ య్యరిష్టయుఁ దామ్రయు
న్నదనఁ గ్రోధవశాఖ్యయున్ సురసాఖ్యయున్ సురభిన్ మునిన్
మొదలుగాఁ దిమియు న్నిళప్రియముఖ్య యా సరమాదిగా
ముదిత లెన్నఁగఁ గన్నసంతతి ముజ్జగంబుల భూవరా! 256

* అదితి, దితి, కాష్ఠ, దనువు, అరిష్ట, తామ్ర, క్రోధవశ, సురస, సురభి, ముని, తిమి, ఇల, సరమ అనే పదమువ్వురు కశ్యప ప్రజాపతి భార్యలు. వీరి సంతానంతోనే ముల్లోకాలూ నిండిపోయాయి.

సీ. చాలంగఁ దిమికిని జలచరంబులు పుట్టె శ్వాపదంబులు పుట్టె సరమయందు,
సురభికి మహిషాది సురభులు జనియించెఁ, దామ్రకు శ్యేన గృధ్రములుఁ గలిగె
మునికి నప్సరసల మూఁకలు జనియించె, నిళ గనె భూరుహములను, గ్రోధ
వశ కుద్భవిల్లె దుర్వార సర్పంబులు, సరి యాతుధానులు సురస కరయ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తే. నుప్పతిల్లిరి గంధర్వు లొక్క మొగి న, రిష్టకు సుతుల్, దనువునకుఁద్రిదశ రిపులు
పదియు నెనమండ్రునై నట్టి విదితబలులు, వారి నామాన్వయంబులఁ గోరి వినుము. 257

* వీరిలో తిమికి తిమింగలాలు మొదలైన జలచరాలు జన్మించాయి. సరమకు శునకాలు (సారమేయాలు) పుట్టాయి. సురభికి గోవులు ఉద్భవించాయి. తామ్రకు డేగలూ, గద్దలూ జనించాయి. ముని అనే ఆమెకు అప్సరసలు అవిర్భవించారు. ఇల వృక్షాలను ప్రసవించింది. క్రోధవశకు భయంకరమైన సర్పాలు జనించాయి. సురస యాతుధానులను కన్నది. అరిష్టకు గంధర్వులు జనించారు. దనువు అనే ఆమెకు బలాఢ్యులై న దానవులు పదునెనిమిది మంది పట్టారు. వారి పేర్లూ వంశాలు విను.

వ. ద్విమూర్ధుండును, శంబరుండును, అరిష్టుండును, హయగ్రీవుండును, విభావసుండును, అయోముఖుండును, శంకుశిరుండును, స్వర్భానుండును, కపిలుండును, అరుణియును, పులోముండును, వృషపర్వుండును, ఏకచక్రుండును, అనుతాపకుండును, ధూమ్రకేశుండును, విరూపాక్షుండును, విప్రచిత్తియు, దుర్జయుండు నను వారలు. వీరలలోన స్వర్భానునకు సుప్రభయను కన్యక పుట్టె. దాని నముచి వివాహం బయ్యె. వృషపర్వునకు శర్మిష్ఠ యను కూఁతురు పుట్టె. దాని నహుష పుత్త్రుండైన యయాతి పెండ్లియయ్యె. వైశ్వానరునకు నుపదానవి, హయశిర, పులోమ, కాలక యను నలువురు పుత్రిక లుదయించిరి. అందు నుపదానవి హిరణ్యాక్షునకుం బత్ని యయ్యె. హయశిరను గ్రతువు వివాహం బయ్యె. పులోమ, కాలక లను నిరువురకును గశ్యప ప్రజాపతి చతుర్ముఖుని వాక్యంబునం గైకొనియె. ఆ యిరువురకును సమరకోవిదు లైన దానవులు పౌలోమ కాలకేయులనం బుట్టిరి. మఱియు నా యిరువురకు నఱువదివేల రాక్షసులు జన్మించిరి. వారు యజ్ఞకర్మంబులకు విఘాతుకులై వర్తింప, వారి నింద్రునకుం బ్రియంబుగా నీ పితామహుం డగు నర్జునుండు వధించె. మఱియు, విప్రచిత్తి, సింహిక యను దానియందు రాహుప్రముఖంబుగాఁ గల కేతు శతంబును బడసె. వారలు గ్రహత్వంబుఁ గైకొనిరి. మఱియుం బురాణపురుషుండైన శ్రీమన్నారాయణుండు దన యంశంబునఁ బరమ భాగ్యవతియైన యదితి గర్భంబున నుదయించె. ఆ యదితి వంశంబును విదితంబుగా వినిపించెద. సావధానుండవై వినుము. వివస్వంతుండును, అర్యముండును, పూషుఁడును, త్వష్టయు, సవితయు, భగుండును, ధాతయు, విధాతయు, వరుణుండును, మిత్రుండును, శక్రుండును, ఉరుక్రముండును నను ద్వాదశాదిత్యులు జన్మించిరి. అందు వివస్వంతునకు శ్రాద్ధదేవుం డను మనువు సంజ్ఞాదేవియందు నుదయించె. మఱియు యముండు, యమియు నను నిరువురు మిథునంబుగా నుదయంబు నొందిరి. మఱియు నా సంజ్ఞాదేవి బడబాస్వరూపంబు నొంది యశ్వినీ దేవతలం గనె. ఛాయాదేవి యందు శనైశ్చరుండును, సావర్ణి యను మనువును, దపతియను కన్యకయుం బుట్టిరి. ఆ తపతిని సంవరణుండు వరియించె. అర్యమునకు మాతృక యను పత్నియందు చర్షణు లుదయించిరి. వారి మూలంబున మనుష్యజాతి యీ లోకంబున స్థిరంబుగా నుండునట్లు బ్రహ్మదేవునిచేఁ గల్పింపంబడె. పూషుండు భర్గునిం

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

జూచి దంతంబులు వివృతంబులుగా నగిన, నతండు క్రోధించి దంతంబు లూడనడిచిన, నాఁటినుండియు భగ్నదంతుండై, యనపత్యుండై పిష్టాదులు భక్షింపుచుండె. త్వష్టకు దైత్యానుజ యైన రచన యను కన్యకకు నధిక బలాఢ్యుండగు విశ్వరూపుండు పుట్టె. అంత నా దేవతలు బృహస్పతిం గోపింప, నతఁడు తలఁగిపోయినం దమకు నా విశ్వరూపుని నాచార్యునింగా వరియించిరి అని చెప్పిన విని శుకయోగీంద్రునకుం బరీక్షిన్నరేంద్రుం డిట్లనియె. 258

* ద్విమూర్ధుడు, శంబరుడు, అరిష్టుడు, హయగ్రీవుడు, విభావసుడు, అయోముఖుడు, శంకుశిరుడు, స్వర్భానుడు, కపిలుడు, అరుణి, పులోముడు, వృషపర్వుడు, ఏకచక్రుడు, అనుతాపకుడు, ధూమ్రకేశుడు, విరూపాక్షుడు, విప్రచిత్తి, దుర్జయుడు అనేవి వారి నామధేయాలు.

వీరిలో స్వర్భానుడికి సుప్రభ అనే కూతురు పుట్టింది; ఆమెను నముచి పెండ్లాడాడు. వృషపర్వుడికి శర్మిష్ఠ అనే పుత్రిక పుట్టింది; ఈమెను నహుషుని కుమారుడైన యయాతి వివాహమాడాడు.

దనువు కుమారుడైన వైశ్వానరుడికి ఉపదానవి, హయశిర, పులోమ, కాలక అనే నలుగురు కుమార్తెలు పుట్టారు. వీరిలో ఉపదానవిని హిరణ్యాక్షుడు వివాహ మాడాడు. హయశిరను క్రతువు పెండ్లాడాడు. పులోమను, కాలకను బ్రహ్మదేవుని ఆజ్ఞానుసారం కశ్యప ప్రజాపతి వివాహం చేసుకున్నాడు. పులోమకు పౌలోములూ, కాలకకు కాలకేయులూ పుట్టారు. వారికి అరవై వేలమంది రాక్షసులు జన్మించారు. యజ్ఞాలను ధ్వంసం చేస్తున్న పౌలోమ కాలకేయులను మీ తాతగారైన అర్జునుడు సంహరించి ఇంద్రునికి సంతోషం కల్గించాడు.

విప్రచిత్తి సింహికను వివాహమాడాడు. వారికి రాహువు మొదలైన నూరుగురు కుమారులు జన్మించారు. వారంతా గ్రహాలుగా మారారు.

పరమ సౌభాగ్యవతి అయిన అదితి అనే సతీమణికి పురాణపురుషుడైన శ్రీమన్నారాయణుడు వామనుడై ఉద్భవించాడు. ఆ అదితిదేవి వంశాన్ని గురించి వివరంగా చెబుతాను. సావధానంగా విను.

అదితి దేవి వివస్వంతుడు, అర్యముడు, పూషుడు, త్వష్ట, సవిత, భగుడు, ధాత, విధాత, వరుణుడు, మిత్రుడు, శుక్రుడు, ఉరుక్రముడు అనే కుమారులను కన్నది.

వారిలో వివస్వంతుడు సంజ్ఞాదేవిని వివాహమాడాడు. ఆ దంపతులకు శ్రాద్ధదేవుడు అనే మనువు జనించాడు. అంతేకాక ఆమెకు యముడు, యమి అనే కవలలుకూడా పుట్టారు. ఆ సంజ్ఞాదేవి ఆడుగుఱ్ఱం రూపం ధరించి అశ్వినీదేవతలను కన్నది.

వివస్వంతునికి ఛాయాదేవి అనే మరియొక భార్య ఉన్నది. ఆమెకు శనైశ్చరుడు, సావర్ణి అనే మనువు తపతి అనే కన్యకు ఉద్భవించారు. తపతిని సంవరణుడు వివాహమాడాడు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

అర్యముడికి మాతృక అనే భార్య యందు చర్షణులు ఉదయించారు. ఆ చర్షణుల మూలాన మనుష్యజాతి భూలోకంలో స్థిరంగా ఉండేటట్లు బ్రహ్మదేవుడు ఏర్పాటు చేశాడు.

పూషుడు దక్షయజ్ఞంలో పరమశివుణ్ణి చూచి పరిహసిస్తూ పండ్లు బయటిపెట్టి వెక్కిరించాడు. అందుకు కోపించి పరమేశ్వరుడు వాని పండ్లు రాలతన్నాడు. ఆ నాటినుంచీ భగ్నదంతుడైన పూషుడు పిండి ముద్దలే తింటూ సంతానహీనుడైనాడు.

త్వష్ట అనే వాడు దైత్యుల చెల్లెలైన రచన అనే కన్యను వివాహమాడాడు. ఆ దంపతులకు మహాబలాఢ్యుడైన విశ్వరూపుడు జన్మించాడు.

ఒకప్పుడు దేవగురువైన బృహస్పతి దేవేంద్రునిపై కోపించి వెళ్లిపోయాడు. అప్పుడు దేవతలు విశ్వరూపుణ్ణి తమకు గురువుగా ఎన్నుకున్నారు. ఈ మాట వినగానే పరీక్షిన్నరేంద్రుడు శుకయోగీంద్రుణ్ణి ఇలా ప్రశ్నించాడు.

సీ. అరయంగ యోగీంద్ర! యద్భుతం బయ్యెడు సురలపై నేటికి సురగురుండు
కోపించె? నీతండు గురుభావమున దేవతల కేమి యాపదఁ దలఁగఁ జేసె?
నెఱిఁగింపు మనవుడు నింద్రుండు త్రిభువ నైశ్వర్య మదంబున సత్పథంబు
గానక వసు రుద్ర గణములు నాదిత్య మరు దశ్విదేవాది మండలములు
తే. సిద్ధ చారణ గంధర్వ జిహ్మగాది, సురులు మునులును రంభాది సుందరాంగు
లాడఁ బాడంగ వినుతి సేయంగఁ గొలువ, నొక్క భద్రాసనంబున నుక్కుమీఱి. 259

* "యోగీంద్రా! దేవగురువైన బృహస్పతికి దేవతలమీద కోపం దేనికి వచ్చింది? అందువల్ల దేవతలకు ఎటువంటి ఆపద వాటిల్లింది? అది ఏ విధంగా తొలగిపోయింది? అదంతా నాకు వివరించి చెప్పండి. ఈ విధంగా అడిగిన పరీక్షిత్తుకు శుకయోగి ఇలా చెప్పాడు.

ఒకమాఱు ఇంద్రుడు ముల్లోకాలకు నేనే ప్రభువుననే అహంకారంతో మై మరచి సన్మార్గం అతిక్రమించాడు. వసువులు, రుద్రులు, ఆదిత్యులు, మరుత్తులు, అశ్విదేవతలు, సిద్ధులు, చారణులు, గంధర్వులు, ఉరగులు, మొదలైన ముక్కోటి దేవతలతో కొలువు తీర్చాడు. మునీంద్రులు స్తుతిస్తున్నారు. రంభాది అప్సరసలు ఆడుతూ పాడుతూ ఉన్నారు.

సీ. నిండు పున్నమనాఁడు గండరించిన చంద్ర మండల శ్రీలతో మాఱుమలయ
భద్రవిద్యోతాతపత్రంబు గ్రాలంగ మిన్నేటి తరఁగల మేలుకొలుపఁ
గలిత దివ్యాంగనా కరతల చాతుర్య చామర శ్రేణులు జాడపడఁగఁ
జింతామణి స్ఫుట కాంత రత్నానేక ఘటిత సింహాస నాగ్రంబునందు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తే. నూరుపీఠంబుపై శచి యుండ నుండి, వరుస దిక్పాలకాది దేవతలు గొలువ
సాటి చెప్పంగరాని రాజసముతోడ, నింద్రుఁ డొప్పారె వైభవసాంద్రుఁ డగుచు. 260

* నిండు పూర్ణిమనాటి చంద్రమండలం వలె విరాజిల్లుతున్న శ్వేతచ్ఛత్రం కన్నులపండువు చేస్తున్నది. ఆకాశగంగా తరంగాలవంటి వింజామరాలతో దేవకాంతలు బంగారు కంకణాలు జారుతుండగా ఒయ్యారంగా వీస్తున్నారు. నవరత్న ఖచితమైన సింహాసనం మీద శచీదేవితో కూడి ఇంద్రుడు కూర్చున్నాడు. దేవతల పరివారం కైవారం చేస్తున్నారు. దిక్పాలకులు సేవిస్తున్నారు. ఈ విధంగా సాటిలేని రాజసముతో ఇంద్రుడు వైభవసాంద్రుడై నిండుకొలువై ఉన్నాడు.

వ. ఆ య్యవసరంబున. 261

క. గురుతర ధర్మక్రియ నయ, గురుఁడు మరున్మంత్ర విషయ గురుఁడు వచశ్శ్రీ
గురుఁడు సమస్తామరగణ, గురుఁడు గురుం డరుగుదెంచెఁ గొల్వునకు నృపా! 262

* ఈ విధంగా దేవేంద్రుడు కొలువుతీర్చి ఉన్న సమయంలో గొప్పధర్మశాస్త్రవిదుడూ, నీతివిద్యావిశారదుడూ, మంత్రాలోచనపరుడూ, సమస్త దేవతలకు గురుడూ అయిన బృహస్పతి ఇంద్రుని కొలువు కూటంలో ప్రవేశించాడు.

చ. అమిత తపః ప్రభావుఁ గరుణాత్ముని గీష్పతిఁ జూచి రాజ్య దు
ర్దమ మదరేఖ నింద్రుఁడు వృథా తనగద్దియ లేవకుండె నె
య్యమున నెదుర్కొనం జనక యాసన మీయక గౌరవోప చా
రములఁ బ్రసన్నుఁ జేయక తిరంబుగ దివ్యసభాంతరంబునన్. 263

* ఆ విధంగా సభలోకి వచ్చిన బృహస్పతిని చూచి దేవేంద్రుడు తన సింహాసనం దిగలేదు. ఆదరంగా ఎదురు పోలేదు. కూర్చుండటానికి ఆసనం చూపలేదు. గౌరవపురస్సరంగా స్వాగతం పలుకలేదు. త్రిలోక సామ్రాజ్యమదాంధుడై ఆ మహాతపస్వికి, ఆ దయామయునికి, ఆ దేవగురువుకు తగిన మర్యాద చేయలేదు. అలాగే కదలకుండా కూర్చున్నాడు.

క. అప్పుడు సురపతి కన్నులఁ, గప్పిన సురరాజ్య మదవికారంబునకుం
జప్పుడు సేయక గృహమున, క ప్పుణ్యుఁడు దిరిగిపోయె నతిఖిన్నుండై 264

* అప్పుడు దేవేంద్రుని కన్నులగప్పిన రాజ్యాధికార దురహంకారాన్ని గమనించి దేవగురుడు మిక్కిలి ఖిన్నుడై, అప్రసన్నుడై తన గృహానికి తిరిగి వెళ్లాడు.

చ. ఎఱుఁగమిఁ జేసినట్టి గురుహేళన మంత నెఱింగి యింద్రుఁ డ
చ్చెరుపడి భీతినొంది యతిచింతితుఁడై తలపోసి పల్కె న
ప్పరమపవిత్రు లోకనుతభవ్యచరిత్రు విశేష పాద పం
క రుహముఁ బూజసేయక యకర్మముఁ జేసితి నల్పబుద్ధి నై. 265

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* తెలియక చేసిన గురుధిక్కారాన్ని తెలుసుకొన్న ఇంద్రుడు తాను చేసిన దానికి ఆశ్చర్యపడి, భయపడి పశ్చాత్తాపం పొంది ఇలా అనుకున్నాడు. ఆ పరమపవిత్రుని లోకంచే కొనియాడబడే భవ్యచరిత్రుని నా గురుదేవుని - గౌరవించి ఆయన పాదపద్మాలను పూజింపక ఉపేక్షించాను. అల్పబుద్ధినై చేయరాని కార్యం చేశాను.

క. త్రిభువన విభవ మదంబున, సభలో మద్గురువునకుఁ బ్రసన్నునకు లస
త్ప్రభువునకు నెగ్గు సేసితి, శుభములు దొలఁగంగ నే నసురభావమునన్. 266

* ముల్లోకాల ఐశ్వర్యమదం కనులుగప్పి కరుణామయుడైన నా గురువునకు నా ఆచార్యదేవునకు రాక్షసభావంతో ఎగ్గుచేశాను. ఇక నాకు శుభం ఎలా కలుగుతుంది?

ఆ. పారమేష్ఠ్య మయిన పదవి నొందిన భూపు లెట్టివారి కైన లేవవలదు,
విబుధులిట్లు సెప్పు విధమెన్న వారలు, ధర్మవేత్త లనుచుఁ దలఁపఁబడరు. 267

* బ్రహ్మాండమైన పదవిని అధిష్ఠించిన మహారాజులు ఎటువంటివారు వచ్చినప్పటికీ లేవవలసిన పనిలేదని చెప్పే పండితులు ధర్మవేత్తలుగా తలంపబడరు.

తే. కుపథవర్తు లగుచుఁ గుత్సిత దుర్వచో, నిపుణు లైనవారు నిడివి దెలిసి
తొలఁగలేక తా రథోగతిఁ బడుదురు, తప్పులేక రాతితెప్ప భంగి. 268

* చెడుమార్గంలో నడుస్తూ కుత్సిత బుద్ధిచే దుర్భాష లాడుటయందు నేర్పరులైన వారు నీతిమార్గాన్ని తెలుసుకొనలేక రాళ్లపడవమాదిరిగా అధోగతిపాలై మునిగిపోతారు.

ఉ. కావున లోకవందితుని కార్యవిచారుని యింటి కేగి త
త్పావన పాదపద్మములపై మకుటంబు ఘటిల్ల మ్రొక్కి త
త్సేవ యొనర్చి చిత్తము వశించి ప్రసన్నునిఁ జేతు నంచు న
ద్దేవవిభుండు వోయె నతితీవ్రగతిం గురుధామ సీమకున్. 269

* కాబట్టి లోకవందితుడూ, కార్యవిజ్ఞుడూ అయిన గురుదేవుని ఇంటికిపోయి ఆ మహాత్ముని పవిత్ర పాదపద్మాలపై కిరీటం సోకునట్లు నమస్కరించి చక్కగా సేవించి నా చిత్తాన్ని కుదుటపరుచుకుంటాను. అంటూ ఇంద్రుడు అతిత్వరితంగా గురుదేవుని గృహానికి పోయాడు.

సీ. ఈ రీతిఁ దనయింటి కేతెంచు దేవతా పతి రాక యా బృహస్పతి యెఱింగి
యధ్యాత్మమాయచే నడఁగి యదృశ్యుఁడై పోయె నప్పుడు దేవపుంగవుండు
సకలంబుఁ బరికించి జాడ గానక గురుఁ జింతించి తలపోసి చిన్న వోయెఁ
బోయిన విధమెల్ల దాయలు రాక్షస వీరులు వేగులవారివలనఁ
తే. దెలిసి మిక్కిలి తమలోనఁ దెలివి నొంది, యందఱును గూడి భార్గవు నాశ్రయించి
తత్కృపాదృష్టిఁ దమశక్తి దట్టమైన, దేవతలమీఁది దాడికిఁ దెరువు వెట్టి. 270

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఈ విధంగా తన ఇంటికి దేవేంద్రుడు వస్తున్న సంగతి గుర్తించి బృహస్పతి అధ్యాత్మ మాయచే అదృశ్య డయ్యాడు. అప్పుడు సురేంద్రుడు అంతటా పరిశీలించి చూచి గురువర్యుని జాడ కనుగొనలేక చిన్నవోయాడు. ఇట్లు సురేంద్రుడు వెళ్లిన విధమంతయూ వేగులవారి వలన రాక్షసులు తెలుసుకొన్నారు. తెలివి తెచ్చుకొని అందరూ గుమికూడి శుక్రుని ఆశ్రయించారు. ఆయన దయా దృష్టివలన తమ శక్తిని పెంపొందించుకొని దేవతలమీదికి దండయాత్ర చేయడానికి మార్గం కనిపెట్టారు.

-: దేవాసుర యుద్ధ ప్రారంభము :-

క. ధూర్తులు సమస్త కల్బిష, మూర్తులు వర ధర్మ కర్మ మోచిత మార్గా
వర్తులు దుర్ణయ నిర్మిత, కీర్తులు దానవులు సనిరి గీర్వాణులపై. 271

* వంచకులు, పాపాత్ములు, అవినీతిపరులు, ధర్మమార్గాన్ని విడిచినవారు అయినట్టి రాక్షసులు దేవతలపైకి యుద్ధానికి సన్నద్ధులైనారు.

స్రగ్ధర.

దండిం గోదండ కాండోద్ధత రథ హయ వేదండ తండంబుతోడన్
దండెత్తెన్ మెండుగా న ద్దనుజనికరముల్ దైవవర్గంబు మీఁదం
జండ బ్రహ్మాండభే ద్యోచ్ఛ్రయ జయరవముల్ సర్వదిక్ క్షోభగా ను
ద్దండ ప్రఖ్యాతలీలన్ దలపడిరి సురల్ దర్పులై వారి తోడన్. 272

* గొప్ప ధనుస్సు, బాణాలూ ధరించిన వారై; రథాలూ, గుఱ్ఱాలూ, ఏనుగులూ కదలి రాగా దానవ సముదాయం దేవతాగణాలపై దండెత్తింది. దేవతలుకూడా తీవ్రంగా బ్రహ్మాండం బ్రద్దలయ్యే వీరాలాపాలతో, జయజయ ధ్వనులతో, సర్వదిశలూ సంక్షోభం జెందగా వీరావేశంతో విజృంభించి రాక్షసులతో తలపడ్డారు.

చ. మదమున దేవదానవులు మచ్చరముల్ గడుఁ బిచ్చలింప సం
పదలను గోరి పోరునెడ భార్గవ మంత్రకళా విశేషులై
యెదురులు వాలి యస్త్రమున నేయ మహాసురు లేచియేచి పెం
గుదులుగఁ గ్రువ్వ దేవతలు కోల్తల కోర్వక పాఱి రయ్యెడన్. 273

* ఈ విధంగా దేవతలూ రాక్షసులూ పెచ్చు పెరిగిన మచ్చరాలతో పరస్పరం పోరాడారు. రాక్షస వీరులు శుక్రాచార్యులవారి మంత్రశక్తితో మహాబల సంపన్నులై దేవతలమీద శస్త్రాస్త్రాలు ప్రయోగించారు. సురలు అసురుల పరాక్రమానికీ, శరపరంపరలకూ తాళలేక పారిపోసాగారు.

ఆ. దనుజవీరు లేయు దారుణ దివ్యాస్త్ర, దళితదేహు లగుచుఁ దలలు వీడ
నోడి పాఱి రద్భుతోపేత బలులైన, త్రిదశవరులు బిట్టు దిట్టినట్లు. 274

* దానవవీరులు ప్రయోగించే దారుణమారణాస్త్రాలకు తట్టుకోలేక దేవతలు దేహాలు చిల్లులుపడి చీకాకుపడి తలలువీడి ఓడి పరువెత్తారు. అపార బలాఢ్యులైన సుపర్వులు శపించినట్లు కకావికలైనారు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. ఒక మొగము గాక దివిజులు, తికమక గొని వైరులెల్ల దీకొనఁ దమ్ముం
బకపకలై నకనక లై, లుకలుకఁ బరువెత్తి రోడి లోఁగొను భీతిన్. 275

* దేవతలు కలత జెంది రాక్షసులను ఢీకొనలేక చెల్లాచెదరుగా తొట్రువడుతూ భయంతో పలాయనం చిత్తగించారు.

చ. దనుజుల గర్వరేఖయును దానవవీరుల యంపజోకయున్
మనుజవిశేష భోజనుల మచ్చరికంబు నిశాటకోటి యే
చిన బల శౌర్యముం దమకు సిగ్గును హాని మహాభయంబు ని
ర్గుణతను జేయు నుమ్మలికఁ గోల్తల కోపక పాఱి రార్తులై. 276

* దనుజుల గర్వరేఖయును దానవుల శరపరంపరా, రక్కసుల వీర విజృంభణమూ, రాక్షసుల బల పరాక్రమాలూ చూచి వేల్పులు సిగ్గుతో, బాధతో, భయంతో నిశ్చేష్టులైనారు. నిలువలేక యుద్ధభూమినుండి ఆర్తులై తొలగి పోయారు.

క. అమరులు విసృష్ట దానవ, సమరులు శరభిన్న దేహ సంతాపగుణ
భ్రమరులు దైత్య కిరాతక, చమరులు కమలజుని కడకుఁ జనిరి భయార్తిన్. 277

* సమరం చాలించి పారిపోయిన అమరులు వేటకాండ్రు వెంటబడిన చమరీమృగాలవలె క్షతగాత్రులై బ్రహ్మదేవుని సన్నిధికి చేరుకున్నారు.

ఉ. ధాతకు దేవతా విభవదాతకుఁ బుణ్యజనానురాగ సం
ధాతకు సర్వలోక హితదాతకు వైదిక ధర్మమార్గ ని
ర్ణేతకు నుల్లస ద్విభవ నేతకు సర్వజగ జ్జయాంగజ
భ్రాతకుఁ బుణ్య యోగిజన భావవిజేతకు మ్రొక్కి రయ్యెడన్. 278

* దేవతలందరూ బ్రహ్మదేవునికి తలవంచి నమస్కరించారు. ఆయన దేవతలకు క్షేమం కలిగించేవాడు. రాక్షసు లన్నా అనురాగం కలవాడు. సర్వలోకాలకు హితం చేకూర్చేవాడు. వేదధర్మాలను నిర్ణయించేవాడు. జగత్త్రయాన్ని జయించిన మన్మథునికి అన్నగారు. యోగీంద్రుల హృదయాలను లోగొన్నవాడు. అటువంటి విధాతకు విబుధులు ప్రణమిల్లారు.

క. ఆఖండలుండు మొదలుగ, లేఖానీకముల బ్రహ్మ లేనగవున ని
త్యాఖండ సత్కృపారస, శేఖర వాక్యముల వారి సేదలు దేర్చెన్. 279

* ఇంద్రుడు మొదలుగా దేవతల సమూహాన్ని చూచి బ్రహ్మ దేవుడు చిరునవ్వు నవ్వాడు. అఖండమైన దయారసం పొంగిపొరలే ఓదార్పు మాటలతో వారిని సేద తేర్చాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. ఇట్లు బ్రహ్మదేవుండు దేవేంద్రప్రముఖులైన దేవతల కనుకంపాతివిభవంబున నభయం బొసంగి యిట్లనియె. 280

* ఈ విధంగా బ్రహ్మ దేవేంద్రాది దేవతలకు విశేష కరుణా వైభవంగా అభయమిచ్చి వారితో ఇలా అన్నాడు.

ఉ. నెట్టనఁ బాపకర్మమున నేరమిఁ జేసితి రేమి చెప్ప! మీ
పుట్టిన నాఁటనుండియును బుద్ధులు సెప్పి జగంబు లేలఁగాఁ
బట్టముఁ గట్టి పెంచిన కృపానిధి బ్రహ్మకళా విధిజ్ఞుఁ జే
పట్టక గుట్టు జాఱి సిరిపట్టునఁ దొట్టిన పొట్ట క్రొవ్వునన్. 281

* బలవంతంగా మీరు చేయగూడని పాపకృత్యం చేశారు. మిమ్మల్ని ఏమనాలి? మీరు పుట్టినప్పటినుండీ బుద్ధులు చెప్పి లోకాలను పరిపాలింపమని పట్టంగట్టి మిమ్మల్ని అభివృద్ధికి తెచ్చిన దయాసముద్రుణ్ణి, బ్రహ్మజ్ఞాన సంపన్నుణ్ణి దరిజేర్చు కోకుండా ఐశ్వర్యమదంతో మితిమీరిన పొట్టక్రొవ్వుతో మీ గుట్టు బట్టబయలు చేసుకున్నారు.

వ. బ్రహ్మిష్ఠుఁడైన బ్రాహ్మణు నాచార్యుం గైకొనక గురు ద్రోహంబుఁ జేసితిరి. తద్దోషం బిపుడు మీకుఁ జేసేఁత శత్రుకృతం బై యనుభవింపం జేసె. అతి బలవంతులైన మిమ్ము నతిక్షీణులైన రాక్షసులు జయించుట, తమ యాచార్యుండైన శుక్రు నారాధించి తన్మంత్ర ప్రభావంబునఁ బునర్లబ్ధవీర్యు లగుటచేతనే ఇప్పుడు మదీయం బైన నిలయంబు నాక్రమింపం గలవారై మదోద్రేకంబున నెదురులేక వర్తిల్లుచున్న రక్షోనాయకులకుఁ ద్రిదివంబుఁ గొనుట తృణప్రాయంబు. అభేద్య మంత్రబలంబు గల భార్గవునకు వారు శిష్యులగుటం జేసి విప్రగోవింద గవేశ్వరానుగ్రహంబు గలవారలకుఁ దక్కం దక్కిన రాజుల కరిష్టం బగు. కావున మీరిప్పుడు త్వష్ట యను మను పుత్రుం డగు విశ్వరూపుండను ముని నిశ్చల తపో మహత్త్వ సత్త్వస్వభావుం డగు నతని నారాధించిన, మీకు నభీష్టార్థంబు నతండు సంఘటిల్లఁజేయు. ఎట్టి దుర్దశల నైన నతం డడంచు అని చెప్పిన దిక్పాలకాదులు డెందంబులు డిందుపడి, కమలగర్భుని వీడ్కొని, విశ్వరూపు కడకుం జని యిట్లనిరి. 282

* బ్రహ్మనిష్ఠుడైన గురువును గౌరవింపక గురుద్రోహం చేశారు. చే సేతులా చేసిన ఆ దోష మిప్పుడు మీకు శత్రురూపంలో అనుభవానికి వచ్చింది. మిక్కిలి బలవంతులైన మిమ్ములను బలహీనులైన రాక్షసులు జయించడం అసాధ్యమైన విషయం. వారు తమగురువైన శుక్రాచార్యుణ్ణి పూజించి ఆయన మంత్రశక్తిచే మరల అపారశక్తి సంపన్నులైనారు. ఇప్పుడు వారు గర్వంతో ఎదురులేక తిరుగుతూ బ్రహ్మపదాన్నే ఆక్రమించటానికి సిద్ధంగా ఉన్నారు. అటువంటి రాక్షసనాయకులకు స్వర్గాన్ని గైకొనడం తృణాప్రాయమయిన పని. అభేద్యమైన మంత్రబలం గల శుక్రునికి వారు శిష్యులు. ఇప్పుడు గోబ్రాహ్మణ భక్తులకూ, గోవిందభక్తులగు వారికీ తప్ప తక్కిన రాజులకు కీడుమూడినట్లే. అందువల్ల మీరిపుడు "త్వష్ట"అనే మనువు కుమారుడైన

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

విశ్వరూపుణ్ణి ఆశ్రయించండి. ఆయన మహాతపస్వి, సత్త్వగుణ సంపన్నుడు. అతనిని పూజించినచో మీ కోర్కెలను సిద్ధింపచేస్తాడు. ఎటువంటి కష్టాల నైనా అణచి వేస్తాడు అని బ్రహ్మదేవుడు చెప్పగా దేవతల హృదయాలు కుదుట పడ్డాయి. వారు తెప్పరిల్లి బ్రహ్మ దగ్గర సెలవు తీసుకుని విశ్వరూపుని సన్నిధికి వెళ్లి ఇలా అన్నారు.

తే. అన్న! మేలగు నీకు ని న్నడుగఁ గోరి, వచ్చినారము భవదీయ వనమునకునుఁ
దండ్రులకు నేఁడు సమయోచితంబు లైన, కోర్కు లొనఁగూడఁజేసి చేకొనుము యశము. 283

* అన్నా! నీకు మేలగు గాక! నిన్ను అర్థించటంకోసం నీ తపోవనానికి వచ్చాము. నీ తండ్రులమైన మా కోర్కెలను సమయోచితంగా తీర్చి యశస్సు గడించుకో!

క. సుతులకుఁ బితృశుశ్రూషణ, మతిపుణ్యము సేయుచుండు నాత్మజులు గుణో
న్నతి బ్రహ్మచారు లైనను, మతితో గురుసేవకన్న మఱియుం గలదే? 284

* తండ్రికి సేవలు చేసే కుమారులకు చాలా పుణ్యం కల్గుతుంది. ఆ కుమారులు గుణవంతులూ, బ్రహ్మచారులూ అయితే వారికి గురుసేవ కంటే కావలసినది మరేముంది?

వ. అదియునుం గాక. 285

సీ. అరయ నాచార్యుండు పరతత్త్వరూపంబు, దండ్రి తలంపంగ ధాతరూపు,
రూపింప భ్రాత మరుత్పతి రూపంబు, దెలియంగఁ దల్లి భూదేవిరూపు
భగిని కరుణరూపు, భావంబు ధర్మ స్వరూపంబు దా నర్థిరూపు మొదల
నభ్యాగతుఁడు మున్న యగ్ని దేవుని రూపు సర్వభూతములుఁ గేశవుని రూపు

తే. గానఁ దండ్రి! వేగఁ గడు నార్తులగు పితృ, జనుల మైన మమ్ముఁ జల్లఁ జూచి
పరభయంబు వాపి నిరుపమం బగు తపో, మహిమచేత మెఱసి మనుపవయ్య! 286

* అదీగాక గురువు పరమాత్మ స్వరూపుడు. తండ్రి బ్రహ్మ స్వరూపుడు. అన్న దేవేంద్ర స్వరూపుడు తల్లి భూదేవి రూపం. సోదరి దయాస్వరూపిణి. భావం ధర్మస్వరూపం. తాను అర్థి స్వరూపం. అభ్యాగతుడు అగ్నిదేవుని రూపం. సర్వప్రాణులూ భగవంతుని స్వరూపం. కాబట్టి తండ్రీ! అధికమైన ఆపదలో ఉన్న పితృజనులమైన మమ్ములను కాపాడు. చల్లనిచూపు జూచి శత్రుభయాన్ని పోగొట్టి సాటిలేని నీ తపో మహిమతో దరిజేర్చి రక్షించు.

వ. ఇప్పుడు బ్రహ్మనిష్ఠుండ వైన నిన్ను నా చార్యునిఁగా వరించి, భవదీయ తేజో విశేషంబుచేత వైరివీరులం బరిమార్చెదము. ఆత్మీయార్థంబైన యవిష్ఠ పాదాభివందనంబు నిందితంబు గాదని వేదవాక్యంబు గలదు. కావున నీవు నమస్కరించుచున్న దేవతలం గైకొని పౌరోహిత్యంబు సేయుము అనినఁ బ్రహసిత వదనుండై య మ్మునీశ్వరుం డిట్లనియె. 287

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* బ్రహ్మనిష్ఠుడవైన నిన్నిపుడు మేము మా గురువుగా స్వీకరిస్తున్నాము. నీ తేజోవిశేషం వల్ల శత్రువీరులను సంహరిస్తాము. ఆత్మ రక్షణకోసం చిన్నవాని పాదాలకు వందనం చేయటం దోషం కాదని వేదాలు చెబుతున్నాయి. అందువల్ల నీకు నమస్కరిస్తున్న దేవతలను మమ్ములను చేరదీసి పౌరోహిత్యం చేయవలసిందిగా కోరుతున్నాము. ఇలా అంటున్న దేవతలను చూచి చిరునవ్వు మోముపై నాట్యమాడగా ఆ మునిశ్రేష్ఠుడైన విశ్వరూపుడు ఇలా పలికాడు.

ఆ. బ్రహ్మతేజంబు వోయెడి ప్రార్థనంబు, ధర్మగుణ గర్హితం బని తా నెఱింగి
సారిది ననుబోఁటి తపసి యీ సురల చేతఁ, బ్రకట మధురోక్తి నేటికిఁ బలుకఁబడియె. 288

* మీరు కోరిన విధంగా నేను పౌరోహిత్యాన్ని అంగీకరిస్తే నా బ్రహ్మతేజస్సు నశిస్తుంది. మీ ప్రార్థన ధర్మవిరుద్ధం. నా వంటి ఒక తపస్విని గూర్చి మీ వంటి పెద్దలు ఇంత తీయని పలుకులతో పొగడటం సరికాదు.

వ. విశేషించి. 289

క. గురుధనముఁ గూర్పనేటికి, గురుశిక్షం దగిలి మంత్రకోవిదులై స
ద్గురుధర్మ నిరతు లేనియు, గురువులకును శిష్యవరులె కూర్చిన ధనముల్. 290

* అంతేకాక గురువునకు వేరుగా ధనాన్ని కూడబెట్టడం దేనికి? గురుశిక్షకు లోనై మంత్రకోవిదులై ధర్మనిరతులైన శిష్యులే కూడబెట్టిన ధనం. దానికి మించిన ధనం గురువులకు వేరే ఏముంటుంది?

సీ. అరయ నకించను లై నట్టివారికిఁ దగు శిలోంఛనవృత్తి ధనము సుమ్ము,
దానిచే నిర్వర్తిత ప్రియసాధు సత్క్రియ గలవారలై ప్రీతినొందె
దరు గాన సద్గర్హితాచారమైన యాచార్యత్వ మిపుడు మీ శాసనమునఁ
గైకొంటి, గురువుల కామంబు బ్రాణార్థ వంచనములు లేక వడి నొనర్తు

ఆ. ననుచు విశ్వరూపుఁ డనియెడి ముని ప్రతి జ్ఞోక్తిఁ బలికె వారి నూఱడించి
మహిత మైన తత్సమాధిచే గురుభావ, మమరఁ జేసె దేవసమితి కపుడు. 291

* ఏమీలేని వారికి కళ్లంలో చెదరి పడిన గింజలను ఏరుకుని తిని జీవించే ఉంఛవృత్తియే ధనం. ఆ వృత్తితో బ్రదుకుతూ సత్కార్యాలు చేస్తూ వారు సంతుష్టి చెందుతారు. అటువంటివారు తిరస్కరించే పౌరోహిత్యాన్ని అంగీకరిస్తున్నారు. స్వార్థం, వంచన లేకుండా మీ కోరిక నెరవేర్చి మీకు మేలు చేకూరుస్తాను అంటూ విశ్వరూప మునీంద్రుడు ప్రతిజ్ఞచేసి వారి నోదార్చాడు. తదేక నిష్ఠతో దేవసమూహానికి ఆచార్యత్వాన్ని అంగీకరించాడు.

క. భార్గవవిద్యా గుప్త, స్వర్గశ్రీ ద్విగుణ దనుజ సమధిక సంప
ద్వర్గముల విష్ణుమాయా, నర్గళగతిఁ దెచ్చి యింద్రునకు నిచ్చె నృపా! 292

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* రాజా! శుక్రాచార్యుల మంత్రప్రభావం వల్ల రాక్షసుల సిరిసంపదలు దేవతల సంపదల కంటే రెండింతలైనాయి. అటువంటి రాక్షసుల ఐశ్వర్యానికి మించిన రాజ్యసంపదలను విశ్వరూపుడు విష్ణుమాయవలన దేవేంద్రునికి సాధించి పెట్టాడు.

క. ఏ విద్యచేత రక్షితుఁ, డై వజ్రి దురంబులోన నసురులఁ ద్రుంచెన్
భావింప నట్టి విద్యను, శ్రీవరమాయామతంబుఁ జెప్పెను హరికిన్. 293

* ఇంద్రుడు రణరంగంలో రాక్షసులను ఓడించి సురక్షితంగా తన రాజ్యం సంపాదించగల విద్యను విష్ణుమాయాతత్త్వాన్ని విశ్వరూపుడు ఇంద్రునికి ఉపదేశించాడు. ఆ నారాయణకవచం వల్ల దేవేంద్రుడు తిరిగి రాజ్యాన్ని పొంద గలిగాడు.

ఉ. నావుడు ఁబాండవాన్వయుఁడు నమ్మినభక్తి జగన్నివాసు రా
జీవదళాక్షుఁ గృష్ణుఁ దన చిత్తమునన్ భజియించి పల్కె నో
దేవగణార్చితాంఘ్రియుగ! దివ్య మునీశ్వర! విశ్వరూపుఁ డ
ప్పావనమైన విద్య సురపాలున కే క్రియ నిచ్చెఁ? జెప్పవే! 294

* ఇలా చెప్పిన శుకుని మాటలు విని పరీక్షిత్తు పద్మదళాక్షుడూ, జగన్నివాసుడూ ఐన శ్రీకృష్ణుణ్ణి నిండు మనస్సుతో స్మరించి ఇలా ప్రశ్నించాడు.

దేవతలు పూజించే పాదాలు గల ఓ మునీంద్రా! విశ్వరూపమునీంద్రుడు ఇంద్రునకు ఉపదేశించిన ఆ విద్యను ఏ విధంగా ఉపదేశించాడో వివరించు!

ఉ. ఎందును రక్షితుం డగుచు నింద్రుఁడు లీలయ పోలె వైరి సే
నం దునుమాడి దేవతలు నమ్మి సుఖింపఁగ నిష్టసంపదం
జెంది సమస్తలోకములఁ జేకొని యేలె మునీంద్ర! దాని నే
విందు సుఖంబుఁ గందు నిఁక వీనులు సంతస మందఁ బల్కవే? 295

* ఏ విద్యవల్ల ఇంద్రుడు సురక్షితుడై అవలీలగా శత్రువులను నిర్జించి దేవతలు ఆనందించగా కోరిన సంపదలను ఆర్జించి, సర్వలోకాలనూ స్వాధీనం చేసుకొని పరిపాలించాడో ఆ విద్యాస్వరూపాన్ని వినగోరుతున్నాను. వీనుల విందుగా వినిపించు.

-: శ్రీమన్నారాయణ కవచ ప్రారంభము. :-

క. వర నారాయణ కవచము, నరిభీకర వజ్రకవచ మాశ్రిత సంప
త్పరిణామ కర్మసువచము, పురుహూతున కెట్లు మౌని బోధించెఁ? దగన్. 296

* శత్రువుల నుండి సంరక్షించే వజ్రకవచమూ, ఆశ్రయించిన వారిని ఆదుకొనే రక్షాకవచమూ, అయిన ఆ నారాయణకవచాన్ని విశ్వరూపమునీంద్రుడు సురేంద్రునకు బోధించిన విధం వెల్లడించు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. అనినం బరీక్షి జ్జనపాలునకు మునినాథుం డిట్లనియె. 297

సీ. వినవయ్య! నారనాథ! మునినాథుఁ డింద్రున కనువొంద నారాయణాఖ్య మైన
కవచంబు విజయ సంకల్పంబు నప్రమేయ స్వరూపంబు మహాఫలంబు
మంత్రగోప్యము హరిమాయావిశేషంబు సాంగంబుతోడ నెఱుంగఁజేసె!
దాని నే వినిపింతుఁ బూని తదేకాగ్ర చిత్తంబుతోడుతఁ జిత్తగింపు,

తే. మొనర ధౌతాంఘ్రిపాణి యై యుత్తరంబు, ముఖముగా నుత్తమాసనమున వసించి
కృత నిజాంగ కరన్యాస మతిశయిల్ల, మహిత నారాయణాఖ్య వర్మము నొనర్చె. 298

* ఈ విధంగా ప్రశ్నించిన పరీక్షిన్నరేంద్రునితో శుకయోగీంద్రుడు ఇలా అన్నాడు. రాజా! విను. విశ్వరూపుడు ఇంద్రునికి అనుగ్రహించిన నారాయణ కవచం విజయాన్ని చేకూర్చేది. ఊహించుటకు వీలుకాని ప్రభావం కలది. మహాఫలాన్ని ప్రసాదించేది. రహస్యంగా కాపాడుకోదగింది. అటువంటి వైష్ణవీ మాయాస్వరూపమైన కవచాన్ని విశ్వరూపుడు మహేంద్రునికి సాంగోపాంగంగా ఉపదేశించాడు. దాని విధానాన్ని నేను నీకు వినిపించుతాను. ఏకాగ్రచిత్తంతో ఆకర్ణించు.

ముందుగా కాళ్లు చేతులు కడుగుకొని ఉత్తర ముఖంగా ఉత్తమాసనంమీద కూర్చోవాలి. అంగన్యాస కరన్యాసాలు చేసి మహిమాన్విత మైన ఈ కవచాన్ని ప్రయోగించాలి.

వ. ఇట్లు నారాయణకవచంబు ఘటియించి పాదంబులను, జానువులను, ఊరువులను, ఉదరంబునను, హృదయంబునను, ఉరంబునను, ముఖంబునను, శిరంబునను నిట్లష్టాంగంబులం బ్రణవపూర్వకం బైన యష్టాక్షరీ మంత్రరాజంబు విన్యాసంబుఁ జేసి, ద్వాదశాక్షర విద్యచేత కరన్యాసంబు చేసి, మంత్రమూర్తియై భగవచ్ఛబ్ద వాచ్యంబైన ప్రణవాది యకారాంతమగు మహామంత్రంబు చేత నంగుళ్యంగుష్ఠ సర్వసంధులయందు న్యసించి, మఱియు హృదయంబున ఓంకారము, వికారంబు మూర్ధంబున, షకారంబు భ్రూమధ్యంబునందు, ణకారంబు శిఖయందు, వేకారంబు నేత్రంబుల యందు, నకారంబు సర్వసంధులయందు, మఱియు నస్త్రము నుద్దేశించి మకారంబు నుపన్యసించె నేని మంత్రమూర్తియగు. మఱియును అస్త్రాయ ఫట్ అను మంత్రంబున దిగ్బంధనంబు చేసి, పరమేశ్వరునిఁ దన భావంబున నిల్పి విద్యామూర్తియుఁ, దపోమూర్తియు నగు షట్శక్తి సంయుతం బైన నారాయణ కవచాఖ్య మైన మంత్రరాజంబు నిట్లని పఠించె. 299

* ఈ విధంగా నారాయణ కవచాన్ని అనుసంధానం చేసుకొని "ఓం నమో నారాయణాయ"అనే ప్రణవపూర్వకమైన అష్టాక్షరీమంత్ర రాజంలోని ఎనిమిది అక్షరాలనూ పాదాలు, జానువులు, ఊరువులు, ఉదరం, హృదయం, వక్షఃస్థలం, ముఖం, శిరస్సు అనే అష్టాంగాలయందూ విన్యాసం చెయ్యాలి. తర్వాత " ఓం నమో భగవతే వాసుదేవాయ"అనే ద్వాదశాక్షరీ మంత్రంతో కరన్యాసం చెయ్యాలి. అంటే మంత్రలోని పన్నెండు అక్షరాలతో రెండు చేతులు వ్రేళ్ల కణుపులయందు న్యాసం చెయ్యాలి. ఈ విధంగా అంగన్యాస

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కరన్యాసాలు చేసి సాధకుడు మంత్రమూర్తియై వెలుగొందిన అనంతరం " ఓం విష్ణవే నమః"అనే మంత్రాన్ని గ్రహించి హృదయాన 'ఓం 'కారాన్నీ, శిరస్సున 'వి' కారాన్నీ, కనుబొమల నడుమ 'ష' కారాన్నీ, శిఖయందు 'ణ'కారాన్నీ, నేత్రాలయందు 'వే' కారాన్ని న్యాసం చెయ్యాలి. మిగిలిన శరీర సంధి ప్రదేశాలలో 'న' కారాన్ని విన్యాసం చెయ్యాలి. మరియు అస్త్రముద్రతో 'మ' కారాన్ని విన్యసించి సాధకుడు మంత్రస్వరూపుడు కావాలి. అనంతరం "అస్త్రాయఫట్"అనే మంత్రంతో దిగ్బంధంచేసి భగవంతుణ్ణి మనస్సులో ధ్యానించినట్లయితే విద్యామూర్తిగా, తపోమూర్తిగా రూపొందుతాడు. షట్చక్రాలతో కూడిన 'నారాయణ కవచం' అనే మంత్రరాజాన్ని ఈ విధంగా పఠించాలి.

చ. గరుడుని మూఁపుపై పదయుగంబు ఘటిల్లఁగ శంఖచక్ర చ
ర్మ రుచిర శార్ఙ్గ ఖడ్గ శర రాజితపాశ గదాది సాధనో
త్కర నికరంబు లాత్మకరకంజములన్ ధరియించి భూతి సం
భరిత మహాష్టబాహుఁడు కృపామతితో ననుఁ గాచుఁ గావుతన్. 300

* గరుత్మంతుని భుజాగ్రాలపై రెండు పాదాలు ఉంచి కూర్చున్న వాడూ, తన యెనిమిది చేతులయందు శంఖం, చక్రం, కవచం, ధనుస్సు, ఖడ్గం, బాణం, పాశం, గద అనే ఆయుధాలు ధరించినవాడూ అయిన భగవంతుడు కరుణార్ద్ర దృష్టితో నన్ను కాపాడునుగాక!

ఆ. ప్రకట మకర వరుణ పాశంబులందుల, జలములందు నెందుఁ బొలయ కుండఁ
గాచుఁగాక నన్ను ఘనుఁడొక్కఁ డైనట్టి, మత్స్యమూర్తి విద్యమానకీర్తి. 301

* ప్రళయకాలంలో తాను ఒక్కడే మిగిలి అనుపమానకీర్తితో ప్రకాశించే మత్స్యావతారమూర్తి అయిన మహానుభావుడు నన్ను వరుణ పాశాలలో పడకుండా జలాలయందు సర్వదా సంరక్షించునుగాక!

క. వటుఁడు సమాశ్రిత మాయా, నటుఁడు బలి ప్రబల శోభన ప్రతిఘటనో
ద్భటుఁడు త్రివిక్రమదేవుఁడు, చటుల స్థలమందు నన్ను సంరక్షించున్. 302

* మాయావటుడై నటించి బలిచక్రవర్తి సంపదను అపహరించిన త్రివిక్రమ దేవుడు నన్ను అన్ని స్థలాలయందూ కాపాడుగాక!

చ. అడవుల సంకటస్థలుల నాజిముఖంబుల నగ్ని కీలలం
దెడరుల నెల్ల నాకు నుతి కెక్కఁగ దిక్కగుఁగాక శ్రీనృసిం
హుఁడు సురశత్రుయూథప వధోగ్రుఁడు విస్ఫురి తాట్టహాస వ
క్త్రుఁడు ఘన దంష్ట్ర పావక విధూత దిగంతరుఁ డప్రమేయుఁడై. 303

* దేవతా ప్రతిపక్షులైన రాక్షసులను శిక్షించినవాడూ, అత్యంత భయంకరమైన అట్టహాసంతోకూడిన ముఖం కలవాడూ, తన కోరలనుండి బయలు వెడలిన అగ్ని జ్వాలలచే చెదరగొట్టబడిన దిగంతాలు కలవాడూ,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఊహింప శక్యంకాని మహిమ కలవాడూ అయిన నృసింహదేవుడు అడవులయందూ ప్రమాదస్థలాలయందూ, రణ భూములందూ, నిప్పులమంటల యందూ అన్ని యిక్కట్టులయందూ నాకు దిక్కగునుగాక!

చ. అరయఁగ నెల్ల లోకములు నంకిలి నొంద మహార్ణవంబులో
నొరగి నిమగ్న మైన ధర నుద్ధతిఁ గొమ్మున నెత్తినట్టి యా
కిరిపతి యగ్ని కల్పుఁ డురుఖేలుఁడు నూర్జిత మేదినీ మనో
హరుఁడు కృపావిధేయుఁడు సదాధ్వముల న్ననుఁ గాచుఁగావుతన్ 304

* సమస్త లోకాలూ మహాజలమధ్యంలో మునిగి పోయినప్పుడు సముద్రగర్భంలో నిమగ్నమై ఉన్న భూదేవిని ఉద్ధరించి తన కోరకొన యందు ధరించిన ఆదివరాహమూర్తి. ఆ అగ్నిసదృశుడు, ఆ క్రీడావినోది, ఆ ధరణీమనోహరుడు, ఆ కారుణ్యనిధి నన్ను ఎల్లప్పుడూ మార్గమధ్యంలో రక్షించునుగాక.

క. రాముఁడు రాజకులైక వి, రాముఁడు భృగు సత్కులాభిరాముఁడు సుగుణ
స్తోముఁడు నను రక్షించును, శ్రీమహితోన్నతుఁడు నద్రిశిఖరములందున్. 305

* క్షత్రియకుల విరాముడు, భృగువంశ లలాముడూ, సద్గుణ స్తోముడూ, మహామహిమాభిరాముడూ అయిన పరశురాముడు పర్వతశిఖరాలందు నన్ను కాపాడునుగాక!

సీ. తాటక మర్దించి తపసి జన్నముఁ గాచి, హరివిల్లు విఱిచి ధైర్యమున మెఱసి
ప్రబలు లైనట్టి విరాధ కబంధోగ్ర ఖరదూషణాది రాక్షసులఁ దునిమి
వానరవిభు నేలి వాలిఁ గూలఁగ నేసి జలరాశి గర్వంబుఁ జక్కఁజేసి
సేతువు బంధించి చేరి రావణ కుంభ కర్ణాది వీరులఁ గడిమిఁ ద్రుంచి

తే. యలవిభీషణు లంకకు నధిపుఁ జేసి, భూమిసుతఁ గూడి సాకేత పురము నందు
రాజ్యసుఖములు గైకొన్న రామవిభుఁడు, వరుస ననుఁ బ్రోచుచుండుఁ బ్రవాసగతుల. 306

* శ్రీరామచంద్రుడు తాటకను సంహరించాడు. విశ్వామిత్రుని యజ్ఞాన్ని కాపాడాడు. శివుని విల్లు విరిచాడు. ధైర్యసంపన్నుడై బలాఢ్యులైన విరాధుడు, కబంధుడు, ఖరుడు, దూషణుడు మొదలైన రాక్షసులను తుదముట్టించాడు. వానరరాజైన సుగ్రీవుణ్ణి చేరదీశాడు. వాలిని నేలకూల్చాడు. సముద్రుడి అహంకారాన్ని అణచివేశాడు. సేతువును బంధించాడు. లంకానగరంపై దాడిచేసి వీరాధివీరులైన రావణకుంభకర్ణాది రాక్షసులను రూపుమాపాడు. విభీషణుని లంకకు రాజుగా చేశాడు. సీతా సమేతుడై సాకేతపురానికి విచ్చేసి అచ్చట పట్టాభిషిక్తుడైనాడు. సుఖంగా రాజ్యాన్ని పరిపాలించాడు. అటువంటి శ్రీరామ భద్రుడు దూరదేశాలయందు నన్ను రక్షించునుగాక!

వ. మఱియు నఖిల ప్రమాదంబులైన యభిచార కర్మంబు వలన నారాయణుండును, గర్వంబువలన నరుండును, యోగ భ్రంశంబు వలన యోగనాథుం డైన దత్తాత్రేయుండును, గర్వబంధమువలన

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

గణేశుం డైన కపిలుండును, గామదేవుని వలన సనత్కుమారుండును, మార్గంబుల దేవహేళనంబుఁ జేయుటవలన శ్రీహయగ్రీవమూర్తియును, దేవతానమస్కార తిరస్కార దేవపూజా చ్ఛిద్రంబుల వలన నారదుండును, నశేష నిరయంబుల వలనఁ గూర్మంబును, నపథ్యంబువలన భగవంతుండైన ధన్వంతరియును, ద్వంద్వంబువలన నిర్జితాత్ముండైన ఋషభుండును. జనాపవాదంబువలన నగ్ని దేవుండును, జనన మరణాదులం గలుగఁ జేయు కర్మంబులవలన బలభద్రుండును, గాలంబువలన యముండును, సర్పగణంబుల వలన శేషుండును, అప్రబోధంబువలన ద్వైపాయనుండును, బాషండ సమూహంబు వలన బుద్ధ దేవుండును, శనైశ్చరునివలనఁ గల్కియునై, ధర్మరక్షణ పరుండైన మహా వతారుండు నన్ను రక్షించుఁగాత! ప్రాత స్సంగమ ప్రాహ్ణ మధ్యాహ్నో పరాహ్ణ సాయంకాలంబులను ప్రదో షార్ధరాత్రాపర రాత్ర ప్రత్యూ షానుసంధ్యలను ప్రభాతంబు గదాద్యాయుధంబుల ధరియించి కేశవ, గోవింద, నారాయణ, విష్ణు, మధుసంహార, త్రివిక్రమ, వామన, హృషీకేశ, పద్మనాభ, శ్రీవత్స ధామ, సర్వేశ్వరేశ, జనార్దన, విశ్వేశ్వర, కాలమూర్తులను నామరూపంబులు గల దేవుండు నన్ను రక్షించుఁగాక. ప్రళయకాలాన లాతితీక్ష్ణసంభ్రమ భ్రమణ నిర్వక్రవిక్రమ వక్రీకృత దనుజచక్రంబైన సుదర్శన నామ చక్రంబ! మహావాయు ప్రేరితుండై హుతాశనుండు నీరస తృణాటవుల భస్మీభూతంబు సేయు భంగి భగవత్ప్రయుక్తంబవై మద్వైరి సైన్యంబుల దగ్ధంబు గావింపుము. జగత్సంహారకాల పటు ఘటిత చటుల మహోత్పాత గర్జారవ తర్జన దశదిశాభి వర్జిత ఘనఘనాంతర నిష్ప్యాత నిష్ఠుర కోటి శతకోటి సంస్పర్శస్ఫుర ద్విస్ఫులింగ నిర్గ మానర్గళ భుగ భుగాయమాన మూర్తి విస్ఫూర్తి! నారాయణ కరకమలవర్తి! గదాయుధోత్తమ! మదీయ వైరితండోపతండంబుల భండనంబులం జండ గతిం బిండిపిండిగాఁ గూశ్మాండ వై నాయక యక్ష రక్షోభూత గ్రహంబులు చూర్ణంబులుగాఁ గొండొక వినోదము సలుపుము. దరేంద్రంబ వైన పాంచజన్యంబ! సర్వలోక జిష్ణుండైన శ్రీకృష్ణుని నిఖిల పుణ్యైక సదన వదన నిష్ప్యాత నిశ్వా సాధర వేణు పరిపూతంబవై యున్మత్త భూత, ప్రేత, పిశాచ, విప్రగ్రహాది క్రూర దుర్గ్రహంబులు విద్రావణం బులుగా, నస్మత్పరవీర మండలంబుల గుండియలతో దదీయమానినీ దుర్భర గర్భంబులు గర్భ స్థార్భక వివర్జితంబులుగా నవియ, బ్రహ్మాండ భాండ భీకరంబైన భూరి నాదంబున మోదింపుము. అతి తీవ్రధారా దళిత నిశాటకోటి కఠోర కంఠ కరాళ రక్తధారా ధౌత మలీమస విసరంబ వైన నందక మహాసి శేఖరంబ! జగదీశ ప్రేరితంబవై మద్విద్వేషి విషమ వ్యూహంబులు బెండువడ మెండు గడికండలుగ ఖండించి చెండా డుము. నిష్కళంక నిరాతంక నిశ్శంక సాంద్ర చంద్ర మండల పరిమండిత సర్వాంగ లక్షణ విచక్షణ ధర్మ నిర్మితంబ వైన చర్మంబ! దుర్మద మద్వైరిలోక భీకరాలోకంబులను సమాకుల నిబిడ నీరంధ్ర నిష్ఠుర తమఃపటల పటు ఘటనంబులం గుటిల పఱుపుము. నిఖిల పాప గ్రహంబుల వలనను, సకల నర మృగ సర్ప క్రోడ భూతాదులవలనను నగు భయంబులు భగవన్నామ రూప యాన దివ్యాస్త్రంబుల వలనం బొందకుండుఁ గాక! బృహ ద్రథంతరాది సామంబులచేత స్తోత్రంబు చేయంబడుచున్న ఖగేంద్రుండు రక్షణ దక్షుండై నన్ను రక్షించుంగాక. శ్రీహరి నామ రూప వాహన దివ్యాయుధ పారిష దోత్తమ ప్రముఖంబు లస్మదీయ బుద్ధీంద్రియ మనః ప్రాణంబుల సంరక్షించు

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

భగవంతుండైన శేషుండు సర్వోపద్రవంబుల నాశంబు సేయు. జగదైక్యభావంబైన ధ్యానంబు గలవానికి వికల్పరహితుండై, భూషణాయుధ లింగాఖ్య లగు శక్తులం దన మాయచేత ధరియించి తేజరిల్లుచుండు లక్ష్మీకాంతుండు వికల్ప విగ్రహంబులవలన నన్ను రక్షించుఁ గాక. లోకభయంక రాట్టహాస భాసుర వదన గహ్వరుం డగుచు, సమస్త తేజోహరణ ధురీణ తేజః పుంజ సంజాత దివ్య నృసింహావతారుం డగు నప్పరమేశ్వరుండు, సర్వ దిగ్భాగంబుల వలన, సమస్త బహిరంతరంబులవలన నన్ను రక్షింపు చుండుఁ గాక అని నారాయణాత్మక కవచ ప్రభావం బితిహాస రూపంబున నింద్రుండు దెలిసి కొని, ధ్యానంబు చేసి, తద్విద్యాధారణ మహిమవలన నరాతుల నిర్జించె. కావున, నెవ్వరేని నిర్మలాత్ము లగు వార లేతద్విద్యా ధారణులై యనుదినంబును బఠియించిన, నతిఘోర రణంబుల నత్యుత్కట సంకటంబులను, సర్వగ్రహ నిగ్రహ కర్మ మారణ కర్మాది దుష్కర్మజన్య క్లేశంబులను వదలి, అవ్యాకుల మనస్కులై విజయంబు నొందుదురు. మఱియును, సర్వరోగంబులకు నగమ్య శరీరులై సుఖంబు నొందుదురు. అదియునుంగాక. 307

* అన్ని ఆపదలకూ మూలమైన అభిచార ప్రయోగాలనుండి నారాయణుడు నన్ను రక్షించునుగాక! గర్వపడుటనుండి నరుడు రక్షించునుగాక! యోగభ్రంశం నుండి యోగాధినాథుడైన దత్తాత్రేయుడు రక్షించునుగాక! మన్మథుని బారినుండి సనత్కుమారుడు రక్షించునుగాక! మార్గంలో నడుస్తూ దేవతలను అవహేళనం చేసిన అపరాధం నుండి శ్రీహయగ్రీవస్వామి రక్షించునుగాక! వేలుపులకు నమస్కారం చేయకుండా తిరస్కరించినందుకూ, పూజలో లోపం చేసినందుకూ నారదమహర్షి నన్ను రక్షించునుగాక!

నానావిధాలైన నరకాలనుండీ కూర్మమూర్తి నన్ను కాపాడునుగాక! అపథ్యం వల్ల కలిగిన బాధలనుండి ధన్వంతరి కాపాడునుగాక! శీతోష్ణాది ద్వంద్వాలనుండి జితేంద్రియుడైన ఋషభుడు కాపాడునుగాక! జనాపవాదం నుండి అగ్నిదేవుడు రక్షించునుగాక! జనన మరణాదులు కలిగించే అసత్కర్మలనుండి బలభద్రుడు కాపాడునుగాక! కాలప్రభావం నుండి యముడు కాపాడుగాక! సర్పసమూహంనుండి ఆదిశేషుడు కాపాడునుగాక! అజ్ఞానం నుండి కృష్ణద్వైపాయనుడు కాపాడునుగాక! పాషండుల నుండి బుద్ధదేవుడు కాపాడునుగాక! కలిరూపుడైన శనినుండి కల్కిమూర్తి నన్ను కాపాడునుగాక! ధర్మరక్షణ పరాయణుడైన శ్రీమన్నారాయణుని అవతారాలు నన్ను చల్లగా రక్షించునుగాక!

ప్రాహ్ణం, మధ్యాహ్నం, అపరాహ్ణం, సాయంకాలం, ప్రదోషం, అర్ధరాత్రం, అపరరాత్రం, ప్రత్యూషం, సంధికాలాలు, ప్రభాతం అనే సమయాలలో గదాది ఆయుధాలు ధరించిన కేశవుడు, నారాయణుడు, గోవిందుడు, విష్ణువు, మధుసూదనుడు, త్రివిక్రముడు, వామనుడు, హృషీకేశుడు, పద్మనాభుడు, శ్రీవత్సధాముడు, సర్వేశ్వరుడు, జనార్దనుడు, విశ్వేశ్వరుడు, కాలమూర్తి అనే నామరూపాలు గల భగవంతుడు నన్ను రక్షించునుగాక!

ఓ సుదర్శన చక్రమా! ప్రళయకాలానల జ్వాలలతో అతి తీవ్రంగా తిరుగుతూ, అవక్రపరాక్రమంతో రాకాసి మూకలను చీకాకు పరచే నీవు పెనుగాలికి పెచ్చరిల్లిన చిచ్చు ఎండుగడ్డితో నిండిన అడవులను భస్మం చేసినట్లు భగవంతునిచే ప్రయోగింపబడిన దానవై నా శత్రుసైన్యాలను నిశ్శేషంగా దహించు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఓ కౌమోదకీగదాదండమా! కల్పాంతకాలంలో పిక్కటిల్లిన మహోత్పాతాలతో గర్జించుతూ పదిదిక్కులలో క్రమ్మిన కారు మబ్బులు వెలిగ్రక్కే కోటాను కోట్ల పిడుగులనుండి వెడలే అగ్నికణాల భుగభుగ ధ్వనులతో నిండి శ్రీమన్నారాయణుని కరకమలంలో చండప్రచండంగా వెలుగుతుండే నీవు తండోప తండాలైన నా విరోధులను పిండి పిండి కావించు, కూశ్మాండాలు, వైనాయకాలు, యక్షులు, రక్షస్సులు, భూతాలు, గ్రహాలు మొదలైన దుష్టశక్తులను పొడిపొడి చేసి వినోదించు.

ఓ పాంచజన్యశంఖరాజమా! సకలలోక జయశీలుడైన శ్రీకృష్ణ దేవుని పుణ్యసదనమైన వదనం నుండి పూరింపబడి ఉన్మత్తములైన భూతాలు, ప్రేతాలు, పిశాచాలు, బ్రహ్మరక్షస్సులు మొదలైన వాటిని పారద్రోలు నా విరోధి వీరుల గుండెలతోపాటు వారి ఇల్లాండ్ర కడుపులలోని పిండాలు అవిసేటట్లు - బ్రహ్మాండభాండం బ్రద్దలయ్యేటట్లు పెద్దగా ధ్వనించు.

ఓ నందక మహాఖడ్గమా! మిక్కిలి పదునైన అంచుతో రాత్రించరుల కఠోర కంఠాలను తెగనరకి ఆ కరాళరక్తధారలలో మునిగి తేలే నీవు నారాయణునిచే ప్రయోగింపబడి నా శత్రువ్యూహాలను ఖండ ఖండాలుగా చించి చెండాడు.

నిష్కళంకాలూ, నిరాటంకాలూ అయిన శత చంద్రమండలాలతో అలంకృతమై, శుభలక్షణ విలక్షణమై ధర్మస్వరూపమైన ఓ చర్మాయుధమా (ఓ డాలా!) దుర్మదులైన నా వైరి సమూహాలను కన్నులు మిరుమిట్లు గొలిపే కాంతులు ప్రసరింపజేసి మిక్కిలి చిక్కని చిమ్మచీకట్లలో చిక్కు పడేటట్లు చెయ్యి!

భగవంతుని నామాలు, రూపాలు, వాహనాలు దివ్యాయుధాలు - పాపగ్రహాల వలనా కుజనుల వలనా క్రూర మృగాల వలనా సర్పాల వలనా అడవి పందుల వలనా సంభవించే ఉపద్రవాలను తొలగించి నన్ను రక్షించును గాక.!

నానా విధాలైన సామగానాలతో స్తోత్రం చేయబడే గరుత్మంతుడు రక్షాదక్షుడై నన్ను కటాక్షించును గాక! శ్రీ మన్నారాయణుని నామ రూప వాహనాలు దివ్యాయుధాలు మొదలైనవి నా బుద్ధినీ, ఇంద్రియాలను మనస్సునూ, ప్రాణాలనూ సంరక్షించునుగాక!

భగవంతుడైన శేషుడు ఉపద్రవాలన్నింటినీ దూరంగా తొలగించునుగాక! ఈ విశ్వం సమస్తమూ భగవంతుని స్వరూపంగా భావించి ధ్యానించే వారిని మాయామయుడై అలంకారాలూ, ఆయుధాలూ ధరించి తిరుగులేనివాడై విరాజిల్లే మహావిష్ణువు అవశ్యం కాపాడునుగాక!

అఖిలలోక భయంకరమైన అట్టహాసంతో ప్రకాశించే వదన గహ్వరంతో తేజోవిరాజమానుడైన శ్రీ నృసింహదేవుడు లోపలా వెలుపలా అన్నిదిక్కులనుండీ నన్ను రక్షించుగాక!

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఆ ప్రకారంగా శ్రీమన్నారాయణ స్వరూపమైన కవచాన్ని విశ్వరూపుడు దేవేంద్రునికి ఉపదేశించాడు. దేవేంద్రుడు ఆ కవచాన్ని గ్రహించి దాని ప్రభావం వల్ల తన శత్రువులైన రాక్షసులను జయించాడు.

లోకంలో ఎవరైనా సరే మాలిన్యంలేని మనస్సుతో ఈ నారాయణ కవచాన్ని స్వీకరించి ప్రతిదినమూ పఠించుచున్నట్లయితే అతిభయంకరమైన యుద్ధాల వలనా, అత్యంత దుర్భరాలైన కష్టాలవలనా, ఘోరాతి ఘోరమైన దుష్టగ్రహాలవలనా, క్రూరమైన మారణకర్మలవలనా ఏ విధమైన బాధలూ పొందకుండా సుఖంగా ఉంటారు. ఎటువంటి మనోవ్యథలూ లేకుండా విజయం సాధించి చక్కని ఆరోగ్యంతో ఆనందిస్తారు.

సీ. అతిభక్తిఁ గౌశికుం డను బ్రాహ్మణుఁడు దొల్లి యీ విద్య ధరియించి యెలమి మించి
మరుభూమియందు నిర్మలచిత్తుఁడై యోగ ధారణంబున బిట్టు తనువు విడిచె
దానిపై నొకఁడు గంధర్వవరేణ్యుండు చిత్రరథాఖ్యుఁ డఁజేయుఁ డొంటిఁ
జదలఁ జనంగఁ దచ్ఛాయ తదస్థిపైఁ గదిసిన నాతఁడు గళవళించి

ఆ. యువిద పిండుతోడ నవ విమానముతోడఁ దనదు విద్యతోడ ధరణిఁ ద్రెళ్లి
తిరిగి లేవలేక తికమక గుడువంగ, వాలఖిల్యమౌని వానిఁ జూచి. 308

* పూర్వం కౌశికుడు అనే బ్రాహ్మణుడు ఎంతో భక్తితో ఈ నారాయణ కవచాన్ని ఉపాసించాడు. అతడు నిర్మలమైన హృదయంతో యోగమార్గాన్ని అవలంబించి ఒక ఎడారి ప్రదేశంలో తన దేహాన్ని విడిచిపెట్టాడు. చిత్రరథుడు అనే ఒకానొక గంధర్వరాజు తన రాణులతో కలిసి విమానంలో ఆకాశమార్గాన విహారానికి బయలుదేరాడు. ఆ విమానం నీడ కౌశికుని అస్థిపంజరం మీద పడగానే అతడి విమానం ముందుకు కదలకుండా ఆగిపోయి నేలమీదకు వచ్చిపడింది. చిత్రరథుడు తన రాణులతో క్రిందపడిపోయాడు. అవయవాలు స్తంభించిపోయిన ఆ గంధర్వుడు లేవలేక తికమకపడ్డాడు. ఆ సమయంలో వాలఖిల్యుడు అనే మనీంద్రుడు గంధర్వునితో ఇలా అన్నాడు.

క. నారాయణ కవచ సమా, ధారణ పుణ్యాస్థి దీని దగ్గఱ నీకుం
గూరెడినె? విష్ణుభక్తుల, వారక చేరంగ నెట్టివారికిఁ దరమే? 309

* ఓయీ! ఇది నారాయణ కవచ ప్రభావం. దానిని ధరించి దేహం విడిచిన పుణ్యాత్ముని అస్థికలివి. వీని దగ్గర నీ గంధర్వ మహిమలు ఏ మాత్రమూ పనిచేయవు. విష్ణుభక్తులైన మహాత్ములను అతిక్రమించి పోవటానికి ఎటువంటి వారికీ సాధ్యం కాదు.

ఇంద్రవజ్రము.

సంధించి నీ యంగక సంధు లెల్లన్, బంధించి తన్మంత్రబలంబు పేర్మి
న్నందంబు మాన్పింపఁ ద దన్య మేదీ? సింధుప్రవా హోన్నతి చేతఁ దీరున్. 310

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* నారాయణ కవచ ప్రభావంవల్లనే నీ విమానం నిరోధింపబడింది. నీ అవయవ సంధులన్నీ బంధింపబడ్డాయి. నీవు నీ విమానంతో తలక్రిందుగా నేలమీద పడిపోయావు. ఈ ఆపద తొలగటానికి ఒకటే మార్గం ఉన్నది. ఈ పుణ్యాత్ముని ఎముకలను నీవు నదీజలాలలో కలిపినట్లయితే నీ కష్టాలు తీరిపోతాయి.

వ. కావున నీ పుణ్యశల్యంబులు భక్తియుక్తుండవై కొనిపోయి ప్రాఙ్ముఖంబునఁ బ్రవహించెడు సరస్వతీ జలంబుల నిక్షేపణంబు సేసి కృతస్నానుండ వై యాచమనంబు చేసిన, నీ సర్వాంగ బంధనంబు లుడుగు ననిన నతం డట్లుచేసి, తన విమానం బెక్కి నిజస్థానంబున కరిగెం గావున. 311

* ఈ మహానుభావుని పవిత్రశల్యాలను భక్తియుక్తుడవై మూటగట్టుకొనిపోయి తూర్పుదిక్కుగా ప్రవహించే సరస్వతీ నదిలో నిక్షేపించు. ఆ నదీజలాలలో స్నానంచేసి ఆచమనం చెయ్యి. అప్పుడు నీ సర్వాంగ బంధాలూ విడిపోతాయి అని వాలఖిల్య మహర్షి చెప్పిన మాటలు విని గంధర్వరాజైన చిత్రరథుడు ఆ విధంగా ఆచరించి బంధవిముక్తుడై భార్యలతో విమానం ఆరోహించి తన లోకానికి వెళ్లిపోయాడు.

క. అనుదినము దీని నెవ్వరు, వినిరేనిఁ బఠించిరేని విస్మయ మొదవన్
ఘన భూతజాల మెల్లను, మునుకొని వారలను గాంచి మ్రొక్కుచు నుండున్. 312

* పరీక్షిన్మహారాజా! ఈ నారాయణ కవచాన్ని ఎవ్వరైతే ప్రతినిత్యమూ వింటారో, పఠిస్తారో అటువంటివారిని దర్శించగానే సమస్త జీవకోటి భక్తితో చేతులు మోడ్చుతుంది.

ఆ. విశ్వరూపువలన నైశ్వర్యకరమైన, యిట్టి విద్యఁ దాల్చి యింద్రుఁడపుడు
మూఁడు లోకములకు ముఖ్యమైనట్టి శ్రీ, ననుభవించి మించె నధికమహిమ. 313

* ఈ విధంగా ఐశ్వర్యప్రదమైన మహావిద్యను విశ్వరూపుడు ఇంద్రునకు బోధించాడు. ఆ విద్యను గ్రహించిన దేవేంద్రుడు ముల్లోకాలకు ప్రభువై మహైశ్వర్యాన్ని అనుభవించాడు. మహాప్రభావంతో ప్రకాశించాడు.

సీ. భూపాల! యా విశ్వరూపున కరుదైన తలలు మూఁ డనువొందఁ దగిలియుండు
సారిది సురాపాన సోమపానంబులు నన్నాద మనఁగను నమరవరుల
తోఁగూడి భుజియించి తూకొని వారితో యజ్ఞభాగంబు ప్రత్యక్ష మొంది
కై కొనుచుండి దుష్కర్ముఁడై యా యజ్ఞ భాగంబు రాక్షస ప్రవరులకును

ఆ. దల్లి మీఁదఁ గలుగు తాత్పర్యవశమున, దివిజవరుల మొఱఁగి తెచ్చి యిచ్చె
నది యెఱింగి యింద్రుఁ డతిభీతచిత్తుఁడై, తనకుఁగాని యతని తలలు ద్రుంచె. 314

* మహారాజా! సురపురోహితుడైన విశ్వరూపునకు మూడు శిరస్సులు. వానిలో మొదటి తల సురాపానం చేస్తుంది. రెండోతల సోమపానం చేస్తుంది. మూడో తల అన్నం భుజిస్తుంది. విశ్వరూపుడు దేవతలకు ఆచార్యుడై యజ్ఞాలు చేయిస్తూ వారితో కలసి మెలసి ఉంటూ వారితోపాటు హవిర్భాగాలు అందుకుంటూ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఉండేవాడు. ఇలా ఉండగా అతని బుద్ధిలో మార్పు వచ్చింది. అతడు ఒక చెడ్డపని చేశాడు. విశ్వరూపుని తల్లి రచన. ఆమె రాక్షసుల ఆడపడుచు. విశ్వరూపుడు యజ్ఞాలలోని హవిర్భాగాలను తన తల్లివైపు వారైన రాక్షస ప్రముఖులకు పరోక్షంగా పంచిపెట్టటం మొదలు పెట్టాడు. దేవతల కనులు గప్పి రహస్యంగా రాక్షసులకు హవిస్సులు అందిస్తున్న సంగతి దేవేంద్రుడు తెలుసుకున్నాడు. భయభ్రాంతుడైన ఇంద్రుడు, తన శ్రేయోభిలాషి కాని విశ్వరూపుని మూడు శిరస్సులను ఖండించాడు.

క. భూసురుఁ డనక మహాత్మా, గ్రేసరుఁడన కతఁడు పూర్వకృత కర్మగతిన్
వేసరఁ డనక మహేంద్రుఁడు, భూసురు తల లపుడు రోషమునఁ దెగ నడిచెన్. 315

* బ్రాహ్మణుడని భావించకుండా, మహానుభావులలో మహనీయుడని తలంచకుండా, విధివైపరీత్యంవల్ల ఇలా జరిగిందని అనుకోకుండా మహేంద్రుడు రోషావేశంతో విశ్వరూపుని తలలు తెగగొట్టాడు.

వ. ఇట్లయ్యింద్రుండు క్రోధంబు సహింపంజాలక విశ్వరూపుతలలు ఖడ్గంబునం దెగనడిచిన సోమ పానంబు చేయు శిరంబు కపింజలం బయ్యె. సురాపానంబు చేయు శిరంబు గలవింకంబయ్యె. అన్నంబు భక్షించు శిరంబు తిత్తిరి యయ్యె. ఇట్లు త్రివిధ పక్షి స్వరూపంబు దాల్చి, బ్రహ్మహత్య యేతెంచి, యింద్రునిఁ జుట్టుకొని తమ్ముఁ బరిగ్రహింపు మని నిర్బంధింప నపుడింద్రుం డతి భీతచిత్తుండై త్రిలోకనాయకుండైనం దానిం దప్పించుకొనఁజాలక యంజలి యొగ్గి, య మ్మహా దోషంబుగైకొని, తద్దోషం బొక్క సంవత్సరం బనుభవించి, యంతం బాపుకొనువాఁడై భూ జల వృక్ష స్త్రీలం బ్రార్థించి, మద్దురితంబు చతుర్విధంబులం బుచ్చుకొనుం డనిన, భూమి తనయందుఁ జేయంబడిన ఖాతంబు తనంతన పూడునట్టి వరంబును, జలంబు సర్వంబు దనయందుఁ బ్రక్షాళితం బైనం బావనం బగు నట్టి వరంబును, వృక్షంబులు ఛేదింపంబడి పునఃప్రరోహంబు గలుగునను వరంబును, స్త్రీ లెల్లప్పుడుం దమకుఁ గామసుఖంబు గలుగు నను వరంబును గోరిన, నతండట్లుగాక యని యొసంగిన, నతని దుష్కృతంబు ధరణి యిరిణ విధంబునను, నుదకంబు బుద్బు దఫేన రూపంబునను, మహీరు హంబులు నిర్యాసభావంబునను, నింతులు రజోవికారంబు నను నిట్లు చతుర్భాగంబులం బంచికొనిరి. అంత. 316

* దేవేంద్రుడు కోపాన్ని అపుకోలేక విశ్వరూపుని తలలు ఖండించగా సోమపానంచేసే శిరస్సు కౌజు పిట్టగా మారిపోయింది. సురాపానం చేసే శిరసు కలవింకమయింది. అన్నం భక్షించే శిరస్సు తీతువుపిట్ట అయింది. ఈ విధంగా బ్రహ్మహత్యా మహాపాతకం మూడు విధాలైన పక్షి రూపాలు ధరించి ఇంద్రుణ్ణి చుట్టుముట్టి మమ్మల్ని పరిగ్రహించమని నిర్బంధింప సాగింది. అది చూచి ఇంద్రుడు చాల భయపడ్డాడు. త్రిలోకాలకు అధీశ్వరుడైనప్పటికీ ఆ బ్రహ్మహత్యను తప్పించుకొనలేక పోయినాడు. చేతులొగ్గి ఆ మహాపాపాన్ని స్వీకరించాడు. ఒక సంవత్సర పర్యంతం దాన్ని అనుభవించాడు. అనంతరం ఆ పాపాన్ని భరించలేక ఎలాగైన

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వదలించుకోవాలని నిశ్చయించి భూదేవినీ, జలాలనూ, వృక్షాలనూ, స్త్రీలనూ పిలిచి ఆ మహాపాపాన్ని నాలుగు విధాలుగా చేసి మీరు పుచ్చుకోండి అని ప్రార్థించాడు. అందుకు బదులుగా భూమి తనయందు చేయబడిన గోయి దానంతట అదే పూడి పోయేటట్లుగా ఇంద్రుని వల్ల వరం పొందింది. జలాలు సమస్తమూ తమయందు ప్రక్షాళనం కాగానే పవిత్రం అయేటట్లుగా వరం పొందాయి. వృక్షాలు ఎన్నిసార్లు ఛేదించినా తిరిగి చిగురించేటట్లు వరం అందుకున్నాయి. స్త్రీలు ఎల్లప్పుడూ తమకు పురుషులకంటే అధికంగా కామసుఖం ప్రాప్తించేటట్లు వరం కోరారు. దేవేంద్రుడు ఆ యా వరాలు ప్రసాదించి తన దుష్కృతాన్ని నాలుగు భాగాలు చేసి వారికి పంచిపెట్టాడు. భూమి ఆ పాపప్రభావం వల్ల ఉప్పురియటం, చౌడు కురియటం రూపంలో ఆ దోషాన్ని ప్రకటించింది. జలాలు బుడగల రూపంలోనూ నురుగు రూపంలోనూ ఆ పాపాన్ని స్వీకరించాయి. చెట్లు జిగురురూపంలో ఆ పాపాన్ని అందుకొన్నాయి. స్త్రీలు రజోవికారం రూపంలో ఆ పాపాన్ని పంచుకొన్నారు.

-: వృత్రాసుర వృత్తాంతము. :-

మ. హతపుత్రుం డగు విశ్వరూపజనకుం డా త్వష్ట దుఃఖాయతో
ద్ధత రోషానల దహ్యమానుఁ డగుచుం దా నింద్రుపై మారణ
క్రతు హోమంబు నొనర్ప నందుఁ బొడమెం గల్పాంతకాకార వి
శ్రుత కీలానల నిష్ఠు రేక్షణ గుణ క్షుభ్య త్త్రిలోకోగ్రుఁడై. 317

* విశ్వరూపుని తండ్రి అయిన త్వష్ట అనే ప్రజాపతి తన కుమారుణ్ణి ఇంద్రుడు సంహరించినందుకు దుఃఖంతోనూ, రోషంతోనూ దహ్యమానుడైనాడు. ఇంద్రుణ్ణి సంహరించటం కోసం మారణహోమం ప్రారంభించాడు. ఆయజ్ఞకుండంలో నుంచి ప్రళయకాలంలోని అగ్ని జ్వాలల వంటి భయంకరమైన చూపులతో ముల్లోకాలనూ వెలిగింపచేస్తూ ఒక మహాభూతం ఉదయించింది.

సీ. యుగము గ్రుంగెడునాఁడు జగములు వొలియించు నంతకు మూర్తిపై నింత యగుచుఁ
బఱపును నిడుపును బ్రతిదినంబును నొక్క శరపాత మంగంబు విరివిఁగొనుచుఁ
గడుదగ్ధశైలసంకాశ దేహమునందుఁ గరము సంధ్యారాగకాంతిఁ బెరయ
మును గాఁక రాగిచేఁ గను మించు మించులఁ గఱకు మీసలు కచాగ్రములు మెఱయఁ

తే. జండ మధ్యాహ్న మార్తాండ మండలోగ్ర, చటుల నిష్ఠుర లోచనాంచల విధూత
దశ దిశాభాగుఁ డుజ్జ్వలతర కరాళ, భిదుర సునిశిత దంష్ట్రోరు వదనగుహుఁడు. 318

* కల్పాంతకాలంలో లోకాలన్నింటినీ అంతంచేసే యమధర్మరాజుకంటే భయంకరంగా ఉంది ఆ స్వరూపం. ప్రతిదినమూ ఒక్కొక్క కోలవేటు ప్రమాణంలో పొడుగూ, వెడల్పూ పెరుగుతున్న అవయవాలతో కూడి ఉంది. చెట్లూ, గుట్టలూ కాలిపోయిన కొండవంటి ఆ దేహంలో నుంచి ఎర్రని సంధ్యాకాంతులు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వెలువడుతున్నాయి. ఎర్రగా కాల్చిన రాగిరేకులవంటి కరుకైన మీసాలూ, శిరోజాలూ మెరుస్తున్నాయి. మధ్యాహ్న కాలంలో భగభగమండే మార్తాండ మండలంలాగా భయంకరాలూ, మిక్కిలి కఠోరాలూ అయిన చూపులతో పదిదిక్కులనూ బద్దలుచేస్తూ ధగధగ మెరిసే వజ్రాయుధంవంటి పదునైన కోరలతో కూడిన నోరు తెరుచుకొని వృత్రాసురుడు జన్మించాడు.

ఉ. నింగికి నేలకుం బొడవు నిట్టలమై శిఖలందుఁ బర్వు ను
త్తుంగ త రాగ్నిజాలములఁ దొట్రిలుచుం గ్రహపంక్తి జాఱ ని
స్సంగ కరాళశాత ఘన సద్ఫణి మండల చండ శూల ము
ప్పొంగుచుఁ గేల లీలఁగొని భూమిచలింపఁగ సోలియాడుచున్. 319

* వాని విగ్రహం నేలనుండి ఆకాశానికి అంటుతూ ఉన్నది. వాని శిఖలమీది భయంకరమైన అగ్నిజ్వాలలకు గ్రహాలు పెటిల్లుమని రాలిపడుతున్నాయి. చిందరవందరై మిక్కిలి కఠోరమైన పదనైన కాంతులతో మిలమిల మెరిసే శూలాన్ని అవలీలగా కేల ధరించి భూమి చలింపగా తూలి సోలి ఆడుతున్నాడు వృత్రాసురుడు.

సీ. వదలక విరివిగా వదనంబు దెఱచుచు నాకాశమంతయు నప్పళించుఁ,
గడునాల్క నిగుడించి గ్రహతారకంబుల నయమెల్ల దిగజాఱ నాకి విడుచు,
నలవోకయును బోలె నట్టహాసము చేసి మెఱసి లోకములెల్ల మ్రింగఁ జూచుఁ,
దనదు దిగ్దంతి దంతములు చెక్కలువాఱ నుగ్రదంష్ట్రలు ద్రిప్పు నుక్కుమిగిలి,

తే. త్వష్ట బలితంపుఁ దపమునఁ బుష్టినొంది, యఖిల లోకంబు లెల్లఁ దా నాక్రమించి
వృత్రనామాఖ్య దేవతాశత్రుఁ డగుచు, దారుణాకారుఁ డఖిల దుర్దముఁడు మెఱసె. 320

* ఆ వృత్రాసురుడు త్వష్టప్రజాపతియొక్క తపశ్శక్తివల్ల పుష్టినొందినవాడై లోకాలన్నింటినీ ఆక్రమించుతున్నాడు. భయంకరమైన ఆకారంతో ఎవరినీ లెక్కచేయకుండా ఉన్నాడు. ఒక్కొక్కమాటు పెద్దగా నోరు తెరచి ఆవులించి ఆకాశమంతా చప్పరిస్తాడు. ఒకమాటు పొడుగైన నాలుగ చాచి గ్రహాలనూ, నక్షత్రాలనూ క్రిందికిలాగి నాకి విడుస్తాడు. ఒకమాటు అలవోకగా అట్టహాసం చేసి లోకాలన్నింటినీ మింగబోతాడు. ఒకమాటు దిగ్గజాల దంతాలు పగిలి బీటలు వారేటట్లుగా అహంకారంతో భీకరమైన కోరలు త్రిప్పుతాడు. ఈ విధంగా వృత్రాసురుడు సమస్త దేవతలకూ శత్రువై అవక్రవిక్రమంతో పరాక్రమించాడు.

మత్తకోకిల.

అట్టి వృత్రునిమీఁద దేవత లల్కతోఁ బెనుమూఁక లై
చుట్టుముట్టి మహాస్త్రవిద్యలు సూపి యేపున నేయ నా
గొట్టువీరుఁడు వార లేసిన క్రూరశస్త్రము లన్నియుం
జుట్టి పట్టుక మ్రింగి శూరతఁ జోక నార్చె మహోగ్రుఁడై. 321

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* అటువంటి భయంకరాకారం గల వృత్రాసురుని మీదికి దేవతలంతా గుంపులు గుంపులై దూకారు. ఆగ్రహావేశంతో అతన్ని చుట్టుముట్టి అస్త్రశస్త్రాలు ప్రయోగించారు. వీరాధివీరుడైన ఆ వృత్రాసురుడు ఆయా శస్త్రాలను అన్నింటినీ చుట్టచుట్టి పట్టుకొని నోటిలో పెట్టుకొని గుటుక్కున మ్రింగివేసి మహాభయంకరంగా గర్జించాడు.

క. భక్షిత దివ్యాస్త్రుం డగు, రక్షోనాయకుని నమరరాజ ప్రముఖుల్
వీక్షింప వెఱచి పఱచిరి, రక్షకుఁ జింతించి కొనుచు రయ మొప్పారన్. 322

* ఈ విధంగా తమ అస్త్రాలను భక్షించిన రాక్షసరాజును వీక్షించి దేవేంద్రాది దిక్పాలకులు భయపడినారు. పారిపోయినారు. తమకు దిక్కు ఎవరా అని చింతస్తూ దిక్కులవెంట పరుగులెత్తారు.

వ. ఇట్లు సర్వసాధనంబులతోడ సాధుజనంబుల వృత్రాసురుండు మ్రింగిన, నచ్చెరువడి చేయునది నేరక త త్తేజోవిశేష విభవంబునకు భయంబు నొంది. కందిన డెందంబునం గుందుచుఁ, బురందర ప్రముఖు లార్తరక్షకుండగు పుండరీకాక్షునకుం గుయ్యిడు వారలై. 323

* ఈ విధంగా తాము ప్రయోగించిన సర్వ శస్త్రాస్త్రములనూ వృత్రాసురుడు మ్రింగివేయగా ఆశ్చర్యచకితులై ఇంద్రాది దేవతలు ఏమీచేయలేక పోయినారు. అతని తేజోవిశేషాన్ని చూచి బెదరి చెదరిన హృదయాలతో ఆత్మరక్షకుడైన పండరీకాక్షుణ్ణి శరణు పొందుదా మనుకొన్నారు.

లయగ్రాహి.

వీఁడు కడు దుర్దముఁడు వాఁడి మన కైదువులు, పోఁడి సెడఁగా మెసఁవి యీడు గనకున్నాఁ
డేడ బ్రతుకింకఁ? బెనుకీడు వొడమెన్ మనకుఁ, దోడుపడ నొక్కరుఁడు లేఁడు హరి దక్కన్.
వేఁడుదము శ్రీధరునిఁ, గూడుదము సద్భటులఁ, బాడుదము గీతములఁ జాడఁబడు నంతన్
వీఁడు చెడుత్రోవ దయతోడ నెఱిఁగించు ఘనుఁ డోడక సురాలయము పాడువడ దింకన్. 324

* ఈ వృత్రాసురుడు మనకు అజేయుడు. మన పదునైన ఆయుధాలన్నీ మ్రింగివేశాడు. వీనికి సాటి అయిన మేటి ఎక్కడా లేడు. ఇక మన బ్రతుకులు పాడై పోయినాయి. మనకు కీడు మూడింది. ఇప్పుడు శ్రీహరి తప్ప మనకు తోడుపడేవాడు ఎవ్వడూ లేడు. అందువల్ల ఆ శ్రీమన్నారాయణుణ్ణే రక్షింపుమని వేడుకొందాము. ఆయన భక్తులతో చెలిమి చేద్దాము. ఆయనకు జాలి కలిగేటట్లు సంకీర్తనలు చేద్దాము. మనం అలా చేస్తే ఆ స్వామి కరుణించి వీడు నాశనమయ్యే విధానము మనకు దయతో వెల్లడిస్తాడు. అప్పుడు మన స్వర్గం పాడుపడకుండా ఉంటుంది.

క. అని తలపోయుచుఁ దమలో, మునుకుచుఁ దికమకలు గొనుచు మురరిపు కడకున్
గునుకుచుఁ గునుకుచు నేగిరి, ఘనరాక్షసుఁ గన్న కన్నుఁగవ బెగ్గిలఁగన్. 325

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఈ విధంగా దేవతలు ఆలోచిస్తూ తమలో తాము తికమకలు పడుతూ సందేహిస్తూ ఎలాగో పోలేక పోలేక విష్ణువు సన్నిధికి వెళ్ళారు. దారి పొడుగునా ఎక్కడ చూచినా వారి కన్నులకు వృత్రాసురుని భయంకర రూపమే కనిపించింది.

వ. ఇట్లు భయార్తులైన యమర్త్యవ్రాతంబు సనిచని, ముందట నభంగ భంగ రంగ దుత్తుంగ డిండీర మండల సముద్దం డాడంబర విడంబిత నారాయణ నిరంతర కీర్తి లతా కుసుమగుచ్ఛ స్వచ్ఛంబును, అనవరత గోవింద చరణారవింద సేవా సమాకుల కలితఫలిత మహాపుణ్య ఫలాయమాన సముద్దీపి తావర్తవర్తిత దక్షిణావర్త రుచిర శంఖమండల మండితంబును, నతి నిష్ఠుర కఠిన పాఠీన పృథురోమ రాజీవ శకుల తిమి తిమింగిల కర్కట కమఠ కచ్ఛప మకర నక్ర వక్రగ్రహ గ్రహణ ఘుమ ఘుమారావ దారుణగమన విషమిత విషమ తరంగఘట్టన ఘట్టిత సముద్ధూత శీకర నికర నీరంధ్ర తారకిత తారాపథంబును,మహోచ్ఛ్రయ శిలోచ్చయ శిఖరాగ్ర ప్రవహిత దుగ్ధనిర్ఝర సమ్మార్జిత పురాణపురుష విశుద్ధ శుద్ధాంత విహరణధురీణ నవసుధాధౌత ధావళ్య ధగద్ధగాయమాన రమ్య హర్మ్య నిర్మాణ కర్మంబును, అతిపవిత్రగుణ విచిత్ర నిజకళత్ర ప్రేమానంద సందర్శిత ముకుంద పరిస్రవ దంతరంగ కరుణారస పరిమిళిత భావబంధుర విద్రుమ వల్లీమతల్లి కాంకుర శోభితంబును, ప్రసిద్ధ సిద్ధరసాంబువాహ సంగమ సముత్థిత గంభీర ఘోష పరిపూరిత సకల రోదోఽంతరాళంబును, సముద్రమేఖ లాఖిలప్రదేశ విలసిత నవీన దుకూలాయమానంబును, హరిహర ప్రముఖ దేవతానిచయ పరిలబ్ధామృత మహైశ్వర్య దానధౌరేయ మహానిధానంబును, వైకుంఠపుర పౌరవార మనోహర కామ్యఫలఫలిత మందార పారిజాత సంతాన కల్పవృక్ష హరిచందన ఘన వనానుకూల కూలంబునునై యొప్పుచుఁ గుబేరు భాండాగారంబునుం బోలె బద్మ, మహాపద్మ, శంఖ, మకర, కచ్ఛప, ముకుంద, కుంద, నీల, వర సమగ్రంబై, విష్ణు కరకమలంబునుం బోలె సుదర్శనావర్త ప్రగల్భంబై, కైలాస మహీధరంబునుం బోలె నమృతకళాస్థాన శేఖరపదార్పణంబై, యింద్రవైభవంబునుం బోలె కల్పవృక్ష కామధేను చింతామణి జనిత విశేషంబై, సుగ్రీవసైన్యంబునుంబోలె నపరిమితనిబిడ హరిసంచారంబై, నారాయణోదరంబునుంబోలె నిఖిల భువన భారభరణ సమర్థంబై, శంకరు జటాజూటంబునుం బోలె గంగాతరంగిణీ సమాశ్రయం బై, బ్రహ్మలోకంబునుం బోలెఁ బరమహంసకుల సేవ్యంబై, పాతాళ లోకంబునుంబోలె ననంత భోగి భోగ్యయోగ్యంబై, నందనవనంబునుం బోలె నైరావత మాధవీరంభాది సంజననకారణంబై, సౌదామినీ నికరంబునుం బోలె నభ్రంకషంబై, విష్ణునామకీర్తనంబునుం బోలె నిర్మల స్వభావం బై, క్రతుశత గతుండునుంబోలె హరిపదభాజనంబై, యొప్పుచున్న దుగ్ధవారాశి డాసి, శ్వేతద్వీపంబున వసియించి, యందు సకల దిక్పాలకాది దేవతలు దేవదేవు నాశ్రయించి యిట్లని స్తుతియించిరంత. 326

* భయార్తులైన దేవతలు పాలసముద్రం దగ్గరకు వెళ్ళారు. ఆ క్షీరసాగరం నిండా ఎత్తుగా ఎగిరి పడుతున్న తరంగాల మీద నురుగు ముద్దలు కనిపిస్తున్నాయి. అవి శ్రీమన్నారాయణుని కీర్తిలతలు పూచిన

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తెల్లని పూలగుత్తులవలె ప్రకాశిస్తున్నాయి. ఆ పాలకడలిలో నిరంతరమూ గోవింద చరణారవిందాల సేవలో ఆసక్తులైన భక్తుల పుణ్యఫలాలవలె సుడులలో తిరుగుతున్న దక్షిణావర్తశంఖాలు విరాజిల్లుతున్నాయి. ఆ పాలసముద్రంలో మిక్కిలి కఠినములైన పాఠీనములూ, పృథురోమములూ, రాజీవాలూ, శకులాలూ, తిమి తిమింగిలాలూ మొదలైన మహా మత్స్యాలూ, ఎండ్రకాయలూ, తాబేళ్లూ, మొసళ్లూ ఇత్యాది జలచరాలూ గిరగిర గుండ్రంగా తిరుగుతున్నాయి. వాటి వక్రగమనం వల్ల సముద్ర తరంగాలు పైకి లేస్తున్నాయి. ఆ తరంగాలనుంచి మీదికి ఎగిరిన పాలతుంపురులు ఆకాశంనిండా నక్షత్రాలలాగ మెరుస్తున్నాయి. ఆ దుగ్ధ మహోదధిలో పెద్ద పెద్ద పర్వతాలున్నాయి. ఆ పర్వతశిఖరాలపై సముద్రతరంగాలు ఎగిరిపడి క్రిందికి ప్రవహిస్తున్నాయి. అవి మిక్కిలి పరిశుద్ధమైన అంతఃపురాలలో విహారాలలో క్రొత్తగా సున్నం కొట్టబడిన తెల్లని కాంతులతో ధగధగలాడే అందమైన మేడలలాగా, మందిరాల లాగా ప్రకాశిస్తున్నాయి. ఆ పయోనిధిలో పగడాలతీగలు తన రమణీమణులతో క్రీడించే గోవిందుని ఆనందాన్ని ప్రదర్శిస్తూ కరిగిపోయిన ఆయన అంతరంగం నుండి కరుణారసంతో కూడిన అనురాగ తరంగాలవలె అలరారుతున్నాయి. సిద్ధరసాలైన మేఘాలు ఆ సముద్రంలో నుంచి నీరు నింపుకొంటున్నాయి. ఆ మేఘాలు పరస్పరం ఒరుసుకోవటం వల్ల సంభవించిన గంభీరమైన ఉరుములతో భూమ్యాకాశాలు దద్దరిల్లు తున్నాయి. సముద్రమేఖల అయిన భూమికి ఈ సముద్ర జలాలు క్రొంగ్రొత్త పట్టుచీరలాగా ఒప్పుతున్నాయి. విష్ణువు, శివుడు మొదలైన దేవతలకు అమృతాన్ని అందించే మహైశ్వర్యంలో కూడిన ఔదార్యసంపదకు ఆ పాలసముద్రం నిధానంగా ఉన్నది.

వైకుంఠనగరంలోని పౌరులకు కోరిన కోర్కులన్నీ పండించే మందారం, పారిజాతం, సంతానం, కల్పవృక్షం, హరిచందనం వంటి దేవతావృక్షాలు ఆ సముద్రం ఒడ్డులమీద కనువిందు చేస్తున్నాయి. ఆ పాలసముద్రం పద్మం, మహాపద్మం, శంఖం, మకరం, కచ్ఛపం మొదలైన వాటితో కూడి నవనిధులతో కూడిన కుబేరుని ధనాగారంలాగా ఉన్నది. సుదర్శన పరిశోభితమైన ఆ సముద్రం సుదర్శనంతో కూడిన విష్ణుదేవుని కరకమలం లాగా ఉన్నది. అమృతకిరణుడైన చంద్రుని కళలకు ఆస్థానమైన ఆ సముద్రం చంద్రకళాశేఖరుని కైలాసపర్వతం లాగా ఉన్నది. కల్పవృక్షమూ, కామధేనువూ, చింతామణీ మొదలైన వానికి జన్మస్థానమైన ఆ సముద్రం దేవేంద్రవైభవాన్ని పుణికిపుచ్చుకున్నట్లు ఉన్నది. అపరిమితమైన హరి సంచారంతోకూడిన ఆ పారావారం అపరిమిత హరి (కోతుల) సంచారం గల సుగ్రీవుని సైన్యంలాగా ఉన్నది. సమస్త లోకాలభారాన్నీ భరించటానికి సమర్థమైన ఆ సముద్రం విష్ణుదేవుని ఉదరంలాగా ఉన్నది. పరమహంస సమూహాలకు సేవింపదగిన ఆ సముద్రం బ్రహ్మలోకంలాగా ఉన్నది. అనంత భోగ భాగ్యాలకు యోగ్యమైన ఆ సముద్రం పాతాళలోకంలాగా ఉన్నది. ఐరావతం, లక్ష్మీదేవి, రంభ మొదలైనవారి పుట్టుకకు కారణమైన ఆ సముద్రం ఐరావతంతో మాధవీలతలతో రంభాతరువులతో కూడిన నందన వనంలాగా ఉన్నది. ఆ సముద్రం మెరపుతీగల సమూహంలాగా మేఘాలను అంటుతున్నది. హరినామకీర్తనంలాగా నిర్మలస్వభావం కలిగి ఉన్నది. నూరు యజ్ఞాలు చేసినవానిలాగా దేవేంద్రపదవికి తగిఉన్నది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

అటువంటి పాలసముద్రాన్ని దేవతలు సమీపించారు. ఆ పాలసముద్రంలో ఉన్న శ్వేతద్వీపాన్ని చేరారు. ఆ ద్వీపంలో నివసించే దేవదేవుడైన వాసుదేవుణ్ణి ఇంద్రాదిదేవతలు ఈ విధంగా స్తోత్రం చేశారు.

సీ. పంచమహాభూత పరినిర్మితంబైన ముజ్జగంబుల కెల్ల నొజ్జ యైన
బ్రహ్మయు నేమును బరఁగ నందఱుఁ గూడి యెవ్వనికై పూజలిత్తు మెపుడు
నట్టి సర్వేశ్వరుం డాగమ వినుతుండు సర్వాత్మకుఁడు మాకు శరణ మగును
అతిపూర్ణకాము నహంకారదూరుని సముని శాంతునిఁ గృపాస్పదుని గురుని

తే. మాని యన్యుని సేవింపఁ బూనునట్టి, కపట శీలుని నతి పాపకర్మబుద్ధి
శునక వాలంబు వట్టుక ఘనతరాబ్ధిఁ, దరియఁ జూచుట గాదె! తాఁ దామసమున. 327

* పంచమహాభూతాలతో ఈ ముల్లోకాలనూ నిర్మించిన బ్రహ్మ దేవుడు మాకందరికీ గురుదేవుడు. ఆయనా మేమూ కలిసి ఏ మహానుభావుణ్ణి సేవిస్తామో ఆ సర్వేశ్వరుడు ఆ సర్వాంతర్యామి ఆ వేదవేద్యుడు మాకు రక్షకుడు కావాలి. పరిపూర్ణుడూ నిరహంకారుడూ సర్వసముడూ శాంతస్వరూపుడూ కరుణామయుడూ అయిన ఆ జగద్గురువును కాదని అన్యులను సేవించేవాడు కపటశీలుడు, దొంగ. అటువంటి ధూర్తుడు కుక్కతోక పట్టుకొని మహాసముద్రాన్ని దాటడానికి ప్రయత్నించే బుద్ధిహీనుని వంటివాడు.

చ. ఉదకమయంబునన్ వసుధ నోడఁగఁ జేసి తనర్చు కొమ్మునన్
వదలక యంటఁగట్టి మనువల్లభుఁ గాచిన మత్స్యమూర్తి స
మ్మదమున మమ్ముఁబ్రోచు ననుమానము మానఁగ వృత్రుచేతి యా
పదఁ దొలఁగించి నేఁడు సురపాలుర పాలిటి భాగ్యదైవమై. 328

* పూర్వం ప్రళయకాలంలో సమస్తసృష్టి జలమయ మైనప్పుడు భగవంతుడు మత్స్యావతారం ధరించి ఈ భూమిని ఓడగా చేసి తన ముట్టెపై నున్న కొమ్ముకు కట్టుకొని సత్యవ్రతుడనే మనువునూ, మమ్ముల నందరినీ కాపాడాడు. ఆ కరుణాసముద్రుడు మా పాలిటి భాగ్యదేవతయై ఈనాడు ఈ వృత్రాసురుని బారి నుండి సమ్మోదంతో మమ్ములను రక్షించునుగాక!

మత్తకోకిల

రంతు సేయుచు వాతధూత కరాళ భంగుర భంగ దు
ర్దాంత సంతత సాగరోదక తల్ప మొంది వసించు బ్ర
హ్మాంతవానిని బొడ్డుఁదమ్మిని నాఁచి కాచిన నేర్ప రిం
తంతవాఁ డనరాని యొంటరి యాదరించు మముం గృపన్. 329

* ప్రళయకాల ప్రభంజనాలతో అల్లకల్లోలమైన ఉత్తుంగ సముద్ర తరంగాలనే శయ్యగా చేసుకొని పవళించిన వాడూ, ఆ మహాసాగరంలో పడిపోకుండా బ్రహ్మాంతవాడిని తన నాభికమలంలో దాచి కాచిన సమర్థుడూ, ఇంతవాడు అంతవాడు అనే నిర్ణయాలకు అందని వాడూ, అయిన ఆ అద్వితీయుడు మమ్ములను అనురాగంతో ఆదరించుగాక!

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తే. దేవతల మైన మే మిట్టి దేవదేవు, సర్వలోక శరణ్యుని శరణు చొచ్చి
బలిత మైనట్టి వీని యాపదలఁబాసి, మీఱి శుభములఁ జే కొనువార మిపుడు. 330

* దేవతలమైన మేము ఆ దేవదేవుని ఆశ్రయించ వచ్చినాము. శరణాగతులమైన మేము సర్వలోక శరణ్యుడైన ఆ భగవంతుని శరణుజొచ్చినాము. ఇక ఆ వృత్రాసురుని విపత్తు నుండి విముక్తి పొంది సమస్త శుభాలూ అందుకోగలము.

వ. ఇట్లు స్తుతియించుచున్న దేవతలకు భక్తవత్సలుండైన వైకుంఠుండు ప్రసన్నుండయ్యె. అప్పుడు.331

* ఈ విధంగా ప్రార్థిస్తున్న దేవతలకు భక్తవత్సలుడైన భగవంతుడు ప్రసన్నుడై దర్శన మిచ్చాడు.

సీ. తగు శంఖ చక్ర గదా ధరుం డగు వాని శ్రీవత్స కౌస్తుభ శ్రీల వాని
గమనీయ మాణిక్య ఘన కిరీటమువాని దివ్యవిభూషణ దీప్తివాని
మండిత కోటీర కుండలంబులవాని, సిరి యురస్థలమునఁ జెలఁగు వానిఁ
దనుఁబోలు సేవకతండంబు గలవాని, జిలుఁగైన పచ్చని వలువవానిఁ

ఆ. దెల్లఁ దమ్మివిరులఁ దెగడు కన్నులవాని, నవసుధా ద్రవంపు నవ్వువానిఁ
గనియె వేల్పుపిండు కప్పురపాటుతోఁ, గన్నులందు నున్న కఱవు దీఱ. 332

* బృందారక బృందాలు ఇందిరా వల్లభుని దివ్యసుందర స్వరూపాన్ని కన్నుల విందుగా కరవుదీరా సందర్శించారు. స్వామి శంఖమూ చక్రమూ గదా ధరించి ఉన్నాడు. ఉరోభాగాన శ్రీవత్సమూ కౌస్తుభమూ శోభిస్తున్నాయి. శిరస్సున రమణీయమైన రత్నకిరీటం విరాజిల్లుతున్నది. చేతులందు భుజకీర్తులూ, చెవులందు మకరకుండలాలూ ప్రకాశిస్తున్నాయి. లక్ష్మీదేవి వక్షఃస్థలాన విలసిల్లు తున్నది. దేహమంతా దివ్యాభరణాలతో తేజరిల్లు తున్నది. బంగారు పట్టు పీతాంబరం వెలుగులు వెదజల్లు తున్నది. కన్నులలో తెల్లదామరరేకుల సోయగాలు వెల్లివిరుస్తున్నవి. మందహాసంలో మధుర సుధారసాలు పొంగిపొరలు తున్నవి. ఆయన ఆకారాన్ని పుణికి పుచ్చుకొన్న పార్షదులు ఆయనను సేవిస్తున్నారు.

సీ. తన సేవకులలోనఁ దడబడు రూపంబు శ్రీవత్స కౌస్తుభశ్రీలు దెలుప
వికచాబ్జములతోడ వీడ్వడు కన్నుల కడల దై వాఱెడు కరుణ దెలుప
నెల్ల లోకములకు నిల్లైన భాగ్యంబుఁ గాఁపురం బుండెడు కమల దెలుప
మూఁడు మూర్తులకును మొదలైన తేజంబు ధాతఁ బుట్టించిన తమ్మి దెలుప

ఆ. బుద్ధిఁ బోల్పరాని పుణ్యంబుఁ దత్పాద, కమల జనిత యైన గంగ దెలుప
నప్రమేయుఁ డభవుఁ డవ్యక్తుఁ డవ్యయుఁ, డాదిపురుషుఁ డఖిలమోది యొప్పె. 333

* తక్కిన రూపురేఖలన్నీ ఒక్కటిగా ఉన్న స్వామి వక్షఃస్థలాన విలసిల్లే శ్రీదేవి, శ్రీవత్సం, కౌస్తుభం, సేవకుల కంటే ఆయన ప్రత్యేకతను వెల్లడిస్తున్నాయి. ఆయన పేరురమున కాపురమున్న లక్ష్మీదేవి

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

అఖిలలోకాలకూ ఆలవాలమైన ఐశ్వర్యాన్ని వెల్లడిస్తున్నది. నలువకు నెలవైన ఆయన నాభికమలం ముమ్మూర్తులకు మూలభూతమైన తేజస్సును వెల్లడిస్తున్నది. ఆయన పాదపద్మాల నుండి ప్రభవించిన గంగా తరంగిణి బుద్ధికి అగణ్యమైన పుణ్యాన్ని వెల్లడిస్తున్నది. ఆ విధంగా అభవుడూ, అవ్యయుడూ అప్రమేయుడూ, అవ్యక్తుడూ, ఆదిపురుషుడూ అయిన శ్రీమన్నారాయణుడు అందరికీ ఆనందం కలిగించుతూ అలరారు తున్నాడు.

వ. ఇట్లు జగన్మోహనాకారుండైన నారాయణుని కృపావలోకనాహ్లాద చకిత స్వభావ చరితులై సాష్టాంగదండ ప్రణామంబు లాచరించి, ఫాలభాగాన పరికీలిత కరకమలులై యిట్లనిరి. 334

* ఈ విధంగా భువన మోహనాకారుడైన పురుషోత్తముడు దేవతలముందు సాక్షాత్కరించాడు. ఆయన కరుణాకటాక్ష వీక్షణాలతో సంతుష్టచిత్తులైన వేల్పులు స్వామికి సాష్టాంగ దండ ప్రణామాలు ఆచరించి ఫాలభాగాన కేలుదోయి గీలించి ఇలా స్తుతించారు.

ఆ. దుర్గమంబు లైన స్వర్గాది ఫలములఁ, బుట్టఁ జేయఁ జాలునట్టి గుణము
గలిగి మెలఁగుచున్న ఘనుఁడ వైనట్టి నీ, కరయ మ్రొక్కువార మాదిపురుష! 335

* యజ్ఞాది సత్కర్మలు చేసేవారికి దుర్గమములైన స్వర్గాది పుణ్యఫలాలు ప్రాప్తింపచేసే మహానుభావుడవు నీవే. అది నీ సహజగుణం. అటువంటి పురాణపురుషుడవైన నీకు నమస్కారం.

సీ. దండంబు యోగీంద్రమండల నుతునకు దండంబు శార్ఙ్గకోదండునకును,
దండంబు మండిత కుండల ద్వయునకు దండంబు నిష్ఠుర భండనునకు,
దండంబు మత్తవేదండ రక్షకునకు దండంబు రాక్షసఖండనునకు,
దండంబు పూర్ణేందు మండల ముఖునకు, దండంబు తేజః ప్రచండునకును,

తే. దండ మద్భుత పుణ్యప్రధానునకును, దండ ముత్తమ వైకుంఠధామునకును
దండ మాశ్రిత రక్షణ తత్పరునకు, దండ మురు భోగినాయక తల్పునకును. 336

* యోగీంద్ర బృందవందితుడవూ, శార్ఙ్గమనే ధనుస్సు ధరించిన వాడవూ అయిన నీకు నమస్కారం, గజరాజును రక్షించినవాడవూ, రాక్షసులను శిక్షించినవాడవూ, చంద్రబింబంవంటి ముఖం గలవాడవూ, ప్రచండమైన తేజస్సు గలవాడవూ అయిన నీకు ప్రణామం. అగణ్యపుణ్య స్వరూపుడవూ వై కుంఠధాముడవూ ఆర్తజన రక్షణ తత్పరుడవూ అహిరాజతల్ప శయనుడవూ అయిన నీకు వందనం.

ఉ. చిక్కిరి దేవతావరులు చిందఱ వందఱలైరి ఖేచరుల్,
స్రుక్కిరి సాధ్యసంఘములు, సోలిరి పన్నగు లాజి భూమిలో,
మ్రక్కిరి దివ్యకోటి, కడు మ్రగ్గిరి యక్షులు వృత్రుచేత నీ
చిక్కినవారి నైన దయసేయుము నొవ్వకయుండ నో హరీ! 337

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* ఓ దేవాదిదేవా! వృత్రాసురుని ధాటికి తట్టుకోలేక దేవతలు చిక్కులలో చిక్కుకున్నారు. కిన్నరులు చిందరవందరైనారు. సాధ్యులు అలసిపోయారు. పన్నగులు సొమ్మసిల్లారు. సిద్ధులు వెలవెలపోయారు. యక్షులు మూర్ఛిల్లారు. ఎలాగో ప్రాణాలతో బయటపడిన మమ్ములనైనా నీవు కటాక్షించు, వారి బారిపడకుండా రక్షించు.

క. మొదలాఱిన రక్కసులకు, మొదలై మా కాపదలకు మూలం బగుచుం
దుద మొదలు లేని రక్కసు, తుదిఁ జూపఁగదయ్య! తుదకుఁ దుదియైన హరీ! 338

* మొదలంటా దానవులందరూ నశించా రనుకుంటే వీడు మళ్ళీ మొదలైనాడు. మాకు కష్టాలు తిరిగి మొదలైనాయి. తుదీ మొదలూ లేకుండా విజృంభిస్తున్న ఈ రాక్షసుణ్ణి తుదముట్టించు స్వామీ! నీవు అంతమునకు అంతమైన అనంతుడవు కదా!

తే. అకట! దిక్కుల కెల్ల దిక్కైన మాకు, నొక్క దిక్కును లేదు కా లూన నైన,
దిక్కుగావయ్య! నేఁడు మా దిక్కుఁ జూచి, దిక్కు లేకున్నవారల దిక్కు నీవ. 339

* దిక్కులకు అధినాథులమైన మాకు ఈనాడు దిక్కులేకుండా పోయింది. నిలబడటానికి దిక్కులేని మా దిక్కుచూడు. మాకు దిక్కుచూపించు దిక్కులేని దీనులకు నీవే దిక్కు.

క. నీ దిక్కు గానివారికి, నే దిక్కును వెదక నుండ దిహపరములకున్
మోదింపఁ దలఁచువారికి, నీ దిక్కే దిక్కుసుమ్ము! నీరజనాభా! 340

* నీ దిక్కుచూచి నీవే దిక్కని మ్రొక్కని వారికి ఈ ప్రపంచంలో ఏ దిక్కూ లేదు. ఇహపరాలలో కూడా వారు దిక్కుమాలినవారే. ఓ కమలనాభా! లోకంలో సురక్షితంగా ఉండి సుఖపడాలనుకొనే వారికి నీ దిక్కే సరైన దిక్కు.

తే. అరయ మా తేజములతోడ నాయుధములు, మ్రింగి భువన త్రయంబును మ్రింగుచున్న
భీకరాకారు వృత్రునిఁ బీఁచ మణఁచి, యెల్ల భంగుల మా భంగ మీఁగు మభవ! 341

* ఓ దేవదేవా! వీడు, ఈ వృత్రాసురుడు మా తేజస్సులనే కాదు మా ఆయుధాలను కూడా మ్రింగివేశాడు. ఈ భీకరాకారుడు ముందు ముందు ముల్లోకాలను సైతం దిగమ్రింగేటట్లున్నాడు. ఈ రాక్షసుని అహంకారం అణచివేయాలి! మా భంగపాటుకు ప్రతీకారం చేయాలి!

ఆ. పరమపురుష! దుఃఖభంజన! పరమేశ!, భక్తవరద! కృష్ణ! భవవిదూర!
జలరుహాక్ష! నిన్ను శరణంబు వేఁడెద, మభయ మిచ్చి కావు మయ్య! మమ్ము. 342

* ఓ పరమపురుషా! ఓ పరమేశ్వరా! నీవు దుఃఖభంజనుడవు! భక్తరంజనుడవు! సంసార బాధలను దూరం చేసే సరోజాక్షుడవు. ఓ శ్యామసుందరా! నిన్ను శరణు జొచ్చినాము. ప్రభూ! అభయమిచ్చి మమ్ములను ఆదుకో.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. నమస్తే భగవన్నారాయణ! వాసుదేవ! ఆదిపురుష! మహానుభావ! పరమమంగళ! పరమకళ్యాణ! దేవ! పరమ కారుణికు లైన పరమహంసలగు పరివ్రాజకులచేత నాచరితంబు లగు పరమసమాధి భేదంబులం బరిభావిత పరిస్ఫుటం బైన పరమహంస ధర్మంబుచేత నుద్ఘాటితం బగు తమః కవాటద్వారంబున నపావృతం బైన యాత్మలోకంబున నుపలబ్ధిమాత్రుండవై, నిజసుఖానుభవుండవై యున్న నీ వాత్మ సమవేతంబులై యుపేక్షింపం బడని యీ శరీరంబులకు నుత్పత్తి స్థితి లయ కారణుండ వై యుండుదువు. గుణసర్గ పతితుండవై యపరిమిత గుణగణంబులున్న నీవు, దేవదత్తుని మాడ్కిఁ బారతంత్ర్యంబున స్వకృతంబులైన కుశలా కుశల ఫలంబుల ననుభవింతువు. షడ్గుణైశ్వర్య సంపన్నుండ వైన నీ వాత్మారామ స్వభావుండ వై, యపరిమిత గుణగణంబులు గలిగి, యీశ్వ రాహ్వయానవగాహ్య మాహాత్మ్యంబందు నర్వాచీన వికల్ప వితర్క విచార ప్రమాణాభాసంబులగు కుతర్కశాస్త్రంబులఁ గర్కశంబులైన ప్రజ్ఞలు గలిగి, దురవగ్రహవాదు లయిన విద్వాంసుల వివాదా వసరంబుల యందు నుపరతంబులగు అస్తి నా స్తీత్యాది వాక్యంబుల సమస్త మాయామయుం డవై నిజమాయచేతఁ గానంబడని యుక్తి గోచరుండవై, సమ విషమ రూపంబులఁ బ్రవర్తింతువు. దేవా! రజ్జువునందు సర్పభ్రాంతి గలుగునట్లు, ద్రవ్యాంతరంబులచేత బ్రహ్మంబైన నీ యందుఁ బ్రపంచ భ్రాంతి గలుగుచుండు. సర్వేశ్వరా! సర్వ జగత్కారణ రూపంబవైన నీవు సర్వభూత ప్రత్యగాత్మ వగుటం జేసి సర్వగుణావభాసోపలక్షితుండవై కానంబడుచుందువు. లోకేశ్వరా! భవ న్మహిమ మహామృత సముద్ర విప్రు ట్సకృత్పాన మాత్రంబున సంతుష్టచిత్తులై, నిరంతర సుఖంబున విస్మారిత దృష్ట శ్రుత విషయసుఖ లేశాభాసులైన పరమ భాగవతులు, భవచ్చరణ కమల సేవాధర్మంబు విడువరు. త్రిభువనాత్మ భవన! త్రివిక్రమ! త్రిణయన! త్రిలోక మనోహరానుభావ! భవదీయ వైభవ విభూతి భేదంబు లైన దనుజాదులకు ననుపక్రమ సమయం బెఱింగి, నిజమాయాబలంబున సుర నర మృగ జలచరాది రూపంబులు ధరియించి, తదీయావతారంబుల ననురూపంబైన విధంబున శిక్షింతువు. భక్తవత్సలా! భవన్ముఖ కమల నిర్గత మధుర వచనామృత కళావిశేషంబుల, నిజదాసులమైన మా హృదయతాపం బడంగింపుము. జగదుత్పత్తి స్థితి లయ కారణ ప్రధాన దివ్య మాయా వినోదవర్తివై సర్వ జీవనికాయంబులకు బాహ్యాభ్యంతరంబులయందు బ్రహ్మ ప్రత్యగాత్మ స్వరూప ప్రధాన రూపంబుల దేశకాల దేహావస్థాన విశేషంబులఁ, దదుపాదానానుభవంబులు గలిగి, సర్వప్రత్యయ సాక్షివై, సాక్షాత్పరబ్రహ్మ స్వరూపుండవై యుండెడి నీకు నేమని విన్నవించు వారము? జగదాశ్రయంబై, వివిధ వృజిన సంసార పరిశ్రమోపశమనం బైన భవదీయ దివ్యచరణ శతపలాశచ్ఛాయ నాశ్రయిం చెదము అని పెక్కువిధంబుల వినుతించి యిట్లనిరి. 343

* భగవానుడా! శ్రీమన్నారాయణా! ఆదిపురుషా! మహానుభావా! పరమమంగళ స్వరూపా! పరమకల్యాణమూర్తీ! దేవదేవా! కరుణాపరిపూర్ణులూ పరమ హంసలూ అయిన పరివ్రాజకులు సమాధియోగాన్ని అనుష్ఠించినవారై చిత్తైకాగ్రతను సంపాదిస్తారు. అప్పుడు పరిశుద్ధమైన అంతఃకరణంలో పారమహంస్య ధర్మం

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఆవిర్భవిస్తుంది. మనస్సులోని తమోరూపమైన తలుపు తెరుచుకుంటుంది. ఆత్మలోకం ప్రకాశిత మౌతుంది. ఆ సమయంలో కలిగే ఆత్మసుఖస్వరూపమైన ఆనందానుభూతి ఏదైతే ఉన్నదో అదే నీవు.

నీవు అపేక్షింపక పోయినా ఈ శరీరాల సృష్టిస్థితి సంహారాలకు నీవే కారణం అవుతుంటావు. స్వయంగా నిర్గుణుడవై బ్రహ్మస్వరూపుడవూ ఐనప్పటికీ నీవు అనంతమైన గుణగణాలతో కూడి ఉంటావు. దేవదత్తుడు మొదలైన సామాన్య మానవుల వలె కాలకర్మాదుల కధీనుడవై స్వయంకృతాలైన శుభాశుభాలను అనుభవిస్తావు. షడ్గుణైశ్వర్య సంపన్నుడవైన నీవు ఆత్మారాముడ వయ్యును అపరిమిత గుణగణాలకు ఆశ్రయ మైనవాడవు. ఈశ్వరుడవైన నీ మాహాత్మ్యం ఇతరులకు అనూహ్యం. అనవగాహ్యం.

ఆధునికాలైన వికల్పం, వితర్కం, విచారం మొదలైన ప్రమాణాభాసాలతో కూడి జటిలమైన కుతర్కాలలోపడి కర్కశబుద్ధులైన విద్వాంసులు వ్యర్థమైన శాస్త్రవాదాలలో క్రిందుమీదు లౌతుంటారు. "దేవుడు ఉన్నాడు - లేడు" అనే తెలిసీ తెలియని వాదోపవాదాలతో కీచులాడుకుంటారు. మాయామయుడవైన నీవు నిజమాయా ప్రభావంవల్ల వారికి కాన్పింపవు. అంతర్యామివైన నీవు సమవిషమ రూపాలతో ప్రవర్తిస్తూ యుక్తి మాత్ర గోచరుడవగు తున్నావు.

దేవదేవా! త్రాడును చూచి పామను భ్రాంతి కలిగినట్లు అంతర్యామివైన నీయందు అన్యవస్తుభ్రాంతి కలుగుతున్నది. సర్వేశ్వరా! సమస్త విశ్వానికీ కారణమైన నీవు సర్వభూతాలలో అంతర్యామిగా ఉన్నందువల్ల సకలగుణగణాలతో ప్రకాశిస్తున్నట్లు కన్పించుతావు.

జగదీశ్వరా! నీ మహిమ అపారమైన అమృత సముద్రం వంటిది. ఆ అమృతసాగరంలోని ఒక చిన్న బిందువును రుచి చూచిన భాగవతో త్తములు సంతుష్టాంతరంగులై అఖండమైన ఆనందాన్ని అనుభవిస్తారు. ఆ పరమభాగవతులు ఆ ఆనందంతో పరవశించి కన్నవాటివల్ల విన్నవాటివల్లా కలిగే సుఖలేశాన్ని విస్మరిస్తారు. వారు నీ చరణ కమల సేవా వ్రతాన్ని వదలిపెట్టరు. నీవు ముల్లోకాలలో నిండి ఉన్నావు. ముల్లోకాలనూ ఆక్రమించిన త్రివిక్రముడవు. ముల్లోకాలనూ దర్శించే త్రినేత్రుడవు. ముల్లోకాల ఆత్మలను ఆకర్షించే మహామహిమాన్వితుడవు. నీ విభూతి భేదాలైన దానవులు మొదలైన వారికి అంత్యకాలం ఆసన్నం అయిందని తెలుసుకొని నీ మాయా ప్రభావంవల్ల వామనాది దేవతా రూపాలనూ, రామకృష్ణాది మానవ రూపాలనూ, వరాహాది మృగరూపాలనూ, మత్స్యకూర్మాది జలచర రూపాలనూ ధరించి తగిన విధంగా శిక్షిస్తుంటావు.

భక్తవత్సలా! నీ ముఖకమలంనుండి వెలువడిన మధుర వాక్కులనే అమృతతరంగాలతో మా అంతరంగాలలోని సంతాపాన్ని చల్లార్చు. ఈ జగత్తుయొక్క సృష్టి స్థితి లయాలకు కారణభూతమైన మూలప్రకృతి మాయ నీకు వశవర్తినియై ఉంటుంది. ఈ సృష్టిలోని సమస్త ప్రాణిసమూహాలకూ లోపల వెలుపల "ప్రత్యగాత్మ"గా, "పరమాత్మ"గా నీవు వర్తిస్తుంటావు. దేశం కాలం దేహం మొదలైన వాని

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

స్థితిగతులకూ, అనుభవాలకూ, సర్వవిషయాలకూ సాక్షివై సాక్షాత్ పరబ్రహ్మ స్వరూపుడవైన నీకు మా గోడు ఏమని విన్నవించుకోగలము!

సమస్త విశ్వానికీ ఆశ్రయమై, నానావిధ పాపాలనూ, సంసార తాపాలనూ ఉపశమింపజేసే భవదీయ పవిత్ర పాదపద్మాల ఛాయను సమాశ్రయిస్తున్నాము.

అని అనేక విధాలుగా ప్రార్థించి దేవతలు వాసుదేవునితో ఇంకా ఇలా అన్నారు.

క. తేజంబు నాయువును వి, భ్రాజిత దివ్యాయుధములఁ బరువడి వృత్రుం
డాజిముఖంబున మ్రింగెను, మా జయ మిం కెందుఁ? జెప్పుమా! జగదీశా! 344

* ఓ జగదీశ్వరా! ఆ రాక్షసరాజు మా తేజస్సులనూ ఆయుస్సులనూ ఆయుధాలనూ రణరంగంలో బలవంతంగా కబళించి వేశాడు. ఇక మాకు జయమనేది ఎక్కడున్నదో నీవే చెప్పు స్వామీ!

వ. అని యిట్లతిమనోహర చతుర వచనంబుల భక్తిపరవశులై వినుతి సేయుచున్న దేవతలం జూచి, యప్పరమేశ్వరుం డమృత ప్రాయంబు లగు గంభీరభాషణంబుల నిట్లనియె. 345

* ఈ ప్రకారంగా భక్తిపరవశులైన త్రిదశులు పరమ రమణీయములైన వచనాలతో నేర్పుగా ప్రార్థింప ఆ దేవతలను తిలకించి శ్రీమన్నారాయణుడు అమృతం చిలికే పలుకులతో గంభీరంగా ఇలా అన్నాడు-

క. మ దుపస్థానం బగు మీ, సదమల సుజ్ఞానమునకు సంతోషమునం
బొదలె మది ప్రీతి నొందితి, వదలక నా భక్తి వొడమి వ్యర్థం బగునే! 346

* నా సాన్నిధ్యం సంపాదించుకొన్న స్వచ్ఛమైన మీ జ్ఞానానికి నా అంతరంగం ఎంతో సంతోషించింది. నాకు మీమీద చాలా ప్రీతి కలిగింది. నా యందలి ఎడతెగని భక్తి ఎప్పటికీ వ్యర్థం కాదు.

వ. మఱియు, నతిప్రీతుండనైన నాయందు భక్తులకుం బొంద రాని యర్థంబు లేదు. విశేషించి నాయందు నేకాంతమతి యైన తత్త్వవిదుం డన్యంబులం గోరకుండు. గుణంబులయందుఁ దత్త్వ జ్ఞానగోచరుం డైనవాఁడు విషయ నివృత్త చిత్తుండై సంసార మార్గంబు నిచ్ఛయింపఁడు. కావున మీకు శుభం బయ్యెడు. దధీచియను ఋషిసత్తముండు గలండు. అతని శరీరంబు మద్విద్యాతిశయ మహత్త్వంబునం దేజో విశేషంబున సారం బై యున్నయది. అతని నడిగి, తచ్ఛరీరంబుఁ బుచ్చికొనుండు. అతండు పూర్వ కాలంబున నశ్వినీ దేవతలకు నశ్వశిరోనామం బను బ్రహ్మ స్వరూపం బగు నిష్కళంకం బైన విద్య నుపదేశించిన, వారలు జీవన్ముక్తిత్వంబు నొందిరి. మఱియుఁ ద్వష్ట పుత్త్రుండైన విశ్వ రూపునకు మదాత్మకం బైన యభేద్య కవచంబు నిచ్చె. కావున నతం డతివదాన్యుండు. అశ్వినీదేవతలచేత యాచింపంబడి, దేహంబు వంచింపక మీ కిచ్చు. అతని శల్యంబులు విశ్వకర్మ నిర్మితంబు లై, శతధారలు గల యాయుధ శ్రేష్ఠం బై, మత్తేజోపబృంహితంబై వృత్రాసుర శిరోహరణ కారణంబై యుండు. దానంజేసి మీరు పునర్లబ్ధ తేజోఽస్త్రాయుధ సంపదలు గలిగి వెలింగెదరు. విశేషించియు

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

మద్భక్తవరు లైనవారలే లోకంబుల నెవ్వరికి నజేయులు. కావున మీకు భద్రంబయ్యెడు అని భూతభావనుండైన భగవంతుం డదృశ్యం డయ్యె. అప్పుడు దేవతలు దధీచిముని కడకుం జనిన నత్తఱి యింద్రుం డిట్లనియె. 347

* నేను తృప్తిపొందితే నా భక్తులకు దుర్లభమైనది ఉండనే ఉండదు. అదీగాక నాయందు అనన్యమైన భక్తిశ్రద్ధలు గలవాడు నన్ను తప్ప మరి దేనినీ వాంఛింపడు. తత్త్వమును దర్శించి తెలుసుకొన్నవాడు. విషయసుఖాలనుండి విరక్తుడౌతాడు. సంసారబంధాలను తృణీకరిస్తాడు. అందువల్ల మీకు శుభం కలుగుతుంది.

దేవతలారా! దధీచి అనే పేరుగల మహర్షి ఉన్నాడు. ఆ ఋషి పుంగవుని దేహం నారాయణకవచ ప్రభావంవల్ల మహాతేజోవంతమై సార వంతమై ఉంటుంది. మీరందరూ ఆ మహర్షి దగ్గరకు వెళ్ళి ఆయనను ప్రార్థించి ఆయన దేహాన్ని పుచ్చుకొనండి. ఆ మహర్షి పూర్వం బ్రహ్మ స్వరూపమూ నిష్కళంకమూ అయిన "అశ్వశిరం" అనే విద్యను అశ్వినీ కుమారులకు ఉపదేశించాడు. వారు ఆ విద్యను ఉపాసించి జీవన్ముక్తులైనారు. ఆ మహర్షి అంతేగాకుండా త్వష్ట అనే ప్రజాపతికి అభేద్యమూ మన్నామాంకితమూ అయిన నారాయణ కవచాన్ని అనుగ్రహించాడు. త్వష్ట దానిని తన కుమారుడైన విశ్వరూపప్రజాపతికి ఉపదేశించాడు.

ఆ దధీచి మహర్షి దాతలలో మేలుబంతి. మీరు అశ్వినీ కుమారులను ముందుంచుకొని ఆ మహర్షిని ప్రార్థించండి. ఆయన తన దేహాన్ని తప్ప కుండా మీకు ఇస్తాడు. విశ్వకర్మ ఆ మహర్షి ఎముకలతో నూరంచుల వజ్రాయుధాన్ని సిద్ధం చేస్తాడు. నా తేజోవిశేషంతో నిండిన ఆ వజ్రాయుధం వృత్రాసురుని శిరస్సును ఖండించుతుంది. అప్పుడు మీ మీ తేజస్సులు, మీ మీ శస్త్రాస్త్రాలూ మళ్ళీ మీకు సంప్రాప్తిస్తాయి. మీరు మునుపటిలాగా ప్రకాశిస్తారు. ముఖ్యంగా నా భక్తవరేణ్యులు ఏ లోకంలో ఉన్నా వారిని ఎవ్వరూ జయించలేరు. మీకు మేలు కలుగుగాక!

ఇలా ఆజ్ఞాపించినవాడై శ్రీమన్నారాయణుడు అంతర్ధానమైనాడు. అనంతరం దేవతలు అశ్వినీదేవతలను ముందుంచుకొని దధీచి మహర్షిని దర్శించి ఈ విధంగా అర్థించారు.

ఆ. దేహి సుఖముఁ గోరు దేహంబు ఘటియించి, దేహి విడువలేఁడు దేహ మెపుడు,
దేహి! యస్మదీయ దేహంబుకొఱకునై, దేహ మీఁగదయ్య! దేవతలకు. 348

* మహాత్మా! ఈ లోకంలో జీవుడు సౌఖ్యాన్ని ఆశించి దేహాన్ని స్వీకరిస్తాడు. అందుకనే ఏ పరిస్థితిలోనూ దేహి అయినవాడు తన దేహాన్ని వదలిపెట్టలేడు. ఇప్పుడు దేవతలమైన మేము "దేహి"అని నీ దేహాన్ని అడగటానికి వచ్చాము. దయచేసి నీ దేహాన్ని మాకు ఇవ్వు!

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఉ. ఎక్కడ నెల్లలోకముల నెవ్వరుఁ గోరని కోర్కి నేఁడు మా
తెక్కలిపాటుకై తివిరి దేహము వేఁడఁగఁ వచ్చినార, మే
మెక్కడ! తీవ్ర కర్మగతి యెక్కడ! దైవకృతంబుగాక! యీ
త్రొక్కుడు దాన మీ వరుస రోయక వేఁడుదురే జగంబులన్? 349

* ఎక్కడకూడా ఎప్పుడుకూడ ఎవ్వరుకూడా కోరని కోరిక యిది. నేడు మేము మా కష్టాలు గట్టెక్కటానికి నీ శరీరాన్ని అర్థించటానికి వచ్చాము. దేవతలమైన మేము ఇటువంటి కోరరాని కోర్కె కోరుకునే తీవ్రస్థితికి దిగజారామంటే ఇదంతా విధివైపరీత్యం గాక మరేమిటి? లోకంలో ఎక్కడైనా ఇటువంటి కక్కుర్తి దానాన్ని ఎవరైనా సిగ్గు విడిచి అడుగుతారా?

క. నీచగతి యెల్లభంగుల, యాచన యని తెలిసి తగని దడుగుదు రేనిన్
యాచక వర్గము లోపల, నీచకు లనఁబడరె? యెంత నేర్పరులైనన్. 350

* వాస్తవానికి "యాచన" అనేది అన్నివిధాలా నీచమైన కృత్యం. ఈ సంగతి తెలిసికూడా తగనిదానిని యాచించటానికి సిద్ధమైన యాచకులు పరమనీచులు అనటంలో సందేహం లేదు. ఈ విషయంలో ఎంత నేర్పరులైనా నీచాతినీచులే!

క. అడుగంగరాని వస్తువు, లడుగరు బతిమాలి యెట్టి యర్థులు నిను నే
మడిగితిమి దేహ మెల్లను, గడు నడిగెడు వారికేడ కరుణ? మహాత్మా! 351

* ఓ మహానుభావా! లోకంలో యాచకు లున్నారంటే వారు అర్థింపదగిన వస్తువునే అర్థిస్తారుగాని అడుగరాని వస్తువును అడుగరు. ఇప్పుడు మేము అడుగరాని దానిని నీ దేహాన్ని మా కివ్వమని అడుగుతున్నాము. బతిమాలుతున్నాము. నిజానికి దాతలముందు చేతులు దాచే యాచకులకు దయా దాక్షిణ్యాలు ఉండవు. యుక్తాయుక్త వివేకం ఉండనే ఉండదు.

ఉ. నావుడు నా దధీచియు మనంబు సంతసమంది నవ్వి సం
భావిత వాక్య పద్ధతులఁ బల్కుచు నిట్లనెఁ బేర్మితోడ నో
దేవతలార! ప్రాణులకుఁ దెక్కలి మృత్యు భయంబు పూనుటే
భావములం దలంపరు కృపామతి నెన్నఁడు మీ మనంబులన్. 352

* దేవతల మాటలు ఆలకించి దధీచి లోలోపల సంతోషించాడు. చిరునవ్వు నవ్వుతూ గౌరవపురస్సరంగా అమరులను అవలోకించి ఆప్యాయంగా ఇలా అన్నాడు. అమర్త్యులారా! ఈ మర్త్యలోకంలోని మానవులకు మృత్యుభయం సహజంగా ఉంటుందన్న సంగతి మీకు ఎలా తెలుస్తుంది. మీరు దేవతలు కదా! అందువల్లనే నిర్దాక్షిణ్యంగా మీ కోరిక వెల్లడించారు.

ఆ. ఎలమి బ్రతుక నిచ్చయించిన వారికి, దేహ మెల్లభంగి దీపు గాదె?
యచ్యుతుండు వచ్చి యర్థించె నేనియు, తన్ను నిచ్చునట్టి దాత గలఁడె? 353

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* లోకంలో జీవులకు జీవించాలనే భావం ఎక్కువగానే ఉంటుంది. అటువంటి వారికి తమ ప్రాణాలన్నా తమ శరీరమన్నా ఎంత తీపియో చెప్పలేము. భగవంతుడు వచ్చి చేజాచి యాచించి నప్పటికీ తన దేహాన్ని ఇచ్చేదాత ఈ భూలోకంలో ఎవడూ ఉండడు.

వ. అదియునుం గాక. 354

సీ. అర్థంబు వేఁడెడు నర్థులు గలరు గా కంగంబు వేఁడెడి యర్థి గలఁడె?
తగఁ గోరికల నిచ్చు దానశీలుఁడు గల్గుఁ దన దేహ మీ నేర్చు దాత గలఁడె?
యీ నేర్చువాఁడు దన్నిచ్చిన రోయక చంపెడునట్టి యాచకుఁడు గలఁడె?
చంపియుఁ బోవక శల్యంబు లన్నియు నేఱి పంచుక పోవువారు గలరె?

ఆ. రమణ లోకమెల్ల రక్షించు వారికి, హింస సేయుబుద్ధి యెట్టు వొడమె?
భ్రాంతి యైనయట్టి ప్రాణంబుపైఁ దీపు, తమకుఁ బోలె నెదిరిఁ దలఁప వలదె? 355

* ఈ జగత్తులో ధనధాన్యాలు ఇమ్మని అడిగే యాచకులు ఉంటారుగాని దేహం ఇమ్మని అర్థించేవారు ఎక్కడైనా ఉంటారా? అర్థించిన వస్తువులను ఇచ్చే దాతలు ఉంటారు గాని ప్రాణాలు దానంగా ఇచ్చే దాతలు ఉంటారా? ఒకవేళ అలా దేహమిచ్చే దాత ఉన్నప్పటికీ సిగ్గుమాలినవాడై స్వీకరించే యాచకు డుంటాడా? ఈ విధంగా దాతను చంపి దేహాన్ని పుచ్చుకొన్నా ఎముకలన్నీ ఏరి మూట గట్టుకొని పంచుకొనే వంచకు లుంటారా? మీరు లోకాలను దయతో రక్షించే దేవతలు కదా! మీకు ఈ హింసాత్మకమైన బుద్ధి ఎలా పుట్టింది? మీ ప్రాణాలు మీ కెంత తీపో ఎదుటివాళ్ల ప్రాణాలు కూడా వాళ్లకు అంతతీపి అన్న సంగతి మీ తలంపునకు రాలేదా!

వ. అనిన దేవత లిట్లనిరి. 356

తే. సర్వ భూతదయాపర స్వాంతులకును, బుణ్యవర్తను లగు మిమ్ముబోఁటి వారి
కమిత సత్కీర్తి కాముల కలఘుమతుల, కియ్యరాని పదార్థంబు లెవ్వి గలవు? 357

* దధీచి మహర్షి మాటలు విని దేవతలు ఆయనతో ఇలా అన్నారు. స్వామీ! మీరు సర్వభూతములందూ దయాదాక్షిణ్యాలు గలవారు. విశేషించి వివేకవంతులు. అటువంటి మీకు ఇతరులకు ఈయరాని పదార్థాలంటూ ఏముంటాయి?

ఆ. అడుగరాని సొమ్ము లడుగ రాదని మానఁ, డడుగువాని మాట లడుగ నేల?
భ్రాంతి నడుగుచోటఁ బ్రాణంబు లేనియు, నిచ్చువాఁడు దాపఁ డిచ్చుఁగాని. 358

* అవసరంకొద్దీ అడుగ వచ్చినవాడు అడుగరాని వస్తువునైనా అడిగి తీరుతాడు. ఇచ్చేదాత ఈయరాని వస్తువునైనా ఇచ్చి తీరుతాడు. ఆశపడి ఎవరైనా అర్థిస్తే ప్రాణాలైనా దాచుకోకుండా ఇచ్చేస్తాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. అని పరసంకటంబు దలంపక నిలింపులు కార్యపరత సవినయ వాక్యపరంపరలం బ్రార్థించిన, నతండు దరహసితవదనుండై, యఖిల లోకధర్మం బెఱింగియు నొక్కింత కాలంబు ప్రతివాక్యం బిచ్చితి, దీని సహింపందగుదురు. మీ యట్టి వారలకుం బ్రియం బగునేని నెప్పుడైన న్విడువందగిన శరీరంబు విడుచుట యేమి దుర్లభంబు? అధ్రువంబైన యీ దేహంబుచేతం గీర్తి సుకృతంబుల నెవ్వం డార్జింపకుండు నతండు పాషాణాదులకంటె నతి కఠినుండు. మీ యట్టి పుణ్యశ్లోకులచేత నాకాంక్షింపంబడిన యీ శరీరం బప్రమేయ ధర్మార్జితంబు. ఏ దేహంబుచేతనైనను సకల భూతంబులు శోకానుభవంబున శోకించు, హర్షానుభవంబున హర్షించునట్టి మహాకష్టదైన్యాకరం బైన యీ శరీరంబు కాక శునక సృగాలాదులపాలు గాకుండ మే లయ్యె' అని నిశ్చితాత్ముండై దధీచి, తత్త్వావలోకనంబుచేత నిరసిత బంధనుండై, బుద్ధీంద్రియ మానసంబులతోఁగూడిన క్షేత్రజ్ఞుని పరబ్రహ్మ స్వరూపంబైన భగవంతునందు నేకీభూతంబుఁ జేసి, యోగజ్ఞానంబున శరీరంబు విడిచె, అప్పుడింద్రుఁ డతని శల్యంబుల విశ్వకర్మ నిర్మితంబై, నిశిత శతధారా సమావృతం బై వెలుంగు వజ్రాయుధంబుగైకొని, భగవత్తేజోపబృంహితుండై, యైరావతారూఢుండై, సకలదేవోత్తమ గరుడ గంధర్వ ఖచర కిన్నర కింపురుష సిద్ధ సాధ్య విద్యాధర పరిసేవితుండై, సకల మునిజనంబులు వినుతింపఁ ద్రిలోక హర్షకారియై, భగవ దనుగ్రహ సంప్రాప్త మహోత్సాహ వికసిత వదనారవిందుండై వృత్రాసురు పై నడచె. అప్పుడు. 359

* ఈ ప్రకారంగా దేవతలు ఎదుటివారి కష్టాలు విచారించకుండా తమ పనులు నెరవేర్చుకోవాలనే భావంతో వినయంతో కూడిన వాక్యాలతో దధీచిమహర్షిని ప్రార్థించారు. దధీచి మందహాస వదనారవిందుడై దేవతలను చూచి ఇలా అన్నాడు -

"సురలారా! నాకు లోకస్వభావం బాగా తెలుసు. అయినా కొంచెంసేపు మీతో వినోదంగా సంభాషించాను. ఇందుకు మరొక విధంగా అనుకోవద్దు. ఈ శరీరం ఎప్పుడైనా విడిచి పెట్టవలసిందే. అటువంటప్పుడు మీ అంతవారికి ఈ దేహం అవసరమైతే దీనిని మీకు అర్పించటానికి నాకు అభ్యంతరం ఏముంటుంది? అశాశ్వతమైన ఈ శరీరంవల్ల శాశ్వతమైన యశస్సూ పుణ్యమూ సంప్రాప్తిస్తుంటే అంతకంటే కావలసింది ఏమున్నది? ఇటువంటి సదవకాశాన్ని జారవిడుచుకున్న వాడు పాషాణంతో సమానుడు. మీరు పుణ్యమూర్తులు. మీ వంటి మహానుభావులు కావలెనని కాంక్షించిన ఈ నా దేహం అపరిమితమైన ధర్మాన్ని ఆర్జిస్తున్నది. లోకంలోని జీవులకు కష్టాలు ప్రాప్తించి నప్పుడు ఈ దేహం దుఃఖపడుతుంది. సుఖాలు సంభవించినప్పుడు ఈ దేహం సంతోషిస్తుంది. దీనికి స్వతంత్రత అంటూ లేదు. ఇటువంటి కష్టాలకు కాపురమై దైన్యాలకు నిలయమైన ఈ దేహం కాకులకూ గద్దలకూ కుక్కలకూ నక్కలకూ గురి కాకుండా మీ వంటి వారికి ఉపకరించటం ఎంత ఉత్తమమైన సంగతి! ఇంతకంటే మేలైన విషయం ఏముంటుంది!"

అని పలుకుతూ దధీచి ఆత్మావలోకనం చేసుకున్నాడు. సమస్త బంధాలు త్రెంపుకున్నాడు. మనస్సు బుద్ధి ఇంద్రియములతో కూడిన జీవుణ్ణి భగవంతునిలో ఐక్యం చేశాడు. యోగమార్గం ద్వారా శరీరాన్ని పరిత్యజించాడు. అనంతరం విశ్వకర్మ దధీచిమహర్షి ఎముకలతో నూరంచులతో ప్రకాశించే పదునైన

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

వజ్రాయుధాన్ని తయారుచేశాడు. దేవేంద్రుడు ఆ వజ్రాయుధాన్ని ధరించి దివ్యతేజోవిరాజితుడై ఐరావతాన్ని అధిరోహించి యుద్ధానికి బయలుదేరాడు. దేవతలు, గరుడులు, గంధర్వులు, ఖేచరులు, కిన్నరులు, కింపురుషులు, సిద్ధులు, సాధ్యులు, విద్యాధరులు మొదలైన వారంతా ఆయనను అనుసరించారు. మునీంద్రులు కొనియాడారు. ముల్లోకాలు హర్షించాయి. ఈ విధంగా భగవంతుని అనుగ్రహం వల్ల ప్రాప్తించిన మహోత్సాహంతో వికసించిన ముఖారవిందం గల సంక్రందనుడు వృత్రాసురుని మీద దాడి సాగించాడు.

ఉ. వృత్రుఁడు దాన వాన్వయ పవిత్రుఁడు లోక జిఘాంసక క్రియా
సూత్రుఁడు నిగ్రహాగ్రహణ సుస్థిర వాక్య వివేక మాన చా
రిత్రుఁడు దేవతోరగ దరీకృత వక్త్రుఁడు రోష దూషితా
మిత్రుఁడు శత్రురాకఁ గని మిక్కిలియైన యుగాంతకాకృతిన్. 360

* దానవ వంశంలో ఉత్తమోత్తముడై పుట్టినవాడూ, శత్రులోకాన్ని సంహరించటానికి కంకణం కట్టిన వాడూ, నిగ్రహానుగ్రహాలకు తగిన వాక్యాలు ప్రయోగించటంలో ఆరితేరినవాడూ, దేవతలనే సర్పాలను మ్రింగే గుహవంటి నోరుగలవాడూ అయిన వృత్రుడు శత్రువులు దండెత్తి వస్తున్నారని తెలుసుకొని రోషభాషణాలతో దూషిస్తూ ప్రళయ కాల యమునివలె భయంకరాకారంతో బయలుదేరాడు.

క. మెండు గల దనుజ నాయక, మండలములు గొల్వ నడచె మహిమోద్ధతి వే
దండముల నడుమఁ జను నడ, గొండయునుం బోలె నిబిడ కోపోద్ధతుఁడై. 361

* తండోపతండాలుగా దనుజమండలాలు తన వెంట రాగా వృత్రాసురుడు రణరంగానికి బయలుదేరాడు. ఆగ్రహావేశంతో ఉద్ధతుడై రాక్షససేనానాయకుల మధ్య నడచి వస్తున్న వృత్రుడు మదపుటేనుగుల మధ్య కదలి వస్తున్న మహాపర్వతం వలె కనిపించాడు.

క. కాలగళుఁ డడరి కడువడిఁ, గాలుని పైఁ గవయు మాడ్కి ఖరతర రవ సం
చాలిత పూర్వ దిగంతరుఁ, డై లీల మహేంద్రుమీఁద నతఁ డరిగె నృపా! 362

* శివుడు రౌద్రావేశంతో యమధర్మరాజు మీదికి లంఘించినట్లు వృత్రాసురుడు తూర్పుదిక్కు దద్దరిల్లేటట్టు పెద్దగా గర్జిస్తూ దేవేంద్రుని మీదికి దూకినాడు.

వ. ఇట్లు రుద్రగణంబులు, మరుద్గణంబులు, నాదిత్యగణంబులు, నశ్వినీదేవతలు, పితృదేవతలు, విశ్వేదేవులు, వహ్నియు; యమ, నైర్ఋతి, వరుణ, వాయు, కుబే, రేశానాదులు; సిద్ధ, సాధ్య, కిన్నర, కింపురుష, గరుడ, గంధర్వ, ఖేచర, ప్రముఖంబులగు నింద్ర సైన్యంబులతోడ నముచియు, శంబరుం డును, నవర్వుండును, ద్విమూర్ధుండును, వృషభుండును, నంబరుండును, హయగ్రీవుండును,శంకు శిరుండును, విప్రచిత్తియు, నయోముఖుండును, పులోముండును, వృషపర్వుండును,హేతియు, ప్రహేతియు, నుత్కటుండును, ధూమ్రకేశుండును. విరూపాక్షుండును, కపిలుండును, విభావ సుండును, నిల్వలుండును, పల్వలుండును, దందశూకుండును, వృషధ్వజుండును, గాలనాభుండును,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

మహానాభుండును, భూత సంతాపనుండును, వృకుండును, సుమాలియు, మాలియు మున్నగు దైతేయ దానవ యక్షరాక్షసా ద్యసంఖ్యంబులగు వృత్రాసురు బలంబులు దలపడి సమరంబుం జేసిరి. అప్పుడు. 363

* ఇటువైపు దేవేంద్రుని సైన్యంలో రుద్రగణాలు, మరుద్గణాలు, ఆదిత్యగణాలు, అశ్వినీదేవతలు, పితృదేవతలు, విశ్వేదేవులు, అగ్ని, యముడు, నైరృతి, వరుణుడు, వాయుదేవుడు, కుబేరుడు, ఈశానుడు, సిద్ధులు, సాధ్యులు, కిన్నరులు, కింపురుషులు, గరుడులు, గంధర్వులు, ఖేచరులు మొదలైన వారున్నారు. అటువైపు వృత్రాసురుని సైన్యంలో నముచి, శంబరుడు, అనర్వుడు, ద్విమూర్ధుడు, వృషభుడు, అంబరుడు, శంకుశిరుడు, విప్రచిత్తి, అయోముఖుడు, పులోముడు, వృషపర్వుడు, హేతి, ప్రహేతి, ఉత్కటుడు, ధూమ్రకేశుడు, విరూపాక్షుడు, కపిలుడు, విభావసుడు, ఇల్వలుడు, పల్వలుడు, దందశూకుడు, వృషధ్వజుడు, కాలనాభుడు, మహానాభుడు, భూతసంతాపనుడు, వృకుడు, సుమాలి, మాలి మొదలైన దైత్యదానవ యక్ష రాక్షసులు అంసఖ్యాకంగా ఉన్నారు. ఉభయపక్షాల వీరులు కలియబడి ఘోరమైన సంగ్రామం సాగించారు.

చ. అసురులకున్ సురావలికి నయ్యె మహారణ మప్పు డొండొరుల్
ముసల గదాసి కుంత శర ముద్గర తోమర భిండివాల ప
ట్టస పటుశూల చక్రముల డంబము చూపి యదల్చి యార్చుచున్
మసలక కప్పి రస్త్రముల మార్కొని మంటలు మింట నంటఁగన్. 364

* సురాసురుల మధ్య భయంకరమైన మహాసమరం జరిగింది. రోకళ్లతో, గదలతో, ఖడ్గాలతో, ఈటెలతో, బాణాలతో, తవ్వుకొలలతో, చిల్లకోలలతో, గుదియలతో, అడ్డకత్తులతో, శూలాలతో, చక్రాలతో ఒకరినొకరు కొట్టుకున్నారు. ఒకరిపైకి ఒకరు లంఘించి కొట్టుకున్నారు. ఒకరిపైకి ఒకరు లంఘించి అగ్నిజ్వాలలు ఆకాశాన్ని అంటగా శస్త్రాస్త్రాలతో శత్రుసైన్యాలను కప్పివేశారు.

క. ఒండొరులఁ గడవ నేసిన, కాండము లాకాశపథముఁ గప్పి మహోల్కా
దండములఁ బోలి నిష్ఠుర, భండన ముఖ మొప్పెఁ జూడఁ బ్రళయోచితమై. 365

* ఈ విధంగా ఒకరికంటె ఒకరు విజృంభించి ప్రయోగించిన బాణాలు ఆకాశమంతా నిండి నిప్పులు చిమ్మాయి. యుద్ధరంగం మహాప్రళయంగా మారిపోయింది.

చ. సురవరు లేయు బాణములు సూడ్కి కగోచర మై నభస్థలం
బరిమురిఁ గప్పి రేసి దివసాంతముఁ జేసిన లీల నా సురే
శ్వర బలయూథ వీరు లురు సాయక పంక్తుల చేత వాని రూ
పఱ శతధూళి సేసి పఱపైన తమం బొనరించి రార్చుచున్. 366

* కంటికి కన్పించనంత వేగంగా దేవతావీరులు ప్రయోగించే శరపరంపరలు ఆకాశమంతా కప్పివేసి సంధ్యాసమయాన్ని కల్పించాయి. దానవ సేనానాయకులు తమ బాణపంక్తులతో దేవతల బాణాలను నుగ్గునుగ్గు చేసి కేకలు వేస్తూ రణరంగమంతా దట్టమైన చిమ్మ చీకట్లు క్రమ్మేటట్లు చేశారు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

చ. సమరమదాంధు లై సుర నిశాచర వీరులు సైనికాంఘ్రి సం
క్రమిత మహీపరాగములు గ్రమ్మిన నమ్మలికంపుఁ జీఁకటుల్
దమ కనుదోయి కడ్డముగఁ దార్కొనినం జల మూఁది పోరి రా
క్రమిత నిజాంతరంగ పరిఘట్టిత రోష మహాగ్ని పెంపునన్. 367

* దేవదానవ యోధులు రణావేశంతో కనులు గానక పరస్పరం పోరాడుతుంటే వారి కాళ్ల త్రొక్కిళ్లకు పైకి లేచిన దుమ్ముతో ఆ ప్రదేశమంతా అంధకారబంధుర మయింది. ఆ చీకట్లలో తమకు ఏమీ కన్పించక పోయినా తమ హృదయాలలో చెలరేగిన రోషానల జ్వాలల బలంతో వారు పట్టు విడువకుండా యుద్ధం చేశారు.

క. అతిగళిత రక్తధారా, క్షతములతోఁ గానఁబడిరి సైనికులు మహో
ద్ధత రోషవహ్ని కీలలు, వితతం బై పిక్కటిల్లి వెడలెడు భంగిన్. 368

* ఉభయ సైన్యాల సైనికుల శరీరాల - నిండా గాయాలైనాయి. క్షతగాత్రులైన వీరుల నెమ్మేనుల నుండి పొంగి ప్రవహించే రక్తధారలు వారిలో భగ భగ మండుతూ ఉవ్వెత్తుగా లేచే క్రోధాగ్ని జ్వాలల వలె గోచరించాయి.

సీ. రవణించు శింజినీ టంకార రవములు భట సింహనాదంబుఁ బరిభవింప
భీషణోత్తమ హయ హేషావిఘోషంబు కరి బృంహిత స్ఫూర్తిఁ గ్రందుకొలుప
సమర నిశ్శంకాంక శంఖ నినాదంబు నేమి స్వనంబుల నిహ్నవింపఁ
దుములమై చెలఁగెడు దుందుభి ధ్వానంబు లట్టహాసంబుల నాక్రమింప

తే. ఘటిత శస్త్రాస్త్ర నిష్ఠుర ఘట్టనోత్థ, ఖర కఠో రోరు విస్ఫులింగంబు లడరి
దివ్య కోటీర మణిఘృణి ధిక్కరింప, సమర మొనరించి రసురులు నమరవరులు. 369

* ఆ సంగరరంగంలో పెద్దగా ధ్వనించే వీరుల ధనుష్టంకారాలు వారి సింహనాదాలను మించు తున్నాయి. అశ్వరాజముల భీషణహేషారావాలు ఏనుగుల ఘీంకారాలను ఆక్రమిస్తున్నాయి. విశృంఖలంగా మ్రోగుతున్న శంఖధ్వానాలు రథచక్రధ్వనులను క్రిందు పరుస్తున్నాయి. సంకులంగా చెలరేగిన దుందుభి నినాదాలు వీరుల వికటాట్టహాసాలను మరుగు పరుస్తున్నాయి. శస్త్రాస్త్రాల పరస్పర ఘర్షణ వల్ల ఉద్భవించిన అగ్ని కణాల కాంతులు వారి కిరీటాలలోని రత్నాల కాంతులను తిరస్కరిస్తున్నాయి.

వ. ఇట్లు ప్రళయసంరంభ విజృంభిత సముత్తుంగ రంగత్తరంగిత భైరవారావ నిష్ఠ్యూత నిష్ఠుర మహా ర్ణవంబునుం బోలె, యుగాంతర సంక్రాంత ఝంఝూపవన పరికంపిత దీర్ఘ నిర్ఘాత నిబిడ నిష్ఠుర నీరదంబులుం బోలె, నుభయసైన్యంబులుం గలసి సంకుల సమరంబు సలుపు సమయంబున, యుగాంత కృతాంత సకలప్రాణి సంహార కారణలీలయుంబోలెఁ, బదాతి రాహుత్త గజారోహక రథిక మహారథిక వీరు లొండొరులు చండగతిం గాండంబులుఁ బఱపుచుఁ గదలం జదుపుచుఁ, గత్తులఁ గత్తళంబులఁ జినుఁగం బొడుచుచు, నడిదంబుల నడఁచుచుఁ, గుంతంబులం గ్రుచ్చుచుఁ,

This PDF document was edited with Icecream PDF Edit
Upgrade to PRO to remove watermark.

గుఠారంబుల వ్రచ్చుచు, ముసలంబుల మోఁదుచు, ముద్గరంబులం బాఁదుచుఁ, జక్రంబులం ద్రుంచుచు, సబళంబుల నొంచుచు, సురియల మెఱముచుఁ, శూలంబులఁ దుఱుముచు, వాజుల కుఱికియు, వాలంబుల నఱికియుఁ, దొడలు తుండించియుఁ, దొండంబుల ఖండించియు, మెడ లెడయించియు, మొదళ్ళు గెడయించియు, నడుములు ద్రుంచియు, నాసికలుఁ ద్రెంచియుఁ, బదంబులు విఱిచియుఁ, బార్శ్వంబులం జెఱిచియు, గజంబులఁ బఱిపియు, గాత్రంబుల నుఱిపియు, గుంభం బులఁ బగిలించియుఁ, గొమ్మల నగిలించియు, హస్తంబులఁ ద్రెంచియు, నంగంబులఁ జించియు, రథంబుల నలియించియు, రథికులం బొలియించియు, సారథులం జంపియు, సైంధవులం దంపియు, శిరంబులు నొగిలించియు, సీసకంబు లగిలించియు, ఛత్రములం దుఱు మాడియుఁ, జామరంబులం దునుమాడియు, సైన్యం బులఁ జదిపియు, సాహసుల మెదిపియు, నడుములు ద్రుంచియు మఱియును బరస్పర గుణవిచ్ఛేదనంబును, నన్యోన్య కోదండ ఖండన పటుత్వంబులు, నుభయ సైంధవ ధ్వజ సారథి రథిక రథ వికలనంబును, నొండొరుల పాద జాను జంఘా హస్త మస్తక నిర్దళనంబును, రక్తమాంసమేదః పంకసంకలిత సమరాంగణంబునై యతిఘోర భంగిం బెనంగిరి, అప్పుడు. 370

* ఈ ప్రకారం రణరంగమంతా పొంగి పొరలే ఉత్తుంగ తరంగాల భీషణ ఘోషలతో భయంకరమైన ప్రళయకాల మహాసముద్రంలాగా హోరెత్తు తున్నది. కల్పాంతకాలంలో విజృంభించి వీస్తున్న పెనుగాడ్పులకు కంపించిపోతూ పిడుగులు వర్షించే కారు మేఘాలవలె ఉభయ సైన్యాలు సంకులసమరం సాగిస్తున్న ఆదృశ్యం యుగాంత సమయంలో సమస్త ప్రాణులను సంహరించే యమధర్మరాజు క్రీడావిహారంలాగ ఉన్నది. ఆ యుద్ధభూమిలో కాలిబంట్లు, గుఱ్ఱపు రౌతులు, గజారోహకులు, రథికులు, మహారథికులు - ఒకరిపై ఒకరు భయంకరంగా బాణాలు ప్రయోగించుకొంటున్నారు. గదలతో కొట్టుకొంటున్నారు. ఖడ్గాలతో కవచాలను చీల్చివేస్తున్నారు. ఈటెలతో పొడుచుకొంటున్నారు. గొడ్డళ్లతో నరుకుకొంటున్నారు. రోకళ్లతో బాదుకొంటున్నారు. ఇనుప గుదియలతో మోదుకొంటున్నారు. చక్రాలను విరుస్తున్నారు. బరిసెలతో కుమ్ముకొంటున్నారు. శూలాలతో గుచ్చుకొంటున్నారు. కొందరు గుఱ్ఱాలపై కురికి తోకలు నరుకుతున్నారు. కొందరు ఏనుగుల మీదికి దూకి తొండాలు ఖండిస్తున్నారు. మెడలు, మెదడులు, నడుములు, నాసికలు త్రెంచివేస్తున్నారు. పాదాలు విరుస్తూ, ప్రక్కలు చరస్తూ, చేతులు త్రెంచివేస్తూ, అవయవాలను త్రుంచివేస్తూ, రథాలను నుగ్గునుగ్గు చేస్తూ, రథికులను నేలకూలుస్తూ, సారథులను చంపుతూ, ఛత్రాలను నురుమాడుతూ, చామరాలను తురుమాడుతూ పరస్పరం సంకులసమరం సాగించారు. వింటినారులను త్రెంపివేశారు. ధనుస్సులను విరుగ గొట్టారు. ఉభయసైన్యాలలో గుఱ్ఱాలు, ధ్వజాలు, సారథులు, రథికులు, రథాలు, నేలకూలుతున్నాయి. పాదాలు, మోకాళ్ళు, పిక్కలు, చేతులు, తలకాయలు తెగిపోతున్నాయి. రణరంగమంతా నెత్తురుతో మాంసంతో మేదస్సుతో తడిసి బురద అయింది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

చ. సమజయమున్ సమాపజయ సామ్య పరిశ్రమమున్ సమోరు వి
క్రమము సమాస్త్రశస్త్రబల గర్వము నై కడు ఘోరభంగి నా
నముచి విరోధి సైన్య గణనాథులతోడ నిశాచరేశ్వ రో
త్తములు దురంబు సేసి రొగిఁ దార్కొని వృత్రుబలంబు ప్రాపునన్. 371

* దేవదానవుల సైన్యాలు రెండూ సమానమైన పరాక్రమం కలవి. సమానమైన యుద్ధనైపుణ్యం కలవి. సమానమైన శస్త్రాస్త్ర సముదాయం కలవి. అందువల్ల జయాపజయాలుకూడా సరిసమానంగానే ఉన్నాయి. దేవేంద్రుని సేనానాయకులతో తలపడి వృత్రాసురుని అండదండలు గల రాక్షస సేనానాయకులు ఘోరాతి ఘోరంగా పోరాడసాగారు.

వ. అప్పుడు. 372

లయగ్రాహి.

మొత్తముగఁ బాఱు పెనునెత్తురు మహానదులఁ, దత్తఱముతో నుఱికి కుత్తుకలు మోవన్
జిత్తముల నుబ్బి వెస నెత్తుకొను భూతముల, నత్తుకొని శాకినులు జొత్తిలెడి మాంసం
బుత్తలముతో మెసఁగి నృత్తములు సేయు మద, మత్తఘన డాకినులు నృత్తగతిఁ బ్రేవుల్
బిత్తరములం దిగిచి మెత్తమెదడుల్ మొనసి, గుత్తగొనుచుండ భయవృత్తిఁ గల నొప్పెన్. 373

* ఆ సమయంలో రణరంగమంతటా రక్తనదులు ప్రవహించాయి. పెనుభూతాలు కుత్తుకలోతు నెత్తురు ప్రవాహాలలో దుమికి విచ్చలవిడిగా విహరింపసాగాయి. శాకినులు మాంసం కండలు కడుపులనిండా భుజిస్తూ నృత్యం చేశాయి. మదంతో మైమరచిన డాకినులు ప్రేవుల దండలు మెడలనిండా ధరించి మెత్తని మెదళ్లు మెక్కుతూ మిక్కిలి భయంకరంగా గంతులు వేశాయి.

వ. ఇట్లు దేవదానవులు నర్మదాతీరంబునఁ గృతయుగంబునం దలపడి, త్రేతాయుగంబుఁ జొచ్చునంత కాలంబుఁ బోరు దారుణంబుగాఁ జేయుచుండ, నంత వృత్రాసురు భుజబలంబు పెంపునఁ దెంపుఁజేసి కంపింపక నిలింపులపై రక్కసులు గుంపులై సొంపుపెంపు చూపి, మహావృక్ష పాషాణ గిరిశిఖరంబులు వర్షించిన. 374

* ఈ విధంగా నర్మదానదీతీరంలో కృతయుగంలో ప్రారంభమైన దేవదానవుల పోరాటం త్రేతాయుగం ప్రవేశించే పర్యంతమూ భయంకరంగా సాగుతూనే ఉంది. వృత్రాసురుని బాహుబలసంపదతో పెంపొందిన రక్కసి గుంపులు తెంపుచేసి విజృంభించి దేవతలమీద పెద్ద పెద్ద వృక్షాలూ, బండలూ, కొండ శిఖరాలూ కురిపించాయి.

మ. గిరి పాషాణ మహీజముల్ గురియఁగా గీర్వాణు లన్నింటి ని
ష్ఠుర నారాచపరంపరల్ పఱపుచున్ జూర్ణంబుఁ గావింప ని
ర్భరలీలం దమచేయు సత్త్వములు దోర్భంగంబులై పోవఁగాఁ
దెరలెన్ రాక్షస యోధవీరుల మదోద్రేకంబు సంఛిన్నమై. 375

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* రాక్షసులు కొండలూ బండలూ చెట్లు తమమీద వర్షిస్తూ ఉంటే దేవతలు కఠోరమైన బాణసమూహాలు ప్రయోగించి వాటిని ముక్కలు ముక్కలుగా ఖండించారు. ఈ విధంగా తమ బల ప్రయోగాలన్నీ భగ్నం కాగా దానవసేనాపతులు మదోద్రేకంతో మరింత చెలరేగారు.

క. ప్రచురముగ రాక్షసావళి, ఖచరులపై నేయు నిబిడకాండావళి దు
ర్వచనుఁ డెడ నాడు మాటలు, సుచరిత్రుని యందుఁ బోలెఁ జొరవయ్యె నృపా! 376

* సురసైన్యాల మీద అసురవీరులు ఎడతెరిపి లేకుండా శరపరంపరలు కురిపించారు. ఐతే సజ్జనుల విషయంలో దుర్జనుల దూషణలు లాగా రాక్షసుల బాణాలు దేవతలను స్పృశింపలేక వృథా అయిపోయాయి.

వ. అప్పుడు. 377

వనమయూరము.

అంత సురలేయు నిబిడాస్త్రములపాలై, పంతములు దక్కి హత పౌరుషముతో ని
శ్చింతగతి రక్కసులు సిగ్గుడిగి భూమిం, గంతుగొని పాఱి రపకారపరు లార్వన్. 378

* ఆ సమయంలో మళ్లీ దేవతలు దానవులమీద నిర్విరామంగా శస్త్రాస్త్రాలు గుప్పించారు. ఆ దెబ్బకు రాక్షసులు తట్టుకోలేక పంతాలూ పౌరుషాలూ వదలి సిగ్గువిడిచి తోకలు ముడిచి పరాజితులై పారిపోయారు. వారిని చూచి దేవతలు అవహేళనగా కేకలు వేశారు.

క. కొండలఁ బోలెడు రక్కసు, లొండొరులం గడవఁ బాఱి రుక్కఱి పటు కో
దండముఖ సాధనంబులు, భండనమున వైచి దివిజపతు లార్వంగన్. 379

* కొండలవంటి ఉద్దండులైన రాక్షసులు పౌరుషం కోల్పోయి ధనుర్బాణాలు వదలిపెట్టి కదనరంగం నుంచి పారిపోవటం చూచి వేల్పులు వేళాకోళం చేస్తూ పెద్దగా అట్టహాసాలు చేశారు.

వ. ఇట్లు సమరతలంబు వాసి తన ప్రాపు మాసి, తీసి పఱచుచుండు దండనాయకులం జూచి, యకుటిలమతిం బకబక నగి, వృత్రాసురుం డిట్లనియె. 380

* ఈ ప్రకారంగా తన అధీనంలోని దానవ సేనానాయకులు రణరంగాన్ని పరిత్యజించి పారిపోవటం చూచి వృత్రాసురుడు పకపక నవ్వుతూ ఇలా అన్నాడు.

ఉ. క్షుల్లకవృత్తి మీ కగునె? శూరుల కిమ్మెయి కీర్తి భోగముల్
గిల్లగఁ జేయు చావు మదిఁ గోరినవారల కైనఁ గల్గునే?
తల్లడ మంది యీ సమరధర్మము మాని తలంగఁ బాడియే?
మల్లుఁడు దుర్దమ ప్రథనమత్తుని వృత్రుని ప్రాపెఱుంగరే? 381

* మీరు వీరాధివీరులు. ఈ విధంగా పారిపోవటం నీచమైన కార్యం. ఇది మీకు తగనిపని. యశస్సునూ భోగాన్నీ కోకొల్లలుగా ఇచ్చే ఇటువంటి వీరమరణం ధీరులైనవారికి మాత్రమే ప్రాప్తిస్తుంది. కాని ఇతరులు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కావాలని కోరిన వచ్చేది కాదు. యుద్ధధర్మాన్ని త్రోసి పుచ్చి ఈ విధంగా పిరికిపందలై రణరంగం నుంచి పారిపోవటం వీరోచితమైన కార్యం కాదు. సంగర రంగంలో సాటిలేని మేటివీరుడైన ఈ వృత్రుని శక్తి సామర్థ్యాలు మీకు తెలియవా?

క. చావు ధ్రువమైన ప్రాణికిఁ, జావులు రెం డరసికొనుఁడు సమరమునందున్
భావింప యోగమందును, జావంగా లేని చెడుగుచావుం జావే? 382

* ఈ ప్రపంచంలో పుట్టిన ప్రతిఒక్కడూ ఎప్పుడో ఒకప్పుడు మరణించక తప్పదు. కాని రెండు విధాలైన చావులే ఉత్తమమైనవి. ఒకటి రణరంగంలోనూ, రెండవది యోగమార్గంలోనూ. ఈ రెండూ కాక మరొక విధమైన చావు చావటం నీచాతి నీచం.

వ. అని వాసుదేవ తేజోవిశేష విశేషితులై దావానలకీలలం బోలె వెలుంగుచు వెఱచి వెన్నిచ్చి పాఱెడు నసురుల వెనుకొని తఱుము సురవీరులం జూచి హుంకరించి, స్వర్గానుభవంబున నిచ్చలేకుండె నేని మదవలోకన స్పర్శన మాత్రంబు ముందర నిలుతురుగాక అని యేచి కల్పాం తానల్ప ఘనఘనా టోపంబునుం బోలెఁ గఠోర కంఠ హుంకార తర్జనంబులం గర్జిల్లుచుఁ, బ్రళయకాల పవనపరిభాసిత మహాశిఖి శిఖావళులం దృణీకరించు కుటిలావలోకనంబుల నాలోకించుచుం, గాల పరిపక్వ లీలా లోలుండైన శూలిపోలిక నాభీలమూర్తియై సకల జీవభార భరణ దుర్భర భగ్న బ్రహ్మాండ భాండ మహాధ్వానంబు భంగి నాస్ఫోటించిన. 383

* ఈ విధంగా వాసుదేవుని తేజోవిశేషం వల్ల దావాగ్నిజ్వాలలవలె వెలుగుతూ అసురసైనికుల వెంటబడి తరుముతున్న అమర వీరులను ఆలోకించి వృత్రాసురుడు అహంకారముతో హుంకారం చేసి ఇలా అన్నాడు. "ఓరీ! మీకు నాలుగు కాలాలపాటు స్వర్గంలో సుఖంగా జీవించాలని కోరిక లేకపోతే రండి. నా ముందుకు వచ్చి నిలబడండి. నన్ను మార్కొనండి" అంటూ ఆ దానవవీరుడు కల్పాంత కాలమేఘం లాగా గంభీర కంఠస్వరంతో కఠోరంగా గర్జించాడు. ప్రళయకాల ప్రభంజనంవల్ల భగభగ మండే అగ్నికీలలను తృణీకరించే కుటిల వీక్షణాలు ప్రసరింపజేస్తూ లయకాల మహారుద్రునివలె రౌద్రాకారం ధరించి మహోద్రేకంతో బ్రహ్మాండ భాండం బద్దలయ్యేటట్లు భుజాస్ఫాలనం చేశాడు.

ఉ. కూడె జగంబు లన్నియును గ్రుంకిరి సూర్య సుధాంశు; లద్రు లూ
టాడె, నభస్థలం బగిలె, నంబుధు లింకె, నుడుగ్రహాళి ప
ట్టూడె, వడిం దిశల్వగిలె, నుర్వర గ్రుంగె, నజాండభాండ మ
ల్లాడె, విధాత బెగ్గడిలె నార్చుచు వృత్రుఁడు బొబ్బవెట్టినన్. 384

* ఈ విధంగా వృత్రాసురుడు భుజం చరిచి పెద్దగా అరిచాడు. ఆ మహాధ్వనికి లోకాలన్నీ చీకాకు పడ్డాయి. సూర్యచంద్రులు అస్తమించారు. పర్వతాలు ఊగిసలాడాయి. గగనం బద్దలైంది. సముద్రాలు అల్లకల్లోల మయ్యాయి. నక్షత్రాలూ, గ్రహాలూ, పట్టుతప్పాయి. దిక్కులు దద్దరిల్లాయి. భూమి క్రుంగింది. బ్రహ్మాండభాండం అల్లాడింది. విధాత తల్లడిల్లాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

లయగ్రాహి.

కూలిరి వియచ్చరులు, సోలిరి దిశాధిపులు, వ్రాలి రమరవ్రజము, దూలి రురగేంద్రుల్,
ప్రేలిరి మరుద్గణము, జాలిగొని రశ్వినులు, కాలుడిగి రుద్రు లవలీలఁ బడి రార్తిన్
వ్రేలిరి దినేశ్వరులు, కీ లెడలి నట్లు సుర, జాలములు పెన్నిదుర పాలగుచు ధారా
భీల గతితోడఁ దమ కేలిధనువు ల్విడిచి, నేలఁబడి మూర్ఛలను దేలిరి మహాత్మా! 385

* ఆ రాక్షసరాజు పెనుబొబ్బకు వియచ్చరులు నేల కూలారు. దిక్పాలకులు సోలారు. వేలుపులు వ్రాలారు. నాగులు తూలారు. మరుద్గణాలు ప్రేలారు. అశ్వినీ కుమారులు దిగులుపడ్డారు. రుద్రగణాలు కాలు కదపలేక జారిపడ్డారు. ద్వాదశాదిత్యులు కీలూడి వ్రేలాడారు. సురసైనికులు పెద్దనిద్దుర ముసించినట్లు చేతిలోని విల్లంబులు జారవిడిచి పుడమిపై బడి మూర్ఛిల్లారు.

వ. ఇట్లు కఠోర కంఠనాదం బొనర్చిన నశనిపాతంబునం గూలు ప్రాణిచయంబు భంగి నంగంబు లెఱుంగక రణరంగంబునం బడి మూర్ఛిల్లిన, దివిజరాజసైన్యంబుల వృత్రాసురుండు సంగరరంగ దుర్దముండై మహీవలయంబు పదాహతంబుల గజగజ వడంక, నిశితశూలంబు కేల నంకింపుచు, మదించిన భద్రమాతంగంబు కమలవనంబు సొచ్చి, మట్టిమల్లాడు విధంబున నిమీలితాక్షుం డగుచుఁ, బదతలంబుల రూపంబులు మాయం జమురుచు, వెక్కసంబుగఁ గ్రీడించు వానింగని వజ్రి వజ్ర శతోపమ నిష్ఠుర గదాదండం బాభీల భంగిఁ బ్రళయకాల మార్తాండ చండపరివేష ఘోరంబుగాఁ ద్రిప్పి వైచిన. 386

* ఈ ప్రకారంగా కర్ణకఠోరమైన వృత్రాసురుని కంఠస్వరాన్ని విని పిడుగుపాటున నేలగూలిన ప్రాణి సమూహంలాగా దేవేంద్రుని సైన్యాలు ఒడలు తెలియక రణరంగంలోపడి మూర్ఛిల్లాయి. సాటిలేని సమర వీరుడైన వృత్రుడు కేల శూలం ధరించి మదపుటేనుగు కమల వనంలో ప్రవేశించినట్లు సంగర రంగంలో సంచరించాడు. కన్నులు మూసుకొని కదన భూమిలో తిరుగుతున్న ఆ దాన వేంద్రుని పాదాలక్రింద పడి దేవతల దేహాలు నలిగిపోసాగాయి. ఈ విధంగా విశృంఖలంగా విహరిస్తున్న ఆ వీరుణ్ణి వీక్షించి ఇంద్రుడు వంద వజ్రాయుధాలశక్తి గల తన గదాదండాన్ని గ్రహణకాలంలో భానుని చుట్టూ వరద గుడి కట్టినట్లు గిరగిర త్రిప్పుతూ వృత్రునిపైకి విసిరివేశాడు.

మ. అది మింటం బెనుమంట లంటఁ బఱపై యాభీల వేగంబునన్
గదియన్ వచ్చిన లీల వామకర సంక్రాంతంబు గావించె బె
ట్టిదుఁడై చేరి సురారి దానిఁ గొని కాఠిన్యోరు పాతంబులం
జదియన్ మోఁదె గజేంద్ర మస్తకము నుత్సాహైక సాహాయ్యుఁడై. 387

* ఇంద్రుని గద గగనమండలం నిండా పెనుమంటలు గ్రక్కుతూ మహావేగంతో వచ్చి దనుజేంద్రుని తాకింది. వృత్రాసురుడు ఆ గదా దండాన్ని ఎడమచేతితో అవలీలగా పట్టుకొని ఇంద్రుని వాహనమైన ఐరావతం కుంభస్థలం మీద గట్టిగా ఒక్క పెట్టు పెట్టాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఆ. అగ్గజంబు కులిశహతిఁ గూలు కులమహీ, ధ్రంబు వోలె రక్తధార లురల
మస్తకంబు పగిలి మదమఱి జిర జిర, తిరిగి విఱుగు సూపి తెరలి పఱచె. 388

* ఆ దెబ్బకు ఐరావతం తల బద్దలై నెత్తురు చిమ్మింది. వజ్రాయుధం దెబ్బతిన్న పర్వతం వలె ఆ వెల్లయేనుగు తల్లడిల్లి గిర గిర తిరిగి భయంతో పరుగు తీసింది.

ఉత్సాహవృత్తము.

గజము దెరలి దాని కొఱలి గర్జ లిడుచుఁ బాఱఁగా
భజన నింద్రుఁ డంకుశమునఁ బట్టి బిట్టు నిల్పుచున్
నిజసుధార సైకపాన నిర్లయార్ద్ర కరమునన్
ఋజుత మీఱ నిమిరె నపుడు రీతి మెఱసి క్రమ్మఱన్. 389

* ఈ విధంగా దెబ్బతిని బెదరి గుండె చెదరి పారిపోతున్న ఐరావతాన్ని దేవేంద్రుడు అంకుశంతో అదుపులోకి తెచ్చి ఆపాడు. అమృత రసాన్ని ఆస్వాదించే తన చల్లనిహస్తంతో ఆ ఐరావతాన్ని మెల్లగా నిమిరాడు.

వ. ఇ వ్విధంబున నైరావతంబును సేదదేర్చుచు, నెదుర నిలుచున్న భిదుర పాణింగని, తోఁబుట్టువుం జంపిన తెంపు దలంచి, మోహశోకంబున విపర్యాసంబుగా నవ్వుచు నాహవకామ్యార్థియై వృత్రుం డిట్లనియె. 390

* ఈ ప్రకారంగా ఐరావతాన్ని తన చేతితో నిమురుతూ సేద తీరుస్తున్న దేవేంద్రుణ్ణి ఆ వృత్రాసురుడు చూచాడు. తన తోబుట్టువైన విశ్వరూపుణ్ణి మట్టు పెట్టినవాడు వీడే కదా అని పట్టరాని దుఃఖం వచ్చింది. ఆగ్రహావేశంతో వికటాట్టహాసం చేస్తూ అసురేంద్రుడు అమరేంద్రునితో ఇలా అన్నాడు.

శా. నాకుం బెద్దయు నీకు సద్గురువు దీనవ్రాత రక్షున్ శుభా
లోకుం జంపితి విట్లు పాపమతివై లోభంబుతో ని య్యెడన్
లోకుల్ నవ్వఁగ మద్భుజాపటిమకున్ లోనైతి వీ శూలమం
దాకంపింపఁగ నిన్నుఁగ్రుచ్చి ఋణముక్తాత్ముండనై పేర్చెదన్. 391

* "నాకు అన్నగారు; నీకు గురువుగారు; దీనజనరక్షకుడు; ఎల్లరకూ మేలుకూర్చే చల్లని చూపులవాడు, విశ్వరూపుడు. అటువంటి మహానుభావుణ్ణి దుర్బుద్ధితో హత్యచేసిన పాపాత్ముడవు నీవు. ఈనాడు ఇక్కడ చేవదక్కి నా బాహు పంజరంలో చిక్కి పదిమందిలో నవ్వుల పాలయినావు. ఇదిగో ఈ నా శూలాన్ని దడ దడ కొట్టుకొంటున్న నీ గుండెల్లో గ్రుచ్చి మా అన్నగారి రుణం తీర్చుకొంటాను.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. ఎట్టి తులు వైనఁ గానీ, నెట్టనఁ దన బ్రతుకు కొఱకు నీవలె గురువుం
జుట్టమునుఁ బుణ్యు బ్రాహ్మణుఁ, బట్టి వధింపంగఁ గలఁడె? పశువుంబోలెన్. 392

* ఎటువంటి నీచాతినీచుడైనా నీలాగా కుటిలబుద్ధితో ఆచార్యుణ్ణి అందులో ఆత్మబాంధవుణ్ణి పుణ్యమూర్తిని భూసురవర్యుణ్ణి పట్టుకొని పశువును కోసినట్లు గొంతుకోసి చంపుతాడా?

చ. దయయును సత్యమున్ విడిచి ధర్మము మాని యశంబుఁ బాసి శ్రీ
జయములఁ బాఱఁదోలి పురుషత్వము గానక లోకనింది తా
హ్వయుఁ డగువాని చావునకు నార్యులు గుందుదురే? సృగాలముల్
ప్రియమున నంటునే శవముఁ? బ్రేలక చేరునె? కంక గృధ్రముల్. 393

* ఓరీ! ఇంద్రా! దయాదాక్షిణ్యాలు కోల్పోయి, సత్యాన్ని పరిత్యజించి, ధర్మాన్ని విడిచి, కీర్తిని పోగొట్టుకొని, సిరిసంపదలను దూరం చేసుకొని పౌరుషాన్ని పారదోలి పదిమంది చీవాట్లు పెట్టే పాడు పని చేశావు. ఇటువంటి నీచుడ వయిన నీ చావుకు సజ్జనులైన వారెవ్వరును బాధపడరు. నిర్భాగ్యుడవైన నీ మృతకళేబరాన్ని నక్కలు కూడా ముట్టుకోవు. కాకులు, గ్రద్దలు సైతం అంటుకొనవు.

క. నిక్కమగు పాపములచేఁ, జిక్కితివి నిశాత శూల శిఖరాగ్రమునన్
మ్రక్కించి నీదు మాంసము, నక్కలుఁ గుక్కలును జేరి నమలఁగఁ జేతున్. 394

* ఓరీ! నీవు చేసిన పాతకానికి ఫలితంగా నా చేతిలో చిక్కావు. ఇదిగో! ఈ పదునైన శూలాగ్రాన్ని నీ గుండెల్లోకి దింపి నిన్ను చంపి, నీ మాంసం ముక్కలను నక్కలకూ, కుక్కలకూ వెదజల్లుతాను.

ఉ. దీకొని నీకు నేఁ డిచట దిక్కని వచ్చిన వారు గల్గిరే
నేకమతిం బిశాచముల కెల్లను దృప్తిగ మన్నిశాత శూ
లైక మహాగ్నికీలల ననేకవిధంబుల సోమయాజి నై
మేకలఁ జేసి వేల్చెద నమేయ మదోద్ధతి వ్రాలి యియ్యనిన్. 395

* నీకు దిక్కున్నవా డెవడైనా ఉంటే ఇక్కడికి రమ్మను. దుర్వారమైన గర్వోద్రేకంతో కదనరంగంలో దూకి నా పదునైన శూలం అంచున భగ భగ మండే అగ్ని జ్వాలలలో సోమయాజి మేకలను వేల్చినట్లు నిన్ను వేల్చి పిశాచాల కన్నింటికీ తృప్తిగా విందుచేస్తాను.

క. కాక నను గులిశధారల, దీకొని నిర్జింపఁ గలిగి తేనియు భూతో
ద్రేకంబు సేసి శూరుల, ప్రాకట పదపద్మ ధూళి భాగం బగుదున్. 396

* ఒకవేళ ఎదుర నిల్చి వాడిగల వజ్రాయుధంతో నీవే నన్ను నిర్జింప గలిగినట్లయితే ఈ పంచభూతాలలో కలిసిపోయి రణవీరుల పవిత్ర పాద పద్మపరాగంలో భాగం సంపాదించుకొని కృతార్థుణ్ణి అవుతాను.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సీ. సందేహ మేటికి జంభారి! వేవేగ భిదురంబు వ్రేయు మాభీలభంగి
నతిలోభి నడిగిన యర్థరాశియుఁబోలెఁ గడపకు మిది వృథ గాదు సుమ్ము,
మురమర్దనుని తేజమున నా దధీచి వీర్యాతిశయంబుల నధికమైన
యదిగాన హరిచే నియంత్రి తోన్నతుఁడ వై గెలువుము శత్రుల గీ టడంచి

ఆ. యెందు గలఁడు విష్ణుఁ డందు జయశ్రీలు, పొందు గాఁగ వచ్చి పొందుచుండుఁ,
గాన భక్త వరదుఁ గమలాక్షు సర్వేశు పదములందు మనము పదిలపఱుతు. 397

* ఓరీ! జంభారీ! ఇంకా సందేహిస్తా వెందుకు? అతిశీఘ్రంగా నీ భయంకరమైన వజ్రాయుధాన్ని నామీద ప్రయోగించు. అత్యంత లోభబుద్ధి గలవానిని అర్థించిన అర్థరాశి వలె నీ వజ్రాయుధం వ్యర్థం కాదు. ఎందుకంటే విష్ణుదేవుని తేజస్సుతోనూ, దధీచి మహర్షి తపశ్శక్తి తోనూ నీ వజ్రం శక్తి సంపన్నమై ఉన్నది. అందువల్ల శ్రీహరి ప్రోత్సాహంతో పోటుబంటువై నీ శత్రుణ్ణి ఈ వృత్రుణ్ణి జయించు. విష్ణువు ఎక్కడ ఉంటాడో విజయలక్ష్మి అక్కడే విరాజిల్లుతుంది. నేను భక్త వరదుడూ, పంకజాక్షుడూ అయిన భగవంతుని పాదపద్మాల యందు ఇదిగో నా హృదయాన్ని పదిలపరచు కొంటున్నాను.

వ. ఇట్లు వజ్రధారలం ద్రెంపఁబడిన విషయ భోగంబులు గల వాఁడనై శరీరంబు విడిచి, భగవ ద్ధామంబునుం బొందెద. నారాయణుని దాసుండ నైన నాకు స్వర్గమర్త్య పాతాళంబులం గల సంపద్భోగంబులు నిచ్ఛయింపఁబడవు. త్రైవర్గికాయాస రహితం బైన మహైశ్వర్యంబు ప్రసాదించుం గావున ననుపమేయం బైన భగవత్ప్రసాదం బన్యుల కగోచరంబు. అ ద్దేవుని పాదైక మూలంబుగా నుండు దాసులకు దాసానుదాసుండనై యున్నవాఁడ అని యప్పరమేశు నుద్దేశించి. 398

* ఇప్పుడు నీ వజ్రాయుధం వ్రేటుకు నా సంసార బంధాలన్నీ తెగిపోతాయి. పాంచభౌతికమైన ఈ శరీరాన్ని పరిత్యజించి సర్వేశ్వరుని సన్నిధికి చేరుకుంటాను. నేను నారాయణ భక్తి పరాయణుడును, నాకు స్వర్గ మర్త్య పాతాళ లోకాలలో గల భోగభాగ్యాలు ఏవీ రుచింపవు. ధర్మార్థ కామాల జంజాటాలు ఏమాత్రం లేని మహైశ్వర్యాన్ని ప్రసాదించే భగవంతుని అనుగ్రహం అనుపమాన మైనది. అన్యులకు అగోచరమైనది. నేను ఆ దేవాదిదేవుని పాదాలు సేవించే దాసులకు దాసాను దాసుడను". - అని వృత్రాసురుడు పరమేశ్వరుణ్ణి ఈ విధంగా ధ్యానించాడు.

చ. అరయఁగ భక్తపాలనము లైన భవచ్చరితంబు లాత్మ సం
స్మరణము సేయ వాక్కు నిను సన్నుతి సేయ శరీర మెల్లఁ గిం
కర పరివృత్తి సేయ మదిఁ గాంక్ష యొనర్చెదఁ గాని యొల్ల నే
నరిది ధ్రువోన్నత స్థలము నబ్జజు పట్టము నింద్ర భోగమున్. 399

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* స్వామీ! నా హృదయం భక్తులను పరిపాలించే భవదీయ సద్గుణ సముదాయాన్ని సర్వదా సంస్మరణం చేయాలి. నా వాక్కు నిన్నే ఎల్లప్పుడూ సన్నుతించాలి. నా శరీరం నిత్యమూ నీకు సేవచేయాలి. ఇదే నా కోరిక. ఇంతకు మించి నేను ధ్రువలోకాన్ని గాని, ఇంద్ర భోగమునుగాని కాని, బ్రహ్మపదాన్ని గాని ఆశించను.

ఉ. ఆఁకలి గొన్న క్రేపులు రయంబున నీఁకలు రాని పక్షులుం
దీకొని తల్లికిన్ మఱి విదేశగతుండగు భర్త కంగజ
వ్యాకులచిత్త యైన జవరాలును దత్తఱ మందు భంగి నో
శ్రీకర! పంకజాక్ష! నినుఁ జేరఁగ నామది గోరెడుం గదే! 400

* శ్రీహరీ! పుండరీకాక్షా! ఆకలితో అలమటించే లేగదూడలు గోమాత కోసం ఎదురు చూస్తున్నట్లుగా, ఈకలు రాని పక్షిపిల్లలు తమ తల్లిరాక కోసం నిరీక్షిస్తున్నట్లుగా, విరహవ్యాకుల అయిన జవరాలు విదేశగతుడైన పతికోసం ప్రతీక్షిస్తున్నట్లుగా నీకోసం నీ సమాగమం కోసం నా హృదయం ఉవ్విళ్లూరు తున్నది.

క. నాకును సఖ్యము పుణ్య, శ్లోకులతోఁగాని తత్త్వశూన్యులు సంసా
రైక విమోహులతోడం, గాకుండ నొనర్పు మయ్య! కంజదళాక్షా! 401

* ఓ పుండరీకాక్షా! పుణ్యాత్ములైన మహనీయులతో మాత్రమే నాకు మైత్రి ప్రాప్తించేటట్లు అనుగ్రహించు. తత్త్వజ్ఞానం లేనివారితోనూ, సంసార బంధాలలో చిక్కుకున్న వారితోను నాకు ఎటువంటి సంబంధమూ కలుగకుండేటట్లు కటాక్షించు.

మహాస్రగ్ధర.

హరి పై సర్వాత్ముపై నత్యగణితగుణుపై నంతరంగంబు పర్వన్
సరిమేనుప్పొంగఁ జావుం జయమును సరిగా సంతసం బందుచుం భీ
కరుఁడై కాలాగ్ని వోలెన్ గనలుచుఁ గవిసెన్ గర్వదుర్వారుఁడై దు
ర్భరలీలం భూమి గంపింపఁగ దిశ లద్రువన్ భండనోద్దండవృత్తిన్. 402

* ఈ విధంగా వృత్రాసురుడు అనంతకల్యాణగుణుడూ, సర్వాంతర్యామి ఐన శ్రీహరిపై తన మనస్సు లగ్నం చేశాడు. సంతోషంతో శరీరమంతా పొంగిపోగా రణరంగంలో సంభవించే జయమూ, చావూ సమానమే అని భావించాడు. గర్వోద్రేకంతో ప్రళయాగ్నిలాగా భగభగ మండుతూ సంగ్రామరంగంలో దుమికికాడు. అతడి భయంకరాకారానికి భూమి కంపించింది. దిక్కులు దద్దరిల్లాయి.

క. దొరకొని ప్రళయోదకమున, హరిపైఁ గైటభుఁడు గవియు హుంకారమునన్
సురనాథు మీఁద వృత్రా, సురుఁడు మదోద్వృత్తి నడచె శూలాయుధుఁడై. 403

* కల్పాంతకాలంలో సముద్రజలాలపై కైటభుడనే రాక్షసుడు శ్రీమహావిష్ణువుపై దుమికిన మాదిరిగా వృత్రాసురుడు రోషావేశంతో శూలాన్ని ధరించి ఇంద్రునిపైకి కుప్పించి దూకాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

శా. కల్పాంతాగ్నియుఁబోలె నుల్క లెగయంగా ద్రిప్పుచున్ దీన నో
యల్పా! చావు మటంచు శూలము రయంబారంగఁ బై వైచినం
బోల్పం గోటిరవి ప్రకాశత దివిం బోవంగ వీక్షించి యా
వేల్పుల్పొంగఁగ వజ్రధారఁ దునిమెన్ విన్నాణ మొప్పారఁగన్. 404

* వృత్రాసురుడు శూలాన్ని "ఓరీ ! ఇంద్రా! చావు"అంటూ ఇంద్రుని పైకి విసిరాడు. గిర గిర తిరుగుతూ, నిప్పులు చెరుగుతూ ప్రళయాగ్నిజ్వాలలు గ్రక్కుతూ కోటిసూర్యుల కాంతితో తన పైకి వస్తున్న ఆశూలాన్ని దేవేంద్రుడు వజ్రాయుధంతో నేర్పుగా ఖండించాడు. అది చూచి దేవతలంతా ఆనందంతో పొంగిపోయారు.

ఆ. శూల మప్పు డతఁడు స్రుక్కఁగ ఖండించి, పూని తోన కదిసి భుజముఁ ద్రుంచె,
నసుర గనలి యేకహస్తుఁడై పరిఘంబు, గొని మహేంద్రుఁ గిట్టి హనువు లడిచె. 405

* ఇంద్రుడు దనుజేంద్రుని శూలాన్ని ఖండించి ఆ వజ్రాయుధం తోనే అతని హస్తాన్ని కూడా నరికి వేశాడు. అప్పుడు వృత్రుడు ఆగ్రహోదగ్రుడై ఒంటిచేతితో పెద్ద ఇనుపగుదియ పట్టుకొని దేవేంద్రుని మీదికి ఉరికాడు.

వ. ఇట్లు ప్రళయకాల భీషణ పరివేష పోషంబుగా రోషంబునం బరిఘంబు ద్రిప్పి, కుప్పించి, గజ కుంభస్థలంబు భగ్నంబు సేసి యింద్రు హనుప్రదేశంబును నిష్ఠురాహతి నొప్పించిన. 406

* ఈ విధంగా విజృంభించి ప్రళయకాలంలో సూర్యమండలాన్ని చుట్టుకొని ఉన్న పరివేషంలాగా ఇనుపగుదియను గిరగిర త్రిప్పుతూ ఐరావతం కుంభస్థలం మీద గట్టిగా ఒక్క పెట్టు పెట్టి ఇంద్రుని చెంపమీద పెళ్లుమని బాదాడు.

క. గజము మద ముడిగి తిరుగుచు, గుజగుజనై గీఁకవెట్టఁ గులిశము నేలన్
భజన చెడి విడిచె నింద్రుఁడు, గజిబిజితో బెగడె నసురకడిమి జగంబుల్. 407

* ఇనుపగుదియ దెబ్బకు ఇంద్రుని వెల్లయేనుగు తల్లడిల్లి గీ పెట్టింది. ఇంద్రుడు సొమ్మసిల్లి దిమ్మదిరిగి వజ్రాయుధం జారవిడిచాడు. వృత్రాసురుని పరాక్రమానికి జగములు బెగడొందాయి.

క. గరుడుఁడు వొదివిన నాగము, కరణిన్ వృత్రాసురేంద్రు కడిమికి లోనై
తిరుగుడు వడ్డ హరిం గని, పురపుర నాహా! యటంచుఁ బొగిలె జగంబుల్. 408

* గరుత్మంతుని బారి పడిన కాలసర్పం లాగా వృత్రాసురుని పరాక్రమానికి లోబడిన ఇంద్రుని దురవస్థ చూచి ముల్లోకాలు "అయ్యో" అని విచారించాయి.

వ. అప్పుడు. 409

తే. గజముపాటుఁ జూచి కడు దీనగతిఁ జూచి, పవి కరంబు జాఱి పడుటఁ జూచి
యుద్ధధర్మ మెఱిఁగి యున్న శత్రునిఁ జూచి, సిగ్గుతోడ వజ్రి శిరము వంచె. 410

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఆ సమయంలో తన వాహనమైన ఐరావతం భంగపాటు చూసి, తన దైన్యస్థితి చూసి, తనచేతిలోని ఆయుధం జారి పడిపోవటం చూసి యుద్ధ ధర్మాన్ని గుర్తించి తన పైకి దూకకుండా నిబ్బరంగా నిలబడి ఉన్న శత్రువును చూచి దేవేంద్రుడు సిగ్గుతో శిరస్సు వంచుకొన్నాడు.

వ. ఇట్లు యుద్ధంబున శత్రుసన్నిధిం గరంబు జాఱిపడిన వజ్రంబుఁ బుచ్చికొనక నివ్వెఱపడి, లజ్జించి యున్న పాకశాసనుంజూచి వృత్రుం డిట్లనియె. 411

* ఈ విధంగా సిగ్గుపడి యుద్ధభూమిలో విరోధిముందు చేజారి క్రిందపడిన తన వజ్రాయుధాన్ని తిరిగి అందుకోకుండా నివ్వెర పాటుతో నిలబడిఉన్న ఇంద్రుణ్ణి చూచి దానవేంద్రుడు ఇలా అన్నాడు.

క. దురమునఁ గైదువు వదలిన, శరణన్నను వైరిజనులఁ జంపము మది ని
వ్వెఱఁగొందనేల? కులిశము, కర మరుదుగఁ బుచ్చికొనుము కాచితి నింద్రా! 412

* ఇంద్రా! భయపడకు. నీకు అభయ మిస్తున్నాను. రణరంగంలో ఆయుధం విడిచి ఉన్నప్పుడూ, "శరణు"అన్నప్పుడూ వీరులైన వారు శత్రువును సంహరింపరు. సిగ్గుపడకు. నీ ఆయుధాన్ని నీవు తీసుకో.

సీ. వజ్రంబు గైకొని వైరి నిర్జింపు, మి ట్లడలంగ వేళగా దమరనాథ!
యరయ దేహాధీనులైన మూర్తుల కెల్ల నీశు లక్ష్మీశు సర్వేశుఁ బాసి
కడతేఱ జయములు గల్గునె యెందైనఁ దలపోసి చూడుమా! తత్త్వదృష్టి
నీ లోకపాలురు నెవ్వని వశగతి వలఁ బడ్డ పక్షుల వర్తనమునఁ

తే. జిక్కి చేష్టలు సేయుచుఁ జింతసేతు, రట్టి మృత్యు బలంబుల నాత్మజయము
తమదిగాఁ గోరి యజ్ఞాన తంత్రు లగుచుఁ, గమలలోచను లీలా వికారములను. 413

* సురేంద్రా! వజ్రాన్ని అందుకో! వైరిని నిర్జించు. అంతే. ఈ విధంగా చింతించటానికి ఇది సమయం కాదు. శరీరధారులైన జీవులు సమస్త భువనాధీశ్వరుడైన రమానాథుని కాదని స్వతంత్రించి మిట్టిపడినచో గట్టెక్కలేరు. అట్టివారు జయాన్ని పొందలేరు. నీవే కొంచెం ఆలోచించు. సత్యాన్ని గ్రహించు. ఈ లోకపాలకు లందరూ ఆ పరాత్పరునికి లోబడి వలలో చిక్కిన పక్షులవలె వర్తిస్తున్నారు. చెప్పినట్లు చేస్తున్నారు. సుఖదుః ఖాలనూ, మృత్యుభయాన్నీ అనుభవిస్తున్నారు. ఇదంతా ఆ శ్రీహరి లీలావిలాసమన్న సంగతి మరచిపోయి తమకు ప్రాప్తించిన విజయానికి తామే కారణ మనుకొని విఱ్ఱవీగుతూ అజ్ఞానంలో మునిగి తేలుతున్నారు.

తే. మెఱయ యంత్రమయం బైన మృగముభంగి, దారునిర్మిత మైనట్టి తరణిపోల్కి
శక్ర! యెఱుఁగుమ యీ భూతజాల మెల్ల, దళిత పంకేరుహాక్షు తంత్రంబు గాఁగ. 414

* దేవేంద్రా! యంత్రనిర్మితమైన జంతువుల వలెనూ, కొయ్య చెక్కలతో కూర్చబడిన పడవలవలెనూ ఈ ప్రపంచలోని ప్రాణులందరూ మహావిష్ణువు మాయా తంత్రం వల్ల కదులుతున్న జంత్రపు బొమ్మలని తెలుసుకో.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

వ. మఱియు భూతంబులచేతను, నింద్రియంబుల చేతను నవశుండైన పురుషుండు ప్రకృతిచేత వేఱుచేయబడిన యాత్మం బరమేశ్వరానుగ్రహంబు వాసి సుఖియించుచుండు. అవిద్వాంసుండైన వాఁ డనవరతంబుఁ దన్ను స్వతంత్రునిఁగాఁ దలంపుచుండు. భూతంబుల వలన భూతంబులుం బుట్టుచుండు. ఆ భూతంబులు భూతంబులచేత భక్షింపఁ బడుచుండు. పురుషున కాయువు, శ్రీయును, గీర్తియు, నైశ్వర్యంబును మొదలయినవి యనుభవింప నెంతకాలంబు ప్రాప్తం బంతకాలంబు నివసించు. ఆ ప్రాప్తంబు దీఱినఁ బురుషుండు జాలిం బొందిన నవి యుండక పోవుచుండు. కావున గుణంబును, నవగుణంబును, గీర్త్యపకీర్తులును, జయాపజయంబులును, సుఖదుఃఖంబులును, జావు బ్రతుకులును సమంబులై కలుగుచుండు. అజ్ఞానియైన వానికి సత్త్వరజస్తమో గుణంబులు గలిగియుండు. అట్టివానికి గుణమయంబులైన యింద్రియాదులే యాత్మయని తోఁచుచునుండు. కావున వాఁ డా గుణంబులచేత బద్ధుండగు. ఆ గుణంబులకు సాక్షిమాత్రం బైన శరీరంబు వేరని యెవ్వం డెఱుంగనోపు, వాఁ డా గుణంబులచేత బద్ధుండు కాఁడు. కావున గుణంబులును; గుణియును; భోక్తయును, భోగ్యంబును; జయంబు నపజయంబును, హర్తయును; హవ్యంబును, నుత్పత్తిస్థితి లయకర్తయై, సర్వోత్కృష్టుండైన యప్పరమేశ్వరుండే కాని యన్యంబు లేదు. ఇప్పుడొక్క హస్తంబు నాయుధంబును బోయినను భవత్ప్రాణాపహరణంబునకు సమర్థుండ నగుచున్న నన్నుం జూడుము అని వృత్రాసురుండు మఱియు నిట్లనియె. 415

* పంచేంద్రియాలకూ పంచభూతాలకూ లోబడిన జీవుడు తన్ను తాను ప్రత్యేకంగా భావిస్తున్నాడు. త్రిగుణాత్మకమైన ప్రకృతి చేత వేరుచేయబడి అస్వతంత్రుడైన జీవుడు స్వతంత్రుడనని తలంచి భగవంతుని అనుగ్రహానికి దూర మవుతున్నాడు. ఆ అజ్ఞానావస్థలోనే సుఖాన్ని అనుభవిస్తున్నాడు. లోకంలో జీవుల నుండి జీవులు జన్మించు తున్నవి. ఆ జీవులే జీవులను భక్షించుతున్నవి. పురుషుడు ఆయుర్దాయం, సంపద, యశస్సు, ఐశ్వర్యం మొదలైన వాటిని ఎంతవరకు ప్రాప్తమో అంతవరకు అనుభవిస్తాడు. ప్రాప్తం తీరిపోగానే పురుషునితో పాటు అవి కూడా అంతరిస్తాయి. జనన మరణాలకు నడుమ ఉన్నదే జీవితం. అది ఉన్నంతవరకే సంపదలూ సౌఖ్యాలూ. అది తీరిపోయాక సుఖాలూ, ఐశ్వర్యాలూ అన్నీ అదృశ్యమైపోతాయి. సుగుణాలూ దుర్గుణాలూ, కీర్తులూ అపకీర్తులూ, జయాపజయాలూ, సుఖదుఃఖాలూ, చావుబ్రతుకులూ సమానంగానే సంభవిస్తుంటాయి. సత్త్వరజస్తమో గుణాలకు లోబడిన అజ్ఞానియైన పురుషుడు ఆ గుణాలతో కూడిన ఇంద్రియాలూ దేహమూ తానని భావించి బంధాలలో చిక్కుకుంటాడు. ఆ గుణాలకు సాక్షి మాత్రమైన ఆత్మయే తాననీ, దేహేంద్రియాదులు వేరనీ గ్రహించిన బుద్ధిమంతుడు ఆ గుణాలలో బద్ధుడు కాడు. అందువల్ల గుణాలు, గుణాలు కలవాడూ, భోగ్యవస్తువూ, జయమూ అపజయమూ, చంపేవాడూ చంపబడేవాడూ- సమస్తమూ ఆ భగవంతుని స్వరూపాలే కాని వేరు కాదు. సృష్టి స్థితి లయాలకు హేతువైన వాడూ, సర్వోత్కృష్టుడూ అయిన ఆ పరాత్పరుని కంటే అన్యమైనది ఈ విశ్వంలో ఏదీ లేదు.

ఇప్పుడు నన్నే చూడు. నా ఆయుధం విరిగిపోయింది. నా చెయ్యి తెగిపోయింది. అయినా నీతో యుద్ధం చేయటానికి, నీ ప్రాణాలు తీయటానికి నేను సంసిద్ధంగా ఉన్నాను.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తే. వాహనంబులు సారెలు వాఁడిశరము, లూర్జి తాక్షము లసువులు నొడ్డణములు
గాఁగఁ బోరెడు నీ ద్యూతకర్మమందు, నెసఁగ జయమును నపజయ మెవ్వఁ డెఱుఁగు? 416

* వాహనాలే ఆటబల్లలు. వాడి బాణాలే పాచికలు. ప్రాణాలే పందాలు అయిన ఈ యుద్ధమనే జూదంలో జయాపజయాలు దైవాధీనాలు.

చ. అనవుడు వృత్రుమాటలకు నద్భుత మంది సురేంద్రుఁ డెంతయుం
దనమదిఁ గుత్సితం బుడిగి దైవముగా నతనిన్ తలంచి కై
కొనియెఁ గరంబునం దిగువఁ గూలిన వజ్రము, నప్పుడాత్మలోఁ
దనరె జగంబు లన్నియు, ముదంబును బొందిరి ఖేచరావళుల్. 417

* ఈ విధంగా పలుకుతున్న వృత్రాసురుని మాటలకు దేవేంద్రుడు మిక్కిలి ఆశ్చర్యచకితుడైనాడు. అతని మనస్సులోని మాత్సర్యం మాయమైంది. అతనికి వృత్రాసురుడు భగవంతుడుగా కనిపించాడు. ఇంద్రుడు వంగి నేలపై పడిఉన్న తన వజ్రాయుధాన్ని మళ్ళీ అందుకున్నాడు. అదిచూచి లోకాలన్నీ ఆనందించాయి. దేవతలు సంతోషించారు.

క. రాహుగ్రహ వక్త్ర మహా, గేహాంతము వాసి వచ్చి కిరణావళి స
ద్బాహుళ్య మొప్ప వెలిగెఁడు, నా హరిదశ్వుండు వోలె హరి యొప్పె నృపా! 418

* వజ్రాయుధం ధరించిన దేవేంద్రుడు గ్రహణానంతరం రాహు గ్రహం ముఖంనుండి వెలువడి వేయి కిరణాలతో ప్రకాశించే సూర్యబింబంలాగా విరాజిల్లాడు.

వ. ఇట్లు కరకలిత వజ్రాయుధ రుజ్మండల మండిత దిఙ్మండలుండై జంభారి గంభీర వాక్యంబుల విస్మయ మందస్మిత ముఖారవిందుండై వృత్రున కిట్లనియె. 419

* ఈ ప్రకారంగా తన చేతిలోని వజ్రాయుధ కాంతులు దిక్కుల నిండా వెలుగులు వెదజల్లుతుండగా ఇంద్రుడు ఆశ్చర్యంతో కూడిన చిరునవ్వు చిందే ముఖంతో వృత్రాసురుని తిలకించి గంభీరంగా పలికాడు.

క. ఓ దానవేంద్ర! నీ మతి, వేదాంతము వోలె తత్త్వ విజ్ఞాన కళా
మోదము, నీ వతిభక్తుఁడ, వాదిమ పురుషునకు హరికి నబ్జాక్షునకున్. 420

* ఓ రాక్షసరాజా! నీ బుద్ధి ఉపనిషత్తులవలె తత్త్వ విజ్ఞానంతో విరాజిల్లుతున్నది. దేవాదిదేవుడైన వాసుదేవుడికి నీవు ఆంతరంగిక భక్తుడవని తెలుసుకున్నాను.

ఉ. లోకములెల్ల నిండి తన లోనుగ సర్వముఁజేసి ప్రాణులన్
దీకులఁ బెట్టి యెల్లెడలఁ దీపులు సూపెడి విష్ణుమాయ నేఁ
డేకమతిం దలంచి తిది యేల? మహాసురు రూపుమాని సు
శ్లోకు పురాణపూరుషుని శోభనమూర్తి ధరింపు మింపునన్. 421

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* తాను సమస్తలోకాలలో వ్యాపించి సకల భువనాలనూ తనలో ఇముడ్చుకొని ప్రాణులను చిక్కులలో బంధించి, చింతలలో ముంచి, వింతలు చూపించి వినోదించే విష్ణుమాయను నీవు ఏకాగ్రబుద్ధితో తెలుసుకోగలిగావు. ఇంకా ఆ భీకరమైన రాక్షసాకారం నీకెందుకు? దీనిని పరిత్యజించి పరమ పవిత్రమైన పురాణపురుషుని స్వరూపాన్ని ధరించు.

ఉ. ఏ నియమంబు సల్పితివొ! యెట్టి మహాతప మాచరించితో
పూని రజోగుణాభిరతిఁ బొందిన నీ మతి శాంత దాంత స
న్మానస మానసానుభవ మత్తమరాళు నరోష భావ స
న్మాను నమేయు నా దనుజమర్దను భక్తి పొసంగె నెంతయున్. 422

* ఎటువంటి దీక్షావ్రతాన్ని అవలంబించావో! ఎటువంటి మహా తపస్సు ఆచరించావో! రజోగుణమందు అనురక్తమైన నీ మనస్సు భగవంతుడైన జగన్నాథుని భక్తి యందు ఆసక్త మయింది. శమదమాది సద్గుణ సంపన్నమైన మహాత్ముల మానసమనే మానస సరస్సులో మైమరచి విహరించే రాజహంస నారాయణుడు. రోషద్వేషాలకు అతీతమైన భావాలంటే ఆయన కెంతో అనురాగం.

క. నారాయణ రూపామృత, పారావారమునఁ దేలు భక్తుఁడు దా భూ
దారకృత ఖాత కోదక, పూరంబుల నేల తృప్తిఁ బొందు? మహాత్మా! 423

* మహానుభావా! శ్రీమన్నారాయణుని ప్రేమస్వరూపమనే అమృతమహాసాగరంలో ఓలలాడే భక్తుడు పందిముట్టెలతో త్రవ్వబడిన పాటిగుంటలలోని మురికినీటిలో మునిగి మురిసిపోతాడా?

వ. ఇట్లు పలుకుచున్న యింద్రు నుపలక్షించి, వృత్రాసురుం డాయోధన దుర్మర్షణ సంఘర్షమాణ మానసుండై వైరిం బురికొల్పుకొని, వామహస్తంబునఁ బరిఘంబు ద్రిప్పుచు, మత్సరంబునం గుప్పించుచు, బ్రహ్మాండకర్పరంబు నిష్ఠుర భైరవారావంబునం బగిలించుచు, సముత్తుంగ మత్త మాతంగ పుంగవంబు వృషభంబుపైఁ గదియు భంగి సురవృషభు పేరుర ముపలక్షించి, భీషణాశని నిపాత వేగంబునఁ గొట్టిన, నింద్రుండు కులిశధార నప్పరిఘంబుఁ దునిమి, తోడనే శేష ఫణా విశేష భాసురం బైన బాహు దండంబు ఖండించె, అప్పుడు వృత్రుండు భిన్న బాహుద్వయుం డై, రక్త ధారలం దోఁగుచు వజ్రిచేతఁ బక్షహతంబై దివంబుననుండి జాఱుచున్న కులపర్వతంబు నుంబోలెఁ జూపట్టి, ప్రళయకాల సంహార నిటలచ్ఛటచ్ఛ టార్భట కఠోర కీలాభీలాగ్ని సమాన క్రూర కుటిల నిరీక్షణ దుర్నిరీక్షుండై భూనభో మండలంబులఁ గ్రింది మీఁది దౌడల హత్తించి, నభోమండలం బునుం బోలెఁ దుది మొద లెఱుంగరాక, వికృతంబుగా వక్త్రంబు దెఱచి, మందర మథన మథ్యమాన విషధరజనిత విష విషమ జిహ్వాభీలం బగు నాలుక నభంబు నాకుచుఁ గాల సంహార కారణుం డైన

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

కాలుని భుజదండ మండితంబగు దండంబునుం బోని దంష్ట్రల చేత జగత్త్రయంబును మ్రింగెడు వానిం బోలె నతిమాత్ర మహాకాయుండై, పర్వతంబులం దలంగ మీటుచు, నడగొండయుంబోలె నభోభాగ భూభాగంబుల నాక్రమించి యప్పుడు. 424

* ఈ విధంగా పలుకుతున్న ఇంద్రుణ్ణి వృత్రాసురుడు యుద్ధానికి పురికొల్పాడు. ఉత్సాహం ఉరకలు వేసే మనస్సుతో ఎడమచేతిలోని పరిఘాయుధం గిరగిర త్రిప్పుతూ కుప్పించి ముందుకు దుమికాడు. బ్రహ్మాండభాండం బద్దలయేటట్లు భయంకరంగా గర్జిస్తూ మదపుటేనుగు ఆబోతుపైకి దూకినట్లు ఇంద్రునిమీదికి లంఘించి తన ఇనుపగుదియతో అతని ఎదురురొమ్మును గురిచూచి కొట్టాడు. పిడుగుపడినట్లు తన గుండెలపై పడుతున్న ఆ పరిఘాన్ని సురేంద్రుడు తన వజ్రాయుధంతో రెండుగా ఖండించాడు. వెనువెంటనే పడగపైకెత్తిన ఆదిశేషుని మాదిరిగా ఉన్న అతని బాహుదండాన్ని నరికివేశాడు. రెండు చేతులూ మొదలంట తెగిపోయి రక్తధారలు స్రవిస్తున్న వృత్రాసురుడు రెక్కలు నరుకగా దివినుండి భువికి జారుతున్న కులపర్వతంలాగా కన్పించాడు. ఆ రాక్షసరాజు ఆగ్రహంతో కనుబొమలు చిట్లించాడు. ప్రళయకాల మందలి భయంకర జ్వలనజ్వాలలవంటి క్రూరకఠోర వీక్షణాలతో తేరి చూడరానివాడై ఆకాశమంత నోరు తెరచి నింగికీ నేలకూ రెండు దవుడలను హత్తించాడు. సముద్రమథన సమయంలో మందర పర్వతానికి చుట్టబడి విషం గ్రక్కుతున్న వాసుకి నాలుకవంటి నాలుకను చాచి ఆకాశాన్ని నాకుతూ ప్రళయకాల దండధరుని బాహుదండంవంటి దంష్ట్రలతో ముల్లోకాలను మ్రింగబోతున్నట్లు కన్పించాడు. ఆ మహాకాయుడు కొండలను ఎగుర మీటుతూ నడిచివస్తున్న పెనుగొండవలె భూమ్యాకాశాలను ఆక్రమించి పరాక్రమించాడు.

ఉ. కాలమునాఁటి మృత్యువుముఖంబునఁ బోలెను విస్ఫులింగముల్
గ్రాలఁగ దేవసంఘములు కంపము నొంద జగంబు లెల్ల నా
హా లులి తారవం బెసఁగ నభ్రగజంబును నాయుధంబుతో
నాలుకఁ జుట్టి పట్టి సురనాథుని మ్రింగె మహాద్భుతాకృతిన్. 425

* కల్పాంతకాలం నాటి మృత్యుదేవత నోరువంటి అసురేంద్రుని నోటినుండి అగ్నికణాలు రాలాయి. అదిచూచి అమరులందరూ గడగడలాడారు. లోకాలన్నీ హాహాకారాలు చేస్తుండగా ఆ భయంకరాకారుడు నాలుకచూచి ఐరావతంతో వజ్రాయుధంతోసహా చుట్టి పట్టి అమాంతంగా ఇంద్రుణ్ణి మ్రింగివేశాడు.

ఆ. లోకమెల్ల నపుడు చీకాకు పడెఁ దమం, బడరె నుడుగణంబు లవనిఁ బడియె,
సోనవానఁ గురిసె సూర్యచంద్రాగ్నుల, రశ్మ లుడిగె దిశలు రభస మయ్యె. 426

* ఆ విధంగా వృత్రాసురుడు దేవేంద్రుణ్ణి మ్రింగేసరికి లోకాలన్నీ చీకాకుపడ్డాయి. అంతటా చిమ్మచీకట్లు క్రమ్ముకున్నాయి. నక్షత్రాలు నేల రాలాయి. రక్తవర్షం కురిసింది. సూర్యచంద్రాగ్నులు తేజస్సులు కోల్పోయారు. దిక్కులు తారుమారైనాయి.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. అప్పుడు. 427

ఉ. కందఁడు భీతిఁ గుందఁడు ప్రకంపన మొందఁడు పెద్దనిద్దురం
జెందఁడు దత్తఱింపఁడు విశేషము చెప్పఁడు వైష్ణవీ జయా
నందపరైక విద్యను మనంబునఁ దాల్చుచు నుండెఁగాని సం
క్రందనుఁ డానిశాచరుని గర్భములో హరిరక్షితాంగుఁడై. 428

* వృత్రాసురుని కడుపులోని దేవేంద్రుడు కసుగంద లేదు. భీతి చెందలేదు. కంప మొందలేదు. ప్రాణాలు కోల్పోలేదు. తత్తర పడలేదు. ఆనందమయమైన వైష్ణవీ విద్యను మనస్సులో ధ్యానించుతూ శ్రీహరి వల్ల రక్షణ పొందినవాడై చెక్కుచెదరక నిశ్చలంగా నిర్భయంగా ఉన్నాడు.

వ. ఇట్లు కవచరూప శ్రీమన్నారాయణ కృపాపాలితుండై యోగ బలంబున బలభేది యతని యుదరంబు వజ్రాయుధంబున భేదించి, యైరావణ సహితుం డై వెడలి, యతని కంధరంబు తెగనడువ వజ్రంబు ప్రయోగించిన, నతి నిష్ఠుర వేగంబున వృత్ర హరణార్థంబుగం దిరుగుచు సూర్యాది గ్రహ నక్షత్రంబులకు దక్షిణోత్తర గతిరూపంబైన సంవత్సర సంధియందు నహోరాత్ర మధ్యంబున వృత్రు శిరంబు పర్వత శిఖరంబునుం బోలెఁ ద్రుంచి కూలం ద్రోచె. నప్పుడు. 429

* నారాయణ కవచరూపంలో శ్రీమహావిష్ణువు కరుణాకటాక్షంచేత రక్షితుడైన సహస్రాక్షుడు యోగబలంవల్ల తన వజ్రాయుధంతో వృత్రాసురుని కడుపు ఛేదించాడు. ఐరావత సహితంగా బయటకు వచ్చిన వాడై వృత్రుని కంఠాన్ని ఖండించటానికి వజ్రాన్ని ప్రయోగించాడు. ఇంద్రుడు విసరిన వజ్రాయుధం అఖండమైన వేగంతో గిరగిర తిరుగుతూ సూర్యాది గ్రహాలూ, నక్షత్రాలూ సంచరించే దక్షిణోత్తరాయనాల నడిమికాలంలో సంవత్సర సంధిలో సాయం సంధ్యాసమయంలో వృత్రాసురుని శిరస్సును ఖండించింది. ఆ శిరస్సు తెగిన గిరిశిఖరంలాగా నేలమీద పడింది.

మ. మొరసెం దుందుభు లంబరంబునఁ గడున్ మోదించి గంధర్వులున్
సురలున్ సాధ్యులు సిద్ధులున్ మునివరుల్ సాంసార వృత్రఘ్ను భీ
కర తేజోవిభవ ప్రకాశకర విఖ్యాతైక మంత్రంబులం
దిర మొప్పం బఠియించుచుం గురిసి రెంతేఁ గ్రొత్త పూ సోనలన్. 430

* ఆ సమయంలో ఆకాశాన దేవదుందుభులు మ్రోగాయి. గంధర్వులూ, దేవతలూ, సాధ్యులూ, సిద్ధులూ, మునీంద్రులూ మిక్కిలి ఆనందించినవారై వృత్రసంహారం చేసి ఇంద్రుని తేజో వైభవాన్ని ప్రకాశింపజేసే ప్రశస్తతర మంత్రాలు పఠించుతూ పూలవానలు కురిపించారు.

ఆ. ఏమి చెప్ప నప్పు డింద్రారి తనువున, నొక్క దివ్యతేజ ముబ్బి వెడలి
లోకమెల్లఁ జూడ లోకంబు చూడని, లోక మరిగి విష్ణులోను సొచ్చె. 431

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఆ సమయంలో వృత్రాసురుని శరీరంలోనుండి ఒకానొక దివ్య తేజస్సు వెలువడింది. ఆ కాంతిపుంజం లోకంలోని జనులంతా ఆలోకిస్తుండగా ఈ లోకంలో నుంచి విష్ణులోకానికి వెళ్లి విష్ణువులో ప్రవేశించింది.

వ. ఇట్లు లోకభీకరుం డైన వృత్రాసురుండు గూలిన, నఖిల లోకంబులుఁ బరితాపంబు లుడిగి సుస్థితిం బొందె, దేవ ఋషి పితృగణంబులు దానవులతోడం గూడి, యింద్రునకుం జెప్పక తమ తమ స్థానంబులకుం జనిరి అనిన విని, పరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రున కిట్లనియె. 432

* ఈ విధంగా లోకభయంకరుడైన వృత్రుడు మృతుడు కావటంతో సమస్తలోకాలూ సంతాపం విడిచి సంతోషించాయి. దేవతలూ, ఋషులూ, పితృదేవతలూ, దానవులూ, అందరూ ఇంద్రునితో చెప్పకుండానే తమ తమ ప్రదేశాలకు వెళ్లిపోయారు.

తే. ఏమి కారణమున నింద్రుతోఁ బలుకక, సురలు వోయి? రట్టి సురగణంబు
లెందుచేత సుఖముఁ జెందిరి? వజ్రికిఁ జేటు గలుగు టెట్లు? చెప్పు మయ్య! 433

* అని చెప్పగా విని పరీక్షిన్నరేంద్రుడు శుకయోగీంద్రునితో "అయ్యా! శుకమహర్షి! దేవతలు ఇంద్రుణ్ణి పలుకరించకుండా, మాట మాత్రం చెప్పకుండా ఎందుకు వెళ్ళారు? అలా వెళ్లటంలో వారికి కలిగిన సుఖమేమిటి? దేవేంద్రుడికి అటువంటి దుర్దశ కలగటానికి కారణమేమిటి? నాకు వివరించు''అన్నాడు.

వ. అనిన శుకుం డిట్లనియె. వృత్రపరాక్రమ చకితులైన నిఖిల దేవతలును మహర్షి గణంబులును, మున్ను వృత్రవధార్థం బింద్రునిం బ్రార్థించిన, నతండు బ్రహ్మహత్య చేయఁజాలక, తొల్లియు విశ్వరూపునిం జంపిన పాపంబు స్త్రీలయందును, భూమియందును, జలంబులందును, ద్రుమంబు లందును విభజించి పెట్టితి, ఇపు డీ హత్య యేరీతిం బాపుకొనువాఁడ? నా కశక్యంబు అనిన మహర్షు లశ్వమేధ యజ్ఞంబు సేయించి, యజ్ఞ పురుషుండైన శ్రీ నారాయణదేవుని సంతుష్టునిం జేసి, యీ హత్యఁ బాపం గలవారము. స్వభావంబున బ్రాహ్మణ పితృ గో మాతృ సజ్జన హంతలైనవార లే దేవునిం గీర్తించి శుద్ధాత్ము లగుదురు, అద్దేవుని నశ్వమేధ మహామఖంబున శ్రద్ధాన్వితుండవై సేవించిన నీకు ఖలుండైన యి ద్దురాత్ముని హింసించిన హత్య యేమి సేయంగలదు? అని యొడంబఱచిన, నింద్రుండు వల్లెయని యీ విధంబున శత్రుం బరిమార్చి, బ్రహ్మహత్యం బొంది, యప్పాపంబు భరియింప నోపక దుర్దశం బొందె. నప్పుడు. 434

* పరీక్షిత్తు అడిగినదానికి శుకమహర్షి ఇలా సమాధానం చెప్పాడు- మొదట్లో వృత్రాసురుని పరాక్రమానికి భయకంపితులైన దేవతలూ మహర్షులూ అందరూ వృత్రుణ్ణి సంహరించుమని ఇంద్రుణ్ణి ప్రార్థించారు. అప్పుడు దేవేంద్రుడు బ్రహ్మహత్యాపాతకానికి భయపడి "నేను విశ్వరూపుణ్ణి చంపి బ్రహ్మహత్యకు లోనై నానాకష్టాలు పడ్డాను. ఆ పాపాన్ని స్త్రీలకూ, భూమికి, నీళ్లకూ, చెట్లకూ వేరువేరుగా పంచిపెట్టి ఎట్లాగో బైట పడ్డాను. మళ్లీ ఇప్పుడు బ్రహ్మహత్య చేసి ఈ మహాపాపాన్ని ఏవిధంగా పోగొట్టుకొనేది? ఈ పని నావల్ల కాదు'' అన్నాడు. అందుకు మహర్షులు "నీచేత అశ్వ మేధయాగం చేయిస్తాం. యజ్ఞపురుషుడైన

This PDF document was edited with Icecream PDF Edi
Upgrade to PRO to remove watermark.

శ్రీమన్నారాయణమూర్తికి సంతుష్టి కలిగించి ఆయన అనుగ్రహం వల్ల నీ కీ బ్రహ్మహత్యాపాతకం అంటకుండా చేస్తాం. వాస్తవానికి బ్రాహ్మణులనూ తల్లిదండ్రులనూ గోవులనూ సాధువులనూ హింసించిన వారు కూడా ఆ దేవదేవుని సంస్తుతించి పాపవిముక్తు లౌతారు. అశ్వమేధ మహాయజ్ఞం ద్వారా శ్రద్ధాభక్తులతో ఆ దేవాదిదేవుణ్ణి ఆరాధించి నట్లయితే దుర్మార్గుడైన వృత్రుణ్ణి సంహరించిన పాపం నిన్ను ఏమీ చేయలేదు"అని చెప్పి ఒప్పించారు. అప్పుడు ఇంద్రుడు సరేనని వృత్రవధకు అంగీకరించాడు. ఇప్పుడు ఈ విధంగా శత్రుడైన వృత్రుణ్ణి సంహరించిన ఇంద్రుణ్ణి బ్రహ్మహత్యాపాతకం చుట్టుకొన్నది. ఆ పాపాన్ని భరించలేక దురవస్థపాలై నాడు దేవేంద్రుడు.

సీ. పాపంబుఁ జండాలరూపంబు గలదాని ముదిమిచే నొడలెల్లఁ గదలు దానిఁ
క్షయకుష్ఠరోగ సంచయకృతం బగు దాని నురురక్త పూరంబుఁ దొరఁగు దాని
నెరసిన వెంద్రుకల్ బెరసిన తలదాని నటఁ బోకుపో కుండు మనెడు దానిఁ
గదురు కంపునఁ బ్రేవు లదరఁ జేసెడుదానిఁ దా నెందుఁ బాఱినఁ దఱుము దాని

ఆ. నాగుణంబు లెల్ల భోగింప కేరీతి, నరుగ నెంతవాఁడ వనెడు దాని
బిట్టు దిరిగి చూచి భీతిల్లి సిగ్గుతో, దేవనాయకుండు దెఱలి పఱచె. 435

* బ్రహ్మహత్య భయంకరాకారంతో దేవేంద్రుని వెంట బడింది. ఆ మహాపాపం చండాలరూపం ధరించి ముసలితనంతో ఒడలంతా ముడతలుపడి గడగడ వణుకుతూ నడచి వస్తున్నది. క్షయరోగంతో కుష్ఠరోగంతో దాని శరీరమంతా నెత్తుర్లు చిమ్ముతున్నది. నరసిన జట్టు విరబోసుకొని "ఆగు ఆగు!", "పోకు పోకు!", "ఉండు ఉండు!" అంటూ వెంటాడసాగింది. దేహమంతా దుర్గంధంతో డోకు వచ్చి పేగులు తరుక్కుపోయే కంపుకొడుతున్నది. ఇంద్రుడు ఏ ప్రక్కకుపోతే ఆ ప్రక్కకూ పరుగెత్తుతూ వెంటబడి తరుముతున్నది. "ఇదిగో! నాకు లోబడకుండా నన్ను అనుభవించకుండా ఎక్కడికి పోతావో ఎట్లా పోతావో చూస్తాగా. నీవెంత! నీ బండార మెంత!" అంటూ అరుస్తున్నది. వెంట పరుగిడి వస్తున్న బ్రహ్మహత్యను తిరిగి తిరిగి చూస్తూ భయంతో సిగ్గుతో దేవేంద్రుడు పారిపోసాగాడు.

వ. ఇ ట్లతి వికృత రూపంబుతో బ్రహ్మహత్య వెనుతగుల నింద్రుండు నభోభాగ భూభాగ దిగ్భాగంబు లెల్లం దిరిగి, చొరం దెరువులేక దీర్ఘ నిర్వాతాటోప నిశ్వాస దూషితుండై, యీశాన్య భాగంబునకుం బఱచి, యద్దెస నమేయ పుణ్యగణ్యంబైన మానస సరస్సుం బ్రవేశించి, యందు నొక్క కమల నాళంబు సొచ్చి, యందుఁ దంతువులం గలసి, రూపంబు లేక యలబ్ధభోగుండై, బ్రహ్మహత్యా విమోచనంబుఁ జింతించికొనుచు సహస్రవర్షంబు లుండె. ఆ చండాలియు నది పరమేశ్వర దిగ్భాగం బగుటం జేసి యందుం జొరరాక కాచియుండె, అంతకాలంబుఁ ద్రిదివంబున నహుషుండు విద్యాబల తపోబల యోగబలంబులం బాలించుచుండి, సంపదైశ్వర్య మదాంధుండై, యింద్రపత్నిం గోరి, యింద్రుండు వచ్చునందాఁక నాకుం బత్నివి గమ్మనిన, నా శచీదేవియును బృహస్పతి ప్రేరితయై,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

బ్రహ్మర్షి వాహ్యశిబికంబు నెక్కివచ్చి, నన్ను భోగింపు మనిన, నతం డట్లు చేసి, కుంభ సంభవ శాపహతుండై, యజగర యోనియందుఁ బుట్టె. నంత నింద్రుండు బ్రహ్మర్షి గణోపహూతుండై, త్రిదివంబునకు వచ్చె. అంతకాలంబు నారాయణ చరణారవింద ధ్యానపరుండై యుండుటం జేసియు, దిశాధినాయకుం డైన శంకరుచేత రక్షింపఁబడ్డవాఁడై యుండుటం జేసియుఁ, ద ద్దోషబలంబుదఱిగి, సహస్రాక్షుం బీడింపలే దయ్యె. నప్పు డింద్రుండు నిజైశ్వర్యంబునుం బొంది, బ్రహ్మర్షి పరివృతుండై, మహిపురుషారాధనంబు చేసి, హయామేధాధ్వరంబునకుం దీక్ష గైకొని, బ్రహ్మర్షులచేతం యజనంబు సేయింపఁ బడుచున్న వాఁడై, సర్వదేవతా మయుండైన నారాయణుం బరితృప్తుం జేసి, మంచు విరియించు మార్తాండుని చందంబునఁ ద్వాష్ట్ర వధరూప పాపంబును నాశంబు నొందించి, సకల దివిజ యక్ష గంధర్వ సిద్ధ మునిజన సంస్తూయ మానుండయి త్రిభువనైశ్వర్య భోగభాగ్యంబులం గైకొనియె. అప్పుడు. 436

* ఈ విధంగా పరమ వికారస్వరూపంతో బ్రహ్మహత్య వెంటబడి తరుమగా దేవేంద్రుడు ఆకాశమూ భూమి దిక్కులూ అంతటా తిరిగాడు. ఎక్కడా నిలబడటానికి వీలు చిక్కలేదు. ఎటూ తప్పుకోలేక చిట్టచివరకు వేడివేడి నిట్టూర్పులు విడుస్తూ ఈశాన్యదిక్కుకు పరుగెత్తాడు. ఆ దిక్కున ఉన్న అత్యంత పవిత్రమైన మానససరస్సులో ప్రవేశించాడు. ఆ సరోవరంలోని ఒక కమలనాళంలో దూరి ఆ తామరతూడులోని సన్నని తంతువులలో కలిసిపోయాడు. ఆ విధంగా అక్కడ ఆ మృణాళనాళంలో అదృశ్యరూపంలో ఐశ్వర్యదూరుడై బ్రహ్మహత్యా పరిహారంకోసం విచారిస్తూ వెయ్యి సంవత్సరాలు గడిపాడు. ఈశాన్యం పరమేశ్వరునికి సంబంధించినది కావటం వల్ల బ్రహ్మహత్య ప్రవేశించలేక అల్లంతదూరంలో కాచుకొని కూర్చుంది. ఆ సమయంలో నహుషుడనే రాజు స్వర్గానికి అధిపతి ఐనాడు. తన విద్యాబలం వల్లనూ, యోగబలం వల్లనూ సాధించు కొన్న స్వర్గరాజ్యాన్ని పరిపాలిస్తున్న నహుషుడు ఐశ్వర్య గర్వాంధుడై దేవేంద్రుని భార్య అయిన శచీదేవిని కాంక్షించాడు. "నీ భర్త ఇంద్రుడు వచ్చే పర్యంతం నీవు నాకు భార్యగా ఉండు" మని ఆమెను కోరాడు. శచీదేవి దేవగురువైన బృహస్పతి సూచనానుసారం "నీవు బ్రహ్మర్షులు మోస్తున్న పల్లకీని ఎక్కి నా దగ్గరకు వస్తే నీ కోరిక నెరవేరుతుం"దని అన్నది.

నహుషుడు శచీదేవి చెప్పిన ప్రకారం బ్రహ్మర్షులచేత తన పల్లకీ మోయించుకొని అగస్త్య మహర్షి శాపానికి పాత్రుడై అజగరరూపం ధరించి స్వర్గభ్రష్టుడైనాడు. అనంతరం దేవేంద్రుడు బ్రహ్మర్షులు ఆహ్వానింపగా స్వర్గానికి తిరిగి వచ్చాడు. ఇంతకాలంగా శ్రీమన్నారాయణుని చరణారవిందాలు ధ్యానిస్తూ ఉండటంవల్లా, వేయి సంవత్సరాలు పరమేశ్వరుని దిగ్భాగంలో ఉండి ఆయన కరుణకు పాత్రుడవటంవల్ల బ్రహ్మహత్య క్రమంగా క్షీణించిపోయి ఇంద్రుణ్ణి స్పృశింపలేక పోయింది.

అప్పుడు దేవేంద్రుడు ఎప్పటివలె స్వర్గాధిపత్యం వహించి బ్రహ్మర్షు లందరినీ ఆహ్వానించి ఆరాధించి అశ్వమేధయాగానికి దీక్ష స్వీకరించాడు. బ్రహ్మవేత్తలైన మహర్షులు చక్కగా జరిపించిన మహాయజ్ఞంచేత సకల దేవతా స్వరూపుడైన వాసుదేవుణ్ణి సంతృప్తుణ్ణి చేశాడు. ఇందువల్ల సూర్యుని కిరణాలకు మంచు కరగిపోయినట్లుగా త్వష్టకుమారుడైన వృత్రాసురుని చంపిన పాపం నశించిపోయింది.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఈ విధంగా ఇంద్రుడు సమస్త దేవతలూ, యక్షులూ, గంధర్వులూ, సిద్ధులూ సంస్తుతించుతుండగా ముల్లోకాలకు అధీశ్వరుడై సకల భోగభాగ్యాలు అనుభవించాడు.

చ. సతత మరీచి ముఖ్య మునిసంఘముచేత యథోచితంబుగాఁ
గృత ఘన వాజిమేధమునఁ గేశవు నీశుఁ బురాణ పూరుషున్
హితు జగదీశు యజ్ఞపతి నిష్టఫలప్రదు నంతరంగ సం
గతు భజియించి వజ్రి గతకల్మషుఁడై నెగడెన్ మహీశ్వరా! 437

* ఈ ప్రకారంగా దేవేంద్రుడు మరీచి మొదలైన మహామునుల సహాయంతో యథావిధిగా అశ్వమేధయాగం కావించి యజ్ఞేశ్వరుడూ జగదీశ్వరుడూ పరమేశ్వరుడూ అయిన శ్రీమన్నారాయణుని సేవించి బ్రహ్మహత్యా పాతకాన్ని పోగొట్టుకొని పరిశుద్ధుడై ప్రకాశించాడు.

సీ. మఱియుఁ బుట్టింపంగ మనసు వెట్టినయట్టి క్రూరకర్మాంభోధి కుంభజుండు
అంగారములు సేయ నాహుతిఁ గన నోపు బహు పాపకానన పావకుండు
కందక దిగమ్రింగి గఱ్ఱునఁ ద్రేపంగఁ గల్మషగరళ గంగాధరుండు
ఘనగుహాంతరములఁ గాలూన నియ్యని కలుష దుస్తర తమోగ్రహవిభుండు

ఆ. సకల ముక్తిలోక సామ్రాజ్య సమధిక, సహజ భోగ భాగ్య సంగ్రహైక
కారణాప్రమేయ కంజాక్ష సర్వేశ, కేశవాది నామ కీర్తనంబు. 438

* శ్రీమన్నారాయణుడు పునర్జన్మకు కారణాలైన క్రూరకృత్యాలనే సముద్రాన్ని త్రాగివేసే అగస్త్య మహర్షివంటివాడు. మహాపాతకాలనే అరణ్యాలను భస్మంచేసే అగ్నిహోత్రునివంటివాడు. భక్త జనుల కల్మషాలనే కాలకూటాన్ని అలవోకగా కబళించే పరమశివునివంటివాడు. అంతులేని కలుషరాసులనే కటికచీకట్లను పటాపంచలు చేయటంలో ప్రభాకరునివంటివాడు. ఆ నారాయణదేవుని నామసంకీర్తనం సమస్తమైన మోక్షసామ్రాజ్యాన్ని సంపాదించి పెట్టి సకల భోగభాగ్యాలను సమకూరుస్తుంది.

సీ. అఖిల దుఃఖైక సంహారాది కారణం బఖిలార్థ సంచ యాహ్లాదకరము
విమల భక్త్యుద్రేక విభవ సందర్శనం బనుపమభక్త వర్ణనరతంబు
విబుధహర్షానేక విజయ సంయుక్తంబు గ్రస్తామరేంద్ర మోక్షక్రమంబు
బ్రహ్మహత్యానేక పాప నిస్తరణంబు గమనీయ సజ్జన కాంక్షితంబు

తే. నైన యీ యితిహాసంబు నధికభక్తి, వినిఁ జదివిన వ్రాసిన ననుదినంబు
నాయు రారోగ్య విజయభాగ్యాభివృద్ధి, కర్మనాశము సుగతియుఁ గలుగు ననఘ! 439

* వృత్రాసుర సంహారమనే ఈ ఇతిహాసాన్ని భక్తి పూర్వకంగా ప్రతిదినమూ పఠించినా, ఆలకించినా, వ్రాసినా ఆయురారోగ్యాలు ప్రాప్తిస్తాయి. భోగ భాగ్యాలు లభిస్తాయి. విజయశ్రీ వరిస్తుంది. కర్మక్షయమై

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

మోక్షం చేకూరుతుంది. ఈ ఇతిహాసం సమస్త దుఃఖాలనూ శమింప జేస్తుంది. కోరిన కోరిక లన్నింటినీ సమకూరుస్తుంది. అచంచలమైన భక్తిని అతిశయింప జేస్తుంది. మహాభక్తులయందు ఆసక్తి కలిగిస్తుంది. దేవతలందరికీ ఆనందాన్ని అందిస్తుంది. విజయాలను చేకూరుస్తుంది. బ్రహ్మహత్య మొదలైన పాపాలను సైతం పోగొడుతుంది. సత్పురుషులకు సర్వదా కాంక్షింపదగినట్టిది. శాపగ్రస్తుడైన దేవేంద్రునికి సైతం విముక్తి ప్రసాదించినట్టిది.

సీ. నావుడు యోగీంద్ర! నా మనం బీ వృత్రు వివరంబు నీచేత విన్న మొదలు
కడు నద్భుతంబునఁ గళవళం బందెడుఁ, గోరి రజస్తమోగుణములందు
వర్తించు నీ పాపవర్తికి నేరీతి మాధవ పదభక్తి మది వసించె?
సత్త్వ స్వభావులై సమబుద్ధు లై తపో నియమ ప్రయత్నులై నిష్ఠచేత

తే. నిర్మలాత్మకు లై నట్టి ధర్మపరుల, కమరులకుఁ బుణ్యమునులకు నంబుజాక్షు
భూరి కైవల్య సంప్రాప్తి మూలమైన, భక్తి వీనికిఁ బోలె నేర్పాటు గాదు. 440

* వృత్రాసురుని వృత్తాంతం అంతా విన్న అనంతరం పరీక్షిత్తు శుకమహర్షితో ఇలా అన్నాడు.

యోగీంద్రా! వృత్రుని వృత్తాంతం విన్నది మొదలు నా హృదయం ఆశ్చర్యంతో కళవళపడుతున్నది. ఏమంటే వృత్రుడు రజోగుణమూ తమోగుణమూ ప్రధానంగా ప్రవర్తించేవాడు. దుష్టస్వభావుడు.అటువంటి వానికి నారాయణుని పాదపద్మాలయందు భక్తి ఎలా సంభవించింది? సత్త్వగుణ సంపన్నులు, సమబుద్ధులు, తపోనిష్ఠులు, నిర్మల స్వభావులు, ధర్మమూర్తులు ఐన మహానుభావులకు దేవతలకు మహర్షులకు సైతం అలభ్యమై మోక్షానికి మూలకారణమైన భగవద్భక్తి పరమరాక్షసుడైన వీనికి ఎలా పట్టుబడింది?

సీ. భూస్థలిఁ గల రేణువులకన్న దట్టమై కడు నొప్పు జీవసంఘములు గలవు,
ఆ జీవములలోన నరయ ధర్మాయత మతి వసించినవారు మనుజజాతి
యీ మనుష్యులలోనఁ గామంబు లెడఁబాసి మోక్షార్థు లగువారు మొదల నరిది,
మోక్షమార్గం బాత్మ మూలంబుగా నుండు వారిలో ముక్తులు లేరు తఱచు

తే. ముక్తు లై నట్టి వారిలో యుక్తిఁ దలఁపఁ, జాల దుర్లభుఁ డమిత ప్రశాంతి పరుఁడు
పరమ సుజ్ఞాన నిరతుండు భద్రగుణుఁడు, రమణ శ్రీవాసుదేవపరాయణుండు. 441

* ఈ క్షోణీస్థలంలో రేణువులకన్నా అధికప్రమాణంలో ప్రాణిసముదాయం ఉన్నది. ఆ ప్రాణులలో ధర్మమార్గాన్ని అతిక్రమించకుండా ఉండేవారు మనుష్యులు. అటువంటి మనుష్యులలో కూడ కామ ప్రవృత్తిని పరిత్యజించి మోక్షాన్ని అభిలషించేవారు చాల తక్కువగా ఉంటారు. అటువంటి మోక్షార్థులలో సైతం మోక్షలక్ష్మిని కైవసం చేసుకున్నవారు అరుదు. ఆ విధంగా ముక్తులైన వారిలోకూడా శాంత స్వభావం కలిగి జ్ఞానవంతుడై సుగుణవంతుడై శ్రీమన్నారాయణ భక్తి పరాయణుడైనవాడు నూటికి ఏ ఒక్కడో లభిస్తాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తే. సకలలోకాపకారి దుస్సంగతుండు, వృత్రుఁ డేక్రియ సుజ్ఞాన నిరతుఁ డయ్యె?
సమరమునఁ బౌరుషంబుచే నమరవిభుని, నెట్టు మెప్పించె? దీని నా కెఱుఁగఁ జెపుము. 442

* అటువంటి సందర్భంలో సకలలోకకంటకుడూ, దుస్సాంగత్యం కలవాడూ అయిన వృత్రాసురుడికి ఇంతటి దివ్యమైన జ్ఞానం ఎలా సంప్రాప్తించింది! రణరంగంలో ధర్మయుక్తమైన పౌరుషంతో దేవేంద్రుణ్ణి ఎలా మెప్పించగలిగాడు? ఈ విషయమంతా నాకు వివరించి చెప్పు.

-: చిత్రకేతూపాఖ్యానము. :-

వ. అని పరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రు నడిగె నని సూతుండు శౌనకాది మునులకుం జెప్పి, మఱియు నిట్లనియె. అట్లు గజపురవల్లభుండు సంప్రశ్నంబు సేసిన బాదరాయణి హరిస్మరణ శ్రద్ధాపరుండై యిట్లనియె. తొల్లి కృష్ణద్వైపాయన నారద దేవల మహర్షులు నా కెఱింగించిన యితిహాసంబు గలదు దాని నెఱింగించెద. సావధానుండ వై యాకర్షింపుము అని యిట్లనియె. 443

* ఈ విధంగా పరీక్షిన్నరేంద్రుడు శుకయోగీంద్రుణ్ణి ప్రశ్నించాడని పలికి సూతమహర్షి శౌనకాదులతో ఇలా అన్నాడు - అలా పరీక్షిత్తు అడిగేసరికి శుకమహర్షి శ్రద్ధాపూర్వకంగా శ్రీమన్నారాయణ సంస్మరణం చేసి ఈ విధంగా చెప్పసాగాడు.

పూర్వం వేదవ్యాసులవారూ, నారదులవారూ, దేవలమహర్షీ నాకు చెప్పిన వృత్తాంతం ఒకటున్నది. అది నీకు వినిపించుతాను, సావధానంగా విను.

చ. అమితవిభూతిఁ జాల నమరాధిపుఁ బోలుచు శూరసేన దే
శములకు భర్త యై ప్రజలు సంతస మందఁగ సార్వభౌముఁడై
క్షమ దన కెల్లకాలమును గామ దుహంబుగఁ జిత్రకేతు నా
మమునఁ బ్రసిద్ధి కెక్కె గుణమండనుఁ డంచిత కీర్తికాముఁడై. 444

* పూర్వకాలంలో చిత్రకేతువనే మహారాజు శూరసేన దేశాలను ఏలుతూ ఉండేవాడు. అతడు అమితమైన ఐశ్వర్యంలో దేవేంద్రునితో సమానుడు. సుగుణభూషణుడు, యశోవిశాలుడు. ఆ చక్రవర్తి ఎల్లవేళలా భూమి తన కోరిన కోరికలు తీరుస్తూ ఉండగా ప్రజారంజకంగా పాలనం సాగించాడు.

సీ. మానిత తారుణ్య మదనతురంగులు కందర్ప విజయైక ఖడ్గలతలు
మదనసమ్మోహన మంత్రాధిదేవతల్ పంచశిలీముఖ బందెకత్తె
లసమాస్త్రుఁ డఖిలంబు నడకించు బొమ్మలు నాత్మసంభవుని కట్టాయితములు
పుండ్రేక్షుకోదండు భూరితేజంబులు శంబర విద్వేషి సాయకములు

తే. నాఁగఁ బొలుపారు నొకకోటి నళినముఖులు, దనకుఁ బత్నులు గాఁగ నత్యంత విమల
కీర్తివైభవ సన్మార్గవర్తి యగుచు, జగతిఁ బాలింపుచుండె నా జనవిభుండు. 445

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఆ మహారాజుకు చాలమంది భార్యలున్నారు. వారందరూ చక్కని చుక్కలు. మన్మథుని పందెపుగుర్రాలో, చివురాకు బాకులో, విజయపతాకలో, సమ్మోహన మంత్రాలో, ఎక్కుపెట్టిన పుష్పబాణాలో, అందాల ఆటబొమ్మలో అన్నట్లున్న ఆ ముద్దుగుమ్మ లందరితో కూడిన వాడై అఖండ కీర్తివైభవంతో ఆ చక్రవర్తి సన్మార్గవర్తియై రాజ్యం చేస్తూ ఉన్నాడు.

తే. కలిమి వేవేలు భార్యలు గలిగియుండఁ, బరఁగ సంతతి యొకరునిఁ బడయ లేక
చిత్తమునఁ జాల బాయని చింత వొడమి, బడలఁ జొచ్చెను వేసవి మడువువోలె. 446

* చాలినంత సిరిసంపదలున్నా, వేలకొలది భార్యలున్నా ఆ భూకాంతునికి సంతానంలేని చింత తప్పలేదు. బిడ్డలు లేరనే దిగులుతో అతడు ఎండాకాలపు చెరువువలె నానాటికీ క్షీణించి పోసాగాడు.

ఉ. రూపము సత్ప్రతాపము మరుత్పతిభోగము యౌవనంబు సం
దీపిత చారువర్తనము దిగ్విజయంబును సత్యముం జగ
ద్వ్యాపిత కీర్తియున్ సతులు వైభవముఖ్యము లెల్ల మాన్పఁగా
నోపకయుండె నా నృపతి నొందిన సంతతిలేని దుఃఖమున్. 447

* చక్కని రూపం ఉన్నది. సాటిలేని ప్రతాపం ఉన్నది. దేవేంద్ర భోగం ఉన్నది. నిండు యౌవనం ఉన్నది.మంచి నడవడికి లోటు లేదు. దిగ్విజయాలకు కొరతలేదు. సత్యహృదయం ఉన్నది. సువిశాల యశస్సు ఉన్నది. చక్కదనాల రాణులు, లెక్కలేనన్ని సంపదలూ అన్నీ ఉన్నాయి. ఎన్ని ఉన్నా ఇవేవీ కూడా ఆ మహారాజుకు సంతతి లేని లోటును తీర్చలేకపోయాయి.

వ. ఇట్లు సంతతి లేక యతిదుఃఖ మానసుండైన యా నరేంద్రుని మందిరంబున కంగిరసుం డను మహాముని వచ్చి, యతని చేత నతిథిసత్కారంబులు వడసి, కుశలం బడిగి, రాజ్యంబు భవదధీనంబు కదా! పృథివ్యప్తేజో వాయ్వాకాశ మహదహంకారంబు లనియెడి యేడింటిచేత రక్షింపఁబడిన జీవుండునుం బోలె, నమాత్య జనపద దుర్గ ద్రవిణ సంచయ దండ మిత్రంబు లనెడి సప్తప్రకృతులచేత రక్షితుండ వై, ప్రకృతి పురుషులయందు భారంబు వెట్టి, రాజసుఖంబు లనుభవింతువు కదా! మఱియు దార ప్రజామాత్య భృత్య మంత్రి పౌర జానపద భూపాలురు నీకు వశవర్తులు గదా! సర్వంబునుం గలిగి సార్వభౌముండ వైన నీ వదనంబు విన్నఁదనంబు గలిగి యున్నయది. కతంబేమి? అనిన నా మునిప్రవరునకు నతండు, మీ తపోబలంబున మీకు నెఱుంగరాని యదియుం గలదే? అని తలవంచి యూరకున్న నతని యభిప్రాయం బెఱింగి, యా భగవంతుండైన యంగిరసుండు దయాళుండై, పుత్రకామేష్టి వేల్చి యజ్ఞశేష మతని యగ్ర మహిషి యైన కృతద్యుతి కిచ్చి నీకుం బుత్రుండు గలిగెడి. అతని వలన సుఖదుఃఖంబు లనుభవింపంగలవు అని చెప్పి చనియె. ఆ కృతద్యుతి యనుదేవి గర్భంబు ధరియించి, నవమాసంబులు నిండినం గుమారునిం గనియె. ఆ కాలంబున రాజును, సమస్త భృత్యామాత్య జనంబులును బరమానందంబునం బొందిరి. అపుడు చిత్రకేతుండు కృతస్నానుండై, సకల భూషణ భూషితుండై, సుతునకు జాతకర్మంబు నిర్వర్తించి, బ్రాహ్మణులకు నపరిమిత హిరణ్య రజత దానంబులును, వస్త్ర భరణంబులును, గ్రామంబులును, గజంబులును,

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వాహనంబులును, ధేనువులును, నాఱేసి యర్బుదంబుల ద్రవ్యంబును దానంబుసేసి, ప్రాణి సముదాయంబునకుం బర్జన్యుండునుం బోలెఁ దక్కినవారలకు నిష్టకామంబులు వర్షించి, పరమానంద హృదయుండై యుండె. అంతం బుత్రమోహంబునం గృతద్యుతి యందు బద్ధానురాగుం డై మహీధవుండు వర్తింపుచుండం, దక్కిన భార్యలు సంతాన సంతోష వికలలై, యీ మోహంబునకుం గారణంబు పుత్త్రుండ యని యీర్ష్యం జేసి దారుణచిత్తలై కుమారునకు విషం బిడిన, సుఖనిద్రితుండు నుం బోలె బాలుఁడు మృతిఁ బొందె. అప్పుడు వేఁగుటయు దాది బోధింపం జని, యా కుమారుని వికృతాకారంబుఁ జూచి, విస్మయ శోక భయార్తయై పుడమిం బడి యాక్రందించె. నప్పుడు. 448

ఈ విధంగా సంతానహీనుడై అత్యంత చింతాక్రాంతుడై ఉన్న ఆ మహీకాంతుని మందిరానికి ఒకనాడు అంగిరసుడనే మహాముని విచ్చేశాడు. వచ్చిన మహర్షికి చిత్రకేతుడు అర్ఘ్యపాద్యాదులతో అతిథి సత్కారాలు చేశాడు. ఆ మునీంద్రుడు నరేంద్రుణ్ణి కుశల మడుగుతూ ఇలా అన్నాడు.

"రాజా! నీ రాజ్యమంతా నీ అధీనంలో ఉన్నదికదా! పృథివి, జలం, అగ్ని, వాయువు, ఆకాశం, మహత్తు, అహంకారం అనే ఏడింటిచేత జీవుడు రక్షింపబడుతున్నట్లే ప్రభువైన నీవు అమాత్యులు, జానపదులు, దుర్గము, కోశము, వస్తుసంపద, దండనము, మిత్రులు అనే సప్తాంగాలచే సురక్షితంగా ఉన్నావుగదా! నీ రాజ్యభారం మంత్రులపై ఉంచి నీవు రాజభోగాలు అనుభవిస్తున్నావుగదా! నీ భార్యాపుత్రులూ సామంతరాజులూ అందరూ నీకు వశవర్తులై నీవు చెప్పినట్లు నడచుకొంటున్నారు గదా! సర్వసంపదలతో తులతూగే సార్వభౌముడవైన నీ ముఖం ఈ విధంగా చింతాక్రాంతమై ఉండటానికి కారణమేమిటి?''

అంగిరసుని పలుకులు విన్న చిత్రకేతుడు "మహానుభావా! మీరు తపస్సంపన్నులు. మీకు తెలియరానిది ఏముంటుంది!'' అని తలవంచి మరి మాటాడలేక మౌనం వహించాడు.

సర్వజ్ఞుడైన అంగిరసుడు మహారాజు అభిప్రాయం గ్రహించాడు. దయామయుడైన ఆ మహర్షి మహారాజుచేత "పుత్రకామేష్టి" అనే యజ్ఞాన్ని చేయించాడు. ఆ యజ్ఞశేషాన్ని రాజుగారి పెద్దభార్య అయిన కృతద్యుతికి అనుగ్రహించి "నీకు కుమారుడు జన్మిస్తాడు. అతని వల్ల నీవు సుఖదుఃఖాలు అనుభవిస్తావు" అని వెళ్లిపోయాడు.

కృతద్యుతి గర్భం ధరించి నవమాసాలు నిండిన అనంతరం కుమారుణ్ణి కన్నది. మహారాజు అమాత్యులు భృత్యులు ప్రజలు అందరూ అపారమైన ఆనందం పొందారు. అప్పుడు చిత్రకేతుడు స్నానం ఆచరించి సకలాభరణాలు అలంకరించుకొని పుత్రునికి జాతకర్మ మహోత్సవం నిర్వర్తించాడు. బ్రాహ్మణులకు అపరిమితంగా బంగారం, వెండి, నూతన వస్త్రాలూ, ఆభరణాలూ, గ్రామాలూ, ఏనుగులూ, వాహనాలూ, గోవులూ పంచిపెట్టాడు. అంతేకాకుండా ఒక్కొక్కరికి ఆరేసి అర్బుదాల ద్రవ్యాన్ని కూడా దానం చేశాడు. ప్రాణిసముదాయానికి వర్షాధిదేవత అయిన పర్జన్యుడు వలె ఆ మహారాజు తన రాజ్యంలోని ప్రజలకు వాంఛితార్థాలు వర్షించి పరమానందభరితుడైనాడు.

రాజకుమారుడు జననీజనకులకూ బంధువర్గానికీ సంతోషాన్ని సమకూరుస్తూ దినదిన ప్రవర్ధమాను డౌతున్నాడు. చిత్రకేతు మహారాజు తన కుమారునిమీది వ్యామోహంతో పట్టపురాణి అయిన కృతద్యుతియందు బద్ధానురాగుడై ఉండటం తక్కిన భార్యలు సహించలేకపోయారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఈ విధంగా మహారాజు తమకు దూరం కావటానికి కారణం ఈ కుమారుడేగదా అని భావించారు. ఈర్ష్యతో నిండిన కర్కశ హృదయాలతో వారు రాకుమారుడికి విషప్రయోగం చేశారు. పిల్లవాడు నిద్రించినవాడు నిద్రించినట్లే మరణించాడు. ఉదయాన నిద్రలేపుదామని వెళ్లిన దాదికి మంచంమీద రాజకుమారుని మృతకళేబరం కనిపించింది. ఆ వికృతదృశ్యాన్ని చూచి దాది ఆశ్చర్యంతో దుఃఖంతో భయంతో క్రిందపడి దొర్లుతూ పెద్దగా ఏడ్చింది.

తరల. పుడమి నిట్టక నిల్వునం బడి పొక్కుచుం గడుదీనయై
యడఁకు వేమియు లేని వాక్కుల నావు రంచు విలాపమం
దెడరు తోఁప భృశాతురోన్నతి నేడ్చినన్ విని భీతితోఁ
గడుపు బిట్టవియంగ భూపతి కాంత గ్రక్కున నేగుచున్. 449

* నిట్టనిలువుగా నేలమీద పడి దీనురాలై నోటమాటరాక గొంతెత్తి బావురుమంటూ ఏడుస్తున్న ఆ దాదికేకలు విని భయవిహ్వలయై పట్టపు రాణి కృతద్యుతి పరువెత్తుకుని అచ్చటికి వచ్చింది.

ఆ. బాలుఁ డొక్కరుండు పరిణామశీలుండు, వంశకర్త తపసి వరము వలనఁ
బుట్టి మిన్న కట్లు పొలిసియున్నట్టి యా, కొడుకుఁ జూచి తల్లి యడలఁ జొచ్చె. 450

* లేకలేక కలిగిన ఏకైకపుత్రుడు, చక్కగా పెరిగి పెద్దవుతున్న వాడు, వంశోద్ధారకుడు, మహర్షివరంవల్ల జన్మించినవాడు, - ఈ విధంగా గతప్రాణుడై పడిఉండటం చూచి తల్లి గుండె తల్లడిల్లింది. ఆమె పెద్దగా శోకించింది.

ఉ. కుంకుమరాగ రమ్య కుచకుంభములన్ గడు కజ్జలంబుతోఁ
బంకిలమైన బాష్పములఁ బాల్పడ మజ్జన మాచరింపుచున్
కంకణపాణి పల్లవయుగంబున వక్షము మోఁదికొంచు నా
పంకరుహాక్షి యేడ్చెఁ బరిభావిత పంచమ సుస్వరంబునన్. 451

* కుంకుమపూతలతో ఎర్రనై మిక్కిలి చక్కనైన వక్షోజాలు కాటుకకన్నీళ్లతో తడిసి పంకిలములు కాగా పట్టపురాణియైన కృతద్యుతి కంకణాలు ఘలుఘల్లుమని మ్రోగగా చిగురాకులవంటి చేతులతో రొమ్ము బాదుకుంటూ కోకిల కంఠస్వరంతో గొంతెత్తి గోడుగోడున దుఃఖించింది.

క. ఆ యార్తరవమునకు భూ, నాయకుఁడు భయంబు నొంది నయ ముడిగి సుతున్
డాయఁగ వేగంబునఁ జని, పాయని మోహంబు తోడ బాలుని మీఁదన్. 452

స్రగ్విణి. వ్రాలి యో పుత్ర! నీ వార్త దంభోళియై, కూలఁగా వ్రేయ కీ కొద్ది న న్నేటికిన్
జాలి నొందించె? నా జాడ యిం కెట్టిదో?, తూలి మీ తల్లికిన్ దుఃఖ మె ట్లాఱునో? 453

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* ఆమె రోదనధ్వని విని మహారాజైన చిత్రకేతుడు భయవిహ్వలుడై గబగబ పరుగెత్తుకుని వచ్చి కుమారుని శవంమీదపడి "నాయనా! పిడుగువంటి నీ మరణవార్త ఒక్కమాటుగా నన్ను కూల్చి వేయకుండా ఎందుకు బ్రతికించిందిరా! ఈ దుఃఖాన్ని నేనెట్లా భరించేది? ఈ స్థితిలో నా గతి ఏమిటి? తండ్రీ! నీ కన్న తల్లి కడుపుమంట ఎట్లా చల్లారుతుంది?" అంటూ పరిపరివిధాల ఆక్రందించాడు.

వ. అని తల మొల యెఱుంగక పలవించుచు, భృత్యామాత్య బంధుజనంబులం గూడి యడలుచు నున్న యా రాజు దుఃఖం బెఱింగి, యంగిరసుండు నారదునితోడం గూడి చనుదెంచి, మృతుండైన పుత్రుని పదతలంబున మృతుండునుం బోలె పడియున్న యా రాజునుం గనుంగొని యిట్లనియె.454

* ఈ ప్రకారంగా తుదమొదలు తెలియబడని దుఃఖావేశంతో దాసదాసీజనంతో, మంత్రులతో, చుట్టాలతో కలిసి ఆక్రోశించుతున్న మహారాజు శోకవృత్తాంతం తెలుసుకొని అంగిరసుడు నారద సమేతుడై అచ్చటికి వచ్చాడు. మరణించిన కుమారుని కాళ్లవైపు నిశ్చేష్టుడై కూలబడి ఉన్న చిత్రకేతుణ్ణి చూచి ఇలా అన్నాడు.

సీ. నీకు వీఁ డెవ్వఁడు? నీ వెవ్వనికి శోక సంతాప మందెదు సార్వభౌమ?
పుత్ర మిత్రాదులు పూర్వజన్మంబున నెవ్వని వారలో యెఱుఁగఁ గలరె?
మొదలు నదీవేగమున నాడ కాడకు సికతంబు గూడుచుఁ జెదరుచుండు,
నారీతిఁ బ్రాణుల కతికాల గతిచేతఁ బుట్టుట సచ్చుట పొసఁగుచుండుఁ

ఆ. గాన భూతములకుఁ గలుగు భూతంబులు, మమత తోడ విష్ణుమాయఁ జేసి
దీని కడల నేల? ధృతిఁ దూలఁగా నేల? బుద్ధిఁ దలఁప వలదె? భూత సృష్టి. 455

* ఓ మహారాజా! నీకూ వీనికీ ఏమి సంబంధం ఉంది? ఇతడు నీకు ఏమౌతాడని ఇతడికోసం నీవు ఇంతగా దుఃఖిస్తున్నావు? ఈ పుత్రులూ మిత్రులూ మొదలైన వారంతా పూర్వజన్మంలో ఎవరికి మిత్రులో నీకు తెలుసునా? ఈ నీ కుమారుడు వెనుకటి జన్మలో నీ కుమారుడే అని నీకు నమ్మకం ఉన్నదా? నదిలో ప్రవాహవేగానికి ఇసుకు రేణువులు కొట్టుకొని పోతుంటాయి. అవి అక్కడక్కడా కుప్పలు కుప్పలుగా కలుస్తుంటాయి; మళ్లీ చెదరిపోతుంటాయి. అదే విధంగా ప్రాణులు కాలప్రవాహంలో కలుస్తూ విడిపోతూ ఉంటారు. పుడుతూ చస్తూ మళ్ళీ పుడుతూ ఉంటారు. దేహధారులకు జననమరణాలు తప్పవు. ఇదంతా భగవంతుని మాయావిలాసం. ఆ మాయవల్లనే జీవులకు జీవులు జన్మిస్తున్నట్లు కన్పించుతుంది. ఈ విషయంలో దైన్యం పొందటంగానీ ధైర్యం కోల్పోవటంగానీ సముచితం కాదు. ఈసృష్టి రహస్యాన్ని గుర్తించాలి.

వ. మఱియు నేము, నీవును, దక్కిన వారలును బ్రవర్తమాన కాలంబునం గలిగిన జన్మంబు నొంది, మృత్యువు వలన విరామంబు నొందంగలవారమై యిపుడ లేకపోవుదుము. చావు పుట్టువులకు నిక్కువంబు లేదు. ఈశ్వరుండు దన మాయచేత భూతజాలంబుల వలనం భూతంబులం బుట్టించు, వాని నా భూతంబుల చేతనే రక్షించు. వాని నా భూతంబులచేతన హరించు. స్వతంత్రంబు లేని తన సృష్టిచేత బాలుండునుం బోలె నపేక్ష లేకయుండు. దేహియైన పితృదేహంబు చేత దేహియైన పుత్రదేహంబు మాతృదేహంబు వలనం గలుగుచుండు. ఆ ప్రకారంబున బీజంబు వలన బీజంబులు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

పుట్టుచు నుండు. దేహికి నివి శాశ్వతంబై జరుగు చునుండు. పూర్వకాలంబున సామాన్య విశేషంబులు సన్మాత్రంబైన వస్తువులం దేవిధంబునం గల్పింపంబడియె, నా ప్రకారంబున దేహంబునకు జీవునకు నన్యోన్య విభాగంబు పూర్వకాలంబున నజ్ఞాన కల్పితం బయ్యె. జన్మఫలంబులను జూచుచున్న వారికి దహనక్రియల నగ్ని పెక్కు రూపంబులం గానంబడు భంగి, నొకండైన జీవుండు పెక్కుభంగుల వెలుంగుచుండు. ఇవి యన్నియు నాత్మజ్ఞానంబు చాలక దేహి దేహసంయోగంబున స్వప్నంబునందు భయావహం బైన ప్రయోజనంబు నడపుచుండి, మేలుకాంచి, యా స్వప్నార్థంబైన ప్రయోజనంబు తనది గాదని యెఱుంగుభంగి, జీవుండే తా నని జ్ఞానగోచరుండైన వాఁడెఱుంగు. కావున నన్నియును మనోమాత్రంబని తెలిసి, మోహతమంబు వాసి, భగవంతుండైన వాసుదేవుని యందుఁ జిత్తంబు వెట్టి, నిర్మలాత్మకుండ వగుము అని బోధించినం జిత్రకేతుండు లేచి వారల కిట్లనియె. 456

* రాజా! మేము మీరు ఇంకా ఇక్కడ ఉన్నవారూ అందరమూ ప్రస్తుతకాలంలో జన్మించి కలిసి జీవించి ఉన్నాము. భవిష్యత్తులో మృత్యువు కబళించి వేస్తుంది. ఇప్పుడు కలిసి ఉన్నవాళ్లం అప్పుడు కలిసి ఉండము. కనుక జననమరణాలు అన్నవి యథార్థాలు కావు. భగవంతుడు తన మాయాప్రభావంతో జీవులనుండి జీవులను పుట్టిస్తుంటాడు. జీవులచేతనే జీవులను రక్షింపజేస్తుంటాడు. చివరకు ఆ జీవుల చేతనే జీవులను సంహరింపజేస్తుంటాడు. ఈశ్వరుడు స్వతంత్రుడు. సృష్టిలోని జీవులు అస్వతంత్రులు. బాలకుడు బొమ్మలతో ఆడుకొన్నంత సేపు ఆడుకుని మరుక్షణంలో వాని అపేక్షమాని ఉపేక్షించి మరొక ఆట ఆడుకొంటాడు. అదేవిధంగా ఈశ్వరుడు కూడా జీవుల విషయంలో క్రీడిస్తూ ఉంటాడు. దేహధారియైన తండ్రిదేహంవల్ల తల్లిదేహం నుంచి పుత్ర దేహం పుడుతూ ఉంటుంది. ఒక విత్తనం వల్ల మరొక విత్తనం పుట్టటం ప్రకృతిసిద్ధమైన ధర్మం. అదే విధంగా దేహధారులైన వారి విషయంలో ఈ ధర్మం శాశ్వతంగా జరుగుతూ ఉంటుంది. పూర్వకాలంలో సద్వస్తువుల యందు సామాన్య విశేషభావాలు కల్పితము లైనట్లుగానే దేహానికి జీవునికీ పరస్పరభేదం కల్పింపబడింది. మండుతున్న అగ్ని ఆయా స్థానాలను బట్టి మనకు వేరు వేరు రూపాలతో కనిపిస్తుంటుంది. అదే విధంగా ఒకే జీవుడు అనేకరీతులుగా మనకు గోచరిస్తుంటాడు. దేహికీ దేహానికీ గల భేదం అజ్ఞానకల్పితం. మనం కలలు కంటుంటాం. స్వప్నంలో ఏదో భయంకరమైన సన్నివేశాన్ని దర్శిస్తాం. భయకంపితుల మవుతాం. మెలకువ రాగానే అది పీడకల అని తెలుసుకుంటాం. ఆ భయంకర సన్నివేశాలు మనకు సంబంధించినవి కావని గుర్తిస్తాం. అదే విధంగా జ్ఞానవంతు డైనవాడు చుట్టరికాలూ సంబంధాలూ నిజం కావనీ తెలుసుకుంటాడు. కనుక ఈ జనన మరణాదులన్నీ మనోభావనలే కాని వాస్తవాలు కావని గుర్తించి అజ్ఞానాంధకారం నుంచి వెలువడి నిర్మలాత్ముడివై నీ చిత్తాన్ని వాసుదేవుని యందు లగ్నం చెయ్యి.

ఈ విధంగా ప్రబోధించిన అంగిరసుని పలుకులు ఆలకించి చిత్రకేతుడు ఊరట చెంది లేచి వారిని చూచి ఇట్లా అన్నాడు.

సీ. యతివేషములు పూని యతి గూఢగతి నిందు నేతెంచినట్టి మీ రెవ్వరయ్య?
కడఁగి నన్ బోలిన గ్రామ్యబుద్ధుల నెల్ల బోధింప వచ్చిన పుణ్యమతులొ?

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

రమణఁ గుమార నారద ఋష భాదులొ దేవ లాసితు లను ధీరమణులొ?
వ్యాస వసిష్ఠ దుర్వాస మార్కండేయ గౌతమ శుక రామ కపిల మునులొ?

తే. యాజ్ఞవల్క్యుండుఁ దరణియు నారుణియును, చ్యవన రోమశు లాసురి జాతుకర్ణ
దత్తమైత్రేయ వర భరద్వాజ బోధ్య, పంచ శిఖులొ? పరాశర ప్రభృతి మునులొ? 457

క. వీరలలో నెవ్వరు సుర, చారణ గంధర్వ సిద్ధ సంఘంబులలో
వారలొ? యీ సుజ్ఞానము, కారణమై యెవరియందుఁ గలదు తలంపన్? 458

* అయ్యా! మునీంద్రుల వేషాలు ధరించి రహస్యంగా ఇచ్చటికి విచ్చేసిన మీ రెవ్వరో చెప్పండి. నా వంటి మందబుద్ధులైన పామరులకు జ్ఞానం బోధించటానికి వచ్చిన పుణ్యమూర్తులా? సనత్కుమారాదులా? నారదఋషభులా? అసిత దేవలులా? వ్యాస వసిష్ఠులా? దుర్వాస మార్కండేయులా? శుక గౌతములా? కపిలపరశురాములా? లేక యాజ్ఞవల్క్యుడు, తరణి, ఆరుణి, చ్యవనుడు, రోమశుడు, ఆసురి, జాతుకర్ణుడు, దత్తాత్రేయుడు, మైత్రేయుడు, భరద్వాజుడు, పంచశిఖుడు, పరాశరుడు మొదలైన మహర్షుల లోనివారా? కాక సుర సిద్ధ చారణ గంధర్వ సముదాయాలకు చెందిన వారా? అటువంటి వారు కాకపోతే ఇంతటి గొప్పజ్ఞానం మరెవ్వరికి ఉంటుంది.

క. పొందుగ గ్రామ్య పశుత్వముఁ, బొంది మహాశోకతమముఁ బొందిన నాకున్
ముందఱ దివ్యజ్ఞానముఁ, జెందించిన వారి మిమ్ముఁ జెప్పుడు తెలియన్. 459

* పశుత్వం కూడిన మొఱటువాడినై పెనుశోకం చీకటిలో చీకాకు పడుతున్న నాకు దివ్యజ్ఞానాన్ని బోధింపవచ్చిన మీ రెవ్వరో తెలియ జెప్పండి?

వ. అనిన నంగిరసుం డిట్లనియె. నేను పుత్రకాంక్షివైన నీకుం బుత్త్రుం బ్రసాదించిన యంగిరసుండ. ఇతండు బ్రహ్మపుత్త్రుండైన నారదభగవంతుండు. దుస్తరంబైన పుత్త్రశోకంబున మగ్నుండ వైన నిను ననుగ్రహించి, పరమజ్ఞానం బుపదేశింప వచ్చితిమి. నీ దుఃఖం బెఱింగి, బుత్త్రు నిచ్చితి మేనిఁ బుత్త్రవంతులైన వారి తాపంబు నీచేత ననుభవింపంబడు. ఈ ప్రకారంబున లోకంబున సతులును, గృహంబులును, సంపదలును, శబ్దాదులయిన విషయంబులును, రాజ్యవైభవంబును జంచలంబులు. మఱియు రాజ్యంబును, భూమియును, బలంబును, ధనంబును, భృత్యామాత్య సుహృజ్జనంబులును మొదలయినవి శోక మోహభయ పీడలం జేయుచుండుం గాని సుఖంబుల నీ నేరవు. గంధర్వనగరం బునుం బోలె స్వప్న లబ్ధ మనోరథంబునుంబోని యర్థంబుఁ బాసి కానంబడుచు మనోభవంబులయిన యర్థంబులం గూడి స్వార్థంబులై కానంబడనేరవు. కర్మంబులచేత ధ్యానంబులు సేయుచుండు మనంబులు నానాకర్మంబు లగుచు నుండు, నీ దేహిదేహంబు ద్రవ్యజ్ఞాన క్రియా త్మకంబై దేహికి వివిధ క్లేశసంతాపంబులం జేయుచుండుఁ గావున నీవు నిర్మలంబయిన మనంబుచేత నాత్మగతి వెదకి ధ్రువం బయిన పదవి నొందు మనియె. అప్పుడు నారదుం డిట్లనియె, నుపనిషద్గోప్యం బగు నే నిచ్చు మంత్రం బెవ్వండేని సప్తరాత్రంబులు పఠియించు, నతండు సంకర్షణుండైన భగవంతునిం

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

జూచు నెవ్వని పాదమూలంబు సర్వాశ్రయంబై యుండు నట్టి శ్రీమన్నారాయణుని పాదంబులు సేవించి యీ మోహంబు వదలి యతి శీఘ్రంబున నుత్తమ పదంబు నొందు, మిప్పు డిక్కుమారునకును నీకును బ్రయోజనంబు గలదేనిం జూడు మని నారదుండు మృతబాలకుని కళేబరంబుఁ జూచి యోజీవుండ! నీకు శుభం బయ్యెడు. ఇందుఁ బ్రవేశించి మీ తల్లిదండ్రుల బంధుజనులం జూచి వీరల దుఃఖంబు లార్చి యీ కళేబరంబునందుఁ బ్రవేశించి యాయుశ్శేషంబు ననుభవించి పిత్రధీనంబైన రాజ్యాసనంబునం గూర్చుండు మనిన న బ్బాలుం డిట్లనియె. 460

* ఈ విధంగా అడుగుతున్న చిత్రకేతునితో అంగిరసుడు ఇలా అన్నాడు - నీవు పుత్రసంతానం కావాలని కోరినప్పుడు నీకు పుత్రుణ్ణి ప్రసాదించిన అంగిరసుణ్ణి నేను. ఈయన బ్రహ్మ మానస పుత్రుడైన నారదమహర్షి. తరింప శక్యంకాని పుత్రశోకంలో మునిగి ఉన్న నిన్ను అనుగ్రహించి నీకు పరమజ్ఞానాన్ని ఉపదేశించటం కోసం వచ్చాము. నీ దుఃఖాన్ని తెలుసుకొని ఇప్పుడు మళ్లీ నీకు కుమారుణ్ణి ప్రసాదించినప్పటికీ బిడ్డలు గలవారికి కలిగే దుఃఖం తిరిగి నీకు కలుగుతుంది.

ఈ విధంగా ఈ లోకంలో భార్యలూ, గృహాలూ, సంపదలూ, శబ్దస్పర్శ రూపాదులైన విషయసుఖాలూ రాజ్యవైభవాలూ అన్నీ అశాశ్వతాలు. చివరకు దుఃఖాన్నే కలిగిస్తాయి. ఇంతేకాదు, భోగ భాగ్యాలు, పొలం, బలం, ధనం, భృత్యులు, అమాత్యులు, మిత్రులు మొదలైన సంబంధాలన్నీ శోకాన్నీ మోహాన్నీ భయాన్నీ బాధనూ కలిగించుతాయే కాని సుఖాన్ని చేకూర్చలేవు.

గగనంలో కన్పించే గంధర్వనగరంలాగా కలలో కన్పించే వస్తువులులాగా ఈ సంబంధాలన్నీ మాయమవుతూ మళ్లీ గోచర మవుతూ ఉంటాయి. మన మనస్సులలో ధ్యానించు భావాలే మనకు స్వప్నంలో సాక్షాత్కరించి అదృశ్య మవుతుంటాయి. జీవిదేహం, ద్రవ్యం, జ్ఞానం, క్రియ అనే మూడు విధాలైన సంబంధాలతో కూడి ఉంటుంది. అటువంటి దేహం దేహధారి అయినవానికి నానావిధాలైన క్లేశాలను కలిగిస్తుంది. ఎన్నెన్నో చిక్కులు తెచ్చి పెడుతుంది.

అందువల్ల రాజా! నీవు నీ మనస్సును ఈ బంధాలలో చిక్కుకోకుండా నిశ్చలం చేసుకో! అటువంటి నిర్మలమైన మనస్సుతో ఆత్మజ్ఞానాన్ని అలవరచుకో! శాశ్వతమైన పదవిని అందుకో!

ఈ విధంగా అంగిరసుడు పలికిన అనంతరం చిత్రకేతుడితో నారదమహర్షి ఇలా అన్నాడు - "రాజా! ఉపనిషత్తులలో రహస్యంగా నిక్షిప్తమై ఉన్న ఒక మంత్రాన్ని నేను నీకు ఉపదేశిస్తాను. ఈ మంత్రాన్ని ఏడు రాత్రులు జపించిన వానికి భగవంతుడైన సంకర్షణుని దర్శనం సంప్రాపిస్తుంది. సమస్త విశ్వానికీ ఆశ్రయమైన శ్రీమన్నారాయణుని పాదాలు సేవించి అతడు మోహబంధాలను ఛేదించి అతిశీఘ్రంగా ఉత్తమగతిని పొందుతాడు. ఈ కుమారునికీ నీకూ ఎటువంటి సంబంధమూ లేదు. ఒకవేళ ఏదైనా ప్రయోజనం ఉన్నదనుకుంటావేమో! అయితే ఇప్పుడే పరీక్షించుకో"అని నారదుడు చనిపోయిన ఆ బాలుని కళేబరంవైపు చూచి " ఓజీవుడా! నీకు శుభం కలుగుగాక! నీవు మళ్లీ ఈ దేహంలో ప్రవేశించు. మీ తల్లిదండ్రులనూ

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

బంధుమిత్రులనూ ఒక్క మాటు చూడు. వాళ్ల దుఃఖాన్ని పోగొట్టు. మిగిలిన ఆయుర్దాయమంతా ఈ శరీరంలోనే ఉండి మీ తండ్రిగారి సింహాసనాన్ని అధిష్ఠించు'' అన్నాడు. అప్పుడు ఆ బాలుడు ఇలా అన్నాడు-

తే. కర్మవశమున నెందు సుఖంబు లేక, దేవ తిర్యఙ్న యోనులఁ దిరుగు నాకు
వెలయ నే జన్మమందునొ వీరు తల్లి, దండ్రు లయినారు చెప్పవే తాపసేంద్ర! 461

* "ఓ మునీంద్రా! నేను పూర్వకర్మవశంచేత ఎన్నో జన్మలు ఎత్తి ఎన్నెన్నో కష్టాలు పడ్డాను. చేసిన పాపపుణ్యాలను అనుసరించి దేవతల గర్భంలోనూ, మానవుల గర్భంలోనూ, తిర్యగ్జంతువుల గర్భంలోనూ జన్మించాను. ఆయా జన్మాలలో నా తల్లిదండ్రులు ఎంద రెందరో ఉన్నారు కదా! మరి ఈ తల్లిదండ్రుల దుఃఖం తీరిస్తే ఆ తలిదండ్రుల సంగతి ఏమిటి? వీరు ఏనాటి తల్లిదండ్రులు?

తే. బాంధవజ్ఞాతిసుతులును బగతు రాత్మ, వరు లుదాసీన మధ్యస్థవర్గములును
సరవిఁ గనుచుందు రొక్కొక్క జన్మమునను, నెఱయఁ బ్రాణికి నొక వావి నిజము గలదె? 462

* జీవునికి ప్రతిజన్మలోనూ చుట్టాలుగా దాయాదులుగా కుమారులుగా శత్రులుగా మిత్రులుగా నిర్లిప్తులుగా తటస్థులుగా అనేకులు అనేక సంబంధాలను కలిగిన వారుంటారు. వాస్తవానికి జీవునికి వీరెవ్వరితోనూ ఎటువంటి సంబంధమూ లేదు.

తే. రత్నములు హేమములు ననురాగలీల, నమ్మకంబుల నీవల నావల నగు
భంగి నరులందు జీవుండు ప్రాప్తుఁ డగుచు, నెలమిఁ దిరుగుచునుండుఁ, దా నెందుఁ జెడఁడు.463

* రత్నాలూ, బంగారునగలూ మన ఆసక్తివల్ల క్రయవిక్రయాలలో ఏ విధంగా ఇటూ అటూ చేరుతూ ఉంటాయో అదే విధంగా జీవుడు తన కర్మానుసారంగా సంచరిస్తూ ఉంటాడేకాని అతనికి ఏ బంధమూ అంటదు. అతనికి ఎటువంటి మార్పూ లేదు.

సీ. ఒక్కఁడై నిత్యుఁడై యెక్కడఁ గడలేక సారిది జన్మాదుల శూన్యుఁడగుచు
సర్వంబు నందుండి సర్వంబుఁ దనయందు నుండంగ సర్వాశ్రయుం డనంగ
సూక్ష్మమై స్థూలమై సూక్ష్మాధికములకు సామ్యమై స్వప్రకాశమునఁ వెలిఁగి
యఖిలంబుఁ జూచుచు నఖిల ప్రభావుఁడై యఖిలంబు దనయందు నడఁచి కొనుచు

తే. నాత్మమాయాగుణంబుల నాత్మమయము, గాఁగ విశ్వంబుఁ దనసృష్టి ఘనతఁ జెందఁ
జేయుచుండును సర్వసంజీవనుండు, రమణ విశ్వాత్ముఁ డయిన నారాయణుండు. 464

* సర్వాంతర్యామీ సర్వేశ్వరుడూ పరమాత్ముడూ అయిన శ్రీమన్నారాయణుడు తన మాయా గుణాలతో ప్రపంచమంతటా తానే నిండిఉంటాడు. ఆయన శాశ్వతుడు. ఆయన అనన్యుడు. ఆయన సర్వవ్యాపి. ఆయన ఈ జగత్తుకే ఆత్మ అయినవాడు. ఎన్ని జన్మలెత్తినా అవి ఆయనకు అంటవు. ఆ పరాత్పరుడు అన్నిటిలోనూ ఉన్నాడు. అన్నీ ఆయనలో ఉన్నాయి. ఆయన సమస్తానికీ ఆశ్రయమైనవాడు.

This PDF document was edited with Icecream PDF
Upgrade to PRO to remove watermark.

స్థూలసూక్ష్మభేదాలకు అతీతుడు. స్వయంప్రకాశుడు. ఆయన తన సృష్టిని దీప్తిమంతం చేస్తూ ఉంటాడు. ఆయన సమస్తాన్నీ తనలో దాచుకుంచాడు.

క. సతు లెవ్వరు? సుతు లెవ్వరు?, పతు లెవ్వరు? మిత్ర శత్రు బంధు ప్రియ సం
గతు లెవ్వరు? సర్వాత్మక, గతుఁడై గుణసాక్షి యైన ఘనుఁ డొక్కనికిన్. 465

* సర్వాత్ముడూ సర్వసాక్షీ అయిన ఆ మహనీయునకు సతులూ సుతులూ అధిపతులూ మిత్రులూ శత్రులూ ప్రియులూ అప్రియులూ అంటూ లేరు.

-: చిత్రకేతుండు తపం బాచరించి భగవత్ప్రసాదంబు నొందుట :-

వ. మఱియు సుఖదుఃఖంబులఁ బొందక సర్వోదాసీనుండై పరమాత్మయై యుండు న ప్పరమేశ్వర రూపుండ నయిన నాకును మీకు నెక్కడి సంబంధంబు? మీకు దుఃఖంబునకుం బని లేదని పలికి యా జీవుండు వోయినం జిత్రకేతుండును బంధువులు నతి విస్మిత చిత్తులై శోకంబులు విడిచి మోహంబులం బాసి యమునా నది యందు నక్కుమారునకు నుత్తరకర్మంబులు నిర్వర్తించిరి, చిత్రకేతుండు గాఢపంకంబునం బడి వెడలిన యేనుంగునుంబోలె గృహాంధకూపంబునందుండి వెడలి కాళిందీనదికిం బోయి యందు విధిపూర్వకంబుగఁ గృతస్నానుండై మౌనంబుతోడ నారదునకు నమస్కరించిన నతండు ప్రసన్నుండై భగవన్మంత్రంబు విధి పూర్వకంబుగా నతనికి నుపదేశించి యంగిరసుతోడం గూడి బ్రహ్మలోకంబునకుం జనియె. చిత్రకేతుండును నారదోపదేశ మార్గంబున నిరాహారుండై సమాధినియతుండై నారాయణ రూపంబయిన యా విద్య నారాధించి సప్తరాత్రాంతంబున నప్రతిహతంబయిన విద్యాధరాధిపత్యంబున భాస్వద్రత్న దివ్య విమానంబునుం బడసి నారాయణునను గ్రహంబునుం బొంది మనోగమనంబునం ద్రిజగంబులం జరియించుచుండఁ గొన్ని దినంబులకు నొక్కచోట. 466

* అందువల్ల సుఖదుఃఖాలకు అతీతుడనై అన్నిటియందు నిర్లిప్తుడనై పరమాత్మ స్వరూపుడనైన నాకూ మీకూ ఎటువంటి సంబంధమూ లేదు. మీరు నాకోసం దుఃఖింపవలసిన అవసరం లేదు.'' ఈ విధంగా పలికి ఆ బాలునిలోని జీవుడు వెళ్లిపోయాడు.

తరువాత చిత్రకేతుడూ అతని బంధువులూ ఆశ్చర్యచకితులై దుఃఖాన్నీ వ్యామోహాన్నీ విడిచిపెట్టారు. యమునానదికి వెళ్లి ఆ బాలుని శరీరానికి అంత్యక్రియలు కావించారు.

చిత్రకేతుడు చిక్కనైన బురదలోనుంచి బయటపడిన ఏనుగు లాగా సంసారమనే చీకటి బావినుండి బయటపడ్డాడు. యమునానదిలో శాస్త్రోక్తంగా స్నానం చేశాడు. మౌనంగా నారదమహర్షికి నమస్కరించాడు. నారదుడు ప్రసన్నుడై చిత్రకేతునికి నారాయణ మంత్రాన్ని ఉపదేశించి అంగిరసునితో పాటు బ్రహ్మలోకానికి వెళ్లి పోయాడు. చిత్రకేతుడు నారదమహర్షి బోధించిన విధంగా నారాయణ రూపమైన విద్యను నిరాహారుడై సమాధినిష్ఠుడై ఏడురాత్రులు అత్యంతదీక్షతో ఆరాధించి చివరకు అనన్య సామాన్యమైన విద్యాధర చక్రవర్తిత్వాన్నీ, రత్నఖచితమైన దివ్య విమానాన్నీ పొందాడు. శ్రీమన్నారాయణుని అనుగ్రహంచేత మనోవేగం గల విమానంలో ముల్లోకాలలోనూ సంచరింప సాగాడు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సీ. తారహారపటీర ధవళ దేహమువాని రమణీయ నీలాంబరంబువాని
మణికిరీట స్ఫురన్మస్తకంబులవానిఁ గంగణకేయూర కరమువానిఁ
గర్బురమయదీప్త కటిసూత్రములవానిఁ దరళయజ్ఞోపవీతములవాని
నతిసుప్రసన్న వక్త్రాంబుజంబులవానిఁ దరుణవివృత్త నేత్రములవాని

ఆ. సిద్ధమండలంబు సేవింపఁ బుణ్యప్ర, సిద్ధి వెలసినట్టి యిద్ధచరితుఁ
బద్మలోచనునకుఁ బాదపీఠంబైన, ఘనునిఁ బన్నగేంద్రుఁ గాంచె నతఁడు. 467

* ఆ విధంగా విహరిస్తున్న విద్యాధరచక్రవర్తి చిత్రకేతుడు కొన్ని దినాలకు ఒకానొకచోట మహావిష్ణువుకు మంజుల పాదపీఠమై మహానుభావుడైన ఆదిశేషుణ్ణి సందర్శించాడు. ఆదిశేషుడు నక్షత్రాలవలె, ముత్యాలహారాలవలె, చందనంవలె తెల్లనైన దేహం కలిగి ఉన్నాడు.సుందరమైన నల్లని వస్త్రాలు ధరించాడు. రత్నకిరీటాలతో అతని శిరస్సులు విరాజిల్లుతున్నాయి. చేతులకు కంకణాలూ కేయూరాలూ అలంకరించుకొని ఉన్నాడు. తళతళ ప్రకాశించే మొలనూలు ధరించి ఉన్నాడు. నిగ నిగ మెరిసే యజ్ఞోపవీతాలతో అలరారుతున్నాడు. ఆయన ముఖకమలాలు ఎంతో ప్రసన్నంగా ఉన్నాయి. ఆయన నేత్రాలు గుండ్రముగా దీప్తిమంతములై మెరుస్తున్నాయి. సిద్ధుల సమూహం ఆయన చుట్టూ చేరి సేవిస్తూ ఉన్నారు. పరమపావనుడై సచ్చరిత్రుడై పద్మనాభుని పాదపీఠమైన పన్నగేంద్రుణ్ణి కన్నుల విందుగా కనుగొన్నాడు చిత్రకేతుడు.

ఆ. కన్నమాత్ర నతఁడు కల్మషంబులఁ బాసి, విమలచిత్తుఁ డగుచు విశదభక్తి
నిట్టరోమములకుఁ బట్టగు చానంద, బాష్పనేత్రుఁ డగుచుఁ బ్రణుతి సేసె. 468

* అటువంటి మహానుభావుడైన ఆదిశేషుణ్ణి ఆలోకించగానే చిత్రకేతుని దురితములన్నీ దూరంగా తొలగిపోయాయి. అతని మనస్సు నిర్మలమై భక్తితో నిండిపోయింది. ఒడలు పులకించింది. కన్నులలో ఆనందబాష్పాలు పొంగి పొరలాయి. ఆ విధమైన తన్మయత్వంతో విద్యాధర చక్రవర్తి భగవంతుడైన ఆదిశేషునికి ప్రణామం చేశాడు.

క. సంతోషాశ్రులచేత న, నంతునిఁ బరిషిక్తుఁజేసి యతఁడు ప్రమోదం
బెంతయు నరికట్టిన నొక, కొంతయుఁ బలుకంగలేక కొండొక వడికిన్. 469

* చిత్రకేతుడు తన సంతోష బాష్పధారలతో అనంతుని అభిషేకించాడు. పట్టరాని ఆనందంతో గద్గదకంఠుడై ఒక్క పలుకుకూడా పలుక లేకపోయాడు.

చ. మది నొకయింతమాత్రన సమంబుగఁ జేయుచు బాహ్యావర్తనం
గదిసిన యింద్రియంబుల నొకంతకుఁ దెచ్చి మనంబు వాక్కునుం
గుదురుగఁ ద్రోచి తత్త్వమునఁ గూర్చుచు శాశ్వత విగ్రహంబునా
సదయుఁ బ్రశాంతు లోకగురు సన్నుతి సేయఁదొడంగె నిమ్ములన్. 470

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఆ విధంగా కొంతసేపైన తరువాత అతడు తన హృదయాన్ని కొంత కుదుటపరచుకొన్నాడు. ఇంద్రియాలను వశపరచుకొన్నాడు. మనస్సును మాటను సరిచేసుకొని శాశ్వతుడూ, దయామయుడూ, శాంతమూర్తీ, జగద్గురువూ అయిన ఆదిశేషుణ్ణి ఈ విధంగా స్తుతింపసాగాడు.

క. అజితుఁడవై భక్తులచే, విజితుఁడ వైనాఁడ విపుడు వేడుక వారున్
విజితులు నీచేఁ గోర్కులు, భజియింపనివారు నిన్నుఁ బడయుదురె హరీ! 471

* "ఓ అనంతా! నీవు అజితుడవైనా విజితుడవే. ఏమంటే పరులచే జయింప శక్యం కానివాడవైన నీవు భక్తులచే ఇప్పుడు జయింపబడినావు. ఆ భక్తులుకూడా నీచేత జయింపబడినవారై నీకు వశులై వర్తిస్తున్నారు. కోర్కెలను జయింపలేనివాడు నీ కరుణకు పాత్రుడు కాలేడు.

ఉ. నీ విభవంబు లీ జగము నిండుట యుండుట నాశమొందుటల్
నీ విమలాంశజాతములు నెమ్మి జగంబు సృజించువార లో
దేవ! భగవద్గుణాంబుధుల తీరముఁ గానక యీశ! బుద్ధితో
వావిరిఁ జర్చచేయుదురు వారికి వారలు దొడ్డవారలై. 472

* ఓ దేవా! ఈ లోకాలు పుట్టటం, పెరగటం, నశించటం అనేవి నీ లీలావిలాసాలు మాత్రమే. లోకకర్తలైనవారు నిర్మలమైన నీ అంశవల్ల జనించినవారే. వీరందరూ నీ గుణసముద్రంలో మునిగి తేలుతూ తీరాలు చేరలేక తమకు తామే ప్రభువులమనే భావంతో వాదులాడుకుంటూ ఉంటారు.

క. పరమాణువు మొదలుగఁ గొని, పరమము దుదిగాఁగ మధ్యపరికీర్తనచే
స్థిరుఁడవు త్రయీవిదుఁడవై, సరి సత్త్వాద్యంత మధ్య సదృశగతుఁడవై. 473

* స్వామీ! నీవు వేదవేత్తవు. ఆది మధ్యాంతాలు నీ వశంలో ఉంచుకున్నవాడవు. పరమాణువు మొదలుకొని పరమోత్కృష్టమైన పదార్థంవరకూ వ్యాపించి ఉన్నావు. నీవు శాశ్వతుడవు.

తే. ఉర్వి మొదలైన యేడు నొండొకటికంటె, దశగుణాధికమై యుండు, దానినండ
కోశమందు, రజాండంబు కోటి యెవని, యందు నణుమాత్రమగు ననంతాఖ్యుఁ డతఁడు. 474

* పృథ్వి, జలం, తేజస్సు, వాయువు, ఆకాశం అనే పంచభూతాలూ, మహత్తూ, అహంకారమూ అనే ఏడున్నూ ఒకదానికంటె పదిరెట్లు పెద్దవిగా కూర్చబడి ఉంటాయి. దీనినే అండకోశం అంటారు. ఇటువంటి బ్రహ్మాండాలు నీలో లెక్కలేనన్ని అణువులుగా ఏర్పడి ఉన్నాయి. ఈ విధంగా అంతు తెలియరాని అనంతుడవు నీవు.

వ. మఱియు నొక్కచోటవిషయతృష్ణాపరులైన నరపశువులు పరతత్త్వంబవైన నిన్ను మానియైశ్వర్యకాములై తక్కిన దేవతల భజియింపుదురు, వారిచ్చు సంపదలు రాజకులంబునుంబోలె వారలం గూడి నాశంబునం బొందుచుండు, విషయకాము లేని నిన్ను సేవించినవారు వేఁచిన విత్తనంబునుం బోలె దేహాంతరోత్పత్తి నొందకుండుదురు, నిర్గుణుండవై జ్ఞానవిజ్ఞాన రూపంబు నొందియున్న నిన్ను

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

గుణసమేతునింగా జ్ఞానులు భావింతురు. నీ భజనం బేరూపున నయిన మోక్షంబు ప్రసాదించు. జితమతివైన నీవు భాగవత ధర్మం బే ప్రకారంబున నిర్ణయించితి, వా ప్రకారంబున సర్వోత్కృష్టుండ వయిన నిన్ను సనత్కుమారాదులు మోక్షంబు కొఱకు సేవించుచున్నారు. ఈ భాగవత ధర్మంబు నందు జ్ఞానహీనుం డొక్కండును లేఁ డన్యకామ్యధర్మంబునందు విషమబుద్ధిచేత నేను నీవు నాకు నీకు నని వచియించు చున్నవాఁ డధర్మనిరతుండై క్షయించుచుండు. స్థావర జంగమ ప్రాణి సమూహంబునందు సమంబైన భాగవతధర్మంబుల వర్తించుచున్న మనుజునికి భవద్దర్శనంబువలనఁ బాపంబు క్షయించుట యేమి చిత్రం? బిపుడు భవత్పాదావలోకనంబున నిరస్తాశయుమ లుండనైతి. మూఢుండ నయిన నాకుఁ బూర్వకాలంబున నారదుం డనుగ్రహించి భగవద్ధర్మంబు దయసేసె,నది నేఁడు నాకు వరదుండవైన నీకతంబున దృష్టంబయ్యె, ఖద్యోతంబులచేత సూర్యుండు గోచరుండు గానిమాడ్కి జగదాత్మకుండవైన నీ మహత్త్వంబు మనుజులచేత నాచరింపంబడి ప్రసిద్ధం బైనదిగా, దం దుత్పత్తిస్థితి లయకారణుండవై భగవంతుండవైన నీకు నమస్కరించెద నని మఱియును.475

* ఇంద్రియార్థులకు వశులై విషయసుఖాలు మరిగి తిరిగే నర పశువులు పరమేశ్వరుడవైన నిన్ను విడిచి ఐశ్వర్యవాంఛతో ఇతర దైవాలను ఆరాధిస్తారు. ఆ దేవతలు ఇచ్చే సంపదలు రాజులిచ్చే మడిమాన్యాల వంటివి. ఆ మడిమాన్యాలు ఆ రాజులతోపాటు నశించిపోయిన విధంగా ఆ చిల్లర దేవతలిచ్చే సంపదలు వారితోపాటు నష్టమై పోతాయి. విషయవాంఛలను విడనాడి నిన్ను ఆరాధించేవారు వేయించిన విత్తనాలవంటివారు. వారికి దేహాంతరాలలో మొలకెత్తే ప్రసక్తి ఉండనే ఉండదు.

నిర్గుణుడవై కూడా జ్ఞానవిజ్ఞానరూపాలతో విరాజిల్లే నిన్ను జ్ఞానవంతు లైనవారు గుణవంతునిగానే భావిస్తారు. ఏ విధంగా ఆచరించినప్పటికీ నీ సేవ మోక్షాన్ని ప్రసాదిస్తుంది. నీవు నిర్ణయించిన భాగవత ధర్మానుసారంగా సనత్కుమారుడు మొదలైన మహానుభావులు మోక్షాన్ని కాంక్షించి సర్వేశ్వరుడవైన నిన్ను సంసేవిస్తారు.

భాగవత ధర్మాన్ని అవలంబించిన మహానుభావు లందరూ జ్ఞానవంతులే. వారిలో జ్ఞానహీనుడంటూ ఉండడు. మనసులోని కోరికలు తీర్చుకోవలెననే తహతహతో కామ్యకర్మలవెంట పరువులెత్తుతూ "నేను నీవు నాకు నీకు"అనే విషమబుద్ధి కలవాడు అధర్మపరుడై అధోగతి పాలవుతాడు. చరాచరములైన సమస్తజీవులయందు సమదృష్టి కలిగి భాగవత ధర్మానుసారం సర్వత్ర భగవంతుణ్ణి సందర్శించే వానికి పాపం పరిహారం కావటంలో ఆశ్చర్యం ఏముంది? ఇప్పుడు భగవంతుడవైన నీ పాదసందర్శనంవల్ల నాలోని దోషాలన్నీ పూర్తిగా నశించాయి.

మందబుద్ధినైన నన్ను నారదమహర్షి అనుగ్రహించి భాగవత ధర్మాన్ని నాకు ఉపదేశించాడు. అందువల్ల ఇప్పుడు భగవంతుణ్ణి దర్శింపగలిగాను. మిణుగురు పురుగులకు సూర్యుడు గోచరింపనట్లే సామాన్యమానవులకు జగదంతర్యామివైన నీ మహత్త్వం గోచరం కాదు. సృష్టిస్థితిలయాలకు హేతుభూతుడవై భగవంతుడవైన నీకు నమస్కరిస్తున్నాను.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

తే. అరయ బ్రహ్మాదు లెవ్వని ననునయించి, భక్తియుక్తుల మనమునఁ బ్రస్తుతింతు
రవని యెవ్వని తలమీఁద నావగింజఁ, బోలు నా వేయిశిరముల భోగిఁ గొల్తు. 476

* బ్రహ్మాది దేవతలు వినయ వినమ్రులై నిన్ను ఆశ్రయించి భక్తితో స్తోత్రం చేస్తారు. ఈ సమస్త భూమండలం నీ శిరస్సు మీద ఆవగింజవలె ఉంటుంది. అటువంటి వేయిపడగల మహాభోగివైన నిన్ను సేవిస్తాను.".

క. ఈ విధమున వినుతింపఁగ, నా విద్యాధరులభర్త కనియె ననంతుం
డో విమలబుద్ధి! నీ దగు, ధీ విభవంబునకు మెచ్చితిం బ్రియమారన్. 477

ఆ. అరయ నారదుండు నంగిరసుండును, దత్త్వ మొసంగినారు, దాని కతన
నన్నుఁ జూడఁగల్గె నా భక్తి మదిఁ గల్గె, నా పథంబు నీకు నమ్మఁ గలిగె. 478

* ఈ ప్రకారంగా విద్యాధర చక్రవర్తి అయిన చిత్రకేతుడు భగవంతుడైన ఆదిశేషుణ్ణి సంస్తుతించాడు. అప్పుడు అనంతుడు చిత్రకేతునితో ఇలా అన్నాడు - ఓ బుద్ధిమంతుడా! నిర్మలమైన నీ బుద్ధి వైభవానికి మెచ్చుకున్నాను. నీవు నాకు మిక్కిలి ఆత్మీయుడవైనావు. నారదుడు, అంగిరసుడు నా యథార్థస్వరూపాన్ని నీకు ఎరుగ చేశారు. అందువలన నీవు నన్ను దర్శింపగలిగావు. నీ హృదయంలో నా భక్తి భావాన్ని పదిలపరచుకున్నావు. నా మార్గంమీద నీకు నమ్మకం కలిగింది.

సీ. పూని నా రూపంబు భూతజాలంబులు, భూతభావనుఁడ నేఁ బొందువడఁగ
బ్రహ్మంబు మఱియు శబ్దబ్రహ్మమును శాశ్వతంబైన తనువులు దగిలె నాకు
నఖిలలోకములందు ననుగతంబై యుందు, లోకంబు నాయందు జోకఁ జెందు,
నుభయంబు నాయందు నభిగతంబై యుండు, నభిలీన మగుదు న య్యుభయమందు!

తే. వెలయ నిద్రించువాఁ డాత్మ విశ్వమెల్లఁ, జూచి మేల్కాంచి తా నొక్క చోటివానిఁ
గా వివేకించు మాడ్కి నీ జీవితేశ, మాయ దిగనాడి పరమధర్మంబుఁ దెలియు. 479

* ఈ జగత్తులోని సమస్తజీవులూ నా స్వరూపాలే. నేను భూత భావనుడను. ఈ సృష్టిలోని సమస్త రూపాలనూ నిర్దేశించేవాడను నేనే. బ్రహ్మమూ, శబ్దబ్రహ్మమూ రెండూ శాశ్వతమైన నా దేహాలు. ఆత్మస్వరూపుడ నైన నేను అఖిలలోకములందు నిండి ఉన్నాను. ఈ సమస్త జగత్తులు నాలో ఇమిడి ఉన్నాయి. ఈ రెండు స్థితులూ నాకు అనుకూలంగా నడుస్తూ ఉంటాయి. నేను ఈ రెంటిలో అంతర్లీనంగా ఉంటాను. నిద్రించేవాడు స్వప్నావస్థలో సమస్త విశ్వాన్నీ సందర్శించి మేల్కాంచిన అనంతరం తాను ఎక్కడ ఉన్నాడో తెలుసుకుంటాడు. అదే విధంగా జీవులు ఈ విశాల సృష్టియందు విహరించి విహరించి ఏదో ఒకనాడు భగవంతుని మాయ నుండి విడివడినవారై పరమార్థాన్ని తెలుసుకుంటారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఆ. నిద్ర వోవువేళ నిరతుఁడై దేహి దా, నెట్టి గుణముచేత నింద్రియములఁ
గడచినట్టి సుఖముఁ గను, నట్టి బ్రహ్మంబుఁ, గడిమి మెఱయ నన్నుఁగా నెఱుంగు. 480

* జీవుడు నిద్రించే సమయంలో ఇంద్రియాలకు అతీతుడై ఉంటాడు. అతనిని గుణాలు ఏవీ స్పృశింపవు. అటువంటి ఇంద్రియాతీతమైన ఆనందస్థితినే బ్రహ్మంగా గుర్తించు, ఆ బ్రహ్మస్వరూపమే నేనుగా తెలుసుకో.

ఆ. స్వప్నమందు నెట్లు సంచార మొనరించు, మేలుకాంచి దృష్ట మోలి నెఱుఁగు
నుభయ మెఱుఁగునట్టి యుత్తమజ్ఞానంబు, తత్త్వ, మట్టిదైన తలఁపు నేను. 481

* జీవుడు స్వప్నంలో ఎక్కడెక్కడో ఎట్లెట్లో సంచరిస్తాడు. మేల్కొన్న అనంతరం తాను చూచినవాటిని అవగతం చేసుకుంటాడు. ఈ రెండు స్థితులనూ చక్కగా సమన్వయించుకొని ఒకటిగా గ్రహించటమే ఉత్తమజ్ఞానం. అటువంటి జ్ఞానమే నేనుగా గుర్తించు.

సీ. అరయంగ నెవ్వని కలవిగానట్టి యీ సలలిత మానుషజాతిఁ బుట్టి
యాత్మతత్త్వ జ్ఞానహతుఁడైన వానికిఁ గలుగునె యెందు సుఖం బొకింత?
వెలయఁ బ్రవృత్తినివృత్తి మార్గంబుల సుఖదుఃఖ చయముల సారిదిఁ దెలిసి
పనిచెడి సంకల్పఫల మూలమునఁ బాఱి కడు సుఖదుఃఖ మోక్షములకొఱకు

ఆ. దంపతి క్రియామతంబు వర్తింతురు, దాన మోక్ష మేల దక్కి యుండు?
నఖిల దుఃఖహేతు వయిన యీ కర్మంబు, నెఱిఁగి నన్నుఁ దలఁప రిచ్చలోన. 482

* లోకంలో నరజన్మం పరమదుర్లభం. కావాలంటే లభించేది కాదు. అటువంటి ఉత్తమజన్మనెత్తి కూడా ఆత్మస్వరూపం తెలుసుకోకుండా తప్పుమార్గంలో పడినవానికి ఏ మాత్రం కూడా సుఖం లభింపదు. మానవులు సుఖప్రాప్తి కోసం దుఃఖనివృత్తి కోసం ప్రయత్నిస్తుంటారు. ప్రవృత్తిమార్గాన్నీ నివృత్తి మార్గాన్నీ అవలంబిస్తారు. కాని వారి సంకల్పం కోరికతో కూడినందువల్ల వారికి సుఖం ప్రాప్తించదు. దుఃఖం తొలగిపోదు.

కొందరు సుఖం కోసం దాంపత్యధర్మాన్ని ఆశ్రయిస్తారు. దీనిలో కూడా పరస్పరం వియోగం కలిగినప్పుడు విషాదం తప్పదు.అందువల్ల సంసారసంబంధంలో సైతం సుఖదుఃఖాలు ప్రాప్తిస్తూనే ఉంటాయి. నన్ను విస్మరించి దుఃఖకారణమైన ఈ బంధాలలో చిక్కుకున్నవారికి మోక్షం ఎట్లా దక్కుతుంది!

వ. మఱియు విజ్ఞానాభిమాను లయిన మనుష్యులకు నతి సూక్ష్మంబయిన యాత్మగతి నిజస్థానత్ర యలక్షణంబునఁ జతుర్థాంశంబు నెఱింగి యైహికాముష్మిక విషయంబులచేతను వివేక బలంబుచేతను నియుక్తుండై జ్ఞానవిజ్ఞాన సంతృప్తుండైన పురుషుండు నాకు భక్తుండగు నీ విధంబులు గలవారలు యోగ నైపుణ్య బుద్ధి గలవారలునై స్వార్థంబయిన యాత్మచేతం బరమాత్మను దెలియుచుందురు. నీవు నీ క్రమంబున మద్భక్తి శ్రద్ధాపరుండవై విజ్ఞాన సంపన్నంబులైన వాక్కులచేత స్తోత్రంబుసేసి ముక్తుండ వైతి వని యా శేషభగవంతుండు విద్యాధరపతియైన చిత్రకేతుం బలికి యతని కదృశ్యుండై పోయె. ఏ దిక్కున సర్వాత్మకుండైన యనంతుం డంతర్ధానంబు నొందె, నా దిక్కునకు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

విద్యాధర భర్త నమస్కరించి గగనచరుండై చని లక్షల సంఖ్యలైన దివ్య వర్షంబు లవ్యాహత బలేంద్రియుండై పరమయోగి పురుషులును దివ్యమునీంద్రులును సిద్ధచారణగంధర్వులును వినుతి సేయం గుల ద్రోణాది శైలంబులను రమ్యప్రదేశంబులను సంకల్పసిద్ధ ప్రదేశంబులను వినోదించుచు శ్రీనారాయణ దత్తంబగు దివ్యవిమానంబు నందుఁ జరియించుచు నుండి. 483

* మనుష్యులు విజ్ఞానాన్ని అభిమానిస్తారు. అటువంటివారు జాగ్రత్ స్వప్న సుషుప్తులనే మూడు అవస్థలకు అతీతమై నాలుగవదైన ఆత్మస్వరూపాన్ని తెలుసుకోవాలి. అలా తెలుసుకొన్న పురుషుడు ఇహపరాలను చక్కగా గుర్తించినవాడై, యుక్తాయుక్త వివేకంతో కూడినవాడై, జ్ఞాన విజ్ఞానాలతో సంతుష్టుడై నాకు భక్తుడవుతాడు. ఇటువంటివారే యోగవిద్యలో నైపుణ్యం సంపాదించి ఆత్మను దర్శిస్తారు. ఆ ఆత్మానుభూతితో పరమాత్మను సందర్శిస్తారు. నీవు అదే విధంగా నాయందు శ్రద్ధాభక్తులు కలవాడవై విజ్ఞానసంపన్నములైన వాక్కులతో నన్ను స్తుతించి ముక్తుడవైనావు.

ఈ విధంగా విద్యాధరచక్రవర్తి అయిన చిత్రకేతునితో పలికి భగవంతుడైన అనంతుడు అంతర్ధానం చెందాడు.

చిత్రకేతుడు ఆదిశేషుడు అదృశ్యమైన దిక్కుకు నమస్కరించి ఆకాశమార్గాన పయనించి అవ్యాహతమైన బలమూ, ఇంద్రియ పటుత్వమూ కలవాడై పరమయోగి పుంగవులూ, దివ్యమునీంద్రులూ, సిద్ధచారణ గంధర్వులూ కొనియాడుతుండగా లక్షలకొలది దివ్యసంవత్సరాలు రమణీయ ప్రదేశాలలో సంచరించాడు. సంకల్పసిద్ధులైన మహానుభావులు నివసించే స్థలాలలో వినోదించాడు. శ్రీమన్నారాయణుడు అనుగ్రహించిన దివ్యవిమానంలో విహరించాడు.

శా. ఆడించున్ హరి దివ్యనాటక గుణవ్యాపార నృత్యంబులం,
బాడించున్ జలజాత నేత్రబిరుద ప్రఖ్యాత గీతంబులం,
గూడించున్ సతతంబు జిహ్వలతుదిన్ గోవిందనామావళుల్
క్రీడం గిన్నరయక్ష కామినులచేఁ గృష్ణార్పితస్వాంతుఁడై. 484

* చిత్రకేతుడు కిన్నరకాంతల చేత, యక్షకాంతల చేత జగన్నాటక సూత్రధారి అయిన శ్రీహరి దివ్యలీలలను గానం చేయించాడు. నాట్యం చేయించాడు. ఆ పుండరీకాక్షుని నామాలను నిరంతరం నాల్కలపై పలికించాడు. ఈ విధంగా కృష్ణుని యందే లగ్నమైన మనస్సుతో చిత్రకేతుడు ప్రవర్తించాడు.

సీ. వాసించు నాత్మలో వైష్ణవ జ్ఞానంబు, నాశించు భాగవతార్చనంబు,
భూషించు నే ప్రొద్దుఁ బుండరీకాక్షుని, భాషించు హరికథా ప్రౌఢి మెఱసి,
ఘోషించు హరినామగుణనికాయంబులు, పోషించుఁ బరతత్త్వ బోధ మరసి,
సేవించు శ్రీకృష్ణ సేవకనికరంబు, సుఖమునఁ జేయు నీశునకు బలులు,

తే. పాడుఁ బాడించు వైకుంఠభర్త నటన, రూపవర్తన గుణనామ దీపితోరు
గీతజాతప్రబంధ సంగీత విధులఁ, గేశవ ప్రీతిగాఁ జిత్రకేతుఁ డెపుడు. 485

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* చిత్రకేతుడు మనస్సులో మైష్ణవజ్ఞానాన్ని పరిమళింపజేసుకొన్నాడు. భగవద్భక్తులను అర్చించాడు. ఎల్లప్పుడూ పుండరీకాక్షుణ్ణే కొనియాడాడు. శ్రీహరికథలనే చక్కగా వక్కాణించాడు. వాసుదేవుని సుగణాలనే ఎలుగెత్తి చాటాడు. పరతత్త్వాన్నే ప్రబోధించాడు. శ్రీకృష్ణ సేవకులనే సేవించాడు. విష్ణుదేవునకే నైవేద్యాలు సమర్పించాడు.గోవిందుని లీలావిలాసాలనే తాను పాడుతూ పాడించాడు. విష్ణునామ సంకీర్తనలను భగవత్ప్రీతిగా గానం చేయించాడు.

-: చిత్రకేతుం డీశ్వరధిక్కారంబున గౌరిచే శాప మొందుట :-

మ. హరిఁ గీర్తించుచు నల్లనల్ల మదిలో నబ్జాక్షు సేవించుచుం
బరమానందము నొందుచున్ జగములం బ్రఖ్యాతి వర్తించుచున్
సురరాజోపమమూర్తి యక్షగణముల్ సొంపార విద్యాధరా
ప్సరసల్ గొల్వఁగఁ బాడఁగా సితగిరిప్రాంతంబున న్నేఁగుచున్. 486

* ఈవిధంగా విష్ణుదేవుని వినుతిస్తూ ధ్యానిస్తూ సేవిస్తూ పరమానందాన్ని పొందుతూ చిత్రకేతుడు లోకంలో పేరెన్నిక గన్నాడు. దేవేంద్రసన్నిభుడైన ఆ విద్యాధరచక్రవర్తి యక్షులూ, విద్యాధరులూ, అప్సరసలూ తనను చుట్టుకొని సేవిస్తూ ఉండగా కైలాసప్రాంతంలో సంచరింప సాగాడు.

శా. ఆ విద్యాధరభర్త గాంచె హరనీహారామృతాహాసమున్
శ్రీవిభ్రాజితమున్ నిరస్తగిరిజాసేవాగతాయాసమున్
దేవానీక వికాసమున్ శుభమహాదేవాంఘ్రి సంవాసమున్
భూవిఖ్యాత విలాసముం ద్రిభువనీ పూతంబుఁ గైలాసమున్. 487

* ఆ విద్యాధరచక్రవర్తి అక్కడ కైలాసపర్వతాన్ని దర్శించాడు. శివునివలె మంచువలె అమృతంవలె తెల్లగా ఆ వెండికొండ శోభిస్తున్నది. సిరిసంపదలతో విరాజిల్లుతున్నది. పార్వతీ పరమేశ్వరులను దర్శించటానికి వచ్చిన భక్తుల శ్రమను తొలగిస్తున్నది. దేవతలకు వికాసాన్ని సమకూరుస్తున్నది. మహాశివుని పాదపద్మస్పర్శచే పునీతమైనది. విశ్వవిఖ్యాతి కన్నది. లోకాలను పవిత్రీకరిస్తున్నది.

క. ఆ రజత భూధరంబున, నీరేజభవామరాది నికరము గొల్వం
బేరోలగమున నుండిన, గౌరీయుతుఁడయిన హరునిఁ గనియె నరేంద్రా! 488

* పరీక్షిన్నరేంద్రా! ఆ వెండి కొండపైన బ్రహ్మాది దేవతలు సేవిస్తుండగా పార్వతీ సమేతుడై కొలువుతీర్చి ఉన్న పరమేశ్వరుణ్ణి చిత్రకేతుడు తిలకించాడు.

సీ. తన నిజరూప మింతయు నున్కి దెలియక, వాదంబుసేసెడు వేదరవముఁ
గరుణావలోకనాకాంక్షితులై యున్న బ్రహ్మాది సనకసంప్రణుతిరవము
సారశివానంద సల్లాపముల నొప్పు ప్రమథగణాళి యార్భటరవంబు
డమరుమృదంగాది ధమధమధ్వనితోడి పటుభృంగి నాట్యవిస్ఫారరవము

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తే. మానుగాఁ జామరలు వీచు మాతృకాది, కామినీజన మహిత కంకణరవంబు
మెండు జెలఁగఁగఁ గన్నుల పండువయ్యెఁ, గొండరాచూలి పెనిమిటి నిండుకొల్వు. 489

* ఆ పరమేశ్వరుని కొలువుకూటంలో ఒక ప్రక్క భగవంతుని యథార్థస్వరూపాన్ని తెలుసుకోలేక వేదాలు వాదించుకుంటున్నాయి. ఒక ప్రక్క పరమశివుని దాక్షిణ్యవీక్షణం కోసం నిరీక్షిస్తూ బ్రహ్మాది దేవతలూ, సనక సనందనాది దేవర్షులూ స్తోత్రాలు చేస్తున్నారు. ఒక ప్రక్క సదాశివుని సల్లాపములు చెప్పుకుంటూ ప్రమథగణాలు ఆనందంతో కేకలు వేస్తున్నారు. మరొకప్రక్క డమరుకం, మృదంగం మొదలైన వాద్యాల ఢమఢమ ధ్వనులతో భృంగి నాట్యం చేస్తున్నాడు. మరొక ప్రక్క వింజామరలు వీస్తున్న సప్తమాతృకల మణికంకణ నిక్వాణాలు వినిపిస్తున్నాయి. ఈ విధంగా వెండికొండమీద పరమేశ్వరుని నిండు కొలువు కన్నుల పండువు కావించింది.

వ. ఇట్లు బ్రహ్మాది సురనికర సేవితుండై యూరుపీఠంబున నున్న భవానిఁ గౌఁగిటం జేర్చుకొని యొడ్డోలగంబున నున్న పరమేశ్వరుం జూచి చిత్రకేతుండు పకపక నగి యద్దేవి వినుచుండ నిట్లనియె. 490

* బ్రహ్మాది దేవతాసమూహం పరివేష్టించి సేవిస్తుండగా తొడమీద కూర్చున్న పార్వతీదేవిని ఆదరంతో ఆలింగనం చేసుకొని నిండుకొలువున్న పరమేశ్వరుణ్ణి పరికించి చిత్రకేతుడు పకపకా నవ్వాడు. భవాని వినేటట్లు ఈవిధంగా పలికాడు-

సీ. కొమరొప్పఁగా లోకగురుఁడును గడలేని ధర్మస్వరూపంబుఁ దాన యగుచు
జడలు ధరించియు సరిలేని తపమునఁ బొడవైన యీ యోగిపుంగవులును
బ్రహ్మవాదులుఁ గొల్వ భాసిల్లు కొల్వులో మిథున రూపంబున మెలఁతతోడఁ
బ్రాకృతుండునుబోలె బద్ధానురాగుఁడై లాలితుం డయ్యె నిర్లజ్జత నిట

ఆ. నకట! ప్రకృతి పురుషుఁ డై నఁ దా నేకాంత, మందు సతులతోడ నలరుఁగాని
యిట్లు ధర్మసభల నింతులతోఁగూడి, పరిఢవింపలేఁడు భ్రాంతి నొంది. 491

* "అయ్యో! ఇదేమిటి? సకలలోకజనకుడూ, సర్వధర్మ స్వరూపుడూ ఐన పరమేశ్వరుడు జటాధారులూ, మహాతపస్సంపన్నులూ, యోగిపుంగవులూ, బ్రహ్మవేత్తలూ పరివేష్టించి సేవిస్తున్న ఈ మహాసభలో మామూలు మానవుడులాగా ప్రేమవివశుడై సిగ్గులేకుండా భార్యను కౌగిలించుకొని కూర్చున్నాడు. పామరుడు సైతం ఏకాంతంగా కాంతలతో విహరిస్తాడు. కాని ఈ విధంగా ధర్మసభలలో నెచ్చెలులతో కూడి విచ్చలవిడిగా సంచరింపలేడు. ఇదెక్కడి చోద్యం!"

క. అన విని పరమేశ్వరుఁ డా, తని నేమియు ననక నవ్వెఁ దత్సభవారుం
గనుఁగొని యూరక యుండిరి, మనుజేశ్వర! యీశుధైర్య మహి మెట్టిదియో? 492

* ఈ విధంగా పలుకుతున్న చిత్రకేతుడు పరిహాసవచనాలు విని శివుడు చిరునవ్వు నవ్వాడు. ఆ సభలోని వారంతా మౌనంగా ఉండి పోయారు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వ. ఇట్లు దన పూర్వకర్మశేషంబున నింద్రియజయుండ నని పుట్టిన యహంకారంబున జగద్గురువుం బెక్కు ప్రల్లదంబు లాడుచున్న చిత్రకేతుం జూచి భవాని యిట్లనియె. 493

* పూర్వజన్మలో చేసిన కర్మల ప్రభావం వల్లనో, జితేంద్రియుడనన్న అహంకారం వల్లనో జగజ్జనకుడైన పరమేశ్వరుణ్ణి పరిహసించుతున్న చిత్రకేతుణ్ణి చూచి పార్వతీదేవి ఇలా పలికింది -

క. మముబోఁటి లజ్జ లుడిగిన, కుమతులకుం గర్త యగుచుఁ గోపింపంగా
నమితాజ్ఞానిపుణుం డగు, శమనుండా నేఁడు వీఁడు జగముల కెల్లన్? 494

* "మావంటి వారిని సిగ్గుమాలిన వారనీ, మతిమాలిన వారనీ ఆక్షేపించటానికి ఆజ్ఞాపించటానికి తెగించిన మోనగాడా వీడు? జగన్నియంతా వీడు?

క. భృగునారద కపిలాదులు, నిగమాంతజ్ఞులును యోగనిర్ణయ నిపుణుల్
త్రిగుణాతీతు మహేశ్వరు, నగ రెన్నఁడు వారు ధర్మనయ మెఱుఁగరొకో! 495

* భృగుమహర్షి, నారదమహర్షి, కపిలమహర్షి మొదలైన వేదాంత వేత్తలూ యోగవిద్యా విశారదులూ సైతం త్రిగుణాతీతుడైన త్రినేత్రుని ఎప్పుడూ పరిహసించి ఎరుగరే! వారికి వీడి మాత్రం ఉచితానుచితాలు తెలియవా!

సీ. ఎవ్వని పదపద్మ మింద్రాది విబుధుల, చూడాగ్ర పంక్తుల నీడఁ జూచు,
నెవ్వని తత్త్వంబ దెనయంగ బ్రహ్మాది, యోగిమానసపంక్తి నోలలాడు,
నెవ్వని రూపంబు నేర్పాటు గానక వేదంబు లందంద వాద మడుచు
నెవ్వని కారుణ్య మీలోకముల నెల్లఁ దనిపి యెంతయు ధన్యతములఁ జేయు

తే. నట్టి సర్వేశుఁ బాపసంహారు ధీరు, శాశ్వతైశ్వర్యు నాత్మసంసారు నీశు
నెగ్గు పల్కిన పాపాత్ముఁ డెల్లభంగి, దండనార్హుండు గా కెట్లు దలఁగఁ గలఁడు? 496

* ఏ మహానుభావుని పాదపద్మాలు ఇంద్రాది దేవతల కిరీటకాంతులలో విరాజిల్లుతుంటాయో, ఏ దేవదేవుని సత్యస్వరూపాన్ని తెలుసుకోవటానికి బ్రహ్మాది మహాయోగుల మనస్సులు తహతహలాడు తుంటాయో, ఏ పరాత్పరుని స్వరూపాన్ని నిరూపింపలేక వేదాలు వాదులాడుతుంటాయో, ఏ సదయహృదయుని కరుణా కటాక్షవీక్షణం ఈ లోకాల కన్నింటికీ రక్షణ కల్పిస్తూ ఉంటుందో అటువంటి సర్వేశ్వరుణ్ణి, పాప సంహారుణ్ణి, ధీరోదాత్తుణ్ణి, నిత్యకల్యాణుణ్ణి, జగత్కుటుంబుణ్ణి, జగదీశ్వరుణ్ణి నోటికి వచ్చినట్లు ప్రల్లదాలు పలికిన ఈ పాపాత్ముడు తప్పనిసరిగా శిక్షార్హుడు. వీణ్ణి దండింపక తప్పదు.

తే. నిఖిలలోకాశ్రయంబు సన్నిహిత సుఖము, సకలభద్రైక మూలంబు సాధుసేవ్య
మైన కంజాక్షు పాదపద్మార్చనంబు, ననుసరింపంగ ఖలుఁడు వీఁ డర్హుఁ డగునె? 497

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* వీడు విష్ణుభక్తుడట! సకలలోకాలకూ ఆధారమైనదీ, అర్థించిన వెంటనే సౌఖ్యాన్ని అందించేదీ, సర్వమంగళాలకూ మూలకారణమైనదీ, సజ్జనులకు సేవింపదగినదీ అయిన విష్ణుదేవుని పాదపద్మారాధనం చేయటానికి దుష్టుడైన వీడు ఎంత మాత్రమూ యోగ్యుడు కాడు.''

వ. కావున నోరి! దురాత్మక! యీ పాపంబునం బాపస్వరూపంబైన రాక్షసయోనిం బుట్టుమని శపియించి యింతనుండి మహాత్ములకు నవజ్ఞ సేయకుండు మని పలికినఁ జిత్రకేతుండు విమానంబు డిగ్గి వచ్చి య ద్దేవికి దండప్రణామంబు లాచరించి కరకమలంబులు దోయిలించి యిట్లనియె. ఓ జగన్మాత! భవచ్ఛాప వాక్యంబులట్ల కైకొంటిఁ బ్రాచీన కర్మంబులం బ్రాప్తంబైన సంసార చక్రంబుచేత నజ్ఞాన మోహితులై తిరుగుచున్న జంతువులకు సుఖ దుఃఖంబులును నైజంబులై ప్రవర్తిల్లుచుండు నిందులకుఁ బరతంత్రులైన వా రాత్మ పరసుఖదుఃఖంబులకు నెవ్వరు కర్త లీగుణంబుల నిమిత్తమై శాపాను గ్రహంబులును స్వర్గనరకంబులును సుఖదుఃఖంబులును సమంబులు. భగవంతుం డొక్కండ తన మాయచేత జగంబులు సృజియించుచు వారివారికి బంధాదిరాగంబులు గలుగం జేయుచుఁ దాను వానికి లోనుగాక నిష్కళుండై యుండు, నీ విధంబునం బుట్టుచున్న నరునకుం బత్ని బంధుశత్రు మిత్రోదాసీనత్వంబు లెక్కడివి? వారి వారి కర్మవశంబునం బరమేశ్వరుండు కల్పించుచు సర్వసముండై యుండు. అప్పరమేశ్వరునకు సుఖ దుఃఖంబులచేత రాగంబు లేదు. రాగానుబంధంబైన రోషంబును లేదు. అతని మాయాగుణవిసర్గంబు జంతువులకు సుఖదుఃఖంబులను బంధమోక్షంబులను గల్పించుచుండుం గావున నీకు నమస్కరించుచున్న నన్ను ననుగ్రహింపుము. శాపభయశంకితుండం గాను. జగన్మాతవైన నిన్నుఁ బలికిన దోషంబునకు శంకించు చున్నవాఁడ నని దండప్రణామంబు లాచరించి పార్వతీ పరమేశ్వరులం బ్రసన్నులం జేసి తనవిమానం బెక్కి చనియె. నప్పుడు పరమేశ్వరుండు బ్రహ్మాది దేవర్షిదైత్యదానవ ప్రమథ గణంబులు వినుచుండఁ బార్వతి కిట్లనియె. నీకు నిప్పుడు దృష్టంబయ్యెఁగదా నారాయణదాసదాసానుచరుల నిస్స్పృహభావంబు! హరితుల్యార్థదర్శనులై నిస్స్పృహులైన భాగవతులకు స్వర్గాపవర్గ నరక భేదభావంబులు లేవు. ప్రాణులకు దేహసంయోగంబు వలన నారాయణలీలం జేసి యుండి ద్వంద్వాదిసుఖదుఃఖంబు లాత్మయందు నజ్ఞానంబున భేదంబు సేయంబడియె, నిట్టి విపర్యయంబులు భగవంతుండయిన వాసుదేవునిభక్తి గలవారిం జెందవు, మఱియును. 498

* ఈ విధంగా పలికి భవాని చిత్రకేతుణ్ణి చూచి ఇలా అన్నది - "ఓరీ దురాత్ముడా! నీవు చేసిన ఈ పాపకార్యానికి ఫలంగా పాపకార్యాలకు నెలవైన రాక్షసజాతిలో జన్మించు. ఇకముందైనా మహానుభావులైన వారిని అవమానించకు'' అని ఘోరంగా శపించింది. అప్పుడు చిత్రకేతుడు విమానంలో నుంచి దిగి పార్వతీదేవికి సాష్టాంగనమస్కారం కావించి కరకమలాలు మోడ్చి ఇలా పలికాడు - "ఓ జగజ్జననీ! నీ శాపాన్ని శిరసా వహిస్తున్నాను. పూర్వజన్మంలో చేసిన కర్మలవల్ల సంప్రాప్తించే సంసారచక్రంలో పడి అజ్ఞానంతో ప్రవర్తించే జీవులకు సుఖదుఃఖాలు సహజంగానే సంక్రమిస్తుంటాయి. ఈ విషయంలో అస్వతంత్రులైన వారు తమ సుఖదుఃఖాలకు కర్తలు కారు. అందువల్ల ఆగ్రహంకానీ, అనుగ్రహంకానీ, స్వర్గంకానీ, నరకంకానీ, సుఖంకానీ, దుఃఖంకానీ సమానమైనవే. భగవంతుడు మాత్రమే తన మాయతో లోకాలను సృష్టించి జీవులకు రాగద్వేషాలు కల్పిస్తూ

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

తాను మాత్రం వానికి లోనుకాకుండా అన్నిటికీ అతీతుడై ఉంటాడు. ఈ విధంగా జన్మించే మానవుడికి శత్రుత్వంకానీ, మిత్రత్వంకానీ, ఉదాసీనత్వం కానీ ఎక్కడ ఉన్నాయి? జీవులకు పూర్వకర్మానుసారంగా సుఖదుఃఖాలను భగవంతుడు కల్పిస్తూ ఉంటాడు. ఆయన సర్వసముడు. ఆ పరాత్పరునకు సుఖదుఃఖాల వల్ల కలిగే రాగద్వేషాలు అంటవు. ఆయన తన మాయావిలాసంతో ఈ లోకంలోని ప్రాణులకు సుఖ దుఃఖాలూ, బంధమోక్షాలూ కల్పిస్తూ ఉంటాడు. నీకు నమస్కరిస్తున్నాను. నన్ను అనుగ్రహించు. నీ విచ్చిన శాపానికి నేను భయశంకితుణ్ణి కావటంలేదు. జగజ్జననివైన నిన్ను నిందించిన పాపానికి భయపడుతున్నాను''అని పలికి చిత్రకేతుడు మరల పార్వతీ పరమేశ్వరులకు సాష్టాంగ ప్రణామం చేశాడు. వారిని ప్రసన్నులను చేసుకొని తన విమానాన్ని ఆరోహించి వెళ్లి పోయాడు. అప్పుడు బ్రహ్మాది దేవతలూ, దేవఋషులూ, దైత్య దానవులూ, ప్రమథగణాలు వింటూ ఉండగా పరమేశ్వరుడు పార్వతితో ఇలా అన్నాడు - "దేవీ! విష్ణుభక్తులైన వారి దాసానుదాసుల నిర్లిప్త స్వభావం ఇప్పుడు నీకు అర్థమయింది కదా! విష్ణుభక్తులు సర్వత్రా నారాయణ స్వరూపాన్నే దర్శిస్తారు. నిస్సంగులైన భగవద్భక్తులకు స్వర్గం నరకం మోక్షం అనే భేదభావాలు ఏవీ ఉండవు. జీవులకు దేహ సంయోగం వల్లనూ, విష్ణుమాయావిలాసం వల్లనూ ద్వంద్వాది భావాలు కలుగుతుంటాయి. అజ్ఞానం వల్ల సుఖదుఃఖాలు విడివిడిగా కనిపిస్తుంటాయి. ఈ విధమైన ఎగుడు దిగుడులు, హెచ్చుతగ్గులు భగవంతుడైన వాసుదేవుని భక్తులకు ఏమాత్రమూ అంటవు.

ఉ. నేనుఁ గుమారనారదులు నీరజ గర్భుఁడు దేవసంఘమున్
మానితయోగివర్యముని మండల మిట్లగు వార మందఱున్
దానవవిద్విడంశ జనితాత్ముల మయ్యుఁ దదీయ తత్త్వముం
గానఁగనేర, మీశు ఘనగర్వమునం దలపోసి చూచుచున్. 499

* నేను, కుమారస్వామీ, నారదుడూ, బ్రహ్మదేవుడూ, సమస్త దేవతలూ, యోగివరేణ్యులూ, మునీశ్వరులూ అందరమూ శ్రీమన్నారాయణాంశ వల్ల జన్మించిన వారమే. అయినప్పటికీ ఆ విష్ణుతత్త్వాన్ని తెలుసుకోలేక పోతున్నాము. ఇందుకు కారణం అధికమైన ఆత్మాభిమానమే.

క. ఆతనికినిఁ బ్రియుఁ డ ప్రియుఁ, డే తెఱఁగున లేఁడు నిఖిల మెల్లను దానై
భూతముల కాత్మ యగుటయు, భూతప్రియుఁ డొక్కఁ డాదిపురుషుఁడు తన్వీ! 500

* పార్వతీ! ఆ నారాయణునకు ఇష్టమైనవాడూ, ఇష్టంకానివాడు అంటూ ఎవడూ ఉండడు. ఎందువల్లనంటే ఆయన సర్వాంతర్యామి. సమస్తమూ తానే అయినవాడు. సర్వజీవులకూ ఆత్మ అయినవాడు. సకల జీవులకూ ప్రియమైన ఆదిపురుషుడు ఆయన ఒక్కడే.

ఆ. అరయఁ జిత్రకేతుఁ డతిశాంతుఁ డతిలోక, సముఁడు విష్ణుభక్తి సంగతుండు,
నితని నేమి సెప్ప? నీశుండ నగు నేను, నువిద! యచ్యుత ప్రియుండఁ జుమ్మి! 501

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* ఈ చిత్రకేతుడు మిక్కిలి శాంతస్వభావం కలవాడు. లోకాతీతులైన మహానుభావులతో సమానుడు. విష్ణుభక్తుడు. ఈ చిత్రకేతుణ్ణి గురించి ఎంతైనా చెప్పవచ్చు. సర్వేశ్వరుడనైన నాకు కూడా ఆ శ్రీమన్నారాయణుడంటే ఎంతో ఇష్టం.

క. కావున భగవద్భక్తుల, భావమునకు విస్మయంబు పనిలేదు మహా
ధీ విభవశాంత చిత్తులు, పావన పరతత్త్వనిపుణ భవ్యులు వారల్. 502

* కావున ఓ దేవీ! భగవద్భక్తులైన వారి స్వభావానికి ఆశ్చర్యపడ వలసిన పనిలేదు. వారు ఎంతో బుద్ధిమంతులు. ప్రశాంతచిత్తులు. పరమ పవిత్రమైన భగవత్తత్త్వాన్ని బాగా అవగతం చేసుకున్న పావన చరిత్రులు వారు."

వ. అనిన విని యద్రినందన విస్మయంబు మాని శాంతచిత్త యయ్యె, నట్లు పరమభాగవతుండయిన చిత్రకేతుం డద్దేవికిఁ బ్రతిశాపం బియ్య సమర్థుం డయ్యును మరల శపింపక యతి శాంత రూపంబునఁ దచ్ఛాపంబు శిరంబున ధరియించె. ఇట్టి సాధులక్షణంబులు నారాయణ పరాయణు లయిన వారలకుంగాక యొరులకుఁ గలుగ నేర్చునే? యిట్లు శాపహతుండయిన చిత్రకేతుండు త్వష్ట సేయు యజ్ఞంబున దక్షిణాగ్ని యందు దానవయోనిం బుట్టి వృత్రాసురుం డన విఖ్యాతుండయి భగవద్జ్ఞానపరిణతుం డయ్యెం గావున.503

* పరమేశ్వరుడు ఈ విధంగా పలుకగా పర్వతరాజపుత్రి ప్రసన్నురాలయింది. పరమభాగవతుడైన చిత్రకేతుడు మళ్ళీ శపించటానికి శక్తి కలవాడైనా పల్లెత్తు మాట పలుకలేదు. శాంతచిత్తంతో ఆ దేవి శాపాన్ని శిరసా వహించాడు. పరీక్షిన్నరేంద్రా! ఇటువంటి ఉత్తమ లక్షణాలు నారాయణ సేవా పరాయణులైన మహాత్ములకు తప్ప ఇతరులకు సంభవింపవు కదా!

ఈ విధంగా శాపోపహతుడైన చిత్రకేతుడు త్వష్ట అనే ప్రజాపతి చేస్తున్న యజ్ఞంలో దక్షిణాగ్ని మధ్యం నుండి దానవుడుగా జన్మించాడు. వృత్రాసురుడనే పేరుతో ప్రసిద్ధి గాంచాడు. పరిణతమైన భగవత్తత్త్వంతో ప్రకాశించాడు.

సీ. నరనాథ! యీ వృత్రునకు రాక్షసాకృతి గలిగిన యీ పూర్వకారణంబు
చిరపుణ్యుఁ డయినట్టి చిత్రకేతు మహానుభావంబు భక్తితోఁ బరఁగ విన్నఁ
జదివినవారికి సకల దుష్కర్మముల్ శిథిలంబులై కడుఁ జెదరిపోవు
సకలవైభవములు సమకూరుఁ దమయంతఁ దొల్కాడు కోర్కులతోడఁ గూడి

ఆ. నిర్మలాత్ము లగుచు నిత్యసత్యజ్ఞాన నిరతు లగుచు విగత దురితు లగుచు
బంధుమిత్ర పుత్ర పౌత్రాదులను గూడి యనుభవించుచుందు రధిక సుఖము. 504

* రాజా! విన్నావుకదా వృత్రాసురుని పూర్వజన్మ వృత్తాంతాన్ని, ఈ కారణంవల్ల విద్యాధరచక్రవర్తి అయిన చిత్రకేతునికి రాక్షసజన్మ లభించింది. చిత్రకేతుని పవిత్రచరిత్రాన్ని భక్తితో చదివినవారికీ ఆలకించినవారికీ పాపాలన్నీ పటాపంచ లవుతాయి. సమస్త వైభవాలూ సంప్రాప్తిస్తాయి. కోరిన కోరికలు నెరవేరుతాయి. అటువంటి వారు నిర్మల హృదయులై నిత్యసత్య వ్రతులై నిరస్తకల్మషులై బంధువులతో, మిత్రులతో, పుత్రులతో, పౌత్రులతో కూడినవారై అపార సౌఖ్యాలను అనుభవిస్తారు.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

-: సవిత్రు వంశ ప్రవచనాది కథ :-

సీ. వినవయ్య! నరనాథ! విశదంబుగాఁ ద్వష్టు వంశంబు సెప్పితి, వాని వెనుక
సవితృండు పృశ్నియు సావిత్రి వ్యాహృతి యను భార్యలందు నింపారు వేడ్క
నగ్నిహోత్రంబుల నరయంగఁ బశుసోమ పంచయజ్ఞంబులఁ బరఁగఁ గనియె,
భగుఁడు సిద్ధిక యను భార్యకు మహిమానుభావుల విభవులఁ బడసె ముపురఁ

ఆ. దనయ నొకతెఁ గాంచెఁ దదనంతరమున నా, తరళనేత్ర సద్వ్రతస్వధామ
పుణ్యశీల సుగుణ పూరిత చారిత్ర, యఖిలలోక పూజ్య యాశిషాఖ్య! 505

* పరీక్షిన్నరేంద్రా! వింటున్నావుగా. నీకు త్వష్ట అనే ప్రజాపతి వంశాన్ని వివరించాను. సూర్యవంశాన్ని వినిపిస్తాను విను -

అదితి దేవికి జన్మించిన పన్నెండు మంది ఆదిత్యులలో అయిదవవాడు సవిత. అతడు పృశ్ని అనే ఆమెను పెండ్లాడాడు. ఆమె సావిత్రి, వ్యాహృతి, త్రయి అనే పుత్రికలనూ, అగ్నిహోత్రము, పశుయాగము, సోమయాగము, పంచమనోయజ్ఞాలు అనే పుత్రులనూ కన్నది.

అదితి పుత్రులలో ఆరవవాడైన భగుడు సిద్ధిక అనే ఆమెను వివాహమాడాడు. ఆమె మహిముడు, విభుడు, ప్రభుడు అనే ముగ్గురు కుమారులనూ ఒక కుమార్తెనూ కన్నది. ఆ అమ్మాయి పేరు ఆశిష. తళతళ మెరిసే కన్నులు గల ఆ చిన్నది సువ్రతయై, పుణ్యశీలియై, సుగుణవతియై, సుచరిత్రయై అఖిల లోకాలకూ ఆరాధ్యురాలై పేరెన్నిక గన్నది.

వ. మఱియు ధాతకుఁ గల కుహూ సినీవాలీ రాకానుమతు లని యెడు నలువురు భార్యలలోఁ గుహూదేవి సాయమను సుతునిం గాంచె, సినీవాలి దర్శాఖ్యునిం బడసె, రాక ప్రాతరాఖ్యునిఁగాంచె, ననుమతి పూర్ణిమాఖ్యునిఁ గనె, విధాత క్రియయను భార్యయందు నగ్నిపురీష్యాదులం గనియె, వరుణునకుఁ జర్షిణి యను భార్యయందుఁ బూర్వకాలంబున బ్రహ్మపుత్త్రుండయిన భృగువును వల్మీకంబునం జనియించిన వాల్మీకియు నుదయించిరి. మిత్రావరుణులకు నూర్వశియందు రేతోద్గమంబైన, దానిఁ గుంభంబునం బ్రవేశింపం జేయ నందు నగస్త్యుండును వసిష్ఠుండును జనియించిరి. ప్రత్యేకంబ మిత్రునకు రేవతియందు నుత్సర్గసంభవులైన యరిష్టయుఁ బిప్పలుండును ననువారలు జనియించిరి. శుక్రునకుఁ బౌలోమియందు జయంత ఋషభ విదుషు లన ముగ్గురు పుట్టిరి. వామనుం డయిన యురుక్రమ దేవునకుఁ గీర్తియను భార్యయందు బృహచ్ఛ్లోకుండు పుట్టె, నా బృహచ్ఛ్లోకునకు సౌభగాదులు పుట్టిరి. మఱియు మహాను భావుండయిన కశ్యపప్రజాపతికి నదితియందు శ్రీమన్నారాయణుం డవతరించిన ప్రకారంబు వెనుక వివరించెద. దితిసుతులైన దైతేయుల వంశంబు సెప్పెద. ఆ దైతేయ వంశంబునం బ్రహ్లాద బలులు పరమ భాగవతులై దైత్యదానవ వందితులై

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

వెలసిరి. దితి కొడుకులు హిరణ్యకశిపు హిరణ్యాక్షులనఁ బ్రసిద్ధి నొంది, రందు హిరణ్యకశిపునకు జంభాసుర తనయయైన కయాధువను వధువునకుఁ బ్రహ్లాదానుహ్లాద సంహ్లాదహ్లాదులను నలుగురు కొడుకులును సింహికయను కన్యకయు జన్మించి, రా సింహికకు రాహువు జనియించె. నా రాహువు శిరం బమృతపానంబు సేయ హరి దన చక్రంబునం ద్రుంచె. సంహ్లాదునకు గతి యను భార్యయందుఁ బంచజనుండు పుట్టె. హ్లాదునకు దమని యను భార్యయందు వాతాపీల్వలులు పుట్టిరి. వారల నగస్త్యుండు భక్షించె. అనుహ్లాదునకు సూర్మ్యయను భార్యయందు బాష్కలమహిషులు గలిగిరి. ప్రహ్లాదునకు దేవి యను భార్యయందు విరోచనుండు పుట్టె. నతనికి బలి జన్మించె. నా బలికి నశన యను భార్యయందు బాణుండు జ్యేష్ఠుండుగా నూర్వురు గొడుకులు పుట్టిరి. ఆ బలి ప్రభావంబు వెనుక వివరించెద, బాణాసురుండు పరమేశ్వరు నారాధించి ప్రమథగణంబులకు ముఖ్యుండయ్యె, మఱియు నా దితిసంతానంబులగు మరుత్తులేకోన పంచాశత్సంఖ్యగలవార, లందఱు ననపత్యులై యింద్రునితోఁ గూడి దేవత్వంబు నొంది రనిన విని పరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రున కిట్లనియె. 506

* ఏడవ ఆదిత్యుడైన ధాత అనేవానికి కుహువు, సినీవాలి, రాక, అనుమతి అనే నలుగురు భార్యలు. వారిలో కుహూదేవికి సాయంకాలమనే కుమారుడు పుట్టాడు. సినీవాలికి ధర్ముడనే తనయుడు జన్మించాడు. రాకకు ప్రాతఃకాలమనే నందనుడు ఉదయించాడు. అనుమతి పూర్ణిమాఖ్యుడైన పుత్రుణ్ణి కన్నది.

ఎనిమిదవ ఆదిత్యుడు విధాత. అతని భార్యపేరు క్రియ. ఆమె పురీష్యాదులైన అగ్నులను ప్రసవించింది తొమ్మిదవ ఆదిత్యుడైన వరుణుడు చర్షిణి అనే ఆమెను వివాహమైనాడు. ఈ దంపతులకు పూర్వ బ్రహ్మపుత్రుడైన భృగువూ, వల్మీకసంభవుడైన వాల్మీకీ పుత్రులైనారు.

అదితి కుమారులలో ఏడవవాడు మిత్రుడు. ఆ మిత్రుణ్ణీ వరుణుణ్ణీ కలిపి మిత్రావరుణు లంటారు. ఈ మిత్రావరుణులకు ఊర్వశివలన రేతస్సు స్ఖలనమైంది. దానిని ఒక కడవలో ఉంచగా అందులోనుంచి అగస్త్యుడు, వసిష్ఠుడు జన్మించారు. ఈ మిత్రావరుణులలో మిత్రునకు రేవతి అనే భార్యయందు ఉత్సర్గుడు, అరిష్కుడు, పిప్పలుడు అనే ముగ్గురు పుత్రులు పుట్టారు. అదితి దేవికి పదకొండవ కుమారుడు ఇంద్రుడు. ఇతని భార్య శచీదేవి. ఈ దంపతులకు "జయంతుడు, ఋషభుడు, విదుషుడు అనే కుమారులు ఉదయించారు. అదితి కుమారులలో పన్నెండవవాడు వామనుడనే త్రివిక్రమదేవుడు. ఆయన భార్య కీర్తి. ఈ దంపతులకు బృహత్శ్లోకుడు ఉదయించాడు. అతనికి సౌభగుడు మొదలైన తనయులు జనించారు. మహానుభావుడైన కశ్యపప్రజాపతికి, అదితికీ శ్రీమన్నారాయణుడు వామనుడై అవతరించిన వృత్తాంతాన్ని ముందు ముందు అష్టమస్కంధంలో విశదీకరిస్తాను.

పరీక్షిన్నరేంద్రా! అదితి కుమారులైన ఆదిత్యుల వంశాన్ని విన్నావు. ఇప్పుడు దితి కుమారులైన దైతేయుల వంశాన్ని నీకు వినిపిస్తాను. మహానుభావులూ పరమభాగవతోత్తములూ అయిన ప్రహ్లాదుడూ, బలిచక్రవర్తీ ఈ దైత్యవంశంలోనే జన్మించి అందరికీ వందనీయులైనారు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

దితికి హిరణ్యకశిపుడు హిరణ్యాక్షుడు అనే ఇద్దరు కుమారులు జన్మించారు. వారిలో హిరణ్యకశిపుడు జంభాసురుని పుత్రి అయిన కయాధువు అనే ఆమెను వివాహమాడాడు. ఆ దంపతులకు ప్రహ్లాదుడు, అనుహ్లాదుడు, సంహ్లాదుడు, హ్లాదుడు అనే నలుగురు పుత్రులూ, సింహిక అనే ఒక పుత్రికా పుట్టారు. ఆ సింహిక కుమారుడే రాహువు. ఆ రాహువు దేవతలలో దూరి దొంగచాటుగా అమృతపానం చేసే సమయాన శ్రీ మహావిష్ణువు తన సుదర్శనచక్రంతో అతని శిరస్సు ఖండించాడు.

సంహ్లాదుని భార్యపేరు గతి. ఈ దంపతులకు పంచజనుడు ఉదయించాడు. హ్లాదునికి దమని అనే భార్యయందు వాతాపి, ఇల్వలుడు అనే ఇద్దరు కుమారులు పుట్టారు. ఆ యిరువురు అగస్త్యమహర్షి ఆగ్రహాగ్నికి ఆహుతి అయినారు. అనుహ్లాదుని భార్యపేరు సూర్మ్య. ఆమెకు భాష్కలుడు, మహిషుడు అనే తనయులు జన్మించారు.

ప్రహ్లాదుని భార్యపేరు దేవి. ఆ దంపతులకు విరోచనుడు అనే పుత్రుడు ఉద్భవించాడు. ఆ విరోచనుని కుమారుడే బలిచక్రవర్తి. బలిచక్రవర్తికి అశన అనే ఆమె భార్య అయింది. ఆ దంపతులకు బాణాసురుడు మొదలైన వందమంది నందనులు జన్మించారు. బలిచక్రవర్తి గొప్పతనాన్ని అనంతరం వివరిస్తాను. బాణాసురుడు పరమశివుణ్ణి ఆరాధించి ప్రమథగణాలలో ప్రధానుడైనాడు.

ఈ చెప్పినవారు కాక దితికి ఇంకా నలభై తొమ్మిది మంది పుత్రులు కలిగారు. వీరందరికీ మరుత్తులు అనిపేరు. అయితే ఈ మరుత్తులు అనపత్యులు. వీరంతా దేవేంద్రుని ఆశ్రయించి దేవత్వాన్ని పొందారు.

శుకయోగీంద్రుని మాటలు విని పరీక్షిన్నరేంద్రుడు ఇలా అన్నాడు -

ఆ. ఏమి కారణమున నింద్రునికిని మరు, చ్చయము లాప్తు లగుచు శాంతి నొంది?
రరయఁ దత్సమాను లగుచు వర్తించిరి?, దీని వినఁగ వలయుఁ దెలుపవయ్య! 507

* "ఆర్యా! మరుత్తులు ఏ కారణంవల్ల ఇంద్రునికి ఆప్తులై దేవత్వాన్ని సంపాదింప గలిగారు? ఈ వృత్తాంతాన్ని వినాలని కుతూహలపడుతున్నాను. దయచేసి వివరించు".

వ. అనిన శుకుం డిట్లనియె. 508

సీ. నరనాథ! విను తన నందను లందఱు నమరేంద్రుచే హతు లగుచునుండఁ
గోపశోకంబులఁ గ్రుళ్లుచుఁ దనలోన మండుచు దితి చాల మఱుఁగఁ దొడఁగె,
భాతృ ఘాతుకుఁ డతిపాతకుం డీ యింద్రుఁ జంపక నాకేల సొంపు గలుగు?
వీని భస్మము సేయువానిఁగా నొక సుతుఁ బడసెద నని చాల భర్తఁ గోరి

ఆ. ప్రియము సేయఁదొడఁగెఁ బెక్కు భావంబుల, భాషణముల నధిక పోషణముల
భక్తియుక్తిచేతఁ బరిచర్యగతిచేత, నుతులచేత నతుల రతులచేత. 509

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

* నరేంద్రుడు ఈ విధంగా అడుగగా యోగీంద్రుడు ఇలా చెప్పసాగాడు -

రాజా! విను. తన నందనులైన దైత్యుల నందరినీ రణరంగంలో దేవేంద్రుడు సంహరించటం చూచి దితి హృదయం కోపతాపాలతో తుక తుక ఉడికింది. ఆమె లోలోపల పరిపరివిధాల పరితపించింది. "ఈ ఇంద్రుడు భ్రాతృఘాతుకుడైన పరమపాతకుడు. వీణ్ణి హతమారిస్తేనే కాని నా హృదయానికి శాంతి లభించదు. ఈ పరమదుర్మార్గుణ్ణి భస్మీపటలం చేయగల తనయుణ్ణి కనాలి"అని ఆమె నిశ్చయించుకొన్నది.

ఆ ఉద్దేశంతోనే తన పతి ఐన కశ్యపప్రజాపతిని ఎంతో ఆసక్తితో ఆరాధింపసాగింది. అనేక విధాల హావభావాలు ప్రదర్శించుతూ సేవలు కావించింది. మృదుమధుర భావాలతో ఆయన హృదయాన్ని రంజింపజేసింది. భక్తి ప్రపత్తులతో కూడి పరిచర్యలతో పొగడ్తలతో సరససంభోగ క్రీడలతో మెప్పించ సాగింది.

చ. కలికి కటాక్ష వీక్షణ వికారములన్ హృదయానురాగ సం
కలిత విశేషవాఙ్మధుర గర్జనలన్ లలితాననేందు మం
డల పరిశోభి తామృత విడంబిత సస్మిత సుప్రసన్నతా
ఫల రుచిర ప్రదానముల భామిని భర్తమనంబు లోఁగొనెన్. 510

* సౌందర్యవతి అయిన దితి తన కడకంటి చూపులతో, అనురాగం పొంగి పొరలే శృంగారచేష్టలతో, చందమామవంటి అందమైన ముఖంలో చిందే అమృతంవంటి చిరునవ్వులతో, ప్రసన్నమైన ప్రసంగాలతో, అపురూపములైన ఉపచారాలతో మగని మనస్సును లొంగదీసుకొన్నది.

తే. అఖిల మెఱిఁగిన కశ్యపు నంతవాని, హితవు తలకెక్కు రతుల సంగతులచేత
నవశుఁ గావించె వ్రేల్మిడి నబ్జవదన, పతుల భ్రమియింప నేరని సతులు గలరె? 511

* సరోజముఖి అయిన ఆ సఖి సర్వజ్ఞుడైన కశ్యపప్రజాపతి అంతటివాణ్ణి తన లీలావిలాసాలతో మురిపించి మైమరపించింది. పతుల మతులను భ్రమింపచేయలేని సతులు ఈ లోకంలో లేరుగదా!

క. ఏ తలఁ పెఱుఁగక నిలిచిన, భూతంబులఁ జూచి ధాత పురుషుల మనముల్
ప్రీతి గొలుపంగ యువతీ, వ్రాతంబు సృజించెఁ బతులు వారల కరుదే! 512

* పూర్వం బ్రహ్మదేవుడు పురుషులను సృష్టించాడు. వారు నిశ్చలచిత్తులై ఉండటం చూచి వారి మనస్సులను భ్రమింపజేయటంకోసం స్త్రీలను పుట్టించాడు. అటువంటప్పుడు మగువలకు మగవారిని వశం చేసుకోవటం ఏమంత కష్టం?

వ. ఇట్లు నిజసతిచేత నుపలాలితుండై కశ్యప ప్రజాపతి యా సతికిం బరమప్రీతుండై యిట్లనియె. ఓ తన్వీ! నీకుఁ బ్రసన్నుండనైతి. వరంబు గోరు మిచ్చెద. నాథుండు ప్రసన్నుండైన స్త్రీలకుం గోరిక సంభవించుట కేమి కొఱంత? సతికిం బతియె దైవంబు. సర్వభూతంబుల మానసంబులకు వాసుదేవుండేభర్త.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

నామరూప కల్పితులైన సకల దేవతామూర్తులచేతం బురుషులచేతను భర్తృరూపధరుం డయిన భగవంతుండు సేవింపంబడు చుండు. విశేషించి స్త్రీలచేతఁ బతిరూపంబున భజియింపంబడుఁగావునం బతివ్రతలైన సుందరులు శ్రేయస్కామలై యేకచిత్తంబున నాత్మేశ్వరుం డయిన య ప్పరమేశ్వరుని భర్తృ భావంబున సేవించుచుండుదురు. ఏమను నీకీ భావంబున వరదుఁడ నైతి. దుశ్శీల లయిన వినతలకుం బొందరాని వరంబు నీ కిచ్చెద. వేఁడు మనిన నా కశ్యపునకు దితి యిట్లనియె. 513

* ఈ విధంగా కశ్యప ప్రజాపతి తన ప్రియసతి అయిన దితి చేస్తున్న సేవలకు ఎంతో సంతోషించినవాడై ఆమెతో ఇలా అన్నాడు -"ఓ లతాంగీ! నేను నీ ప్రవర్తనకు సంతుష్టుడనైనాను. నీకు కావలసిన వరం కోరుకో. కాంతుడు సంతోషించితే కాంతలకు కొరత ఏముంటుంది? సతులకు పతియే దైవం. సమస్త జీవరాసులకూ వాసుదేవుడే హృదయేశ్వరుడు. నామరూపాలు కల్పింపబడిన ఇతర దేవతామూర్తులూ, పురుషులూ భర్తరూపంలో ఉన్న భగవంతుణ్ణే ఆరాధిస్తుంటారు. అందుకని పతివ్రతలైన సతీమణులు శ్రేయస్సును ఆకాంక్షించినవారై ఏకాగ్రభావంతో ప్రాణేశ్వరుడైన పరమేశ్వరుణ్ణి సేవిస్తుంటారు. అటువంటి భావం నీలో కలిగినందువల్ల నేను నీకు వరప్రదానం చేస్తున్నాను. చెడునడతలు గల పడతులకు దుర్లభమైన వరాన్ని నేను నీకు అనుగ్రహిస్తాను కోరుకో". ఇలా కశ్యపుడు పలుకగా దితి పతితో ఇలా అన్నాది.

ఆ. వరము గోర నాకు వరదుండ వేనియు, నింద్రుఁ ద్రుంచునట్టి యిద్ధబలుని
నమిత తేజుఁ దనయు నమరత్వసంప్రాప్తు, నెందుఁ జెడనివాని నిమ్ము నాథ! 514

* "నాథా! మీకు నామీద అనుగ్రహం కలిగి వరాన్ని ప్రసాదింప తలిస్తే ఇంద్రుణ్ణి సంహరించగల పరాక్రమవంతుడూ, తేజోవిరాజితుడూ అయిన ఒక కుమారుణ్ణి నాకు అనుగ్రహించండి."

వ. అనవుడు. 515

క. ఉట్టిపడునట్టి వర మీ, కట్టిఁడి న న్నెట్టు వేఁడె? గటకట! యనుచున్
మిట్టిపడి యతఁడు మదిలోఁ, బుట్టిన తల్లడముతోడఁ బొక్కుచు నుండెన్. 516

* దితి మాటలు విని కశ్యపుడు త్రుళ్లి పడ్డాడు. "ఉన్నట్లుండి ఈ కఠినురాలు ఇటువంటి క్రూరమైన వరం కోరిందే!"అని లోలోపల తల్లడిల్లాడు.

చ. ప్రకృతినిఁ గర్మపాశమున బద్ధుఁడ నై తిఁ గదయ్య! నేఁడు నే
వికటసతీ స్వభావమున వేఁదుఱు గొల్పిన మాయ నింద్రియా
ధికమతి యైనవాఁడు దన తెంపునఁ జిత్తము వెచ్చపెట్టి పా
తకములఁ గూలకున్నె? నను దైవము నవ్వదె లోలితాత్మునిన్? 517

* "ఎన్నడూ ఎటువంటి చాంచల్యమూ ఎరుగని నేను ఈనాడు కర్మపాశబద్ధుడనై వికటస్వభావం కల ఈ మగువమాయకు లోనై పిచ్చివాడనైనాను. ఇంద్రియలోలుడైన మానవుడు మనస్సును మలినం చేసుకొని పాపకూపంలో పడిపోక తప్పదు. నా చంచలత్వాన్ని చూచి దైవం పరిహసిస్తుంది.

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

సీ. ఖండ శర్కరతోడఁ గలహించు పలుకులఁ బద్మవిలాస మేర్పఱచు మోముఁ
దుహినాంశు కళలతోఁ దులదూఁగు చెయ్యులుఁ జెమటఁ గ్రొన్నెత్తురు సేయు మేను
నిలువెల్లఁ గరఁగించు నేర్పుల యింపులుఁ బువ్వుల కరుదైన ప్రోది సేఁత
తమకంబు రెట్టించు తరితీపు తలఁపులు నెనసిన మదిలోని యిచ్చగింత

ఆ. గలిగి కఱవనున్న కాలాహిపోలికిఁ, జెలఁగుచున్న సతులచిత్తవృత్తిఁ
దెలియవశమె యెంత ధృతి గలవారికి, నాక కాదు నిఖిలలోకములకు. 518

* ఆహా! స్త్రీల విలాసాలు ఎంత చిత్రమైనవి. కలకండ పలుకుల వంటి పలుకులతో, కమలంవంటి ముఖశోభతో, చంద్రకళల వంటి చిత్రమైన చేష్టలతో, నెత్తురు ఉడుకెత్తించే నెమ్మేనులతో, నిలువెల్ల కరగించి మైమరపించే మురిపింపులతో, పువ్వులవంటి సుతిమెత్తని వలపులతో, మైకాన్ని రెట్టింపచేసే తీయని తలపులతో, అందరాని గుండెలోతులతో ఎటువంటి ధీరులను కూడా వీరు సాధించి తీరుతారు. నాకే కాదు. ఈ సమస్త లోకానికి కూడా కాంత చిత్తవృత్తి అంతుచిక్కదు. అది కాటువేయటానికి కాచుకొని ఉన్న కాలసర్పం వంటిది.

ఆ. కోరి సతుల కెల్లఁ గూర్చువా రెవ్వరు?, పతులనైన సుతుల హితులనైన
బలిమిఁ జేసి యైనఁ బరహ స్తమున నైన, హింసపఱతు రాత్మహితము కొఱకు. 519

* అంగనలకు ఆత్మీయులంటు ఎవరూ లేరు. అవసరమైతే సతులు తమ పతులనైన సుతులనైనా హితులనైనా బలవంతంగా వేధించి బాధించి తమ పనులు సాధించుకుంటారు. పరుల సాయంతో నైనా సరే హింసపెట్టి తమపని నెరవేర్చుకుంటారు.''

వ. అని చింతించి దీనికి నే మని ప్రతివాక్యం బిచ్చువాఁడ? మద్వచనం బెందు నమోఘంబు. త్రిలోక పరిపాలన శీలుండయిన భిదురపాణి వధార్హుండె? యేను దీనికి నైనది యొకటి గల్పించెద నని దితిం జూచి "యో తనుమధ్య! నీకు నట్లు దేవబాంధవుం డయిన యింద్రహంత యగు పుత్త్రుండు గలిగెడు. నొక్క సంవత్సరంబు వ్రతంబునం జరియింపుము. దాని ప్రకారం బెల్ల నేను జెప్పెద విను, మెల్లజీవులవలన హింసాభావంబు లేక యతిధ్వనివాక్యంబు లుడిగి కోపంబు మాని యనృతంబులు వలుకక నఖరోమచ్ఛేదనంబు సేయక యస్థి కపాలాదులైన యమంగళంబులు నంటక నదీ తటాకాదులన కాని ఘటోదక కూపోదకంబుల స్నానంబు సేయక దుర్జన సంభాషణంబు వర్జించి కట్టిన కోకను ముడిచిన పువ్వులను గ్రమ్మఱ ధరియింపక భోజనంబుల యందు నుచ్ఛిష్టాన్నం బును జండికా నివేదితాన్నంబును గీశ శునక మార్జార కంక క్రిమి పిపీలికాది విదూషితాన్నంబును సామిషాన్నంబును వృషలాహృతాన్నంబును నను నీ పంచవిధ నిషిద్ధాన్నంబులు వర్జించి దోయిట నీళ్లు ద్రావక సంధ్యాకాలంబుల ముక్తకేశిగాక మితభాషిణియై యలంకార విహీనగాక వెలుపలం దిరుగక పాదప్రక్షాళనంబు సేసికొని కాని శయనింప యార్ద్ర పాదయై పవ్వళింపక పశ్చిమ శిరస్కయ య్యును నగ్నయయ్యును సంధ్యాకాలంబుల నిద్రింపక నిత్యంబును ధౌత వస్త్రంబులు గట్టి శుచియై సర్వమంగళ సంయుక్తయై ప్రాతః కాలంబునఁ దూర్పు మొగంబై లక్ష్మీనారాయణుల నారాధించి

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

యావాహనార్ఘ్య పాద్యోపస్పర్శన వాసోపవీత భూషణ పుష్పధూప దీపోపచారాద్యు పచారంబుల నర్చించి హవిశ్శేషంబు ద్వాదశాహుతుల వేల్పించి ప్రణామంబు లాచరించి భగవన్మం త్రంబును దశవారంబు లనుసంధించి స్తోత్రంబుసేసి గంధపుష్పాక్షతంబుల ముత్తైదువులం బూజించి పతిని సేవించి పుత్త్రుం గుక్షిగతుంగా భావించి యి వ్విధంబున మార్గశీర్షశుద్ధ ప్రతిపదారంభంబుగా నొక్క సంవత్సరంబు సలిపి యా ద్వాదశ మాసాంత్యదివసంబున విధ్యుక్తంబుగా నుద్యాపనంబు సేయవలయు. నీ వీ పుంసవనం బనియెడు వ్రతంబు ద్వాదశమాస పర్యంతం బేమఱక సల్పిన నీవు గోరిన కుమారుండు గలిగెడు మనిన సేవించుచు వ్రతంబు తోడనె గర్భంబు ధరియించి వ్రతంబు సలుపుచునుండ నింద్రుండు మాత్రభిప్రాయం బెఱింగి యా యమ్మ నహరహంబును రహస్యంబున సేవించుచు వ్రతంబునకుం దగిన పుష్పఫల సమిత్కుశ పత్త్రాంకురంబులు మొదలయిన వస్తువితతిం ద్రికాలంబులం దెచ్చి యిచ్చుచుఁ బుండరీకంబు హరిణికిం బొంచియున్న భంగి నా యమ్మవ్రత భంగంబునకై కాచి శుశ్రూష సేయుచు నా యమ్మ ధరియించిన తేజోవిశేషంబునకు బెగ్గలించుచుఁ గృశించుచునుండె, నంత నొక్కనాఁడు. 520

* ఈ విధంగా తలపోసి కశ్యపప్రజాపతి "ఇప్పుడు నేను ఈమెకు ఏమని సమాధానం చెప్పేది? ఆడినమాట కాదనటం ఎట్లా? నా పలుకు పొల్లుపోరానిది. త్రిలోకాధినాథుడైన దేవేంద్రుణ్ణి సంహరింపగల కుమారుణ్ణి ఈమె కోరుతున్నది. ఇంద్రుడు వధార్హుడు కాడు కదా! ఇప్పుడు ఈమె కుటిలబుద్ధికి తగినట్లు ఒక ఉపాయం కల్పిస్తాను"అని ఆలోచించి తన సతితో ఇలా అన్నాడు -

" ఓ తలోదరీ! నీ కోరిక ప్రకారం ఇంద్రుణ్ణి సంహరింపగల పుత్రుడు జన్మించటానికి నీవు ఒక ఏడాదిపాటు నియమంతో ఒక వ్రతాన్ని ఆచరించాలి. దాని విధానం చెబుతాను విను. వ్రతం పూర్తి అయ్యేవరకు ఎవ్వరియందూ హింసాభావం వహించకూడదు. పెద్దగా మాటాడరాదు. ఎవ్వరినీ కోపపడరాదు. అసత్యం పలుకరాదు. గోళ్లనూ శిరోజాలనూ కత్తిరించుకోరాదు. ఎముకలు కపాలాలు మొదలైన అమంగళవస్తువులను తాకరాదు. నదులలో, సరస్సులలో తప్ప బావినీళ్లతో స్నానం చేయరాదు. దుష్టులతో సంభాషింపరాదు. విడిచిన చీర కట్టుకొనరాదు. ముడిచినపూలు పెట్టుకొనరాదు. ఎంగిలి అన్నం తినరాదు. కాళికి నివేదించిన అన్నం భుజింపరాదు. వెంట్రుక వచ్చిన అన్నం కానీ కుక్క, పిల్లి, పక్షి ముట్టుకొన్న అన్నం కానీ చీమలు పట్టిన అన్నం కానీ తినరాదు.

మాంసాహారం పనికిరాదు. శూద్రులు తెచ్చిన అన్నం తినరాదు. దోసిటితో నీళ్లు త్రాగరాదు. సంధ్యాసమయాలలో జుట్టువిరియబోసుకొని తిరుగరాదు. అతిగా మాటాడరాదు. అలంకారాలూ లేకుండా ఉండరాదు. ఆరుబయట సంచరింపరాదు. కాళ్ళు కడుగుకొనకుండా పడుకోరాదు. తడిపాదాలతో పవళింపరాదు. పడమటివైపు తలపెట్టి శయనింపరాదు. దిసమొలతో పడుకొనరాదు. సంధ్యవేళలలో నిదురింపరాదు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

ఎల్లప్పుడూ ఉదికిన వస్త్రాలు కట్టుకొని మంగళద్రవ్యాలు ధరించి శుచిగా ఉండాలి, ప్రాతఃకాలంలో తూర్పుముఖంగా కూర్చుండి లక్ష్మీనారాయణులను ఆరాధించాలి. ఆహ్వానం, అర్ఘ్యం, పాద్యం, స్నానం, వస్త్రం, యజ్ఞోపవీతం, అలంకారం, పుష్పం, ధూపం, దీపం మొదలైన షోడశోపచారాలతో అర్పించాలి. పన్నెండు ఆహుతులతో హోమకార్యం నెరవేర్చి నమస్కరించాలి. పది పర్యాయాలు భగవన్మంత్రాన్ని జపించి స్తుతించాలి. గంధపుష్పాక్షతలతో ముత్తైదువులను పూజించాలి. భర్తను భక్తితో సేవిస్తూ పుత్రుడు గర్భంలో ఉన్నట్లు భావించాలి.

ఈ విధంగా మార్గశిర శుద్ధపాడ్యమి మొదలుకొని ఒక సంవత్సరం ఈ వ్రతాన్ని ఆచరించి చిట్టచివరినాడు యథావిధిగా ఉద్యాపనం తీర్చుకోవాలి. పుంసవనం అనే ఈ వ్రతాన్ని ఈ ప్రకారంగా పన్నెండు మాసాల పర్యంతం పొరపాటు వాటిల్లకుండా ఆచరించినట్లయితే నీవు కోరిన కుమారుడు నీకు లభిస్తాడు".

కశ్యపప్రజాపతి చెప్పిన మాటలు విని వ్రతాన్ని అవలంబించిన దితి గర్భవతి అయింది; తన పినతల్లి మనస్సులోని అభిప్రాయాన్ని గుర్తించిన ఇంద్రుడు ఏమాత్రం ఏమరుపాటు లేకుండా ఆమెకు పరిచర్యలు చేయసాగాడు. ప్రతిదినమూ వ్రతానికి అవసరమైన పూలు, పండ్లు, సమిధలు, దర్భలు, పత్రాలు, పల్లవాలు మొదలైనవన్నీ తెచ్చి అందించుతూ లేడికోసం పొదలో పొంచిఉన్న పులివలె ఆయమ్మ వ్రతభంగం కోసం కాచుకొని ఉన్నాడు. ఆమె గర్భంలోని తేజో విశేషాన్ని చూచి దిగులుపడి కృశించసాగాడు.

సీ. వామాక్షి యనుదిన వ్రతధారణోన్నత పరిచర్య విధులచే బడలి యలసి
యొంటి సంధ్యావేళ నుచ్ఛిష్టయై పద ప్రక్షాళనాదులఁ బాసి మఱచి
తన కర్మ మోహంబు దవిలి నిద్రింపంగ నింద్రుండు సయ్యన నెడరు గాంచి
యోగమాయా బలోద్యుక్తుఁడై యా యింతి యుదరంబుఁ జొరఁబడి యుగ్రుఁ డగుచుఁ

తే. దివిరి దేదీప్యమానమై తేజరిల్లు, నర్భకుని వజ్రధారల నడిచె నేడు
దునుకలుగ వాఁడు దునిసియుఁ దునుకఁ దునుక, చెడక యొక్కొక్క బాలుఁడై చెలఁగుచున్న.521

* ఈ విధంగా ప్రతిదినమూ దీక్షతో నియమపూర్వకంగా వ్రతాన్ని ఆచరిస్తున్న దితి ఒకనాడు పని బడలికతో అలసిపోయి సంధ్యాసమయంలో భోజనం చేసి ఆ తొందరలో కాళ్లు కడుగుకోవటం మరచిపోయి పడుకొని నిద్రపోయింది. సమయం కోసం వేచి ఉన్న దేవేంద్రుడు సందు చూచుకొని యోగమాయతో ఆ యమ్మ గర్భంలో జొరబడ్డాడు. ఆమె కడుపులో దేదీప్యమానంగా వెలుగుతున్న బాలుణ్ణి ఆగ్రహావేశంతో తన వజ్రాయుధంతోఏడు ఖండాలుగా ఖండించాడు. అయితే ఒక్కొక్కముక్క ఒక్కొక్కబాలుడై ప్రకాశించింది.

క. వా రేడ్వు రగుచుఁ గుయ్యిడ, నోరి యఱవ కనుచుఁ ద్రుంచె నొక్కొక్కని నా
శూరుం డేడ్గురుఁ దునుకలు, గా రయమున వారు పెడక ఖండితు లయ్యున్. 522

* ఆ యేడుగురు బాలురూ గొంతెత్తి పెద్దగా అరవసాగారు. "ఓరీ! అరవబోకండి"అంటూ దేవేంద్రుడు ఒక్కొబాలుణ్ణీ మళ్లీ ఏడు ముక్కలుగా ఖండించాడు

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

క. ఖండము లన్నియు నందఱుఁ, జండాంశు సమప్రకాశ శాశ్వతు లగుచున్
యొండుకొని నిల్చి యని రా, ఖండలునకుఁ గరుణ పుట్టుగతి మదిఁ దోఁపన్. 523

* ఈ విధంగా నలుబదితొమ్మిది ఖండాలైన ఆ బాలురందరూ సూర్యునితో సమానమైన కాంతి కలవారై ఒక్కటిగా చేరి ఇంద్రుని మనస్సుకు జాలి కలుగునట్లుగా ప్రార్థించారు.

వ. అందఱు ముకుళిత కరకమలులై నీకుం దోడంబుట్టువులము. మమ్ము హింసింపంబని లేదు. నీకుం బారిషదులమై మరుద్గణములమై నిన్ను సేవించెదము. మమ్ము రక్షింపుమనిన నారాయణ ప్రసాదంబునం జెడని మరుద్గణంబుల పలుకులకుం గృపాళుండై యింద్రుండు వారల సహోదరులంగాఁ గైకొని మఱి హింసింపక మానె. అశ్వత్థామశరాగ్నివలన నారాయణ రక్షితుండ వయిన నీవునుంబోలెఁ గులిశధారల శకలంబు లయిన కుమారులన్నిరూపంబులై సంవత్సరంబునకు నొక్కింత కడమగా హరిం బూజించినుద్భవించిన వారు గావున నింద్రుతోడం గూడ నేకోన పంచాశద్దేవత లయిన మరుద్గణంబులు దితిగర్భంబు వెలువడి రంత దితి మేల్కాంచి యనల ప్రకాశులై యింద్రుతోడం గూడి వెలుంగుచున్న కుమారులం జూచి సంతోషింపక యింద్రుం జూచి నీకు మృత్యురూపంబయిన పుత్త్రుం గోరి దుస్తరంబయిన వ్రతంబు సలిపితి, సంకల్పించిన పుత్త్రుం డొక్కరుం డీ సప్త సప్త సంఖ్యలం గల కుమారు లగుట కేమి కతంబు? నీ వెఱింగిన భంగి తథ్యంబు పలుకుమనిన నింద్రుం డిట్లనియె" దల్లీ! భవద్వ్రతంబుఁ జింతించి సమయ విచ్ఛేదనంబున గర్భంబు జొచ్చి పాప చిత్తుఁడనై వజ్రధారల గర్భంబు విదళనంబు సేసిన నాశకలంబులు సెడక మహాశ్చర్యంబుగా నివ్విధంబునం గుమారకులైరి. మహాపురుష పూజాసంసిద్ధి కార్యానుషంగి గాకుండునే? భగవదారాధనంబుఁ గోరికలఁ బాసి యెవ్వరు గావింతురు, వా రిహపరంబుల సర్వార్థకుశలు లగుదురు. అ మ్మహాపురుష వ్రతసముత్పన్న తేజంబు నడంప నెవ్వండోవుఁ? గావున దుర్మదంబున బాలిశ స్వభావుండనై దోషంబు సేసిన నా దౌర్జన్యకర్మంబు సహింపఁ దల్లికన్న నెవ్వరు సమర్థులు? పాపాత్ముండ నగు నన్నుం గావుము. నేను వీరలతోడివాఁడ నని నిష్కపటంబుగాఁ బ్రార్థించిన నద్దేవి యట్లగాక యని శాంతచిత్త యయ్యె, నింద్రుండును వారలం గూడి త్రిదివంబునకుం బోయి సోమపాన హవిర్భాగంబులు వారలకుం బంచిపెట్టి కూడి సుఖంబుండె నని చెప్పి పరీక్షిన్నరేంద్రునకు శుకయోగీంద్రుండు వెండియు నిట్లనియె. 524

* వారందరూ "అయ్యా! మమ్మల్ని హింసింపవద్దు. మేము నీకు తోడబుట్టినవారము. మేమంతా మరుద్గణాలమై నీ పరివారము లోనివారమై నిన్ను సేవిస్తాము. మమ్ములను రక్షించు"అని వేడుకొన్నారు. వారి మాటలు విని నారాయణుని అనుగ్రహం వల్ల చెక్కుచెదరలేదని వారిని గుర్తించి ఇంద్రుడు దయతో వారిని తన సోదరులుగా ఆదరించాడు.

పరీక్షిన్న రేంద్రా! అశ్వత్థామ ప్రయోగించిన బాణాగ్నిజ్వాలల నుండి శ్రీకృష్ణుని అనుగ్రహం వల్ల నీవు రక్షింపబడినట్లే వజ్రధారల నుండి వారు రక్షింపబడ్డారు. వారంతా దాదాపు ఏడాదిపాటు మాతృగర్భంలో

This PDF document was edited with Icecream PDF Editor.
Upgrade to PRO to remove watermark.

ఉండి పురుషోత్తముణ్ణి పూజించినందు వల్ల నలుబది తొమ్మిదిమంది మరుద్గణములుగా మారి దేవత్వాన్ని పొంది ఇంద్రునితో పాటు తల్లిగర్భంలో నుంచి వెలుపలికి వచ్చారు.

దితికి మెలకువ వచ్చింది ఎదురుగుండా అగ్నితేజస్సుతో విరాజిల్లుతూ దేవేంద్రుని వెంట ఉన్న తన బిడ్డలను చూచి ఆమె సంతోష పడలేదు. ఆమె కోపంతో ఇంద్రుణ్ణి ఉద్దేశించి "ఓయీ! నిన్ను చంపే కుమారుడు కావలెనని నా భర్తను కోరి ఎంతో కష్టపడి ఈ వ్రతాన్ని ఆచరించాను. నేను కోరిన కుమారుడు ఒక్కడైతే ఈ విధంగా నలుబది తొమ్మిది రూపాలలో ఉండటానికి కారణమేమిటి. ఇందలి రహస్య మేమిటో నీకు తెలిస్తే చెప్పు''అని పలికింది.

దేవేంద్రుడు ఇలా అన్నాడు. "తల్లీ! ఈ వ్రతాన్ని పూనుకోవటంలో నీ ఉద్దేశం ఏమిటో నేను గుర్తించాను. నన్ను సంహరించే కుమారుణ్ణి కోరి నీ వీ వ్రతాన్ని ఆచరిస్తున్నావని గ్రహించాను. కుటిలబుద్ధితో పాపాత్ముడనై వ్రతభంగాన్ని గమనించి నీ గర్భంలో ప్రవేశించాను. వజ్రాయుధంతో నీ గర్భంలోని శిశువును ఖండించాను. ఆ ముక్కలు చెక్కుచెదరక ఈ విధంగా కుమారులుగా రూపొందారు. మహాత్ముల పూజాప్రభావం కార్యసిద్ధిని కల్పిస్తుంది. నిష్కామబుద్ధితో భగవంతుణ్ణి ఆరాధించినవారికి ఇహలోకమందూ, పరలోకమందూ సర్వార్థములూ సిద్ధిస్తాయి.

పురుషోత్తముని పూజావ్రతం వల్ల పుట్టిన ఈ తేజస్సును హతమార్చే శక్తి ఎవరికి ఉంటుంది! మూర్ఖుడనై మదోన్మత్తుడనై అపరాధం చేశాను. నా దౌర్జన్యాన్ని సహించి నా తప్పు క్షమించు. తల్లివైన నీకంటే నన్ను మన్నించేవాళ్లు ఎవరుంటారు? నేను నీ బిడ్డలవంటి వాడను''అని దేవేంద్రుడు నిష్కపటంగా ప్రార్థించే సరికి దితిదేవి హృదయం కరిగింది. ఆమె కోపం శాంతించింది. "సరే మంచిది'' అన్నది.

ఇంద్రుడు మరుద్గణాలతో కూడి స్వర్గానికి వెళ్లిపోయాడు. యజ్ఞాలలో సోమపానాన్నీ, హవిర్భాగాలనూ వారికి పంచిపెట్టి వారితో సుఖంగా ఉన్నాడు.

ఈ విధంగా శుకయోగీంద్రుడు పరీక్షిన్నరేంద్రునకు మరుత్తుల వృత్తాంతం వినిపించి మళ్ళీ ఇలా అన్నాడు.

క. హరి వరదుఁ డయిన వ్రతమఁట, హరి యంశజు లగుచు నెగడు నమరులజన్మ
స్ఫురణం బఁట! పఠియించిన, నరయఁగ నురుదీర్ఘపాప హరమగు టరుదే! 525

* "ఇది వరాలను ప్రసాదించే వ్రతకథ. వరప్రదాత శ్రీహరి. హరి వంశజులైన మరుత్తులకు అమరత్వం ప్రాప్తించిన వృత్తాంతం ఇందులో ఉంది. ఇటువంటి పుణ్యకథ పఠించినవారి జన్మజన్మాల పాపాలు పటాపంచలు కావటంలో ఆశ్చర్యం ఏముంది?

వ. అని విష్ణుకథాశ్రవణ కుతూహలాయమాన మానసులైన శౌనకాది మహామునులకు సూతుండు సెప్పెనని శుకయోగీంద్రుండు పరీక్షిన్నరేంద్రునకుఁ జెప్పె ననుటయు. 526

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

* ఈ విధంగా గోవిందుని కథలు వినాలని కుతూహల పడుతున్న శౌనకాది మహర్షులకు సూతమహర్షి వినిపించిన విధంగా శుకయోగీంద్రుడు పరీక్షిన్నరేంద్రునకు వినిపించాడు.

క. రాజీవరాజపూజ్య, శ్రీజిత గోపీకటాక్ష సేవాంతర వి
భ్రాజితమూర్తి! మదోద్ధత, రాజకులోత్పాద రామరాజాఖ్యనిధీ! 527

* చక్కగా వికసించిన తామరరేకులవంటి కనుగొనలు గల గోపికల సేవలను అందుకొనే అందగాడా! మదోన్మత్తులయిన రాజుల వంశాలను రూపుమాపిన మొనగాడా! రామనామమునే ఆశ్రితులకు నిధిగా ఇచ్చినవాడా!

తరల.మురవిదారణముఖ్య కారణ! మూలతత్త్వ విచారణా!
దురిత తారణ! దుఃఖవారణ! దుర్మదాసుర మారణా!
గిరి విహారణ! కీర్తిపూరణ! కీర్తనీయ మహారణా!
ధరణి ధారణ! ధర్మతారణ! తాపస స్తుతి పారణా! 528

* ఓ స్వామీ! నీవు మురాసురుణ్ణి సంహరించిన మొనగాడవు. సమస్త విశ్వానికీ ప్రధాన కారణమైనవాడవు. ఆదిమూలమైన తత్త్వ స్వరూపుడవు. భక్తుల పాపాలను పటాపంచలు చేస్తావు. ఆర్తుల దుఃఖాలను దూరం చేస్తావు. గర్వాంధులైన రాక్షసులను శిక్షిస్తావు. గోవర్ధన పర్వతాన్ని అవలీలగా పైకెత్తావు. నీ కీర్తిప్రతిష్ఠలలో జగత్తునంతా నింపివేశావు. గొప్పరణరంగాలలో కొనియాడదగిన వీరుడవై నిలిచావు. ఈ సమస్త భూభారాన్ని వహించే వాడవు. ధర్మపరులను తరింపజేస్తావు. తపోధనుల స్తోత్రాలకు పాత్రమైనవాడవు.

తోటకము.
కరుణాకర! శ్రీకర! కంబుకరా!, శరణాగత సంగత జాడ్యహరా!
పరిరక్షిత శిక్షిత భక్తమురా!, కరిరాజ శుభప్రద! కాంతిధరా! 529

* ప్రభూ! నీవు కరుణకు ఆలవాలమైన వాడవు. సంపదలు సమకూర్చువాడవు. పాంచజన్య శంఖాన్ని చేతిలో ధరించినవాడవు. శరణుజొచ్చిన భక్తుల కష్టాలను కడతేర్చువాడవు. ఆర్తులను రక్షించి మురాసురాదులను శిక్షించేవాడవు. గజరాజుకు మేలుచేకూర్చావు. కాంతిమయమైన స్వరూపాన్ని ధరించావు.

గద్య. ఇది సకల సుకవి జనమిత్ర శ్రీవత్సగోత్ర పవిత్ర కసువ యామాత్య పుత్ర బుధజన ప్రసంగానుషంగ సింగయ నామధేయ ప్రణీతంబైన శ్రీ మహాభాగవత పురాణంబునందు నజామిళోపాఖ్యానంబును, బ్రచేతసులఁ జంద్రుం డామంత్రణంబు సేయుటయు, దక్షోత్పత్తియుఁ, బ్రజాసర్గంబును, దక్షుండు శ్రీహరిం గూర్చి తపంబు సేయుటయు, నతనికి న ప్పరమేశ్వరుండు ప్రత్యక్షం బగుటయు, హర్యశ్వ కబళాశ్వుల జన్మంబును, వారలకు నారదుండు బోధించుటయు, నారదు వచనప్రకారంబున వారు మోక్షంబు నొందుటయుఁ, దద్వృత్తాంతంబు నారదు వలన విని దక్షుండు దుఃఖాక్రాంతుం డగుటయుఁ, దదనంతరంబ బ్రహ్మ వరంబున దక్షుండు శబళాశ్వసంజ్ఞుల సహస్ర సంఖ్యాకులగు పుత్త్రులం

This PDF document was edited with Icecream PDF Editor
Upgrade to PRO to remove watermark.

గాంచుటయు, సృష్టినిర్మాణేచ్ఛా నిమిత్తంబున దక్షుపంపున వార లగ్రజన్ములు సిద్ధింబొందిన దీర్ఘరాజంబైన నారాయణ సరస్సునకుం జనుటయు, వారికి నారదభగవంతుండు బ్రహ్మజ్ఞానంబు నుపదేశించుటయు వారు పూర్వజు లేగిన ప్రకారంబున మోక్షంబు నొందుటయుఁ, దద్వృత్తాంతంబును దక్షుండు దివ్యజ్ఞానంబున నెఱింగి నారదోపదిష్టంబని తెలిసి నారదుని శపియించుటయు, నారదుండు దక్షుశాపంబు ప్రతిగ్రహించుటయుఁ దక్షునకు మరల బ్రహ్మ వరంబున సృష్టివిస్తారంబు కొఱకుఁ గూఁతులఱువండ్రు జనించుటయు నందుఁ గశ్యపునకు నిచ్చిన పదమువ్వుర వలన సకల లోకంబులు నిండుటయు, దేవాసురనర తిర్యఙ్మృగఖగాదుల జన్మంబులును దేవేంద్ర తిరస్కారంబున బృహస్పతి యధ్యాత్మ మాయచేతం గానరాకుండుటయు, దద్వృత్తాంతంబు రాక్షసులు విని శుక్రోపదిష్టులై దేవతలపై నెత్తి వచ్చుటయు, దేవాసుర యుద్ధంబును, నాచార్య తిరస్కారంబున దివిజరాజ పలాయనంబును బలాయమానులైన దేవతలు బ్రహ్మసన్నిధికిం జనుటయును, బ్రహ్మవాక్యంబునఁ ద్వష్టృ కుమారుం డయిన విశ్వరూపు నాచార్యునింగా దేవతలు వరించుటయును, విశ్వరూపు ప్రసాదంబున నింద్రుండు నారాయణ వర్మంబను మంత్ర కవచంబు ధరియించి రాక్షసుల జయించుటయుఁ, బరోక్షంబున రాక్షసులకు ననుకూలుం డయిన విశ్వరూపు నింద్రుండు వధించుటయు విశ్వరూప వధానంతరంబున నింద్రునకు బ్రహ్మహత్య సంప్రాప్తం బయిన నింద్రుండు స్త్రీ భూ జలద్రుమంబులయందుఁ బంచిపెట్టుటయు, విశ్వరూపుండు హతుం డగుటకుఁ ద్వష్ట కోపించి యింద్రవధార్థంబు మారణహోమంబు సేయ వృత్రాసురుండు జనియిం చుటయు, వృత్రాసుర యుద్ధంబునఁ బరాజితులై యింద్రసహితులైన దేవతలు శ్వేతద్వీపంబునకు ఁజనుటయు, నందు శ్రీహరి ప్రసన్నుండై దధీచి వలన భిదురంబు గైకొనుటయు, నింద్రుండు వజ్రాయుధంబున వృత్రుని సంహరించుటయు, నింద్రుండు బ్రహ్మ హత్యా పీడితుండై మానస సరస్సుఁ బ్రవేశించుటయు, నహుషుండు శతాశ్వమేధంబులం జేసి, యింద్రాధిపత్యంబు వడయు టయు, నహుషుం డగస్త్య శాపంబున సురరాజ్య చ్యుతుండై, యజగరయోనిం బుట్టుటయు, నింద్రాగమనంబును, నశ్వమేధంబును, నింద్రుండు త్రిలోకాధి పత్యంబు వడయుటయును, జిత్రకేతూపాఖ్యానంబును, మరుద్గణంబుల జన్మ ప్రకారంబును నను కథలం గల షష్ఠస్కంధము సంపూర్ణము. 530

ఇది సకల సుకవిజనులకు మిత్రుడు, శ్రీవత్స పవిత్రగోత్రుడు, కసువయామాత్యుని పుత్రుడు, పండితుల సాహిత్య ప్రసంగాలతో సంబంధం కలవాడు అయిన సింగయ కవిచే రచింపబడిన శ్రీ మహాభాగవత పురాణంలో అజామిళోపాఖ్యానమూ, ప్రచేతసులను చంద్రుడు శాంతింపజేయటమూ, దక్షప్రజాపతి జన్మముగా, ప్రజాసృష్టి, దక్షుడు శ్రీహరిని గూర్చి తపస్సు చేయటమూ, అతనికి పరమేశ్వరుడు ప్రత్యక్షం కావటమూ, హర్యశ్వశబళాశ్వుల పుట్టుకా, నారదుడు వారికి వైరాగ్యం బోధించటమూ, వారు నారదుని మాటల ప్రకారం ప్రవర్తించి మోక్షం పొందటమూ ఆ వృత్తాంతాన్ని నారదునివలన ఆకర్ణించి దక్షుడు శోకించటమూ, అనంతరం బ్రహ్మవరంచే దక్షుడు శబళాశ్వులనే వేయిమంది తనయులను కనటమూ, సృష్టిచేయాలనే కోర్కెతో దక్షుని ఆజ్ఞమేరకు వారు తమ అన్నలు సిద్ధిబొందిన తీర్థశ్రేష్ఠమైన నారాయణ

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.

సరస్సుకు పోవటమూ, వారికి నారదుడు బ్రహ్మజ్ఞానాన్ని ఉపదేశించటమూ, వారు తమ అగ్రజుల అడుగుజాడలలో నడచి మోక్షాన్ని పొందటమూ, ఆ వృత్తాంతాన్ని దక్షుడు దివ్యజ్ఞానంవలన తెలుసుకొని నారదుణ్ణి శపించటమూ, నారద మహర్షి దక్షుని శాపాన్ని స్వీకరించటమూ, బ్రహ్మవరంచే సృష్టిని విస్తరింపజేసే నిమిత్తం దక్షునకు అరవై మంది కూతుళ్లు పుట్టటమూ, అందులో కశ్యప ప్రజాపతికి ఇచ్చిన పదముగ్గురు కూతుండ్ర సంతానంవల్ల సకల లోకాలు నిండడమూ; దేవతలు, రాక్షసులు, మానవులు, మృగాలు, పక్షులు మొదలైనవాని జన్మములూ, దేవేంద్రుని తిరస్కారం సహింప లేక బృహస్పతి అదృశ్యం కావటమూ, ఆ వృత్తాంతాన్ని రాక్షసులు విని శుక్రునిచే ప్రేరేపింపబడినవారై దేవతలపై యుద్ధానికి రావటమూ; దేవ రాక్షస యుద్ధమూ; గురుతిరస్కారఫలంగా సురేంద్రుడు పరాజితుడై పారిపోవటమూ, దేవతలు బ్రహ్మ దగ్గరకు వెళ్లటమూ, బ్రహ్మ మాట ప్రకారం త్వష్ట కుమారుడైన విశ్వరూపుణ్ణి గురుదేవునిగా దేవతలు వరించటమూ, విశ్వరూపుని దయవల్ల ఇంద్రుడు "నారాయణకవచం"అనే మంత్రకవచాన్ని ధరించి రాక్షసులను జయించటమూ, పరోక్షంగా రాక్షసులకు అనుకూలుడైన విశ్వరూపుణ్ణి ఇంద్రుడు వధించటమూ, విశ్వరూపుణ్ణి చంపటంవల్ల ఇంద్రునకు బ్రహ్మహత్య సంప్రాప్తించటమూ, ఆ పాపాన్ని దేవేంద్రుడు భూ, జల, వృక్షాలకు పంచి పెట్టటమూ; విశ్వరూపుణ్ణి చంపినందుకు త్వష్ట కోపించి ఇంద్రుణ్ణి వధించే నిమిత్తం మారణహోమం చేయటమూ, వృత్రాసురుని జననమూ, వృత్రాసురునిచే ఓడింపబడిన దేవతలు ఇంద్రునితోగూడి శ్వేతద్వీపానికి పోవటమూ, శ్రీహరి దయగలవాడై దధీచి మహర్షిని ప్రార్థించి ఆయన వల్ల వజ్రాయుధాన్ని తీసుకోమని చెప్పటమూ, ఇంద్రుడు వజ్రాయుధం సంపాదించి వృత్రుణ్ణి సంహరించటమూ, ఇంద్రుడు బ్రహ్మహత్యచే పీడింపబడినవాడై మానస సరస్సులో ప్రవేశించటమూ, నహుషుడు నూరు అశ్వమేధ యజ్ఞాలు చేసి ఇంద్రపదవిని పొందటమూ, నహుషుడు అగస్త్యుని శాపంచే సురరాజ్య భ్రష్టుడై కొండచిలువగా మారిపోవటమూ, ఇంద్రుడు స్వర్గంలో ప్రవేశించి అశ్వమేధయాగంచేసి మరల త్రిలోకాధిపత్యాన్ని అందుకోటమూ, చిత్రకేతుని ఉపాఖ్యానమూ, మరుద్గణంబుల జన్మక్రమమూ అనే కథలతో కూడి షష్ఠస్కంధ మిది.

శ్రీ కృష్ణార్పణ మస్తు.

This PDF document was edited with **Icecream PDF Editor**.
Upgrade to PRO to remove watermark.